

ఫ్రీజాబ్ ఎలర్ట్స్.కామ్ - 12 మంత్స్ పి.డి.ఎఫ్
అన్ని పోటీ పరీక్షల కరెంట్ ఎఫైర్స్ లో ముందడుగు
కరెంట్ ఎఫైర్స్
క్విజ్
WWW.FREEJOBALERT.COM

| S.NO | Current Affairs Topics | Page No. | |
|---|---|---|---|
| | | From | To |
| 1 | అంతర్జాతీయం | 3 | 42 |
| 2 | ఇండియా & వరల్డ్ | 43 | 62 |
| 3 | జాతీయం | 62 | 102 |
| 4 | ఇతర రాష్ట్రాలు | 102 | 123 |
| 5 | తెలంగాణ అంశాలు | 123 | 135 |
| 6 | ఆంధ్రప్రదేశ్ అంశాలు | 135 | 148 |
| 7 | క్రీడలు | 148 | 172 |
| 8 | ఎకానమీ | 172 | 182 |
| 9 | సైన్స్ & టెక్నాలజీ | 182 | 194 |
| 10 | సమావేశాలు | 194 | 208 |
| 11 | అవార్డులు | 208 | 235 |
| 12 | నియామకాలు | 235 | 263 |
| 13 | రాజీనామాలు | 263 | 266 |
| 14 | మరణాలు | 266 | 276 |
| 15 | విజిటర్స్ | 277 | 281 |
| 16 | ఇతర సమాచారం | 281 | 292 |
| 17 | పుస్తకాలు | 292 | 295 |
| 18 | కమిటీలు | 296 | 297 |
| 19 | డేస్ & డేట్స్ | 297 | 304 |
| 20 | ముఖ్యమైన ప్రదేశాలు | 304 | 304 |

# అంతర్జాతీయం
## ఫిబ్రవరి - 2019

### డర్షిప్ ఇన్ ఎనర్జీలో చైనా
విద్యుత్ వినియోగం, పర్యావరణ పరిరక్షణలో లీడర్షిప్ ఇన్ ఎనర్జీ ఎన్విరాన్మెంట్ డిజైన్ విభాగంలో చైనా మొదటి స్థానంలో నిలిచింది. కెనడా 2వ స్థానంలో, ఇండియా 3వ స్థానంలో, బ్రెజిల్ 4వ స్థానంలో ఉన్నాయి.

### చైనాలో మరో 50 యోగా శిక్షణా శాఖలు
శారీరక, ఆధ్యాత్మిక, మానసిక క్రమశిక్షణకు మారుపేరుగా పేర్కొనే పురాతన భారతీయ యోగా విద్య, శిక్షణా కార్యక్రమాలను చైనాలో మరింత విస్తృతం చేశారు. ప్రస్తుతం యున్నాన్ ప్రావిన్స్లో పనిచేస్తున్న చైనా-భారత్ యోగా కళాశాల దేశవ్యాప్తంగా మరో 50 శాఖలను ఏర్పాటు చేయనుంది.

### సౌదీ అరేబియా వివాహ చట్టంలో కొత్త మార్పులు
సౌదీ అరేబియా ప్రభుత్వ సలహా మండలి సౌదీ అరేబియా షురా కౌన్సిల్ బాల్య వివాహాలకు సంబంధించిన వివాహ చట్టంలో కొత్త మార్పులను తీసుకొచ్చింది. 15 సం|| కన్నా తక్కువ వయస్సు కలిగిన అమ్మాయిలకు వివాహం నిషేదిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది.

### ఫ్యూచర్ ఫర్ నేచర్ అంతర్జాతీయ పురస్కారం
సముద్ర జీవుల పరిరక్షణ కోసం పాటుపడుతున్న అశోకా యూనివర్సిటీ ప్రొఫెసర్ దివ్య కర్నాద్ ప్రతిష్టాత్మక ఫ్యూచర్ ఫర్ నేచర్ అంతర్జాతీయ పురస్కారానికి ఎంపికయినారు. తాను చేపట్టిన ఇన్సిజన్ ఫిష్ ప్రాజెక్టు ద్వారా కోరమాండల్ తీరం వెంబడి సొరచేపల అవాంఛనీయ మరణాలను దివ్య విజయవంతంగా తగ్గించగలిగారు.

### జమాత్ ఉద్ దవా ఉగ్రవాదంపై పాక్ నిషేదం
2008 ముంబైలో ఉగ్రవాద సూత్రధారి హాఫీజ్ సయీద్ నేతృత్వంలోని జమాత్ ఉద్ దవా ఉగ్రసంస్థ, దాని అనుబంధ దాతృత్వ సంస్థ ఫలాహె ఇన్సానియత్లను పాక్ ప్రభుత్వం నిషేదించింది. పుల్వామా ఉగ్రదాడి నేపథ్యంలో ప్రపంచవ్యాప్త ఒత్తిడిని తగ్గించేందుకు వీటిని నిషేదించినట్లు తెలుస్తుంది.

### మిస్ ఇండియా అమెరికా
న్యూజెర్సీలోని ఫోర్డ్స్ సిటిలో జరిగిన తుది పోరులో మిస్ ఇండియా అమెరికా-2019 కిరీటాన్ని దక్కించుకున్న అందాల భామ కిమ్ కుమారి. మిస్ న్యూజెర్సీ అయిన కుమారి అమెరికాలోని 26 రాష్ట్రాల నుంచి వచ్చిన 75 మందితో పోటీపడి విజేతగా నిలిచింది.

### ఢాకాలో ఘోర అగ్ని ప్రమాదం
బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఓ రసాయన గిడ్డంగిలో చెలరేగిన మంటల కారణంగా 70 మంది దుర్మరణం చెందారు. మరో 50 మందికి పైగా గాయపడ్డారు.

### 40వ అంతర్జాతీయ వార్షిక ఎడారి పండుగ
40వ అంతర్జాతీయ వార్షిక ఎడారి పండుగ జైసల్మేర్లో జరిగింది. ఈ పండుగను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ప్రారంభించారు.

### రాజస్థాన్ జైల్లో పాక్ జాతీయుడి హత్య
రాజస్థాన్లో పాకిస్తాన్కు చెందిన ఓ ఖైదీ హత్యకు గురి అయినాడు. సహచర ఖైదీలే అతడిని కొట్టి చంపారు. ఈ సంఘటన జైపూర్ కేంద్ర కారాగారంలో జరిగింది. మృతి చెందిన వ్యక్తి పేరు షక్రుల్లాగా గుర్తించారు.

### డ్రైనేజీ - క్లీనింగ్ రోబోట్
చెన్నైలో డ్రైనేజీ - క్లీనింగ్ రోబోట్ను ప్రవేశపెట్టారు. ఆ రోబోట్ పేరు 'Band

### సౌదీ యువరాజుకు పాకిస్తాన్ అత్యున్నత పౌర పురస్కారం
సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్కు పాకిస్తాన్ అత్యున్నత పౌర పురస్కారం "నిషాన్-ఇ-పాకిస్తాన్" లభించింది. పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్లో జరగిన కార్యక్రమంలో పాకిస్తాన్ అధ్యక్షుడు ఆరీఫ్ అల్వీ ఈ అవార్డును సల్మాన్కు అందజేశారు.

### అర్జెంటీనా అధ్యక్షునితో ప్రధాని మోదీ చర్చలు
భారత్లో పర్యటిస్తున్న అర్జెంటీనా అధ్యక్షుడు మరిసియో మాక్రితో ప్రధాని నరేంద్ర మోదీ న్యూఢిల్లీలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రక్షణ, అణుశక్తి, కమ్యూనికేషన్ టెక్నాలజీ, వ్యవసాయ రంగాల్లో సహకారానికి సంబంధించిన పది ఒప్పందాలను ఇరు దేశాధినేతలు కుదుర్చుకున్నారు. చర్చల అనంతరం ఉగ్రవాదంపై పోరుకు సంబంధించి ఇద్దరు నేతలు ఒక ప్రకటన విడుదల చేశారు.

## పాకిస్తాన్ వస్తువులపై 200 శాతం పన్ను పెంపు

పుల్వామా ఉగ్రవాద దాడి నేపథ్యంలో పాకిస్తాన్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కస్టమ్స్ డ్యూటీని 200 శాతం పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. పాకిస్తాన్ నుంచి దిగుమతి చేసుకునే వాటిలో ముఖ్యంగా తాజా పండ్లు, సిమెంట్, పెట్రోలియం ఉత్పత్తులు, ముడి ఖనిజాలు తదితరాలు ఉన్నాయి.

## మాల్దీవుల మాజీ అధ్యక్షుడు యమీన్ అరెస్టు

నగదు అక్రమ చలామణికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మాల్దీవుల మాజీ అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్‌ను అధికారులు అరెస్టు చేశారు. 2018 సం||లో జరిగిన అధ్యక్ష ఎన్నికలకు ముందు 1.5 మిలియన్ల అమెరికన్ డాలర్లను చట్ట వ్యతిరేకంగా సేకరించినట్లు ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి.

## ప్రపంచ సస్టేయినబుల్ డెవలప్‌మెంట్ సమ్మిట్

2019 సంవత్సరానికి ప్రపంచ సస్టేయినబుల్ డెవలప్‌మెంట్ సమ్మిట్ న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమ్మిట్ యొక్క థీమ్ "Attaining The 2030 Agenda Delivering On Our Promise".

## మేసిడోనియా పేరు మార్పు

మేసిడోనియా పేరును అధికారికంగా ఉత్తర మేసిడోనియాగా పేరు మార్పు చేశారు. ఈ దేశ కరెన్సీ మేసిడోనియా డాలర్.

## 86వ లెమన్ ఫెస్టివల్

ప్రపంచ ప్రఖ్యాత 86వ లెమన్ ఫెస్టివల్‌ను 2019 ఫిబ్రవరి 16 నుండి మార్చి 3వ తేదీ వరకు ఫ్రాన్స్‌లోని మెంటోన్ నగరంలో నిర్వహిస్తారు. అయితే ప్రపంచంలో పలు దేశాల నుండి ఈ ఫెస్టివల్‌కు హాజరవుతారు.

## దక్షిణ అమెరికా శిఖరంపై తెలుగు తేజాలు

దక్షిణ అమెరికాలోని 6,962 మీటర్ల ఎత్తైన అకోంకాగ్వా పర్వతంపై తెలుగు తేజాలు కుంజా దుర్గారావు, మాలావత్ పూర్ణలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కుంజా దుర్గారావు ఇప్పటికే ఎవరెస్టు, దక్షిణాఫ్రికాలోని కిలిమంజారో పర్వతాలను అధిరోహించి మన ఖ్యాతిని ఉన్నత శిఖరాలకు చేర్చారు.

## పాకిస్తాన్‌కు ఇచ్చిన MFN హోదా రద్దు

పాకిస్తాన్‌కు ఇచ్చిన అత్యంత అనుకూల దేశం (మోస్ట్ ఫేవర్డ్ నేషన్ - MFN) హోదాను భారత్ రద్దు చేసింది పుల్వామా ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధాని మోదీ నేతృత్వంలో కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుంది.

## తొలి అంతర్జాతీయ అనుసంధాన నగరంగా గువాహటీ

మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో విమానయాన సేవలు అందించే ఉడాన్ (ఉడే దేశ్‌కా ఆమ్ నాగరిక్ - UDAN) పథకం కింద తొలి అంతర్జాతీయ అనుసంధాన నగరంగా అస్సాంలోని గువహటీ ప్రత్యేకత సాధించింది. గువాహటీ - ఢాకా, గువహటీ - బ్యాంకాక్ మార్గాల్లో సేవలు అందించేందుకు పలు విమానయాన సంస్థలు ఆసక్తి చూపగా, వాటిని ప్రభుత్వం ఖరారు చేసింది.

## అమెరికాలో జాతీయ అత్యవసర పరిస్థితి

మెక్సికో సరిహద్దులో గోడ కోసం కాంగ్రెస్‌తో గొడవ పడుతున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అమెరికాలో జాతీయ అత్యవసర పరిస్థితిని విధించారు. 2016 సం||లో అమెరికా ప్రజలకు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు మెక్సికో సరిహద్దులో గోడ నిర్మాణానికి 5.7 బిలియన్ డాలర్లు కావాలని ట్రంప్ వెల్లడించారు. కానీ కాంగ్రెస్ 1.4 బిలియన్ డాలర్లు మాత్రమే ఇచ్చింది. అయితే కాంగ్రెస్ ఇచ్చిన నిధులతో పాటు తన కార్యనిర్వాహక అధికారాలను ఉపయోగించి ఇతర నిధులను వినియోగిస్తామన్నారు.

## అమెరికా నుంచి 72400 రైఫిల్స్ కొనుగోలు

అమెరికా రక్షణ రంగ సంస్థ సిగ్‌సార్ నుంచి 72400 అధునాతన రైఫిళ్లను కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు భారత రక్షణ శాఖ అధికారులు వెల్లడించారు. అమెరికా, యూరప్ దేశాల సైనికులు వినియోగిస్తున్న ఆ రైఫిళ్లను ఫాస్ట్ ట్రాక్ విధానంలో కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం రూ. 700 కోట్లు ఖర్చు చేయనున్నారు.

## UAEలో మూడో అధికార భాషగా హిందీ

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE)లో న్యాయస్థానాల్లోని కార్మిక కేసుల్లో హిందీని మూడో అధికార భాషగా అమలు చేస్తున్నారు. న్యాయ వ్యవస్థలో విభిన్న భాషల అమలు కోసం 2018 నవంబరులో ప్రారంభించిన కార్యక్రమంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు న్యాయశాఖ తెలిపింది.

## UNESCO నుండి వైదొలగిన US, ఇజ్రాయెల్

UNOలోని విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ UNESCO నుంచి అమెరికా, ఇజ్రాయెల్ వైదొలగినాయి. తూర్పు జెరుసలేం ప్రాంతం పాలస్తీనాకు చెందినది అని UNESCO వ్యాఖ్యలు చేయడం వలన ఈ దేశాలకు ఆగ్రహం తెప్పించడం వలన ఈ రెండు దేశాలు వైదొలగినాయి.

## CCPIలో స్వీడన్‌కు మొదటి స్థానం

క్లైమెట్ ఛేంజ్ పెర్ఫార్మన్స్ ఇండెక్స్ (CCPI) 2019 ఉత్తమ ప్రదర్శన దేశాల జాబితాను ప్రకటించింది. CCPI ఇండెక్స్‌లో స్వీడన్‌కు మొదటి స్థానం లభించగా, మొరాకో రెండవ స్థానంలో, లిట్వేనియా మూడవ స్థానంలో నిలిచాయి. అన్నింటికన్నా దిగువలో సౌదీ అరేబియా ఉంది.

## రష్యాపై పారాలింపిక్ కమిటీ నిషేదం ఎత్తి

డోపింగ్ కుంభకోణానికి సంబంధించి రష్యాపై విధించిన నిషేధాన్ని ఎత్తి వేయనున్నట్లు అంతర్జాతీయ పారాలింపిక్ కమిటీ ప్రకటించింది. రష్యా అథ్లెట్లు తమ అధికారుల సహకారంతో మూకుమ్మడిగా డోపింగ్‌కు పాల్పడుతున్నట్లు తేలడంతో 2016 సం||లో ఆదేశం మొత్తం మీద పారాలింపిక్ కమిటీ నిషేధం విధించింది.

## మేసిడోనియా నాటోలో చేరడానికి ఒప్పందం

మేసిడోనియా నాటోలో చేరడానికి ఒప్పందం కుదుర్చుకుంది. మేసిడోనియా కరెన్సీ మేడిడోనియస్ దేనా.

## మేథో హక్కుల సూచీలో అమెరికాకు మొదటి స్థానం

అంతర్జాతీయ మేథో హక్కుల (IP) సూచీలో అమెరికా, బ్రిటన్, స్వీడన్, ఫ్రాన్స్, జర్మనీ దేశాలు మొదటి అయిదు స్థానాల్లో ఉన్నవి. భారతదేశం (2019) 36వ స్థానంలో ఉంది. 2018 సం||లో 44వ స్థానంలో ఉంది. అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు చెందిన గ్లోబల్ ఇన్నోవేషన్ పాలసీ సెంటర్ (GIPC) 50 దేశాల్లో IP స్థితిని విశ్లేషించి ఈ ర్యాంకులు ప్రకటించింది. 45 అంశాలను పరిశీలించి ఈ అంశాన్ని ప్రకటించాయి.

## స్వీడన్ ప్రధాని సలహాదారుగా భారత సంతతి మహిళ

స్వీడన్ ప్రధానమంత్రి కార్యాలయం (PMO)లో రాజకీయ సలహాదారురాలిగా భారత సంతతికి చెందిన మహిళ మహారాష్ట్రకు చెందిన ప్రముఖ విద్యావేత్త అశోక్ విఖేపాటిల్ కుమార్తె నీలా విఖే పాటిల్ నియమితులయ్యారు. స్వీడన్‌లో ఇటీవల అధికారం చేపట్టిన సోసల్ డెమోక్రాట్ గ్రీన్ పార్టీ కూటమి నాయకుడు స్టీఫెన్ 2019 జనవరిలో స్వీడన్ ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు.

## దుబాయ్‌లో పర్యటించిన తొలి పోప్

దుబాయిలో జరగనున్న ఇంటర్ ఫెయిత్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు క్రైస్తవ మత గురువు పోప్ ఫ్రాన్సిస్ దుబాయి చేరుకున్నారు. దీంతో దుబాయిలో పర్యటించిన తొలి పోప్‌గా పోప్ ఫ్రాన్సిస్ గుర్తింపు పొందారు. అబుదాబి యువరాజు షేక్ మహ్మద్ బిన్ జయేద్, పోప్ ఫ్రాన్సిస్‌ను ఆహ్వానించారు.

## ISF నుండి వైదొలగిన రష్యా

అమెరికా బాటలోనే ప్రచ్ఛన్న యుద్ధకాలం నాటి మధ్యశ్రేణి అణ్వస్త్ర దేశాల ఒడంబడిక (ISF) నుంచి రష్యా కూడా వైదొలగింది. ఈ ఒప్పందం నుండి తప్పుకొన్నట్లుగా అమెరికా ప్రకటించింది. రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిన్ ఈ విషయాన్ని వెల్లడించారు.

## ఈజిప్టులో ప్రాచీన సమాధులు

ఈజిప్టులో పురాతత్వ శాస్త్రవేత్తలు తాజాగా మరిన్ని పురాతన మమ్మీలను కనుగొన్నారు. ఇటీవల టాలిమిక్ శకానికి చెందిన ఒక పురాతన శ్మశానాన్ని గుర్తించారు. దీనిలో 50 మమ్మీలను వెలికితీశారు. వీటిలో 12 మంది చిన్నపిల్లల శరీరాలను భద్రపర్చినవిగా పేర్కొన్నారు. 50 మమ్మీలలో 40 మమ్మీలను పూర్తిగా వెలికితీశారు.

## బ్రెజిల్‌కు పంపిన డాక్టర్లను ఉపసంహరించుకున్న క్యూబా

మోర్ డాక్టర్స్ ఫర్ బ్రెజిల్ కార్యక్రమం కింద బ్రెజిల్‌కు పంపిన తమ డాక్టర్లను ఉపసంహరించుకున్నామని క్యూబా ప్రకటించింది. దీంతో లక్షలమంది బ్రెజిల్ పౌరుల ఆరోగ్యం సంక్షోభంలో పడింది. బ్రెజిల్ అధ్యక్షుడిగా ఎన్నికయిన కమ్యూనిస్టు వ్యతికరేకి, పచ్చి మితవాది జేర్ జేర్ బోల్సనాడో చేసిన వ్యాఖ్యల అనంతరం క్యూబా ఈ పని చేసింది.

## పరాక్రమ్ పర్వ్

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ముష్కర స్థావరాలపై 2016వ సం||లో మెరుపుదాడుల ద్వితీయ వార్షికోత్సవాలు జోధ్‌పూర్‌లో జరిగాయి. వీటిని పరాక్రమ్ పర్వ్ అంటారు.

## ఆక్రాలో గాంధీజీ విగ్రహం తొలగింపు

ఘానా రాజధాని ఆక్రాలోని యూనివర్సిటీ ఆఫ్ ఘానా క్యాంపస్‌లో ఉన్న మహాత్మగాంధీ విగ్రహాన్ని తొలిగించారు. నల్లజాతి ఆఫ్రికన్ల కన్నా భారతీయులు గొప్పవారు అంటూ గాంధీ జాత్యహంకార వ్యాఖ్యలు చేశారని అధ్యాపకులు అభ్యంతరాలు లెవనెత్తారు. దీనితో ఈ విగ్రహాన్ని తొలగించారు.

# జనవరి - 2019

## గ్లోబల్ పవర్స్ ఆఫ్ రిటైలింగ్ జాబితా

గ్లోబల్ పవర్స్ ఆఫ్ రిటైలింగ్ ప్రకటించిన శక్తివంతమైన రిటైలింగ్ సంస్థల 2019 జాబితాలో రిలయన్స్ సంస్థ 95వ స్థానంలో నిలిచింది. ఈజాబితాలో మొదటిస్థానంలో వాల్‌మార్ట్ కోస్టుకు 2వ స్థానం.

## అత్యంత విలువైన బ్రాండ్ టాటా

కన్సల్టెన్సీ సంస్థ బ్రాండ్ ఫెనాన్స్ (లండన్) జాబితాను తయారు చేసింది. అయితే 100 సంస్థలకు అంతర్జాతీయ ర్యాంకులు విడుదల చేసింది. దానిలో టాటాకు 86వ స్థానం వచ్చింది.

## అత్యంత రద్దీ ఎయిర్ పోర్ట్‌గా దుబాయ్

ప్రపంచంలో అత్యంత రద్దీయైన ఎయిర్ పోర్టుగా దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం వరుసగా అయిదోసారి నిలిచింది. ఈ ప్రయాణికుల్లో ఎక్కువ మంది భారతీయులు ఉన్నారు. ప్రతీ సం// ప్రపంచంలో అత్యంత రద్దీయైన విమానాశ్రయంగా దుబాయ్ ఎయిర్ పోర్ట్ రికార్డుకెక్కింది.

## పాత్రికేయుల ప్రమాదకర దేశాల్లో అఫ్గానిస్తాన్

పాత్రికేయుల ప్రమాదకర దేశాల్లో ఆఫ్గానిస్తాన్‌కు మొదటి స్థానం లభించింది. "రిపోర్టుర్స్ వితౌట్ బోర్డర్స్" సంస్థ నివేదిక తేల్చింది. భారత్‌కు అయిదవ స్థానం లభించింది.

## ప్రపంచంలో అత్యధిక గిరిజన భాషలకు లిపులు

ప్రపంచంలో అత్యధిక భాషలకు లిపులను తయారు చేసిన మొట్టమొదటి మహిళగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ఆచార్య ప్రసన్నశ్రీ రికార్డు సృష్టించారు. అమెరికా తయారు చేసిన అట్లాస్‌లో ప్రసన్నశ్రీ తయారు చేసిన 38 భాషలను పొందుపరిచారు.

## చైనా హక్కుల న్యాయవాదికి జైలు

దేశ ద్రోహం అభియోగాలపై చైనాకు చెందిన ప్రముఖ మానవ హక్కుల న్యాయవాది వాంగ్ క్వాన్ జాంగ్‌కు ఆదేశ కోర్టు నాలుగున్నర సంవత్సరాలు జైలు శిక్ష విధించింది. ఈయన రాజకీయ కార్యకర్తలు, భూ నిర్వాసితుల తరపున వాంగ్ వాదనలు వినిపించేవారు. ఈయన పై 2016 జనవరిలో దేశద్రోహం అభియోగాలు మోపారు.

## ప్రపంచ MBA ర్యాంకుల్లో USAకు మొదటి స్థానం

USAకు చెందిన స్టాన్ ఫోర్డ్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఫైనాన్షియల్ టైమ్స్ 2019 జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. రెండవ స్థానంలో USK చెందిన హార్వార్డ్ బిజినెస్ స్కూల్ ఉంది. ఫ్రాన్స్/ సింగపూర్‌లు మూడవ స్థానంలో ఉన్నవి. హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ISB) నిర్వహిస్తున్న PGP (పిజీ ప్రోగ్రాం ఇన్ మెనేజ్‌మెంట్)కి ప్రపంచ వ్యాప్తంగా 2019 ఫైనాన్షియల్ టైమ్స్ MBA ర్యాంకింగ్స్‌లో 24వ స్థానం దక్కింది.

## ప్రపంచంలో టాప్ - 3 స్థానంలో TCS

IT సేవల్లో భారత కంపెనీలు ప్రతిభ మరోసారి ప్రపంచానికి తెలిపింది. ఈ రంగంలో TCS ప్రపంచంలోనే మూడో అత్యంత విలువైన బ్రాండ్‌గా గుర్తింపు పొందింది. 2018 - 19 ఆర్థిక సంవత్సరానికి గాను యాక్సెంచర్, IBM మొదటి రెండు స్థానాల్లో నిలవగా, TCS మూడోస్థానంలో ఉన్నట్లు బ్రాండ్ ఫైనాల్ రిపోర్టు తెలియజేసింది.

## 2019 సం// ఫిబ్రవరిలో ట్రంప్, కిమ్ భేటీ

2019 సం// ఫిబ్రవరిలో అమెరికా అధ్యక్షుడు, డోనాల్డ్ ట్రంప్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ భేటి కానున్నట్లు వైట్ హోస్ ప్రకటించింది. ఈ భేటి సందర్భంగా ఉత్తర కొరియా అణు నిరాయుధికరణ క్షిపణి అభివృద్ధి కార్యక్రమంపై ఇరు దేశాధినేతలు చర్చించనున్నారు. 2018 జూన్ 12న సింగపూర్‌లో ట్రంప్, కిమ్ తొలిసారి భేటి అయ్యారు.

## కళింగ విద్యాసంస్థల్లో ప్రపంచ కవుల సమ్మేళనం

భువనేశ్వర్‌లోని కళింగ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ (KIIT), కళింగ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో 39వ ప్రపంచ కవుల సమ్మేళనంను నిర్వహిస్తుంది. 2019 అక్టోబరు జరిగే ఈ సమ్మేళానానికి దాదాపు 100 దేశాలకు చెందిన 500 మందిపైగా కవులు, రచయితలతో పాటు నోబుల్ గ్రహీతలు హాజరు అవుతారు.

## G - 77 ఛైర్మన్ షిప్ పాలస్తీనాకు

UNOలో సభ్యత్వం ఉన్న అభివృద్ధి చెందుతున్న దేశాల కూటమి G-77 ఛైర్మన్ షిప్ పాలస్తీనాకు దక్కింది. UNOలోని 134 సభ్యదేశాలకు G-77 లో సభ్యత్వం ఉంది. పాలస్తీనాకు UNOలో సభ్యత్వం లేకపోయినప్పటికి G-77 కూటమికి నాయకత్వం వహించే అవకాశం లభించింది. ఇప్పటి వరకు ఈజిప్టు ఈ గ్రూపునకు నాయకత్వం వహించింది.

## అనోసియేషన్ ప్రపంచ కాంగ్రెస్

కేరళలోని కోచ్చిలో 2019 ఫిబ్రవరి 20 నుండి మూడు రోజుల పాటు అంతర్జాతీయ ప్రకటనల అసోసియేషన్ 44వ ప్రపంచ కాంగ్రెస్ సభ జరుగుతుంది. ఈ సభకు 2000 మంది ప్రతి నిధులు హాజరుఅవుతారు. ప్రపంచ స్థాయి పారిశ్రామిక వేత్తలు, సినినటులు హాజరు అవుతారు.

## స్వీడన్ PMగా స్టెఫెన్ లోఫ్‌వెన్

స్టెఫెన్ లోఫ్‌వెన్ స్వీడన్ ప్రధాన మంత్రిగా రెండవసారి ఎన్నికయినారు. ఈయన స్వీడన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీకి చెందినవారు. ఈయనకు అనుకూలంగా 153 ఓట్లు వచ్చినవి.

## అరబ్ ఆర్థిక మరియు సోషల్ అభివృద్ధి సమ్మిట్

అరబ్ ఆర్థిక మరియు సోషల్ అభివృద్ధి సమ్మిట్ బీరుట్‌లో జరిగింది. ఈ సమ్మిట్‌లో 29 అంశాలపై చర్చలు జరిపారు. అరబ్ దేశాల ప్రతి నిధులు హాజరు అయినారు.

## ఆధార్‌కార్డుతో నేపాల్, భూటాన్ దేశాలకు

నేపాల్, భూటాన్ దేశాలకు వెళ్ళడానికి పాస్ పోర్టుగా ఆధార్‌కార్డు ఉపయోగాపడుతుంది అని ప్రభుత్వం తెలిపింది. 15 సం// లోపు, 65 సం// పైబడినవారు ఆధార్ కార్డు చూపించి ఆ దేశాలలో పర్యటించవచ్చు అని తెలిపారు.

## మధ్యధర సముద్రంలో 170 మంది జలసమాధి

ఉత్తర ఆఫ్రికా నుంచి యూరప్ బయల్దేరిన రెండు పడవలు మధ్యధర సముద్రంలో మునిగిపోయిన ప్రమాదాల్లో కనీసం 170 మంది వరకు మరణించారు. అందులో ఒకటి లిబియా తీరం నుండి బయల్దెరగా, రెండవది మొరకో సమీపం నుండి బయల్దేరింది.

## 2019 జపాన్ ప్రైజ్

డాక్టర్ రతన్ లాల్‌కు 2019 జపాన్ ప్రైజ్ లభించింది. ఈయనకు "Biological Productoin Ecology"లో ఈ అవార్డును జపాన్ పౌండేషన్ వెల్లడించింది. ఈ అవార్డుకు 50 మిలియన్ల జపానీస్ యోన్‌లను అందజేస్తారు.

## బీరుండా కొత్త రాజధాని Gitega

బీరుండా దేశం Gitega ను కొత్త రాజకీయ రాజధానిగా ప్రకటించింది. ఇంతకు ముందు ఉన్న రాజధానిని బీజుంబిరాను ఆర్థిక అంశాలకు వేదికగా ప్రకటించారు.

## మెక్సికోలో 66 మంది సజీవదహనం

సెంట్రల్ మెక్సికోలో అక్రమంగా ఏర్పాటు చేసుకొని ఉన్న ఓ పెట్రోలు పైప్‌లైన్ వద్ద జరిగిన ప్రమాదంలో 66 మంది ప్రజలు ప్రాణాలో కోల్పోయారు. ఈ సంఘటన మెక్సికో నగరానికి 105 కి||మీ దూరంలో జరిగింది.

## సోమాలియాలో 73 మంది తీవ్రవాదులు హతం

సోమాలియా సైన్యం జరిపిన దాడిలో 73 మంది అల్ షబాబ్ తీవ్రవాదులు హతమయ్యారు. ఆఫ్రికన్ శాంతి దళాల సహకారంతో సైన్యం ఈ దాడులు చేసింది.

## నికోబార్ దీవుల్లో భూకంపం

అండమాన్ నికోబార్ దీవుల్లో బలమైన భూకంపం 6.0 తీవ్రత రిక్టర్ స్కేలుపై నమోదయింది అని జాతీయ భూకంప అధ్యయన కేంద్రం తెలియజేసింది. ఎటువంటి ఆస్తి, ప్రాణనష్టం జరగలేదని తెలియజేసింది.

## ముగ్గురు భారతీయ అమెరికన్లకు కీలక పదవులు

ముగ్గురు భారత సంతతి అమెరికన్లకు కీలక పదవులు దక్కాయి. అత్యంత ప్రాధాన్యమైన మూడు విభాగాలకు వీరిని నియమించారు రీటా బరన్వాల్‌ను అణు సాంకేతిక పరిశోధన, అభివృద్ధి నిర్వహణ, వసతుల కల్పనకు అధిపతిగా, యేల్ విశ్వవిద్యాలయం గ్రాడ్యుయేట్ అయిన బంజాయ్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు సహాయకుడిగా, అమెరికా న్యాయశాఖలో సలహాదారుడిగా పనిచేస్తున్నారు. బీయల్ పటేల్ ఫైనాన్సియల్ స్టెబిలిటి ఓవర్ సైట్ కౌన్సిల్ కోశాగార సహాయ కార్యదర్శిగా ఉన్నారు.

## జాబిల్లిపై మొక్కను మొలిపించిన చైనా

చైనా నాటిక తొలి విత్తు మొలకెత్తింది. దీనితో జాబిల్లిపై మొక్కను మొలిపించిన తొలిదేశంగా చైనా చరిత్ర సృష్టించింది. ఇటీవల చంద్రుడి రెండో వైపునకు చాంగే - 4 వ్యోమనౌకను పంపిన సంగతి తెలిసిందే.

## ఇరాన్‌లో కూలిన సైనిక విమానం

ఇరాన్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులలో సైనిక విమానం కుప్పకూలడం వలన 15 మంది మరణించారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు సమీపంలో ఈ ప్రమాదం జరిగింది.

## చైనాలో 21 మంది మరణం

చైనాలోని బొగ్గుగని పైకప్పుకూలిన దుర్ఘటనలో 21 మంది మరణించారు. ఈ దుర్ఘటన పాన్‌గిజ ప్రావిన్స్‌లోని లిజాగపు బొగ్గు గనిలో జరిగింది.

## చైనా సరిహద్దుల్లో 44 వ్యూహాత్మక రహదారులు

చైనా సరిహద్దుల వెంబడి 44 వ్యూహాత్మక రహదారుల నిర్మాణాన్ని చేపట్టాలని భారత కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వీటికి తోడు పాకిస్తాన్‌తో సరిహద్దు కలిగిన పంజాబ్, రాజస్థాన్‌లో 2100 కి//మీ మేర రోడ్లు వేయనుంది.

## జపాన్‌లో ద్వైపాక్షిక స్వాప్ ఏర్పాటుకు ఆమోదం

జపాన్‌తో 75 బిలియన్ డాలర్ల మేర ద్వైపాక్షిక స్వాప్ ఏర్పాటు ప్రతిపాదనను కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనితో స్వాప్ ఏర్పాటుకు బ్యాంక్ ఆఫ్ జపాన్‌తో RBI ఒప్పందం చేసుకునేందుకు అధికారం కల్పించినట్లు అయింది.

## ఐబా ర్యాంకింగ్స్‌లో మేరీ కోమ్‌కు అగ్రస్థానం

అంతర్జాతీయ బాక్సింగ్ సంఘం (ఐబా) 2019 జనవరి 10న విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో భారత మహిళా బాక్సర్ మేరీకోమ్ అగ్రస్థానంలో నిలిచింది. మేరీ 48 కేజీల కేటగిరిలో 1700 పాయింట్లు సాధించి మొదటిస్థానం దక్కించుకుంది. 2018 సం// నవంబరులో ఆరోసారి ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్ మేరీ గెలిచిన విషయం తెలిసిందే.

## చైనా చేతిలో అత్యాధునిక నేవీ రాడార్

చిన్న సైజ్‌లో ఉండే అత్యాధునిక మారిటైమ్ రాడార్‌ను చైనా అభివృద్ధి చేసింది. భారత దేశ భూభాగం కన్నా పెద్ద ప్రాంతంపైన కూడా ఈ రాడార్ నిఘా పెట్టగలదని హాంకాంగ్ నుంచి వెలువడే సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పత్రిక వెల్లడించింది.

## పాకిస్తాన్ లో భారత్ ప్రసారాలపై నిషేధం

తమ సంస్కృతి దెబ్బతినే భారత సంస్కృతి, సంప్రదాయాలకు చెందిన కథలు, సిరియళ్లు, చిత్రాలను తమ TV చానెళ్లలో ప్రసారం చేయడానికి అనుమతించబోమని పాకిస్తాన్ సుప్రీంకోర్టు తెలిపింది. ప్రభుత్వం ఈ తీర్పును అమలు చేసింది.

## కాలిఫోర్నియాలో గోల్డెన్ గ్లోబ్స్

ప్రతిష్టాత్మక గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాలు వేడుక కాలిఫోర్నియాలోని బెవర్లీ హిల్స్ నగరంలో జరిగింది. ఈ సారి విజేతల జాబితాలో అమెరికన్ హస్య ప్రధాన చిత్రం “గ్రీన్ బుక్” మూడు పురస్కారాలతో అగ్రస్థానం దక్కించుకుంది. తర్వాత స్థానాల్లో బ్రిటీష్ చిత్రం బోహెమియన్ రాప్సోడి, స్పానిష్ చిత్రం రోమా, చెరో రెండు పురస్కారాలను దక్కించుకున్నాయి. ఉత్తమ చిత్రం (డామా) బోహెమియన్ రాప్సోడి ఉత్తమ చిత్రం (మ్యూజికల్ అకాకమడి) గ్రీన్ బుక్, ఉత్తమ నటుడు (డామా), రమిమలెక్ (బోహెమియన్ రాప్సోడి), ఉత్తమ నటుడు (మ్యూజికల్ ఆర్ కమెడి) క్రిస్టియన్ బాలె (వైస్) ఉత్తమనటి (డామా) గ్లెన్ కోజ్ (దివైఫ్), ఉత్తమ దర్శకుడు ఆల్ఫోన్సో కౌరోనా ఉత్తమ విదేశీ భాషా చిత్రం రోమా ఉత్తమ యానిమేషన్ చిత్రం స్పైడర్ మ్యాన్, ఇన్ టు ది స్పైడర్ వెర్స్

## వైదోలిగిన మలేషియా రాజు

మలేషియా రాజు సూల్తాన్ మహ్మద్ సింహాసనం నుండి వైదొలగినారు. ఈయన ముస్లిం మెజార్టీ దేశమైన మలేషియాకు 2018 సం// బ్రిటన్ నుంచి స్వాతంత్రం లభించింది. నాటి నుండి ఈ దేశం రాజ్యాంగ పరమైన రాచరికపాలనలో ఉంది. 9 రాష్ట్రాలల్లోని ఇస్లామిక్ రాచ కుటుంబాల వారసుల నడుమ అయిదు సంవత్సరాల కొకసారి సింహాసనం చేతులు మారుతుంది. సూల్తాన్ మహ్మద్ 2019 డిసెంబరులో సింహసనం అదిష్టించాడు. మలేషియాలో రాజు పాత్ర లాంఛన ప్రాయమ్ అక్క ప్రధాని, మంత్రిమండలి ఉంటుంది.

## థాయిలాండ్‌లో పబుక్ తుపాన్

థాయ్‌లాండ్‌లో విధ్వంసం సృష్టించిన పబుక్ తుఫాన్ అండమాన్, నికోబార్ దీవుల దిశగా చురుగ్గా సాగుతుంది. రాజధాని పోర్టు బ్లెయిర్‌కు 310 కి//మి// దూరంలో అండమాన్ సముద్రంలోని తూర్పు ఈశాన్య ప్రాంతంలో తుఫాన్ కేంద్రీకృతమై ఉన్నది.

## ఆఫ్ఘన్ లో బంగారు గని కూలి 30 మంది మృతి

ఆఫ్ఘనిస్తాన్‌లో బంగారు గని కూప్ప కూలడంతో 30 మంది మరణించారు. దక్షిణ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది.

## మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్‌ను రూపొందించిన చైనా

మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్ (MOAB) పేరుతో అమెరికా రూపొందించిన శక్తివంతమైన అణ్వస్త్రేతర ఆయుధానికి పోటీగా చైనా రక్షణ సంస్థ "నారిన్‌కో" ఒక భారీ బాంబును రూపొందించింది. చైనీస్ వర్షన్ ఆఫ్ మదర్ బాంబ్‌గా పిలిచే ఈ ఆయుధాన్ని H-6K బాంబర్ సహాయంతో నారిన్‌కో ప్రయోగించింది.

## ప్రపంచవ్యాప్తంగా అతివేగంగా అభివృద్ధి చెందే నగరాలు

ప్రపంచంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో మొదటి 10 భారత దేశ నగరాలేనని ఆక్స్‌ఫర్డ్ తాజా నివేదిక చెబుతుంది. ఈ సంస్థ 2019-2035 మధ్యకాలంలో ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందే నగరాల జాబితాను విడుదల చేసింది.

## CCPI లో స్వీడన్‌కు మొదటి స్థానం

క్లైమెట్ ఛేంజ్ పర్ఫామెన్స్ ఇండెక్స్ (CCPI)-2019లో స్వీడన్‌కు మొదటి స్థానం లభించింది. మొరాకోకు 2వ స్థానం, లితునియాకి 3వ స్థానం, క్రింది నుండి మొదలు మొదటి స్థానాల్లో వరుసగా సౌదీ అరేబియా, యుఎస్, ఇరాన్, సౌత్ కొరియా, తైవాన్‌లు ఉన్నవి.

## GMR గ్రూప్ మలేషియా ఎయిర్‌పోర్టు మధ్య ఒప్పందం

GMR హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో తన పెంచుకోవాలనే కార్యరూపం దాల్చలేదు అయితే అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్వహిస్తున్న కంపెనీల్లో GMR గ్రూపునకు 63శాతం వాటా ఉంది. మిగిలిన 11 శాతం వాటాకు మలేషియా ఎయిర్‌పోర్ట్ హోల్డింగ్ బెర్హాద్‌తో GMR గ్రూపు ఒప్పందం కుదుర్చుకుంది.

## ప్రతినిధుల సభలో డెమొక్రాట్ల ఆధిక్యం

అమెరికాలో ప్రతినిధుల సభలో డెమొక్రాట్లు అధిక్యంలో కొనసాగింది. 435 మంది సభ్యుల ప్రతి నిధుల సభలో 235 మంది డెమొక్రాట్లు, 199 మంది రిపబ్లికన్లు సభ్యులుగా ఉన్నారు.

## క్యూబా విప్లవానికి 60 సం||రాలు

క్యూబా విప్లవానికి జనవరి 1, 2019 నాటికి 60 సం||రాలు పూర్తయింది. అయితే క్రేడిల్ ఆఫ్ ది రెవల్యూషన్‌గా పిలిచే శాంటియాగో డి క్యూబాలో సంస్మరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా టాక్సిన్ - 2018

వర్డ్ ఆఫ్ ది ఇయర్ - 2018గా టాక్సిన్ అనే పదం నిలిచిందని ఆక్స్‌ఫర్డ్ సంస్థ జనవరి 1న ప్రకటించింది. ఈమేరకు 2018 సం||లో టాక్సిన్ అనే పదాన్ని ఎక్కువమంది తమ డిక్షనరీలో వెతికినట్లు తెలిపింది. అలాగే నోమొఫోబియా అనే పదం వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా గా నిలిచినట్లు కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ ప్రకటించింది.

## సౌదీ అరేబియా వీసాలను రద్దుచేసిన అమెరికా

ది వాషింగ్‌టన్ పోస్ట్ పాత్రికేయుడు జమాల్ ఖషోగి హత్య ఘటనపై అమెరికా చర్యలు చేపట్టింది. హత్యతో సంబంధం ఉన్న పలువురు సౌదీ అరేబియా అధికారులు, మంత్రుల వీసాలను రద్దు చేయనున్నట్లు అమెరికా ప్రకటించింది.

## పాకిస్తాన్‌లో 537 మంది భారత ఖైదీలు

పాకిస్తాన్ జైళ్లలో ప్రస్తుతం 537 మంది భారతీయులు బందీలుగా ఉన్నారు. వారిలో 54 మంది సాధారణ వ్యక్తులు కాగా, మిగిలినవారు 483 మంది జాలర్లు. మనదేశ కారాగారాల్లో 347 మంది పాకిస్తానీలు ఉన్నారు. వారిలో 249 మంది సాధారణ పౌరులు, మిగిలినవారు జాలర్లు.

### డిసెంబరు - 2018

## ఫిలిప్పీన్స్‌లో భూకంపం

ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.9గా నమోదైంది. ఇది దావో సిటీకి దక్షిణ ప్రాంతంలో 59 కి||మీ లోతున భూకంప కేంద్రం కేంద్రీకృతం అయింది. 220 మంది ప్రాణాలు కోల్పోయారు.

## ఎత్తు తగ్గిన క్రకటోవా అగ్నిపర్వతం

ఇండోనేషియాలో సునామి సంభవించడంతో క్రకటోవా అగ్ని పర్వతం 67 శాతం ఎత్తు తగ్గింది. ఈ విషయాన్ని ఇండోనేషియా ఒల్కనాలజీ ఏజెన్సీ తెలియజేసింది. ఇంతకు ముందు ఈ పర్వతం 338 మీటర్ల ఎత్తు ఉంది. అది 110 మీటర్ల ఎత్తుకు తగ్గింది.

## ఈజిప్ట్ పరిమిడ్ వద్ద ఉగ్రవాదదాడి

ఈజిప్ట్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 40 మంది ఉగ్రవాదులు మరణించారు. ఈజిప్ట్ పిరమిడ్‌ల వద్ద పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులు చేయడం వలన పోలీసులు ఉగ్రవాదులపై దాడి చేశారు. ఈ సంఘటనలో 40 మంది ఉగ్రవాదులు మరణించారు.

## సిరియాశాంతి పునరుద్దరణ

సిరియాలోశాంతి స్థాపనకై ముందుకు పోవాలని రష్యా, జర్మనీ, ఫ్రాన్స్, టర్కీ దేశాలు కలిసి ఉమ్మడి ప్రణాళికను రూపొందించాయి. ఈ నాలుగు దేశాలు కలిసి సంయుక్త ప్రకటనను చేశాయి.

## ఆఫ్రికా రాజకీయ రాజధాని

ఆఫ్రికా దేశం బురేండి గిటెగా నగరాన్ని తన నూతన రాజకీయ రాజధానిగా 2018 డిసెంబరు నెలలో ప్రకటించింది. ఇప్పటి వరకు రాజధానిగా కొనసాగిన బుజుంబురా ఇక నుండి దేశ ఆర్థిక రాజధానిగా కొనసాగుతుందని దేశాధ్యక్షుడు ఎన్‌కురు జిజా ప్రకటించారు. ఈ దేశానికి 1962 సం// వలస పాలన నుంచి స్వాతంత్రం లభించింది.

## 3643 కోట్ల రూ// శివాజీ విగ్రహం

అరేబియా సముద్రంలో ముంబై తీరంలో ఏర్పాటు చేయనున్న మరాఠీ మహారాజ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి మహారాష్ట్ర ప్రభుత్వం రూ// 3,643.78 కోట్లు ఖర్చు చేయనుంది. మొత్తంగా 2022 - 23 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుంది అని తెలిపింది.

## చైనా పాల దిగుమతులపై నిషేధం పొడిగింపు

చైనా నుంచి దిగుమతి అయ్యే పాలు, పాల ఉత్పత్తులు సహా చాక్లెట్లపై ఉన్న నిషేధాని మరో నాలుగు నెలల పాటు కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ నిషేధం 2019 ఏప్రిల్ 23 దాకా ఇది వర్తిస్తుందని వివరించారు.

## ఆఫ్ఘనిస్తాన్‌లో ఉగ్రవాద దాడులు

ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్‌లోని ప్రజపనులశాఖపై ఉగ్రవాదులు దాడులు చేశారు. ఈ దాడులలో 43 మంది మరణించారు అని ఆరోగ్యశాఖ తెలపింది.

## జపాన్‌లో భూకంపం

జపాన్‌లోని మికులా, జియా అగ్ని పర్వత ప్రాంతాల్లో రిక్టర్ స్కేలుపై 5.5 తీవ్రత నమోదయింది. అదే సమయంలో పసిఫిక్ ద్వీప దేశం టొంగాలోనూ భూమి కంపించింది.

## 15వ గ్లోబల్ SME బిజినెస్ సమ్మిట్

15వ గ్లోబల్ SME బిజినెస్ సమ్మిట్ న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమ్మిట్ మినిస్ట్రీ ఆఫ్ MSME అండ్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే వ్యాపార సంబంధ మార్పుల గురించి చర్చించారు.

## రోహింగ్యాలపై హింసను వ్యతిరేకించిన UNO

రోహింగ్యా ముస్లింలపై తీవ్ర స్థాయిలో మానవ హక్కుల ఉల్లంఘనలు కొనసాగుతుండడాన్ని UNO కమిటి తీవ్రంగా ఖండించింది. జనరల్ అసెంబ్లీకి చెందిన మానవ హక్కుల తీర్మానానికి అనుకూలంగా 142 ఓట్లు వచ్చాయి. 10 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి.

## రష్యాలో భూకంపం

రష్యాలోని తూర్పు ప్రాంతాలలో కేమ్ చాలంటాలోని కమాండర్ దీవుల వద్ద భూకంపం సంభవించింది. భూకంప రిక్టర్ స్కేలుపై 7.4 నమోదైనట్లు చైనా ఎర్త్ క్వేక్ నెట్ వర్క్ సెంటర్ వెల్లడించింది. 82 కిలోమీటర్ల వరకు దీని ప్రభావం ఉంటుంది అని తెలియజేసింది.

## ఈఏటి మేటి వ్యక్తి ఖషోగ్గి

2018 సం// రానికి మేటి వ్యక్తిగా వాల్ స్ట్రీట్ పత్రిక జర్నలిస్ట్ జమాల్ ఖషోగ్గిని టైమ్స్ పత్రిక గుర్తించింది. టర్కీలోని సౌదీ అరేబియా కాన్సులేట్‌లో ఆయన హత్యకు గురయ్యారు. 2018 సంవత్సరానికి మేటి వ్యక్తిగా వాల్ స్ట్రీట్ పత్రిక జర్నలిస్టు.

## 13సం//రాలకే సాఫ్ట్‌వేర్ కంపెనీ

9సం// రాలకే మొబైల్ యాప్‌ను అభివృద్ది చేసిన భారతీయ బాలుడు ఇప్పుడు 13 సం//రాలకే ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ దుబాయ్‌లో స్థాపించాడు. కేరళకు చెందిన అదిత్యన్ రాజేశ్ 5సం// రాలకే కంప్యూటర్ వాడటం ప్రారంభించారు. ఇతను పలు కంపెనీలకు వెబ్ సైట్లు లోగోలు రూపొందిస్తున్నాడు.

## మిస్ యునివర్స్ కాట్రియానా

మిస్ యునివర్స్ 2018 కిరిటాన్ని ఫిలిప్పీన్స్ యువతి కాట్రియానా గ్రే సోంతం చేసుకుంది. 93 దేశాలకు చెందిన యువతులు ఈ కిరిటంకోసం పోటీ పడగా కాట్రీయానా విజేతగా నిలిచింది. 2018 డిసెంబరు నెలలో బ్యాంకాక్‌లో జరిగిన ఈ పోటీలో ఆమెను విజేతగా ప్రకటించారు.

## మిస్ ఇండియా వరల్డ్ వైడ్‌గా శ్రీసైనీ

మిస్ ఇండియా వరల్డ్ వైడ్ కిరిటం భారతీయ అమెరికన్ యువతి శ్రీ సైనీకి దక్కింది. న్యూజెర్సీలోని ఫోర్ట్స్ సిటిలో జరిగిన 27వ ప్రపంచ పోటీల్లో 17 దేశాల్లోని భారతీయ సంతతికి చెందిన యువతులు పాల్గొన్నారు. ఆస్ట్రేలియాకు చెందిన సాక్షి సిన్హా బ్రిటన్‌కు చెందిన అనూషా సరీన్ మొదటి, రెండో రన్నరప్‌గా ఎంపిక అయినారు.

## ఐర్లాండ్‌లో అబార్షన్ చట్టబద్ధం

అబార్షన్‌ను చట్టబద్ధం చేస్తూ ఐర్లాండ్ పార్లమెంట్ డిసెంబరు (2018) నెలలో రాజ్యాంగ సవరణ చేసింది. 2018 జనవరి నుంచి ఈ సవరణ చట్టం అమల్లోకి వస్తుందని ఐర్లాండ్ ప్రధాని లియో వారద్కర్ తెలిపారు. దీంతో గర్భం ధరించిన మహిళ ఆరోగ్యానికి ప్రమాదం వాటిల్లుతుందన్న సందర్భంలో 12 వారాల వరకు ఎప్పుడైనా అబార్షన్ చేయించుకోవచ్చు.

## 39వ గల్ఫ్ కో అపరేషన్ కౌన్సిల్ సమ్మిట్

39వ గల్ఫ్ కో అపరేషన్ కౌన్సిల్ సమ్మిట్ సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగింది. ఆదేశ రాజు సాల్మన్ హాజరు అయినారు. 40వ గల్ఫ్ కో అపరేషన్ కౌన్సిల్ సమ్మిట్ యునైటెడ్ అరబ్ ఎమిరైటీస్‌లో జరుగుతుంది.

## మాలిలో మారణహోమం

మాలిలో సాయుధులు మారణ హోమం సృష్టించారు. తుపాకీతో విచక్షణ రహితంగా కాల్పులు జరుపుతూ 47 మంది పౌరులను బలి తీసుకున్నారు. ఇక్కడ నీరు, భూముల కోసం, వీరి మధ్య ఎప్పుటికప్పుడు ఘర్షణలు జరుగుతుంటాయి.

## విశ్వాస తీర్మానంలో నెగ్గిన థెరిసా

బ్రెగ్జిట్ ఒప్పందం నేపధ్యంలో బ్రిటన్ ప్రధానమంత్రి థెరిసా మే తన నాయకత్వంపై పెట్టిన విశ్వాస తీర్మానంలో విజయం సాధించారు 2022 సం// జరిగే సాధారణ ఎన్నికల్లో కన్సర్వేటివ్ పార్టీకి నాయకత్వం వహించబోనని నచ్చ జెప్పడం ద్వారా తమ పార్టీలోని తిరుగుబాటు సభ్యులను చల్లబరిచి గెలుపు అందుకున్నారు. ఆమెకు రహస్య ఓటింగ్‌లో 83 శాతం ఓట్లు వచ్చాయి.

## క్లైమెట్ చెంజ్ ఫెర్మమెన్స్ ఇండెక్స్

క్లైమెట్ చెంజ్ ఫెర్మమెన్స్ ఇండెక్స్‌లో (2018) స్వీడన్ మొదటి స్థానాన్ని పోందింది. భారత్‌కు 11వ స్థానం లభించింది. జర్మనీకి 27వ స్థానం, సౌదీఅరేబియాకు 60 స్థానం దక్కింది.

## వరల్డ్ కస్టమ్స్ ఆర్గనైజేషన్

వరల్డ్ కస్టమ్స్ ఆర్గనైజేషన్ (WCO) పాలసీ కమీషన్ 80వ సమావేశాలు ముంబైలో జరిగాయి. సంస్థ ప్రధాన కార్యదర్శితో పాటు 30 దేశాలకి చెందిన కీలక అధికారులు ఈ సమావేశాల్లో పాల్గొన్నారు. దీన్ని 1952 సం// లో కస్టమ్స్ కో- అపరేషన్ కౌన్సిల్ పేరుతో ప్రారంభించారు.

## గ్లోబల్ అగ్రికల్చర్‌లో ఫూడ్ సమ్మిట్

గ్లోబల్ అగ్రికల్చర్‌లో మరియు ఫూడ్ సమ్మిట్ 2018 జార్ఖాండ్ రాష్ట్రంలో రాంచీలో జరిగింది. ఈ సమ్మిట్ 2 రోజుల పాటు జరిగింది. దాదాపు ఏడు దేశాలు హాజరు అయినాయి.

## అంతర్జాతీయ టెబుల్ టెన్నిస్ సమాఖ్య

భారత అగ్రశేణి టెబుల్ టెన్నిస్ క్రీడాకారిణి మానిక బత్రా అరుదైన ఘనత అందింది. అంతర్జాతీయ టెబుల్ టెన్నిస్ సమాఖ్య (ITTF) అందించే వర్ధమాన టీ టీ స్టార్ అవార్డును గెలుచుకుంది. ఈ ఘనత సాధించిన తొలిస్టార్ మానిక

## టైమ్ మ్యాగజైన్ మేటి వ్యక్తిగా ఖషోగీ

టర్కీలోని సౌదీ అరేబియా కాన్సులేట్ హత్యకు గురైన పాత్రికేయుడు జమాల్ ఖషోగికి అరుదైన గౌరవం దక్కింది. ఈ ఏడాది మేటి వ్యక్తిగా టైమ్ మ్యాగజైన్ అయన్ను గుర్తించింది. వేదింపులకు గురైన ఇతర పాత్రికేయులతో పాటు అయన్ను "సత్యసంరక్షకులుగా" అభివర్ణించింది.

## లక్సంబర్గ్‌లో ఉచిత రవాణా విధానం

ఐరోపా దేశమైన లక్సంబర్గ్‌లో ఉచిత రవాణా విధానం ప్రవేశ పెట్టనున్నారు. ఈ మేరకు 2020 నుండి దేశంలో ఉచిత ప్రజా రవాణాను ప్రవేశ పెట్టనున్నట్లు ఆ దేశ ప్రధాని గ్జేవియర్ బెటెల్ ప్రకటించారు. ప్రపంచంలో ఉచిత ప్రజా రవాణాను అమలు చేయనున్న తొలి దేశం లక్సంబర్గ్.

## 400 కోట్ల రూ// పెట్టుబడుల ఉపసంహారణ

కేవలం అయిదు రోజుల్లో విదేశీ సంస్థ గత ఇన్వెస్టర్లు 400 కోట్ల రూ// ఉపసంహరించుకున్నారు. ఈ నేపథ్యంలో 2018 డిసెంబరు 3 - 7 తేదీలలో మొత్తం రూ.383 కోట్లు క్యాపిటల్ మార్కెట్ నుండి ఉపసంహరించుకున్నారు.

## అఫ్గానిస్తాన్‌లో ఉగ్రవాద దాడి

అఫ్గానిస్తాన్‌లోని బలాబలూక్ జిల్లాలో సైనిక స్థావరంపై భారీ ఉగ్రవాద దాడి జరిగింది. ఈ దాడిలో 10 మంది మరణించారు. ఈ విషయాన్ని అఫ్గానిస్తాన్‌లోని పజ్ హాక్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. సైనిక స్థావారాలపై దాడులు జరిగాయి.

## అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా 2023

చిరుధాన్యాలకు ప్రోత్సాహం కల్పించేందుకు భారత్ చేస్తున్న కృషికి అంతర్జాతీయ మద్దతు లభించింది. 2023 సం||రాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా పాటించాలన్న భారత్ ప్రతిపాదనను UN అనుబంధంగా ఉన్న ఆహార వ్యవసాయ సంస్థ (FAO) ఆమోదం తెలిపింది.

## తాత్కాలికంగా బ్రిటన్ గోల్డెన్ వీసా రద్దు

గోల్డెన్ వీసా టైర్ ఇన్వెస్టర్ వీసాను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు బ్రిటన్ ప్రకటించింది. గోల్డెన్ వీసా దుర్వినియోగం అయ్యే అవకాశాలున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆదేశ ప్రభుత్వం వెల్లడించింది. బ్రిటన్‌లో పెట్టుబడులు పెట్టే విదేశీ కోటీశ్వరులకు శాశ్వత నివాసాల పౌరసత్వం ఇచ్చేందుకు గోల్డెన్ వీసాను జారీ చేస్తారు.

## ఆసియాలో అత్యంత ఆకర్షణీయ మహిళగా దీపికా

ఆసియాలో అత్యంత ఆకర్షణీయ మహిళగా ప్రముఖ బాలీవుడ్ నటి దీపికా పదుకోనే నిలిచింది. ఈ మేరకు లండన్ కేంద్రంగా పనిచేస్తున్న వారపత్రిక ఈస్టర్న్ 50 మందితో కూడిన జాబితాను విడుదల చేసింది. రెండవ స్థానంలో ప్రియాంక చోప్రా నిలిచారు.

## న్యూ కాలెడోనియాలో భూకంపం

పసిఫిక్ మహాసముద్రంలోని న్యూ కాలెడోనియా ద్వీప సమూహంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దాని తీవ్రత 7.5గా నమోదైంది. లాయల్టీ దీవులకు దాదాపు 170 కిలోమీటర్ల దూరంలో భూమికి కేవలం 10 కిలోమీటర్ల లోతున భూకంప నాభిని శాస్త్రవేత్తలు గుర్తించారు.

## రాజపక్స అధికారం చెల్లదు - శ్రీలంక

శ్రీలంక అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన ప్రధానిగా నియమించిన మహీందా రాజపక్స అధికారం చెల్లదని శ్రీలంక కోర్టు తీర్పు నిచ్చింది. ఈ మేరకు రాజపక్స కెబినెట్ మంత్రులు కూడా విధులు నిర్వర్తించరాదని వెల్లడించింది.

## నాగాలాండ్‌లో హర్న్‌బిల్ ఫెస్టివల్

నాగాలాండ్ రాష్ట్రంలో హర్న్‌బిల్ ఫెస్టివల్ ప్రారంభం అయింది. 2018 డిసెంబరు 1వ తేదీ నుండి 10 రోజుల పాటు జరుగుతుంది. ఈ ఫెస్టివల్‌కు సుమారు 60,000 మంది హజరు అవుతారు. ఈ ఫెస్టిల్ అక్కడ సాంప్రదాయ, సంస్కృతులకు అనుగుణంగా జరుగుతుంది.

## ఫ్రాన్స్‌లో హింసాత్మకం

ఫ్రాన్స్‌లో ఇంధన, జీవన వ్యయాలు పెరుగుదలకు నిరసనగా రెండు వారాల పాటు జరిగింది. దీంతో హింసాత్మకం పెరిగి ఫ్రాన్స్‌లో అత్యవసర పరిస్థితిని విధించారు. ఈ విషయాన్ని ప్రభుత్వ అధికార ప్రతినిధి బెంజిమిన్ వెల్లడించారు.

## ఇజ్రాయెల్ ప్రధాన మంత్రిపై ముడుపుల కేసు

ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజిమిన్ నెతన్యాహుపై నేరారోపణ కేసు నమోదు చేశారు. టెలికాం దిగ్గజం బెజెక్ అధిపతి ఎలో విచ్‌తో నెతన్యాహుకు ముడుపుల ఆధారిత బాంధవ్యం ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయని తెలిపారు.

## ఓజోన్ కోలుకుంటోంది

అంటార్కిటిక్ ఓజోన్ పొర కోలుకుంటోందని IIT-ఖరగ్‌పూర్ నిపుణల పరిశోధన ధ్రువీకరించింది. 2001 నుంచి 2017 మధ్య ఈపొర క్షీణత గణనీయంగా తగ్గిందని తెలిపింది. IIT లోని సముద్రాలు, నదులు, వాతవరణం, ప్రకృతి ధర్మాల కేంద్రం నిపుణులు ఈ పరిశోధన చెపట్టినారు. 1979 నుండి 2017 మధ్య అంటార్కిటిక్ ఓజోన్ సమాచారాన్ని వీరు పరిశీలించారు. 1987 నుండి 2001 మధ్య ఓజోన్ క్షీణత పతాక స్థాయికి చేరిందని అనంతరం కోలుకుంటుందని ఈ పరిశోధనలో బయటపడింది.

## నవంబరు - 2018

## టర్కీలో కూలిన సైనిక హెలికాప్టర్

టర్కీలో ఓ సైనిక హెలికాప్టర్ కూలిపోయింది. ఈ ఘటనలో నాలుగురు మృతి చెందారు. UH-1 హెలికాప్టర్ ఇస్తామబాద్ నగరంలో కూలింది.

## సోమాలియాలో ఆత్మాహుతి దాడి

సోమాలియాలో ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో షేక్ అబ్దివేలి అనే వివాదాస్పంద మత గురువు, ఇతరులు 15 మంది మరణించారు. ఈ దాడి అల్‌షాబాబ్ ఉగ్రవాద సంస్థ చేసినట్లు ప్రకటించింది.

## రిమోట్ బీచ్‌లో 140 తిమింగలాలు మృతి

న్యూజిలాండ్‌లోని రిమోట్ బీచ్‌లో 140 పైగా తిమింగలాలు మృత్యువాత పడ్డాయి. దక్షిణ న్యూజిలాండ్ ప్రాంతంలోని స్టీటెస్ట్ దీవిలో ఈ సంఘటన జరిగింది.

## ఇరాన్‌లో భూకంపం

పశ్చిమ ఇరాన్‌లోని కెర్మన్‌షా ప్రావిన్సులో భూకంపం సంభవించింది. భూకంప లేఖినిపై దీనిని తీవ్రత 6.3 శాతంగా నమోదైంది. రాజధాని బాగ్దాద్‌లో కూడా ఆస్తినష్టం ఎక్కువగా ఉంది.

## పాకిస్తాన్‌లో 25 మంది మృతి

పాకిస్తాన్‌లో జరిగిన ఉగ్రవాద పోరులో 25 మంది మృతి చెందారు. కరాచీలోని చైనా కాన్సులేట్‌పై ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. శుక్రవారం బరక్‌జాయ్ జిల్లాలోని కలయా ప్రాంతంలో ఈ పేలుడు సంభవించింది.

## అంతర్జాతీయ టూరిజం మార్ట్

7వ అంతర్జాతీయ టూరిజ మార్ట్ త్రిపురలో 3 రోజుల పాటు జరుగుతుంది. ఈ మార్ట్‌కి 18 దేశాల నుండి ప్రతి నిధులు హజరు అవుతారు. దీనికి అయ్యే ఖర్చు 2.6 కోట్ల రూపాయలు.

## కృత్రిమ పద్దతిలో పులిపిల్ల సృష్టి

కృత్రిమ లింగ దారణ ద్వారా ప్రపంచంలోనే తొలిసారిగా ఆఫ్రికాలోని యూనివర్సిటీ ఆఫ్ ప్రిటోనియా శాస్త్రవేత్తలు పులి పిల్లను సృష్టించారు. ఆడ ఆఫ్రికా పులుల పునరుత్పాదక వ్యవస్థ ద్వారా వీటిని సృష్టిస్తారు.

## నైపుణ్యాలలో స్విట్జర్లాండ్‌కు మొదటిస్థానం

యువత నైపుణ్యాలను పెంచెందుకు ప్రపంచంలోని అన్ని ప్రభుత్వాలు పలు చర్యలు తీసుకుంటున్నాయి. అయితే స్విట్జర్లాండ్‌లోని IMD బిజినెస్ స్కూల్ జాబితా ప్రకారం స్విట్జర్లాండ్ ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. అయితే భారత్‌కు మాత్రం 53వ స్థానం లభించింది. ఆసియాలో సింగపూర్ మొదటి స్థానంలో ఉండగా ప్రపంచ వ్యాప్తంగా 18వ స్థానంలో ఉంది. చైనా 39వ స్థానంలో ఉంది.

## ఎంప్లాయబిలిటీ ర్యాంకింగ్‌లో అమెరికా మొదటిస్థానం

గ్లోబల్ యునివర్సిటి ఎంప్లాయబిలిటీ ర్యాంకింగ్స్‌లో బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సు (IISc) 28వ స్థానంలో ఉండగా, అమెరికా మొదటి స్థానంలో ఉంది. ఈ మేరకు ఫ్రాన్స్‌కు చెందిన కన్సల్టెన్సీ కంపెనీ రూపొందించిన నివేదికను టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రచురించింది. ఢిల్లీ IIT 53వ స్థానం, అహ్మదాబాద్ IIT 144వ స్థానంలో ఉంది.

## జపాన్ సముద్రంలో US యుద్ధ విమానం

జాపాన్ సముద్రంలో US యుద్ధ విమానం కూలింది. US యుద్ధ విమానం F/A-18 ఈ విమానం పేరు ఒకినవాకు 300 కి// మీ// దూరంలో ఈ దుర్ఘటన జరిగింది.

## పారిస్‌లో మొదటి ప్రపంచ యుద్ధ సంస్మరణ కార్యక్రమం

మొదటి ప్రపంచ యుద్ధం ముగిసి 2018 నవంబరు 11 నాటికి ఒక శతాబ్దం పూర్తయిన సందర్భంగా ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ప్రపంచ దేశాల అధినేతలు కలిసి యుద్ధంలో చనిపోయిన సైనికులకు వర్షంలోనే ఘనంగా నివాళులు అర్పించారు. అమెరికా, ఫ్రాన్స్, రష్యా, టర్కీల అధ్యక్షులు వరుసగా, ట్రంప్, వ్లాదిమిర్ పుతిన్, ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, రిసెప్టయిప్ ఎర్డోగన్, జర్మనీ చాన్సలర్ ఏంజెలా మెర్కెల్ కెనడా, ఇజ్రాయిల్‌ల ప్రధానులు జస్టిస్ ట్రూడో బెంజమిన్ నెతన్యాహు వెంకయ్యనాయుడు పాల్గొన్నారు. మొత్తం మీద 70 దేశాది నేతలు పాల్గొన్నారు. ఆర్క్‌డి ట్రియంఫె వద్ద ఈ సంస్మరణ కార్యక్రమం జరిగింది.

## అఫ్ఘాన్‌లో ఆత్మాహుతి దాడి

ఆఫ్ఘానిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ ఘటనలో 12 మంది సైనికులుతో సహా 16 మంది మృతి చెందారు. ఈ ఘటనకు తామే బాధ్యత వహిస్తున్నట్లు తాలిబన్లు ప్రకటించారు.

## రక్షణ వ్యవస్థలోకి మూడు శతఘ్నులు

దేశ రక్షణ వ్యవస్థలోకి మూడు అధునాత శతఘ్నులు చేరాయి. అవి అమెరికా నుంచి కొనుగోలు చేసిన M 777 A2, దక్షిణ కొరియాకు చెందిన థండర్-9, స్వీయ చోదకశక్తితో కూడిన K-9 వజ్రలను మహారాష్ట్రలోని దియోలారి ఫీల్డ్ ఫైరింగ్ రేంజస్‌లో ఉపయోగించారు.

## ఆసియా ఎయిర్ గన్‌లో మను - సౌరభ్ జంటకు స్వర్ణం

ఆసియా ఎయిర్ గన్ చాంపియన్‌షిప్‌లో భారత యువ షూటర్లు మను బాకర్ - సౌరభ్ చౌదరిల జంటకు స్వర్ణ పతకం లభించింది. కువైట్‌లో జరిగిన 10 మీటర్ల పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్ ఫైనల్లో మను-సౌరభ్ జంట స్వర్ణం సాధించారు.

## తొలి AI యాంకర్లను రూపొందించిన చైనా

ప్రపంచంలోనే తొలిసారి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పనిచేసే సింథటిక్ వర్చువల్ యాంకర్లను చైనా రూపొందించింది. చైనాలో ప్రతి యేటా జరిగే వరల్డ్ ఇంటర్నెట్ కాన్ఫరెన్స్‌లో ఈ యాంకర్లను ఆవిష్కరించారు. చైనా ప్రభుత్వ అధికార వార్తా సంస్థ జిన్హువాలో ఈ కృత్రిమ మేధ యాంకర్ల విధులు నిర్వహిస్తున్నారు.

## అమెరికాలో కార్చిచ్చు

అమెరికా చరిత్రలోనే విధ్వంసకరమైన కార్చిచ్చు చెలరేగింది. 200 సం||రాలు చరిత్రగల కాలిఫోర్నియాలోని పారడైజ్ అనే పట్టణాన్ని కార్చిచ్చు ఒక్కరోజులోనే బూడిద చేసింది. మంటలను అదుపు చేయడానికి 22000 అగ్నిమాపక శకటాలను రంగంలోకి దింపారు.

## దీపావళి సందర్భంగా స్టాంపులు విడుదల

దీపావళి సందర్భంగా భారతీయులకు శుభాకాంక్షలు తెలుపుతూ UNO స్టాంపులు విడుదల చేసింది 1.15 డాలర్ల విలువైన ఈ స్టాంపును అంతర్జాతీయ ఎయిర్ మెయిల్ లెటర్లకు ఉపయోగించుకోవచ్చు.

## శ్రీలంక పార్లమెంటు రద్దు

శ్రీలంక పార్లమెంటును రద్దు చేస్తున్నట్లు అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన ప్రకటించారు. తమ పార్టీ UPFAకు తగినంత బలం లేకపోవడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.

## హాకింగ్ చక్రాల కుర్చీ ఖరీదు 7 కోట్లు

విశ్వవిఖ్యాత భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ 1980 - 89 మధ్య కాలంలో వాడిన చక్రాల కుర్చీని ఓ వ్యక్తి రూ. 7 కోట్లు 24 లక్షల విలువ ధరకు కొనుగోలు చేశారు. చక్రాల కుర్చీ వేలం మొత్తం స్టీఫెన్ హాకింగ్ ఫౌండేషన్‌కు అందజేశారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద ఉభయచర విమానం

ప్రపంచంలో అతిపెద్దదైన AG600 అనే ఉభయచర విమానాన్ని చైనాకు చెందిన విమానయాన సంస్థ ఏ బి మేషన్ ఇండస్ట్రీ కార్పొరేషన్ ఆఫ్ చైనా సంస్థ తయారు చేసింది.

## పాకిస్తాన్ - చైనాల మధ్య బస్సు సర్వీసు ప్రారంభం

పాకిస్తాన్ - చైనాల మధ్య విలాసవంతమైన బస్సు సర్వీసు పాకిస్తాన్ అధికారులు ప్రారంభించారు. పాకిస్తాన్ లాహోర్‌లోని గుల్బెర్గ్ నుంచి చైనాలోని జిన్జియాంగ్ ప్రావిన్స్‌లో కష్గర్ నగరానికి ఈ లగ్జరీ బస్సు బయలుదేరింది. దాదాపు 4.38 లక్షల కోట్ల వ్యయంతో చైనా చేపట్టిన చైనా పాక్ ఆర్థిక కారిడార్‌లో భాగంగా ఈ బస్సు సర్వీసులను ప్రారంభించారు.

## గోవాలో ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్

49వ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌ను గోవాలో జరుపుతారు. 2018 నవంబరు 20వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరుగుతాయి. ఈ ఫెస్టివల్‌ల్లో 212 ఫిల్మిలు, 68 దేశాలను పాల్గొంటారు. ఈ విషయాన్ని ఫిల్మ్ చాంబర్ తెలియజేసింది.

## ఇరాన్‌పై ఆంక్షలు విధించిన అమెరికా

బ్యాంకింగ్, ఇంధన రంగాలు లక్ష్యంగా అగ్రరాజ్యం అమెరికా ఇరాన్‌పై ఆంక్షలు విధించింది. ఇరాన్‌కు చెందిన 600 కంపెనీలు, వ్యక్తులతో సంబంధాలను పూర్తిగా తెంచుకోవాలని ప్రపంచ దేశాలకు అమెరికా స్పష్టం చేసింది. అయితే ఇరాన్ నుంచి భారీగా ఇంధనం కొనుగోలు చేస్తున్న చైనా, భారత్, టర్కీ, జపాన్, ఇటలీ సహా 8 దేశాలకు ఈ సందర్భంగా మినహాయింపు ఇచ్చింది. ఇరాన్ నుంచి చమురు దిగుమతులను 6 నెలల్లోగా పూర్తిస్థాయిలో నిలిపివేయాలని సూచించింది. 2015 సం||లో ఇరాన్‌తో రష్యా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ దేశాల సమక్షంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు ఒబామా చేసుకున్న అణు ఒప్పందాన్ని మే నెలలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రద్దు చేశారు.

## పాకిస్తాన్ - చైనాల మధ్య 16 ఒప్పందాలు

వ్యూహాత్మక భాగస్వామ్యన్ని పటిష్టం చేసుకోవడంలో భాగంగా పాకిస్తాన్, చైనాల మధ్య వ్యవసాయం, పరిశ్రమలు, టెక్నాలజీ వంటి 16 రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి. చైనాలో తొలిసారి పర్యటిస్తున్న పాకిస్తాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, చైనా ప్రధాని లి కెకియాంగ్‌లో 16 ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

## తాలిబన్ల గాడ్ ఫాదర్ హత్య

తాలిబన్ల గాడ్ ఫాదర్‌గా పేరుకెక్కిన ప్రముఖ పాకిస్థానీ ఇస్లాం మత బోధకుడు మౌలానా సమీ ఉల్ హక్ హత్యకు గురి అయినారు. పాకిస్థాన్‌లో రావల్పిండిలోని హక్ నివాసంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆయనపై కత్తులతో దాడి చేసి హత్య చేశారు. ఈయన దిషా-ఏ-పాకిస్థానీ పేరుతో ఏర్పాటైన ఓ కూటమికి చైర్మన్‌గా పనిచేశాడు.

## ప్రజోపయోగ విధానాల్లో స్వీడన్‌కు మొదటిస్థానం

పేదదేశాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు లబ్ధి కలిగించే విధానాల విషయంలో స్వీడన్‌కు మొదటిస్థానం లభించింది. ద్వితీయ స్థానంలో డెన్మార్క్, తృతీయ స్థానంలో జర్మనీ, ఫిన్లాండ్‌లు ఉన్నవి. 23వ స్థానంలో అమెరికా ఉంది.

# అక్టోబరు - 2018

## పాకిస్తాన్‌లో భారతీయ సినిమాలపై నిషేధం

పాకిస్తాన్ టీవీ ఛానళ్లలో భారతీయ సినిమాలు, టీవీ కార్యక్రమాల ప్రసారంపై గతంలో ఉన్న నిషేధాన్ని ఆదేశ సుప్రీంకోర్టు పునరుద్ధరించింది. పాకిస్తాన్ అధికారులు ఆమోదించిన చిత్రాలు, కార్యక్రమాలనే ప్రసారం చేయాలని ఆదేశించింది.

## డిజిటల్ సాక్షరత గ్రంథాలయం

సామాజిక మాధ్యమం దిగ్గజం ఫేస్‌బుక్ డిజిటల్ సాక్షరతా గ్రంథాలయాన్ని అందుబాటులోకి తెచ్చింది. తెలుగు, తమిళం, బెంగాలీ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ గ్రంథాలయం ఫేస్‌బుక్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది.

## మెర్కెల్ రాజకీయ సన్యాసం

జర్మనీ ఛాన్సెలర్ పదవికి మరోసారి పోటీ పడబోనని ఎంగెల్ మెర్కెల్ ప్రకటించారు. 2021 సం||లో ఆమె పదవికాలం ముగిసిపోతుంది. ఆమె పార్టీ పేరు సీడియూ. ఈ పార్టీకి 2000 సం|| నుండి అధ్యక్షురాలిగా పనిచేస్తుంది.

## సముద్రంలో కూలిన ఇండోనేషియా విమానం

ఇండోనేషియాకు చెందిన లయన్ ఎయిర్ విమానం ఫ్లైట్ జేటీ610 అనే ఈ విమానం ఇండోనేషియాలోని అతిపెద్ద చౌక విమానయాన సంస్థ లయన్ ఎయిర్‌కు చెందింది. బోయింగ్ -737 మ్యాక్స్-8 శ్రేణికి చెందిన ఈ విమానం 2018 ఆగస్టు నుంచే వినియోగంలోకి వచ్చింది. ఈ దుర్ఘటనలో 189 మంది మృతి చెందారు.

## ఖాలీదా జియాకు 7 సం|| జైలుశిక్ష

నిధుల వినియోగంలో అవినీతికి పాల్పడిన మరో కేసులో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖాలీదా జియా, మరో ముగ్గురికి 7 సం||ల జైలు శిక్ష విధిస్తున్నట్లు న్యాయస్థానం తెలిపింది. 2011 సం||లో అవినీతితో కేసును నమోదు చేశారు.

## గబ్బిలాన్ని పోలిన వినూత్న రోబో

గబ్బిలాన్ని పోలిన వినూత్న అత్యాధునిక రోబోను ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు అభివృద్ధి పరిచారు. అదేవిధంగా వివిధ పర్యావరణాల్లో పనిచేసే రోబోను ఇటామర్ ఎల్సాకీమ్ అనే విద్యార్థి ఆధ్వర్యాన రూపొందించారు.

## ఇస్తాంబుల్‌లో భారీ విమానాశ్రయం

ప్రపంచంలోనే అతి పెద్దదైన ఇస్తాంబుల్‌లో నిర్మించిన విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. టర్కీ ఆవిర్భవించి 95 సంవత్సరాలు అయిన సందర్భంగా దేశ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్ దీనిని ప్రారంభించారు. ఇప్పటివరకు అట్లాంటాలోని హార్ట్స్ ఫీల్డ్ జాక్సన్ విమానాశ్రయం ప్రపంచంలోనే అతిపెద్దదిగా ఉంది.

## 20వ WETEX ఎగ్జిబిషన్

20వ Water Energy Technology And Environment Exhibition (WETEX) - 2018 దుబాయిలో జరిగింది. ఈ ఎగ్జిబిషన్‌ను దుబాయిలో ఉన్న ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ నిర్వహించింది.

## అమెరికాలో ప్రార్ధనా స్థలం వద్ద కాల్పులు

అమెరికాలోని పిట్స్‌బర్గ్ నగరానికి చెందిన యూదుల ప్రార్థనా భవనం వద్ద కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 8 మంది మరణించారు. ఈ విషయాన్ని రేడియో ప్రసార వ్యవస్థ కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ సిస్టమ్ అనుబంధ విభాగం ధృవీకరించింది.

## గ్రీకు దీవిని వణికించిన భూకంపం

గ్రీస్‌లోని ప్రముఖ పర్యాటక దీవి జకింథోస్‌ను శక్తివంతమైన భూకంపం వణికించింది. సముద్ర గర్భంలో సంభవించిన ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.8 గా నమోదైంది.

## ద్రుజ్బా-3 జాయింట్ మిలటరీ వ్యాయామం

ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ ప్రకారం ద్వైపాక్షిక శిక్షణ సహకారం ఒప్పందం ప్రకారం ఇస్లామాబాద్ మరియు మాస్కోల మధ్య మూడవ ఉమ్మడి సైనిక డ్రిల్. 2016 నుండి రష్యా మరియు పాకిస్తాన్ ఫ్రెండ్షిప్ రంగాలు నిర్వహిస్తున్నాయి.

## పారిస్‌లో పుతిన్, ట్రంప్ భేటీ

పారిస్‌లో నవంబరు 11, 2018 సం||లో పుతిన్, ట్రంప్‌లు భేటీ కానున్నారు. ఈ విషయాన్ని ట్రంప్ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్ వెల్లడించారు.

## క్షయ వ్యాధికి నూతన చికిత్సా విధానం

మందులకు లొంగకుండా ప్రపంచంలోనే అనేక మందిని వేధిస్తున్న క్షయ వ్యాధికి నూతన చికిత్సా విధానాన్ని బెలారస్‌కి చెందిన శాస్త్రవేత్తలు అభివృద్ధి చెశారు. ఈ నూతన విధానం ద్వారా ప్రస్తుతం వ్యాధిగ్రస్తులలో 80 శాతం మందికి క్షయవ్యాధిని నిర్మూలించవచ్చునని తెలియజేశారు.

## అంతర్జాతీయ డెన్సు ఫెస్టివల్

గ్వాలియర్‌లో 4 రోజులపాటు అంతర్జాతీయ డెన్సు ఫెస్టివల్ జరిగింది. ఈ ఫెస్టివల్‌కు బల్గేరియా, టర్కీ, శ్రీలంక మరియు ఇండియా నుండి 25 టీమ్‌లు పాల్గొన్నాయి.

## కిలిమంజారో పై పాలమూరు వైద్యుడు

ఆఫ్రికా ఖండంలో ఎత్తైన శిఖరం కిలిమంజారోని మహబూబ్‌నగర్‌లోని సుశ్రుత ప్రజా వైద్యశాల ఎండీ డాక్టర్ మధుసూధన రెడ్డి 2018 అక్టోబరు 22న అధిరోహించారు. మహబూబ్ నగర్ ట్రెక్కింగ్ క్లబ్ తరఫున మహబూబ్‌నగర్ బాలికలను రక్షించాలి అనే నినాదంతో ఆయన కిలిమంజారోను అధిరోహించారు.

## మెక్సికోకు హరికేన్ విల్లా ముప్పు

పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన అత్యంత ప్రమాదకరమైన విల్లా హరికేన్ మెక్సికో వైపుగా ప్రయాణిస్తోంది. ఇది క్రమంగా పుంజుకొని హరికేన్‌గా రూపాంతరం చెందుతుందని అమెరికా జాతీయ హరికేన్ కేంద్రం తెలిపింది. గంటకు 249 కి||మీ|| వేగంతో ప్రయాణిస్తోందని వాతావరణ కేంద్రం తెలిపింది.

## ఆఫ్ఘనిస్తాన్ ప్రీమియర్ లీగ్

ఆఫ్ఘనిస్తాన్ ప్రీమియర్ లీగ్ ట్వంటీ-20 క్రికెట్ టోర్నమెంట్‌లో బల్క్ లెజెండ్స్ జట్టు ట్రోఫీని గెలుచుకుంది. షార్జా వేదికగా జరిగిన హోరాహోరీ ఫైనల్లో లెజెండ్స్ జట్టు నాలుగు వికెట్ల తేడాతో కాబూల్ జ్వనాన్ జట్టును ఓడించింది.

## అధ్యక్షుడి వాజ్యాన్ని తోసిపుచ్చిన మాల్దీవుల సుప్రీంకోర్టు

మాల్దీవుల అధ్యక్ష ఎన్నికలు ఫలితం రద్దు చేయాలని ఆదేశాధ్యక్షుడు అబ్దుల్లా యామీన్ దాఖలు చేసిన పిటీషన్‌ను అక్కడి సుప్రీంకోర్టు కొట్టేసింది. 2018 సెప్టెంబరు 23వ తేదీన జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్ష నేత మొహ్మద్ సొలిహ్ రిగ్గింగ్ చేసి గెలిచారని, అందువల్ల మళ్లీ ఎన్నికలు నిర్వహించాలంటూ యామీన్ కోరారు. అయితే అయిదుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం వ్యాజ్యాన్ని కొట్టివేసింది.

## తైవాన్‌లో ఘోర రైలు ప్రమాదం

తైవాన్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. 366 మందితో న్యూతైపీ నుంచి తాయితుంగ్ నగరానికి వెళుతున్న పుయుమా ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పి బోగీలు బోల్తా కొట్టడంతో 22 మంది మరణించారు.

## అత్యంత వేగవంతమైన కెమెరా

కాంతిని అత్యంత స్లోమోషన్‌లో బంధించగల ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన కెమెరాను అమెరికాలోని కాలిఫోర్నియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన పరిశోధకులు అభివృద్ధి చేశారు. ఈ కెమెరా సెకనుకి 10 లక్షల కోట్ల ఫ్రేమ్స్‌ను క్యాప్చర్ చేయగలదని వెల్లడించారు. టీ-కంప్రెస్ట్ అల్ట్రా ఫాస్ట్ ఫోటోగ్రఫీ (టి-కప్)గా దీన్ని పిలుస్తారు.

## ఆఫ్ఘాన్ ఎన్నికల్లో ఉగ్రహింస

ఆఫ్ఘానిస్థాన్‌లో ఎన్నికలు ఉగ్రహింస రక్తసిక్తలకు దారితీసింది. వివిధ ప్రాంతాల్లో ఉగ్రవాదులు భారీ పేలుళ్లతో విధ్వంసం సృష్టించారు. ఈ హింసాకాండలో 170 మందికి పైగ ఆఫ్ఘాన్‌లు గాయపడ్డారు.

## గాజాపై ఇజ్రాయిల్ వైమానిక దాడులు

గాజాపై ఇజ్రాయిల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఇజ్రాయిల్‌లోని బార్ షేవాపై జరిగిన దాడులకు ప్రతీకారంగా తాము ఈ దాడులకు పాల్పడినట్లు ఇజ్రాయిల్ రక్షణ బలగాలు వెల్లడించాయి.

## అత్యుత్తమ కంపెనీలలో ఆల్ఫాబెట్ అగ్రస్థానం

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 2000 బెస్ట్ గ్లోబల్ ఎంప్లోయర్స్ కంపెనీల జాబితాను ఫోర్బ్స్ రూపొందించగా వాటిలో గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్‌కు మొదటి స్థానం లభించింది. జాబితాలో మొదటి పది స్థానాల్లో అమెరికా కంపెనీలు ఆరు వరకు ఉన్నాయి. మైక్రోసాఫ్ట్ రెండవ స్థానం, ఆపిల్ (3), వాల్ట్ డిస్నీ (4), అమెజాన్ (5) స్థానాల్లో ఉన్నాయి. దేశీయ (ఇండియా) మౌలిక రంగ దిగ్గజం లారెన్స్ అండ్ ట్రూబో (L & T) ఈ జాబితాలో 22వ స్థానంలో నిలిచింది.

## రోమెరో, పోప్ పాల్-6లకు సెయింట్ హుడ్

హత్యకు గురైన ఎల్ సాల్వడార్‌కు చెందిన ఆర్చ్ బిషప్ ఆస్కార్ అర్నుల్ ఫోరోమెరో గాల్డమెజ్, ఇటలీకి చెందిన పోప్ పాల్ - 6లకు సెయింట్ హుడ్ లభించింది. ఈమేరకు వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ ప్రకటించారు. రైతుల హక్కుల కోసం పోరాడిన రోమెరో 1980లో చర్చిలోనే హత్యకు గురి అయినారు. పోప్ పాల్-6 కూడా 1970వ సం||లో ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో హత్యకు గురి అయినారు.

## సొమాలియాలో ఆత్మాహుతి దాడి

సొమాలియాలోని బైడో నగరంలో ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడులకు పాల్పడ్డారు. స్థానిక బిలాస్ హోటల్, బడ్రి రెస్టారెంట్ లక్ష్యంగా ఇద్దరు ముష్కరులు తమను తాము పేల్చుకున్నారు. ఈ దాడుల్లో 14 మంది మరణించారు.

## మలేషియాలో మరణ శిక్ష రద్దు

మలేషియా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. తీవ్రమైన నేరాలకు పాల్పడిన దోషులకు విధించే మరణశిక్షను త్వరలోనే రద్దు చేస్తామని ప్రకటించింది. ఆ దేశ ప్రధాని అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. తాజా నిర్ణయంతో 1200 మంది ఖైదీలకు విముక్తి లభిస్తుంది.

## రిటైర్‌మెంట్ ప్రకటించిన పాక్ స్పిన్నర్

పాకిస్తాన్ సీనియర్ స్పిన్నర్ అబ్దుర్ రెహ్మాన్ రిటైర్‌మెంటు ప్రకటించాడు. ఈయన 2006వ సం||లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేశించారు. 2006 సం|| నుండి 2014 వరకు 31 వన్డేలు, 22 టెస్టు మ్యాచులతోపాటు 8 టి20 మ్యాచ్‌లు కూడా ఆడిన రెహ్మాన్ మొత్తం 140 వికెట్లను పడకొట్టాడు.

## వ్యక్తిగత సంపదలో అమెరికాకు అగ్రస్థానం

బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (BCG) ప్రకారం 2017 సం||నికి 80 లక్షల కోట్ల డాలర్లతో అమెరికా మొదటి స్థానంలో ఉంది. 21 లక్షల కోట్ల డాలర్లతో చైనా రెండో స్థానంలో ఉంది. భారత్‌లో కేవలం సంపద 13 శాతం మాత్రమే పెరిగింది అని అంచనా వేసింది. 2022 సం|| నాటికి 11వ స్థానంలో భారత్ ఉంది.

## పాకిస్తాన్‌కు చైనా అత్యాధునిక డ్రోన్లు

చైనా, పాకిస్తాన్ మధ్య రహస్యంగా శక్తివంతమై ఆయుధ ఒప్పందం జరిగింది. రష్యా నుంచి భారత్ అత్యాధునిక S-400 క్షిపణులను కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్న వారం వ్యవధిలోనే పాకిస్తాన్ చైనాతో అతిపెద్ద ఆయుధ దిగుమతి ఒప్పందం కుదుర్చుకుంది. చైనా నుండి 85 అత్యాధునిక మానవ రహిత యుద్ధ విమానాలు కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకుంది.

## హైతీలో భూకంపం

హైతీ వాయువ్య తీరానికి చేరువగా భూకంపం సంభవించింది. భూకంపలేఖినిపై దాని తీవ్రత 5.9గా నమోదయింది. 11 మంది మరణించారు.

## ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు

ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభం అయినాయి. ఈమేరకు సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లో ఇస్రో మాజీ ఛైర్మన్ కె.రాధాకృష్ణన్ ఉత్సవాలను ప్రారంభించారు. వారోత్సవాల సందర్బంగా షార్ నుంచి రోహిణి-200 సౌండింగ్ రాకెట్‌ను ప్రయోగించారు.

## SCO శాంతి మిషన్ విన్యాసాలు-2018

షాంఘై సహకార సంస్థ (SCO) ఆధ్వర్యంలో శాంతి మిషన్ (Peace Mission) - 2018 పేరుతో సైనిక విన్యాసాలు రష్యాలోని చెబ్రకుల్ ప్రాంతంలో జరిగాయి. ఎస్‌సిఓకు చెందిన 8 దేశాల మధ్య ఉగ్రవాద వ్యతిరేక సహకారాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ విన్యాసాలు నిర్వహించారు. SCOలో భారత్, పాకిస్తాన్‌లకు 2017వ సం||లో పూర్తిస్థాయి సభ్యత్వం దక్కింది.

## దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడికి జైలు

దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు లీ ముయుంగ్-బాక్‌కి అవినీతి కేసులో 15 సం||ల జైలు శిక్షను కోర్టు విధించింది. లీపై నిధుల దుర్వినియోగం, లంచం వంటి ఆరోపణలు ఉన్నాయి. లీముయుంగ్ 2008-13 సం||ల్లో అధ్యక్షుడిగా పనిచేశారు.

## గంగా నది శుద్ధికి జర్మనీ రుణం

గంగానదిని శుద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన క్లీన్ గంగా ప్రాజెక్టుకు జర్మనీ రూ. 990 కోట్ల రుణం ఇచ్చింది. ఈ నిధులతో గంగానది వెంట దాదాపు 360 కిలోమీటర్ల దూరం వ్యర్థాలు నదిలో కలవకుండా శుద్ధి చేసే పనులు చేపట్టనున్నారు.

## అంతర్జాతీయ సౌర కూటమి

అంతర్జాతీయ సౌర కుటమి సభ్యుల సమావేశం న్యూఢిల్లీలో జరిగింది. ఈ సభలో భారత ప్రధాని ప్రసంగించారు. UNO ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గ్యుటెరస్‌తో సహా పలు దేశాల ప్రతినిధులు హాజరయ్యారు.

## పాక్ మాజీ ప్రదాని షాబాజ్ అరెస్టు

పాక్ మాజీ ప్రధాని, విపక్ష నేత షాబాజ్ షరీఫ్ అవినీతి కేసులో అరెస్టయ్యారు. రూ. 1400 కోట్ల (పాక్ కరెన్సీ) హౌజింగ్ కుంభకోణానికి పాల్పడ్డారన్న ఆరోపణలపై పాక్ అవినీతి నిరోధక విభాగం షరీఫ్‌ఉ అరెస్టు చేసింది.

## ప్రపంచ అగ్రశ్రేణి బ్రాండ్‌గా యాపిల్ ఎంపిక

ప్రపంచంలోనే టాప్ బ్రాండ్‌గా యాపిల్ నిలిచింది. అంతర్జాతీయ బ్రాండ్ కన్సల్టెన్సీ సంస్థ ఇంటర్ బ్రాండ్ 2018 అత్యుత్తమ 100 అంతర్జాతీయ బ్రాండ్స్‌ను సర్వే చేసింది. యాపిల్ బ్రాండ్ విలువ 2017 సం||తో పోలిస్తే 16 శాతం పెరిగి 214.5 బిలియన్ డాలర్లకు చేరింది. అమెరికాలో లక్ష కోట్ల డాలర్ల మార్కెట్ విలువ సాధించిన తొలి కంపెనీగా ఘనత సాధించింది. తాజా జాబితాలో 2వ స్థానంలో నిలిచిన గూగుల్ బ్రాండ్ విలువ 10 శాతం పెరిగి 155.5 బిలియన్ డాలర్లకు చేరింది. అమెజాన్ బ్రాండ్ విలువ 56 శాతం వృద్ధితో 100.8 బిలియన్ డాలర్లకు చేరడం ద్వారా 3వ స్థానం పొందింది. మైక్రోసాఫ్ట్‌కు నాలుగవ స్థానం దక్కింది. కేంబ్రిడ్జ్ అనలిటికా డేటా లీక్‌ల వివాదంతో ఫేస్‌బుక్ బ్రాండ్ విలువ 9వ స్థానానికి దిగజారింది.

## కెనడా, మెక్సికోలతో చైనా వాణిజ్య ఒప్పందాలు

చైనా దేశం కెనడా, మెక్సికోలతో వాణిజ్య సంబంధాలను పెంచుకుంది. అమెరికా చైనా దిగుమతి సుంకాల శాతాన్ని పెంచడంతో ఆ దేశంతో వాణిజ్య విబేధాలకు దారితీసింది. దీంతో చైనా అమెరికాతో తనకున్న వాణిజ్య సంబంధాలను నిలిపివేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా చైనా కెనడా, మెక్సికో దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంది.

## హామిల్టన్‌దే రష్యన్ గ్రాండ్ ప్రీ

బ్రిటన్ ఫార్ములా వన్ రేసర్ లూయిస్ హామిల్టన్ రష్యన్ గ్రాండ్ ప్రీలోనూ సత్తా చాటాడు. మెర్సిండేకు చెందిన వాల్తెరి బొటాస్‌కు రెండో స్థానం వచ్చింది.

## వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి

ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న ప్రాణాంతక వ్యాధి కేన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఇద్దరు శాస్త్రజ్ఞులను 2018 సంవత్సరానికి వైద్య నోబెల్ వరించింది. అమెరికా వైద్యుడు జేమ్స్ అలిసన్, జపాన్‌కు చెందిన తనుకు హొంజోలను నోబెల్ వైద్య బహుమతికి విజేతలుగా నిలిచారు. వీరి చికిత్సా విధానం కేన్సర్‌ను నయం చేయడంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది.

టీ-లింఫోసైట్స్ - తెల్ల రక్తకణాల్లో ఓ రకం కేన్సర్ కణాలను గుర్తించి నాశనం చేసేలా చేస్తారు.

## టైమ్స్ హయ్యర్ వరల్డ్ ర్యాంకింగ్స్‌లో KIIT

టైమ్స్ హయ్యర్ వరల్డ్ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్-2019లో భువనేశ్వర్‌లోని కళింగ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ (KIIT)కి తొలిసారి చోటు లభించింది. ప్రపంచంలోని 1001 అత్యుత్తమ విశ్వవిద్యాలయాలతో విడుదల చేసిన జాబితాలో తూర్పు భారత్ నుంచి ఈ ఘనత సాధించిన సంస్థ కెఐఐటి.

# సెప్టెంబరు

## ఇండోనేషియాలో సునామీ

ఇండోనేషియాలోని 'పలు' నగరంలో భారీ సునామీ సంభవించింది. భూమికి 10 కి||మీ లోతులో చోటుచేసుకున్న ఈ విపత్తు రిక్టర్ స్కేలుపై 7.5గా నమోదైంది. దీని ప్రభావం వలన భూకంప కేంద్రానికి 78 కి||మీ దూరంలో ఉన్న 'పలు' నగరం సునామీ తాకిడికి గురయింది.

## 400 సం||ల నాటి ఓడ శకలాలు

పోర్చుగల్ తీరాన అట్లాంటిక్ సముద్రంలో 400 సం||రాల క్రితం మునిగిపోయిన ఓడ శకలాలను పురావస్తు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ ఓడ భారత్ నుంచి పోర్చుగల్ వెళ్తుండగా ప్రమాదానికి గురైంది.

## మానవ మూలధనంలో ఫిన్‌లాండ్ అగ్రస్థానం

మానవ మూల ధనంపై సర్వే చేయగా ఫిన్‌లాండ్ అగ్రస్థానంలో నిలిచింది. తరువాతి స్థానాల్లో ఐస్‌లాండ్, డెన్మార్క్‌లు ఉన్నవి. భారతదేశానికి 158వ ర్యాంకు వచ్చింది. అమెరికాకు 27, చైనాకు 44, పాకిస్తాన్‌కు 164వ ర్యాంకు వచ్చింది.

## స్వీడన్ ప్రధానికి ఉద్వాసన

స్వీడన్ ప్రధాని స్టీఫెన్ లాఫెన్‌పై ప్రతిపక్ష పార్టీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం విజయం సాధించడంతో ఆయన ప్రధాని పదవి నుండి తప్పుకున్నారు. 349 మంది సభ్యులు ఉన్న స్వీడన్ పార్లమెంట్‌లో ప్రధాని స్టీఫెన్‌కు అనుకూలంగా 142 మంది ఓటేశారు. వ్యతిరేకంగా 249 మంది ఓటేశారు.

## అమెరికా - ఫ్రాన్స్ అధ్యక్షుల చర్చలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమాన్యూయల్ మాక్రోన్‌తో వాషింగ్టన్‌లో సమావేశమయ్యారు. వీరిద్దరి మధ్య అంతర్జాతీయ విషయాలపై చర్చలు జరిగాయి. సిరియా, ఇరాన్ వంటి దేశాల విధానాలపై చర్చలు జరిగాయి.

## సిక్కింలో గ్రీస్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు

సిక్కింలో మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. పాక్యాంగ్‌లో ఏర్పాటు చేసిన ఈ విమానాశ్రయం దేశంలో 100వ విమానాశ్రయంగా నమోదైంది. 2006 సంవత్సరంలో యూపీఏ వన్ ప్రభుత్వం కేబినెట్ కమిటీ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ఆమోదం తెలిపింది.

## మధ్యప్రదేశ్‌కు బ్రిక్స్ 525 మిలియన్ డాలర్లు

మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి బ్రిక్స్ బ్యాంకు $525 మిలియన్ల రుణాన్ని మంజూరు చేసింది. 2000 కిలోమీటర్ల రోడ్డును అభివృద్ధి చేయడానికి ఈ రుణం ఇచ్చినట్లు BRICS బ్యాంకు తెలియజేసింది.

## UNOలో మండేలా విగ్రహావిష్కరణ

దక్షిణాఫ్రికా పోరాట యోధుడు నెల్సన్ మండేలా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన విగ్రహాన్ని UNO ఆవిష్కరించింది. UNO ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్ ఈ సభలో శాంతి, మానవతావాదం, క్షమాగుణం వంటి ఉన్నత విలువలతో మండేలా ఆదర్శప్రాయంగా నిలిచారని అభిప్రాయపడ్డారు.

## మహాత్మాగాంధీ లేఖకు రూ. 4.57 లక్షలు

నూలు వడికే రాట్నం ప్రాముఖ్యాన్ని తెల్పుతూ మహాత్మాగాంధీ రాసిన ఉత్తరం అమెరికాలో నిర్వహించిన వేలం పాటలో సుమారు రూ. 4.57 లక్షలు ధర పలికింది. గాంధీజీ గుజరాతీలో యశ్వంత్ ప్రసాద్ అనే వ్యక్తికి ఈ ఉత్తరాన్ని రాశారు. అమెరికాకు చెందిన R R ఆక్షన్ ఈ వేలం పాట నిర్వహించింది.

## జర్మనీలో హైడ్రోజన్ పవర్ ట్రైన్

జర్మనీ ప్రభుత్వం ప్రపంచంలోనే మొదటి హైడ్రోజన్ పవర్ ట్రైన్‌ను ప్రారంభించింది. మొదటిగా 100 కి||మీటర్ల దూరాన్ని కవర్ చేసే విధంగా ఉపయోగించారు.

## చైనాతో వాటికన్ ఒప్పందం

కమ్యూనిస్టుల దేశం చైనాలో క్రైస్తవ మత పెద్దలు బిషప్‌ల నియామకానికి రంగం సిద్ధం అయింది. చైనాలో బిషప్‌ల నియామకానికి వీలుగా చైనాతో అధికారికంగా చారిత్రక ఒప్పందం కుదుర్చుకున్నట్లు వాటికన్ వర్గాలు తెలిపాయి.

## చైనాపై అమెరికా ఆంక్షలు తొలగింపు

రష్యా నుంచి యుద్ధ విమానాలు, క్షిపణులను కొనుగోలు చేయడానికి అమెరికా ప్రభుత్వం చైనాపై ఉన్న ఆంక్షలు తొలగించింది. 2016 సంవత్సరంలో అమెరికాలో జరిగిన ఎన్నికల్లో మాస్కో జోక్యం చేసుకోవడంతో ఇప్పుడు ఆదేశంపై ప్రతీకారం తీర్చుకోవాలనే ఉద్దేశ్యంతో అమెరికా ప్రభుత్వం చైనా యుద్ధ విమానాలు కొనుగోలుకు ఆంక్షలు తొలగించింది.

## నవాజ్ షరీఫ్‌కు జైలు శిక్ష రద్దు

అవినీతి కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు ఇస్లామాబాద్ హైకోర్టు ఉపశమనం ఇచ్చింది. ఆయన కూతురు మరియమ్, అల్లుడు మహమ్మద్ సఫ్దార్‌ల జైలు శిక్షను నిలిపివేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## స్వీడన్‌కు అగ్రస్థానం

విదేశాలకు ఆర్థిక సాయం, పర్యావరణ విధానాలను ఆధారంగా చేసుకొని రూపొందించిన అభివృద్ధి నిబద్ధత సూచి (కమిట్‌మెంట్ టు డెవలప్‌మెంట్ ఇండెక్స్)లో స్వీడన్ అగ్రస్థానంలో నిలిచింది. ఈమేరకు సెంటర్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ అభివృద్ధి నిబద్ధత సూచీని విడుదల చేసింది. మొత్తం 27 ధనిక దేశాలను పరిగణనలోకి తీసుకొని ఈ జాబితాను రూపొందించారు. ఈ జాబితాలో డెన్మార్క్ రెండోస్థానం, జర్మనీ, ఫిన్‌లాండ్‌లు మూడో స్థానంలో ఉన్నవి. అమెరికా 23వ స్థానంలో ఉంది. చివరి నాలుగు స్థానాల్లో పోలండ్, గ్రీసు, దక్షిణ కొరియా, జపాన్‌లు ఉన్నాయి.

## కొరియాల మధ్య శిఖరాగ్ర చర్చలు

చర్చల్లో ప్రతిష్ఠంభన ఏర్పడిన నేపథ్యంలో ఉభయ కొరియాల మధ్య ఉత్తర కొరియాలో చర్చలు ప్రారంభం అయినాయి. దక్షిణ కొరియా అధ్యక్షుడు పాంగ్‌యాంగ్ చేరుకున్నారు. సంపూర్ణ అణు నిరాయుధీకరణ జరగాలని అమెరికా పట్టుబడుతుండగా, ఆదేశ భద్రత కాపాడాలని దక్షిణ కొరియా కోరుకుంటుంది.

## ఆర్థిక సహాయం నిలిపివేసిన బ్రిటన్

జాంబియాకు ఆర్థిక సాయం బ్రిటన్ నిలిపివేసినది. అవినీతి, అక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో తాము ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు బ్రిటన్ ప్రకటించింది. జాంబియాతో పాటు ఐర్లాండ్, ఫిన్లాండ్, స్వీడన్‌లకు కూడా ఆర్థిక సహాయాన్ని నిలిపివేసినట్లు బ్రిటన్ హైకమాండ్ పేర్కొంది.

## ఎగ్జిట్ వీసా విధానాన్ని సవరిస్తున్న ఖతార్

వివాదస్పద ఎగ్జిట్ వీసా విధానాన్ని సవరిస్తున్నట్లు ఖతార్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ సవరణతో కార్మికులు ఆ దేశం విడిచి రావచ్చు. ఎటువంటి అనుమతులు అవసరం లేదు.

## సాగర్‌మాతా ఫ్రెండ్‌షిప్ - 2018

నేపాల్ మరియు చైనా రెండవ జాయింట్ మిలటరీ (JME) ఎక్సర్‌సైజ్‌ను సాగర్‌మాతా ఫ్రెండ్‌షిప్-2018 పేరుతో నిర్వహించారు. ఈ ఎక్సర్‌సైజ్ 12 రోజులపాటు జరిగింది.

## మొమొటాకి జపాన్ ఓపెన్

జపాన్ స్టార్ షట్లర్ కెంటో మొమొటా జపాన్ ఓపెన్ సాధించాడు. ఈయన ఖోసిత్ (థాయిలాండ్)ను ఓడించాడు. జపాన్ ఓపెన్ నెగ్గిన తొలి ఆతిథ్య షట్లర్‌గా చరిత్ర సృష్టించారు.

## చైనాలో మాంగ్ఖూట్ తుఫాను

దక్షిణ చైనాలో మాంగ్ఖూట్ తుఫాను సంభవించింది. ఇక్కడ గంటకు 162 కిలీమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచాయి. అత్యధిక జనాభా గల గువాంగ్ డాంగ్ ప్రావిన్సుకు తీవ్ర ప్రమాదం పొంచి ఉంది.

## సిరియాపై ఇజ్రాయిల్ దాడి

ఇజ్రాయిల్ యుద్ధ ట్యాంకులు, మిస్సైళ్లు సిరియాపై విరుచుకుపడ్డాయి. సిరియా రాజధాని డమాస్కస్ అంతర్జాతీయ విమానాశ్రయంపై ఇజ్రాయిల్ దాడులు చేసింది. డమాస్కస్ సమీపంలో ఇరాన్ అందించిన ఆయుధ సామాగ్రి గిడ్డంగిని లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు జరిగినట్లు సిరియా మీడియా తెలిపింది.

## ఫిలిప్పీన్స్‌లో మంగ్‌ఖుట్ టైఫూన్

మంగ్‌ఖుట్ టైఫూన్ ప్రభావంతో ఫిలిప్పీన్స్‌లోని ఉత్తర ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలు సంభవించాయి. దీని కారణంగా కొండచరియలు విరిగిపడటంతో 12 మంది మరణించారు. గంటలకు 170 కి||మీ|| వేగంతో ఈదురుగాలులు వీచాయి.

## ISAలో 68వ సభ్య దేశంగా మయన్మార్

పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభివృద్ధి కోసం ప్రారంభించిన అంతర్జాతీయ సోలార్ అలియన్స్‌లో మయన్మార్ 68వ సభ్యదేశంగా చేరింది. 121 దేశాల్లో అతితక్కువ వ్యయంతో సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటు, ప్రాజెక్టుపై పరిశోధన కోసం ISA పనిచేస్తుంది.

## అమెరికాలో ఫ్లోరెన్స్ తుఫాన్

అమెరికాకు పెనుముప్పుగా పొంచి ఉన్న కేటగిరి-4 భీకర తుఫాను ఫ్లోరెన్స్ గంటకు 225 కి||మీ|| వేగంతో కరోలినా తీరానికి చేరువగా ఉంది. ఉత్తర, దక్షిణ కరోలినా, వర్జీనియా రాష్ట్రాల్లో అమెరికా అధ్యక్షుడు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

## రష్యాలో  భారీ సైనిక విన్యాసాలు

వోస్టాక్ - 2018 పేరిట గతంలో ఎప్పుడూ లేనివిధంగా అత్యంత భారీ స్థాయి సైనిక విన్యాసాలను రష్యా ప్రారంభించింది. వారం రోజులపాటు సాగనున్న ఈ విన్యాసాల్లో 3 లక్షల మంది సైనికులు, 36 వేల సైనిక వాహనాలు, 80 నౌకలు, 1000 హెలికాప్టర్లు పాల్గొంటున్నాయి.

## చైనా ఓడరేవుల నుండి నేపాల్‌కు ఎగుమతులు

నేపాల్, బీజింగ్ రెండు దేశాలు రవాణా సహకారానికి ఒప్పందం కుదుర్చుకున్నాయి. చైనాకు చెందిన ఓడరేవుల ద్వారా సరుకుల రవాణా చేయడానికి రెండు దేశాల ప్రభుత్వాలకు చెందిన అధికారుల మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి.

## పర్యాటకంపై UNO నివేదిక

2017 సం||లో రికార్డు స్థాయిలో 132.3 కోట్ల మంది పర్యాటకులు వివిధ దేశాల్లో పర్యటించినట్లు UNO ప్రపంచ పర్యాటక సంస్థ నివేదిక పేర్కొంది. 2016 సం||తో పోలిస్తే ఈ సంఖ్య 8.4 కోట్లు అదనం. ఈ నివేదిక ప్రకారం టాప్-10 పర్యాటక కేంద్రాల్లో చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, స్పెయిన్, బ్రిటన్, అమెరికాలు ఉన్నాయి.

## జపాన్‌లో భూకంపం

జపాన్‌లోని హొక్కైడో ద్వీపాన్ని భూకంపం వణికించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.0 తీవ్రత నమోదైంది. జెబి తుఫాన్ వచ్చిన కొన్ని గంటలలో ఈ సంఘటన జరిగింది.

## 4వ అంతర్జాతీయ ఆయుర్వేద కాంగ్రెస్

నెదర్లాండ్స్‌లోని లీడెన్‌లో రెండు రోజులపాటు జరిగిన 4వ అంతర్జాతీయ ఆయుర్వేద కాంగ్రెస్ సదస్సుకు కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి హాజరయ్యారు. అదేవిధంగా నెదర్లాండ్ మరియు దాని పొరుగు ఐరోపా దేశాల్లో ఆయుర్వేద ప్రాముఖ్యాన్ని ప్రచారం చేయడం ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

## ఖతార్ సరిహద్దులో కాలువ

ద్వీపకల్పంగా ఉన్న ఖతార్‌ను దీవిగా మార్చేందుకు ఆదేశ సరిహద్దులో 60 కి||మీ||ల పొడవు, 200 మీటర్ల వెడల్పుతో ఓ కాలువను తవ్వాలని సౌది అరేబియా నిర్ణయించింది. ఈ కాలువ ఈ ప్రాంత భౌగోళిక స్వరూపాన్ని మార్చేస్తుంది.

## చైనా-మాల్దీవ్స్ ఫ్రెండ్‌షిప్ బ్రిడ్జ్

చైనా-మాల్దీవుల స్నేహానికి గుర్తుగా మాల్దీవుల్లో చైనా నిర్మించిన ఫ్రెండ్‌షిప్ బ్రిడ్జి ప్రారంభం అయింది. మాల్దీవుల్లో సముద్రంపై నిర్మించిన తొలి వంతెన ఇదే. 2.2 కిలోమీటర్ల పొడవైన ఈ వంతెన మాల్దీవుల రాజధాని మాలేను హుల్‌హులే దీవితో కలుపుతుంది. ఈ వంతెనను నాలుగు వరుసలుగా నిర్మించారు.

## కకడు-2018

25 దేశాల నౌకాదళాలు పాల్గొంటున్న కకడు-2018 మారిటైమ్ విన్యాసాలు ఆస్ట్రేలియాలోని పోర్ట్ డార్విన్‌లో ప్రారంభం అయినాయి. ఈ విన్యాసాలలో వివిధ దేశాలకు చెందిన 23 యుద్ధ నౌకలు, 45 యుద్ధ విమానాలు పాల్గొంటున్నాయి. కకడు విన్యాసాలను 1993 నుండి నిర్వహిస్తున్నారు.

## జపాన్‌లో జెబి తుఫాన్

జపాన్‌లో జెబి తుఫాన్ ఏర్పడింది. ఈ తుఫాన్ వలన గంటకు 216 కిలో మీటర్ల వేగంగా గాలులు వచ్చాయి. ఒసాకాలో అంతర్జాతీయ విమానాశ్రయం కొట్టుకుపోయింది. ఆరుగురు మృతి చెందారు.

## UAE నుండి రోదసీ యాత్రకు

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ISS) పంపేందుకు UAE ఇద్దరు వ్యోమగాములను ఎంపిక చేసింది. హజ్జా అల్-మన్‌సారి, సుల్తాన్-నెయదిలను రోదసీ యాత్రకు ఎంపిక చేసినట్లు దుబాయ్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ రషెద్ అల్-మక్తౌం ప్రకటించారు.

## మయన్మార్‌లో ఇద్దరు పాత్రికేయులకు జైలు

రోహింగ్యా ముస్లింల ఊచకోతకు సంబంధించిన రిపోర్టింగ్ చేసేప్పుడు మయన్మార్ ప్రభుత్వ రహస్య చట్టాలను ఉల్లఘించారన్న ఆరోపణ కింద ఇద్దరు రాయిటర్స్ పాత్రికేయులకు 7 సం|| జైలు శిక్ష పడింది. సైన్యం ఊచకోతకు పాల్పడిందన్న ఆరోపణ తర్వాత అంతర్జాతీయంగా ఆగ్రహాన్ని రెచ్చగొట్టేవిధంగా వారు రిపోర్టింగ్ చేశారన్న ఆరోపణ ఉంది. వారు వాలోనె, క్యాన్‌సొపూ

## 200 సం|| నాటి మ్యూజియం ఆహుతి

బ్రెజిల్‌లోని ప్రఖ్యాత పురాతనమైన నేషనల్ మ్యూజియం అగ్నికి ఆహుతైంది. రియోడీజెనిరోలో ఉన్న ఈ మ్యూజియంలో భారీగా పొగ, మంటలు వచ్చాయి. ఈ ప్రమాదం వలన జ్ఞానరపరంగా, వారసత్వ పరంగా ఘోరమైన నష్టం జరిగిందని బ్రెజిల్ దేశ అధ్యక్షుడు టైమర్ చెప్పారు. ఈ మ్యూజియంను 1818వ సంవత్సరంలో అప్పటి రాజైన 6వ జొవావో ప్రారంభించారు. ఈ మ్యూజియంలో గ్రీకు, రోమన్ కాలాలనాటి, ఈజిప్ట్ ప్రాచీన కళాఖండాలు, మానవుడికి సంబంధించిన అతిపురాతనమైన శిలాజం అందులో ఉంది.

## ఆఫ్రికన్ స్వైన్ జ్వరం ముప్పు

ప్రాణాంతక "ఆఫ్రికన్ స్వైన్ జ్వరం చైనాలోని కొన్ని ప్రాంతాల్లో వేగంగా విస్తరిస్తోందని UNO ఆహార, వ్యవసాయ సంస్థ ప్రకటించింది. ముఖ్యంగా ఆసియా దేశాలకు ఈ వైరస్ విస్తరిస్తోందని UNO వివరించింది.

## బిమ్స్‌టెక్ సదస్సులో పాల్గొన్న మోదీ

నాలుగో బిమ్స్‌టెక్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. నేపాల్ రాజధాని ఖట్మండ్‌లో జరుగుతున్న ఈ సదస్సులో మోదీ ప్రసంగిస్తూ ఉగ్రవాదంపై పోరు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా అడ్డుకట్టకు సభ్యదేశాల మధ్య అనుసంధానం పెరగాలని అన్నారు. బిమ్స్‌టెక్ దేశాల ఉమ్మడి లబ్దికోసం వ్యవసాయ పరిశోధన, స్టార్టప్స్ వంటి అంశాల్లో సదస్సు నిర్వహిస్తారు.

## G-20 డిజిటల్ ఎకానమి మీటింగ్

G-20 డిజిటల్ ఎకానమి మినిస్టీరియల్ మీటింగ్ అర్జెంటీనాలోని సాల్టాలో జరిగింది. ఈ మీటింగ్‌లో మౌలిక వసతుల అభివృద్ధి, భవిష్యత్తులో అభివృద్ధి అంశాలపై చర్చలు జరిపారు.

### ఆగస్టు

## HIB ప్రీమియం ప్రాసెసింగ్ రద్దు పొడిగింపు

HIB వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ రద్దుని 5 నెలలపాటు అమెరికా ప్రభుత్వం పెంచింది. HIB వీసాతో విదేశీయులు అమెరికాలో ఉద్యోగం చేయవచ్చును. ప్రీమియం ప్రాసెసింగ్ రద్దు 2019, ఫిబ్రవరి 19 వరకు కొనసాగుతుంది అని అమెరికా పౌరసత్వ వలస సేవల విభాగం తెలిపింది.

## బ్లాక్ చైన్ బాండ్ ఐ

ప్రపంచంలోనే మొట్టమొదటిసారి బాండ్ ఐ పేరుతో పబ్లిక్ బ్లాక్ చైన్ బాండ్ విధానాన్ని ప్రపంచ బ్యాంకు ప్రారంభించింది. ఆస్ట్రేలియా డాలర్ల రూపంలో నిర్వహించే ఈ బాండ్లను సిడ్నీలోని ప్రఖ్యాత బాండి బీచ్‌కు గుర్తుగా ఆ పేరు పెట్టారు. ఈ బాండ్లు మెచ్యూరిటీ కాల పరిమితి రెండు సంవత్సరాలు. బ్లాక్ చైన్ సాంకేతికతతో ఈ బాండ్లను నిర్వహిస్తారు.

## ఫిలిప్పీన్స్ అధ్యక్షుడిపై ICJలో కేసు

ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు రోడ్రిగో డ్యుటెర్టేపై అంతర్జాతీయ న్యాయస్థానంలో (ICJ) కేసు నమోదైంది. మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులంటూ ఇక్కడి బలగాలు అమాయక ప్రజలను మభ్యపెడుతున్నాయని వివరించారు.

## ప్రపంచంలోనే అతిచిన్న రోబో

అమెరికాలోని శాన్ ఆంటోనియోలో గల టెక్సాస్ విశ్వవిద్యాలయానికి చెందిన సౌతిక్ బెటల్ అనే శాస్త్రవేత్త ప్రపంచంలోనే అతిచిన్న రోబోను సృష్టించి గిన్నిస్ రికార్డు సృష్టించారు. 120 నానో మీటర్లు మాత్రమే ఉన్న ఈ రోబో భవిష్యత్తులో క్యాన్సర్, అల్జీమర్స్ రోగులకు వరంలాంటిదని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

## ఇరాన్, US ఆంక్షలపై అంతర్జాతీయ కోర్టుకు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మూడు వారాల క్రితం విధించిన ఆంక్షలపై ఇరాన్ అంతర్జాతీయ కోర్టులో అమెరికాకు వ్యతిరేకంగా వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. 2015 సంవత్సరంలో ఇరాన్‌తో చారిత్రక ఒప్పందం చేసుకొని ఆంక్షలను ఎత్తివేసిన అమెరికా మళ్లీ ఆదేశంపై కఠినమైన ఆంక్షలను విధించింది. 1946 సంవత్సరంలో

రెండు దేశాల మధ్య వివాదాలను పరిష్కరించడానికి కొన్ని నియమాలను ప్రవేశపెట్టింది.

## ఏషియన్ ఎలక్ట్రోల్ స్టాక్ హోల్డర్స్ ఫోరం

4వ ఏషియన్ ఎలక్ట్రోల్ స్టాక్ హోల్డర్స్ ఫోరం కొలంబోలో ప్రారంభం అయింది. ఈ ఫోరం రెండు రోజులపాటు జరిగింది. AESF నుండి 250 మంది ప్రతినిధులు 45 దేశాల నుండి హాజరయ్యారు.

## ఇరాక్‌లో భూకంపం

ఇరాక్‌లో భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత 6.0గా నమోదైంది. ఈ భూకంప తాకిడికి భవనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి.

## అమెరికాలో అకాలీ నేతపై దాడి

అకాలీ దళ్ నేత, ఢిల్లీ సిక్కు గురుద్వారా మేనేజ్‌మెంట్ సభ్యుడు మంజీత్ సింగ్‌పై అమెరికాలోని కాలిఫోర్నియాలో గురుద్వారా వెలుపల దాడి జరిగింది. ఈయనపై 20 మందికి పైగా దాడిచేశారు.

## నేషనల్ హెరల్డ్‌పై రూ. 5,000 కోట్ల దావా

అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేషనల్ హెరాల్డ్ పత్రికపై రూ. 5000 కోట్ల పరవు నష్టం దావాను దాఖలు చేసింది. యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందం విషయంలో నేషనల్ హెరల్డ్‌లో ప్రచురితమైన ఓ కథనం తమ కంపెనీలపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా, ఛైర్మన్ అనిల్ అంబానీ పరువుకు నష్టం కలిగించేలా ఉందని చెప్పింది.

## బంగ్లాదేశ్‌లోసోషల్ మీడియాపై ఉక్కుపాదం

బంగ్లాదేశ్‌లో విద్యార్థుల ఉద్యమాలను ప్రేరేపించిన సోషల్ మీడియాపై అక్కడ అవామీలీగ్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. మొబైల్, ఈమెయిల్ సోషల్ మీడియాపై పటిష్టమైన నిఘాను కొనసాగించేందుకు 2.80 కోట్ల రూపాయలతో పరికరాలు కొనుగోలు చేశారు.

## పాలస్తీనాకు సాయంలో కోత

పాలస్తీనియన్లకు ఇస్తున్న విరాళంలో అమెరికా హఠాత్తుగా కోత విధించింది. గాజా స్ట్రిప్ వెస్ట్ బ్యాంక్‌లోని పాలస్తీనియన్లకు ఇస్తున్న సాయంలో సుమారు రూ. 1395 కోట్ల మేరకు కోత విధిస్తూ ట్రంప్ సర్కార్ నిర్ణయం తీసుకుంది.

## న్యూగినియాలో బద్దలైన అగ్నిపర్వతం

పాపువా న్యూగినియా ఉత్తర తీర దీవులలోని ఒక అగ్నిపర్వతం విస్ఫోటనం చెందింది. దీని నుండి విడుదల అయ్యే లావాకు భయపడిన దాదాపు 2000 మంది గ్రాస్తులు ఆ ప్రాంతాన్ని వదిలి పోయారని స్థానిక జాతీయ విపత్తు కేంద్రం తెలిపింది.

## యెమెన్‌పై సౌదీ సంకీర్ణ దళాల దాడులు

సౌదీ సంకీర్ణ దళాలు జరిపిన వైమానిక దాడుల్లో 26 మంది మృతి చెందారు. సౌదీ-UAE సైనిక విమానాలు హుదైదా నగరానికి సమీపంలో ఉన్న శరణార్థుల శిబిరాన్ని లక్ష్యంగా చేసుకొని వైమానిక దాడులు జరిపారు.

## పార్క్ గుయెన్‌కు జైలు శిక్ష పొడిగింపు

దక్షిణ కొరియా మాజీ అధ్యక్షురాలు పార్క్ గుయెన్ హై జైలు శిక్షను ఆ దేశ హైకోర్టు పొడిగించింది. అధికారంలో ఉండగా అవినీతికి పాల్పడినందుకు పార్క్‌కు 24 ఏళ్ల జైలు శిక్ష, 1.68 కోట్ల డాలర్ల జరిమానా విధించిన సంగతి తెలిసిందే.

## బ్రెజిల్ - పెరూ సరిహద్దులో భూకంపం

బ్రెజిల్ - పెరూ సరిహద్దు ప్రాంతంలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 7.1గా నమోదైందని US జియోలాజికల్ సర్వే అధికారులు తెలిపారు.

## బంగ్లాదేశ్‌లో సోషల్ మీడియాపై ఉక్కుపాదం

బంగ్లాదేశ్ విద్యార్థుల ఉద్యమాలను ప్రేరేపించిన సోషల్ మీడియాపై అక్కడి అవామీలీగ్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. మొబైల్, ఈమెయిల్, సోషల్ మీడియాపై పటిష్టమైన నిఘాను కొనసాగించేందుకు ఇప్పటికే 2.80 కోట్ల డాలర్లతో నిఘా పరికరాలు కొనుగోలు చేసింది.

## ఫోర్బ్స్ టాప్-10లో సింధు

ప్రపంచంలో అత్యధికంగా సంపాదిస్తున్న క్రీడాకారిణుల పేర్లను ఫోర్బ్స్ మ్యాగజైన్ తమ వార్షిక (2018) జాబితాను వెల్లడించింది. ఈ జాబితాలో 60 కోట్ల రూపాయాల సంపదతో 7వ స్థానంలో నిలిచింది. ఈ జాబితా ప్రకారం టెన్నిస్ సెరినా విలియమ్స్ అగ్రస్థానంలో ఉంది.

## వెనుజులాలో భూకంపం

వెనుజులా దేశంలో భూకంపం సంభవించింది. భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.3గా నమోదైంది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ సంఘటనవల్ల నీటి సరఫరా, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

## పాకిస్తాన్ క్రికెటర్ నాసిల్‌పై 10 సం|| నిషేధం

పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో ఫిక్సింగ్‌కు పాల్పడినందుకు మాజీ టెస్టు ఓపెనరల్ నాసిర్ జంషెడ్‌పై ఆ దేశ క్రికెట్ బోర్డు 10 సంవత్సరాలపాటు నిషేదం విధించింది. ఇతను పాకిస్తాన్ తరపున రెండు టెస్టులు, 48 వన్డేలు, 18 టీ20లు ఆడాడు.

## బ్రిటన్‌లో నీరవ్

నీరవ్ మోదీ తమ దేశంలోనే ఉన్నట్లు బ్రిటన్ ధ్రువీకరించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (PNB) కుంభకోణంలో నీరవ్ ప్రధాన నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఆయన మేనమామ మెహుల్ చోక్సీలు కలిసి రూ. 13,600 కోట్ల మేర కుచ్చు టోపీ పెట్టారు.

## వృద్ధ చైనా

చైనా వయోభారంలో మునిగిపోతున్నది. వృద్ధుల సంఖ్య వేగంగా పెరుగుతున్నది. తాజా అధ్యయనం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 104 కోట్ల మంది వృద్ధులు ఉంటే అందులో నాలుగో వంతు చైనాలోనే ఉన్నారు. ప్రపంచంలోనే అత్యధిక మంది వృద్ధులు కలిగిన దేశంగా చైనా నిలిచింది. ఆ దేశ జనాభాలో 17.3 శాతం వృద్ధ జనాభా ఉంది.

## ఫిజి-టాంగ్ దేశాలలో సునామీ

ఫిజి-టాంగ్ దేశాల సమీపంలో పసిఫిక్ మహాసముద్ర గర్భంలో భారీ భూకంపం సంభవించింది. భూ ఉపరితలానికి దాదాపు 560 కిలోమీటర్ల లోతున సముద్ర గర్భంలో ఈ భూకంపం సంభవించినట్లు అమెరికాలోని జియాలాజికల్ సర్వే తెలియజేసింది. దీని తీవ్రత 8.2గా నమోదైంది.

## లంబోక్ దీవిలో భూకంపం

ఇండోనేషియాలోని లంబోక్ దీవిలో మళ్ళీ భూమి తీవ్రంగా కంపించింది. రిక్టర్ స్కేలుపై తీవ్రత 6.9గా నమోదైంది. ఈ తీవ్రతతో 480 మంది ప్రాణాలు కోల్పోయారు. లంబోక్ దీవికి పశ్చిమ, ఆగ్నేయ ప్రాంతాల్లో తీవ్రత ఎక్కువగా ఉంది.

## కోస్టారికాలో భూకంపం

పనామాతో సరిహద్దులను పంచుకుంటున్న కోస్టారికా దక్షిణ ప్రాంతంలో భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 6.0గా నమోదైంది. గొల్ఫిటో పట్టణానికి ఉత్తర దిశగా 19 కిలోమీటర్ల లోతున భూకంపం ఏర్పడింది.

## సెప్టెంబరులో పాకిస్తాన్ అధ్యక్ష ఎన్నికలు

2018 సెప్టెంబరు 4వ తేదీన పాకిస్తాన్ అధ్యక్ష ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆ దేశ ఎన్నికల సంఘం ప్రకటించింది. పాకిస్తాన్ 12వ అధ్యక్షుడిగా 2013 సెప్టెంబరు 9వ తేదీన ప్రమాణస్వీకారం చేసిన మమ్నూన్ హుస్సేన్ పదవీకాలం సెప్టెంబరులో (2018) ముగియనుంది. పాకిస్తాన్ అధ్యక్ష ఎన్నికలు పరోక్ష పద్ధతిలో జరుగుతాయి.

## మెక్సికో, కెనడా ప్రతినిధుల భేటీ

మెక్సికో, కెనడా వాణిజ్య ఒప్పందాన్ని తిరిగి ప్రారంభించేందుకు ఎలాంటి అడ్డంకి లేదని అమెరికా అధ్యక్షుడు తెలిపారు. అమెరికా వాణిజ్య ప్రతినిధి రాబర్ట్ లైటిజర్‌తో వాణిజ్య చర్చలు జరిపేందుకు కెనడా, మెక్సికో ప్రతినిధులు వాషింగ్టన్‌లో భేటీ అయినారు.

## ఖతార్, టర్కీలో పెట్టుబడులు

ఖతార్, టర్కీలో 15 బిలియన్ US డాలర్లను పెట్టుబడి పెట్టింది. బ్యాంకులు మరియు ఇతర ఫైనాన్సియల్ మార్కెట్లలో ఈ పెట్టుబడులు పెట్టారు.

## బిమ్‌స్టెక్ మీటింగ్

బిమ్‌స్టెక్ సీనియర్ పాలనాధికారుల మీటింగ్ ఖట్మండ్‌లో జరిగింది. ఈ మీటింగ్‌లో బహుళ వ్యాపార సంబంధాల గురించి చర్చించారు.

## మాలీ ఎన్నికల్లో కీటా ఘన విజయం

మాలీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఈ ఎన్నికల్లో ఇబ్రహీమ్ బౌబర్ కీటా ఘన విజయం సాధించారు. ఆయన సమీప రాజకీయ ప్రత్యర్థి ప్రతిపక్షనేత సోమైలా సీస్ ఈ ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు.

## కాంబోడియాలో హన్‌సెన్ పార్టీ ఘనవిజయం

కాంబోడియా పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీ కాంబోడియన్ పీపుల్స్ పార్టీ ఘన విజయం సాధించింది. అధికారంలో ఉన్న పార్టీ నేషనల్ అసెంబ్లీలో 125 స్థానాలు గెలుచుకుంది. 33 సంవత్సరాలు కాంబోడియా ప్రధానిగా పనిచేసిన హన్‌సెన్ మరల అయిదు సంవత్సరాలు అధికారం చేపట్టారు.

## పాకిస్తాన్‌కు సైనిక శిక్షణ నిలిపివేత

పాకిస్తాన్‌కు దశాబ్దకాలంగా సాగుతున్న సైనిక శిక్షణ కార్యక్రమాన్ని అమెరికా నిలిపివేసింది. దీనితో అమెరికా సంస్థలో పాక్ సిబ్బంది శిక్షణ నిలిచిపోయింది. అప్పటి నుండి రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. పాకిస్తాన్‌కు రక్షణ సాయంలో భారీగా కోత పెడుతూ అమెరికా కాంగ్రెస్ ఒక బిల్లును ఆమోదించింది.

## రష్యా, చైనా కంపెనీలపై అమెరికా ఆంక్షలు

ఉత్తర కొరియాపై విధించిన ఆర్థిక నిషేధం ఉల్లంఘనకు పాల్పడినందుకు రష్యా, చైనా కంపెనీలపై అమెరికా తాజాగా ఆంక్షలు విధించింది. ఉత్తర కొరియా అణు కార్యక్రమాల నేపథ్యంలో ఆదేశంపై ఒత్తిడిని మరింతగా కొనసాగించాలన్నదే ట్రంప్ సర్కారు లక్ష్యంగా ఉంది.

## ప్రపంచ నివాస యోగ్య సూచిక

ది ఎకనామిస్ట్ వార్షిక ప్రపంచ నివాస యోగ్య సూచికను విడుదల చేసింది. ఈ సూచికలో 140 దేశాల ర్యాంకులను ప్రకటించింది. ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఆస్ట్రియా రాజధాని వియన్నా నిలిచింది. మెల్‌బోర్న్, ఒసాకా, కాల్‌గరి, సిడ్నీలు తర్వాత స్థానాల్లో నిలిచినవి. యుద్ధంతో అతలాకుతలమవుతున్న సిరియా రాజధాని డమాస్కస్ అట్టడుగున నిలిచింది. మన దేశంలో ఢిల్లీ, ముంబాయిలకు 112, 117 ర్యాంకులు లభించాయి.

## అఫ్ఘాన్‌లో సైన్యం-ఉగ్రవాదుల పోరు

అఫ్ఘానిస్తాన్‌లో తాలిబాన్ ఉగ్రవాదులకు - భద్రతా దళాలకు మధ్య నాలుగు రోజులపాటు జరిగిన ఘర్షణలో 100 మంది పౌరులు మరణించారు. ఘాజ్ని ప్రావిన్సు రాజధాని నగరం ఘాజ్నిపై తాలిబాన్లు భీకర దాడులు జరిపారు.

## జపాన్‌లో హిందూదేవత పేరు

జపాన్‌లోని టోక్యో దగ్గర కిచిజోయి అనే పట్టణానికి లక్ష్మి దేవత పేరు పెట్టారని జపాన్‌లోని కాన్సుల్ జనరల్ తెలిపారు. కిచిజోయి అనగా జపనీస్ భాషలో లక్ష్మి అని అర్థం. జపాన్ సంస్కృతి, సమాజంపై భారతదేశ ప్రభావం ఉందని, చాలావరకు జపాన్, ఇండియా దేశాలు భిన్న దేశాలు అనుకుంటారు కానీ కాదు.

## స్మితా కృష్ణ మహిళా శ్రీమంతురాలు

దేశంలో అత్యంత సంపదగల మహిళగా గోద్రేజ్ స్మితా కృష్ణ నిలిచారు. కోటక్ వెల్త్ అండ్ హురున్ నివేదికలో స్మితా సంపద రూ. 37,570 కోట్లుగా వెల్లడయింది. గోద్రేజ్ గ్రూప్‌కి ఈమె మూడవతరం వారసురాలుగా ఉన్నారు. రోష్ని నాడార్ రెండవ స్థానంలో, ఇందు జైన్ మూడవ స్థానంలో, కిరణ్ మజుందార్ షా 4వ స్థానంలో, కిరణ్ నాడార్ 5వ స్థానంలో ఉన్నారు.

## మోన్‌శాంటోకు 2000 కోట్ల భారీ జరిమానా

బహుళజాతి విత్తన, పురుగుమందుల కంపెనీ మోన్‌శాంటోకు అమెరికాలోని ఓ న్యాయస్థానం షాకిచ్చింది. తమ ఉత్పత్తుల్ని వాడితే కేన్సర్ సోకుతుందన్న విషయాన్ని దాచిపెట్టి ఓ వ్యక్తి కేన్సర్‌బారిన పడేందుకు కారణమైనందుకు ఏకంగా 2,000 కోట్ల భారీ జరిమానా విధించింది. ఈమేరకు శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఓ కోర్టు జ్యూరీ తీర్పునిచ్చింది.

## ఉల్ఫెన్ స్టీన్ వీడియో గేమ్

జర్మనీ ప్రభుత్వం కంప్యూటర్ వీడియోలలో వచ్చే ఉల్ఫెన్ స్టీన్ గేమ్స్‌లను రద్దు చేసింది. ఈ గేమ్స్‌లలో స్వస్తిక్, నాజీ గుర్తులు ఉండడం వల్ల పలు నేరాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ గుర్తులను జర్మనీ నేరస్థులు కోడ్‌గా గుర్తిస్తున్నారని రద్దు చేయడం జరిగింది.

## జవాన్లకు రష్యాలో సైనిక శిక్షణ

పాకిస్తానీ సైనికులకు, అధికారులకు త్వరలో రష్యా సైనిక శిక్షణా సంస్థలలో సైనిక తర్ఫీదు పొందేందుకు వీలు ఏర్పడింది. రష్యా-పాకిస్తాన్ మధ్య పటిష్టం అవుతున్న రక్షణ సంబంధాలకు ఈ పరిణామం సూచికగా నిలుస్తోంది. రష్యాలో సైనిక శిక్షణకు సంబంధించి చాలా కాలంగా సేవలు అందిస్తోన్న రష్యన్ ఫెడరేషన్ ట్రైనింగ్ సంస్థతో పాకిస్తాన్ జవాన్లకు శిక్షణ కల్పించే ఒప్పందంపై ఇరు దేశాల మధ్య ఇటీవల ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

## ఇండోనేషియాలో భూకంపం

ఇండోనేషియాలో లాంబోక్ ప్రాంతంలో భూకంపం సంభవించింది. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.9గా నమోదైంది. ఈ సంఘటనలో 31 మంది మృతి చెందారు.

## లిథియం నక్షత్రాన్ని గుర్తించిన చైనా

లిథియం నిల్వలు సమృద్ధిగా ఉన్న ఓ భారీ నక్షత్రాన్ని చైనా ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించారు. భూమికి 4,500 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న ఈ నక్షత్రంపై మితగావాటికంటే 3000 రెట్లు ఎక్కువ లిథియం నిల్వలు ఉన్నాయని చైనాలోని నేషనల్ ఆస్ట్రొనామికల్ అబ్జర్వేటరీ ఆఫ్ చైనా, చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సు పరిశోధకులు తెలిపారు.

## అమెరికా కాంగ్రెసులోకి ముస్లిం మహిళ

అమెరికా కాంగ్రెసుకు ఎన్నికైన తొలి ముస్లిం మహిళగా 42 సంవత్సరాల రషీదా తలైబ్ చరిత్ర సృష్టించారు. మెషిగన్‌లోని 13వ కాంగ్రెస్ డిస్ట్రిక్‌లో డెమోక్రటిక్ పార్టీ నామినేషన్‌ను ఆమె గెలుచుకున్నారు. ఈమె 2009 నుండి 2014 వరకు మెషిగన్ రాష్ట్ర శాసనకర్తగా పనిచేశారు.

## టోరంటో విమానాలను రద్దు చేసిన సౌదీ

మహిళా హక్కుల ప్రకారం అదుపులోకి తీసుకున్న ఉద్యమకారులను విడుదల చేయాలని కోరిన కెనడాకు బదులుగా సౌదీ అరేబియా టోరంటో నుంచి వచ్చే విమానాలను రద్దు చేసింది. ఈ తూర్పు మధ్య దేశం జోక్యం చేసుకున్న కెనడాతో అన్ని రకాల వాణిజ్యాలను నిలిపివేస్తూ, జోక్యం చేసుకున్న రాయబారిని బహిష్కరించింది.

## ఆసియాలోనే అత్యుత్తమ థీమ్ పార్క్ రామోజీ ఫిల్మ్ సిటీ

ప్రపంచ ప్రఖ్యాత రామోజీ ఫిల్మ్‌సిటీకి అరుదైన గౌరవం లభించింది. ట్రావెలర్స్ చాయిస్ అవార్డ్స్ 2018ను ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ట్రిప్ అడ్వైజర్ ఇటీవల ప్రకటించింది. ప్రపంచ పర్యాటకుల అభిప్రాయాలు, సమీక్షల ఆధారంగా రామోజీ ఫిల్మ్‌సిటీకి ఆసియాలో 6వ స్థానం దక్కింది. తొలి స్థానంలో యూనివర్సల్ స్టూడియోస్ (సింగపూర్), యూనివర్సల్ స్టూడియోస్ (జపాన్) రెండవ స్థానం, డిస్నీ లాండ్ (హాంకాంగ్)కు మూడవ స్థానం లభించింది.

## అంతర్జాతీయ ఉగ్రవాదిగా లష్కరే కమాండర్ రెహ్మాన్

లష్కరే తోయిబా కమాండర్ అబ్దుల్ రెహ్మాన్ అల్-దఖిల్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదుల జాబితాలో చేరుస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. ఉగ్రవాదులకు కుట్ర పన్నడానికి, దాడుల్ని నిర్వహించడానికి వనరులు అందుబాటులో లేకుండా చేసేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది.

## గ్లోబల్ వికలాంగుల సదస్సు

2018వ సంవత్సరానికి గ్లోబల్ వికలాంగుల సదస్సు లండన్‌లో జరిగింది. విద్య, సాంస్కృతిక విభాగాలలో వికలాంగులను అభివృద్ధి చేయాలని ఈ సదస్సులో వ్యాఖ్యానించారు.

## జింబాబ్వేలో జనుపిఏఎఫ్ పార్టీ విజయం

జింబాబ్వే అధికార పార్టీ జనుపిఏఎఫ్ మెజారిటీ సీట్లు సాధించింది. మొత్తం పార్లమెంట్‌లో 109 స్థానాలు ఉండగా ప్రతిపక్ష డెమొక్రటిక్ 41 స్థానాలు రాగా మిగిలిన సీట్లు 58 స్థానాలు జనుపిఏఎఫ్ గెలుచుకుంది.

## అమెరికా రక్షణ బడ్జెట్ 49 లక్షల కోట్లు

అమెరికా కాంగ్రెసు 2019 సంవత్సరానికిగాను 716 బిలియన్ డాలర్ల (49 లక్షల కోట్లు) రక్షణ బడ్జెట్‌ను ఆమోదించింది. ఈ బిల్లు అధ్యక్షుడు ట్రంప్ ఆమోదం పొందాక చట్టంగా రూపుదాల్చనుంది. బిల్లు ప్రకారం రక్షణ శాఖకు చెందిన క్షిపణి వ్యవస్థలతోపాటు వైమానిక, తీర ప్రాంత దళాలను నవీకరించనుంది.

## IPLEX సదస్సు 2018

దక్షిణాది రాష్ట్రాల ప్లాస్టిక్ పరిశ్రమల యాజమాన్యాల ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ప్లాస్టిక్స్ ఎక్స్‌పొజిషన్ (IPLEX) 2018 సదస్సు హైదరాబాద్‌లో నిర్వహించారు. దీనిలో చైనా, తైవాన్, ఇటలీ, యూరోపియన్ దేశాలకు చెందిన ఎగ్జిబిటర్లు కూడా హాజరయ్యారు.

## జింబాబ్వే అధ్యక్షునిగా ఎమర్సన్ గెలుపు

హోరాహోరీగా సాగిన జింబాబ్వే అధ్యక్ష ఎన్నికల్లో జింబాబ్వే ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ - పేట్రియాట్రిక్ ఫ్రంట్ నేత, ప్రస్తుత అధ్యక్షుడు ఎమర్సన్ మాంగాగ్వా విజయం సాధించారు. ఆయనకు 50.8 శాతం ఓట్లు పోలవ్వగా ఆయన ప్రత్యర్థి మూవ్‌మెంట్ ఫర్ డెమొక్రటిక్ ఛేంజ్ పార్టీ అధ్యక్షుడు నెల్సన్ చమీసా 44.3 శాతం ఓట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

## అమెరికా దిగుమతులకు స్వస్తి పలికిన చైనా

అమెరికా, చైనాల మధ్య వ్యాపార యుద్ధం క్రమంగా ముదురుతోంది. అమెరికా విధించిన వర్తక, వ్యాపార ఆంక్షలకు ప్రతిగా అమెరికా నుండి ముడి చమురు ఉత్పత్తుల దిగుమతులకు చైనా స్వస్తి పలికింది.

## తొలి ట్రిలియన్ డాలర్ల కంపెనీగా యాపిల్

ప్రపంచ తొలి ట్రిలియన్ (లక్ష కోట్ల) డాలర్ల మార్కెట్ విలువ కలిగిన కంపెనీగా యాపిల్ అవతరించింది. 2018 ఆగస్టు 2వ తేదీన యాపిల్ షేర్ 2.8 శాతం పెరిగి 207.05 డాలర్లను తాకడంతో యాపిల్ ట్రిలియన్ డాలర్ల కంపెనీగా నిలిచింది. ప్రస్తుతం ప్రతి క్వార్టర్లో 4 లక్షలకుపైగా ఐఫోన్లను యాపిల్ విక్రయిస్తుంది.

## హర్యానాకు 772 కోట్లు ఇచ్చిన నాబార్డు

హర్యానా ప్రభుత్వానికి NABARD 772 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. గ్రామీణ ప్రాంతాలకు మంచినీటి సౌకర్యం అభివృద్ధి చేసేందుకు ఈ రుణం మంజూరు చేసింది. NABARDను 1982వ సం||లో ప్రారంభించారు.

## తొలి వాణిజ్య యాత్రలో సునీతా

అమెరికా 2019వ సంవత్సరంలో చేపట్టనున్న తొలి మానవ సహిత వాణిజ్య అంతరిక్ష యాత్రకు వెళ్లే వ్యోమగాముల బృందంలో భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ ఎంపికయ్యారు. మరోక 8 మంది వ్యోమగాములతో కలిసి ఆమె అంతరిక్షంలోకి వెళ్ళనున్నారు. బోయింగ్ సంస్థ తయారు చేసిన బోయింగ్ CST-100, స్పేస్ ఎక్స్ సంస్థ రూపొందించిన డ్రాగన్ క్యాప్సూల్స్ ద్వారా ఈ వ్యోమగాములను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి నాసా పంపనుంది.

## ఇండోనేషియాలో భారీ భూకంపం

ఇండోనేషియాలో భారీ భూకంపం వణికించింది. లాంబాక్ ద్వీపంలో 7 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా కనీసం 22 మంది మరణించారు.

## వెనుజులా అధ్యక్షుడిపై హత్యాయత్నం

వెనుజులా అధ్యక్షుడు నికోలస్ మడురోపై హత్యాత్నం జరిగింది. భారీ పేలుడు పదార్థాలున్న డ్రోన్ ఆయన ప్రసంగిస్తున్న సమయంలో పేలింది. ఆయన క్షేమంగా బయటపడినా 7గురు సైనికులకు గాయాలు అయ్యాయి.

## స్విస్‌లో కూలిన విమానం

స్విట్జర్లాండ్‌లో విమాన ప్రమాదం చోటు చేసుకుంది. స్థానిక కాటన్ ఆఫ్ గ్రాబు యెన్‌డెన్ ప్రాంతంలోని పిజ్ సిగ్నాస్ పర్వత ప్రాంతంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

### జులై - 2018

## చైనాలో భారీ నగరం

చైనా భారీ నగరాన్ని నిర్మిస్తుంది. దాని పేరు "జింగ్ జిన్ జి". చైనా ప్రస్తుత రాజధాని బీజింగ్ కేంద్రంగా దాని చుట్టుప్రక్కన ఉన్న అనేక పట్టణాల్ని కలుపుకుని ఈ కొత్త నగరాన్ని నిర్మిస్తున్నారు. ఇది బ్రిటన్ విస్తీర్ణం కంటే 3000 చదరపు మైళ్లు పెద్దది. ఈ నగరంలో 12 కోట్ల మంది నివశించేలా నిర్మిస్తున్నారు.

## హంబన్‌టోటాలో శ్రీలంక నావికాదళం కార్యాలయం

చైనాకు లీజుకు ఇచ్చిన హంబన్‌టోటా నౌకాశ్రయానికి దక్షిణ నావికాదళం ప్రధాన కార్యాలయాన్ని తరలించాలని శ్రీలంక నిర్ణయించింది. సైనిక కార్యకలాపాలకు ఉపయోగించుకోవడానికి చైనాను ఎంతమాత్రం అనుమతించబోమని శ్రీలంక ప్రధాని విక్రమ సింఘే స్పష్టం చేశారు.

## అమెజాన్‌కు తొలిస్థానం

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి 100 సంస్థల మార్కెట్ విలువ 20 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేరిందని పిడబ్ల్యూసి సర్వేలో తేలింది. మార్కెట్ విలువ భారీగా పెరిగిన సంస్థగా అమెజాన్ తొలి స్థానంలో నిలిచింది. రెండవ స్థానంలో టెన్సెంట్ ఉందని సర్వే ప్రకటించింది.

## న్యూట్రిపై ఇండియా నౌ యాప్ ఆవిష్కరణ

పోషకాహార విలువలపై న్యూట్రిపై ఇండియా నౌ పేరుతో మొబైల్ యాప్‌ను ICMR డైరెక్టర్ జనరల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ రీసెర్చ్ ఢిల్లీలో ఆవిష్కరించారు. జాతీయ పోషకాహార సంస్థ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సంయుక్తంగా ఈ యాప్‌ను అందుబాటులోకి తెచ్చాయి.

## అచ్యుత మానసకు యునెస్కో ఆహ్వానం

ప్రముఖ కూచిపూడి నర్తకీమణి అచ్యుత మానసకు యునెస్కో అనుబంధ సంస్థ ఇంటర్నేషనల్ డ్యాన్స్ కౌన్సిల్ నుంచి ఆహ్వానం అందింది. దీనిలో భాగంగా 2018 జులైలో జరగబోయే అంతర్జాతీయ నృత్య సమ్మేళనంలో ఆమె ప్రదర్శన ఇవ్వనున్నారు.

## మలేషియా మాజీ ప్రధాని అరెస్ట్

మలేషియా మాజీ ప్రధాని నజీబ్ రజాక్ అరెస్ట్ అయినారు. రాష్ట్రాభివృద్ధి కోసం కేటాయించిన నిధుల నుంచి 700 బిలియన్ డాలర్లను నజీబ్ తన సొంత అవసరాలకోసం వినియోగించుకున్నట్లు ఆరోపణలు ఉన్నవి.

## జపాన్ భారీ హెలికాప్టర్ నౌక

జపాన్‌కు చెందిన భారీ హెలికాప్టర్లు నౌక నుంచి లాండింగ్ అయ్యేందుకు భారీ నౌకను దక్షిణ చైనా సముద్రం, హిందూ మహాసముద్రంపైకి పంపించేందుకు ప్రయత్నిస్తుంది. సముద్రజలాల్లో తన రక్షణను విస్తరించుకునే ప్రయత్నంలో భాగంగా జపాన్ ఈ నిర్ణయం తీసుకుంది.

## ఉగాండాలో సోషల్ మీడియా పన్ను

ఉగాండా ప్రభుత్వం 2018 జులై 1న అధికారికంగా సోషల్ మీడియా ట్యాక్స్‌ను విధించడం ప్రారంభించింది. వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, స్కైప్ వంటి సోషల్ మాధ్యమాలను వినియోగించడానికి రోజుకు 200 ఉగాండా షిల్లింగ్స్‌ను చెల్లించాలి. ఈ పన్ను విధింపు యువతను అదుపులో ఉంచేందుకు విధించడం జరిగింది.

## చైనాలో రెండు న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టులు

చైనాలో రెండు న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నట్లు రష్యా ప్రకటించింది. ఈ రెండు పవర్ ప్రాజెక్టులు 1200 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఈ రెండు ప్రాజెక్టులు 2026 సంవత్సరానికల్లా విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభిస్తాయి.

## షోకో అసహారాను ఉరితీసిన జపాన్

జపాన్‌లో 1995 రసాయనిక దాడులకు తెగబడిన ఓమ్ షిన్రిక్యో వర్గం నాయకుడు షోకో అసహారాను జపాన్ ఉరితీసింది. అతడి ఆరుగురు అనుచరులకు మరణ శిక్షను అమలు చేసింది. ప్రపంచం అంతం అయిపోతుంది అని విశ్వసించే వర్గం ఓమ్ షిన్రిక్యో. 1995 మార్చి నెలలో టోక్యోలోని సబ్‌వేలో ఆరు రైళ్ళలో ఒకేసారి రసాయనిక దాడులకు పాల్పడింది.

## నవాజ్ షరీఫ్‌కు జైలు శిక్ష

పాకిస్తాన్ అవినీతి కేసుల విచారణ కోర్టు మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు పదేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించింది. ఆయన కుమార్తె మరియంకు 7 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించింది. లండన్‌లోని ఎన్‌ఫీల్డ్ ఆస్తుల కొనుగోలుకు సంబంధించి కేసు విచారణలో విచారణ కోర్టు అవినీతి జరిగిందని ధృవీకరించింది.

## చైనా దిగుమతి పన్నును పెంచిన ట్రంప్

చైనా దిగుమతి పన్నులను పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ ఆర్థిక వ్యాపారాన్ని కొనసాగిస్తున్న చైనాకు ఈ విషయం మింగుడుపడని విషయం.

## శాస్త్రవేత్తలకు బ్రిటన్ కొత్త వీసాలు

భారతీయులు సహా విదేశీ శాస్త్రవేత్తలు, పరిశోధకుల కోసం బ్రిటన్ కొత్త రకం వీసాలను తీసుకొచ్చింది. దేశంలో పరిశోధన రంగంలో అభివృద్ధిని ప్రోత్సహించేందుకు సైన్స్ రీసెర్చ్ అండ్ అకాడమియా పథకం పేరుతో ఈ వీసాలను ప్రారంభించింది. ఈ వీసాలతో శాస్త్రవేత్తలు, పరిశోధకులు రెండు సంవత్సరాల వరకు బ్రిటన్‌లో ఉండేందుకు అవకాశం లభిస్తుంది.

## పాక్ ఎన్నికలలో హిందూ మహిళ పోటీ

పాకిస్తాన్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా పోటీ చేస్తున్న హిందూ మహిళగా సింధ్ ప్రావిన్సుకు చెందిన సునీతా పర్మార్ రికార్డు సృష్టించారు. ఈమె ధార్పార్కర్ జిల్లాలోని సింధ్ అసెంబ్లీ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

## ఫైబర్ ఆప్టిక్స్ నుంచి భూకంప సమాచారం

ఇంటర్నెట్ సమాచారాన్ని మోసుకుపోయే ఫైబర్ ఆప్టిక్స్‌ను భూకంపాన్ని గుర్తించే సెన్సార్లుగా మార్చే అధునాతన వ్యవస్థను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఈ పరిశోధన జర్మనీ శాస్త్రవేత్తలు చేశారు.

## జపాన్‌లో డిజిటల్ మ్యూజియం

ప్రపంచంలోనే మొదటి డిజిటల్ మ్యూజియంను జపాన్‌లోని టోక్యోలో ప్రారంభించారు. ఈ మ్యూజియం 9000 చదరపు మీటర్లు ఉంటుంది.

## ఆపరేషన్ థాయ్

థాయ్‌లాండ్ గుహలో చిక్కుకున్న మొత్తం 13 మంది గృహ నుంచి సురక్షితంగా బయటపడ్డారు. మూడు రోజులపాటు థాయ్‌లాండ్ నౌకాదళ సిబ్బందితో కలిసి వివిధ దేశాల నిపుణులు చేపట్టిన ఆపరేషన్ థాయ్ విజయవంతం అయ్యింది.

## ట్విటర్‌లో తిరుగులేని ట్రంప్

ట్విటర్‌లో అత్యధిక మంది అనుసరిస్తున్న నాయకుడిగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిలిచారు. రెండు, మూడు స్థానాల్లో వరుసగా పోప్ ఫ్రాన్సిస్, ప్రధాని మోదీ ఉన్నారు. ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన తరువాత ఫోలోవర్ల సంఖ్య రెండింతలు పెరిగింది.

## పాక్‌లో ఆత్మాహుతి దాడి

పాకిస్థాన్‌లోని పెషావర్ నగరంలో ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో 20 మంది మృతి చెందారు. ఎన్నికల ప్రచారంలో ఈ పేలుడు సంభవించింది. మృతుల్లో అవామీ జాతీయ పార్టీ నేత హరూన్ బిలోర్ కూడా ఉన్నారు.

## కన్నాట్ ప్లేస్‌కు 9వ స్థానం

ప్రపంచంలో అత్యంత ఖరీదైన కార్యాలయాల ప్రాంతాల జాబితాలో ఢిల్లీకి చెందిన కన్నాట్ ప్లేస్‌కు 9వ స్థానం దక్కింది. స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ CBRE రూపొందించిన ఈ జాబితా ప్రకారం కన్నాట్ ప్లేస్‌లో చదరపు అడుగుకు వార్షిక అద్దె 153 డాలర్లు (రూ.10,000). ప్రపంచంలో అత్యంత ఖరీదైన ప్రాంతాలు సెంట్రల్ (హాంకాంగ్)కు మొదటి స్థానం, వెస్ట్ ఎండ్ (లండన్, బ్రిటన్) రెండ స్థానం, ఫైనాన్స్ స్ట్రీట్ (చైనా) మూడవ స్థానంలో ఉన్నవి.

## శ్రీ రామాయణ ఎక్స్‌ప్రెస్

రామాయణానికి సంబంధించి శ్రీలంకలో చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శించేందుకు ఐఆర్‌టీసీ తాజాగా రైలు ప్యాకేజీ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ రైలు ప్రయాణం 2018 నవంబరు 14వ తేదీ నుండి ప్రారంభం అవుతుంది. ఈ రైలు ఢిల్లీ నుంచి ప్రారంభమై అయోధ్య మీదుగా రామేశ్వరం వరకు 16 రోజులపాటు ఈ యాత్ర కొనసాగుతుంది.

## అత్యుత్తమ అధ్యక్షుడు ఒబామా

అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామానే ఉత్తమ అధ్యక్షుడు అని అధికశాతం మంది అమెరికన్లు అభిప్రాయపడ్డారు. అమెరికా అధ్యక్షులపై ప్యూ రీసెర్చ్ సెంటర్ జరిపిన సర్వేలో ప్రస్తుత అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నాలుగో స్థానంలో, బిల్ క్లింటన్ రెండో స్థానంలో ఉన్నారు.

## యూరోపియన్ దేశాలలో లింగమార్పిడికి అనుమతి

ఆరు యూరోపియన్ దేశాలలో లింగమార్పిడికి అనుమతి ఇచ్చారు. ఎలాంటి వైద్య ధ్రువీకరణ పత్రాలు లేకుండానే మైనర్లు 16 సంవత్సరాల వయస్సు నుండి లింగమార్పిడి, తమ పేరును మార్చుకోవచ్చని పోర్చుగ్రీసు ప్రభుత్వం పార్లమెంట్‌లో చట్టాన్ని ఆమోదించింది. ఆరు యూరోపియన్ దేశాలైన పోర్చుగ్రీసు, డెన్మార్క్, మాల్టా, స్వీడన్, ఐర్లాండ్, నార్వే దేశాలు లింగమార్పిడికి అనుమతించాయి.

## బ్రిటన్ ఎంపీ లార్డ్ అలెగ్జాండర్ కార్లైల్ వీసా రద్దు

బ్రిటన్ ఎంపీ, బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలేదా జియాలాయర్ అయిన లార్డ్ అలెగ్జాండర్ కార్లైస్ వీసాను భారత ప్రభుత్వం రద్దు చేసింది. మీడియా సమావేశం ద్వారా భారత్-బంగ్లా సంబంధాల్లో సమస్యలు సృష్టిస్తున్నారనే ఆరోపణ వలన వీసా రద్దు చేశారు.

## పాకిస్తాన్‌లో బౌద్ధ శిల్పం పునరుద్ధరణ

తాలిబాన్లు బాంబులు పెట్టి పేల్చేసిన పాకిస్తాన్‌లోని స్వాత్ ప్రాంతంలో ఉన్న అరుదైన బౌద్ధ శిల్పం పునరుద్ధరణ పనులు పూర్తి అయినవి. దక్షిణాసియాలో పేరుగాంచిన అతికొద్ది వాటికల్లో ఇది ఒకటి. 2007 సెప్టెంబరులో ముల్లా ఫజుల్లా నేతృత్వంలోని తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్తాన్ తీవ్రవాదులు ధ్వంసం చేశారు.

## అడియాల జైలుకు నవాజ్ షరీఫ్

అవినీతి కేసులో అరెస్టయిన పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్, ఆయన కుమార్తె మరియమ్‌ను రావల్పిండిలోని అడియాల జైలుకు పంపించారు. వారికి అక్కడ 'బి' శ్రేణి సౌకర్యాలను కల్పించారు.

## అత్యంత పురాతన భారీ రాక్షసబల్లి

అర్జెంటీనాలో భారీ రాక్షసబల్లి శిలాజం వెలుగు చూసింది. ఇప్పటివరకూ బయటపడిన అతిపెద్ద డైనోసర్ అవశేషాల్లో ఇదే అత్యంత పురాతనమైనది. ఇది 33 అడుగుల పొడవు, పది టన్నుల బరువుతో 21 కోట్ల ఏళ్ళ క్రితం తిరుగాడిన జీవి శిలాజమని అర్జెంటీనాలోని యూనివర్సిడాడ్ నకియోనల్ డీ శాన్ జువాన్ సంస్థ పరిశోధకులు సెసిలియా ఎపెల్‌డెట్టి నేతృత్వంలోని బృందం గుర్తించింది.

## హాఫీజ్ ఖాతాల్ని బ్లాక్ చేసిన ఫేస్‌బుక్

పాకిస్తాన్‌లో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఫేస్‌బుక్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి మార్క్ జుకర్‌బర్గ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న ముంబై దాడుల సూత్రధారి హాఫీజ్ సయీద్ స్థాపించిన జమత్-ఉద్-దావా, ఇస్లామిక్ మిల్లీ ముస్లింలీగ్ ఫేస్‌బుక్ ఖాతాల్ని బ్లాక్ చేశారు.

## టర్కీలో వికిపీడియాపై నిషేధం

టర్కీ ప్రభుత్వం వికిపీడియాపై నిషేదం విధించింది. టర్కీ ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక బలమైన కారణాలున్నాయి. భారీ ఆందోళనలు, ఆత్మాహుతి దాడులు, తిరుగుబాటులు ఎక్కువైన తర్వాత టర్కీ ఈ నిర్ణయం తీసుకుంది.

## ఖతార్‌కు పారిపోయిన యువరాజు

తన ప్రాణాలకు ముప్పుందంటూ UAE యువరాజు ఖతార్‌కు పారిపోయినట్లు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. మాతృదేశంలో అధికారంలో ఉన్నవారితో విభేదాలు ఉన్న కారణంగా ఆయన పారిపోయినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

## గూగుల్‌పై అపరాధ రుసుము రూ. 35,000 కోట్లు

గూగుల్‌పై భారీ జరిమానా పడింది. ఐరోపా సమాఖ్య (ఈయు)కు చెందిన కాంపిటిషన్ కమీషన్ రూ. 35,000 కోట్లు అపరాధ రుసుము విధించింది. తన ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టం (ఓఎస్) కున్న మార్కెట్ వాటాను ఉపయోగించుకొని పోటీ చట్టాలకు వ్యతిరేకంగా గూగుల్ లబ్ది పొందిందన్నది ప్రధాన ఆరోపణ.

## బ్రెగ్జిట్‌పై నెగ్గిన థెరిస్సా ప్రభుత్వం

బ్రెగ్జిట్ విధానాన్ని అమలు చేసేందుకు పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టిన బ్రిటన్ ప్రధాని థెరిస్సా మే స్వల్ప మెజార్టీతో నెగ్గారు. థెరిస్సా మే ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఈ బిల్లు నెగ్గడంతో ఇక వాణిజ్య విధానంలో కొన్ని మార్పులు చేసే అవకాశం ఉంది.

## పోకర్‌లో ప్రపంచ విజేతకు రూ. 60 కోట్లు

లాస్‌వెగాస్‌లో నిర్వహించిన ప్రపంచ పోకర్ సిరీస్ విజేతగా ఇండియాకు చెందిన జాన్ సిన్ ఆవిర్భవించాడు. ఫ్లోరిడాకు చెందిన టోనీ మైల్స్‌తో నిర్విరామంగా సాగిన జూదంలో రూ. 60 కోట్లు కైవసం చేసుకున్నారు.

## స్వేచ్ఛ వాణిజ్యానికి జపాన్, EU ఒప్పందం

స్వేచ్ఛ వాణిజ్యానికి జపాన్, యూరోపియన్ యూనియన్ (EU) దేశాలు సంతకాలు చేశాయి. ప్రపంచ GDPలో యూరోపియన్ యూనియన్ వాణిజ్య వాటా 1/3వ వంతు ఉంది.

## డాన్‌స్కోయి నౌక జాడ లభ్యం

కోట్ల విలువైన బంగారం నిల్వలతో సముద్రంలో మునిగిపోయిన రష్యా నౌక 100 సంవత్సరాల తరువాత కనిపించింది. రష్యాకు చెందిన దిమిత్రి డాన్‌స్కోయి అనే 5800 టన్నుల ఈ ఓడ తొలిసారి 1885వ సం||లో సముద్రయానం చేసింది. ఆ తరువాత 1905వ సం||లో అప్పటి దక్షిణ కొరియా, జపాన్‌ల మధ్య సుషియా కోసం జరిగిన యుద్ధంలో మునిగిపోయింది.

## ఫ్రాన్స్‌లో FIFA ప్రపంచకప్

2022 సంవత్సరంలో FIFA ప్రపంచ కప్ ఫ్రాన్స్‌లో జరుగుతుంది. ఈ విషయాన్ని FIFA అధ్యక్షుడు తెలియజేశారు.

## TMGA పేరుతో సచిన్ క్రికెట్ అకాడమీ

భారత మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఇంగ్లాండ్‌కు చెందిన మిడిలెసెక్స్‌తో కలిసి "టెండూల్కర్ మిడిలెసెక్స్ గ్లోబల్ అకాడమీ" (TMGA) పేరుతో అంతర్జాతీయ క్రికెట్ అకాడమీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. దీనిని ఇంగ్లాండ్‌లోనే ఏర్పాటు చేస్తారు. ఈ శిబిరంలో 9 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల బాలబాలికలకు శిక్షణ ఇస్తారు.

## సింగపూర్‌లో భారీ సైబర్ దాడి

సింగపూర్‌లో 15 లక్షల మంది రోగులకు సంబంధించిన వ్యక్తిగత వివరాలను హ్యాకర్లు తస్కరించారు. ఇందులో ప్రధానమంత్రి లీసెయిగ్ లూంగ్ వివరాలు ఉండడం గమనార్హం. దేశంలో అతిపెద్ద ఆరోగ్య పరిరక్షణ సంస్థ సింగ్ హెల్త్ కంప్యూటర్లలోకి చొరబడ్డ నేరగాళ్ళు ఈ తస్కరణకు పాల్పడ్డారు. చోరికి గురైన సమాచారంలో రోగుల ఆరోగ్య కార్డులు, వారికి నిర్వహించిన రోగ నిర్ధారణ పరీక్షలు, సూచించిన ఔషధాలు వంటివి ఉన్నాయి.

## అమెరికా టెలిఫ్రాడ్ కేసులో 21 మందికి శిక్ష

ప్రభుత్వానికి గడువులోపు చెల్లించని బకాయిలకు వేసిన జరిమానాలు, జైళ్లలో నిర్బంధాలు, బహిష్కరణలతో ఇబ్బందులు పడుతున్న చట్టపరమైన వలసదారులు పడుతున్న ఇబ్బందులకు కారణమైన అమెరికన్లను బెదిరింపులకు గురిచేస్తూ, భారత్‌లో ఉన్న కాల్ సెంటర్లకు చెందిన 21 మంది టెలిఫ్రాడ్ చేశాయని ఆ దేశ అధికారులు ధృవీకరించారు.

## 8 దేశాల్లోని అద్భుతాలు ఒకేచోట

జర్మనీలోని హ్యాంబర్గ్‌లో నెలకొల్పిన బుల్లి అద్భుతాల ప్రపంచం గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించింది. ఇందులో ఎనిమిది దేశాలకు చెందిన ప్రసిద్ధ పర్యాటక స్థలాలు, వాణిజ్య ప్రదేశాలు, సాంస్కృతిక కేంద్రాలను కళ్ళకు కట్టినట్లు నిర్మించారు. జర్మనీ, అమెరికా, డెన్మార్క్, నార్వే, స్వీడన్, ఫిన్లాండ్, స్విట్జర్లాండ్, ఇటలీలో పర్యటిస్తే ఎలా ఉంటుందో, ఏమేం చూడవచ్చో ఊహించి అలా ప్రతి నిర్మాణాన్ని కళ్లకు కట్టారు. మొనాకో, ఫ్రాన్స్‌లో ప్రజల అభిమానాలు చూరగొన్న దర్శనీయ స్థలాలను సైతం నిర్మించబోతున్నారు.

## అమెరికాను మించనున్న పది ఆసియా దేశాలు

భారత్ సహా పది ఆసియా దేశాలు కలిసికట్టుగా GDP విషయంలో 2030 నాటికి అమెరికాను మించి పోనున్నాయని DBS రూపొందించిన నివేదిక తెలియజేస్తుంది. ఈ పది దేశాలు భారత్, చైనా, హాంకాంగ్, దక్షిణ కొరియా, మలేషియా, ఫిలిప్పైన్స్, సింగపూర్, తైవాన్, థాయిల్యాండ్‌లు ఆసియాలో తప్పనిసరిగా పెట్టుబడులు పెట్టేందుకు ఇదో సూచికగా DBS పేర్కొంది.

## సిక్కు మతంపై అమెరికాలో పాఠ్యాంశాలు

అమెరికన్ విద్యార్థులకు సిక్కు మతం, దాని సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు న్యూయార్క్ స్కూళ్ల పాఠ్య ప్రణాళికలో నూతన సిలబస్‌ను చేర్చినట్లు ఫాక్స్ 5 NY మీడియా తెలిపింది.

## సిక్కులు ప్రత్యేక జాతిగా బ్రిటన్‌లో జనగణన

బ్రిటన్‌లో సిక్కుల దీర్ఘకాల డిమాండ్ నెరవేరనుంది. ప్రభుత్వం వారిని ప్రత్యేక జాతిగా గుర్తిస్తూ 2021 జనగణను చేపట్టే క్రతువు ఆరంభమైంది. స్థానిక సిక్కు సంస్థలు చాలాకాలంగా తమను ప్రత్యేక జాతిగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నాయి.

## లావోస్‌లో కుప్పకూలిన ఆనకట్ట

ఈశాన్య లావోస్‌లో షె పియాన్-షె నామ్‌నాయ్ ఆనకట్ట కుప్పకూలింది. ఈ ప్రాజెక్టు జలవిద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి 2013 సంవత్సరంలో ప్రారంభం అయింది. ఈ ప్రాజెక్టు వ్యయం దాదాపు 8000 కోట్లు. దీని సామర్థ్యం 410 మెగావాట్లు. ఈ ప్రాజెక్టును దక్షిణ కొరియా, థాయ్‌లాండ్, లావోస్‌కు చెందిన సంస్థల భాగస్వామ్యంతో ఈ నిర్మాణం చేపట్టారు.

## సిరియా యుద్ధ బాధితులకు ఫ్రాన్స్ సహాయం

సిరియాలో జరుగుతున్న దాడులలో నష్టపోయిన వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ఫ్రాన్స్‌కు తమ వంతు సహాయాన్ని అందిస్తామని UNO కార్యాలయం తెలిపింది. 50 టన్నుల సహాయ సామాగ్రిని సిరియాకు ఫ్రాన్స్ పంపింది.

## అతిపెద్ద పార్టీగా PTI

పాకిస్తాన్‌లో సాధారణ ఎన్నికల ఫలితాలు వెలువడినాయి. అతిపెద్ద పార్టీగా పాకిస్తాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ (PTI) నిలిచింది. ఈ పార్టీకి చీఫ్‌గా ఇమ్రాన్ ఖాన్ ఉన్నారు. పాకిస్తాన్ పార్లమెంట్‌లో మొత్తం 272 స్థానాలు కలవు.

## అమెరికా ఎంబసీ వద్ద పేలుడు

చైనా రాజధాని బీజింగ్‌లోని అమెరికా రాయబార కార్యాలయం వద్ద బాంబుపేలుడు సంభవించింది. పేలుడు సంభవించిన ప్రాంతానికి కొద్ది దూరంలోనే భారత్, ఇజ్రాయెల్‌కు చెందిన రాయబార కార్యాలయాలు కూడా ఉన్నాయి.

## ఇండోనేషియాలో భూకంపం

శక్తివంతమైన భూకంపం ఇండోనేషియాను వణికించింది. 6.4 తీవ్రతతో వచ్చిన ఈ ప్రకంపనల వలన 14 మంది మరణించారు. ప్రముఖ దీవి లొంబోక్ కేంద్రంగా ఈ భూకంపం సంభవించినట్లు అమెరికా భూకంప అధ్యయన విభాగం తెలిపింది.

# జూన్-2018

## ఇండో-పసిఫిక్ కమాండ్

ప్రపంచంలో అత్యంత పాత మరియు పెద్ద మిలటరీ అమెరికాలో ఉంది. దాని పేరు US పసిఫిక్ కమాండ్. దీనిని మరలా ఇండో-పసిఫిక్ కమాండ్‌గా మార్చారు. ఈ విషయాన్ని US డిఫెన్స్ సెక్రటరీ జిమ్ మాట్టిస్ తెలియజేశారు.

## ఇటలీ ప్రధానిగా కొంటే

ఇటలీ కొత్త పాపులిస్టు ప్రభుత్వ ప్రధానమంత్రిగా గుసెప్పె కొంటే ప్రమాణ స్వీకారం చేశారు. ఈయన ప్రభుత్వ వ్యతిరేక ఫైవ్‌స్టార్ మూవ్‌మెంట్, మితవాద లీగ్ పార్టీలతో కూడిన సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తారు.

## స్పెయిన్ ప్రధానిగా సాంచెజ్

స్పెయిన్ నూతన ప్రధానిగా అక్కడి సోషలిస్టు పార్టీ నేత పెడ్రో సాంచెజ్ ప్రమాణస్వీకారం చేశారు. రాజు ఫెలెప్-6 సమక్షంలో ఆయన పదవి బాధ్యతలను స్వీకరించారు. సాంచెజ్‌కు ముందు ఆరున్నరేళ్ళు ప్రధానిగా మారియానో రజొయ్ అవినీతి కేసుల్లో ఉండడంవల్ల ఆయన పదవిని కోల్పోయారు.

## ఈజిప్ట్ అధ్యక్షుడిగా సిసీ

ఈజిప్ట్ అధ్యక్షుడిగా అబ్దెల్ పతహ్-అల్-సిసీ నాలుగు సంవత్సరాలపాటు పదవిలో కొనసాగుతారు. 2018 జూన్ 2వ తేదీన ప్రమాణస్వీకారం చేశారు.

## వెనెజులా, చైనా ఆర్థిక సహకారం

ఇంధన, ఆర్థిక అంశాల్లో వ్యూహాత్మక సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు వెనెజులా, చైనా కలిసి ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి సంయుక్త కమీషన్ సమావేశమైంది. ఈ సమావేశంలో వెనెజులా ఉపాధ్యక్షుడు రికార్డో మెలెంజ్, ఆర్థిక మంత్రి సిమన్ జెర్పా, చైనా ఎంబసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మసీదులపై జాతీయ జెండా

చైనాలోని ముస్లింలలో దేశభక్తిని పెంపొందించేందుకు అన్ని మసీదుల్లో జాతీయ జెండా ఎగురవేయాలని ఆదేశించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఇస్లామిక్ అసోసియేషన్ ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది.

## 457 వీసాను రద్దు చేసిన ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియా ప్రభుత్వం విదేశీ నిపుణులకు జారీ చేసిన 457 వీసా పథకాన్ని రద్దు చేసింది. భారతీయులు ఎక్కువగా లబ్ది పొందుతున్న ఈ వీసా స్థానంలో కఠిన నిబంధనలతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది.

## ఉత్తర కొరియా అధ్యక్షుడితో అసద్ భేటి

సిరియా అధ్యక్షుడు అసద్ ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్‌తో భేటీ కానున్నట్లు ప్రకటించారు. ఉత్తర కొరియాతో సిరియాకు దశాబ్దాలుగా చక్కటి ద్వైపాక్షిక సంబంధాలు ఉన్నాయి.

## ఈక్వెడార్ ఆర్థిక మంత్రి గార్సెస్

UNO జనరల్ అసెంబ్లీ అధ్యక్షురాలిగా ఈక్వెడార్ ఆర్థిక మంత్రి మారియా ఫెర్నాండ్ ఎస్పినోసా గార్సెస్ ఎన్నికయినారు. 2018 సెప్టెంబరు నెలలో జరుగనున్న UNO జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ఈమె అధ్యక్షత వహిస్తుంది.

## భద్రతా మండలికి ఎన్నికలు

UNO భద్రతా మండలి తాత్కాలిక సభ్యదేశాల ఎంపికకు ఎన్నికలు జరిగాయి. మొత్తం 193 సభ్యదేశాలు ఎన్నికలలో పాల్గొన్నాయి. ఈ ఎన్నికలలో జర్మనీ, డొమినికన్ రిపబ్లిక్, దక్షిణాఫ్రికా, బెల్జియం, ఇండోనేషియా దేశాలు తాత్కాలిక సభ్య దేశాలుగా ఎన్నికయ్యాయి.

## అర్ధంతరంగా నిష్క్రమించిన ట్రంప్
జి7 దేశాల శిఖరాగ్ర సమావేశం అమెరికా, కెనడాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. అమెరికా వాణిజ్య విధానాలను కెనడా ప్రధాని తప్పుబట్టడంతో G7 సమావేశం నుండి అర్ధంతరంగా ట్రంప్ నిష్క్రమించారు.

## 2026 సం|| ప్రపంచ కప్ 3 దేశాల్లో
2026 సంవత్సరంలో జరిగే ఫిఫా ప్రపంచకప్‌కు మూడు దేశాలు ఉమ్మడిగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఆతిథ్య హక్కుల కోసం యు.ఎస్., మెక్సికో, కెనడా ఉమ్మడిగా వేసిన బిడ్‌కు పూర్తి ఆధిక్యం దక్కినట్లు ఫిఫా కాంగ్రెసు తెలిపింది.

## UNOతో మయన్మార్ ఒప్పందం
రోహింగ్యాల సమస్యను తక్షణం పరిష్కరించాలని మయన్మార్‌ను UNO పదేపదే హెచ్చరికలు చేయడంతో మయన్మార్‌లో కదలిక వచ్చింది. వలస వెళ్ళిన లక్షలాది రోహింగ్యాలను మయన్మార్‌కు వెనక్కి రప్పించే విషయంలో UNOతో ఒప్పందాలను కుదుర్చుకుంది.

## ఇరాన్‌తో చైనా అణు ఒప్పందం
ఇరాన్‌తో న్యూక్లియర్ ఒప్పందాన్ని ధృడపరుచుకునేందుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహనిని ఆహ్వానించారు. ఈ ఒప్పందం అమలు నుండి అమెరికా తొలగినట్లుగా ఆ దేశ వర్గాలు తెలిపాయి.

## న్యూగినియాలో ఫేస్‌బుక్ నిలిపివేత
తప్పుడు ఖాతాలు, అబద్ధపు ప్రచారాలు వస్తున్నందున ఫేస్‌బుక్‌ను కొంతకాలం పాటు నిలిపి వేయాలని మేజర్ గ్లోబల్ సమ్మిట్‌లో పసిఫిక్ నేషన్ ప్రకటించినట్లుగా పపువా న్యూగినియా తెలియజేసింది.

## డెన్మార్క్‌లో బురఖాపై నిషేధం
ఈయూ సభ్య దేశాల్లో జాత్యహంకార భావాలు పెరిగిపోతున్నాయి. ముస్లిం మహిళలు తమ ముఖాన్ని కప్పుకునేందుకు ధరించే బురఖాలను, హిజాబ్‌లను నిషేధించినట్లు డెన్మార్క్ ప్రకటించింది.

## సిరియాలో రసాయనిక ఆయుధాల ప్రయోగం
సిరియాలో గత సంవత్సరం రసాయనిక ఆయుధాల ప్రయోగం జరిగిందని ఆర్గనైజేషన్ ఫర్ ద ప్రొహిబీషన్ ఆఫ్ కెమికల్ వెపన్స్ (OPCW) సంస్థ వెల్లడించింది. 2017 మార్చి 24న తిరుగుబాటుదారుల జనాభా అధికంగా ఉన్న లటామినా ప్రాంతంపై దాడి జరిగింది. ఈ దాడిలో రసాయనిక ఆయుధాల ప్రయోగం జరిగింది.

## మలేషియాలో GST రద్దు
మలేషియాలో వస్తు సేవల పన్నును రద్దు చేశారు. అక్కడ మూడు సంవత్సరాల క్రితం జిఎస్‌టి అమలులోకి వచ్చింది. ఎన్నికల సందర్భంగా ప్రధాని మహాతీర్ బిన్ మొహ్మద్ రద్దు చేశారు.

## కూలిన వారసత్వ సంపద
అర్జెంటీనాలో యునెస్కో వారసత్వ సంపదగా బాసిల్లుతున్న ఐస్ బ్రిడ్జ్ కుప్పకూలింది. పెటగోనియాలోని లాస్ గ్లేసియర్ జాతీయ పార్కులో సహజ సిద్ధంగా ఏర్పడిన ఈ ఐస్ బ్రిడ్జ్ భారీ తుఫాను ధాటికి కూలింది.

## షరీఫ్ పై నిషేధం
పనామా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌పై ఆ దేశ సుప్రీంకోర్టు జీవితకాలం నిషేధం విధించింది. షరీఫ్ ఎంపీ, పాకిస్తాన్ ముస్లింలీగ్ పార్టీ అధ్యక్ష పదవపులకు రాజీనామా చేశారు.

## సౌదీలో మహిళలకు డ్రైవింగ్ లైసెన్సు
సౌదీ అరేబియాలో తొలిసారిగా ఓ మహిళా బృందానికి డ్రైవింగ్ లైసెన్సులు జారీ అయినాయి. సౌదీలో మహిళల డ్రైవింగ్‌పై ఎన్నో దశాబ్దాల నుంచి నిషేదం కొనసాగుతుంది.

## గ్వాటెమాలాలో బద్దలైన అగ్నిపర్వతం
మధ్య అమెరికా దేశం గ్వాటెమాలాలోని ఫ్యూగో అగ్నిపర్వతం బద్దలైంది. ఈ సంఘటనలో 25 మంది దుర్మరణం పాలయ్యారు. ఫ్యూగో అగ్నిపర్వతం ఎత్తు 3,763 మీటర్లు.

## కాబూల్‌లో ఆత్మాహుతి దాడి
ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూలలో శక్తివంతమైన బాంబు పేలుడు సంభవించింది. ఈ బాంబు పేలుడులో 8 మంది మృతి చెందారు. తాలీబాన్, ఐసిసికి చెందిన వివిధ గ్రూపులు ఈ విధ్వంసానికి పాల్పడ్డారు.

## మాల్దీవుల మాజీ అధ్యక్షుడు జైలు

మాల్దీవుల మాజీ అధ్యక్షుడు మైమూన్ అబ్దుల్ గయూమ్‌తోపాటు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్లా సయీద్‌పై అభియోగాలు రావడం వలన 19 నెలలపాటు మాలే ప్రధాన కోర్టు జైలు శిక్ష విధించింది. మాల్దీవుల జనాభా 4 లక్షలు.

## ఆఫ్గాన్‌లో ఉగ్రవాదదాడి

తూర్పు ఆఫ్గానిస్తాన్‌లో ఈద్ వేడుకలు జరుపుకుంటున్న వారిపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడిలో 18 మంది మృతి చెందారు. ఈ దాడి నంగర్హర్ ప్రావిన్స్ గవర్నర్ కార్యాలయం ఎదుట జరిగింది.

## నైజీరియాలో ఆత్మాహుతి దాడులు

నైజీరియాలో బొకోహరమ్ ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడులకు తెగబడ్డారు. ఈ దాడుల్లో 31 మంది మృతి చెందారు. నైజీరియాలోని డామ్‌బొవ పట్టణంలో ఈద్ ప్రార్థనలు నిర్వహించి తిరిగి వస్తున్న ప్రజలను లక్ష్యంగా చేసుకొని దాడి జరిగింది.

## జపాన్‌లో భూకంపం

జపాన్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 5.3గా తీవ్రత నమోదైంది. జపాన్ దేశ ప్రధాన నగరాల్లో ఒకటైన ఒసాకాను భూకంపం వణికించింది.

## గాజాలో హమాస్ స్థావరాలపై దాడి

ఇజ్రాయిల్‌లోని గాజా ప్రాంతం బాంబుల మోతతో దద్దరిల్లింది. గాజా వెస్టు బ్యాంక్ ప్రాంతాలలో హమాస్ ఉగ్రవాద స్థావరాలపై ఇజ్రాయిల్ ఆర్మీ దాడులు చేసింది. బలంగా ఉన్న ప్రాంతాలైన కిబుడ్జి యద్, మోర్చై, నెట్వీ హసారా, జికిమ్ కార్మియా ప్రాంతాలలో ప్రధానంగా ఇజ్రాయిల్ ఆర్మీ బాంబు దాడులను చేసింది.

## జోర్డాన్‌కు లక్షన్నర కోట్ల సాయం

కొన్నేళ్ళుగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జోర్డాన్ దేశానికి కువైట్, సౌదీ అరేబియా, అరబ్ దేశాలు కలిసి సుమారు లక్షన్నర కోట్ల రూపాయల సాయాన్ని అందించాయి. ఈమేరకు ఆర్థిక సహాయాన్ని జోర్డాన్ సెంట్రల్ బ్యాంక్‌కి 2018 జూన్ 11న బదిలీ చేశాయి.

## మలేషియా దౌత్య కార్యాలయం

ఉత్తర కొరియాలో తన దౌత్య కార్యాలయాన్ని తిరిగి ప్రారంభిస్తామని మలేషియా ప్రధానమంత్రి మహాథీర్ మొహమ్మద్ తెలిపారు. ఉత్తరకొరియా అధ్యక్షుడు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ల మధ్య సింగపూర్‌లో జరిగిన సమావేశం నేపథ్యంలో కొరియా ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణానికి తెరపడినట్లుగా ఉందని వ్యాఖ్యానించారు.

## అగ్రభాగాన పాక్

UNO వెల్లడించిన ఉగ్రవాదుల జాబితాలో 139 మందితో పాకిస్తాన్ అగ్రభాగాన నిలిచింది. పాకిస్తాన్‌లో నివశిస్తూ ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని ఈ జాబితాలో చేర్చారు.

## టిబెట్ - కాట్‌మాండూల మధ్య రైలు మార్గం

చైనా, నేపాల్‌ల మధ్య సరుకు రవాణా సులభతరం కానుంది. టిబెట్-కాట్‌మాండూలను అనుసంధానిస్తూ వ్యూహాత్మక రైలు మార్గాన్ని నిర్మించాలని ఇరుదేశాలు నిర్ణయించుకున్నాయి. ఈమేరకు నేపాల్ ప్రధాని కె.పి.శర్మ ఓలి, చైనా అధ్యక్షుడు షీజిన్ పింగ్, ప్రధానమంత్రి లీ కెకి యాంగ్‌లు చర్చలు జరిపారు.

## 29 అమెరికా ఉత్పత్తులపై సుంకం పెంపు

అమెరికా నుంచి దిగుమతి అయ్యే పప్పులు, స్టీల్, ఐరన్ లాంటి 29 ఉత్పత్తులపై 50 శాతం దిగుమతి సుంకంను పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం మేరకు పెంచిన సుంకాలు 2018 ఆగస్టు 4వ తేదీ నుండి అమలులోకి వస్తాయి.

## ముగిసిన గ్రీస్ ఒప్పందం

ఎనిమిది సంవత్సరాలుగా బెయిలవుట్ ప్యాకేజీలపై నెట్టుకొస్తున్న గ్రీసు సంక్షోభం నుంచి గట్టెక్కనుంది. ఈమేరకు రుణాల చెల్లింపుపై గ్రీసుతో ఒప్పందం కుదిరిందని యూరోపియన్ యూనియన్ తెలిపింది. దీంతో రుణాల చెల్లింపు గడువును 10 సంవత్సరాలు పొడిగించడంతోపాటు మరో 15 బిలియన్ యూరోలు గ్రీసుకు అందనున్నాయి. ఈ సంక్షోభం ధాటికి ఎకానమి 25% క్షీణించింది. నిరుద్యోగిత 20% పెరిగింది.

## అమెరికా స్పేస్ ఫోర్స్‌ను వ్యతిరేకించిన రష్యా

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రూపొందించిన స్పేస్ ఫోర్స్‌పై రష్యా తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేసింది. అణ్వాయుధాలను బయటి ప్రాంతంలో వినియోగించే ఒప్పందానికి లోబడి నడుచుకోవాలని రష్యా హెచ్చరించింది.

## తాలిబన్ ఉగ్రసంస్థకు నూతన అధినేత

పాకిస్తాన్ తెహ్రీక్ ఇ-తాలిబన్ చీఫ్‌గా ఆ సంస్థ నాయకుడు ముఫ్తీ నూర్ వలీ మోహసూద్ నియమితులయ్యారు. ఇటీవల ఆఫ్ఘనిస్థాన్‌లోని కునార్ ప్రావిన్స్‌లో అమెరికా జరిపిన డ్రోన్ దాడులలో టీపీపీ చీఫ్ ముల్లా ఫజులుల్లా హతమయ్యాడు.

## అత్యంత చిన్న కంప్యూటర్ ఆవిష్కరణ

ప్రపంచంలోనే అత్యంత చిన్న కంప్యూటర్‌ను అమెరికాలోని మిషిగాన్ యూనివర్సిటీ పరిశోధకులు తయారు చేశారు. 0.3 మిల్లీ మీటర్ల మందం ఉన్న ఈ కంప్యూటర్ బియ్యపు గింజ కంటే చాలా చిన్నది. ఇందులో ర్యామ్, కాంతి విద్యుత్ ఘటాలతోపాటు ప్రాసెసర్లు, వైర్‌లెస్ ట్రాన్స్‌మిటర్లు, రిసీవర్లను అమర్చారు.

## టర్కీ అధ్యక్షుడిగా ఎర్డోగన్

టర్కీ అధ్యక్షుడిగా రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్ మరో అయిదు సంవత్సరాలపాటు కొనసాగుతారు. ఎర్డోగన్‌కు 52.2 శాతం ఓట్లు వచ్చాయి. ఆయన ప్రత్యర్థి ముహర్రెమ్ ఇన్సె (రిపబ్లికన్ పీపుల్స్ పార్టీ)కు కేవలం 30.7 శాతం ఓట్లు దక్కించుకున్నాడని వార్తా సంస్థ వెల్లడించింది. ఎర్డోగన్ పార్టీ జస్టిస్ అండ్ డెవలప్‌మెంట్ పార్టీ (AKP) సత్తా చాటింది. పార్లమెంటులో మొత్తం 600 స్థానాలు కలవు. దానిలో APK పార్టీ 293 సీట్లు గెల్చుకుంది.

## EU జాయింట్ మిలటరీ ఫోర్సు

ఫ్రాన్స్, జర్మనీ, బెల్జియం, బ్రిటన్, డెన్మార్క్, నెదర్లాండ్స్, ఈస్టోనియా, స్పెయిన్ మరియు పోర్చుగల్ దేశాలు మిలటరీ జాయింట్ ఎక్సర్‌సైజ్ చేయడానికి అంగీకారానికి వచ్చాయి. ఈమేరకు లగ్జంబర్గ్‌లో సంతకాలు చేశారు. మొత్తం తొమ్మిది దేశాలు అంగీకరించాయి.

## సౌదీలో మహిళలకు డ్రైవింగ్ లైసెన్సు

సౌదీ అరేబియాలో మహిళల డ్రైవింగ్ లైసెన్సుపై నిషేదాన్ని ఎత్తివేశారు. ఇప్పటికి దాదాపు 4 దశాబ్దాలుగా మహిళల డ్రైవింగ్‌పై ఉన్న నిషేధాన్ని యువరాజు బిన్ సల్మాన్ ఎత్తివేశారు. 2018 జూన్ 24వ తేదీ నుండి ప్రభుత్వ ఉత్తర్వులు అమలులోకి వస్తాయి.

## 13 లక్షలు పలికిన గాంధీజీ లేఖ

మహాత్మాగాంధీ స్వయంగా రాసి, సంతకం చేసిన పోస్టుకార్డు వాషింగ్టన్‌లో 2018 జూన్ నెలలో నిర్వహించిన వేలంలో 13 లక్షల రూపాయలు పలికింది. స్వాతంత్ర్యోద్యమంలో కీలకపాత్ర పోషించిన అనిబిసెంట్‌ను ఉద్దేశించి 1924 నవంబరు 4వ తేదీన గాంధీజీ ఈ కార్డు రాశారు.

## అమెరికా వలసల చట్టానికి సుప్రీంకోర్టు ఆమోదం

అమెరికాలోని పలు ముస్లీం దేశాల నుంచి ప్రవేశాన్ని నిషేధిస్తూ 2017 సంవత్సరంలో తీసుకువచ్చిన వలసల నియంత్రణ చట్టాన్ని ఆదేశ సుప్రీంకోర్టు ఆమోదిస్తూ తీర్పునిచ్చింది. ఈమేరకు ముస్లింలపట్ల వివక్ష చూపుతున్న ఈ ఉత్తర్వులను రద్దు చేయాలన్న పిటీషన్‌ను తోసిపుచ్చింది.

## టుస్సాడ్స్‌లో బాబా రామ్‌దేవ్ విగ్రహం

ప్రముఖ యోగా గురువు, పతంజలి ఆయుర్వేద్ లిమిటెడ్ కంపెనీ సహ వ్యవస్థాపకుడైన బాబా రామ్‌దేవ్ విగ్రహాన్ని లండన్‌లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ఏర్పాటు చేయనున్నారు. విగ్రహాన్ని వృక్షాసన యోగా భంగిమలో నిర్మిస్తారు.

# మే-2018

## భారతీయ కంపెనీలపై అమెరికాలో జరిమాన

హెచ్-1బి వీసా నిబంధనలను ఉల్లంఘించినందుకు భారత సంతతి వ్యక్తికి చెందిన ఓ కంపెనీపై అమెరికాలోని కాలిఫోర్నియాలో భారీ జరిమానా పడింది.

## రక్షణ ఖర్చులో భారత్‌కు 5వ స్థానం

ప్రపంచంలో రక్షణ మీద ఖర్చు పెట్టే దేశాలలో భారత్‌కు 5వ స్థానం లభించింది. స్టాక్‌హోం అంతర్జాతీయ పీస్ రీసెర్చ్ సంస్థ సర్వే ప్రకారం వరుసగా దేశాలు యు.ఎస్., చైనా, సౌదీ అరేబియా, రష్యా మరియు భారత్ దేశాలు కలవు.

## ముున్ముందు వృద్ధిలో అగ్రస్థానం భారత్

హర్వర్డ్ యూనివర్సిటీ అధ్యయనంలో ప్రపంచంలో వచ్చే దశాబ్దకాలంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో తొలి స్థానాన్ని భారత్ దక్కించుకుంది. హర్వర్డ్ యూనివర్సిటీలోని అంతర్జాతీయ అభివృద్ధి వ్యవహారాల విభాగం నిర్వహించిన అధ్యయనం ప్రకారం భారత్ వార్షిక వృద్ధి రేటు సగటున 7.9 శాతం ఉండగా, 7.5 శాతంతో రెండవ స్థానంలో నిలిచింది.

## భారత్‌కు అంతర్జాతీయ గుర్తింపు

అంతర్జాతీయ సెర్చ్ అథారిటీగా గుర్తింపు లభించింది. మేధో సంపత్తి హక్కులు ఇవ్వడానికి భారత్‌లో చేసే పరీక్షల ప్రక్రియ అంతర్జాతీయ స్థాయిలో ఉండటం వల్ల ఈ గుర్తింపు లభించింది. ఈ విధంగా గుర్తింపు పొందిన దేశాలు కేవలం 9 మాత్రమే ఉన్నాయి.

## జర్మనీలో మార్క్స్ ద్విశత జయంతి

సమ సమాజ సిద్ధాంతకర్త, మార్క్సిజానికి మూల పురుషుడు అయిన విశ్వవిఖ్యాత తత్వవేత్త కారల్ మార్క్స్ ద్విశత జయంతి ఉత్సవాలు జర్మనీలో జరిగాయి. మార్క్స్ జన్మస్థలమైన జర్మనీలోని ట్రియల్ నగరంలో 600 పైగా కార్యక్రమాలు జరిగాయి.

## రష్యా అధ్యక్షునిగా పుతిన్ నాలుగోసారి

రష్యా అధ్యక్షునిగా వ్లాడిమిర్ పుతిన్ నాలుగోసారి ప్రమాణం స్వీకరించారు. తాజాగా ఎన్నిక ప్రకారం మరో ఆరు సంవత్సరాలు పదవిలో ఉంటారు. 2024 సంవత్సరంలో ఈయన పదవికాలం ముగుస్తుంది. 77% ఓట్లు ఇతనికి లభించాయి.

## అర్మేనియా ఎన్నికల్లో నికోల్ పాపిన్యాన్ విజయం

అర్మేనియా పార్లమెంటుకి జరిగిన ఎన్నికల్లో తిరుగుబాటు నేత నికోల్ పాపిన్యాన్ ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు అధికార పక్షాన్ని ఓడించారు.

## ఇరాన్ అణు ఒప్పందానికి చరమగీతం

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్ అణు ఒప్పందానికి చరమగీత పాడారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా హయాంలో ఆరు దేశాలు రెండు సంవత్సరాలపాటు చర్చించి అమలులోకి తీసుకొచ్చిన చట్టం నుండి వైదొలగుతున్నట్లు ట్రంప్ ప్రకటించారు.

## టోక్యోలో చైనా, జపాన్, సౌత్ కొరియా మీటింగ్

చైనా, జపాన్, సౌత్ కొరియా దేశాల మీటింగ్ టోక్యోలో జరుగుతుంది. ఈ మీటింగ్ మూడు రోజులపాటు జరుగుతుంది. ఈ దేశాల మధ్య ఆర్థిక సంబంధాల గురించి చర్చించారు.

## ఫోర్బ్స్ జాబితాలో మోదీకి 9వ స్థానం

ప్రపంచంలో అత్యంత శక్తివంతం అయిన 75 మంది వ్యక్తులలో మోదీకి 9వ స్థానం దక్కింది. ప్రపంచంలో ప్రజాదరణ కలిగిన దేశాలలో భారతదేశం ఒకటి. చైనా అధ్యక్షుడుకి మొదటి స్థానం, వ్లాడిమిర్ పుతిన్ రెండవ స్థానం, డోనాల్డ్ ట్రంప్‌కి మూడవ స్థానం లభించింది.

## ఇరాన్‌పై ఆంక్షల పునరుద్ధరణకు అమెరికా సన్నాహాలు

ఇరాన్‌పై ఆంక్షల పునరుద్ధరణకు అమెరికా కసరత్తు ప్రారంభించింది. ఆదేశంతో కుదుర్చుకున్న అణు ఒప్పందం నుంచి తప్పుకున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపధ్యంలో ఒడంబడికలో భాగంగా ఎత్తివేసిన ఆంక్షలను పునరుద్ధరించడంతో పాటు కొత్త జరిమానాలను విధిస్తుంది.

## వ్యాపార ఆశావాద ఇండెక్స్‌లో భారత్‌కు 6వ ర్యాంకు

ప్రపంచ ఆశావాద ఇండెక్స్ ప్రకారం 2018వ సంవత్సరానికి భారత్‌కు ఆరవ ర్యాంకు వచ్చింది. మొదటి అయిదు ర్యాంకులలో ఆస్ట్రియా, ఫిన్‌ల్యాండ్, ఇండోనేషియా, నెదర్లాండ్స్ మరియు అమెరికా కలవు.

## భారత్‌పై డబ్ల్యూ.టి.ఓ. (W.T.O.)లో అమెరికా ఫిర్యాదు

భారత్‌పై డబ్ల్యూ.టి.ఓ.లో అమెరికా ఫిర్యాదు చేసింది. వరి, గోధుమలకు ఇచ్చే మద్దతు ధరలను భారత్ బాగా తక్కువ చేసి చూపిస్తోందంటూ ఫిర్యాదు చేసింది.

## దక్షిణార్ధ గోళంలో అతిపెద్ద అల

న్యూజిలాండ్‌కు దక్షిణాన 700 కి||మీ|| దూరంలో క్యాంప్‌బెల్ ద్వీపానికి సమీపంలో సముద్రంలో 78 అడుగుల పొడవైన అలను శాస్త్రవేత్తలు రికార్డు చేశారు. ఈ అల దక్షిణార్ధగోళంలో ఏర్పడిన వాటిలో అతిపెద్దది.

## అంతర్జాతీయ రైల్ కోచ్ ఎక్స్‌పో

చెన్నైలో మూడు రోజులపాటు అంతర్జాతీయ రైల్ కోచ్ ఎక్స్‌పో జరిగింది. దీనిలో సాంకేతికత మార్పు, కొత్త పద్ధతులను అవలంభించడం వంటి అంశాలపై ఈ ఎక్స్‌పో జరిగింది.

## డేటా వినియోగంలో అగ్రస్థానం

ప్రపంచవ్యాప్తంగా అత్యధిక డేటాను వినియోగిస్తున్న దేశాల్లో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. భారత్ తరవాతి స్థానాల్లో చైనా, యు.ఎస్.ఎ., జపాన్ ఉన్నాయి. బ్రాడ్ బ్యాండ్ - 2020 పేరుతో ఈవై, సి.ఐ.ఐ. సంయుక్తంగా విడుదల చేసిన నివేదిక ఈ వివరాలు వెల్లడించింది.

## పోర్ట్ ల్యాండ్ కమీషనర్‌గా భారతీయ అమెరికన్

అమెరికాలోని అరేగాన్ ఉత్తర ఈశాన్య పోర్ట్‌ల్యాండ్ కమీషనర్‌గా భారతీయ అమెరికన్ సుశీల జయపాల్ ఎన్నికయ్యారు. తద్వారా అరేగాన్ మాల్టనేమా కమీషనర్ల మండలిలో స్థానం సంపాదించిన తొలి దక్షిణాసియా వాసిగా ఆమె ఘనత సాధించారు.

## జెరూసలెంలో అమెరికా కార్యాలయం

జెరూసలెంలో మే 14న అమెరికా రాయబార కార్యాలయాన్ని ప్రారంభించారు. టెల్ అవివ్‌లో ఉన్న ఈ కార్యాలయాన్ని జెరూసలెంకు తరలించారు.

## న్యూయార్క్ పోలీస్ శాఖలో సిక్కు మహిళ

న్యూయార్క్ పోలీస్ శాఖలో తొలి సిక్కు మహిళ గురు సోఖ్ కీర్ చేరింది. సిక్కు మతంపై అవగాహన కల్పించడానికి, పోలీస్ శాఖలో ఇతర మహిళలు చేరేందుకు ప్రేరణ కల్పించడానికి ఆమె చేరింది.

## ధనిక దేశాల జాబితాలో భారత్‌కు ఆరో స్థానం

అంతర్జాతీయ ఐశ్వర్య సూచీలో భారత్‌కు ఆరో స్థానం లభించింది. మనదేశ మొత్తం సంపద దాదాపు 559 లక్షల కోట్ల రూపాయలు. అమెరికా, చైనా, జపాన్ దేశాలు మొదటి మూడు స్థానాల్లో నిలిచినవి.

## వెనిజులా అధ్యక్షుడిగా నికోలస్

వెనిజులా అధ్యక్షుడిగా సోషలిస్టు నేత నికోలస్ మదురో రెండోసారి ఎన్నికయ్యారు. 68 శాతం ఓట్లతో ప్రథమస్థానంలో నిలిచారు. నికోలస్ ప్రత్యర్థి హెన్రీ ఫాల్కన్‌పై విజయం సాధించారు. నికోలస్ మొదటిసారిగా 2013 సంవత్సరంలో వెనిజులా అధ్యక్షుడిగా ఎన్నికయినారు.

## జెరూసలేంలో పరాగ్వే కార్యాలయం

ఇజ్రాయెల్ రాజధాని జెరుసలేంలో పరాగ్వే రాయబార కార్యాలయాన్ని ఆదేశ అధ్యక్షుడు హోరాసియా కార్టెస్ ప్రారంభించారు. అమెరికా, గ్వాటిమాల తరువాత జెరూసలేంలో రాయబార కార్యాలయాన్ని ప్రారంభించారు.

## ఇండోనేషియాలో సిక్కుమంత్రిగా డియో

ఇండోనేషియాలో కమ్యూనికేషన్లు, మల్టీమీడియా శాఖ కేబినెట్ మంత్రిగా భారత సంతతికి చెందిన సిక్కు తొలి మహిళ గోబింద్ సింగ్ డియో ప్రమాణ స్వీకారం చేశారు. ఈమె ఇండోనేషియాలో ప్పూచేంగ్ నియోజకవర్గం నుండి దిగువ సభకు ఎన్నికయ్యారు.

## రష్యా, ఇరాన్ లిఫ్టర్లపై నిషేదం

రష్యా-ఇరాన్‌తోపాటు పలు దేశాలను డోపింగ్ మహమ్మారి వెంటాడుతోంది. 2016 ఒలింపిక్స్‌లో పాల్గొనకుండా రష్యా అథ్లెట్లపై నిషేధం విధించారు. ఇరాన్, కజకిస్తాన్, అజర్‌బైజన్, అర్మేనియా, బెలారస్ దేశాలను అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ సమాఖ్య నిషేధించింది.

## కుబేరుల జాబితాలో భారత్‌కు మూడవ స్థానం

అఫ్రేషియా బ్యాంక్ గ్లోబల్ వెల్త్ మైగ్రేషన్ రివ్యూ నివేదిక ప్రకారం కుబేరుల జాబితాలో భారత్‌కు మూడవ స్థానం దక్కింది. ప్రస్తుతం భారత్‌లో 119 మంది కుబేరులు ఉండగా, 2027 కల్లా వీరి సంఖ్య 357కి పెరుగుతుంది అని చెప్పింది. అమెరికాకు మొదటి స్థానం, చైనాకు రెండవ స్థానం వచ్చింది.

## ఆరోగ్య సూచిలో ఇండియాకు 145వ ర్యాంకు

ఆరోగ్య సూచిలో ఇండియాకు 145వ ర్యాంకు వచ్చింది. మొత్తం 195 దేశాలు పాల్గొన్నాయి. మొదటి మూడు స్థానాల్లో ఫిన్‌ల్యాండ్, నార్వే, నెదర్లాండ్స్‌లు కలవు.

## బ్రిటన్‌కు వలసల్లో భారత్‌కు 4వ స్థానం

బ్రిటన్‌లో ఉండే విదేశీయుల్లో సంఖ్యాపరంగా భారతీయులు నాలుగో స్థానంలో నిలిచారు. జాతీయ గణాంకాల కార్యాలయం తాజాగా వెల్లడించిన లెక్కల ప్రకారం పోలండ్‌కు ప్రథమస్థానం, రుమేనియాకు రెండో స్థానం, రిపబ్లిక్ ఆఫ్ ఐర్లాండ్‌కు మూడో స్థానం వచ్చింది.

## గ్లోబల్ కాంపిటేషన్‌లో భారత్ ర్యాంకు 44

ప్రపంచస్థాయి గ్లోబల్ కాంపిటేషన్‌లో భారత్‌కు 44వ ర్యాంకు వచ్చింది. ఈ కాంపిటేషన్‌లో మొత్తం 63 దేశాలు పాల్గొన్నాయి. అమెరికా, హాంకాంగ్, సింగపూర్, నెదర్లాండ్స్ మొదటి నాలుగు స్థానాల్లో కలవు. చైనా 13వ స్థానంలో ఉంది.

## ఇండో - డచ్ ఫోరం

ఇండో - డచ్ ఫోరం ను న్యూఢిల్లీలో నెదర్లాండ్స్ ప్రధానమంత్రి మార్క్ రూట్ ప్రారంభించారు. భారత జలవనరుల శాఖ మరియు నెదర్లాండ్స్ పర్యావరణ శాఖ సంయుక్తంగా ఈ ఫోరంను అభివృద్ధి చేస్తాయి.

## బార్బడోస్ కి PM గా మహిళ

కరేబియన్ దీవిలో గల బార్బడోస్ దేశానికి మొదటి మహిళా ప్రధానమంత్రిగా మియా మిటోలీ ఎన్నికయ్యారు. లేబర్ పార్టీకి 30 స్థానాలు రావడం వలన ఆ పార్టీ తరపున ఈమె ఎన్నికయ్యారు.

## స్టీలు ఎగుమతి 16.7 శాతం

2017-18 సంవత్సరానికి భారతదేశ స్టీలు ఎగుమతి 16.7 శాతానికి పెరిగింది. ఈ విషయాన్ని జాయింట్ ప్లాంట్ కమిటీ తెలియజేసింది.

## U.S. యుద్ధ నౌకలు

దక్షిణ చైనా సముద్ర జలాల్లో రెండు U.S. యుద్ధ నౌకలు మోహరించాయి. అమెరికా చర్యల పట్ల చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దక్షిణ చైనా సముద్ర జలాల్లో ఫ్రీడమ్ ఆఫ్ నావిగేషన్ పేరిట ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు యు.ఎస్. నావికా దళం తెలియేసింది.

## పాక్ తాత్కాలిక ప్రధానిగా ముల్క్

పాకిస్తాన్ తాత్కాలిక ప్రధాన మంత్రిగా సుప్రీంకోర్టు మాజీ ప్రదాన న్యాయమూర్తి నసీర్ ఉల్ ముల్క్‌ను నియమించారు. ఈయన రెండు నెలలు పాటు పదవిలో కొనసాగుతారు. 2018 జులై 25వ తేదీన పార్లమెంటుకు ప్రావిన్సులకు ఎన్నికలు నిర్వహించే బాధ్యత ఇకపై నసీరుల్ ముల్క్‌దే.

## నిఫాపై ఆస్ట్రేలియా సహాయాన్ని కోరిన భారత్

కేరళలో నిఫా వైరస్ కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో భారత్ ఆస్ట్రేలియా సహాయాన్ని కోరింది. ఈ వైరస్‌ను నిరోధించగల సామర్థ్యమున్నట్లు భావిస్తున్న యాంటీబాడిని తమకు అందజేయవలసిందిగా అక్కడి క్వీన్స్‌లాండ్ ప్రభుత్వాన్ని భారత వైద్య పరిశోధన మండలి లేఖ రాసింది.

## ప్రధాని సంరక్షకుడిగా నసీర్

పాకిస్తాన్ ప్రధాని సంరక్షకుడిగా మాజీ ఛీఫ్ జస్టిస్ నసీర్-ఉల్-ముల్క్‌ను నియమించారు. 2018 జులై 25న జరిగే సాధారణ ఎన్నికల వరకు ఆయన కొనసాగుతారు. ప్రస్తుత పాక్ ప్రధానమంత్రిగా షాహిద్ కకాన్ అబ్బాసి ఉన్నారు.

## కొచ్చిన్ ఎయిర్ పోర్టులో సోలార్ విద్యుత్

కొచ్చిన్ అంతర్జాతీయ ఎయిర్ పోర్టు ప్రపంచంలో మొదటిసారిగా సోలార్ విద్యుత్‌తో కార్యకలాపాలు నడుపుతుంది. 1999 నుండి ప్రారంభించిన (PPP) విధానం వలన ఎయిర్ పోర్టులో అన్ని కార్యకలాపాలు సోలార్ ఎనర్జీతోనే పనిచేస్తున్నాయి.

## టాప్ CEOల్లో ఆదిత్య పూరి

అంతర్జాతీయ పబ్లికేషన్స్ సంస్థ బారన్స్ విడుదల చేసిన టాప్-30 గ్లోబల్ జాబితాలో HDFC ఎండి ఆదిత్య పూరికి చోటు లబించింది. ఈ స్థానం ఆదిత్యకు నాలుగవసారి దక్కింది. ఈ జాబితాలో సత్య నాదెళ్ల, జెఫ్ బెజోస్‌లు ఉన్నారు.

### ఏప్రియల్-2018

## Foal Eagle ఎక్సర్ సైజ్ చేసిన అమెరికా మరియు దక్షిణా కొరియా

అమెరికా మరియు దక్షిణ కొరియా కలిసి జాయింట్ మిలటరీ ఎక్సర్ సైజ్ Foal Eagle ను ప్రారంభించారు. ఈ జాయింట్ ఎక్సర్ సైజ్ కి అమెరికా నుండి 11500 మంది సైన్యం దక్షిణ కొరియా నుండి 300,000 మంది సైన్యం పాల్గొన్నారు.

## 128 అమెరికా ఉత్పత్తులపై చైనా దిగుమతి సుంకం

అమెరికా నుంచి దిగుమతి అయ్యే 128 ఉత్పత్తులపై చైనా కొత్త సుంకాలను విధించింది. వీటి విలువ 3 బిలియన్ డాలర్లుగా ఉంది. ఉక్కు, అల్యూమినియం ఎగుమతులపై అమలుల్లోకి వచ్చిన కొత్త అమెరికా సుంకాలకు చైనా ఈ నిర్ణయం తీసుకుంది.

## శుభ్రమైన ఎయిర్ పోర్టు మంగుళూరు

భారతదేశ అంతర్జాతీయ ఎయిర్ పోర్టులలో మంగుళూరు ఎయిర్ పోర్టు శుభ్రమైనదిగా నమోదైంది. 23వ వార్షికోత్సవ సందర్భంగా ఎయిర్ పోర్టు ఆథారిటీ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీలో అవార్డు ప్రధానం చేస్తుంది. ఈ సర్వేలో 53 ఎయిర్ పోర్టులు పాల్గొన్నాయి.

## BAI ప్రెసిడెంట్ గా హిమతా బిస్వాశర్మ

అస్సాం ఆరోగ్య, విద్యాశాఖమంత్రి హిమతా బిస్వా శర్మ BAI (Badmintion Association of India) ప్రెసిడెంట్ గా ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. గోవాలో జరిగన కార్యవర్గ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.

## క్రూడ్ స్టీల్ తయారీలో భారత్ కు రెండవ స్థానం

స్టీల్ ఫెడరేషన్ భారత్ కు సర్వే ప్రకారం క్రూడ్ స్టీల్ తయారీలో భారత్ కు రెండవస్థానం లభించింది. చైనా ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది.

## రాబర్ట్ లాంగ్లండ్స్ కు 2018 అబెల్ బహుమతి

ప్రపంచంలోనే అత్యుత్తమ గణిత శాస్త్రవేత్తకు ఏటా ఇచ్చే అబెల్ బహుమతికి 2018 సంవత్సరానికి కెనడాకు చెందిన రాబర్ట్ లాంగ్లండ్స్ ఎంపికయ్యాడు. ఈయన ప్రతిపాదించిన గ్రాండ్ యూనిఫైడ్ థియరీ ఆఫ్ మేథ్స్ కు ఈ పురస్కారం దక్కింది.

## సింగపూర్ ప్రతిపక్ష నేతగా భారత సంతతి ఎంపీ

సింగపూర్ ప్రతిపక్ష పార్టీ నేతగా భారత సంతతి ఎంపీ ప్రీతం సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సెంట్రల్ ఎగ్జిక్యూటీవ్ ఎన్నికల్లో సింగపూర్ ప్రతిపక్ష వర్కర్స్ పార్టీ కొత్త సెక్రటరీ జనరల్ సభ ప్రీతం సింగ్ ను ఎన్నుకున్నారు.

## టాప్ 20లో జిఎం ఆర్ ఢిల్లీ ఎయిర్ పోర్ట్

ఢిల్లీలోని ఇంధిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రపంచంలోని అత్యంత రద్దీ విమానాశ్రయాల్లో ఒకటిగా నిలిచింది. జిఎంఆర్ గ్రూప్ సారథ్యంలోని ఈ విమానాశ్రయానికి 2017 సంవత్సరానికి గాను ప్రపంచంలోని 20 అత్యంత రద్దీ విమానాశ్రయాల్లో 16వ స్థానం లభించింది, అని ఎయిర్ పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ వెల్లడించింది.

## సైబర్ దాడుల బాధిత దేశాల్లో భారత్ కు 3వ స్థానం

ప్రపంచ వ్యాప్తంగా సైబర్ దాడుల బాధిత దేశాల్లో భారత్ మూడో స్థానంలో నిలిచింది. సెక్యూరిటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ సిమాంటిక్ సంస్థ ఎనిమిది అంశాల ఆధారంగా రూపొందించిన నివేదికను విడుదల చేసింది. ఇందులో అమెరికా మొదటి స్థానం, చైనా రెండవ స్థానంలో ఉంది.

## ఢిల్లీ ఎయిర్ పోర్టుకు 16వ ర్యాంకు

ప్రపంచంలో అత్యంత రద్దీగా ఉన్న ఎయిర్ పోర్టులలో ఢిల్లీలో ఉన్న ఇంధిరాగాంధీ ఎయిర్ పోర్ట్ కి 16వ ర్యాంకు వచ్చింది. ప్రపంచంలో మొదటి స్థానం అట్లాంటా ఎయిర్ పోర్టుకి దక్కింది.

## బాన్-కీ-మూన్ BFA చైర్మన్ గా ఎన్నిక

UN సెక్రటరీ జనరల్ బాన్-కీ-మూన్ Boao Forum for Asia(BFA) చైర్మన్ గా జపాన్ ప్రధానమంత్రి యసోఫకోడా స్థానంలో ఎన్నికయ్యారు. BFAని 2001 సంవత్సరంలో ప్రారంభించారు.

## మొదటి అంతర్జాతీయ ప్రాజెక్టును చేపట్టిన NHAI

జాతీయ హైవే అధారిటీ ఆఫ్ ఇండియా మొదటిసారిగా మయన్మార్ లోని రెండు లైన్ల రహదారిని నిర్మించడానికి అంతర్జాతీయ ప్రాజెక్టుని ప్రారంభించింది. ఈ నిర్మాణానికి 11.77 కోట్లు ఖర్చు అవుతుంది.

## దుబాయ్ లో ప్రపంచ ఎక్స్ పో 2020

దుబాయ్ లో ప్రపంచ ఎక్స్ పో 2020 జరగనుంది. ఈ కార్యక్రమం ప్రతి అయిదు సంవత్సరాలకొకసారి జరుగుతుంది.

## లండన్ లో చోగమ్ 2018

కామన్వెల్త్ ప్రభుత్వ మీటింగ్ (చోగమ్ 2018) లండన్ లో జరుగుతుంది. ఈ మీటింగ్ లో 53 సభ్య దేశాలు పాల్గొంటాయి. ఈ మీటింగ్ లో "Towards A Common Future" అనే అంశంపై చర్చ జరుగుతుంది.

## భారత్ - నేపాల్- చైనాల మధ్య ఆర్థిక కారిడర్

హిమాలయ దేశమైన నేపాలపై మరింత పట్టు బిగించేందుకు చైనా చురుగ్గా పావులు కుదుపుతోంది. ఇందులో భాగంగా చైనా - నేపాల్-భారత్ ల మధ్య కొత్త ఆర్థిక కారిడర్ నిర్మాణాన్ని డ్రాగన్ దేశం ప్రతిపాదించింది.

## మేకల పెంపకంలో భారత్ నంబర్ 2

మేకల పెంపకంలో భారత్ ప్రపంచంలో రెండవ స్థానాన్ని ఆక్రమించిందని అంతర్జాతీయ వ్యవసాయ అభివృద్ధి నిధుల సంస్థ వెల్లడించింది. 2022 కల్లా వీటి ద్వారా రైతుల ఆదాయం రెట్టింపు అవుతుంది అని తెలియజేసింది.

## అయిదు UNO అనుబంధ సంస్థలకు భారత్ ఎన్నిక

UNO చెందిన అయిదు కీలక అనుబంధ సంస్థల ఎన్నికల్లో భారత్ విజయం సాధించింది. UNO ఆర్థిక, సామాజిక మండలి ఆయా సంస్థల పాలక మండళ్లకు ఎన్నికలు నిర్వహించింది. ఆర్థిక, సామాజిక, పర్యావరణ రంగాల్లో స్థిరమైన అభివృద్ధికి ఎస్కోస్ కృషి చేస్తుంది. స్వచ్ఛంద సంస్థలపై ఏర్పాటైన కమిటీ ఎన్నికల్లో భారత్ విజయం సాధించింది.

## పాక్ దౌత్య అధికారులపై అమెరికాలో ఆంక్షలు

పాకిస్తాన్ కు గట్టి ఎదురు దెబ్బతగిలింది. అమెరికా తన దేశంలో ఉన్న పాక్ దౌత్య రాయబారులు, అధికారులపై ఆంక్షలు విధించింది. 2018 మే 1వ తేదీ నుండి ఈ ఆంక్షలు అమలులోకి వస్తాయి.

## కామన్వెల్త్ అధినేతగా యువరాజు ఛార్లెస్

కామన్వెల్త్ దేశాల కూటమికి అధినేతగా తన స్థానంలో యువరాజు ఛార్లెస్ ను వారుసుడిగా నియమించకోవాల్సిందిగా రెండో ఎలిజబెత్ రాణి విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల పాటు జరిగే ఛోగమ్ సదస్సును బకింగ్ హాం ప్యాలెస్ లో ప్రారంభించిన తర్వాత సభ్య దేశాలకు ఈ సూచన చేయడం ద్వారా వారసత్వంపై అధికారికంగా ఆమె వెల్లడించింది.

## లండన్,సింగపూర్ దేశాలలో ఎస్ బ్యాంక్ బ్రాంచ్ లు ప్రారంభం

ప్రయివేట్ రంగంలో ఎస్ బ్యాంకు బ్రాంచ్ లను సింగపూర్, లండన్ లలో ప్రారంభించేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంకు అనుమతి ఇచ్చింది. ఎస్ బ్యాంకు మొదటి సారిగా అబుదాబీలో 2015 సంవత్సరంలో ప్రారంభించారు.

## కామన్వెల్త్ ఇనోవేషన్ ఇండెక్స్ - 2018

2018 కామన్వెల్త్ ఇనోవేషన్ ఇండెక్స్ లో భారత్ కు 10వ ర్యాంకు వచ్చింది. UK, సింగపూర్ మరియు కెనడా దేశాలు మొదటి మూడు స్థానాల్లో ఉన్నవి. మొత్తం దీనిలో 53 దేశాలు పాల్గొన్నవి.

## ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ర్యాంక్ - 6

ప్రపంచ బ్యాంకు (IMF) ప్రకారం ఆర్థిక వ్యవస్థ భారత్ కు 6వ ర్యాంకు వచ్చింది. భారతదేశ ఆదాయం 2018 ఏప్రిల్ నాటికి 2.6 ట్రిలియన్ డాలర్లగా ఉంది అని ప్రపంచ ఆర్థిక అవుట్ లుక్ ప్రకటించింది. USA, చైనా, జపాన్ మొదటి మూడు స్థానాలలో కలవు.

## 2020 కల్లా సైబార్ భాద్రతకు అంగీకరించిన కామన్వెల్త్ దేశాలు

ఛోగమ్ సమావేశంలో 2020 సంవత్సరం కల్లా సైబర్ భద్రతకు 53 కామన్వెల్త్ దేశాలు అంగీకరించాయి. జనభా పెరుగుదలకు అనుగుణంగా ఈ భద్రత అవసరం అని పరస్పరం అంగీకారానికి వచ్చినది.

## ఆరు దేశాలను సస్పెండ్ చేసిన UNASUR

బొలివియాస్ విదేశీశాఖ మంత్రి యూనియస్ ఆఫ్ సౌత్ అమెరికన్ నేషన్స్ (UNASUR) నుంచి అర్జెంటీనా, బ్రెజిల్, చిలీ, కొలంబియా, పెరుగ్వే మరియు పెరూ దేశాలను తాత్కాలికంగా తొలగించారు.

## రెమిటెన్స్ - స్వీకరణలో భారత్‌కు మొదటి స్థానం

రెమిటెన్స్ స్వీకరించడంలో భారత్‌కు మొదటిస్థానం లభించింది. 2017 సంవత్సరంలో రెమిటెన్స్ 9.9 శాతం బిలియన్ డాలర్లకు చేరాయి. చైనా, ఫిలిప్పిన్స్‌లు రెండవ, మూడవ స్థానాల్లో ఉన్నవి.

## హిందూ ఆలయ పున: ప్రతిష్ఠ వేడుకల్లో సింగపూర్ ప్రధాని

సింగపూర్ ప్రధాని లీ సియన్ లూంగ్ 40,000 మంది హిందూ భక్తులతో కలిసి 164 సంవత్సరాల హిందూ దేవాలయ పున: ప్రతిష్ఠ ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ హిందూ దేవాలయం సింగపూర్‌లోనే అతి పురాతనమైనదిగా ఉంది.

## ప్రపంచ శాంతి సూచికలో భారత్ ర్యాంక్ - 137

ఇన్స్టిట్యూట్ ఫర్ ఎకనామిక్స్ అండ్ పీస్ వెలువరించే ఈ నివేదికలో భారత్‌కు 137వ ర్యాంకు వచ్చింది. ఈ సూచికలో మొత్తం 163 దేశాలు పాల్గొన్నాయి. ఐస్‌లాండ్, న్యూజిలాండ్, పోర్చుగల్ దేశాలు అత్యంత శాంతి వాతావరణ దేశాలు.

## డయ్యూలో 100% సోలార్ విద్యుత్

భారతదేశంలో డయ్యూలో పగలు మొత్తం 100% సోలార్ విద్యుత్ సరఫరా చేస్తున్నారు. భారతదేశంలో 100% సోలార్ విద్యుత్‌తో అన్ని కార్యకలాపాలు నడిపించే మొదటి నగరం డయ్యూ.

## పత్రికా స్వేచ్ఛలో భారత్ ర్యాంకు 138

పత్రిక స్వేచ్ఛ సూచిలో భారత్ ర్యాంకు మరింత పడిపోయింది. గత సంవత్సరం 136 కాగా ఈ సంవత్సరం (2018) 138వ ర్యాంకు లభించింది అని రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ అనే అంతర్జాతీయ సంస్థ తెలిపింది. నార్వే మొదటిస్థానం, ఉత్తర కొరియా ఆఖరి స్థానంలో ఉంది. 180 దేశాలు ఈ సర్వేలో పాల్గొన్నాయి.

## భారత్ - చైనాల మధ్య 15.4 శాతం వ్యాపార వృద్ధి

భారత్ - చైనాలు ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్లు. ప్రతి యేటా 15.4 శాతం చొప్పున వృద్ధి నమోదవుతుందని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. 2017 సంవత్సరానికి చైనా, భారత్‌తో 84.44 బిలియన్లను వ్యాపారం చేసింది.

## పరుగ్వే అధ్యక్షుడిగా మరియో అబిడో

పరుగ్వే అధ్యక్షుడిగా మరియె అబిడో బెన్‌టిజ్ ఎన్నికయ్యారు. ఈయనకు 46.5% ఓట్లు వచ్చాయి. ఇతని ప్రత్యర్థికి 42.7% ఓట్లు వచ్చాయి.

### మార్చి-2018

## PML-N తాత్కాలిక అధ్యక్షుడిగా షాబాజ్ షరీఫ్

పాకిస్తాన్ లోని అధికార పార్టీ PML-N తాత్కాలిక అధ్యక్షుడిగా షాబాజ్ షరీఫ్ ఎన్నికయ్యారు. ఆయన మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ సోదరుడు. అవినీతి కేసులో నవాజ్ షరీఫ్ ప్రధాని పదవి కోల్పోయారు.

## ఆర్మేనియా అధ్యక్షుడిగా సర్ కిసస్

ఆర్మేనియా న్యాయవాదుల సంఘం ఆర్మేనియా నూతన అధ్యక్షుడిగా సర్ కిసస్ ను ఎన్నిక చేసింది. ప్రస్తుతం సర్ కిసస్ యునైటెడ్ కింగ్ డమ్ అంబేసిడర్ గా పని చేస్తున్నారు. ఈయన ఆర్మేనియా అధ్యక్షుడిగా 2018 ఏప్రియల్ నెల నుండి పదవి బాధ్యతాలు స్వీకరిస్తారు.

## అజర్ బై జాన్ లో అగ్ని ప్రమాదం

అజర్ బై జాన్ లో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దేశ రాజధాని బాకులోని మాదక ద్రవ్య వ్యసన పరుల పునరావాస కేంద్రంలో మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో 30 మందికి పైగా మృతి చెందినట్లు స్థానిక వార్తా సంస్థలు పేర్కొన్నాయి.

## అమెరికాను వణికిస్తున్న "రైలీ" తుఫాను

అమెరికా ను "రైలీ" మంచు తుఫాను వణికిస్తోంది. తీవ్రగాలులకు తోడు భారీ వర్షాలు, దట్టంగా మంచు కురుస్తుండటంతో ఆరుగురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు.

## చైనాకు జీవిత కాల అధ్యక్షుడు గా జిన్ పింగ్

చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ ఇక జీవిత కాలం ఆ పదవిలో కొనసాగేందుకు మార్గం అధికారికంగా సుగమమైంది. ఓ వ్యక్తి అధ్యక్షుడిగా రెండు కంటే ఎక్కువ సార్లు పని చేయకూడదంటు ఉన్న పరిమితిని ఎత్తి వేసే రాజ్యాంగ సవరణను ఆ దేశ పార్లమెంటు ఆమోదించింది.

## ఇరాన్ విమాన ప్రమాదంలో 11 మంది మృతి

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి ఇస్తాంబుల్ వెళుతున్న ఓ ప్రయివేట్ విమానం ఇరాన్ లో కుప్పకూలింది. ఈ దుర్ఘటన ఇరాన్ రాజధాని టెహ్రాన్ కు 370 కి//మీ దూరంలో జరిగింది.

## ప్రపంచ అవినీతి సూచీ - 2017

ప్రభుత్వ విభాగాల్లో అవినీతి, పత్రికా స్వేచ్ఛ ఆధారంగా ట్రాన్స్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రపంచ అవినీతి సూచీ 2017 పేరుతో నివేదికను విడుదల చేసింది. 180 దేశాలకు ర్యాంకులు ప్రకటించింది. అయితే అవినీతి, పత్రికా స్వేచ్ఛను ఆధారంగా చేసుకొని ప్రతి దేశానికి 0 నుండి 100 మధ్య మర్కులు కేటాయించింది. "0" మార్కులు వస్తే అత్యంత అవినీతి దేశం అని, 100 మర్కులు వస్తే నిజాయితి గల దేశం అని పోర్కొంది. 89 మార్కులలో అత్యంత తక్కువ అవినీతి గల దేశంగా న్యూజిలాండ్ మొదటి స్థానాన్ని, రెండవ స్థానాన్ని 88 మార్కులతో డెన్మార్ 40 మార్కులతో భారతదేశం 81 స్థానాన్ని పొందినది.

## నేపాల్ లో విమాన ప్రమాదం

నేపాల్ లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన యూఎస్-బంగ్లా ఎయిర్ లైన్స్ విమానం ఒకటి ఖాట్మండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగబోతూ అదుపుతప్పి భూమిని ఢీకొంది. ఈ సంఘటనలో 50 మంది మరణించారు.

## నేపాల్ అధ్యక్షురాలిగా విద్యాదేవి భండారీ

నేపాల్ అధ్యక్షురాలిగా విద్యాదేవి భండారీ రెండోసారి ఎన్నికయ్యారు. నేపాల్ అధ్యక్షురాలు, లెఫ్ట కూటమి అభ్యర్థి అయిన భండారీ నేపాల్ కాంగ్రెస్ అభ్యర్థి కుమారి లక్ష్మీరాయ్ పై మూడింట రెండు వంతులకు పైగా మెజారిటీతో గెలుపొందారు.

## ఏంజెలా మెర్కెల్ జర్మనీ ఛాన్స్ లర్ గా నాలుగోసారి

జర్మనీ చాన్స్ లర్ గా ఏంజెలా మెర్కెల్ అతి కష్టంగా నాలుగో సారి ఎన్నికయినారు. ఈమె క్రిస్టియన్ డెమొక్రటిక్ యూనియన్ పార్టీ తరపున ఎన్నికయినారు. ఈమెకు మొత్తం 709 స్థానాల్లో 364 స్థానాల ఈమెకు వచ్చినవి.

## చైనా శాశ్వత అధ్యక్షుడిగా షి జిన్ పింగ్

చైనా అధ్యక్షుడిగా జిన్ పింగ్ రెండోసారి మళ్లీ ఎన్నికయ్యారు. అయిదేళ్ల పదవీకాలం ముగిసిన తరువాత కూడా జీవిత కాలం అధ్యక్షుడిగా కొనసాగేందుకు అవకాశం లభించింది. వాంగ్ క్విషాన్ చైనా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

## నేపాల్ కొత్త స్పీకర్ గా మహారా

నేపాల్ పార్లమెంట్ కొత్త స్పీకర్ గా CPS మావోయిస్టు నేత కృష్ణ బహదూర్ మహారా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## రష్యా అధ్యక్ష ఎన్నికలలో పుతిన్ విజయం

రష్యా అధ్యక్షుడిగా వ్లాదిమిర్ పుతిన్ నాలుగోసారి ఎన్నికయ్యారు. ఈయనతో పాటు ఏడుగురు బరిలో ఉన్నారు. పుతిన్ ప్రధాన ప్రత్యర్థి అలెక్సి నావల్నీని తాజాగా ఎన్నికల బరి నుంచి తప్పించారు.

## తెహ్రీక్ - ఎ - హురియత్ చైర్మన్ గా అష్రఫ్ సెహ్రాయ్

తెహ్రీక్ - ఎ - హురియత్ పార్టీ చైర్మన్ గా మహమ్మద్ అష్రఫ్ సెహ్రాయ్ ఎన్నికయ్యారు. సయ్యద్ అలీ షా జిలానీ స్థానంలో అష్రఫ్ బాధ్యతలు చేపట్టారు.

## నేపాల్ ఉపాధ్యక్షుడిగా నంద బహదూర్

నేపాల్ ఉపాధ్యక్షుడిగా రెండవసారి నంద బహదూర్ పూన్ ఎన్నికయ్యారు. ఇతని మీద ఎవరు పోటీ చేయలేదు.

## ప్రపంచ నవకల్పన సూచిక - 2017

ప్రపంచ నవకల్పన సూచికలో భారత్ కు 60వ స్థానం లభించింది. ఈ సూచికలో 127 దేశాలు పాల్గొన్నాయి. స్విట్జర్లాండ్, స్వీడన్, నెదర్లాండ్స్ మొదటి మూడు స్థానాల్లో కలవు. రష్యాకు 65వ స్థానం, చైనాకు 22వ స్థానం లభించాయి.

## ప్రపంచ నవకల్పన సూచికలో ఇండియాకు 137వ ర్యాంకు

ఇన్ స్టిట్యూట్ ఫర్ ఎకానమిక్స్ అండ్ పీస్ వెలువరించే ఈ నివేదికలో 163 దేశాలు పాల్గొన్నాయి. దీనిలో ఇండియాకు 137వ స్థానం లభించింది. మొదటి మూడు స్థానాల్లో ఐస్ లాండ్, న్యూజిలాండ్, పోర్చుగల్ లు ఉన్నవి.

## ప్రపంచంలో ఆటో మార్కెట్ లో భారత్ కు 4వ స్థానం

భారత్ కు ప్రపంచంలో ఆటో మార్కెట్ లో 4వ స్థానం లభించింది. ఆటో మార్కెట్ లో చైనాకు మొదటి స్థానం, USA కి రెండవ స్థానం, జపాన్ కు మూడవ స్థానం లభించింది.

## మొబైల్ డౌన్ లోడ్ వేగంలో అగ్రగామి నార్వే

ఓక్లా స్పీడ్ టెస్ట్ సూచి ప్రకారం మొబైల్ డౌన్ లోడ్ వేగంలో నార్వేకు మొదటి స్థానం లభించింది. రెండు,మూడు స్థానాల్లో ఐస్ లాండ్, నెదర్లాండ్స్ లు కలవు. భారత్ 109వ స్థానంలో ఉంది.

## విద్యుత్ ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ కు 3వ స్థానం

2017 సంవత్సరం చివరి కల్లా 34% విద్యుత్ ను ఉత్పత్తి చేసి ప్రపంచంలో భారత్ కు 3వ స్థానం లభించింది. వీటిలో చైనా, USA మరియు ఇండియా ఉన్నవి.

## మయన్మార్ నూతన అధ్యక్షుడిగా విన్ మింట్

మయన్మార్ నూతన అధ్యక్షుడిగా విన్ మింట్ ను ఆదేశ పార్లమెంటు ఎన్నుకుంది. దేశ కౌన్సిలర్ ఆంగ్ సాన్ సూకీ నేతృత్వంలో నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ అభ్యర్థిగా పోటీలో నిలిచిన ఆయనకు పార్లమెంటులో దాదాపు మూడింట రెండు వంతుల ఓట్లు వచ్చాయి.

## ఈజిప్ట్ అధ్యక్షుడిగా అబ్దెల్ ఫతా ఘన విజయం

ఈజిప్ట్ అధ్యక్ష ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు అబ్దెల్ ఫతా అల్ సిసి రెండోసారి ఘన విజయం సాధించారు. ఈయనకు 92% ఓట్లు రాగా ప్రధాన ప్రత్యర్థి అయిన ఘాద్ పార్టీ అధినేత మౌసాముస్తాఫాకు కేవలం 3% ఓట్లు మాత్రమే వచ్చాయి.

# ఇండియా & వరల్డ్

## ఫిబ్రవరి - 2019

## ఆపరేషన్ బాలాకోట్

బాలాకోట్ అనేది పాకిస్తాన్ భూభాగంలోని ప్రాంతం. నియంత్రణ రేఖకు సుమారు 80 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడ ఆత్మాహుతి బాంబర్లకు శిక్షణ ఇచ్చే సంస్థ ఉంది. ఇక్కడ ఉన్న ఉగ్రవాదులపై భారత వాయుసేన దాడి చేసింది. ఈ దాడిలో సుమారుగా 350 మంది మరణించినట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. జైష్-ఏ-మహ్మద్ ఉగ్రవాద ఇతర శిబిరాల్లోకి ఉగ్రవాదుల్ని వారి ఆపరేటర్లను, శిక్షకులను బాలాకోట్ శిబిరానికి తరలించినట్లు భారత్‌కు పక్కా నిఘా సమాచారం ఉంది. ఈ ఆపరేషన్‌లో 12 మిరాజ్ - 2000 యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. ఈ విమానాలను కూడా ఇటీవల విమర్శలకు గురైన దసో ఏవియేషన్ సంస్థ రఫేల్‌ను ఉత్పత్తి చేయడం విశేషం.

## జపాన్ - భారత్ నగదు మార్పిడి ఒప్పందం

భారత్, జపాన్ దేశాల మధ్య 75 బిలియన్ డాలర్ల విలువైన నగదు మార్పిడి ఒప్పందానికి ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహం కోసం అత్యాధునిక సింగిల్ విండో విధానం అభివృద్ధికి ఇరుదేశాల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందానికి కూడా ఆమోదం తెలిపింది.

## ఛాంబహార్ ద్వారా భారత్‌కు ఎగుమతులు

ఇరాన్‌లో నూతనంగా నిర్మించిన ఛాంబహార్ నౌకాశ్రయం ద్వారా అఫ్గానిస్థాన్ నుంచి భారత్‌కు ఎగుమతులు ఆరంభమయ్యాయి. అఫ్గాన్‌లోని జరాంజ్ నగరం నుంచి ఎండు ఫలాలు, వస్త్రాలు, తివాచీలను పంపించారు. పాకిస్తాన్‌తో సంబంధం లేకుండా వాణిజ్యం చేసుకోవడానికి భారత్-అఫ్గాన్‌లు ఈ మార్గాన్ని ఎంచుకున్నాయి.

## భారత్-దక్షిణ కొరియాల మధ్య ఆరు ఒప్పందాలు

భారత ఆర్థిక పరివర్తనంలో దక్షిణ కొరియా కీలకమైన ఆరు అంశాలపై రెండు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ప్రధాని మోదీ దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్-జై-ఇన్‌తో కలిసి వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత సహా పలు రంగాల్లో ద్వైపాక్షిక సహకారం పెంపొందించే దిశగా చర్చలు జరిగాయి.

## పాక్ వెళ్లే జలాలను నిలిపివేత

పుల్వామా ఉగ్రవాద నేపథ్యంలో పాకిస్తాన్ చుట్టూ భారత్ ఉచ్చు బిగుస్తుంది. సింధూ నదీ జలాల ఒప్పందంలో భాగంగా పాక్‌కు వెళ్తున్న తన నీటి వాటాను నిలిపివేయాలని భారత్ నిర్ణయించింది.

## థర్మల్ విద్యుత్ కర్మాగారాలతోనే అధిక హాని

బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తిలో అమెరికా, చైనా ముందున్నా భారత్‌లోని థర్మల్ విద్యుత్ కర్మాగారాలే ఎక్కువ హాని కలిగిస్తున్నాయని తాజా అధ్యయనం వెల్లడించింది. స్విట్జర్లాండ్‌లోని ETH జూరిక్ వర్సిటీ పరిశోధకులు దీన్ని నిర్వహించారు.

## 2030 నాటికి మూడవ అతిపెద్ద వినిమయ దేశం

2030 సం|| నాటికి భారత్ మూడవ అతిపెద్ద వినిమయ దేశంగా అవతరించనుంది. అమెరికా, చైనా తరువాత మూడవ స్థానంలో ఉంటుందని ప్రపంచ ఆర్థిక వేదిక తెలియజేసింది.

## ఇండియా-US కమర్షియల్ ఫోరం

ఇండియా-US కమర్షియల్ ఫోరం న్యూఢిల్లీలో జరిగింది. ఈ ఫోరంకు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి హాజరు అయినారు.

## భారత్‌కు చేరిన చినూక్ హెలికాప్టర్లు

అమెరికాకు చెందిన ప్రఖ్యాత బోయింగ్ సంస్థ నుంచి భారత వైమానిక దళం (IAF)కు మొదటి దఫా అందాల్సిన నాలుగు చినూక్ సైనిక హెలికాప్టర్లు భారత్‌కు చేరాయి. ఈ ఒప్పందం 2015వ సం||లో జరిగింది.

## ఇండియా - బంగ్లాదేశ్‌ల మధ్య ఒప్పందం

బంగ్లాదేశ్‌లో 1800 మంది సివిల్ సర్వెంట్లకు శిక్షణ ఇవ్వడం కోసం ఇండియా - బంగ్లాదేశ్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ రకమైన ఒప్పందం జరగడం ఇది రెండవసారి. మొదటిసారి 2015వ సం||లో జరిగింది.

## ఫిఫా ర్యాంకింగ్‌లో భారత్‌కు 103వ స్థానం

తాజా ఫీఫా ర్యాంకింగ్‌లో భారతదేశానికి 103వ స్థానం దక్కింది. మొదటి ర్యాంకు బెల్జియంకు, రెండవ ర్యాంకు ఫ్రాన్స్, మూడవ ర్యాంకు బ్రెజిల్‌కు వచ్చాయి. దీని ప్రధాన కార్యాలయం స్విడ్జర్లాండ్‌లో ఉంది. FIFA (ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఫుట్బాల్.

## భారత్‌కు క్షిపణి వ్యవస్థను అమ్మేందుకు అమెరికా ఆమోదం

భారత్‌కు అత్యాధునిక క్షిపణి నిరోధక రక్షణ వ్యవస్థలను అమ్మేందుకు అమెరికా ఆమోదం తెలిపింది. లార్జ్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇన్‌ఫ్రారెడ్ కౌంటర్ మెజర్స్, సెల్ఫ్ ప్రొటెక్షన్ సూట్స్‌గా పిలిచే ఈ వ్యవస్థలను అమ్మకానికి సంబంధించి అమెరికా ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు అమెరికా డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేటివ్ ఏజెన్సీ తెలిపింది.

## ఇండియా-మొరాకో బిజినెస్ ఫోరం

ఇండియా-మొరాకో బిజినెస్ ఫోరం న్యూఢిల్లీలో జరిగింది. ఈ రెండు దేశాల మధ్య 2017-18 సంవత్సరానికి యుఎస్‌డి 3.01 మిలియన్ల వ్యాపారం జరిగింది.

## సొర చేపలను వేటాడుతున్న దేశాల్లో భారత్‌కు రెండో స్థానం

ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యంగా అరేబియా సముద్రంలో సొర చేపలు (షార్క్) నశించి పోతున్నాయి. సొర చేపలను వేటాడడంలో ప్రపంచంలోనే ఇండోనేషియా మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో భారత్ ఉంది. సొరచేపలోని ప్రతి అవయవంతోనూ ఉపయోగం ఉండటమే దీనికి కారణం.

## భారత్ NPTపై సంతకం చేయాలి

అణు సరఫరాల గ్రూపు (NSG)లో సభ్యత్వం కావాలంటే భారత్ అణు నిరాయుధీకరణ ఒప్పందం (NPT)పై సంతకం చేయాల్సిందేనని చైనా స్పష్టం చేసింది. అణు నిరాయుధీకరణ, అణు సాంకేతికతను శాంతియుత ప్రయోజనాలకి వాడడం తదితర అంశాలపై అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్‌లు బీజింగ్‌లో సమావేశమయ్యాయి.

### జనవరి - 2019

## ఇండియా ఆఫ్రికా ఫీల్డ్ ట్రైయినింగ్ ఎక్సర్‌సైజ్

ఇండియా ఆఫ్రికా ఫీల్డ్ ట్రైయినింగ్ ఎక్సర్‌సైజ్ పూనేలో 2019 మార్చి 18 నుండి 27 వరకు జరుగుతుంది. ఈ ఎక్సర్‌సైజ్‌కు ప్రపంచదేశాల హాజరు అవుతాయి.

## ఇన్నో వెటివ్ ఇండెక్స్‌లో భారత్ ర్యాంక్ 54

Bloomberg 2019 ఇన్నోవెటివ్ ఇండెక్స్‌లో భారత్‌కు 54వ ర్యాంకు వచ్చింది. అయితే ఈ ఇండెక్స్‌లో 100 దేశాలు పాల్గొన్నాయి. మొదటి స్థానంలో సౌత్ కొరియా, రెండవస్థానంలో జర్మనీ, మూడవ స్థానంలో ఫిన్‌ల్యాండ్‌లు ఉన్నవి.

## భారత్‌కు ఆఫ్ఘానిస్తాన్‌తో 11 ఒప్పందాలు

భారత్‌కు ఆఫ్ఘానిస్తాన్‌తో 11 ఒప్పందాలు కుదిరాయి. ఈ 11 ఒప్పందాలు అయ్యే ఖర్చు $9.5 మిలియన్లు వీటిలో 26 ప్రాజెక్టులను ఆఫ్ఘానిస్తాన్‌లో ప్రారంభిస్తారు. ఆర్థిక, మౌలిక వసతులను అభివృద్ధి చేయడం.

## గ్లోబల్ టాలెంట్ కాంపిటీషన్ ఇండెక్స్

గ్లోబల్ టాలెంట్ కాంపిటీటివ్ ఇండెక్స్ - 2019లో భారత్‌కు 80వ స్థానం వచ్చింది. చైనాకు 45వ స్థానం వచ్చింది. మొదటి అయిదు స్థానాల్లో స్విట్జర్లాండ్, సింగపూర్, US , నార్వే డెన్మార్క్‌లు ఉన్నాయి.

## ఇన్‌స్టాగ్రామ్‌లో మోడీ అగ్రస్థానం

సామాజిక మాధ్యమ వేదిక ఇన్ స్టాగ్రామ్‌లో అత్యంత ప్రజాదరణ ఉన్న ప్రపంచ నేతల్లో ప్రధాని నరేంద్రమోడీ అగ్రస్థానం నిలిచారు. ఇండోనేషియా అధ్యక్షుడు జోకోవి రెండో స్థానంలో ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మూడో స్థానంలో ఉన్నారు.

## భారత్ - మయన్మార్ జాయింట్ ట్రైనింగ్ అభ్యాసం

ఇండియా - మయన్మార్ సంయుక్త సైనిక అభ్యాసం IMBEX 2018 - 19 సం// రానికి చండీగఢ్‌లో జరిగింది. దినికి జనరల్‌గా బిపిన్ రావత్ ఉన్నారు. ఈ జాయింట్ ట్రైనింగ్ పశ్చిమ కమాండ్ ప్రధాన కార్యాలయంలో జరిగింది.

## పాక్యాంగ్‌లో దిగిన వాయుసేన విమానం

సిక్కింలోని వ్యూహాత్మకంగా కీలకమైన పాక్యాంగ్ వైమానిక క్షేత్రంలో వాయుసేనకు చెందిన AN-32 రవాణా విమానం విజయవంతంగా ల్యాండ్ అయింది. భారత్ చైనా సరిహద్దు 60 కి// మీ// దూరంలో ఉన్న పాక్యాంగ్ సముద్ర మట్టానికి 4500 అడుగుల ఎత్తులో ఉంది.

## లడఖ్‌లో అతిపెద్ద సౌర విద్యుత్ కర్మాగారం

ఈ జమ్మూకాశ్మీర్‌లోని లడఖ్‌లో ప్రపంచంలోనే అతి పెద్ద సౌర విద్యుత్ కర్మాగారం ఏర్పాటు చేయునున్నట్లు భారత సౌరవిద్యుత్ సంస్థ వెల్లడించింది. 25000 ఎకరాల్లో 5000 వేల మెగావాట్ల సామర్థ్యంతో ఈ విద్యుత్ కర్మాగారం నెలకోల్పనున్నారు. జమ్మూ కాశ్మీర్‌లోనే కార్గిల్ లో 12.5 వేల ఎకరాల విస్తీర్ణంలో 2500 మీ// సామర్థ్యంతో మరోక విద్యుత్ కర్మాగారాన్ని ఏర్పాటు చేయనుంది.

## ఇండియా, US 2+2 మీటింగ్

2+2 ఇంటర్ సీజనల్ (US And India) మీటింగ్ న్యూఢిల్లీలో జరిగింది. ఈ మీటింగ్‌లో రక్షణ, విదేశీ వ్యవహారాల విధానాలపై చర్చలు జరిగాయి.

## Henley Passport Index

Henley Passport indexలో భారతదేశానికి 79వ ర్యాంకు వచ్చింది. జపాన్ మొదటి స్థానంలో ఉంది. ఈ Indexను ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్ పోర్టు అధారీటి (iata) సహాయంతో తయారు చేశారు.

## భారత్ - ఇజ్రాయేల్ ఏకథాన్

వ్యవసాయం, తాగునీరు ఫైబర్ భద్రతలో కీలక సమస్యలను పరిష్కార మార్గాలను కనుగోనెందుకు ఇనోవేషన్ సోసైటీ ఆధ్వర్యంలో భారత్ - ఇజ్రాయేల్ దేశాల మధ్య ఏకథాన్ నిర్వహించారు. సస్‌రైజ్, ఒపెన్ ఛాలెంజ్ ఏకథాన్ (నోచ్) కింద ఇండియా - ఇజ్రాయిల్ ఏకథాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## అమెరికాలో భారత్, చైనాలకే గ్రీన్ కార్డులు

అమెరికాలో శాశ్వత నివాసం కోసం గ్రీన్ కార్డులకు దరఖాస్తు చేసుకునే వారిలో భారతీయులు మరియు చైనీయులేనని అమెరికా పౌరసత్వం, వలస సేవల సంస్థ తెలియజేసింది. చైనా రెండో స్థానంలో ఉందని, భారత్ మొదటి స్థానంలో ఉందని తెలియజేసింది.

## డిసెంబరు - 2018

## భారత్-రష్యా మధ్య ఒప్పందం

రక్షణ రంగంలో భారత్, రష్యా దేశాల మధ్య మరో కీలక ఒప్పందం కుదిరింది. గోవాలో తల్వార్ తరగతికి చెందిన రెండు యుద్ధ నౌకలను నిర్మించే ఒప్పందంపై ఇరుదేశాలు 2018 సం|| సంతకాలు చేశాయి. సుమారు రూ. 3600 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. 2020 సం|| నాటికి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి.

## భూటాన్‌కు రూ// 4500 కోట్ల సహాయం

పోరుగు దేశం భూటాన్‌కు భారత్ రూ. 4500 కోట్ల ఆర్థిక సాయం చేసింది. ఆదేశపు 12వ పంచవర్ష ప్రణాళిక అమలుకోసం ఈ చేయుత ఇచ్చినట్లు భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించారు. భారత్ పర్యటనకు వచ్చిన భూటాన్ ప్రధాని లోతెయశెరింగ్ మోదీతో భేటి అయిన సందర్భంగా ఈ సహాయం ప్రకటించారు.

## మయన్మార్‌లో రేవును నిర్మించనున్న చైనా

భారత్ పొరుగున ఉన్న మయన్మార్‌లోని బంగాళఖాతం తీరం వద్ద చైనా కోట్లాది రూపాయల ఖర్చుతో భారీ రేవును నిర్మించబోతుంది. ఇందుకు సంబంధించిన ఒప్పందంపై ఉభయ దేశాలు బీజింగ్‌లో సంతకాలు చేశాయి. ఈ రేవు నిర్మాణానికి 70 శాతం ఖర్చు చైనా భరిస్తుంది. 30 శాతం మయన్మార్ పెట్టుకోంటుంది.

## భారత్, చైనా దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం

చైనా విదేశాంగ శాఖ మంత్రి భారత్ పర్యటన నిమిత్తం భారత్ - చైనా దేశాలు పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో భారత విదేశాంగశాఖ మంత్రి సుష్మాస్వరాజ్ పాల్గోన్నారు. ఈసమావేశం ఢీల్లీలో జరిగింది. అయితే 10 అంశాలలో రెండు దేశాల మధ్య సంబంధాలు ఉండాలి అని చర్చించారు.

## ఇంద్రనౌక విన్యాసాలు

భారత్ రష్యా మధ్య ఇంద్ర పేరుతో జరిగిన సంయుక్త నౌక విన్యాసాలు 2018 డిసెంబరులో విశాఖపట్నంలో జరిగాయి. ఇవి 2018లో జరిగిన 10వ విన్యాసాలు.

## హైబ్రిడ్ ఏరోబోట్ తయారీ

భారత్, రష్యాలు కలిసి హైబ్రిడ్ ఏరోబోట్‌ను సంయుక్తంగా అభివృద్ధి పరిచాయి. బోదెలు, కాలువులు, నదులు, సరస్సులు, సముద్రాలు, నదీ పది సెంటీ మీటర్ల నీటి మట్టం మాత్రమే ఉన్న చిత్తడి నెలలు, దట్టంగా పెరుకుపోయిన మంచుపై ఈ పడవలు ప్రయాణించగలవు.

## మాల్దీవులకు భారత్ 10 వేల కోట్ల సాయం

మాల్దీవులకు భారత్ రూ.10 వేల కోట్ల సాయం అందించింది. చైనా నుంచి తీసుకున్న రుణాల భారంతో సతమతమవుతున్న నేపధ్యంలో ప్రధాని నరేంద్రమోదీ ఈ నిర్ణయం ప్రకటించారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా భారత్ చేరుకున్న మాల్దీవుల అధ్యక్షుడు ఇబ్రహీం మహ్మద్ సోలిహ్‌తో మోదీ చర్చలు జరిపారు.

## ఇండియా - రష్యా 18వ మీటింగ్

18వ ఇండియా మార్క్ ఇంటర్ - గవర్నమెంటల్ కమీషన్ అన్ మిలటరీ టెక్నికల్ కో ఆపరేషన్ మీటింగ్ న్యూఢీల్లీలో జరిగింది. రెండు దేశాల మధ్య పారిశ్రామిక సాంకేతిక టెక్నాలజీపై ద్వైపాక్షిక సంబందాలు జరిగాయి.

## బహెరిన్ మరియు మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

బహెరిన్ మరియు మహారాష్ట్ర ప్రభుత్వం మధ్య ఆర్థిక సంబంధమైన అభివృద్ధిలో ఒప్పందం కుదిరింది. అస్‌లైన్ మర్కేట్‌లో రెండు దేశాలకు పరస్పర ఒప్పందం కుదిరింది.

## న్యూఢీల్లీలో ఇండియా - ఆసియాన్ సమ్మిట్

మొదటి ఇండియా - ఆసియాన్ ఇన్నోటిక్ సమ్మిట్ న్యూఢీల్లీలో జరిగింది. ఈ సమ్మిట్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్వర్యంలో జరుగుతుంది. సైన్సు అండ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ కూడా సహాయం చేస్తుంది.

## UAEతో కరెన్సీ మార్పిడి ఒప్పందం

భారత్, UAE కరెన్సీ మార్పిడి ఒప్పందంపై సంతకాలు చేశాయి. దీనితో పాటు ఆఫ్రికాలో అభివృద్ధి సహాకారానికి సంబంధించి అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. భారత విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి సుష్మాస్వరాజ్ ఇంధనం భద్రత, వాణిజ్యం పెట్టుబడులు, అంతరిక్షం, రక్షణ తదితర అంశాలపై UAE విదేశాంగ మంత్రి షేక్ బిన్ జాయేద్ ఆల్ నిహ్యాన్‌తో విస్తృత చర్చలు జరిపారు.

## ఇండియా మరియు చైనా జాయింట్ ఎక్సైర్ సైజ్

ఇండియా, చైనా దేశాలు 2018 డిసెంబరు 10వ తేదీన 14 రోజుల పాటు దక్షిణ చైనాలో జాయింట్ మిలటరీ ఎక్సైర్ సైజ్ నిర్వహించాయి. ఈ ఎక్సైర్ సైజ్ పేరు "Hand-to-Hand".

# నవంబరు - 2018

## మాస్‌లో ఇండో-సింగపూర్ నౌకాదళ విన్యాసాలు

భారత్, రిపబ్లిక్ ఆఫ్ సింగపూర్ నౌకాదళాల మధ్య 25వ మారిటైం (సిటెక్స్-2018) విన్యాసాలు అండమాన్ నికోబార్ దీవుల్లో ప్రారంభం అయినాయి. ఇరుదేశాల మధ్య కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందం మేరకు ఈ ఏడాది ఈస్ట్రన్ నేవల్ కమాండ్ ఆధ్వర్యంలోని పోర్ట్‌బ్లేయిర్ తీరం విన్యాసాలకు వేదికైంది.

## భారత్ - ఈజిప్టుల మధ్య సహాకారం

రక్షణ, భద్రతపరమైన అంశాలపై మరింత సహాకారాన్ని పెంపోందించుకోవాలని భారత్, ఈజిప్ట్ దేశాలు నిర్ణయించాయి. ఇందులో భాగంగా కైరోలో జరిగిన సమావేశంలో భారత మంత్రి నిర్మాల సీతారామన్, ఈజిప్ట్ రక్షణ మంత్రి అహ్మద్‌లు మధ్య చర్చలు జరిగాయి.

## ఇండియా, సౌత్ కొరియాల మధ్య ఒప్పందం

ఇండియా, సౌత్ కొరియాల మధ్య క్రీడలపై MOU కుదిరింది. ఇరుదేశాల ప్రతినిధుల సమావేశం న్యూఢిల్లీలో జరిగింది. ఈ రెండు దేశాల మధ్య పరస్పర అవగాహన కుదిరింది.

## అమెరికా క్రికెట్ కెప్టెన్‌గా భారత వ్యక్తి

అమెరికా క్రికెట్ జట్టు కెప్టెన్‌గా భారత్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సౌరభ్ నేత్ర వల్కర్ ఎంపికయ్యారు. 2023 వన్డే ప్రపంచకప్ అర్హతా టోర్నీ అయిన ICC ప్రపంచ క్రికెట్ లీగ్ డివిజన్ - 3 టోర్నీకి ఆయన నాయకత్వం వహించనున్నారు. ఆయన 2010 అండర్ - 19 ప్రపంచకప్‌లో పాల్గొన్నారు.

## ఇండియా - జింబాబ్వే బిజినెస్ ఫోరం

జింబాబ్వే రాజధాని హరారేలో నిర్వహించిన ఇండియా - జింబాబ్వే బిజినెస్ ఫోరం సదస్సులో భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొన్నారు. ఈ సదస్సులో వాతావరణం, పెట్టుబడుల అంశాలపై చర్చలు జరిగాయి.

## ఇండియా - జపాన్ జాయింట్ మిలటరీ ఎక్స్‌ర్‌సైజ్

ఇండియా - జపాన్ కలిసి ధర్మగరుడన్ 2018 పేరిట జాయింట్ మిలటరీ ఎక్స్‌ర్‌సైజ్‌ను మిజోరాంలో ప్రారంభించాయి. ఈ ఎక్స్‌ర్ సైజ్‌లు 2018 నవంబరు 1 నుండి 14 వరకు జరుగుతాయి.

## 13వ ఇండియా - జపాన్ సమ్మిట్

13వ ఇండియా - జపాన్ సమ్మిట్ టోక్యోలో జరిగింది. ఈ సమ్మిట్‌లో ఇరుదేశాల దేశదినేతలు పాల్గొన్నారు. ఈ సమావేశం ఇండియా - జపాన్ దేశాల మధ్య టెక్నాలజీ, వ్యవసాయము, అదే విధంగా విపత్తును ఎదుర్కోవడం అంశాలపై చర్చలు జరిగాయి.

## జింబాబ్వేకు భారత సాయం

భారత్-జింబాబ్వేలు ఆరు ఒప్పందాలపై సంతకాలు చేశాయి. మైనింగ్, ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ, వీసా సాంప్రదాయ ఔషధాలకు సంబంధించి ఉభయ దేశాల మధ్య ఈ ఒప్పందాలు కుదిరాయి. ఈమేరకు వెంకయ్యనాయుడు జింబాబ్వే అధ్యక్షుడు ఎమర్‌సన్ సన్‌గాగ్వాతో సమావేశం అయినారు.

## వాతావరణంపై పోలండ్ లో మీటింగ్

ప్రపంచ వాతావరణంపై పోలండ్‌లో మీటింగ్స్ జరిగాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల తరపున భారత్ కూడ హాజరు అయింది. వీటితో పాటు చైనా, వెనుజులా దేశాల కూడ హాజరు అయినాయి.

## సులభతర వాణిజ్యంలో అగ్రస్థానంలో న్యూజిలాండ్

సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) ర్యాంకుల్లో న్యూజిలాండ్‌కు అగ్రస్థానం లభించింది. ఈ మేరకు డూయింగ్ బిజినెస్ 2019 నివేదికను ప్రపంచ బ్యాంకు విడుదల చేసింది. 190 దేశాల్లోని పరిస్థితులను పది అంశాల ఆధారంగా అంచనా వేసి ప్రపంచ బ్యాంకు ఈ ర్యాంకులను ప్రకటించినది అయితే భారత్‌కు 77వ స్థానం దక్కింది. రెండవ స్థానంలో సింగపూర్, మూడవ స్థానంలో డెన్మార్క్, నాలుగవ స్థానంలో హాంకాంగ్‌లు ఉన్నాయి. అయితే అమెరికా 8వ స్థానంలో, చైనా 46వ స్థానంలో పాకిస్తాన్ 136వ స్థానంలో ఉన్నవి. 2014 సంవత్సరంలో దక్షిణాసియా దేశాల్లో 6వ స్థానంలో ఉన్న భారత్ 2019 సం//లో 1వ స్థానంలో నిలిచింది.

## గ్లోబల్ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో

గ్లోబల్ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో సింగపూర్ మొదటిస్థానంలో ఉంది. రెండవ స్థానంలో జర్మనీ ఉంది. ఇండియా 65వ స్థానంలో ఉంది. మొత్తం దీనిలో 165 దేశాలు పాల్గొన్నాయి.

## లష్కర్ ఉగ్రవాది హతం

జమ్మూకశ్మీర్‌లో పాత్రికేయులు శజాద్ బుఖాదీని దారుణంగా చంపిన నిందితుడు లష్కరే తాయిబా కమాండర్ నవీద్ జట్ హతమయ్యారు. ఈయన పాకిస్తాన్‌కి చెందిన వ్యక్తి కావడం విశేషం.

## 9వ ఇండియా - వియత్నాం మీటింగ్

9వ ఇండియా - వియత్నాం మీటింగ్ వియత్నాం రాజధాని లావోస్‌లో జరిగింది. ఈ సమావేశానికి భారతదేశం తరపున సుష్మాస్వరాజ్ హజరు అయినారు. రెండు దేశాలల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిగాయి.

## ఇండియా - జపాన్ బిజినెస్ కౌన్సిల్

ఇండియా - జపాన్ బిజినెస్ కౌన్సిల్ ఫెస్టివల్ పూనెలో జరిగింది. పూనెలో బిజినెస్ ఫెస్టివల్ జరగటం ఇదే మొదటిసారి. ఈ ఫెస్టివల్ అధిక పెట్టుబడి, వ్యాపార ప్రోత్సాహం మరియు సాంస్కృతిక సంబందాల విషయాల పరస్పర అవగాహన జపాన్ - ఇండియాల మధ్య కుదిరింది.

## వియాత్నాంతో భారత్‌కు 4 ఒప్పందాలు

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆస్ట్రేలియా మరియు వియాత్నాం దేశాలలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా వియాత్నాంతో 4 ఒప్పందాలు కుదుర్చుకున్నారు. అవి వాణిజ్య, ఆర్థిక, సమాచార, ఇతర అంశాలలో ఒప్పందాలు కుదిరాయి.

## కర్తార్‌పూర్‌కు ప్రత్యేక కారిడార్

భారత్ - పాకిస్తాన్ అంతర్జాతీయ సరిహద్దుల్లోని కర్తార్‌పూర్ సాహిబ్ వెళ్లే సిక్కు తీర్థ యాత్రికులకు సౌలభ్యంగా ఉండేందుకు ప్రత్యేక కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రం తెలియజేసింది.

## ఇక్రిశాట్ శాస్త్రవేత్తకు ఫెలోషిప్

ఇక్రిశాట్ శాస్త్రవేత్తకు ప్రతిష్ఠాత్మక ఫెలోషిప్ లభించింది. అమెరికన్ సొసైటీ ఆఫ్ అగ్రానమీ ఏటా అందించే ఫెలోషిప్‌లో భాగంగా 2018 జెనిటిక్స్ గెయిన్స్ విభాగంలో సంచాలకులుగా పని చేస్తున్న రాజీవ్ కె వర్ష ణేను ఎంపిక చేశారు. ఈసారి ప్రపంచ వ్యాప్తంగా 14 మందికి ఫెలోషిప్‌ను ఇస్తుండగా అందులో 11 మంది అమెరికావారే.

## ఆస్ట్రేలియాతో అయిదు ఒప్పందాలు

భారత్ ఆస్ట్రేలియా మధ్య వ్యూహాత్మక సంబంధాలు మరింత బలోపేతం చేసేందుకు భారత రాష్ట్రపతి అధ్వర్యంలో ఆస్ట్రేలియా - భారతదేశం తరుపున అయిదు ఒప్పందాలు కుదిరాయి. దివ్యాంగులకు సేవలందించటం, పెట్టుబడులు, శాస్త్రీయతోడ్పాటు, నవకల్పనలు మొదలైన అంశాలపై ఒప్పందం కుదిరింది.

## యుద్ధ నౌకలపై భారత్, రష్యా ఒప్పందం

భారత నావికా దళంకోసం దాదాపు రూ.3500 కోట్ల ఖర్చుతో రెండు యుద్ధ నౌకలు నిర్మించేలా భారత్ - రష్యా మధ్య ఒప్పందం కుదిరింది. గోవా షిప్ యార్డ్ లిమిటెడ్ రష్యా ప్రభుత్వ రక్షణ పరికరాల ఉత్పత్తి సంస్థలు ఒప్పందంపై సంతకాలు చేశాయి.

## ఇండియా - జింబాబ్వేల మధ్య 6 ఒప్పందాలు

భారత ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా రెండు దేశాల మధ్య 6 ఒప్పందాలు కుదిరాయి. విద్యుత్, సమాచార, వాణిజ్య మరియు ఇతర సంబంధాలకు అనుగుణంగా ఈ నిర్ణయాలు తీసుకున్నారు.

## ఇండియా, ADB ఒప్పందం

ఇండియా, ఆసియా అభివృద్ధి బ్యాంకు మధ్య లోన్ అగ్రిమెంటు కుదిరింది. హిమాచల్ ప్రదేశ్‌కు 105 మిలియన్ డాలర్ల రుణం ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది.

## 9వ రక్షణ మరియు భద్రత మీటింగ్

9వ సంవత్సరంతా రక్షణ మరియు భద్రత విషయాలపై బీజింగ్‌లో భారత్, చైనా దేశాలు మీటింగ్‌లో పాల్గొన్నాయి. వీటిలో మిలటరీ నుండి సంజయ్ మిత్రా పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర గణాంక సంస్థల మీటింగ్

26వ కేంద్ర, రాష్ట్ర గణాంక సంస్థల మీటింగ్ హిమాచల్ ప్రదేశ్‌లో జరిగింది. దీని ప్రధాన లక్ష్యం "Quality Assurance On official Statistics"

## 10వ ఇంద్ర 2018 మిలటరీ ఎక్సర్ సైజ్

10వ ఇంద్ర 2018 మిలటరీ ఎక్సర్‌సైజ్‌ను ఇండియా - రష్యాలు ప్రారంభించాయి. ఈ మిలటరీ ఎక్సర్‌సైజ్‌లు ఉత్తర ప్రదేశ్‌లో ఝాన్సీలో జరుగుతాయి.

## ఫార్చ్యూన్ జాబితాలో శంతను నారాయణ్

2018 సంవత్సరానికి గాను ఫార్చ్యూన్ మేగజైన్ ప్రకటించిన బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ జాబితాలో భారతీయ అమెరికన్ శంతను నారాయణ్ 12వ స్థానంలో నిలిచారు. ఈయన 2007 సంవత్సరం నుండి అడోబ్ సీఈఓగా పనిచేస్తున్నారు.

## మొరాకో మరియు ఇండియా ఒప్పందం

మొరాకో మరియు ఇండియా మధ్య కీలక ఒప్పందాలు కుదిరాయి. అవి న్యాయ, వాణిజ్య విషయాలలో రెండు దేశాలు పరస్పర అవగాహనకు వచ్చాయి.

## పోర్టు బ్లెయిర్‌లో ప్రారంభమైన సింబెక్స్ - 2018

సిం బెక్స్ పేరుతో భారత్, సింగపూర్ దేశాల మధ్య ఒప్పందం విన్యాసాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయినాయి. సింబెక్స్ - 2018 సం// లో పాల్గొనేందుకు ఇరుదేశాల నౌక పోర్టు బ్లెయిర్‌కు చేరుకున్నారు.

## అక్టోబరు - 2018

### ఆసియా హాకీ విజేతలుగా భారత్, పాకిస్తాన్

ఆసియా హాకీ చాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్తాన్ జట్లను సంయుక్తంగా విజేతలుగా ప్రకటించారు. డిఫెండింగ్ చాంపియన్ భారత్, మాజీ విజేత పాకిస్తాన్ జట్ల మధ్య ఒమన్ రాజధాని మస్కట్‌లో 2018 అక్టోబరు 28న జరగాల్సిన ఫైనల్ మ్యాచ్ భారీ వర్షాల కారణంగా రద్దు అయింది. దీంతో భారత్, పాకిస్తాన్‌లను సంయుక్తంగా విజేతలుగా ప్రకటించారు.

### ఇంటర్నెట్ స్పీడ్‌లో సింగపూర్ ఫస్ట్

ఇంటర్నెట్ స్పీడ్‌లో మొబైల్ నెట్‌వర్క్ పనిచేసే దేశాల్లో సింగపూర్ తొలి స్థానంలో నిలిచింది. రెండవ స్థానంలో స్వీడన్, తైవాన్ మూడవ స్థానంలో ఉన్నాయి. భారత్ 119 స్థానంలో ఉంది.

### US భారతీయ విద్యార్థులకు రెండో స్థానం

అమెరికాలో చదువుకుంటున్న విదేశీయుల్లో భారతీయ విద్యార్థులకు రెండో స్థానం లభించింది. ఈమేరకు స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ నివేదికను అమెరికా ఇమ్మిగ్రేషన్, కస్టమ్ విభాగం విడుదల చేసింది. చైనా విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. మూడవ స్థానంలో దక్షిణ కొరియా, నాలుగో స్థానంలో సౌదీ అరేబియా ఉన్నది.

### భారత్‌కు ఇజ్రాయెల్ క్షిపణి రక్షణ వ్యవస్థ

భారత్‌కు ఇజ్రాయెల్ అదనంగా బరాక్ 8 LR-సామ్ గగనతల క్షిపణి రక్షణ వ్యవస్థను అందించనుంది. రూ. 5689 కోట్ల విలువైన ఈ వ్యవస్థను భారత నావికాదళానికి చెందిన 7 నౌకల కోసం ఇవ్వనున్నారు. ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే ఈ దీర్ఘశ్రేణి వ్యవస్థను ఇజ్రాయెల్ నౌకాదళంతోపాటు, భారత నౌకా, వైమానిక, పదాతి దళాలు ఉపయోగించనున్నాయి.

### మొండి బాకీల్లో భారత్‌కు రెండో స్థానం

మొండి బాకీల విషయంలో బ్రిక్స్ కూటమిలో భారత్ రెండో స్థానంలో ఉన్నట్లు మూడీస్ వెల్లడించింది. 2017 సంవత్సరం నాటికి నిరర్థక రుణాల నిష్పత్తిలో రష్యాన్ బ్యాంకులు అగ్రస్థానంలో ఉండగా, భారత్ రెండో స్థానంలో ఉంది. బ్రెజిల్, దక్షిణాఫ్రికా, చైనా ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

### ఇండియా మరియు టాంజెనియా మధ్య ఒప్పందం

ఇండియా మరియు టాంజెనియా మధ్య రెండు ఒప్పందాలు జరిగాయి. 2018లో జరిగిన రెండు దేశాల మధ్య జరిగిన ఒప్పందం 9 సీజన్‌కు సంబంధించినది. ఆర్థిక, సాంకేతిక, శాస్త్ర సాంకేతిక విషయాలలో ఒప్పందాలు జరిగాయి.

### ఇండియా-జపాన్‌లు జాయింట్ ఎక్స్‌ర్‌సైజ్

ఇండియా జపాన్ దేశాలు మిజోరాంలో ధర్మ గరుడన్ -2018 జాయింట్ ఎక్సైజ్‌ను ప్రారంభించాయి. జపాన్ నుండి 32 రెజిమెంటులు పాల్గొన్నాయి.

### కాబూల్‌లో భారత్, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్ చర్చలు

భారత్, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలు కాబూల్‌ల్లో సమావేశం అయినారు. భారత్ తరఫున విజయ్‌గోఖలే పాల్గొన్నారు. ఈ చర్యలో రోడ్లు, ఓడరేవులు, ఉగ్రవాద కార్యకలాపాలను గురించి చర్చలు జరిగాయి.

### ట్రంప్ భద్రత సిబ్బందిలో భారతీయ సిక్కు బాటియా

భారత సంతతికి చెందిన సిక్కుపౌరుడు అన్షుదిప్ సింగ్ బాటియా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వద్ద భద్రతా అధికారిగా విధులు నిర్వర్తించనున్నారు. ఈ విషయాన్ని అమెరికా వైట్‌హౌస్ తెలియజేసింది.

### ప్రపంచ పోటీతత్వ సూచీ-2018

ప్రపంచ పోటీతత్వ సూచీలో అమెరికా అగ్రస్థానానికి చేరుకుంది. సింగపూర్, జర్మనీలు రెండు, మూడు స్థానాలకు చేరుకున్నాయి. స్విట్జర్లాండ్ 4వ స్థానంలో ఉన్నది. చైనా 28వ స్థానంలో ఉంది. రష్యా 43, భారత్ 58, పాకిస్తాన్ 107 స్థానాలలో కలవు.

### ఇండో జర్మన్ కంపెనీల్లో 11 బిలియన్ యూరోలు రాబడి

జర్మనీలో పని చేస్తున్న 74 భారతీయ కంపెనీలు 11 బిలియన్ యూరోల రాబడిని సాధించాయి. నాలుగు కీలక రంగాలైన ఆటోమోటివ్స్, మెటల్స్, మెటల్ ప్రాసెసింగ్, కెమికల్స్, ఫార్మాస్యూటికల్స్, ప్రొఫెషనల్, శాస్త్రీయ, సాంకేతిక సేవల రంగ కంపెనీలు అత్యధిక రాబడులను సాధించాయి. 74 కంపెనీల్లో 23,300 మంది పనిచేస్తున్నారు.

## ఇండియా - అజర్‌బైజాన్ సంబంధాలు

భారత్, అజర్‌బైజాన్‌ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు ఢిల్లీలో జరిగాయి. 5వ ఇండియా - అజర్‌బైజాన్ గవర్నమెంటల్ మీటింగ్‌లో వ్యాపార మరియు ఆర్థిక, సైన్సు అంశాలపై చర్చలు జరిగాయి.

## ఇండియా-ఇజ్రాయేల్ ఇన్నోవేషన్ సెంటర్

బెంగుళూరులో మొదటి ఇండియా-ఇజ్రాయేల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. రెండు దేశాలు జాయింట్ వెంచర్ ద్వారా ఈ సెంటర్‌ను ప్రారంభించారు.

## ప్రపంచ మానవ మూలధన ఇండెక్స్

ప్రపంచ బ్యాంకు మానవ మూలధన ఇండెక్స్‌ను విడుదల చేసింది. 2019 సంవత్సరానికి ర్యాంకింగ్ ప్రకారం సింగపూర్ మొదటి స్థానంలో ఉంది. తరువాతి నాలుగు స్థానాల్లో దక్షిణ కొరియా, జపాన్, హాంకాంగ్, ఫిన్‌లాండ్‌లు కలవు. ఇండియాకు 115వ ర్యాంకు వచ్చింది. దిగువ స్థానాల్లో నేపాల్, శ్రీలంక, మయన్మార్ మరియు బంగ్లాదేశ్‌లు కలవు.

## ఇండో-జపాన్ నౌకాదళ విన్యాసాలు

ద్వైపాక్షిక సంబంధాల్లో భాగంగా జపాన్ రక్షణ నౌకల విన్యాసాలు విశాఖపట్నం వేదికగా జరిగాయి. ఈ విన్యాసాలు పది రోజులపాటు రెండు దశల్లో జరుగుతాయి.

## రష్యాతో భారత్ 8 ఒప్పందాలు

భారత్, రష్యా రక్షణ సంబంధాల్లో మరో గొప్ప ముందడుగు వేసింది. అమెరికా ఆంక్షల బెదిరింపులను తోసిరాజని రష్యా నుంచి ఎస్-400 ట్రయంఫ్ అనే అధునాతన గగనతల క్షిపణి రక్షణ వ్యవస్థను కొనుగోలు చేసేందుకు భారత్ ఒప్పందం కుదుర్చుకుంది. రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని నరేంద్ర మోదీల మధ్య 19వ ఇండియా-రష్యా వార్షిక సమావేశం ముగిశాక ఇరుదేశాల మధ్య అంతరిక్షం, రైల్వేలు, అణుశక్తి, విద్య, ఎరువులు తదితర రంగాలలో 8 ఒప్పందాలు కుదిరాయి. 2022 సం||లో చేపట్టబోయే మానవసహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు సాంకేతిక సహకారం అందించేందుకు రష్యా అంగీకరించింది.

## సునామీ బాధితుల కోసం "ఆపరేషన్ సముద్ర మైత్రి"

ఇండోనేషియాలోని భూకంపం, సునామీ బాధితులకు సహాయం చేయడం కోసం భారత్ "ఆపరేషన్ సముద్ర మైత్రి"ని ప్రారంబించింది. ఈ కార్యక్రమంలో భాగంగా రెండు విమానాలు, మూడు నావికా దళ ఓడల్లో సహాయ సామాగ్రి, వైద్యానికి అవసరమయ్యే మందులను పంపించింది.

## IBSAMAR-VI జాయింట్ ఎక్సర్‌సైజ్

మల్టినేషనల్ మ్యారీటైమ్ ఎక్సర్‌సైజ్ ఇండియా, బ్రెజిల్ మరియు సౌత్ ఆఫ్రికాల మధ్య సౌత్ ఆఫ్రికాలో జరిగింది. ఇదే ఎక్సర్‌సైజ్ 2017వ సం||లో గోవా (భారత్)లో జరిగింది.

## ఫోర్బ్స్ అత్యంత విశ్వసనీయ కంపెనీల జాబితా

ప్రపంచంలో అత్యంత నమ్మదగిన కంపెనీల జాబితాలో మన దేశం నుంచి 12 సంస్థలకు చోటు దక్కింది. 250 సంస్థలతో ఫోర్బ్స్ ఈ జాబితా రూపొందించింది. ఈ జాబితాలో వాల్ట్ డిస్నీకి అగ్రస్థానం దక్కింది. హిల్టన్, ఫెరారీలు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. వీసా (4), పేపాల్ (5), నెట్‌ఫ్లిక్స్ (6), సీమెన్స్ (7), అమెజాన్ (8), మారియట్ ఇంటర్నేషనల్ (9), మాస్టర్ కార్డ్ (10) అత్యుత్తమ తొలి కంపెనీలలో ఉన్నవి. ఈ జాబితాలో అమెరికా కంపెనీల ఆధిపత్యం కొనసాగింది. 250 కంపెనీల్లో 61 కంపెనీలు, చైనా 19 కంపెనీలు, ఫ్రాన్స్ 13 కంపెనీలు, భారత్ 12 కంపెనీలు, జర్మనీ 11 కంపెనీలు ఉన్నవి. భారత్‌లో టాటా మోటార్స్ (70), టాటా స్టీల్ (131), ఎల్ అండ్ టీ (135), గ్రాసిమ్ ఇండస్ట్రీస్ (154), GIC 156, మహీంద్ర అండ్ మహీంద్రా 164, ఏషియన్ పెయింట్స్ 203, HDFC 217, సెయిల్ 227, ITC 239లు ఉన్నవి.

## ఇండియా - ఒమన్‌ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు

ఇండియా - ఒమన్‌ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ప్రారంభం అయినాయి. భారతదేశం తరఫున నిర్మలా సీతారామన్ హాజరయినారు. ఆర్మీ జాయింట్ ఎక్సర్‌సైజ్ నిమిత్తం చర్చలు జరిగాయి.

### సెప్టెంబరు

## ఇండియా - ఉజ్బెకిస్తాన్ మధ్య ఒప్పందం

ఇండియా-ఉజ్బెకిస్తాన్‌ల మధ్య రెండు ఒప్పందాలు జరిగాయి. ఈ-గవర్నెన్స్, శాస్త్ర, సాంకేతిక రంగాల మధ్య రెండు దేశాలు పరస్పర అంగీకారానికి వచ్చాయి.

## బుర్హాన్ పేరున పాక్ తపాలా బిళ్ళ

హిజ్బుల్ ముజాహిద్దీన్ నేత బుర్హాన్ ముజఫర్ వనీ స్మారకార్థం పాకిస్తాన్ ప్రభుత్వం ప్రత్యేక తపాల బిళ్లను వెలువరించింది. ఆయనను స్వాతంత్య్ర సమర యోధుడిగా అభివర్ణించింది. భారతీయ సైనికులు అనంతనాగ్‌లో జరిపిన దాడుల సందర్భంగా జరిపిన ఎన్‌కౌంటర్‌లో దళ అధినేత బుర్హాన్ ముజఫర్ వనీ మృతి చెందారు.

## భారత్ - బంగ్లాదేశ్‌ల మధ్య పైప్‌లైన్

బంగ్లాదేశ్, భారత్ దేశాల మధ్య సహకారం రెండు దేశాల మధ్య పైప్‌లైన్ ప్రారంభం అయింది. మోదీ, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇరు దేశాల మధ్య నిర్మించుచున్న 130 కిలోమీటర్ల ఫ్రెండ్‌షిప్ పైప్‌లైన్‌ను ప్రారంభించారు. పశ్చిమ బెంగాల్‌లోని దవాజ్ పూర్ జిల్లాలోని పర్బతిపూర్‌ను ఈ పైపులైన్ అనుసంధానం చేస్తుంది. దీని వ్యయం రూ. 346 కోట్లు. ఈ ప్రాజెక్టు 30 నెలలో పూర్తి అవుతుంది. ఈ పైప్‌లైన్ ద్వారా అస్సాం గోలాఘాట్‌లోని సుమాలిగఢ్ రిఫైనరీ నుంచి బంగ్లాదేశ్‌కు చమురును సరఫరా చేస్తారు.

## మానవాభివృద్ధి సూచిలో భారత్‌కు 130వ ర్యాంకు

UNO ప్రకటించిన మానవాభివృద్ధి సూచిక (HDI)లో భారత్ 130వ స్థానానికి పరిమితం అయింది. 2017 సంవత్సరానికి 189 దేశాలలో తాజాగా ర్యాంకింగ్స్ ప్రకటించింది. మొదటి అయిదు స్థానాలు సాధించిన దేశాలు నార్వే, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, ఐర్లాండ్, జర్మనీలు కలవు. అమెరికాకు 14, యుకెకి 15, జపాన్‌కు 19, రష్యాకు 49వ ర్యాంకు వచ్చింది. చివరి స్థానాల్లో ఉన్న దేశాలు నైజీరియా 157, అఫ్గానిస్తాన్ 168, డీఆర్ కాంగో 176, నైగర్‌కు 189వ ర్యాంకు వచ్చింది. హెచ్‌డిఐకి 3 ప్రామాణికాలు, 4 సూచికలు గలవు. ప్రామాణికాలు దీర్ఘకాలిక ఆరోగ్యవంతమైన జీవితం, జ్ఞాన సముపార్జన అవకాశాలు, మెరుగైన జీవన ప్రమాణాలు. సూచికలు నవజాత శిశువుల జననం, సగటు స్థూల జాతీయ ఆదాయం, సగటు పాఠశాల విద్యాభ్యాసం, పాఠశాల విద్యాభ్యాసం అంచనాలు ఉన్నవి.

## కుటుంబ వ్యాపారాల్లో భారత్‌కు 3వ స్థానం

కుటుంబ వ్యాపారాల అంశంలో క్రెడిట్ సూసీ ఫ్యామిలీ 1000, 2018 నివేదిక పేరుతో క్రెడిట్ సూసీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ విడుదల చేసింది. ఈ సర్వే ప్రకారం కుటుంబ వ్యాపార అంశంలో భారత్‌కు మూడవ స్థానం లభించింది. మొదటి రెండు స్థానాల్లో చైనా, అమెరికాలు ఉన్నవి. నాలుగో స్థానంలో దక్షిణ కొరియా ఉన్నది. చైనాలో అత్యధికంగా 159, అమెరికాలో 121, భారత్‌లో 111 సంస్థలు కుటుంబ వ్యాపారాల్లో ఉన్నవి.

## భారత్, మంగోలియా సైనిక విన్యాసాలు

భారత్, మంగోలియా దేశాలు సైనిక విన్యాసాలు NOMADIC ELEPHANT - 2018 పేరిట మంగోలియా రాజధాని ఉలాన్‌బాటర్‌లో జరిగాయి. ఇండియన్ ఆర్మీ, మంగోలియా ఆర్మీ సంయుక్తంగా పాల్గొన్నాయి.

## ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య జాయింట్ ప్రాజెక్టులు

ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య మూడు ప్రాజెక్టులకు ఒప్పందం కుదిరింది. భారత ప్రధానమంత్రి మోదీ, బంగ్లాదేశ్ అధినేత షేక్ హసీనాల మధ్య చర్చలు జరిగాయి. విద్యుత్, రైల్వే శాఖల పునరుద్ధరణకు ఒప్పందాలు కుదిరాయి.

## భారతీయ - అమెరికన్ పరిశోధకుడికి ప్రోత్సాహం

కీలక క్యాన్సర్ నిర్ధారణ సూచీలను గుర్తించిన భారతీయ అమెరికన్ పరిశోధకుడు ఆరుల్ చిన్నయ్యకు రూ. 47.25 కోట్ల నగదు ప్రోత్సాహకం దక్కింది. వ్యాధి నిర్ధారణ, కొత్త చికిత్సా విధానల అభివృద్ధిలో ఈ సూచీలు ప్రధాన పాత్ర పోషించే అవకాశం ఉంది.

## ఇండియా-కజకిస్తాన్ జాయింట్ మిలటరీ

KAZIND-2018 ఒక్తర్ ప్రాంతంలో ఇండియా-కజకిస్తాన్ జాయింట్ మిలటరీ ఎక్సర్‌సైజ్‌ను నిర్వహించారు. దీనిలో ఇండియా ఆర్మీ పాల్గొంది.

## 87వ ఇజమీర్ అంతర్జాతీయ ట్రేడ్ షో

87వ ఇజమీర్ అంతర్జాతీయ ట్రేడ్ షో టర్కీలో జరిగింది. ఈ షోలో 75 భారతీయ కంపెనీలు టర్కీతో మరియు ఇతర దేశాల కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నాయి.

## ఇండియా-శ్రీలంక జాయింట్ ఎక్సర్‌సైజ్

ఇండియన్ నేవీ మరియు ఎయిర్ క్రాఫ్ట్ శ్రీలంకతో SLINEX-2018 పేరుతో జాయింట్ ఎక్సర్‌సైజ్ శ్రీలంకలో నిర్వహించాయి. ఈ ఎక్సర్‌సైజు వారం రోజులపాటు జరిగింది.

## భారత్, అమెరికాల మధ్య కామ్ కాసా ఒప్పందం

భారత్, అమెరికా మధ్య కీలకమైన కామ్ కాసా (కమ్యునికేషన్స్, కంపాటిబిలిటీ, సెక్యూరిటీ అగ్రిమెంట్) ఒప్పందం కుదిరింది. ఈమేరకు ఢిల్లీలో సమావేశమైన ఇరుదేశాల విదేశాంగ రక్షణ శాఖల (2+2) మంత్రుల ఒప్పందంపై సంతకాలు చేశారు.

## అంతర్జాతీయ టూరిజంలో భారత్

UN టూరిజం ఆర్గనైజేషన్ రిపోర్టు ప్రకారం అంతర్జాతీయ టూరిజంలో భారత్ ముందంజలో ఉంది. దక్షిణ ఆసియా రీజియన్‌లో భారత్ అగ్రస్థానంలో ఉంది. 2016 సంవత్సరంలో 14.57 మిలియన్ పర్యాటకులు భారత్‌కు రాగా, 2017 సంవత్సరంలో 15.54 మిలియన్‌లు భారత్‌కు వచ్చారు.

## భారత్, బంగ్లా దేశాల మధ్య చర్చలు

భారత్-బంగ్లాదేశ్‌ల మధ్య బై-యాన్యువల్ చర్చలు ఢిల్లీలో జరిగాయి. ఈ చర్చలు రెండు దేశాల మధ్య సరిహద్దు వివాదాల మరియు భద్రత అంశాలపై జరిగాయి.

## S-400 రష్యాతో ఒప్పందం

రష్యా నుంచి S-400 ట్రైంఫ్ క్షిపణి వ్యవస్థను కొనుగోలు చేసే ఒప్పందం విషయంలో ముందుకు సాగుతామని అమెరికాకు భారత్ స్పష్టం చేసింది. ప్రాంతీయ భద్రత పరిస్థితులు రష్యాతో భారత్‌కున్న సన్నిహిత రక్షణ సంబంధాలను దృష్టిలో ఉంచుకుని ఈ అంశాన్ని పరిశీలించాలని అభ్యర్థించనుంది. ఈ విషయంపై ఢిల్లీలో కీలక సమావేశం జరిగింది.

## భారత్, చైనా మధ్య హాట్‌లైన్ చర్చలు

రెండు దేశాల రక్షణ శాఖల మధ్య హాట్‌లైన్ ఏర్పాటు అంశంపై భారత్, చైనా చర్చలు జరుపుతున్నాయని చైనా రక్షణ శాఖ అధికార ప్రతినిధి కల్నల్ పూకియన్ చెప్పారు. 12 సంవత్సరాల క్రితమే ఇరు దేశాల రక్షణ శాఖల మధ్య హాట్‌లైన్ ఏర్పాటు కోసం ఒప్పందం కుదిరింది.

# ఆగస్టు - 2018

## భారత్ - పాకిస్తాన్ మధ్య చర్చలు

సింధు నదీ జలాల ఒప్పందంలోని వివిధ అంశాలపై భారత్-పాకిస్తాన్‌ల మధ్య కీలకమైన చర్చలు లాహోర్‌లో ప్రారంభం అయినాయి. పాక్ ప్రధానిగా ఇమ్రాన్ ఖాన్ బాధ్యతలు చేపట్టాక జరుగుతున్న తొలి ద్వైపాక్షిక భేటి ఇదే. భారత్ తరఫున జల సంఘం కమీషనర్ పి.కె.సక్సేనా ప్రాతినిధ్యం వహించారు.

## తొలి జీవ ఇంధన విమానం

దేశంలోనే తొలిసారిగా జీవ ఇంధన ఆధారిత విమానాన్ని డెహ్రాడూన్, ఢిల్లీల మధ్య నడపనున్నారు. టర్బోప్రాప్ Q- 400 తరహా విమానంతో స్పైస్‌జెట్ వైమానిక సంస్థ ఈ పరీక్షను నిర్వహించనున్నది. దీనితో జీవ ఇంధన ఆధారిత విమానాలను ప్రయోగించిన "ఎలైట్ క్లబ్ ఆఫ్ నేషన్స్" జాబితాలో భారత్ కూడా చేరింది. ఈ విధానాన్ని ఇప్పటికే కెనడా, ఆస్ట్రేలియా, అమెరికా దేశాలు నిర్వహించాయి.

## 2018 ఇంటర్నేషనల్ బుద్ధిస్ట్ కాన్‌క్లేవ్

2018 ఇంటర్నేషనల్ బుద్ధిస్ట్ కాన్‌క్లేవ్‌ను 2018 ఆగస్టు నెలలో న్యూఢిల్లీలో నిర్వహించారు. ఈ కాన్‌క్లేవ్‌ను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రారంభించారు. 2018 ఇంటర్నేషనల్ బుద్ధిస్ట్ కాన్‌క్లేవ్ థీమ్ - Buddha Path - The Living Heritage. 2018 ఇంటర్నేషనల్ బుద్ధిస్ట్ కాన్‌క్లేవ్‌కు జపాన్ భాగస్వామ్య దేశం.

## పేగు వ్యాధికి కారణాలు గుర్తింపు

పేగు వ్యాధికి దారితీస్తున్న 50 ప్రోటీన్ బయోమేకర్స్‌ను భారత సంతతికి చెందిన అమెరికా శాస్త్రవేత్త కనుగొన్నారు. దీనివల్ల అతిసారం, కడుపునొప్పి, బరువుతగ్గడం వంటింటివి ఉంటాయని వెల్లడించారు.

## బ్రిటన్ వలసవాదుల్లో భారత్‌కు మూడో స్థానం

యునైటెడ్ కింగ్‌డమ్ బ్రిటన్‌లో అక్రమంగా నివాసముంటున్న వలసవాదుల్లో భారతీయులు మూడో స్థానంలో ఉన్నారు. కామన్వెల్త్ దేశాల్లో వీరి సంఖ్య అధికంగా ఉంది. పౌర హక్కులకు వ్యతిరేకంగా వలసవాదులు బ్రిటన్‌లో నివాసం ఉంటున్నారు.

## భారత్-చైనా రక్షణ మంత్రుల భేటీ

చైనా రక్షణ మంత్రి లెఫ్టినెంట్ జనరల్ వై ఫెంగ్ భారత రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారమన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి సరిహద్దు వివాదాలపై ఢిల్లీలో చర్చించారు. భారత్-చైనా మధ్య సైనిక రక్షణ ప్రాంతాల్లో ఉన్న భూభాగంపైనే అంతరిక్ష పరీక్షల్లో స్థాయి సంబంధాలు ఉండేలా ప్రధానమంత్రి ప్రయత్నిస్తున్నారు.

## మారిషస్‌లో హిందీ ల్యాబ్

మారిషస్‌లో హిందీ చదవడం, రాయడాన్ని ప్రోత్సహించేందుకు అక్కడి మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్‌లో పాణిని లాంగ్వేజ్ ల్యాబోరేటరీని భారత విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ ప్రారంభించారు. 11వ అంతర్జాతీయ హిందీ మహాసభ మారిషస్‌లో జరుగుతుంది.

## ఇండియా, థాయిలాండ్‌లు మిలటరీ ఎక్సర్‌సైజ్

ఇండియా, థాయిలాండ్ దేశాల ఆర్మీలు జమ్ము కశ్మీర్‌లో యేయ్‌ట్రీ ఎక్సర్‌సైజులను నిర్వహించాయి. ఈ ఎక్సర్‌సైజ్‌లతో రెండు దేశాల మధ్య సంబంధాలు ఏర్పడతాయి.

## ప్రపంచాన్ని మార్చేసిన జియో

ఒకప్పుడు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలకు భారత్ ఆమడ దూరంలో ఉండేది. అటువంటి పరిస్థితుల్లో మూడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన రిలయన్స్ జియో దేశంలో సాంకేతిక విప్లవం సృష్టించిందనడంలో సందేహం లేదు. అందువల్ల అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపును ఈ సంస్థ పొందింది. ఫార్చ్యూన్ రూపొందించిన "ఛేంజ్ ద వరల్డ్" జాబితాలో రిలయన్స్ జియో అగ్రస్థానంలో నిలిచింది. మొదటి నాలుగు స్థానాల్లో ఉన్న కార్పోరేట్‌లు రిలయన్స్ జియో, మెర్క్ బ్యాంక్ ఆఫ్ అమెరికా, ఇండిటెక్స్, అలీబాబా గ్రూపులు ఉన్నవి.

## FIFA ర్యాంకుల్లో భారత్‌కు 96

ఫెడరేషన్ ఇంటర్నేషనల్ ఫుట్‌బాల్ అసోసియేషన్ (FIFA) ర్యాంకులు ప్రకటించింది. ఈ ర్యాంకుల్లో భారత్‌కు 96వ ర్యాంకు వచ్చింది. మొదటి అయిదు స్థానాల్లో వరుసగా ఫ్రాన్స్, బెల్జియం, బ్రెజిల్, క్రొయేషియా (Croatia), ఉరుగ్వే ఉన్నాయి.

## నేపాల్-ఇండియా లిటరేచర్ ఫెస్టివల్

నేపాల్-ఇండియా లిటరేచర్ ఫెస్టివల్ 2018 నేపాల్‌లో ప్రారంభమయ్యింది. ఈ ఫెస్టివల్‌కు భారతదేశం నుండి 250 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ ఫెస్టివల్ రెండు రోజులపాటు జరిగింది.

## భారత్, మయన్మార్ సరిహద్దుల్లో తనిఖీ

భారత్, మయన్మార్ మధ్య ఉన్న ప్రదేశం, బయటికి వెళ్లే మార్గాల వద్ద చెక్ పాయింట్లను ఏర్పాటు చేసినట్లు కేంద్రం ప్రకటించింది. పాస్‌పోర్టులు ఉన్న వ్యక్తులు ఇప్పుడు రెండు దేశాల సరిహద్దుల గుండా ప్రయాణించేందుకు వీలుంటుంది. పర్యాటక రంగం, వ్యాపార, విద్యా ప్రయోజనాల కోసం వీరంతా రెండు దేశాల్లో పర్యటించేందుకు వీలవుతుంది.

## 3వ భారత్-నేపాల్ సహకార మీటింగ్

3వ భారత్-నేపాల్ సహకార మీటింగ్ న్యూఢిల్లీలో జరిగింది. రెండు దేశాల ప్రతినిధులు రక్షణ, వాణిజ్య పరమైన సంబంధాల గురించి చర్చించారు.

## థాయ్‌లాండ్, భారత్ సైనిక విన్యాసాలు

థాయ్‌లాండ్ రెండు వారాల పాటు సైనిక విన్యాసాలు భారత్‌తోపాటు చేసింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన సైనిక బలాన్ని పెంచడం కోసం భారత్‌తో కలిసి థాయ్‌లాండ్ సైనిక విన్యాసాలు చేసింది.

## ఫార్చ్యూన్‌లో IOC టాప్

ఫార్చ్యూన్ 500 జాబితాలో 7 భారతీయ కంపెనీలకు స్థానం లభించింది. వాటిలో ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ (IOC) గరిష్ట ర్యాంకింగ్‌తో అగ్రస్థానంలో నిలిచింది. 6,590 కోట్ల డాలర్ల రాబడితో జాబితాలో ఐఓసి 137వ స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో యాపిల్ అగ్రస్థానంలో నిలిచింది.

## ఇండియా - అమెరికా మిలటరీ మీటింగ్

2 రోజుల పాటు ఇండియా - అమెరికా మిలటరీ మీటింగ్ న్యూఢిల్లీలో 2018 సెప్టెంబరు నెలలో జరుగుతుంది. రెండు దేశాలు రక్షణ, వైమానిక విషయాలలో పరస్పరం చర్చిస్తాయి.

## ఇండియా, జర్మనీల మధ్య ఒప్పందం

ఇండియా, జర్మనీ దేశాల మధ్య ఆర్థిక, శాస్త్ర సాంకేతిక పట్టణ ప్రాంత మరియు పునరుత్పత్తి శక్తి వనరుల అభివృద్ధికి ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో రెండు దేశాల అధికారులు సంతకాలు చేశారు.

## డెక్ ల్యాండింగ్ క్లబ్‌లో భారత్‌కు చోటు

తేలికపాటి యుద్ధ విమానాలను నౌకల ఉపరితలంపై నిలిపే (డెక్ ల్యాండింగ్) సామర్థ్యం సాధించడంలో అమెరికా, ఐరోపా, రష్యా, చైనాల సరసన భారత్ చేరింది. బెంగుళూరులోని హిందుస్థాన్ ఏరోనాటికల్ సంస్థ తయారు చేసిన LCA నేవల్ ప్రోటో టైప్ యుద్ధ విమానాల్ని గోవాలో పరీక్షించారు.

## ఆసియా చెస్ ఛాంప్ భారత్

ఆసియా దేశాల చెస్ కప్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లో భారత అమ్మాయిలు సత్తా చాటారు. మహిళల విభాగంలో స్వర్ణం సహా మూడు పతకాలు సాధించారు. తెలుగమ్మాయి ద్రోణవల్లి హారిక, తానియా సచ్‌దేవ్, పద్మిని రావత్, సౌమ్య, కులకర్ణిలతో కూడి మహిళల జట్టు ఇరాన్‌లో జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ బ్లిట్జ్‌లో బంగారు పతకం, ర్యాపిడ్‌లో రజతం, క్లాసికల్‌లో కాంస్యం సొంతం చేసుకుంది.

## బెర్లిన్‌లో క్రెడాయ్ సదస్సు

భారత్ మూస పద్ధతులకు స్వస్తి పలికి ఆధునికతవైపు పరుగు పెడుతున్నదని, భారత నిర్మాణ రంగ సంస్థలు బెర్లిన్‌లో అంతర్జాతీయ సదస్సును నిర్వహించడమే ఇందుకు నిదర్శనమని జర్మనీలో భారత రాయబారి అన్నారు. బెర్లిన్‌లోని ఇంటర్ కాంటినెంటర్ హోటల్‌లో క్రెడాయ్ నాట్ కాన్-18వ సదస్సు జరిగింది. 115 కంపెనీలు ఈ సదస్సుకు హాజరయ్యాయి.

## భారత్ సుంకాలు పెంపు

ఈమధ్య కాలంలో అమెరికా దిగుమతి సుంకాలు భారీగా పెంచి వాణిజ్య యుద్ధ భయానికి తెర లేపిందన్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో అమెరికా నుంచి దిగుమతి అయ్యే కొన్ని వస్తువులపై భారత్ కూడా సుంకాలు పెంచింది. ఈ పెరిగిన సుంకాలు 2018 సెప్టెంబరు 18వ తేదీ నుండి అమలులోకి వస్తాయి.

## ఇండియా, కజకిస్తాన్‌ల మధ్య ఒప్పందం

భారత విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ కజకిస్తాన్‌లో పర్యటించారు. ఈ పర్యటనలో ఆరోగ్యం, టూరిజం, రక్షణ మరియు భద్రత అంశాలపై ఈ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందం కుదిరింది.

# జులై - 2018

## వారసత్వ కట్టడాల జాబితాలో ముంబాయి

భారత్‌కు చెందిన అపురూప వారసత్వ సంపదకు ప్రతీకలుగా నిలిచి రెండు రకాల విశిష్ట నిర్మాణ శైలులను ప్రతిబింబించే ముంబాయిలోని కొన్ని భవన సముదాయాలు యునెస్కో జాబితాలోకి సగర్వంగా చేరిపోయాయి. అత్యంత అపురూపమైన పురాతనమైన విక్టోరియన్ గోథిక్, ఆర్ట్‌డెకో, వాస్తు నిర్మాణ శైలులకు ప్రతిబింబాలుగా నిలిచిన సముదాయాన్ని యునెస్కో గుర్తించింది.

## భారత్‌కు 35వ ర్యాంక్

గ్లోబల్ రియల్ ఎస్టేట్ ట్రాన్స్‌పరెన్సీ ఇండెక్స్-2018లో భారత్‌కు 35వ ర్యాంకు వచ్చింది. 100 దేశాలతో రూపొందించిన ఈ జాబితాలో యునైటెడ్ కింగ్‌డమ్‌కు ప్రథమస్థానం లభించింది. చివరి స్థానంలో వెనిజులా ఉంది. రెండు, మూడు స్థానాలలో ఆస్ట్రేలియా, అమెరికాలు కలవు

## స్విస్ ఖాతాలో భారత్‌కు 73వ స్థానం

2017వ సంవత్సరంలో వివిధ దేశాల పౌరులు జమచేసిన సొమ్ము ఆధారంగా జరిపిన విశ్లేషణలో భారత్‌కు 73వ స్థానం లభించింది. 2016వ సంవత్సరంతో పోలిస్తే 50 శాతం ఎక్కువగా ఉందని సర్వే వెల్లడించింది. స్విస్ ఖాతాల విషయంలో బ్రిటన్‌కు ప్రథమస్థానం, అమెరికాకు రెండవ స్థానం లభించింది.

## ఓయూకు ఇండియా టుడే టాప్ ర్యాకింగ్

వందేళ్ళ చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్శిటీ దేశంలోని అత్యుత్తమ వర్శిటీల్లో ఒకటి అని మరోసారి నిరూపితమైంది. ఇండియాటుడే సంస్థ మార్కెటింగ్ అండ్ డెవలప్‌మెంట్ రీసెర్చ్ అసోసియేషన్ సహకారంతో నిర్వహించిన అత్యుత్తమ విద్యాసంస్థల జాబితాలో ఓయూ దేశంలోనే నాలుగో స్థానంలో నిలిచింది.

## ఎయిర్ ఇండియా సైట్‌లో తైవాన్ పేరు మార్పు

ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా (AI) కీలక నిర్ణయం తీసుకుంది. తైవాన్ (రిపబ్లిక్ ఆఫ్ చైనా) పేరును తమ అధికారిక వెబ్‌సైట్‌లో చైనీస్ తైపీగా మార్చు చేసింది. సింగపూర్, జపాన్, కెనడా విమానయాన సంస్థలు ఇప్పటికీ తైవాన్‌గానే తమ వెబ్‌సైట్లలో పేర్కొంటున్నాయి.

## మలేషియా ప్రధానితో జకీర్ నాయక్ భేటీ

భారత్‌కు చెందిన వివాదాస్పద మత ప్రబోధకుడు జకీర్ నాయక్ మలేషియా ప్రధాని మహతీర్ మహ్మద్‌ను కలిసారు. ఉగ్రవాద కార్యకలాపాలు, మనీ లాండరింగ్ సంబంధించిన కేసులు ఉండటంతో ఆయన్ను అప్పగించాలని మలేషియా ప్రభుత్వాన్ని భారత్ కోరింది.

## నోయిడాలో మొబైల్ ఫోన్ల తయారీ యూనిట్

మేకిన్ ఇండియా పథకంతో భారతదేశం ప్రపంచంలోనే రెండవ మొబైల్ ఫోన్ల తయారీదారుగా మారిందని ప్రధాని అన్నారు. ఈ ఫ్యాక్టరీని దక్షిణ కొరియా కంపెనీ సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ వారు నిర్మించారు.

## అగ్రగామి భారత్

IT సేవల ఎగుమతుల్లో అగ్రస్థానంలో నిలిచి వరుసగా రెండవ సారి ప్రపంచంలో 57వ స్థానంలో నిలిచింది. భారత్ అత్యంత సృజనాత్మక ఆర్థిక వ్యవస్థగా మారింది. ఈ సర్వేని ప్రతి సంవత్సరం కార్నెల్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తుంది. ప్రపంచ స్థాయిలో 126 దేశాల్లో సర్వే నిర్వహించారు. 2018 ర్యాంకుల్లో స్విట్జర్లాండ్‌కు తొలిస్థానం, తర్వాతి స్థానాల్లో నెదర్లాండ్స్, స్వీడన్, యుకె, సింగపూర్, ఫిన్‌ల్యాండ్, డెన్మార్క్, జర్మనీ, ఐర్లాండ్ దేశాలు కలవు.

## 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ భారత్

ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం ప్రపంచంలో ఆరో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టీ అమలు కారణంగా కుంటుపడిన దేశ ఆర్థిక వ్యవస్థ ఆ తర్వాత ఉత్పత్తి రంగంలో పెట్టుబడులు భారీగా పెరగడం, వినియోగ వస్తువుల కొనుగోళ్ళు ఊపందుకోవడంతో ఆర్థిక వ్యవస్థ పుంజుకోవడానికి దోహదపడిందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. మొదటి స్థానంలో అమెరికా, తర్వాత స్థానాల్లో చైనా, జపాన్, జర్మనీలు కలవు. ఫ్రాన్స్ 7వ స్థానంలో కలదు.

## ఫోర్బ్స్ జాబితాలో భారతీయ మహిళలు

స్వీయ ప్రతిభతో అమెరికాలో అత్యధిక సంపద ఆర్జించిన 60 మంది మహిళల్లో భారతీయ మూలాలున్న మహిళలకు చోటు లభించింది. ఈ జాబితాలో అగ్రస్థానంలో రియాలిటీ టీవీ స్టార్ ఔత్సాహిక వ్యాపారవేత్త కైలీ జెన్నర్ అగ్రస్థానం పొందారు. సాంకేతిక నిపుణురాలు జయశ్రీ ఉల్లాల్, నీరాజా సేథిలు అగ్రస్థానంలో నిలిచారు.

## అమెరికాతో 2+2 చర్చలు

అమెరికాలో ప్రతిపాదిత 2+2 చర్చలు సెప్టెంబరు (2018) మొదటి వారంలో జరుగుతాయని భారత రక్షణ శాఖా మంత్రి వెల్లడించారు. వ్యూహాత్మక రక్షణ సహకారాన్ని బలోపేతం చేసుకోవడమే ఈ చర్చల అజెండా అని చెప్పారు.

## ఇండియా, దక్షిణ కొరియా మధ్య 5 ఒప్పందాలు

ఇండియా మరియు దక్షిణ కొరియా దేశాల మధ్య 5 ఒప్పందాలు కుదిరాయి. వాటిలో శాస్త్ర సాంకేతిక, ఆర్థిక, రాజకీయ విషయాలలో ఒప్పందాలు కుదిరాయి. ఈ ఒప్పందాలు ఢిల్లీలో జరిగాయి.

## బహ్రెయిన్‌లో భారత దౌత్య కార్యాలయం

బహ్రెయిన్‌లో భారతీయ దౌత్య కార్యాలయ నూతన సముదాయాన్ని విదేశాంగ వ్యవహారాల శాఖా మంత్రి సుష్మా స్వరాజ్ ప్రారంభించారు. దీని వలన భారత్ - బహ్రెయిన్‌ల మధ్య మంచి సంబంధాలు ఏర్పాటు అవుతాయని ఆమె అన్నారు.

## మలేషియా నుండి ఇసుక దిగుమతి

దేశీయంగా ఉన్న ఇసుక కొరతను అధిగమించేందుకు కర్ణాటక ప్రభుత్వం మలేషియా నుండి ఇసుకను దిగుమతి చేసుకుంటుంది. అదేవిధంగా తమిళనాడుకు సైతం అదే విధానం అవలంబిస్తుంది. కర్ణాటకలో వార్షిక డిమాండ్ 50 మిలియన్ టన్నుల వరకు ఉంటుంది.

## గదర్ పార్టీ 105వ వార్షికోత్సవం

భారతదేశ స్వాతంత్ర్యం కోసం సాయుధ పోరుబాటను ఎంచుకున్న గదర్ పార్టీ 105వ వ్యవస్థాపక దినోత్సవం అమెరికాలో జరిగింది. 1913వ సంవత్సరంలో ఓరెగాన్ రాష్ట్రంలోని ఎస్టోనియా పట్టణంలో గదర్ పార్టీ ఏర్పడింది.

## అమెరికా నిఘా డ్రోన్ భారత్‌కు అమ్మకం

అమెరికా నిఘా డ్రోన్‌ను తయారు చేసి భారత సైన్యానికి అమ్మింది. ఈ డ్రోన్ శత్రువులను కనిపెట్టి సమాచారాన్ని చేరవేస్తుందని, దీన్ని నాటో రక్షణ దళం తయారు చేసినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. ఈ డ్రోన్ విమానంలా ఉంటుందని, అత్యున్నత సాంకేతిక విధానంతో తయారు చేసినట్లు తెలిపారు.

## ఇండియా, జపాన్‌ల మధ్య 4వ మేరిటైమ్ ఎఫైర్స్

4వ మేరిటైమ్ ఎఫైర్స్ ఇండియా, జపాన్ దేశాల మధ్య జరిగింది. ఈ ఎఫైర్స్ డైలగ్స్ న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో ఇండో-పసిఫిక్, ప్రాంతీయ మరియు మేరిటైమ్ భద్రత అంశాలపై చర్చలు జరిగాయి.

## ఇండియా - అమెరికా డిఫెన్స్ మీటింగ్

ఇండియా, అమెరికా దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు జరిగాయి. 7వ డిఫెన్స్ టెక్నాలజీ మరియు ట్రేడ్ మీటింగ్ రెండు దేశాల మధ్య న్యూఢిల్లీలో జరిగింది. ఈ సదస్సులు సంవత్సరానికి రెండు సార్లు జరుగుతాయి.

## ఇండియా, ఘనా దేశాల మధ్య రెండు ఒప్పందాలు

ఇండియా, ఘనా దేశాల మధ్య రెండు ద్వైపాక్షిక ఒప్పందాలు జరిగాయి. సాంస్కృతిక, ఆర్థిక రంగాలలో రెండు దేశాలు పరస్పరం సహకరించుకోవాలని సూచించారు.

## ర్వెరూ గ్రామానికి 200 గోవుల బహూకరణ

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆఫ్రికా దేశాల్లో ర్వాండా ఒక దేశం. ఈ దేశంలో భారత్, చైనా అగ్రనేతలు సుడిగాలి పర్యటనలు చేశారు. ర్వాండాను సందర్శించిన తొలి ప్రధాని మోదీ కాగా, తొలి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్. మోదీ తన పర్యటనలో ర్వెరూ అనే ఆదర్శ గ్రామానికి 200 గోవులను బహూకరించారు.

## స్టడీ ఇన్ ఇండియా పథకం

యుద్ధంతో అట్టుడికిపోయే సిరియా దేశానికి చెందిన దాదాపు 500 మంది విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో స్టడీ ఇన్ ఇండియా పథకాన్ని భారత ప్రభుత్వం ప్రారంభించిందని అభివృద్ధి సహకార అధికారులు తెలిపారు.

## ఉగాండాతో భారత్‌కు నాలుగు ఒప్పందాలు

భారతదేశం ఉగాండాతో 4 ఒప్పందాలు కుదుర్చుకుంది. అవి రక్షణ, సాంస్కృతిక, ఆర్థిక, విదేశీ వ్యవహారాల విషయంలో రెండు దేశాల మధ్య ఒప్పందాలు కుదిరాయి.

## రువాండాతో భారత్‌కు 8 ఒప్పందాలు

భారత్, రువాండాల మధ్య 8 ఒప్పందాలు కుదిరాయి. భారత ప్రధానమంత్రి, రువాండా అధ్యక్షుని మధ్య పరస్పరం అంగీకారం కుదిరింది. రక్షణ, వాణిజ్య, వ్యవసాయం, లెదర్ మరియు పాల ఉత్పత్తుల ఉత్పత్తిపై రెండు దేశాలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

## నల్లమలలో శ్రీలంక పాము

శ్రీలంక, లక్షదీవుల్లో మాత్రమే కనిపించే శ్రీలంక ఫ్లైయింగ్ స్నేక్‌ను శ్రీశైలం సమీపంలోని నల్లమల అడవుల్లో గుర్తించారు. ఈ జాతి పాములను రాష్ట్రంలో గుర్తించడం ఇది రెండవ సారి.

## కంపాలాలో పటేల్ విగ్రహం

ఉగాండా పర్యటనలో ఉన్న నరేంద్ర మోదీ ఆ దేశాధ్యక్షుడు యొవెరి ముసెవెనితో కలిసి భారత మొదటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని కంపాలాలో ఆవిష్కరించి ప్రసంగించారు. భారతీయులు ఇరుదేశాల ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో శక్తివంతం అయిన పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.

## భారత్, ఆఫ్రికా దేశాల బంధానికి 10 సూత్రాలు

భారత్, ఆఫ్రికా దేశాల బంధం బలోపేతం కావడానికి ప్రధాని నరేంద్ర మోదీ 10 మార్గదర్శక సూత్రాలను ప్రతిపాదించారు. ఉగాండా పర్యటనలో భాగంగా ఆ దేశ పార్లమెంట్‌లో ఈమేరకు ప్రసంగించారు.

## ఎయిర్‌పోర్టులో ట్రాన్సిట్ వీసా అవసరం లేదు

భారతీయులు ఇకపై ఫ్రాన్స్‌లోని ఏ అంతర్జాతీయ విమానాశ్రయంలో అయినా ట్రాన్సిట్ వీసా లేకుండానే భారత పాస్‌పోర్టు ఉన్న వ్యక్తులు ప్రయాణించేందుకు వీలవుతుంది. 2018 జులై 23వ తేదీ నుండి భారతీయ పాస్‌పోర్టు కలిగి ఉన్న అభ్యర్థులు ఎయిర్ ట్రాన్సిట్ వీసాను పొందనవసరంలేదని ఫ్రాన్స్‌లోని ఏ అంతర్జాతీయ విమానాశ్రయానికైనా వెళ్లవచ్చని భారత్‌లోని ఫ్రాన్స్ రాయబారి వెల్లడించారు.

## 19వ కార్గిల్ విజయ్ దివస్

న్యూఢిల్లీలో 19వ కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకున్నారు. 1999వ సంవత్సరంలో ఇండియాకు-పాకిస్తాన్‌కు జరిగిన యుద్ధం కార్గిల్ ప్రాంతంలో జరిగింది.

### జూన్-2018

## పొగరాయుళ్లలో భారత్‌కు రెండో స్థానం

పొగరాయుళ్ల సంఖ్యలో భారత్ రెండో స్థానంలో ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. భారత్‌లో 10.6 కోట్ల మంది పొగ తాగుతున్నట్లు వెల్లడించింది. పొగరాయుళ్ల సంఖ్యలో చైనా మొదటిస్థానంలోనూ, ఇండోనేషియా మూడో స్థానంలో కలవు.

## భూగర్భ జలశోకంలో భారత్‌కు 4వ స్థానం

భారత్‌లో విచ్చలవిడిగా భూగర్భజలాలను తోడేస్తున్నారని వాటర్ ఎయిడ్ అనే సంస్థ నిర్వహించిన అధ్యయనంలో తేలింది. భూగర్భ జలశోకంలో భారత్ నాలుగవ స్థానంలో ఉంది. చైనా, అమెరికాలను మించి భారత్ ఉంది.

## ఈ-చెత్తలో భారత్‌కు అయిదవ స్థానం

ఈ-చెత్త (ఎలక్ట్రానిక్ చెత్త)ను అధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశాల్లో భారత్‌కు 5వ స్థానం లభించింది. జాబితాలో చైనా మొదటి స్థానంలో ఉండగా, జపాన్, జర్మనీలు తర్వాతి స్థానాల్లో కలవు. ఈ విషయాన్ని జూన్ 5వ తేదీన పర్యావరణ దినోత్సవం సందర్భంగా అసోచామ్ ఈ వివరాలు వెల్లడించింది.

## ప్రపంచ శాంతి సూచీ

ప్రపంచా శాంతి సూచీ-2018లో భారత్‌కు 136వ స్థానం లభించింది. మొదటి మూడు స్థానాల్లో ఐస్‌లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా దేశాలు కలవు. ఈ సూచీలో 163 దేశాలు పాల్గొన్నాయి. సిరియా శాంతిలేని దేశంగా చివరి స్థానం పొందింది. చివరి నుండి రెండవ స్థానంలో ఆఫ్ఘనిస్తాన్ కలదు.

## మలబార్ సైనిక విన్యాసాలు

అమెరికా, భారత్, జపాన్‌ల సంయుక్త సైనిక యుద్ధ విన్యాసాలు మలబార్ ఎక్సర్‌సైజ్‌ను అమెరికాలో తొలిసారిగా నిర్వహించనున్నారు. ఈ విన్యాసాల్లో భారత తూర్పు నౌకాదళానికి చెందిన యుద్ధ నౌకలు ఐఎన్ఎస్ సహ్యాద్రి, ఐఎన్ఎస్ శక్తి, ఐఎన్ఎస్ కమోర్తా పాల్గొననున్నాయి.

## ఇస్లామాబాద్‌లో నిమ్రానా డైలాగ్

భారత్ - పాకిస్తాన్‌ల మధ్య అనధికార రాయబార విధానం పునరుద్ధరణకు భారత ప్రతినిధుల బృందం పాకిస్తాన్‌లో పర్యటించింది. ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో ఇస్లామాబాద్ నిమ్రాన్ డైలాగ్ చర్చలు జరిగాయి.

## భారత్‌కు 113వ ర్యాంకు

ప్రపంచ బాల్య సూచీ 2018 సంవత్సరంలో భారత్ 113వ స్థానంలో నిలిచింది. 2017 సంవత్సరంలో 116వ ర్యాంకు వచ్చింది. అయితే పౌష్టికాహారం, శిశు మరణాలు, బాల కార్మికులు వంటి అంశాలు భారత్‌లో తీవ్ర సమస్యలుగా పరిణమించాయని గ్లోబల్ ఛైల్డ్ రైట్స్ గ్రూప్ తెలిపింది.

## భారత్‌కు రెండో స్థానం

అమెరికాలో ప్రస్తుతం 1,86,000 మంది భారత విద్యార్థులు చదువుతున్నారు. అమెరికాకు విదేశీ విద్యార్థులను పంపుతున్న రెండో అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. మొదటి స్థానంలో చైనా ఉందని అమెరికా కాన్సుల్ క్రెయిగ్ హాల్ చెప్పారు.

## గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఇండెక్స్

2018 సంవత్సరానికి గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఇండెక్స్ ర్యాంకులు ప్రకటించింది. ఈ ర్యాంకులలో భారత్‌కు 177వ ర్యాంకు వచ్చింది. మొత్తం 180 దేశాలు ఈ ఇండెక్స్‌లో పాల్గొన్నాయి. మొదటి స్థానంలో స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ మరియు డెన్మార్క్‌లు తరువాతి స్థానాల్లో కలవు.

## భారత్‌కు డ్రోన్ల ఎగుమతి

భారతదేశానికి ఎగుమతి కావల్సిన 22 ప్రిడేటర్ గార్డియన్ డ్రోన్లకు సంబంధించిన లైసెన్సును అమెరికా విదేశాంగ శాఖ జారీ చేసింది. DSP-5 తరగతికి చెంది ఈ లైసెన్సుతో అంతర్జాతీయ ఆయుధాల సరఫరా నియంత్రణకులోబడి మన దేశానికి సైనిక హార్డ్‌వేర్ శాశ్వత ప్రాతిపదికన ఎగుమతి అవుతుంది.

## ఇండో-బంగ్లాల మధ్య లేజర్ గోడ

చొరబాటుదార్లను నిరోధించేందుకు భారత్, బంగ్లాదేశ్ సరిహద్దులోని నదీతీరంలోని ప్రాంతాల్లో చొరబాట్లకు అవకాశం ఉండే ప్రదేశంలో లేజర్ గోడను ఏర్పాటు చేయాలని సరిహద్దు భద్రతాదళం యోచిస్తుందని అధికార వర్గాలు తెలియజేశాయి.

## నేపాల్‌కు 33 కోట్ల గ్రాంట్ ఇచ్చిన భారత్

భారతదేశం నేపాల్‌కు 33 కోట్ల రూపాయల గ్రాంటు ఇచ్చింది. నేపాల్‌లో రోడ్ల నిర్మాణం చేపట్టడం కోసం ఈ గ్రాంట్ ఇచ్చినట్లు భారత ప్రభుత్వం తెలియజేసింది.

## కాశ్మీర్‌పై నివేదిక విడుదల చేసిన UNO

జమ్ముకాశ్మీర్, పాకిస్తాన్ అడ్మినిస్టర్డ్ (పాక్ ఆక్రమిత) కాశ్మీర్‌లపై UNO ఓ నివేదిక విడుదల చేసింది. కాశ్మీర్‌లో మానవ హక్కుల ఉల్లంఘనలకు ఎదురవుతున్న సవాళ్లని యుఎన్ ఆఫీస్ ఆఫ్ ది హై కమీషనర్ ఆఫ్ హ్యూమన్‌రైట్స్ (UNHRC) తన నివేదికలో తెలిపింది. 2016 నుంచి జమ్ముకాశ్మీర్‌లో చెలరేగిన ఆందోళనలు, భద్రతా దళాల చర్యలను పరిగణనలోకి తీసుకొని ఈ నివేదిక రూపొందించింది.

## VHP, భజరంగ్ దళ్ తీవ్రవాద సంస్థలు

విశ్వ హిందూ పరిషత్ (VHP), భజరంగ్ దళ్‌ను తీవ్రవాద మత సంస్థలుగా అమెరికా గూఢచర్య సంస్థ (CIA) అభివర్ణించింది. ప్రతి సంవత్సరం ప్రచురించే వరల్డ్ ఫ్యాక్ట్ బుక్‌లో ఈమేరకు పేర్కొంది. VHP, భజరంగ్‌దళ్‌తో పాటు మరికొన్ని సంస్థలను కూడా రాజకీయ ఒత్తిడి బృందాలు, నేతలు శీర్షిక క్రింద సి.ఐ.ఎ. ప్రస్తావించింది.

## రాణి జన్మదిన పురస్కారాలు

బ్రిటన్‌లోని 33 మంది ప్రవాస భారతీయులకు మహారాణి ఎలిజబెత్-2 జన్మదిన పురస్కారాలు లభించాయి. వారిలో రాజకుటుంబ వైద్యుడు సత్యజిత్ భట్టాచార్య ఉన్నారు. ఆయనకు లెఫ్టినెంట్ ఆఫ్ ద రాయల్ విక్టోరియన్ ఆర్డర్ పురస్కారం లభించింది.

## ఇండియా INC టాప్-100

ఇండియా INC టాప్-100 జాబితాలో NRI వ్యాపారవేత్త, యూనివర్శిటీ ఆఫ్ బర్మింగ్ హామ్ ఛాన్స్‌లర్ లార్డ్ కరణ్ బిలిమోరియాకు చోటు దక్కింది. ఈ మేరకు UK-India వీక్ 2018లో భాగంగా ఇండియా INC టాప్ 100 పేరుతో భారత్ - బ్రిటన్ బంధాలను ప్రభావితం చేసిన వారి జాబితాను విడుదల చేసింది.

## భారత తొలి రోబోటిక్ టెలిస్కోపు ప్రారంభం

భారత తొలి రోబోటిక్ టెలిస్కోపు తన సేవలను ప్రారంభించింది. ఆకాశంలో ప్రకాశవంతమైన ఖగోళ వస్తువుల వైపునకు తన దృష్టిని మళ్ళించింది. ఇండియన్ ఆస్ట్రోనామికల్ అబ్జర్వేటర్ అనే టెలిస్కోపును లద్దాఖ్‌లో ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్టులో అమెరికా, బ్రిటన్, జపాన్, జర్మనీ, తైవాన్, ఇజ్రాయిల్ దేశాల శాస్త్రవేత్తలు కూడా భాగస్వామ్యం వహించారు.

## మంగోలియాలో తొలి చమురు శుద్ధి కర్మాగారం

తమ దేశంలో తొలి చమురు శుద్ధి కర్మాగారానికి మంగోలియా 2018 జూన్ నెలలో శంకుస్థాపన చేసింది. భారత్ అందిస్తోన్న రూ. 6.7 వేల కోట్ల రుణ సాయంతో ఈ కర్మాగార నిర్మాణాన్ని మంగోలియా తలపెట్టింది. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి భారత హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అతిథిగా హాజరయ్యారు.

## ఇండోర్, భూపాల్ టాప్

స్వచ్ఛ సర్వేక్షణ్-2018 ర్యాంకుల్లో ఇండోర్, భోపాల్ నగరాలు తొలి రెండు ర్యాంకుల్లో ఉన్నవి. కేంద్ర పాలిత ప్రాంతం అయిన చండీగఢ్ మూడో ర్యాంకు సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం వరుసగా 5, 6, 7 స్థానాల్లో నిలిచాయి.

## భారత్‌లో సీషెల్స్ ఆరు ఒప్పందాలు

భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన సీషెల్స్ అధ్యక్షుడు డేనీ ఫార్ వివిన్న రంగాల్లో భారత్‌తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తన పర్యటనలో సీషెల్స్ అధ్యక్షుడు భారత్‌తో ఆరు ఒప్పందాలను కుదుర్చుకున్నారు.

## సీషెల్స్‌కు భారత్ రుణ సాయం

సీషెల్స్‌లో మిలటరీ మౌలిక వసతుల అభివృద్ధి కోసం భారత్ 10 కోట్ల డాలర్ల రుణం ఇచ్చేందుకు అంగీకరించింది. దీనితో సీషెల్స్‌లోని అసంప్షన్ ద్వీపంలో నౌకాదళ కేంద్రంను ఏర్పాటు చేయనుంది.

### 4500 క్షిపణుల కొనుగోలుకు ఒప్పందం

ఇజ్రాయిల్‌లో దాదాపు 4500 స్పైక్ యాంటీ టాంక్ గైడెడ్ మిస్సైల్స్‌ను 500 మిలియన్ల డాలర్లకు కొనుగోలు చేసే ఒప్పందాన్ని భారత్ కుదుర్చుకుంది. ద్వైపాక్షిక రక్షణ సహకారంపై వార్షిక వర్కింగ్ గ్రూపు చర్చలకు ఇజ్రాయిల్ రక్షణ శాఖ కార్యదర్శి ఢిల్లీకి వచ్చారు.

### భారతీయ సంతతి మహిళ

అమెరికా ప్రతినిధుల సభలో భారత సంతతికి చెందిన అరుణ మిల్లర్ చేరారు. ఈమె మేరీల్యాండ్ నుంచి సెనేట్‌కు ఎంపికయ్యారు. డెవిడ్ ట్రోన్‌పై విజయం సాధించారు.

### మౌంట్ ఎల్‌బ్రస్ అధిరోహించిన బాలిక

రష్యాలోని అత్యంత ఎత్తయిన పర్వతం మౌంట్ ఎల్‌బ్రస్‌ను విశాఖ నగరానికి చెందిన కామ్యా కార్తికేయన్, ఆమె తల్లి లావణ్య, తండ్రి కార్తికేయన్ అధిరోహించారు. ఈ పర్వతం ఎత్తు 18,510 అడుగులు. ఈ పర్వతాన్ని చేరుకొని రికార్డు సృష్టించారు.

### ప్రపంచ ఆహార సదస్సు

జర్మనీ రాజధాని బెర్లిన్‌లో ప్రపంచ ఆహార సదస్సు 2018ను నిర్వహించారు. ఈ సదస్సులో తెలంగాణ విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ కేశవులు, MLA రమేష్‌లు పాల్గొన్నారు.

### మహిళలకు అత్యధిక ప్రమాదకరమైన దేశం

థామ్సన్ రాయ్‌టర్స్ ఫౌండేషన్ నిర్వహించిన సర్వే ప్రకారం ప్రపంచంలో మహిళలకు అత్యంత ప్రమాదకరమైన దేశం భారత్. దీని తరువాత సిరియా, సోమాలియా, ఆఫ్ఘానిస్తాన్, సోమాలియా, సౌదీ అరేబియా దేశాలు కలవు.

## మే-2018

### మిషిగాన్ విశ్వవిద్యాలయంతో ఏపీ బిజినెస్ స్కూల్ ఒప్పందం

అమెరికాలోని డియర్ బోర్న్‌లో ఉన్న మిషిగాన్ విశ్వవిద్యాలయంతో వి.ఐ.టి.- ఏ.పీ. స్కూల్ ఆఫ్ బిజినెస్ ఒప్పందం కుదుర్చుకుంది. వి.ఐ.టి. ఉపకులపతి జి.విశ్వనాథన్, మిషిగాన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డేనియెల్ సంతకాలు చేశారు.

### ఐ.బి.ఎం.తో నీతి ఆయోగ్ ఒప్పందం

కృత్రిమ మేధస్సుతో పంట దిగుబడిని ముందుగానే చెప్పగలిగే మోడల్‌ను రూపొందించేందుకు నీతి ఆయోగ్, ఐ.బి.ఎం.తో ఒప్పందం కుదర్చుకుంది. ఈ మోడల్ రూపొందించాక తొలి దశలో అస్సాం, బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లలో అమలు చేస్తారు.

### ఇండియా - శ్రీలంక ఒప్పందం

ఫార్మా రంగంలో ఇండియా, శ్రీలంక ఒప్పందం కుదుర్చుకున్నాయి. రెండు దేశాల మధ్య మందుల ఎగుమతి, దిగుమతులు స్వేచ్ఛగా జరగటానికి ఒక పరస్పర అవగాహనకు వచ్చాయి.

### ఇండియా, పనామా మధ్య ఒప్పందం

ఇండియా, పనామా దేశాల మధ్య రెండు ఒప్పందాలు జరిగాయి. ప్రధానంగా బయోడైవర్సిటీ మరియు నవకల్పన అనే అంశాల మధ్య పరస్పర అవగాహనకు వచ్చాయి.

### భారత్ - మయన్మార్ మధ్య 7 ఒప్పందాలు

భారత్ - మయన్మార్ దేశాల మధ్య ఏడు ఒప్పందాలు కుదిరాయి. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ తెలియజేసారు.

### మయన్మార్‌తో భారత్ ఏడు ఒప్పందాలు

భారత విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ మే 11, 2018న మయన్మార్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా భారత్-మయన్మార్‌ల మధ్య ఏడు ఒప్పందాలు జరిగాయి.

### ఆరోగ్య భద్రతపై నాలుగు రాష్ట్రాల ఒప్పందం

హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, హర్యానా మరియు ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఆరోగ్య భద్రతపై ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ రాష్ట్రాలలో ఒక సంవత్సరానికి ఒక కుటుంబానికి 5 లక్షల రూపాయల వరకు భద్రత కల్పించారు.

### అమెరికాకు ఎగుమతులను తగ్గించనున్న రష్యా

అమెరికా రష్యాల మధ్య మళ్లీ ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభమయింది. అమెరికాకు ఎగుమతులు తగ్గించేలా రష్యా పార్లమెంట్ బిల్లును ఆమోదించింది. చైనా నుండి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచేలా అమెరికా-చైనాల మధ్య తాజా ఒప్పందం కుదిరిన నేపథ్యంలో రష్యా చర్య ప్రాధాన్యతను సంతరించుకుంది.

## భారత్, నెదర్లాండ్స్ పరస్పర సహకారం

6 విభిన్న రంగాల్లో పరస్పర సహకారం కోసం భారత్, నెదర్లాండ్స్‌లు ఒక ఒప్పందానికి వచ్చాయి. వ్యవసాయం, ఆహారశుద్ధి, ఉద్యానవనం, జలవనరుల యాజమాన్యం, రవాణా, జీవశాస్త్రం, ఆరోగ్యం రంగాలలో రెండు దేశాలు సహకరించుకుంటాయి.

## కేంద్రశాఖతో ఉత్తరప్రదేశ్ ఒప్పందం

కేంద్ర ఉమెన్ మరియు చైల్డ్ అభివృద్ధి మంత్రిత్వ శాఖతో ఉత్తర ప్రదేశ్ ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రంలో ఉన్న ఏ ఆధారం లేని స్త్రీలకు ఇళ్ళ నిర్మాణం రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలని నిర్ణయించారు.

## ప్రపంచ బ్యాంకుతో రాజస్థాన్ ఒప్పందం

రాజస్థాన్‌లోని ప్రజా ఆర్థిక విధానం అభివృద్ధి చేయడం కోసం IBRDతో ఆ రాష్ట్రం ఒప్పందం కుదుర్చుకుంది. రాజస్థాన్‌కి USD 21.7 మిలియన్ క్రెడిట్‌ను ఇవ్వడానికి ప్రపంచ బ్యాంకు ఒప్పుకొంది.

### ఏప్రియల్-2018

## సమాచార మార్పిడిలో మూడు దేశాల మధ్య ఒప్పందం

సమాచార మార్పిడి విషయంలో భారత్, బ్రిటన్ మరియు ఉత్తర ఐర్లాండ్ ల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం అంతర్జాతీయ సంబందాలను ప్రోత్సహిస్తుంది.

## అమెరికా నుంచి భారత్ కు తొలి LNG నౌక

అమెరికా నుంచి భారత్ కు తొలిసారి LNG (ద్రవ రూప సహజ వాయువు) నౌక దిగుమతి అయింది. LNG సరఫరా నిమిత్తం అమెరికాతో భారత్ దీర్ఘకాలిక ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

## మొబైల్ ఫోన్ల ఉత్పత్తిలో భారత్ కు రెండో స్థానం

ఫోన్ల ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ కు రెండో స్థానం లభించింది. తొలి స్థానంలో చైనా ఉంది అని ఇండియన్ సెల్యూలర్ అసోసియేషన్ తెలిపింది. 2019 సంవత్సరం నాటికి 50 కోట్ల ఫోన్ల ఉత్పత్తి జరుగుతుంది.

## ప్రపంచంలో 200 అగ్రశ్రేణి వర్సిటీల్లో భారత్

అత్యుత్తమ స్థాయి విద్యా సంస్థలను రూపోందించుకోవడంలో మన దేశం భారీ కసరత్తు చేసింది. ప్రపంచంలో 200 అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల్లో మన దేశానికి చెందినవి. ఢిల్లీ IIT ఢిల్లీ విశ్వవిద్యాలయాలు మాత్రమే ఉన్నవి. అమెరికా మొదటిస్థానం బ్రిటన్ రెండవ స్థానం, జర్మనీ మూడవ స్థానంలో ఉంది అని అసోచామ్ - మెస్ ఇనిస్టిట్యూట్ నివేదిక వెల్లడించింది.

## గ్లోబల్ స్టార్ట్ అప్ ఎకో సిస్టంలో భారత్ కు 37వ ర్యాంకు

స్టార్ట్ అప్ బ్లింక్ రిపోర్టు ప్రకారం గ్లోబల్ స్టార్ట్ అఫ్ ఎకో సిస్టమ్ లో 125 దేశాలు పాల్గొనగా భారత్ కు 37వ ర్యాంకు వచ్చింది. దీనిలో మొదటి స్థానంలో USA రెండవ స్థానంలో బ్రిటన్ దేశాలు కలవు.

## న్యూఢిల్లీలో 9వ భారత్, జపాన్ మరియు US సదస్సు

9వ భారత్, జపాన్, మరియు US దేశాల సదస్సు న్యూఢిల్లీలో జరిగింది. ఈ సదస్సులో ప్రాంతీయ, ప్రపంచీకరణ విషయాలను పరస్పరం చర్చిస్తారు. అదే విధంగా ఉగ్రవాదం వలన వచ్చే నష్టాలను కూడా చర్చించడం జరుగుతుంది.

## భారత్ - బంగ్లాదేశ్ ల నడుమ గొట్టపు మార్గం

బంగ్లాదేశ్ కు భారత్ నుంచి ఏటా పది లక్షల టన్నుల డీజిల్ ఎగుమతికి మార్గం సుగమం కానుంది. సుమారు 130 కిలో మీటర్లు చమూరు గొట్టపు మార్గం ఏర్పాటు సహా 6 ఒప్పందాలపై ఉభయ దేశాలు సంతకాలు చేశాయి.

## ఆర్థిక స్వేచ్ఛ 2018 ఇండెక్స్ ప్రకారం భారత్ ర్యాంక్ 130

ఆర్థిక స్వేచ్ఛ 2018 ఇండెక్స్ ప్రకారం భారత్ కు 130 వ ర్యాంకు వచ్చింది. మొదటి అయిదు స్థానాల్లో హాంకాంగ్, సింగపూర్, న్యూజిలాండ్, స్విట్జర్లాండ్ మరియు ఆస్ట్రేలియాలు ఉన్నవి.

## భారత్ మరియు UKల మధ్య 10 ఒప్పందాలు

భారత్ మరియు UK దేశాల మధ్య 10 ఒప్పందాలు జరిగాయి. నైపుణ్య అభివృద్ధి, నీటిశుద్ధి వంటి అంశాలపై ఒప్పందాలు జరిగాయి.

## ఖట్మండ్‌లో ఇండియా - నేపాల్ మీటింగ్

ఇండియా - నేపాల్ మీటింగ్ ఖట్మండ్‌లో జరిగింది. రెండు దేశాల మధ్య వ్యాపారా మరియు పెట్టుబడులు అనే అంశంపై చర్చలు జరిగినవి.

### మార్చి-2018

## FACE BOOK వాడకంలో ఇండియాకు 47వ ర్యాంకు

Economist Intelligence Unit (ELU) ఇంటర్నెట్ ద్వారా ఫేస్ బుక్ వినియోగంలో 86 దేశాలను పరిశీలించగా ఇండియాకు 47వ ర్యాంకు వచ్చింది. FACE BOOK వాడకంలో స్వీడన్ మొదటి స్థానం, సింగపూర్ రెండవ స్థానం, మూడవ స్థానంలో అమెరికా ఉన్నాయి.

## భారత్, జోర్డన్ దేశాలు 12 అంశాలపై ఒప్పందం

భారత్, జోర్డన్ దేశాలు 12 అంశాలపై ఒప్పందం కుదుర్చుకున్నాయి. రక్షణ, ఆరోగ్యం, సాంస్కృతిక విభాగాలపై ముఖ్యంగా దృష్టి సారించాయి. ఈ ఒప్పందాలపై నరేంద్రమోదీ మరియు అబ్దుల్లా II బిన్ ఆల్ హుస్సేన్ లు 2018 మార్చి 1వ తేదీన సంతకాలు చేశారు. ఈ సమావేశం ఢిల్లీలో జరిగింది.

## తుర్క్ మెనిస్తాన్ నుండి ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్, ఇండియా దేశాలకు గ్యాస్ పైప్ లైన్

దక్షిణాసియా ఇంధన సమస్యలను తీర్చే ప్రపంచంలోనే రెండో అతిపెద్ద సహజవాయువు విశ్లేష కేంద్రమైన తుర్క్ మెనిస్తాన్ నుండి ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్,భారత్ లకు గ్యాస్ సరఫరా చేసే అతి పెద్ద గ్యాస్ పైప్ లైన్ ప్రారంభం అయింది.

## మయన్మార్ సరిహద్దు భద్రతలో భారత్ తో ఒప్పందం

మయన్మార్ సరిహద్దు భద్రతలో భారత్ తో ఒప్పందం కుదుర్చుకుంది. రెండు దేశాల మధ్య 16 కి//మీ వరకు ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రజలు ప్రయాణించవచ్చును రెండు దేశాల మధ్య ఆర్థిక, సాంఘిక విషయాలలో పరస్పర అవగాహనకు వచ్చాయి.

## ఇండియా, ఇజ్రాయిల్ సంబంధాలు

కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వశాఖ మంత్రి జితేంద్రసింగ్ సోషల్ మీడియా "నమస్తే షోలోమ్" మ్యాగ్జిన్ ద్వారా భరత్, ఇజ్రాయిల్ సంబంధాలను ప్రారంభించారు.

## ప్రపంచ మిలటరీ ర్యాకింగ్ లో ఇండియాకు 4వ స్థానం

గ్లోబల్ మిలటరీ ఇండెక్స్ ప్రకారం భారత్ కు నాలుగో స్థానం లభించింది. ఈ ఇండెక్స్ లో మొత్తం 133 దేశాలు పాల్గొనగా భారత్ కు 4వ స్థానం, మొదటి మూడు స్థానాలో అమెరికా, రష్యా, చైనా దేశాలు కలవు.

## ఇండో - ఫ్రెంచ్ సంబంధాల్లో కొత్తశకం - 14 అంశాల్లో ఒప్పందం

దక్షిణాసియాలో మిగతా దేశాల కన్నా భారత్ కే తాము అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రన్ చెప్పారు. భారత్ తమకు బలమైన భాగస్వామి అని అన్నారు. ఢిల్లీలో మక్రాన్, మోదీలు సమావేశం అయినారు. ఈ సమావేశంలో 14 ఒప్పందాలపై సంతకాలు చేశారు.

## అండమాన్ లో మొదటి బహుళజాతి ఎక్సర్ సైజ్

మొదటి బహుళ జాతి ఎక్సర్ సైజ్ MILES - 18 పేరుతో అండమాన్ లో జరిగింది. 11 నావెల్ షిప్స్ 8 దేశాలతో పాటు భారత్ 9 షిప్స్ తో 3 రోజుల పాటు ఈ ఎక్సర్ సైజ్ లో పాల్గొంది.

## శ్రీలంక, బంగ్లాదేశ్ అధ్యక్షులతో మోదీ భేటీ

ప్రధాని నరేంద్రమోదీ శ్రీలంక అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన, బంగ్లాదేశ్ అధ్యక్షుడు అబ్దుల్ హామీద్ లతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అంతర్జాతీయ సౌర కూటమి వ్యవస్థాపక సదస్సుకు హాజరైన నేతలతో మోదీ వివిద అంశాలపై చర్చించారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఆహార భద్రత, ఇంధన భద్రత వంటి అంశాలను చర్చించారు.

## 14 అంశాలపై ఒప్పందం చేసుకున్న ఇండియా, ఫ్రాన్స్

ఇండియా, ఫ్రాన్స్ దేశాలు 14 అంశాలపై ఒప్పందం చేసుకున్నాయి. వాటిలో రక్షణ, న్యూక్లియర్ ఎనర్జీ మరియు కమ్యూనికేషన్ లపై ప్రధాన చర్చ జరిగింది.

## మహిళా పారిశ్రామిక వేత్తల సూచీలో భారత్ ర్యాంకు 52

మాస్టర్ కార్డు విడుదల చేసిన మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల సూచీ 2018 లో భారత్ 42.7 పాయింట్లతో 52వ స్థానంలో ఉంది. జాబితాలో న్యూజిలాండ్ మొదటి స్థానంలో ఉంది. స్వీడన్, కెనడా, అమెరికా వరుసగా రెండు, మూడు, నాలుగా స్థానాల్లో కలవు.

## గోవాలో భారత్, ఫ్రాన్స్ నౌకాదళ విన్యాసాలు

భారత్, ఫ్రాన్స్ నౌకాదళాలు సంయుక్తంగా విన్యాసాలు నిర్వహించాయి. గోవాలోని అరేబియా సముద్ర తీరాన "వరుణ - 18" అనే పేరుతో హార్బర్ ఫేజ్ విన్యాసాలు జరిగాయి.

## ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భారత్ కు 100వ ర్యాంకు

ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2018 సంవత్సరంలో భారత్ కు 100వ ర్యాంకు వచ్చింది. ఈ నివేదికలో 190 దేశాలు పాల్గొన్నాయి. మొదటి మూడు స్థానాల్లో న్యూజిలాండ్, సింగపూర్, డెన్మార్క్ లు ఉన్నాయి. చివరి మూడు స్థానాల్లో వెనుజులా, ఎరిట్రియా, సోమాలియా దేశాలు కలవు.

## విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విశ్వాస సూచిక - 2017

A.T కెర్నీ నివేదిక ప్రకారం FDI విశ్వాస సూచికలో భారత్ 8వ స్థానంలో ఉంది. అమెరికా జర్మనీ, చైనా తొలి మూడు స్థానాల్లో కలవు.

## ఇండియా, జపాన్ మధ్య కూల్ EMS సర్వీసు

భారత సమాచార మంత్రిత్వశాఖ జపాన్ నుండి ఇండియాకు కూల్ EMS సర్వీసుని ప్రారంభించింది. సమాచారం, వాణిజ్య సంబంధాలు రెండు దేశాల మధ్య పరస్పర అవగాహనకు వచ్చాయి.

# జాతీయం

## ఫిబ్రవరి - 2019

## జాతీయ యుద్ధ స్మారకం

జాతీయ యుద్ధ స్మారకంను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. దీనిని ఢిల్లీలో ఇండియా గేట్ వద్ద నిర్మించారు. ఐక్యతా విగ్రహం పేరుతో 182 మీటర్ల సర్దార్ పటేల్ విగ్రహాన్ని రూపొందించిన రామ్ సుతార్ ఈ యుద్ధ స్మారకం శిల్పి కావడం విశేషం. నోయిడాకు చెందిన 94 సం||ల సుతార్ పద్మ భూషణ్ అవార్డు గ్రహీత కావడం విశేషం

## 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై నివేదిక

UNO నిర్దేశించిన 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పరిస్థితిపై నీతి ఆయోగ్ నివేదిక విడుదల చేసింది. 2020 నాటికి వివిధ అంశాల్లో సాధించాల్సిన లక్ష్యాన్ని UNO నిర్దేశించింది. ఇది 2016 జనవరి నుంచి అమలులోకి వచ్చింది. నాణ్యమైన విద్యను అందించడంలో దేశంలోని 29 రాష్ట్రాల్లో కేరళ (87 స్కోరు) సాధించి మొదటి స్థానంలో నిలిచింది. హిమాచల్ ప్రదేశ్ (84) రెండవ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ (77) మూడవ స్థానంలో నిలిచాయి. తెలంగాణ (66) 11వ స్థానంలో నిలిచింది.

## OIC సదస్సు ముఖ్యఅతిధిగా భారత్

ముస్లిం ప్రధాన దేశాల కూటమి ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ (OIC) విదేశాంగ మంత్రుల సమావేశాల ప్రారంభ కార్యక్రమంలోలో భారత్ ముఖ్యఅతిధిగా పాల్గొంటుంది. ఈ సదస్సులో పాల్గొనాలని భారత్‌కు UAE ఆహ్వానించింది. 2019 మార్చి 1, 2 తేదీల్లో దుబాయ్‌లో ఈ సమావేశం జరుగుతుంది.

## 2020 వరకు సబ్సిడీ గృహ నిర్మాణాల గడువు పొడిగింపు

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (PMAY) కింద మధ్యతరగతి ఆదాయ వర్గాల కోసం అమలు చేస్తున్న గృహ రుణాలపై వడ్డీ రాయితీ పథకాన్ని ప్రభుత్వం మార్చి వరకు పొడిగించింది. వార్షిక ఆదాయం రూ. 9 లక్షల నుండి రూ. 18 లక్షల మధ్య ఉండే మధ్యతరగతి ఆదాయవర్గాల వారికి ఈ పథకం ప్రవేశపెట్టింది.

## జవాన్లకు ఉచితంగా విమాన ప్రయాణం

పారామిలటరీ జవాన్లు ఢిల్లీ నుంచి కశ్మీర్ వరకు ఉచితంగా వాణిజ్య విమానాల్లో ప్రయాణించేలా కేంద్రం ప్రకటించింది. ఢిల్లీ - కశ్మీర్, శ్రీనగర్-ఢిల్లీ, జమ్ము-శ్రీనగర్, శ్రీనగర్-జమ్ము మార్గాల్లో జవాన్లు ఉచితంగా ప్రయాణించేందుకు కేంద్రం ఈ అవకాశం కల్పించింది.

## గోరఖ్‌పూర్‌లో PM-కిసాన్ ప్రారంభం

రైతులకు నేరుగా నగదు బదిలీ చేసే పథకమైన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (PM-కిసాన్)ని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలి విడతగా ఉత్తరప్రదేశ్, కర్ణాటక సహా 14 రాష్ట్రాలకు చెందిన కోటి మంది రైతులకు బ్యాంకు ఖాతాల్లో రూ. 2,000 జమ చేశారు. సం||నికి రూ. 6,000 ఇవ్వనుండగా మిగిలిన రూ. 4,000లను రెండు విడతల్లో జమ చేస్తారు.

## స్టాంప్ చట్టంలో సవరణలకు రాష్ట్రపతి ఆమోదం

పన్నుల ఎగవేతను నిరోధించడంతో పాటు స్టాంప్ డ్యూటీ విధింపును క్రమబద్ధీకరించే సవరణలతో కూడిన భారతీయ స్టాంపుల చట్టం 1899కి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదం తెలిపారు. ఫైనాన్స్ చట్టం 2019 సం||లో భాగంగా భారతీయ స్టాంపుల చట్టం 1899కు సవరణ చేయగా దీనికి పార్లమెంట్ ఆమోదించింది.

## PFపై వడ్డీ రేటు 8.65 శాతం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై వడ్డీ రేటును 8.65 శాతానికి పెంచాలని ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ నిర్ణయించింది. PF రేటును పెంచడం గత 3 సం||లలో ఇదే మొదటిసారి.

## మహాడ్రోన్ ఆవిష్కరణ

భారత తొలి హెవీ లిఫ్ట్ హైబ్రిడ్ డ్రోన్ (HLH)ను బెంగుళూరులో జరుగుతున్న వైమానిక ప్రదర్శనలో ఆవిష్కరించారు. మానవ రహిత ఎయిర్ క్రాఫ్ట్‌గా పిలిచే ఈ డ్రోన్ భారత తొలి మైక్రో జెట్ ఇంజిన్ సిరీస్‌లో భాగంగా తయారైంది. ఈ డ్రోన్లు 2021 కల్లా మార్కెట్‌లోకి వస్తాయని సంస్థ వ్యవస్థాపకులు తెలిపారు.

## ఏరో ఇండియా - 2019 షోలో రాఫెల్

బెంగుళూరులోని రాజకీయ వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన రాఫెల్ యుద్ధ విమానాన్ని ఫిబ్రవరి 20న ఏరో ఇండియా - 2019లో ప్రదర్శించారు. సూర్యకిరణ్ ఏరోబెటిక్ బృందానికి చెందిన వింగ్ కమాండర్ సాహిల్ గాంధీ మృతికి నివాళిగా రాఫెల్ యుద్ధ విమాన్ని సాధారణ వేగంతో నడిపారు.

## వృద్ధి వేగంలో పదేళ్లు భారత్‌దే పైచేయి

వేగవంతమైన వృద్ధి విషయంలో 2019 నుంచి 2028 వరకు భారత్‌దే పైచేయని ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ విభాగం రూపొందించిన ఒక నివేదిక పేర్కొంది. 2019 - 2028 మధ్య భారత్ సగటు వృద్ధి రేటు 6.5 శాతంగా ఉంటుంది. ఇది ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలన్నింటితో చూస్తే అధికం.

## భారత్‌లో F-21 తయారీ

ఇంగ్లాండ్‌కు చెందిన భారీ రక్షణ ఉత్పత్తి సంస్థ 'లాక్ హీడ్ మార్టిన్' భారత్‌తో కలిసి F-21 ఫైటర్ జెట్‌ను తయారు చేసేందుకు ఒప్పందం కుదిరింది. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌తో IAF చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఈ జెట్‌ను త్వరలో భారత్‌లో తయారు చేయనున్నారు. భారతీయ తొలి స్వదేశీ ఫైటర్ తేజస్‌కు ఆపరేషన్ క్లియరెన్స్ దక్కింది.

## ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ 112

ఏకీకృత అత్యవసర హెల్ప్ లైన్ నంబర్ 112ను ఫిబ్రవరి 19, 2019న 11 రాష్ట్రాలు, 5 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రారంభించారు. పౌరుల భద్రత, ప్రత్యేకించి మహిళల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వం ప్రకటించింది.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 3% DA

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు జనవరి 1, 2019 నుండి 3% అదనపు కరువుభత్యం (DA) ఇవ్వాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. దీనివలన 48.41 లక్షల మంది ఉద్యోగులకు, 62.03 లక్షల మంది పింఛన్‌దారులకు ప్రయోజనం కలుగుతుంది. దీనివల్ల కేంద్ర ప్రభుత్వ ఖజానాపై రూ. 9,168.12 కోట్ల అదనపు భారం పడుతుంది.

## జాతీయ ఎలక్ట్రానిక్ విధానం - 2019

జాతీయ ఎలక్ట్రానిక్ విధానం - 2019 (NEP)కి మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్, ఉత్పత్తి రంగంలో భారత్‌ను ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దడమే దీని ప్రధాన లక్ష్యం. 2025 నాటికి ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్, ఉత్పత్తి రంగంలో రూ. 26 వేల

కోట్ల ఎగుమతులు సాధించడం ఈ విధానం యొక్క ముఖ్య లక్ష్యం.

## స్పెషల్ స్టోరీ : అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు

జనరల్ కేటగిరిలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (EWS)కు చెందిన అగ్రవర్ణ పేదలకు ఆర్థిక స్థోమత ప్రాతిపదికన విద్య, ఉద్యోగ రంగాలలో 10 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు భారత రాజ్యాంగాన్ని సవరించి 124వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టారు. రెండు సభలు ఆమోదించిన తరువాత రాష్ట్రపతి ఆమోదించిన తరువాత 103వ రాజ్యాంగ సవరణ చట్టంగా మారింది. ఈ రిజర్వేషన్‌ను 2019 జనవరి 14 నుండి అమలులోనికి వస్తుందని కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ గెజెట్‌ను విడుదల చేసింది. ఈ సవరణ కోసం రాజ్యాంగంలోని 15 మరియు 16 అధికరణలను సవరించారు. అయితే 10 శాతం రిజర్వేషన్‌కు ఎవరు అర్హులు అనేది ఈక్రింది వివరించబడింది.

(1)వృత్తిపరంగా, వ్యవసాయపరంగా వార్షిక ఆదాయం 8 లక్షల కన్నా తక్కువ ఉన్నవారు.
(2) 5 ఎకరాల కన్నా తక్కువ వ్యవసాయ భూమి, 100 చ|| అ|| కన్నా తక్కువ విస్తీర్ణంలో ఉన్న ఇల్లు కలిగి ఉన్నవారు.
(3) నోటిఫైడ్ మున్సిపల్ ప్రాంతాలలో 100 గజాలకన్నా తక్కువ స్థలంలో ఇల్లు ఉన్నవారు.

(4)నాన్ - నోటిఫైడ్ మున్సిపల్ ప్రాంతంలో 200 గజాలకన్నా తక్కువ స్థలంలో ఇల్లు ఉన్నవారు.

## దక్షిణాది కుంభమేళ

కావేరి నదీ తీరంలో దక్షిణాది కుంభమేళా మూడు రోజులపాటు జరుగుతుంది. ఈ కుంభమేళ మైసూర్ సమీపాన టి.నరసీపుర పట్టణం వద్ద (త్రివేణి / కావేరి, కపిల, స్పటిక) సంగమంలో ఇది జరుగుతుంది. ఈ కుంభ మేళాను ప్రతి మూడు సం||లకు ఒకసారి నిర్వహిస్తారు.

## వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

దేశంలోనే తొలి సెమీ హైస్పీడ్ రైలు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను న్యూఢిల్లీలో నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్ స్ఫూర్తికి వందే భారత్ రైలు ప్రతినిధి అని అన్నారు.

## భారత్ బయోటెక్ చేతికి చిరోన్ బెహరింగ్ వ్యాక్సిన్

గ్లోక్సోస్మిత్ క్లైన్ (GSK) ఏషియాకు చెందిన చిరోన్ బెహరింగ్ వ్యాక్సిన్‌ను హైదరాబాద్‌కు చెందిన వ్యాక్సిన్ తయారీ కంపెనీ భారత్ బయోటెక్ కొనుగోలు చేసింది. పూర్తిగా 100 శాతం వాటాను దక్కించుకుంది. చిరోన్ బెహరింగ్‌కు గుజరాత్‌లోని అంకళేశ్వర్‌లో రేబిస్ టీకా తయారీ కేంద్రం ఉంది.

## ప్రధాన్ మంత్రి శ్రమ్ యోగి మాన్‌ధన్

కేంద్ర ప్రభుత్వం 2019 తాత్కాలిక బడ్జెట్‌లో ప్రధాన్ మంత్రి శ్రమ్ యోగి మాన్‌ధన్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం 2019 ఫిబ్రవరి 15 నుండి అమలులోకి వచ్చింది. 60 సం||ల తరువాత ప్రతి ఒక్కరికి రూ. 3,000లు పెన్షన్‌ను ఈ పథకం ద్వారా అందజేస్తారు.

## ఫిబ్రవరి 24 (2019)న PM-కిసాన్ పథకం ప్రారంభం

అయిదు ఎకరాల లోపు ఉన్న రైతులకు సంవత్సరానికి రూ. 6 వేల ఆర్థిక సాయం అందించే PM-కిసాన్ పథకాన్ని 2019 ఫిబ్రవరి 24వ తేదీ నుండి ప్రారంభిస్తారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో నిర్వహించే కిసాన్ మహా అధివేశన్ (రైతు సదస్సు) సందర్భంగా తొలి వాయిదా రూ. 2000లను ప్రధాని రైతుల ఖాతాలో వేయనున్నారు.

## భారతరత్నను తిరస్కరించిన హజారికా తనయుడు

ప్రఖ్యాత అస్సామీ గాయకుడు భూపెన్ హజారికాకు మరణానంతరం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన భారతరత్న పురస్కారాన్ని తిరస్కరిస్తున్నట్లు ఆయన తనయుడు తేజ్ హజారికా ప్రకటించారు. పౌరసత్వ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ పురస్కారాన్ని తిరిగి ఇవ్వాలని తమ కుటుంబం నిర్ణయించుకున్నట్లు ఆయన తెలియజేశారు.

## 6 కోట్లకు చేరిన PMUY గ్యాస్ కనెక్షన్లు

ప్రతి ఇంటా వంటగదిని కాలుష్య రహితంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఉజ్వల యోజన (PMUY) తాజాగా మరో మైలురాయి దాటింది. ప్రభుత్వం 6 కోట్ల వంట గ్యాస్ (LPG) కనెక్షన్లను అందజేసింది.

## హిందుస్థాన్ నిర్మాణ్ దళ్

VHP మాజీ నేత ఋ ప్రవీణ్ తొగాడియా ఢిల్లీలో కొత్త పార్టీని ఏర్పాటు చేశారు. ఆ పార్టీ పేరు హిందుస్థాన్ నిర్మాణ్ దళ్. రానున్న లోక్‌సభ ఎన్నికలెట్ల పతాయి.

## రాష్ట్రీయ కామధేను ఆయోగ్ ఆమోదం

గోవుల సంరక్షణ, వాటి సంతానవృద్ధి కోసం రాష్ట్రీయ కామధేను ఆయోగ్ పేరుతో ఒక కొత్త కమీషన్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ కమీషన్ ఆవుల సంరక్షణ, వాటి సంతానవృద్ధికి సంబంధించిన అంశాలను పర్యవేక్షిస్తుంది.

## కుటుంబం యూనిట్‌గా PM-కిసాన్

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (PM-కిసాన్) మంజూరుకు రైతు కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకున్నారు. 2018 డిసెంబరు 1 నుంచి అమలు చేసే పథకానికి 2019 ఫిబ్రవరి 1 నాటికి ఉన్న భూ దస్త్రాలనే పరిగణలోకి తీసుకుంటారు. కుటుంబం అంటే భర్త, భార్య, ఇద్దరు పిల్లలు. వీరందరిని కలిపి అయిదు ఎకరాలలోపు సొంత సాగుభూమి ఉండాలి. అలాగైతేనే ఈ పథకానికి అర్హులు. ఒక్కో రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ. 6000ల మొత్తాన్ని మూడు విడతలుగా మొత్తం రూ. 6000 ఇస్తారు. ఈ పథకం తీరుపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పర్యవేక్షన జరుగుతుంది.

## అధునాతన రైఫిళ్ల కొనుగోలుకు ఆమోదం

అమెరికా నుంచి 73 వేల అధునాతన రైఫిళ్లను ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సిగ్ సూయేర్ ని పిలువబడే ఈ రైఫిళ్లను 3600 కి||మీ దూరంలో ఉన్న చైనా సరిహద్దు ప్రాంతంలోని భద్రతా బలగాలకు ఇవ్వనున్నారు.

## దృష్టిలోపం ఉన్న వారికి బ్రెయిలీ ఓటర్ స్లిప్‌లు

దృష్టిలోపం ఉన్న వారికి అంధులకు రాబోయే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో బ్రెయిలీ ఓటర్ స్లిప్‌లను ఇస్తారు. చూపు మందగించిన వారు లేదా అంధులు చదవడానికి వీలుగా బ్రెయిలీ లిపి ఉంది. పేపర్‌పై అక్షరాలు ఉబ్బెత్తుగా ఉంటాయి. వాటిని తడుముతూ వారు అక్షరాన్ని చదవగలుగుతారు. ప్రింట్ మెటీరియల్‌ను చదవలేని వారికి ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. రాబోయే సాధారణ ఎన్నికల్లో వీటిని అమలు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది.

## భారత్‌కీ మన్‌కీ బాత్ - మోదీకే సాత్

ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ మేనిఫెస్టో రూపకల్పనకు BJP భారత్‌కీ మన్‌కీ బాత్ - మోదీకే సాత్ పేరుతో సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా నెలపాటు 300 రథయాత్రలను 4000 అసెంబ్లీ నియోజకవర్గాలకు పంపి నేరుగా 10 కోట్ల మంది ప్రజల అభిప్రాయాలను స్వీకరించనుంది.

## ఆపరేషన్ గ్రీన్స్

కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదిత ఆపరేషన్ గ్రీన్స్ కింద రాష్ట్రంలో టమోట పంట అభివృద్ధి ప్రాజెక్టు అమలుకు అనుమతిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 50 కోట్లు చొప్పున ఖర్చు చేయనున్నారు.

## 2019-20 తాత్కాలిక కేంద్ర బడ్జెట్

### 2019-20 తాత్కాలిక బడ్జెట్ (కోట్లలో)

| | | |
|---|---|---|
| రెవెన్యూ వసూళ్ళు | - | 19,77,693 |
| మూలధన వసూళ్ళు | - | 8,06,507 |
| మొత్తం వసూళ్ళు | - | 27,84,200 |
| మొత్తం వ్యయం | - | 27,84,200 |
| రెవెన్యూ లోటు | - | 4,70,214 |
| కోశ లోటు | - | 7,03,999 |
| ప్రాథమిక లోటు | - | 38,939 |

### ముఖ్యాంశాలు

*2019-20లో వ్యవసాయ అనుబంధ రంగాలకు - 1,49,581

*ఎరువుల సబ్సిడీ - 74,986

*ప్రణాళిక వ్యయం - రూ. 3.36 కోట్లు

*5 ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు సంవత్సరానికి రూ. 6 వేలు

*8 కోట్ల మంది మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు

*SC, STల అభ్యున్నతికి రూ. 76000 కోట్లు
*సినిమా పరిశ్రమ 12 శాతం జిఎస్‌టి పరిధిలోకి
*కార్మికుల ప్రమాద బీమా రూ.1.50 లక్షల నుండి 6 లక్షలకు పెంపు
*2018-19 సం||నికి 3.4 శాతం ద్రవ్యలోటు అంచనా

*అగ్రవర్ణాలకు 10% రిజర్వేషన్లు కల్పించాం.
*ఉపాధి హామి పథకానికి ఈ సం||నికి 60,000 కోట్లు కేటాయించాం.
*గ్రామ్ సడక్ యోజనకు - 19,000 కోట్లు
*కొత్తగా 7 ఎయిమ్స్ ఏర్పాటు.
*22 రకాల పంటలకు మద్దతు ధర పెంపు.
*గోకుల్ మిషన్ కింద 2019-20 సం||నికి 750 కోట్లు కేటాయింపులు.
*గో ఉత్పాదకత పెంచడం కోసం సరికొత్త "రాష్ట్రీయ కామ్‌ధేన్ ఆయోగ్".
*ప్రధానమంత్రి శ్రమ్ యోగి మాన్ ధన్ పేరిట కొత్త స్కీమ్.
*కిసాన్ క్రెడిట్ కార్డులపై 2 శాతం వడ్డీ రాయితీ.
*ముద్ర యోజనలో రూ. 7.23 లక్షల కోట్ల రుణాలు.
*60 సం||లు దాటిన కార్మికులంతా పెన్షన్ స్కీమ్‌లో భాగస్తులే.
*పశు సంవర్థక, మత్స్య పరిశ్రమలకు 2 శాతం వడ్డీ రాయితీ.
*విద్యారంగానికి 93,847 కోట్లు.
*విదేశాంగ శాఖకు 16,000 కోట్లు.
*మహిళా శిశు సంక్షేమానికి 20% పెంపు
*ఆయుష్మాన్ భారత్‌కు 6400 కోట్ల రూపాయలు.
*పర్యావరణానికి 2019-20 సం||కి 3,111.20 కోట్లు
*రైల్వే ప్రతిపాదనలు - 9035 కోట్లు
*రక్షణకు - 6.47% మేర పెంపు
*ఎస్సీ, ఎస్టీ లకు - 76,801 కోట్లు
*గృహ నిర్మాణానికి - 48,000 కోట్లు (17%)
*జాతీయ రహదారులకు - రూ. 83,000 కోట్లు

**2019-20 ఆర్థిక సం||లో (60 సం||లోపు ఉన్నవారికి) పన్ను శాతాలు ఇలా ఉన్నాయి**

రూ. 2,50,000 - పన్ను లేదు.
రూ. 2,50,000 - రూ. 5,00,000 - 5%
రూ. 5,00,000 - రూ. 10,00,000 - 20%
రూ. 10,000,000 - పైన - 30%

## మరణశిక్ష రాజ్యాంగబద్ధమే

మరణశిక్ష రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన బృందం 2:1 మెజారిటీతో మరణశిక్షను సమర్థించింది.

## మెడ్ వ్యాట్ యాప్‌ను రూపొందించిన IAF

భారత వైమానిక దళం (IAF) 85వ ఎయిర్ ఫోర్స్ డే సందర్భంగా మెడ్ వ్యాట్ అనే మొబైల్ ఆరోగ్య యాప్‌ను ప్రారంభించింది. ఈ యాప్‌లో ప్రథమ చికిత్సకు సంబంధించిన సమాచారంతోపాటు ఇతర ఆరోగ్య సూత్రాలు మరియు పోషక ఆహార వివరాలు ఉన్నాయి.

## ఇండియా నిరుద్యోగ రేటు 6.1% - NSSO

నేషనల్ శ్యాంపిల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకటించిన దాని ప్రకారం 2017-18 సం||రానికి భారత నిరుద్యోగ రేటు 6.1%గా నమోదయింది. గ్రామీణ ప్రాంతాల్లో 5.3% ఉండగా, పట్టణ ప్రాంతాల్లో 7.8% గా ఉందని ప్రకటించింది.

## భారత కరెన్సీ ప్రతిపాదన తిరస్కరించిన చైనా

రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని స్థానిక కరెన్సీల్లోనే చేపడదామని భారత్ ప్రతిపాదనను చైనా తిరస్కరించింది. చైనాతో పెరిగిపోతున్న వాణిజ్య లోటును భర్తీ చేయాలన్న ఉద్దేశ్యంతో భారత్ ఈ ప్రతిపాదన తీసుకొచ్చింది.

# జనవరి - 2019

## త్రిపుర శకటానికి ప్రథమ బహుమతి

భారత 70వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్ పథ్‌లోని నిర్వహించిన పెరేడ్‌లో గాంధీయ మార్గంలో గ్రామీణ ఆర్థిక సాధికారతను కళ్లకు కట్టిన త్రిపుర శకటానికి ప్రథమ బహుమతి లభించింది. ఈ అవార్డును నిర్మలా సీతారామన్ అందజేశారు.

## అవినీతి సూచీలో మెరుగుపడ్డ భారత్

"ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్" సంస్థ అవినీతి అంచనాల సూచీ - 2018 ప్రకారం 180 దేశాల్లో అవినీతిపై వ్యాపారవేత్తల అంచనాలు సేకరించింది. భారతదేశం 41 స్కోరుతో 78వ స్థానంలో నిలిచింది. 2017 సం// లో 81 స్థానంలో ఉంది.

## రోడ్డు ప్రమాద మరణాల్లో అగ్రస్థానం భారత్

ప్రపంచ వ్యాప్తంగా రోడ్డు ప్రమాద మరణాల రేటులో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. రోడ్డు భద్రతపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) గ్లోబల్ స్టేటస్ రిపోర్టు ప్రకారం 2016 సం//లో రోడ్డు ప్రమాదాల కారణంగా భారత్‌లో 1.51 లక్షల మంది మరణించారని తెలిసింది.

## 15వ ప్రవాసీ భారతీయ దివస్

2019 జనవరి 21 నుండి 23వ తేదీ వరకు ప్రవాసీ భారతీయ దివస్ వారణాసిలో జరిగింది. దీనిని ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మారిషస్ ప్రధాన మంత్రి ప్రవింద్ జగన్నాధ్ పాల్గొన్నారు. రోల్ ఆఫ్ ఇండియన్ డయా స్పోరా ఇన్ బిల్డింగ్ న్యూఇండియా అనే థీమ్‌తో నిర్వహించారు.

## వందే భారత్ ఎక్స్ ప్రెస్‌గా ట్రైన్ 18

పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ట్రైన్ 18కు కేంద్ర ప్రభుత్వం నామకరణం చేసింది. ఈ రైలును వందే భారత్ ఎక్స్ ప్రెస్‌గా పిలవనున్నారు. ఢిల్లీ - వారణాసి మార్గంలో ఈ రైలు గంటకు 180 కి// మీ// వేగంతో ప్రయాణిస్తుంది.

## దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన రైలుగా శతాబ్ది

దేశంలోనే పరిశుభ్రమైన రైలుగా సికింద్రాబాద్ - పుణే మధ్య నడుస్తోన్న పుణే - సికింద్రాబాద్ శతాబ్ది రైలు నిలిచింది. ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పోరేషన్ (IRCTC) నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. ఈ రైలు సెంట్రల్ రైల్వేజోన్ నుంచి దక్షిణ మధ్య కేంద్రాల మధ్య నడుస్తోంది.

## రెండవ ప్రపంచ ఎకీకృత మెడిసిన్ ఫోరం

రెండవ ప్రపంచ ఎకీకృత మెడిసిన్ ఫోరం (2019) గోవాలో జరిగింది. ఈ ఫోరం థీమ్ "Regulation of Homeopathic Medical Products Advancing Global Collaboration ".

## భారత్ వృద్ధి రేటు 7.4%

దేశీయ ఆర్థిక వ్యవస్థ 7.4 శాతం మేర వృద్ధి చెందుతుందని UNO తన నివేదికలో వెల్లడించింది. ప్రపంచ ఆర్థిక స్థితి అవకాశాలు - 2019 నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఇండియాGDP 2020 - 21 నాటికి 7.4 శాతం పెరుగుతుంది అని తెలియజేసింది.

## ఇండియా స్టీల్ - 2019 ఎగ్జిబిషన్

ఇండియా స్టీల్ 2019 ఎగ్జిబిషన్ మరియు సమావేశం ముంబాయిలో ప్రారంభం అయింది. భారత ఉక్కు మంత్రిత్వశాఖ ఇండియా స్టీల్ ఎగ్జిబిషన్ రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారు. ముడి స్టీలు ఉత్పత్తిలో 2018 సం// గాను ప్రపంచంలో భారతదేశం రెండవ స్థానంలో ఉంది.

## భారతీయ పౌరసత్వం వదులుకున్న చోక్సీ

పంజాబ్ నేషనల్ బ్యాంకు (PNB)ని వేలకోట్లు రూపాయలు మోసగించి దేశం విడిచి పారిపోయిన వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ భారత పౌరసత్వాన్ని వదులుకున్నాడు. ప్రస్తుతం అంటిగ్వాలో ఆశ్రయం పొందుతున్న చోక్సీ 2019 జనవరి 21న గయనాలోని భారత రాయబారి కార్యాలయంలో తన పాస్ పోర్టును అప్పగించాడు.

## అగ్రవర్ణాలకు 10% రిజర్వేషన్ కల్పించిన ఉత్తరప్రదేశ్

కేంద్ర ప్రభుత్వం కల్పించిన 10% రిజర్వేషన్ ను ఉత్తర ప్రదేశ్ కూడా ఆ రాష్ట్రంలో అగ్రవర్ణ ప్రజలకు కల్పించింది. అయితే మొదటిసారిగా గుజరాత్, రెండవరాష్ట్రం జార్ఖండ్, మూడవ రాష్ట్రం ఉత్తర ప్రదేశ్‌లు 10% రిజర్వేషన్ ఆ రాష్ట్రాలలో వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు విద్య, ఉద్యోగాలలో కల్పిస్తారు.

## ఇండియన్ సినిమా నేషనల్ మ్యూజియం ప్రారంభం

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ముంబాయిలో ఇండియన్ సినిమా నేషనల్ మ్యూజియంను ప్రారంభించారు. శ్యామ్ బెనగల్ నేతృత్వంలోని మ్యూజియం సలహా కమిటీ ఈ మ్యూజియం అభివృద్ధికి మార్గ నిర్దేశం చేసింది.

## NREGA పథకానికి 6,084 కోట్ల రూ//

కేంద్ర ప్రభుత్వం నేషనల్ రూరల్ ఎంప్లయ్‌మెంట్ గ్యారెంటీ పథకానికి 2018 - 19 సం//లో 6,084 కోట్ల రూ// కేటాయించింది. దీని వలన గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు అయింది అని ప్రభుత్వం పెర్కొంది. ఈ కేటాయించిన నగదు 99% వరకు గ్రామాలకు అమలు చేయాలని నిర్ణయించారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మూడు ర్యాంకులు

కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు 3,4,5 ర్యాంకులు వచ్చాయని ప్రభుత్వం తెలియజేసింది. దేశ వ్యాప్తంగా 4500 మున్సిపాలిటీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పాల్గొన్నాయి.

## గురుగోవింద్ సింగ్ స్మారక రూ. 350 వెండి నాణేం

సిక్కుల 10వ గురువు గోవింద్ సింగ్ 350వ జయంతి వేడుకల సందర్భంగా ఢిల్లీలో జనవరి 13 ( 2018) న జరిగిన కార్యక్రమంలో రూ// 350 విలువైన వెండిస్మారక నాణేన్ని ప్రధాని నరేంద్రమోదీ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, మాజీ CJI జస్టిస్ J.S.ఖేహార్ పాల్గొన్నారు.

## నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ 2019

కేంద్ర యూత్ ఎఫైర్స్ మరియు క్రీడల శాఖ మంత్రి రాజ్యవర్ధన్ రాథోడ్ నేషనల్ యూత్ పార్లమెంటరీ ఫెస్టివల్ - 2019ను న్యూఢిల్లీలో ప్రారంభించారు. ఈ ఫెస్టివల్ థీమ్ 'Be the Voice of New India Aid Final Solutions And Contribute To Policy'.

## 4వ CTDP మీటింగ్

4వ కౌన్సిల్ ఫర్ ట్రేడ్ డెవలప్‌మెంట్ అండ్ ప్రమోషన్ (CTDP) మీటింగ్ ఢిల్లీలో జరిగింది. ఈ మీటింగ్‌ను సురేష్ ప్రభు ప్రారంభించారు. ఈ మీటింగ్‌లో భారతదేశ వ్యవసాయ ఎగుమతులు 2022 కల్లా USD 60 బిలియన్లకు పెరగాలని నిర్ణయించారు.

## జమ్మూకాశ్మీర్ లా కమిషన్

జమ్మూకశ్మీర్ ప్రభుత్వం లా కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా K హన్‌జూర ను నియమించారు. మూడు సం// రాల పాటు పదవిలో ఉంటారు. దీనిలో లా జస్టిస్ అండ్ పార్లమెంటరీ ఎఫైర్స్ సెక్రటరీ పదవి రీత్య సభ్యుడిగా ఉంటారు.

## NCDC ఆధ్వర్యంలో యువ సహాకర్ పథకం

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి రాధా మెహన్ సింగ్ నేషనల్ కో అపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (NCDC) ఆధ్వర్యంలో (Yuvasahakar - cooperative enterprise support and innovation scheme ) ను ప్రారంభించారు. ఈ పథకం ద్వారా యువతను వ్యవసాయం చేసేందుకు ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశ్యం

## 103వ రాజ్య సవరణ

124వ రాజ్యాంగ సవరణ బిల్లును 103వ రాజ్యాంగ సవరణగా గుర్తింపు. జనరల్ కేటగిరిలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (EWS) కు విద్య, ఉద్యోగాల్లో 10% రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటు ఆమోదించిన బిల్లు చట్టరూపం సంతరించుకొంది. దీనిపై రాష్ట్రపతి సంతకం చేయడంతో చట్టంగా మారింది. రిజర్వేషన్ కల్పించడం కోసం రాజ్యాంగంలోని 15, 16 అధికరణాలను సవరించాల్సి వచ్చింది. ఇది ఎప్పటి నుండి అమల్లోకి వస్తుందన్న దానిపై కేంద్ర సామాజిక న్యాయం, సాధికార మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేయవలసి ఉంది.

## EIU డెమోక్రసీ ఇండెక్స్

11వ ఎడిషన్ EIU డెమోక్రసీ ఇండెక్స్ (2018)లో భారత్‌కు 41వ ర్యాంకు వచ్చింది. నార్వేకు మొదటి ర్యాంకు వచ్చింది. ఐస్‌లాండ్‌కు 2వ స్థానం, స్వీడన్‌కు మూడవ స్థానం లభించింది. ఈ ఇండెక్స్‌ను 2006 సం|| నుండి ప్రారంభించారు.

## వారణాసిలో ప్రవాసీ భారతీయ దివస్

ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో 2019 జనవరి 21 నుండి 23వ తేదీ వరకు 15వ ప్రవాసీ భారతీయ దివస్‌ను నిర్వహించనున్నట్లు విదేశాంగ సహాయ మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి పాల్గొంటారు.

## మోస్ట్ వాల్యుబుల్ సెలబ్రిటీగా కోహ్లీ

భారత్ మోస్ట్ వాల్యుబుల్ సెలబ్రిటిగా టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ వరుసగా రెండో సం//రం నిలిచాడు. ఈమేరకు డఫ్ అండ్ ఫెల్ఫ్స్ సంస్థ ఒక నివేదికను విడుదల చేసింది. ప్రస్తుతం ఈయన 24 ఉత్పత్తులకు ప్రచారకర్తగా ఉన్నాడు.

## 25వ పార్టనర్ షిప్ సమ్మిట్

25వ పార్టనర్ షిప్ సమ్మిట్ 2019 ముంబాయిలో జరిగింది. ఈ సమ్మిట్‌ను భారతఉపరాష్ట్రపతి ప్రారంభించారు ఇది రెండు రోజుల పాటు జరిగింది.

## మూడవ అతిపెద్ద వినిమయ దేశంగా భారత్

2030 సం// నాటికి అమెరికా, చైనా, తర్వాత భారత్ మూడవ అతిపెద్ద వినిమయ దేశంగా అవతరించనుంది అని వరల్డ్ ఎకనామిక్ ఫోరం (WEF) వెల్లడించింది. ప్రస్తుతం భారత్ వినియోగం 15 ట్రిలియన్ డాలర్లు ఉండగా 2030 నాటికి ఈ విలువ 6 ట్రిలియన్ డాలర్లను పెరుగుతుందని WEF అంచనావేసింది.

## నాగపూర్‌లో ఫోన్ ఇన్ రెడియో

నాగాపూర్ కేంద్ర కారాగారంలో మీడియేటెడ్ ఫోన్ ఇన్ రెడియో కౌన్సిలింగ్ కార్యక్రమంను ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ప్రారంభించారు. దీని ద్వారా కారాగారంలో విధ్యాభ్యాసం చేస్తున్న ఖైదీలు పాఠాలు వినడము కాకుండా తమకు కలిగిన సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు

## 124వ రాజ్యాంగ సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

అగ్రవర్ణ పెదలకు 10% రిజర్వేషన్ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 165, వ్యతిరేకంగా 7 ఓట్లు వచ్చినవి.

## ఇండియన్ ఆర్మీకి PNBకి MOUఒప్పందం

ఇండియన్ ఆర్మీకి, పంజాబ్ నేషనల్ బ్యాంకుకి MOU ఒప్పందం కుదిరింది. రక్షక్ ప్లస్ అనే పథకం ద్వారా అందరికి సౌకర్యాలు అందజేస్తారు.

## పౌరసత్వ బిల్లుకు కేబినెట్ ఆమోదం

పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘానిస్తాన్ దేశాలకు చెందిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వం కల్పించేందుకు ఉద్దేశించిన పౌరసత్వ ముసాయిదా బిల్లు - 2018 కు ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్ర క్యాబినేట్ ఆమోదం తెలిపింది. 2016 సం//లో తొలిసారి లోక్ సభలో ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై సంయుక్త పార్లమెంటరీ సంఘాన్ని ప్రభుత్వం అప్పట్లో నియమించింది.

## మహిళా కాంగ్రెస్ నేతగా ట్రాన్స్ జెండర్

అఖిలభారత మహిళా కాంగ్రెస్ (AICC) జాతీయ ప్రధాన కార్యదర్శి ట్రాన్స్ జెండర్ అప్సరారెడ్డి నియమితులయ్యారు. 133 సం// చరిత్రలో ట్రాన్స్ జెండర్‌ను నియమించడం ఇదే మొదటిసారి ఈమె జర్నలిస్టుగా, సామాజిక కార్యకర్తగా పని చేశారు.

## కోయెల్ కరో ప్రాజెక్టుకు శంకుస్థాపన

జార్ఖండ్‌లో నిర్మంచనున్న కోయెల్‌కరో మండల్ ప్రాజెక్టు సహా పలు నీటి పారుదల ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ 2019 జనవరి 5 శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల సరిహద్దుల్లో 19.6 వేల హెక్టర్ల భూమికి సాగునీరు అందించనున్నారు. కోయెల్‌కరో ప్రాజెక్టును బీహార్ జార్ఖండ్ రాష్ట్రాలు సంయుక్తంగా నిర్మంచనున్నాయి.

## అగ్రవర్ణ పేదలకు 10 % రిజర్వేషన్

కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణ పేదలకు 10% రిజర్వేషన్ ప్రతిపాదనను క్యాబినెట్ ఆమోదించింది. అయితే సంవత్సరానికి 8 లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి ఈ రిజర్వేషన్ వర్తిస్తుంది. విద్య, ఉద్యోగాలలో ఈ రిజర్వేషన్‌ను అమలు చేయనున్నారు.

## యానాంలో ఫల, పుష్ప ప్రదర్శన

యానాంలో ఫల, పుష్ప ప్రదర్శన జరిగింది. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఏటా యానాంలో ఈ ప్రదర్శన చేస్తారు. దీనిని పుదుచ్చేరి ముఖ్యమంత్రి ప్రారంభించారు.

## ఇండియన్ పనోరమ ఫిల్మ్ ఫెస్టివల్

ఇండియన్ పనోరమ ఫిల్మ్ ఫెస్టివల్ న్యూఢిల్లీలో ప్రారంభం అయింది. ఈ ఫెస్టివల్‌ను ఫిల్మ్ ఫెస్టివల్ మినిస్ట్రీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ మరియు బ్రాడ్ కాస్టింగ్ ఆధ్వర్యంలో జరుగుతుంది.

## ఆధార్ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ఆధార్‌తోపాటు టెలిగ్రాఫ్, మనీ ల్యాండరింగ్ నిరోధక చట్టాల సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. దీంతో ఆధార్ వినియోగంలో నిబంధనలు ఉల్లంఘించిన వారికి భారీ జరిమానాలు విధిస్తారు. బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు, మొబైల్ కనెక్షన్ పొందేందుకు పౌరులు ఆధార్ వివరాలు ఇవ్వవలసిన అవసరం లేదు.

## ఇంధనరంగంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు

చమురు, గ్యాస్ ఇంధన రంగాలకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ( పరిశోధనలు ప్రమాణాలు వేదిక) ఏర్పాటు చేయునున్నట్లు పెట్రోలియం మంత్రి ధర్మేంద్ర ప్రధాన వెల్లడించారు. ఈ మేరకు 2019 జనవరి 2న ఏడు చమురు కంపెనీలు IIT బాంబే మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది అని తెలిపారు.

## HDFC నెం 1

భారత మ్యూచువల్ ఫండ్ల సంఘం లెక్కల ప్రకారం దేశంలో అతిపెద్దదైన ఆస్తుల నిర్వహణ సంస్థగా HDFC మ్యూచువల్ ఫండ్ నెం 1 సంస్థగా నిలిచింది. ఇదే సమయంలో ICCI ప్రుడేన్షియల్ మ్యూచువల్ ఫండ్ సంస్థ రూ. 3.08 లక్షల కోట్ల ఆస్తుల నిర్వహణలో రెండోస్థానానికి చేరింది.

## ఉత్తరప్రదేశ్‌లో గోసంరక్షణ పన్ను

గోసంరక్షణ కోసం సెస్ (పన్ను) విధించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో ఎనిమిది లాభదాయక ప్రభుత్వ రంగ మౌలిక సదుపాయాల కంపెనీలపై గోసంరక్షణ పేరుతో 0.5 శాతం పన్ను విధించింది.

## సహజీవనంతో శారీరక సంబంధం లైంగిక దాడికాదు

సహజీవనం చేస్తూ శారీరక సంబంధం పెట్టుకున్న పురుషుడు, మహిళను పెండ్లి చేసుకోనప్పటికీ లైంగిక దాడి కాదు అని సుప్రీంకోర్టు తెలిపింది. ఓనర్సు, డాక్టర్ గతంలో సహజీవనం చేశారు. వేరే మహిళను డాక్టర్ పెండ్లి చేసుకోగా కేసు నమోదైంది. ఈ కేసును కొట్టి వేయాలని డాక్టర్ బాంబే హైకోర్టును ఆశ్రయించగా తిరస్కరించింది. ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా సిక్రి, అబ్దుల్‌నజీర్‌తో కూడిన బెంచి ఈ రకంగా వ్యాఖ్యానించింది.

## 2019 జనవరి 1వ తేదీన 3.95 లక్షల పిల్లలు జననం

యుఎస్ఓకు చెందిన యూనిసెఫ్ గణాంకాల ప్రకారం 2019 జనవరి 1వ తేదీన 3.95 లక్షల మంది జన్మించారని తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ తేదీకి ఉన్న ప్రాముఖ్యత తెలిసిందే.

# డిసెంబరు - 2018

## అటల్ పింఛనుకు 1.24 కోట్ల మంది నమోదు

అటల్ పింఛను యోజనలో దేశవ్యాప్తంగా 1.24 కోట్ల మంది నమోదు చేసుకున్నారని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. 18 సం|| నుండి 40 సం|| మధ్యగల వయస్సు ఉన్నవారు పోస్టాఫీసు లేదా బ్యాంకు ఖాతా ద్వారా ఈ పథకంలో చేరాలి.

## తొలి దేశీ చిప్ పృథ్వీ 3 ఆవిష్కరణలు

దేశీయంగా రూపొందించిన తొలి ఎలక్ట్రానిక్ చిప్‌సెట్ పృథ్వీ 3ని టెలికాం శాఖా మంత్రి న్యూఢిల్లీలో ఆవిష్కరించారు. కాల్ డ్రాప్స్‌ను నియంత్రించడంతోపాటు 5G కనెక్షన్స్‌కు ఉపయోగపడే చిప్‌ను బెంగుళూరుకి చెందిన సాంఖ్య ల్యాబ్స్ రూపొందించింది.

## నీతి ఆయోగ్ విడుదల చేసిన ఆకాంక్షిత ర్యాంకులు

నీతి ఆయోగ్ ఆకాంక్షిత ర్యాంకుల్ని ప్రకటించింది. వీటిలో రెండు తెలుగు రాష్ట్రాలలో 6 జిల్లాలు వెనుకబడి ఉన్నవి. విజయనగరం, కడప, విశాఖపట్నం, భూపాలపల్లి, ఆసిఫాబాద్, ఖమ్మం జిల్లాలు కలవు. ఈ ర్యాంకుల్ని విద్య, వైద్య, వ్యవసాయ, ఆర్థికం, నైపుణ్యాభివృద్ధి ప్రాథమిక మౌలిక వసతుల కల్పనలో ఆ జిల్లాలు ఎంత పురోగతి సాధించింది అని వివరిస్తూ ఆరు నెలలకోసారి ర్యాంకుల్ని వెల్లడిస్తుంది.

## దేశంలో వేగవంతమైన రైలు ట్రైన్ - 18

దేశంలో ఒక అత్యధునిక అత్యంత వేగవంతమైన రైలుగా ట్రైన్ - 18 గుర్తింపు పొందింది. ఈ ట్రైన్ వేగం గంటకు 180 కి// మీ// దాదాపు 100 కోట్లతో స్వదేశీ పరిజ్ఞానంతో ఈ రైలును తయారు చేశారు.

## తలాక్ బిల్లును ఆమోదించిన లోక్‌సభ

ట్రిపుల్ తలాక్ రద్దు బిల్లును లోక్‌సభ ఆమోదించింది. అనుకూలంగా 245 మంది వ్యతిరేకంగా 11 మంది ఓటు వేశారు. ట్రిపుల్ తలాక్ (ముస్లిం ఉమెన్ ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ ఆన్ మ్యారెజ్) బిల్లు - 2018 ను లోక్‌సభ ఆమోదించినట్లు స్పీకర్ సుమిత్రా మహజన్ ప్రకటించారు.

## తంజవూర్‌లో మ్యూజిక్ మ్యూజియం

తంజవూర్‌లో మొదటి మ్యూజిక్ మ్యూజియంను కేంద్ర ప్రభుత్వం సహాయంతో ఏర్పాటు చేశారు. ఇది త్యాగరాజ జన్మస్థలం అయినందున ఇక్కడ ఏర్పాటు చేశారు.

## త్వరలో కొత్త రూ.20 నోటు

అదనపు ఫీచర్లతో కూడిన కొత్త 20 రూపాయల నోట్లను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (RBI) త్వరలో తీసురానుంది. పెద్ద నోట్ల అనంతరం RBI ఇప్పటి వరకు వ్యవస్థలో లేని రూ. 2000, రూ. 200 నోట్లను అమలులోకి తీసుకోచ్చింది.

## ముఖ్యమంత్రి కృషి ఆశీర్వాద్ యోజన

జార్ఖండ్ ముఖ్యమంత్రి రఘుబీర్ సింగ్ రైతుల కోసం 2250 కోట్ల రుపాయలతో ముఖ్యమంత్రి కృషి ఆశీర్వాద్ యోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం దాన సన్నకారు మరియు ఉపాంత రైతులకు ప్రయోజనం కలుగుతుంది.

## వాజ్ పేయి ముఖ చిత్రంతో రూ 100 నాణెం

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి సంస్కరణార్థం కేంద్ర ప్రభుత్వం రూ// 100 నాణెంను రూపోందించింది. వాజ్ పేయి 94వ జయంతిని పురస్కారించుకోని ఢీల్లీలో ఈ నాణెన్ని నరేంద్రమోదీ ఆవిష్కరించారు.

## కంప్యూటర్లపై పది ప్రభుత్వ సంస్థలకు అధికారం

దేశంలోని కంప్యూటర్లపై పది కేంద్ర ప్రభుత్వ సంస్థలకు అధికారాలు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. దీంతో ఈ పది ప్రభుత్వ సంస్థలు దేశంలోని ఏ కంప్యూటర్‌లోకి అయినా చొరబడి అందులోని సమాచారాన్ని విశ్లేషించడంతోపాటు డీక్రిప్ట్ (సంకేత భాష నుండి సాధారణ భాషలోకి మార్చడం) చేయడం.

## ITUలో భారత్‌కు సభ్యత్వం

అంతర్జాతీయ టెలి కమ్యూనికేషన్స్ యూనియన్ కౌన్సిల్ (ITU)లో భారత్‌కు రెండవసారి సభ్యత్వం దక్కింది. 2019 నుండి 2022 వరకు నాలుగు సంవత్సరాలపాటు ఈ సభ్యత్వం ఉంటుంది.

## వినియోగదారుల బిల్లుకు లోక్‌సభ ఆమోదం

వినియోగదారుల హక్కుల రక్షణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. అలాగే నేషనల్ ట్రస్ట్‌ఫర్ వెల్ఫేర్ ఆఫ్ పర్సన్స్ విత్ ఆటిజం, సెరెబ్రల్ పాల్సీ, మెంటల్ రిటార్డేషన్, మాల్టిపుల్ డిజె బిలిటిస్ బిల్లులను కూడా ఆమోదించింది. ఇప్పటికే రాజ్యసభ కూడా ఆమోదించింది.

## టైమ్స్ జాబితాలో భారత సంతతి విద్యార్థులు

టైమ్స్ మ్యాగజైన్ ప్రకటించిన అత్యంత ప్రభావశీల టీనేజర్లు - 2018 జాబితాలో ముగ్గురు భారత సంతతి విద్యార్థులు చోటు సంపాదించారు. వారివారి విభాగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన ఇండో - అమెరికన్, కావ్యకోపురపు రిషబ్ జైన్, బ్రిటిష్ - ఇండియన్ అమికా జార్జ్లు ఈ జాబితాలో మొదటి 25 స్థానాల్లో నిలిచారు.

## సరోగసీ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

సరోగసీ (రెగ్యులేషన్) బిల్లుకు డిసెంబరు 19, (2018)న లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ చట్టం ప్రకారం 23 - 55 సం// రాల మధ్య వయస్సు ఉన్న మహిళలు, 26 - 55 సం//రాల మధ్య వయస్సు ఉన్న పురుషులు మాత్రమే సరోగసీ (అద్దె గర్భం) కోసం దరఖాస్తు చేసుకోవాలి

## నీతీ ఆయోగ్ వ్యూహ పత్రం విడుదల

దేశ GDPలో 9 - 10 శాతం వృద్ధి రేటును సాధించడంతో పాటు 2022 - 23 నాటికి దేశ ఆర్ధిక వ్యవస్థను 4 లక్షల కోట్ల డాలర్లును పెంచే లక్ష్యంతో రూపోందించిన వ్యూహ పత్రంను నీతి ఆయోగ్ 2018 డిసెంబరు 19న విడుదల చేసింది. "స్ట్రాటజీ ఫర్ న్యూఇండియా @ 75" పేరుతో ఈ వ్యూహ పత్రాన్ని రూపోందించారు. భారత్ ముందుగా వచ్చే అయిదు సంవత్సరాలలో (2018 - 2023) 8 - 9 శాతం సాధించాలని నీతి ఆయోగ్ ఈ పత్రంలో పేర్కొంది.

## ఫ్లయిట్‌లోను మొబైల్ సర్వీసులు

ఇకపై విమాన ప్రయాణాలు, నౌక ప్రయాణాల్లో కూడా మొబైల్ కాల్స్‌కు ఇంటర్నెట్ బ్రౌజింగ్ చేసుకునేందుకు వీలు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. దింతో దేశీయంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న దేశ విదేశ ఎయిర్ లైన్స్, షిప్పింగ్ కంపెనీలు ఇక నుండి ఇన్ ఫ్లయిట్ మారి టైమ్ వాయిన్, డేటా సర్వీసు అందించేందుకు మార్గం సుగమమైంది.

## దేశవ్యాప్తంగా ఉజ్వల యోజన

ప్రధానమంత్రి ఉజ్వల యోజనను దేశవ్యాప్తంగా అమలు చేయునున్నట్లు కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని దారిద్రరేఖ దిగువన ఉన్న కుటుంబాలకు ఉచిత వంటగ్యాస్ కనెక్షన్లను అందించేందుకు ఉజ్వల యోజనను ప్రవేశపెట్టారు. తర్వాతి కాలంలో SC, STలకు అటవీ ప్రాంతాల్లో నివసించే వారికి ఈ పథకాన్ని విస్తరించినట్లు తెలిపారు.

## స్త్రీ పురుష వ్యత్యాసంలో భారత్‌కు 108వ స్థానం

స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసల్నీ రూపు మాపడంలో మన దేశం పెద్దగా పురోగతి సాధించలేదు. ప్రపంచ ఆర్థిక వేదిక (WEF) విడుదల చేసిన అంతర్జాతీయ స్త్రీ పురుషుల వ్యత్యాసం నివేదిక 2018 ఈ విషయాన్ని స్పష్టం చేసింది. భారత్ ప్రపంచంలో 108వ స్థానంలో నిలిచింది. అక్కడ ఇప్పటికే 85.8 శాతం వ్యత్యాసం తగ్గింది. సమాన పనికి సమాన వేతనం ఉపసూచీలో 72వ స్థానం దక్కింది.

## స్పామ్ కాల్స్‌లో మనకు రెండోస్థానం

అపరిచితులు, మార్కెటింగ్ సంస్థల నుంచి వచ్చే స్పామ్ కాల్స్‌లో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉందని ట్రూకాలర్ నివేదిక వెల్లడించింది. 2018 సం//రానికి బ్రెజిల్ అగ్రస్థానంలో ఉందని తెలిపింది. దేశీయ టెలికాం

వినియోగదార్లు అందుకున్న మొత్తం కాల్స్‌తో స్పామ్ కాల్స్ 6.1 శాతం అని తన వార్షిక నివేదికలో ట్రూకాలర్ పేర్కొంది.

## కొత్త పార్టీని ప్రారంభించిన కార్తీక్

సీనియర్ నటుడు కార్తీక్ కొత్త పార్టీని ప్రారంభించారు. ఇంతకు ముందు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరి రాష్ట్ర అధ్యక్షుడిగా భాద్యతలు నిర్వహించారు. తరువాత నాడాళుమ్ ముక్కళ్ కట్చీ పేరుతో కొత్త పార్టీని స్థాపించారు.

## గంగ మ్యూజియమ్

నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా అనే అంశంపై 2 రోజుల పాటు వర్క్ షాపు ఢిల్లీలో జరిగింది. Developing a Ganga Museum Concept అనే అంశంపై జరిగింది.

## 13వ CII అగ్రోటెక్ ఇండియా

13వ CII అగ్రోటెక్ ఇండియాని చండీఘడ్‌లో భారత రాష్ట్రపతి ప్రారంభించారు. దీనిలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో శాస్త్ర సాంకేతిక పద్ధతులను అమలు చేయాలని సూచించారు.

## NIN శత జయంతి ఉత్సవాల్లో వెంకయ్య

జాతీయ పోషకాహార సంస్థ (NIN) శత జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పాల్గొన్నారు. పోషకాహార లోపాలు, సూక్ష్మ పోషకాలలేమి వంటి అంశాలపై ప్రసంగించారు.

## మరణశిక్ష ఖైదీలకు కుటుంబాన్ని కలుసుకునే హక్కు

మరణశిక్ష పడిన ఖైదీలకు కూడా వారి కుటుంబాన్ని, న్యాయవాదులను, మానసిక వైద్యుల్ని కలిసే హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు వెల్లడించింది. సాధారణ ఖైదీలకు జైళ్లలో కల్పించే హక్కులనే మరణశిక్ష పడిన ఖైదీలకు కుడా వర్తింప చేయాలని దాఖలైన వ్యాజ్యంపై విచారణ జరిపిన జస్టిస్ మదన్ బి. లాకూర్ నెతృత్వంలో ధర్మాసనం ఈ మేరకు తీర్పు నిచ్చింది.

## భారత్ పెద్ద నోట్లపై నేపాల్ నిషేధం

భారత్ కరెన్సీలోని పెద్ద నోట్ల వినియోగాన్ని నేపాల్ ప్రభుత్వం నిషేధించింది. రూ.// 2000, రూ.// 500, రూ.// 200 నోట్లను వాడోద్దని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని నేపాల్ సమాచార, కమ్యూనికేషన్ల మంత్రి తెలియజేశారు.

## డూయింగ్ బిజినెస్ రిపోర్ట్ - 2019 (Special Story)

ప్రపంచ బ్యాంకు డూయింగ్ బిజినెస్ - 2019 రిపోర్టును డూయింగ్ బిజినెస్ - 2019 ట్రెనింగ్ ఫర్ రిఫార్మ్ అనే పేరుతో 2018 అక్టోబరు 31న విడుదల చేసింది. ప్రపంచ బ్యాంకు డూయింగ్ బిజినెస్ టీమ్ 190 దేశాలతో రూపొందించిన ఈ నివేదికలో భారతదేశం 77వ ర్యాంకు సాధించింది. డూయింగ్ బిజినెస్ 2019 అనేది 190 దేశాల ఆర్థిక వ్యవస్థల అంచనా మరియు ఇది ఒక వ్యాపార జీవిత కాలంనకు చెందిన 10 సూచికలను పరిమితులు తెలుపుతుంది. అవి (1) వ్యాపారం ప్రారంభించటం (2) నిర్మాణ అనుమతులు (3) విద్యుత్ కనెక్షన్ పోందడం (4) ఆస్తుల రిజిస్ట్రేషన్ (5) ఋణంను పోందడం (6) తక్కువ సంఖ్యలో ఉన్న పెట్టుబడిదారుల ప్రయోజనాల రక్షణ (7) పన్నుల చెల్లింపు (8) సరిహద్దులను దాటి వాణిజ్యం (9) ఒప్పందాలు అమలు (10) దివాలా పరిష్కారం (11) లేబర్ మార్కెట్ అయితే డూయింగ్ బిజినెస్ - 2019 సం//లో లేబర్ మార్కెట్ నియంత్రణ అనే పరిమితిని మినహాయించ 10 పరిమితుల ఆధారంగా 190 దేశాల ఆర్థిక వ్యవస్థతో రూపోదించటం జరుగుతుంది. 10 పరిమితుల్లో 6 పరిమితుల్లో భారత్ తన ర్యాంకుల్ని మెరుగుపరుచుకుంది. మొదటి 10 స్థానాల్లో ఉన్న దేశాలు న్యూజిలాండ్, సింగపూర్, డిన్మార్క్, హాంగ్‌కంగ్, కోరియా రిపబ్లిక్, జార్జియా, నార్వే, అమెరికా, బ్రిటన్, మాసిడోనియా చివరి నుండి వరుసగా 190, సోమలియా, 189 ఎరిత్రియా, 188, వెనుజులా 187, యెమెన్ 186, లిబియా, 185 దక్షిణసూడర్, 184 కాంగో.

## వాజ్‌పేయా చిత్రంతో కొత్త రూ.100 నాణెం

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయా గౌరవార్ధం ఆయన చిత్రంలో కొత్త 100 రూ// నాణెం త్వరలో విడుదల అవుతుంది. ఈ నాణెనానికి ఓ వైపు వాజ్‌పేయా చిత్రంతో పాటు ఆయన పేరు దేవనాగరి, ఆంగ్ల లిపిల్లో ఉంటుంది. నాణేనికి మరో వైపు దేవనగరి లిపిలో "సత్యమేవ జయంతే" పదాలతో కూడిన మూడు సింహాల ముద్ర ఉంటుంది.

## ఆటిజం బిల్లును రాజ్యసభ ఆమోదం

నేషనల్ ట్రస్ట్‌ఫర్ ది వెల్ ఫేర్ ఆఫ్ ఆటిజం, సెరెబ్రల్ పాల్సీ, మెంటల్ రిటార్డేషన్, మల్టిపుల్ డిజేబిలిటీస్ ( సవరణ) 2018 బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. 2018 డిసెంబరు 11న పార్లమెంట్ శీతాకాల సమావేశంలో ఈ బిల్లును ప్రవేశ పెట్టినారు.

## నావికాదళంలో చేరిన డీఎస్ఆర్వీ
సముద్ర లోతుల్లో జలాంతర్గాములు అపాయంలో చిక్కుకున్నపుడు అందులోని సిబ్బందిని సురక్షితంగా కాపాడే డీఎస్ఆర్వీ (డీప్ సబ్ మెర్జెన్స్ రెస్క్యూ వెహికల్) భారత నావికాదళంలో చేరింది. INS విస్తారాగా పిలిచే ఈ వాహనాన్ని ముంబై డాక్ యార్డ్‌లో నేవీలో ప్రవేశపెట్టినారు.

## అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు
చత్తీస్‌గడ్, మధ్యప్రదేశ్, మిజోరం, రాజస్థాన్, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఎన్నికల కమీషన్ ప్రకటించింది. చత్తీస్‌గఢ్‌లో మొత్తం స్థానాలు - 90, INCకి - 68, BJPకి - 15, BSPకి - 2. జనతా కాంగ్రెస్ చత్తీస్‌గఢ్‌కి - 5, మధ్యప్రదేశ్ మొత్తం స్థానాలు 230, INCకి - 114, BJPకి - 109. మిజోరం మొత్తం స్థానాలు 40 మిజో నేషనల్ ఫ్రంట్‌కి (MNF) - 20, INCకి - 5, BJPకి - 1, స్వతంత్రులు 8 మంది గెలుపోందారు. రాజాస్తాన్‌లో మొత్తం స్థానాలు 200, BJPకి - 73, INC - 99 వచ్చినవి. తెలంగాణలో మొత్తం స్థానాలు - 119, INCకి - 19, TRS - 88 స్థానాలు వచ్చినవి.

## NPSలో ప్రభుత్వ చందా పెంపు
జాతీయ పింఛన్ పథకం (NPS)లో ఉద్యోగుల తరపున కేంద్ర ప్రభుత్వం చందాను 10 శాతం నుంచి 14 శాతం వరకు పెంచుతున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించారు. అలాగే NPS నుంచి రిటైర్మెంట్ సమయంలో ఉపసంహారించుకునే మొత్తం పైనా పన్ను ఉండదని తెలిపారు.

## రైలు మదద్
ప్రయాణికులు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా రైల్ మదద్ పేరుతో సరికోత్త యాప్‌ను భారత రైల్వేశాఖ ప్రారంభించింది. స్మార్ట్ ఫోన్ ఉపయోగించేవారు గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవచ్చును, రైలుకు సంబంధించి 15 రకాలు, స్టేషన్‌కు సంబంధించినవి, 20 రకాల ఫిర్యాదులు చేసే వీలుంది.

## రెమిటెన్స్‌లో భారత్‌కు అగ్రస్థానం
ప్రవాసులు స్వదేశాలకు పంపే నగదు (రెమిటెన్స్)లో భారత్ అగ్రస్థానంలో నిలిచిందని ప్రపంచ బ్యాంకు తెలిపింది. ఈ మేరకు వలసలు, అభివృద్ధి వార్షిక నివేదికను విడుదల చేసింది. తర్వాతి స్థానాల్లో చైనా, మెక్సికో, ఫిలిప్పీన్స్ ఉన్నాయి.

## ఇమ్రాన్ హుస్సేన్‌కు హీరో యనిమల్స్ అవార్డు
ఢిల్లీ మినిస్టర్ (ఫారసరఫరాలశాఖ) ఇమ్రాన్ హుస్సేన్‌కు Peoples for the Ethical Treatment of animals(PETA) - India అవార్డు లభించింది. ఈ అవార్డు 2018 సం// రానికి గాను లభించింది.

## మూడు రాష్ట్రాలకు రిలీఫ్ ఫండ్ ప్రకటించిన కేంద్రం
నేషనల్ డిజాస్టర్ రెస్టన్స్ ఫండ్‌ను కేరళ, నాగాలాండ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు 3,048.39 కోట్ల రూపాయాలను కేంద్రం ప్రకటించింది. ఈ మూడు రాష్ట్రాలు గడిచిన కొద్ది నెలల క్రితం తుఫానాల వలన మౌలిక సదుపాయాలు పరంగ నష్ట పోయినవి. అందువల్ల వాటిని మెరుగుపరచాడానికి కేంద్రం ఈ ఫండ్‌ను ప్రకటించింది.

## వ్యవసాయ ఎగుమతుల పాలసీని ప్రకటించిన కేంద్రం
కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి సురేష్ ప్రభు వ్యవసాయ ఎగుమతుల పాలసీని ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న ఎగుమతులు $ 37 బిలయన్ల అయితే ఈ ఎగుమతులను 2022 సం// నాటికి $ 60 బిలియన్లు పెంచాలని నిర్ణయించింది.

## Clean Sea - 2018
ఇండియన్ కోస్టుగార్డ్ ఆధ్వర్యంలో 'Regional Level Marine Oil Pollution Response Excercise'ను పోర్టు బ్లెయిర్‌లో నిర్వహిస్తున్నారు.

## 518 లక్షల కోట్లకు వ్యక్తిగత సంపద
2023 ఆర్థిక సంవత్సరం నాటికి దేశంలో వ్యక్తుల దగ్గరుండే మొత్తం సంపద రూ. 518 లక్షల కోట్లకు చేరనుందని క్వారీ ప్రైయివేట్ వెల్త్ సంస్థ వెల్లడించింది. ఈమేరకు ఇండియా వెల్త్ రిపోర్టు 2018 పేరుతో రూపొందించిన నివేదిక విడుదల చేసింది.

## PRASAD పథకంలో గంగోత్రి, యమునోత్రి
తీర్థయాత్రల పథకం అయిన PRASADలో గంగోత్రి, యమునోత్రి, అమరకంటక్, ప్రసాంత్ ఈ నాలుగు ప్రాంతాలను టూరిజం శాఖ PRASAD పథకంలో విలీనం చేశారు.

## గౌహతిలో NITI ఫోరం

రెండవ నీతి ఆయోగ్ ఫోరం ఈశాన్య ప్రాంతంలో గౌహతిలో జరిగింది. ఈ ఫోరంకు నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ రాజీవ్ కుమార్ హాజరు అయినారు.

## ఎయిర్ కలుషితం వలన 7 మిలియన్ల జనాభా మృతి

WHO లెక్కల ప్రకారం సంవత్సరానికి ఎయిర్ పోల్యుషన్ వలన 7 మిలియన్ల జనాభా మృతి చెందుతున్నారు. 24వ వాతావరణ మార్పు సమావేశంలో తెలియజేసింది .

## సాక్షుల భద్రత ముసాయిదాకు సుప్రీంకోర్టు ఆమోదం

వివిధ కేసుల్లో సాక్ష్యం చేసేవారి భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విట్‌నెస్ ప్రొటెక్షన్ స్కీమ్ ముసాయిదాను సుప్రీంకోర్టు 2018 డిసెంబరు 5న ఆమోదం తెలిపింది. ఈ మేరకు పార్లమెంట్‌లో చట్టం చేసేంత వరకు అన్ని రాష్ట్రాలు ఈ ముసాయిదాను అమలు చేయాలని కోర్టు ఆదేశించింది.

## మెకింగ్ ఆఫ్ న్యూ ఇండియా

మెకింగ్ ఆఫ్ న్యూ ఇండియా ట్రాన్స్ ఫార్మేషన్ అండర్ మోదీ గవర్నమెంట్ పుస్తకాన్ని న్యూఢిల్లీలో ఆవిష్కరించారు. విద్య, వైద్య, తదితర అంశాలపై 51 వ్యాసాలున్న ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## అల్ట్రా రన్నింగ్‌లో భారత్‌కు తొలి పతాకం

అల్ట్రా రన్నింగ్‌లో అథ్లెట్ ఉల్లాస్ నారాయణ్ భారత్‌కు తొలి అంతర్జాతీయ పతాకాన్నందించి చరిత్ర సృష్టించాడు. ఆసియా ఓషియానియా ఛాంపియన్ షిప్‌లో అతడు కాంస్యం సాధించి ఈ ఘనత సాధించాడు. ఈ పోటీలో యోషిహికో ఇషికావా (జపాన్) స్వర్ణం, తకహాషి (జపాన్) రజితం సాధించాడు.

## క్రికెట్ నుంచి గంభీర్ విరమణ

భారత క్రికెటర్ గౌతమ్ గంభీర్ (ఢిల్లీ) క్రికెట్‌లోని అన్ని ఫార్మెట్ల నుంచి విరమించుకున్నట్లు ప్రకటించారు. ఈయన 2003వ సం||లో తొలిసారి భారత జట్టు తరపున ఆడారు.

## వార్తల్లోని వ్యక్తుల్లో మోదీకి అగ్రస్థానం

దేశంలో 2018 ఏడాదిలో అత్యంత ఎక్కువగా వార్తల్లో నిలిచిన వ్యక్తులలో ప్రధాని నరేంద్ర మోదీ అగ్రస్థానంలో నిలిచారు. ఈమేరకు యాహూ ఇయర్ ఇన్ రివ్యూ పేరుతో రూపొందించిన నివేదికను యాహూ విడుదల చేసింది. ఈ జాబితాలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, దీపక్ మిశ్రాలు రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు.

## నావీలోకి త్వరలో 56 యుద్ధ నౌకలు

భారతనావికా దళంలోకి త్వరలో 56 కొత్త యుద్ధ నౌకలు, ఆరు జలాంతర్గాములు చేరనున్నట్లు నేవీ చీఫ్ అడ్మిరల్ సునీల్ లాంబా తెలిపారు. 2050 నాటికి 250 యుద్ధ నౌకలు, 500 సొంత యుద్ధ విమానాలతో భారత నేవీ ప్రపంచ స్థాయి నౌకదళంగా తయారవుతుందన్నారు.

## ఎక్రాస్ పథకం

ఎట్మాస్ఫియర్ అండ్ క్లై మేట్ రిసెర్చ్ మోడలింగ్ అబ్జర్వింగ్ సిస్టమ్ అండ్ సర్వీసెస్ (ఎక్రాస్) పథకానికి ప్రధాని నెతృత్వంలోని ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. 8 పథకాలతో కూడిన ఉమ్మడి పథకం అయిన ఎక్రాస్‌ను 2017 - 2020 సం// వరకు కోనసాగించాలని నిర్ణయించారు.

## COPE India 2019

భారత్ మరియు USA దేశాలు 12 రోజుల పాటు పశ్చిమ బెంగాల్‌లో ఎయిర్ ఫోర్స్ జాయింట్ ఎక్సైర్‌సైజ్ నిర్వహించాయి. ఈ ఎక్సైర్ సైజ్ పేరు Cope India 2019. ఇంతకు ముందు ఇదే ఎక్సైర్ సైజ్ 2004లో జరిగింది.

## హిమాలయ ప్రాంతానికి భూకంప ముప్పు

హిమాలయ ప్రాంతానికి భారీ భూకంప ముప్పు ఉందని రాజేంద్రన్ బృందం తెలియజేసింది. బెంగుళూరులోని జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రీసెర్చ్‌లో శాస్త్రవేత్తలుగా ఉన్న సీ.పీ.రాజేంద్రన్ బృందం తెలియజేసింది. మధ్య హిమాలయాలలో 8.5 తీవ్రతతో భూకంపం రావచ్చునని వివరించారు.

## ఫోర్బ్స్ టెక్నాలజీలో భారత సంతతి మహిళలు

ఫోర్బ్స్ రూపొందించిన అమెరికాలో అగ్రస్థాయి 50 మంది టెక్నాలజీ ప్రముఖులు - 2018 జాబితాలో నలుగురు భారత సంతతికి చెందిన మహిళలు చోటు దక్కించుకున్నారు. సిస్కో మాజీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్

పద్మశ్రీ వారియర్, ఉబెర్ సీనియర్ డైరెక్టర్ కోయాల్ యంగ్రాని, నెహా నార్ఖడే, కామాక్షి శివరామకృష్ణన్ ఈ జాబితాలో నిలిచారు.

## సీనియర్ న్యాయమూర్తి జోసఫ్ పదవీ విరమణ

భారత సుప్రీంకోర్టులో మూడో సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసఫ్ పదవీ విరమణ చేశారు. 2013 సం// మార్చి 8న సుప్రీంకోర్టు జడ్జీగా జోసఫ్ పదోన్నతి పొందారు.

## పినాకిల్ - 2018

భారతీయ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ (ICT) పరిశ్రమలో పినాకిల్ పేరుతో ఓ అరుదైన కార్యక్రమం ఇటీవల ముంబాయిలో జరిగింది. దీనికి ప్రపంచ దిగ్గజం సంస్థ అయిన ఇన్‌గ్రాస్ మైక్రో అతిథ్యం వహించింది. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ, భారతీ ఎయిర్ టెల్, శామ్‌సంగ్, లెనోవో, పేటిఎం వంటి సంస్థల అధినేతలు దీనిలో పాల్గొన్నారు.

## H.I.V భారత్‌లో అధికం

భారత్‌లో 1,20,000 మంది 19 సం// లోపు యువత బాలలు HIVతో జీవిస్తున్నారని UNO తెలిపింది. 2030 నాటికి రోజూ 80 మంది దుర్మరణం చెందే అవకాశం ఉంది అని UNO తెలిపింది. తల్లులు, గర్భిణులు, యువత, పిల్లల్లో HIV ముప్పులను తగ్గించడంలో దక్షిణాసియాలో గణనీయమైన పురోగతి కనిపిస్తుంది.

## నవంబరు - 2018

## ఒబిసి కమీషన్ గడువు పెంపు

ఇతర వెనుకబడి కులాల్లో వర్గీకరణ అంశాన్ని పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన రోహిణి కమీషన్ కాలపరిమితి కేంద్రప్రభుత్వం 2019 మార్చి 31 వరకు పొడిగించింది. రోహిణితో పాటు ఈ కమీషన్‌లో మరో అయిదుగురు సభ్యులు కలరు.

## మరణశిక్ష రాజ్యాంగ బద్ధమే

మరణశిక్ష రాజ్యాంగ బద్ధమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ కురియన్ జోసఫ్, జస్టిస్ దిపక గుప్తా, జస్టిస్ హేమంత్ గుప్తాలతో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఈ తీర్పు 2 + 1 మెజర్టీతో ప్రకటించింది.

## పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో

ప్రపంచ వ్యాప్తంగా పౌల్ట్రీ రంగంలో వస్తున్న కొత్త పోకడలను సరికొత్త యంత్ర పరికరాలను పౌల్ట్రీ రైతులకు పరిశ్రమ వర్గాల వారికి పరిచయం చేసేందుకు గాను హైదరాబాద్‌లోని 12వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో జరుగుతుంది. ఈ ఎక్స్‌పో దక్షిణాసియాలోనే పెద్దది.

## అదిమహోత్సవ్

4వ అది మహోత్సవ్ అనేది జాతీయ ట్రైబల్ ఫెస్టివల్ న్యూఢిల్లీలో జరిగింది. ఈ మహోత్సవ్ ట్రైబల్ ఎఫైర్స్ అసోషియేషన్ (TRIFED) అధ్వర్యంలో జరిగింది.

## డెహ్రాడూన్ విమానాశ్రయానికి వాజ్‌పేయూ పేరు

ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ విమానాశ్రయానికి దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయూ పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి త్రివేంద్రసింగ్ రావత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

## అన్ని పాఠశాలల్లో భాషా పరిచయం

దేశంలో అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేట్ పాఠశాలల్లో తప్పకుండా "భాషా పరిచయం" కార్యక్రమం అమలు చేయాలని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. భాషపై కనీస అవగాహన కోసం ఈ కార్యక్రమాన్ని రూపొందించింది.

## వరద అంచనాకు కొత్త టెక్నాలజీ

వర్షంతో పాటు వరద ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసేందుకు ఇంపాక్ట్ బేస్డ్ ఫోర్ క్యాస్టింగ్ అప్రోచ్ అనే కొత్త టెక్నాలజీని భారత వాతావరణ శాఖ అభివృద్ధి చేసింది. ఈ కొత్త పరిజ్ఞానం ద్వారా వర్షాలు కురిసినపుడు నదులు, రిజర్వాయర్లలో పెరిగే నీటి పరిమాణాన్ని ఖచ్చితత్వంతో అంచనా వేయవచ్చును.

## C.G.D నెట్‌వర్క్ పనులకు శంకుస్థాపన

దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలల్లో 129 జిల్లాల్లోని ఇళ్లకు పైప్‌లైన్ ద్వారా వంటగ్యాస్ అందించే సిటీ గ్యాస్ డిస్ట్రీబ్యూషన్ నెట్‌వర్క్ పనులకు ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలో ప్రారంభించారు. ఈ 129 జిల్లాలను 50 జియోగ్రాఫికల్ ఏరియాలుగా విభజించారు.

## స్పెషల్ స్టోరీ ఆధార్ రాజ్యాంగ బద్దమే

బ్యాంకుఖాతా మొదలు పాన్‌కార్డు, ఫోన్, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్సు ఇలా ప్రజలు ఏ సేవను పొందలన్నా ప్రభుత్వం తప్పనిసరి చేసిన ఆధార్ రాజ్యాంగ బద్దంగా చెల్లుబాటు అవుతుంది, అని సుప్రీంకోర్టు తెల్చి చెప్పింది. అయితే కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకాన్ని కొన్నింటికే పరిమితం చేస్తూ మరికొన్ని నిబంధనలను కొట్టివేసింది. బ్యాంకు ఖాతాలకు, మొబైల్ ఫోన్లకు, పాఠశాలల్లో ప్రవేశాలకు ఆధార్‌తో ముడిపెట్టరాదని చెప్పింది. అదాయ పన్ను రిటర్న్ దాఖలకు శాశ్వత ఖాతా సంఖ్య (పాన్) కేటాయింపుకు మాత్రం ఆధార్ తప్పనిసరిగా అవసరమనే నిబంధన కొనసాగుతుందని స్పష్టం చేసింది. 6 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు పిల్లలకు ఆధార్ నమోదు తప్పని సరికాదని తెలిపింది.

## దేశంలో అత్యంత ధనిక రియల్టర్‌గా లోధు

దేశంలో అత్యంత ధనిక రియల్టర్‌గా లోధా గ్రూపునకు చెందిన మంగల్ ప్రభాత్ లోధా నిలిచాడు. ఈ మేరకు గ్రోహె- హు-దున్ ఇండియా రియల్ ఎస్టేట్ 2018 సంవత్సరానికి సంబంధించిన జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రభాత్ లోధా రూ. 27.150 కోట్ల సంపదతో మొదటి స్థానంలో నిలిచారు. ఆయన తరువాత ఎంబసీ అధినేత జితేంద్ర విర్వాణీ రెండో స్థానంలో ఉన్నారు. అయితే తెలంగాణ నుండి జూపల్లి రామేశ్వర్‌రావు దేశవ్యాప్తంగా 14వ స్థానాన్ని దక్కించుకున్నారు.

## రైల్వే సర్వీసు ప్రొవైడర్‌గా జియో

దేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ భారతీయ రైల్వేకు టెలికం సేవల ప్రొవైడర్‌గా రిలయన్స్ జియో వ్యవహరించనుంది. ఈ సేవలు 2019 జనవరి 1 నుండి ఇవి అమలులోకి వస్తాయి. దీనివల్ల రైల్వే టెలిఫోన్ బిల్లుల భారం కనీసం 35% మేర తగ్గనుంది.

## బ్యాలెట్ పత్రాలు వాడాలన్న వ్యాజ్యం కొట్టివేత

రాబోయే శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో EVMల బదులు బ్యాలెట్ పత్రాలే వాడాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు కొట్టి వేసింది. భారత ప్రధానన్యాయమూర్తి గొగోయి నేతృత్వంలో ధర్మాసనం తీర్పు ఇచ్చింది.

## దేశంలో 200 జిల్లాల్లో తక్కువ వర్షపాతం

భారతదేశంలో దాదాపు 200 జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదైంది. దీనివలన కరువు ఎర్పడే అవకాశం ఉంది అని వ్యవసాయశాఖ తెలియజేసింది.

## 24% తగ్గిన మలేరియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ రిపోర్టు ప్రకారం భారతదేశంలో 24% మలేరియా వ్యాధి తగ్గిందని వెల్లడించింది. భారతదేశంలో ఉన్న మలేరియా వ్యాధులలో ఒడిషాలో 40% వరకు ఉన్నాయి అని తెలియజేసింది.

## KMP ఎక్స్‌ప్రెస్ వే ప్రారంభం

హరియాణాలలోని గుర్‌గ్రామ్ జిల్లాలో 83 కి// మీ// కుండ్లి - మనేసర్ - పల్వాల్ (KMP) ఎక్స్ ప్రెస్ వేను ప్రధానమంత్రి ప్రారంభించారు. ఈవే మొత్తం 135 కిలోమీటర్లు పొడవైన KMP ప్రాజెక్టు కోసం ప్రభుత్వం రూ. 6400 కోట్ల ఖర్చు పెట్టింది.

## తీన్ మూర్తి ఎస్టేట్‌లో భారత ప్రధానుల మ్యూజియం

న్యూఢిల్లీలోని తీన్‌మూర్తి ఎస్టేట్ అవరణలో ఏర్పాటు చేయనున్న భారత ప్రధానుల ప్రదర్శనశాల పనులు ప్రారంభం అయినాయి. 271 కోట్ల రూపాయలతో 10,976,36 చ// మీ// విస్తీర్ణంలో ఈ మ్యూజియంను నిర్మిస్తారు.

## స్వచ్ఛ భారత్‌కు WHO ప్రశంస

మన దేశంలో చేపట్టిన స్వచ్ఛ భారత్ ఉద్యమానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ప్రశంసలు లభించాయి. ప్రజల్లో ప్రతి ఒక్కరికి సురక్షితమైన పారిశుధ్య సేవలను దేశాలు ఎలా అందుబాటులోకి తెవచ్చు, అనడానికి స్వచ్ఛ భారత్ చక్కని ఉదాహరణ అని పెర్కొంది. అదే విధంగా 2016 - 18 మధ్యకాలంలో ఏటా 13శాతం పెరుగుదల కనిపించింది. అని పెర్కొంది.

## యువ సహకార్ పథకం

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ మంత్రిత్వశాఖ అధ్వర్యంలో యువ సహకార్ కోఅపరేటివ్ ఎంటర్‌ప్రన్యుర్ సపోర్టు అండ్ ఇన్నోవేషన్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం యువకులను వ్యవసాయం వైపు మళ్లించి వ్యవసాయ ఎగుమతులను పెంచడం దీని కోసం 1000 కోట్ల రూపాయలను కేటాయించింది.

## సుప్రింకోర్టులో ధర్మాసనాల సంఖ్య పెంపు

భారత సుప్రింకోర్టులో ధర్మాసనాల సంఖ్య 11 నుండి 14కి పెంచుతూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గోగోయ్ నిర్ణయించారు. కొత్తగా నలుగురు న్యాయమూర్తులు విధుల్లో చేరడం వలన సుప్రింకోర్టు న్యాయమూర్తులు సంఖ్య 28కి పెరిగింది.

## వోడాఫోన్ సఖి సర్వీసులు

మహిళల భద్రతను దృష్టిలో పెట్టుకోని టెలికాం కంపెనీ వోడాపోన్ ఐడియా వోడాఫోన్ సఖి పేరుతో మొబైల్ ఆధారిత సేఫ్టీ సర్వీసులను దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టింది సఖి సేవల కోసం 1800123100 టోల్ఫ్రీ నెంబరును కేటాయించింది.

## అల్జీమర్స్‌కు కీర్తన్ క్రియ పరిష్కారం

వయసు్స మీద పడినవారిలో వచ్చే అల్జీమర్స్ వ్యాధికి కీర్తన్ క్రియ అనే ప్రాచీన భారతీయ ధ్యాన విధానం చక్కని చికిత్స అని తాజా అధ్యయనంలో వెల్లడైంది. వెస్ట్ వర్జీనియా విశ్వ విద్యాలయానికి చెందిన పరిశోధకులు ఈ విషయాన్ని వెల్లడించారు.

## జాతీయవాద సందేశాలతో నకిలీ వార్తలు

దేశ నిర్మాణం జాతీయవాద సందేశాలతో ఉన్న నకిలీ వార్తలను భారతీయులు సోషల్ మిడియాలో పంచుకుంటున్నారని ప్రముఖ వార్తా సంస్థ BBC తెలిపింది. ఈ మేరకు భారత్ కెన్యా, నైజీరియాలో నకిలీ వార్తలపై అధ్యయనం చేసి BBC విడుదల చేసింది.

## ఆరుఎయిర్ పోర్టులను ప్రవేటీకరించిన కేంద్రం

కేంద్ర క్యాబినేట్ ఆరు ఎయిర్ పోర్టులను ప్రయివేట్ పరం చేసింది. అహ్మదాబాద్, లక్నో, జైపూర్, మంగుళూరు, త్రివేండ్రం గౌహతిలను ప్రవేటికరించింది. వీటిని మోడల్‌లో నిర్మించాలని నిర్ణయించింది.

## జలమార్గాలపై తొలి టర్మినల్ ప్రారంభం

జల్ మార్గ్ వికాస్ ప్రాజెక్టులో భాగంగా దేశీయ జల మార్గాలపై నిర్మించిన తొలి మల్టీ - మోడల్ టర్మినల్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఇది వారణాసి లోక్ సభ నియోజక వర్గం పరిదిలో గంగానదిపై ఈ టర్మినల్‌ను నిర్మించారు. ప్రభుత్వాధీనంలో భారత దేశీయ జలమర్గాల ప్రాచీకార సంస్థ (ఇన్లాండ్ వాటర్ వేస్ ఆధారిటీ ఆఫ్ ఇండియా) ప్రపంచ బ్యాంకు సహాయంతో జల్ మార్గ్ వికాస్ ప్రాజెక్టును చేపట్టింది.

## కెనడా వాల్ ఆఫ్ ఫేమ్‌లో భారతీయ రైతు

కెనడాకి చెందిన కెనడియన్ అగ్రికల్చరల్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో భారతీయ రైతు పీటర్ పావిటర్ ధిల్లాన్‌కు చోటు లభించింది. కెనడాలో వ్యవసాయ రంగంలో చేసిన విశేష కృషికిగాను ఆయనకు ఈ గౌరవం దక్కింది. వ్యవసాయ రంగంలో విశిష్ట సేవలు చేసిన వారి పేరును CAHFలో చేర్చి వారి విజయాలను ఆ సంస్థ ప్రచారం చేస్తుంది. కెనడాలో అత్యధిక క్రాన్ బెర్రీ పంటను పండించినందుకుగాను ధిల్లాన్‌ను సంస్థ ఇలా గౌరవించింది.

## ఆదర్శ వసతి గృహాలు

కేంద్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయుల కోసం రాష్ట్రానికి కనీసం రెండు చొప్పున ఆదర్శ వసతి గృహాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పరిశుద్ధ జలం, క్రీడా మైదానం, టీవీ, సామన్లు భాద్ర పరుచుకోనే ఏర్పాటు సామూహిక వంటగది అనేవి సదుపాయాలు కల్పిస్తారు.

## ఇధియోపియా, రువాండా కేబినెట్‌లో 50% మహిళలు

మహిళలకు అధికారంలో సగం వాటా ఇస్తూ ఇధియోపియా 50 శాతం మంది మహిళలతో కొత్త మంత్రివర్గాన్ని ప్రకటించిన రెండు రోజుల్లో రువాండా కూడా తమ దేశంలో 50% మహిళలను క్యాబినెట్‌లో నియమిస్తున్నట్లుగా ప్రకటించింది.

## పోలియో రహిత దేశంగా భారత్

భారత్ పోలియో రహిత దేశం అని ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO ) UNO బాలల పర్యవేక్షణ విభాగం యూనిసెఫ్ అన్ని విభాగాలు పెర్కొన్నాయి. దేశంలో టీకాలు వేసే కార్యక్రమం నిరంతరంగా కోనసాగుతున్న నేపధ్యంలో ఈ మందు తీసుకున్న పిల్లలకు పోలియో వైరస్ సోకే ప్రమాదం చాలా తక్కువ అని పెర్కోన్నాయి.

## డిసెంబరు 23న బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికలు

బంగ్లాదేశ్‌లో 2018 డిసెంబరు 23వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. దేశంలోని మొత్తం 10.42 కోట్ల మంది ఓట్ల 300 మంది పార్లమెంటు సభ్యులను ఎన్నుకుంటారు.

## మయన్మార్‌లో రేవును నిర్మించనున్న చైనా

భారత్‌కు పొరుగునే ఉన్న మయన్మార్‌లోని బంగాళాఖాతం తీరం వద్ద చైనా కోట్లాది రూపాయాల ఖర్చుతో భారీ రేవును నిర్మించబోతుంది. ఈ రేవు నిర్మాణానికి చైనా ఎకంగా 70 శాతం నిధులు మిగిలిన 30 శాతం మాత్రమే మయన్మార్ భరిస్తోంది.

## ITUలో భారత్‌కు సభ్యత్వం

అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్స్ యూనియన్ కౌన్సిల్ (ITU)లో భారత్‌కు మరోసారి సభ్యత్వం లభించింది. ఈ మేరకు 2019 నుండి 2022 దాకా నాలుగేళ్ల పాటు భారత్‌కు ఈ సభ్యత్వం ఉంటుందని కేంద్ర టెలికాంశాఖ మంత్రి మనోజ్ సిన్హా తెలిపారు అంతర్జాతీయంగా మొత్తం 48 దేశాల జాబితాలో 8వ స్థానం భారత్‌కు దక్కింది.

## రైళ్లలో భద్రతకు రైల్ సురక్ష యాప్

రైలు ప్రయాణికులకు ఎదురయ్యే భద్రతాపరమైన సమస్యలను సత్వరమే పరిష్కరించడం కోసం రైల్వేశాఖ రైల్ సురక్ష పేరుతో మొబైల్ యాప్‌ను రూపొందించింది.

## వివాహేతర సంబంధం నేరంకాదు

బ్రిటిష్‌పాలన కాలంనాటి చట్టాన్ని కోటివేస్తూ వివాహేతర సంబంధం నేరం కాదని సుప్రీంకోర్టు 2018 సం// లో స్పష్టం చేసింది. వివాహేతర సంబందాన్ని నేరంగా పరిగణిస్తున్న IPCC సెక్షన్ 497ని కోట్టి వేస్తూ స్త్రీ భర్తకు వ్యక్తిగత ఆస్తికాదని తీర్పు చెప్పింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఈ కేసును విచారించింది. నారీమాన్, ఖన్విల్కర్, చంద్రచూజ్ మరియు ఇందూ మల్హోత్రాలు ధర్మాసనంలోని సభ్యులు, IPCC 497వ సెక్షన్ వివాహేతర సంబంధాన్ని శిక్షార్హమైన నేరంగా పేర్కొంది. వేరే వ్యక్తికి భార్య అని తెలిసి ఆ వ్యక్తి (భర్త) అనుమతి లేకుండా ఆ స్త్రీతో శృంగారం జరపడం అత్యాచార నేరం కాకపోయినా వివాహేతర సంబంధంగా నేరం అని అందులో నిర్వచించారు. ఆనేరానికి పురుషుడికి అయిదు సం//రాల జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చు. అయితే ఇలాంటి కేసుల్లో అవతలి మహిళలను శిక్షించడానికి లేదని కూడా అతనితో సంబంధం కలిగి ఉన్న మహిళపై కానీ కేసు పెట్టె హక్కు భార్యకు లేదు, IPCC సెక్షన్ 497లోని అంశాలు రాజ్యాంగపరంగ చెల్లుబాటుకాదని పెర్కోంటూ, ఆ సెక్షన్‌ని సవాలు చేస్తూ కేరళకు చెందిన ప్రవాస భారతీయుడు జోసఫ్ షైన్ 2017 సం లు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## 325 ఔషధాలపై నిషేధం

ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్న 328 రకాల హానికారక ఔషధాలను దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం నిషేదించింది. మిశ్రమ మందులైన వాటిలో ప్రధానంగా నాలుగు రకాల వ్యాధ్యుల చికిత్సా, నివారణ, నియంత్రణ కోసం వాడుతున్నవి ఎక్కువగా ఉన్నాయి. జీర్ణకోశ వ్యాధులు శ్వాసకోశ ఇబ్బందులు, నొప్పి నివారణ, మధు మేహం నియంత్రణ వంటి వాటికి వీటిని వినియోగిస్తుంటారు.

## 18వ ఇండియాన్ ఓషన్ రీమ్ అసోషియేషన్ మీటింగ్

18వ ఇండియాన్ ఓషన్ రీమ్ అసోషియేషన్ కౌన్సిల్ మినిస్టర్స్ మీటింగ్ డర్బన్‌లో జరిగింది. మహాత్మగాంధి 150వ జన్మదినోత్సవం సందర్భంగా అక్కడ నిర్వహించారు.

## కృషి కుంభ 2018

భారత ప్రధానమంత్రి లక్నోలో ప్రారంభించారు. ఈ కాన్ఫరెన్సు మూడు రోజుల పాటు జరిగింది. దీని ద్వారా రైతులు ఆధునిక టెక్నాలజీ ఉపయోగించేతీరు అదే విధంగా రైతుల ఆదాయం రెండింతలు పెరిగి పద్ధతిని వివరించారు.

## శ్రీలంక పార్లమెంటు సస్పెన్షన్ ఉపసంహారణ

శ్రీలంక పార్లమెంటుపై విధించిన సస్పెన్షన్ ఆదేశధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన 2018 నవంబరు 1వ తేదీన ఉపసంహరించారు. శ్రీలంక పార్లమెంటును 2018 అక్టోబరు వరకు తాత్కాలికంగా రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

## అక్టోబరు - 2018

## 2020 నుంచి BS-6 వాహనాలు

దేశంలో వాయు కాలుష్యం నియంత్రణకు సంబంధించి సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దేశంలో 2020 ఏప్రిల్-1 నుంచి భారత్ స్టేజ్ (BS-4) వాహనాల అమ్మకాలు, రిజిస్ట్రేషన్ నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. జస్టిస్ మదన్ బి.లోకూర్, జస్టిస్ నజీద్, జస్టిస్ దీపక్ గుప్తాల ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది.

## శక్తి మైక్రో ప్రాసెసర్ ఆవిష్కరణ

దేశంలో తొలిసారిగా తయారు చేసిన శక్తి మైక్రో ప్రాసెసర్‌ను మద్రాసు IIT ఆవిష్కరించింది. ఛండీగఢ్‌లోని ఇస్రో సెమీ-కండక్టర్ ల్యాబ్‌లో శక్తిని తయారు చేశారు. రక్షణ, అణుశక్తి రంగాలతోపాటు ప్రభుత్వ సంస్థలకు ఈ మైక్రో ప్రాసెసర్ ఉపయోగపడుతుంది.

## ఇండియన్ మొబైల్ కాంగ్రెస్

ఇండియన్ మొబైల్ కాంగ్రెస్-2018 న్యూఢిల్లీలో ప్రారంభం అయింది. IMC ప్రారంభ కార్యక్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ, భారతీ ఎయిర్‌టెల్ ఛైర్మన్ సునీల్ మిట్టల్, వొడాఫోన్ ఐడియా ఛైర్మన్ కుమార మంగళం బిర్లా పాల్గొన్నారు. బ్రాడ్‌బ్యాండ్ వినియోగంలో ప్రస్తుతం భారత్ 135వ స్థానంలో ఉందని అన్నారు.

## UNOలో అమ్జాద్ అలీఖాన్ కచేరి

UNO దినోత్సవం సందర్భంగా ప్రముఖ సరోద్ విద్వాంసుడు ఉస్తాద్ అమ్జాద్ అలీఖాన్ UNO జనరల్ అసెంబ్లీలో జాతిపిత మహాత్మా గాంధీకి ఎంతో ప్రియమైన రామ్ ధున్ వైష్ణవజనతో ఒక అస్సామి గీతాన్ని వినిపించారు.

## శివపాల్ సింగ్ యాదవ్ కొత్త పార్టీ

ఉత్తరప్రదేశ్‌లోని సమాజ్‌వాదీ పార్టీ అసమ్మతిదారుడిగా పేరొందిన శివపాల్ సింగ్ యాదవ్ "ప్రగతిశీల సమాజ్ వాదీ పార్టీ లోహియా" అనే కొత్త పార్టీని స్థాపించారు. కేంద్ర ఎన్నికల సంఘం దగ్గర పార్టీని రిజిస్ట్రేషన్ చేయించారు.

## హౌస్ కీపింగ్ స్టాఫ్‌గా సఫాయి వాలాలు

రైల్వే శాఖలో పనిచేసే సఫాయి వాలాల పేరును హౌస్ కీపింగ్ స్టాఫ్‌గా మారుస్తూ రైల్వే మంత్రిత్వ శాఖ 2018 అక్టోబరు 22న ఉత్తర్వులు జారీచేసింది. వైద్య, పర్యవేక్షక, తదితర విభాగాల్లో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేసే గ్రూప్ -D ఉద్యోగులే సఫాయి వాలాలు.

## ఆయుష్మాన్ భారత్ స్పెషల్ స్టోరీ

దేశంలో పేదలకు రూ. 5 లక్షల ఆరోగ్య బీమాను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య అభియాన్ (AB-PMJAY) పథకాన్ని నరేంద్ర మోదీ 2018 సెప్టెంబరు 23వ తేదీన జార్ఖండ్ రాజధాని రాంచీలోని ప్రభాత్ తారా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ప్రారంభించారు. ఇంతవరకు ఎలాంటి ఆరోగ్య బీమా లేని కుటుంబాలే లక్ష్యంగా చేపట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం దేశంలోని 50 కోట్ల మందికి వర్తిస్తుంది. ఈ పథకం ద్వారా భారత్‌లో లబ్ధి పొందేవారి జనాభా అమెరికా, కెనడా, మెక్సికోల జనాభా మొత్తంతో సమానం. అయితే ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య సేవల పథకంగా పేరున్న ఆయుష్మాన్ భారత్ కింద లబ్ధిదారులైన కుటుంబానికి రూ. 5 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పిస్తారు. గ్రామీణ పేదలు, అణగారిన వర్గాలు, గుర్తింపు పొందిన 11 వృత్తుల పట్టణ కార్మికులతో కలిపి మొత్తం 10 కోట్ల కుటుంబాలకు చెందిన 50 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ వర్తిస్తుంది. అదేవిధంగా ఈ పథకంలో చేరే కుటుంబాలు రూ. 2000 లోపు ప్రీమియం చెల్లించాల్సిన అవసరం ఉంటుంది. ఈ పథకం కోసం ఆధార్ నంబరు తప్పనిసరికాదు. అయితే ఇప్పటికే 31 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. తెలంగాణ, ఒడిషా, ఢిల్లీ, కేరళ, పంజాబ్ ప్రభుత్వాలు మాత్రం ఒప్పందంపై సంతకాలు చేయలేదు. ఎస్ఎస్ఎస్ఓ ప్రకారం 85.9 శాతం గ్రామీణ కుటుంబాలు, 8.2 శాతం పట్టణ కుటుంబాలు వైద్య బీమా పరిధిలో లేవు. ఆయుష్మాన్ భారత్‌కు 60 శాతం నిధులు కేంద్రం అందించనుండగా, ఆయా రాష్ట్రాలు మిగిలిన 40 శాతం భరించాల్సి ఉంటుంది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ముకశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు అందించగా, ఆయా రాష్ట్రాలు 10 శాతం నిధులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. కేంద్ర పాలిత రాష్ట్రాలకు కేంద్రం పూర్తిగా భరిస్తుంది.

## ఎర్రకోటలో శిలా ఫలకం ఆవిష్కరణ

నేతాజీ సుభాస్ చంద్రబోస్ అజాద్ హింద్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 2018 అక్టోబరు 22న ఎర్రకోటలో ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ పతాకాన్ని ఎగురవేసి శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. విపత్తు సమయంలో సహాయక కార్యక్రమాల్లో విశేష సేవలందించే సిబ్బందికి నేతాజీ సుభాస్ చంద్రబోస్ పేరిట ఏటా అవార్డు అందిస్తామని ఈ సందర్భంగా మోదీ ప్రకటించారు.

## బెంగుళూరులో మెన్ టూ ఉద్యమం ప్రారంభం

మహిళలపై లైంగిక వేధింపుల నిరసన ఉద్యమం "మీటూ" తరహాలో "మెన్ టూ" (పురుషులు కూడా) ఉద్యమం ప్రారంభం అయింది. 2017 సం||లో ఒక లైంగిక వేధింపుల కేసు నుంచి నిర్దోషిగా బయటపడిన మాజీ ఫ్రెంచ్ రాయబారి పాస్కల్ మాజురి సహా ఓ 15 మందితో కలిసి ఈ ఉద్యమాన్ని బెంగుళూరులో ప్రారంభించారు.

## కుడంకుళానికి రష్యా పరికరాలు

తమిళనాడులోని కుడంకుళం అణు కేంద్రం అవసరాలకు రష్యా అణు ఇంధన సంస్థ రోసోటమ్ నుంచి పరికరాలు రవాణా అవుతున్నాయి. ఈ కేంద్రం యూనిట్ 4లో వినియోగానికి ఈ రోసోటమ్ వీటిని ఉత్పత్తి చేసింది.

## 4వ NITI లిటరేచర్ సిరీస్

NITI 4వ లిటరేచర్ సిరీస్ సదస్సు న్యూఢిల్లీలో జరిగింది. ఈ సదస్సులో 2018 సంవత్సరానికి ప్రధానమైన థీమ్ "Leveraging Artificial Intelligence for Inclusive Growth".

## NHRC రజతోత్సవం

జాతీయ మానవ హక్కుల కమీషన్ (NHRC)ని స్థాపించి 25 సం||రాలు పూర్తయిన సందర్భంగా 2018 సం|| అక్టోబరులో ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లలో రజతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మానవ హక్కుల పరిరక్షణ చట్టం-1993 కింద NHRCని 1993 అక్టోబరు 12న ఏర్పాటు చేశారు. 17 లక్షలకుపైగా కేసులను పరిష్కరించి 100 కోట్ల నష్ట పరిహారాన్ని ఇప్పించింది.

## పార్ట్నర్స్ ఫోరం-2018

ఇండియా నాలుగవ గ్లోబల్ పార్ట్నర్స్ ఫోరం -2018 డిసెంబర్లో న్యూఢిల్లీలో జరుగుతుంది. ఈ ఫోరంకు 100 దేశాల నుండి ప్రతినిధులు హాజరు అవుతారు.

## దక్షిణ చైనా సముద్రంపై చైనా వంతెన

ప్రపంచంలోనే పొడవైన వంతెన హాంకాంగ్-మకావులను అనుసంధానం చేస్తూ దక్షిణ చైనా సముద్రంపై చైనా నిర్మించిన ప్రపంచంలోనే అతిపొడవైన వంతెన 2018 అక్టోబరు 24వ తేదీ నుండి ప్రజలకు అందుబాటులో రానుంది. 55 కి.మీ. పొడవైన ఈ వంతెన ప్రపంచంలోనే స్టీల్తో నిర్మించిన అతిపెద్ద వంతెన కాంగ్రౌర విశేషం. హంకాంగ్ - మకావులతో పాటు స్యూహై నగరాల మధ్య రోడ్డురవాణాను పెంపొందించడానికి చైనా ఈ వంతెనను నిర్మించింది.

## H-1B వీసాలో ఎక్కువగా భారతీయులు

అమెరికాలో H-1B వీసాలపై పనిచేస్తున్న ప్రతి నలుగురిలో దాదాపు ముగ్గురు భారతీయులే. అమెరికా పౌరసత్వ వలస సేవల విభాగం తాజా నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. USAలో మొత్తం 4,19,637 మంది విదేశీయులు H-1B వీసాలపై ఉద్యోగాలు చేస్తున్నారని వీరిలో 73.9% మంది భారతీయులు ఉన్నారు. తరువాత స్థానంలో చైనా (11.2%) ఉంది అని వెల్లడించారు.

## దేశంలోనే తొలి సొరంగ రైల్వేస్టేషన్

భారత్-చైనా సరిహద్దులో నిర్మించబోతున్న వ్యూహాత్మకంగా కీలకమైన బిలాస్పూర్ - మనాలి - లేహ్ రైల్వేమార్గంలో దేశంలోనే తొలిసారిగా సొరంగంలో రైల్వేస్టేషన్ను ఏర్పాటు చేయనున్నారు. హిమాచల్ప్రదేశ్లోని కిలాగ్లో ఈ స్టేషన్ను నిర్మించనున్నట్లు రైల్వే అధికారులు చెప్పారు.

## గోయల్కు ప్రతిష్ఠాత్మక కార్నోట్ ప్రైజ్

కేంద్రమంత్రి పీయూష్ గోయల్ విద్యుత్ పునరుత్పత్తి ఇంధన శాఖామంత్రిగా ఉన్నపుడు గ్రామీణ విద్యుధీకరణకు చేసిన సేవలకుల గుర్తింపుగా ఐవీలీగ్ యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా నుంచి ప్రసిద్ధ కార్నోట్ బహుమతిని ఆయన అందుకున్నారు.

## యూత్ ఒలింపిక్స్లో భారత్కు 17వ స్థానం

యూత్ ఒలింపిక్స్లో భారత్కు 17వ స్థానం లభించింది. భారత్ 3 స్వర్ణాలు, 9 రజతాలు, ఒక కాంస్యంతో కలిపి 13 పతకాలతో 17వ స్థానంలో ఉన్నాయి. 2010 సంవత్సరంలో క్రీడల్లో భారత్ 8 పతకాలతో 58 స్థానంలో 2014 క్రీడల్లో రెండు పతాకాలతో 64వ స్థానంలో నిలిచింది.

## సిక్కింలో తొలి విమానాశ్రయం

భారతదేశంలో రెండవ అతిచిన్న రాష్ట్రమైన సిక్కింలో మొట్టమొదటి విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారు. సిక్కిం రాజధాని గ్యాంగ్టక్కు 30 కి.మీ. దూరంలో ఉన్న పాక్యోంగ్ ప్రాంతంలో ఈ విమానాశ్రయాన్ని నిర్మించారు. సిక్కిం విమానాశ్రయం దేశంలో 100వ విమానాశ్రయం మాత్రమే కాకుండా దేశంలో 5 ఎత్తయినా విమానాశ్రయాల్లో ఒకటి.

## నేరం జరిగిన ప్రదేశం వీడియో చిత్రీకరణ

నేర విచారణను కంప్యూటరీకరించే చర్యలో భాగంగా దేశంలోని ఆరు ప్రధాన నగరాల్లో నేరం జరిగిన ప్రదేశాన్ని వీడియోలో చిత్రీకరించడం తప్పనిసరి చేయనున్నారు. మొదటి దశలో న్యూఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగుళూరు, అహ్మదాబాద్, చండీగఢ్ నగరాల్లో అమలు చేస్తారు.

## అగ్రస్థానంలో బాంబే IIT

భారత్‌లో ఉన్నత విద్యాభ్యాసానికి IITలు పెట్టింది పేరని మరోసారి రుజువైంది. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న క్యాకారెలీ సైమండ్స్ (క్యూఎస్) అనే అంతర్జాతీయంగా పేరెన్నికగల సర్వే ప్రకారం బాంబే IIT అగ్రస్థానంలో నిలిచింది. అయితే టాప్ పది విద్యాసంస్థల్లో ఏడు IITలు నిలిచాయి. IISC బెంగుళూరు రెండో స్థానంలో నిలవగా, IIT మద్రాస్ (3), ఢిల్లీ (4), ఖరగ్‌పూర్ (5) కాన్పూర్ (6), రూర్కీ (9) స్థానాల్ల నిలిచాయి. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 7వ స్థానం, IIT హైద్రాబాద్ 16వ స్థానంలో, ఉస్మానియా (34), ఆంధ్రా విశ్వవిద్యాలయం (46), శ్రీవెంకటేశ్వర 38 స్థానాల్లో ఉన్నవి.

## ప్రధానుల మ్యూజియంకు శంకుస్థాపన

దేశ రాజధాని న్యూఢిల్లీలోని తీన్‌మూర్తి ఎస్టేట్స్‌లో నిర్మించనున్న "భారత ప్రధానమంత్రుల మ్యూజియం"కు కేంద్ర మంత్రులు మహేష్ శర్మ, హర్దీప్ సింగ్ పూరి శంకుస్థాపన చేశారు. 10,975.36 చ||కి||మీ విస్తీర్ణంలో రూ. 271 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు.

## భారత సంతతి వ్యక్తికి ఐన్‌స్టీన్ ప్రైజ్

భారత సంతతి వ్యక్తి ప్రొఫెసర్ అభయ్ అష్టేకర్‌కు ఐన్‌స్టీన్ ప్రైజ్ - 2018 లభించింది. ఈమేరకు అమెరికన్ ఫిజికల్ సొసైటీ ప్రకటించింది. ఇతను అవార్డుతో పాటు పది వేల డాలర్లు నగదు ప్రోత్సాహకాన్ని అందుకుంటారు.

## పారిశ్రామిక విప్లవ కేంద్రంగా భారత్

ప్రపంచ ఆర్థిక వేదిక (WEF) భారత్‌ను నాలుగో తరం పారిశ్రామిక విప్లవ కేంద్రంగా ఎంచుకుంది. ఈ కేంద్రాన్ని 2018 అక్టోబరు 11న ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. ఇలాంటి కేంద్రాలు ఇప్పటికే శాన్‌ఫ్రాన్సిస్కో, టోక్యో, బీజింగ్‌లు ఉన్నాయి.

## NHRC సిల్వర్ జూబ్లి సెలబ్రేషన్స్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్ 25వ యానివర్సరీ సెలబ్రేషన్స్‌ను ప్రారంభించారు. గవర్నమెంట్ యొక్క సస్టేయినబుల్ డెవలప్‌మెంట్ లక్ష్యాల గురించి వివరించారు.

## తక్కువ అవినీతిలో APకి మూడవ స్థానం

దేశంలో అవినీతి తక్కువగా ఉన్న రాష్ట్రాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలో ఉంది. ఈ అంశంలో గుజరాత్, కేరళ రాష్ట్రాలు మొదటి రెండు స్థానాలలో ఉన్నాయి. తమిళనాడు, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లు అట్టడుగు స్థానంలో ఉన్నాయి. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ ఇండియా, లోకల్ సర్కిల్స్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ఇండియన్ కరప్షన్ సర్వే - 2018 ఈ విషయాన్ని వెల్లడించింది. దేశంలో మొత్తం 13 రాష్ట్రాలలో ఈ ఆన్‌లైన్ సర్వే నిర్వహించారు. అవినీతి నిరోధక బిల్లు (సవరణ) -2018 ఇటీవల పార్లమెంటులో ఆమోదం పొందిన నేపథ్యంలో ఈ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఆన్‌లైన్ సర్వే చేపట్టిన రాష్ట్రాలు ఢిల్లీ, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లు ఉన్నాయి.

## మానవ హక్కుల మండలిలో భారత్ విజయం

UNO అనుబంధ సంస్థ మానవ హక్కుల మండలి ఎన్నికల్లో భారత్ ఘన విజయం సాధించింది. రహస్య ఓటింగ్‌లో మొత్తం 193 మంది సభ్యులకు గాను 188 మంది భారత్‌కు మద్దతు పలికారు. ఈ మండలిలో భారత్ సభ్యత్వం 2019 జనవరి 1వ తేదీ నుండి మూడు సంవత్సరాలపాటు కొనసాగుతుంది.

## ఢిల్లీ డిక్లరేషన్

హిందూ మహాసముద్ర ప్రాంతంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచేందుకు ఉద్దేశించిన ఢిల్లీ డిక్లరేషన్‌ను హిందూ మహాసముద్ర పరివేష్ఠిత దేశాల కూటమిలోని 21 దేశాలు స్వీకరించాయి. ఢిల్లీ సమీపంలోని గ్రేటర్ నోయిడాలో ఇటీవల రెండో గ్లోబల్ ఇన్వెస్ట్ ఇండియా ISA పార్టనర్ షిప్ రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ సమావేశం జరిగింది.

## ఇండియా స్కిల్స్-2018

భారతదేశంలోనే అతి పెద్ద India Skills -2018 న్యూఢిల్లీలో జరిగింది. దీనిలో 164 మందికి స్కిల్ డెవలప్‌మెంట్ అవార్డులు అందజేశారు.

## ఉత్తరాఖండ్‌లో ఇన్వెస్టర్స్ సమ్మిట్

డిస్టినేషన్ ఉత్తరాఖండ్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ - 2018ని ప్రధానమంత్రి మోదీ ప్రారంభించారు. పెట్టుబడులకు భారతదేశం అనుకూలంగా మారుతుంది అని ఆయన వ్యాఖ్యానించారు.

## నవంబరు, డిసెంబరు నెలల్లో అయిదు రాష్ట్రాల ఎన్నికలు

తెలంగాణతో సహా అయిదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలను కేంద్ర ఎన్నికల కమీషన్ ప్రకటించింది. రాజస్తాన్ (200), మధ్యప్రదేశ్ (230), తెలంగాణ (119), చత్తీస్‌గడ్ (96), మిజోరాం (40) స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. చత్తీస్‌గడ్‌లో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. మధ్యప్రదేశ్, మిజోరాం, రాజస్తాన్, తెలంగాణల్లో ఒకేదశలో ఎన్నికలు జరుగుతాయి. అన్ని రాష్ట్రాలలో డిసెంబరు 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## రబీ పంటలకు మద్దతు ధర పెంపు

2018-19 వ్యవసాయ సంవత్సరానికి వర్తించేలా రబీ పంటల మద్దతు ధరలను కేంద్రం పెంచింది. ఈ ధరల ప్రకారం శనగలకు క్వింటా రూ. 4,620, తెల్ల కుసుమలకి క్వింటా రూ. 4,945 మద్దతు ధరలను కేంద్రం పెంచింది.

## గోధుమలపై మద్దతుధర పెంపు

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో రబీ పంటలపై కనీస మద్దతుధర ప్రస్తుత ధరపై రూ. 105 పెంచడం జరిగింది. రైతులు తాము పండించిన ధాన్యంపై పెట్టిన ఖర్చులో 50% అధికంగా లాభాలు వచ్చేలా మద్దతుధరను పెంచింది.

## ప్రభుత్వ ఆన్‌లైన్ చెల్లింపుల్లో భారత్‌కు 28వ స్థానం

ఆన్‌లైన్ (ఇ) చెల్లింపులు జరపడంలో ప్రభుత్వ పాత్రకు సంబంధించి భారతదేశ ర్యాంకింగ్ 28వ స్థానానికి పెరిగింది. 2011 సం||లో 36వ స్థానంలో ఉంది. డిజిటల్ మౌలిక సదుపాయాలు మరింత మందికి అందుబాటులోకి తేవడానికి తోడు సామాజిక - ఆర్థిక పరిస్థితులు మెరుగవ్వాల్సి ఉందని ఒక సర్వే పేర్కొంది. ఈ జాబితాలో ఫ్రాన్స్, డెన్మార్క్ తదుపరి స్థానాలు పొందాయి.

## హిమ దాస్‌కు IOC ఉద్యోగం

భారత స్ప్రింటర్ హిమ దాస్‌కు ప్రభుత్వం చమురు కంపెనీ అయిన ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ (IOC) ఉద్యోగం ఇచ్చింది. మానవ వనరుల విభాగంలో ఉద్యోగం ఇవ్వడం జరిగింది.

## నూతన టెలికాం విధానం

నూతన టెలికాం విధానం నేషనల్ డిజిటల్ కమ్యూనికేషన్స్ పాలసీ 2018 సం||నికి కేంద్ర కేబినేట్ ఆమోదించింది. 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను రాబట్టడంతోపాటు 2022 నాటికి 40 లక్షల ఉద్యోగాల కల్పన ఈ విధానం లక్ష్యాలు.

## వ్యవసాయంలో పెరిగిన మహిళలు

వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న మహిళల సంఖ్య స్వల్పంగా పెరిగింది. ఈమేరకు 2015-16 సంవత్సరంలో చేపట్టిన గణన వివరాలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ గణాంకాల ప్రకారం 2010-11 సం||లో 12.7 శాతం మహిళా రైతులు ఉండగా 2015-16 నాటికి 13.87 శాతానికి వారి సంఖ్య పెరిగింది.

## RTI చట్టం పరిధిలోకి BCCI

సమాచార హక్కు చట్టం పరిధిలోకి భారత క్రికెట్ నియంత్రణ మండలి వచ్చింది. ఇకపై ప్రజలు సమాచార హక్కు చట్టం కింద ఏదైనా సమాచారం అడిగితే BCCI తప్పనిసరిగా వెల్లడించాల్సి ఉంది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ఆధారంగా ఇవ్వడం జరిగింది.

## UNO సమావేశంలో ప్రసంగించిన సుష్మా స్వరాజ్

UNO సాధారణ అసెంబ్లీ సర్వసభ్య సమావేశంలో భారత విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ 2018 సెప్టెంబరు 29వ తేదీన ప్రసంగించారు. ఆమె ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని, శాంతిని రూపొందించాలని ప్రసంగించారు.

## భారత్‌లో లింగ అసమానత్వం అధికం

భారత్ ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నా లింగ అసమానత్వం, మహిళలపై హింస (45 శాతం) అధికంగా ఉన్నాయని తాజా ప్రపంచ లింగ సూచీలో వెల్లడైంది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల లింగ సూచీని సమాన కొలమానాలు - 2030 అనే ప్రపంచ భాగస్వామ్య సంస్థ వెల్లడించింది. భారత్, ఇండోనేషియా, కెన్యా, సెనెగల్, కొలంబియా, ఎల్‌సాల్వెడార్ దేశాల లింగ సమానత్వ ప్రగతిని ఎస్‌డి లింగ సూచీ వెల్లడించింది.

## ప్రభుత్వ సంస్థగా GSTN

GSTకి IT వ్యవస్థను అందించే GST నెట్‌వర్క్‌ను ప్రభుత్వ సంస్థగా మార్చే ప్రతిపాదనను కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. దీనితో GSTN ప్రభుత్వ సంస్థగా మారింది. GSTNలో కేంద్ర, రాష్ట్రాలకు కలిపి 49 శాతం వాటా ఉంది.

## కోర్టు విచారణలు ప్రత్యక్ష ప్రసారం

రాజ్యాంగ, జాతీయ ప్రయోజనాలున్న కేసుల విచారణను కోర్టుల నుంచి ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతినిచ్చింది. రాజ్యాంగ ధర్మాసనాలను విచారిస్తున్నపుడు ప్రత్యక్ష ప్రసారానికి అనుమతి ఇస్తామని జస్టిస్ దీపక్ మిశ్రా తెలియజేశారు.

## సెప్టెంబరు

## మహిళలకు శబరిమలలో ప్రవేశం

శబరిమలలోని అయ్యప్ప దేవాలయంలోకి మహిళల ప్రవేశంపై శతాబ్దాలుగా ఉన్న సంప్రదాయాన్ని కొట్టివేస్తూ సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. వయస్సుతో సంబంధం లేకుండా మహిళలందరూ ఆలయంలోకి వెళ్లవచ్చు అంటూ తీర్పు ప్రకటించింది. రుతుకాలం వయస్సులో ఉండే 10-59 సంవత్సరాలలోపు బాలికలు, మహిళలకు ఆలయ ప్రవేశాన్ని నిరోధిస్తూ పాటిస్తున్న సంప్రదాయం చట్టానికి, రాజ్యాంగానికి వ్యతిరేకమని స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా ఆధ్వర్యంలో అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 4:1 మెజార్టీతో ఈమేరకు తీర్పును వెలువరించింది. మత సంప్రదాయం తప్పనిసరికాదు అని వ్యాఖ్యానించింది.

## పదోన్నతుల్లో SC, STలకు రిజర్వేషన్లు

ప్రభుత్వ ఉద్యోగాల పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించవచ్చని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఈమేరకు కోటా అమలుకు ముందు రాష్ట్రాలు SC, STల వెనుకబాటుతనంపై సమాచారం సేకరించాల్సిన అవసరం లేదని తీర్పునిచ్చింది.

## వివాహేతర సంబంధం నేరం కాదు

వివాహేతర సంబంధం నేరం కాదు అని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. భర్తకు మహిళ వ్యక్తిగత ఆస్తి కాదని పేర్కొంటూ వివాహేతర సంబంధాన్ని నేరంగా పరిగణిస్తున్న IPC సెక్షన్ 497ను కొట్టివేసింది. ప్రధాన న్యాయమూర్తి మిశ్రా నేతృత్వంలో అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈమేరకు తీర్పునిచ్చింది. వివామేతర సంబంధం ఈ దేశాల్లో నేరం. అవి ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, ఇండోనేషియా, ఇరాన్, మాల్దీవులు, నేపాల్, పాకిస్తాన్, ఫిలిప్పైన్స్, UAE, అల్జీరియా, కాంగో, ఈజిప్ట్, మొరాకో, నైజీరియా, అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు. ఈ దేశాలలో నేరం కాదు. అవి చైనా, జపాన్, బ్రెజిల్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, స్కాట్లాండ్, నెదర్లాండ్స్, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రియా, ఐర్లాండ్, బార్బడోస్, బెర్ముడా, జమైకా, ట్రినిడాడ్ అండ్ టుబాగో, దక్షిణ కొరియా, గ్వాటెమాలా.

## చక్కెర రంగానికి 5538 రూ|| కోట్ల ప్యాకేజీ

మిగులు చక్కెర నిల్వల సమస్యకు పరిష్కారం చూపే క్రమంలో భాగంగా చక్కెర రంగానికి రూ. 5538 కోట్ల మేర ప్యాకేజీ ఇచ్చే ప్రతిపాదనకు కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. చక్కెర ఉత్పత్తి, ఎగుమతి వ్యయాల తగ్గింపుకు ఈ సాయం అందించనున్నారు.

## ఆధార్ తప్పనిసరి కాదు - సుప్రీంకోర్టు

ఆధార్ రాజ్యాంగబద్ధంగా చెల్లుబాటు అవుతుంది అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ప్రధాన న్యాయమూర్తి మిశ్రా నేతృత్వంలో అయిదుగురు సభ్యులు గల రాజ్యాంగ ధర్మాసనం 1448 పేజీలతో సవివరమైన, కీలకమైన తీర్పును 4:1 మెజారిటీతో వెలువరించింది. సర్వశిక్షా అభియాన్ వంటి పథకాల కోసం 6-14 సంవత్సరాల ఏళ్ళ మధ్య వయస్సున్న పిల్లల ఆధార్ నమోదు తప్పనిసరికాదని తెలిపింది. జాతీయ భద్రత పేరుతో సమాచారాన్ని పంచుకొనేందుకు అవకాశం కల్పిస్తూ ఆధార్ చట్టం - 2016లో చేర్చిన మినహాయింపును కొట్టివేసింది. 2009 జనవరిలో భారత విశిష్ఠ గుర్తింపు ప్రాధికార సంస్థ (UIDAI) ను ప్రారంభిస్తూ ప్రణాళికా సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. 2012 నవంబరులో ఆధార్ చెల్లుబాటును సవాలు చేస్తూ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కె.ఎస్.పుట్టస్వామి ఇతరులు సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఆధార్ అనేది పాన్ కార్డు పొందటానికి, ఆదాయపు పన్ను రిటర్న్స్ దాఖలుకు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ రాయితీలు పొందటానికి అవసరం. బ్యాంకు ఖాతాలకు, మొబైల్ ఫోన్లకు, పాఠశాలలో ప్రవేశానికి ఆధార్ అవసరం లేదు.

## సిటీ ఎక్స్‌పో ఇండియా - 2018

ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు జైపూర్‌లో స్మార్ట్ సిటీ ఎక్స్‌పో ఇండియా - 2018ని ప్రారంభించారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్ర, సాంకేతిక విధానాలపై అవగాహన కల్పిస్తారు.

## ఫోర్బ్స్ టైకూన్స్ జాబితా

ఫోర్బ్స్ ఇండియా మ్యాగజైన్ రూపొందించిన ఫోర్బ్స్ టైకూన్స్ జాబితాలో బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు, అపోలో లైఫ్ MD ఉపాసన కామినేనికి చోటు దక్కింది. ఉన్నత శిఖరాలు అధిరోహించిన 22 మంది భారత యువ సాధకులతో ఈ జాబితాను రూపొందించారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో భారత్ భేష్

బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడంలో భారత్ 2017 సంవత్సరంలో గణనీయమైన పురోగతి సాధించిందని అమెరికా అధికార నివేదిక ప్రకటించింది. 2017 సంవత్సరంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో పురోగతి సాధించిన 14 దేశాలలో భారత్ ఒకటిగా నిలిచింది. అమెరికా కార్మిక శాఖ విడుదల చేసిన చైల్డ్ లేబర్ అండ్ ఫోర్స్‌డ్ లేబర్ వార్షి నివేదికలో ఈ వివరాలు ఉన్నాయి.

## పంజాబ్ స్థానిక (పంచాయితీ) ఎన్నికల్లో ఘన విజయం

పంజాబ్ జిల్లా పరిషత్, పంచాయితీ సమితి ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 354 జిల్లా పరిషత్ స్థానాలకుగాను 331 సీట్లు దక్కించుకుంది. శిరోమణి అకాలీదళ్ 18, బిజేపీ 2 స్థానాల్లో విజయం సాధించారు.

## PMAYలో ఉత్తరప్రదేశ్‌దే అగ్రస్థానం

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఉత్తరప్రదేశ్‌లో 11 లక్షల పేద కుటుంబాలకు ఇళ్లను మంజూరు చేసింది. 2022 సంవత్సరంకల్లా రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఇళ్ళను మంజూరు చేస్తామని ప్రకటించారు.

## ఢిల్లీకి 16వ స్థానం

ప్రపంచంలో అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాల జాబితాలో దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 16వ స్థానం సాధించింది. 20 విమానాశ్రయాల జాబితాను అంతర్జాతీయ విమానాశ్రయాల మండలి ప్రకటించింది. అమెరికాలోని అట్లాంటా హార్ట్స్ ఫీల్డ్ - జాక్సన్ విమానాశ్రయం 10.39 కోట్ల మంది ప్రయాణీకులతో తొలి స్థానంలో నిలిచింది. చైనాలో బీజింగ్ విమానాశ్రయం రెండో స్థానంలో ఉంది. దుబాయి విమానాశ్రయం మూడో స్థానంలో ఉంది.

## ఆయుష్మాన్ భారతం

ఆయుష్మాన్ భారత్ (ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన)ను ప్రధానమంత్రి జార్ఖండ్‌లోని రాంచీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రారంభించారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమం. సమాజంలో 50 కోట్ల మంది ఈ పథకం పరిధిలోకి వస్తారు. ఆధార్ కార్డు తప్పనిసరికాదు. అయితే లబ్దిదారుడిగా నమోదు చేయుటకు ఎన్నికల గుర్తింపు కార్డు లేదా రేషన్ కార్డు చూపించాలి.

## లైంగిక నేరస్తుల జాతీయ రిజిస్టర్ ప్రారంభం

మహిళలు, చిన్నారులపై జరుగుతున్న లైంగిక నేరాలను అరికట్టేందుకు లైంగిక నేరస్తుల జాతీయ రిజిస్టర్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ రిజిస్టర్‌లో 4.40 లక్షల మంది నేరస్తుల పేర్లు, చిరునామా, వేలిముద్రలు, ఆధార్, పాన్ నంబర్లు, DNA నమూనాలు వంటి అంశాలను పొందుపరిచారు. దేశంలోని లైంగిక నేరస్తుల వివరాలను ఒకచోట పొందుపరచడం ఇదే మొదటిసారి. రిజిస్టర్‌ను జాతీయ నేర గణాంకాల సంస్థ (NCRB) నిర్వహిస్తుంది.,

## ప్రధాని స్థిర చరాస్తుల వివరాలు

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్థిరచరాస్తుల వివరాలను ప్రధాని కార్యాలయం వెల్లడించింది. వివరాల ప్రకారం మొత్తం స్థిరచరాస్తుల విలువ రూ. 2.28 కోట్లుగా ఉంది.

## అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం ప్రారంభం

వారణాసిలో బెనారస్ హిందూ యూనివర్సిటీలో అటల్ ఇంక్యుబేషన్ కేంద్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుకు వ్యయం 550 కోట్ల రూపాయలు.

## భారత్‌లోనే అత్యధిక శిశు మరణాలు

ప్రపంచవ్యాప్తంగా అత్యధిక శిశు మరణాలు భారత్‌లోనే సంభవిస్తున్నాయని యునైటెడ్ నేషన్స్ ఇంటర్ ఏజెన్సీ గ్రూప్ ఫర్ చైల్డ్ మోర్టాలిటీ ఎస్టిమేషన్ (యూనిగ్మె) వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగా పుడుతున్న పిల్లల్లో 18 శాతం మంది భారత్‌లోనే జన్మిస్తున్నారు.

## తలాక్‌ను నిషేధిస్తూ ఆర్డినెన్స్

ముస్లింలకు తక్షణం విడాకులు ఇచ్చేందుకు వీలు కల్పించే ట్రిపుల్ తలాక్ పద్ధతికి నేరంగా పరిగణించే ఆర్డినెన్సుకు కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. దీని ప్రకారం ట్రిపుల్ తలాక్ చెప్పడం నిషిద్ధం. చట్ట విరుద్ధం, శిక్షార్హం అవుతుంది. ఈ నేరానికి పాల్పడే భర్తకి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను ప్రతిపాదిస్తూ నిబంధనలు చేర్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన ట్రిపుల్ తలాక్ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందినా, రాజ్యసభలో పెండింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. అందువల్ల తలాక్‌పై రూపొందించిన బిల్లుపై రాష్ట్రపతి సంతకం చేశారు.

## మహిళల ఆత్మహత్యలు భారత్‌లోనే అధికం

ప్రపంచంలో ఆత్మహత్యలు చేసుకున్న మహిళల్లో అత్యధికంగా 36.6% భారత్‌లోనే ఉన్నారని ది లాన్సెట్ అనే ప్రజారోగ్య పత్రిక వెల్లడించింది. పురుషుల్లో ఆత్మహత్యలు 26 శాతంగా ఉన్నాయని వెల్లడించింది. 15 సంవత్సరాల నుండి 39 ఏళ్ల మధ్య వయస్సున్న వారిలో అత్యధికంగా 63 శాతం ఆత్మహత్యలు భారత్‌లోనే నమోదవుతున్నాయని తెలిపింది.

## 32.61 కోట్లకు చేరిన జనధన్ ఖాతాలు

ప్రతి కుటుంబానికి బ్యాంక్ అకౌంట్ ఉండాలనే ఉద్దేశ్యంతో 2014 ఆగస్టు 15న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన జన్‌ధన్ యోజనలో ఖాతాదారుల సంఖ్య 32.61 కోట్లకు చేరిందని కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. 2018 సెప్టెంబరు 14తో ముగిసిన ఈ పథకాన్ని ప్రతివ్యక్తికి ఒక అకౌంట్ ఉండాలనే లక్ష్యంతో కొనసాగించాలని కేంద్రం ఇటీవల నిర్ణయించింది.

## స్వచ్ఛతే సేవ

స్వచ్ఛతే సేవ కార్యక్రమాన్ని నరేంద్ర మోదీ ఢిల్లీలో ప్రారంభించారు. ప్రజా జీవన ప్రమాణాలను పెంచడంలో పరిశుభ్రత ముఖ్య భూమికను పోషిస్తుందని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రత 90 శాతానికి చేరుకుంది.

## PM - ఆశా

రైతులకు ఖచ్చితంగా కనీస మద్దతు ధర లభించేలా PM-ఆశా ప్రధానమంత్రి అన్నదాత ఆయ్ సంరక్షణ అభియాన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. పంట ఉత్పత్తుల సేకరణలో రైతులకు సరైన ధర లభించేలా చేయడమే ఈ పథకం లక్ష్యం.

## ఖేలో ఇండియా ఉపకార వేతనాలు

ఖేలో ఇండియా స్కాలర్‌షిప్ పథకానికి దేశవ్యాప్తంగా 734 మంది అథ్లెట్లను భారత క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్) ఎంపిక చేసింది. ఖేలో ఇండియా ప్రతిభాన్వేషణ కార్యక్రమం ద్వారా సాయ్ వీరిని ఎంపిక చేసింది.

## జాతీయ విపత్తు ముప్పు సూచీ

జాతీయ విపత్తు ముప్పు సూచీలో అధికంగా నష్టపోయే రాష్ట్రం మహారాష్ట్ర. దాని తరువాత పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లు ఉన్నవి. ఈ సూచీలో ఆంధ్రప్రదేశ్ 8వ ర్యాంకుతో ఉందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలిపింది.

## బెంగుళూరు స్పేస్ ఎక్స్‌పో

6వ బెంగుళూరు స్పేస్ ఎక్స్‌పో ISRO ఛైర్మన్ K.శివన్ బెంగుళూరులో ప్రారంభించారు. ఈ ఎక్స్‌పో మూడు రోజులపాటు జరుగుతుంది. ఈ ఎక్స్‌పోకు భారతీయ పారిశ్రామికవేత్తలు హాజరు అయినారు.

## ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన

కేంద్ర ప్రభుత్వం చిన్న పిల్లల్లో కేన్సర్ నిర్మూలన కోసం ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకాన్ని 2022 సంవత్సరంకల్లా కేన్సర్ నిర్మూలన చేయాలని కేంద్రం నిర్ణయించింది.

## 2021 సం|| జనాభా లెక్కల్లో OBC గణన

స్వాతంత్ర్యం తర్వాత దేశంలో జనగణనలో భాగంగా తొలిసారి OBC జనాభా లెక్కలను 2021 సంవత్సరంలో చేపడతారు. OBC జనాభా లెక్కల గణన 1931వ సంవత్సరంలో బ్రిటీషువారి పాలనలో జరిగింది. ఆ గణాంకాల ఆధారంగా 1992 సం||లో కేంద్రంలో OBCలకు 27% రిజర్వేషన్లను ప్రకటించింది.

## నాగ్‌పూర్‌లో స్క్రబ్ టైఫస్ విషజ్వరం

డెంగీ తర్వాత అంతటి తీవ్రస్థాయిలో స్క్రబ్ టైఫస్ ఓరియెన్షియా షుషుగముసి అనే ప్రమాదకర బ్యాక్టీరియా కారణంగా విషజ్వరం మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో విస్తరిస్తుంది. వ్యాధి సోకిన రోగుల్లో 30-40 సంవత్సరాల మధ్య వయస్సువారే ఎక్కువగా ఉన్నారు.

## తొమ్మిది రాష్ట్రాలపై సుప్రీం రూ. లక్ష చొప్పున జరిమానా

పట్టణ ప్రాంతంలో ఇళ్ళులేని నిరాశ్రయులకు ఆవాసాలు కల్పించడంలో 2018 మార్చి 22న ఇచ్చిన తీర్పును ఉల్లంఘించినందుకుగాను సుప్రీంకోర్టు తొమ్మిది రాష్ట్రాలపై లక్ష రూపాయల (ఒక్కో రాష్ట్రంపై) జరిమానా విధించింది. హర్యానా రాష్ట్రంపై అయిదు లక్షల రూపాయల జరిమానా విధించింది. జరిమానా విధింపబడిన రాష్ట్రాలు చండీఘడ్ కేంద్ర పాలిత ప్రాంతం, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, మణిపూర్, గోవా, మిజోరాం, మేఘాలయ, ఒడిశా, త్రిపుర రాష్ట్రాలపై లక్ష రూపాయల జరిమానా విధించింది.

## స్వలింగ సంపర్కం నేరం కాదు

పరస్పర అంగీకారంతో ఇద్దరు వయోజనుల మధ్య జరిగే స్వలింగ సంపర్కంగానీ, స్త్రీ-పురుషుల మధ్య ప్రైవేటుగా జరిగే లైంగిక చర్యగానీ నేరం కాదని సుప్రీంకోర్టు సంచలనాత్మక రీతిలో తీర్పు వెలువరించింది. అంశాలపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్ర నేతృత్వంలోని అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది. ఈ కేసుపై పోరాటం 17 సంవత్సరాలుగా జరుగుతుంది.

## నల్సా పరిహార పథకం

అత్యాచారాలు, దాడులకు గురైన మహిళలకు న్యాయం చేయడానికి జాతీయ న్యాయ సేవల సంస్థ (నల్సా) రూపొందించిన "పరిహార పథకం" 2018 అక్టోబరు 2వ తేదీ నుండి అమలులోకి వస్తుంది. కోర్టు ఉత్తర్వు ప్రకారం లైంగిక దాడికి గురైన మైనర్ బాధితులకు రూ. 4 లక్షల నుంచి రూ. 7 లక్షల వరకు పరిహారం అందుతుంది.

## జాతీయ పోషకాహార మాసంగా సెప్టెంబరు

పోషకాహార సమస్య వల్ల ఆర్థిక వ్యవస్థ, మానవాభివృద్ధికి వాటిల్లుతున్న నష్టాన్ని నివారించేందుకు జాతీయ పోషకాహార సంస్థ కార్యాచరణను ప్రారంభించింది. పోషకాహార ప్రాధాన్యాన్ని వివరించడానికి సెప్టెంబరు నెలను జాతీయ పోషకాహార మాసంగా ప్రకటించింది.

## రైళ్లలో భద్రతకు రైల్ సురక్ష యాప్

రైల్ ప్రయాణికులకు ఎదురయ్యే భద్రత పరమైన సమస్యలను సత్వరమే పరిష్కరించడం కోసం రైల్ సురక్ష పేరుతో రైల్వే శాఖ మొబైల్ యాప్‌ను రూపొందించింది. ఈ యాప్ ద్వారా సెంట్రల్ రైల్వే పరిధిలోని దూరప్రాంత, లోకల్ రైలు ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుంది.

## స్మార్ట్ ఇండియా హకథాన్

ప్రపంచ అతిపెద్ద ఇన్నోవేషన్ మోడల్ స్మార్ట్ ఇండియా హకథాన్-2019 న్యూఢిల్లీలో ప్రారంభించారు. దీనిని మానవ వనరుల శాఖ మంత్రి ప్రారంభించారు. ఈ హకథాన్‌లో MHRD, AICTEలు కూడా పాల్గొన్నాయి.

## తపాల బ్యాంక్ సేవలు

భారత తపాల బ్యాంకు సేవలు 2018 సెప్టెంబరు 1వ తేదీన ప్రారంభించారు. ప్రధానమంత్రి ఈ సేవలను ప్రారంభించారు. అదే సమయంలో IPPB సేవల్ని దేవంలోని 650 శాఖలు, 1250 యాక్సెస్ పాయింట్ల వద్ద లైవ్‌లో ప్రారంభించబోతున్నారు. IPPB కార్యాకలాపాలతో సాధారణ పౌరులకు వేగవంతంగా ఆర్థిక సేవలు అందుతాయి. ఈ సేవల ద్వారా ఇంటివద్దకు వచ్చి అందించే బ్యాంకింగ్ సేవలపై చార్జీ (డిపాజిట్/ఉపసంహరణ) రూ. 25. ఇంటి వద్దకు వచ్చి అందించే ఒక్కో డిజిటల్ లావాదేవీలపై రుసుము (డిపాజిటేతర, ఉపసంహరణేతర సేవలు) రూ. 15.

## తెలుగు రాష్ట్రాల్లో ఇజ్రాయేల్ వీసా కేంద్రాలు

దక్షిణ భారతదేశంలో ఇజ్రాయేల్ వీసా అప్లికేషన్ల సెంటర్లను ప్రారంభించనున్నట్లు ఇజ్రాయేల్ అధికారులు వెల్లడించారు. దక్షిణ భారతదేశంలో అనేక మంది కోరుకుంటున్నారని తెలియజేశారు. ప్రత్యేకంగా ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలలో ప్రజలు ఎక్కువ సంఖ్యలో కోరుకుంటున్నారని తెలియజేశారు.

# ఆగస్టు - 2018

## కొండ చరియల దుర్ఘటనల్లో 20 శాతం భారత్‌లోనే

ప్రపంచ వ్యాప్తంగా కొండ చరియలు విరిగి పడుతుండటానికి మానవుడి కార్యకలాపాలే కారణమని షెఫీల్డ్ విశ్వవిద్యాలయాల పరిశోధకులు నిర్వహించిన అధ్యయనాల్లో వెల్లడయింది. 2004 నుండి 2016 మధ్య 4800 దుర్ఘటనలు జరిగాయి.

## రైల్వే కోచ్‌లపై స్వచ్ఛ భారత్ లోగో

మహాత్మాగాంధీ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పలు కార్యక్రమాలు చేపట్టాలని రైల్వే శాఖ నిర్ణయించింది. మహాత్ముడిని స్మరిస్తూ అన్ని రైలు కోచ్‌లపై స్వచ్ఛ భారత్ లోగోతో పాటు జాతీయ జెండాను ముద్రించనున్నట్లు రైల్వే బోర్డు వెల్లడించింది.

## ఎగ్జిమ్ బ్యాంక్

భారతదేశంలో ఉన్న ఎగ్జిమ్ బ్యాంక్ బ్రిక్స్ (BRICS) దేశాలలో ఉన్న అభివృద్ధి బ్యాంకులతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. ఈ బ్యాంకులు అన్ని కలిపి BRICS ఇంటర్ బ్యాంకు కోఆపరేషన్ మెకానిజంగా మారి దాని ఆధీనంలో పనిచేస్తాయి.

## సైన్ తీటా బై కాస్ తీటా

గణితశాస్త్రంలో జ్యామితి లేదా రేఖాగణితంలో సైన్ తీటా కాస్ తీటా ఆధారంగా కోణాల గురించి వివరించేదే 'త్రికోణమితి'. క్రీ.పూ. 120 సంవత్సరాల క్రితం గ్రీకు ఖగోళ శాస్త్రజ్ఞుడు హిప్పార్కస్ దీనికి ఆద్యుడని ఇప్పటివరకు భావించారు. ఆయనకు 1500 ఏళ్ల క్రితమే అంటే 3700 సంవత్సరంలో ఇరాన్‌లో విలసిల్లిన మెసపటోమియా నాగరికత కాలంలో త్రికోణమితి ఉండేదని ఆస్ట్రేలియాకు చెందిన న్యూసౌత్‌వేల్స్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధనలో తేలింది.

## ఉన్నత విద్యాలయాల్లో జంక్ ఫుడ్ విక్రయాలపై నిషేధం

దేశవ్యాప్తంగా ఉన్న అన్ని వర్సిటీలు, ఉన్నత విద్యాలయాల్లో జంక్ ఫుడ్ విక్రయాలను నిషేధించవలసిందిగా యుజిసి ఆదేశించింది. ఉప్పు, కొవ్వు పదార్థాలు అధికంగా ఉండటం వలన నిషేధించడం జరిగింది.

## UAE సాయాన్ని తిరస్కరించిన కేంద్రం

వరదల కారణంగా నష్టపోయిన కేరళను ఆదుకొనేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరైట్స్ ప్రకటించిన రూ. 700 కోట్ల ఆర్థిక సాయాన్ని కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. 2004 సం||లో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం విపత్తు సహాయ విధానంలో భాగంగా విదేశీ సహాయాన్ని అంగీకరించకూడదు అని ఆనాటి ప్రభుత్వం నిర్ణయించింది.

## 2050 నాటికి జనాభాలో భారత్ మొదటిస్థానం

2050వ సంవత్సరం నాటికి భారత జనాభా చైనా కంటే 25 శాతం అధికంగా ఉంటుందని వాషింగ్‌టన్‌కు చెందిన పాపులేషన్ రిఫరెన్స్ బ్యూరో వెల్లడించింది. 2018 సం|| ప్రపంచ జనాభా గణాంకాలను సంస్థ విడుదల చేసింది.

## భారత్‌లో తొలి పెంగ్విన్ జననం

దక్షిణ ముంబాయిలోని బైకలా జీజామాతా జంతు ప్రదర్శనశాలలో 2018 ఆగస్టు 15వ తేదీన భారతదేశంలో మొట్టమొదటిసారిగా హంబోల్ట్ పెంగ్విన్ పిల్ల జన్మించిందని ముంబాయి మున్సిపల్ కార్పోరేషన్ తెలియజేసింది. మిస్టర్ మోల్ట్, ఫ్లిప్పర్ అనే పెంగ్విన్లకు ఇది జన్మించింది.

## రాజ్యసభ ఎన్నికలకు నోటా వర్తించదు

రాజ్యసభ ఎన్నికల్లో నోటా బటన్ను నొక్కేందుకు అనుమతి ఇస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు రద్దు చేసింది. రాజ్యసభ ఎన్నికల్లో నోటాను అనుమతించరాదని తెలిపింది.

## గ్రామీణ ప్రాంతాలలో 88% పొదుపు ఖాతాలు

NABARD ఫైనాన్షియల్ సర్వే ద్వారా చేసిన సర్వే ప్రకారం భారతదేశంలో 88 శాతం గ్రామీణ ప్రజలకు పొదుపు ఖాతాలు ఉన్నాయని తెలియజేసింది. ఈ సర్వే 29 రాష్ట్రాలలో, 245 జిల్లాలలో జరిగింది. 24 శాతం గ్రామీణ ప్రజలకు ATMలు ఉన్నాయని తెలియజేసింది.

## అటవీశాతం పెరుగుదలకు రూ.66,000 కోట్లు

కేంద్ర ప్రభుత్వం అటవీ శాతం పెంచడం కోసం రూ. 66,000 కోట్లను కేటాయించింది. రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ నిధులను ఖర్చుపెడతారు.

## కేరళకు 25 కోట్ల రూపాయలు తెలంగాణ సాయం

భారీ వర్షాలు, వరదలతో ఇబ్బంది పడుతున్న కేరళ రాష్ట్రానికి రూ. 25 కోట్లను తెలంగాణ తరపున తక్షణ సహాయంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇవి కాకుండా మంచినీటిని శుద్ధి చేసేందుకు కోట్ల రూపాయల విలువైన ఆర్వోలను అందజేస్తారు.

## ఆయుష్మాన్ భారత్ అంబాసిడర్లుగా టీచర్లు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆయుష్మాన్ భారత్ పథకంపై విద్యార్థుల్లో అవగాహన, ఆరోగ్యంపై చైతన్యం కలిగించేందుకు ప్రతి స్కూల్‌లో ఇద్దరు టీచర్లను హెల్త్ అండ్ వెల్‌నెస్ అంబాసిడర్లుగా నియమించనున్నారు. ఈమేరకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ తెలియజేసింది.

## 10 లక్షల కోట్ల రూపాయల పన్ను వసూళ్లు

2017-18 సంవత్సరానికి దేశీయ ఆదాయం పన్ను వసూళ్లు రూ. 10 లక్షల కోట్లు అని ప్రత్యక్ష పన్ను వసూలు బోర్డు తెలియజేసింది. 2017-18 సంవత్సరానికి రూ. 7,097 కోట్ల పన్నులను వసూలు చేశామని బోర్డు తెలియజేసింది.

## అత్యంత పరిశుభ్రమైన రైల్వే స్టేషన్‌గా జోధ్‌పూర్

దేశంలో అత్యంత పరిశుభ్రమైన రైల్వే స్టేషన్‌గా రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ నిలిచింది. జోధ్‌పూర్ తర్వాత జైపూర్, తిరుపతి రైల్వే స్టేషన్లు వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. అలాగే అత్యంత పరిశుభ్రమైన రైల్వే జోన్‌గా వాయువ్య జైపూర్ అగ్రస్థానం కైవసం చేసుకుంది. వాయువ్య రైల్వే జోన్ తరువాత దక్షిణ మధ్య రైల్వే (సికింద్రాబాద్) రెండవ స్థానంలో ఉంది.

## ఆయుష్మాన్ భారత్ ప్రారంభం

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా 2018 సెప్టెంబరు 25న ప్రతిష్ఠాత్మక ఆరోగ్య బీమా పథకం ఆయుష్మాన్ భారత్‌ను ప్రారంభిస్తారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశంలో 10 కోట్ల మంది పేదలకు బీమా సౌకర్యం కల్పిస్తారు.

## మహిళా కమెండోలతో స్వాట్

దేశంలో తొలిసారిగా మహిళా కమెండోల దళాన్ని ఢిల్లీలో ప్రారంభించారు. "స్పెషల్ వెపన్స్ అండ్ టాక్టిక్స్ టీమ్ (స్వాట్ - SWAT)గా పిలుస్తున్న తొలి దళంలో 36 మంది మహిళా కమెండోలు ఉన్నారు. ఉగ్రవాద దాడులను తిప్పికొట్టడానికి ప్రత్యేకమైన ఆపరేషన్లలో ఈ దళాన్ని వినియోగిస్తారు.

## PNB కేసులో ఎండి ఉషా డిస్మిస్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (PNB) కుంభకోణంలో ఆ బ్యాంకు మాజీ MD ఉషా అనంత సుబ్రమణియన్‌ను కేంద్ర ప్రభుత్వం డిస్మిస్ చేసింది. ఈమె 2015 ఆగస్టు నుంచి 2017 మే నెలవరకు MD, CEO గా వ్యవహరించారు.

## వాణిజ్య న్యాయస్థానాల సవరణ బిల్లు

వాణిజ్య వివాదాల వేగవంత పరిష్కారానికి ఉద్దేశించిన బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. లోక్‌సభలో ఆమోదం పొందిన తరువాత రాజ్యసభ కూడా ఆమోదించింది. ఈ బిల్లు వల్ల పెద్ద వ్యాపారస్తులలాగా చిన్న వ్యాపారస్తులు కూడా తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చును.

## ఆరో తరగ నుంచి యోగా

ఆరో తరగతి నుంచి యోగా కార్యక్రమాలను ప్రవేశపెట్టాలని జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలలకు మార్గదర్శకాలు జారీ చేసింది. పాఠశాలల్లో వ్యాయామ విద్య, క్రీడలు, యోగాను ప్రోత్సహించాలన్న విస్తృత ప్రణాళికలో భాగంగా ఆరో తరగతి నుండి యోగా కార్యక్రమాలను ప్రవేశపెట్టాలని NCERT నిర్ణయించింది.

## సెప్టెంబరు నుండి రైళ్లలో ఉచిత బీమా రద్దు

2018 సెప్టెంబరు నెల నుండి రైలు ప్రయాణికులకు ఉచిత బీమా సౌకర్యం రద్దు చేయనున్నట్లు రైల్వే శాఖ తెలియజేసింది. 2017 సంవత్సరంలో ఉచిత బీమాను IRCTC అందుబాటులోకి తీసుకొచ్చింది.

## ఆయుష్మాన్ భారత్‌ను తిరస్కరించిన ఆద్మీ

కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో అమలు చేసిన జాతీయ ఆరోగ్య రక్షణ పథకం ఆయుష్మాన్ భారత్‌ను అక్కడి ఆమ్ ఆద్మీ పార్టీ తిరస్కరించింది. ఆయుష్మాన్ భారత్‌కు బదులుగా ఆరోగ్య బీమా అయితే బాగుంటుందని సూచించింది. కేంద్ర ప్రభుత్వం 2018 ఆగస్టు 15న ఢిల్లీలో ప్రారంభించాలని అనుకుంది.

## SC, ST బిల్లును ఆమోదించిన పార్లమెంటు

దళితులపై వేధింపులను నిరోధించే బిల్లులో పాత నిబంధనలు పునరుద్ధరిస్తూ తీసుకొచ్చిన SC, ST సవరణ బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ప్రకారం కోర్టు ఆదేశించినప్పటికీ SC, ST అట్రాసిటీ చట్టం కింద నిందుతులపై బెయిల్ మంజూరు చేయకుండా ప్రాథమిక విచారణ లేకుండానే కేసు నమోదు చేయవచ్చును. ఈ బిల్లును 2018 ఆగస్టులో పార్లమెంటు ఆమోదించింది.

## స్వయం ప్రాజెక్టును ప్రారంభించిన HRD మినిస్ట్రీ

మానవ వనరుల శాఖ యువకులకు విద్యపై అవగాహన కల్పించేందుకు స్వయం ప్రాజెక్టును ప్రారంభించింది. ప్రతి విద్యార్థి కూడా అతని అర్హతకు ఉన్న అవకాశాలను స్వయం ప్రాజెక్టు ద్వారా తెలుసుకోవచ్చును.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన

2016 మే 1 వ తేదీన ప్రారంభం అయిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద 2019 మార్చి నాటికి 5 కోట్ల ఉచిత LPC కనెక్షన్లను ఇవ్వాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఎనిమిది నెలల ముందుగానే ఈ లక్ష్యాన్ని సాధించింది అని కేంద్రం తెలియజేసింది.

## భారత్‌కు STA-1 హోదా

భారతదేశానికి వ్యూహాత్మక రక్షణ, హైటెక్ ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చే దిశగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. మన దేశానికి వ్యూహాత్మక భాగస్వామ్య హోదా కల్పించే స్ట్రటజిక్ ట్రేడ్ ఆథరైజేషన్-1 (STA-1) ప్రతిపత్తిని మంజూరు చేసింది. STA జాబితాలో మొత్తం 96 దేశాలు కలవు.

## లంచం ఇస్తే ఏడేళ్ల జైలు

లంచం ఇచ్చేవాళ్ళకు ఇకపై ఏడు సంవత్సరాలు జైలు శిక్ష విధించవచ్చు. కొత్త అవినీతి నిరోధక చట్టానికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదముద్ర వేశారు. 2018 జులై 26వ తేదీ నుండి కొత్త చట్టాన్ని వర్తింపజేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 1988 నాటి అవినీతి నిరోధక చట్టానికి కేంద్రం సవరణ చేయగా లోక్‌సభ, రాజ్యసభలు ఆమోదించాయి.

## ఆన్‌లైన్‌లోనే ఆధార్ చిరునామా మార్పు

ఆధార్ కార్డులో చిరునామాలను సులువుగా మార్చుకొనే విధానాన్ని ప్రవేశపెట్టాలని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఉడాయ్) నిర్ణయించింది. ఈ విధానం 2019 ఏప్రిల్ 1 నుండి అమలులోకి వస్తుంది. చిరునామా తనిఖీ కోసం ఉడాయ్ రహస్య పిన్‌ను పేర్కొంటు లేఖను పంపిస్తుంది. దాని ఆధారంగా ఆన్‌లైన్‌లో చిరునామాను మార్చుకోవచ్చును.

## భారత్‌లో నిరుద్యోగం యధాతధం

ఉద్యోగాల కల్పన జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ భారతదేశంలో నిరుద్యోగ రేటు 3.5 శాతం యధాతధంగా కొనసాగుతుందని అంతర్జాతీయ కార్మిక సంస్థ వెల్లడించింది.

## భారత రెజ్లింగ్‌కు టాటా మోటార్స్ స్పాన్సర్‌షిప్

భారత రెజ్లింగ్‌కు దేశీయ వాహన సంస్థ టాటా మోటార్స్ స్పాన్సర్‌గా వ్యవహరించనుంది. ఈమేరకు భారత రెజ్లింగ్ సమాఖ్యతో టాటా మోటార్స్ ఒప్పందం కుదుర్చుకుంది. దీనితో రెజ్లింగ్‌కు ప్రధాన స్పాన్సర్‌గా టాటా మోటార్స్ 3 సంవత్సరాలపాటు కొనసాగుతుంది.

## పాపులారిటీలో LPUకు 5వ ర్యాంకు

పాపులారిటీ పరంగా దేశంలో ఢిల్లీ యూనివర్సిటీ అన్ని విద్యా సంస్థల్లోకెల్లా అగ్రస్థానంలో నిలిచింది. జలంధర్ కేంద్రంగా పనిచేస్తున్న లవ్‌లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (LPU)కి 5వ స్థానం దక్కింది. ప్రముఖ విద్యా సంస్థలు, వర్సిటీలకు ప్రకటించే అంతర్జాతీయ సంస్థ "యూనిక్ ర్యాంక్" 2018 సం|| తాజాగా జాబితాను విడుదల చేసింది.

## NCBC బిల్లుకు లోక్‌సభ ఆమోదం

జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్ (NCBC) కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించే కీలకమైన బిల్లుకు లోక్‌సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. రాజ్యసభ ప్రతిపాదించిన సవరణల్ని తోసిపుచ్చుతూ 123వ రాజ్యాంగ సవరణ బిల్లును మూడింట రెండు వంతులపైగా ఆధిక్యంతో ఆమోదించింది. రాజ్యసభ సవరణలతో ఆమోదించిన బిల్లును లోక్‌సభ సవరించడం చట్టసభ చరిత్రలోనే ప్రధమమని ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు.

## పెట్టుబడుల ఆకర్షణలో ఢిల్లీ టాప్

అత్యధికంగా పెట్టుబడులను ఆకర్షించగల రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాల జాబితాలో ఢిల్లీ తొలి స్థానంలో నిలిచింది. నేషనల్ కౌన్సిల్ ఫర్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ 2016 నుంచి ఈ జాబితాను రూపొందిస్తుండగా 2016, 17 సం||లలో గుజరాత్ మొదటి స్థానంలో నిలిచింది. 2018 సం||నికి ఢిల్లీ ప్రధమ స్థానంలో నిలిచింది.

## దేశంలో 42 శాతం మహిళా అధ్యాపకులు

బోధన రంగంలో 2017-18 సంవత్సరానికి దేశ వ్యాప్తంగా 42 శాతం మహిళా అధ్యాపకులు ఉండగా 58 శాతం మంది పురుషులు ఉన్నారు. ఈమేరకు దేశంలోనే ఉన్నత విద్యా సంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపకుల సమగ్ర వివరాలను కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ వెల్లడించింది.

## పలాయన ఆర్థిక నేరగాళ్ల బిల్లు

ఆర్థిక నేరగాళ్లు దేశంలో న్యాయ ప్రక్రియను తప్పించుకొని విదేశాలకు పరారు కాకుండా నిరోధించే బిల్లుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదం తెలియజేశారు. రూ. 100 కోట్లు అంతకు మించి విలువ కలిగిన ఆర్థిక నేరాల్లో అరెస్టు వారంట్లు జారీ అయిన వ్యక్తులు దేశం విడిచి వెళితే వారిని పలాయనంలో ఉన్న ఆర్థిక నేరగాళ్లు (ఫ్యుజిటిప్ ఎకనామిక్ అఫెండర్) గా పేర్కొంటారు.

# జులై - 2018

## పాన్‌కు ఆధార్ లింక్ పొడిగింపు

కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు తాజాగా పాన్ ఆధార్ లింకింగ్‌ను 2019 మార్చి 31 వరకు పొడిగించింది. వరుసగా ఇది అయిదవసారి పొడిగించింది.

## భారత్‌లో 19500 మాతృ భాషలు

భారతదేశంలో మొత్తం 19500 మాతృభాషలు ఉన్నాయని తాజాగా రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమీషనర్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. కానీ రాజ్యాంగం ప్రకారం 8వ షెడ్యూల్‌లో ఉన్నవి 22 భాషలే. 121 భాషలను కనీసం 10 వేల మందికి మించి మాట్లాడుతున్నారని భాషా గణనలో తేలింది.

## WIFI వినియోగదారులు 40 మిలియన్లు

గూగుల్‌లో WIFI వినియోగదారులు 2019 సంవత్సరంకల్లా 40 మిలియన్లు అవుతారు అని ఎనలిసిస్ యాగుస్ ప్రకటించింది. భారత జీడీపీలో వృద్ధి $ 20 బిలియన్ వరకు వృద్ధి ఉంటుంది అని సర్వే ప్రకటించింది.

## గోరక్ష పేరుతో హింస నేరమే

దేశవ్యాప్తంగా గో సంరక్షణ పేరుతో జరుగుతున్న హత్యలు, హింసాత్మక సంఘటనలు నేరాలేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. హింసాత్మక సంఘటనలను అడ్డుకోవాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని తెలిపింది.

## అంధులకు ప్రత్యేక ఓటరు కార్డు

కేంద్ర ఎన్నికల కమీషన్ అంధుల కోసం ప్రత్యేక ఓటర్ కార్డులను త్వరలో మంజూరు చేయనున్నది. చీఫ్ ఎన్నికల కమీషనర్ రావత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంధులకోసం ప్రత్యేక ఓటర్ కార్డులను జారీ చేయనున్నట్లు, అంధులకు, వికలాంగులకు సహాయంగా ఉండే ప్రత్యేక పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

## కేసుల కేటాయింపులో CJIదే సర్వాధికారం

సుప్రీంకోర్టులో వివిధ ధర్మాసనాలకు కేసులను కేటాయించే అధికారం భారత ప్రధాన న్యాయమూర్తి (CJI)కి ఉంది అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. CJI మాస్టర్ ఆఫ్ రోస్టర్ అని జస్టిస్ ఎ.కె.సిక్రి, జస్టిస్ అశోక్ భూషణ్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది.

## బుల్లెట్ ప్రూఫ్ వెహికల్స్ తయారీ లైసెన్సు

డీసిఎం శ్రీరాం ఇండస్ట్రీస్ బుల్లెట్ ప్రూఫ్ వెహికల్స్, మానవ రహిత వైమానిక విమానాల తయారీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి లైసెన్సు పొందింది. ఈమేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రీయల్ పాలసీ అండ్ ప్రమోషన్ (DIPP) నేతృత్వంలోని ఆర్మ్స్ లైసెన్స్ అథారిటీ డీసీఎం ఇండస్ట్రీయల్ లైసెన్స్ జారీ చేసింది.

## ఢిల్లీ చుట్టూ హరిత వలయం

వాయు కాలుష్యం, గాలి దుమారాల నుంచి న్యూఢిల్లీని కాపాడటానికి నగరం చుట్టూ హరిత వలయం (ట్రీ వాల్) ఏర్పాటు చేయనున్నారు. ఢిల్లీకి పొరుగు రాష్ట్రాలైన హరియాణా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ సరిహద్దుల వెంట ఆరావళి, యమునా అటవీ ప్రాంతాల చుట్టూ మొక్కలతో ట్రీవాల్‌ను ఏర్పాటు చేయనున్నారు.

## రాజ్యసభలో మరో 5 భాషలకు అవకాశం

రాజస్యసభలో 22 భాషల్లో ఏ భాషలోనైనా మాట్లాడేందుకు అవకాశం కల్పించినట్లు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. కొత్తగా డోంగ్రి, కశ్మీరి, కొంకణి, సంతాళీ మరియు సింధి భాషలను మాట్లాడేందుకు అవకాశం కల్పించారు.

## ఆరు విద్యా సంస్థలకు IOE హోదా

కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆరు ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఎమినెన్స్ (IOE) హోదా కల్పించింది. వీటి అభివృద్ధి కోసం నిధులు కేంద్రం అందజేస్తుంది.

## అతిపెద్ద భారత వీసా కేంద్రం

హోం మంత్రి రాజ్‌నాథ్ బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో సమావేశమయ్యారు. ఉగ్రవాద ముప్పు, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై ఇరువురు చర్చలు జరిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద భారత వీసా కేంద్రాన్ని ఢాకాలో ప్రారంభించారు. ఈ కేంద్రం యొక్క విస్తీర్ణం 18,500 అడుగులు.

## 101 ఆకాంక్ష జిల్లాల్లో పౌష్టికాహారం

పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలు, మహిళలకు విటమిన్లు, ఇతర సూక్ష్మ పోషకాలు ఉన్న బియ్యం, గోధుమలు అందజేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. జాతీయ పౌష్టికాహార మిషన్‌లో భాగంగా 101 ఆకాంక్ష జిల్లాల్లో దీన్ని అమలు చేయనుంది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన 6 జిల్లాలు ఉన్నాయి.

## ఫోర్బ్స్ జాబితాలో అక్షయ, సల్మాన్

అత్యధిక పారితోషికం అందుకుంటున్న 100 మంది సెలబ్రిటీలతో ఫోర్బ్స్ రూపొందించిన జాబితాలో భారత్ నుంచి అక్షయ్‌కుమార్, సల్మాన్ ఖాన్‌లకు చోటు దక్కింది. అక్షయ కుమార్ 76వ స్థానంలో ఉండగా, 82వ స్థానంలో సల్మాన్ ఖాన్ నిలిచారు.

## యూరియా కుంభకోణంలో రూ. 100 కోట్ల జరిమానా

దాదాపు 23 ఏళ్ళ క్రితం బయటపడిన యూరియా కుంభకోణంలో నిందుతులైన ఇద్దరు టర్కీ జాతీయులకు రూ. 100 కోట్ల జరిమానా విధిస్తూ ఢిల్లీలోని CBI కోర్టు తీర్పునిచ్చింది. అవినీతి కేసుల్లో ఇంత భారీ మొత్తాలను జరిమానాగా విధించడం అరుదు.

## సులభ వాణిజ్యంలో తెలుగు రాష్ట్రాలు ముందంజ

సులభ వాణిజ్య ర్యాంకుల్లో తెలుగు రాష్ట్రాలు మొదటి ర్యాంకులు పొందినవి. పారిశ్రామిక విధాన ప్రోత్సాహక విభాగం ప్రకటించిన ర్యాంకుల్లో ఆంధ్రప్రదేశ్ 1వ స్థానం, తెలంగాణ రెండవ స్థానం పొందినవి. హర్యానా, ఝార్ఖండ్, గుజరాత్‌లు 3, 4, 5 ర్యాంకులు పొందినవి.

## వినోద రంగంలో అంబానీ బ్రదర్స్ హవా

అంతర్జాతీయంగా వినోద రంగాన్ని అత్యంత ప్రభావితం చేస్తున్న ప్రముఖుల్లో భారత్ నుంచి 12 మందికి చోటు దక్కింది. ఇందులో వ్యాపార దిగ్గజాలు అంబానీ సోదరులతో పాటు బాలీవుడ్ సూపర్ స్టార్స్ సల్మాన్ ఖాన్, ప్రియాంక చోప్రా తదితరులు ఉన్నారు. 500 మంది ప్రముఖులతో వెరైటీ మ్యాగజైన్ ఈ జాబితా ప్రకటించింది.

## సుకన్య సమృద్ధి యోజన ఖాత

బాలిక పొదుపు పథకం సుకన్య సమృద్ధి యోజనలో మరింత మందిని భాగస్వాములను చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయోజనకరమైన నిర్ణయం తీసుకుంది. ఏటా తప్పనిసరిగా జమ చేయాల్సిన కనిష్ఠ పొదుపు మొత్తాన్ని రూ. 1000 నుంచి రూ. 250కి తగ్గించింది.

## మిస్ ఇండియా (డెఫ్) 2018గా దెష్నా జైన్

మిస్ ఇండియా (డెఫ్) 2018గా భారత్‌కు చెందిన దెష్నా జైన్ నిలిచారు. మధ్యప్రదేశ్‌కు చెందిన దెష్నా జైన్ 2018 మిస్ ఇంటర్నేషనల్ (డెఫ్) పోటీలో 3వ రన్నరప్‌గా నిలిచింది. 2018 జులై నెలలో తైవాన్‌లోని తైపీలో ఈ పోటీలు నిర్వహించారు.

## ఫార్చ్యూన్ 40లో నలుగురు భారతీయులు

పిన్న వయస్సులోనే వ్యాపార రంగాన్ని అత్యంత ప్రభావితం చేస్తున్న 40 మంది ప్రముఖుల జాబితాలో భారత సంతతికి చెందినవారు నలుగురు చోటు దక్కించుకున్నారు. 40 సం||లోపు గల 40 మంది ప్రముఖులలో ఫార్చ్యూన్ మ్యాగజైన్ ఈ జాబితాను రూపొందించింది.

## IT రిటర్న్స్‌కు ఆధార్ అవసరం లేదు

2018-19 సంవత్సరానికి ఆదాయపు పన్ను రిటర్న్స్ దాఖలుకు ఆధార్ సంఖ్య అవసరం లేదని మద్రాసు హైకోర్టు తీర్పునిచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పాన్‌కార్డుకు ఆధార్ అనుసంధానానికి వచ్చే ఏడాది (2019) మార్చి 31 చివరి తేదీగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ నిర్ణయించింది.

## మహిళలపై ఫిర్యాదులకు సైబర్‌క్రైమ్

అత్యాచారాలు, గ్యాంగ్ రేప్‌లు సహా మహిళలపై జరిగే సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం సైబర్ క్రైమ్ అనే వెబ్‌సైట్‌ను కేంద్ర హోంశాఖ అందుబాటులోకి తెచ్చింది. దీంతో సోషల్ మీడియా వేధింపులు, గ్యాంగ్‌రేప్‌లు, అత్యాచారాలు, ఫోటోల మార్ఫింగ్, లైంగిక దూషణల సందేశాలు వంటి వాటిపై పోలీసు స్టేషన్లకు వెళ్ళకుండానే ఈ క్రైమ్‌కి ఫిర్యాదు చేసుకోవచ్చును.

## కృష్ణా నది నీటి వాటాలు

తెలంగాణకు 30 TMCలు, ఆంధ్రప్రదేశ్‌కు 25 TMCల చొప్పున వినియోగించుకునేలా కృష్ణా బోర్డు నీటి వాటాలను నిర్ణయించింది. రెండు రాష్ట్రాలు తాత్కాలికంగా వినియోగించుకోవాలని బోర్డు సూచించింది.

## సమాచార భద్రతపై కేంద్రానికి ముసాయిదా

వ్యక్తిగల సమాచార భద్రతకు తీసుకోవాల్సిన చర్యలను సూచిస్తూ కేంద్ర ప్రభుతాత్వనికి శ్రీకృష్ణ కమిటీ 2018 జులై 27వ తేదీన వ్యక్తిగత డేటా రక్షణ బిల్లు-2018 ముసాయిదాను సమర్పించింది. దీనిలో సున్నితమైన వ్యక్తిగత డేటా ప్రాసెసింగ్ చేసేటప్పుడు సదరు వ్యక్తి నుంచి స్పష్టమైన అనుమతి తీసుకోవాలని కమిటీ సూచించింది.

## గంగా ప్రాంతాల్లో కాలుష్య హెచ్చరికలు

సిగరెట్ ప్యాకెట్లపై ఉన్న హెచ్చరిక తరహాలో గంగానది కాలుష్యంపై నది పరివాహక ప్రాంతాల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగాను జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశించింది. హరిద్వార్ నుంచి ఉన్నావ్ మధ్య గంగా నది నీరు కనీసం స్నానానికి పనికిరాదని ఎన్జీటీ వ్యాఖ్యానించింది.

## పెద్ద పులి ఫోటోతో పోస్టల్ స్టాంప్

దేశంలో తొలిసారిగా పెద్ద పులి ఫోటోతో పోస్టల్ స్టాంప్‌ను కేంద్ర ప్రభుత్వం 2018 జులై 27వ తేదీన విడుదల చేసింది. తెలంగాణలోని కాగజ్ నగర్ డివిజన్ పరిధిలోని పెంచికల్ పేట్ అటవీ ప్రాంతంలో ఉంటున్న ఫాల్గుణ అనే పెద్ద పులి ఫోటోను ఈ స్టాంప్‌పై ముద్రించారు.

## లక్నోలో 60,000 కోట్ల ప్రాజెక్టులో ప్రారంభం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్నోలో 60,000 కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల వలన 2.1 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

## క్లీన్ యమున

జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్ కమిటీ క్లీన్ యమున ప్రాజెక్టును చేపట్టాలని ప్రకటించింది. 2018 డిసెంబరు 31వ తేదీ నాటికి క్లీన్ యమున పూర్తి చేయాలని నిర్ణయించారు.

## జాతీయ వైరల్ హెపటైటిస్ ప్రోగ్రాం

కేంద్ర ఆరోగ్య శాఖ జాతీయ వైరల్ హెపటైటిస్ నియంత్రణ ప్రోగ్రాంను ప్రారంభించింది. భారతదేశంలో 2030 సంవత్సరం కల్లా వైరల్ హెపటైటిస్‌ను నియంత్రణ చేయాలని నిర్ణయించారు.

### జూన్-2018

## గోకుల్ మిషన్ పురస్కారాలు

గోకుల్ మిషన్ పురస్కారాలు ఆంధ్రప్రదేశ్‌కు రెండు లభించాయి. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు లభించాయి. పశువుల పెంపకం, సంరక్షణలో సేవలందిస్తున్న రైతులు, అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఈ పురస్కారాలు అందజేస్తుంది. అంతర్జాతీయ పాల దినోత్సవం సందర్భంగా ఢిల్లీ పూసా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అందజేస్తారు.

## అందాల రాణి లక్ష్మిమీనన్

అందాల పోటీల్లో కేరళకు చెందిన లక్ష్మిమీనన్ మిస్ క్వీన్ ఆఫ్ ఇండియా 2018గా ఎంపిక అయినారు. తొలి రన్నరప్‌గా పంజాబ్‌కు చెందిన సిమ్రాన్ మల్హోత్ర, సెకండ్ రన్నరప్‌గా ఢిల్లీకి చెందిన ఐశ్వర్య సహాదేవ్ ఎంపికయినారు. ఈ పోటీలో కొచిలో జరిగినాయి.

## సౌరకుసుమ్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న సౌరకుసుమ్ పథకం 2018 జులై 1వ తేదీ నుండి ప్రారంభం అవుతుంది. ఈ పథకం ద్వారా సౌర విద్యుత్ మోటార్లను రైతులు వినియోగించేలా ప్రోత్సహించడం దీని ముఖ్య ఉద్దేశ్యం.

## చెరకు రైతులకు 8000 కోట్లు

కేంద్ర ప్రభుత్వం చెరకు రైతులకు 8000 కోట్ల రూపాయలు ప్యాకేజీని ప్రకటించింది. పంచదారకు కనీస మద్దతుధర కేజీకి 29 రూపాయలు ప్రకటించింది. రైతులకు ప్రత్యక్షంగా 4,400 కోట్ల రూపాయలు వారి వ్యక్తిగత ఖాతాలో జమ చేశారు.

## సేవాభోజ్ యోజన ప్రారంభం

అన్నదానం చేస్తున్న ఆధ్యాత్మిక, దాతృత్వ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం సేవాభోజ్ యోజన ద్వారా సెంట్రల్ GST ఇంటిగ్రేటెడ్ GSTని తిరిగి చెల్లించనుంది. ఈ కార్యక్రమాన్ని రెండు సంవత్సరాలపాటు కొనసాగిస్తారు.

## అటల్ భూజల్ యోజన

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అటల్ భూజల్ యోజన పథకానికి ప్రపంచ బ్యాంకు 6000 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం కొన్ని రాష్ట్రాలకు భూగర్భ జలాలను పెంచడం.

## 2017-18 కొత్త ఆధార సంవత్సరం

ఆధార సంవత్సరాన్ని 2017-18కి మార్చాలని కేంద్ర నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు 2011-12 సంవత్సరాన్ని ఆర్థిక గణాంక సంవత్సరంగా పరిగణించింది.

## తానా ఫౌండేషన్ ఛైర్మన్ నల్లూరి

తానా ఫౌండేసన్ ఛైర్మన్‌గా డాక్టర్ ప్రసాద్ నల్లూరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయన తానా ఫౌండేషన్ తరఫున ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## BIMSTEC మిలటరీ ఎక్సర్‌సైజ్

బిమ్‌స్టెక్ దేశాల మిలటరీ ఎక్సర్‌సైజ్ 2018 సంవత్సరం సెప్టెంబర్‌లో భారతదేశంలో జరుగుతుంది. ఈ ఎక్సర్‌సైజ్ ప్రధాన అంశం 'యాంటీ టెర్రరిజం'పై జరుగుతుంది.

## సోలార్ చరఖా మిషన్

అయిదు కోట్ల మంది మహిళలకు లబ్ది చేకూర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సోలార్ చరఖా మిషన్‌ను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రారంభిస్తారు. ఈ మిషన్ మొదటి రెండు సంవత్సరాలలో 50 క్లస్టర్లను ప్రారంభిస్తాయని కేంద్రం తెలిపింది.

## న్యూఢిల్లీలో యూరోపియన్ ఫిల్మ్ ఫెస్టివల్

23వ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను 2018 జూన్ 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు న్యూఢిల్లీలో నిర్వహిస్తారు. ఈ ఫెస్టివల్‌కు యూరోపియన్ దేశాల ప్రతినిధులు హాజరవుతారు.

## నీతి ఆయోగ్ సమావేశం

రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో నీతి ఆయోగ్ నాలుగో పాలక మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో 23 రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు.

## కరదీపికను ఆవిష్కరించిన మేనకాగాంధీ

చిన్నారులపై నేరాల విచారణ, ఆయా కేసుల్లో అనుసరించాల్సిన ప్రక్రియ సంబంధిత చట్టాలు, న్యాయస్థానాల తాజా తీర్పులను సమగ్రంగా సంలకనం చేసిన కరదీపికను కేంద్ర మంత్రి మేనకా గాంధీ ఆవిష్కరించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఇది అందుబాటులో ఉంటుంది.

## అహ్మద్ షేక్ అరెస్టు

1993 సంవత్సరంలో ముంబాయిలో జరిగిన వరుస బాంబు పేలుళ్ళ కేసుకు సంబంధించి అహ్మద్ షేక్ అలియాస్ అహ్మద్ లంబు అనే కుట్రదారుడ్ని గుజరాత్ ఉగ్రవాద వ్యతిరేక దళం అరెస్టు చేసింది. దక్షిణ గుజరాత్‌లోని పల్సాడ్ తీరంలో షేక్‌ను పట్టుకున్నట్లు వెల్లడించారు.

## వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్

కేంద్ర నీటి పారుదల శాఖ మంత్రి నీతి ఆయోగ్ కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్‌ను న్యూఢిల్లీలో విడుదల చేశారు. దీని ప్రకారం గుజరాత్ మొదటి స్థానంలో ఉండగా, జార్ఖండ్ చివరి స్థానంలో ఉంది. గుజరాత్ తరువాత మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి.

## ఆదివాసీల జీవితకాలం 43 సం||

దేశంలో అన్ని వర్గాల వారి కంటే ఆదివాసీల జీవితకాలం చాలా తక్కువగా 43 సంవత్సరాలని వాణికాంత్ బారువా జరిపిన అధ్యయనంలో తేలింది. సరియైన స్థాయిలో వైద్య సేవలు అందకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొన్నారు.

## నేలకూలిన జాగ్వార్ యుద్ధ విమానం

గుజరాత్‌లో భారత వైమానిక దళానికి చెందిన జాగ్వార్ యుద్ధ విమానం నేలకూలింది. ఈ విమానం బరేజా గ్రామానికి చెందిన పంట పొలాల్లో కుప్పకూలింది. ఈ సంఘటనలో ఎయిర్ కమాండర్ సంజయ్ చౌహాన్ మృతి చెందారు.

## మాతృ మరణాల నిష్పత్తి

2017 సంవత్సరానికి మాతృ మరణాల నిష్పత్తి 22% తగ్గింది. ప్రతి లక్షమంది సజీవ శిశువుల జననంలో ఎంత మంది తల్లులు మరణిస్తున్నారో తెలిపేది MMR.

## అస్సాం రైఫిల్స్‌పై ముష్కర దాడి

నాగాలాండ్‌లో అస్సాం రైఫిల్స్ వాహనంపై నేషనల్ సోషలిస్టు కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ ఖప్లాంగ్ ముష్కరులు దాడి చేశారు. నాగా వేర్పాటు వాదులైన NSCN-K సహా పలు సంస్థలతో కేంద్రం చర్చలు జరుపుతున్న నేపథ్యంలో ఈదాడి జరిగింది.

## భారత్‌కు రెండు స్టార్టప్‌లు

వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ రూపొందించిన టెక్నాలజీ పయనీర్స్ 2018 జాబితాలో అహ్మదాబాద్‌కు చెందిన మైక్రాఫ్ టెక్నాలజీస్, న్యూఢిల్లీకి చెందిన సోషల్ కాప్స్ స్టార్టప్‌లకు స్థానం దక్కింది. 61 సంస్థలతో గుర్తించిన టెక్నాలజీ పయనీర్స్ 2018 జాబితాను జూన్ నెలలో విడుదల చేసింది.

## ఆధార్ నమోదుకు 18 వేల కేంద్రాలు

దేశవ్యాప్తంగా బ్యాంకులు, పోస్టాఫీసుల్లో 18,000 చోట్ల ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా CEO అజయ్ భూషణ్ పాండే తెలిపారు. కేంద్రాల్లో ఆధార్ నమోదుతోపాటు బయోమెట్రిక్ ఐడి అప్‌డేషన్ చేసుకోవచ్చును.

## ఆధార్ డేటా వాడకూడదు - UIDAI

నేరాల విచారణలో ఆధార్ బయోమెట్రిక్ డేటాను వినియోగించడానికి చట్టబద్ధంగా అనుమతి లేదని విశిష్ఠ గుర్తింపు కార్డుల సాధికార సంస్థ UIDAI స్పష్టం చేసింది. ఇప్పటివరకు దర్యాప్తు సంస్థలకు ఆధార్ డేటా ఇవ్వలేదని పేర్కొంది.

## స్వచ్ఛ సర్వేక్షణ్-2018

దేశంలో నగరాల పరిశుభ్రత ఏవిధంగా ఉందో తెలుసుకునేందుకు నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్-2018లో అట్టడుగున ఉన్న 10 నగరాల్లో 8 పశ్చిమ బెంగాల్‌కు చెందినవే. మిగిలిన రెండు నగరాలు బీహార్‌లో ఉన్నవి.

## యోగాసనాల్లో రాజస్థాన్ రికార్డ్

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాజస్థాన్‌లోని కోటలో నిర్వహించిన యోగా కార్యక్రమం గిన్నిస్ రికార్డు కెక్కింది. యోగా గురు రామ్‌దేవ్ సారథ్యంలో ఒకేసారి లక్షా ఐదు వేల మంది ప్రజలతో రాజస్థాన్ ప్రభుత్వం పతంజలి యోగా పీఠ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.

## టూరిజం అభివృద్ధికి 1800 కోట్లు

హిమాచల్ ప్రదేశ్‌లో టూరిజం అభివృద్ధి చేయడానికి కేంద్రం 1800 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని నిర్ణయించింది. సిమ్లాలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను కూడా అభివృద్ధి చేస్తారు.

## గిరిజన అందాల రాణి

ఒడిషాలోని భువనేశ్వర్‌లో "కళింగ ట్రైబల్ క్వీన్ కాంటెస్ట్" పేరుతో భారతదేశంలోని గిరిజన యువతులకు తొలిసారిగా అందాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో "పల్లవి దారువా" విజేతగా నిలిచింది. మొదటి రన్నరప్‌గా పంచమి మజ్హా, రెండవ రన్నరప్‌గా రశ్మిరేఖా నిలిచారు.

## కృషి కల్యాణ్ అభియాన్

కేంద్ర ప్రభుత్వం రైతులకు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పద్ధతులను అవలంబించేందుకు కృషి కల్యాణ్ అభియాన్ పథకాన్ని ప్రారంభించింది. కేంద్ర వ్యవసాయశాఖ మరియు ప్రధాని అభిప్రాయం ప్రకారం 2022వ సంవత్సరం కల్లా రైతుల ఆదాయంను రెట్టింపు చేయడంకోసం ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకాన్ని 2018 జూన్ 1న ప్రారంభించారు.

## ఝార్ఖండ్‌లో పేలిన మందుపాతర

ఝార్ఖండ్‌లోని గడ్వా జిల్లాలో మావోయిస్టులు మందుపాతర పేల్చారు. ఈ సంఘటనలో ఆరుగురు జవాన్లు మృతి చెందారు. చింజో ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు గుర్తించారు.

## 10వ అంతర్జాతీయ IT ఫోరం

ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో 10వ అంతర్జాతీయ IT ఫోరం రష్యాలో జరిగింది. ఈ ఫోరం IT పరిశ్రమ సామర్థ్యం పెంచడం, నవకల్పన విధానాన్ని అవలంభించడం అనే అంశంపై జరిగింది. ఈ ఫోరమ్‌లో 1500 మంది ప్రతినిధులు, 55 దేశాలు పాల్గొన్నాయి.

## అంతర్జాతీయ సదస్సుకు సిక్కోలు సర్పంచ్

ముంబైలో జరిగే UNO మహిళా సాధికారత సదస్సుకి శ్రీకాకుళం జిల్లా కళింగపట్నం సర్పంచ్ మైలపల్లి లక్ష్మీ జనార్థన్‌రావుకు ఆహ్వానం అందింది. ఈ సదస్సుకి రాష్ట్రం నుంచి ఈమె ఒక్కరే ఎంపిక కావడం విశేషం.

## ముంబైలో అత్యధిక జీవన వ్యయం

విదేశాల నుంచి భారత్‌కు వచ్చే వారికి దేశంలో అత్యధిక జీవన వ్యయం అయ్యే నగరంగా ముంబై నిలిచింది. అలాగే ప్రపంచ స్థాయిలో చూస్తే 55వ స్థానంలో ఉంది. ఈమేరకు ప్రపంచస్థాయి నగరాల్లో జీవన వ్యయంపై కాస్ట్ ఆఫ్ లివింగ్ 2018 పేరుతో విదేశీయులపై మెర్సర్ సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరంగా హాంకాంగ్ అగ్రస్థానంలో నిలిచింది.

### ఉమ్మడి హైకోర్టు సీజేగా రాధాకృష్ణన్

తెలంగాణ, AP రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ T.B.రాధాకృష్ణన్ నియమితులయ్యారు. చత్తీస్‌గఢ్ హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బాధ్యతలు చేపట్టారు. అలాగే పట్నా హైకోర్టులో జడ్జిగా ఉన్న అజయ్‌కుమార్ త్రిపాఠీని చత్తీస్‌గఢ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించడానికి కొలీజియం చేసిన సిఫార్సులకు కేంద్రం ఆమోదం తెలిపింది.

### UGC స్థానంలో HECI

దేశంలోని ఉన్నత విద్యా సంస్థలకు నిధులను అందజేస్తున్న యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (UGC)ని రద్దు చేసి దాని స్థానంలో హయ్యర్ ఎడ్యుకేషన్ కమీషన్ ఆఫ్ ఇండియా (HECI)ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. యుజిసి 1951 చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర మానవ వనరుల శాఖ తీర్మానించింది

## మే-2018

### వారణాసిలో ప్రవాసీ భారతీయ దివస్

భారతదేశంలో ఏటా నిర్వహించే ప్రవాసీ భారతీయ దివస్ 2019 జనవరిలో వారణాసిలో జరుగుతుంది. వారణాసి కార్యక్రమాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ, మారిషస్ ప్రధాని ప్రవింద్ జగన్నాథ్‌లు సంయుక్తంగా ప్రారంభిస్తారు.

### ఫేస్‌బుక్‌లో మోదీకి తొలి స్థానం

ఫేస్‌బుక్‌లో ఎక్కువ మంది అనుసరించే ప్రపంచ నాయకుడుగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు. 4.52 కోట్ల మంది ఆయన్ను ఈ సామాజిక అనుసంధాన వేదికపై అనుసరిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు 2.51 కోట్ల మందితో రెండో స్థానంలో ఉన్నారు.

### 2020 వరకు కృషి ఉన్నతి యోజన

దేశంలో వ్యవసాయరంగానికి ఊతమిచ్చేందుకు చేపట్టిన కృషి ఉన్నతి యోజన పథకాన్ని 2019-2020 చివరి వరకు కొనసాగించేందుకు కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా చెరుకు రైతులకు చెల్లించాల్సిన బకాయిల్లో 1.50 కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేయాలని నిర్ణయించారు.

### వాయు కాలుష్య నగరాల్లో ఢిల్లీకి మూడో స్థానం

ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీకి మూడవ స్థానం లభించింది. అత్యంత సూక్ష్మ ధూళి కణాలున్న పట్టణంగా కాన్పూర్ ప్రథమ స్థానంలో నిలిచింది. తర్వాత స్థానంలో ఫరీదాబాద్, వారణాసి, గయలు ఉన్నవి.

### రవీంద్రనాథ్ టాగూర్ 157వ జయంతి ఉత్సవాలు

ఈజిప్టులో రవీంద్రనాథ్ టాగూర్ 157వ జయంతి ఉత్సవాలు జరిపారు. ఈ సాంస్కృతిక ఉత్సవాలు మౌలానా అజాద్ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో జరిగాయి.

### భువనేశ్వర్‌లో అజీవక కౌశల్యా వికాస్ మేళా

కేంద్ర నైపుణ్య అభివృద్ధి శాఖ భువనేశ్వర్‌లో అజీవక కౌశల్యా వికాస్ మేళాను ప్రారంభించారు. ఈ మేళాలో 5000 మంది పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 29 శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు.

### చైనాలో భారీ వంతెన

చైనాలో భారీ వంతెన నిర్మాణం పూర్తయింది. చైనా నిర్మించిన హాంకాంగ్-జుహైమకౌ బ్రిడ్జి పొడవు 34 మైళ్లు దాదాపు 55 కిలోమీటర్లు. ఇది ప్రపంచంలోనే అతి పొడవైన ఆనకట్ట. పెరల్ రివర్ డెల్టా ప్రాంతంలో దీన్ని నిర్మించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం 20 బిలియన్ డాలర్లు ఖర్చు అవుతుంది.

### 2030 కల్లా నైపుణ్య భారతం

2030 సంవత్సరానికల్లా భారతదేశంలో 24.5 కోట్ల మంది నిపుణుల అందుబాటులో ఉంటారు. ప్రపంచ వ్యాప్తంగా 20 వర్ధమాన, అభివృద్ధి చెందిన దేశాలపై కోర్న్ ఫెర్రీ అనే కన్సల్టింగ్ సంస్థ నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం అర్థమయింది.

### కేబినెట్ కార్యదర్శి పదవీకాలం పొడిగింపు

కేబినెట్ కార్యదర్శి ప్రదీప్ కుమార్ సిన్హా పదవీ కాలాన్ని ఏడాది పొడిగిస్తున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. ఆయన 2019 జూన్ 12వ తేదీ వరకు పదవిలో కొనసాగుతారు.

### ఎ.కె. సిక్రీ నేతృత్వంలో రాజ్యాంగ ధర్మాసనం

అభిశంసన నోటీసుపై ఛైర్మన్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఎంపీలు దాఖలు చేసిన ఈ వ్యాజ్యాన్ని ఎ.కె.సిక్రీ నేతృత్వంలోని అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టింది.

### ఎర్రకోట నిర్వహణ బాధ్యత దాల్మియాకు

ఎర్రకోట నిర్వహణ బాధ్యతలను దాల్మియా భారత్ గ్రూప్ చేజిక్కించుకుంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్మారక చిహ్నాల దత్తత" పథకంలో భాగంగా ఎర్రకోట నిర్వహణ బాధ్యతలను నిర్వహించేందుకు కేంద్ర పర్యాటక శాఖ, పురావస్తు శాఖలతో దాల్మియా భారత్ గ్రూపు ఒప్పందం కుదుర్చుకుంది.

## జాతీయ డిజిటల్ కమ్యూనికేషన్ విధానం - 2018

జాతీయ డిజిటల్ కమ్యూనికేషన్ విధానం - 2018 మే 2వ తేదీన కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. 2022 నాటి వరకు టెలికం రంగంలో 40 లక్షల ఉద్యోగాలు కల్పించటం, డిజిటల్ కమ్యూనికేషన్ రంగంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడం ఈ విధానం ప్రధాన లక్ష్యం.

## మయన్మార్ అధ్యక్షుడితో సుష్మా స్వరాజ్ భేటీ

కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖమంత్రి సుష్మా స్వరాజ్ మయన్మార్ అధ్యక్షుడు యూవిన్ మింటోతో సమావేశం అయ్యారు. రోహింగ్యా శరణార్థుల సంక్షోభం, సహా ఇతర ద్వైపాక్షిక అంశాలపై చర్చించేందుకు ఆమె ఆ దేశ అధ్యక్షుడితో చర్చించేందుకు నేపితాప్ చేరుకున్నారు.

## కెన్యాలో బద్దలైన ఆనకట్ట

కెన్యాలో "ద ప్రైవేట్ పటేల్‌దామ్" ఆనకట్టను నకురు పట్టణంలో సోలాయ్ ప్రాంతంలో దీన్ని నిర్మించారు. అయితే అధిక జల ప్రళయం వలన ఈ ఆనకట్ట బద్దలైంది.

## భారతదేశ ఎగుమతిలో టీ కి ప్రథమస్థానం

2018 సంవత్సర ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఎగుమతులలో టీ(తేయాకు)కి ప్రథమస్థానం దక్కింది. గత సంవత్సరంతో పోలిస్తే 74.56 మిలియన్ కేజీలు ఎక్కువ. మొత్తం ఎగుమతి అయింది 2017-18 సంవత్సరానికి 1325.05 మిలియన్ కేజీలు.

## ముగిసిన విజయ్ ప్రహార్

రాజస్థాన్‌లోని మహాజన్ ఫీల్డ్ రేంజెస్‌లో భారత సైన్యం నెలరోజులపాటు భారీ ఎత్తున నిర్వహించిన "విజయ్ ప్రహార్" విన్యాసాలు ముగిశాయి. 45 డిగ్రీల సెల్సియస్‌పైగా ఉష్ణోగ్రతలో ఇసుక దుమారాల మధ్య సైనికులు, సాయుధ హెలికాప్టర్లు, ట్యాంకులు, డ్రోన్లు, యుద్ధ విమానాలతో విన్యాసాలు ప్రదర్శించారు.

## జనక్‌పూర్ నుండి అయోధ్యకి బస్సు ప్రారంభం

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జనక్‌పూర్ నుండి అయోధ్యకి బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సర్వీసుని ప్రారంభించడం వలన నేపాల్‌కి భారతదేశానికి స్నేహ సంబంధాలు ఏర్పడతాయి.

## జమ్ముకశ్మీర్‌లో స్టాంప్ డ్యూటీ రద్దు

జమ్ముకశ్మీర్ ప్రభుత్వం మహిళల ఆస్తులపైన స్టాంప్ డ్యూటీని రద్దు చేసింది. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఉన్న మహిళల ఆస్తులకు ఇది వర్తిస్తుంది.

## లోక్‌పాల్ కమిటీలో ముకుల్

ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గీని లోక్‌పాల్ ఎంపిక కమిటీలో న్యాయ నిపుణుడిగా కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ విషయాన్ని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలియజేసింది.

## స్వచ్ఛ భారత్‌కు రూ. 16,500 కోట్లు

స్వచ్ఛ భారత్ పథకం కింద పలు కార్యక్రమాలు చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం 2018-19 ఆర్థిక సంవత్సరానికి గాను 71 మంత్రిత్వ శాఖలకు రూ. 16,500 కోట్లు కేటాయించింది.

## రష్యన్ ఎడ్యుకేషన్ ఫెయిర్

హైదరాబాద్‌లో ది రష్యన్ సెంటర్ ఆఫ్ సైన్స్ అండ్ కల్చర్ చెన్నై ఆధ్వర్యంలో జరుగుతుంది. రష్యన్ ప్రభుత్వ విద్యా సంస్థలకు సంబంధించిన ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల్లో ప్రవేశాల కోసం ఈ ఫెయిర్ నిర్వహిస్తున్నారు.

## సోలార్ రైల్వే స్టేషన్ గౌహతి

భారతదేశంలో తొలి సోలార్ రైల్వే స్టేషన్‌గా గౌహతి. ఈ ప్రాజెక్టు ఖర్చు 6.7 కోట్ల రూపాయలు.

## జమ్ము కాశ్మీర్‌లో పొడవైన టన్నెల్

జమ్ము కాశ్మీర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పొడవైన టన్నెలను ప్రారంభించారు. ఈ టన్నెల్ పేరు జోలా టన్నెల్. ఇది శ్రీనగర్ జాతీయ రహదారి లేకు దగ్గర ఉంది. దీని నిర్మాణ ఖర్చు 5,200 కోట్లు.

## శ్రీనగర్‌లో కృష్ణగంగ హైడ్రో ప్రాజెక్టు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీనగర్‌లో 330 మెగావాట్ల హైడ్రో పవర్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు నుండి 12% విద్యుత్ జమ్ము కశ్మీర్‌కు సరఫరా అవుతుంది. జమ్ముకశ్మీర్ గవర్నర్, ముఖ్యమంత్రి కూడా ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

## మై ఎంపి రోజ్‌గార్ పోర్టల్

మధ్యప్రదేశ్ ప్రభుత్వం 'మై ఎంపి రోజ్‌గార్ పోర్టల్'ను ప్రారంభించింది. ఈ పథకం ద్వారా యువకులకు విద్య, నైపుణ్యంను అందుబాటులో ఉండేందుకు ఈ పథకాన్ని ప్రారంభించారు.

## ఢిల్లీలో స్మార్ట్ సిటీ ఎక్స్‌పో

ఢిల్లీలో మూడు రోజులపాటు స్మార్ట్ సిటీ ఎక్స్‌పో (2018) జరిగింది. ఈ ఎక్స్‌పోలో 300 మంది ప్రతినిధులు వివిధ దేశాల నుండి హాజరయ్యారు.

## నారీశక్తి పురస్కార్ 2017

2017 సంవత్సరానికి నారీశక్తి పురస్కార్‌ను "ఐ.ఎస్.ఎస్.వి.తరణి జట్టు"కు ఢిల్లీలో ప్రధానం చేశారు. పురస్కార సమావేశం ఉమెన్ మరియు చైల్డ్ అభివృద్ధి శాఖ మంత్రి మేనకా గాంధీ ఆధ్వర్యంలో జరిగింది.

## ఏషియన్ ఇండియా ఫిలిం ఫెస్టివల్

6 రోజులపాటు న్యూఢిల్లీలో ఏషియన్ ఇండియా ఫిలిం ఫెస్టివల్ జరిగింది. ఈ ఫిలిం పెస్టివల్ సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతుంది.

## సమగ్ర శిక్ష పథకం

మానవ వనరుల శాఖ మంత్రిత్వ శాఖ మంత్రి జవదేకర్ సమగ్ర శిక్ష పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా పాఠశాల విద్యను అభివృద్ధి చేయడం. ఈ పథకాన్ని అమలు చేయడం కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం 5000 రూపాయల నుండి 20000 రూపాయలు ఇస్తారు.

## చైనాలో రెండో ఐ.టి. కారిడార్

చైనాలో గ్యుయాంగ్‌లో రెండో ఐ.టి. కారిడార్‌ను భారత్ ప్రారంభించింది. అభివృద్ధి చెందుతున్న చైనీస్ సాఫ్ట్‌వేర్ మార్కెట్‌లో భారత అగ్రశ్రేణి టెక్నాలజీ సంస్థలు ప్రవేశించి లబ్దిపొందాలనే ఉద్దేశ్యంతో ఈ కారిడార్‌ను ప్రారంభించింది.

## ఈస్టర్న్ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్ వే ప్రారంభం

ఈస్టర్న్ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్ వే (ఢిల్లీ-పెరల్) ను ప్రధానమంత్రి మోదీ ప్రారంభించారు. ఉత్తర ప్రదేశ్‌లో ఆరు వరుసల రహదారిని 11000 కోట్ల రూపాయలతో 195 కి||మీ|| దూరం రహదారిని 500 రోజులలో పూర్తి చేశారు.

## స్టెరిలైట్ కంపెనీ మూసివేత

వేదాంత గ్రూప్ తమిళనాడులోని తూత్తుడి ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న స్టెరిలైట్ రాగి కర్మాగారాన్ని శాశ్వతంగా మూసి వేయాలని తమిళనాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కంపెనీ 1996 నుండి కార్యకలాపాలను ప్రారంభించింది.

## మణిపూర్‌లో క్రీడా విశ్వవిద్యాలయం

దేశంలో తొలిసారిగా మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు కేంద్రం నిర్ణయించింది. అందుకు ప్రత్యేక ఆర్డినెన్సులు జారీ చేసింది.

### ఏప్రియల్-2018

## సూరత్ లో 100% సోలార్ పవర్

సూరత్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 100% సోలార్ పవర్ ను ప్రభుత్వం అమలు చేస్తుంది. 52 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అమలు చేసిన ప్రభుత్వం ఇప్పుడు అన్ని కేంద్రాలలో సోలార్ పవర్ ను అందజేస్తుంది.

## న్యూఢిల్లీలో భారత్ హ్యాకథాన్ గ్రాండ్ - 2018 సాఫ్ట్ వేర్

న్యూఢిల్లీలో ప్రకాశ్ జవదేకర్ స్మార్ట్ భారత్ హాకథాన్ గ్రాండ్ 2018 సాఫ్ట్ వేర్ ఎడిషన్ ప్రారంభించారు. దీని లక్ష్యం భారతదేశంలో డిజిటల్ నిర్మాణం, యువతను ప్రోత్సహించడం దీనిలో లక్ష మంది విద్యార్థులు పాల్గొంటారు. ఈ హ్యాకథాన్ అతి పెద్ద హ్యాకథాన్.

## 2018 జులై 1 నుండి ఆధార్ ముఖ ధ్రువీకరణ

2018 జులై 1 నుండి ముఖ ధ్రువీకరణ ఫీచర్ ను UIDAI ప్రవేశపెట్టనుంది. వృద్ధులు, శారీరక శ్రమ చేసేవారి వేలి ముద్రలు అరిగి పోవడంతో బయోమెట్రిక్ ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో ముఖ ధ్రువీకరణను ప్రవేశపెడతామని UIDAI ప్రకటించింది.

## మౌలికరంగం వృద్ధి 5.3 శాతం

ఎనిమిది పరిశ్రమల మౌలిక రంగం గ్రూప్ వృద్ధి రేటు 5.3 శాతంగా నమోదయ్యింది. ఇది మొత్త పారిశ్రామిక ఉత్పత్తి సూచీ గ్రూప్ లో 41% ఉంది.

## 2018-19లో ఆర్థిక వృద్ధి 7.4%

ఈ ఆర్థిక సంవత్సరం (2018-19)లో ఆర్థిక వృద్ధి 7.4% ఉంటుంది అని ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ వెల్లడించింది. ఉత్పత్తి రంగానికి వస్తే సకాలంలో వర్షాలు పడి వ్యవసాయ రంగంలో అధిక వృద్ధి నమోదువుతుంది అని తెలిపింది.

## డిజిటల్ ఎగుమతిని ప్రారంభించిన సురేష్ ప్రభు

కేంద్ర వాణిజ్య శాఖా మంత్రి సురేష్ ప్రభు న్యూఢిల్లీలో డిజిటల్ ఎగుమతిని ప్రారంభించారు. దీని ద్వారా ప్రపంచంలో ఎక్కడి నుండి అయిన వస్తువులను ఎగుమతి చేయవచ్చాను.

## ఉత్తరాఖండ్ లో రెండవ మెగా ఫుడ్ పార్క్

ఉత్తరాఖండ్ లో రెండవ మెగా ఫుడ్ పార్కును ప్రారంభించారు. మొదటి మెగా ఫుడ్ పార్క్ ను హరిద్వార్ లో ప్రారంభించారు. ఈ పార్కు ఏర్పాటుకు 50 ఎకరాలను కేటాయించారు. వీటి మొత్తానికి 99 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది.

## అరబ్ దేశాల్లో మొదటి అణురియాక్టర్ బారక్

అరబ్ దేశాల్లో మొదటిసారిగా UAE నెలకోల్పిన అణురియాక్టర్ బారక్ నిర్మాణం 2018 మార్చి 27వ తేదిన పూర్తి అయింది. కొరియా ఎలక్ట్రిక్ పవర్ కార్పోరేషన్ తో కలిసి అబుదాబికి పశ్చిమాన యూఏఈ, ఈ అణు విద్యుత్ ప్లాట్ ను నిర్మించింది.

## ఢిల్లీలో ప్రారంభించిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం

కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఢిల్లీలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా అర్హులైన వారికి LPG గ్యాస్ కనెక్షన్లను సరఫరా చేస్తారు. 2020 సంవత్సరం కల్లా 8 కోట్ల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## UDAN పథకం ద్వారా ఢిల్లీ - పఠాన్ కోట్ ఫ్లైట్ ప్రారంభం

కేంద్ర మంత్రి సురేష్ ప్రభు UDAN పథకం ద్వారా ఢిల్లీ నుండి పఠాన్ కోట్ వరకు ఫ్లైట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ ఎయిర్ పోర్టులో ప్రారంభం అయింది.

## ఈ - ఆధార్ లో కొత్త క్యూఆర్ కోడ్

ఈ - ఆధార్ కార్డులో ప్రస్తుతమున్న క్యూఆర్ కోడ్ స్థానంలో సురక్షితమైన డిజిటల్ సంతకంతో కూడిన క్యూఆర్ కోడ్ ను భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (UIDAI) ప్రవేశ పెట్టింది. క్యూఆర్ కోడ్ అనేది గీతలతో కూడిన కోడ్ దీన్ని ఎలక్ట్రానిక్ యంత్రంతో స్కాన్ చేస్తే అందులో నిక్షిప్తం చేసిన వివరాలు కనిపిస్తాయి. ప్రస్తుతం క్యూఆర్ కోడ్ లో వ్యక్తి వివరాలు మాత్రమే ఉంటాయి. మార్చిన కోడ్ లో ఆధార్ కార్డు దారుడు ఫోటో కూడా ఉంటుంది.

## త్రిపురలో PMKVY ప్రారంభం

త్రిపురం ముఖ్యమంత్రి ఆరాష్ట్రంలో ప్రధాన మంత్రి కౌశల్య వికాస్ యోజన పథకాన్ని ప్రారంభించారు. దీని ద్వారా లక్ష 16,000 వేల మంది యువకులకు 2020 సంవత్సరం కల్లా నైపుణ్యంపై శిక్షణ కల్పిస్తాం అని ప్రకటించారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన లో APకి 17వ స్థానం

ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించడంలో APకి 17వ స్థానం లభించింది. తెలంగాణ చివరి స్థానంలో ఉంది. దీనిలో 9 అంశాలను కొలమానాలుగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. 86% పురోగతి చత్తీస్ గఢ్ తొలి స్థానంలో నిలిచింది.

## అంబేద్కర్ 127వ జయంతి

భారత రాజ్యాంగ నిర్మాత సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరిపారు. ఢిల్లీలో అంబేద్కర్ స్మారక కేంద్రాన్ని మోదీ ప్రారంభించారు.

## అగర్తలలో నీతి ఆయోగ్ ఫోరం

అగర్తలలో నీతి ఆయోగ్ ఫోరం జరిగింది. ఈ ఫోరంకు ఈశాన్య రాష్ట్రాలలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు మరియు నీతి ఆయోగ్ డిప్యూటీ చైర్మన్ రాజీవ్ కుమార్ హజరు అయినారు.

## గ్రామప్రాంత ప్రజలకోసం "గ్రామ స్వరాజ్ అభియాన్"

గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రధానంగా దళితలు, గిరిజనులకు చేరువయ్యే దిశగా కేంద్ర ప్రభుత్వం, భాజపాలు వివిధ సంక్షేమ పథకాలతో కూడిన గ్రామస్వరాజ్ అభియాన్ కు శ్రీకారం చుట్టాయి. ఈ మేరకు ప్రధాని ఎంపీలకు మంత్రులకు ప్రధాని మార్గ నిర్దేశం చేశారు.

## VHP అంతర్జాతీయ అధ్యక్షుడిగా కోక్జే

విశ్వ హిందూ పరిషత్ (VHP) నూతన అంతర్జాతీయ అధ్యక్షుడిగా హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ వీఎస్ కోక్జే ను ఎన్నుకున్నారు. అయిదు దశాబ్దాల తరువాత తొలిసారి ఎన్నికలు జరిగాయి. ప్రస్తుత అధ్యక్షుడు జి.రాఘవరెడ్డిపై విజయం సాధించారు.

## ఉత్తరప్రదేశ్ నుండి రాజ్యసభకు జైట్లీ ప్రమాణ స్వీకారం

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్ జైట్లీ రాజ్యసభకు ఉత్తర ప్రదేశ్ నుండి ఎన్నికయ్యారు. ఆయన ఈ ఎన్నిక ప్రకారం ప్రమాణ స్వీకరం చేశారు.

## జాతీయ రహదార్ల గరిష్ఠ వేగం గంటకు 120 కి//మీ

ఎక్స్ ప్రెస్ వే, జాతీయ రహదారులపై మరింత వేగంగా ప్రయాణించేందుకు గరిష్ఠవేగం గంటకు 120 కి//మీ//గా ప్రభుత్వం నిర్ణయించింది.

## దక్షిణాఫ్రికాలో గాంధీవాక్

దక్షిణాఫ్రికాలోని జోహ్యాన్నెస్ బర్గ్ లో లెనాసియా అనే భారతీయుల పట్టణంలో దాదాపు 5000 మందితో చేసిన వార్షిక "గాంధీవాక్" అనే ర్యాలీకి దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సైరిల్ రామఫోసా నెతృత్వం వహించారు.

## ఒడిషాలో రెండవ పొడవైన బ్రిడ్జి ప్రారంభం

ఒడిషాలోని ఇబి నదిపై ఇబిసేతు బ్రిడ్జిను ప్రారంభించారు. ఇది దేశంలో రెండవ పొడవైన బ్రిడ్జి దీనిని సాంచల్ పూర్ జిల్లాలో ఒడిషా ముఖ్యమంత్రి ప్రారంభించారు.

## బంగ్లాదేశ్ లో రిజర్వేషన్లు రద్దు

ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ విధానాన్ని రద్దు చేశారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసినా ఈ విషయాన్ని ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ 56 శాతం ఉంది. అందువల్ల రిజర్వేషన్ విధానం వలన 44 శాతం ప్రజలకు నష్టం కలుగుతుంది.

## మధ్యప్రదేశ్‌లో గ్రామీణ స్వరాజ్ అభియాన్ పథకం ప్రారంభం

జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్‌ను నరేంద్ర మోదీ మధ్యప్రదేశ్‌లో ప్రారంభించారు.

## బైచుంగ్ భూటియా పార్టీ పేరు హమ్రో సిక్కిం

భారత ఫుట్‌బాల్ జట్టు మాజీ కెప్టెన్ బైచుంగ్ భూటియా హమ్రో సిక్కిం పేరుతో నూతన పార్టీని ప్రారంభించారు. ఆయన సిక్కిం రాష్ట్రంలో కుల, మతతత్వ రాజకీయాలకు, అవినీతిపై పోరాటం చేయాలన్న లక్ష్యంతో సొంత పార్టీని ప్రారంభించినట్లు వెల్లడించారు.

## నాగాలాండ్, మిజోరాం, మణిపూర్‌లలో స్వేచ్ఛ పర్యటన

కేంద్ర హోంశాఖ నాగాలనాండ్, మిజోరాం, మణిపూర్ రాష్ట్రాలలో విదేశీయులు ఎటువంటి అనుమతులు లేకుండా పర్యటించవచ్చును అని ప్రకటించింది. 1958 సంవత్సరంలో చేసిన చట్టాన్ని సవరించింది.

## సుదీర్ఘ ముఖ్యమంత్రి చామ్లింగ్

సిక్కిం ముఖ్యమంత్రిగా భారతదేశ రాజకీయ చరిత్రలో సుదర్ఘ కాలం పవన్ చామ్లింగ్ పనిచేశారు. ఈయన మాజీ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబసు రికార్డును దాటి చామ్లింగ్ మొదటిస్థానంలో నిలిచారు. ఈయన 1994, 99, 2004, 09, 14 ఎన్నికలలో విజయం సాధించారు.

## ట్రైబల్ ఆదాయం కోసం వెన్ ధన్ పథకం

నరేంద్ర మోదీ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఛత్తీస్‌ఘడ్‌లో వెన్‌ధన్ పథకం ప్రారంభించారు. ఈ పథకం ప్రత్యేకత గిరిజనుల ఆదాయం పెంచి వారి జీవన స్థితిగతులను మెరుగుపరచటం.

## తేలియాడే అణువిద్యుత్ కేంద్రం

సెయింట్ పీటర్స్ బర్గ్‌లోని షిప్‌యార్డ్‌లో రష్యా ప్రభుత్వ అణుశక్తి కార్పోరేషన్ తేలియాడే అణువిద్యుత్ కేంద్రాన్ని నిర్మించింది. 2019 సంవత్సరంలో ఈ కేంద్రం ద్వారా ఏటా 50 వేల టన్నుల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాన్ని తగ్గించవచ్చును.

### మార్చి-2018

## బాల్ ఆధార్ విడుదల చేసిన UIDAI

UIDAI 5 సంవత్సరాల లోపు పిల్లలకు బాల్ ఆధార్ కార్డును విడుదల చేసింది. బయోమెట్రిక్ కార్డు తీసుకున్న తరువాత బ్లూకలర్ కార్డును అందజేస్తారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు బయోమెట్రిక్ తప్పనిసరిగా ఉండాలని UIDAI సూచించింది.

## EPFO తో ఆధార్ లింక్

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కూడా ఆధార్ ను అనుసంధానం చేయమని వినియోగదారులకు సూచించింది. భవిష్యత్ లో జరిగే కార్యకలాపాలను kyc ద్వారా చేయాలని సూచించింది.

## GOBAR-DHAN యోజన ప్రారంభించిన కేంద్రం

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి 2018-19 బడ్జెట్ లో GOBAR-Dhan యోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ఆర్గానిక్ బయో అగ్రో వనరులను ఉపయోగించే విధంగా ఈ పథకం ఉపయోగపడుతుంది. పశువుల ద్వారా వచ్చే చెత్తను కంపోస్టు ఎరువుగా మార్చే ప్రయత్నం జరుగుతుంది.

## INX మీడియా కేసులో కార్తి చిదంబరం అరెస్టు

కాంగ్రెసు సీనియర్ నాయకుడు కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పి.చిదంబరం కుమారుడు కార్తి చిదంబరంను కేంద్ర దర్యాప్తు సంస్థ అరెస్టు చేసింది. టెలివిజన్ సంస్థ INX మీడియాకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మండలి నుంచి నిధుల అనుమతులు ఇప్పించేందుకు కార్తి అవినీతికి పాల్పడ్డారు అనేది ఆరోపణ.

## నగరాలలో మహిళల భద్రతకోసం 2900 కోట్ల రూపాయలు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం

మహిళ అభివృద్ధి సంస్థ నగరాలలో మహిళల భద్రత కోసం 2900 కోట్ల రూపాయలు కేటాయించింది. ఈ నగరాల జాబితాలో ఢిల్లీ, ముంబయి, కలకత్తా, చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, అహ్మదాబాద్ మరియు లక్నోలు ఉన్నవి.

## అంతర్జాతీయ యోగా ఫెస్టివల్

అంతర్జాతీయ యోగా ఫెస్టివల్ కు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరు అయినారు. ఈ ఫెస్టివల్ కు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ప్రతినిధులు హాజరు అయినారు. మనిషి నిత్య జీవితంలో మానసికంగా మరియు శారీరకంగా యోగా ఉపయోగపడుతుంది అని వివరించారు.

## మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో BJP హవా

ఈశాన్య రాష్ట్రాలలో బిజెపి హవా కొనసాగింది. ఎలక్షన్ కమిషన్ త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాల ఫలితాలు ప్రకటించింది. త్రిపురలో మొత్తం 60 సీట్లు కలవు త్రిపురలో బీజేపీకి 35, IPTF కు 8, CPM కు 16 స్థానాలు లభించాయి. మేఘాలయలో కాంగ్రెసుకు 21 ANP19, UDP6, PDF4, BJP2 స్థానాలు లభించాయి. నాగాలాండ్ లో NPF 27, NDPP 17, BJP 12, NPP2 స్థానాలు లభించాయి.

## రేణిగుంట నుండి భారత్ దర్శన్ ప్రత్యేక రైలు

దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను సందర్శింపజేసే భారత్ దర్శన్ ప్రత్యేక రైలు 2018 మార్చి 18వ తేదీన రేణిగుంట నుండి ప్రారంభం అవుతుంది. ఈ రైలు ప్రముఖ పర్యాటక ప్రదేశాలైన ఆగ్రా, మధుర, వైష్ణో దేవి, అమృత్ సర్, హరిద్వార్, ఢిల్లీలోని దర్శనీయ స్థలాలను సందర్శింపజేస్తుంది.

## రిషికేష్ లో అంతర్జాతీయ యోగా ఫెస్టివల్

ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రిషికేష్ లో అంతర్జాతీయ యోగా ఫెస్టివల్ జరుగుతుంది. ఈ ఫెస్టివల్ కు 20 దేశాల నుండి విశ్లేషకులు హాజరు అవుతారు.

## అత్యంత ప్రభావశీల రాజకీయ నాయకురాలిగా సుష్మ

దేశంలో అత్యంత ప్రభావంతమైన రాజకీయ నాయకురాలిగా విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ నిలిచారు. డిస్కవరీ అండ్ కామర్స్ ప్లాట్ ఫాం మ్యాజిక్ పిన్ నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడించారు. రెండవ స్థానంలో కిరణ్ బేడి ఉన్నారు.

## MSME ప్రారంభించిన ఉదయం శక్తి పోర్టల్

అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ న్యూఢిల్లీలోని MSME (Micro, small and Medium Enterprises) ఉదయం శక్తి పోర్టల్ ను ప్రారంభించింది. దీని ద్వారా మహిళలలో పారిశ్రామికీకరణ లక్షణాలను అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యం.

## పాక్ ఆక్రమిత ప్రాంతానికి 2000 కోట్లు కేటాయించిన కేంద్రం

కేంద్ర ప్రభుత్వం పాక్ ఆక్రమిత ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి 2000 కోట్ల రూపాయలను కేటాయించింది. దీని వలన 36,384 కుటుంబాల వారికి ఒక్కోక్కో కుటుంబానికి 5.5 లక్షల రూపాయలను అందజేస్తారు.

## NHAI ప్రారంభించిన "సుకద్ యాత్ర" యాప్

కేంద్ర రోడ్ల, రవాణాశాఖా మంత్రి NHAI ద్వారా న్యూమొబైల్ యాప్ "సుకద్ యాత్ర"ను ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా ప్రయాణికులు సురక్షితంగా వారి ప్రదేశాలకు చేరుకుంటారు.

## జాతీయ శాసన సదస్సును ప్రారంభించిన ప్రధాని

ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ శాసన సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సు ద్వారా MP, MLA లకు ప్రజా సంబంధమైన అంశాలపై అవగాహన కల్పిస్తారు.

## 2014-17 సంవత్సరాలలో 20% పెరిగిన పాల ఉత్పత్తి

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి రాధామోహన్ సింగ్ 2014-17 సంవత్సరాలలో పాల ఉత్పత్తి 20% పెరిగింది అని అన్నారు. పాల ఉత్పత్తి 137.7 మిలియన్ టన్నుల నుండి 165.4 మిలియన్ టన్నులకు పెరిగింది.

## ఆధార్ అనుసంధానతకు గడువు పెంపు

బ్యాంకింగ్ సహా వివిధ రకాల సేవల్ని, సంక్షేమ పథకాలను పొందడానికి 2018 మార్చి 31వ తేదీలోగా ఆధార్ ను అందరూ తప్పనిసరిగా అనుసంధానించుకోవాలన్న గడువును సుప్రీంకోర్టు నిరవధికంగా పెంచింది. తాము తుది తీర్పును వెలువరించే వరకు ఈ గడువును నిరవధికంగా పొడిగిస్తున్నట్లుగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ప్రకటించింది.

## ఇంటర్నెట్ వేగంలో చెన్నై కు ప్రథమస్థానం

దేశంలో ఫిక్స్ డ్ బ్రాడ్ బ్యాండ్ ఇంటర్నెట్ ను వాడుతున్న నగరాల్లో వేగవంతం అయిన నెట్ స్పీడ్ లభిస్తున్న నగరంగా చెన్నై ప్రథమ స్థానంలో నిలిచింది. బెంగుళూరు రెండో స్థానంలో, హైదరాబాద్ మూడవ స్థానంలో, విశాఖపట్నం నాలుగో స్థానంలో ఉన్నాయి. ఈ విషయం ప్రపంచ వ్యాప్తంగా ఇంటర్నెట్ వేగాన్ని గణించే సంస్థ ఓక్లా తాజా అధ్యయనంలో తేలింది. ఈ సంస్థ అమెరికాలోని సియాటిల్ కేంద్రంగా పని చేస్తుంది.

## TB నిర్మూలనా కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రధాని

ప్రధానమంత్రి న్యూఢిల్లీలోని 2025 కల్లా TBని నిర్మూలించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిని జాతీయ నిర్మూలన ప్రణాళిక క్రింద అమలు చేయనున్నట్లు ప్రకటించారు.

## వ్యవసాయదారుల కోసం కృషి ఉన్నతి మేళాను ప్రారంభించిన ప్రధాని

ప్రధానమంత్రి న్యూఢిల్లీలోని వ్యవసాయదారుల నిమిత్తం కృషి ఉన్నత మేళాను ప్రారంభించారు. ఈ మేళాలో వ్యవసాయ అనుభంద టెక్నాలజీని ఎలా ఉపయోగించాలో రైతులకు తెలియజేశారు.

## రాజ్యసభకి నలుగురు మంత్రులు ఏకగ్రీవం

రాజ్యసభకి నలుగురు మంత్రులు ఏకగ్రీవంగా ఎన్నికయినారు. బీహార్ నుండి రవిశంకర్ ప్రసాద్, మహారాష్ట్ర నుండి ప్రకాశ్ జవదేకర్, మధ్యప్రదేశ్ నుండి థావర్ చంద్, ధర్మేంద్ర ప్రధాన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

## 2030 సంవత్సరం కల్లా TB అంతం

ప్రపంచ ఆరోగ్య సంస్థలోని సభ్యదేశాలలో 2030 సంవత్సరం కల్లా TBని అంతం చేయాలని నిర్ణయించారు. ఈ విషయంపై అన్ని దేశాల అధినేతలతో చర్చిస్తారు.

## లోక్ సభ గ్రాట్యుటీ బిల్లు 2017

లోక్ సభ గ్రాట్యుటీ బిల్లు 2017ను ఆమోదించింది. గ్రాట్యుటీ 10 లక్షల నుండి 20 లక్షల రూపాయల మధ్య ఉన్న ప్రయివేటు మరియు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రయోజనం కొరకు ఈ బిల్లును ఆమోదించారు.

## నూతన పారిశ్రామిక వేత్తల ఫెస్టివల్ ను ప్రారంభించిన రాష్ట్రపతి

ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో నూతన పారిశ్రామిక వేత్తల ఫెస్టివల్ ను రాష్ట్రపతి ప్రారంభించారు. ఈ ఫెస్టివల్ 5 రోజుల పాటు జరుగుతుంది. దీనిలో నవకల్పన, టెక్నాలజీ అభివృద్ధి అంశాలపై ప్రదర్శన జరుగుతుంది.

## 11శాతం పెరిగిన బాలలపై హింసాకాండ

2015-16 సంవత్సరానికి బాలలపై హింసాకాండ 11 శాతం పెరిగింది. చిన్నారులపై హింసాకాండ 48.9 శాతం వరకు ఉంది. అత్యాచారాలు 13 శాతం వరకు ఉన్నాయని జాతీయ నేర నమోదు విభాగం తెలయజేసింది.

## న్యూఢిల్లీలో పోషన్ అభియాన్

న్యూఢిల్లీలో "పోషన్ అభియాన్" వర్క్ షాపు జరిగింది. ఈ వర్క్ షాపు మహిళా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగింది. దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు దీనిలో పాల్గొన్నాయి.

## పోలీసు నిర్బంధంలో సర్కోజీ

ఎన్నికల ఖర్చులకు గాను ఫ్రెంచ్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ 2017 సంవత్సరంలో లిబియా నియంత గడాఫీ నుంచి అక్రమంగా నిధులు స్వీకరించారు. అదే అభియోగంపై సర్కోజీ పోలీసు కస్టడిలో ఉన్నారు.

## నవీ ముంబాయి ఎయిర్ పోర్టు ప్రారంభించిన ప్రధాని

నరేంద్ర మోదీ ముంబాయి ఎయిర్ పోర్టును ప్రారంభించారు. దీని ఖర్చు 16,700 కోట్ల రుపాయలు. ఇది 2019 నాటికి పూర్తి అవుతుంది. ఇది ప్రపంచ దేశాలలో అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు. ఈ ఎయిర్ పోర్టు 60 మిలియన్ ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించగలదు.

## జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2018

కేంద్ర ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. రాగులు, జొన్నలు లాంటి ఉత్పత్తి వలన పౌష్టికాహార భద్రత ఉంటుంది అని ఢిల్లీలో జరిగిన సదస్సులో ప్రకటించింది.

## ఆయుష్మాన్ భారత్

కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ - నేషనల్ హెల్త్ ప్రొటెక్షన్ మిషన్ ను ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షల రూపాయల వరకూ కవరేజీ వర్తిస్తుంది. ఈ పథకం ద్వారా 10 కోట్ల పేద కుటుంబాలకు వారు అర్హులు అవుతారు.

## సౌభాగ్య పథకం ను ప్రారంభించిన విద్యుత్ మంత్రిత్వశాఖ

విద్యుత్ మంత్రిత్వశాఖ నైపుణ్య అభివృద్ధి మంత్రిత్వ శాఖతో కలిసి ఆరు రాష్ట్రాలలో "సౌభాగ్యం" పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం యొక్క లక్ష్యం ఆరు రాష్ట్రాలలో అన్ని ప్రాంతాలకు విద్యుత్ ను పంపిణీ చేయడం. ఆరు రాష్ట్రాలు అస్సాం, బీహార్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఒడిషా, ఉత్తర ప్రదేశ్.

## 2 మిలియన్ టన్నుల పంచదార ఎగుమతి

2017-18 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం రెండు మిలియన్ టన్నుల పంచదారను ఎగుమతి చేసింది. భారతదేశంలో మిగిలిన ఉన్న పంచదారను ఎగుమతి చేసింది.

## ఉత్తర – ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కోసం 4500 కోట్లు కేటాయించిన కేంద్రం

కేంద్ర ప్రభుత్వం ఉత్తర ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కోసం 4,500 కోట్లు రూపాయలు కేటాయించింది. ఈ రుణాన్ని 2020 కల్లా ఖర్చు పెట్టి అభివృద్ధి చేయ్యాలి అని సూచించింది.

### ఇతర రాష్ట్రాలు

### ఫిబ్రవరి - 2019

## త్రిపురలో మెగా ఫుడ్ పార్క్

త్రిపుర యొక్క మొట్టమొదటి మెగా ఫుడ్ పార్క్ను అగర్తలాలో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్లు పాల్గొన్నారు.

## పట్నా మెట్రో రైల్ ప్రాజెక్టుకు శంకుస్థాపన

బీహార్ రాజధాని పట్నాలో రూ. 13,000 కోట్లతో నిర్మించ తలపెట్టిన మెట్రో రైల్ ప్రాజెక్టుకు ప్రధాని నరేంద్ర మోదీ రిమోట్ ద్వారా శంకుస్థాపన చేశారు. అలాగే డుంకా, పాలములో వైద్య కళాశాలలను ప్రారంభించారు.

## సెలెక్టెడ్ స్పీచెస్ వాల్యూమ్ - 1 విడుదల

భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడి ప్రసంగాల సంకలనం సెలెక్టెడ్ స్పీచెస్ వాల్యూమ్ - 1ను ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో 2019 ఫిబ్రవరి 15న మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ విడుదల చేయడం జరిగింది. అందులో భారతీయతను ప్రతిబింబించే ప్రసంగాలు ఉంటాయి.

## ఉత్తరాఖండ్‌లో జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం

కేంద్ర ప్రభుత్వం ఉత్తరాఖండ్‌లో జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలియజేసినారు. దీనికి అవసరం అయ్యే వ్యయాన్ని కేంద్రం భరిస్తుంది.

## చంగ్సారిలో ఎయిమ్స్ ఏర్పాటుకు శంకుస్థాపన

అస్సాంలోని కామ్రూప్ జిల్లా చంగ్సారీలో ఎయిమ్స్ ఏర్పాటుతోపాటు బ్రహ్మపుత్ర నదిపై ఆరు వరుసల వంతెన, నార్త్ ఈస్టర్న్ గ్యాస్ గ్రిడ్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించి అక్కడ రూ. 4000 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు.

## 2వ ASEAN - India Youth Summit

గౌహతీలో 2వ ASEAN - India Youth Summit జరిగింది. దీనిని పర్యాటక శాఖ మంత్రి ప్రారంభించారు.

## కన్యా సుమంగళి పథకం

ఉత్తరప్రదేశ్‌లో బాలికా విద్యా ప్రమాణాల పెంపునకు కొత్తగా కన్యా సుమంగళం పథకాన్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇందుకోసం రూ. 1200 కోట్ల నిధులను కేటాయించినట్టు మంత్రి రాజేశ్ అగరాల్ ప్రకటించారు.

## లక్నోలో వాజ్‌పేయి వైద్య విశ్వ విద్యాలయం

ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి పేరుతో వైద్య విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఉత్తరప్రదేశ్ శాసనసభలో 2019-20 సం|| బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా ఈ విషయాన్ని తెలియజేసింది.

## అస్సాంకు అగ్రస్థానం

బడ్జెట్ పద్ధతులను అనుసరించిన రాష్ట్రాలలో ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ సర్వే ప్రకారం అస్సాంకు మొదటి స్థానం లభించింది. రెండవ స్థానం ఆంధ్రప్రదేశ్‌కు, మూడవ స్థానం ఒడిషాకు వచ్చింది.

## అస్సాంలో తులం బంగారం పథకం

పెళ్ళి చేసుకొని వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టే వధువుకు ప్రభుత్వం తరపున తులం బంగారం అందజేస్తుందని అస్సాం ప్రభుత్వం అధికారికంగా తెలియజేసింది. దీనితోపాటు కిలో బియ్యం రూపాయికే అందజేస్తామని ప్రకటించారు.

## ఉత్తరప్రదేశ్‌కి NGT 20 లక్షల జరిమానా

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) 20 లక్షల రూపాయల జరిమానా విధించింది. ఎగువ గంగా కాలువలోకి మురికినీరు విడుదల చేయడంలో విఫలం అయినందున ఈ జరిమానా విధించింది.

## SOPAN-19

6 రోజులపాటు మ్యూజికల్ మరియు డ్యాన్స్ ఫెస్టివల్ SOPAN-19 న్యూఢిల్లీలో జరిగింది. ఈ ఫెస్టివల్‌ను యువ కళాకారులను సాంప్రదాయకళల విషయంలో అభివృద్ధికి ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశ్యం.

## SGST వసూళ్ళలో మహారాష్ట్రకు మొదటి స్థానం

దేశవ్యాప్తంగా SGST వసూళ్ళలో మహారాష్ట్ర మొదటి స్థానంలో నిలిచింది. రెండవ స్థానంలో రాజస్థాన్, మూడవ స్థానం కర్ణాటక, నాలుగవ స్థానంలో తమిళనాడులు ఉన్నాయి. అదేవిధంగా తెలంగాణ 6వ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 9వ స్థానంలో ఉంది.

## లడక్‌లో తొలి విశ్వవిద్యాలయం ప్రారంభం

జమ్ముకశ్మీర్‌లోని లడక్‌లో ఏర్పాటు చేసిన తొలి విశ్వవిద్యాలయాన్ని బందీపురా జిల్లాలోని దాల్ సరస్సు ఒడ్డున తొలి BPO కేంద్రాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. అలాగే విజయ్‌పుర్‌లో ఎయిమ్స్ సహా దాదాపు రూ. 7000 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు.

## కేరళలో నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలు

దేశంలో నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్న ఏకైక రాష్ట్రంగా కేరళ నిలిచింది. కేరళలో ఇప్పటికే తిరువనంతపురం, కొచ్చి, కోజికోడ్ ఉండగా ఇప్పుడు కొత్తగా కన్నూరును నూతన అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించారు.

## గాంధీ మృణ్మయ కుడ్య చిత్రం ఆవిష్కరణ

ఢిల్లీ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన 150 చదరపు మీటర్ల జాతిపిత మహాత్మాగాంధీ మృణ్మయ కుడ్య చిత్రాన్ని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన 150 మంది గ్రామీణ కుమ్మరులు తయారుచేసిన 3870 మట్టి పాత్రలతో ఈ కుడ్య చిత్రాన్ని ఏర్పాటు చేశారు.

## ఉప్పు సత్యాగ్రహ్ స్మారకం ప్రారంభం

జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా గుజారాత్‌లోని నవ్‌సరి జిల్లాలోని దండిలో ఏర్పాటు చేసిన జాతీయ ఉప్పు సత్యాగ్రహ్ స్మారకం మ్యూజియంను ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. గాంధీ దండియాత్ర (ఉప్పుసత్యాగ్రహం) సందర్భంగా ఈ స్మారకాన్ని ప్రారంభించారు.

## శిశు మరణాల నివారణకు ప్రత్యేక కార్యక్రమం

మహారాష్ట్ర ప్రభుత్వం శిశుమరణాల రేటును తగ్గించే ప్రయత్నంలో శిశువుల సంరక్షణా సామగ్రి పంపిణీ చేయడం ప్రారంభించింది. ఈ పథకం మొదటి బిడ్డకు మాత్రమే వర్తిస్తుంది. వీటి కోసం ఒక కిట్‌ను తయారు చేసింది.

# జనవరి - 2019

## మధ్యప్రదేశ్‌లో యువ సాభ్యమ్యాస్

మధ్యప్రదేశ్ ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం యువ సాభ్యమ్యాస్ యోజనను ప్రారంభించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగంను తగ్గించడం కోసం ఈ యోజనను ప్రారంభించినట్లు తెలియజేశారు.

## నాణ్యమైన విద్యలో కేరళకు మొదటిస్థానం

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై నీతి అయోగ్ విడుదల చేసిన నాణ్యమైన విద్యలో కేరళ రాష్ట్రానికి 87 సూచిక పాయింట్లతో మొదటిస్థానం లభించింది. హిమాచల్‌ప్రదేశ్‌కు 82 పాయింట్లు, ఆంధ్రప్రదేశ్‌కు 77 సూచిక పాయింట్లు వచ్చినవి.

## అయోధ్యపై కొత్త రాజ్యాంగ ధర్మాసనం

అయోధ్యలోని రామమందిరం బాబ్రీమసీదు భూ వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టు 5 గురు సభ్యులతో కూడిన కొత్త రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. భారత ప్రధాని న్యాయమూర్తి CJI జస్టిస్ రంజన్ గోగోయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో సహా జస్టిస్ బాబ్డే, Dy చంద్రచూడ్, అశోక్‌భూషన్, నజీర్‌లు సభ్యులుగా ఉన్నారు.

## అస్సాంలో అగ్రవర్ణ పేదలకు 10% రిజర్వేషన్

అస్సాంలో అగ్రవర్ణ పేదలకు 10% రిజర్వేషన్‌ను ప్రభుత్వం అమలు చేసింది. ఈ రిజర్వేషన్‌ను విద్య, ఉద్యోగాలలో అమలు చేస్తారు.

## తమిళనాడులో రక్షణ పరిశ్రమల కారిడార్ ప్రారంభం

తమిళనాడులోని తిరుచిరాపల్లిలో రక్షణ పరిశ్రమల కారిడార్‌ను ప్రారంభించారు. ఈ కారిడార్‌లో చెన్నై, హోసూర్, సేలం కోయంబత్తూర్, తిరుచిరాపల్లిల్లో నోడల్ నగరాలు ఉంటాయి.

## K9 వజ్ర యుద్ధ ట్యాంకుల ఫ్యాక్టరీ ప్రారంభం

ప్రయివేట్ రంగంలో దేశంలో ప్రపథమంగా గుజరాత్‌లోని హాజీరాలో L & Tకంపెనీ ఏర్పాటు చేసిన K9 వజ్ర హోబిట్జర్ యుద్ధ ట్యాంకుల తయారీ కర్మాగారాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. L&T సంస్థ వీటి తయారీ కోసం దక్షిణ కోరియా హాన్‌వహా కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది.

## కేరళలో కొల్లం బైపాస్‌ను ప్రారంభంచిన మోదీ

జాతీయ రహదారి 65 నెం//లో కొల్లం బైపాస్‌ను దేశానికి ప్రధాని అంకితం చేశారు. ఇది అలపుజ మరియు తిరువనంతపురం మధ్య ప్రయాణ సమయం తగ్గిస్తుంది. ఇది 50:50 కేంద్ర రాష్ట్ర భాగస్వామ్యంతో నిర్మించిన దేశంలో మొట్టమొదటి జాతీయ రహదారి ప్రాజెక్టు ఇది.

## ఒడిశాలో సునేత్ర పథకం

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "కంటి వెలుగు" తరహాలో ఒడిశా ప్రభుత్వం "సునేత్ర" పథకం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రజలందరికి ఉచితంగా కంటి పరీక్షలు, చికిత్సలు జరపడంతోపాటు అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేస్తారు.

## ప్రయాగ్ రాజ్‌లో కుంభమేళా ప్రారంభం

ఉత్తర ప్రదేశ్‌లో ప్రయాగారాజ్ (అలహాబాద్)లో త్రివేణీ సంగమం వద్ద అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవం అర్ధ కుంభమేళా ప్రారంభమైంది. ఈ కుంభామేళా 2019 మార్చి 4వ తేదీ వరకు జరుగుతుంది. ఈ ఉత్సవంలో 12 కోట్ల మంది పాల్గోంటారు. ఈ కుంభామేళాను గంగా యమునానదీ తీరాన 32,000 హెక్టార్లలో ఏర్పాటు చేసినారు.

## సిక్కింలో ఒక కుటుంబం, ఒక ఉద్యోగం

సిక్కిం ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ రోజ్‌గార్ మేళా 2019 పథకం క్రింద  ఒక కుటుంబం, ఒక ఉద్యోగం అనే అంశాన్ని ప్రారంభించారు.12000 మంది నిరుద్యోగులకు 32 నియోజక వర్గాలలో ఈ పథకం ద్వారా అపాయింట్‌మెంట్ ఆర్డర్స్‌ను ప్రవేశపెట్టినారు.

## కేరళలో అతిపెద్ద START UP

కేరళలో అతిపెద్ద START UP ఎకోసిస్టంను ఆరాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇది మొత్తం 1.8 లక్షల చ//మీ// విస్తర్ణంలో నిర్మించారు. ఇది కేరళ స్టార్టప్ మిషన్ అధ్వర్యంలో పని చేస్తుంది.

## 10శాతం రిజర్వేషన్లను అమలు చేసిన తొలి రాష్ట్రం గుజరాత్

గుజరాత్ రాష్ట్రం దేశంలో 10 శాతం (EBC) రిజర్వేషన్లను అమలు చేసిన తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందింది. ప్రస్తుతం జరుగుతున్న అన్ని నియమకాలలో ఇది వర్తిస్తుందని తెలియజేశారు. అధికారిక నిర్వచనం ప్రకారం అయిదుగురు సభ్యులుగల ఒక కుటుంబంలో నెలకు రూ. 4080 లోపు వ్యయం చేస్తుంటే ఆకుటుంబాన్ని BPL కింద లెక్కిస్తారు. అదే పట్టణ ప్రాంతం అయితే 5000 రూ//.

## ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2019

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో మహారాష్ట్ర అగ్రస్థానంలో కలదు. రెండవ స్థానంలో ఢిల్లీ, మూడవ స్థానంలో హర్యానా ఉంది. ఈ క్రీడలలో అతిచిన్న వయస్సులో షూటింగ్‌లో అభినవ్‌షా బంగారు పతాకాన్ని గెలిచాడు.

## యమున నదిపై రేణుక ప్రాజెక్టు

యమున నదిపై రేణుక ప్రాజెక్టుకు నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు వలన ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరఖండ్, ఢిల్లీ మరియు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు ప్రయోజనం కలుగుతుంది. దీని ఎత్తు 148 మీటర్లు. ఈ ప్రాజెక్టుకు మల్టీ పర్పస్ ప్రాజెక్టుగా నామకరణం చేశారు. 90% వరకు ఇరిగేషన్ డ్రింకింగ్ వాటర్‌కు ఉపయోగపడుతుంది.

## ఉదయకుళంగరలో 111.2 అడుగుల శివలింగం

తమిళనాడు కేరళ సరిహద్దులోని ఉదయకుళంగర ప్రాంతం ప్రపంచ గుర్తింపు సొంతం చేసుకుంటుంది. ఇక్కడి చెంగల్ మహేశ్వర శివపార్వతి ఆలయ ప్రాంగణంలో రూ. 10 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 111.2 అడుగుల ఎత్తు ఉన్న శివలింగం ప్రపంచంలోనే ఎత్తైనదిగా గుర్తింపు సొంతం చేసుకుంది.

## అయోధ్యలోని భూవివాదంపై విచారణ నుండి వైదొలిగిన లలిత్

అయోధ్యలోని రామజన్మభూమి బాబ్రీ మసీదు భూవివాదంపై విచారణ జరపనున్న అయిదుగురు సభ్యుల సుప్రీంకోర్టు ధర్మాసనం నుండి జస్టిస్ ఉదయ్ ఉమేశ్ లలిత్ వైదొలిగినారు. అయితే తొలిసారి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయి SA బోబ్డే, S.V. రమణ, లలిత్ వైవి చంద్రచూడ్ ఉన్నారు.

## ఒడిషాలో వడ్డీ లేని ఋణాలు మహిళలకు

ఒడిషాలో మహిళ స్వచ్ఛంద సంస్థలకు 3 లక్షల రూపాయల వరకు వడ్డీ లేని ఋణాలను మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ప్రకటించారు. దీని వల్ల 70 లక్షల మంది మహిళలకు లాభం చేకురుతుంది.

## అహ్మదాబాద్‌లో కైట్ ఫెస్టివల్

అహ్మదాబాద్‌లో అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ 9 రోజుల పాటు జరుగుతుంది. ఈ ఫెస్టివల్ సబర్మతి నది ఒడ్డున జరుగుతుంది.

## మేఘాలయకు 100 కోట్ల రూపాయలు జరిమానా

నేషనల్ గ్రీస్ ట్రిబ్యునల్ మేఘాలయ ప్రభుత్వానికి 100 కోట్ల రూపాయలు జరిమానా విధించింది. ప్రధానంగా అనధికారికంగా బొగ్గు మైనింగ్ చేపట్టడంవల్ల ఈ జరిమానా విధించారు. రెండు నెలలోగా ఈ జరిమానాను డిపాజిట్ చేయాలని Central Pollution Control Board తెలియజేసింది.

## మణిపూర్‌లో 12 ప్రాజెక్టులను ప్రారంభించిన మోదీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మణిపూర్‌లో 12 ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులకు అయ్యే ఖర్చు 1500 కోట్ల రూపాయలు. 2031 నాటికి ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు.

## 106వ ఇండియన్ సైన్సు కాంగ్రెస్ ప్రారంభం

పంజాబ్ రాష్ట్ర జలంధర్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ 106 ఇండియా సైన్సు కాంగ్రెస్ ను నరేంద్ర మోదీ 2019 జనవరి 3న ప్రారంభించారు. ఫ్యూచర్ ఇండియా సైన్స్ అండ్ టెక్నాలజీ ఇతి వృతంగా అయిదు రోజులపాటు జరిగే ఈ కాంగ్రెస్‌కు దేశ విదేశాల చెందిన దాదా 30 వేల మంది పాల్గొన్నున్నారు.

## బంగ్లాదేశ్‌లో అవామీలీగ్ విజయం

బంగ్లాదేశ్‌లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలో అవామీలీగ్ విజయం సాధించింది. మొత్తం 300 స్థానాలు ఉండగా వాటిలో 299 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. వాటిలో మిత్రపక్షాలతో కలిసి 288 చోట్ల విజయం సాధించింది. విపక్ష కూటమి 7 స్థానాల్లో విజయం సాధించింది. ప్రధానిగా నాలుగవసారి హసీనా బాధ్యతలు చేపట్టనున్నారు.

## వారణాసిలో ISARC క్యాంపస్

ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సౌత్ ఆఫ్ ఏసియా రీజినల్ సెంటర్ (ISARC) క్యాంపస్‌ను ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. వారణాసిలో దీనిని నిర్మించడానికి రూ//. 98 కోట్ల విలువైన ప్రాజెక్టులను శంకుస్థాపన చేశారు.

# డిసెంబరు - 2018

## కోల్‌కతాలో బయటపడ్డ భారీ బాంబు

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కత్తాలో రెండో ప్రపంచ యుద్ధ కాలం నాటి భారీ బాంబు బయటపడడం జరిగింది. కోల్‌కతాలోని నేతాజీ సుభాష్ రేవు బెర్త్-2 వద్ద డ్రైనేజీ పనులు నిర్వహిస్తూ ఉండగా కనిపించింది. ఈ బాంబు 2వ ప్రపంచ యుద్ధం నాటి బాంబుగా గుర్తించారు.

## అస్సాంలో Dwijing ఫెస్టివల్

అస్సాం రాష్ట్రంలో Dwijing ఫెస్టివల్ ప్రారంభం అయింది. ఈ ఫెస్టివల్ ల్లో 15 లక్షల మంది పర్యటకులు పాల్గొంటారు.

## అసోంలో NRC గడువు పెంపు

అసోంలో జాతీయ పౌరసమోద ప్రక్రియ (NRC) ను పూర్తి చేసేందుకు కేంద్రం గడువు ఆరు నెలలు పొడిగించింది. 2019 జూన్ 30 లోపు NRCని పూర్తి చేయాలని గడువు విధించింది. ఈ మేరకు భారత రిజిస్ట్రేషార్ జనరల్ నోటిఫికేషన్ జారీ చేశారు.

## సదైవ్ అటల్‌ను ప్రారంభించిన రాష్ట్రపతి

భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి స్మారకార్ధం ఢిల్లీలోని రాష్ట్రీయ స్మృతిస్థల్ సమీపంలో నిర్మించిన సదైవ్ అటల్ మెమోరియల్‌ను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రారంభించారు. 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ మెమోరియల్‌ను వాజ్‌పేయి 94వ జయంతి సందర్భంగా ప్రారంభించారు.

## పారా దీప్ - హైదరాబాద్ పైప్‌లైన్‌కు శంకుస్థాపన

ఒడిశాలోని పారా దీప్ - తెలంగాణలోని హైదరాబాద్‌ల మధ్య రూ// 3,800 కోట్లతో నిర్మిస్తున్న గ్యాస్ పైప్ లైన్‌కు ప్రధాని నరేంద్రమోదీ 2018 డిసెంబరులో ఒడిశాలో శంకుస్థాపన చేశారు. పారా దీప్ హైదరాబాద్ మధ్య 1200 కి// మి// పొడవున నిర్మించే ఈ పైప్ లైన్ కారణంగా ఒడిశా, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు లబ్ధి పొందనున్నాయి.

## దేశంలో అత్యంత పొడవైన రోడ్డు - రైలు బ్రిడ్జి

అస్సాంలోని డి బ్రూగర్స్ సమీపంలో ఉన్న బొగిబిల్ వద్ద బ్రహ్మపుత్ర నదిపై 4.9 కి// మి// పొడవైన రోడ్డు రైలు వంతెనను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారు. ఈ డబుల్ డెక్కర్ బ్రిడ్జి వల్ల అస్సాంలోని టిన్సుకియా నుంచి అరుణాచాల్ ప్రదేశ్‌లోని నహార్‌లగన్ మధ్య ప్రయాణం

దాదాపు 10 గంటలు తగ్గనుంది. వాజపేయి జయంతిని పురస్కరించుకోని జాతికి అంకితం చేశారు మోదీ.

## నాసా క్యాలెండర్‌లో తమిళనాడు విద్యార్థి

అమెరికాలోని నాసా 2019 క్యాలెండర్‌లో తమిళనాడుకు చెందిన పాఠశాల విద్యార్థి చిత్రానికి స్థానం లభించింది. తమిళనాడుకు చెందిన శ్రీవిద్యా మందిర్ పాఠశాలలోని ఎనిమిదో తరగతి విద్యార్థి ఎస్.తేస్ముఖిలన్ గీసిన అంతరిక్షంలో ఆహారం అనే శీర్షిక గల చిత్రం క్యాలెండర్‌లో ముద్రణకు ఎంపికయింది.

## ఒడిశాలో కలియా పథకం[os]

ఒడిశాలో కలియా (కృషక్ అసిస్టెన్స్ ఫర్ లైవ్లీహుడ్ అండ్ ఇన్‌కం ఆగ్మెంటేషన్) పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ 2018 డిసెంబరు నెలలో ప్రకటించారు. ఈ పథకం ద్వారా మొత్తం 30 లక్షల మంది రైతులకు ఆర్థిక సాయం చేయనున్నారు.

## కరవాలీ ఉత్సవ్

మంగుళూరులో కరవాలీ ఉత్సవ్ ప్రారంభం అయింది. ఈ ఉత్సవాన్ని 2018 డిసెంబరు 1వ తేదీ నుండి 9 రోజుల పాటు జరిగింది. సాంస్కృతిక సంబంధాలు పాటిస్తారు.

## అంకుర సంస్థలకు అనువైనదిగా గుజరాత్

దేశంలో అంకుర సంస్థల (స్టార్టప్స్) ను స్థాపించేందుకు అత్యంత అనువైన రాష్ట్రంగా గుజరాత్ నిలిచింది. ఈ మేరకు అంకుర సంస్థలకు సంబంధించిన ర్యాంకులను 2018 డిసెంబరు 20వ తేదీన పారిశ్రామిక విధాన ప్రోత్సాహకశాఖ విడుదల చేసింది. మొత్తం ఆరు విభాగాల్లో 27 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలకు ర్యాంకులు ప్రకటించింది.

## జమ్మూ కాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన

రాజకీయ సంధిగ్ధత కారణంగా గత ఆరు నెలలుగా గవర్నర్ పాలనలో ఉన్న జమ్మూ కాశ్మీర్ తాజాగా రాష్ట్రపతి పాలనలోకి వచ్చింది. 2018 డిసెంబరు 20న కాశ్మీర్‌ను రాష్ట్రపతి పాలనలోకి తెస్తూ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విధించాలని ఆ రాష్ట్ర గవర్నర్ సత్యపాల్ మాలిక్ సిఫార్సు చేయడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## గ్లోబల్ రీసెర్చ్ టెలికాం సెంటర్

గ్లోబల్ రీసెర్చ్ టెలికాం సెంటర్‌ను బెంగుళూరులో ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ను ఇండియాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అనుభందంతో ఏర్పాటు చేయడం జరిగింది.

## ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిగా భూపేశ్

ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిగా భూపేశ్ బఘేల్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించారు. ఛత్తీస్‌గఢ్‌లో 90 స్థానాలకు గాను కాంగ్రెస్ 68 స్థానాలు, బిజేపీ 15 స్థానాలలో విజయం సాధించింది.

## హిమాలచల్ ప్రదేశ్ రాష్ట్ర మాతగా గోవు

గోవును రాష్ట్ర మాతగా గుర్తిస్తూ హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈమేరకు శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లును కేంద్రానికి పంపించింది. దీనికి ప్రత్యేకంగా అభయారణ్యాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆవు ఓ కులానికి, మతానికి చెందినది కాదని, అది జాతి సంపద అని పేర్కొన్నారు.

## కందమల్ హల్దీ

ఒడిశాలో పండించే పసుపురకం కందమల్ హల్దీకి జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ గుర్తింపు లభించనుంది. కేంద్రమల్ జిల్లాలోని గిరిజనులు పండించే పంటల్లో హల్దీ ప్రధాన వాణిజ్య పంట, దీనిని గృహా వసరాలతో పాటు కాస్మోటిక్స్ మందుల తయారీలో కూడా వాడుతారు.

## తమిళనాడు 31 మిలియన్ డాలర్లు ఇచ్చిన ADB

తమిళనాడు రాష్ట్రంలో టూరిజాన్ని అభివృద్ధి చేయడం కోసం ఆసియాన్ డెవలప్‌మెంట్ బ్యాంకు 31 మిలియన్ డాలర్లను లోన్ రూపంలో ఇచ్చింది. అగ్రిమెంటుపై భారత కేంద్ర ప్రభుత్వం కూడా సంతకం చేసింది.

## అరుణాచల్ ప్రదేశ్ 23వ జిల్లాగా షియోమీ

అరుణాచల్ ప్రదేశ్ 23వ జిల్లాగా షియోమీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారు. 2018 ఆగస్టు 29వ తేదీన బిల్లును ప్రతిపాదించినట్లుగా ఆయన ప్రకటించారు.

## జమ్ముకాశ్మీర్‌లో AB-PMJAY పథకం

జమ్ముకాశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఆయుష్మాన్ భారత్ - ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాన్ని జమ్ముకాశ్మీర్‌లో ప్రారంభించారు. దీనివల్ల జమ్ముకాశ్మీర్‌లో 31 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుంది అని చెప్పారు.

## మొహాలీలో సస్ స్టైయినబుల్ వాటర్ మెనెజ్‌మెంట్

పంజాబ్ రాష్ట్రంలో మొహాలీలో మొదటి అంతర్జాతీయ సస్ స్టైయినబుల్ వాటర్ మెనెజ్‌మెంట్ మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్‌ను మినీస్ట్రీ ఆఫ్ వాటర్ మెనెజ్‌మెంట్ నిర్వహించారు.

## టాటా రెజ్లింగ్ నేషనల్స్ పోటీలు

టాటా మోటార్స్ రెజ్లింగ్ నేషనల్స్ పోటీలు ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో ప్రారంభం అయినాయి. వివిధ విభాగాల్లో దేశంలోని 27 రాష్ట్రాలు నుంచి సుమారు 800 మంది క్రీడా కారులు పోటీపడతున్నారు

## కన్నూర్ ఎయిర్ పోర్ట్ ప్రారంభం

కేరళలో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. కన్నూర్ అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్‌ను కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి ప్రారంభించారు. దీని నిర్మాణ వ్యయం 1800 కోట్లు 2వేల ఎకరాల్లో దీని నిర్మాణం జరిగింది.

## స్టార్ట్ అప్ ఇండియా కెపిటల్ సమ్మిట్

స్టార్ట్ అప్ ఇండియా కెపిటల్ సమ్మిట్ - 2018 గోవాలో జరిగింది. ఈ సమ్మిట్‌లో థీమ్ "Mobilizing Global Capital For Innovation in India".

## ఢిల్లీలో వృద్ధుల తీర్థయాత్ర యోజన ప్రారంభం

వృద్ధుల కోసం ఉచిత తీర్థ యాత్రల పథకం ముఖ్యమంత్రి తీర్థ యాత్ర యోజనను ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఢిల్లీలో 60 సం// పై బడి ఉన్న వృద్ధులు తమ జీవిత భాగస్వామితో కలిసి ఈ యాత్రకు వెళ్లోచ్చు.

## ఢిల్లీ డేర్ డెవిల్స్ పేరు మార్పు

IPL ఫ్రాంచైజీ ఢిల్లీ డేర్ డెవిల్స్ పేరును ఢిల్లీ క్యాపిటల్స్‌గా మార్చారు. ఈమేరకు IPL 12వ సీజన్‌లో తమ ఫ్రాంచైజ్ ఢిల్లీ క్యాపిటల్స్ పేరుతో బరిలోకి దిగనున్నదని ఫ్రాంచైజ్ యాజమాన్యం GMR గ్రూప్ JSW తెలిపింది.

## తమిళనాడు రూ.// 353 కోట్ల

కేంద్ర ప్రభుత్వం తమిళనాడు రాష్ట్రానికి రూ. 353 కోట్లను గజ సైక్లోన్ వలన దెన్నందున ప్రాంతాలకు సహాయంగా ప్రకటించింది.తమిళనాడు రాష్ట్రంలో గరిష్టంగా 12 జిల్లాలు బాగా నష్ట పోయినవి. వీటిలో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడం కోసం ఈ ఫండ్‌ను కేంద్రం ఇచ్చింది.

## ఇంజిన్ రహిత రైలు

దేశీయంగా రూపొందించిన తొలి ఇంజిన్ రహిత రైలు (ట్రైన్ - 18) ను రాజస్థాన్‌లోని కోట - సవాయా మాధోపూర్ మార్గంలో దీనిని నడిపారు. దీని వేగం 180 కి// గ// దీనికి అయిన వ్యయం 100 రూ//.

## నహిద్ అఫ్రీన్

అసోం రాష్ట్రానికి చెందిన యువ గాయని నహిద్ అఫ్రీన్ UNO బాలల అత్యవసర నిధి (యునిసెఫ్) యువ ప్రచారకర్తగా నియమించింది. బాలల హక్కుల కోసం గళం విప్పుతున్న అఫ్రీన్ ఈశాన్య రాష్ట్రాల నుంచి ఈ గౌరవం పొందిన మొదటి వ్యక్తి కావటం విశేషం.

## 70 అడుగుల బుద్ధ విగ్రహం

బౌద్ధమతానికి పుట్టినిల్లులాంటి బీహార్ రాష్ట్రంలో బుద్ధుడి భారీ విగ్రహాన్ని ఆరాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఆవిష్కరించారు. నలంద జిల్లాలోని రాజ్‌గిర్‌లో 70 అడుగుల బుద్ధ విగ్రహాన్ని నెలకొల్పారు. దేశంలో ఇది రెండో అతిఎత్తైన బుద్ధ విగ్రహం.

# నవంబరు - 2018

## హిమాచల్ ప్రదేశ్‌లో 112 ప్రారంభం

రాష్ట్రంలో ఇక అత్యవసర సేవలకోసం వేర్వేరు నంబర్లుకు ఫోన్ చేయాల్సిన అవసరం లేదు హిమాచల్ ప్రదేశ్‌లో ఎలాంటి అత్యవసర సర్వీసుకి అయిన 112 నంబరుకు ఫోన్ చేయాలి అని ప్రభుత్వం నిర్ణయించింది.

## నేపాల్‌ల్లో సాంఘిక భద్రత పథకం

నేపాల్‌లోని వ్యవస్థీకృత రంగంలో పనిచేసే కార్మికుల కోసం సాంఘిక భద్రత పథకాన్ని ప్రవేశపెట్టినారు. ఈ మేరకు నేపాల్ ప్రధాని UP శర్మ తెలియజేశారు.

## అయోధ్యలో 221 మీటర్ల రాముడి విగ్రహం

ఉత్తరప్రదేశ్ లోని అయోధ్యలో 221 మీటర్ల పొడవైన రాముడి కాంస్య విగ్రహం నిర్మించేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రణాళిక రాణించింది. అదేవిధంగా ఇక్ష్వాకు వంశం చరిత్ర సంబంధించిన విశేషాలతో ఆధునాతన మ్యూజియం ఏర్పాటు చేస్తాయని చెప్పారు.

## కావేరిలో 30 మంది జలసమాధి

కావేరి నది ఆధారిత కృష్ణరాజ సాగర్ కాలువలో బస్సు దూసుకెళ్ళి 30 మంది మరణించారు. కనగనమడి గ్రామ సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది.

## తమిళనాడుకు 14,910 కోట్ల రూపాయలు ఇచ్చిన కేంద్రం

తమిళనాడు ప్రభుత్వంకు గజ తుఫాను నష్టపరిహారం కోరకు కేంద్రం రూ. 14,910 కోట్లు ఇచ్చింది. ఈ తుఫాను వలన నష్టం కలిగిన మౌలిక సదుపాయాల కొరకు ఈ ఫండ్‌ను కేంద్రం ఇచ్చింది.

## బడవార బంధు పథకం

కర్నాటక ప్రభుత్వం వీధిలో వ్యాపారం చేసేవారికి మరియు చిన్న వ్యాపారస్తులకు వడ్డీలేని ఋణాలను అందజేసేందుకు బడవార బంధు పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ బడవార అనగా పేదవాడికి స్నేహితుడు అని అర్థం. దీనివల్ల ఎక్కువ మందికి ఆర్థిక ప్రయోజనం కలుగుతుంది.

## కశ్మీర్ అసెంబ్లీ రద్దు

కశ్మీర్ గవర్నర్ పాలన కోనసాగుతున్న తరుణంలో జమ్ము కాశ్మీర్ అసెంబ్లీను రద్దు చేస్తున్నట్లు గవర్నర్ సత్యపాల్ మాలిక్ నిర్ణయించారు. 2018 జూన్ 19వ తేదీ నుండి గవర్నర్ పాలన అమలులోకి వచ్చింది.

## ఢీల్లీ వాసుల ఆయుర్ధాయం 10 సం// తగ్గుదల

వాయు కాలుష్యం కారణంగా ఢీల్లీ వాసుల ఆయుర్దాయం 10 సం//రాలు పైగా తగ్గిందని షికాగో విశ్వవిద్యాలయంలోని ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ వెల్లడించింది. దేశంలోని అత్యంత కాలుష్య నగరాల జాబితాలో ఢీల్లీ రెండో స్థానంలో ఉంది అని పాలసీ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది.

## మరాఠిలకు రిజర్వేషన్లు

మరాఠిలకు రిజర్వేషన్లు కల్పించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సామాజికంగా, విద్యపరంగా వారు వెనుకబడిన 16% రిజర్వేషన్లు కల్పించాలని మహారాష్ట్ర బిసి కమిషన్ ఇటీవల సిఫార్సు చేసింది.

## గురు సంవృద్ధి పథకం

కేరళ ముఖ్యమంత్రి “Cow Samridhi Plus Scheme” ను ప్రారంభించారు. ఈ పథకం ద్వారా డైరీ ఫార్మర్స్‌కి ఇన్సురెన్సును అమలు చేస్తారు. రైతుల కోసం తక్కువ ప్రిమియంను నిర్ణయించారు. SC, STలకు 70% సబ్సిడిని, జనరల్ అభ్యర్ధులకు 50% సబ్సిడీ ఇస్తారు.

## తమిళనాడులో గజ తుఫాన్

తమిళనాడులోని నాగపట్టణం, వేదారణ్యంల మధ్య గజ తుఫాన్ కారణంగా 26 మంది మరణించారు. ఈ తుఫాన్ గంటకు 120 కి||మీ|| వేగంతో ఈదురు గాలులు వీచాయి. దీని కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగింది.

## ఎలిఫెంట్ హస్పిటల్

UPలో మధురలో భారతదేశంలోనే మొదటి ఎలిఫెంట్ హస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది.

## చెర్రి బ్లోసము ఫెస్టివల్

మేఘాలయలో అంతర్జాతీయ చెర్రిబ్లోసము ఫెస్టివల్‌ను ఆరాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ ఫెస్టివల్ గారో పర్వాతలపై జరుగుతుంది. ఇక సాంస్కృతిక అంశాలలో పాల్గొనేవారికి లక్ష రూపాయల నగదు బహుమతి కూడా అందజేస్తారు.

## కర్ణాటకలో ఉన్నతి పథకం

కర్ణాటక రాష్టంలో SC, STలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ఉన్నతి పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## బీహార్‌లో ప్రపంచంలోనే పెద్ద హాస్పిటల్

బీహార్ స్టేట్ పాట్నాలో ప్రపంచంలోనే అతి పెద్ద హాస్పిటల్‌ను నిర్మించారు. ఈహాస్పిటల్‌ల్లో 5462 బెడ్‌లు కలవు. దీనికి ఖర్చు 5540.07 కోట్ల రూపాయలు ఖర్చు అయింది. దీనిని బీహార్ మెడికల్ సర్వీసెస్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ అధ్వర్యంలో నిర్మాణం జరిగింది.

## అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వం బ్రిటిష్ కౌన్సిల్‌తో ఒప్పందం

అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వం బ్రిటిష్ కౌన్సిల్ తో MOU కుదర్చుకుంది. విద్య, సామాజిక విషయంలో పరస్పర అవగాహన కుదుర్చుకున్నాయి. ఆర్థిక, రక్షణ, రాజకీయ అంశాలతో ఒక అవాగాహనకు వచ్చాయి.

## భువనేశ్వర్ మీ వై-ఫై

ఒడిషా ప్రభుత్వం Bhubaneswar Me Wi-Fi మీ-వైఫై ప్రాజెక్టును భువనేశ్వర్‌లో ప్రారంభించారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 275 కేంద్రాలను ప్రారంభించింది. ఇంకా 500 కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

## అయోధ్యగా ఫైజాబాద్ పేరు మార్పు

ఉత్తర ప్రదేశ్‌లోని ఫైజాబాద్ జిల్లా పేరు అయోధ్యగా మర్చారు. ఈ మేరకు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి అదిత్యనాధ్ ప్రకటించారు. ఇపుటికే అలహాబాద్ పేరును ప్రయాగ్‌రాజ్‌గా, లక్నోలోని ఏకనా అంతర్జాతీయ క్రికెట్ మైదానం పేరును అటల్ బిహారీ వాజ్‌పేయి మైదానంగా మార్చారు.

## ఢీల్లీలో సిగ్నేచర్ బ్రిడ్జి ప్రారంభం

ఢీల్లీలో యమునా నదిపై నిర్మించిన సిగ్నేచర్ బ్రిడ్జిని ఢీల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ ప్రారంభించారు. ఈ వంతెన ఉత్తర, ఈశాన్య ఢీల్లీల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది. ఈ వంతెన పోడవు 675 మీటర్ల, ఎత్తు 165 మీటర్ల.

## విద్యుత్ వాడకంలో తెలంగాణకు అగ్రస్థానం

విద్యుత్ వినియోగం, తలసరి విద్యుత్ వాడకం విషయంలో అత్యధిక వృద్ధి శాతం నమోదు చేసి తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రస్థానం సొంతం చేసుకుంది. ఉత్తరప్రదేశ్‌కు రెండవ స్థానం, ఆంధ్రప్రదేశ్‌కు మూడవ స్థానం లభించింది. మహారాష్ట్ర నాలుగో స్థానంలో ఉంది.

## ఒడిషాలో 9 కరువు జిల్లాలు

ఒడిషా ప్రభుత్వం 30 జిల్లాల్లో 9 జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించింది. వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవడం వలన మొత్తం 2,33,173.18 లక్షల హెక్టరు భూమి పంటలేక పోవడం వలన దెబ్బతింది.

## 7 రాష్ట్రాలు ఏర్పాడిన రోజు నవంబరు1

నవంబరు 1వ తేదీ 7 రాష్ట్రాలు ఏర్పడినవి. అవి కర్ణాటక, కేరళ, చతీస్‌ఘడ్, పంజాబ్, రాజస్థాన్, హర్యానా మరియు మధ్య ప్రదేశ్ రాష్ట్రాలు ఏర్పడినవి. కేంద్రపాలిత ప్రాంతాలు లక్ష్యదీప్, పాండిచ్చేరి, అండమన్ అండ్ నికొబార్ దీవులు కూడా నవంబరు 1వ తేదీన ఏర్పడినవి.

## సౌర జలనిధి పథకాన్ని ప్రారంభించిన ఒడిషా

ఒడిషా ప్రభుత్వం రైతుల నీటిపారుదల సౌకర్యార్థం సౌర జలనిధి పథకాన్ని ప్రారంభించింది. ప్రభుత్వం ఈ పథకం కోసం 27.18రూ// కోట్లు కేటాయించింది.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహావిష్కరణ

స్టాట్యూ ఆఫ్ ఆఫ్ యూనిటీ (ఐక్యత విగ్రహం) పేరుతో నిర్మించిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహంను, పటేల్ 143వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. దీని ఎత్తు 182 మీటర్లు. ఈ విగ్రహం ప్రపంచంలో ఎత్తైన విగ్రహంగా గుర్తింపు పొందింది. గుజరాత్‌లోని నర్మదా జిల్లా కేవడియాలో నర్మదానది నడిబొడ్డున రూ. 2.989 కోట్లతో ఈ విగ్రహాన్ని నిర్మించారు. 2010 సం లో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ ఈ విగ్రహం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.

# అక్టోబరు - 2018

## అస్సాంలో కట్టి బిహ్రు ఫెస్టివల్

అస్సాం రాష్ట్రంలో కట్టి బిహ్రు ఫెస్టివల్‌ను జరుపుకున్నారు. ఈ పెస్టివల్‌ను జరపడం వలన సాంఘిక, సాంస్కృతి, సాంప్రదాయ పద్ధతును ప్రజలకు తెలియజేస్తారు.

## J&K పురపాలక ఎన్నికల్లో భాజపా విజయం

జమ్ముకాశ్మీర్ స్థానిక (పురపాలక) ఎన్నికల్లో 75 స్థానాలకు గాను భాజపా 43 స్థానాలను కైవసం చేసుకోంది. కాంగ్రెస్‌కు 14, స్వతంత్ర అభ్యర్థులకు 18 స్థానాలు లభించినవి. ఈ ఎన్నికలు అక్టోబరు (2018) 8, 10, 13, 16 తేదీలలో జరిగినవి.

## పూర్తిగా దెబ్బతిన్న ఇంటికి రూ.2.5 లక్షలు

APలో తిత్లీ తుఫాను కారణంగా పూర్తిగా దెబ్బతిన్న ఇంటికి ప్రభుత్వం రూ.2.5 లక్షల రూపాయలు ప్రకటించింది. విజయదశమి రోజున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు.

## ప్రయాగ్ రాజ్‌గా అలహాబాద్ పేరు మార్పు

ఉత్తరప్రదేశ్‌లోని ప్రముఖ నగరమైన అలహాబాద్ పేరును ప్రయాగ్ రాజ్‌గా మార్చారు. 16వ శతాబ్దంలో మొఘలు చక్రవర్తి అక్బర్ అక్కడి గంగా-యమున కలిసే సంగమ ప్రాంతంలో కోటను నిర్మించారు. ఆ కోటకు పరిసర ప్రాంతానికి కలిపి అలహాబాద్ పేరు పెట్టారు.

## రాంపాల్ బాబాకు జీవిత ఖైదు

రాంపాల్ బాబాకు ఓ హత్యకేసులో జీవత ఖైదు విధించినట్లు హరియాణాలోని హిసార్ స్థానిక న్యాయస్థానం తీర్పు వెలువరించింది. ఆయనతోపాటు ఆయన అనుచరులు 27 మందిని దోషులుగా తేలుస్తూ తీర్పునిచ్చింది.

## మేఘాలయలో టెక్స్‌టైల్ టూరిజం కాంప్లెక్స్

కేంద్ర జౌళీ శాఖ మంత్రి మేఘాలయలో 7.8 కోట్ల రూపాయలతో టెక్స్‌టైల్ టూరిజం కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. దీనివల్ల సరుకును నిల్వచేసే సామర్థ్యం పెరుగుతుంది.

## ఒడిషా పోలీసుకి అశోకచక్ర

నక్సల్స్‌తో పోరాడుతూ వీరమరణం పొందిన ఒడిషా పోలీసు అధికారి ప్రమోద్ కుమార్ సత్పతికి కేంద్రం అశోకచక్ర అవార్డు ప్రకటించింది. స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ అసిస్టెంట్ కమాండెంట్‌గా పనిచేసిన సత్పతి 2008 ఫిబ్రవరి 16వ తేదీన ఎన్‌కౌంటర్‌లో మరణించారు.

## జమ్మూ పోలీసుకు శౌర్యచక్ర

ఉగ్రవాదులను మట్టుబెట్టే క్రమంలో అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించి అశువులు బాసిన పోలీసు కానిస్టేబుల్ మన్జుర్ అహ్మద్ నాయక్‌కు మరణానంతరం శౌర్యచక్ర అవార్డు వరించింది. ఈయన జమ్ముకశ్మీర్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి.

## ఒడిషాలో నిర్మాణ్ కుసుమా

ఒడిషా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ నిర్మాణ్ కుసుమా పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థులలో సాంకేతిక పద్ధతులను నేర్పించడంకోసం ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది.

## తిత్లీ తుఫాన్

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం అతి తీవ్ర తుఫానుగా మారింది. ఒడిషా, ఆంధ్రప్రదేశ్, పశ్చిబెంగాల్ రాష్ట్రాలకు దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. గంటకు 140 కి||మీ|| నుండి 150 కి||మీ|| వరకు వేగంతో తుఫాను ప్రయాణిస్తుందని ప్రకటించారు.

## చోటూరామ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మోదీ

హరియాణాలోని రోహతక్ జిల్లా గర్హి సంప్లాలో జాట్ నేత, దీనబంధు సర్ చోటూ రామ్ 64 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని స్వాతంత్ర్యానికి ముందు రైతుల కోసం సర్ చోటూ రామ్ ఎన్నో ఉద్యమాలు నడిపారని చెప్పారు.

## రాజస్థాన్‌లో జికా వైరస్

ప్రమాదకరమైన జికా వైరస్ రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో తీవ్రంగా విజృంభిస్తుంది. ఈ వైరస్ ఎక్కువగా గర్భంతో ఉన్న స్త్రీలకు సోకుతుంది.

## కర్నాటకలో ఉప ఎన్నికలు నవంబరు 3

కర్నాటకలో ఉప ఎన్నికలు 2018 నవంబరు 3వ తేదీన జరుగుతాయని కేంద్ర ఎన్నికల కమీషన్ వెల్లడించింది. రాష్ట్రలో 3 లోక్ సభ స్థానాలు, రెండు అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి.

## ఆహారభద్రత పథకాన్ని ప్రవేశపెట్టిన ఒడిషా

ఒడిషా ప్రభుత్వం ఆహార భద్రత పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకాన్ని ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం 442 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది.

## మధ్యప్రదేశ్‌లో ఆవుల కోసం మంత్రిత్వ శాఖ

మధ్యప్రదేశ్ కేబినేట్‌లో త్వరలోనే ఆవుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయనున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వెల్లడించారు. ఆవుల సంరక్షణ, గోవుకు సంబంధించిన ఇతర అంశాలపై ఈ శాఖ పనిచేస్తుందని అన్నారు.

## సెప్టెంబరు

### రామేశ్వరం - అజ్మీర్‌ల మధ్య వీక్లీ ఎక్స్‌ప్రెస్

రామేశ్వరం - అజ్మీర్‌ల మధ్య హంసఫర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను కేంద్ర రైల్వే శాఖ నడపనుంది. రామేశ్వరంలో 2018 అక్టోబరు 2వ తేదీన, అజ్మీర్‌లో 2018 అక్టోబరు 6వ తేదీన ఈ సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ ఎక్స్‌ప్రెస్‌కు విజయవాడలో హాల్టింగ్ ఉంది.

### బెంగుళూరుకి అగ్రస్థానం

ఆసియాలో టోక్యో తర్వాత టెక్నాలజీ కార్యకలాపాలు ప్రారంభించడానికి లేదా విస్తరించడానికి ఉన్న అనుకూల నగరాల జాబితాలో బెంగుళూరు అగ్రస్థానంలో నిలిచింది. ఈమేరకు ప్రాపర్టీ కన్సల్టెంట్ కొలియర్స్ ఇంటర్నేషనల్ వెల్లడించింది. హైదరాబాద్‌కు 7వ స్థానం, ముంబైకి 10వ స్థానం లభించింది.

### ఉత్తరాఖండ్ రాష్ట్రమాతగా ఆవు

ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆవును రాష్ట్రమాతగా ప్రకటించింది. ఈమేరకు ప్రవేశపెట్టిన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఆవును రాష్ట్రమాతగా ప్రకటించిన తొలి రాష్ట్రం ఉత్తరాఖండ్.

### రాజస్థాన్ ఎన్నికల్లో వీవీ ప్యాట్‌లు

రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా మొత్తం 200 నియోజకవర్గాల్లోనూ ఓటర్ వెరిఫయబుల్ పేపర్ ఆడిట్ (వీవీప్యాట్-ఓటు రశీదు యంత్రం)లను వినియోగిస్తామని చీఫ్ ఎలక్షన్ కమీషనర్ ఓపిరావత్ వెల్లడించారు. M3 రకం ఈవీఎంలను ఎన్నికల్లో వినియోగిస్తామని తెలిపారు. అసాధారణ, అసాంఘిక చర్యలను ఫిర్యాదు చేసేందుకు CVI GIL యాప్ ద్వారా పౌరులు ఫిర్యాదు చేయవచ్చును.

### MLA సగటు సంపాదన రూ. 25,00,000

వివిధ రాష్ట్రాలకుచెందిన శాసనసభ్యులు ఏటా సగటున 25 లక్షల రూపాయల ఆదాయాన్ని సంపాదిస్తున్నట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్ సంస్థలు ప్రకటించాయి. భారతదేశంలో అత్యధికంగా ఆదాయం కర్ణాటక MLAలు సంపాదించగా, అత్యల్పంగా చత్తీస్‌గఢ్ MLAలు సంపాదిస్తున్నారు.

### ఢిల్లీలో GST కమీషనర్ కార్యాలయం

GST ఎగవేతలను నిరోధించేందుకు సోదాలు, స్వాధీనాలతో పాటు అరెస్టులు వంటి అంశాలను పర్యవేక్షించేందుకు న్యూఢిల్లీలో GST కమీషనర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. దీని తొలి కమీషనర్ నీరజ్ ప్రసాద్.

### ఒడిషాలో NUAKHAI పండుగ

ఒడిషా రాష్ట్రంలో NUAKHAI పండుగ జరుపుకుంటున్నారు. దీని ప్రత్యేకత పాత సాంప్రదాయాలకు అనుగుణంగా జరుగుతుంది.

### మహాదాయి నదీ జలాల వివాదంపై తీర్పు

కర్ణాటక-గోవా-మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య నాలుగు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న మహాదాయి నదీ జలాల వివాదంపై తుది తీర్పు వెల్లడించింది. కర్ణాటకకు 13.7 TMCలు, గోవాకు 24 TMCలు, మహారాష్ట్రకు 1.5 TMCలు నీరు కేటాయిస్తూ మహాదాయి జల వివాద న్యాయ మండలి తుది తీర్పునిచ్చింది.

### మొబైల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్

ప్రపంచంలో అతిపెద్ద మొబైల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను దక్షిణ కొరియాకి చెందిన ఎలక్ట్రానిక్స్ సంస్థ శాంసంగ్ బెంగుళూరు లోని ఓపెరా హౌస్‌లో ప్రారంభించింది. ఈ సెంటర్‌లో శాంసంగ్ కంపెనీకి చెందిన అన్ని రకాల ఉత్పత్తులను కష్టమర్లు పరిశీలించవచ్చని వివరించారు.

### గేసెక్స్ కేసుల్లో UP టాప్

స్వలింగ సంపర్కం నేరం కాదంటూ సెక్షన్ 377ను సుప్రీంకోర్టు కొట్టివేసిన తరువాత ఈ విషయంపై దేశవ్యాప్త చర్చ జరిగింది. ఈ సెక్షన్ మీద నమోదైన కేసుల్లో నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో ప్రకారం ఉత్తరప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. తర్వాతి స్థానంలో కేరళ ఉంది.

### కృష్ణానదిలో లాంచీ యాత్ర ప్రారంభం

పర్యాటక ప్రాంతాలైన శ్రీశైలం, నాగార్జున సాగర్‌లను సందర్శించేందుకు తెలంగాణ పర్యాటక శాఖ కృష్ణానదిలో లాంచీ యాత్ర ప్రారంభించింది. తెలుగు రాష్ట్రాలు, అయిదు జిల్లాల మీదుగా 110 కిలోమీటర్ల పాటు లాంచీ యాత్ర సాగనుంది.

## పటేల్ విగ్రహం ఆవిష్కరణ

ప్రపంచంలో అత్యంత ఎత్తయిన సర్దార్ పటేల్ విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరిస్తారని గుజరాత్ ప్రభుత్వం వెల్లడించింది. 2018 అక్టోబరు 31వ తేదీన 182 మీటర్ల ఎత్తుగల పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు.

## కర్ణాటకలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం

కర్ణాటకలో జరిగిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. కాంగ్రెసు 982 వార్డులలో విజయం సాధించగా, 929 స్థానాల్లో విజయం బిజెపి విజయం సాధించింది.

## దేశంలోనే ఎత్తైన సినీ స్టూడియో

దేశంలోనే అతి ఎత్తైన MGR సెంటినరీ ఫిల్మ్ స్టూడియోను తమిళనాడు ముఖ్యమంత్రి పళనిస్వామి ప్రారంభించారు. విదేశీ భాషా సినిమాలు సైతం నిర్మించడానికి కావలసిన హంగులతో పయ్యానూర్ వద్ద 15 ఎకరాల్లో ఈ స్టూడియో నిర్మిస్తారు.

# ఆగస్టు - 2018

## ఆపరేషన్ కుట్టినాడ్

ఆపరేషన్ కుట్టినాడ్ అనేది కేరళ రాష్ట్రంలో వరదలకు గురయిన ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి చేపట్టినది. ఈ ఆపరేషన్ ద్వారా వరద బాధితులను ఆదుకున్నారు.

## కేరళకు 1,90,000 (E) యూరోలు

యూరోపియన్ యూనియన్ 1,90,000ల యూరోలను కేరళకు ప్రకటించింది. కేరళలోని అకాల వర్షాల వలన దెబ్బతిన్న ప్రాంతాల అభివృద్ధి కొరకు ఈ సహాయం చేస్తున్నట్లు ప్రకటించింది.

## అటల్ నగర్

నూతన రాజధాని కాబోయే కొత్త రాయ్‌పూర్ పేరును అటల్ నగర్‌గా నామకరణం చేయాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వాజ్‌పేయి సేవలకు గుర్తుగా ఈ మార్పు చేసినట్లు పేర్కొంది. ఇదే కాకుండా కొత్త రాజధానిలోని పలు ప్రభుత్వ సేవలు, ప్రాజెక్టులకు వాజ్‌పేయి పేరును పెట్టాలని నిర్ణయించారు.

## UAE కేరళకు 700 కోట్ల రూపాయల విరాళం

కేరళకు యునైటెడ్ అరబ్ ఎమిరైట్స్ (UAE) ఆపన్నహస్తం అందించింది. కేరళ రాష్ట్రానికి రూ. 700 కోట్ల విరాళం ప్రకటించింది. ఈ విరాళం ప్రకటించినట్లుగా UAE ప్రతినిధి షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ ఆల్ రహ్యాన్ వెల్లడించారు.

## కేరళకు రూ. 34.89 కోట్లు ఇచ్చిన ఖతార్

కేరళ రాష్ట్రంలో వర్షాల కారణంగా జనజీవనం దెబ్బతినడంతో ఖతార్ దేశం రూ. 34.89 కోట్లను విరాళంగా ఇచ్చింది. 100 సంవత్సరాల చరిత్రలో ఇలా జరగటం ఇదే మొదటిసారి అని ప్రభుత్వం తెలియజేసింది.

## కేరళకు 500 కోట్ల తక్షణ సాయం

భారీ వర్షాలు, వరదలతో అల్లాడుతున్న కేరళకు కేంద్రం 500 కోట్ల రూపాయల తక్షణ సహాయాన్ని ప్రకటించింది. ప్రమాదంలో మరణించిన వారికి 2 లక్షల రూపాయలు, తీవ్రంగా గాయపడిన వారికి 50 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియాను ప్రధానమంత్రి జాతీయ విపత్తు నిధి నుండి ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

## ప్లాస్టిక్‌పై ఉత్తరప్రదేశ్ నిషేధం

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 72వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం ప్రకటించింది. ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీ నిల్వలు, ఎగుమతులు, దిగుమతులతోపాటు థర్మకోల్ ఉత్పత్తులను కూడా నిషేధించినట్లు పేర్కొంది. ప్లేట్లు, స్పూన్స్, ఫోర్క్ స్పూన్స్, గ్లాసులపై నిషేధం విధించింది.

## స్వాస్థ్య కళ్యాణ్ యోజన

ఒడిషా ముఖ్యమంత్రి పట్నాయక్ స్వాస్థ్య కళ్యాణ్ యోజన పథకాన్ని ప్రారంభించారు. పేద ప్రజలకు ఈ పథకం ద్వారా ఒక కుటుంబానికి 5 లక్షల రూపాయల వరకు ప్రభుత్వం తరపున సహాయం పొందవచ్చును.

## ఓనం పండుగ ఉత్సవాలు రద్దు

జల విలయంతో తీవ్రంగా దెబ్బతిన్న కేరళ రాష్ట్రంలో ఓనం పండుగ ఉత్సవాలను రద్దు చేసినట్లు కేరళ ముఖ్యమంత్రి విజయన్ ప్రకటించారు. సాంస్కృతిక ఉత్సవాలను నిలిపివేశారు.

## జీవన సూచిలో పూణే టాప్

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాలలో ఉన్న వాతావరణ పరిస్థితులను చూస్తే అన్ని ప్రాంతాలకంటే పూణే సంతృప్తికర జీవన సూచిలో మొదటి స్థానంలో ఉంది. ఈజ్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్ పేరిట రూపొందించిన నివేదికలో దేశ రాజధాని ఢిల్లీ 65వ స్థానంలో ఉంది. మొదటి పది స్థానాల్లో విజయవాడ, తిరుపతి ఉన్నాయి. హైదరాబాద్ 27వ స్థానంలో ఉంది.

## మహారాష్ట్రలో OBCలకు 500 కోట్లు

మహారాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల వారికి ప్రత్యేక ప్రోత్సాహం కోసం 500 కోట్లు కేటాయించింది. ఆ రాష్ట్రంలో 52 శాతం వెనుకబడిన తరగతుల వారు ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది.

## అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దులో చైనా వాతావరణ కేంద్రం

అరుణాచల్ ప్రదేశ్ - టిబెట్ సరిహద్దులో మానవ రహిత స్వయం చాలిత వాతావరణ పరిశీలన కేంద్రాన్ని చైనా నెలకొల్పింది. వాతావరణపరంగా తమ సైనిక బలగాలకు కావల్సిన సమాచారాన్ని అందించడం దాని ప్రధాన ఉద్దేశం.

## పర్బనీ శక్తి జొన్న వంగడాన్ని విడుదల చేసిన ఇక్రిశాట్

పర్బనీ శక్తి పేరుతో ఇక్రిశాట్ అభివృద్ధి చేసిన సరికొత్త జొన్న వంగడాన్ని అధికారికంగా విడుదల చేసింది. మహారాష్ట్రలో 500 మంది రైతులు ఈ పంటని పండిస్తున్నారు. ఈ జొన్నలో సూక్ష్మ పోషకాలైన జింక్, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇందులో ప్రోటీన్ 12 శాతం ఉంటుంది.

## యోగా విద్యను తప్పనిసరి చేసిన కర్ణాటక

కర్ణాటక ప్రభుత్వం యోగ విద్యను అన్ని కాలేజీలలో మరియు యూనివర్సిటీలలో తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రోజుకి 20 నిమిషాల పాటు అన్ని విద్యాలయాలలో జరగాలని 5000 మంది బోధన సిబ్బందిని నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## కర్ణాటకలో స్వచ్ఛమేవ జయతే

కర్ణాటక ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల పరిశుభ్రత, పారిశుధ్యం కోసం స్వచ్ఛమేవ జయతే పథకాన్ని ప్రారంభించింది. 2018 అక్టోబరు 2వ తేదీ నాటికి అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

## ముఖ్యమంత్రి కన్య ఉత్థాన్ యోజన

బీహార్ ముఖ్యమంత్రి బాలికల కోసం ముఖ్యమంత్రి కన్య ఉత్థాన్ యోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి బాలికకు 54,100 రూపాయలను డిగ్రీ పూర్తి అయ్యేంతవరకు ప్రభుత్వం మంజూరు చేస్తుంది. ప్రతి బాలికకు విద్య, ఆరోగ్యం మరియు సాంఘిక సంక్షేమం అందజేయడం ఈ పథకం ఉద్దేశ్యం.

## ఈశాన్య రాష్ట్రాలకు పన్ను రాయితీ 2022 వరకు

ఈశాన్య రాష్ట్రాల్లో పరిశ్రమల అభివృద్ధికి ఉద్దేశించిన ఈశాన్య రాష్ట్రాల పారిశ్రామిక అభివృద్ధి పథకంను 2022 వరకు పొడిగించినట్లు కేంద్రం ప్రకటించింది. 2017 ఏప్రిల్ 1వ తేదీ నుండి ఈశాన్య రాష్ట్రాల పారిశ్రామిక అభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టారు.

## 35A అధికరణం

జమ్ముకశ్మీర్ పౌరులకు ప్రత్యేక హక్కులు, విశేష అధికారాలు కల్పించే 35A అధికరణం రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యాలపై విచారణకు రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయాలా వద్దా అన్నది నిర్ణయించినట్లు సుప్రీంకోర్టు తెలిపింది. ఈ వ్యాజ్యాలను ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా, ఖన్విల్కర్, వైవి చంద్రచూడ్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం స్వీకరించింది.

## రాష్ట్రంలో ఆపరేషన్ అభయ

రాష్ట్రంలో ప్రజా రవాణా వ్యవస్థ ఇక నిఘా నీడలోకి వెళ్లనుంది. ప్రయాణాల్లో యువతులు, మహిళల పట్ల అసభ్యంగా వ్యవహరించడం జరుగుతుంది. వీటిని నివారించి మహిళలకు, బాలికలకు రక్షణ కల్పించేందుకు రవాణా శాఖ ఆపరేషన్ అభయ అనే కార్యక్రమానికి రూపకల్పన చేసింది.

## జులై - 2018

### దేశంలోనే తొలి హిజ్రా న్యాయవాది

దేశంలోనే మొట్టమొదటి హిజ్రా న్యాయవాది తమిళనాడుకు చెందిన సత్యశ్రీ షర్మిల బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. ప్రస్తుతం ఈమె చెంగల్పట్టులో ఉంటుంది.

### మోహన్ పురా ప్రాజెక్టు ప్రారంభం

2018 జూన్ నెలలో మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గడ్ జిల్లాలో మోహన్ పురా ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. రూ. 3866 కోట్లతో నెవాజ్ నదిపై నిర్మించిన ఈ ప్రాజెక్టు ద్వారా 727 గ్రామాలకు తాగునీరు, 3 లక్షలకు పైగా ఎకరాలకు సాగునీరు అందుతుంది.

### మేఘాలయలో Behdiemkhlam ఫెస్టివల్

మేఘాలయ రాష్ట్రంలో Behdiemkhlam ఫెస్టివల్‌ను నాలుగు రోజుల పాటు జరుపుకున్నారు. ఈ ఫెస్టివల్‌కు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ హాజరు అయినారు.

### రాజస్థాన్‌లో విద్యార్థులకు పాలు

రాజస్థాన్ ప్రభుత్వం 62 లక్షల మంది విద్యార్థులకు పాలు పంపిణీ చేస్తుంది. అయిదవ తరగతి వరకు విద్యార్థికి 150 ml, 6 నుండి 8వ తరగతి విద్యార్థులకు 200 ml, పాలను విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు రాజస్థాన్ ముఖ్యమంత్రి ప్రకటించారు.

### లెఫ్టినెంట్ గవర్నర్ సర్వాధికారి కాదు

ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే అధికారం లేదని, ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వ సలహాలు, సూచనల మేరకు నడుచుకోవాల్సి ఉంటుంది అని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రస్తుత పరిస్థితులల్లో ఢిల్లీకి రాష్ట్ర హోదా లేదని, జాతీయ రాజధాని ప్రాంతమైన ఢిల్లీ ప్రత్యేకమైనది, భిన్నమైనది కాబట్టి ఎల్జీ హోదా రాష్ట్ర గవర్నర్ హోదాతో సమానమైనది కాదు.

### రైతన్నకు రుణ మాఫీ

కర్ణాటక రాష్ట్రంలో రైతులకు రుణ మాఫీ అమలు చేశారు. తొలి బడ్జెట్‌లో రైతులు జాతీయ, సహకార బ్యాంకుల నుండి తీసుకున్న పంట రుణాల్ని రూ. 2 లక్షల వరకూ మాఫీ చేశారు. ఈ సంవత్సరం రుణమాఫీకి రూ. 6,500 కోట్లు కేటాయించారు. మిగిలిన మొత్తాన్ని వచ్చే నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం రైతుల తరపున బ్యాంకులలో చెల్లిస్తుంది.

### దలైలామా 83వ పుట్టినరోజు

టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా 83వ సంవత్సరంలోకి ప్రవేశించారు. జమ్ముకశ్మీర్‌లోని లడక్‌లో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ప్రజలు ప్రత్యేకమైన వారు అని విశ్వాసం, ప్రేమ, కనికరంపై ఆధారపడి జీవిస్తున్నారు అని చెప్పారు.

### ట్రాఫిక్ జరిమానా చెల్లించిన కేరళ గవర్నర్

తన అధికారిక వాహనం ట్రాఫిక్ నిబంధనను ఉల్లంఘించినందుకు విధించిన జరిమానాను కేరళ గవర్నర్ సదాశివం చెల్లించారు. కారు వేగ పరిమితిని దాటి ప్రయాణించడం వలన జరిమానా విధించారు.

### పోషన్ అభియాన్ పథకం

గుజరాత్ రాష్ట్రంలో ఆడ పిల్లల్లో పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు పోషన్ అభియాన్ పథకాన్ని ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలికల వయస్సు 14 సం|| నుండి 18 సం|| వయస్సు ఉన్నవారిలో ఈ లోపాన్ని తగ్గించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.

### చిన్నారుల భద్రతకై తమిళనాడులో కొత్త చట్టం

చిన్నారులపై లైంగిక వేధింపులను అడ్డుకొనేలా తమిళనాడు అసెంబ్లీ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం తమిళనాడులోని ప్రయివేట్ స్కూళ్ళలో ఫీజులు, బోధన, చిన్నారులకు కల్పించే వసతులు, లైంగిక వేధింపులను అరికట్టడం వంటివి మరింత సమర్ధవంతంగా పర్యవేక్షించవచ్చని న్యాయనిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

### రాజస్థాన్‌లో 13 ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 13 ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులకు 2100 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ప్రభుత్వం వివరించింది.

## లైంగిక దాడి కేసుల్లో మధ్యప్రదేశ్‌కు మొదటి స్థానం

మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు అడ్డుకట్ట వేయడంలో మధ్యప్రదేశ్ విఫలమైంది. అందువల్ల లైంగిక దాడుల్లో మధ్యప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచింది. దీని తర్వాత స్థానాల్లో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్‌లు కలవని జాతీయ నేర రికార్డుల బ్యూరో అధికారికంగా తెలియజేసింది.

## వారణాసిలో 15వ ప్రవాస భారతీ దివస్

15వ ప్రవాస భారతీ దివస్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో వారణాసిలో జరుగుతుంది. 2019 సంవత్సరం జనవరి 21 నుండి 23 వరకు జరుగుతుంది. 2019లో ప్రధాన అంశం "'Rule Of Indian Diaspora In Building New India".

## 2020 కల్లా అంబేద్కర్ మెమోరియల్

ముంబాయిలోని ఇందు మిల్స్ ఆవరణలో నిర్మిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మెమోరియల్ రెండేళ్లలో పూర్తి అవుతుందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి తెలియజేసారు. దీనికోసం 125 ఎకరాల భూమిని కేంద్ర ప్రభుత్వం కేటాయించింది.

## గుజరాత్‌లో సీమదర్శన్ ప్రాజెక్టు

గుజరాత్ రాష్ట్రంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం 39 కోట్ల వ్యయంతో సీమదర్శన్ ప్రాజెక్టును ప్రారంభించారు. మొదటి దశలో 22 కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తారు.

## పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వే కు శంకుస్థాపన

ఉత్తరప్రదేశ్‌లోని లక్నో-ఘాజీపూర్‌లను అనుసంధానించే 340 కిలోమీటర్ల పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేకు అజంగఢ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ 2018 జులై 14వ తేదీన శంకుస్థాపన చేశారు. రూ. 23 వేల కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.

## బన్‌సాగర్ ప్రాజెక్టు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో మిర్జాపూర్ జిల్లాలో బన్‌సాగర్ కెనాల్‌ను జాతికి అంకితం చేశారు. ఈ కాలువ వలన మిర్జాపూర్, వారణాసిల మధ్య సంబంధాలు ఏర్పడతాయి. ఈ కాలువ వలన మిర్జాపూర్ రైతులకు నీటి పారుదల సౌకర్యాలు మెరుగవుతాయి.

## ఒడిషాలో మొదటి నైపుణ్య కేంద్రం

దేశంలో ఒడిషాలో మొదటి నైపుణ్య కేంద్రానికి కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు.. నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (NSTI)ను ఒడిషా రాష్ట్రంలో భుభనేశ్వర్‌లో ఏర్పాటు చేయడానికి శంకుస్థాపన చేశారు.

## మహిళల రాజ్యాంగ హక్కు

కేరళలోని శబరిమల ఆలయంలోకి ప్రవేశించి పూజలు చేసుకోవడం మహిళల రాజ్యాంగ హక్కు అనీ, ఈ విషయంలో లింగ వివక్షకు తావులేదని సుప్రీంకోర్టు విస్పష్టం చేసింది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్ర, నారిమన్, ఖన్విల్కర్, చంద్రచూడ్, ఇందూ మల్హోత్రలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పు నిచ్చింది.

## హిమాచల్ ప్రదేశ్‌లో కూలిన MIG-21

(IAF) MIG-21 విమానం హిమాచల్ ప్రదేశ్‌లో కూలిపోయింది. దీనిని 1963వ సంవత్సరంలో IAFలోకి ప్రవేశపెట్టారు.

## స్ఫూర్తిదాయక ప్రభుత్వ పాలనలో కేరళ ప్రథమం

దేశవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక ప్రగతిలో మెరుగైన ప్రమాణాలు పాటిస్తున్న రాష్ట్రాల్లో కేరళ ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రజా వ్యవహారాల కేంద్రం అనే మేథో సంస్థ ప్రజా వ్యవహారాల సూచిక - 2018ను బెంగుళూరులో విడుదల చేసింది. తమిళనాడు (2), తెలంగాణ (3), హిమాచల్ ప్రదేశ్ (4) స్థానాల్లో ఉండగా ఆంధ్రప్రదేశ్ 9వ స్థానంలో ఉంది. బీహార్ ఆఖరి స్థానంలో నిలిచింది.

## కన్నడ సాహిత్య పరిషత్ పురస్కారం

ప్రముఖ కథా రచయిత వేంపల్లె షరీఫ్ రాసిన "జుమ్మా" (శుక్రవారం)కు కర్ణాటక ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక సాహిత్య పరిషత్ పురస్కారాన్ని ప్రకటించింది. కడప జిల్లా వేంపల్లెకు చెందిన షరీఫ్ 2011 సంవత్సరంలో జుమ్మా కథల పుస్తకాన్ని వెలువరించారు. రాయలసీమ పేద ముస్లింల జీవితాలను ఇందులో కథలుగా రాశారు.

## ట్రైబల్ అట్లాస్ ఆఫ్ ఒడిశా

ట్రైబల్ అట్లాస్ ఆఫ్ ఒడిశా పుస్తకాన్ని ఒడిషా ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ పుస్తకం ఆదివాసీల జీవన శైలి అంశాలపై రూపొందించారు. ఈ పుస్తకం ఆదివాసీలపై పరిశోధనలు చేస్తున్న వారికి ఉపయోగపడుతుంది.

## శబరిమలలో ప్లాస్టిక్‌పై పూర్తి నిషేధం

ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన శబరిమలలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తూ కేరళ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆధ్యాత్మిక ప్రాంతాన్ని పర్యావరణ హితంగా ఉంచేందుకుగాను నీళ్ళు సహా దేన్నీ ప్లాస్టిక్ సీసాలు, ప్యాకెట్లలో విక్రయించడాన్ని రేండేళ్ళ క్రితమే హైకోర్టు నిషేధించింది.

## బంగ్లాగా పశ్చిమ బెంగాల్

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం పేరును బంగ్లా అని మారుస్తూ ఆ రాష్ట్ర అసెంబ్లీ ఒక తీర్మానం చేసింది. అక్షర క్రమంలో చివరిలో రాష్ట్రం పేరు రావడంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీనిపై అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదిస్తూ పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేయవలసి ఉంది.

## కొత్త రక్త గ్రూపు కనుగొన్న మణిపాల్

కర్ణాటక రాష్ట్రంలో ఉడిపి జిల్లాలోని ప్రఖ్యాత మణిపాల్ వైద్యశాలలో రక్తనిధి కేంద్రం విభాగ నిర్వాహకురాలు డాక్టర్ శమీ శాస్త్రీ నేతృత్వంలో వైద్యులు కొత్త రక్త గ్రూపును కనుగొన్నారు. దీనికి "పి-నల్" అని పేరు పెట్టారు. ప్రస్తుతం ఏ, బీ, ఏబీ, ఓ రక్త గ్రూపులు ఉన్నాయి. పి-నల్ వీటికి విభిన్నమైనదని శమీ శాస్త్రీ తెలిపారు. రక్తదాన శిబిరంలో ఒక వ్యక్తి నుంచి సేకరించిన రక్తం ఏ గ్రూపునకు చెందిందో తెలియకపోవడంతో బ్రిటన్‌లో ఉన్న అంతర్జాతీయ బ్లడ్ గ్రూపు రిఫరెన్సు ప్రయోగానికి పంపామని వివరించారు. ఆ నివేదికలో ఈ విషయం తెలిసింది.

## గ్రీన్ మహానది మిషన్

ఒడిషా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ గ్రీన్ మహానది మిషన్‌ను ప్రారంభించారు. ఈ మిషన్ ప్రధాన లక్ష్యం నది చుట్టుప్రక్కల నేల క్రమక్షయానికి గురికాకుండా చూడడం మరియు భూగర్భ జలాలను పెంచడం.

## ఒడిషాలో 300 కోట్ల ప్రాజెక్టులు

ఒడిషా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆ రాష్ట్రంలో 300 కోట్ల రూపాయలతో నీటి పారుదల ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల వలన 5,800 హెక్టార్ల వ్యవసాయ భూమి సాగులోకి వస్తుందని ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

## 15 సంవత్సరాలకే డిగ్రీ పూర్తి

కేరళకు చెందిన భారతీయ అమెరికన్లు తాజీ, బిజౌ అబ్రహాంల కుమారుడు తనిష్క్ అబ్రహాం యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియా డెవి నుంచి అత్యుతన్నత గ్రేడ్‌తో బయో మెడికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. రోగులను ముట్టుకోకుండా వారి హృదయ స్పందన రేటును లెక్కించే పరికరాన్ని కనిపెట్టాడు.

**జూన్-2018**

## కర్ణాటకలో మంత్రివర్గ విస్తరణ

కర్ణాటక ముఖ్యమంత్రి H.D.కుమారస్వామి నేతృత్వంలో 25 మందితో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. దీంతో మంత్రివర్గంలో సభ్యుల సంఖ్య 27 మందికి పెరిగింది. కర్ణాటక మంత్రి వర్గంలో తెలుగువారికి ఒక్కరికి మాత్రమే అవకాశం దక్కింది.

## మధ్యప్రదేశ్‌లో జైహింద్

పాఠశాలల్లో ఉపాధ్యాయులు హాజరు పిలిచేటప్పుడు విద్యార్థులు యస్ సార్‌కు బదులు జైహింద్ అనాలని మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పాఠశాలలకు ఆదేశాలు జారీ చేసింది. ముందుగా ఒక జిల్లాలో ప్రారంభించి తరువాత రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించింది.

## ఛత్తీస్‌గడ్‌లో 22 వేల కోట్ల ప్రాజెక్టులు

ఛత్తీస్‌గడ్‌లో రూ. 22 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. అందులో భాగంగా ఆధునికీకరించిన భిలాయ్ స్టీల్ ప్లాంట్, నయా రాయ్‌పూర్‌లో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని మోదీ ప్రారంభించారు.

## పూరీ ఆలయంలో కానుకలు

ఒడిషాలోని ప్రఖ్యాత పూరీ జగన్నాథస్వామి ఆలయంలో భక్తుల నుంచి విరాళాలు, కానుకలు స్వీకరించవద్దని ఆలయ సేవకులకు సుప్రీంకోర్టు సూచించింది. ఈమేరకు కానుకలు ఇవ్వని భక్తులపట్ల సేవకులు వివక్ష చూపుతున్నారంటూ వచ్చిన వార్తలపై సుప్రీంకోర్టు స్పందించింది.

## కశ్మీర్‌లో గవర్నర్ పాలన

రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో కశ్మీర్‌లో గవర్నర్ పాలన అమలులోకి వచ్చింది. గడిచిన దశాబ్దకాలంలో జమ్మూకశ్మీర్‌లో గవర్నర్ పాలన విధించడం ఇది నాలుగోసారి. కశ్మీర్‌లో పరిణామాలు, కాల్పులు విరమణ విషయంలో PDP పార్టీకి BJP మద్దతు విరమించుకుంది.

## చంద్రభాగా బీచ్‌కు బ్లూఫ్లాగ్

ఒడిషాలో చంద్ర భాగా బీచ్‌కు బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ వచ్చింది. ప్లాస్టిక్ నిషేధానికి ప్రపంచ దేశాలు నడుం కట్టాయి. ఆహార పదార్థాలు నిలువచేసే కంటైనర్లు దగ్గర నుండి తినడానికి ఉపయోగించే ప్లేట్లు, కాఫీ, టీలు తాగే కప్పులు, పానియాలు తాగే కప్పులు నిషేధించడానికి చంద్రభాగా బీచ్ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినందుకు ఈ సర్టిఫికెట్ లభించింది.

## క్షమాభిక్షను తిరస్కరించిన రాష్ట్రపతి

భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తొలిసారి క్షమాభిక్షను తిరస్కరించారు. బీహార్‌లోని వైశాలి జిల్లాలో ఉండే రాఘూపూర్ మండలంలో జగత్‌రాయ్ అనే వ్యక్తి ఏడుగురిని సజీవదహనం చేశాడు. ఈ కేసులో అతనికి కోర్టు ఉరిశిక్షను విధించింది. అందువల్ల అతను రాష్ట్రపతికి క్షమాభిక్ష పిటీషన్‌ను పెట్టుకున్నాడు. ఈ సంఘటన 2016వ సంవత్సరంలో జరిగింది.

## మొదటి మహిళా ఫైటర్ పైలెట్

కర్ణాటకలోని మేఘనా షాన్‌బోగ్ దక్షిణ భారతదేశంలోనే మొదటి మహిళా ఐఏఎఫ్ ఫైటర్ పైలెట్‌గా ఎంపికయింది. ఈమె దిండిగల్‌లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ పొందారు.

## యువ రచయిత

అస్సోంలోని ఉత్తరలఖింపూర్ జిల్లాకు చెందిన నాలుగేళ్ళ అయాన్ గగోయ్ గొహియిన్ అనే బాలుడు యువ రచయితగా గుర్తింపు పొందారు. ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డుల్లోనూ అయాన్ చోటు సంపాదించారు. హనీకాంబ్ పేరుతో ఆయన రాసిన పుస్తకంలో 30 కథలతోపాటు కొన్ని బొమ్మలు కూడా ఉన్నాయి.

## అస్సోం యువతికి గౌరవం

అస్సోంకి చెందిన సల్మా హుస్సేన్ అనే యువతి అరుదైన ఘనత సాధించింది. వాషింగ్టన్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ శాంతి స్థాపన స్వచ్ఛంద సేవాసంస్థ అందించే సహాయానికి ఎంపికైంది. ప్రపంచ వ్యాప్తంగా ఇలా ఎంపికైన ఎనిమిది మందిలో సల్మా ఒకరు.

## మహారాష్ట్రలో సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం

మహారాష్ట్రలో రాష్ట్రం అంతటా పూర్తి ప్లాస్టిక్ నిషేధం అమలులోకి వచ్చింది. చిన్న చిన్న ప్లాస్టిక్ కవర్లతో సహా అనుమతించిన తక్కువ మైక్రాన్ ప్లాస్టిక్‌తో సహా అన్నింటిని ప్రభుత్వం నిషేధించింది.

## సూర్యశక్తి కిసాన్ యోజన

గుజరాత్ రాష్ట్రంలో ప్రభుత్వం 870 కోట్ల రూపాయలతో 12,400 వ్యవసాయదారులకు సోలార్ విద్యుత్‌ను అందించడం కోసం పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించారు. 2018 జులై 2వ తేదీ నుండి ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తారు.

## అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం

దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయాల్లో ఉన్న ప్రఖ్యాత అమర్‌నాథ్ ఆలయ యాత్ర జూన్ నెలలో ప్రారంభమైంది. ఇందులో భాగంగా 3000 మంది యాత్రికులతో తొలి విడత యాత్రను జమ్ముకశ్మీర్ గవర్నర్ ఎన్.ఎన్.వోహ్రా ప్రారంభించారు.

### మే-2018

## లైసెన్స్ రద్దు - రాజస్థాన్ హైకోర్టు

ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే లైసెన్సులను రద్దు చేయాలని రాజస్థాన్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జస్టిస్ గోపాలకృష్ణన్, రామచంద్ర సింగ్ జాలా నేతృత్వంలో ధర్మాసనం తీర్పు ఇచ్చింది.

## విభారత్ నార్త్ ఈస్టు 2018

అస్సాం రాష్ట్రంలో గౌహతిలో విభారత్ నార్త్ ఈస్టు 2018ను ప్రారంభించారు. దీని ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. ఈ సదస్సుకి వ్యవసాయ, ఆహార, పౌర సరఫరాల, మంచినీటి వంటి రంగాల నుండి ప్రతినిధులు హాజరు అయినారు.

## అరుణాచల్ ప్రదేశ్‌లో సోలార్ ప్రాజెక్టు ప్రారంభం

అరుణాచల్ ప్రదేశ్‌లో ముఖ్యమంత్రి పెమాఖండు సోలార్ ప్రాజెక్టును ప్రారంభించారు. దీని ఉత్పత్తి సామర్థ్యం ఒక మెగావాట్. దీని నిర్మాణం ఖర్చు 8.50 కోట్లు ఖర్చు అయింది.

## ఢిల్లీలో సంచార సినిమా థియేటర్

దేశంలో తొలిసారిగా మొబైల్ డిజిటల్ మూవీ థియేటర్ (సంచార సినిమా థియేటర్)ను ఢిల్లీలో ప్రారంభించారు.

## కర్ణాటకలో అతిపెద్ద పార్టీగా భాజపా

కర్ణాటక అసెంబ్లీ (2018) ఎన్నికలలో భాజపా అతిపెద్ద పార్టీగా అవతరించింది. మొత్తం అసెంబ్లీ స్థానాలు 224. వాటిలో భాజపా 104, కాంగ్రెసు 78, జెడీ-ఎస్ 37, ఇతరులు 3 స్థానాల్లో గెలుపొందారు. 2 స్థానాలకు ఎన్నికలు జరగలేదు. కాంగ్రెసుకు 38%, భాజపా 36.2%, జేడీఎస్ 18.4% ఓట్లు సాధించాయి.

## చైనా బంగారు గని

అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దుల్లో ఉన్న తన భూభాగంలో చైనా భారీ స్థాయిలో మైనింగ్ కార్యకలాపాలను మొదలు పెట్టింది. అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దులో బంగారు గని ఉంది అని శాస్త్రవేత్తలు గుర్తించారు.

### ఏప్రియల్-2018

## మధ్యప్రదేశ్ లో పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలు

మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాలు నుండి 62 సంవత్సరాలకు పెంచింది. రాష్ట్రంలో పని చేస్తున్న 5 లక్షల మందికి లబ్ధి చేకూరుతుంది.

## మధ్యప్రదేశ్ లో 2022 కల్లా పక్కా గృహ నిర్మాణం

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి గృహం లేని అసంఘటిత కార్మికులకు పక్కా గృహ నిర్మాణం 2022 సంవత్సరానికల్లా పూర్తి చేస్తామని ప్రకటించారు. దీని కోసం 5 ఎకరాల భూమిని సేకరించినట్లు తెలియజేశారు.

## శ్రమధాన్ ఉద్యమాన్ని ప్రారంభించిన అమీర్ ఖాన్

మహారాష్ట్రలోని కరువు పీడిత ప్రాంతాలకోసం శ్రమధాన్ పేరిట ఉద్యమాన్ని అమీర్ ఖాన్ ప్రారంభించారు.

## మత ఘర్షణలలో UP అగ్రస్థానం

దేశంలో మతఘర్షణలు జరుగుతున్న రాష్ట్రాలలో ఉత్తర ప్రదేశ్ అగ్ర స్థానంలో ఉంది అని కేంద్ర హోంశాఖ తెలియజేసింది. తర్వాత స్థానాలలో కర్ణాటక, రాజస్థాన్, బీహార్, మహారాష్ట్రలు కలవు.

## గుజరాత్ వక్ఫ్ బోర్డు సభ్యుడిగా అహ్మద్ పటేల్

గుజరాత్ రాష్ట్ర బీజేపి ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యుడిగా కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు అయిన అహ్మద్ పటేల్ ను నియమించింది.

## కడక్ నాథ్ కోళ్లకు ప్రాదేశిక గుర్తింపు

కడక్ నాథ్ కోళ్లపై ప్రాదేశిక గుర్తింపు హక్కులను మధ్యప్రదేశ్ దక్కించుకుంది. మధ్య ప్రదేశ్ చత్తీస్ గఢ్ రాష్ట్రాల మధ్య 2017 నుంచి వాద ప్రతి వాదాలు ఈ విషయంపై జరుగుతూ వచ్చాయి. చెన్నైలోని జీఐ రిజిస్ట్రార్ కార్యాలయం మధ్యప్రదేశ్ కి జీఐ హక్కు ఇస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

## గంగా హరితమ యోజనను ప్రారంభించిన ఉత్తరప్రదేశ్

ఉత్తర ప్రదేశ్ లో గంగా హరితమ యోజనను ప్రారంభించారు. గంగానది ఒడ్డున ఉన్న 27 జిల్లాలలో ఈ పథకం ద్వారా ప్రకృతిని కాపాడుతారు. ఈ పథకాన్ని గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే చోట UP ముఖ్యమంత్రి ప్రారంభించారు.

## హర్యానాలో గోబర్దన్ యోజన పథకం ప్రారంభం

హర్యానా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం గోబర్దన్ యోజన పథకాన్ని ప్రారంభించారు. ఆవుల ద్వారా వచ్చే చెత్తను వ్యవసాయంలో ఉపయోగించి అధిక దిగుబడిని పొందే విధంగా రైతులకు సలహాలిస్తారు. ఇలా చేయడం వలన 50% అధిక ఉత్పత్తి రైతులకు అందుతుంది.

## కేరళలో మహిళలకే షీ-కారిడార్ ఏర్పాటు

తిరువనంతపురం నడిబొడ్డున మహిళల కోసం ఓ ప్రత్యేక ప్రాంతంలో 2 కోట్లతో షీ-కారిడార్ ను ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో మహిళలు సేద తీరేందుకు కుర్చీలు, షీ-టాయిలెట్స్, నాప్కిన్ వెండింగా మిషన్లు, గోడల నిండా స్ఫూర్తి వంతమైన మహిళల విజయ గాథలు వారికి రక్షణ కల్పిస్తూ షి-కారిడార్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.

## గుజరాత్ లో అతిపెద్ద సోలార్ పార్క్

ప్రపంచంలో అతి పెద్ద సోలార్ పార్క్ గుజరాత్ లో విజయ్ రూపానీ ప్రారంభించారు. దీని ఉత్పత్తి సామర్థ్యం 5000 మెగావాట్లు. ఈ పార్క్ 11,000 ఎకరాల్లో, 25,000 కోట్లు రూపాయలు ఖర్చు అవుతుంది. ఈ పార్క్ 2022 సంవత్సరాని కల్లా అందుబాటులోకి వస్తుంది.

## రూపాశ్రీ పథకం ప్రారంభించిన పశ్చిమ బెంగాల్

పేద మహిళల వివాహం కోసం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రూపాశ్రీ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా పేద మహిళలకు వివాహం జరిగినప్పుడు ఆర్థిక సహాయం చేస్తారు.

## అనుభూతి పథకాన్ని ప్రారంభించిన మధ్యప్రదేశ్

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు నైపుణ్యంను పెంచేందుకు “అనుభుతి పథకాన్ని” ప్రారంభించారు.

## చత్తీస్ గఢ్ లో ఆయుష్మాన్ భారత్ ప్రారంభం

చత్తీస్ గఢ్ లోని బస్తర్ డివిజన్ బీజాపూర్ జిల్లా జాంగ్లాలో అయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నెట్ వర్క్ ఏర్పాటు చేయడం అయుష్మాన్ భారత్ లక్ష్యం. దీనిలో భాగంగా దారిద్యరేఖకు దిగువన ఉన్న ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల వరకు ఆరోగ్య భీమా కల్పించనున్నారు.

## ప్రమాదాలకు 5 లక్షల భీమా ప్రకటించిన పంజాబ్

జర్నలిస్టులకు పంజాబ్ ప్రభుత్వం ప్రమాదాలలో మరిణించిన వారికి అయిదు లక్షల ఇన్సూరెన్సును ప్రకటించింది. దీనివలన 4200 మంది జర్నలిస్టులకు ప్రయోజనం కలుగుతుంది.

## మేఘాలయలో సాయుధ దళాల ప్రత్యేక చట్టం రద్దు

సాయుధ దళాలకు అఖండ అధికారాలు కల్పించిన ప్రత్యేక చట్టం "అఫ్స్పా"ను మేఘాలయ రద్దు చేసింది. నాలుగు సంవత్సరాలుగా ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి భద్రతల పరిస్థితి మెరుగుపడటంతో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## ఉత్తర ప్రదేశ్‌కి 10,000 కోట్లు ఇచ్చిన నాబార్డ్

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి నాబార్డ్ 10,000 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ప్రధానంగా ఆ రాష్ట్రంలో 2017-18 సంవత్సరానికి వ్యవసాయ రుణాలను రైతులకు మంజూరు చేయడం కోసం గ్రాంట్ ఇవ్వడం జరిగింది.

## కేరళలో సాగర్ కవాచ్

సముద్ర మార్గంలో దేశ భద్రత కోసం కేరళ రాష్ట్రంలో సాగర్ కవాచ్ ఎక్సర్‌సైజ్‌ను నిర్వహించారు. దీనిలో ఇండియన్ నేవీ కూడా పాల్గొంది.

## మణిపూర్‌లో షిరు లిల్లీ ఫెస్టివల్

మణిపూర్ రాష్ట్రంలో 2018 సంవత్సరానికి షిరులిల్లీ ఫెస్టివల్ ఉక్రల్ జిల్లాలో జరుగుతుంది. ఈ ఫెస్టివల్ టూరిజం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ ఫెస్టివల్ ద్వారా అడవులు నరికివేతను అరికట్టడానికి ప్రజలకు కావలసిన విజ్ఞతను తెలియజేస్తారు.

### మార్చి-2018

## స్వజల్ యోజన పథకం ప్రారంభించిన రాజస్తాన్

కేంద్రమంత్రి ఉమాభారతి రాజస్తాన్ రాష్ట్రంలో బికంపురా గ్రామంలో స్వజల్ యోజన పైలెట్ పథకం ప్రారంభించారు. సంవత్సరంలోపు అన్ని గ్రామాలలో మంచినీటి సౌకర్యంను అందుబాటులోకి తీసుకురావటం కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. దీనికి అయ్యే ఖర్చును 90% ప్రభుత్వం భరిస్తుంది. 10% సమాజం భరిస్తుంది.

## అరుణాచల్ ప్రదేశ్ కు PMGSY పథకం కింద 700 కోట్ల రూపాయలు ఇచ్చిన కేంద్రం

కేంద్ర గ్రామీణభివృద్ధి శాఖ అరుణాచల్ ప్రదేశ్ కు 700 కోట్ల రూపాయలు కేటాయించింది. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన (PMGSY) కింద అరుణాచల్ ప్రదేశ్ లో 43 రోడ్లు మరియు 15 బ్రిడ్జిలను నిర్మాణం చేస్తారు. రాష్ట్రం మొత్తం మీద 685కి//మీ// రోడ్లు 577 మీటర్ల బ్రిడ్జిలను నిర్మాణం చేస్తారు.

## 70వ పీఠాధిపతిగా శంకర విజయేంద్ర సరస్వతి

తమిళనాడులోని కంచి కామకోటి పీఠం 70వ పీఠాధిపతిగా శంకర విజయేంద్ర సరస్వతి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆయన మఠం ఉత్తరాధికారిగా ఉన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం గురువు జయేంద్ర సరస్వతి బృందావన ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## 24 గంటలు HELP LINE ప్రారంభించిన తమిళనాడు

మొదటిసారిగా తమిళనాడు ప్రభుత్వం విద్యార్థుల కోసం 24 గంటల HELP LINE ప్రారంభించింది. ఈ HELP LINE విద్యార్థులకు విద్య మరియు ఇతర నిమిత్తం సహాయం చేస్తుంది. దీని టోల్ ఫ్రీ నంబరు 14417. దీని కోసం ప్రభుత్వం 2 కోట్లు ఖర్చు పెడుతుంది.

## ఉదయ్ పథకంలో ప్రవేశించిన లక్షద్వీప్

కేంద్ర పాలిత ప్రాంతం లక్షద్వీప్ ఉదయ్(UDAY) పథకం ద్వారా ఆ ప్రాంతం ప్రజలకు విద్యుత్ ను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేస్తారు. ఈ ప్రాంతంలో విద్యుత్ ను సరఫరా చేయడానికి 8 కోట్లు రూపాయలు ఖర్చు అవుతుంది.

## సౌకర్యవంతమైన ప్రయాణం కోసం అరుణాచల్ ఎక్స్ ప్రెస్

అరుణాచల్ ప్రభుత్వం ప్రయాణికుల సౌకర్యవంతమైన ప్రయాణం కోసం అరుణాచల్ ఎక్స్ ప్రెస్ ను ప్రారంభించింది. ఈ రైలు నహార్ గమ్ నుండి ఢిల్లీకి వారం మొత్తం ప్రయాణిస్తుంది. ఈ రైలు 2,013 కి//మీ దూరం ప్రయాణిస్తుంది.

## అమా గావ్, అమా వికాస్ పథకం ప్రారంభించిన ఒడిషా

ఒడిషా రాష్ట్ర ప్రభుత్వం అమా గావ్, అమా వికాస్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం యొక్క లక్ష్యం "మాఊరు, మాఅభివృద్ధి", ఈ పథకం ద్వారా నవీన్ పట్నాయక్ గ్రామీణ ప్రాంతాలలో సంక్షేమ పథకాలను అమలు చేస్తారు.

## నందన్ నిలేకని ద్వారా ఈ-గవర్నెన్స్ ఆన్ లైన్ సర్వీసుని ప్రారంభించిన పంజాబ్ ప్రభుత్వం

పంజాబ్ ప్రభుత్వం పారదర్శకత, జవాబుదారీ తనం కోసం నందన్ నిలేకని ద్వారా ఈ-గవర్నె న్స్ ఆన్ లైన్ సర్వీసుని ప్రారంభించింది. దీని ద్వారా 67 ఆన్ లైన్ సర్వీసులను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.

## ఇ-లెర్నింగ్ ద్వారా విద్యార్థుల కోసం కొత్త యాప్ ను ప్రారంభించిన హర్యానా

హర్యానా ప్రభుత్వం విద్యార్థులలో నైపుణ్యంను పెంచేందుకు ఒక యాప్ ను ప్రారంభించింది. కొత్త మొబైల్ అప్లికేషన్ ద్వారా "మేరి ఇ-పుస్తక్" ను ప్రారంభించింది. యాప్ ద్వారా ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు అన్ని పుస్తకలు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయి.

## "ఆరోగ్య కర్ణాటక" పథకం ప్రారంభించిన కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం

కర్ణాటక ముఖ్యమంత్రి దిగువ పేదరిక, ఎగువ పేదరిక కుటుంబాల వారి కోసం "ఆరోగ్య కర్ణాటక" పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు లాభం చేకూరుతుంది.

## బెంగుళూరులో హెలికాప్టర్ ట్యాక్సీ సర్వీసు ప్రారంభం

భారతదేశంలో మొదటిసారిగా బెంగుళూరులో హెలికాప్టర్ ట్యాక్సీ సర్వీసు ప్రారంభించారు. ఈ సర్వీసు ద్వారా కెంపెగౌడ అంతర్జాతీయ ఎయిర్ పోర్టు నుండి ఎలక్ట్రికల్ సిటీ వరకు ప్రయాణికులు ప్రయాణించవచ్చును. దీనికి టికెట్ రేటు 3500 రూపాయలు మరియు GST కూడా ఉంటుంది.

## త్రిపుర సిఎంగా విప్లవ కుమార్

త్రిపుర భాజపా శాసన సభాపక్ష నేతగా విప్లవ కుమార్ దేవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయన 2018 మార్చి 9వ తేదీన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. శాసన సభా పక్ష ఉపనేతగా ఎన్నికైన జిష్ణు దేవ్ వర్మను ఉపముఖ్యమంత్రిగా నియమించారు.

## కాన్రాడ్ సంగ్మా మేఘాలయ సీఎంగా ప్రమాణ స్వీకారం

మేఘాలయ ముఖ్యమంత్రిగా నేషనల్ పీపుల్స్ పార్టీ (NPP) అధినేత కాన్రాడ్ సంగ్మా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన తూర్పు నియోజక వర్గం నుండి లోక్ సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాన్రాడ్ లోక్ సభ మాజీ స్పీకర్ దివంగత పి.ఎ సంగ్మా తనయుడు.

## నాగాలాండ్ ముఖ్యమంత్రిగా రియో

నాగాలాండ్ ముఖ్యమంత్రిగా నేషనల్ డెమోక్రాటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (NDPP) సీనియర్ నాయకుడు నెయిఫియు రియోను గవర్నర్ పి.బి. ఆచార్య నియమించారు. నూతన ముఖ్యమంత్రిగా 2018 మార్చి 8వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తారు.

## కర్ణాటకలో భారీ సౌర విద్యుత్పత్తి కేంద్రం ప్రారంభం

కర్ణాటకలోని తుమకూరు జిల్లా పావగడ సమీపంలో భారీ సౌర విద్యుత్పత్తి కేంద్ర మొదటి దశ 2018 మార్చి 1వ తేదీన ప్రారంభం అయింది. ఈ కేంద్రం ఉత్పత్తి సామర్థ్యం 2000 మెగావాట్లు.

## కర్ణాటక ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక జెండా

కర్ణాటక రాష్ట్రం కోసం రూపొందించిన ప్రత్యేక మువ్వన్నెల (ఎరుపు, తెలుపు, పసుపురంగుల) జెండాను ఆరాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆవిష్కరించారు. కన్నడ బావుటాలో ఉన్న శుభ సూచకాలైన ఎరుపు, పసుపు, రంగులతో కొత్తగా తెలుపు రంగును చెర్చారు.

## అత్యంత సంపన్న ప్రాంతీయ పార్టీ సమాజ్ వాదీ పార్టీ

దేశంలో సంపన్న ప్రాంతీయ పార్టీగా అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్ వాదీ పార్టీ నిలిచింది. రెండు మూడు స్థానల్లో తమిళనాడుకు చెందిన డిఎంకే, అన్నా డిఎంకే ఉన్నాయి. అప్పుల్లో మొదటి రెండు స్థానాల్లో TRS, TDP పార్టీలు ఉన్నాయి అని ప్రజాస్వామిక సంస్కరణల సంఘం తెలియ జేసింది.

## మొదటి సైబర్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన హర్యానా

హర్యానా ప్రభుత్వం గుర్ గాంలో మొదటి సైబర్ స్టేషన్ ను ప్రారంభించారు. దీనిలో 35 ట్రైనింగ్ క్యాంప్ లు ఉంటాయి. గుర్ గాం మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ ఆధారీటి ఆధ్వర్యంలో సైబర్ పోలీస్ స్టేషన్ పని చేస్తుంది.

## మహారాష్ట్రలో రైతుల పాదయాత్ర

మహారాష్ట్రలో రైతుల పాదయాత్ర మహా ప్రవాహంలా ముంబైలోకి ప్రవేశించింది. రైతులకు రుణ మాఫీ, మద్దతు ధర కోసం రైతులు పాద యాత్ర చేశారు.

## మరణ జరిమానా బిల్లును ఆమోదించిన రాజస్తాన్

రాజస్తాన్ ప్రభుత్వం ఎవరైతే 12 సంవత్సరాల లోపు బాలికలపై అత్యాచారం జరుపుతారో వారికి జరిమానా విధించాలని ప్రభుత్వం బిల్లును ఆమోదించింది. ఈ చట్టం ప్రకారం సవరణలో 376.AA, 376-DD సెక్షన్ లను చేర్చారు.

## పేదలకోసం వారణాసిలో పథకాలు ప్రారంభించిన ప్రధాని

నరేంద్రమోదీ పేద ప్రజల కోసం వారణాసిలో పథకాలను ప్రారంభించారు. మిర్జాపూర్ లోని 101 మెగా వాట్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్టును కూడా ప్రారంభించారు. ఈ పథకాలను అమలు చేయడం కోసం 800 కోట్లు ఖర్చు పెడతారు.

## కర్ణాటకలో అతిపొడవైన జాతీయ జెండా

కర్ణాటక రాష్ట్రంలో అతిపొడవైన జాతీయ జెండాను బెల్ గాంలో ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి హిందు, ముస్లిం, క్రిస్టియన్, సిక్కు మతాల నుండి ప్రతినిధులు హాజరు అయినారు.

## ఉత్తర ప్రదేశ్ లోక్ సభ ఉప ఎన్నికల్లో భాజపా ఓటమి

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉండి గోరఖ్ పూర్, పూల్ పూర్ లోక్ సభ ఉప ఎన్నికలలో భాజపా ఓటమి పాలయింది. ఈ స్థానాల నుండి సమాజ్ వాదీ పార్టీ బహుజన సమాజ్ పార్టీ మద్దతుతో విజయం సాధించింది.

## కోజీ యోస్కో పర్వతంపై తెలుగు విద్యార్థులు

ఆస్ట్రేలియా ఖండంలోనే ఎత్తయిన కోజీ యోస్కో పర్వతాన్ని అధిరోహించడం ద్వారా తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఘనత సాధించారు. ఈ బృందంలో తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ కు చెందిన రాష్ట్రాల విద్యార్థులు ఉన్నారు.

## అత్యంత సంతోషకర దేశంగా ఫిన్ లాండ్

UNO 2018 సంవత్సరంలో ప్రపంచ సంతోష నివేదికను వెల్లడించింది. ఈ జాబితాలో అత్యంత సంతోషకర దేశంగా ఫిన్ లాండ్ మొదటి స్థానంలో నిలిచింది. రెండవ స్థానంలో నార్వే, మూడవ స్థానంలో డెన్మార్క్ లు ఉన్నవి. భారత్ కు 133వ స్థానం లభించింది. దీనిలో 156 దేశాల పాల్గొన్నవి.

## టీటీవీ దినకరన్ కొత్త పార్టీ

టీటీవీ దినకరన్ "అమ్మ మక్కల్ మునేట్ర కజగం" పార్టీని ఏర్పాటు చేశారు. ఈ పార్టీకి జయలలిత చిత్రంతో కూడిన పార్టీ జెండాను ఆవిష్కరించారు.

## మైనర్ ను రేప్ చేస్తే మరణశిక్ష

అరుణాచల్ ప్రదేశ్ లో 12 సంవత్సరాల లోపు బాలికలపై అత్యాచారానికి పాల్పడే వ్యక్తులకు మరణ శిక్ష లేదా 14 సంవత్సారాల కఠిన కారాగార శిక్ష విధిస్తారు. క్రిమినల్ లాస్ సవరణ బిల్లు 2018 ను ప్రభుత్వం ఆమోదించింది.

## కర్ణాటకలో లింగాయత్ కు మతంహోదా

జస్టిస్ నాగ మోహన్ దాస్ ఇచ్చిన నివేదిక ప్రకారం లింగాయత్ కు ప్రత్యేక మతం ధర్మంగా గుర్తించామని కర్ణాటక మంత్రివర్గం బిల్లును ఆమోదించింది. అదే విధంగా కేంద్ర పరిశీలన సంఘంకు సిఫార్సు చేసింది.

## జమ్మూ కాశ్మీర్ లో కృష్ణాగంగా హైడ్రో ప్రాజెక్టు

NHPC జమ్మూ కాశ్మీర్ లో కృష్ణాగంగా పై హైడ్రో ప్రాజెక్టును ప్రారంభించారు. ఇది జీలం నదికి ఉపనది. ఇది 340 మెగా యూనిట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేయగలదు.

## మహారాష్ట్రలో ప్లాస్టిక్ నిషేధం

ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నిషేధిస్తూ మహారాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్లాస్టిక్ బ్యాగులు, థర్మకోల్, కప్స్, ప్లేట్స్ తదితర ప్లాస్టిక్ అనుబంధ వస్తువులను నిషేదించింది.

## అత్యంత చౌకైన నగరంగా బెంగుళూరు

భారత్ లో జీవించడానికి అత్యంత చౌకైన మెట్రో నగరంగా బెంగుళూరు గుర్తింపు పొందింది. ఎకానమిక్ ఇంటిలిజెన్స్ యూనిట్ విడుదల చేసిన గ్లోబల్ కాస్ట్ ఆఫ్ లివింగ్ రిపోర్ట్ 2018లో బెంగుళూరు ప్రపంచంలోనే అయిదో చౌకైన నగరంగా నిలిచింది.

## ఉత్తర భారతదేశంలో మొదటి డిజిటల్ నగరం చండీఘర్

ఉత్తర భారతదేశంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం డిజిటల్ గన్ కెమెరాలను చండీఘర్ లో ఉపయోగించారు. దీని వలన వాహనాల వేగంను నియంత్రణ చేయవచ్చును.

## M - కేరళ యాప్ ను ప్రారంభించిన కేరళ ప్రభుత్వం

కేరళ ముఖ్యమంత్రి ప్రభుత్వ సర్వీసులను ప్రజలకు అందజేయడంకోసం M - కేరళ యాప్ ను ప్రారంభించింది. ప్రభుత్వం అన్ని సర్వీసులను #FUTURE2018 ద్వారా అందజేస్తారు.

## రష్యాలో ఘోర ప్రమాదం

రష్యాలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 64 మంది మరణించారు. తూర్పు రష్యాలోని సైబీరియా ప్రాంతంలోని కేమెరోవో పట్టణంలో షాపింగ్ మాల్ లో మంటలు రావడం వలన ఈ దుర్ఘటన జరిగింది.

## ప్రపంచంలో అతి ప్రాచీన నగరంగా వారణాసి

ప్రపంచంలో వారణాసి నగరంలో విద్యుత్ తీగలను భూగర్భం నుండి అమర్చడంతో వారణాసికి అతి ప్రాచీన నగరంగా రూపాంతరం చెందింది. వైర్ లెస్ సిటీగా అవతరించింది.

## కర్ణాటకలో ఎన్నికలు 2018 మే 12

కర్ణాటక శాసనసభ ఎన్నికలకు ఎలక్షన్ కమీషన్ తేదీలను ప్రకటించింది. మొత్తం 224 శాసన సభ స్థానాలకు గాను 2018 మే 12వ తేదీన పోలింగు జరుగుతుంది. ఓట్ల లెక్కింపు 2018 మే 15న జరుగుతుంది.

# తెలంగాణ అంశాలు

## ఫిబ్రవరి - 2019

## కాళేశ్వరం, భగీరథకు ప్రతిష్టాత్మక అవార్డులు

తెలంగాణలోని కాళేశ్వరం, భగీరథలకు స్మార్ట్ వాటర్ అండ్ వేస్ట్ వరల్డ్ మ్యాగజైన్ (SWW) అవార్డును ప్రకటించింది. సాగునీటి కల్పనలో జరుగుతున్న కృషి, పట్టణ తాగునీటి సరఫరాలో తీసుకుంటున్న చొరవకు ఈ అవార్డును ప్రకటించింది. దేవవ్యాప్తంగా 30 ప్రాజెక్టులను పరిశీలించగా అత్యుత్తమ ప్రాజెక్టులుగా కాళేశ్వరం, భగీరథలకు ఈ అవార్డును ప్రకటించడం జరిగింది.

## అమర జవాన్లకు రూ. 25 లక్షల ఆర్థిక సాయం

పుల్వామా ఉగ్రదాడిలో అసువులు బాసిన 40 మంది జవాన్లకు తెలంగాణ ప్రభుత్వం కుటుంబానికి 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేసింది. ఈ విషయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కే.సి.ఆర్. తెలియజేశారు.

## తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ

తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ రాజ్‌భవన్‌లో జరిగింది. తాజాగా 10 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అయితే మొత్తం మంత్రుల సంఖ్య 12 మందికి చేరింది. ఆర్థిక శాఖ మంత్రిగా ముఖ్యమంత్రి కే.సి.ఆర్. ఉన్నారు.

## తెలంగాణలో రెండు కొత్త జిల్లాల ఏర్పాటు

తెలంగాణలో కొత్తగా ములుగు, నారాయణపేట జిల్లాలను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనితో రాష్ట్ర భౌగోళిక స్వరూపం 33 జిల్లాలుగా విడిపోయింది.

## తెలంగాణకు స్వచ్ఛత శక్తి పురస్కారం

తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలకు స్వచ్ఛతా శక్తి పురస్కారాలు లభించాయి. కేసీఆర్ దతత్త గ్రామం అయిన ఎర్రవల్లి ప్రధమ బహుమతి పొందింది. తమిళనాడు రాష్ట్రం ద్వితీయ బహుమతిని దక్కించుకుంది.

## పట్టు గుడ్ల ఉత్పత్తిలో తెలంగాణకు జాతీయ అవార్డు

దేశంలో అత్యధికంగా అత్యంత నాణ్యమైన పట్టు గుడ్లను ఉత్పత్తి చేసినందుకుగాను తెలంగాణ జాతీయ స్థాయి అవార్డు గెలుచుకుంది. తెలంగాణ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల్లో ఈ విజయం సాధించింది.

## తెలంగాణ విజయ డెయిరీకి జాతీయ అవార్డు

దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ సమ్మిట్‌లో తెలంగాణ విజయ డెయిరికి జాతీయస్థాయి అవార్డు దక్కింది. ఆహార భద్రత - ఆహార నాణ్యత విభాగంలో విజయ డైరీకి ఈ అవార్డు దక్కింది.

## దేవాపూర్ మైన్స్‌కు జాతీయ స్థాయి పురస్కారాలు

తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దేవాపూర్ లైమ్ స్టోన్స్ మైన్స్ జాతీయ స్థాయిలో అయిదు బహుమతులు గెలుచుకుంది. మైన్స్ ఎన్విరాన్‌మెంట్ అండ్ మినరల్ కన్జర్వేషన్ వీక్ 2018-19 పేరుతో నిర్వహించిన పోటీలో దేవాపూర్ మైన్స్ ఈ బహుమతులు దక్కించుకుంది.

## తెలంగాణలో నాగోబా జాతర ప్రారంభం

తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కౌస్లాపూర్ ఆదివాసీల ఆరాధ్యదైవం నాగోబా జాతర ప్రారంభం అయింది. ఏటా పుష్యమాసం అమావాస్య రోజున ప్రారంభం అయిన నాగోబా జాతర ఆరు రోజులపాటు కొనసాగింది. ఈ జాతరలో మహారాష్ట్ర, ఛత్తీసగడ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, కర్నాటక రాష్ట్రాలకు చెందిన గిరిజనులు పాల్గొంటారు.

## నాణ్యమైన పట్టు ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ

దేశంలో అత్యంత నాణ్యమైన పట్టు ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు పొందింది. ఈమేరకు తెలంగాణకు జాతీయ స్థాయి అవార్డు ప్రకటించినట్లు కేంద్ర జౌళీ శాక మంత్రి తెలిపారు. 2018వ సం||లో దేశంలో అత్యధికంగా బైవోల్టిన్ (అత్యంత నాణ్యమైన) పట్టు గుడ్లను ఉత్పత్తి చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

## పొగాకు రహిత పర్యాటక ప్రాంతంగా తెలంగాణ

పొగాకు రహిత పర్యాటక ప్రాంతంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ నిర్ణయించింది. ఈమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పర్యాటక ప్రాంతాలు, ప్రదేశాల్లో పొగాకు వాడకాన్ని నిషేధించాలని నిర్ణయించారు.

## టీటీ స్థానంలో కొత్త టీకా - తెలంగాణ

ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం తెలంగాణలో టెటనస్ టాక్సైడ్ (టీటీ) టీకా బదులు టెటనస్ డిఫ్తీరియా (టీడీ) టీకాను అమల్లోకి తెచ్చింది. సాధారణంగా లోహపు వస్తువులు, గాజు పెంకులు లాంటివి గుచ్చుకున్నప్పుడు లేదా కిందపడి గాయాలైనపుడు వైద్యులు టీటీని ఇస్తారు. కాని ఇప్పటి నుండి టీడీని ఇస్తారు. ఇది ఇప్పటికే 130 దేశాల్లో అమల్లో ఉంది.

## జనవరి - 2019

### హైదరాబాద్‌కు స్వచ్ఛ భారత్ మిషన్ పురస్కారం

హైదరాబాద్‌కు స్వచ్ఛ భారత్ మిషన్ ఉన్నత పురస్కారం లభించింది. ఈ మేరకు హైదరాబాద్‌కు ఓడీఎఫ్++ (ఓపెన్ డీఫికేషన్ ఫ్రీ) గుర్తింపును జారీ చేస్తూ స్వచ్ఛ భారత్ మిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. నగరాన్ని బహిరంగ మల, మూత్ర విసర్జన రహితంగా తీర్చి దిద్దడంతో పాటు ఆయా వ్యర్థాలను శాస్త్రీయంగా శుద్ధి చేసేందుకు గాను ఈ గుర్తింపు దక్కింది.

### ఉత్తమ పార్లమెంటీరియన్‌గా కవిత

ప్రతిష్టాత్మకమైన సంస్థ ఫేమ్ ఇండియా ఏషియా పోస్ట్ మ్యాగజైన్ ప్రకారం ఆదర్శ కేటగిరిలో నిజామాబాద్ MP కల్వకుంట్ల కవిత ఉత్తమ పార్లమెంటేరియన్‌గా సెలక్ట్ అయినట్లు ప్రకటించారు. దేశంలో మొత్తం 25 మందిని ఎంపిక చేయగా తెలంగాణ నుండి కవిత సెలెక్ట్ అయినారు.

### తెలంగాణ సభపతిగా పోచారం

తెలంగాణ రెండో శాసనసభ నూతన సభాపతిగా భాన్సువాడ శాసనసభ సభ్యుడు పోచారం శ్రీనివాసరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు. అధికారం ప్రతిపక్ష శాసనసభ సభ్యులు ఎన్నిక అయినట్లు ప్రకటించారు.

### సీతరాము ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు

ఉమ్మడి ఖమ్మం జిల్లా సాగునీరు త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు ఉద్దేశించిన సీతారామ ఎత్తిపోతల ప్రోజెక్టుకు అవసరమైన తుది పర్యావరణ అనుమతులు మంజూరు అయినారు. దీని వలన దుమ్ము గూడెం ఆనకట్ట నుండి గోదావరి నీటిని తరలించి ఖమ్మం భద్రాద్రి, కొత్తగూడెం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కొత్త ఆయకట్టుకు నీరు అందుతుంది.

### హైదరాబాద్‌లో ఇండియా సాఫ్ట్ ప్రదర్శన

2019 ఆర్ధిక సంవత్సరంలో IT, IT ఆధారిత ఉత్పత్తుల ఎగుమతులలో 8 - 10 శాతం వృద్ధి ఉంటుంది అని కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ తెలియజేసింది. దీనికి సంభందించిన చిన్న, మధ్య తరహా IT కంపెనీలను ప్రోత్సహించే లక్ష్యంతో 2019 ఫిబ్రవరి 4,5 తేదీలలో హైదరాబాద్ 19వ ఇండియా సాఫ్ట్ ప్రదర్శన జరుగుతుంది.

### టై హైదరాబాద్ అధ్యక్షుడిగా సురేష్ రెడ్డి

టై హైదరాబాద్ చాప్టర్ నూతన అధ్యక్షుడిగా హైదరాబాద్‌కు చెందిన బ్రైట్ కామ్ గ్రూపు (గతంలో లైకోస్ ఇంటర్నెట్ లిమిటెడ్) సీఎండీ సురేష్ రెడ్డి ఎంపికయ్యారు. ఇంతకు ముందు దీని అధ్యక్షుడిగా కాళీ ప్రసాద్ గాదిరాజు ఉండేవారు.

### తెలంగాణలో పంచాయితీ ఎన్నికలు

తెలంగాణలో పంచాయితీ ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్‌ను ప్రకటిస్తూ రాష్ట ఎన్నికల కమీషనర్ వి.నాగిరెడ్డి ప్రకటించారు. ఈ ఎన్నికలు తొలిదశలో జనవరి (2019) 7 - 21 తేదీ వరకు, రెండవ దశ 11-25వ తేదీ వరకు, 16-30వ తేదీ వరకు మూడవ దశలో ఎన్నికలు జరుగుతాయి.

### పశ్చిమ బెంగాల్‌లో క్రిషక్ బంధు పథకం

తెలంగాణలోని రైతు బంధు పథకం తరహాలో పశ్చిమ బెంగాల్‌లో క్రిషక్ బంధు పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. ఈ పథకం కింద ఏటా ఎకరానికి రూ.5000 ఆర్థిక సాయం చేస్తున్నట్లు ప్రకటించారు. పంట బీమా ప్రీమియం పూర్తిగా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు.

## డిసెంబరు - 2018

### తెలంగాణ స్టేట్ సైన్స్ కాంగ్రెస్

తెలంగాణ తొలి స్టేట్ సైన్స్ కాంగ్రెస్ వరంగల్‌లో నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని నిట్, తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ సంయుక్తంగా నిర్వహించారు.

### తెలంగాణలో పోషక అభియాన్

తెలంగాణలో పోషకాహారలోపంతో పుట్టె శిశువుల సంఖ్య ఇటీవల పెరుగుతుండటంతో కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధ్వర్యంలో తక్కువ బరువులో పుట్టె శిశువుల సంఖ్యను తగ్గించేందుకు పోషక అభియాన్ పథకాన్ని ప్రవేశపెట్టింది. దానిని 2019 జనవరి 1 నుండి వరంగల్ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభిస్తారు.

### తెలంగాణాకి 18 స్కోచ్ పురస్కారాలు

పౌరసేవలు, అభివృద్ధి, వినూత్న పథకాల అమలు వంటి అంశాల ప్రాతిపదికన అందించే స్కోచ్ పురస్కారాల్లో తెలంగాణకు 18, APకి 9కి లభించాయి. న్యూఢిల్లీలోని 55వ స్కోచ్ అవార్డుల ప్రధానోత్సవంలో ఈ పురస్కారాలను అందజేశారు.

## హైటెక్స్‌లో సిమెంట్ ఎక్స్‌పో - 2018

ఫస్ట్ కన్‌స్ట్రక్షన్ కౌన్సిల్ అధ్వర్యంలో మాదాపూర్‌లోని హైటెక్స్ సిమెంట్ ఎక్స్‌పో - 2018 పేరిట హైదరాబాద్‌లో జరిగింది. ఇది రెండు రోజుల పాటు జరిగింది. పెన్నా సిమెంట్స్ కంపెనీ మార్కెటింగ్ విభాగం డైరెక్టర్ కృష్ణ శ్రీవాస్తవ ముఖ్యఅతిథిగా హజరు అయినారు.

## హైదరాబాద్‌లో UAV తయారీ కేంద్రం

హైదరాబాద్‌లో అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ ఇజ్రాయేల్‌కు చెందిన ఎల్బిట్ సిస్టమ్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మానవ రహిత విమానాల తయారీ కేంద్రం ప్రారంభం అయింది. అదానీ ఎల్బిట్ అన్ మ్యాన్డ్ ఏరియల్ వెహికల్స్ కాంప్లెక్స్ పేరుతో శంషాబాద్ సమీపంలో ఏర్పాటు చేసినారు.

## పంచాయతీ ఎన్నికల్లో BCకు 34 శాతం రిజర్వేషన్

తెలంగాణ పంచాయతీ ఎన్నికలకు సంభందించి ప్రభుత్వం BCలకు 34శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లుగా ప్రభుత్వం GO జారీ చేసింది. సుప్రీంకోర్టు తీర్పు అనుగుణంగా 50 శాతం రిజర్వేషన్లు మించకూడదు అందువల్ల ఈ నిర్ణయం తీసుకుంది.

## అత్యధిక మెజారిటితో గెలిచిన MLA హరీశ్

2009 సం// జరిగిన నియోజక వర్గాల పునర్వి భజన తర్వాత జరిగిన వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో దేశంలో అత్యధిక మెజారిటీతో గెలిచిన MLAగా తన్నీరు హరీశ్‌రావు నిలిచారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2018 లో హరీశ్ సిద్దిపేటలో TRS పార్టీ నుండి పోటి చేసి 1,18,699 ఓట్ల మెజారిటితో గెలిచాడు.

## వోట్ యాప్ ఆవిష్కరణ[ts]

ఓటర్ల సౌలభ్యం కోసం రూపొందించిన నా వోట్ యాప్‌ను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రంజిత్ కుమార్ హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. యాప్ పేరు లేదా ఎపిక్ నంబరు టైప్ చేస్తే ఓటరు సమీపంలో ఉన్న పోలింగ్ బూత్ అధికారుల వివరాలు కనిపిస్తాయి.

# నవంబరు - 2018

## హైదరాబాద్ వద్ద పోకర్ణ కొత్త ప్లాంటు

హైదరాబాద్ వెలుపల కొత్తూరు వద్ద టెక్స్‌టైల్, గ్రానైట్ రంగాల్లో ఉన్న పొకర్ణ గ్రూప్ తన గ్రానైట్ విభాగానికి సంభందించి కొత్త ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు 40 ఎకరాల్లో 330 కోట్ల రూపాయలతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు.

## K.C.Rకు బిజినెస్ రిఫార్మర్ పురస్కారం

తెలంగాణ అపద్ధర్మ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు ఎకనమిక్ టైమ్స్, బిజినెస్ రిఫార్మర్ ఆఫ్‌ది ఇయర్ పురస్కారం లభించింది. ఈ మేరకు ముంబైలో జరిగిన సమావేశంలో ఉపరాష్టపతి ఈ అవార్డును అందజేశారు. కొత్త పరిశ్రమలకు 15 రోజుల్లో సింగిల్ విండో విధానంలో అనుమతులు జారీ వంటి విప్లవాత్మకమైన సంస్కరణాలు ప్రవేశపెట్టినందుకు ఈ అవార్డు లభించింది.

## రైతు బంధుకు UNO గుర్తింపు

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతుబంధు, రైతు బీమా పథకాలకు UNO గుర్తింపు లభించింది. ప్రపంచవ్యాప్తంగా రైతుల అభివృద్ధి కోసం 20 పథకాలను UNO ఎంపిక చేయగా వాటిలో రైతు బంధు, రైతు బీమాలకు చోటు దక్కింది.

## లక్ష్మణ్ ఆత్మకథ

హైదరాబాద్ క్రికెటర్ VVS లక్ష్మణ్ ఆత్మకథ 281 అండ్ బియాండ్‌ను ఆవిష్కరించారు. లక్ష్మణ్ జీవిత చరిత్ర పుస్తకానికి 281 అనే శీర్షిక పెట్టారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ అవార్డు

దివ్యాంగుల సంక్షేమం కోసం విశిష్ట సేవలందిస్తున్నందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ అవార్డు దక్కింది. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును విశ్లేశించిన కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వశాఖ 2017 - 18 సం// రాని గాను రాష్ట్ర ప్రభుత్వానికి బెస్ట్ స్టేట్ ఇన్ ప్రయోటింగ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్ విత్ డిజేబలిటిస్ అవార్డు ప్రకటించింది.

## హైదరాబాద్‌లో ఇంటెల్ టెక్ సెంటర్

హైదరాబాద్‌లో ప్రముఖ టెక్నాలజీ ఇంటెల్ టెక్నాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. దీని పెట్టుబడి రూ. 3000 కోట్లు. తొలి దశలో 1500 మందికి ఉపాధి కల్పిస్తారు.

## హైదరాబాద్‌కు మెట్రో అవార్డు

హైదరాబాద్ మెట్రోలో పర్యావరణ హితంగా ఉన్న రసూల్‌పుర, ప్యారడైజ్, ప్రకాశ్ నగర్ స్టేషన్లకు ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ గ్రీన్ ప్లాటినమ్ అవార్డు దక్కింది. ఈ అవార్డును కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి అందజేస్తారు.

# అక్టోబరు - 2018

## తెలంగాణకు టూరిజం ఫిల్మ్ అవార్డు

తెలంగాణ పర్యాటక శాఖ రూపొందించిన విజిట్ తెలంగాణ చిత్రానికి ఏషియన్ టూరిజం ఫిల్మ్ అవార్డు లభించింది. యూరప్‌లోని పోర్చుగల్‌లో జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ అవార్డును ప్రధానం చేశారు.

## తెలంగాణకు గ్లోబల్ అవార్డు

తెలంగాణ రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థకు గ్లోబల్ అవార్డు లభించింది. ఈ అవార్డును న్యూఢిల్లీలో జరిగిన భారత ఆహార వ్యవసాయ మండలిలో అందజేశారు.

## దేశంలోనే ప్రథమంగా బ్రెయిలీ లిపిలో ఓటరు కార్డులు

దేశంలోనే ప్రథమంగా అంధుల కోసం బ్రెయిలీ లిపిలోనూ ఓటరు ఫోటో గుర్తింపు కార్డుల (ఎపిక్)ను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమీషనర్ ఓ పీ రావత్, కొందరు దివ్యాంగులకు ఈ బ్రెయిలీ ఓటరు గుర్తింపు కార్డులను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బ్రెయిలీ లిపిలో ముద్రించిన కరపత్రాలు మూగ, బదిరులకు అర్థమయ్యేలా సైన్ లాంగ్వేజితో రూపొందించిన చిత్రాల సీడీలను రావత్ ఆవిష్కరించారు.

## వాదా యాప్ ప్రారంభం

హైదరాబాద్‌లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు GHMC ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ వాదా (ఓటర్ యాక్సెసబిలిటి యాప్ ఫర్ ద డిఫరెంట్లీ ఏబుల్డ్)ను కేంద్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఓపీ రావత్ ప్రారంభించారు. వాదా (హామీ) అనే అర్థమొచ్చేలా ఈ పేరు పెట్టారు. ఓటరు చైతన్య రథాలు, గర్భిణులు, 65 సం||లు దాటిన యోధికులు, దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు చేరుకునేందుకు ఈ యాప్ ద్వారా అధికారులు సహాయమందిస్తారు.

## 49వ వరల్డ్ ఎకనామిక్స్ ఫోరంకు KTR

తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి K.తారక రామారావు 49వ వరల్డ్ ఎకనామిక్స్ ఫోరంకు 2019 జనవరి నెలలో హాజరు అవుతారు. ఈ ఫోరంలో తెలంగాణ రాష్ట్రంలో పట్టణాభివృద్ధి, డిజిటలైజేషన్, EODB, ఉద్యోగాల కల్పన, ప్రభుత్వ పాలనలో పారదర్శకత వంటి కీలక అంశాల్లో ప్రసంగించాలని ఫోరం కోరింది.

## మిర్చి ఎయిర్ పోర్ట్ రేడియో సర్వీసులు ప్రారంభం

హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (శంషాబాద్ విమానాశ్రయం)లో మిర్చి ఎయిర్ పోర్ట్ రేడియో సర్వీసులు ప్రారంభమయ్యాయి. దక్షిణ భారతదేశంలో తొలిసారిగా ప్యాసింజర్ ప్రైమ్ ప్రోగ్రామ్ కింద రేడియో సర్వీసులు GMR హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు లిమిటెడ్ ప్రారంభించింది.

## హైదరాబాద్‌లో అంతర్జాతీయ విత్తన సదస్సు

హైదరాబాద్‌లో అంతర్జాతీయ విత్తన సదస్సు 2019 సం||లో నిర్వహిస్తారు. ఈమేరకు విత్తన సదస్సు లోగో, కరదీపికలను తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరించింది. 2019 జూన్ 26 నుంచి జులై 3 వరకు జరగనున్న ఈ సదస్సులో 83 దేశాల నుంచి విత్తన పరిశోధన, ఉత్పత్తి, నాణ్యత మొదలగు రంగాలకు చెందిన 800 మంది ప్రతినిధులు పాల్గొంటారు.

## సీటి పోలీస్ టెక్నాలజీకి అంతర్జాతీయ అవార్డు

టెక్నాలజీ సంస్కరణలతో దూసుకుపోతున్న హైదరాబాద్ పోలీసులు మరో అంతర్జాతీయ అవార్డును దక్కించుకున్నారు. ఇప్పటికే రెండు అంతర్జాతీయ అవార్డులురాగా మరల "ఆసియా - 2018" ఎంబిలియంత్ అవార్డును దక్కించుకున్నారు.

# సెప్టెంబరు - 2018

## తెలంగాణకు 7 జాతీయ అవార్డులు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(MGNREGS)అమలులో మెరుగైన పనితీరు కనబరిచినందుకు తెలంగాణకు 7 జాతీయ అవార్డులు లభించాయి. ఈ అవార్డులను ఢిల్లీలో విజ్ఞాన్ భవన్‌లో అందజేస్తారు.

## తెలంగాణకు జాతీయ పురస్కారం

తెలంగాణకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ జాతీయ అవార్డు లభించింది. ఈమేరకు కేంద్రం ప్రకటించింది. శ్యామ్ ప్రసాద్ రూర్బన్ మిషన్ పథకం అమలులో తెలంగాణ మూడో స్థానంలో నిలిచింది. ఈ ప్రతిభకు అవార్డు అందజేశారు.

## తెలంగాణ అసెంబ్లీ రద్దు

తెలంగాణ తొలి శాసన సభ నిర్ణీత కాలవ్యవధి కంటే ముందుగానే ముగిసింది. తెలంగాణ అసెంబ్లీని 2018 సెప్టెంబరు 6వ తేదీన రద్దుచేసినట్లు గవర్నర్ తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో శాసనసభను రద్దు చేస్తున్నట్లు గవర్నరు తెలిపారు.

## హైదరాబాద్‌లో F-16 రెక్కల తయారీ

హైదరాబాద్‌లో F-16 ఫైటర్ జెట్‌ల రెక్కల తయారీని చేపట్టనున్నట్లు అమెరికాకు చెందిన రక్షణ, ఏరోస్పేస్ టెక్నాలజీ సంస్థ లాఖీడ్ మార్టిన్ వెల్లడించింది. అందువల్ల 2020 సంవత్సరం చివరి నుంచి హైదరాబాద్‌లో ఫైటర్ జెట్‌ల రెక్కల ఉత్పత్తి ప్రారంభం కానుంది.

## తెలంగాణలో కొత్త జోనల్ వ్యవస్థ

తెలంగాణలో కొత్త జోనల్ వ్యవస్థకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉత్తర్వులు జారీ చేశారు. దీనితో తెలంగాణ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్ - 2018 పేరిట కొత్త జోనల్ వ్యవస్థ అమలులోకి వచ్చింది. అమల్లోకి వచ్చిన ఈవిధానం ప్రకారం తెలంగాణలో 7 జోన్లు, 2 మల్టీ జోన్లు ఏర్పాటయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 6 జోన్లు ఉండగా రాష్ట్ర పునర్విభజన తర్వాత ఏపీకి 4, తెలంగాణకు 2 జోన్లు వచ్చాయి.

### ఆగస్టు - 2018

## తెలంగాణలో బాలిక ఆరోగ్య రక్ష పథకం

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణ కోసం చేపట్టిన బాలిక ఆరోగ్య రక్ష పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకానికి అయ్యే వ్యయం రూ. 100 కోట్లు.

## చెస్‌లో తెలంగాణ బాలుడికి జీఎం హోదా

తెలంగాణకు చెందిన చెస్ క్రీడాకారుడు అర్జున్ 14 సంవత్సరాలకే గ్రాండ్ మాస్టర్ హోదా సాధించాడు. అబుదాబిలో జరిగిన మాస్టర్స్ చెస్ టోర్నమెంట్‌లో అర్జున్ ఈ ఘనత దక్కించుకున్నాడు. అర్జున్‌తోపాటు కేరళకు చెందిన నిహాల్ సరీన్ కూడా ఇదే టోర్నమెంట్‌లో జీఎం హోదా సాధించాడు.

## తెలంగాణలో హైజీన్ కిట్లు పంపిణీ

తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల్లోని 5,90,980 మంది బాలికలకు హెల్త్ అండ్ హైజీన్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. జిల్లా పరిషత్ ప్రభుత్వ, మోడల్ స్కూళ్ళు, గురుకు, కేజీబివి పాఠశాలల్లోని బాలికలందరికి ఈ కిట్లు అందజేస్తారు.

## కథా రచయిత వేదగిరి కన్నుమూత

తెలంగాణలో ప్రముఖ కథా రచయిత, సీనియర్ పాత్రికేయుడు వేదగిరి రాంబాబు కన్నుమూశారు. ఈయన రాసిన 400కు పైగా కథానికలు ప్రచురితమయ్యాయి.

## CSR గోల్డ్ మెడల్

తెలంగాణలో కార్పోరేట్ సామాజిక బాధ్యతల నిర్వహణలో క్రియాశీల పాత్ర పోషించినందుకుగాను పవర్ గ్రిడ్ SRTS-1 బంగారు పతకాన్ని అందుకుంది. తెలుగు రాష్ట్రాల గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ నరసింహన్ ఈ అవార్డును అందజేశారు.

## కంటి వెలుగు పథకం ప్రారంభం

తెలంగాణలో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు రూపొందించిన కంటి వెలుగు పథకం ప్రారంభమైంది. ప్రభుత్వం ఈ పథకం కోసం 106 కోట్ల రూపాయలను కేటాయించింది.

## బర్రెల పంపిణీ

రైతులకు ఉపాంత ఆదాయాన్ని కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకం "బర్రెల పంపిణీ'ని ఆగస్టు (2018)లో వరంగల్ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో రైతులకు 50 శాతం సబ్సిడీతో బర్రెలను పంపిణీ చేశారు.

## సింగరేణి CMDకి ఉత్తమ సేవా అవార్డు

సింగరేణి చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ (CMD) శ్రీధర్‌కు తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ ఉత్తమ సేవా అవార్డు అందింది. ఈ అవార్డును గవర్నర్ నరసింహన్ అందజేస్తారు. సింగరేణి సంస్థ నిర్వహించిన సామాజిక కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేస్తారు.

## ఆపరేషన్ ముస్కాన్

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన ఆపరేషన్ ముస్కాన్ రాష్ట్రంలో అలజడి సృష్టిస్తుంది. బాలలపై లైంగిక వేధింపులు, భిక్షాటనతోపాటు ఇళ్ళల్లో పలురకాల పనులు చేయించడం, పిల్లలు అదృశ్యం వంటి చర్యల నిర్మూలనకు ఈ ఆపరేషన్ 'ముస్కాన్'ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది.

## నిర్మాత రాఘవ కన్నుమూత

ప్రముఖ సినీ నిర్మాత, ప్రతాప్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ అధినేత కె.రాఘవ హైదరాబాద్‌లో మరణించారు. ప్రతాప్ పేరు మీద నిర్మాణ సంస్థను స్థాపించి 30కి పైగా సినిమాలకు నిర్మాతగా వ్యవహరించారు.

## హైదరాబాద్‌లో బ్లాక్ చైన్ కాంగ్రెస్ సదస్సు

ఐటీ రంగంలో విప్లవాత్మక సంస్కరణలకు వేదికగా నిపుణులు పేర్కొంటున్న బ్లాక్ చైన్ టెక్నాలజీపై హైదరాబాద్‌లో రెండు రోజులపాటు అంతర్జాతీయ సదస్సు జరుగుతుంది. ప్రపంచ ప్రఖ్యాత పేరొందిన న్యూక్లస్ విజన్ సంస్థ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని నీతి ఆయోగ్ మద్దతులో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

## రైతు బంధు చెక్కుల గడువు 3 నెలలు పెంపు

తెలంగాణ రాష్ట్రంలో రైతు బంధు చెక్కులను నగదుగా మార్చుకోవడానికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. రైతుల కోసం ఈ గడువును మూడు నెలలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

## మిషన్ కాకతీయ ఫలితాలపై ఇక్రిశాట్ అధ్యయనం

తెలంగాణలో చేపట్టిన అయిదు దశల "మిషన్ కాకతీయ" ఫలితాలు, ప్రభావాలపై అంతర్జాతీయ సంస్థ ఇక్రిశాట్ అధ్యయనం చేయనుంది. ఈమేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇక్రిశాట్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో 2 సంవత్సరాల పాటు మిషన్ కాకతీయ ఫలితాలు-వాటి ప్రభావంపై ఇక్రిశాట్ అధ్యయనం చేసి ఆ నివేదికను ప్రభుత్వానికి అందజేయనుంది.

# జులై - 2018

## చెత్త ఉత్పత్తిలో హైదరాబాద్ అగ్రస్థానం

తలసరి చెత్త ఉత్పత్తిలో హైదరాబాద్ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. ఈ మేరకు మెట్రో నగరాల్లో రోజువారి తలసరి చెత్త ఉత్పత్తిపై నాగపూర్‌లోని నేషనల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరింగ్ రీసెర్చ్ (నీరి) చేసిన అధ్యయనంలో వెల్లడైంది. హైదరాబాద్‌లో రోజుకి ఒక వ్యక్తి 570 గ్రాముల చెత్తను ఉత్పత్తి చేస్తుండగా, బెంగుళూరులో 440 గ్రాములు, ఢిల్లీలో 410 గ్రాముల చెత్తను ఉత్పత్తి చేస్తున్నారు.

## వైద్య రంగంలో తెలంగాణకు 12వ ర్యాంకు

వైద్య ఆరోగ్య రంగంపై జాతీయస్థాయి నీతి ఆయోగ్ మొదటిసారిగా నిర్వహించిన బేస్‌లైన్ ర్యాంకింగ్ అండ్ రియల్ టైం సర్వేలో తెలంగాణ 12వ ర్యాంకు పొందింది. దేశంలో 101 జిల్లాల్లో నిర్వహించిన ఈ సర్వే వివరాలను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ వర్గాలు విశ్లేషించాయి. ఆరోగ్యం, పోషకాహారం, నవజాత శిశువుల ఆరోగ్యం, పిల్లల పెరుగుదల, మౌలిక సదుపాయాలు వంటి 12 అంశాలపై సర్వే చేశారు.

## సింగరేణి మొదటి స్థానం

తెలంగాణ రాష్ట్రంలో GST చెల్లింపులో సింగరేణి మొదటి స్థానంలో నిలిచింది. GST అమలులోకి వచ్చిన 2017 జులై 1 నుండి 2018 మార్చి నాటికి హైదరాబాద్ జోన్‌లో రూ. 2,100 కోట్లను చెల్లించి అవార్డు అందుకుంది.

## సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్

హైదరాబాద్‌లో సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్‌ను ప్రారంభించారు. దీనిని నిర్మించడానికి 1200 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని తెలిపారు.

## తెలంగాణలో గిరిబాల వికాస్ పథకం

తెలంగాణ రాష్ట్రంలో గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకై ఉద్దేశించిన గిరిజన వికాస్ పథకం ప్రారంభం అయింది. ఈ పథకం ద్వారా విద్యార్థుల సమస్యల్ని, అనారోగ్య సమస్యల్ని తొలి దశలోనే గుర్తించి పరిష్కరిస్తారు. ఈ పథకాన్ని ఏటూరి నాగారం పరిధిలో ప్రారంభించారు.

## నీతి ఆయోగ్‌తో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం

తెలంగాణ ప్రభుత్వం, నీతి ఆయోగ్‌ల మధ్య IT ఆధారిత బ్లాక్‌చైన్, ఇతర నూతన సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారం కోసం అవగాహన ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ఢిల్లీలో జరిగింది.

## హైదరాబాద్‌లో ప్లాస్టిక్‌పై అంతర్జాతీయ ప్రదర్శన

ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీలో వచ్చిన అధునాతన సాంకేతికత, యంత్రాల అంతర్జాతీయ ప్రదర్శన 2018 ఆగస్టు 3 నుండి 6వ తేదీ వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరగనుంది. ఐప్లెక్స్ 2018 పేరుతో జరుగనున్న ఈ 9వ అంతర్జాతీయ ప్రదర్శనకు ఆరు దేశాలకు చెందిన 350 పైగా యంత్రాల తయారీదార్లు హాజరుకానున్నారు.

## TSRTCకి 3 పురస్కారాలు

అశోక్ లేలాండ్, అభి బస్ సంస్థలు ఏటా అందించే ఇండియా బస్ అవార్డుల్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు 3 పురస్కారాలు దక్కాయి. ప్రయాణీకులకు మెరుగైన సేవలందించినందుకుగాను 2018 సంవత్సరానికి నాయకత్వ పురస్కారం అందింది.

## సికింద్రాబాద్ స్టేషన్‌కు మూడో స్థానం

రైల్వే స్టేషన్ల సుందరీకరణలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు మూడో స్థానం దక్కింది. మధ్య రైల్వేలోని బల్లార్షా, చంద్రపూర్ స్టేషన్లకు తొలిస్థానం దక్కింది. సికింద్రాబాద్ స్టేషన్‌కు నకాసి పెయింటింగ్స్‌తో సుందరీకరించిన కళాకారులకు కేంద్ర మంత్రి రూ. 3 లక్షల చెక్కును అందజేశారు. దేశవ్యాప్తంగా 52 స్టేషన్లు పోటీ పడగా AP నుండి 5, తెలంగాణ నుండి 3 స్టేషన్లు ఈ జాబితాలో కలవు.

## యాదాద్రి ఆలయానికి ISO గుర్తింపు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి మరో అరుదైన ఘనత దక్కింది. భక్తులకు సేవలు, సదుపాయాలు, పరిశుభ్రత, భద్రత వంటి అంశాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు కలిగిన ఆలయంగా ISO 9001:2015 సర్టిఫికెట్ పొందింది.

## హైదరాబాద్‌లో వరల్డ్ డిజైన్ సదస్సు

వరల్డ్ డిజైన్ అసెంబ్లీ 31వ అంతర్జాతీయ సదస్సును హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ఈమేరకు 2019 సంవత్సరంలో అక్టోబరులో నిర్వహించే ఈ సదస్సుకు హైదరాబాద్‌ను ఎంపిక చేసినట్లు వరల్డ్ డిజైన్ ఆర్గనైజేషన్ (WDO) వెల్లడించింది. హ్యూమనైజింగ్ డిజైన్ అనే ఇతివృత్తంతో 5 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

## హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ బ్లాక్ చైన్ కాంగ్రెస్

హైదరాబాద్ వేదికగా ఇంటర్నేషనల్ బ్లాక్ చైన్ కాంగ్రెసు 2018 ఆగస్టు 3, 4 తేదీలలో జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన న్యూక్లస్ విజన్ సంస్థ, నీతి ఆయోగ్‌తో కలిసి ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి.

### జూన్-2018

## ఉపాధి కూలి రూ. 205కు పెంపు

తెలంగాణలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిధిలో పనిచేసే కూలీల రేట్లను 197 రూపాయల నుండి 205 రూపాయలకు పెంచింది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి పెంచిన రేట్లు అమలులోకి వస్తాయి.

## టెక్ ఉద్యోగాల్లో హైదరాబాద్‌కు 4వ స్థానం

టెక్నాలజీ రంగంలో అత్యధిక ఉద్యోగావకాశాలున్న నగరంగా 4వ స్థానంలో హైదరాబాద్ ఉంది. మొదటి స్థానంలో బెంగుళూరు, తర్వాత రెండు స్థానాల్లో ఢిల్లీ-ఎన్‌సిఆర్, పూణె నగరాలు కలవు అని జాబ్ పోర్టల్ ఇండీడ్ నివేదిక వెల్లడించింది.

## జెమ్స్ అవార్డు

తెలంగాణ రాష్ట్రంలో సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ అర్హులైన పేదలందరికి సకాలంలో రేషన్ అందిస్తున్న తెలంగాణ పౌర సరఫరాల శాఖకు ప్రతిష్ఠాత్మకమైన జెమ్స్ అవార్డు దక్కింది. ఈ అవార్డును 2018 సంవత్సరానికి అందజేశారు.

## విమానాశ్రయంలో అత్యవసర వైద్యం

గుండెపోటు బాధితులకు అవసరమయ్యే అత్యవసర వైద్య సేవలను శంషాబాద్ విమానాశ్రయంలో ప్రారంభించారు. ఈ సేవలు 2018 జూన్ 15వ తేదీ నుండి అమలులోకి వస్తాయి. ఈ వైద్యం కోసం విమానాశ్రయంలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## కోదండరామయ్య మృతి

రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ కోదండరామయ్య హైదరాబాదులో మరణించారు. ఈయన 1982 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా ఎంపికయినారు. అర్థ విజ్ఞాన ట్రస్ట్ అనే పబ్లిషింగ్ సంస్థకు వ్యవస్థాపక ఛైర్మన్‌గా కోదండరామయ్య బాధ్యతలు స్వీకరించారు.

## సర్పంచ్ ఎన్నికల ఖర్చు 2.5 లక్షలు

తెలంగాణ రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికలలో అభ్యర్థుల ప్రచార వ్యయ పరిమితిని భారీగా పెంచారు. సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల ప్రచార వ్యయ పరిమితిని ఖరారు చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. 5 వేల జనాభాకన్నా ఎక్కువ ఉన్న గ్రామాల్లో సర్పంచ్‌కి ఎనిక్నకల ఖర్చు 2.5 లక్షలు. 5 వేల కన్నా తక్కువ ఉంటే 1.50 వేలు గా ఎన్నికల సంఘం నిర్ణయించింది.

## నేరెళ్ల వేణుమాధవ్ అస్తమయం

తన గొంతులో వెయ్యి గొంతుకలను పలికించడం ద్వారా మిమిక్రీ కళను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళిన కళాకారుడు, తెలంగాణ ముద్దుబిడ్డ పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ అస్తమించారు. ఈయనకు యుఎన్ఓలో ప్రపంచ ప్రముఖుల గొంతుకల అనుకరణతో విశ్వ గుర్తింపు వచ్చింది.

## తెలంగాణ వ్యవసాయ శాఖకు అగ్రి అవార్డు

తెలంగాణ వ్యవసాయ శాఖకు అగ్రి-2018 అవార్డును ఇండియా టుడే సంస్థ ప్రకటించింది. వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, తీసుకుంటున్న చర్యలకు ఈ అవార్డు లభించింది.

## ది బెస్ట్ వెరిఫికేషన్ అవార్డు

పాస్ పోర్టు వెరిఫికేషన్ ప్రక్రియను నాలుగు రోజుల్లో పూర్తి చేస్తున్నందుకు తెలంగాణ పోలీస్ శాఖకు ది బెస్ట్ వెరిఫికేషన్ 2017-18 సంవత్సరానికి ఈ అవార్డును కేంద్ర విదేశాంగ శాఖ ప్రకటించింది. దీనితో వరుసగా మూడోసారి పోలీస్ శాఖ ఈ అవార్డును అందుకుంది.

## జాతీయ మహిళా సలహాదారు

జాతీయ మహిళా కమీషన్ సలహాదారుగా తెలంగాణ మహిళా కమీషన్ చైర్‌పర్సన్ త్రిపురాన వెంకటరత్నం నియమితులయ్యారు. 2018 జూన్ నెల నుండి ఆమె పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## తెలంగాణ దేశంలోనే అగ్రస్థానం

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక కొంత కాలానికి అభివృద్ధి పథం పట్టింది. రాష్ట్రం ఏర్పడిన నాలుగు సంవత్సరాలలో సగటు 17.2 శాతం వృద్ధి రేటును సాధించింది. కాగ్ రిపోర్టు ప్రకారం 28 రాష్ట్రాల కన్నా తెలంగాణ ముందు వుంది అని సర్వేలో తెలింది. తర్వాత స్థానాల్లో హర్యానా, మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమబెంగాల్ ఉన్నాయి.

## అఖిల బారత వేలిముద్రల సంస్థ సమావేశం

అఖిల భారత వేలిముద్రల సంస్థ 19వ జాతీయ సమావేశం 2018 జూన్ నెలలో హైదరాబాద్‌లో జరిగింది. ఈ సమావేశం రెండు రోజులపాటు జరిగింది. ఈ సమావేశంలో కంపెడియమ్ ఆఫ్ ఫింగర్ ప్రింట్ ఎక్విప్‌మెంట్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

### మే-2018

## వాయుసేన మాజీ అధిపతి లతీఫ్ కన్నుమూత

భారత వాయుసేన మాజీ అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఇద్రిస్ హసన్ లతీఫ్ హైదరాబాద్‌లో కన్నుమూశారు. 1971 సంవత్సరంలో జరిగిన యుద్ధంలో లతీఫ్ కీలకపాత్ర పోషించారు.

## వాటర్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ

రాష్ట్ర నీటి పారుదల మాజీ సలహాదారు ఆర్.విద్యాసాగర్ రావును వాటర్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అంటారు. డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు విద్యాసాగర్ రావు పేరు పెట్టారు. విద్యాసాగర్ రావు రాసిన పుస్తకం నీళ్లు - నిజాలు.

## హెచ్.సి.యు. ప్రొఫెసర్‌కు విజిటర్స్ అవార్డు

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (హెచ్.సి.యు) కి చెందిన ప్రొఫెసర్ ప్రమోద్ కే నాయర్ రాష్ట్రపతి ప్రధానం చేసే విజిటర్స్ అవార్డు అందుకున్నారు. ఆర్ట్స్, సాంఘికశాస్త్రంలో పరిశోధకులకు ఈ అవార్డులను ప్రధానం చేస్తారు.

## హైదరాబాద్‌లో మిడ్ మార్క్ ఎక్స్‌పీరియెన్స్ కేంద్రం

ఆసుపత్రులు, ఆరోగ్య పరీక్ష కేంద్రాలకు అవసరం అయిన ఫర్నీచర్‌ను ఉత్పత్తి చేసే మిడ్ మార్క్ (ఇండియా) తన ఉత్పత్తుల ప్రదర్శన కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది. తమ అధీకృత డీలర్ సీతా సర్జికల్స్‌తో కలిపి దీన్ని ప్రారంభించారు.

## రూపేశ్ రెడ్డికి అబ్దుల్ కలాం అవార్డు

రాజన్న సిరిసిల్ల జిల్లా బండపల్లికి చెందిన తెలంగాణ రాష్ట్ర డెన్మార్క్ కో-ఆర్డినేటర్ గడ్డం రూపేశ్ రెడ్డికి ఏపీజే అబ్దుల్ కలాం-2018 అవార్డు ప్రకటించారు.

## ధర్మరాజుపల్లీలో రైతు బంధు పథకం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018 మే 10వ తేదీన రైతు బంధు పథకాన్ని కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామం నుంచి ప్రారంబించనున్నారు. సీఎం కేసీఆర్ ఈ గ్రామ రైతులకు మొదట పట్టాదారు పుస్తకాలను, పెట్టుబడి సాయం చెక్‌లను అందించనున్నారు.

## హైదరాబాద్‌లో బ్లూ సఫైర్ పరిశోధనా కేంద్రం

హైదరాబాద్‌కు చెందిన సైబర్ సెక్యూరిటీ కంపెనీ బ్లూ సఫైర్ హైదరాబాద్‌లో అడ్వాన్స్‌డ్ డైట్ రీసెర్చ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. మాల్‌వేర్ సైబరు దాడలపై ఈ కేంద్రంలో నిరంతరం పరిశోధనలు జరుగుతాయి.

## నేషనల్ టెక్నాలజీ అవార్డు

హైదరాబాద్‌లోని ప్రముఖ బయో ఫార్మాస్యూటికల్స్ సంస్థ భారత బయోటెక్ ఉత్పత్తి చేస్తున్న రోటా వాక్ వ్యాక్సిన్‌కు నేషనల్ టెక్నాలజీ అవార్డు వచ్చింది. అతిసార వ్యాధి నియంత్రణ లక్ష్యంగా ఈ రోటావాక్ వ్యాక్సిన్‌ను బయోటెక్ తయారు చేసింది.

## హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ యాక్సిల్ 2018

మైక్రోసాఫ్ట్ అకాడమి యాక్సిలరేటరు కార్యక్రమం క్రింద హైదరాబాద్‌లోని అభివృద్ధి కేంద్రంలో యాక్సిల్ 2018 ను మైక్రోసాఫ్ట్ ఇండియా నిర్వహించింది.

## ముంబాయిలో BARC ఎగ్జిబిషన్

డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటమిక్ ఎనర్జీ (BARC)లో ఎగ్జిబిషన్‌ను నిర్వహించినది. ఈ ఎగ్జిబిషన్‌కు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ హాజరు అయినారు.

## కర్ణాటక ముఖ్యమంత్రిగా యడ్యూరప్ప

బూగనకరె సిద్ధలింగప్ప యడ్యూరప్ప కర్ణాటక 23వ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈయన ఇప్పటికి కర్ణాటకకు 3 సార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. భాజపా తరపున ఈయన పదవీ బాధ్యతలు చేపట్టారు.

## హైదరాబాద్‌లో సైబర్‌సెక్యూరిటీ

సైబర్ సెక్యూరిటీ విషయంలో తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది., నెదర్లాండ్స్ హేగ్ డెల్టా సంస్థతో ఒప్పందం ద్వారా సైబర్ సెక్యూరిటీ క్లస్టర్‌ను ఏర్పాటు చేసింది.

## భాగ్యరెడ్డి వర్మ 130వ జయంతి

హైదరాబాద్ కేంద్రంగా దళిత ఉద్యమానికి దారులేసిన తెలంగాణ వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ 130వ జయంతిని జరిపారు. అప్పటి నుండి దళితులలో చైతన్యం పెరిగింది.

## తెలంగాణలో వరి ఉత్పత్తి

తెలంగాణలో ఈ రబీ సీజన్‌లో రికార్డు స్థాయిలో అత్యధికంగా వరి పంట దిగుబడి వచ్చింది. ఈ రబీ సీజన్‌లో 50 లక్షల వరిధాన్యం దిగుబడి లభించింది. పంట సాగు విస్తీర్ణం 8.79 లక్షల హెక్టార్లకు పెరగడం, ఉత్పాదకత కూడా హెక్టారుకి 3801 కిలోలుగా నమోదైంది.

### ఏప్రియల్-2018

## తెలంగాణలో ఎక్కడి నుండి అయిన రేషన్

తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడి నుండి అయిన ప్రజాపంపిణీ వ్యవస్థ లబ్దిదారులు నిత్యావసర సరకులు తీసుకునే సదుపాయాన్ని పౌరసరఫరాలశాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. టీ-రేషన్ యాప్ ద్వారా రేషన్ షాపుల వివరాలు అందుబాటులో ఉంటాయి.

## సికింద్రాబాద్ లో ఘన వ్యర్థాల శుద్ధి కేంద్రం

సికింద్రాబాద్ లో ఘన వ్యర్థాల శుద్ధి కేంద్రం ఏర్పాటుకు రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయాన్ని దక్షిణ మధ్య రైల్వే తెలియజేసింది.

## తెలంగాణ హోంమంత్రికి రామ్ మనోహర్ లోహియా పురస్కారం

డాక్టర్ రామ్ మనోహర్ లోహియా జీవిత సాఫల్య పురస్కారంను తెలంగాణ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డికి ప్రధానం చేయనున్నారు. ఈ పురస్కారాన్ని రామ్ మనోహర్ లోహియా 108వ జయంతి సందర్భంగా అందజేశారు.

## నటుడు చంద్రమౌళి కన్నుమూత

నటుడు చంద్రమౌళి హైదరాబాద్ లో కన్నుమూశారు. ఈయన ఆర్టిస్టుగా, సహానటుడిగా వందల చిత్రాల్లో కనిపించారు. ఈయన తొలి చిత్రం మోసగాడు తో ఈయన నటన ప్రారంభం అయింది.

## హైదరాబాద్ లో గ్రీన్ ప్రో సదస్సు

హైదరాబాద్ లో పర్యావరణహిత భవన నిర్మాణ ఉత్పత్తులకు సంబందించిన గ్రీన్ ప్రో సదస్సు 2018 ఏప్రియల్ 17,18 తేదీలలో జరుగుతుంది. భారత పరిశ్రమల సమాఖ్యకు చెందిన ఇండియన్ గ్రీన్ బిల్డింగ్స్ కౌన్సిల్, తెలంగాణ ప్రభుత్వం జిహెచ్ఎంసితో కలిసి ఈ సదస్సు నిర్వహిస్తున్నాయి.

## తెలంగాణలో 8 స్థానిక సంస్థలు సశక్తి కరణ్ పురస్కార్ కు ఎంపిక

తెలంగాణ రాష్ట్రంలో 8 స్థానిక సంస్థలకు దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయితీ సశక్తి కరణ్ పురస్కారాలకు ఎంపిక అయినాయి. జాతీయ పంచాయితీ దీవస్ సందర్భంగా ఏప్రియల్ 24న ఈ అవార్డులను ఏటా కేంద్రం అందజేస్తుంది.

## తెలంగాణ ఉపాధ్యాయ శిక్షణ కేంద్ర కమిటీ చైర్మన్ శ్రీహరి

తెలంగాణ రాష్ట్రంలో విద్యాప్రమాణాలు పెంచే దిశగా ఉపాధ్యాయ శిక్షణపై అధ్యయానానికి కేంద్రం ఒక కమిటీని నియమించింది. దీనికి చైర్మన్ గా తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిని నియమించింది.

## తెలంగాణ రాష్ట్రానికి ఇ-పురస్కార్

కేంద్ర పంచాయితీరాజ్ మంత్రిత్వశాఖ సూచించిన మేరకు పంచాయితీ సేవల వివరాలను డిజిటలైజేషన్ చేసి పంచాయితీల సాధికారిత సాధించడంలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉంది. దీనిని అభినందిస్తూ కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రానికి ఇ-పురస్కార్ అవార్డును ప్రకటించింది.

## జీహెచ్ ఎంసీ, జలమండలికి హడ్కో అవార్డు

తెలంగాణలో రికార్డు స్థాయిలో ప్రభుత్వం ఇంటింటికి, నల్లాల ద్వారా మంచినీటిని సరఫరా చేసిన జలమండలి అధికారుల శ్రమకు తగిన గౌరవం జలమండలి దక్కింది. అదే విధంగా హైదరాబాద్ మహా నగరవాసుల జీవన ప్రమాణాల మెరుగుకు నిరంతరం కృషి చేస్తున్న జీహెచ్ ఎంసీకి హడ్కో అవార్డు దక్కింది.

## తెలంగాణలో డబుల్ బెడ్ రూం ఇండ్లకు హడ్కో అవార్డు

తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ కు మరో అరుదైన గౌరవం దక్కింది. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణంలో మెరుగైన పనితీరును కనబరిచినందుకు కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ 2018 సంవత్సరానికి గాను హడ్కో అవార్డు దక్కింది.

## కరీంనగర్ కు జాతీయ ఎక్స్ లెన్సీ అవార్డు

దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన ప్రధానమంత్రి అవార్డు ఆఫ్ ఎక్స్ లెన్సీ అవార్డుకి కరీంనగర్ జిల్లా ఎంపికయింది.

## 100 మంది మహిళలకు లేడి లెజెండ్స్ అవార్డులు

వివిధ రంగాలలో ప్రత్యేకతను చాటుకుని, ఆయా రంగాలకే వన్నె తెచ్చిన 100 మంది మహిళలు లేడి లెజెండ్స్ అవార్డులు అందుకున్నారు. ఈ అవార్డులు ప్రధానం తెలంగాణ రాష్ట్రంలో జరిగింది.

## అజహర్ మక్సూసీకి యుద్ధ్‌వీర్ పురస్కారం

2018 సంవత్సరానికి ప్రతిష్టాత్మక యుద్ధ్‌వీర్ ఫౌండేషన్ స్మారక పురస్కారం హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ ఉస్మాన్ అజహర్ మాక్సూసీకి దక్కింది. ఉచితంగా అన్నదానం చేస్తూ పేదల ఆకలి తీరుస్తున్నందుకు ఆయనకు ఈ పురస్కారం లభించింది.

## హైదరాబాద్‌లో దక్కన్ డైలాగ్ సదస్సు

హైదరాబాద్‌లో 2018 మే 6వ తేదీన 2018 దక్కన్ డైలాగ్ సదస్సు జరుగుతుంది. ఈ సదస్సు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతుంది. ఎకనమిక్ డిప్లొయసీ ఫర్ డెవలప్‌మెంట్ అనే అంశంపై జరుగుతుంది.

## మార్చి - 2018

### తెలంగాణ RTCకి ప్రతిష్టాత్మక అవార్డులు

జాతీయస్థాయిలో ప్రతిష్ఠాత్మక అవార్డులు అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్స్ అండర్ టేకింగ్స్ వాహన ఉత్పాదకత, ఇంధన పొదుపు అవార్డులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కైవసం చేసుకుంది.

### తెలంగాణ పోలీసులకు 8 పతకాలు

చెన్నైలో జరుగుతున్న ఆల్ ఇండియా పోలీసు డ్యూటీ మీట్ లో తెలంగాణ పోలీసులు ఎనిమిది పతకాలను సాధించారు.

### తెలంగాణ సరిహద్దుల్లో భారీ ఎన్ కౌంటర్

తెలంగాణ - ఛత్తీస్ గఢ్ రాష్ట్ర సరిహద్దుల్లో జయశంకర్ భుపాలపల్లి జిల్లా వెంకటాపురం మండలం పూజరి కాంకేడ్ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో 10 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఒక గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మరణించారు.

### న్యాక్ కు ప్రతిష్ఠాత్మక విశ్వకర్మ అవార్డు

హైదరాబాద్ మాదాపూర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ కు మరో జాతీయ స్థాయి అవార్డు లభించింది. నిర్మాణ రంగంలో నైపుణ్యాభివృద్ధికి చేస్తున్న కృషికి విశ్వ కర్మ అవార్డు 2018 సంవత్సరానికి అందుకున్నారు.

### ఆబ్కారీ శాఖలో 25 మందికి అవార్డులు - తెలంగాణ

ఆబ్కారీ విధి నిర్వహణలో ప్రతిభా సామర్థ్యాలు కనబర్చిన మహిళా సిబ్బందిలో 25 మందిని అవార్డులకు ఎంపిక చేశారు. వీరికి 2018 మార్చి 8వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా అవార్డులను అందజేశారు.

### జయమ్మకు నారీ శక్తి పురస్కారం ప్రధానం

నారీ శక్తి పురస్కారాన్ని 2017 సంవత్సరానికి గానూ తెలంగాణ నుంచి జయమ్మ అందుకున్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కారించుకొని సమాజంలోని అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న మహిళలను గుర్తించి కేంద్రం నారీ శక్తి పురస్కారాలను ప్రధానం చేస్తుంది.

### తెలంగాణ విద్యాశాఖకు యునెస్కో అవార్డు

రాష్ట్రంలోని పాఠశాల విద్యాశాఖకు ఈ-లెర్నింగ్ లో యునెస్కో అవార్డు వచ్చింది. టాటా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్, యునెస్కో సంయుక్తంగా ఈ అవార్డును ప్రకటించాయి.

### వింగ్స్ ఇండియా 2018 - హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ బేగంపేట ఎయిర్ పోర్ట్ లో వింగ్స్ ఇండియా - 2018 ను ప్రారంభించింది. ఇది నాలుగు రోజుల పాటు జరుగుతుంది. దీనిని సివిల్ ఎవియేషన్ మినిస్ట్రీ, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ మరియు ఇండస్ట్రీలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

### వంకాయల సత్యనారాయణమూర్తి కన్నుమూత

సీనియర్ నటుడు వంకాయల సత్యనారాయణమూర్తి విశాఖపట్నంలో కన్నుమూశారు. ఈయన 184 చిత్రాలలో నటించారు. 1960 సంవత్సరంలో షూటింగ్ పోటీల్లో భారతదేశంలోనే మొదటి స్థానం పొందారు.

### గాయకుడు మోహన్ రాజు కన్నుమూత

ప్రముఖ తెలుగు సినీ గాయకుడు కొండబాబు కృష్ణ మోహన్ రాజు హైదరాబాద్ లో మరణించారు. 1960-70 దశకంలో తెలుగు సినిమాల్లో ఆయన పాటలు పాడారు.

### తెలంగాణ కల్యాణలక్ష్మి

కల్యాణలక్ష్మి పథకం కింద నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్ల పెళ్లికి అందజేస్తున్న సాయాన్ని తెలంగాణ ప్రభుత్వం పెంచింది. ఇప్పటి వరకు రూ.75,116గా ఉన్న మొత్తాన్ని 1,00,116 రూపాయలకు పెంచింది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పేరిట ప్రభుత్వం అందజేస్తుంది.

### శంషాబాద్ విమానాశ్రయంకు పదేళ్లు

శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమై 2018 మార్చి 23వ తేదీకి పదేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా పదో వార్షికోత్సవానికి ముఖ్య అతిధిగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు.

## CII, IWN తెలంగాణ ఛైర్ పర్సన్ గా శోభ

2018-19 సంవత్సరానికి CII,IWN తెలంగాణ ఛైర్ పర్సన్ గా MS శోభా దీక్షిత్, వైస్ ఛైర్ పర్సన్ గా నందిత సేథిని నియమించారు.

## స్కిల్ సాఫ్ట్ హైసియా CSR అవార్డు

ఆన్ లైన్ లెర్నింగ్, ప్లాట్ ఫామ్ స్కిల్, దీని అనుబంధ సంస్థ సమ్ టోటమ్ లకు హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఎంటర్ ప్రైజెస్ అసోసియేషన్ (HYSEA) 3వ వార్షిక కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అవార్డులు దాక్కాయి.

## నివాసయోగ్యమైన నగరాల్లో హైదరాబాద్ కు మొదటిస్థానం

దేశంలో నివాసయోగ్యమైన అత్యుత్తమ నగరాల్లో హైదరాబాద్ మొదటి స్థానంలో నిలిచింది. వరుసగా నాలుగో ఏడాదీ ఈ ఘనత సాధించింది. మెర్సర్ క్వాలిటీ ఆఫ్ లివింగ్ సర్వే 2018 ఈ విషయం వెల్లడైంది.

## అంటార్కిటికాలో పర్యటించిన హైదరాబాద్ యువతి

2018 ఫిబ్రవరి 22వ తేదీన హైదరాబాద్ కు చెందిన ప్రత్యూష సాహసోపేతమైన ప్రయాణం మొదలైంది. హైదరాబాద్ నుండి అర్జెంటీనా చేరాక భూమిపై చివరగా ఉండే ఉషుయియాకు చేరింది. అక్కడి నుండి నౌకలో సముద్రయానంలో అంటార్కిటికా చేరింది.

## హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ గ్యారేజీ

వినూత్నంగా ఆలోచించి సమస్యల పరిష్కారానికి ప్రయోగాలు చేసే విధంగా ఉద్యోగులను ప్రోత్సహించడానికి హైదరాబాద్ తో మైక్రో సాఫ్ట్ గ్యారేజీని ప్రారంభించారు. తరువాత బెంగుళూరులో ప్రారంభిస్తారు.

## అభ్యుదయేచ్ఛ జిల్లాల ర్యాంకులు ప్రకటించిన నీతి ఆయోగ్

దేశంలో అత్యంత వెనుకబడిన అభ్యుదయేచ్ఛ జిల్లాల ప్రగతి ప్రకారం నీతి ఆయోగ్ జిల్లాల ర్యాంకులు ప్రకటించింది. ఈ ర్యాంకులలో ఆంధ్రప్రదేశ్ నుండి విజయనగరం జిల్లాకు, మొదటిస్థానం లభించగా, తెలంగాణ రాష్ట్రం నుండి ఖమ్మం జిల్లాకు 10వ స్థానం లభించింది.

# ఆంధ్రప్రదేశ్ అంశాలు

## ఫిబ్రవరి - 2019

## APకి 7 జాతీయ జల పురస్కారాలు

ఆంధ్రప్రదేశ్‌కు 7 జాతీయ పురస్కారాలు లభించాయి. ఢిల్లీలో నిర్వహించిన జాతీయ జల పురస్కారాలు-2018 ప్రధానోత్సవంలో ఈ అవార్డులను అందజేశారు.

## విశాఖలో వరల్డ్ ఓషన్ సైన్స్ కాంగ్రెస్ ప్రారంభం

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో రెండో వరల్డ్ ఓషన్ సైన్సు కాంగ్రెస్ 2019 సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సుకు 20 దేశాల ప్రతినిధులు హాజరు అవుతారు.

## ఆయుష్మాన్ ఆంధ్రప్రదేశ్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ అమలులో ఆంధ్రప్రదేశ్‌కు ప్రథమ స్థానం దక్కింది. ఈ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా 10,252 ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో 1361 కేంద్రాల ఏర్పాటుతో AP తొలిస్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాలలో తమిళనాడు, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, కేరళలు ఉన్నాయి.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్సవంగా ఉయ్యాలవాడ వర్ధంతి

స్వాతంత్ర్య పోరాట యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని రాష్ట్ర ఉత్సవంగా ప్రభుత్వం నిర్వహించనుంది. ఉత్సవ నిర్వహణకు రూ. 17 లక్షలను ప్రభుత్వం విడుదల చేసింది.

## ఆహార బుట్ట పథకం

ITDAల పరిధిలోని గిరిజన కుటుంబాలకు పోషకాహారం అందించేందుకు ఆహార బుట్ట పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఏజెన్సీ పరిధిలోని దాదాపు 2 లక్షల పైచిలుకు తెల్లరేషన్ కార్డులున్న గిరిజన కుటుంబానికి ఒక బుట్ట చొప్పున రూ. 500 విలువైన ఆరు రకాల పోషకాల్ని ఉచితంగా ఇస్తారు.

## అమరావతిలో అంతర్జాతీయ సంతోష నగరాల సదస్సు

అమరావతిలో సంతోష నగరాల సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ సిటీస్ రూపొందించిన నివేదికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

## APలో అన్నదాత సుఖీభవ

AP ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ. 9000ల సహాయం చేసింది ఒకరైతు కుటుంబానికి 5 ఎకరాలలోపు భూమి ఉన్నవారికి ఈ సహాయం అందుతుంది. అయిదు ఎకరాలు దాటితే 10 వేల రూపాయల వరకు రైతు కుటుంబానికి ఇస్తారు. కేంద్ర ప్రభుత్వం రూ. 6,000 ఇస్తుంది. అయితే మొత్తం రైతు (సన్న, చిన్నకారు) కుటుంఅనికి రూ. 15,000ల వరకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందుతుంది.

## NTR వైద్య సేవకు రూ. 5 లక్షలకు పెంపు

NTR వైద్య సేవ కింద ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల నగదు రహిత వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతానికి NTR వైద్య సేవ కింద సం||కి 2.5 లక్షల రూపాయలు మాత్రమే ఉంది. పెంచిన నగదు 2019 ఏప్రిల్ 1 నుండి అమలులోకి వస్తుంది.

## ద్వారకా తిరుమల ఆలయానికి ISO గుర్తింపు

ఆంధ్రప్రదేశ్‌లో పశ్చిమ గోదావరి జిల్లా ద్వారక తిరుమల క్షేత్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి ISO (ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్) గుర్తింపు లభించింది. కార్యనిర్వహణ విధానం, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన తదితర అంశాల్లో ఉత్తమ ప్రమాణాలు పాటించినందుకు ఆలయానికి ISO గుర్తింపు దక్కింది.

## AP అదనపు ఎన్నికల అధికారిగా వివేక్

ఆంధ్రప్రదేశ్ అదనపు ప్రధాన ఎన్నికల అధికారిగా వివేప్ యాదవ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. AP ప్రధాన ఎన్నికల కమీషనర్‌గా గోపాలకృష్ణ ద్వివేది.

## APలో గిరిజనులకు 50 సం||లకే పింఛన్లు

సామాజిక భద్రత కింద గిరిజనులకు ఇచ్చే వృద్ధాప్య పింఛన్ల వయోపరిమితిని 65 సం||ల నుండి 50 సం||లకు తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వలన సుమారు 1 లక్ష మందికి ప్రయోజనం కలుగుతుంది.

## APసంతోష సూచీలో కృష్ణాకు అగ్రస్థానం (2018)

APలో అత్యంత సంతోషకర జిల్లాల జాబితాలో కృష్ణా జిల్లా అగ్రగామిగా నిలిచింది. ఈ సంతోష సూచీని UNO సుస్థిరాభివృద్ధి పరిష్కార వ్యవస్థను ఆధారంగా చేసుకొని దీన్ని చేపడుతుంది. కృష్ణా తర్వాతి జిల్లాలు వరుసగా విశాఖపట్నం, చిత్తూరు ఉన్నాయి. అట్టడుగున ఉన్న జిల్లాలు వరుసగా కడప, అనంతపురం, విజయనగరం.

## పోషణ అభియాన్‌లో APకి మొదటి స్థానం

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ అభియాన్ పథకం సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ఆంధ్రప్రదేశ్‌కు మొదటి స్థానం లభించంది. తరువాత స్థానాల్లో మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలు ఉన్నవి. ఈ పథకం అమలులో వివిధ రాష్ట్రాలు పనితీరును అంతర్జాతీయ ఆహార పరిశోధన సంస్థతో కలిసి పరిశీలించిన నీతి ఆయోగ్ మొదటి నివేదిక విడుదల చేసింది.

## APలో కాపులకు 5% రిజర్వేషన్

APలో కాపులకు 5% రిజర్వేషన్‌ను అమలు చేస్తు శాసనసభ బిల్లును ఆమోదించింది. అదేవిధంగా 1/3 వంతు మహిళలకు రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయించింది. మిగతా అయిదు శాతం రిజర్వేషన్లను మిగిలిన అగ్రకులాల వారికి కేటాయించారు. విద్య, ఉద్యోగ రంగాలలో ఈ రిజర్వేషన్‌ను అమలు చేస్తారు.

## పర్యావరణ పరిరక్షణలో AP ప్రథమ స్థానం

పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ స్కూల్ కార్యక్రమం అమలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రథమ స్థానం రావడం ఇది రెండవసారి.

## వెల్ బీయింగ్ సిటీ అవార్డుల్లో అమరావతి

కెనడాలోని మాంట్రియల్‌కి చెందిన న్యూసిటీస్ సంస్థ నిర్వహిస్తున్న వెల్ బీయింగ్ అవార్డులలో షికాగోకు రెండవ స్థానం లభించగా, ఆంధ్రప్రదేశ్ అమరావతికి మొదటి స్థానం లభించింది. తర్వాతి స్థానాల్లో జాబ్‌జనా (స్లొవేనియా), పూణే (భారత్) లు ఉన్నాయి. న్యూసిటీస్ సంస్థ మొదటిసారిగా ఈ పోటీలు నిర్వహించింది.

## సిలికాన్ నగరంగా తిరుపతి

తిరుపతి సమీపంలోని ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీ కేంద్రాలన్నింటిని కలిపి 'సిలికాన్ నగరం'గా గుర్తించామని ప్రభుత్వం ప్రకటించింది. ఇక నుండి నెల్లూరు - తిరుపతి -చైన్నై కారిడార్‌ను సిలికాన్ కారిడార్‌గా పిలవాలని పేర్కొన్నది.

## చిత్తూరులో ITDR కేంద్రం ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ అండ్ ట్రాఫిక్ రీసెర్చ్ (ITDR) కేంద్ర ఏర్పాటు చేసింది. ITDR కేంద్రం ఏర్పాటుకు తిరపతి - చెన్నై జాతీయ రహదారిపై 15 ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.

### జనవరి - 2019

## ఆదరణ పథకం రాయితీ పెంపు

ఆదరణ పథకంలో భాగంగా లబ్దిదారులకు ఇచ్చే రాయితిని 70% నుండి 90% పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యూనిట్ వ్యయంలో లబ్దితారు 10 శాతం భరిస్తే సరిపోతుంది.

## ఫ్లెమింగో ఫెస్టివల్ 2019

ఫ్లెమింగో ఫెస్టివల్ 2019 శ్రీ పోట్టి శ్రీరాములు జిల్లా సూరుళపేటలో జరిగింది. పులికాట్ సరస్సును కేంద్రంగా చేసుకుని ఈ ఉత్సవాలు ప్రారంభం అయినాయి. ఈ ఉత్సవాలు మూడు రోజులు జరిగాయి.

## టైమ్స్ ర్యాంకింగ్స్‌లో ANUకి స్తానం

ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థల్లో విద్య, పరిశోధన, బోధనా ప్రమాణాలను అధ్యయనం చేసి ర్యాంకులను జారీ చేసే టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ సంస్థ ఇటీవల విడుదల చేసిన ర్యాంకుల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి స్తానం లభించిందని ANU అధికారులు తెలియజేశారు. ఏఎస్‌యు 201 నుండి 250 ర్యాంకుల కేటగిరిలో ఉండగా వాటి తర్వాత ఎస్.వి.యూనివర్శిటీ, ఆంధ్రయూనివర్శిటీలు ఉన్నాయి.

## బడికిరాని బాలికలకు సభల పథకం

AP రాష్ట్రంలో బడికి వెళ్లకుండా ఉన్న 11 - 14 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న బాలికల్లో పోషాకాహార లోపం తలెత్తకుండా "సభల" పథకం కింద ప్రభుత్వం అనుభంధ పోషకాహారాన్ని అందించనుంది. ప్రభుత్వం ఇవ్వనున్న పోషాకాహారం నెలకు కోడిగుడ్లు 16, బియ్యం/ జొన్నలు/బజార/ రాగి 3 కి//లో కందిపప్పు/ పెసరపప్పు 1 కి//లో నూనె అరకిలో ఉన్నాయి.

## విశాఖపట్నంలో డేటా పార్క్ ఏర్పాటు

విశాఖపట్నంలో పర్యావరణ హిత డేటా పార్క్, సోలార్ పార్క్‌లను ఏర్పాటు చేయనున్నట్లు అదానీ గ్రూప్ తెలిపింది. ఈ మేరకు AP ITశాఖతో అదానీ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పార్క్‌ను 500 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## APలో వృద్దాప్య, వితంతు ఫించను పెంపు

వివిధ వర్గాలకు NTR భరోసా పేరుతో ఇస్తున్న సామాజిక భద్రత ఫించన్ల మొత్తాన్ని రూ. 2000కు 2019 ఫిబ్రవరి నుండి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఫించను వృద్దాప్య వితంతువులకు వర్తిసుంది. 2014 సం// 200 రూ. ఉండేది. దానిని 1000 రూ పెంచారు దివ్యాంగులకు హిజ్రాలకు రూ. 1500 చేసింది. 2017 నుండి డయలసిస్ రోగులకు రూ 2500 చోప్పున ఫించన్ అందిస్తుంది.

## AP ప్రభుత్వ సలహదారుడిగా దామోదరం

శ్రీ వెంకటేశ్వర విశ్వావిద్యాలయం మాజీ ఉపకులపతి ఆవుల దామోదరం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. ఈయన ఇ - ప్రగతి, రియల టైమ్ గవర్నెన్స్ సోసైటిని బలోపేతం చేసేందుకు దామోదరం సలహాలు అందిస్తారని తెలిపారు.

## కాకినాడ సెజ్‌లో పెట్రోకెమికల్ ప్రాజెక్టు ఏర్పాటు

తూర్పుగోదావరి జిల్లా కాకినాడ, GMR గ్రుపునకు చెందిన కాకినాడ సెజ్‌లో పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఈమేరకు TGV గ్రూపు సంస్థ అయిన హల్దియా పెట్రోకెమికల్స్ లిమిటెడ్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కాంప్లెక్స్ వల్ల 60 వేలకోట్ల రూపాయల పెట్టుబడులు, వేల సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయి.

## సులభతర వాణిజ్యంలో APకి మొదటి స్థానం

సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందని సింగపూర్ జాతీయ విశ్వవిదామలయం వెల్లడించింది. ఈమేరకు యూనివర్సిటీకి చెందిన ఆసియా కాంపిటీటివ్ ఇనిస్టిట్యూట్ (ACI) కో-డైరెక్టర్ టాన్ ఖీజయప్ ఒక జాబితాను విడుదల చేశారు. ఈ జాబితా ప్రకారం సులభతర వాణిజ్యంలో AP మొదటి స్థానంలో ఉండగా మహారష్ట్ర, ఢిల్లీలు రెండు మూడు స్థానాల్లో ఉన్నవి.

## 13 కొత్త వంగడాల రూపకల్పన

గుంటూరులోని ఆచార్య N.G.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు 13 కొత్త వంగడాలను రూపొందించారు. ఈ వంగడాలలో ఆంధ్రప్రదేశ్ రైతులకు అనుకూలమైనవి 9 రకాలు, దేశవ్యాప్తంగా అన్నదాతలకు ఉపయోగపడేవి 4 రకాలు ఉన్నాయి.

## ఏపీలో తల్లి సురక్ష పథకం ప్రారంభం

ఆంధ్రప్రదేశ్‌లో తల్లి సురక్ష పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిలో 2018 డిసెంబరులో ప్రారంభించారు. అలాగే AP-108 మొబైల్ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా సహజ ప్రసవానికి రూ. 8,000, సిజేరియన్‌కు రూ. 14,500లు అందిస్తారు. ఇందుకోసం ప్రభుత్వం రూ. 500 కోట్ల వ్యయాన్ని భరించనుంది.

## డిసెంబరు - 2018

## ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రారంభం

ఉమ్మడి హైకోర్టును ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య రెండుగా విభజిస్తూ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆదేశాలు జారీ చేశారు. 2019 జనవరి 1 నుండి అమరావతి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కార్యకలాపాలు ప్రారంభిస్తుందని ఇందులో స్పష్టం చేశారు. ఉమ్మడి హైకోర్టుకు మంజూరు చేసిన మొత్తం న్యా.యమూర్తుల సంఖ్య 61 అందులో APకి 37, తెలంగాణకు 24 మందిని విభజించారు. అయితే ప్రస్తుతం 27 మంది ఉండటం వల్లన APకి 14, తెలంగాణకు 10 మంది సిట్టింగ్ జడ్జీల కేటాయింపు జరిగింది.

## CHC ర్యాంకుల్లో కడప ప్రథమం

పనితీరు, సౌకర్యాల ఆధారంగా సామాజిక ఆరోగ్య కేంద్రాల ర్యాంకులను (CHC) కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ర్యాంకుల్లో కడప జిల్లాకు మొదటి స్థానం దక్కింది. రెండు, మూడు స్థానాల్లో విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలు ఉండగా, చివరి స్థానంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉంది.

## విశాఖలో అఖిల భారత డ్వాక్రా బజార్

విశాఖలోని AU ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో అఖిల భారత డ్వాక్రా బజార్ - 2018 ను ప్రారంభించారు. దీనిలో 13 జిల్లాల నుండి మహిళ ప్రతినిధులు, 350 మహిళ గ్రూపులు పాల్గొంటాయి.

## కోస్తా ఆంధ్రలో పెథాయ్ తుఫాన్

ఆంధ్రప్రదేశ్‌ను భయపెడుతున్న తుఫాన్ పెథాయ్. పెథాయ్ అంటే థాయిలాండ్ భాషలో గింజ అని అర్ధం కనీసం 61 కి//మి// వేగం గాలులతో కూడిన తుఫాను సంభవించినపుడు పేరు పెట్టడం సాంప్రదాయంగా వస్తుంది. ఉత్తర హిందూ మహాసముద్రంలో సంభవించే తుఫానులకు పేర్లు పెట్టడం 2004 సం// లో ప్రారంభం అయింది.

## అమరావతిలో NTR కాంస్య విగ్రహం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నీరుకొండలోని ఎత్తైన కొండపై ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నటుడు నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. 32 మీటర్ల ఎత్తైన నిర్మించే భవనంపై 60 మీటర్ల ఎత్తైన NTR కాంస్య విగ్రహన్ని నిర్మించనున్నారు.

## ANUలో దస్సాల్ట్ సెంటర్ ప్రారంభం

గుంటూరు సమీపంలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ANU)లో దస్సాల్ట్ సంస్థ ఏర్పాటు చేసిన త్రీడీ యానిమేషన్ మాస్టర్ సెంటర్ ప్రారంభం అయింది. ఈ సెంటర్ ద్వారా పలు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తారు.

## పంటకుంటల తవ్వకంలో ఆంధ్రప్రదేశ్ నెంబరు 1

జలసంరక్షణ చర్యలు చేపట్టడంలో AP సత్తా చాటింది. గ్రామీణ ఉపాధీ హామి చట్టంలో భాగంగా పంటకుంటల త్రవ్వకంలో ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో ఉన్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ వెల్లడించింది. జిల్లాలవారిగా చూస్తే జాతీయ స్థాయిలో చిత్తూరు జిల్లా ప్రథమస్థానంలో ఉంది. మొదటి పది స్థానాల్లో APకి చెందిన ఎనిమిది జిల్లాలు కలవు.

## APలో సన్నీ ఆప్టికల్ టెక్నాలజీస్ పెట్టుబడులు

ఆంధ్రప్రదేశ్‌లో చైనాకు చెందిన బహుళజాతి సంస్థ, ఎలక్ట్రానిక్స్ దిగ్గజం సన్నీ ఆప్టికల్ టెక్నాలజీస్ రూ. 500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. 200 ఎకరాలలో ఏర్పాటు చేయడంకోసం ఈ ఒప్పందం కుదుర్చుకుంది.

## ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖకు 3 పురస్కారాలు

సుస్థిర విద్యుత్ రంగంలో భారీ పెట్టుబడులకు అనుకూలం, మౌలిక సౌకర్యాల కల్పనలో ఉత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ పురస్కారం సాధించింది. విద్యుత్ ఉత్పత్తిలో దేశంలోనే ఉత్తమ పనితీరుతో AP జెన్‌కో అవార్డును కైవసం చేసుకుంది.

## యోగ ముద్రలో ఆర్చరీ కోచ్ చెరుకూరి

యోగ ముద్ర విన్యాసం చేయడం ద్వారా ఓల్గా అర్చరీ అకాడమీ కోచ్ చెరుకూరి సత్యనారాయణ ( జై ఆంధ్రసత్రం) ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్, ఎషియా బుక్ ఆఫ్ రికార్డు, వరల్డ్ యునియస్ బుక్స్‌లో చోటు సంపాదించుకున్నాడు. విజయవాడలోని ఓల్గా ఆర్చరీ ఆకాడమీలో సత్యనారాయణ యోగ ముద్ర కూడిన 4 రకాల హస్త కదలికల విన్యాసాలు చేసి రికార్డు సృష్టించారు.

## నవంబరు - 2018

## అమరావతిలో ఎయిర్ షో ప్రారంభం

ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణాతీరం పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న అమరావతి ఎయిర్ షో 2018 నవంబరు 23న ప్రారంభం అయింది. ఈ ఎయిర్ షో మూడు రోజులపాటు జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని యునైటెడ్ కింగ్‌డమ్ (UK)కు చెందిన గ్లోబల్ స్టోర్స్ ఏరోబాటిక్ టీమ్ నిర్వహిస్తుంది.

## ఉద్యోగార్థ నైపుణ్యంలో ఆంధ్రప్రదేశ్ నెం.1

ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక ఉద్యోగార్థ నైపుణ్యాలు ఉన్న మానవ వనరులు కలిగిన రాష్ట్రాలలో మొదటి స్థానంలో నిలిచింది. పని చేయడానికి అత్యంత అనుకులం అయిన వాతావరణం ఉన్న రాష్ట్రాల కేటగిరిలో AP మొదటి స్థానంలో ఉంది. ఇండియా స్కిల్స్ రిపోర్ట్ (2019) ప్రకారం AP రెండవసారి అగ్రస్థానంలో నిలిచింది. 2016, 2018, 2019 సం//రాలలో AP మొదటి స్థానంలో నిలిచింది. 2017 సం// రెండవ స్థానంలో ఉంది. తెలంగాణ రాష్ట్రం ఎనిమిదవ స్థానంలో ఉంది.

## దేశంలోనే అతిపెద్ద తెలుగు తల్లి విగ్రహం

దేశంలోనే అతిపెద్ద తెలుగు తల్లి విగ్రహంను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రారంభించారు. 27 అడుగుల ఎత్తైన ఈ విగ్రహాన్ని కృష్ణాజిల్లా కోడూరు మండలం ఉల్లిపాలెం ఆవిష్కారించారు

## మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభం

మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్ IT, పంచాయతీ మంత్రిత్వశాఖ మంత్రి ప్రారంభించారు. అదే విధంగా మేక్ ఇన్ ఏపి వెబ్ సైట్ పోర్టర్‌ను ఆవిష్కరించారు. దీని అభివృద్ధికి ప్రభుత్వం రూ. 100 కోట్లను కేటాయించింది.

## భూధార్ కార్యక్రమం ప్రారంభం

రాష్ట్రంలోని ప్రతి భూభాగం, సిరాస్తికి విశిష్ట సంఖ్య (11 అంకెలతో) అందించే భూధార్ కార్యక్రమంను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీని సంభంధించిన "భూసేవ" పోర్టల్‌ను ఆవిష్కరించారు. వేలి ముద్రలు కనుపాపలు ఆధారంగా చేసినట్లు ప్రకటించారు.

## శ్రీసిటిలో క్రియా విశ్వవిద్యాలయం ప్రారంభం

చిత్తూరు జిల్లా శ్రీసిటిలో ఏర్పాటు చేసిన క్రియా విశ్వవిద్యాలయాన్ని ఉపరాష్ట్రపతి ప్రారంభించారు. ఆర్థిక, వ్యాపారవేత్తల సహకారంతో నాణ్యమైన విద్యను అందించడానికి క్రియా విశ్వవిద్యాలయంను ఏర్పాటు చేశారు.

## పవర్ బోట్ ప్రపంచ చాంపియన్ షిప్ ప్రారంభం

5వ పవర్ బోట్ ప్రపంచ చాంపియన్ షిప్ పోటీలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రారంభించారు. విజయవాడ వద్ద కృష్ణానదిలో భవానీ ఘాట్ వద్ద ఈ బోట్ రేసును నిర్వహిస్తారు. ఈ బోట్ రేసు నిర్వహించే ప్రాంతాన్ని NTR సాగర్ అమరావతిగా నామకరణం చేశారు.

## సుజల స్రవంతి ప్రాజెక్టు శంకుస్థాపన

APలో విశాఖపట్నం జిల్లా చోడవరంలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఫేజ్ - వన్ ప్రాజెక్టుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. 2019 సంవత్సరంలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకాలను పూర్తిచేస్తారు

## APకి కొత్త అధికారిక చిహ్నం

ఆంధ్రప్రదేశ్‌కు కొత్త అధికారిక చిహ్నంను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ చిహ్నాన్ని మల్టీకలర్, నీలం, నలుపు తెలుపు రంగుల్లో ఖరారు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వినియోగించిన అధికారిక చిహ్నంలో పలు మార్పులు చేసి అమరావతి శిల్పకళ స్ఫూర్తితో దీన్ని తీర్చిదిద్దారు.

## APలో మంత్రివర్గం విస్తరణ

APలో మంత్రి వర్గాన్ని విస్తరించారు. కొత్తగా NMD మహ్మద్ ఫరూక్, కిడారి శ్రావణ్ కుమార్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రితో కలిపి మంత్రుల సంఖ్య 26కి చేరింది.

## APలో యువత కోసం ఉపాధి కల్పన మిషన్

ఉద్యోగాల కల్పనకు ఆంధ్రప్రదేశ్ ఎంప్లాయిమెంట్ మిషన్ పేరుతో ఒక ప్రత్యేక ప్రాజెక్టును చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రాజెక్టును చేపడుతుంది.

## AP సైన్సు కాంగ్రెస్

4వ AP సైన్సు కాంగ్రెస్ - 2018 YSR కడప జిల్లా యోగి వేమన విశ్వవిద్యాలయంలో ప్రారంభం అయింది. 3 రోజులపాటు జరిగింది. 2019వ సంవత్సరంలో జరిగే 5వ AP సైన్సు కాంగ్రెస్ శ్రీకాకుళంలో B.R.అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

## విజయనగరంలో గిరిజన యూనివర్సిటీ

AP లోని విజయనగరం జిల్లా డిల్లీలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ మేరకు మొదటి విడతలో రూ 420 కోట్ల విడుదల చేసినట్లు మంత్రివర్గం తెలిపింది.

## కడపలో ఉక్కుగారం ఏర్పాటు

YSR జిల్లా కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ మేరకు రాయలసీమ స్టీల్ కార్పోరేషన్ లిమిటెడ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం 12,000 కోట్లు.

## క్షయ నివారణలో ఆంధ్రప్రదేశ్‌కు ఉత్తమ పురస్కారం

క్షయ నివారణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉత్తమ పనితీరు పురస్కారం లభించింది. ఈమేరకు అసోంలోని కజిరంగలో ఉత్తమ విధానాలు ఆవిష్కరణలపై 2018 నవంబరు 2వ తేదీన జరిగిన వార్షిక సదస్సులో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ఈ పురస్కారాన్ని అందజేశారు.

## APలో వాహనాలకు ఒకే కోడ్‌తో రిజిస్ట్రేషన్ నంబర్లు

APలోని అన్ని కేటగిరిల వాహనాలకు జిల్లాల వారిగా కాకుండా రాష్ట్ర స్థాయిలో ఒకే కోడ్‌తో రిజిస్ట్రేషన్ నంబర్లు కేటాయించనున్నారు. ఇక నుండి 39 కోడ్‌తో కొత్త నంబరు కేటాయిస్తారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కృష్ణా జిల్లా

కృష్ణా జిల్లాకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు లభించింది. ఓటరు నమోదు ఓటు హక్కు వినియోగంలో అవగాహన కల్పించే స్వీప్ కార్యక్రమంలో భాగంగా కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద నిర్వహించిన రంగోలీ కార్యక్రమంలో ఈ కార్డు దక్కింది.

## అక్టోబరు - 2018

## APలో బాలికల ఆరోగ్యానికి రక్ష

బాలికలు, మహిళలకు రుతురుమాళ్లను 2018 డిసెంబరు 1 నుంచి అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకాన్ని సెర్ప్, విద్య, పౌర సరఫరాల శాఖల ఆధ్వర్యంలో ఈ పథకం అమలవుతుంది. 8-10 తరగతుల్లో ఉన్న విద్యార్థినులు పదిలక్షల మందికి రుతురుమాళ్లను ఉచితంగా ఇస్తారు. ఒక్కో ప్యాడ్‌ను రూ. 2-2.50 మధ్య కొనుగోలు చేసి 50 రాయితీపై 40 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇవ్వాలని ప్రాధమికంగా నిర్ణయించారు.

## APలో 12,600 కోట్ల రూపాయలతో పట్టణాల్లో మౌలిక సదుపాయాలు

పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ. 12,600 కోట్ల పనులకు పరిపాలన అనుమతులిస్తూ AP ప్రభుత్వం 2018 అక్టోబరులో ఉత్తర్వులు జారీచేసింది. JNNURM, అమృత్ పథకాల్లో భాగంగా ఈ పనులు చేపడతారు.

## వైజాగ్ ఫిన్ టెక్ ఫెస్టివల్ ప్రారంభం

వైజాగ్ ఫిన్‌టెక్ ఫెస్టివల్ విశాఖపట్నంలో ప్రారంభం అయింది. ఫిన్‌టెక్ ఫెస్టివల్‌లో రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. దీనికి 15 దేశాల నుండి 1800 మంది IT నిపుణులు హాజరవుతారు.

## విజయవాడలో అంతర్జాతీయ పడవ పోటీలు

2018 నవంబరు 16-18 తేదీలలో విజయవాడ కృష్ణానదిలో అంతర్జాతీయ పడవ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ పోటీలు మూడు రోజుల పాటు జరుగుతాయి. పున్నమి ఘాట్‌లో జరుగుతాయి.

## AP మహిళా రైతులకు జాతీయ పురస్కారాలు

వ్యవసాయ రంగంలో రాణిస్తున్న APకి చెందిన ఇద్దరు మహిళా రైతులకు జాతీయ పురస్కారాలు లభించాయి. ఈమేరకు మహిళా కిసాన్ దివస్‌ను పురస్కరించుకొని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధా మోహన్ సింగ్ అవార్డులను ప్రధానం చేశారు.

## APలో HCL రూ. 750 కోట్లు పెట్టుబడి

IT సర్వీసుల కంపెనీ HCL టెక్నాలజీస్ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయనున్నట్లు, రూ. 750 కోట్లు పెట్టుబడి పెడుతున్నట్లు వెల్లడించింది. వచ్చే 10 సం||రాలలో 7,500 ఉద్యోగాలు ఉంటాయని వివరించింది.

## మిస్ ఇండియా వరల్డ్ పల్లవి

విశాఖపట్నం జిల్లా వాసి మామిడి సాయి వెంకట పల్లవి మిస్ ఇండియా వరల్డ్ - 2018 ద్వితీయ రన్నర్‌గా ఎంపికయినది. డాజల్ సంస్థ ఢిల్లీలో ఈ పోటీలను నిర్వహించినది. ఈమె మిస్ ఆంధ్రప్రదేశ్‌గా పల్లవి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. దీనితో డజాల్ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా కూడా ఆమె ఎంపికయ్యారు.

## AP సైన్సు కాంగ్రెస్

AP సైన్సు కాంగ్రెస్-2018 కడప జిల్లాలోని యోగి వేమన విశ్వవిద్యాలయంలో జరగనుంది. ఏపీ సైన్సు అకాడమీ, యోగి వేమన విశ్వవిద్యాలం సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి 1500 మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి శాస్త్రవేత్తలు హాజరవుతారు.

## APలో ముఖ్యమంత్రి యువనేస్తం

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి యువనేస్తం పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిలో 2018 అక్టోబరు 2వ తేదీన ప్రారంభించారు. ఈ పథకానికి 15 రోజుల వ్యవధిలో 6.10 లక్షల మంది నమోదు చేసుకోగా 2.15 లక్షల మందిని ఎంపిక చేసారు. యువతకు నెలకు రూ. 1,000ల నిరుద్యోగ భృతి ఇస్తారు.

## APకి స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ పురస్కారం

ఆంధ్రప్రదేశ్‌కు ప్రతిష్ఠాత్మకమైన స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ - 2018 అవార్డు దక్కింది. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, బహిరంగ మలవిసర్జన నిర్మూలన తదితర అంశాల ప్రాతిపదికన ఎంపిక చేసిన రాష్ట్రాలకు స్వచ్ఛతా దివస్ సందర్భంగా కేంద్ర తాగునీటి, పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ ఈ అవార్డులను ప్రధానం చేసింది.

## జాతీయ 20వ పశుగణన సర్వే

జాతీయ 20వ పశుగణన సర్వే రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం అయింది. అయిదు సంవత్సరాలకొకసారి నిర్వహించే పశుగణన రాష్ట్ర విభజన జరిగాక తొలిసారి ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతుంది. ఈ సర్వే అక్టోబరు 1వ తేదీ (2018) నుండి 2018 డిసెంబరు 31వ తేదీ వరకు జరుగుతుంది.

# సెప్టెంబరు - 2018

## అమృత్‌లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానం

కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక అమృత్ పథకం అమలులో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ తొలి స్థానంలో నిలిచింది. 65.24 శాతంతో ఆంధ్రప్రదేశ్ తొలి స్థానంలో నిలవగా, 59.17 శాతంతో ఒడిషా రెండవ స్థానంలో, 54.3 శాతంతో మధ్యప్రదేశ్ మూడవ స్థానంలో, 52.39 శాతంతో తెలంగాణ నాలుగవ స్థానంలో నిలిచాయి. నగరాలలో మంచినీటి సరఫరా, మురుగునీరు, వరదనీరు పారుదల, పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త సేకరణ తదితర పనులు సమర్థవంతంగా నిర్వహించేందుకు 2015 జూన్ 25న కేంద్రం అమృత్ పథకాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో పథకం అమలు తీరు ఆధారంగా కేంద్రం ర్యాంకులు ప్రకటించింది. దేశంలో అత్యంత నివాస యోగ్య నగరాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి నాలుగో ర్యాంకు దక్కించుకోగా, విజయవాడ 9వ ర్యాంకులో నిలిచింది. వ్యవస్థాపక విభాగంలో పది నగరాల జాబితాలో తిరుపతి (2), కరీంనగర్ (3), హైదరాబాద్ (4), విజయవాడ (9), విశాఖపట్నం (10) ర్యాంకులు సాధించాయి.

## APలో MLAలను హత్య చేసిన నక్సల్స్

APలో మావోయిస్టులు అరకు MLA కిడారి సర్వేశ్వరరావును, మాజీ MLA సివేరి సోమలను హత్య చేశారు. గ్రామదర్శిని కార్యక్రమంలో పాల్గొనటానికి వెళుతున్న సమయంలో ఈ సంఘటన జరిగింది.

## విజయవాడలో లివబుల్ సిటీస్ సదస్సు

ది ఎనర్జీ అండ్ రిసోర్స్ ఇనిస్టిట్యూట్ లవబుల్ సిటీస్ (జీవన యోగ్య నగరాలు) సదస్సును 2018 సెప్టెంబరు 19న విజయవాడలో నిర్వహిస్తారు. భారత్‌లో డెన్మార్క్ రాయబార కార్యాలయం, ఇంటర్నేషనల్ అర్బన్ కోఆపరేషన్ ఆఫ్ మేయర్స్‌తో కలిసి సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నారు.

## మాతృ వందన సప్తాహ్‌లో AP అగ్రస్థానం

మాతృ వందన సప్తాహ్ కార్యక్రమంలో లక్ష్యాన్ని 145.43% అధిగమించి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ తెలిపింది. దక్షిణాదిన ఉత్తమ రాష్ట్ర పురస్కారాన్ని ఏపీ సాధించినట్లు పేర్కొంది. 2017 సంవత్సరంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రధానమంత్రి మాతృ వందన యోజన కార్యక్రమాన్ని ప్రారంభించింది.

## APలో ముఖ్యమంత్రి యువనేస్తం

నిరుద్యోగులకు ప్రతినెలా నిరుద్యోగ భృతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకంలో భాగంగా సుమారు 12.26 లక్షల మందికి నెలకు రూ. 1,000ల చొప్పున ఆర్థిక సాయం చేయనున్నారు. ఈ సహాయం 22 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్యగల వయస్సు వారికి అందజేస్తారు.

## పర్యాటకానికి APకి నాలుగో స్థానం

నవ్యాంధ్రప్రదేశ్ పర్యాటక ర్యాంకుల్లో 4వ స్థానాన్ని పొందింది. 2016-17 సంవత్సరానికి విదేశీ పర్యాటకులను ఆకర్షించడంలో దేశంలోనే అత్యధిక వృద్ధి రేటు సాధించి AP 4వ స్థానంలో నిలిచింది. తెలంగాణ 5వ స్థానాన్ని దక్కించుకుంది. కేవలం పర్యాటకుల పరంగా చూసినా APకి 15, తెలంగాణకు 16వ స్థానం వచ్చింది.

## APలో చేరువు కార్యక్రమం

సామాజిక మాధ్యమాలు, సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలకు మరింత చేరువయ్యేందుకు రూపొందించిన "చేరువ మీ చెంతకు, మీ పోలీస్' అనే కార్యక్రమాన్ని విజయవాడలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు, ప్రజలు భాగస్వాములు కావాలనేదే ప్రధాన ఉద్దేశ్యం.

# ఆగస్టు - 2018

## APలో కొత్త పార్టీ జన జాగృతి

అరకు ఎంపీ కొత్తపల్లి గీత జన జాగృతి పేరుతో కొత్త పార్టీని ప్రారంభించారు. విజయవాడలో నిర్వహించిన సమావేశంలో పార్టీ పేరు, పతాకం, గుర్తును వెల్లడించారు. మార్పు కోసమే ముందడుగు నినాదంతో పార్టీ పనిచేయనున్నట్లు వెల్లడించారు.

## ఉపాధిలో APకి మొదటిస్థానం

కేంద్ర ప్రభుత్వ డ్యాష్ బోర్డు వివరాల ప్రకారం ఉపాధి హామీ పథకం అమలులో AP అగ్రస్థానంలో నిలిచింది. ఈ పథకానికి సంబంధించి నాలుగు అంశాలలో AP మొదటి స్థానంలో నిలిచింది. ఆస్తుల నిర్మాణం, పనిదినాల కల్పన, వేతనాల నగదు బదిలీ, లబ్ది పొందిన కుటుంబాల పరంగా AP నంబర్‌వన్‌గా నిలిచింది. తెలంగాణ రాష్ట్రం మూడవ స్థానంలో ఉంది.

## ఇంధన సామర్థ్య సూచిలో APకి అగ్రస్థానం

కేంద్ర విద్యుత్ శాఖ తొలిసారిగా విడుదల చేసిన ఇంధన సామర్థ్య సన్నద్ధత సూచిలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్తానంలో నిలిచిందని రాష్ట్ర ఇంధన శాఖ తెలియజేసింది. ఇంధన సామర్థ్య సంస్థ, నీతి ఆయోగ్ సంయుక్తంగా రూపొందించిన ఈ సూచిలో AP ఇతర రాష్ట్రాలకంటే ముందు ఉంది అని తెలియజేసింది.

## కిలిమంజారోని అధిరోహించిన గుంటూరు విద్యార్థులు

ఆఫ్రికా ఖండంలో ఎత్తైన కిలిమంజారో పర్వతాన్ని గుంటూరు జిల్లాకి చెందిన ఇద్దరు విద్యార్థులు అధిరోహించారు. గుంటూరులో AC కళాశాలలో చదువుతున్న ప్రసన్నకుమార్, భవానీశంకర్‌లు కలిమంజారోని అధిరోహించారు.

## గుంటూరు GGHకి ఐఎస్‌ఓ గుర్తింపు

గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రి (GGH) న్యూరాలజీ వైద్య విభాగానికి ISO "9001-2015" గుర్తింపు లభించింది. దీనితో ఆంధ్రప్రదేశ్‌లో ఐఎస్‌ఓ గుర్తింపు పొందిన ఏకైక వైద్య విభాగంగా న్యూరాలజీ విభాగం నిలిచింది. GGHలో 2015 సంవత్సరం నుండి పక్షవాత రోగులకు కార్పోరేట్ వైద్య సేవలకుగాను ఉచిత సేవలు అందిస్తుంది.

## పూతరేకుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డు

అత్యంత పొడవైన పూతరేకును ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ చేపట్టింది. పది మీటర్ల పొడవైన ఈ పూతరేకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించింది.

## జులై - 2018

### APలో రేషన్ షాపుల ద్వారా 2 కిలోల కందిపప్పు

రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేసే కందిపప్పును ఒక కిలో నుండి 2 కిలోలకు పెంచాలని తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 జులై నెలలో ఉత్తర్వులు జారీ చేసింది. 2018 జులై 1వ తేదీ నుండి అమలులోకి వస్తుంది.

### APలో కిడ్నీ రోగులకు పింఛన్

NTR వైద్య సేవ ద్వారా ప్రయివేట్ ఆస్పత్రుల్లో డయాలసిస్ చేయించుకుంటున్న కిడ్నీ రోగులకు నెలకు రూ.2,500లు పింఛను ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

### ఆధునిక రైతు పురస్కారం

గ్రామీణ ప్రాంతాల్లో మార్పునకు కృషి చేసిన APలోని గుంటూరు జిల్లాకు చెందిన లక్ష్మీనరసింహాను కేంద్ర ప్రభుత్వం "ఆధునిక రైతు" పురస్కారంతో సత్కరించింది. సాఫ్ట్‌వేర్ రంగానికి చెందిన లక్ష్మీనరసింహా ఆ రంగాన్ని వీడి గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ అనుకూలమైన, ఆర్థికంగా ఉపయుక్తమైన వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నందుకు కేంద్రం ఈ అవార్డు ప్రకటించింది.

### APకి రెండో స్థానం

విద్యా లక్ష్యాలు, అభ్యసన ఫలితాలు ఏమేరకు సాధిస్తున్నామో తెలుసుకునేందుకు మదింపు కీలకమని, ఇందులో భాగంగా నిర్వహించిన జాతీయ సాధన సర్వేలో AP పదో తరగతిలో జాతీయ స్థాయిలో రెండో స్థానంలో నిలిచింది. జాతీయ సాధన సర్వే ఫలితాల్లో న్యూఢిల్లీ మొదటి స్థానంలో నిలిచింది. ఏపీకి రెండో స్థానం, గోవా మూడో స్థానంలో, కర్ణాటక నాలుగో స్థానంలో ఉన్నాయని జాతీయ సాధన సర్వే తెలిపింది.

### కిలిమంజారో పై గుంటూరు యువతి

ఆఫ్రికాలో అతిపెద్దదైన కిలిమంజారో (5895) మీటర్ల పర్వతాన్ని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆశ దళవాయి అధిరోహించింది. పర్వతారోహణకు మొలాంగో మార్గంలో అత్యంత కఠినమైన మార్గం ఆమె ఎంచుకుంది.

### NMDC చేతికి ఏపీ బంగారు గని

ప్రభుత్వరంగ సంస్థ NMDC లిమిటెడ్ చేతికి ఆంధ్రప్రదేశ్‌లోని బంగారు గని దక్కింది. చిత్తూరు జిల్లాలోని చిగరగుంట-బిసనాధం బంగారు గని కోసం నిర్వహించిన ఈ-వేలంలో NMDC అత్యధిక బిడ్డర్‌గా నిలిచింది. అందువల్ల ఎన్ఎండీసీకి దక్కింది.

## జూన్-2018

### APలో నిరుద్యోగ భృతి రూ. 1000

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.1000లు ఇవ్వాలని నిర్ణయించింది. వయస్సు 22 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. కనీస అర్హత డిగ్రీ లేక డిప్లమో చదివి ఉండాలి.

### ఆంధ్రప్రదేశ్‌కు రెండో స్థానం

దేశవ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన జాతీయ సాధన సర్వే అన్ని సబ్జెక్టులలో సరాసరిన ఏపీ రెండో స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో ఢిల్లీ ఉంది. గణితంలో ఏపీ మొదటి స్థానంలో ఉంది.

### మన ఊరు మన బడి

ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 5వ తేదీ నుండి 11వ తేదీ వరకు మన ఊరు మన బడి కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో విద్యను బలోపేతం చేయడం కోసం ప్రారంభించారు.

### అనంత రైతుకు జాతీయ అవార్డు

కరువు జిల్లాగా పేరుపొందిన అనంతపురం జిల్లా రైతు రామ్మోహన్ చౌదరికి కాన్ఫెడరేషన్ ఆఫ్ హార్టికల్చర్ అసోసియేషన్ (CHAI) ఆఫ్ ఇండియా 2018 సంవత్సరానికిగాను 'ఫెలో ఆఫ్ ఛాయ్' పురస్కారాన్ని అందజేసింది. ఈయన సూక్ష్మ సేద్యాన్ని పరిచయం చేసి, ఉద్యాన పంటల విస్తృతికి పాల్పడినందుకు ఈ పురస్కారం లభించింది.

### ఆనంద సూచికలో ఆంధ్రప్రదేశ్‌కు 44వ స్థానం

ప్రపంచ వ్యాప్తంగా యుఎన్ఓ సుస్థిర అభివృద్ధి నెట్‌వర్క్ సంస్థ చేపట్టిన ఆనంద సూచి సర్వేలో ఆంధ్రప్రదేశ్‌కు 44వ స్థానం వచ్చింది. కృష్ణాజిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది.

### తిరుపతిలో ఎక్సలెన్స్ కేంద్రం

మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించి ప్రభుత్వ విధానాలు, ప్రోత్సాహం, మౌలిక వసతులు వంటి 43 అంశాల ప్రాతిపదికగా తిరుపతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల ఏర్పాటులో ఉత్తరప్రదేశ్ తర్వాత ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది.

## మాతా మరణాలు తగ్గుముఖం

తల్లుల మరణాలు దేశవ్యాప్తంగా తగ్గుముఖం పడుతున్నాయి. ఈ దిశలో ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆశాజనకంగా తల్లుల మరణాలు తగ్గుముఖం పట్టాయి. శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ సర్వే సేకరించిన అభిప్రాయాల ప్రకారం 2011-12 సం||ల మధ్య 1,00,000 మంది తల్లుల్లో 167 మంది మరణించగా, 2014-16లో 93 మంది తల్లులు మరణించారు.

## ఒంటరి మహిళలకు పించన్లు

APలో NTR భరోసా పథకం క్రింద ప్రభుత్వం ఏ తోడు లేని ఒంటరి మహిళల (వితంతువులకు కాకుండా)కు జులై నుండి నెలనెలా రూ.1,000 చొప్పున పింఛన్లు ఇవ్వనుంది. సుమారు 44 వేల మంది ఈ పథకానికి అర్హులు అవుతారు.

## NTR విద్యోన్నతి ప్రోత్సాహకం పెంపు

NTR విద్యోన్నతి పథకంలో భాగంగా సివిల్స్ శిక్షణ పొందుతున్న అభ్యర్థులకిచ్చే నెలవారీ ప్రోత్సాహకాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూ. 10,000 లకు పెంచింది. హైదరాబాద్‌తో సహా ఇతర మెట్రో నగరాల్లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులకూ ఇది వర్తిస్తుంది.

## స్వచ్ఛ ఐకానిక్‌గా మంత్రాలయం

కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ ఐకానిక్ ప్లేసెస్ ప్రాజెక్టు ఫేజ్-3లో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ రాఘవేంద్ర స్వామి క్షేత్రానికి చోటు దక్కింది. దీనితోపాటు దేశంలో 10 ప్రదేశాలను కేంద్రం ఎంపిక చేసింది.

## రాణి రాష్మోణి నౌక ప్రారంభం

విశాఖలోని హిందూస్థాన్ షిప్‌యార్డ్ నిర్మించిన రాణి రాష్మోణి నౌకను విశాఖపట్నం కోస్టుగార్డు జెట్టీ వద్ద ఐసిజీ అదనపు డైరెక్టర్ జనరల్ వి.ఎస్.ఆర్. మూర్తి ప్రారంభించారు. నౌక 51 మీటర్ల పొడువుతో 34 నాటికళ్ల వేగంతో దూసుకుపోతుంది.

## APలో గృహ నిర్మాణ పథకాల పేర్లు మార్పు

APలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న గృహనిర్మాణ పథకాలకు పేర్లను మార్చుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. PMAYని NTR గ్రామీణ, NTR పట్టణ పథకాలుగా ప్రభుత్వం పేర్లు మార్చింది.

## ఏపీకి 22 స్కోచ్ అవార్డులు

దేశంలో వివిధ విభాగాల్లో సత్తా చాటిన శాఖలు, సంస్థలు, వ్యక్తులకు ప్రతిష్ఠాత్మక సంస్థ స్కోచ్ అందించే అవార్డుల్లో ఆంధ్రప్రదేశ్ సత్తా చాటింది. స్కోచ్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ అవార్డుల్లో 22 పురస్కారాలు దక్కించుకుంది. ఉత్తమ పాలన, పారదర్శకత అమలుపై ఈ పురస్కారాలు వచ్చాయి.

## తేలియాడే సౌర విద్యుత్తు ప్రాజెక్టు

రిజర్వాయరులో నిల్వ ఉన్న నీటిపై తేలియాడే సౌర పలకల సాంకేతికతను విశాఖపట్నం అంది పుచ్చుకుంది. విద్యుత్తు ఖర్చుల్ని భారీగా తగ్గించుకుని ప్రతి సంవత్సరం రూ. 5 కోట్ల విలువ చేసే విద్యుత్తును ఉత్పత్తి చేసేలా GVMC ఏర్పాటు చేసింది.

## మే-2018

## ఏపీలో ఎస్సీ, ఎస్టీ మండలిలో 5గురు సభ్యుల నియామకం

ఏపీలో ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి మండలిలో అయిదుగురు సభ్యులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరు ఆనందరావు, నాగరాజు, సౌమ్య, వెంకటరాయుడు మరియు జ్ఞానేశ్వరి.

## అమరావతిలో ఆర్థిక మంత్రుల సదస్సు

రెండవ ఆర్థిక మంత్రుల సదస్సు అమరావతిలో జరిగింది. మొదటి ఆర్థిక మంత్రుల సదస్సు తిరువనంతపురంలో జరిగింది. రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సదస్సులో కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

## తలసరి ఆదాయంలో కృష్ణా జిల్లా మొదటి స్థానం

2017-18 సంవత్సరానికి స్థూల జిల్లా ఉత్పత్తి (తలసరి ఆదాయం)లో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. విజయనగరం అట్టడుగున నిలిచింది. పారిశ్రామిక రంగంలో విశాఖపట్నం మొదటి స్థానంలో ఉంది. పశు పోషణలో ప్రకాశం జిల్లాకి మొదటిస్థానం.

## ఏపీలో మొక్కజొన్న, జొన్నకు క్వింటాలుకు రూ.200

ఆంధ్రప్రదేశ్‌లో మొక్కజొన్న, జొన్న రైతులకు ధరల స్థిరీకరణ పథకం ప్రకారం క్వింటాలుకు రూ. 200 చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో రైతుకు గరిష్ఠంగా 100 క్వింటాళ్ల వరకు ఈ మొత్తాన్ని చెల్లిస్తారు.

## అమరావతికి బెస్ట్ జడ్జ్ స్టేట్ అవార్డు

ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీకి ప్రతిష్టాత్మక పర్యావరణానికి బెస్ట్ జడ్జ్ స్టేట్ అవార్డు లభించింది. ఈ అవార్డును ముంబాయిలో నిర్వహించిన ట్రావెల్, టూరిజం ఇండియన్ ఎక్స్ పోలో ట్రినిటీ గ్రూప్ వారు అందజేశారు.

## నరేంద్రనాథ్‌కు బ్రెజిల్ పురస్కారాలు

ఆంధ్రా షుగర్స్ జేఎండి నరేంద్రనాథ్‌కు బ్రెజిల్ పురస్కారం అందినది. ఒంగోలు జాతి పశు సంపద అభివృద్ధికి చేసిన కృషిని గుర్తిస్తూ తమకు బ్రెజిల్ దేశంలోని రెండు రాష్ట్రాలలో గౌరవ పురస్కారాలు దక్కినవి అని ఆయన అన్నారు.

## A.P.లో తెల్లకార్డుపై 2 కేజీల కందిపప్పు

A.P.లో తెల్ల రేషన్ కార్డుదారులకు నెలకు రెండు కేజీల చొప్పున రాయితీ ధరకి కందిపప్పు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో నిర్ణయించింది. కేజీకి రూ. 40 చొప్పున పంపిణీ చేసే కందిపప్పు కోసం రూ.131 కోట్ల రాయితీని భరించింది.

## పరిశుభ్ర నగరంగా విజయవాడ

దేశంలో పది లక్షలకు పైబడి జనాభా గల పరిశుభ్ర నగరాల్లో విజయవాడ తొలి స్థానంలో నిలిచింది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ - 2018 ర్యాంకుల్లో విజయవాడ ఈ ఘనతను సొంతం చేసుకుంది.

## APకి సెంట్రల్ యూనివర్సిటీ

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేసింది. 2018 మే 16వ తేదీన కేంద్ర మంత్రివర్గం దీనికి ఆమోద ముద్ర వేసింది. అనంతపురం జిల్లా బుక్కసముద్రం మండలం జంతులూరులో దీనిని ఏర్పాటు చేయనున్నారు.

## రాజధానిలో జపాన్ సాంస్కృతిక కేంద్రం

రాజధాని అమరావతిలో ఒక ఆకర్షక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు జపాన్‌కు చెందిన కునియుమి అసెట్ మెనేజ్‌మెంట్ సంస్థ ముందుకు వచ్చింది. హ్యూమన్ ఫ్యూచర్ పెవిలియన్ పేరుతో జపాన్ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఉంటుంది.

# ఏప్రియల్-2018

## పర్యావరణవేత్త శివాజీరావు కన్నుమూత

ప్రముఖ పర్యావరణవేత్త గీతం విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంటల్ సైన్సు గౌరవ డైరెక్టర్ ఆచార్య టి.శివాజీరావు విశాఖపట్నంలో మరణించారు.

## రష్యా ఎన్నికల పరిశీలకునిగా సురేంద్ర బాబు

గుంటూరు జిల్లా అనంతవరం వాసి సురేంద్ర బాబు రష్యాలో జరుగుతున్న ఎన్నికల పరిశీలకునిగా వెళ్ళారు.

## టాప్ 100లో రాష్ట్రం నుండి 4 విద్యాసంస్థలు

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ ఇండియా ర్యాంకింగ్స్ 2018 పేరుతో దేశ వ్యాప్తంగా 3,954 విద్యాసంస్థలను పరిశీలించిన అనంతరం ఆంధ్రప్రదేశ్ నుండి టాప్ 100లో 4 విద్యాలయాలు ఉన్నవి అవి ఆంధ్ర విశ్వవిద్యాలయం శ్రీవెంకటేశ్వర విద్యాలయం, కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ యూనివర్సిటీ, శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లు ఉన్నవి.

## AP హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా రామన్నదొర

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా కె.బి రామన్నదొర గెలుపొందారు. ఆయన సమీప ప్రత్యర్ధి న్యాయవాది ప్రసాద్ పై విజయం సాధించారు.

## అమరావతికి IGBC గ్రీన్ ప్లాటీనం పురస్కారం

అమరావతి రాజధాని నగరానికి ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (IGBC) గ్రీన్ ప్లాటీనం పురస్కారం లభించింది. IGBC గ్రీన్ న్యూసిటీ రేటింగ్ ప్రోగ్రాంలో అమరావతి నగరానికి ఈ ఘనత దక్కింది.

## స్వర్ణం సాధించిన తెలుగు కుర్రాడు రాగాల

గోల్డ్ కోస్ట్ కామన్వెల్త్ క్రీడల్లో వెయింట్ లిఫ్టింగ్ లో రాగాల వెంకట రాహుల్ 85 కిలోల విభాగంలో స్వర్ణం సాధించాడు ఈయన ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా వాసి కావడం విశేషం.

## అమరావతిలో ఆనంద నగరాల సదస్సు

అత్యంత ఆనందదాయక నగరంగా అమరావతి తీర్చి దిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం చేపట్టింది. ఈ సదస్సులో 15 దేశాల నుండి ప్రతినిధులు హజరు అవుతారు. అదే విధంగా 100 మందికి పైగా అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొంటారు. ఆర్థిక వ్యవస్థ, నివాస యోగ్యత, సుస్థిరాభివృద్ధి తదితర అంశాలు ప్రధాన ఈ సదస్సు జరుగుతుంది.

## BCలకు చంద్రన్న పెళ్లి కానుక రూ.35 వేలు

ఆంధ్రప్రదేశ్ లో BCలకు చంద్రన్న పెళ్లి కానుకను 30,000 నుండి 35,000 వరకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## చిత్తూరు జిల్లా వాసికి స్వచ్ఛ గ్రాహీ పురస్కారం

స్వచ్ఛత కోసం కృషి చేసినందుకు చిత్తూరు జిల్లా ముత్యం పంచాయితీకి చెందిన విసివో ఎ.రమేష్ ప్రధాని మోదీ నుంచి స్వచ్ఛ గ్రాహీ పురస్కారం అందుకున్నారు. 10 రాష్ట్రాలలో స్వచ్ఛత కోసం కృషి చేసిన వారికి ఈ అవార్డులు అందించారు.

## మిసెస్ ఇండియా(UK) తుది పోటీలకు రాజమహేంద్రవరం మహిళ

తూర్పుగోదవరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన దొడ్డ సౌమ్య బ్రిటన్ లో జరుగుతున్న మిసెస్ ఇండియా యూకే - 2018 పోటీల్లో ఫైనల్స్ కు చేరుకున్నారు.

## 108,104 వ్యూహకర్త రంగారావు మృతి

ప్రముఖ వైద్యుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ సొసైటీ మాజీ కార్యదర్శి డాక్టర్ ఎ.పి రంగారావు మృతి చెందారు. 108,104 వైద్య సేవలకు సలహాదారుగా ఆయన సేవలు అందించారు.

## గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ గా కిశోర్ కుమార్ రెడ్డి

చిత్తూరు జిల్లాలకు చెందిన నల్లూరి కిశోర్ కుమార్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ గా నియమించారు.

## విజయవాడలో భూధార్ కార్యక్రమం ప్రారంభం

భూధార్ ప్రయోగాత్మక పథకాన్ని ఆంధ్రప్రదేశ్ లో విజయవాడలో ప్రారంభించారు. దీని కృష్ణా జిల్లా ఉయ్యూరు, జగ్గయ్యపేట మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్ కు నాలుగు కాయకల్ప అవార్డులు

ఉన్నత ప్రమాణాలతో పారిశుద్ధ్యం, పరిశుభ్రత నిర్వహిస్తున్న ఆసుపత్రులకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇస్తున్న కాయకల్ప అవార్డుల్లో AP కి నాలుగు అవార్డులు దక్కినవి. ఏలూరు, అనంతపురం, నెల్లూరు, విజయనగరం ఆసుపత్రులకు కాయకల్ప అవార్డులు దక్కినవి.

## సంగీత విద్వాంసుడు బాలాంత్రపు రజనీకాంతరావు మృతి

సుప్రసిద్ధ సంగీత విద్వాంసుడు బాలాంత్రపు రజనీకాంతరావు విజయవాడలో కన్నుమూశారు. ఈయనకు 1981 సంవత్సరంలో కళాప్రపూర్ణ, 1961 సంవత్సరంలో కేంద్ర సాహిత్యం ఆకాడమి పురస్కారం 2007 సంవత్సరంలో కళారత్న అవార్డులు పొందారు.

## ఏపీలో రైతుల కోసం గోకులం పథకం

పాడి నుండి దూరం అవుతున్న రైతులను మరల ఆ దిశగా మళ్ళించేందుకు పాల ఉత్పత్తి పెంచేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించాలని సంకల్పించింది. ప్రభుత్వం ఒక్కో గోకులం కోసం 25 లక్షల రూపాయలు వ్యయం చేస్తుంది.

## పెదపారుపూడికి జాతీయ పురస్కారం

పెదపారుపూడికి దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయితీ సశక్తికరణ, నానాజీ దేశ్‌ముఖ్ రాష్ట్రీయ గౌరవ గ్రామసభ పురస్కారాలు కృష్ణాజిల్లా పెదపారుపూడి గ్రామ పంచాయితీకి దక్కినవి.

## 2018 జూన్ 4 నుండి మన ఊరు - మన బడి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు పాఠశాల విద్యాశాఖ 2018 జూన్ 4 నుండి జూన్ 11 వరకు మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని నిర్వహించనుంది.

## మార్చి-2018

## "మా బడి" కృష్ణమూర్తి కన్నుమూత

ప్రముఖ రచయిత సాహితీ వేత్త నాయిని కృష్ణమూర్తి బెంగుళూరులో మరణించారు. ముఖ్యంగా ఈయన రచించిన మా బడి, పాఠశాల పుస్తకాలు విశేష ఆదరణ పొందాయి. చిన్న పిల్లల కోసం 125 పుస్తకాలు రచించారు.

## రచయిత దేవరాజు రవి కన్నుమూత

ప్రముఖ రచయిత, సినీ సమీక్షకుడు కథకుడు, నవలాకారుడు సాంఘిక సేవా కార్యకర్త దేవరాజు కన్నుమూశారు. దేవరాజు రవి 12 నవలలు, 200పైగా కథలు, 1250 సినిమా సమీక్షలు పలు ఇతర వ్యాసాలు రాశారు.

## AP ప్రభుత్వం ప్రారంభించిన గిరిజనులకు "గిరి చంద్రన్న దీవెన" పథకం

రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లోని గర్భిణులు, బాలింతలు, 5 సంవత్సరాల లోపు పిల్లల కోసం గిరి చంద్రన్న దీవెన పేరుతో ప్రతినెలా పౌష్టికాహారాల బుట్ట (న్యూట్రి బాస్కెట్) అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం 2018-19 బడ్జెట్ లో కేటాయింపులు జరపనున్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తారు.

## ఆంధ్రప్రదేశ్ లో తొలి మహిళా రైల్వే స్టేషన్ గా చంద్రగిరి

చిత్తురు జిల్లాలోని చంద్రగిరి రైల్వేస్టేషన్ ఆంధ్రప్రదేశ్ లోని తొలి మహిళా రైల్వేస్టేషన్ గా అవతరించింది. చంద్రగిరి రైల్వేస్టేషన్ లో అన్ని కార్యకలాపాలు మహిళలకే అప్పగిస్తారు. ఈ విషయాన్ని దక్షిణ మధ్య రైల్వే తెలియజేసింది.

## తిరుపతిలో ప్రపంచ ఆధ్యాత్మిక ఉత్సవం

హైందవ ధర్మానికి ఆధ్యాత్మిక రాజధానిగా ప్రసిద్ధి చెందిన తిరుపతి విశిష్టతను మరింత పెంచడానికి ప్రపంచ ఆధ్యాత్మిక ఉత్సవం పేరిట 2018 మార్చి నెల 23వ తేదీ నుండి మూడు రోజుల పాటు పలు కార్యక్రమాలు జరుగుతాయి.

## గజ్జెల మల్లారెడ్డి సాహితీ పురస్కార గ్రహీత రాజేంద్ర

కడప యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రముఖ కవి సంపాదకుడు గజ్జెల మల్లారెడ్డి స్మారకర్థం ఇచ్చే సాహితీ పురస్కారం ఇక నుండి జాతీయ స్థాయిలో ప్రధానం చేస్తారు. ఈ పురస్కారాన్ని 2016-17 సంవత్సరానికి ఇండియా టుడే అసోషియేట్ ఎడిటర్ రాజేంద్రకు అందజేశారు.

## ముక్త్యాల రాణి వాసిరెడ్డి రాజ్యలక్ష్మి అస్తమయం

ప్రస్తుతం కృష్ణా జిల్లాలోని ముక్త్యాల సంస్థానానికి చివరి రాణిగా వ్యవహరించిన వాసిరెడ్డి రాజ్యలక్ష్మి మార్చి8న చెన్నైలో మరణించారు. ఈమె 1974-78 సంవత్సరాలలో కాంగ్రెసు ఎమ్మెల్యేగా పని చేశారు.

## ఆంధ్రప్రదేశ్ కు 10 స్వచ్ఛత ఎక్స్ లెన్స్ అవార్డులు

కేంద్ర పట్టణాభివృద్ధి సంస్థ ప్రకటించిన స్వచ్ఛత ఎక్స్ లెన్స్ అవార్డుల్లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన మెప్మాకు 10 అవార్డులు దక్కాయి. ఈ అవార్డులను పురపాలికల్లో పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, తడి, పొడి చెత్తపై ఇంటింటికి అవగాహన కల్పించడం అనే అంశంపై ప్రధానం చేస్తారు.

## AP జనాభాలో 21% వెనుకబాటుతనం

ఆంధ్రప్రదేశ్ లోని 21 శాతం జనాభా విద్య, ఆరోగ్యంతో బాటు ఇతర జీవన ప్రమాణాల్లో వెనుకబాటుతనంతో ఉంది. ఈ వెనుకబాటుతనం విజయనగరం, కర్నూలు జిల్లాల్లో అత్యధికంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన బహుముఖ పేదరిక సూచీ (MPI) 2017 నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది.

## AP జనాభాలో 21% వెనుకబాటుతనం

ఆంధ్రప్రదేశ్ లోని 21 శాతం జనాభా విద్య, ఆరోగ్యంతో బాటు ఇతర జీవన ప్రమాణాల్లో వెనుకబాటుతనంతో ఉంది. ఈ వెనుకబాటుతనం విజయనగరం, కర్నూలు జిల్లాల్లో అత్యధికంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన బహుముఖ పేదరిక సూచీ (MPI) 2017 నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది.

## APలో నైపుణ్య రత్నం వాహనం ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి బహుళ విధాలుగా ఉపయోగపడే నైపుణ్య రత్నం వాహనంను ప్రారంభించారు. దీని ద్వారా సాంకేతిక నవకల్పనలు, డిజిటల్ అక్షరాస్యత, డిజిటల్ స్కిల్స్ మొదలైన వాటిని ప్రజలకు తెలియజేయడం కోసం ఈ వాహనాన్ని ప్రారంభించారు.

## వక్ఫ్ బోర్డు ఛైర్మన్ గా జలీల్ ఖాన్

ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ గా విజయవాడ పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలోని బోర్డు రాష్ట్ర కార్యలయంలో ఈ ఎన్నిక జరిగింది.

## విశాఖ ఉక్కు కర్మాగారం సీఎండీగా ప్రదోష్ కుమార్ రాథ్

విశాఖ ఉక్కు కర్మాగారానికి ప్రదోష్ కుమార్ రాథ్ ను చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ (CMD) గా పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ సెలక్షన్ బోర్డు సిఫార్సు చేసింది.

# క్రీడలు

## ఫిబ్రవరి - 2019

## FIH ఉత్తమ ఆటగాడిగా అర్థుర్

అంతర్జాతీయ హాకీ సమాఖ్య (FIH) ఉత్తమ ఆటగాడిగా ప్రపంచ ఛాంపియన్ బెల్జియం దేశానికి చెందిన డిఫెండర్ అర్థుర్ వాన్ డోరెన్ వరుసగా రెండవసారి ఎంపికయ్యారు. 2018 సం||నికి ఈ ఎంపిక జరిగింది. మహిళల విభాగంలో నెదర్లాండ్స్ క్రీడాకారిణి ఎవాడిగోయి డె ఉత్తమ క్రీడాకారిణిగా నిలిచింది. ఉత్తమ గోల్ కీపర్ గా విన్సెంట్ వనాచ్ ఎంపికయ్యారు. FIH అవార్డులను 1998 నుండి ఇవ్వడం ప్రారంభించారు.

## సౌరభ్‌కు స్వర్ణం

భారత యువ షూటర్ సౌరభ్ ISSF ప్రపంచ కప్‌లో రికార్డు ప్రదర్శనతో స్వర్ణం సాధించాడు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో 245 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. ప్రపంచకప్‌లోనే ప్రపంచ రికార్డుతో స్వర్ణం నెగ్గి చరిత్ర సృష్టించాడు.

## షూటింగ్‌లో చండేలా ప్రపంచ రికార్డు

ప్రపంచ కప్ షూటింగ్ టోర్నమెంట్‌లో భారత మహిళా షూటర్ అపూర్వ చండేలా ప్రపంచ రికార్డు సృష్టించడంతోపాటు స్వర్ణపతకాన్ని సొంతం చేసుకుంది. షూటింగ్ టోర్నమెంట్‌లో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్ ఫైనల్లో 26 సం||ల చండేలా 252.9 పాయింట్లు స్కోరు చేసి విజేతగా నిలిచింది.

## స్ట్రాంజా స్మారక బాక్సింగ్ టోర్ని

అంచనాలకు అనుగుణంగా రాణించిన భారత బాక్సర్లు స్ట్రాంజా స్మారక అంతర్జాతీయ బాక్సింగ్ టోర్నమెంట్‌లో విజయం సాధించారు. 70 సం||ల చరిత్ర కలిగిన ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో తొలిసారి మహిళల విభాగంలో మూడు స్వర్ణాలు సాధించారు.

## 2032 ఒలింపిక్స్‌కు ఇండోనేషియా బిడ్

ఆగ్నేయాసియా దేశం ఇండోనేషియా 2032 ఒలింపిక్స్ నిర్వహణకు ఆసక్తి చూపుతూ బిడ్ దాఖలు చేసింది. అధ్యక్షుడు ఒకో విడోడో తరపున స్విట్జర్లాండ్‌లోని ఇండోనేషియా రాయబారి ములి మన్ హదాద్ తమ రాజధాని జకార్తాలో ఒలింపిక్స్ నిర్వహణకు సిద్ధమని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటికి తెలియజేసింది.

## సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ విజేతగా పెట్రోలియం స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు తరఫున బరిలోకి దిగిన సైనా నెహ్వాల్ నిలిచింది. అస్సాంలో జరిగిన ఈ మ్యాచ్‌లో సైనా పి.వి.సింధుపై గెలుపొందింది.

## ఇరానీ కప్ విజేత విదర్భ

వరుసగా రెండవసారి రంజీ ట్రోఫీ సాధించిన విదర్భ జట్టు ఇరానీ కప్‌ను సొంతం చేసుకుంది. నాగపూర్‌లో విదర్భ, రెస్టాఫ్ ఇండియాల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ విజయం సాధించింది.

## 2022 సం||లో మేఘాలయలో జాతీయ క్రీడలు

2022 సం||లో జరిగే జాతీయ క్రీడలకు మేఘాలయ ఆతిధ్యమివ్వనుంది. ఈ క్రీడల Mascotగా Clouded Leopardని ఎంపిక చేసారు. ఈ Clouded Leopard మేఘాలయలో గారో, ఖాసీ, జయంతి కొండల్లో నివశిస్తాయి.

## హీరో మహిళల గోల్డ్ కప్ టైటిల్ విజేత

హీరో మహిళల గోల్డ్ కప్ టైటిల్‌ను 2019 సంవత్సరానికి మయన్మార్ గెలుచుకుంది. రన్నరప్‌గా నేపాల్ వచ్చింది. ఈ టైటిల్ భువనేశ్వర్‌లో కళింగ స్టేడియంలో జరిగింది.

## MRF ఛాలెంజ్ టైటిల్

MRF ఛాలెంజ్ టైటిల్ మొదటి మహిళా డ్రైవర్ జామీ చాడ్విక్ (ఇంగ్లాండ్) గెలుచుకున్నారు. 2018 సంవత్సరానికి బ్రిటీష్ F3 రేస్ గెల్చిన మొట్టమొదటి మహిళగా గుర్తింపు పొందింది.

## IHF ఉత్తమ ఆటగాడిగా డొరెస్

అంతర్జాతీయ హాకీ సమాఖ్య (IHF) ఉత్తమ ఆటగాడిగా ప్రపంచ ఛాంపియన్ బెల్జియంకు చెందిన డిఫెండర్ అర్థుర్ వాన్ డొరెస్ వరుసగా రెండో సంవత్సరం ఎంపికయ్యారు. ఈమేరకు 2018 సంవత్సర పురస్కారాలను ఫిబ్రవరి 14న IHF ప్రకటించింది.

## పంకజ్‌కు స్నూకర్ టైటిల్

సీనియర్ స్నూకర్ జాతీయ చాంపియన్‌షిప్ పోటీలో పంకజ్ లక్ష్మణ్ రావత్‌పై గెలుపొందారు. మొత్తం సీనియర్ స్థాయిలో అతడికిది 89వ టైటిల్. పంకజ్ స్నూకర్, బిలియర్డ్స్‌లో కలిపి మొత్తం 21 సార్లు జాతీయ చాంపియన్‌గా నిలిచాడు. మహిళల్లో వర్ష టైటిల్ విజేతగా నిలిచింది.

## సీనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్

83వ సీనియర్ జాతీయ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ గౌహతిలో ప్రారంభం అయింది. 2010 సం||లో మొదటిసారి గౌహతిలో ఈ పోటీలు జరిగాయి.

## టి-20 సీరిస్ విజేత న్యూజిలాండ్

భారత్, న్యూజిలాండ్‌ల మధ్య జరిగిన మూడు మ్యాచ్‌ల టి-20 సీరిస్‌ను న్యూజిలాండ్ గెలుచుకుంది. న్యూజిలాండ్‌లోని హామిల్టన్‌లో జరిగిన మూడో మ్యాచ్‌లో న్యూజిలాండ్ 4 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించింది.

## P.V.సింధుతో లి నింగ్ సంస్థ ఒప్పందం

భారత టాప్ బ్యాడ్మింటన్ క్రీడాకారిని, రియో ఒలింపిక్స్ రజత పతక విజేత పూసర్ల వెంకట సింధుతో చైనాకు చెందిన క్రీడా ఉపకరణాల సంస్థ 'లీ నింగ్' నాలుగు సంవత్సరాల కాలానికి స్పాన్సర్‌షిప్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం సింధుకి లి నింగ్ సంస్థ రూ. 50 కోట్లు చెల్లించనుంది.

## విదర్భకు రంజీట్రోఫీ

రంజీ ట్రోఫీని విదర్భ గెలుచుకుంది. ఈ జట్టు 78 పరుగుల తేడాతో సౌరాష్ట్రను ఓడించి విజేతగా నిలిచింది. ఆదిత్య మ్యాన్ ఆఫ ద మ్యాచ్ అవార్డు గెలుచుకుంది.

## స్వర్ణం సాధించిన చాను

ప్రపంచ ఛాంపియన్ వెయిట్ లిఫ్టర్ మీరా బాయి చాను థాయ్‌లాండ్‌లో జరిగిన EGAT కప్ మహిళల 48 కేజీల విభాగంలో 192 కిలోల బరువెత్తి స్వర్ణం సాధించింది. జపాన్ వెయిట్ లిఫ్టర్ హిరోమి (183 కేజీలు), పపువా న్యూగునియాకు చెందిన లో డికా (179 కేజీలు)లు వరుసగా రజత, కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు.

## జాతీయ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ పోటీలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో 40వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. 80 సం||ల విభాగంలో జరిగిన 1500 మీటర్ల పరుగులో రామస్వామి ద్వితీయ స్థానాన్ని సంపాదించారు.

## ప్రో వాలీబాల్ లీగ్ తొలి సీజన్ ప్రారంభం

తొలిసారి నిర్వహిస్తున్న ప్రో వాలీబాల్ లీగ్ ప్రారంభం అయింది. కేరళలో కొచ్చిలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం అయింది. వీటి ఫైనల్ పోటీలు చెన్నైలో నిర్వహిస్తారు.

## భారత్‌కు అయిదు వన్డేల సిరీస్

భారత్, న్యూజిలాండ్‌ల మధ్య జరిగిన అయిదు వన్డేల సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. నాలుగో వన్డే మినహా మిగతా నాలుగు మ్యాచ్‌లు గెలుచుకున్న భారత్ అయిదు మ్యాచ్‌ల సిరీస్‌ను 4-1తో సొంతం చేసుకుంది. భారత క్రికెటర్ మహమ్మద్ షమీ మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు.

## సియాటిల్ ఓపెన్ విజేత రమిత్ టాండన్

సియాటిల్ ఓపెన్ ప్రో ఫైనల్ స్క్వాష్ అసోసియేషన్ ఛాలెంజర్ టోర్నమెంట్‌లో విజేతగా భారత స్క్వాష్ ప్లేయర్ రమిత్ టాండన్ నిలిచాడు. అమెరికాలో జరిగిన ప్రపంచ 56వ ర్యాంకర్ రమిత్, మొహమ్మద్ ఎల్ షెర్బిని ఈజిప్టుపై గెలుపొందాడు.

## ICC వన్డే ర్యాంకుల్లో స్మృతి నెంబర్ -1

ICC విడుదల చేసిన వన్డే ర్యాంకింగులలో మహిళల జట్టు ఓపెనర్ స్మృతి మంధాన నెంబర్ 1 స్థానంలో నిలిచింది. ఈమె కివిస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో స్మృతి ఆతిథ్య జట్టుపై విజృంభించింది. దీనితో మూడు స్థానాలు ఎగబాకి మొదటి స్థానాన్ని చేరుకుంది.

## 200 వన్డేలు ఆడిన తొలి మహిళా క్రికెటర్

భారత క్రికెట్ మహిళా జట్టు కెప్టెన్ మిథాలిరాజ్ 200 వన్డేలు ఆడిన తొలి మహిళా క్రికెటర్‌గా రికార్డు సృష్టించింది. న్యూజిల్యాండ్‌తో మూడో వన్డేతో ఆమె ఈ మైలు రాయి అందుకుంది.

## మహిళల హాకీలో భారత్ విజయం

మహిళల హాకీ ప్రపంచ రన్నరప్ ఐర్లాండ్ జట్టుపై భారత్ సంచలన విజయం సాధించింది. భారత్ 3-0 తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ తరపున నవ్‌జ్యోతి కౌర్ కెరీర్‌లో 150 మ్యాచ్‌లు పూర్తి చేసింది.

## ప్రో రెజ్లింగ్ విజేత హరియాణా

గ్రేటర్ నోయిడాలో జరిగిన ప్రో రెజ్లింగ్ ఫైనల్లో హరియాణా జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ పంజాబ్ రాయల్‌పై విజయం సాధించింది. గత మూడు సీజన్లలో రన్నరప్‌గా మిగిలిన హరియాణా హ్యామర్స్ తొలిసారి విజేతగా నిలిచింది.

## 200 వన్డేలు ఆడిన మిథాలి రాజ్

భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ మిథాలి రాజ్ అరుదైన ఘనత సాధించింది. మహిళల క్రికెట్‌లో 200వ వన్డే ఆడిన తొలి క్రికెటర్‌గా మిథాలిరాజ్ నిలిచింది. హామిల్టన్‌లో న్యూజిలాండ్‌లో జరిగిన చివరి మ్యాచ్ మిథాలికి 200వ మ్యాచ్.

### జనవరి - 2019

## అంబటి రాయుడు బౌలింగ్ పై ICC నిషేధం

అంతర్జాతీయ క్రికెట్ లో భారత క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు బౌలింగ్ చేయకుండా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ICC) నిషేధం విధించింది. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో అతని బౌలింగ్ శైలి సందేహాస్పదంగా ఉందంటూ అంపైర్లు నివేదిక ఇచ్చారు అందువల్ల నిషేధం విధించారు.

## ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ విజేతగా ఒసాకా

సీజన్ తొలి గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జపాన్‌కి చెందిన వయోమి ఒసాకా తొలిసారి నిలిచింది. ఆస్ట్రేలియాలో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో ఒసాకా పెట్రాక్విటోవా (చెక్ రిపబ్లిక్) పై విజయం సాధించింది.

## అర్ధసెంచరీ చేసిన బ్యాట్స్ మన్‌గా రోహిత్

అంతర్జాతీయ క్రికెట్‌లో అతిపిన్న వయస్సులో అర్ధ సెంచరీ చేసిన బ్యాట్స్‌మన్‌గా నేపాల్‌కి చెందిన రోహిత్ పాడెల్ రికార్డు నెలకోల్పాడు. దుబాయ్‌లో జరిగిన UAE నేపాల్ మధ్య జరిగిన వన్డే మ్యాచ్‌లో 16 ఏళ్ల 146 రోజుల వయస్సున్న రోహిత్ 58 బంతుల్లో 55 పరుగులు చేశాడు.

## ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్ విజేత జోకోవిచ్

సూపర్‌స్టార్ నోవాక్ జోకోవిచ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేతగా నిలిచారు. పురుషుల సింగిల్స్‌లో రఫెల్‌నాదల్(స్పెయిన్) పై విజయం సాధించారు. రికార్డు స్థాయిలో 7వ సారి గ్రాండ్ స్లామ్‌ను దక్కించుకున్నాడు.

## సైనాకు ఇండోనేషియా మాస్టర్ టైటిల్

బ్యాడ్మింటన్ క్వీన్ సైనా నెహ్వాల్ ఇండోనేషియా మాస్టర్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. మహిళల సింగిల్స్ ఫైనల్స్ స్పెయిన్ స్టార్ కరోలినా మారిన్‌పై విజయం సాధించింది.

## ఆస్ట్రేలియాపై 2-1 తేడాతో వన్డే సిరీస్ భారత్ సొంతం

ఆస్ట్రేలియాపై 2-1 తేడాతో వన్డే సిరీస్‌ను భారత్ సొంతం చేసుకుంది. చివరి వన్డేలో భారత్ 7 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసింది. భారత లెగ్‌స్పిన్నర్ యజువేంద్ర చహల్ చివరి మ్యాచ్‌లో 42 పరుగులు ఇచ్చి 6 వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ పురస్కారం అందుకున్నాడు. సిరీస్‌లో ధోని మొత్తం 193 పరుగుతలతో టాప్ స్కోరర్‌గా నిలిచి మ్యాన్ ఆఫ్ ద సిరీస్ పురస్కారం అందుకున్నాడు.

## ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్

ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ నాలుగో సీజన్ (BL-4) లో బెంగుళూరు రాప్టర్స్ విజేతగా నిలిచింది. బెంగుళూరులో జరిగిన ఫైనల్లో బెంగుళూరు రాప్టర్స్ 4 - 3తో ముంబై రాకెట్స్‌పై విజయం సాధించింది. విజేతగా నిలిచిన రాప్టర్స్‌కు రూ. 3 కోట్ల ప్రైజ్ మనీ లభించింది.

## రాజస్థాన్ రాయల్స్ చీఫ్ కోచ్‌గా అప్టన్

IPL ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ ప్యాడీ అప్టన్ ను తమ ప్రధాన కోచ్‌గా తిరిగి నియమించింది. 2011 సంవత్సరంలో భారత జట్టు ప్రపంచకప్‌ను గెలుచుకోవడమే గాక టెస్టు ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ స్థానాన్ని సాధించడంలో కండిషనింగ్ కోచ్‌గా అప్టన్ పాత్ర కీలకం.

## పాండ్యా, రాహుల్‌పై నిషేధం

టీవీ టాక్ షోలో మహిళల గురించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందున భారత క్రికెట్ నియంత్రణ మండలి (BCCI) పాండ్యార, రాహుల్‌పై నిషేధం విధించింది. ఎంత కాలం నిషేధం అనేది చెప్పలేదు.

## టెన్నిస్‌కు ఆండీముర్రే వీడ్కోలు

బ్రిటన్‌కి చెందిన టెన్నిస్ క్రీడాకారుడు, మాజీ వరల్డ్ నంబర్‌వన్ ఆండీముర్రే టెన్నిస్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించారు. ముర్రే మొత్తం 45 ATP టైటిల్స్ సాధించాడు. ఇతను 2012, 2016 సం||రాలలో జరిగిన ఒలింపిక్స్‌లో స్వర్ణపతకం గెలుచుకున్నాడు.

## తప్పనిసరి వీక్షణ జాబితాలో హంపికి రెండోస్థానం

మనిషి తన జీవిత కాలంలో తప్పని సరిగా చూడల్సిన స్థలాల జాబితాను "ద న్యూయార్క్ టైమ్స్" పత్రిక తన తాజా సంచికను ప్రకటించింది. వివిధ దేశాలకు చెందిన 52 పర్యాటక ప్రాంతాలు ఉండగా హంపికి రెండోస్థానం దక్కింది. ఇది విజయనగరం సామ్రాజ్యకాలం నాటిది. 2016 - 17 సం// లో సుమారు 5.35 లక్షల మంది హంపిని దర్శించారు.

## హకీ జట్టు కోచ్ హరేంద్ర తొలగింపు

భారత సీనియర్ పురుషుల హకీ జట్టు చీఫ్ కోచ్ పదవి నుంచి హరేంద్రసింగ్‌ను తొలగిస్తూ జనవరి 9 2019న హకీ ఇండియా (HI) ఉత్తర్వులు జారీ చేసింది. భారత్‌లో జరిగిన హకీ ప్రపంచ కప్‌లో భారత జట్టు సమీఫైనల్ చేరడంలో విఫలం కావడం చేత నిర్ణయం తీసుకున్నట్లు HI తెలిపింది .

## ఆఫ్రికన్ ఫుట్‌బాల్ ప్లేయర్ ఆఫ్ ద ఇయర్

2018 సం// రానికి ఆఫ్రికన్ ఫుట్‌బాల్ ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ గా mohamed salah ఎన్నికయినారు. ఈ మేరకు ఫెడరేషన్ నిర్ణయం తీసుకుంది.

## ఖైలో ఇండియా యూత్ గేమ్స్

2వ ఖైలో ఇండియా యూత్ గేమ్స్ పూనెలో ప్రారంభం అయినాయి. ఈ గేమ్స్‌లో 9000 మంది క్రీడాకారులు పాల్గొంటారు. 18 క్రీడలలో క్రీడకారులు పాల్గొంటారు.

## టెస్టు సిరీస్ గెలిచిన భారత్

ఆస్ట్రేలియాలో భారత జట్టు చారిత్రాత్మక బొర్డర్ గవాస్కర్ ట్రోఫీ సిరిస్‌ను సొంతం చేసుకుంది. ఆస్ట్రేలియా గడ్డపై భారత్ తొలిసారి విజయం సాధించింది.

## బోపన్న జంటకు టాటా ఓపెన్ టోర్నమెంట్ టైటిల్

భారత టెన్నిస్ డబుల్స్ క్రీడాకారులు రోహన్ బోపన్న దివిజ్ శరణ్ జంటకు టాటా ఓపెన్ 250 టోర్నమెంటల్ టైటిల్ లభించింది. పుణేలో జరిగిన పురుషుల డబుల్స్‌లో బోపన్న - దివిజ్ ద్వయం ల్యూక్ బాంబ్రిడ్జ జానీ ఒమారా (బ్రిటన్) జోడిపై విజయం సాధించింది.

## ఆసియా చెస్ చాంపియన్ షిప్‌లో సంధ్యకు స్వర్ణం

ఆసియా ఆమె చ్యూర్ ఓపెన్ చెస్ చాంపియన్ షిప్‌లో విజయవాడకి చెందిన గోలి సంధ్య స్వర్ణ పతకం సాధించింది. థాయ్‌లాండ్‌లో జరిగిన మహిళల విభాగంలో నిర్ణీత తొమ్మిది రౌండ్లకు సంధ్య ఆరు రౌండ్లు సాధించింది.

## హాప్‌మన్ కప్ విజేత ఫెడరర్ బెన్సిచ్ జట్టు

అంతర్జాతీయ మిక్స్‌డ్ టెన్నిస్ టోర్నమెంట్ హాప్‌మన్ కప్ విజేతగా రోజర్ ఫెడరర్ బెలిండా బెన్సిచ్ (స్విట్జర్లాండ్) జట్టు నిలిచింది. ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ ఫెడరర్ బెన్సిచ్ ద్వయం, అలెగ్జాండర్ బ్వెరెవ్ ఎంజెలిక్ కెర్బర్ (జర్మనీ) జట్టుపై విజయం సాధించింది.

## మహిళా క్రికెటర్ ఆఫ్ ది ఇయర్

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ICC) 2018 సం// ఉత్తమ మహిళా క్రికెటర్‌గా భారత మహిళల స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన ఎంపికయింది. ఈ సీజన్‌లో మంధాన 12 వన్డేలు, అడి 689 పరుగులు, 25 టీ 20ల్లో 622 పరుగులు చేసింది. ఉత్తమ వన్డే క్రికెటర్ అవార్డు కూడా మంధానానే వరించింది. 2017 సం//లో భారత పేసర్ జులన్ గోస్వామి తర్వాత ICC క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్న రెండో భారత మహిళా క్రికెటర్‌గానూ కొత్త రికార్డు నెలకోల్పింది.

## PKL-6 విజేత బెంగళూరు

ప్రో కబడ్డీ లీగ్ - 6వ సిజన్ చాంపియన్‌గా బెంగళూరు నిలిచింది. 2019 జనవరి 5న జరిగిన జట్టు 38 - 33 తేడాతో గుజరాత్‌పై గెలుపోందింది. PKLలో బెంగళూరు విజేతగా నిలవడం ఇదే మొదటిసారి.

## నేషనల్ టేబుల్ టెన్నిస్ చాంపియన్ షిప్

80వ నేషనల్ టేబుల్ టెన్నిస్ చాంపియన్ షిప్ కటక్‌లో ప్రారంభం అయింది. దీనిలో 35 జట్టులు, 550 మంది క్రీడాకారులు పాల్గొంటారు.

## BCCI మహిళల వన్డే టోర్నీ విజేతగా బెంగాల్

భారత క్రికెట్ నియంత్రణ మండలి (BCCI) సీనియర్ మహిళల వన్డే టోర్నమెంట్ విజేతగా బెంగాల్ జట్టు నిలిచింది. బెంగుళూరులో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బెంగాల్ 11 పరుగుల తేడాతో ఆంధ్రా జట్టుపై విజయం సాధించింది.

## డిసెంబరు - 2018

## మిస్ ఎలిగెంట్స్ ఏషియా

అరబ్ దేశం ఒమన్‌లో జరిగిన మిడ్ ఎలిగెంట్స్ ఏషియా అందాల పోటీల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించిన కర్ణాటకలోని మండ్య జిల్లాకు చెందిన స్నేహ గౌడ రన్నరప్‌గా నిలిచారు. ఆసియా వ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన అందాల భామలు ఈ పోటీల్లో పాల్గొన్నారు.

## ఆసియా చెస్ చాంపియన్ షిప్‌గా విజేత పద్మిని

ఆసియా చెస్ చాంపియన్ షిప్‌లో భారత చెస్ అంతర్జాతీయ మాస్టర్ (IM) క్రీడాకారిణి పద్మిని రౌత్ (ఒడిశా) విజేతగా నిలిచారు. ఫిలిప్పీన్స్ లో జరిగిన ఈ టోర్నీలో విజేతగా నిలిచింది. కిమాస్ యున్ (సింగపూర్) తో కలిసి సాధించింది.

## రిటైర్‌మెంటు ప్రకటించిన అనూప్ కుమార్

ప్రముఖ కబడ్డీ ప్లేయర్ అనూప్ కుమార్ కబడ్డీ క్రీడకు రిటైర్‌మెంట్ ప్రకటించారు. ఈయన 2016 ప్రపంచ కబడ్డీ జట్టులో కూడా ఉన్నారు. ఇతను 2006 సం//లో ఇంటర్నేషనల్ స్థాయిలో క్రీడలు అడడం ప్రారంభించారు.

## సింధు ప్రపంచ టూర్ టైటిల్ కైవసం

తెలుగు అమ్మాయి ప్రపంచ స్థాయిలో రికార్డు సృష్టించింది. BWF ప్రపంచ టూర్ ఫైనల్స్‌లో టైటిల్ చేజిక్కించుకుంది. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా నూతన అధ్యయనం లభించింది. మహిళల సింగిల్స్ ఫైనల్లో సింధు చిరకాల ప్రత్యర్థి రెండో సీడ్ నోజోమి ఒకుహర(జపాన్) పై విజయం సాధించింది. ఇది చైనాలోని గ్యాంగ్‌జేలో జరిగింది.

## హాకీ ప్రపంచ కప్ విజేత బెల్జియం

బెల్జియం హాకీ ప్రపంచ కప్ విజేతగా నిలిచింది. బెల్జియం 3 - 2 తో ఘూటప్‌లో మాజీ చాంపియన్ నెదర్లాండ్స్ ను ఓడించింది.

## ప్రపంచ కప్ హాకీ విజేత నెదర్లాండ్

14వ పురుషుల ప్రపంచ కప్ హాకీ టోర్నమెంట్‌లో భారత్ హాకీ జట్టు పరాజయం పాలైంది. ఒడిషా రాజధాని భువనేశ్వర్‌లోని జరిగిన ఫైనల్లో నెదర్లాండ్స్ చేతిలో భారత్ పరాజయం పాలయింది. ఈ జట్టులో భారత హాకీ కెప్టెన్‌గా మన్‌ప్రీత్ సింగ్ వ్యవహరించారు.

## ఇంటర్నేషనల్ చాలెంజర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

టాటా ఓపెన్ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో సుమీత్ రెడ్డి అర్జున్ రామ చంద్రన్ జంటకు డబుల్స్ టైటిల్ లభించింది. ముంబైలో జరిగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో సుమీత్ అర్జున్ ద్వయం జెఫె - నూర్ ఇజుద్దీన్ (మలేషియా) జోడీపై విజయం సాధించింది.

## జాతీయ షూటింగ్‌లో ఇషాకు నాలుగు స్వర్ణాలు

జాతీయ షూటింగ్ చాంపియన్ షిప్‌లో హైదరాబాద్‌కు చెందిన ఇషా సింగ్ 4 స్వర్ణాలు, 2రజితాలు, 1 కాంస్య పతాకంను కైవసం చేసుకుంది. తిరువనంతపురంలో జరిగిన ఈ టోర్నీలో పలు విభాగాల్లో ఈ పతాకాలు సాధించింది.

## టాటా రెజ్లింగ్ నేషనల్స్ పోటీలు[sp]

టాటా మోటర్స్ రెజ్లింగ్ నేషనల్స్ పోటీలు ఉత్తర ప్రదేశ్‌లోని గోండాలో ప్రారంభం అయినాయి. గ్రీకు రోమన్ విభాగంలో మొదటి రోజు ఈ పోటీలు జరగనున్నాయి. దేశంలోని 27 రాష్ట్రాలు నుంచి సూమరు 800 మంది క్రీడాకారులు బరిలో దిగుతున్నారు.

## కార్లసన్‌కు చెస్ చాంపియన్ షిప్ టైటిల్

నార్వే చెందిన చెస్ క్రీడాకారుడు మాగ్నస్ కార్లసన్‌కు ప్రపంచ చెస్ చాంపియన్ షిప్ టైటిల్ లభించింది. లండన్‌లో జరిగిన ఈ క్రీడలలో కార్లసన్ 9 - 6 పాయింట్ల తేడాతో ఫాబియానో కరువానా (అమెరికా)పై విజయం సాధించాడు.

## నవంబరు - 2018

## సమీర్ వర్మకు మోదీ స్మారక టైటిల్

భారత బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సమీర్ వర్మకు సయ్యద్ మోదీ స్మారక వరల్డ్ టూర్ సూపర్ -300 టోర్నమెంట్లో పురుషుల సింగిల్స్ టైటిల్ లభించింది. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఫైనల్లో ప్రపంచ 16వ ర్యాంకర్ సమీర్‌వర్మ 36వ ర్యాంకర్ అయిన లూగ్యాంగ్‌జు చైనా పై విజయం సాధించారు.

## హామిల్టన్‌కు అబుదాబి గ్రాండ్ ప్రి టైటిల్

మెర్సిడెడ్ జట్టు డ్రైవర్ లూయిస్ హామిల్టన్‌కు ఫార్ములావన్ సిజన్‌లోని చివరి రేసు అబుదాబి గ్రాండ్‌ప్రి టైటిల్ లభించింది. యునైటెడ్ అరబ్ ఎమిరెట్స్ రాజధాని అబుదాబిలో హామిల్టన్ విజయం సాధించారు.

## పుణే టెన్నిస్ టోర్ని విజేతగా రామ్‌కుమార్

పుణె ఎటిపి చాలెంజర్ సర్క్యూట్ టెన్నిస్ టోర్ని విజేతగా రామ్‌కుమార్ రామనాథన్ - విజయ్‌సుందర్ ప్రశాంత్ జోడి (భారత్) నిలిచింది. పుణేలో జరిగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో రామ్‌కుమార్ జంట విజేతగా నిలిచింది.

## బాక్సింగ్ చాంపియన్ షిప్‌లో మేరికోమ్‌కు స్వర్ణం

మహిళల బాక్సింగ్ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భారత భాక్సర్ ఎమ్.పి. మేరికోమ్ స్వర్ణ పతకం సాధించింది. న్యూఢిల్లీలో జరిగిన ఈ క్రీడలో 48 కేజీల ఫైనల్లో మేరికోమ్ 5-0తో హనాఒఖోటా (ఉక్రియన్)పై గెలుపొందింది.

## మహిళల టీ-20 ప్రపంచకప్ విజేత ఆస్ట్రేలియా

మహిళల టీ-20 ప్రపంచకప్ విజేతగా ఆస్ట్రేలియా జట్టు నిలిచింది. అంటిగ్వాలోని నార్త్ సౌండ్‌లో జరిగిన ఫైనల్లో ఆస్ట్రేలియా జట్టు 8 వికెట్ల తేడాతో ఇంగ్లాండుపై విజయం సాధించింది. ఈ టోర్నీలో ఆస్ట్రేలియా బౌలర్ ఆష్లే గార్డనర్‌కు ప్లేయర్ ఆఫ్ ఉయ్యాట్ ఓపనర్ అలీనా హీలీకి ప్లేయర్ ఆఫ్ ద సిరిస్ లభించాయి.

## టీ 20 ప్రపంచ ఎలెవన్ కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్

భారత బ్యాటింగ్ స్టార్ హర్మన్ ప్రీత్ కౌర్ ICC మహిళల టీ 20 ప్రపంచ కప్ ఎలెవన్ కెప్టెన్‌గా ఎంపిక అయింది. టోర్నీలో ప్రదర్శన ఆధారంగా ఎంపిక చేసిన జట్టులో భారత్ నుంచి స్మృతి మాధాను పూనమ్ యాదవ్‌లకు కూడా చోటు దక్కింది.

## డేవిస్ కప్ విజేత క్రొయేషియా

క్రొయేషియా జట్టు డేవిస్ కప్‌ను గెలుచుకుంది. తొలి రివర్స్ సింగిల్స్‌లో మారిన్ సిలిచ్‌తో లుకాస్ పౌరీపై నెగ్గడంతో క్రొయేషియాకు టైటిల్ ఖాయమైంది.

## జాతీయ షూటింగ్ చాంపియన్ షిప్

జాతీయ సీనియర్ షూటింగ్ చాంపియన్ షిప్‌లో కైనన్ షెనాయ్‌కు స్వర్ణం లభించింది. రాజస్తాన్‌లోని జైపూర్‌లో జరిగిన ఈవెంట్‌లో హరియానాకు చెందిన లక్షయ్ షెరాన్‌కు రజితం లభించింది.

## టాటా స్టీల్ ఇండియా చెస్ విజేత ఆనంద్

టాటా స్టీల్ ఇండియా అంతర్జాతీయ బ్లిడ్జ్ చెస్ టోర్నమెంట్ విజేతగా విశ్వనాధన్ ఆనంద్ నిలిచారు. ఈ టోర్నీ కలకత్తాలో జరిగింది.

## ATP ప్రపంచ టూర్ ఫెనల్స్ విజేత జ్వెరెస్

పురుషుల టెన్నిస్ సీజన్ ATP వరల్డ్ టూర్ ఫైనల్లో జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెస్ విజేతగా నిలిచాడు. లండన్‌లో జరిగిన టోర్నీలో జ్వెరెస్ సెర్బియకి చెందిన నోవాక్ జోకోవిచ్‌ను ఓడించారు.

## బెంగుళూరు టెన్నిస్ టోర్నమెంట్ విజేతగా ప్రజ్నేశ్

బెంగుళూరు ఓపెన్ ATP చాలెంజర్ టెన్నిస్ టోర్నమెంట్ విజేతగా భారత డేవిస్ కప్ ఆటగాడు ప్రజ్నేశ్ గుణేశ్వరన్ నిలిచారు. పురుషుల సింగిల్స్‌లో ప్రజ్నేశ్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్లేయర్ సాకేత్ మైనేని పై విజయం సాధించారు.

## పంకజ్‌కు బిలియర్డ్స్ చాంపియన్ షిప్

భారత క్యూ స్పోర్ట్స్ (బిలియర్డ్స్, స్నూకర్) ఆటగాడు పంకజ్ అద్వానీ IBSF ప్రపంచ బిలయర్డ్స్ చాంపియన్ షిప్ టైటిల్ గెలుచుకున్నాడు. మయన్మార్‌లోని యాంగూన్‌లో జరిగిన లాంగ్ ఆఫ్ ఫార్మట్ ఫైనల్లో పంకజ్ 1500 - 299 పాయింట్ల తేడాతో భారత్‌కు చేందిన భాస్కర్ బాల చంద్రపై విజయం సాధించాడు.

## అంకిత - కర్మన్ జోడిని తొలి WTA టైటిల్

భారత టెన్నిస్ మహిళల సింగిల్స్ నెంబర్‌వన్, నెంబరు - 2 క్రీడాకారిణులు అంకితారైనా, కర్మన్ కౌర్ థండి డబుల్స్‌లో తొలి టైటిల్‌ను గెలుచుకున్నారు. తెపి సిటీలో, తైపీ ఓపెన్ ఫైనల్లో అంకిత కర్మన్ జంట రష్యాకు చెందిన ఓల్గా దోరోషినా - నటెలా జలమిట్జె జంటలతో తలపడింది.

## బిలియర్డ్స్ చాంపియన్ షిప్ విజేత పంకజ్

ప్రపంచ బిలియర్డ్స్ 150 ఆఫ్ పాయింట్ల ఫార్మట్ చాంపియన్ షిప్ విజేతగా భారత క్యూ స్పోర్ట్స్ స్టార్ ప్లేయర్ పంకజ్ అద్వానీ నిలిచారు. ఈయన మయన్మార్ పై విజయం సాధించాడు.

## అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్ విజేతగా ఆనంద్

టాటా స్టీల్ ఇండియా అంతర్జాతీయ బ్లిట్జ్ చెస్ టోర్నమెంట్ విజేతగా విశ్వనాథన్ ఆనంద్ నిలిచాడు. కోలకతాలో 10 మంది గ్రాండ్ మాస్టర్ల మధ్య 18 రౌండ్ల పాటు జరిగిన ఈ టోర్నీ ఆనంద్, హి కారు నకముర (అమెరికా) 12.5 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచారు. అయితే విజేతను నిర్ణయించడానికి వీరిద్దరి మధ్య టై బ్రేక్‌ను నిర్వహించగా ఆనంద్ నకమురను ఓడించాడు.

## న్యూఢిల్లీలో మహిళల బాక్సింగ్ చాంపియన్ షిప్

పదో ప్రపంచ మహిళల బాక్సింగ్ చాంపియన్ షిప్ న్యూఢిల్లీలో ప్రారంభం అయింది. ఈ పోటీలు మొత్తం 10 విభాగాల్లో కలిపి 73 దేశాలకు చెందిన 300కు పైగా బాక్సర్లు పాల్గొన్నారు.

## బ్రెజిల్ గ్రాండ్ ప్రీ విజేత లూయిస్ హామిల్టన్

బ్రెజిల్ గ్రాండ్ ప్రీ రేసులో లూయిస్ హామిల్టన్ నిర్ణీత 71 ల్యాపలను గంటా 27 నిమిషాల 09.066 సెకన్లులో ముగించి విజేతగా నిలిచాడు. వెర్ స్టాపెన్ (రెడ్ బుల్) రెండో స్థానంలో, కి.మీ రైకోనెన్ (ఫెరారీ) మూడో స్థానంలో నిలిచాడు.

## ఆలీబాబా సింగిల్స్ డేరికార్డు

చైనా ఈ - కామర్స్ దిగ్గజం ఆలీబాబా 2018 నవంబరు 11న నిర్వహించిన సింగిల్స్ డే సేల్ కొత్త రికార్డు సృష్టించింది. గత సం// (2017) సింగిల్ డే రోజున 25 బిలియన్ డాలర్ల విక్రయాలు కేవలం 16 గంటల్లో సాధించి తన రికార్డు తానే తిరగరాసుకుంది.

## ఇంటర్నెషనల్ బాక్సింగ్ అసోషియేషన్

ఉజ్బెకిస్తాన్ వ్యాపార వ్యక్తి గఫర్ రకిమావ్ అంతర్జాతీయ బాక్సింగ్ అసోషియేషన్‌కు అధ్యక్షుడిగా ఎన్నిక అయినారు. ఓటింగ్‌లో 134 మంది పాల్గోనగా 86 మంది ఈయనకు అనుకులంగా ఓటు వేయడం జరిగింది.

## చైనా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్ - 750

చైనా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్ 750 టోర్నీలో ప్రపంచ నెంబర్ వన్ కెంటో మెమోటా విజేతగా నిలిచారు. మెమోటా 21-13, 11-21, 21-16తో చౌ తియెన్ చెన్ (చైనీస్ తైపీ)పై విజయం సాధించారు.

## మహిళల T20 ప్రపంచ కప్ ప్రారంభం

ఆరో మహిళల T20 ప్రపంచ కప్ వెస్టిండిస్‌లో ప్రారంభం అయింది. 2018 నవంబరు 9 నుండి 24వ తేదీ వరకు జరుగుతాయి. ఈ టోర్నీలో భారత్ సహా మొత్తం 10 జట్లు పాల్గోంటున్నాయి.

## ఆసియా షూటింగ్ చాంపియస్ షిప్

ఆసియా ఎయిర్ గన్ షూటింగ్ చాంపియస్ షిప్‌లో భారత షూటర్ సౌరబ్ చౌదరి స్వర్ణం పతకం సాధించాడు. కువైట్‌లో జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ జూనియర్ విభాగంలో 239.8 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచారు.

## ఆసియా షూటింగ్‌లో అంగద్‌కు స్వర్ణం

ఆసియా షాట్‌గన్ షూటింగ్ చాంపియస్ షిప్‌లో భారత షూటర్ అంగద్ వీర్ బాజ్వాకు స్వర్ణపతాకం లభించింది. కువైట్‌లో జరిగిన పురుషుల స్కీట్ విభాగం ఫైనల్లో అంగద్ విజయం సాధించారు.

## పోలీస్ ఓపెస్ విజేత రితూపర్ణదాస్

పోలీస్ ఓపెస్ అంతర్జాతీయ రితూపర్ణదాస్ విజేతగా నిలిచింది. పోలాండ్‌లో 2018లో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో రితూపర్ణదాస్ భారత్‌కే చెందిన గుమ్మడి నృశాలిపై నెగ్గింది.

## లేవర్ కప్ విజేత యూరోప్

పురుషుల టెన్నిస్‌లో యూరోప్ రాడ్ లేవర్ కప్‌ను యూరప్ జట్టు దక్కించుకుంది. ఫెదరర్ (స్విట్జర్లాండ్) గాఫిన్(బెల్జియం), ఎడ్మండ్ (బ్రిటన్)లో కూడిన యూరప్ జట్టు ప్రపంచ జట్టుపై గెలుపొందింది.

## వరల్డ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియస్ షిప్స్ ప్రారంభం

కెనడాలో లీవింగ్ BWF వరల్డ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియాన్ షిప్స్ పోటీలు ప్రారంభం అయినాయి. ఈ పోటీలు రెండు వారాల పాటు జరుగుతాయి.

## సార్లార్‌లక్స్ ఓపెస్ విజేత శుభాంకర్

సార్లార్‌లక్స్ ఓపెస్ టూర్ సూపర్ 100 టోర్నమెంట్‌లో భారత యువ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు శుభాంకర్ డే విజేతగా నిలిచాడు, జర్మనీ నగరంలోని జరిగిన ఫైనల్లో రాజీవ్ ఉసెఫ్ (ఇంగ్లాండ్)ను ఓడించారు.

## రెజ్లింగ్ నుంచి యోగేశ్వర్ దత్ విరమణ

భారత రెజ్లర్ యోగేశ్వర్ దత్ రెజ్లింగ్ నుంచి విరమించాడు. హర్యానాకు చెందిన యోగేశ్వర్ 2012వ సం||లో లండన్ ఒలింపిక్స్‌లో కాంస్యం, 2014 కామన్వెల్త్ గేమ్స్, 2014 సం||లో ఏషియాన్ గేమ్స్‌లలో భారత్‌కు స్వర్ణ పతకాలు అందించాడు.

## శాఫ్ అండర్ - 15 ఫుట్‌బాల్ ఇండియా

శాఫ్ అండర్ - 15 ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో భారత్ కాంస్యం దక్కించుకుంది. 1-0 పాయింట్లతో నేపాల్‌ను ఓడించింది.

## ఖాతార్‌లో ప్రపంచ కార్పొరేట్ గేమ్స్

ఖాతార్‌లో 23వ ప్రపంచ కార్పొరేట్ గేమ్స్ 2019 నవంబరు 6 నుండి 9 వరకు జరుగుతాయి. దాదాపు 8000 మంది అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు పాల్గొంటారు.

## భారత్‌కు అయిదు వన్డేల సీరిస్

భారత్ - వెస్టిండీస్ మధ్య జరిగిన అయిదు వన్డేల సీరిస్‌ను భారత్ సోంతం చేసుకుంది. కేరళలో తిరువనంతపురంలోని గ్రీస్ ఫీల్డ్ స్టేడియంలో జరిగిన చివరి వన్డేలో భారత్ 9 వికెట్ల తేడాతో వెస్టిండీస్ పై విజయం సాధించింది. విరాట్ కోహ్లీకి "మ్యాస్ ఆఫ్ ద" సీరిస్ అవార్డు దక్కింది.

## దేశవాళీ టోర్ని రంజీ ట్రోఫీ ప్రారంభం

దేశవాళీ అత్యున్నత టోర్ని రంజీ ట్రోఫీ 2018 నవంబరు 1న ప్రారంభం అయింది. ఈ టోర్నిలో మొత్తం 37 జట్లు పాల్గొంటున్నాయి. కొత్తగా మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, మిజోరం, ఉత్తరఖండ్, సిక్కిం, నాగాలాండ్, మేఘాలయాలతో పాటు బీహార్, పుదుచ్చేరి జట్లు ఈ సారి రంజీ ట్రోఫీలో బరిలో దిగుతున్నాయి. రంజీ ట్రోఫీలో పాల్గొంటున్న 37 జట్లను 4 గ్రూపులుగా విభజించారు. ఈ ట్రోఫీ తిరువనంతపురం (కేరళ), విశాఖపట్నం (ap)లో జరుగుతాయి.

## పంకజ్ ఏషియాస్ స్నూకర్ టైటిల్

పుణేలో జరిగిన ఏషియాస్ స్నూకర్ టూర్ టైటిల్‌ను పంకజ్ అద్వానీ సాధించాడు. ఈయన చైనాకు చెందిన జూరిటీపై 6 - 1 పాయింట్లతో విజయం సాధించాడు.

### అక్టోబరు - 2018

## ప్రపంచ బిలియర్డ్స్ చాంపియస్‌గా సౌరవ్

ప్రపంచ బిలియర్డ్స్ చాంపియస్ టైటిల్-2018 విజేతగా భారత బిలియర్డ్స్ ఆటగాడు సౌరవ్ కొఠారి నిలిచాడు. ఇంగ్లాండ్‌లోని లీడ్స్‌లో జరిగిన ఫైనల్లో కోల్‌కతాకు చెందిన సౌరవ్ కొఠారి 1134-944 పాయింట్ల తేడాతో ప్రపంచ మాజీ చాంపియస్ పీటర్ గిల్‌క్రిస్ట్ (సింగపూర్)పై గెలుపొందాడు.

## అంతర్జాతీయ క్రికెట్ నుంచి బ్రావో విరమణ

టీ-20 స్పెషలిస్టు, ఆల్‌రౌండర్‌గా ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులకు సుపరిచితుడైన వెస్టిండీస్ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో అంతర్జాతీయ క్రికెట్ నుంచి విరమించాడు. 2004 సంవత్సరంలో ఇంగ్లాండ్‌తో లార్డ్స్‌లో జరిగిన టెస్టు ద్వారా వెస్టిండీస్ తరపున అరంగేట్రం చేశాడు.

## ప్రపంచ రెజ్లింగ్‌లో పూజకు కాంస్యం

భారత రెజ్లర్ పూజ దండా ప్రపంచ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించింది. ఆమె 10-7తో ఐరోపా చాంపియన్ గ్రేస్ జాకబ్ బులేన్‌ను ఓడించింది.

## యూఎస్ గ్రాండ్ ప్రి విజేతగా కిమ్‌రైకోనెన్

యూఎస్ గ్రాండ్ ప్రి రేసు విజేతగా ఫెరారీ డ్రైవర్ కిమ్‌రైకోనెన్ నిలిచాడు. అమెరికాలోని ఆస్టిన్‌లో జరిగిన ఈ రేసులో 56 ల్యాప్‌ల రేసును అందరికంటే వేగంగా రైకోనెన్ 1 గంటా 34 నిమిషాల 18.84 సెకన్లలో పూర్తిచేసి విజయం సాధించాడు.

## షాంఘై ఓపెన్ చెస్ టోర్నీ విజేత లలిత్

షాంఘై ఓపెన్ అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్ విజేతగా ఆంధ్రప్రదేశ్ గ్రాండ్ మాస్టర్ ఎం.ఆర్.లలిత్ బాబు నిలిచాడు. చైనాలో జరిగిన ఈ టోర్నీలో లలిత్ బాబు నిర్ణీత తొమ్మిది రౌండ్‌ల తరువాత ఏడు పాయింట్లతో లీడి (చైనా), దాయ్ చాంగ్రెన్ (చైనా)లతో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచారు.

## రెజ్లింగ్ లో భజరంగ్ కి రజతం

ప్రపంచ సీనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో భారత రెజ్లర్ భజరంగ్ పూనియాకి రజత పతకం లభించింది. హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లో పురుషుల ఫ్రీస్టైయిల్ 65 కేజీల విభాగం ఫైనల్లో భజరంగ్ (హరియాణా) టకుటో ఒటోగురో (జపాన్) చేతిలో ఓడి రజితం దక్కించుకున్నాడు.

## క్రికెట్ నుండి ప్రవీణ్ కుమార్ విరమణ

భారత పేస్ బౌలర్ ప్రవీణ్ కుమార్ క్రికెట్ నుండి విరమిస్తున్నట్లు ప్రకటించాడు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రవీణ్ 2007వ సంవత్సరంలో పాకిస్తాన్‌తో జైపూర్‌లో జరిగిన వన్డేతో అంతర్జాతీయ కెరీర్‌ను మొదలు పెట్టాడు. 2012 సం|| వరకు సాగిన అంతర్జాతీయ కెరీర్‌లో 68 వన్డేలు ఆడిన ప్రవీణ్ 77 వికెట్లు పడగొట్టాడు. 2008 సం||లో కామన్వెల్త్ బ్యాంక్ ట్రోఫీని భారత్ ఈయన ఆధ్వర్యంలో చేజిక్కించుకుంది.

## విజయ్‌హజారే విజేత ముంబై

విజయ హజారే ట్రోఫీని ముంబై మూడవసారి గెలిచింది. ఢిల్లీతో జరిగిన ఫైనల్లో ముంబై 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

## డచ్ ఓపెన్ విజేత సౌరభ్ వర్మ

డచ్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-100 టోర్నీ విజేత బ్యాడ్మింటన్ ప్లేయర్ సౌరభ్ వర్మ నిలిచాడు. నెదర్లాండ్స్‌లో జరిగిన ఫైనల్లో సౌరభ్ జూన్ వెవెయ్ (మలేషియా)పై విజయం సాధించారు.

## భారత్‌కు రెండు టెస్టులు

వెస్టిండీస్, భారత్‌ల మధ్య జరిగిన రెండు టెస్టు సీరీస్‌లను భారత్ కైవసం చేసుకుంది. హైదరాబాద్‌లో జరిగిన రెండో టెస్టులో భారత్ 10 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌పై విజయం సాధించింది.

## షాంఘై మాస్టర్స్ విజేత జొకోవిచ్

షాంఘై మాస్టర్స్ టోర్నీ పురుషుల సింగిల్స్ విజేతగా సెర్బియాకి చెందిన నొవాక్ జొకోవిచ్ నిలిచాడు. చైనాలోని షాంఘైలో జరిగిన ఫైనల్లో జొకోవిచ్, బొర్నా కొరిచ్ (క్రియేషియా)పై గెలుపొందాడు.

## 36వ జాతీయ క్రీడలు

36వ జాతీయ క్రీడలు 2019 మార్చి 30వ తేదీ నుండి ఏప్రిల్ 14 వ తేదీ వరకు గోవాలో జరుగుతాయి. ఈ విషయాన్ని ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ తెలియజేసింది.

## పారా ఆసియా క్రీడల్లో భారత్‌కు 9వ స్థానం

పారా ఆసియా క్రీడల్లో భారత్ 72 పతకాలతో 9వ స్థానంలో నిలిచింది. 15 స్వర్ణాలు, 24 రజతాలు, 33 కాంస్యాలు వచ్చినవి. 172 పతకాలతో చైనా అగ్రస్థానంలో నిలిచింది. 2014 పారా ఆసియా క్రీడల్లో 33 పతకాలు సాధించింది.

## టీటీ యూత్ చాంపియన్‌షిప్

జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ (TT) యూత్ చాంపియన్‌షిప్ బాలికల సింగిల్స్ విభాగంలో హైదరాబాద్‌కి చెందిన ఆకుల శ్రీజ విజేతగా నిలిచింది. మహారాష్ట్రలోని పూణేలో జరిగిన ఈ టోర్నీలో శ్రీజ రిజర్వ్

బ్యాంక్ ఆఫ్ ఇండియా తరఫున బరిలో దిగింది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రాప్తి సేస్‌పై గెలుపొందింది.

## పారా ఆసియా క్రీడలు

ఇండోనేషియా రాజధాని జకార్తాలో జరుగుతున్న పారా ఆసియా క్రీడల్లో భారత్ మూడు స్వర్ణ పతకాలను గెలుచుకుంది. పురుషుల విభాగంలో జావెలిన్ త్రో ఈవెంట్‌లో భారత్‌కి చెందిన సందీప్ చౌదరి, మహిళల విభాగంలో 1500 మీటర్ల పరుగులో, పురుషుల విభాగం 50 మీటర్ల బటర్‌ఫ్లయ్ ఎస్7 పోటీ (స్విమ్మింగ్) సుయశ్ జాదవ్ బంగారు పతకాలను సాధించారు.

## 56వ గ్రాండ్ మాస్టర్‌గా హర్ష భరత్‌కోటి

భారత్ నుంచి 56వ గ్రాండ్ మాస్టర్‌గా హైదరాబాద్‌కి చెందిన హర్ష భరత్‌కోటి నిలిచాడు. అహ్మదాబాద్‌లో జరుగుతున్న గుజరాత్ ఓపెన్ అంతర్జాతీయ గ్రాండ్ మాస్టర్స్ టోర్నీలో 18 సం||ల హర్ష వరుసగా విజయం సాధించి 8 రేటింగ్ పాయింట్లు సాధించాడు. తెలంగాణ నుండి GM హోదా పొందిన రెండవ క్రీడాకారుడు.

## ప్రో కబడ్డీ లీగ్ ఆరో సీజన్ ప్రారంభం

ప్రో కబడ్డీ లీగ్ ఆరో సీజన్ చెన్నైలో ప్రారంభం అయింది. మూడు నెలలపాటు 2019 జనవరి 5వ తేదీ వరకు జరిగే ఈ లీగ్‌లో మొత్తంలో 12 జట్లు పాల్గొంటున్నాయి. ఈ లీగ్‌ను మొత్తం 13 వేదికల్లో నిర్వహిస్తున్నారు. ఈ లీగ్ వేలంలో అత్యధికంగా రూ. 1.51 కోట్లతో హరియాణా స్టీలర్స్ తరఫున బరిలోకి దిగుతున్న మోనూగోయంత్ అగ్రస్థానంలో నిలిచాడు.

## ప్రపంచ అండర్-16 స్నూకర్ చాంపియన్‌షిప్

అంతర్జాతీయ బిలియర్డ్స్, స్నూకర్ సమాఖ్య (IBSF) ప్రపంచ అండర్-16 స్నూకర్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన కీర్తన పాండియన్ స్వర్ణం సాధించింది. కీర్తన అల్బీనా లెస్‌చుక్ (బెలారస్)పై గెలిచింది.

## మూడో యూత్ ఒలింపిక్స్

అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో మూడో యూత్ ఒలింపిక్స్ పోటీలు 2018 అక్టోబరు 6వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరుగుతాయి. ఈ ఒలింపిక్స్‌లో 32 క్రీడాంశాల్లో 4000 మంది ఆటగాళ్లు పాల్గొంటారు. ఒలింపిక్స్‌లో తొలిసారిగా 'లింగ సమానత్వం' అనే నేపథ్యాన్ని ఈ క్రీడల్లో చేర్చారు. దీని ప్రకారం ఈ పోటీల్లో పాల్గొనే పురుషులు, స్త్రీలు సమానంగా ఉండాలి. యూత్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుకల్లో భారత పతాకధారిగా షూటర్ మను భాకర్ వ్యవహరించింది.

## భారత్ పతాకధారిగా తంగవేలు

రియో పారాలింపిక్స్ చాంపియన్ తంగవేలు మరియప్పన్ పారా ఆసియా క్రీడల్లో భారత పతాకధారిగా జట్టును నడిపించనున్నారు. ఇండోనేషియాలోని జకార్తలో 2018 అక్టోబరు 6వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఈ క్రీడలు జరుగుతాయి.

## మహిళల ఫుట్‌బాల్ జాతీయ చాంపియన్

మహిళల 24వ జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌ను మణిపూర్ కైవసం చేసుకుంది. ఒడిషాలోని బారాబతి స్టేడియంలో అక్టోబరు 2 (2018)న జరిగిన ఆటలో ఒడిషాపై విజయం సాధించింది.

## సెప్టెంబరు - 2018

## గురుగ్రామ్‌లో బధిరుల టీ20 ప్రపంచకప్

హర్యానాలోని గురుగ్రామ్‌లో బధిరుల టీ20 ప్రపంచకప్‌ను నిర్వహించనున్నారు. బధిరుల అంతర్జాతీయ క్రికెట్ మండలి ఆధ్వర్యంలో డెఫ్ క్రికెట్ సొసైటీ ఈ టోర్నమెంట్‌ను నిర్వహించనుంది. ఈ క్రీడా పోటీలు 8 రోజులు జరుగుతాయి.

## 8వ ఏషియన్ యోగా క్రీడలు

8వ ఏషియన్ యోగా క్రీడలు తిరువనంతపురంలో జరిగాయి. ఈ క్రీడలను ఏషియన్ యోగా ఫెడరేషన్ నిర్వహించింది. 12 ఏషియాన్ దేశాలు ఈ క్రీడలలో పాల్గొన్నాయి.

## భారత్‌కు అయిదు మ్యాచ్‌ల సిరీస్

భారత్, శ్రీలంక మహిళల జట్ల మధ్య జరిగిన అయిదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగిన చివరి మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది.

## పాన్ పసిఫిక్ ఓపెన్ టెన్నిస్

ప్రతిష్ఠాత్మకమైన పాన్ పసిఫిక్ ఓపెన్ టెన్నిస్ టైటిల్‌ను చెక్ రిపబ్లిక్‌కు చెందిన కరోలినా ప్లిస్కోవా కైవసం చేసుకుంది. టోక్యోలో జరిగిన ఫైనల్లో ప్లిస్కోవా 6-4, 6-4 తేడాతో జపాన్ క్రీడాకారిణి, యుఎస్ ఓపెన్ చాంపియన్ నవోమి ఒసాకాను ఓడించింది.

## ప్రపంచ మహిళా బాక్సింగ్ చాంపియన్‌షిప్

ప్రపంచ మహిళా బాక్సింగ్ చాంపియన్‌షిప్ న్యూఢిల్లీలో 2018 నవంబరు నెలలో జరుగుతుంది. దశాబ్దకాలం తరువాత మరల ఇండియాలో జరుగుతుంది.

*Download Telugu Daily PDF from*: http://www.freejobalert.com/dailypdftelugu


## చైనా ఓపెన్ BWF

చైనా ఓపెన్ BWF ప్రపంచ టూర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ పరాజయం పాలయింది. ఈ టోర్నీలో మహిళల సింగిల్స్ పోరులో మూడో సీడ్ సింధు 11-21, 21-11, 15-21తో అయిదో సీడ్ చెన్ (చైనా) చేతిలో ఓడింది. పురుషుల సింగిల్స్‌లో ఏడో సీడ్ శ్రీకాంత్ 9-21, 11-21తో మూడో సీడ్ కెంటో మొమొట (జపాన్) చేతిలో ఓడిపోయారు.

## అంతర్జాతీయ బ్యాడ్మింటన్ డబుల్స్

అంతర్జాతీయ బాడ్మింటన్ డబుల్స్‌లో భారత జోడి విజయం సాధించింది. చైనా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నమెంట్‌లో సాత్విక్ సాయిరాజ్ - అశ్విని పొన్నప్ప ద్వయం ప్రపంచ 12వ ర్యాంక్ జోడి లారెన్ స్మిత్, మార్కస్ ఇలిస్ (ఇంగ్లాండ్)ను ఓడించింది. మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 25వ ర్యాంక్ జంట సాత్విక్ - అశ్విని 21-13, 20-22, 21-17 తో ఈ సంవత్సరం గోల్డ్‌కోస్ట్ కామన్వెల్త్ గేమ్స్‌లో రజితం నెగ్గిన లారన్ స్మిత్ - మార్కస్ ఇలిస్ జోడిని ఓడించి ప్రీక్వార్టర్ ఫైనల్‌కు చేరింది.

## విజయ్‌కు రజతం

ప్రపంచ జూనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో భారత రెజ్లర్ విజయ్ రజత పతకం సాధించాడు. స్లొవేకియాలో జరిగిన పురుషుల గ్రీకో రోమన్ 60 కేజీల ఫైనల్లో విజయ్ 0-10తో కమల్ (టర్కీ) చేతిలో ఓడిపోయాడు.

## హిమ దాస్‌కు అడిడాస్ స్పాన్సర్‌షిప్

భారత స్టార్ అథ్లెట్ హిమ దాస్‌కు ప్రముఖ క్రీడా పరికరాల సంస్థ అడిడాస్ స్పాన్సర్‌షిప్ చేస్తుంది. ఈమేరకు అస్సాం ప్రింటర్స్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఫిన్‌లాండ్‌లో జరిగిన ప్రపంచ అండర్-20 ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం గెలిచిన భారత అథ్లెట్‌గా ఆమె చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ఆసియా క్రీడల్లో స్వర్ణంతో పాటు రెండు రజితాలు గెలిచింది. అందుకే అడిడాస్ కంపెనీ ఆమె కోసం ప్రత్యేకంగా ప్రీమియం షూసను తయారు చేసి ఒక బూటుపై హిమ దాస్ అని ఇంకో దానిపై క్రియేటివ్ హిస్టరీ అని ముద్రించింది.

## మారథాన్‌లో ఎలియుడ్ ప్రపంచ రికార్డు

పురుషుల మారథాన్‌లో కెన్యాకు చెందిన ఎలియుడ్ కిప్‌చోగె ప్రపంచ రికార్డు నమోదు చేశాడు. బెర్లిన్ మారథాన్‌లో 42.195 కిలోమీటర్ల దూరాన్ని 2 గంటల ఒక నిమిషం 39 సెకన్లలో పూర్తి చేసి 2014 సం||లో జరిగిన బెర్లిన్ మారథాన్‌లోనే కెన్యాకు చెందిన డెన్నిస్ కిమిట్టో చేసిన రికార్డును అధిగమించాడు.

## CPL విజేత నైట్ రైడర్స్

ప్రతిష్ఠాత్మకమైన కరేబీయన్ ప్రీమియర్ లీగ్ (CPL) ట్వంటీ-20 టోర్నమెంట్‌లో ట్రిన్‌బాగో నైట్ రైడర్స్ విజేతగా నిలిచింది. ఫైనల్లో నైట్ రైడర్స్ 8 వికెట్ల తేడాతో గయానా అమెజాన్ వారియర్స్ జట్టును చిత్తు చేసి ట్రోఫీని సొంతం చేసుకుంది.

## బాక్సింగ్‌లో మూడు స్వర్ణాలు

అహ్మెట్ కామెర్ట్ బాక్సింగ్ టోర్నీలో భారత బాక్సర్లు విజయం సాధించారు. సిమ్రాన్‌జిత్ కౌర్ (64 కేజీ), మోనిక (48 కేజీ), భాగ్యవతి కచారి (81 కేజీ) స్వర్ణ పతకాలు సొంతం చేసుకున్నారు. ఇస్తాన్‌బుల్‌లో జరిగిన ఫైనల్లో టర్కీపై విజయం సాధించారు.

## మిథాలీ రాజ్ ప్రపంచ రికార్డు

మహిళల క్రికెట్‌లో అత్యధిక వన్డే మ్యాచుల్లో జట్టుకు నాయకత్వం వహించిన క్రికెటర్‌గా భారత కెప్టెన్ మిథాలీ రాజ్ ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇప్పటివరకు 118 వన్డేలకు మిథాలీ రాజ్ కెప్టెన్‌గా వ్యవహరించారు. ఇంగ్లాండ్ క్రికెటర్ చార్లోట్ ఎడ్వర్ట్ పేరుతో ఉన్న రికార్డును మిథాలీ రాజ్ బద్దలు కొట్టింది.

## మన్ కౌర్‌కు స్వర్ణం

వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో భారత్‌కు చెందిన 102 సంవత్సరాల మన్ కౌర్ స్వర్ణం సాధించింది. స్పెయిన్‌లోని మలగాలో జరిగిన 200 మీటర్ల పరుగులో మన్ కౌర్ (పాటియాల) విజయం సాధించింది. 2016 సం||లో అమెరికాలో జరిగిన మాస్టర్స్ క్రీడల్లో 100 ఏళ్ల వయస్సుగల ఈమె స్వర్ణం సాధించింది.

## క్రికెట్‌కు కాలింగ్ వుడ్ గుడ్‌బై

లండన్‌లో ఆల్‌రౌండర్ పాల్ కాలింగ్‌వుడ్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. 68 టెస్టులు, 197 వన్డేలు, 36 టీ20 మ్యాచ్‌లు ఆడిన కాలింగ్ వుడ్ సారథ్యంలో ఇంగ్లండ్ జట్టు 2010 సం||లో టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది.

## పటౌడి ట్రోఫీ విజేత ఇంగ్లాండ్

భారత్, ఇంగ్లాండ్‌ల మధ్య జరిగిన 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ విజేతగా ఇంగ్లాండ్ నిలిచింది. లండన్‌లో జరిగిన పటౌడి ట్రోఫీని 4-1తో కైవసం చేసుకుంది. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌ను కోహ్లీ, సామ్ కరన్‌లు ఉమ్మడిగా పొందారు.

## హాకీ నుంచి సర్దార్ సింగ్ విరమణ

భారత హాకీ జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సర్దార్ సింగ్ అంతర్జాతీయ హాకీ నుంచి విరమించాడు. ఈయన 2006 సంవత్సరంలో తొలిసారి జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. 2008 నుండి 2016 వరకు భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించారు.

## కాంటినెంటల్ కప్‌లో అర్పీందర్‌కు కాంస్యం

IAAF కాంటినెంటల్ కప్‌లో భారత్‌కు చెందిన ట్రిపుల్ జంపర్ అర్పీందర్ సింగ్ కాంస్యం గెలుచుకున్నాడు. చెక్ రిపబ్లిక్‌లోని ఒస్ట్రాకలో జరిగిన ఈవెంట్‌లో 16.59 మీటర్లు దూకి మూడో స్థానంలో నిలిచాడు. ఈ కప్‌లో పతకం సాధించిన తొలి భారత క్రీడాకారుడిగా రికార్డు సృష్టించాడు.

## స్విమ్మింగ్‌లో పీటీ ప్రపంచ రికార్డు

బ్రిటన్ స్విమ్మర్ ఆడమ్ పీటీ బ్రెస్ట్ స్ట్రోక్ 100 మీటర్ల స్విమ్మింగ్‌లో ప్రపంచ రికార్డు అధిగమించారు. గ్లాస్గోలో జరిగిన యూరోపియన్ ఛాంపియన్‌షిప్‌లో పీటీ 100 మీటర్ల రేసును 57 సెకండ్లలో ముగించి కొత్త చరిత్ర సృష్టించారు.

## US ఓపెన్ మహిళల డబుల్స్ టైటిల్

ఆష్ బార్టీ, కోకో వాండ్వెఘే జోడికి US ఓపెన్ మహిళల డబుల్స్ టైటిల్ - 2018 లభించింది. అమెరికాలోని న్యూయార్క్‌లో డబుల్స్ ఫైనల్లో బార్టీ (ఆస్ట్రేలియా), వాండ్వెఘే (అమెరికా) జంట టిమియా బాబోస్ (హంగేరి), క్రిస్టినా మ్లాదినోవిక్ (ఫ్రాన్స్) జోడిపై విజయం సాధించింది.

## బ్యాడ్మింటన్‌లో భారత్ జోడి గెలుపు

ఉక్రెయిన్‌లో జరిగిన పురుషుల డబుల్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ జోడి గెలిచింది. RSL ఖార్కివ్ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో కృష్ణప్రసాద్, ధ్రువ్ కపిల జోడి టైటిల్‌ను గెలుచుకుంది.

## US పురుషుల సింగిల్స్ విజేత

US ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా సెర్బియా ఆటగాడు నొవాక్ జకోవిచ్ నిలిచాడు. అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగిన ఫైనల్లో జకోవిచ్ 6-3, 7-6(4), 6-3 తేడాతో మూడోసీడ్ డెల్‌పొట్రో అర్జెంటీనాపై విజయం సాధించాడు.

## 2018 US ఓపెన్ మహిళల సింగిల్స్

జపాన్ క్రీడాకారిణి నవోమి ఒసాకా 6-2, 6-4తో సెరినా విలియమ్స్‌పై 2018 US ఓపెన్ మహిళల సింగిల్స్‌లో విజయం సాధించింది. ఆమె కెరీర్‌లో తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్ ఇది.

## దులీప్ ట్రోఫీ విజేతగా ఇండియా "బ్లూ"

దేశవాలీ ఫస్ట్‌క్లాస్ క్రికెట్ టోర్నమెంట్ 57వ దులీప్ ట్రోఫీ 2018-19 విజేతగా ఇండియా బ్లూ నిలిచింది. తమిళనాడులోని దిండిగల్‌లో జరిగిన మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఇండియా రెడ్‌పై ఇన్నింగ్స్, 187 పరుగుల తేడాతో ఇండియా బ్లూ విజయం సాధించింది.

## ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్

ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు రెండు స్వర్ణాలు, ఓ రజతం, ఓ కాంస్యం పతకాలు లభించాయి. దక్షిణ కొరియాలోని చాంగ్‌వాన్‌లో జరిగిన పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో హృదయ్ హజారికా స్వర్ణం సాధించగా, మహిళల టీమ్ విభాగంలో భారత జట్టు బంగారు పతకం కైవసం చేసుకుంది.

## మెక్సికో క్లబ్ కోచ్‌గా మారడోనా

1986లో అర్జెంటీనాను ప్రపంచ ఫుట్‌బాల్ విజేతగా నిలిపిన స్టార్ ఆటగాడు డీగో మారడోనా మెక్సికన్ టీమ్‌కు కోచ్‌గా ఉండేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. మెక్సికోలో ప్రఖ్యాతి చెందిన డొరాడాస్ క్లబ్ టీమ్‌కు ఆయన కోచ్‌గా వ్యవహరిస్తారు.

## ఇటలీ గ్రాండ్ ప్రి విజేత హామిల్టన్

మెర్సిడెస్ జట్టు డ్రైవర్ లూయిస్ హామిల్టన్ ఇటలీ గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ రేసులో విజేతగా నిలిచాడు. 53 ల్యాపల్ ఈ రేసును హామిల్టన్ గంటా 16 నిమిషాల 54.484 సెకన్లలో ముగించి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు.

## క్రికెట్‌కు ఆలిస్టర్ కుక్ వీడ్కోలు

ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ ఆలిస్టర్ కుక్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాడు. కుక్ తన కెరీయర్‌లో మొత్తం 160 టెస్టులాడి 44.88 సగటుతో 12254 పరుగులు చేసిన కుక్ 32 సెంచరీలు, 56 అర్థ సెంచరీలు చేశాడు.

## ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో కాంస్యం

ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ జూనియర్ ఈవెంట్‌లో దివ్యాన్ష్ సింగ్ - శ్రేయ అగర్వాల్ జోడి కాంస్యం సాధించింది. దివ్యాన్ష్ సింగ్-శ్రేయ జంట 435 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచి కాంస్యం సాధించారు.

## ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్

ఓంప్రకాష్‌కు ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించాడు. పురుషుల 50 మీ|| పిస్టల్ విభాగంలో ఈ విజయం సాధించారు. 2020 సం||లో టోక్యోలో ఒలింపిక్స్‌కు తొలి అర్హత టోర్నమెంట్‌గా నిర్వహిస్తున్న ఈ మెగా ఈవెంట్‌లో భారత పిస్టల్ షూటింగ్ ఓంప్రకాష్ మిధర్వాల్ ఈ విజయం సాధించారు.

## బ్రిడ్జ్‌లో బర్దాస్ జోడికి స్వర్ణం

ఏషియాన్‌లో తొలిసారి ప్రవేశపెట్టిన బ్రిడ్జ్ క్రీడాంశంలో ప్రణబ్ బర్ధాన్, శివనాథ్ సర్కార్‌లతో కూడిన భారత జోడీకి స్వర్ణం లభించింది. ఈమేరకు జకార్తాలో జరిగిన పురుషుల పెయిర్ ఈవెంట్ ఫైనల్లో భారత జోడీ 384 పాయింట్లు స్కోరు చేసి చైనా జంట లిగ్జిన్ యాంగ్, గాంగ్ చెన్ 378 పాయింట్లపై గెలుపొందింది.

## ఏషియాన్ క్రీడలు

ఆసియా క్రీడల్లో 45 దేశాలు పాల్గొనగా 37 దేశాలు కనీసం కాంస్య పతకాన్ని సాధించాయి. మొదటి అయిదు స్థానాల్లో చైనా, జపాన్, దక్షిణ కొరియా, ఇండోనేషియా, ఉజ్బెకిస్తాన్ దేశాలు కలవు. భారత్ 8వ స్థానంలో నిలిచింది. భారత్‌కు స్వర్ణం 15, రజతం 24, కాంస్యం 30 మొత్తం 69 పతకాలు సాధించింది. 2022వ సంవత్సరంలో ఆసియా క్రీడలు హాంగ్జౌలో జరుగుతాయి.

## మిస్ దివా యూనివర్స్‌గా నేహల్

2018 సంవత్సరానికి డిసెంబరులో జరిగే మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున నేహల్ చుడాసమా పోటీపడనుంది. 22 సంవత్సరాల నేహల్ ముంబైలో జరిగిన మిస్ దివా యూనివర్స్ 2018గా కిరీటాన్ని సొంతం చేసుకుంది. దీనితో మిస్ యూనివర్స్-2018 పోటీల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది.

## యూత్ బాక్సింగ్‌లో నీతూకు స్వర్ణం

హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లో జరుగుతున్న ప్రపంచ యూత్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్ నీతూ స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. నీతూ (హర్యానా) మహిళల 48 కే.జీ.ల విభాగం ఫైనల్లో థాయ్‌లాండ్‌కు చెందిన నిల్లది మీకూన్‌పై విజయం సాధించింది. దీనితో నీతూ వరుసగా రెండవసారి స్వర్ణం సాధించింది.

## 1500 మీటర్ల పరుగులో జిన్సన్‌కు స్వర్ణం

ఆసియా క్రీడల్లో భాగంగా నిర్వహించిన పురుషుల 1500 మీటర్ల పరుగులో భారత అథ్లెట్ జిన్సన్ జాన్సన్‌కు స్వర్ణం లభించింది. జకార్తాలో జరిగిన ఈ ఈవెంట్‌లో 3 నిమిషాల 44.72 సెకన్ల రేసును పూర్తి చేసిన జిన్సన్ అగ్రస్థానంలో నిలిచి పతకం కైవసం చేసుకున్నారు.

## హెప్టాథ్లాన్‌లో స్వప్న బర్మన్‌కు స్వర్ణం

ఆసియా క్రీడల హెప్టాథ్లాన్‌లో భారత క్రీడాకారిణి స్వప్న బర్మన్ స్వర్ణ పతకం సాధించింది. జకార్తాలో జరిగిన హెప్లాథ్లాన్ ఈవెంట్‌లో స్వప్న మొత్తం 6,026 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. దీనితో ఆసియా క్రీడల హెప్టాథ్లాన్‌లో తొలిసారి స్వర్ణం నెగ్గిన భారత అథ్లెట్‌గా స్వప్న రికార్డు నెలకొల్పింది.

## ట్రిపుల్ జంప్‌లో అర్పీందర్ సింగ్‌కు స్వర్ణం

18వ ఆసియా క్రీడల్లో భాగంగా నిర్వహించిన పురుషుల ట్రిపుల్ జంప్‌లో అర్పీందర్ సింగ్‌కు స్వర్ణ పతకం లభించింది. జకార్తాలో జరిగిన పురుషుల ట్రిపుల్ జంప్ ఈవెంట్‌లో 16.77 మీటర్లు దూకిన అర్పీందర్ అగ్రస్థానంలో నిలిచి బంగారు పతకం కైవసం చేసుకున్నాడు.

# ఆగస్టు - 2018

## మన్‌జీత్‌కు బంగారు పతకం

మన్‌జీత్ సింగ్‌కు అథ్లెటిక్స్‌లో 800 మీటర్ల రేసులో బంగారు పతకం సాధించాడు. ఇతను హర్యానా రాష్ట్రానికి చెందిన వ్యక్తి. ఇతనికి అంతర్జాతీయ పతకం రావడం ఇదే మొదటిసారి.

## అండర్-19 క్రికెట్

భారత అండర్-19 క్రికెట్ జట్టులో ముగ్గురు తెలుగువారికి చోటు దక్కింది. ఆంధ్రప్రదేశ్ నుండి నితీశ్ కుమార్ రెడ్డి, వంశీకృష్ణ, తెలంగాణ నుండి అజేయ్ దేవ్‌గౌడ్‌లు ఎంపికయ్యారు.

## బెల్జియం గ్రాండ్‌ప్రి విజేత వెటెల్

బెల్జియం గ్రాండ్‌ప్రి 2018లో ఫెరారీ డ్రైవర్ సెబాస్టియన్ వెటెల్ విజేతగా నిలిచాడు. స్పా-ఫ్రాంకోర్ చాంప్స్‌లో జరిగిన ఈ రేసులో 44 ల్యాపుల హారాన్ని వెటెల్ గంట 23 ని|| 34.47 సెకన్లలో పూర్తి చేశారు. అందువల్ల అగ్రస్థానంలో నిలిచారు.

## అమెరికా క్రికెట్ జట్టు కెప్టెన్‌గా ఇబ్రహీం ఖలీల్

ICC వరల్డ్ టీ20 క్వాలిఫైయింగ్ టోర్నీలో పాల్గొనే అమెరికా జట్టుకు హైదరాబాద్‌కు చెందిన ఇబ్రహీం ఖలీల్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈమేరకు USA జట్టు సెలక్షన్ కమిటీ ఛైర్మన్ తెలిపారు.

## జావెలిన్ త్రోలో భారత్‌కు స్వర్ణం

ఏషియన్ గేమ్స్‌లో భారత అథ్లెట్‌లు విజేతలుగా నిలిచారు. జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా స్వర్ణం సాధించాడు. 88.06 స్కోర్ సాధించి అగ్రస్థానంలో నిలిచాడు. తొలి ప్రయత్నంలో 83.46 స్కోర్ సాధించిన నీరజ్ రెండో ప్రయత్నంలో విఫలమయ్యాడు. మూడో ప్రయత్నంలో 88.06 రికార్డు స్కోరు సాధించి అగ్రస్థానంలో నిలిచాడు.

## టీ20లకు గోస్వామి వీడ్కోలు

భారత మహిళల క్రికెట్ జట్టు సీనియర్ ఫాస్ట్ బౌలర్ జులన్ గోస్వామి టీ20 క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. సుదీర్ఘకాలంగా వన్డే, టీ20ల్లో నమ్మదగిన బౌలర్ గా గుర్తింపు పొందింది.

## ICC ర్యాంకింగ్స్‌లో కోహ్లీనే అగ్రస్థానం

టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ తిరిగి ICC నంబర్ వన్ టెస్టు బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 97 పరుగులు, రెండో టెస్టు ఇన్నింగ్స్‌లో 103 పరుగులు చేసిన విరాట్ కోహ్లీ స్మిత్‌ను వెనక్కి నెట్టి తిరిగి అగ్రస్థానానికి వచ్చాడు.

## షూటింగ్‌లో సౌరభ్ చౌదరికి స్వర్ణం

18వ ఆసియా క్రీడల్లో భాగంగా నిర్వహించిన షూటింగ్ 10 మీటర్ల ఎయిరల్ పిస్టల్ విభాగంలో భారత షూటర్ సౌరభ్ చౌదరికి స్వర్ణ పతకం లభించింది. పాలెంబాంగ్‌లో జరిగిన ఈవెంట్ ఫైనల్లో 16 ఏళ్ల సౌరభ్ అగ్రస్థానంలో నిలిచారు.

## సిన్సినాటి ఓపెన్ టైటిల్

డచ్ క్రీడాకారిణి కికి బెర్టెన్స్‌కు సిన్సినాటి ఓపెన్ మాస్టర్స్ సిరీస్ టైటిల్ లభించింది. అమెరికాలోని సిన్సినాటి నగరంలో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో రొమేనియాకి చెందిన సియోనా హలెప్ పై బెర్టెన్స్ గెలుపొందింది.

## ఆసియా క్రీడల్లో స్వర్ణం సాధించిన భారత మహిళ

ఆసియా క్రీడల్లో పసిడి పతకం సాధించిన భారత తొలి మహిళా రెజ్లర్‌గా వినేశ్ ఫొగాట్ చరిత్ర సృష్టించింది. 50 కేజీల విభాగంలో ప్రత్యర్థులపై తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించిన వినేశ్ సగర్వంగా స్వర్ణ పతకాన్ని సాధించింది. షూ

## SAFFU-15 విజేత ఇండియా

సౌత్ ఏషియన్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) అండర్-15 మహిళల ఛాంపియన్‌షిప్ తింపూలో జరిగింది. ఈ ఛాంపియన్‌షిప్‌లో ఇండియా, బంగ్లాదేశ్‌పై విజయం సాధించింది.

## ఆసియా క్రీడలు-2018 ప్రారంభం

18వ ఆసియా క్రీడలు-2018 ఇండోనేషియాలోని జకార్తా - పాలెంబాంగ్ నగరాల్లో ప్రారంభం అయినాయి. ఈ క్రీడల ప్రారంభ వేడుకల్లో భారత పతాకధారిగా అథ్లెట్ నీరజ్ చోప్రా వ్యవహరించాడు. ఆగస్టు (2018) 18వ తేదీ నుండి 2018 సెప్టెంబరు 2వ తేదీ వరకు ఈ క్రీడలు జరుగుతాయి. ఈ క్రీడల్లో 4 దేశాల నుండి 11 వేల మంది అథ్లెట్లు పాల్గొంటున్నారు. నాలుగేళ్ళకొకసారి జరిగే ఈ గేమ్స్‌లో 40 క్రీడాంశాల్లోని 465 ఈవెంట్లకు పోటీ నిర్వహిస్తారు. తొలి ఆసియా క్రీడలు 1951వ సంవత్సరం ఢిల్లీలో జరిగాయి.

## గ్రాండ్ మాస్టర్స్ మహిళల చెస్ టోర్నీ

AICF అంతర్జాతీయ గ్రాండ్ మాస్టర్స్ మహిళల చెస్ టోర్నీలో కజకిస్తాన్‌కు చెందిన నఖ్ ఒయేవా గులిష్కన్ విజేతగా నిలిచారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ టోర్నీలో మంగోలియాకు చెందిన మంగుంటుత్ ఒఖుయగ్‌పై గులిష్కన్ విజయం సాధించింది.

## ముగ్గురు భారత ఆటగాళ్లకు గ్రాండ్ మాస్టర్ హోదా

ముగ్గురు భారత చెస్ ఆటగాళ్లకు గ్రాండ్ మాస్టర్ (GM) హోదా లభించింది. 2018వ సంవత్సరం ఆగస్టు నెలలో అబుదాబి మాస్టర్స్ అంతర్జాతీయ టోర్నమెంట్‌లో నిహాల్ సరీన్, ఎరిగై సి అర్జున్, కార్తీక్ వెంకటరామన్‌లకు గ్రాండ్ మాస్టర్ హోదా లభించింది.

## రోజర్స్ కప్ ATP మాస్టర్స్-1000 టోర్నీ

రోజర్స్ కప్ ATP మాస్టర్స్-1000 టోర్నీలో స్పెయిన్‌కి చెందిన టెన్నిస్ క్రీడాకారుడు రాఫెల్ నాదల్ విజేతగా నిలిచాడు. కెనడాలోని టోరంటోలో జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో టాప్ సీడ్ నాదల్ గ్రీస్‌కు చెందిన స్టెఫానోస్ సిట్ పాస్‌పై గెలుపొందాడు.

## రోజర్స్ కప్ మహిళల టోర్నీ విజేత

రోజర్స్ కప్ మహిళల విభాగంలో ప్రపంచ నెంబర్‌వన్, రొమేనియా క్రీడాకారిణి సియోనా హలెప్ విజేతగా నిలిచింది. కెనడాలోని టోరంటోలో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్స్‌లో అమెరికాకు చెందిన స్లోన్ స్టీఫెన్స్‌పై గెలుపొందింది.

## ఆసియా జూనియర్ టేబుల్ టెన్నిస్

ఆసియా జూనియర్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో చైనా భారత్‌పై విజయం సాధించింది. మయన్మార్‌లో జరిగిన ఫైనల్లో చైనా చేతిలో భారత్ ఓటమి పాలయ్యింది.

## ఆసియా క్రీడలు

2018 ఆగస్టు 18వ తేదీ నుండి సెప్టెంబరు 2వ తేదీ వరకు ఇండోనేషియాలోని జకార్తాలో జరుగనున్న 18వ ఆసియా క్రీడల్లో భారత్ తరపున 550 మంది క్రీడాకారులు పోటీపడుతున్నారు. ఈ పోటీలు 39 క్రీడాంశాల్లో జరుగుతున్నాయి. ఈ పోటీల్లో ప్రముఖ జావెలిన్ త్రో క్రీడాకారుడు నీరజ్ చోప్రా భారత పతాకధారిగా భారత క్రీడాకారులకు నాయకత్వం వహించారు.

## టి20లో శ్రీలంక విజయం

దక్షిణాఫ్రికా జట్టుపై శ్రీలంక ఘన విజయం సాధించింది. ఏకైక టి 20 మ్యాచ్‌లో శ్రీలంక 3 వికెట్ల తేడాతో సఫారీని ఓడించింది.

## టేక్ సొల్యూషన్స్ మాస్టర్స్ విజేత విరాజ్

టేక్ సొల్యూషన్స్ మాస్టర్స్ ఏషియన్ టూర్ ఛాంపియన్‌షిప్‌లో భారత గోల్ఫ్ క్రీడాకారుడు విరాజ్ మదప్ప విజేతగా నిలిచారు. బెంగుళూరులో జరిగిన తుది రౌండ్‌లో గెలుపొందారు.

## భారత్‌కు యూత్ వన్డే సిరీస్

శ్రీలంక అండర్-19 జట్టుతో జరిగిన యూత్ వన్డే సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. కొలంబోలో జరిగిన చివరి వన్డేలో భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచింది. దీనితో ఈ అయిదు వన్డేల సిరీస్‌ను భారత్ 3-2తో సొంతం చేసుకుంది.

## భారత్‌లో షూటింగ్ ప్రపంచకప్

టోక్యో ఒలింపిక్స్ 2020 ముందు ముందు భారత్ కంటెస్ట్ షూటింగ్ ప్రపంచకప్‌నకు ఆతిథ్యమివ్వనుంది. న్యూఢిల్లీ వేదికగా ఏకకాలంలో రైఫిల్, పిస్టల్, షాట్ గన్ విభాగాల్లో ఈ టోర్నీని నిర్వహిస్తారు. ఈమేరకు వియాన్నాలో జరిగిన సమావేశంలో అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య నిర్ణయం తీసుకుంది.

## మెస్సీకి బార్సిలోనా క్లబ్ బాధ్యతలు

మూడు సంవత్సరాలుగా బార్సిలోనా ఫుట్‌బాల్ క్లబ్ జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న అర్జెంటీనా సూపర్ స్టార్ లియోనల్ మెస్సీకి ఈ సీజన్‌లో పూర్తి స్థాయి సారథ్య బాధ్యతలు అప్పగించారు.

## ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా ఉసేన్ బోల్ట్

2017 సంవత్సరంలో అథ్లెటిక్స్‌కు వీడ్కోలు పలికిన జమైకా స్ప్రింటర్ ఉసేన్ బోల్ట్ ఫుట్‌బాల్ ఆడనున్నాడు. ఆస్ట్రేలియా ఏ-గ్రూపులో ఫుట్‌బాల్ ఆడేందుకు సెంట్రల్ కోస్ట్ మెరైనర్స్‌తో బోల్ట్ ఒప్పందం కుదుర్చుకున్నాడు.

## ATP ప్రపంచ టెన్నిస్ ర్యాంకులు

ATP ప్రపంచ టెన్నిస్ ర్యాంకుల్లో స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్ తన నంబర్ వన్ స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. రెండవ స్థానంలో రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్), అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) మూడవ స్థానంలో ఉన్నారు.

## కాటిఫ్ కప్ టోర్నీలో భారత్ విజయం

కాటిఫ్ కప్ అండర్-20 టోర్నమెంట్‌లో భారత ఫుట్‌బాల్ జట్టు విజేతగా నిలిచింది. స్పెయిన్‌లోని వాలెన్సియాలో 2018 ఆగస్టు 6న జరిగిన టోర్నమెంట్‌లో భారత్, అర్జెంటీనాపై విజయం సాధించింది.

## కెనడియన్ ఓపెన్ 2018

దస్టిన్ జాన్సన్ అమెరికన్ ప్రొఫెషనల్ గోల్ఫర్ కెనడియన్ ఓపెన్ టైటిల్‌ను గెలిచారు. ఇతనికి ఇది మూడవ విజయం అని ప్రొఫెషనల్ గోల్ఫర్స్ అసోసియేషన్ తెలియజేసింది.

## ఆసియా ఐకాన్‌గా నిలిచిన ఛెత్రి

భారత ఫుట్‌బాల్ కెప్టెన్ సునీల్ ఛెత్రికి అరుదైన గౌరవం దక్కింది. ఆసియా ఫుట్‌బాల్ సమాఖ్య (AFC) ఆసియా ఐకాన్‌గా అతని పేరును ప్రకటించింది. భారత్ తరపున 101 అంతర్జాతీయ మ్యాచ్‌లాడిన సునీల్ అత్యధిక అంతర్జాతీయ గోల్స్ (64) సాధించిన వాళ్లలో ఆసియా నుంచి తొలి ఆటగాడిగా నిలిచిన ఛెత్రి వర్తమాన క్రీడాకారుల్లో క్రిస్టియానో రోనాల్డో (85), లియోనెల్ మెస్సీ (65)ల తరువాత మూడో స్థానంలో ఉన్నాడు.

## ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్

ప్రపంచ బ్యాడ్మింటన్ మహిళల చాంపియన్‌షిప్‌లో స్పెయిన్ స్టార్ కరోలినా మారీన్ స్వర్ణం సాధించింది. ఈమె భారతదేశానికి చెందిన స్టార్ పి.వి.సింధుపై విజయం సాధించింది. సింధు రన్నరప్‌గా వచ్చి వెండి పతకం సాధించింది.

## పురుషుల బ్యాడ్మింటన్ చాంపియన్ మొమోటా

పురుషుల ప్రపంచ బాడ్మింటన్ చాంపియన్‌షిప్ టోర్నీలో జపాన్‌కి చెందిన కెంటో మొమోటా విజేతగా నిలిచారు. చైనాలోని నాన్‌జింగ్‌లో జరిగిన పురుషుల ఫైనల్లో మూడో ర్యాంకర్ షియుకి (చైనా)తో ప్రపంచ 7వ ర్యాంకర్ మొమోటా గెలిచి టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.

## జులై - 2018

## గాయత్రి గోపిచంద్ ఎంపిక

ఆసియా క్రీడలకు ఎంపికైన అతి పిన్న వయస్కురాలు పుల్లెల గోపిచంద్ కుమార్తె 15 సంవత్సరాల గాయత్రి గోపిచంద్ గుర్తింపు పొందింది. ఇటీవల ముగిసిన ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ టోర్నీల్లో ఉత్తమ ప్రదర్శన కనబర్చినందుకుగాను గాయత్రికి ఈ అవకాశం దక్కింది.

## యోగేశ్ ప్రపంచ రికార్డు

భారత పారా అథ్లెట్ యేగేశ్ కతునియా డిస్కస్ త్రోలో ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. బెర్లిన్‌లో ముగిసిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ గ్రాండ్‌ప్రిలో పురుషుల డిస్కస్ త్రోలో యోగేశ్ డిస్క్‌ను 48.18 మీటర్లు విసిరి కొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు.

## హాకీ ఛాంపియన్స్ ట్రోఫీ

2018 పురుషుల హాకీ ఛాంపియన్స్ ట్రోఫీని ఆస్ట్రేలియా గెలుచుకుంది. 2018 జులై 1న నెదర్లాండ్స్‌లోని బ్రెడాలో జరిగిన ఫైనల్లో భారత జట్టుపై ఆస్ట్రేలియా విజయం సాధించింది.

## స్పెయిన్ స్టార్ అంద్రెస్ ఇనియెస్టా

స్పెయిన్ స్టార్ అంద్రెస్ ఇనియెస్టా అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు చెప్పాడు. ఫీఫా ప్రపంచ కప్ ప్రీక్వార్టర్స్‌లో రష్యా చేతిలో స్పెయిన్ అనూహ్య పరాజయం అనంతరం అతను ఈ నిర్ణయం తీసుకున్నాడు.

## స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పేరు మార్పు

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) పేరు మారింది. ఇక నుంచి "సాయ్"ను స్పోర్ట్స్ ఇండియాగా పిలవనున్నారు. న్యూఢిల్లీలో జరిగిన సాయ్ 50వ సర్వ సభ్య సమావేశం అనంతరం ఈ కొత్త పేరును కేంద్ర క్రీడా శాఖ మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ వెల్లడించారు.

## NHRC లోగో విజేత బన్సిలాల్ కెట్ని

జాతీయ మానవ హక్కుల కమీషన్ (NHRC) లోగో విజేతలను 2018 జులైలో ప్రకటించారు. NHRC రజతోత్సవం సందర్భంగా My Gov పోర్టల్ ద్వారా లోగో, ట్యాగ్‌లైన్ రూపకల్పనకు ఆహ్వానం పలికింది. ఈ పోటీలో బన్సిలాల్ కెట్ని విజేతగా నిలిచారు.

## బ్రిటన్ గ్రాండ్‌ప్రి ఛాంపియన్

ఫెరారీ జట్టు డ్రైవర్ సెబాస్టియన్ వెటెల్ బ్రిటీష్ గ్రాండ్ ప్రి ఫార్ములావన్ రేసులో విజేతగా నిలిచారు. ఈ సీజన్‌లో వెటెల్‌కిది నాలుగో విజయం. పోల్ పొజిషన్‌తో రేసును ఆరంభించిన మెర్సిడెస్ జట్టు డ్రైవర్ హామిల్టన్ రెండో స్థానంలో నిలిచారు.

## కబడ్డీ టోర్నీ విజేత భారత్

ముంబాయిలో ఆరు దేశాల జట్లతో కబడ్డీ మాస్టర్ టోర్నీని నిర్వహించారు. ఈ ట్రోఫీని భారత జట్టు కైవసం చేసుకుంది. ఇరాన్ రన్నరప్‌గా నిలిచింది.

## జిమ్నాస్టిక్స్‌లో దీపాకు స్వర్ణం

ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్ వరల్డ్ ఛాలెంజ్ కప్‌లో భారత జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ స్వర్ణం గెలుచుకుంది. టర్కీలో జరిగిన ఫైనల్లో అగ్రస్థానంలో నిలిచింది. ప్రపంచ కప్ చరిత్రలో పతకం నెగ్గిన రెండో భారతీయ జిమ్నాస్ట్‌గా స్వర్ణ పతకం నెగ్గిన తొలి జిమ్నాస్ట్‌గా దీపా కర్మాకర్ నిలిచింది.

## అథ్లెటిక్స్‌లో హిమ దాస్ కొత్త చరిత్ర

భారత స్టార్ స్ప్రింటర్ హిమదాస్ ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలిచిన తొలి భారత మహిళగా రికార్డు సృష్టించింది. అండర్ - 20 విభాగంలో ఫిన్‌లాండ్‌లో జరుగుతున్న ఐఏఏఎఫ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో జరిగిన 400 మీటర్ల పరుగు పందెం ఫైనల్లో ఈ విజయం సాధించింది.

## వింబుల్డన్ క్వీన్ కెర్బర్

మహిళల సింగిల్స్‌ను సీడ్ ఏంజలిక్ కెర్బర్ సాధించింది. రికార్డు స్థాయిలో 24వ గ్రాండ్ స్లామ్ సింగిల్స్ టైటిల్ సాధించాలని ఆశించిన అమెరికా టెన్నిస్ స్టార్ సెరినాకు నిరాశ ఎదురైంది. వింబుల్డన్ మహిళల సింగిల్స్ కెర్బర్ సెరినాపై విజయం సాధించింది.

## క్రికెట్‌కు మొహమ్మద్ కైఫ్ వీడ్కోలు

భారత క్రికెటర్ మొహమ్మద్ కైఫ్ అన్ని ఫార్మట్ల నుంచి తప్పుకున్నట్లు 2018 జులై నెలలో ప్రకటించారు. 16 సంవత్సరాల క్రితం నాట్ వెస్ట్ ట్రోఫీ ఫైనల్లో అద్భుత పోరాటంతో వెలుగులోకి వచ్చిన కైఫ్ తన రిటైర్‌మెంట్‌ను ప్రకటించారు. ఈయన ఉత్తర ప్రదేశ్‌లోని అలహాబాద్‌కు చెందిన వ్యక్తి.

## ప్రపంచ ఫుట్‌బాల్ ఛాంపియన్‌గా ఫ్రాన్స్

2018 ప్రపంచ ఫుట్‌బాల్ ఛాంపియన్‌గా క్రోయేషియాను ఓడించి ఫ్రాన్స్ విజేతగా నిలిచింది. ఫ్రాన్స్ రెండవసారి ఫుట్‌బాల్ ఛాంపియన్‌గా నిలిచింది. క్రోయేషియా రన్నరప్‌గా నిలిచింది. మాస్కోలోని లుజ్నికి చెందిన స్టేడియంలో ఈ క్రీడలు జరిగాయి.

## వింబుల్డన్ ఓపెన్ గ్రాండ్ స్లామ్‌లో నొవాక్

ప్రతిష్ఠాత్మకమైన వింబుల్డన్ ఓపెన్ గ్రాండ్ స్లామ్ టోర్నీలో సెర్బియా యోధుడు నొవాక్ జకోవిచ్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. దక్షిణాఫ్రికా ఆశాకిరణం సీడ్ కెవిన్ అండర్సన్ ఓడించి నాలుగో వింబుల్డన్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు.

## వింబుల్డన్ మహిళల ట్రోఫి రిపబ్లిక్‌కు

వింబుల్డన్ మహిళల డబుల్స్ టైటిల్‌ను చెక్ రిపబ్లిక్‌కు చెందిన బార్బోరా క్రెజ్సికోవా, కటరినా సునియాకోవా జంట సొంతం చేసుకుంది. మూడో సీడ్‌గా బరిలోకి దిగిన చెక్ పన్నెండో సీడ్ నికోలె మెరిచర్ (అమెరికా), క్వెటా పెస్కెక్ (చెక్) జంటను ఓడించింది.

## వింబుల్డన్ పురుషుల డబుల్స్

ప్రతిష్ఠాత్మక వింబుల్డన్ ఓపెన్ గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్‌లో మైక్ బ్రియాన్ (USA) - జాక్ సోక్ (USA) పురుషుల విభాగంలో ట్రోఫీని గెలుచుకున్నారు. వీరు సీడ్ రావెన్ క్లాసన్ (దక్షిణాఫ్రికా) - మైఖేల్ వీనస్ (న్యూజిలాండ్) జోడిని ఓడించింది.

## థాయ్‌లాండ్ ఓపెన్‌లో ఒకుహారా విజయం

థాయ్‌లాండ్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 టోర్నమెంట్‌లో జపాన్‌కు చెందిన నొజోమి ఒకుహారా విజయం సాధించింది. బ్యాంకాక్‌లో జులై 15వ తేదీ, 2018న జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ మూడో ర్యాంకర్ పి.వి.సింధుపై ఒకుహారా విజయం సాధించింది.

## హాకీ ర్యాంకింగ్స్‌లో భారత్‌కు 5వ స్థానం

పురుషుల హాకీ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో భారత్‌కు 5వ స్థానం లభించింది. ఈమేరకు 20 దేశాలతో కూడిన జాబితాను ఇంటర్నేషనల్ హాకీ సమాఖ్య ప్రకటించింది. ఈ జాబితాలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉండగా, అర్జెంటీనా, బెల్జియం, నెదర్లాండ్స్ దేశాలు తర్వాత స్థానాల్లో ఉన్నవి.

## ఒలింపిక్స్‌లో పతకాల సాధనకు ప్రాజెక్టు గాండీవ

ఒలింపిక్స్‌లో పతకాల సాధించడమే లక్ష్యంగా ప్రాజెక్టు గాండీవ పేరుతో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే "పాంచజన్య" కింద హాకీ, సైక్లింగ్, కబడ్డీ, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్ క్రీడల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారు.

## ఫ్రెంచ్ మీట్‌లో నీరజ్‌కు స్వర్ణం

ఫ్రాన్స్‌లో జరిగిన సాట్ల విల్లె అథ్లెటిక్స్ మీట్‌లో భారత జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా స్వర్ణ పతకం సాధించాడు. జావెలిన్ అత్యధికంగా 85.17 మీటర్ల మేర విసిరి నీరజ్ అగ్రస్థానంలో నిలిచాడు.

## US ఓపెన్ ప్రైజ్ మనీ పెంపు

US ఓపెన్ టెన్నిస్ గ్రాండ్ స్లామ్ సింగిల్స్ టైటిల్ విజేతకు ఇచ్చే ప్రైజ్‌మనీ 38 లక్షల డాలర్లకు పెంచారు. దీనితో అత్యధిక ప్రైజ్‌మనీ ఇస్తున్న గ్రాండ్ స్లామ్ టోర్నీగా US ఓపెన్ నిలవనుంది.

## ఆర్చరీలో భారత్‌కు రజతం

ప్రపంచ కప్ ఆర్చరీలో భారత మహిళల టీమ్ రజతం చేజిక్కించుకుంది. ఫైనల్లో ఫ్రాన్స్ 229-228 పాయింట్లతో భారత్‌పై నెగ్గి పసిడి కైవసం చేసుకుంది.

## భారత్‌కు మూడు రజతాలు

ఆసియా జూనియర్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు మూడు రజతాలు వచ్చాయి. రజతాలు సాధించినవారిలో విశాల్ కాలిరామన్, సచిన్ గిరి మరియు నవీన్ ఉన్నారు.

## భారత్‌కు హాకీ సిరీస్

న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల హాకీ సిరీస్‌లో భారత పురుషుల జట్టు విజయం సాధించింది. ఈమేరకు బెంగుళూరులో జరిగిన మూడో మ్యాచ్‌లో భారత్ న్యూజిలాండ్‌పై విజయం సాధించింది.

## ఆసియా జూనియర్ ఛాంపియన్‌గా లక్ష్యసేన్

ఆసియా జూనియర్ ఛాంపియన్‌గా భారత షట్లర్ లక్ష్యసేన్ నిలిచాడు. ఇండోనేషియా రాజధాని జకార్తాలో జరిగిన అండర్-19 పురుషుల సింగిల్స్ ఫైనల్లో ప్రస్తుత జూనియర్ ప్రపంచ ఛాంపియన్ కున్లావుత్ వితిద్‌సర్న్ (థాయ్‌లాండ్)పై ఆరో సీడ్ లక్ష్యసేన్ విజయం సాధించాడు.

## 2020 టోక్యో ఒలింపిక్ గేమ్స్ మస్కట్ ఆవిష్కరణ

జపాన్ రాజధాని టోక్యోలో 2018 జులై 22న 2020 టోక్యో ఒలింపిక్ మరియు పారా ఒలింపిక్ గేమ్స్ అధికారిక మస్కట్‌లను ఆవిష్కరించారు. 2020 జులై 24 నుండి ఆగస్టు 9 వరకు టోక్యోలో ఒలింపిక్ గేమ్స్, 2020 ఆగస్టు 25వ తేదీ నుండి సెప్టెంబరు 6వ తేదీ వరకు పారా ఒలింపిక్స్ జరుగుతాయి.

## వరల్డ్ కప్ గోల్ ఆఫ్ ది టోర్నీ

పవార్డ్‌కు వరల్డ్ కప్ గోల్ ఆఫ్ ది టోర్నీ పురస్కారం లభించింది. రష్యా ఆతిథ్యమిచ్చిన ఫిఫా ప్రపంచ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ఏకంగా 169 గోల్స్ నమోదయ్యాయి. అన్ని గోల్స్‌లో ఓటింగ్ నిర్వహించగా ఫ్రాన్స్ రైట్ బ్యాక్ ప్లేయర్ బెంజమిన్ పవార్డ్ గోల్‌కు బెస్ట్ గోల్ అవార్డు లభించింది.

## ఇన్‌స్టాగ్రామ్‌లో సంపాదనలో కోహ్లీకి 9వ స్థానం

ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అత్యధికంగా ఆర్జిస్తున్న క్రీడాకారుల జాబితాలో భారత క్రికెట్ టీమ్ కెప్టెన్ విరాట్ కోహ్లీ 9వ స్థానంలో నిలిచారు. ఇన్‌స్టాగ్రామ్‌లో కోహ్లీకి ఓ వాణిజ్య ప్రకటనకు సంబంధించిన ఫోటో పోస్ట్ చేస్తే అతనికి 82 లక్షల రూపాయలు వచ్చాయి.

## ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ కోహ్లీ

టీమిండియా క్రికెట్ కెప్టెన్ విరాట్ కోహ్లీకి అరుదైన గౌరవం దక్కింది. సుదీర్ఘ సిరీస్ కోసం కోహ్లీ సేన ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్‌కు చెందిన పాపులర్ క్రికెట్ ఫ్యాన్ క్లబ్ బార్మీ ఆర్మీ నుంచి ఇంటర్నేషనల్ ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ పురస్కారాన్ని అందుకున్నారు.

## మోస్ట్ పాపులర్ స్పోర్ట్స్ పర్సనాలిటీ ధోని

భారత్‌లో అత్యంత ప్రశంసనీయ జనాదరణ క్రీడాకారుడిగా మహేంద్రసింగ్ ధోని నిలిచారు. విరాట్ కోహ్లీ, సచిన్ కన్నా పాపులర్ అని యుగవ్ సర్వేలో తేలింది.

## రష్యా ఓపెన్ ఛాంప్ సౌరభ్

భారత షట్లర్ సౌరభ్ వర్మ BWF టూర్ సూపర్-100 రష్యా ఓపెన్ టోర్నీలో విజేతగా నిలిచారు. పురుషుల సింగిల్స్ ఫైనల్లో 25 సంవత్సరాల సౌరభ్, కొకి వతనబె (జపాన్)పై గెలుపొందాడు.

## యూత్ టెస్టు సిరీస్ విజేత భారత్

శ్రీలంక అండర్-19 జట్టుతో జరిగిన రెండు మ్యాచ్‌ల యూత్ టెస్టు సిరీస్‌లో భారత జట్టు విజయం సాధించింది. ఈమేరకు శ్రీలంకలోని హంబన్ టోటాలో జరిగిన రెండో మ్యాచ్‌లో భారత్ గెలుపొంది సిరీస్‌ను కైవసం చేసుకుంది.

### జూన్-2018

## BCCIకి రూ. 121 కోట్ల జరిమానా

IPL-2009 సందర్భంగా ఫెమా నిబంధనలు ఉల్లంఘించినందుకు BCCI బోర్డు మాజీ అధ్యక్షుడు శ్రీనివాసన్, IPL మాజీ కమీషనర్ లలిత్ మోడీ, ఇతరులకు ఈడీ 121 కోట్ల రూపాయలు జరిమానా విధించింది. బిసిసిఐ 2009 సంవత్సరంలో దక్షిణాఫ్రికాలో ఐపీఎల్‌ను నిర్వహించింది.

## ఉబెకర్ కప్ విజేత జపాన్

బ్యాడ్మింటన్‌లో ప్రతిష్ఠాత్మక ఉబెర్ కప్‌ను జపాన్ గెలిచింది. బ్యాంకాక్‌లో 2018 మే 26న జరిగిన ఫైనల్లో థాయ్‌లాండ్‌ను ఓడించింది.

## ఫోర్బ్స్ జాబితాలో కోహ్లి

2018 సంవత్సరానికి ఫోర్బ్స్ అత్యంత ధనవంతులైన క్రీడాకారుల జాబితాలో టాప్-100 మందిని ప్రకటించింది. ఈ జాబితాలో విరాట్ కోహ్లికి 83వ స్థానం లభించింది. అమెరికా బాక్సింగ్ ఛాంపియన్ ఫ్లాయిడ్ మేవెదర్ అగ్రస్థానంలో నిలిచారు.

## గ్రాండ్ ప్రీ విజేత హామిల్టన్

అజర్‌బైజాన్ గ్రాండ్ ప్రీ రేసులో ప్రపంచ ఛాంపియన్ హామిల్టన్ విజయం సాధించారు. ఈ ఛాంపియన్ షిప్ పోటీలో బాకులో జరిగాయి.

## ఫ్రెంచ్ ఓపెన్ విజేత హాలెప్

ప్రతిష్ఠాత్మకమైన ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో రొమేనియా స్టార్, టాప్‌సీడ్ సిమోనా హాలెప్ టైటిల్‌ను గెలుచుకుంది. అమెరికాకు చెందిన స్టీఫెన్స్‌పై విజయం సాధించింది.

## మహిళల ఆసియా క్రికెట్ కప్ టోర్నీ

ఆసియా కప్ టోర్నీని బంగ్లాదేశ్ గెలుచుకుంది. భారతదేశంపై మూడు వికెట్ల తేడాతో తొలిసారిగా విజయం సాధించింది. ఇప్పటి వరకు ఆరు సార్లు ఈ కప్‌లో భారత్ విజయం సాధించింది.

## ఇంటర్ కాంటినెంటల్ కప్

కెప్టెన్ సునీల్ సారధ్యంలో భారత జట్టు ఇంటర్ కాంటినెంటల్ ఫుట్‌బాల్ కప్ గెలిచింది. ఫైనల్లో భారత్ 2-0 తో కెన్యాపై విజయం సాధించింది.

## నాదల్‌దే ఫ్రెంచ్ ఓపెన్

ప్రపంచ నంబర్‌వన్ రఫెల్ నాదల్ పదకొండోసారి ఫ్రెంచ్ ఓపెన్ గెలుచుకున్నాడు. నాదల్ సిడ్‌థీమ్ (ఆస్ట్రియా)పై విజయం సాధించారు.

## భారత్‌కు ఆస్కార్ ఫౌండేషన్ ప్రాతినిధ్యం

ఫిఫా 2018 వరల్డ్ కప్ పోటీల్లో భారత్ తరపున ఆరుగురు సభ్యులతో కూడిన ఆస్కార్ ఫౌండేషన్ బృందం ప్రాతినిధ్యం వహించనుంది. ఈమేరకు ముంబై, ఝార్ఖండ్‌లకు చెందిన దిగువ తరగతి వర్గాల బాలబాలికలు సభ్యులుగా ఉన్న ఈ బృందం మాస్కోలో నిర్వహించనున్న "ఫుట్‌బాల్ ఫర్ హోప్" వేడుకల్లో పాల్గొననుంది.

## కెనడా గ్రాండ్ ప్రి టైటిల్

ఫెరారీ డ్రైవర్ సిబాస్టియన్ వెటెల్ కెనడా గ్రాండ్ ప్రి 2018 టైటిల్‌ను దక్కించుకున్నాడు. కెనడాలోని మాంట్రియల్‌లో 2018 జూన్ నెలలో జరిగిన ఫార్ములావన్ రేసులో 68 ల్యాప్‌లను గంటా 28 నిమిషాల 31.377 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచాడు.

## ఆసియా జూనియర్ అథ్లెట్స్

ఆసియా జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ మూడో స్థానం సాధించింది. ఈ పోటీల్లో భారత్ 17 పతకాలతో తృతీయ స్థానంలో నిలిచింది. జపాన్, చైనాలో మొదటి రెండు స్థానాల్లో ఉన్నవి.

## ఆనంద్‌కు రెండో స్థానం

భారత్‌కు చెందిన విశ్వనాథ్ ఆనంద్ నార్వే ఛెస్ టోర్నమెంట్‌లో ఉమ్మడిగా రెండో స్థానంలో నిలిచాడు. స్టవెంజర్ (నార్వే)లో ముగిసిన పోటీల్లో ఫాబియానో కరౌనా (ఇటలీ) టోర్నీ విజేతగా నిలిచాడు.

## ఫ్రెంచ్ ఓపెన్‌లో మహిళల డబుల్స్

బార్బరా క్రెసికోవా-కేథరినా సినియాకోవా (చెక్) జంట ఫైనల్లో ఎరిహోజుమి మకోంటో - నినోమియా (జపాన్) జోడిపై గెలిచి మహిళల డబుల్స్ టైటిల్‌ను గెలిచింది.

## నేషనల్ యోగా ఒలింపియాడ్ 2018

న్యూఢిల్లీలో మూడు రోజులపాటు నేషనల్ యోగా ఒలింపియాడ్ జరుగుతుంది. దీనికి UNESCO డైరెక్టర్ హాజరవుతారు. భారత్‌తోపాటు బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, మాల్దీవులు మరియు శ్రీలంక దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతారు.

## వన్డేల్లో ఇంగ్లాండ్ ప్రపంచ రికార్డు

వన్డేల్లో అత్యధికంగా 481 పరుగులు చేసి ఇంగ్లాండ్ క్రికెట్ జట్టు ప్రపంచ రికార్డు నెలకొల్పింది. ఈమేరకు ఇంగ్లండ్‌లోని నాటింగ్‌హామ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన డే-నైట్ మూడో వన్డేలో ఇంగ్లాండ్ 50 ఓవర్లలో 6 వికెట్లకు 481 పరుగులు చేసింది. 2016లో పాకిస్థాన్‌పై 443/3తో ఇంగ్లాండే నెలకొల్పిన ప్రపంచ రికార్డు బద్దలైంది.

## కోహ్లీ మైనపు బొమ్మ
న్యూఢిల్లీలోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో భారత క్రికెటర్ విరాట్ కోహ్లీ తన మైనపు బొమ్మను ఆవిష్కరించారు. కోహ్లీ 2008 సంవత్సరంలో మలేషియాలో జరిగిన అండర్ -19 ప్రపంచకప్‌ను భారత్‌కు అందించడంలో కీలక పాత్ర వహించారు.

## యంగెస్టు చెస్ గ్రాండ్ మాస్టర్
భారత్‌కు చెందిన ప్రజ్ఞానంద ప్రపంచ రెండవ యంగెస్టు గ్రాండ్ మాస్టర్‌గా నిలిచారు. ఇతని వయస్సు 12 సంవత్సరాల 10 నెలలు.

## బాక్సింగ్ టోర్నీలో మన్‌దీప్‌కు స్వర్ణం
మంగోలియాలో ముగిసిన ఉలాన్ బాటర్ కప్ బాక్సింగ్ టోర్నీలో మన్‌దీప్ జాంగ్రా స్వర్ణం సొంతం చేసుకున్నాడు. 69 కేజీల విభాగంలో ఉట్గాస్ బాటర్ బ్యాంబా (మంగోలియా)ను ఓడించాడు.

## గ్యారీ వెబర్ ఓపెన్ టోర్నీ
క్రొయేషియాకు చెందిన 21 ఏళ్ల బోర్నా కోరిచ్ గ్యారీ వెబర్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఫైనల్లో కొరిచ్ ఫెదరర్‌ను ఓడించి విజేతగా నిలిచాడు.

## ఫ్రెంచ్ గ్రాండ్ ప్రి టైటిల్
మెర్సిడెస్ జట్టు డ్రైవర్ లూయిస్ హామిల్టన్ ఫ్రెంచ్ గ్రాండ్ ప్రి టైటిల్‌ను గెలుచుకున్నాడు. అతని కెరియర్‌లో ఇది 65వ టైటిల్. వెర్‌స్టాపెన్ రెండో స్థానం, రైకోనెన్ మూడో స్థానంలో నిలిచారు.

## షూటింగ్‌లో ఇలవేనిల్‌కు స్వర్ణం
జూనియర్ ప్రపంచ కప్ షూటింగ్ టోర్నమెంట్‌లో భారత యువ షూటర్ ఇలవేనిల్ వలారివాన్ స్వర్ణ పతకం గెలుచుకుంది. జర్మనీలో జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్ ఫైనల్లో 251.7 పాయింట్ల స్కోరు చేసి ఛాంపియన్‌గా నిలిచింది.

## అర్చరీ ప్రపంచకప్
భారత మహిళా స్టార్ అర్చరీ దీపిక కుమారి అమెరికాలో జరుగుతున్న ప్రపంచకప్ అర్చరీ టోర్నీలో వ్యక్తిగత విభాగంలో స్వర్ణం సాధించింది. మహిళల వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్ ఫైనల్లో దీపిక 7-4తో మిచెల్లి క్రాపెన్ (జర్మనీ)పై గెలిచింది.

### మే-2018

## సెర్బియాలో ఇంటర్నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్
56వ బెల్‌గ్రేడ్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్ సెర్బియాలో జరిగింది. ఈ టోర్నమెంట్‌లో భారతీయ బాక్సర్లకు మూడు గోల్డ్, అయిదు సిల్వర్ మెడల్స్ లభించాయి.

## ఎయిర్ పిస్టల్‌ల్లో షాజార్‌కు అగ్రస్థానం
10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ప్రపంచ షూటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత యువ షూటర్ షాజార్ రిజ్వి అగ్రస్థానం సాధించాడు. ఇటీవల కొరియాలో జరిగిన ప్రపంచకప్ షూటింగ్ పోటీల్లో రజితం సాధించారు.

## హాకీ కోచ్‌లుగా హరేంద్ర, మారిన్
భారత హాకీ సమాఖ్య హాకీ కోచ్‌లను మార్చింది. పురుషుల కోచ్‌గా హరేంద్ర సింగ్‌ను, మహిళల కోచ్‌గా మారిన్‌ను నియమించింది.

## భారత మహిళల హాకీ కెప్టెన్‌గా సునీత
కొరియాలో ప్రారంభం అయ్యే ఆసియా హాకీ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే భారత మహిళల జట్టుకు సునీత లక్రా కెప్టెన్‌గా వ్యవహరించనుంది.

## మొమోటాకు ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్
ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్స్‌ను జపాన్‌కు చెందిన కెంటో మొమోటా గెలుచుకున్నాడు. దీంతో ఈ టైటిల్ నెగ్గిన తొలి జపాన్ ప్లేయర్‌గా గుర్తింపు పొందారు.

## శ్రీకాంత్‌కి మూడో ర్యాంకు
ప్రపంచ బాడ్మింటన్ సమాఖ్య సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో శ్రీకాంత్‌కి మూడో స్థానం లభించింది. ఈ జాబితాలో విక్టర్ అక్సెల్సన్, సన్‌వాన్‌హో మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు. మహిళల సింగిల్స్‌లో స్టార్ షట్లర్ పీవీ సింధు మూడో ర్యాంకులో ఉంది. మహిళలలో తొలి రెండు స్థానాల్లో తైజాయింగ్ (చైనా), యామగుచి (జపాన్) ఉన్నారు.

## పూనమ్ యాదవ్‌పై సస్పెన్షన్ వేటు
గోల్డ్ కోస్ట్ కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణం సాధించిన వెయిట్ లిఫ్టర్ పూనమ్ యాదవ్‌ను భారత వెయిట్ లిఫ్టింగ్ సమాఖ్య జాతీయ క్యాంప్ నుండి సస్పెండ్ చేసింది.

## జాతీయ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌గా లలిత్
గ్రాండ్ మాస్టర్ ఎం.ఆర్.లలిత్ బాబు జాతీయ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్ షిప్‌లో విజేతగా నిలిచారు. అహ్మదాబాద్‌లో ముగిసిన ఈ టోర్నీలో లలిత్ 9.5 పాయింట్లతో అగ్రస్థానం దక్కించుకున్నాడు.

## దక్షిణాసియా జూనియర్ అథ్లెటిక్స్‌లో భారత్‌కు అగ్రస్థానం

దక్షిణాసియా జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ అగ్రస్థానాన నిలిచింది. మొత్తం 20 స్వర్ణాలు, 22 రజితాలు, 8 కాంస్యాలతో భారత్ మొదటి స్థానం దక్కించుకుంది. శ్రీలంక రెండో స్థానంలో ఉంది.

## అబుదాబి ఓపెన్ విజేత రమిత్

అబుదాబి స్క్వాష్ ఓపెన్ భారత ఆటగాడు రమిత్ టాండన్ విజేతగా నిలిచారు. ఒమర్ అబ్దెల్ (ఈజిప్ట్)పై విజయం సాధించారు.

## భారత్‌లో ఆఫ్గాన్ - బంగ్లా టీ20 సీరీస్

ఆఫ్ఘనిస్తాన్ ఆతిధ్య జట్టు హోదాలో బంగ్లాదేశ్‌లో తలపడనున్న మూడు మ్యాచ్‌ల టీ20 సీరీస్‌కు భారత్‌లో డెహ్రాడూన్ నగరం వేదిక అయింది.

## మాడ్రిడ్ విజేత క్విటోవా

మాడ్రిడ్ ఓపెన్‌లో చెక్ రిపబ్లిక్ టెన్నిస్ స్టార్ పెట్రా క్విటోవా విజేతగా నిలిచింది. అత్యంత హోరాహోరీగా సాగిన ఫైనల్లో పదో సీడ్ క్విటోవా కికీ బెర్టెన్స్‌పై విజయం సాధించింది. 2011, 2015 సంవత్సరాలలో మాడ్రిడ్‌ను క్విటావో దక్కించుకుంది.

## హామిల్టన్‌కు స్పెయిన్ గ్రాండ్ ప్రి టైటిల్

స్పెయిన్ గ్రాండ్ ప్రి విజేతగా లూయిస్ హామిల్టన్ నిలిచారు. హామిల్టన్ కెరీర్‌లో ఇది 64వ టైటిల్. 94 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. భారత్‌కు చెందిన డ్రైవర్ ఫిరోజ్ 9వ స్థానంలో నిలిచారు.

## తేజావత్ సుకన్యకు రజితం

తెలంగాణకు చెందిన తేజావత్ సుకన్య నాయక్ రజితం సాధించింది. అంతర్జాతీయ మహిళల వెయిట్ లిఫ్టింగ్ గ్రాడ్‌ప్రీలో ఈ విజయం సాధించింది.

## ఆసియా హాకీ చాంపియన్ కొరియా

ఆసియా మహిళల హాకీ ఛాంపియన్స్ ట్రోఫీని ఆతిధ్య కొరియా చేజిక్కించుకుంది. సన్‌రైజ్ ఆస్ట్రోటర్స్ హాకీ స్టేడియంలో హోరాహోరీగా జరిగిన ఫైనల్లో భారతదేశంపై కొరియా గెలిచింది.

## ఇరాక్‌లో ఫుట్‌బాల్ టోర్నీ

ఇరాక్‌లోని అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు ఆతిధ్యమివ్వనుంది. మూడు సంవత్సరాల నుండి ఇరాక్ అంతర్జాతీయ టోర్నీలకు దూరంగా ఉంది. ఇటీవల నిషేధం తొలగిపోవడంతో ఈ అవకాశం వచ్చింది. ఈ టోర్నీలో 12 అరబ్ దేశాలు పాల్గొంటాయి.

## ట్రిపుల్ జంప్‌లో ప్రియదర్శిని రికార్డు

దక్షిణాసియా జూనియర్ అథ్లెటిక ఛాంపియన్‌షిప్‌లో భారత యువ ట్రిపుల్ జంపర్ ప్రియదర్శిని ప్రపంచ రికార్డు సాధించారు. దక్షిణాసియా అథ్లెట్ మీట్‌లో 12.90 మీటర్లు దూకి సరికొత్త రికార్డు నమోదు చేసింది. అయితే ప్రపంచ జూనియర్ అథ్లెట్ రికార్డు 12.85 మీటర్లు కాగా అంతకంటే 0.05 మీటర్లు ఎక్కువ దూకినారు.

## రిటైర్‌మెంట్ ప్రకటించిన డివిలియర్స్

దక్షిణాఫ్రికా హిట్టర్ ఎబి డివిలియర్స్ అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మట్ల నుండి వైదొలగుతున్నట్లు ప్రకటించారు. 14 సంవత్సరాల సుదీర్ఘ క్రికెట్ కెరీర్‌లో అసాధారణ రికార్డుల్ని సాధించారు.

## I.S.S.F. ప్రపంచకప్

యునిచ్‌లో జరిగిన ఐ.ఎస్.ఎస్.ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్‌లో భారత షూటర్లకు తేజస్వినికి స్వర్ణం, చైనాకు రజతం లభించింది. మహిళల 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ విభాగంలో ఈ పతకాలను సాధించారు.

## టర్కీలో అర్చరీ ప్రపంచకప్

2018 అర్చరీ ప్రపంచకప్ టర్కీలో ప్రారంభం అయింది. ఇండియాకు సిల్వర్, బంగారు పతకాలు వచ్చాయి. ఇండియా తరపున జ్యోతి సురేఖకు మొదటి సిల్వర్ కప్ సాధించింది.

## IPL విజేత చెన్నై సూపర్ కింగ్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 11వ సీజన్ విజేతగా చెన్నై సూపర్ కింగ్స్ నిలిచింది. రన్నరప్ సన్ రైజర్స్ హైదరాబాద్. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వాట్సన్ అందుకున్నారు. విజేత జట్టు చెన్నై సూపర్ కింగ్స్‌కు రూ. 20 కోట్లు ప్రైజ్‌మనీ, రన్నరప్‌కు రూ. 12.5 కోట్ల ప్రైజ్ మనీ దక్కాయి.

# ఏప్రియల్-2018

## వార్నర్ స్థానంలో హీల్స్

నిషేధానికి గురి అయిన డేవిడ్ వార్నర్ స్థానంలో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇంగ్లాండ్ డాషింగ్ బ్యాట్స్ మన్ అలెక్స్ హీల్స్ ను ఎంపిక చేసింది.

## స్పోర్ట్స్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ గా మిథాలీరాజ్

మహిళల క్రికెట్ లో రికార్డుల మోత మోగిస్తున్న భారత్ వన్డే జట్టు కెప్టెన్ మిథాలీ రాజ్ ఈ ఏటి స్పోర్ట్స్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు విజేతగా నిలిచింది.

## స్మిత్ స్థానంలో క్లాసన్

బాల్ టాపరింగ్ వివాదంతో ఎడాది పాటు నిషేధానికి గురైన స్టీవ్ స్మిత్ స్థానంలో రాజస్థాన్ రాయల్స్ దక్షిణాఫ్రికా యువ వికెట్ కీపర్ హెన్రిస్ క్లాసన్ ను తీసుకుంది.

## త్రివర్ణ పతాకంతో పీవి.సింధు కవాతు

భారత స్టార్ షట్లర్ పీ.వి.సింధు త్రివర్ణ పతాకంతో ముందు నడవగా మిగతా బృందం ఆమెను అనుసరించింది. ఆస్ట్రేలియాలోని గోల్డ్ కాస్ట్ నగరంలో 21వ కామన్వెల్త్ క్రీడలు ఇలా అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బ్రిటన్ యువరాజు చార్లెస్, ఆయన భార్య కెమిల్లా పార్కర్ లు హాజరు అయినారు.

## యూఎస్ ఓపెన్ కరాటేలో అబ్బాస్ కు స్వర్ణం

అమెరికాలోని లాస్ వెగాస్ లో జరిగిన యూఎస్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో తెలుగు కుర్రవాడు ఆసియా ఆలీ అబ్బాస్ స్వర్ణం సాధించాడు.

## కామన్వెల్త్ లో చానుకి స్వర్ణం

ప్రతిష్ఠాత్మకమైన కామన్వెల్త్ లో గేమ్స్ లో భారత్ స్టార్ వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను 196 కిలోలు బరువు ఎత్తు రికార్డు సృష్టించింది. ఈ క్రీడలలో పురుషుల 56 కే.జీ విభాగంలో రజితం సాధించాడు.

## సంతోష్ ట్రోఫీ విజేత కేరళ

ఫుట్ బాల్ జాతీయ చాంపియన్ షిప్ గా పరిగణించే సంతోష్ ట్రోఫీని కేరళ జట్టు గెలుచుకుంది. ఏప్రియల్ 1న కోలకత్తాలో జరిగిన ఫైనల్లో పశ్చిమ బెంగాల్ జట్టుపై విజయం సాధించింది.

## ప్రపంచ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్స్ లో శ్రీకాంత్ నెంబరు 1

భారత అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ ఆటగాడు తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ చరిత్ర సృష్టించనున్నారు. ప్రపంచ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్స్ లో నెంబర్ 1 స్థానాన్ని అలంకరించాడు. ఈ ఘనత సాధించిన రెండో భారత ఆటగాడిగా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు. మొదటివాడు 1980 సంవత్సరంలో ప్రకాశ్ పదుకునే నంబరు వన్ గా నిలిచారు.

## కామన్వెల్త్ క్రీడల షూటింగ్ లో శ్రేయాసికి స్వర్ణం

కామన్వెల్త్ క్రీడల షూటింగ్ మహిళల డబుల్ ట్రాప్ లో శ్రేయాసి సింగ్ కి స్వర్ణం లభించింది. పురుషుల విభాగంలో ఓం ప్రకాశ్ కి కాంస్యం వచ్చింది.

## బాక్సింగ్ లో మేరికోమ్ కు బంగారు పతాకం

2018 సంవత్సరంలో జరిగే కామన్వెల్త్ క్రీడల్లో భారత బాక్సర్ మేరి కోమ్ కు బంగారు పతకం లభించింది. ఈమె నెదర్లాండ్స్ క్రీడాకారిణి క్రిస్టియన్ ఓహరపై విజయం సాధించింది.

## బహ్రెయిన్ గ్రాండ్ ప్రీ విజేత వెటెల్

బహ్రెయన్ గ్రాండ్ ప్రీలో సెబాస్టియన్ వెటెల్ విజేతగా నిలిచారు. బోటాస్ (మెర్సిడెస్) రెండో స్థానంలో నిలిచారు.

## కామన్వెల్త్ క్రీడల్లో భారత్ కు మూడవస్థానం

12 రోజులపాటు గోల్డ్ కోస్ట్ లో జరిగిన కామన్వెల్త్ క్రీడలు ముగిసాయి. ఈ క్రీడలలో భారత్ కు మూడవ స్థానం లభించింది. భారత్ కు స్వర్ణాలు 26, రజతం 20, కాంస్యం 20, మొత్తం 66 పతకాలు లభించాయి. ఆస్ట్రేలియా ఇంగ్లాండ్ మొదటి, రెండవ స్థానల్లో నిలిచాయి. ఈ క్రీడలు 2022 సంవత్సరంలో బర్మింగ్ హామ్ లో జరుగుతుంది.

## చైనా గ్రాండ్ ప్రి టైటిల్ నెగ్గిన రికియార్డో

ఫార్ములావన్ చైనా గ్రాండ్ ప్రి టైటిల్ ను రికియార్డో గెలుచుకున్నాడు. షాంఘైలో జరిగిన రేసులో రికియార్డో మొదటి స్థానంలో నిలవగా, హామిల్టన్ రెండో స్థానానికి పరిమితమయ్యాడు.

## 2026 యూత్ ఒలింపిక్స్ కు భారత్ బిడ్

భారత్ ఒలింపిక్ సమాఖ్య మూడు మెగా ఈవెంట్లకు అతిథ్యమివ్వాలని ఉత్సాహం చూపుతుంది. 2026 యూత్ ఒలింపిక్స్ కు అతిథ్యం కోరుతూ బిడ్ వేయాలని నిర్ణయించుకోన్నట్లు IOA ప్రెసిడెంట్ నరీందర్ బాత్రా తెలిపారు.

## కోయాంబత్తూర్ లో జాతీయ అథ్లెటిక్స్

16వ ఫెడరేషన్ కప్ జూనియర్ జాతీయ అథ్లెటిక్స్ చాంపియాన్ షిప్ కోయాంబత్తూర్ లో ప్రారంభంఅయినాయి. ఈ టోర్నమెంట్ లో 32 రాష్ట్రాలు పాల్గొన్నాయి.

## నేపాల్లో 8వ దక్షిణ ఆసియా జుడో చాంపియన్ షిప్

8వ దక్షిణ ఆసియా జుడో చాంపియన్ షిప్ నేపాల్లో జరిగింది. ఈ చాంపియన్ షిప్ లో నేపాల్, బంగ్లాదేశ్, భూటాన్, భారత్, పాకిస్తాన్ మరియు శ్రీలంక దేశాలు పాల్గొన్నాయి.

## 2021 సంవత్సరంలో టీ 20 ప్రపంచకప్

2021 సంవత్సరంలో టి20 ప్రపంచ కప్‌ను భారతదేశంలో నిర్వహిస్తారు. క్రికెట్‌ను ప్రపంచం అంతా విస్తరించేందుకు మొత్తం 104 సభ్యదేశాలకు టి20 హోదా ఇవ్వాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి నిర్ణయించింది.

## భారత హాకీ కెప్టెన్‌గా శ్రీజేష్

భారత పురుషుల, మహిళల హాకీ జట్లకు కెప్టెన్‌గా పి.ఆర్. శ్రీజేష్, రాణిని హాకీ ఇండియాగా నియమించింది. వీరు ఇద్దరు ఈ సంవత్సరం ఆఖరి వరకు కెప్టెన్సీలో కొనసాగుతారు.

## ఆసియా కప్ టోర్నీకి హర్మన్ ప్రీత్ సారథ్యం

మలేషియా వేదికగా జరిగే ఆసియా కప్ టీ20 టోర్నీ కోసం హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో భారత మహిళల క్రికెట్ జట్టును ప్రకటించారు. ఈ పోటీలలో భారత్‌తోపాటు పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, థాయ్‌లాండ్, మలేషియాలు పోటీ పడతాయి.

## మహిళా బాక్సర్‌లకు 3 స్వర్ణాలు

ఆసియా యూత్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళా బాక్సర్లకు మూడు స్వర్ణాలు లభించాయి. వీరు నీతు గంగాస్, మనీష, లలితలకు స్వర్ణాలు లభించాయి.

## మార్చి-2018

## 69వ స్ట్రాండ్ జా మెమోరియల్ బాక్సింగ్ టోర్నమెంట్

69వ స్ట్రాండ్ జా మెమోరియల్ బాక్సింగ్ టోర్నమెంట్ బల్గేరియాలో జరిగింది. దీనిలో భారత్ 11 మెడల్స్ సాధించింది. వీటిలో 5 పురుషుల విభాగంలో, 6మహిళల విభాగంలో లభించాయి.

## ప్రపంచ స్నూకర్ కప్ విజేత భారత్

తొలిసారి నిర్వహించిన ప్రపంచ కప్ టీమ్ ఈవెంట్ లో భారత్ - 1 జట్టు టైటిల్ సొంతం చేసుకుంది. దోహాలో జరిగిన ఫైనల్లో పంకజ్ అద్వాణితో పాటు మానస్, చంద్రలతో కూడిన భారత్ 3-2 తో మొహమ్మద్ - ఆసిఫ్ - బాబర్ మసీ సభ్యులుగా ఉన్న పాకిస్తాన్ ను ఓడించింది.

## చెస్ లో కార్ల్ సన్ పై లలిత్ బాబు గెలుపు

ఆంధ్రప్రదేశ్ చెస్ గ్రాండ్ మాస్టర్ లలిత్ బాబు సంచలనం సృష్టించారు. ఆన్ లైన్ ప్రొ చెస్ లీగ్ -2 టోర్నీలో భాగంగా అతను ప్రపంచ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్ సన్ (నార్వే)ను ఓడించాడు.

## ప్యాంగ్ చాంగ్ లో ముగిసిన వింటర్ ఒలింపిక్స్

దక్షిణ కొరియాలోని ప్యాంక్ చాంగ్ లో 2018 ఫిబ్రవరి 9వ తేదీ నుండి 25వ తేదీ వరకు వింటర్ ఒలింపిక్స్ జరిగాయి. ప్రారంభంలో దక్షిణ కొరియా, ఉత్తర కొరియాలు ఉమ్మడిగా పాల్గొనగా, ముగింపు వేడుకల్లో మాత్రం వేర్వేరుగా జెండాలతో కవాతు చేశాయి. ఈ ఒలింపిక్స్ లో నార్వే 14 స్వర్ణాలతో సహా 39 పతకాలతో అగ్రస్థానంలో నిలవగా, జర్మనీ 14 స్వర్ణాలతో పాటు 31 పతకాలతో రెండో స్థానంలో నిలిచింది. కెనడా 11 స్వర్ణాలతో సహా 29 పతకాలతో ముడో స్థానంలో నిలిచింది.

## పంజాబ్ బౌలింగ్ కోచ్ ప్రసాద్

రానున్న IPL సీజన్ కోసం కింగ్స్ లెవెన్ పంజాబ్ జట్టు పక్కా ప్రణాళికతో సిద్ధమవుతున్నది. ఇప్పటికే జట్టు కెప్టెన్ గా అశ్విన్ ను ప్రకటించిన పంజాబ్ బౌలింగ్ కోచ్ గా మాజీ పేసర్ వెంకటేశ్ ప్రసాద్ ను ఎంపిక చేసింది.

## నైట్ రైడర్స్ కెప్టెన్ గా దినేష్ కార్తీక్

వచ్చే IPL కు కోలకతా నైట్ రైడర్స్ కెప్టెన్ గా వికెట్ కీపర్, బ్యాట్స్ మాన్ దినేష్ నియమితులయ్యారు. రోబిన్ ఉతప్పను వైస్ కెప్టెన్ గా ఎంపిక చేశారు.

## అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో యువ కెప్టెన్ రషీద్ ఖాన్

ఆఫ్ఘనిస్తాన్ లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్ అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో యువ కెప్టెన్ గా గుర్తింపబడ్డారు. ఇంగ్లాండ్ కు చెందిన ఎరాన్ బిస్ డ్లే యువ మహిళా క్రిడాకారిణిగా గుర్తింపబడింది.

## తాల్ మెమోరియల్ ర్యాపిడ్ చెస్ టైటిల్ సాధించిన విశ్వనాథ్ ఆనంద్

మాస్కోలో జరిగిన తాల్ మెమోరియల్ ర్యాపిడ్ చెస్ టైటిల్ ను విశ్వనాథ్ ఆనంద్ సాధించారు ఇజ్రాయిల్ కు చెందిన బోరిస్ గెల్ ఫండ్ పై విజయం సాధించారు.

## హైజంప్ లో తేజస్విన్ జాతీయ రికార్డు

ఫెడరేషన్ కప్ నేషనల్ సీనియర్ ఛాంపియన్ షిప్స్ హైజంప్ లో ఢిల్లీ అథ్లేట్ తేజస్విన్ శంకర్ జాతీయ రికార్డుతో స్వర్ణం సాధించాడు.

## రోజర్ ఫెదరర్ కు లారెస్ పురస్కారాలు

క్రీడా రంగంలో ఆస్కార్ లాంటి లారెస్ స్పోర్ట్స్ అవార్డులను 2017 సంవత్సరానికి మోంటేకార్లో (మొరాకో) లో 2018 ఫిబ్రవరి 27వ తేదీన బహుకరించారు. ఈ అవార్డుల్లో రోజర్ ఫెదరర్ కు రెండు అవార్డులు దక్కాయి.

## ఆసియా రెజ్లింగ్ లో భారత్ కు 8 పతకాలు

ఆసియా సీనియర్ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ లోభారత్ కు ఒక స్వర్ణం , ఒక రజితం, ఆరు కాంస్యంలతో కలిపి మొత్తం 8 పతకాలు లభించాయి. ఈ క్రీడలలో చైనా 7 స్వర్ణాలు మొత్తం 14 పతాకాలు సాధించి మొదటి స్థానంలో నిలిచింది.

## షూటింగ్ లో భారత్ కు స్వర్ణం

ప్రపంచ యూనివర్సిటీ షూటింగ్ ఛాంపియన్ షిప్ లో పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో భారత్ స్వర్ణం పతకం సాధించింది. ఈ షూటింగ్ కౌలాలంపూర్ లో జరిగింది.

## టీ 20 టోర్నమెంట్ విజేత భారత్

శ్రీలంక ఇండిపెండెన్స్ కప్ "నిదహాస్ ట్రోఫీ టీ20" టోర్నమెంట్ టైటిల్ ను భారత్ సొంతం చేసుకుంది. ఫైనల్లో భారత్ 4 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ పై విజయం సాధించింది.

## UAE పై ఆఫ్ఘనిస్తాన్ విజయం

ప్రపంచ కప్ క్వాలిఫయింగ్ టోర్నీ సూపర్ సిక్స్ లో UAEపై 5వికెట్లతో ఆఫ్ఘనిస్తాన్ విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా గుల్బదిన్ నైబ్, నజీబుల్లా జద్రాన్ రాణించారు.

## ఆల్ ఇంగ్లాండ్ చాంపియన్ షిప్

బర్మింగ్ హామ్ లో ముగిసిన ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ లో పురుషుల సింగిల్స్ టైటిల్ ను షియుకి (చైనా), మహిళల సింగిల్స్ టైటిల్ టెజుయింగ్ (తైవాన్ - రిపబ్లిక్ ఆఫ్ చైనా) కైవసం చేసుకున్నారు.

## ఫ్రెంచ్ ఓపెన్ నగదు బహుమతి పెంపు

ఈ ఎడాది ఫ్రెంచ్ ఓపెన్ నగదు బహుమతి మొత్తాన్ని దాదాపు 8 శాతం పెంచారు. సింగల్స్ లో విజేతకు ఇచ్చే మొత్తం లక్ష యురోలు పెరిగి 2.2 మిలియన్ యురోలకు చేరుకుంది.

## సౌత్ జోన్ చాంపియన్ గా ఆంధ్ర

BCCI సౌత్ జోన్ అంతరాష్ట్ర మహిళల క్రికెట్ అండర్ - 23 టీ 20 లీగ్ క్రికెట్ లో ఆంధ్ర సత్తా చాటింది. ఆడిన అన్ని మ్యాచ్ లలోను ఆంధ్ర సౌత్ జోన్ చాంపియన్ గా నిలిచింది. హైదరాబాద్ మూడవ స్థానంలో ఉంది.

## నేపాల్ కు వన్డే హోదా

నేపాల్ క్రికెట్ జట్టుకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ICC) వన్డే హోదాను కల్పించింది. టెస్ట్ క్రికెట్ ఆడే 12 దేశాలకు శాశ్వత వన్డే హోదా ఉంది. 2022 వరకు నేపాల్ కు వన్డే హోదా ఉంటుంది.

## అజ్లాన్ షా విజేత ఆస్ట్రేలియా

అజ్లాన్ షా హకీ టోర్నమెంట్ లో ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది. 2018 మార్చి 10న ఇపో (మలేషియా)లో జరిగిన ఫైనల్లో ఇంగ్లాండ్ ను ఓడించింది.

## అనీష్ కు షూటింగ్ లో స్వర్ణం

షూటింగ్ జూనియర్ ప్రపంచ కప్ లో భారత్ ఖాతాలో స్వర్ణం చేరింది. 25 మీటర్ల ఫైర్ విభాగంలో అనీష్ బన్వాలా స్వర్ణం సాధించాడు.

## పంకజ్ అద్వానీ ఆసియా బిలియర్డ్స్ చాంపియన్స్ షిప్

పంకజ్ అద్వానీ ఆసియా బిలియర్డ్స్ చాంపియన్ షిప్ లభించింది. అద్వానికి ఇది 11వ బంగారు పతకం.

## ఫోర్బ్స్ ఆసియా 30 లో సింధు, స్మృతి

ఫోర్బ్స్ ఆసియాలో అత్యంత ప్రభావిత 30 ఏళ్లలోపు వ్యక్తుల్లో భారత్ నుండి నలుగురికి చోటు దక్కింది. నలుగురిలో ముగ్గురు క్రీడాకారులు, సింధు, స్మృతి, పద్మనాభ్ సింగ్ లు ఉన్నారు.

## నేషనల్ హాకీ ఛాంపియన్ గా పంజాబ్

నేషనల్ హాకీ ఛాంపియన్ షిప్ టైటిల్ ను పంజాబ్ గెలుచుకుంది. లక్నోలో జరిగిన ఫైనల్లో పెట్రోలియం స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు జట్టును పంజాబ్ ఓడించింది.

# ఎకానమీ

## ఫిబ్రవరి - 2019

## నిర్మాణంలో ఉన్న ఇంటిపై GST తగ్గింపు

నిర్మాణంలో ఉన్న ఇళ్ళ నిర్మాణం పూర్తయినప్పటికీ అందుకు సంబంధించిన GSTని 5 శాతానికి పన్ను రేటు తగ్గించారు. ఇళ్ళ కొనుగోళ్ళపై GSTని 1 శాతానికి తగ్గించారు. 2019 ఏప్రిల్ 1వ తేదీ నుండి అమలులోకి వస్తుంది.

## ఆంధ్రా బ్యాంక్పై రూ. 1 కోటి జరిమానా

మార్గదర్శకాలను పట్టించుకోని బ్యాంకులపై RBI జరిమానా విధించింది. అదేవిధంగా ఇటీవల RBI మార్గదర్శకాలను పట్టించుకోని ఆంధ్రాబ్యాంకుపై కోటి రూపాయలు జరిమానా విధించింది. ఇంతకుముందు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రపై విధించింది.

## మూడు గ్రామీణ బ్యాంకులు విలీనం

ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు అయిన పంజాబ్ గ్రామీణ బ్యాంకు, మాల్వా గ్రామీణ బ్యాంకు, సట్లెజ్ గ్రామీణ బ్యాంకులు విలీనం అయినట్లు కేంద్రం ప్రకటించింది. 2019 జనవరి 1వ తేదీ నుండి అమలులోకి వస్తుంది.

## పరపతి రేట్లు ప్రకటించిన RBI

RBI (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) కీలక రేట్లను పావు శాతం తగ్గించింది. తాజాగా రెపో రేటు 6.25 శాతం, రివర్స్ రెపో రేటు 6.0 శాతంగా ఉంది. నగదు నిల్వల నిష్పత్తిని 4.0 శాతానికి పరిమితం చేసింది. అదేవిధంగా చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనం ఉండేలా పూచీకత్తు రహిత వ్యవసాయ రుణాల పరిమితి ప్రస్తుతం ఉన్న రూ. లక్ష నుంచి రూ. 1.6 లక్షలకు పెంపు.

## RBI అంబుడ్స్‌మన్ వ్యవస్థకు శ్రీకారం

డిజిటల్ లావాదేవీలకు భరోసా కల్పిస్తూ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) అంబుడ్స్‌మన్ వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. ఈ విధానం బ్యాంకులతోపాటు బ్యాంకింగేతర సంస్థల ద్వారా జరిపే డిజిటల్ లావాదేవీలకు ఇది వర్తిస్తుంది. ఈ విధానం 2019 జనవరి 31 నుండి అమలులోకి వచ్చింది. ఈ చట్టం ద్వారా డిజిటల్ లావాదేవీల సందర్భంగా వినియోగదారుడికి కలిగే నష్టాన్ని అంబుడ్స్‌మన్ ఇప్పిస్తుంది. దీన్ని గరిష్టంగా రూ. 20 లక్షలకు పరిమితం చేసింది. అదేవిధంగా మానసికంగా వేదనకు గురై విలువైన సమయాన్ని కోల్పోయిన వినియోగదారుడికి లక్ష రూపాయల వరకు నష్టపరిహారం లభిస్తుంది.

## ఆర్థిక వృద్ధి రేటు అంచనా సవరణ

ప్రభుత్వం 2017-18 ఆర్థిక సంవత్సరానికి భారత ఆర్థిక వృద్ధి రేటు అంచనాను సవరించింది. తొలుత 6.7 శాతం వృద్ధిని అంచనా వేయగా ప్రస్తుతం దాన్ని 7.2 శాతానికి పెంచింది. వాస్తవ జీడీపీ లేదీ 2011-12 ధరల వద్ద జీడీపీ 2017-18 రూ. 131.80 లక్షల కోట్లు. 2016-17 సం|| రూ. 122.98 లక్షల కోట్లుగా నమోదయింది.

## లక్షకోట్లు దాటిన GST వసూళ్లు

GST వసూళ్లు లక్షకోట్లు దాటినట్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత సంవత్సరం GST వృద్ధి రేటు భారీగా నమోదయిందని ఆర్థిక మంత్రిత్వశాఖ తెలియజేసింది.

# జనవరి - 2019

## దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం

దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం 5 రోజుల పాటు జరిగింది. ఈ ఫోరం ప్రధానమైన థీమ్ "Globalization 4.0 shaping a Global Architecture in the Age of Fourth Industrial Revolution" దీనికి 100 మంది CEOలు హాజరు అయినారు.

## తాత్కాలిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్న పియూష్

కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ అనారోగ్య కారణంగా ప్రస్తుతం విదేశాల్లో ఉన్నందున ఆర్థికశాఖ బాధ్యతలను తాత్కాలికంగా పియూష్ గోయల్‌కు ప్రభుత్వం కేటాయించింది. దీనితో కేంద్ర తాత్కాలిక బడ్జెట్‌ను ఫిబ్రవరి 1 (2019)న గోయల్ ప్రవేశపెట్టనున్నారు.

## భారత వృద్ధి 7.5 శాతం

2019 సం// లో భారత ఆర్థిక వ్యవస్థ వృది రేటు 7.5 శాతం 2020 7.7 శాతంగా నమోదువుతుంది, అని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (IMF) వెల్లడించింది. తద్వారా భారత్ ఆర్థిక వ్యవస్థలో ప్రపంచంలోనే వేగవంతమైన అభివృద్ధిని సాధిస్తున్న దేశంగా నిలుస్తుంది IMF ప్రకటించింది.

## "ది వన్" పొదుపు ఖాతాICICI

ప్రీమియం పొదుపు ఖాతా "ది వన్" ప్రారంభించినట్లు ICICI బ్యాంకు ప్రకటించింది. ఈ ఖాతా వల్ల ఇల్లు, కారు, సమకుర్చుకోవడం పిల్లలకు నాణ్యమైన విద్యా సదుపాయం కల్పించడం వంటి లక్ష్యాలతో సాగుతున్న యువ వృత్తి నిపుణుల స్వయం ఉపాధి పొందుతున్న వారిని దృష్టిలో ఉంచుకోని ICICI బ్యాంకు ఈ ఖాతాను ప్రారంభించింది.

## భారత్‌కు ADB నిధుల సాయం

భారత్‌కు ఇచ్చే నిధుల సాయాన్ని 2019 సం||లో 4.5 బిలియన్ డాలర్లు (రూ. 31,500 కోట్లు)కు పెంచుతున్నట్లు ఆసియా అభివృద్ధి బ్యాంకు (ADB) ప్రకటించింది. 2018-19 ఆర్థిక సం||లో 7.3 శాతం వృద్ధిని, 2019-20 సం||లో 7.6 శాతం వృద్ధిని నమోదు చేస్తుందని ADB అంచనా వేసింది.

## చిన్న వ్యాపారులకు GST మినహాయింపు

చిన్న వ్యాపారుస్తులకు వస్తు సేవల పన్ను (GST)లో మినహాయింపు కల్పించాలని కౌన్సిల్ నిర్ణయించింది. ఇప్పటి వరకు రూ// 20 లక్షల వరకు వార్షిక వ్యాపారంపై GST మినహాయింపు ఉండగా దీన్ని రూ. 40 లక్షలకు పెంచింది. పర్వత ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాల్లో ఈ పరిమితిని రూ// 10 లక్షలు ఉండగా, ఇకపై రూ//20 లక్షలు చేసింది.

## భారత GDO వృద్ధిరేటు 7.3 శాతం

భారత 2018 - 19 ఆర్థిక సంవత్సరంలో (GDP) 7.3 శాతం 2019 - 20 సం// లో 7.5 శాతం వృద్ధి సాధిస్తుందని ప్రపంచ బ్యాంక్ వెల్లడించింది. ఈమేరకు 2019 గ్లోబల్ ఎకనామిక్ ప్రాస్పెక్ట్స్ నివేదికను విడుదల చేసింది.

## 2018 - 19 సం// వృద్ధి రేటు 7.2%

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ( 2018 - 19) వృద్ధిరేటు 7.2 శాతం నమోదు కాగలదని కేంద్ర గణాంక కార్యాలయం (CSU) ముందస్తు అంచనా వేసింది. తయారీ రంగంలో గణనీయమైన వృద్ధి సాధించింది.

# డిసెంబరు - 2018

## మొండి బకాయిలు పది లక్షల కోట్లు

2017-18 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకింగ్ రంగంలోని స్థూల మొండి బకాయిలు (NPA) 11.2 శాతం. అంటే రూ. 10.39 లక్షల కోట్లకు చేరాయి అని RBI వెల్లడించింది. ఈమేరకు 2017-18 బ్యాకింగ్ రంగ ధోరణలులు ప్రగతి పేరుతో 2018 డిసెంబరులో ఒక నివేదికను విడుదల చేసింది.

## రూ. 38 వేల కోట్ల GST ఎగవేత

2018వ ఆర్థిక సం||లో రూ. 38,896 కోట్ల మేర వస్తు, సేవల పన్ను (GST) ఎగవేతను గుర్తించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈమేరకు ఆర్థికశాక సహాయమంత్రి శివ ప్రతాప్ శుక్లా వెల్లడించారు.

## 47% పెరిగిన సిఎస్ఆర్ వ్యయాలు

సామాజిక బాధ్యత (CSR) కింద కార్పొరేటు సంస్థలు చేస్తున్న వ్యయాలు 47% పెరిగినవి అని కెపిఎమ్‌జీ ఇండియా CSR రిపోర్టింగ్ సర్వే వెల్లడించింది. ఈ సర్వే 2014 - 15 సం//రానికి సంబంధించింది.

## 23 వస్తు, సేవలపై GST తగ్గింపు

మధ్యతరగతి ప్రజలు విరివిగా వినియోగించే 23 వస్తువులు, సేవలపై పన్నును GST మండలి తగ్గించింది. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలో ఢిల్లీలో GST మండలి 31వ సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సవరించిన GST పన్ను రేట్లు 2019 జనవరి 1 నుండి అమలులోకి వస్తాయని GST మండలి తెలిపింది.

## భారత్ వృద్ధి రేటు 7.2 శాతం - ICICI

భారత్ GDP వృద్ధిరేటు 2018-19 ఆర్థిక సం||లో 7.2 శాతంగా, 2019-20లో 7.4 శాతం వరకు నమోదవుతుందని ICICI బ్యాంకు అంచనా వేసింది. డిమోనిటైజేషన్, GST ప్రభావాల నుంచి రియల్ ఎస్టేట్, చిన్నస్థాయి పరిశ్రమలు ఇంకా బయట పడకపోవడం వంటి కారణాలు వృద్ధిరేటుకు ప్రధాన అవరోధాలని ICICI బ్యాంకు అంచనావేసింది.

## భారత్ వృద్ధి రేటు 7.3 శాతం ADB

భారత వృద్ధి రేటు 2018 - 19 ఆర్థిక సం//లో 7.3 శాతం 2019 - 20 లో 7.6 శాతంగా నమోదువుతుందని ఏషియాన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ADB) వెల్లడించింది. ఈ మేరకు ఏషియాన్ డెవలప్‌మెంట్ అవుట్ లుక్ (ADB) 2018 అప్ డేట్ పేరుతో ఒక నివేదికను విడుదల చేసింది.

## భారత్ వృద్ధి రేటును తగ్గించిన ఫిచ్

2018-19 ఆర్థిక సంవత్సరానికి భారత్ GDP వృద్ధి రేటుకు సంబంధించి వెలువరించిన అంచనాలను అంతర్జాతీయ రేటింగ్ సంస్థ ఫిచ్ తగ్గించింది. ఈమేరకు వృద్ధిరేటు అంచనాలను 7.2 శాతానికి కుదిస్తున్నట్లు పేర్కొంది.

## కరెంటు ఖాతా లోటు 2.9 శాతం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2018) దేశ కరెంటు ఖాతా లోటు GDPలో 2.9 శాతానికి పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం (2017) ఇదే కాలంలో 1.1 శాతం కరెంటు ఖాతా లోటు ఉంది అని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా తెలియజేసింది.

## RBI పరపతి విధాన సమీక్ష

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా పరపతిని సమీక్షించింది. కీలకం అయిన రెపో రేటును 6.5 శాతం, రివర్స్ రెపో రేటును 6.75 %గా, నగదు నిల్వల నిష్పత్తి 4 శాతంగా కొనసాగించింది.

## సరళీకృత GST రిటర్న్ ఫారాలు

కొత్త సరళీకృత GST రిటర్న్ ఫారాలు 2019 ఎప్రిల్ 1 నుంచి అందుబాటులోకి వస్తాయని రెవిన్యూ కార్యదర్శి తెలియజేశారు. దీని ద్వారా పన్ను ఎగ్గొడుతున్న సంస్థ వివరాలను రెవిన్యూ విభాగం సేకరిస్తోందని చెప్పారు.

## ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేటు పెంచిన SBI

భారతదేశంలో అతి పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన SBI ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేటు పెంచింది. ప్రస్తుతం ఉన్న SBI వడ్డీ రేటు 6.7% ఉండగా దీనిని 6.8% పెంచింది. వృద్ధులు డిపాజిట్ చేసినట్లు అయితే 7.30%గా వడ్డీ రేటును నిర్ణయించింది.

## వాతావరణ మార్పుపై ప్రపంచ బ్యాంకు పెట్టుబడి

వాతావరణంను మార్పు చేయడం కోసం ప్రపంచ బ్యాంకు 200 US బిలియన్ డాలర్లను 2021-2025 మధ్య ఖర్చు పెట్టాలని నిర్ణయించింది. ఈ పెట్టుబడిలో 100 బిలియన్ డాలర్లను ప్రపంచ బ్యాంకు ప్రత్యక్షంగా పెట్టుబడి పెట్టగా మిగతా పెట్టుబడిని ప్రపంచ బ్యాంకు అనుంభంధ సంస్థలు పెడతాయి.

## రాష్ట్ర తలసరి అదాయం 25.9% అధికం

ఆంధ్రప్రదేశ్ తలసరి అదాయంలో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో ఉంది. శ్రీకాకుళం చివరి స్థానంలో నిలిచింది. కృష్ణా తలసరి అదాయం శ్రీకాకుళం కంటే దాదాపు రెండింతలు మిన్నగా ఉండటం విశేషంగా ఉంది. విజయనగరం, కర్నూలు, శ్రీకాకుళం జిల్లాల తలసరి అదాయం వృద్ధి రేటుతో చాలా తక్కువగా ఉంది. 2014 - 15 సం// లో జాతీయ సరాసరి కంటే రాష్ట్ర తలసరి అదాయం 8.4% అధికంగా ఉండగా 2017 - 18 వచ్చే సరికి ఇది ఏకంగా 25.9 శాతంకి పెరిగింది.

## నవంబరు - 2018

### ద్రవ్యోల్బణం రేటు 3.31%

వినియోగదారుల ధరల సూచీ ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం 2018 అక్టోబరు నాటికి 3.31 శాతంగా ఉంది. ఈ విషయాన్ని కేంద్ర గుణాంకాల కార్యాలయం (CSO) తెలియజేసింది.

### APకి $172 మిలియన్లు ఇచ్చిన ప్రపంచ బ్యాంక్

కేంద్ర ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్‌కు కలిపి ప్రపంచ బ్యాంకు 172 మిలియన్ డాలర్ల ఇవ్వడానికి ప్రపంచ బ్యాంకు ఒప్పందం కుదుర్చుకుంది. AP ప్రభుత్వం వ్యవసాయ రంగంలో సాంకేతిక విధానాని అమలు చేయడాని రుణంను ఉపయోగిస్తుంది.

### GST వసూళ్లు రూ. 1,00,710 కోట్లు

2018 నవంబరు 1వ తేదీన ఆర్థిక మంత్రిత్వశాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2018 అక్టోబరులో రూ.1,00,710 కోట్లు GST వసూళ్లు జరిగాయి. వస్తు సేవల పన్ను వసూళ్లు అయిదు నెలల తర్వాత మళ్లీ లక్ష కోట్లు దాటాయి.

### 59 నిమిషాల్లో కోటి రూపాయల రుణం

లఘు, చిన్న, మధ్య తరహా సంస్థలకు కేవలం 59 నిమిషాల వ్యవధిలో రూ. కోటి దాకా రుణాలు పొందవచ్చు. ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన పోర్టల్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. ఈ నిబంధనలకు అనుగుణంగా 2 శాతం దాకా వడ్డీ రాయితీ పొందవచ్చన్నారు.

### వృద్ధి రేటులో AP అగ్రగామి

ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రగామిగా నిలిచింది. 10.5 వృద్ధి రేటు ముందంజలో ఉంది. APతరువాత స్థానంల్లో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు నిలిచాయి. ప్రణాళికశాఖ రూపొందించిన వివరాల ప్రకారం వృద్ధి రేటు నిర్ణయించటం జరిగింది.

## అక్టోబరు 2018

### చైనా జీడీపి వృద్ధి 6.5 శాతం

చైనా ఆర్థిక వ్యవస్థ మందగమనం కొనసాగింది. ఈ ఏడాది (2018) చైనా జీడీపి వృద్ధి 6.5 శాతం పరిమితమైంది. గత 9 సంవత్సరాలలో ఇది అత్యల్పం కావడం గమనార్హం. అమెరికాతో వాణిజ్య యుద్ధం, ప్రభుత్వ రుణం 2.58 లక్షల కోట్ల డాలర్లు చేరడం వృద్ధిపై ప్రభావం చూపింది.

### GPF వడ్డీ రేటు 0.4 శాతం పెంపు

జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (GPF) సంబంధిత ఇతర స్కీమ్‌ల వడ్డీ రేట్లకు సంబంధించి ప్రభుత్వం 40 బేసిస్ పాయింట్లు పెంచింది. ఈ పెంపుతో వడ్డీ రేటు 7.6 శాతం నుండి 8 శాతానికి పెరిగింది.

### ద్రవ్యోల్బణం రేటు 5.13%

2018 సెప్టెబరు నెలలో వచ్చిన సర్వే ప్రకారం భారత ద్రవ్యోల్బణం రేటు 5.13 శాతంగా ఉంది. దీనిని Whole Sale Price Index ప్రకారం వెల్లడించారు.

### దిగుమతి సుంకం 20 శాతానికి పెంపు

కొన్ని కమ్యూనికేషన్ వస్తువులపై దిగుమతి సుంకాన్ని 20 శాతానికి పెంచినట్లు ప్రభుత్వం ప్రకటించింది. దిగుమతులను నియంత్రించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. 2018 అక్టోబరు 12వ తేదీ నుండి అమలులోకి వస్తుందని కేంద్ర ఎక్సైజ్ కస్టమ్స్ బోర్డు ప్రకటించింది.

### NBIతో SBI ఒప్పందం

ఖాట్మండ్ నేషనల్ బ్యాంకింగ్ ఇన్‌స్టిట్యూట్ (NBI)తో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) ఒప్పందం కుదుర్చుకుంది. మౌలిక పరిపాలనా సదుపాయాలు ఇరు సంస్థలు వినియోగించుకునేందుకు ఈ MOU వీలు కల్పిస్తుందని ఒక ప్రకటనలో తెలియజేశారు.

### 2018 సం||లో భారత వృద్ధి రేటు 7.3 శాతం

భారత్ 2018 సం||లో 7.3 శాతం స్థూల దేశీయోత్పత్తి (GDP) వృద్ధి రేటును సాధిస్తుందని అంచనాలను అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (IMF) వెలువరించింది. 2019 సం||లో భారత వృద్ధి రేటు 7.4 శాతంగా ఉంటుందని అంచనావేసింది.

### భారత్ వృద్ధి రేటు 7.3 శాతం

2018-19 ఆర్థిక సంవత్సరానికి భారత వృద్ధి రేటు 7.3 శాతం ఉంటుందని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అలాగే 2019-20, 2020-21 సం||ల్లో వృద్ధి రేటు 7.5 శాతంగా నమోదవుతుంది.

## ప్రత్యక్ష పన్ను వసూళ్లలో 16.7 శాతం వృద్ధి

ప్రత్యక్ష పన్ను వసూళ్ళు 2018 ఏప్రిల్ - సెప్టెంబరు మధ్య స్థూలంగా 16. శాతం పెరిగాయి. విలువలో రూ. 5.47 కోట్లు నమోదయ్యాయి.

## మొండి బకాయిల్లో రైతులవాటా

బ్యాంకుల మొండి బకాయిల్లో రైతుల వాటా 7.18%గా ఉందని కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. అందువల్ల రైతులకు తక్కువ వడ్డీ రేటును కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది.

## సెప్టెంబరు - 2018

## అర్జెంటీనాకు $ 57 మిలియన్లు ఇచ్చిన IMF

ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (IMF) అర్జెంటీనాకు 57 మిలియన్ డాలర్లను రుణంగా ఇచ్చింది. ఇంత రుణం తీసుకోవడం ఆదేశ చరిత్రలో ఇదే మొదటిసారి.

## భారత్ వృద్ధి రేటు 7.3 శాతం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2018-19) సం||నికిగాను భారత్ వృద్ధి రేటు 7.3 శాతంగా ఉందని ఆసియా అభివృద్ధి అంచనా వేసింది. 2019-20 సం||నికి 7.6 శాతం ఉంటుందని అంచనా వేసింది.

## భారత్‌లో 27.5 శాతానికి తగ్గిన పేదరికం

భారత్‌లో 2005-06 నుండి 2015-16 మధ్య కాలంలో 54.7 శాతంగా ఉన్న బహుముఖ పేదరికం 27.5 శాతానికి తగ్గింది. ఈమేరకు ప్రపంచ బహుముఖ పేదరిక సూచీ (MPI) - 2018 ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP), ఆక్స్‌ఫర్డ్ పేదరిక మానవ వనరుల అభివృద్ధి నివేదిక (OPHI)లు సంయుక్తంగా విడుదల చేశాయి.

## 2018-19 సం||లో వృద్ధి రేటు 7.8%

భారత వృద్ధి రేటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.8 శాతానికి చేరవచ్చని ఫిచ్ రెట్టింగ్స్ ముందుగా అంచనా వేసిన 7.4 శాతం వృద్ధిని సవరించింది.

## GSTలో ముందస్తు పన్ను చెల్లింపు

పన్ను ఎగవేతను అరికట్టడానికి GSTలో ముందస్తు పన్ను చెల్లింపు విధానాన్ని 2018 అక్టోబరు 1వ తేదీ నుండి అమలులోకి తీసుకురానుంది. దీనితో 2018 అక్టోబరు 1 నుండి సరుకు విలువ రూ. 2.50 లక్షలు దాటితే 2 శాతం ముందస్తు పన్నులు చెల్లించే విధంగా GST కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది.

## మూడు ప్రభుత్వ బ్యాంకులు విలీనం

రుణ వృద్ధి, ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చే దిశగా ప్రభుత్వ రంగ బ్యాంకులైన బ్యాంక్ ఆఫ్ బరోడా, విజయ బ్యాంక్, దేనా బ్యాంక్‌లను విలీనం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల దేశీయంగా మూడో అతిపెద్ద బ్యాంక్ ఏర్పడనుంది.

## గ్రీన్ మారథాన్ SBI

సీజన్ గ్రీన్ మారథాన్‌ను SBI ప్రకటించింది. హరిత భవిష్యత్ లక్ష్య సాధనగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు దేశంలో 15 ప్రధాన నగరాల్లో కొనసాగుతాయని CFO ప్రశాంత కుమార్ వెల్లడించారు. సెప్టెంబరు 30 (2018) తేదీన గ్రీన్ మారథాన్ ఢిల్లీలో ప్రారంభం అవుతుంది. ఆరు నెలలపాటు కొనసాగుతుందని తెలియజేశారు.

## పారిశ్రామిక ఉత్పత్తి 6.6 శాతం

సెంట్రల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (CSO) ప్రకారం పారిశ్రామిక ఉత్పత్తి 6.6 శాతంగా నమోదైంది. 2018 సంవత్సరం జులై నెలకు నమోదైంది.

## భారత్‌లో నిరుద్యోగ రేటు 3.5 శాతం

ప్రస్తుత భారత్‌లో నిరుద్యోగ రేటు 3.5 శాతం వద్ద ఉన్నట్లు అంతర్జాతీయ కార్మిక సంస్థ తాజా నివేదికలో పేర్కొంది. అంతర్జాతీయంగా ఉపాధి అవకాశాలు - భవిష్యత్ ప్రణాళికలు 2018 పేరిట ఈ సంస్థ నివేదిక విడుదల చేసింది. గత సంవత్సరం 2017 భారత్‌లో స్థూల జాతీయోత్పత్తి 6.7 శాతం ఉంటే, 2018లో ఇది 7.4 శాతానికి పెరుగుతుందని తెలిపింది.

## కరెంట్ ఎకౌంట్ లోటు 2.4 శాతం

జాతీయ స్థూల జాతీయోత్పత్తిలో 2017-18 సంవత్సరానికి 2.4 శాతం కరెంటు ఎకౌంట్ లోటు ఉందని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) ప్రకటించింది. దీని ప్రభావం వినియోగదారుల వస్తువులపై ఉంటుంది.

## మూడు బ్యాంకులకు RBI జరిమానా

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలపై RBI జరిమానా విధించింది. మోసాన్ని గుర్తించటం, నివేదిక అందజేయడంలో జాప్యం చేసినందుకుగాను ఒక్కో బ్యాంకుకు కోటి రూపాయలు జరిమానా విధించినట్లు RBI ప్రకటించింది.

## 8 టన్నుల బంగారం కొనుగోలు చేసి RBI

**2017-18 సంవత్సరానికి 8.46 టన్నుల బంగారాన్ని RBI కొనుగోలు చేసింది. దీనితో RBI వద్ద 2017 జూన్ నాటికి 557.77 టన్నుల ఉన్న బంగారం నిల్వలు 2018 జూన్ 30 నాటికి 566.23 టన్నులకు చేరింది. RBI చివరిసారిగా 2009వ సం||లో 200 టన్నుల బంగారాన్ని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నుండి కొనుగోలు చేసింది.**

## భారత్‌లో పెట్టుబడికి మారిషస్‌దే అగ్రస్థానం

**2017 సంవత్సరానికి భారత్‌కు అధికశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మారిషస్ నుంచే తరలివచ్చాయని ప్రభుత్వం పేర్కొంది. దాని తర్వాత స్థానంలో సింగపూర్ నిలిచింది. 2017-18 సంవత్సరానికి మొత్తం 37.36 బిలియన్ డాలర్ల FDIలు భారత్‌కు వచ్చాయి.**

## రాజస్థాన్‌కు $ 250 మిలియన్లు

**ప్రపంచ బ్యాంకు రాజస్థాన్‌కి 250 US మిలియన్ల రుణం మంజూరు చేసింది. ఈ రుణంతో రాజస్థాన్‌లోని విద్యుత్‌ను అభివృద్ధి చేసి (24X7) ప్రజలకు అందజేయడం దీని ప్రధాన అంశం.**

## కర్ణాటకకు $ 346 మిలియన్లు

**భారత కేంద్ర ప్రభుత్వం మరియు ఆసియా అభివృద్ధి బ్యాంకు కలిసి కర్ణాటకలో జాతీయ రహదారులు అభివృద్ధి కోసం 346 మిలియన్ డాలర్ల రుణాన్ని మంజూరు చేశాయి. కర్ణాటక రాష్ట్రంలో 615 కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేస్తారు.**

## భారత స్థూల జాతీయోత్పత్తి 8.2 శాతం

**2018 సంవత్సరానికి భారత స్థూల జాతీయోత్పత్తి వృద్ధి 8.2 శాతం. తయారీ 13.5, వ్యవసాయ రంగం 5.3 శాతం, నిర్మాణ కార్యకలాపాలు 8.7 శాతం, విద్యుచ్ఛక్తి, గ్యాస్, నీటి సరఫరా ఇతర యుటిలిటీ సేవలు 7.3 శాతంగా నమోదయ్యాయి. చైనా వృద్ధి శాతం 6.7 శాతంగా ఉంది.**

## IT రిటర్నులు 5.29 కోట్లు

**2018-19 మదింపు సంవత్సరానికి 5.29 కోట్లకు పైగా IT రిటర్నులు దాఖలయ్యాయి. ఆగస్టు 31 (2018) వ తేదీతో గడువు ముగియడంతో ఒకేరోజున దాదాపు 22 లక్షల రిటర్నులు ఆన్‌లైన్/ఈ-ఫైలింగ్ పద్ధతిలో దాఖలయ్యాయని IT విభాగం వెల్లడించింది.**

## మౌలిక రంగ వృద్ధి 6.6%

**మౌలిక రంగం రాణించింది. 2018 జులై నాటికి కీలక మౌలిక రంగాల వృద్ధి 6.6 శాతంగా నమోదైంది. బొగ్గు రిఫైనరీ ఉత్పత్తులు, సిమెంటు, ఎరువుల రంగాల్లో అధిక వృద్ధి సాధించడం ఇందుకు తోడ్పడింది. మొత్తం పారిశ్రామికోత్పత్తిలో 40.27 శాతం వాటా కలిగిన ఎనిమిది ప్రధాన రంగాలు 2017 సంవత్సరానికి జులై నెలలో 2.9 శాతం మేర వృద్ధి చెందడం గమనార్హం.**

## ADB మధ్యప్రదేశ్‌కు రుణం

**భారత ప్రభుత్వం మరియు ఆసియా అభివృద్ధి బ్యాంకు రెండు కలిసి 375 మిలియన్ డాలర్ల రుణాన్ని మధ్యప్రదేశ్ రాష్ట్రానికి మంజూరు చేసినవి. ఆ రాష్ట్రంలో నీటి పారుదల సౌకర్యాలను మెరుగు పరుచుకోవడం కోసం ఈ రుణం మంజూరు చేశారు.**

## GDP వృద్ధి రేటు 7.4 శాతం

**2018-19 సంవత్సరానికి భారత వృద్ధి రేటు 7.4 శాతం చేరుతుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలియజేసింది. 2017-18 సంవత్సరానికి వార్షిక నివేదికను విడుదల చేసింది.**

# ఆగస్టు - 2018

## రద్దయిన నోట్ల శాతం 99.3

**2016 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన రూ. 500, రూ. 1,000 నోట్లలో 99.3 శాతం మేర తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి చేరుకున్నాయని భారతీయ రిజర్వ్ బ్యాంకు తెలిపింది. 2016 నవంబరు 8వ తేదీన నోట్లను రద్దు చేశారు. తుది లెక్కలు ప్రకటించడానికి 21 నెలల కాలం పట్టింది.**

## FDIల్లో 23 శాతం వృద్ధి

**విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఆకట్టుకోవడంలో భారత్ దూసుకుపోతుంది. 2018-19 సంవత్సరానికి 12.75 బిలియన్ డాలర్లు FDIని ఆకట్టుకుంది. 2017-18 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 23 శాతం FDIలు వృద్ధి చెందాయి. బ్రిటన్ నుండి (2018-19) సంవత్సరానికి 648 మిలియన్ డాలర్లు, అమెరికా నుండి (2018-19) సంవత్సరానికి 348 మిలియన్ డాలర్లు వచ్చాయి.**

## కరెంట్ ఖాతా లోటు 2.8 శాతం

దేశ కరెంట్ ఖాతా లోటు (CAD) (2018-19) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్థూల దేశీయోత్పత్తిలో (GDP) 2.8 శాతానికి చేరవచ్చని SBI నివేదిక వెల్లడించింది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి వాణిజ్యలోటు రూ. 188 బిలియన్ లర్లకు చేరే అవకాశం ఉందని అంచనా వేసింది.

## GST హెల్ప్‌లైన్ ప్రారంభం

జాతీయ యాంటీ ప్రాఫిటింగ్ అథారిటీ (NAA) హెల్ప్‌లైను ప్రారంభించింది. ఈ హెల్ప్‌లైన్ ద్వారా వినియోగదారులు వారికి కావలసిన అంశాలపై వివరణ కోరవచ్చును. హెల్ప్‌లైన్ నెంబరు - 011-21400643

## డిజిటల్ లావాదేవీల్లో PNB అగ్రస్థానం

డిజిటల్ లావాదేవీల సంఖ్య విషయంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ (PNB)కు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో అగ్రస్థానం దక్కినట్లు ఆర్థిక సేవల విభాగం ఒక నివేదికలో తెలిపింది. ఇక భారత్‌లోని అన్ని బ్యాంకులనూ పరిగణనలోకి తీసుకున్నా PNB ఆరోస్థానం పొందింది.

## కరెంట్ అకౌంట్ లోటు

క్రూడ్ ఆయిల్ ధరలు రూపాయి పతనంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2018-19)లో కరెంట్ అకౌంట్ లోటు GDPలో 2.5 శాతంగా ఉందని మూడీస్ సంస్థ తెలియజేసింది.

## GDPలో 2.8 శాతానికి రాష్ట్రాల ద్రవ్యలోటు

రాష్ట్రాల ద్రవ్యలోటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ అంచనాలకన్నా 0.20 శాతం పెరిగి దేశ GDPలో 2.8 శాతంగా ఉంటుందని ఇండియా రేటింగ్స్ నివేదికలో పేర్కొంది. ఈ రేటింగ్ 2018-19 సంవత్సరానికి ఈ నివేదిక ఇచ్చింది.

## కేంద్రానికి 50 వేల కోట్ల డవిడెంట్

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) 2018 జూన్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరం (2017-18) లో కేంద్ర ప్రభుత్వానికి రూ. 50,000 కోట్ల డివిడెంట్‌ను చెల్లించింది. 2017 సంవత్సరం RBI కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన డివిడెంట్‌తో పోలిస్తే 63 శాతం అధికం. RBI జూలై-జూన్ కాలాన్ని ఆర్థిక సంవత్సరంగా పరిగణిస్తుంది.

## RBI రెపో రేటు పెంపు

కీలక వడ్డీ రేట్లు పెరిగాయి. RBI రెపో రేటును 6.5 శాతానికి, రివర్స్ రెపో రేటు 6.25 శాతానికి పెంచింది. బ్యాంక్ రేటు, మార్జినల్ స్టాండింగ్ రేటు కూడా 6.75 శాతానికి పెరిగాయి.

## భారత వృద్ధి రేటు 7.5 శాతం

2017-18 ఆర్థిక సంవత్సరంలో భారత స్థూల దేశీయోత్పత్తి (GDP) వృద్ధి రేటు 7.5 శాతంగా నమోదవుతుందని అంతర్జాతీయ ఆర్థిక సేవల సంస్థ - మోర్గాన్ స్టాన్లీ నివేదిక అంచనా వేసింది. అలాగే ద్రవ్యోల్బణం 4 శాతం, క్యాడ్ స్థూల దేశీయోత్పత్తిలో 2.5 శాతంగా ఉంటుంది అని తెలిపింది.

# మే-2018

## వింబుల్డన్ ప్రైజ్ మనీ పెంపు

వింబుల్డన్ ప్రైజ్‌మనీ భారీగా పెరిగింది. గత సంవత్సరంతో పోలిస్తే 7.6 శాతం పెరగడంతో మొత్తం 309 కోట్ల రూపాయలు పెరిగింది. పురుషులు, మహిళల సింగిల్స్ విజేతలకు తలో 20.47 కోట్లు దక్కనుంది.

## భారత వృద్ధి 7.3 శాతం

భారత ఆర్థిక వ్యవస్థ 2018-19 సంవత్సరానికి 7.3 శాతం వృద్ధి వుంటుంది అని బి.ఎం.ఐ. రీసెర్చ్ అంచనా వేసింది. నిర్మాణం, తయారీ, సేవల రంగాలు భారత్ వృద్ధికి దన్నుగా ఉన్నాయి అని తెలిపింది.

## భారత వృద్ధి రేటు 7 శాతం

ఆసియా అభివృద్ధి బ్యాంకు ప్రకారం 2018-19 సంవత్సరానికి భారత వృద్ధి రేటు 7.0 శాతంగా ప్రకటించింది. వృద్ధి రేటు పెరగటం వలన ఆర్థిక అసమానతలు తగ్గుతాయి అని పేర్కొంది.

## 2018లో భారత వృద్ధి 7.2 శాతం

2018 సంవత్సరంలో భారత వృద్ధి రేటు 7.2 శాతంగా ఉంటుంది అని యు.ఎన్.ఓ. ప్రకటించింది. కార్పోరేట్ సంస్థలు, బ్యాంకుల బ్యాలెన్సు షీట్లలో బలహీనత, వస్తు సేవల పన్ను అమలు ప్రభావంతో 2017 సంవత్సరంలో భారతవృద్ధి నెమ్మదించిందని యు.యన్.ఓ. తెలియజేసింది. 2019 సంవత్సరానికి భారత వృద్ధి రేటు 7.4% గా ఉంటుంది.

## 2018-19లో భారత వృద్ధి రేటు 7.4 శాతం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2018-19 భారత వృద్ధి రేటు 7.4 శాతంగా ఉంటుంది అని ఐ.ఎం.ఎఫ్ అంచనా వేసింది. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలు ప్రభావం నుంచి ఆర్థిక వ్యవస్థ పుంజుకోవటం ఇందుకు కారణం అని చెప్పింది.

## వాల్‌మార్ట్ చేతికి ఫ్లిప్‌కార్ట్

అమెరికన్ ఆన్‌లైన్ రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ దేశీయ ఇ-కామర్స్ కంపెనీ ఫ్లిప్‌కార్ట్‌లో 77 శాతం వాటాను 1,600 కోట్ల డాలర్లకు కొనుగోలు చేసింది.

## భారత వృద్ధి రేటు 2018-19 సంవత్సరానికి 7.4

ఫ్రిచ్ ప్రెడిట్ సర్వే ప్రకారం భారత వృద్ధి రేటు 2018-19 సంవత్సరానికి 7.4 శాతం ఉంటుంది అని ప్రకటించింది. సేవల రంగం, పారిశ్రామిక రంగం వృద్ధికి తోడ్పడతాయి అని తెలియజేసింది.

## నేపాల్‌కు 18.7 కోట్ల రూపాయల గ్రాంట్

భారతదేశంలో నేపాల్‌కు 18.7 కోట్ల రూపాయల గ్రాంట్ మంజూరు చేసింది. నేపాల్‌లో నదులను మరమ్మత్తులు చేపట్టడం కోసం ఈ రుణాన్ని ఇచ్చింది. నేపాల్‌లో భాగమతి, కమల నదులకు మరమత్తులు నిర్వహిస్తారు.

## భారత్ వృద్ధి రేటు 7.6 : UNO

2018-19 సంవత్సరానికి యు.ఎస్.ఓ. ప్రకారం భారత వృద్ధి రేటు 7.6 శాతం. వృద్ధి రేటు పెరుగుతున్న దేశాల్లో భారత్ ప్రథమ స్థానంలో ఉంది అని యు.ఎస్.ఓ. ప్రకటంచింది.

## 2022 సం||నికి భారతవృద్ధి 9%

2022 సంవత్సరానికి భారత వృద్ధి రేటు 9 శాతం ఉంటుంది అని నీతి అయోగ్ వైస్ ఛైర్మన్ రాజీవ్‌కుమార్ తెలియజేశారు. 2017-18 సంవత్సరానికి వృద్ధిరేటు 7.5% ఉంటుంది అని తెలిపారు.

## భవిష్య నిధిపై 8.5 శాతం వడ్డీ రేటు

భవిష్య నిధిపై 2017-18 సంవత్సరానికి 8.5 శాతం వడ్డీ రేటుని కేంద్రం ప్రకటించింది. దీనిని ఉద్యోగులకు అందజేయాలని ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ తమ కార్యాలయాన్ని ఆదేశించింది.

## ఏప్రియల్-2018

## 2018 ఏప్రిల్ 1 నుండి దీర్ఘకాలిక మూలధనంపై పన్ను

లక్ష రూపాయాలకు మించి మూలధానంపై వినియోగదారుల చెల్లించే విధానం 2018 ఏప్రిల్ 1 నుండి అమలులోకి వస్తుంది. ఈ విధానం 2018-19 బడ్జెట్ లో రూపకల్పన చేశారు.

## హిమాచల్ ప్రదేశ్ కి 80 మిలియన్ డాలర్ల రుణం ఇచ్చిన ADB

హిమాచల్ ప్రదేశ్ కి ఆసియా అభివృద్ధి బ్యాంకు సాంకేతిక విద్యను అభివృద్ధి చేయడానికి 80 మిలియన్ డాలర్లు రుణంను మంజూరు చేసింది. ఈ రుణంతో 2022 సంవత్సరం కల్లా 5 లక్షల నైపుణ్యంగల శ్రామికులను అభివృద్ధి చేస్తారు.

## రెపో రేటును ప్రకటించిన RBI

రెపో రేటును 6 శాతం రివర్స్ రెపో రేటు 5.75% ద్రవ్యోల్బణం అంచనా 4.7 - 5.1% జీడీపీ వృద్ధి రేటు 7.4% 2018 ఏప్రియల్ నాటికి RBI ప్రకటించింది.

## టోకు ధరల ద్రవ్యోల్బణం 2.47 శాతం

టోకు ధరల సూచి ఆధారిత ద్రవ్యోల్బణం 2018 మార్చి నెలలో స్వల్పంగా తగ్గింది. కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రకారం 24.8 నుండి 2.47కి తగ్గింది.

## NABARAD మూలధనం పెంచిన కేంద్రం

కేంద్రం ప్రభుత్వం NABARD మూలధనంను 60 బిలియన్ రూపాయల నుండి 500 బిలియన్ రూపాయలకు పెంచింది. 2022 కల్లా రైతులకు రెట్టింపు ఆదాయం ఉండాలి అని కేంద్రం సూచించింది.

## IMF ప్రకారం భారత వృద్ధి రేటు 7.4 శాతం

2018 సంవత్సరానికి భారత వృద్ధి రేటు 7.4 శాతం ఉంటుంది అని IMF అంచనా వేసింది. 2019 సంవత్సరంలో 7.8 శాతం ఉంటుంది అని సర్వే చేసింది.

## మేఘాలయకు 48 USD మిలియన్ డాలర్లు ఇచ్చిన ప్రపంచ బ్యాంకు

ప్రపంచ బ్యాంకు 48 USD మిలియన్ డాలర్లను మేఘాలయకు రుణంగా ఇచ్చింది. కమ్యూనిటీ లీడర్ షిప్ అభివృద్ధి కోసం ఈ రుణం ఇచ్చినట్లుగా ప్రపంచ బ్యాంకు ప్రకటించింది.

## మహారాష్ట్రకి 420 మిలియన్ డాలర్ల రుణం ఇచ్చిన ప్రపంచ బ్యాంకు

కేంద్ర ప్రభుత్వం మరియు మహారాష్ట్ర ప్రభుత్వానికి ప్రపంచ బ్యాంకు 420 మిలియన్ డాలర్లు రుణం ఇవ్వడానికి సంతకం చేసింది. ఈ రుణం ద్వారా సన్నకారు, మధ్యకారు రైతుల సంక్షేమం కోసం నీటి పారుదల సౌకర్యాలను మెరుగు పరుస్తారు.

## భారతదేశంలో విదేశీ కరెన్సీ నిల్వ 424.361 బిలియన్ US డాలర్లు

రిజర్వు బ్యాంకు భారతదేశంలో విదేశీ కరెన్సీ నిల్వలు 424.361 బిలియన్ US డాలర్లు ఉన్నాయని తెలిపింది. ఇవిగాక గోల్డ్ రిజర్వులు 21.614 బిలియన్ US డాలర్లు ఉన్నాయని తెలియజేసింది.

## బ్రిటన్ లో SBI అనుబంధ బ్యాంకు

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్స్ దిగ్గజం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రిటన్ లో తమ అనుబంధ బ్యాంకు SBI (UK) లిమిటెడ్ ను ప్రారంభించింది. SBIకి లండన్ లో 7 మరో అయిదు నగరాల్లో శాఖలు ఉన్నాయి.

## ADB అంచనా ప్రకారం 2018-19 సం//రానికి వృద్ధి రేటు 7.3%

ప్రస్తుత 2018-19 ఆర్థిక సంవత్సరానికి భారత వృద్ధి రేటు 7.3 శాతం ఉంటుంది అని ఆసియా అభివృద్ధి బ్యాంకు అంచనా వేసింది. ఆసియా దేశాల్లో అధిక వృద్ధి రేటు భారత దే అవుతుంది అని పెర్కొంది.

## 2025 సం|| కల్లా భారత్ జి.డి.పి. 5 ట్రిలియన్ డాలర్లు

ప్రపంచ బ్యాంక్ 2025 కల్లా భారతలో జీడీపీ 5 ట్రిలియన్ డాలర్లు ఉంటుంది అని ప్రపంచ బ్యాంకు ప్రకటించింది. 97వ ప్రపంచ బ్యాంకు మీటింగ్‌లో ఈ విషయాన్ని తెలియజేసింది.

## మధ్యప్రదేశ్‌కు 210 మిలియన్ డాలర్ల రుణం ప్రపంచ బ్యాంకు

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి కోసం ప్రపంచ బ్యాంకు 210 మిలియన్ డాలర్ల రుణం ప్రపంచ బ్యాంకు మంజూరు చేసింది. ఈ మేరకు ప్రధానమంత్రి గ్రామ్‌సడక్ యోజన పథకం ద్వారా రహదారులను నిర్మాణం చేస్తారు.

## ఇండియాకు 125 యు.ఎస్ డాలర్లు ఇచ్చిన ప్రపంచ బ్యాంకు

భారతదేశానికి ఐ.బి.ఆర్.డి. 125 యు.ఎస్. మిలియన్ డాలర్లను ప్రపంచ బ్యాంకు ఇచ్చింది. ఈ రుణంతో అవస్థాపన సౌకర్యాలు, మెడికల్ కేర్‌ను అభివృద్ధి చేస్తారు.

## మార్చి-2018

## RISE పథకం ద్వారా IIT చదువులకు 25% ప్రభుత్వ ఋణం

Revitalising Infrastructure and System Education (RISE) పథకం ద్వారా IIT చదివే విద్యర్థులకు 25 శాతం ప్రభుత్వం ఋణ సదుపాయాన్ని కల్పించింది. ఈ పథకాన్ని 2017-18 బడ్జెట్ లో ప్రవేశపెట్టారు. ఈ పథకం యొక్క ప్రదాన లక్ష్యం తక్కువ వడ్డీ రేటుకు ఉన్నత చదువులకు ఋణ సదుపాయం కల్పించటం.

## కాపిటల్ ఆన్ లైన్ బ్యాంకు సర్వీసుతో ఒప్పందం కుదుర్చుకున్న కాథలిక్ సిరియన్ బ్యాంక్

కాథలిక్ సిరియన్ బ్యాంకు కాపిటల్ ఆన్ లైన్ సర్వీసుతో ఒప్పందం కుదుర్చుకుంది. వ్యాపార మరియు డీమ్యాట్ సర్వీసుల విషయంలో పరస్పరం అంగీకరించాయి.

## భారత్ వృద్ధి రేటు 2018 7.6%

మూడిస్ సర్వీస్ సర్వే ప్రకారం భారత్ వృద్ధి రేటు 2018 సంవత్సరానికి 7.6% వృద్ధి రేటు ఉంటుంది అని అంచనా వేసింది. అదే వృద్ధి రేటులో 2019 సంవత్సరానికి 7.5% గా ఉంటుంది అని అంచనా వేసింది. 500, 1000 రూపాయలు నోట్లను రద్దు చేయడం వలన ఈ మార్పు వచ్చింది అని ప్రకటించింది.

## ఫ్యుజిటివ్ ఎకనమిక్ అఫెండర్స్ బిల్లు

మోసాలకు పాల్పడి విదేశాలకు పారిపోయినవారు రుణం ఎగవేసి అదృశ్యమైన వారికి సంబంధించిన అన్ని ఆస్తులను స్వాధీనం చేసుకుని వాటిని వెంటనే విక్రయించే అధికారం కల్పించే ఫ్యుజిటివ్ ఎకనమిక్ అఫెండర్స్ బిల్లుకు కేంద్ర క్యాబినెట్ 2018 మార్చి 1వ తేదీన ఆమోదం తెలపింది.

## చైనా రక్షణ బడ్జెట్ రూ.11 లక్షల కోట్లు

2018-19 సంవత్సరానికి చైనా రక్షణ బడ్జెట్ రూ.11 లక్షల కోట్లను ఖర్చు చేస్తుంది. ఇది భారత్ తో పోలిస్తే మూడున్నర రెట్లు ఎక్కువ. చైనా గత రక్షణ బడ్జెట్ కన్నా ఈ సారి 8.1 శాతం పెంచింది.

## యూరోపియస్ అభివృద్ధి బ్యాంక్ లో భారత్ కు సభ్యత్వం

ఇండియా European Bank for Reconstruction and Development (EBRD)లో 69వ సభ్యదేశంగా చేరింది. భారతదేశంకు సభ్యత్వం రావడానికి యూరోపియస్ దేశాలు సహకరించాయి.

## GST అమలులో ఆంధ్రప్రదేశ్ కు 5వ స్థానం

GST వసూళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహానగరాలు, పట్టణాలు కలిగిన రాష్ట్రాల కంటే ముందంజలో ఉంది. దేశ వ్యాప్తంగా GST వసూళ్లలో ప్రథమ స్థానంలో మిజోరాం, ద్వితీయ స్థానంలో మహారాష్ట్ర, తృతీయ స్థానంలో అరుణాచల్ ప్రదేశ్, నాలుగో స్థానంలో తమిళనాడు, అయిదవ స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది.

## 2018 ఏప్రియల్ 1 నుండి ఇ-వేబిల్లు అమలు

ఏప్రియల్ 1 నుండి ఇ-వే బిల్లు అమలుకు GST మండలి నిర్ణయం తీసుకుంది. అంతరాష్ట్ర సరఫరాకు ఏప్రియల్ 1 నుండి ఇ-వే బిల్లు తప్పనిసరి అని తెలిపారు. ఇ-వే బిల్లు ఎలక్ట్రానిక్ రూపంలో తీసుకునే వేబిల్లు GST నెట్ వర్క్ ద్వారా దీని పొందవచ్చు.

## తెలంగాణ GST రాబడిలో రికార్డు

తెలంగాణ రాష్ట్రంలో ఆధారిత పన్ను (వ్యాట్), వస్తు, సేవల పన్ను (GST) రాబడులు స్థిరంగా పెరుగుతున్నాయి. భారతదేశం మొత్తం మీద GST లో 19% వృద్ధి రేటు దాటిన మొదటి రాష్ట్రం తెలంగాణ.

## SBI కనీస నిల్వ చార్జీల తగ్గింపు

నెలవారీ సగటు కనీస నిల్వ లేకపోతే విధిస్తున్న చార్జీలను 75% వరకు తగ్గిస్తూ SBI నిర్ణయం తీసుకుంది. 2018 ఏప్రియల్ 1 నుండి కొత్త చార్జీలు అమల్లోకి వస్తాయని తెలిపింది.

## 2018-19 సంవత్సరానికి భారత వృద్ధి రేటు 7.3 శాతం

భారత వృద్ధి రేటు గాథ విశ్వసనీయమైనదిగా ప్రపంచ బ్యాంకు అభివర్ణించింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో 2018-19 సంవత్సరానికి 7.3 శాతంగా ఉంటుంది అని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది.

## 2018-19 లో 7.3 శాతం వృద్ధి

2018-19 సంవత్సరంలో భారతవృద్ధి రేటు 7.3 శాతం ఉంటుంది అని అంతర్జాతీయ రేటింగ్ సంస్థ ఫిచ్ అంచనా వేసింది.

## ఇండియాకు ADB రుణం

ఇండియాకు ఆసియా అభివృద్ధి బ్యాంకు 120 మిలియన్ డాలర్ల రుణంను మంజూరు చేసింది. ఈ రుణంను మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడం కోసం వినియోగిస్తారు.

## భారత్ ఎగుమతులు పెరుగుదల 4.5%

భారతదేశంలో ఎగుమతులు 2018 ఫిబ్రవరి కల్లా 4.5% పెరిగినవి. 24.7 బిలియన్ డాలర్ల నుండి 25.8 బిలియన్ డాలర్లకు పెరిగినవి. ఈ విషయాన్నివాణిజ్య కార్యదర్శి తెలియజేశారు.

## ఇండియన్ రైల్వేకి 120 కోట్ల డాలర్ల రుణం

ఆసియా అభివృద్ధి బ్యాంకు (ADB) ఇండియన్ రైల్వేకి 8120 కోట్ల డాలర్లు రుణం ఇచ్చింది. రైల్వే శాఖలో మౌలిక సదుపాయలు అభివృద్ధి చేయడం కోసం ఈ రుణం ఉపయోగపడుతుంది.

## 2020 వరకు ఈశాన్య రాష్ట్రాలకు పన్ను రాయితీ

ఈశాన్య రాష్ట్రాలకు ఇస్తున్న పారిశ్రామిక పన్ను ప్రోత్సాహకాలను కేంద్రం 2020 మార్చి వరకు పొడిగించింది. దీని కోసం రూ.3000 కోట్లను కేటాయిస్తూ ప్రధాని నేతృత్వంలో మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

## ఇండియాకు $80 మిలియన్ డాలర్ల రుణం ఇచ్చిన ADB

ఆసియా అభివృద్ధి బ్యాంకు భారత్ కు 80 మిలియన్ డాలర్ల రుణం ఇచ్చింది. ఈ రుణంతో సాంకేతిక విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం కోసం ఈ రుణం తీసుకున్నట్లు ADB ప్రకటించింది.

## ICICI బ్యాంకుకి పెనాల్టీ విదించిన RBI

RBI బ్యాంకు ICICI బ్యాంకుకి 58.9 కోట్ల రూపాయలను పెనాల్టీ విధించింది. 1949 బ్యాంకింగ్ నియంత్రణ చట్టం ప్రకారం పెనాల్టీ విధించటం జరిగింది.

## హిమాచల్ ప్రదేశ్ కి 80 మి// డాలర్ల రుణం ఇచ్చిన ADB

హిమాచల్ ప్రదేశ్ లో ఉపాధి అవకాశాలు పెంచడం కోసం ఆసియా అభివృద్ధి బ్యాంకు 80 మిలియన్ డాలర్లను రుణంగా ఇచ్చింది. ఆ రాష్ట్రంలో సాంకేతిక విద్యను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం ఆ రాష్ట్రం యొక్క ముఖ్య ధ్యేయం.

# సైన్స్ & టెక్నాలజీ

## ఫిబ్రవరి - 2019

## స్పెషల్ స్టోరీ: PSLV-C44

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO) సతీష్ ధావన్ అంతరిక్ష ప్రయోగం కేంద్రం (షార్) లోని మొదటి ప్రయోగ వేదిక నుండి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (PSLV)-C44 ప్రయోగం విజయవంతం అయింది. PSLV-C44 అనే ఈ వినూత్న ఉపగ్రహ వాహక నౌక ద్వారా తమిళనాడులోని హైస్కూల్ విద్యార్థులు తయారు చేసిన 1.2 కిలోల బరువున్న కలాం శాట్ - V2 అనే కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని, సైనిక అవసరాలకోసం తయారు చేసిన 740 కిలోల మైక్రోశాట్-ఆర్ అనే రెండు ఉపగ్రహాలను వేర్వేరు కక్ష్యలలోకి ప్రవేశపెట్టారు. 2019 సం||లో ఇస్రో చేపట్టిన తొలి ప్రయోగం ఇది. షార్ నుంచి 70వ ప్రయోగం కాగా PSLV ప్రయోగాల్లో 46వ ప్రయోగం. PSLV-C-44 మోసుకెళ్ళిన మైక్రోశాట్-ఆర్ బరువు 740 కిలోలు. 274 కి||మీ దూరంలో పోలార్ సన్ సింక్రోనస్ కక్ష్యలోకి మైక్రోశాట్-ఆర్‌ను PSLV-C44 సురక్షితంగా చేర్చినది. కలాం శాట్-వి2 ఉపగ్రహం జీవిత కాలం 2 నెలలు. ఇందులో తొలిసారిగా 3డి ప్రింటింగ్ సాంకేతికతను ఉపయోగించారు. దీని ప్రయోగానికి విద్యార్థుల బృందానికి తమిళనాడు పల్లపట్టికి చెందిన 18 ఏళ్ల విద్యార్థి రిఫత్ సారధ్యం వహించారు. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (PSLV) సిరీస్‌లో 46వ వాహక నౌక. దీనిని PSLV DL గా పిలుస్తారు. సాధారణంగా PSLV వాహక నౌకకు ఆరు స్ట్రాపాన్ బూస్టర్లు ఉంటాయి. 44.4 మీటర్ల పొడవు కలిగిన PSLV-C44లో మాత్రం రెండు స్ట్రాపాన్ బూస్టర్లు అమర్చారు.

## చంద్రుడి ఉపరితలం ఓ నీటి ఉత్పత్తి కర్మాగారం

చంద్రుడి ఉపరితలం ఒక రసాయన కర్మాగారంలా పనిచేస్తూ నీటికి సంబంధించిన మూలకాల ఉత్పత్తికి దోహదపడుతుందని అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా) శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. దీనివల్ల జాబిల్లిపై భవిష్యత్‌లో మానవ కాలనీలు ఏర్పడడానికి మార్గం సుగమమవుతుందని వివరించారు.

## హెలీనా క్షిపణి పరీక్షలు విజయవంతం

యుద్ధ ట్యాంకులపై దాడి చేసే అత్యాధునిక క్షిపణి హెలీనాను హెలికాప్టర్ నుండి విజయవంతంగా పరీక్షించారు. ఒడిశాలో బాలాసోర్ జిల్లాలోని చాందీపూర్ వద్ద భారత శాస్త్రవేత్తలు ఈ ప్రయోగం చేపట్టినారు. దీనిని DRDO అభివృద్ధి చేసింది.

## కక్ష్యలోకి GSAT-31 ఉపగ్రహం

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) 2019 ఫిబ్రవరి నెలలో GSAT-31 ఉపగ్రహాన్ని ప్రయోగించారు. దక్షిణ అమెరికాలోని ఫ్రెంచ్ గయానాలో ఉన్న కౌరు అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఏరియన్ అంతరిక్ష సంస్థకు చెందిన ఏరియాన్ 5 వీఏఏ వాహక నౌక ద్వారా మన దేశానికి చెందిన జీశాట్-31 సమాచార ఉపగ్రహాన్ని విజయవంతంగా రోదసిలోకి పంపారు. ఇదే వాహక నౌక నుంచి సౌదీ అరేబియాకు చెందిన హెల్లాస్ సాట్-4 ఉపగ్రహాన్ని కూడా ప్రయోగించారు. జిశాట్ ఉపగ్రహం బరువు 2,536 కిలోలు. ఇస్రోకు చెందిన 40వ కమ్యూనికేషన్ ఉపగ్రహం. ఇది 15 సం||ల పాటు సేవలు అందిస్తుంది. మారుమూల ఉండే దీవులకు DTH సహా అనేక సర్వీసులు అందించేందుకు వీలవుతుంది. అరేబియా సముద్రం, బంగాళాఖాతం, హిందూ మహాసముద్రాలపై వైడ్ బ్యాండ్ ట్రాన్స్ పాండర్‌ను ఏర్పాటు చేయడం వల్ల ఇది సాధ్యమవుతుంది అని ప్రకటించారు.

## జనవరి - 2019

### రాకెట్ లేకుండానే అంతరిక్షయానం

అమెరికాకు చెందిన ప్రయివేట్ అంతరిక్ష పరిశోధన సంస్థ వర్జిన్ గెలాక్స్ రాకెట్ లేకుండానే రోదసిలోకి వెళ్లి రావడంలో విజయం సాధించింది. దినితో రాకెట్ లేకుండానే అంతరిక్షంలోకి అడుగు పెట్టిన తొలి ప్రయోగంగా ఈ ప్రయత్నం జరిగింది.

### PSLVC-44 ప్రయోగం విజయవంతం

వినూత్న ఉపగ్రహ వాహక నౌక PSLVC-44 ను అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) విజయవంతంగా ప్రకటించింది. దీనిని శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుండి ప్రయోగించారు. PSLVC-44 ద్వారా తమిళనాడులోని హైస్కూల్ విద్యార్థులు తయారు చేసిన కలాంశాట్, ఇండియన్ డిఫెన్స్‌కు ఉపయోగపడే మైక్రోశాట్-ఆర్ అనే రెండు ఉపగ్రహాలను వేరు వేరు కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. 1.5 కిలోల బరువు కలిగిన కలాంశాట్‌ను 450 కిలోమీటర్లు ఎత్తులోని సన్‌సింక్రనస్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టారు.

### సౌర వ్యవస్థలో కొత్త గ్రహం 21749B

సౌర వ్యవస్థ అవతల మరో కొత్త గ్రహాన్ని గుర్తించినట్లు నాసా తెలిపింది. ఆ గ్రహానికి HD21749B అని పేరు పెట్టారు. నాసా కొత్త గ్రహాల కోసం అన్వేషణ సాగిస్తున్న ట్రాన్సిటింగ్ ఎక్సో ప్లానెట్ సర్వే శాటిలైట్(టిస్) సాయంతో దీన్ని కనుగోన్నారు.

### భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ISRO PSLV-C43

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ISRO) నవంబరు 29న చేపట్టిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికిల్ PSLV-C43 ప్రయోగం విజయవంతం అయింది. APలోని శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) లోని మొదటి ప్రయోగ కేంద్రం నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికిల్ (PSLV-C43) రాకెట్ ద్వారా ఇస్రో భారత్‌కు చెందిన 380 కిలోల బరువైన హైసిస్ అనే అత్యాధునిక భూపరిశీన ఉపగ్రహంతో పాటు ఎనిమిది దేశాలకు చెందిన 30 ఉపగ్రహాలను కూడా విజయవంతంగా విభిన్నమైన కక్ష్యల్లోనికి ప్రవేశపెట్టింది. ఇందులో ఒక మైక్రో, 29 నానో ఉపగ్రహాలు ఉన్నాయి. PSLV-C43 రాకెట్, భారత్‌కు చెందిన హైసిస్‌ను భూమికి 636.3 కిలోమీటర్ల దూరంలో నిర్దేశిత సూర్యానువర్తన ధృవ కక్ష్యలో ప్రవేశపెట్టింది. వాణిజ్య ఒప్పందాల మేరకు 261.5 కిలోల బరువున్న 30 విదేశీ ఉగ్రాహాలను ఇస్రో అంతరిక్షంలోనికి పంపింది. వీటిలో అమెరికాకు చెందినవి 23, ఆస్ట్రేలియా, కెనడా,కొలంబియా, ఫిన్లాండ్, మలేషియా, నెదర్లాండ్స్, స్పెయిన్ దేశాలకు చెందినవి ఒక్కొక్కటి ఉన్నవి. వీటిలో ఆస్ట్రేలియా, కొలంబియా, మలేషియా, స్పెయిన్ తొలిసారిగా ఇస్రో సేవల్ని వినియోగించుకున్నాయి. ఇప్పటివరకు 28 దేశాలకు చెందిన 239 ఉపగ్రహాలను PSLV ద్వారా విజయవంతంగా కక్ష్యలలోకి ప్రవేశపెట్టారు. తాజాగా జరిగిన ప్రయోగంలో పంపిన 30తో కలిపి షార్ నుండి 269 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించారు. PSLV-C43 ఎత్తు 44 మీటర్లు. బరువు 320 టన్నులు. ఉపగ్రహాలు 31 (ఒక స్వదేశీ, 30 విదేశీ).

### 2021 సం|| డిసెంబరులో గగన్‌యాన్ ప్రాజెక్టు

భారత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ ప్రాజెక్టును 2021 డిసెంబరులోగా చేపట్టనున్నట్లు ఇస్రో (ISRO) ఛైర్మన్ డాక్టర్ శివన్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా అంతరిక్షంలోకి పంపే ముగ్గురు వ్యోమగాముల్లో ఒక మహిళా వ్యోమగామి కూడా ఉంటుందని తెలిపారు.

### సౌర వ్యవస్థ అవల కొత్త గ్రహం గుర్తింపు

మన సౌర వ్యవస్థ అవల కొత్త గ్రహాన్ని గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ గ్రహం భూమికి సుమారు 53 కాంతి సంవత్సరాల దూరంలో సూర్యుడి మాదిరి ప్రకాశవంతమైన ఓ మరగుజ్జు నక్షత్రం చుట్టూ పరిభ్రమిస్తున్నట్లు తెలిపారు. ఈ కొత్త గ్రహానికి HD 21749B అని పెరు పెట్టారు. మొత్తం మూడు గ్రహలను కనుగోన్నది మిగతా రెండు గ్రహాలు పైమెన్సెబీ, LHS3844 B.

### చంద్రుడిపై చాంగ్ ఈ-4 స్పేస్ క్రాఫ్ట్

చైనా డిసెంబరు 7, 2018న ప్రయోగించిన ది చాంగ్ ఈ-4 స్పేస్ క్రాఫ్ట్ చంద్రుడిపై విజయవంతంగా దిగింది. చంద్రుడి దక్షిణ ధృవం వద్ద ఉండే ఐస్‌క్యూస్ బేసిన్‌లో 2019 జనవరి 3వ తేదీన చాంగ్ ఈ-4 దిగినట్లు చైనా అంతరిక్ష పరిశోధన సంస్థ వెల్లడించింది. దీనితో చంద్రుడి దక్షిణ ధృవానికి అవతలి వైపు చీకటి ప్రాంతం చేరుకున్న మొదటి స్పేస్ క్రాఫ్ట్‌గా చాంగ్ ఈ-4 నిలిచింది.

## చంద్రుడి ఆవలి వైపు వ్యోమనౌక

అంతరిక్ష పరిశోధనల్లో చైనా అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా చంద్రుడి అవతలి భాగంలో వ్యోమనౌకను అందించింది. చాంగే 4 అనే ఈ రోబోటిక్ యంత్రం ఇప్పటి వరకు పెద్దగా శోధించని ఆ ప్రదేశానికి సంబంధించిన ఫోటోలను చాలా దగ్గరి నుంచి అందించింది.

## అల్టిమా గ్రహం దగ్గరగా న్యూహారిజన్

సౌర కుటుంబంలో దాదాపు చివరన ఉన్న అల్టిమా టూలే అనే గ్రహానికి దగ్గరగా నాసాకి చెందిన న్యూహారిజన్ అంతరిక్ష నౌక ప్రయాణించింది. ఈమేరకు నాసా తెలియజేసింది.

# డిసెంబరు - 2018

## గగన్‌యాన్ ప్రాజెక్టుకు ఆమోదం

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO) మానవ సహిత యాత్ర గగన్‌యాన్ ప్రాజెక్టుకు ప్రధాని నేతృత్వంలో కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ ప్రాజెక్టు కోసం రూ. 10,000 కోట్ల బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించింది.

## అవన్‌గార్డ్ క్షిపణి పరీక్ష విజయవంతం

అణ్వస్త్ర సామర్థ్యమున్న అవన్ గార్డ్ క్షిపణిని 2018 డిసెంబరులో నెలలో రష్యా విజయవంతంగా పరీక్షించింది. ఇది గంటకు 24696 కి// మి// వేగంతో వెళ్ళే అవన్ గార్డ్ ప్రపంచంలోని ఏ లక్ష్యాన్నైనా 30 నిమిషాలలో చెందించగలదు. ఈ క్షిపణిని 2019 సం// నుండి రష్యా సైన్యం వినియోగించే అవకాశం ఉంది అని భావిస్తున్నారు.

## రష్యన్ S- 400 క్షిపణి

రష్యా నుంచి దిగుమతి చేసుకోన్న S- 400 క్షిపణి రక్షణ వ్యవస్థను చైనా విజయవంతంగా పరీక్షించింది. ఇది దాదాపు 250 కి// మి// దూరంలో సెకనుకు 3 కి// మి/ సూపర్ సోనిక్ వేగంతో ప్రయాణిస్తున్న సిమ్యూలెటెడ్ బాలిస్టిక్ టార్గెట్‌ను విజయవంతంగా ఛెదించించింది అని రష్యా తెలియజేసింది.

## అగ్ని - 4 పరీక్ష విజయవంతం

అణ్వస్త్ర సామర్థ్యమున్న అగ్ని - 4 బాలిస్టిక్ క్షిపణిని భారత్ విజయవంతంగా పరీక్షించింది. 4000 కి// మి// దూరంలోని లక్ష్యాలను చేదించగల ఈ అస్త్రాన్ని వినియోగ పరీక్షలో భాగంగా సైన్యం ప్రయోగించింది. ఒడిశా తీరానికి చేరువలోని అబ్దుల్ కలాం దీవిలో ఉన్న సమీకృత పరీక్ష కేంద్రం నుండి అగ్ని - 4 నింగిలోకి దూసుకెళ్లింది.

## GSLV - F11

GSLV - F11ని APలో నెల్లూరు జిల్లా సతీశ్ధవన్ అంతరిక్ష కేంద్రం షార్ నుంచి 2018 డిసెంబరు 19న రోదసిలోకి ప్రయోగించింది. ఈ వాహక నౌక GSAT - 7A కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి భూ అనువర్తిత బదిలీ కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. 2250 కిలోల బరువున్న GSAT - 7A ఉపగ్రహాన్ని కక్ష్యలోకి విడిచిపెట్టింది. కర్ణాటకలోని హసన్‌లో ఉన్న మాస్టర్ కంట్రోల్ కేంద్రం GSAT - 7A ఉపగ్రహాన్ని నియంత్రణలోకి తీసుకుంది. GSAT ఉపగ్రహానికి అయిన ఖర్చు రూ. 150 కోట్లు, తయారు చేసినది అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్లో దిని కాలపరిమితి 8సం//రాలు, ఎన్నవది 39వ కమ్యూనికేషన్ ఉపగ్రహం స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్ సిరస్‌లో 7వ GSLV 2018సం//లో GSLVలలో 13వది.

## క్రాస్ బౌ - 18 క్షిపణి విన్యాసాల ముగ్గింపు

క్రాస్ బౌ - 2018 పేరుతో భారత వైమానిక దళం నిర్వహించిన క్షిపణి ప్రయోగ విన్యాసాలు జరిగాయి. ఈ విన్యాసాలు గుంటూరు జిల్లా సూర్యలంకలోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో ఈ విన్యాసాలు జరిగాయి. భారత వాయుదళాల మార్గదర్శక వ్యవస్థలు అంతర్గత ఎయిర్ కమాండ్ కంట్రోల్ సిస్టమ్ సామర్థ్యాలను పరీక్షించారు.

## అగ్ని - 5 క్షిపణి పరీక్ష విజయవంతం

అణ్వస్త్రా సామర్థ్యమున్న ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి అగ్ని - 5ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. దేశీయంగా రూపోందించిన ఈ అస్త్రం 5000 కి// మీ// దూరంలోని లక్ష్యాన్ని చేదించగలదు. ఒడిషాలోని అబ్దుల్ కలాం దీవి నుంచి ఈ క్షిపణి ప్రయోగించారు.

## మార్స్‌పై గాలి తరంగాలు రికార్డు

అరుణ గ్రహం (మార్స్)పై అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా పంపిన ఇన్ సైట్ ల్యాండర్ గాలి తరంగ శబ్దాలను తొలిసారిగా రికార్డు చేసింది. ల్యాండర్‌లోని వాయు పీడనానికి సంబంధించిన సెన్సర్, సిస్మో మీటర్ ఈ తరంగాలను రికార్డు చేసినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలిపారు.

## చైనా ప్రయోగించిన చాంగే-4

భూమి మీద నుంచి మనకు కనిపించని చంద్రుడి అవతలి భాగం రహస్యాలను విప్పేందుకు ప్రపంచంలోనే తొలిసారిగా ఒక రోవర్‌ను చైనా ప్రయోగించింది. చాంగే-4 అనే వ్యోమనౌకను షిచాంగ్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి లాంగ్ మార్చ్-3B ద్వారా విజయవంతంగా నింగిలోకి పంపింది.

## GSLV మార్క్ 3 - డీ2ని విజయవంతం

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో 2018 నవంబరు 14వ తేదీన సతీష్ దావన్ అంతరిక్ష కేంద్రం నుంచి జీశాట్ 29ని విజయవంతంగా ప్రయోగించింది. ఇస్రో చరిత్రలో అతి బరువైన GSLV మార్క్ 3 - డీ2 రాకెట్ ఈ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి విజయవంతంగా మోసుకెళ్ళి అక్కడ కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈశాన్య భారత రాష్ట్రాలు కాశ్మీర్‌లోని మారుమూల ప్రాంతాల కమ్యూనికేషన్ అవసరాలను ఈ ఉపగ్రహం తీరుస్తుంది. GSLV మార్క్ 3 - డీ2 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం ఇది రెండవసారి. 2017 సం//లో GSAT19ని అంతరిక్షంలోకి పంపెందుకు మొదటిగా మార్క్ 2 - Dని ఉపయోగించారు. GSLV మార్క్ 3- D2 అన్ని ఉపగ్రహాలు కలిపి బరువు 640 టన్నులు, ఎత్తు 43.39 వ్యాసం 4 మీటర్లు ప్రయోగ దశలు మూడు (ఘన, ద్రవ, క్రయొజనిక్) ప్రయోగం ఖర్చు 300 కోట్ల రూ// దీనిలో ఉపగ్రహం పేరు,
GSAT - 29 బరువు 3423 కి// జీవితకాలం 15సం// పని చేయడానికి కావలసిన విద్యుత్ - 4000 వాట్లు. GSLV మార్క్ - 3 ప్రయోగం భారత్‌కు ఎందుకు ప్రధానం అంటే మన దేశం ఇప్పటి దాకా 2,300 కిలోలు బరువు కన్న తక్కువ బరువున్న ఉపగ్రహాలనే అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. అంతకంటే ఎక్కువ బరువు ఉంటే విదేశాల మీద ఆధారపడి ఉండేది కాని మార్క్ - 3 రాకెట్ 4,000 కిలోల బరువు దాక అంతరిక్షంలోకి ప్రవేశపెడుతుంది.

## G SAT-11 ప్రయోగం విజయవంతం

భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో అత్యంత భారీ ఉపగ్రహం GSAT-11 విజయవంతంగా ప్రయోగించింది. దీని బరువు 5,854 కిలోలు. ట్రాన్స్ పాండర్లు 40, జీవిత కాలం 15 సంవత్సరాలు. దీని తయారీకి అయ్యే వ్యయం రూ. 1200 కోట్లు. ఇది 30 ఉపగ్రహాలకు సమానం. G-SAT-11 ఇస్రో రూపొందించిన 34వ కమ్యూనికేషన్ ఉపగ్రహం. ఈ ఉపగ్రహం వలన దేశంలో బ్రాడ్ బ్యాండ్ సేవలకు మరింత ఊతం లభించనుంది.

## సోయుజ్ ప్రయోగం విజయవంతం

రష్యా వ్యోమ నౌక సోయుజ్ ద్వారా రష్యా, అమెరికా, కెనడాకు చెందిన ముగ్గురు వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి విజయవంతంగా చేరుకున్నారు. అమెరికాకు చెందిన మిక్ మిల్లస్, రష్యాకు చెందిన కోనోనెన్కో, కెనడాకు చెందిన డెవిడ్ సెయింట్‌లు అంతరిక్షంలోకి వెళ్ళినారు.

## మొరాకో ఉపగ్రహం

ఆఫ్రికా దేశమైన మొరాకో తన భూ పర్యవేక్షణ ఉపగ్రహం మొహమ్మద్-6Bని నవంబర్‌లో విజయవంతంగా ప్రయోగించింది. ఫ్రెంచ్ గయానాలోని కౌరూ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఏరియన్ స్పేస్ వెగా రాకెట్ ద్వారా ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టారు.

# నవంబరు - 2018

## అంగారక గ్రహంపై దిగిన ఇన్ సైట్

అంగారక గ్రహం అంతర్భాగాన్ని అధ్యయనం చేయడానికి అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా తొలిసారిగా ప్రయోగించిన రోబో ఆధారిత ల్యాండర్ ఇన్‌సైట్ విజయవంతంగా గ్రహంపై దిగింది. ఈ మేరకు ఇన్‌సైట్ సుమారు ఆరు నెలలు పాటు ప్రయాణం చేసి అంగారకుడి మధ్యరేఖ ఎలీసియామ్ ప్లానీషియా దగ్గర్లో దిగింది అని నాసా వెల్లడించింది.

## జీన్ ఎడిటింగ్ చేప్పిన శాస్త్రవేత్తలు

చైనాలోని షెంజెన్‌కు చెందిన హే జియాంకుయ్ అనే శాస్త్రవేత్త మానవ పిండాల్లో జీన్ ఎడిటింగ్ చేసినట్లు ప్రకటించారు జీన్ ఎడిటింగ్ ద్వారా 2018 నవంబరులో ఇద్దరు చిన్నారులు జన్మించారు అని వివరించారు.

## GSAT - 29 కక్ష్య దూరం పెంపు

GSAT మార్క్-3 - డీ-2 రాకెట్ ద్వారా ప్రయోగించిన శాట్ - 29 ఉపగ్రహనికి సంబంధించిన మొదట విడతగా కక్ష దూరాన్ని శాస్త్రవేత్తలు విజయవంతంగా పెంపుదల చేశారు. GSAT - 29 ఉపగ్రహాన్ని జియో ట్రాన్స్ ఫర్ ఆర్బిట్ నుంచి భూమికి 36,000 కిలోమీటర్ల ఎత్తులోని జియో ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టెందుకు ఇస్రో కృషి చేస్తోంది. జీ శాట్ - 29 ఉపగ్రహం 3,423 కిలోల బరువు కలిగి ఉంది.

## సూపర్ ఎర్త్‌ను కనుగొన్న శాస్త్రవేత్తలు

సుర్యుడి దగ్గరలో ఉన్న మరో గ్రహం (సూపర్ ఎర్త్)ను బ్రిటన్‌లోని క్విన్ మేరీ వర్సిటీ ఖగోళ శాస్త్రవేత్తలు కనుగోన్నారు. సుర్యుడి 6 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న బర్నార్డ్స్ నక్షత్రం చూట్టు తిరుగుతున్న, ఈ గ్రహం నివాసయోగ్యంగా ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

## GSLV మార్క్3 D2 విజయవంతం

బాహుబలి ఫ్యాట్‌బాయ్‌గా పిలువబడే భారత్ భారీ రాకెట్ మరో ఘన విజయాన్ని సోంతం చేసుకొంది. GSLV మార్క్-3 D2 వాహక నౌక 3423 కిలోల బరువున్న జీశాట్ - 29 భారీ ఉపగ్రహాన్ని నిర్దిష్ట కక్షలోకి చేర్చింది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లో ఈ ప్రయోగం జరిగింది. ఈ సమాచార ఉపగ్రహాన్ని పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించారు. ఇది ఇస్రో రూపొందించిన 33వ సమాచార ఉపగ్రహం. ఇందులో అమర్చిన కేప్, కేయూ బ్యాండ్ హైత్రో ఫుట్ ట్రాన్స్ పాండర్ల వల్ల ఈశాన్యం జమ్మూ కాశ్మీర్‌లోని మారుమూల ప్రాంతాలకు సైతం అంతర్జాతీయ సేవలు సులభతరం అవుతాయి. ఇది 10 సం రాల పాటు సేవల అందిస్తుంది.

## ఆలోచించే సూపర్ కంప్యూటర్

మానవుని మెదడులాగే ఆలోచించే సరికొత్త సూపర్ కంప్యూటర్‌ను బ్రిటన్ శాస్త్రవేత్తలు తయారు చేశారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన ఈ సూపర్ కంప్యూటర్‌ను బ్రిటన్‌లోని మాంచెస్టర్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు రూపొందిచారు.

## అగ్ని -1 క్షిపణి పరీక్ష విజయవంతం

ఒడిషా తీరంలోని అబ్దుల్ కలాం వీలర్స్ ఐలాండ్ నుంచి అక్టోబరు 31 (2018)న అగ్ని-1 క్షిపణిని విజయవంతంగా పరీక్షించారు. దీని పరిధి 700 కి||మీ. 1000 కిలోల పేలోడ్ సామర్థ్యం గల ఈ క్షిపణిని 2014 ఏప్రిల్‌లో పరీక్షించారు. ఇది రెండవసారి.

## అరిహంత్ తొలి అణు నిరోధక గస్తీ పూర్తి

భారత నౌకాదళానికి చెందిన అణు జలాంతర్గామి INS అరిహంత్ తన తొలి అణు నిరోధక గస్తీని విజయవంతంగా పూర్తి చేసింది. దేశీయంగా తయారైన తొలి అణు జలాంతర్గామి అయిన అరిహంత్ గరిష్టంగా 3500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలపై అణుదాడి చేయగలదు.

## కెప్లర్ స్పేస్ టెలిస్కోప్

అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా ప్రయోగించిన కెప్లర్ స్పేస్ టెలిస్కోప్ కే2 అచేతనంగా మారింది. విశ్వంలో మరిన్ని పరిశీలనలు సాగించేందుకు అవసరమైన ఇంధనం కెప్లర్‌లో లేదని నాసా వెల్లడించింది. 2009 సం//లో ప్రయోగించిన ఈ టెలిస్కోప్ ఇప్పటి వరకు సూమారు 2,600పైగా కొత్త గ్రహాలను గుర్తించింది.

# అక్టోబరు - 2018

## ZQ-1 చైనా రాకెట్ విఫలం

ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపి, చైనా నుంచి విజయవంతంగా రాకెట్‌ను ప్రయోగించిన మొట్టమొదటి ప్రయివేట్ కంపెనీగా చరిత్ర సృష్టించాలన్న ల్యాండ్‌స్కేప్ ఆశలు విఫలం అయినాయి. ఈ కంపెనీ ప్రయోగించిన 62 అడుగుల పొడవైన రాకెట్ ZQ-1 విఫలం అయింది.

## అంతరిక్షయానంతో మెదడుపై దుష్ప్రభావం

దీర్ఘకాలంపాటు అంతరిక్షంలో గడిపితే కండరాల క్షీణత, ఎముకల్లో సాంద్రత తగ్గుతుందనే ఇంతవరకూ తెలుసు. మెదడుపై కూడా దుష్ప్రభావం పడుతుందని రష్యా వ్యోమగాములపై చేసిన పరిశోధనలో తొలిసారిగా వెల్లడైంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ISS)లో 189 రోజులపాటు గడిపిన 10 మంది వ్యోమగాములపై జరిపిన అధ్యయనంలో ఈమేరకు తేలింది.

## పరిశోధనల ప్రోత్సాహానికి రెండు పథకాలు

దేశంలో మానవ వనరుల, శాస్త్ర సాంకేతిక రంగంలో పరిశోధనలను ప్రోత్సహించేందుకు కొత్తగా రెండు పథకాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. సామాజిక శాస్త్రాల్లో ప్రభావవంత విధానాల పరిశోధన, విద్యా సంబంధిత పరిశోధనల్లో తోడ్పాటుకు పథకం (స్పార్క్) పేరుతో పథకాలను ప్రవేశపెట్టారు.

## చంద్రయాన్-2 ల్యాండర్ నమూనా పరీక్ష విజయవంతం

ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టబోతున్న చంద్రయాన్-2 ప్రయాగలోని ల్యాండర్ నమూనాపై జరిపిన చివరి పరీక్ష కూడా విజయవంతం అయింది. ఈ ప్రయోగం ద్వారా చంద్రుడిపైకి ఆర్బిటాల్, ల్యాండర్, రోవర్‌లను పంపేందుకు ఇస్రో సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే.

## ఎగిరే రోబోను అభివృద్ధి చేసిన శాస్త్రవేత్తలు

అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ వర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు ఎగిరే రోబోను అభివృద్ధి చేశారు. ఫ్లైకో టగ్స్‌గా పిలిచే ఈ రోబో రిమోట్‌తో ఆదేశిస్తే సహాయకుడిలా అన్ని పనులు చేస్తుందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఆహారం తేవడం, కెమెరాతో వీడియో తీయడం వంటి చిన్న చిన్న పనులు చేసేలా ఈ రోబోను రూపొందించారు.

## HD-1 క్షిపణిని ప్రయోగించిన చైనా

భారత్, రష్యాలు సంయుక్తంగా అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ క్షిపణికి పోటీగా చైనా HD-1 అనే కొత్త క్షిపణిని ప్రయోగించంది. ఈ క్షిపణిని చైనాలోని మైనింగ్ సంస్థ సూపర్ సోనిక్ క్షిపణిని HD-1 ప్రయోగించింది.

## ఇస్రో చంద్ర వికాసం

చంద్రుడి ఉపరితలం మీదకు రోవర్‌ను దించేందుకు ఉద్దేశించిన చంద్రయాన్-2 యాత్ర దిశగా భారత్ శరవేగంగా అడుగులు వేస్తుంది. ఆ ప్రయోగం కోసం ఉద్దేశించిన అత్యంత ముఖ్యమైన క్రయోజెనిక్ ఇంజన్‌ను విజయవంతంగా పరీక్షించింది. ఈ వ్యోమనౌకను మోసుకెళ్లే రాకెట్‌లో ఈ యంత్రం భాగంగా ఉంటుంది. కీలకమైన ఈ పరీక్షను తమిళనాడులోని మహేంద్రగిరిలోని లిక్విడ్ ప్రొపల్షన్స్ కేంద్రంలో నిర్వహించినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తెలిపింది.

## జమ్మూ కేంద్రియ వర్సిటీలో ఇస్రో సెంటర్

జమ్ముకశ్మీర్ రాష్ట్రంలోని సెంట్రల్ యూనివర్సిటీ జమ్మూలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సతీశ్ ధావన్ సెంటర్ పేరుతో నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేంద్రం ద్వారా విపత్తు నిర్వహణ, ఆరోగ్యం, విద్య, కమ్యూనికేషన్స్, వాతావరణ అంచనా, భూసద్వినియోగం వంటి అంశాల్లో అభివృద్ధి సాధించిందేకు ఉపయోగపడుతుంది.

## ఇండియా ఇంటర్నేషనల్ సైన్సు ఫెస్టివల్

ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఇండియా ఇంటర్నేషనల్ సైన్సు ఫెస్టివల్ (2018) జరిగింది. దీనిలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పాల్గొన్నారు. భారతదేశంలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన రంగంలో మహిళా శాస్త్రవేత్తలు 18.3 శాతం ఉన్నారని చెప్పారు.

## పృథ్వీ-2 పరీక్ష విజయవంతం

పృథ్వీ-2 క్షిపణి సైన్యం మరో మారు విజయవంతంగా ప్రయోగించింది. అణ్వాయుధాలను మోసుకెళ్ళగల ఈ దేశీయ క్షిపణిని చాందీపూర్‌లోని సమీకృత పరీక్షా వేదికలో ప్రయోగించారు. ఉపరితలం నుంచి ఉపరితలానికి దూసుకెళ్తూ 350 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని ఈ క్షిపణి ఛేదించగలదు.

## ఎయిర్ క్రాఫ్ట్ మిస్సైళ్లను పరీక్షించిన చైనా

డ్రాగన్ కంట్రీ చైనా ఒకేసారి మూడు రకాల హైపర్ సోనిక్ ఎయిర్ క్రాఫ్ట్ మిస్సైళ్లను పరీక్షించింది. ఇవి అతి తక్కువ ధ్వనితో హైపర్‌సోనిక్ వేగంతో ప్రయాణించగలగడం వీటి ప్రత్యేకత. అంతేకాదు వేగాన్ని నియంత్రించుకునే వీలు కూడా వీటికి ఉంది. వీటి పేర్లు డీ18-1S, డీ18-2S, డీ18-3S లను ఉపయోగించారు.

## సెప్టెంబరు - 2018

## అస్త్ర క్షిపణి ప్రయోగం విజయవంతం

పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన గగనతలం నుంచి గగనతలంలోకి సుదూర లక్ష్యాలను ఛేధించగల "అస్త్ర" క్షిపణిని శాస్త్రవేత్తలు విజయవంతంగా పరీక్షించారు. పశ్చిమ బెంగాల్‌లోని కలైకుండా IAF స్థావరం నుండి సుఖోయ్-30 యుద్ధ విమానం నుంచి దీన్ని ప్రయోగించగా నిర్దేశిత లక్ష్యాన్ని అత్యంత ఖచ్చితత్వంతో ఛేదించింది.

## క్షిపణి రక్షణ కవచం విజయవంతం

శత్రు క్షిపణులను మార్గమధ్యలోనే నేలమట్టం చేసే రెండంచెల బాలిస్టిక్ క్షిపణి రక్షణ వ్యవస్థ (BMD) ఏర్పాటు దిశగా ఒక కీలక మైలు రాయిని భారత్ సాధించింది. ఒడిషా తీరంలోని అబ్దుల్ కలాం దీవి నుంచి ప్రయోగించారు. పృథ్వీ డిఫెన్స్ వెహికల్ అనే అస్త్రం భూవాతావరణానికి ఎగువన 50 కి||మీ|| ఎత్తులో శత్రు క్షిపణులను నేలకూలుస్తుంది.

## అగర్తలా, త్రిపురలలో ISRO కేంద్రాలు

అగర్తలా, త్రిపురలలో ISRO టెక్నాలజీ ఇంక్యుబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాలను కొత్త టెక్నాలజీతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## చందమామ తొలి పర్యాటకుడు మేజవా

చంద్రుడిని చుట్టి వచ్చే తొలి పర్యాటకుడి పేరును అమెరికా ప్రైవేట్ అంతరిక్ష సంస్థ స్పేస్ ఎక్స్ 2018 సెప్టెంబరు 18న ప్రకటించింది. జపాన్ సంపన్నుడు ఆన్ లైన్ ఫ్యాషన్ దిగ్గజం యుసాకు మేజవా ఈ ఘనత సాధించబోతున్నారు అని పేర్కొంది. 2023వ సం||లో బిగ్ ఫాల్కన్ రాకెట్‌లో (BFR) యుసాకు చంద్రుడిని చుట్టి రానున్నారు. ఆయనతోపాటు మరో 8 మంది కళాకారులను ఆయన చంద్రుడి దగ్గరకు తీసుకెళ్ళనున్నారు.

## ప్రహార్ క్షిపణిని పరీక్షించిన భారత్

స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి ప్రహార్‌ను భారత్ పరీక్షించింది. భారీ వర్షాల నడుమ ఒడిషాలోని చాందీపూర్‌లోని సమీకృత పరీక్ష వేదిక నుంచి ఈ ప్రయోగం జరిగింది. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (DRDO) ప్రహార్‌ను అభివృద్ధి చేసింది. ఇది ఘన ఇంధనంతో పనిచేస్తుంది. యుద్ధక్షేత్రంలో స్వల్పస్థాయి అవసరాల కోసం మన సైనిక బలగాలకు ఇది ఉపయోగపడుతుంది.

## డాప్లర్ వెదర్ రాడార్

శ్రీహరికోటలోని షార్‌లో ఇస్రో పొలారి మెట్రీ డాప్లర్ వెదర్ రాడార్‌ను ఏర్పాటు చేశారు. 500 కి||మీ|| పరిధిలోని వాతావరణ మార్పులను ఈ రాడార్ ముందుగానే అంచనా వేసి హెచ్చరికలు చేస్తుంది. ఈ వాతావరణ రాడార్‌ను ఇస్రో ట్రెయినింగ్ ఆఫ్ ట్రెయినర్స్ ప్రాజెక్టులో భాగంగా బెంగుళూరులోని భారత్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ సంస్థలో రూపొందించారు.

## విధ్వంసక క్షిపణిని పరీక్షించిన భారత్

శత్రుదేశాల భారీ సైనిక వాహనాలను ధ్వంసం చేసేందుకు రూపొందించిన పోర్టబుల్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ వ్యవస్థను భారత్ తొలిసారిగా పరీక్షించింది. ఈ పరీక్షను DRDO నిర్వహించింది.

## PSLV - C42 ప్రయోగం విజయవంతం

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) UKకు చెందిన రెండు ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టింది. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి PSLV -C42 ద్వారా నోవాసర్, ఎస్1-4 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపింది. ఈ రెండు ఉపగ్రహాలు ప్రధానంగా భూమి పరిశీలన, వరదలు, విపత్తుల సమాచారం ఇచ్చేందుకు ఉపయోగపడతాయి. S1-4 ఇది అత్యంత స్పష్టత కలిగిన భూపరిశీలన ఉపగ్రహం. ఇది పర్యావరణ పరిశీలన పట్టణ నిర్వహణ, విపత్తుల అధ్యయనం చేసేందుకు ఉపయోగపడుతుంది. ఉపగ్రహాలను భూమి నుండి 583 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. PSLV-C42 రాకెట్ రూపకల్పనకు రూ. 175 కోట్ల వరకు వ్యయం చేశారు.

## తేజస్ ప్రయోగం విజయవంతం

తేలికపాటి యుద్ధ విమానం తేజస్-LSP-8 గాల్లో ప్రయాణిస్తున్న సమయంలోనే ఇంధనాన్ని నింపుకొనే ప్రక్రియ విజయవంతమైందని హిందుస్తాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ (HAL) ప్రకటించింది. భారతీయ వాయు సేనకు చెందిన విమానంలోని ట్యాంకర్ నుంచి 20,000 అడుగుల ఎత్తులో వెళుతున్న తేజస్‌కు 1900 కిలోల ఇంధనాన్ని నింపారు.

## HY-1C ఉపగ్రహాన్ని ప్రయోగించిన చైనా

సముద్రంలో వాతావరణ పరిస్థితులను అధ్యయనం చేయడానికి HY-1C అనే ఉపగ్రహాన్ని చైనా ప్రయోగించింది. షాంఘై ప్రావిన్సులోని తైయాన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ప్రయోగం చేసినట్లు చైనా వెల్లడించింది.

## ఇస్రో తయారు చేసిన ప్రత్యేయ స్పేస్ స్యూట్

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) 2022లో ప్రయోగించనున్న మానవసహిత అంతరిక్ష ప్రయోగానికి సంబంధించి ఒక ప్రత్యేక స్పేస్ స్యూట్‌ను రూపొందించింది. గగన్‌యాన్ వ్యవస్థ కింద కక్ష్యలోకి పంపించే మిషన్ ప్రయోగానికి సంబంధించి వెళ్ళే వ్యోమగాముల కోసం ఈ స్యూట్ రూపొందించినట్లు వెల్లడించింది.

## క్రయోజనిక్ హాట్ టెస్ట్ విజయవంతం

సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుండి 2018 సంవత్సరంలో ప్రయోగించిన బోయే GSLV F-11కు సంబంధించి క్రయోజనిక్ ఇంజన్ యాక్సెప్ట్ హాట్ టెస్ట్ విజయవంతంగా ముగిసింది. తమిళనాడులోని తిరునల్వేలి జిల్లా మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్ కేంద్రంలో చేపట్టిన హాట్ టెస్ట్ సక్సెస్ అయ్యిందని ఇస్రో తెలియజేసింది.

## ఆగస్టు - 2018

### అంగారకుడి భారీ పర్వతాలపై పరిశోధనలు

అంగారకుడిపై ఉన్న భారీ పర్వతాల గుట్టును విప్పేందుకు నాసా సిద్ధమైంది. సౌర వ్యవస్థలోనే ఎత్తయిన పర్వతాల్లో కొన్ని అంగారకుడిపై ఉన్నాయి. అంగారకుడి ఉపరితల ఉష్ణోగ్రతలను అధ్యయనం చేయడంతోపాటు భారీ పర్వతాలు ఎలా ఏర్పడ్డాయి అనే అంశాన్ని పరిశీలిస్తుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

### ముగ్గురితో గగన్‌యాన్

భారత్ చేపట్టబోయే తొలి మానవ సహిత అంతరిక్ష యాత్రలో ముగ్గురు వ్యోమగాములను నింగిలోకి పంపిస్తామని ఇస్రో ఛైర్మన్ కె.శివన్ వెల్లడించారు. వారు 5 నుండి 7 రోజులపాటు అంతరిక్షయానం చేసిన తరువాత భూమిమీద తిరిగి అడుగు పెడతారని తెలిపారు. గగన్‌యాన్ మిషన్ సన్నద్ధత ప్రయోగానికి సంబంధించిన ఇతర విషయాలను ఇస్రో ఛైర్మన్ శివన్ వివరించారు.

### అంతరిక్షంలో నాసా క్యాన్సర్ పరిశోధన

మెరుగైన క్యాన్సర్ చికిత్సలను కనిపెట్టడమే లక్ష్యంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో రక్త కణాలపై నాసా పరిశోధనలు చేపడుతోంది. దీనికి సంబంధించిన వీడియోను శాస్త్రవేత్తలు విడుదల చేశారు. దీనిలో అమెరికా వ్యోమగామి సెరీనా అనన్ చాన్సెలర్ పరిశోధనలు చేస్తూ కనిపిస్తున్నారు.

### నాసా సెల్ఫీస్ యాప్ ప్రారంభం

అంతరిక్షంలో ఉన్న అనుభూతిని ఇచ్చే సెల్ఫీలు తీసుకోవడానికి "నాసా సెల్ఫీస్" అనే యాప్‌ను అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) ప్రారంభించింది. స్పిట్జర్ స్పేస్ టెలిస్కోప్‌ను ప్రయోగించి 15 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నాసా ఈ యాప్‌ను అభివృద్ధి చేసింది.

### జాబిల్లి ధ్రువాల్లో మంచు

చంద్రుడి ధ్రువాల్లో చిమ్మచీకట్లు కమ్ముకున్నచోట నీరు మంచు రూపంలో దాగివుందని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) తెలిపింది. 10 సంవత్సరాల క్రితం భారత్ ప్రయోగించిన చంద్రయాన్-1 వ్యోమనౌక సమాచారం ఆధారంగా ఈ మంచు గడ్డలను శాస్త్రవేత్తలు గుర్తించడం విశేషం.

### హెలినా క్షిపణి పరీక్ష విజయవంతం

దేశీయంగా అభివృద్ధి చేసిన స్మార్ట్ యాంటీ ఎయిర్ ఫీల్డ్ ఆయుధాలు, ట్యాంకు విధ్వంసక హెలినా క్షిపణి పరీక్షలు విజయవంతమయ్యాయి. రాజస్థాన్‌లోని పేర్వేరు ఫైరింగ్ రేంజ్‌లలో ఈ పరీక్షలు జరిగాయి. చందన్ రేంజ్‌లో 'సా'ను వాయుసేన విమానం నుంచి, హెలినాను పోఖ్రాన్ రేంజ్‌లోనూ విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణ శాఖ తెలిపింది.

### చంద్రయాన్-2కు సారాభాయ్ మిషన్‌గా నామకరణం

చంద్రుడిపై అధ్యయనం చేసేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చేపట్టనున్న చంద్రయాన్-2 మిషన్‌కు సారాభాయ్ మిషన్‌గా నామకరణం చేయనున్నట్లు ఇస్రో ఛైర్మన్ కె.శివన్ తెలిపారు. భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ శత జయంతి ఉత్సవాలను బెంగుళూరులోని ఇస్రో కార్యాలయంలో జరిగింది.

### పార్కర్ సోలార్ ప్రోబ్

నాసాతో పాటు ప్రపంచం మొత్తం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఆసక్తిగా భావిస్తున్న పార్కర్ సోలార్ ప్రోబ్ ప్రాజెక్టు సూర్యుడిని టచ్ చేసేందుకు ఫ్లోరిడాలోని కేప్ కెనావెరాల్ నుండి నింగికి ఎగిరింది. ప్రోబ్ సూర్యుడి చుట్టూ 24 కక్ష్యలలో 24 ప్రదక్షిణాలు చేస్తూ సూర్యుడికి అతి దగ్గరగా ఏడేళ్ళ తర్వాత 2024లో చేరుతుంది.

### ఇస్రో 22 ప్రయోగాలు

2019వ సంవత్సరంలో ఇస్రో తన పరిశోధన ప్రయోగాలను ముమ్మరం చేయడంతోపాటు 22 ప్రయోగాలను విజయవంతం చేయాలని ఇస్రో నిర్ణయించింది. రానున్న మూడు సంవత్సరాలలో 50 ప్రయోగాలను విజయవంతం చేయాలని భావిస్తోంది.

### కొత్త ఉపగ్రహాన్ని ప్రయోగించిన చైనా

బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టు పర్యవేక్షణ కోసం కొత్త ఉపగ్రహాన్ని చైనా ప్రయోగించింది. హైరిజల్యూషన్ భూ పర్యవేక్షణ ప్రాజెక్టులో భాగంగా ఆప్టికల్ రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ గావోఫెన్-11ను ప్రయోగించారు. ఉత్తర షాన్‌క్సీ ప్రావిన్స్‌లోని తైయువాన్ ఉపగ్రహ ప్రయోగ కేంద్రం నుండి రాకెట్‌ను ఉపయోగించారు.

## సూపర్ సోనిక్ మిస్సైల్ ప్రయోగం

శత్రు క్షిపణులను చిత్తుచేసే అధునాతన సూపర్ సోనిక్ నిరోధక క్షిపణి పరీక్ష విజయవంతమైంది. స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన దీన్ని అడ్వాన్స్డ్ ఎయిర్ డిఫెన్స్ (AAD)గా పిలుస్తారు. ఘన ఇంధనంతో దూసుకెళ్లే ఏఏడీ 15 నుండి 25 కి||మీ|| ఎత్తులో ఎదురుగా వచ్చే క్షిపణులను అడ్డగించగలదు. దీనిని బాలాసోర్ నుండి ప్రయోగించారు.

## జీశాట్-11 ప్రయోగం

తాము రూపొందించిన అత్యంత బరువైన ఉపగ్రహం జీశాట్-11ను 2018 నవంబరు 30వ తేదీన ఫ్రాన్స్‌లోని ఫ్రెంచ్ గయానా అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగిస్తామని ఇస్రో ప్రకటించింది. దీని బరువు 5,700 కిలోలు. ఈ ఉపగ్రహాన్ని 2018 జూన్‌లోనే ప్రయోగించేందుకు సిద్ధం చేసి ఫ్రెంచ్ గయానాకు తరలించారు.

# జులై - 2018

## విఫలం అయిన మొమొ-2

జపాన్‌లోని రాకెట్‌ను అంతరిక్షంలోకి పంపిన మొట్టమొదటి ప్రైవేట్ కంపెనీగా చరిత్ర సృష్టించాలనుకున్న ఇంటర్‌స్టెల్లర్ టెక్నాలజీస్ ఆకాంక్ష నెరవేరలేదు. జపాన్ ప్రయోగించిన మొమొ-2 రాకెట్ క్షణాల్లోనే కుప్పకూలిపోయింది. దీన్ని దక్షిణ హోక్కైడోలోని తైకి ప్రయోగ వేదిక నుంచి ప్రయోగించారు.

## ప్యాడ్ అబార్ట్ ప్రయోగించిన ఇస్రో

అంతరిక్షంలోకి వ్యోమగామిని పంపేదిశగా భారత రోదసి పరిశోధన సంస్థ (ఇస్రో) తొలి అడుగు వేసింది. అంతరిక్షంలోకి మోసుకెళ్ళే ఒక కాప్స్యూల్‌ను విజయవంతంగా పరీక్షించింది. ప్రయోగానికి కొద్ది సేపటి ముందు లేదా ప్రయోగించిన వెంటనే ఏదైనా ఉపద్రవం తలెత్తితే వ్యోమగాములను సురక్షితంగా తప్పించే ప్యాడ్ అబార్ట్ ప్రయోగాన్ని నిర్వహించింది.

## ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించిన చైనా

పాకిస్థాన్ కోసం చైనా రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. జియోచాన్ ఉపగ్రహ ప్రయోగ కేంద్రం PRSS-1, పాక్ టీ ఈఎస్-1A ఉపగ్రహాలను ప్రయోగించింది. PRSS-1 పాకిస్థాన్‌కు చైనా విక్రయించిన తొలి ఆప్టికల్ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం పాక్‌టీఈఎస్-1ఏను పాకిస్థాన్ అభివృద్ధి చేసింది.

## సుదీర్ఘ చంద్రగ్రహణం

సుదీర్ఘమైన సంపూర్ణ చంద్రగ్రహణం 2018 జులై 27వ తేదీ అర్థరాత్రి ఆవిష్కృతమవుతుంది. ఒక గంటా 43 నిమిషాల పాటు కనిపిస్తున్న ఈ గ్రహణం ఈ శతాబ్దంలోనే సుదీర్ఘమైనదని కేంద్ర భూ విజ్ఞాన శాస్త్ర మంత్రిత్వ శాఖ తెలిపింది.

## 300 ఉపగ్రహాలతో ప్రపంచ వ్యాప్త కమ్యూనికేషన్ సేవలు

భూకక్ష్యలో ఏకంగా 300 ఉపగ్రహాలను ప్రయోగించాలని చైనా నిర్ణయించింది. తద్వారా ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనికేషన్ సేవలను అందించవచ్చని భావిస్తోంది. హోంగ్యాన్ అనే ఉపగ్రహ వ్యవస్థలో 300 ఉపగ్రహాలతో పాటు డేటా ప్రాసెసింగ్ కేంద్రాలు ఉంటాయి.

## బ్రహ్మోస్ పరీక్ష విజయవంతం

ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్‌ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. ఇది 290 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. ఇది చైనా, పాకిస్తాన్ నుంచి పొంచియున్న ముప్పునుంచి ఇది సమర్థవంతంగా రక్షణ కల్పిస్తోంది.

## తొలి రిమోట్ కంట్రోల్ మైక్రోస్కోప్

ప్రపంచంలోనే తొలిసారిగా రిమోట్ కంట్రోల్ ద్వారా పనిచేసే మైక్రోస్కోప్‌ను మద్రాసు IIT అందుబాటులోకి తెచ్చింది. లీప్ (లోకల్ ఎలక్ట్రోడ్ ఆటం ప్రోబ్) గా వ్యవహరించే ఇది నానో టెక్నాలజీలో ఎంతో ఉపయోగపడగలదని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. మద్రాసు IIT నేతృత్వంలో దేశంలోని ఎనిమిది ప్రముఖ సంస్థలు కలిసి రూ. 40 కోట్లతో ఈ పరికరాన్ని రూపొందించాయి.

## 2020 నాటికి కృత్రిమ ఉల్కాపాతం

2020 నాటికి ప్రపంచంలో మొట్టమొదటి కృత్రిమ ఉల్కాపాతాన్ని సృష్టిస్తామని జపాన్‌కు చెందిన కంపెనీ ALE ప్రకటించింది. దీనికి సంబంధించిన రెండు మైక్రో శాటిలైట్ల అభివృద్ధి తుదిదశలో ఉందని తెలిపింది.

## సొంత శాటిలైట్‌ను లాంచ్ చేయనున్న ఫేస్‌బుక్

ప్రముఖ సోషల్ నెట్‌వర్కింగ్ సైట్ ఫేస్‌బుక్ త్వరలో సొంతంగా ఒక ఉపగ్రహాన్ని ఆవిష్కరించనుంది. ప్రస్తుతం అనేక మందికి ఇంటర్నెట్ సేవలు లభిస్తున్నా మరింత మందికి ఈ మాధ్యమాన్ని చేరువ చేయాలనే లక్ష్యంతో ఫేస్‌బుక్ ఈ నిర్ణయం తీసుకుంది. అందువల్ల 2019 సంవత్సరంలో శాటిలైట్‌ను ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది.

## NASAతో UAE ఒప్పందం

అంతరిక్ష యాత్రకు వ్యోమగాములను పంపించాలన్న లక్ష్యంతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE) నాసాతో ఒప్పందం కుదుర్చుకుంది. ఫర్న్‌బరో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వద్ద ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. 2019 సంవత్సరంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం వద్ద యాత్ర ప్రారంభం అవుతుందని యుఏఈ తెలియజేసింది.

## అంగారకుడిపై నీటి సరస్సు

అంగారకుడిపై తొలిసారి నీటి సరస్సు బయటపడింది. మంచుపొర కింద ఉన్న ఈ సరస్సు సుమారు 20 కి||మీ మేర విస్తరించినట్లు ఇటలీ పరిశోధకులు గుర్తించారు. ఇంత పెద్ద సరస్సును కనుగొనడం ఇదే మొదటిసారి.

### జూన్-2018

## ఉపగ్రహాన్ని ప్రయోగించిన చైనా

నూతన ఎర్త్-అబ్జర్వేషన్ ఉపగ్రహాన్ని చైనా విజయవంతంగా ప్రయోగించింది. వాయువ్య చైనాలో జయుక్వాన్ ఉపగ్రహ ప్రయోగ కేంద్రం నుండి లాంగ్ మార్చ్-2డి రాకెట్ తో గావోఫెన్-6 ఉపగ్రహాన్ని ప్రయోగించారు.

## అగ్ని-5 విజయవంతం

ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి అగ్ని-5ను విజయవంతంగా బంగాళాఖాతంలో అబ్దుల్ కలాం దీవిలో ప్రయోగించారు. ఈ క్షిపణి పరిధి 5000 కిలోమీటర్లు. పొడవు 17 మీటర్లు, వ్యాసం 2 మీటర్లు, పేలోడ్ 1.5 టన్నులు, దశలు మూడు, ఇంధనం ఘనం. చైనా మొత్తం దీని పరిధిలోకి వస్తుంది. ఖండాంతర క్షిపణి సామర్థ్య దేశాలు అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా మరియు భారత్ దేశాలు కలవు.

## సూపర్ కంప్యూటర్ సమిట్

ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సూపర్ కంప్యూటర్‌ను అగ్రరాజ్యం అమెరికా ఆవిష్కరించింది. దీనికి సమిట్ అని నామకరణం చేసింది. చైనాకు చెందిన సన్‌వే తైహులైట్ రికార్డును దీని సాయంతో బద్దలుకొట్టింది. సెకనుకు 93000 ట్రిలియన్ల గణనలు తైహులైట్ చేయగలదు. దీనికి రెట్టింపు వేగంతో పనిచేసేలా సమిట్‌ను అమెరికా అభివృద్ధి చేసింది.

## కొత్త గ్రహాన్ని కనుక్కున్న ఇస్రో

భూమికి 600 కాంతి సంవత్సరాల దూరంలో కె2-236 అనే నక్షత్రం చుట్టూ తిరుగుతున్న ఓ గ్రహాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు కనుగొన్నారు. భూమితో పోలిస్తే ఆరింతల వ్యాసార్థం, 27 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశి దీని సొంతమని అంచనా వేశారు. అందువల్ల ఈ గ్రహానికి "కె2-236" అని పేరు పెట్టారు.

## గాలి నుంచి తేమను వేరు చేసే యంత్రం

గాలిలోని తేమను నీటిగా మార్చడంతోపాటు నీటిలో లవణాలు చేర్చే యంత్రాన్ని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (IICT) శాస్త్రవేత్తలు ఆవిష్కరించారు. ఈ యంత్రాన్ని మేఘదూత్ పేరుతో విడుదల చేశారు. ఇది రోజుకు దాదాపు 9 యూనిట్ల విద్యుత్ ద్వారా 1000 లీటర్ల స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తుంది.

### మే-2018

## నింగిలోకి ఫాల్కన్-9 రాకెట్

అమెరికాకు చెందిన అంతరిక్ష సంస్థ స్పేస్‌ఎక్స్ శక్తివంతమైన ఫాల్కన్-9 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా బంగ్లాదేశ్‌కు చెందిన తొలి కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపింది.

## చైనాలో తొలి స్వదేశీ విమాన వాహక నౌక సిద్ధం

చైనా అభివృద్ధి చేసిన తొలి విదేశీ విమానయాన వాహక నౌక సముద్ర పరీక్షలకు పయనమైంది. వివాదాస్పద ప్రాదేశిక జిల్లాల్లో తన నౌకాదళాన్ని పెంచుకోవాలన్న లక్ష్యం దిశగా ఇదొక చారిత్రాత్మక ముందడుగు అని ఆ దేశ పరిపాలనా విభాగం తెలియజేసింది.

### పూంగీ్వ-రిని పూర్తిగా ధ్వంసం చేసిన ఉత్తర కొరియా

ఉత్తర కొరియా వరుసగా అణుపరీక్షలు నిర్వహించిన పూంగీ్వ-రి అణు పరీక్షా కేంద్రాన్ని ధ్వంసం చేయడం జరిగింది అని అమెరికా ఏజెన్సీలు తెలియజేశాయి.

### బ్రహ్మోస్ విజయవంతం

రక్షణ రంగ సంస్థ డి.ఆర్.డి.ఓ. రూపొందించిన సూపర్ సోనిక్ క్షిపణి బ్రహ్మోస్‌ను ప్రయోగాత్మక పరీక్షలు బాలాసోర్‌లో విజయవంతం అయినాయి. దీనిని బంధీపూర్ నుండి ప్రయోగించామని అధికారులు వెల్లడించారు.

## ఏప్రియల్-2018

### బయోడ్యూ - 3 శాటిలైట్ ప్రయోగించిన చైనా

చైనా రెండు బయోడ్యు - 3 శాట్ లైట్ ను ప్రయాగించింది. అవి బయోడ్యూ - 30, బయోడ్యూ - 31 ఈ రెండింటిని జుచాంగ్ ద్వారా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది.

### అంగారక పారాచూట్ ను పరీక్షించిన అమెరికా

అంగారకుడి పైకి పంపే వ్యోమ నౌకల కోసం రూపొందించిన సూపర్ సోనిక్ పారాచూట్ ను అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా) విజయవంతంగా పరీక్షించింది. పారాచూట్ లోని కెమెరాలు ఇతర సాధనాల నుంచి డేటాను సేకరించి విశ్లేషిస్తారు.

### ఖండాంతర క్షిపణి సర్మత్ ను పరీక్షించిన రష్యా

ఆధునాతన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి సర్మత్ ను విజయవంతంగా పరీక్షించినట్లు రష్యా సైన్యం 2018 మార్చి 30 ప్రకటించింది. ప్రపంచంలోనే అత్యంత భారీ సైన్యం ICBM గా పేరొందిన వోయేడా(సాతన్) స్థానంలో సర్మత్ ను ప్రవేశపెట్టారు. దీని బరువు 200 టన్నులు.

### విఫలమైన జీశాట్ 6A

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) 2018 మార్చి 29న షార్ నుండి ప్రయోగించిన జీశాట్ - 6A కు ఉపగ్రహంతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. ఈ విషయాన్ని శాస్త్రవేత్తలు నిర్ధారించారు.

### అంటార్కిటికాలో దోస పంట పండించిన జర్మనీ శాస్త్రవేత్తలు

మంచుఖండం అంటార్కిటికాలోని ఓ ప్రయోగశాఖలో తొలిసారిగా దోసకాయలు, ముల్లంగితో పాటు ఆకు కూరలనూ పరిశోధకులు పండించారు. ఈ పంటల కోసం అంటార్కిటికాలో జర్మనీ పరిశోధన కేంద్రం న్యూమేయర్ స్టేషన్ - 3 పరిసరాల్లో ఈడెన్ ISS పేరిట ప్రత్యేక హరిత గృహాన్ని నిర్మించారు.

### PSLV 41 విజయవంతం

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శ్రీహరికోట రాకెట్ కేంద్రం నుంచి PSLV-41 వాహక నౌక ప్రయోగం విజయవంతం అయింది. దిక్సూచి వ్యవస్థ కోసం రూపొందించిన IRNSS-Iఐ ఉపగ్రహాన్ని PSLV-41 ద్వారా నిప్పులు చిమ్ముకుంటూ రోదసిలోకి మోసుకెళ్లింది.

### వాతావరణ పరిశోధనలకు RH(రోహిణి)-300 ప్రయోగం

వాతావరణ పరిశోధలకు మరింత ఊతమిచ్చేలా మన దేశం మరోసారి 2018 ఏప్రిల్ నెలలో RH(రోహిణి) - 300 సౌండింగ్ రాకెట్ ను విజయవంతంగా ప్రయోగించింది. ఈ ప్రయోగం విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం తిరువనంతపురంలోని తుంబా రాకేట్ ప్రయోగ కేంద్రం నుండి జరిగింది.

### పాక్ క్షిపణి ప్రయోగం సక్సెస్

స్వదేశీ పరిజ్ఞానంతో మరింత మెరుగుపరిచిన బాబర్ క్రూయిజ్ క్షిపణిని పాకిస్తాన్ విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి సాంప్రదాయిక, సాంప్రదాయేతర ఆయుధాలను 770 కిలోమీటర్లు పరిధి వరకు మోసుకుపోగలదు.

### నావిక్ కక్ష్య మార్పు విజయవంతం

దేశ నావిగేషన్ వ్యవస్థ నావిక్ లో చివరి ఉపగ్రహం IRN ss-1ఐ కక్ష్య మార్పిడి ప్రక్రియను ఇస్రో విజయవంతంగా పూర్తి చేసింది. దీనితో దేశ నావిక్ వ్యవస్థకు కావల్సిన 7 ఉపగ్రహాలు రోదసి లో స్థిరపడ్డాయి.

## చైనాలో స్టెల్త్ యుద్ధ విమానం

చైనా నూతనంగా అభివృద్ధి చేసిన బహుముఖ స్టెల్త్ యుద్ధ విమానం జే10-సీ సైనిక విధుల్లోకి చేరింది. ఉపరితలం సముద్ర లక్ష్యాలను ఖచ్చితంగా చేధించగల ఈ యుద్ధ విమానాన్ని స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసినట్లు వెల్లడించింది.

## జీవ గ్రహాల ఆచూకీ కి వ్యోమనౌక

నాసా(అమెరికా అంతరిక్ష సంస్థ) సౌర కుటుంబం వెలుపల గ్రహాంతర జీవులకు ఆవాసం వ్యోమనౌకను విజయవంతంగా ప్రయోగించింది. ట్రాన్స్ టింగ్ ఎక్సో ప్లానెట్ సర్వే శాటిలైట్ (టెస్)
అదే ఉపగ్రహం ఆకాశంలో 85% ప్రాంతాన్ని సర్వే చేసింది.

## అణుపరీక్షలకు చరమగీతం పాడిన ఉత్తరకొరియా

వరుస అణుపరీక్షలకు ఉత్తర కొరియా చరమగీతం పాడింది. ఇకపై అణుపరీక్షలతో పాటు ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ప్రయోగాలనూ జరుపబోమని ప్రకటించింది. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని అమెరికా, దక్షిణకొరియా, జపాన్ దేశాలు స్వాగతించినవి.

## భారత ఆర్మీకి 300 నాగ్ క్రిపణులు

భారత ఆర్మీకి 300 నాగ్ క్రిపణలును DRDO ప్రవేశపెట్టనుంది. రక్షణ రంగంలో మేక్ ఇన్ ఇండియా విధానాన్ని అమలు చేయాలని ఈ నిర్ణయం తీసుకున్నారు.

## బీవీఆర్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన తేజస్

పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన తేలికపాటి యుద్ధ విమానం (ఎల్సీఏ) తేజస్ పూర్తి శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తూ గగనతలంలోనే బియాండ్ విజువల్ రేంజ్ (బీవీఆర్) క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది.

# మార్చి-2018

## తేజస్ కీలక పరీక్ష విజయవంతం

స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన తేలికపాటి యుద్ధవిమానం (LCA) తేజస్ మరో కీలక పరీక్షను విజయవంతంగా పూర్తి చేసుకుంది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరిన తేజస్ LSP8 విమానం తిరిగి సురక్షితంగా చేరుకోవటంతో పాటు ఇంజిన్ ఆన్ లో ఉండగానే ఇంధనం నింపుతుంది.

## యాంటీ ట్యాంక్ నాగ్ విజయవంతం

ఎడారి ప్రాంతంలో యాంటీ ట్యాక్ నాగ్ ను విజయవంతంగా ప్రయోగించారు. ఇది 500 కి//మీ దూరంలో గల లక్ష్యాలను ఛేదించగలదు.

## హైపర్ సోనిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన రష్యా

ధ్వని కంటే 10 రెట్లు ఎక్కువ వేగంతో దూసుకువెళ్లగలిగే హైపర్ సోనిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించినట్లు రష్యా తెలిపింది. కింఝాల్ (డాగర్) క్షిపణిని మిగ్ 31 సూపర్ సోనిక్ జెట్ నుంచి ప్రయోగించారు.

## తొలి క్లోనింగ్ అస్సామీ గేదెదూడ

దేశపు మొట్టమొదటి క్లోనింగ్ అస్సామీ గేదెదూడను శాస్త్రవేత్తలు సృష్టించినట్లు గేదల పరిశోధనా కేంద్ర సంస్థ తెలిపింది. దీని పేరు సచ్ గౌరవ్ అని పేరు పెట్టారు.

## ఇంఫాల్ లో ఇండియన్ సైన్సు కాంగ్రెస్

మణిపూర్ లోని ఇంఫాల్ లో 105వ ఇండియన్ సైన్సు కాంగ్రెస్ ను ప్రధాని ప్రారంభించారు. ఈ సదస్సుకి దేశ విదేశాల నుండి శాస్త్రవేత్తలు హాజరు అయినారు.

## బ్రహ్మోస్ క్షిపణి పరీక్ష విజయవంతం చేసిన DRDO

బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణిని భారత్ విజయవంతంగా పరీక్షించింది. దేశీయంగా రూపొందించిన "సీకర్"తో దీన్ని తొలిసారిగా పరీక్షించడం విశేషం. రాజస్థాన్ లోని పోఖ్రాన్ వద్ద ఈ ప్రయోగం జరిగింది. బ్రహ్మోస్ ను భారత్, రష్యాలు రూపొందించాయి.

## పాక్ కు చైనా క్షిపణి ట్రాకింగ్ వ్యవస్థ

చైనా తన మిత్ర పక్షం పాకిస్తాన్ కు శక్తివంతం అయిన ఆధునిక క్షిపణి ట్రాకింగ్ వ్యవస్థ ను విక్రయించింది. ఈ వ్యవస్థతో పాక్ పలు అణ్వస్త్రాలను మోసుకెళ్లే సామర్థ్యం గల క్షిపణులను అభివృద్ధి చేసుకునేందుకు ఉపయోగపడుతుంది.

## GSLV - F8 విజయవంతం

GSLV - F8 ను షార్ నుండి ప్రయోగించారు. దీని ఎత్తు 49.1 మీటర్లు బరువు 415.6 టన్నులు. దీనిని GSAT-6A ద్వారా ప్రయోగించారు. GSAT బరువు 2.140 కిలోలు దీని వల్లన ఉపయోగం బలమైన మొబైల్ సమాచార వ్యవస్థను అందిస్తుంది. ఇది 10 సంవత్సరాలు పని చేస్తుంది. ఉపగ్రహ తయారీ ఖర్చు 270 కోట్ల రూపాయలు GSAT-6Aని హైపవర్ కమ్యూనికేషన్ ఉపగ్రహంగా పిలుస్తారు.

# సమావేశాలు

## ఫిబ్రవరి - 2019

## జీడిమామిడిపై జాతీయ సదస్సు

జీడిమామిడి సాగుపై రెండురోజుల జాతీయ సదస్సు విజయవాడలో జరిగింది. ఈ సదస్సులో జీడిమామిడి సాగులో సుస్థిర సేద్య విధానాల గురించి చర్చించారు.

## గ్లోబల్ ఆర్ అండ్ డీ సమ్మిట్ - 2019

హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన, అభివృద్ధిలో పరస్పరం సహకారం అందించుకొనేందుకు హైదరాబాద్ వేదికగా గ్లోబల్ ఆర్ అండ్ సమ్మిట్ - 2019 నిర్వహించినట్లు తెలంగాణ విద్యామండలి తెలిపింది. ఈ సదస్సుకి జాంబియా, ఉగాండా, ఇథియోపియా తదితర దేశాలకు చెందినవారు హాజరు అవుతారు.

## అగ్రి లీడర్‌షిప్ సమ్మిట్ - 2019

4వ అగ్రి లీడర్‌షిప్ సమ్మిట్ - 2019 హర్యానాలో జరిగింది. ఈ సమ్మిట్‌కు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధా మోహన్ సింగ్ హాజరయ్యారు.

## ప్రపంచ సముద్ర శాస్త్ర సదస్సు

విశాఖపట్నంలో ప్రపంచ సముద్ర శాస్త్ర సదస్సు (ఓషన్ సైన్స్ కాంగ్రెస్) 2019 ఫిబ్రవరి 25వ తేదీన జరుగుతుంది. ఈ సదస్సులో సముద్రంలో వాతావరణ మార్పులు, సముద్ర సమాజం, మారిటైం లా, జియో పాలిటిక్స్, మారిటైం హిస్టరీ, ఆర్కియాలజి కోస్టల్ టూరిజం వంటి అంశాలపై సదస్సు జరుగుతుంది.

## Early Ed ASIA 2019

Early Ed ASIA 2019 సదస్సు జైపూర్‌లో జరిగింది. ఈ రకమైన సదస్సు జరగడం దేశంలో ఇదే మొదటిసారి. ఈ సదస్సుకి 6000 మంది వరకు హాజరయ్యారు. రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సు మోటో "Our Children Our Future".

## 16వ లోక్‌సభ చివరి సమావేశం

16వ లోక్‌సభ చివరి సమావేశం 2019 ఫిబ్రవరి 13న ముగిసింది. ఈ సెషన్సులో సుమారుగా 205 బిల్లులను ఆమోదించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## 5వ అంతర్జాతీయ డామ్ భద్రతా సదస్సు

5వ అంతర్జాతీయ డామ్ భద్రతా సదస్సు భువనేశ్వర్‌లో జరిగింది. భారత ప్రభుత్వం, ఒడిషా ప్రభుత్వం మరియు ప్రపంచ బ్యాంకుల సంయుక్త కార్యక్రమం కలిసి ఈ సదస్సును నిర్వహించాయి. ప్రపంచంలో అత్యధిక డ్యామ్‌లు కలిగిన దేశాలు 1. చైనా, 2. అమెరికా 3. ఇండియా.

## హైదరాబాద్‌లో బయో ఆసియా సదస్సు

16వ బయో ఆసియా సదస్సు హైదరాబాద్‌లో జరుగుతుంది. ఈ సదస్సు తెలంగాణ ప్రభుత్వం, ఆసియన్ బయోటెక్ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో జరుగుతుంది.

## LAW ASIA హ్యూమన్ రైట్స్ సదస్సు

LAW ASIA హ్యూమన్ రైట్స్ సదస్సు న్యూఢిల్లీలో జరిగింది. ఈ సదస్సులో జడ్జిలు పాల్గొన్నారు. దీని ప్రధాన థీమ్ 'State Power, Business And Human Rights Contemporary Challenges'.

## 7వ ప్రపంచ ప్రభుత్వ సదస్సు

7వ ప్రపంచ ప్రభుత్వ సదస్సు దుబాయ్‌లో జరిగింది (యుఏఈ). ఈ సదస్సుకి సుమారు 4000 మంది ప్రజాప్రతినిధులు 140 దేశాల నుండి హాజరు అయినారు. ఈ సదస్సు ప్రధాన అంశం 'Shape The Future Generation of Governments'.

## ప్రపంచ సుస్థిరాభివృద్ధి సదస్సు

న్యూఢిల్లీలో 2019 ఫిబ్రవరి నెలలో ప్రపంచ సుస్థిరాభివృద్ధి సదస్సు కార్యక్రమం జరిగింది. దీనిలో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు.

## వియత్నాంలో కిమ్, ట్రంప్ భేటీ

వియత్నాం రాజధాని హనోయ్‌లో ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌తో సమావేశం ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. 2019 ఫిబ్రవరి 27, 28 తేదీలలో ఈ సమావేశం ఉంటుందని తెలిపారు.

## ఆసియా LPG సదస్సు

ఆసియా LPG సదస్సు న్యూఢిల్లీలో జరిగింది. ఈ సదస్సులో కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శి కుట్టి పాల్గొన్నారు.

## ఇండియన్ ఓషన్ రీమ్ అసోసియేషన్

విపత్తు నిర్వహణపై ఇండియన్ ఓషన్ రీమ్ అసోసియేషన్ సమావేశం న్యూఢిల్లీలో జరిగింది. 18వ IORA కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ మీటింగ్ సౌత్ ఆఫ్రికాలోని డర్బన్‌లో జరిగింది. ప్రస్తుత IORA చైర్మన్ UAE.

## జనవరి - 2019

## ఉపరాష్ట్రపతితో కిర్గిజ్ విదేశాంగ మంత్రి భేటి

భారత్‌లో పర్యటిస్తున్న కిర్గిస్తాన్ విదేశాంగ మంత్రి బాదర్ బెకోవ్ చింగిజ్ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో సమావేశం అయినారు. ద్వైపాక్షిక, వాణిజ్య, వృద్ధి, పెట్టుబడులకు ప్రోత్సహంపై విరిద్దరూ చర్చలు జరిపారు.

## చెన్నైలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు

2వ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సును చెన్నైలో నిర్వహించారు. ఈ సదస్సుకి డిఫెన్స్ మంత్రి నిర్మలా సీతారామన్ హాజరు అయినారు. దీనిని నిర్వహించడానికి తమిళనాడు ప్రభుత్వం 75 కోట్లు రూ// కేటాయించింది.

## అంతర్జాతీయ సృజనాత్మక వ్యవసాయ సదస్సు - 2018

అంతర్జాతీయ సృజనాత్మక వ్యవసాయ సదస్సు ఇటలీ రాజధాని రోమ్‌లో జరిగింది. UNOకి చెందిన ఆహార వ్యవసాయ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఈ సదస్సులో రైతు కుటుంబాల కోసం వ్యవసాయంలో వినూత్న ఆవిష్కరణాలు అనే అంశంపై అంతర్జాతీయ సిపోజియం ప్రారంభం అయింది.

## భారత్-దక్షిణాఫ్రికా వ్యాపార సదస్సులో మోదీ

న్యూఢిల్లీలో ఇండస్ట్రీ ఛాంబర్ - సీఐఐ నిర్వహించిన భారత్-దక్షిణాఫ్రికా వాణిజ్య సదస్సు ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. 2.6 ట్రిలియన్ డాలర్లతో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ప్రస్తుతం అమెరికా, చైనా, జపాన్, జర్మనీ, బ్రిటన్ తరువాత ఉన్న భారత్ త్వరలో 5వ స్థానానికి ఎదుగుతుంది అని మోదీ పేర్కొన్నారు ?

## అగ్రివిజన్ సదస్సు

హైదరాబాద్‌లో అగ్రివిజన్ - 2019 సదస్సును భారత ఉపరాష్ట్రపతి M. వెంకయ్యనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా 2022 సం// నాటికల్లా రైతుల అదాయాన్ని రెట్టింపు చేయాలి అని ప్రకటించారు.

## ASEAN మరియు ఇండియా పర్యాటక సమావేశం

ASEAN మరియు ఇండియా పర్యాటక 7వ సమావేశం వియాత్నంలో జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర పర్యాటకమంత్రి ఆల్ఫోన్స్ హాజరు అయినారు. 2019 సం//రాన్ని ASEAN - ఇండియా పర్యాటక సహకార సంవత్సరంగా ప్రకటించారు.

## 9వ ఇంటర్నేషనల్ మైక్రో ఇరిగేషన్ కాన్ఫరెన్సు

9వ ఇంటర్నేషనల్ మైక్రో ఇరిగేషన్ కాన్ఫరెన్సు ఔరంగబాద్‌లో జరిగింది. ఇది మినిస్ట్రీ వాటర్ రిసోర్సెస్ అధ్వర్యంలో జరిగింది. దీని ప్రధాన థీమ్ “Micro irrigation and Modern Agriculture”.

## 29వ భారత్ పెయింట్ కాన్ఫరెన్సు

29వ భారత్ పెయింట్ కాన్ఫరెన్సులు ఆగ్రాలో జరిగింది. దీని ప్రధాన థీమ్ “Paints Pe - Charcha - Naye Aayaam”.

## 13వ G-20 శిఖరాగ్ర సదస్సు - 2018 స్పెషల్ స్టోరీ

13వ జీ 20 గ్రూప్ ఆఫ్ 20) శిఖరాగ్ర సదస్సు నవంబరు 30 నుండి డిసెంబరు 1 (2018) వరకు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో నిర్వహించారు అర్జెంటీనా అధ్యక్షుడు మారిసియో మాక్రి అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకి మొత్తం 19 దేశాల అధినేతలతో పాటు

యురోపియన్ యూనియన్ (EU) ప్రతినిధులు హాజరు అయినారు. ఈ సదస్సులో పారిస్‌లో కుదిరిన వాతావరణ ఒప్పందాన్ని అమలు చేస్తామని అమెరికా మినహా మిగిలిన 19 దేశాలు ఓ తీర్మానాన్ని ఆమోదించాయి. ప్రపంచంలోని 20 అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల కూటమీ జీ - 20. ఇది 1999 సం//ఆర్థిక మంత్రులు కేంద్ర బ్యాంకుల గవర్నర్ వేదికగా ఏర్పడింది. జీ - 20లో 19 దేశాలకు, యురోపియన్ యూనియన్ (EU) కు సభ్యత్వం ఉంది. భారత్‌కు కూడ సభ్యత్వం ఉంది. ప్రపంచం ఆర్థిక వ్యవస్థలోని పలు సమస్యలు చర్చించడమే ఈ కూటమి ప్రధాన ఉద్దేశ్యం జీ - 20 దేశాలు ప్రపంచంలో మూడింట రెండు వంతుల జనాభా కలిగి ఉన్నాయి. ప్రపంచ GDP లో 85% ప్రపంచ వాణిజ్యంలో 80% వాటా ఈ దేశాలదే. అమెరికాలోని వాషింగ్టన్ డిసి నగరంలో 2018 సం// తొలి సమావేశం జరిగింది. జీ - 20 నాయకులు ఏటా ఒకసారి సమావేశం అవుతారు. జీ - 20 లో సభ్య దేశాలు అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, మెక్సికో, రష్యా, సౌదీ అరెబియా, దక్షిణాఫ్రికా, దక్షిణకొరియా, టర్కి, బ్రిటన్, (USA), యురోపియన్ యునియన్‌లు ఉన్నవి. 2019 సం// 14వ జీ 20 సదస్సు జపాన్‌లో 2020 15వ జీ 20 సదస్సు సౌదీ అరేబియాలో 2022 17వ జీ 20 సమావేశం భారత్‌లో జరుగుతుంది.

## మోదీతో నార్వే ప్రధాని భేటి

UNO నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు కలిసికట్టుగా కృషి చేయాలని ఢిల్లీలో సమావేశం అయిన మోదీ నార్వే ప్రధాని ప్రకటించారు. భారత్ నార్వే మహా సముద్ర చర్చలు నిర్వహించేందుకు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు.

# డిసెంబరు - 2018

## సింగపూర్‌లో ఆసియాన్ సదస్సు - 2018

33వ ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య ( అసోషియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియాన్ నేషన్స్ - ASEAN) సదస్సు, 16వ ఆసియాన్ భారత్ సదస్సు, 13వ తూర్పు ఆసియాన్ సదస్సులు (ఈస్ట్ ఏషియా సమ్మిట్ - EAS) ఈ ఏడాది సింగపూర్‌లో జరిగాయి. ఈ మూడు శిఖరాగ్ర సమావేశాలకు సింగపూర్ ప్రధాని లీసిన్ లూంగ్ చైర్మన్‌గా వ్యవహరించారు. ఈ మూడు శిఖరాగ్ర సదస్సులతో పాటు ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం (RCEC) దేశాల సదస్సును కూడా నిర్వహించారు. అయితే 33వ ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య (ASEAN) వార్షిక శిఖరాగ్ర సదస్సు 2018 నవంబరు 11 నుండి 15వ తేదీ వరకు సింగపూర్‌లో జరిగింది.

“Resilient and Innovative”అనే ఇతివృతంతో ఈ సదస్సును నిర్వహించారు. ఇందులో ఆగ్నేయాసియా దేశాల కూటమిలో సభ్యులైన పది దేశాల నేతలు పాల్గొన్నారు. ఈ సదస్సుకు హాజరు కాకుడదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయించుకోవడంతో ఆయన తరుపున ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్ హాజరయ్యారు. సింగపూర్ ప్రధాని లీసిన్ లూంగ్ తదుపరి 34వ ఆసియాన్ శిఖరాగ్ర సమావేశాల భాద్యతలను థాయిలాండ్ ప్రధాని జనరల్ ప్రయుట్ చాన్ - ఒ - చాలకు అప్పగించారు. ASEANలో పది సభ్య దేశాలు కలవు అవి థాయ్‌లాండ్, వియత్నాం, ఇండోనేషియా, మలేషియా, లావోస్, బ్రూనై, ఫిలిప్పీన్స్, సింగపూర్, మయన్మార్, కంబోడియాలు ఉన్నవి. ఆసియాన్ దేశాలు ప్రపంచ భూభాగంలో 3 శాతాన్ని, జనభాలో 8.8 శాతాన్ని ఆక్రమించాయి. ఈ దేశాల్లో 625 మిలియన్ల జనభా నివసిస్తుంది. ASEAN కూటమిని ఒక ఆర్థిక వ్యవస్థగా తీసుకుంటే అమెరికా, చైనా, జపాన్, జర్మనీ, U.K. తరువాత ఆరో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుంది.

## 12వ వార్షిక ISDSI సదస్సు

12వ వార్షిక ఇండియన్ సబ్‌కంటెంట్ డిసిసెన్ సైన్సు ఇన్స్టిట్యుట్ సదస్సు ముంబాయిలో జరిగింది. దీని థీమ్ “Data-Driven Decision Making in the Digital Age” మీద జరిగింది.

## ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సు

ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సు వార్షిక సమావేశాలు 2019 జనవరి 21 నుండి 25 వరకు జరుగుతాయి. ఈ సమావేశాలు స్విట్జర్లాండ్‌లో దావోస్ పట్టణంలో జరుగుతాయి. మైక్రోసాఫ్ట్ CEO సత్యనాదెళ్ల, ప్రపంచ బ్యాంకు ప్రెసిడెంట్ కిమ్‌తో సహా అరుగురు సంయుక్తంగా అధ్యక్షత వహించనున్నారు.

## 9వ India - Ruk జాయింట్ కమిషన్

భారత విదేశాంగశాఖమంత్రి సుష్మాస్వరాజ్ మరియు దక్షిణ కొరియా విదేశాంగశాఖమంత్రి కియాంగ్ హు 9వ India - Ruk జాయింట్ కమిషన్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశం న్యూఢిల్లీలో జరిగింది.

## 12వ ఆసియా - యురప్ మీటింగ్

12వ ఆసియా - యురప్ మీటింగ్ బెల్జియంలో బ్రెస్సెల్స్‌లో జరిగింది. ఈ సమావేశం రెండు రోజుల పాటు జరిగింది. దీనికి వెంకయ్యనాయుడు హాజరు అయినారు. దీనిలో ప్రధాన్ థీమ్ "Global Partners for Globel Challenges".

## UNO మంత్రుల సదస్సులో AK మెహతా

పోలెండ్‌లోని కటో వైస్ నగరంలో జరుగుతున్న వాతావరణ మార్పులపై UNO మంత్రుల సదస్సులో 2018 డిసెంబరు 13న భారత్ తరపున కేంద్ర పర్యావరణశాఖ అదనపు కార్యదర్శి AK మెహతా పాల్గోన్నారు. పారిస్ ఒప్పందం ప్రకారం నిర్దేశించిన లక్ష్యాలను అభివృద్ధి చెందిన చెందుతున్న దేశాలన్ని అందుకోవాలని, బాధ్యతలను నిర్వర్తించాలని స్పష్టం చేశారు.

## పార్ట్‌నర్స్ ఫోరమ్ సదస్సు ప్రారంభం

రెండు రోజుల పాటు జరిగే పార్ట్‌నర్స్ ఫోరమ్ 2018 సదస్సు న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ 2018 డిసెంబరు 12న ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ ప్రజారోగ్యంపై భారత్ చేస్తున్న ఖర్చును 2025 నాటికి స్థూల దేశీయోత్పత్తిలో (GDP) 2.5 శాతానికి పెంచుతాము అని ప్రకటించారు.

## సార్క్ సమావేశం నుంచి భారత్ వాకౌట్

పాకిస్తాన్‌లో జరిగిన దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం (సార్క్) సమావేశానికి పాక్ అక్రమిత కశ్మీర్ (POK) మంత్రి రావడంతో భారత హైకమిషనర్ అధికారి వాకౌట్ చేశారు. ఇస్లామాబాద్‌లోని సార్క్ దేశాల వాణిజ్య మండలి పరిశ్రమల సమావేశం జరిగింది. దీనికి POK మంత్రి చౌదరి మొహమ్మద్ సయాద్ హాజరు అయినారు.

## అంతర్జాతీయ వాతావరణ సదస్సు

24వ అంతర్జాతీయ వాతావరణ సదస్సును 2018 డిసెంబరు నెల 1 నుండి 7వ తేదీ వరకు పోలెండ్‌లోని కచ్‌విజ్‌లో నిర్వహించారు. 200 దేశాల ప్రతి నిధులు ఈ సదస్సులో పాల్గోంటున్నారు. 1972 సం//లో UNEP ఏర్పడింది. దీని ప్రధాన కార్యాలయం కెనడాలోని నైరోబీలో ఉంది.

## పౌల్ట్రీ ఇండియా సదస్సు

పౌల్ట్రీ ఇండియా 12వ సదస్సును కేంద్ర పశుసంవర్ధక శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఓ.పి చౌదారి హైదరాబాద్‌లో ప్రారంభించారు. మూడు రోజులపాటు జరిగిన ఈ సదస్సులో ఇజ్రాయిల్, చైనా, సింగపూర్, అమెరిక, జర్మనీ బెల్జియం, దక్షిణ కొరియా, నెదర్లాండ్స్ తదితర 75 దేశాలకు చెందిన ప్రముఖులు హాజరు అయినారు.

## అమెరికా రక్షణ మంత్రితో నిర్మలా సమావేశం

అమెరికా రక్షణ మంత్రి జేమ్స్ షూటిస్‌తో భారత రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అమెరికాలోని పెంటగాన్‌లో డిసెంబర్ (2018)లో సమావేశం అయినారు. ఈ సమావేశంలో రక్షణ, భద్రతా అంశాలపై చర్చించారు.

## బ్లూ ఎకానమీ సదస్సు

మొదటి గ్లోబర్ కన్పరెన్సు బ్లూఎకానమీ సదస్సు నైరోబిలో జరిగింది. ఈ సదస్సుకి జపాన్, కెన్యా, కెనడా దేశాలు హాజరు అయినాయి. ఈ సదస్సులో 2015 సం// లో ప్యారిస్ జరిగిన వాతావరణ పరిస్థితులు చటంపై చర్చించారు.

## 2022 సం||లో G-20 సదస్సు భారత్‌లో

భారత్ 2022 సం||లో జరిగే G-20 సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈమేరకు భారత్ అంగీకరించింది.

## నవంబరు - 2018

## 50వ యూనియస్ ప్రపంచ సదస్సు

50వ యూనియస్ ప్రపంచ కాన్పరెన్స్ లంగ్ ఇన్ హెల్త్ సదస్సు హైదరాబాద్‌లో జరిగింది. దీనిలో సైన్సు, లీడర్‌షిప్, యక్షన్ అనే అంశంపై సెమినార్ జరిగింది.

## 27వ వాతవరణ మార్పు సదస్సు

27వ వాతవరణ మార్పు సదస్సు న్యూఢిల్లీ లో జరిగింది. ఈ మీటింగ్ లో పారిస్‌లో జరిగిన ఒప్పందాల గురించి చర్చించారు. భారత అటవీశాఖ మంత్రి హర్షవర్ధన్ హాజరు అయినారు.

## APEC సదస్సు 2018

ఆసియా - పసిఫిక్ ఆర్థిక సహకార సదస్సు పాపునా న్యుగినియాలో జరిగింది. ఈ సదస్సుకి 21 ఆసియా దేశాలు హాజరు అయినాయి.

*Download Telugu Daily PDF from*: http://www.freejobalert.com/dailypdftelugu

## 12వ ప్రపంచ కాంగ్రెస్ సదస్సు

12వ ప్రపంచ మౌంటైన్ మెడిసిన్ సదస్సు ఖడ్మండ్‌లో 4రోజుల పాటు జరిగింది. ఈ సదస్సు యొక్క థీమ్ "Mountain Medicine in the Heart of the Himalayas"

## 27వ BASIC వాతావరణ సదస్సు

27వ BASIC వాతావరణ మార్పు మినిస్టిరియల్ మీటింగ్ న్యూఢిల్లీలో జరిగింది. ఈ మీటింగ్‌లో పర్యావరణం గురించి చర్చించారు. అటవీ శాతాన్ని పెంచే దిశగా ప్రయత్నించాలని ఈ మీటింగ్‌తో సూచించారు.

## సింగపూర్ రక్షణమంత్రితో నిర్మలా సమావేశం

సింబెక్స్ నావికా విన్యాసాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న సింగపూర్ రక్షణమంత్రి ఎంగ్ ఇంగ్ హెన్‌తో నిర్మలా సీతారామన్ సమావేశం అయినారు. కోఆపరేషన్ అగ్రిమెంట్‌పై సంతకం చేసినారు.

## 17వ AEC మీటింగ్

17వ ASEAN ఎకనమిక్ కమ్యూనిటీ (AEC) కౌన్సిల్ మీటింగ్ సింగపూర్‌లో జరిగింది. ఈ మీటింగ్‌లో ఎషియాన్ దేశాలు మాత్రమే పాల్గొన్నాయి. వ్యాపార మరియు సర్వీసుల గురించి చర్చించారు.

## మాల్దీవుల అధ్యక్షుడితో మోదీ భేటీ

మాల్దీవులతో సన్నిహిత ద్వైపాక్షిక సంబంధాలు గాడిలో పెట్టడానికి మోదీ మాల్దీవుల అధ్యక్షుడు ఇబ్రహీం మొహమ్మద్ సోలిహ్‌తో భేటీ అయినారు. రెండు దేశాల మధ్య సహకార, మైత్రి బంధాన్ని పునరుత్తేజింపచేయడానికి రెండు దేశాల ప్రతినిధులు భేటీ అయినారు.

## 13వ తూర్పు ఆసియా దేశాల సదస్సు

13వ తూర్పు ఆసియా దేశాల సదస్సు సింగపూర్‌లో జరిగింది, ఈ సదస్సులో మోదీ పాల్గొన్నారు. మోదీ ఇండో పసిఫిక్ ప్రాంతంలో శాంతి, అభివృద్ధికి భారత్ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. భాద్రత, వాణిజ్యం కీలకం అని అన్నారు.

## శీతాకల పార్లమెంటు సమావేశాలు

శీతాకాల పార్లమెంటు సమావేశాలు 2018 డిసెంబరు 11వ తేదీ నుండి 2019 జనవరి 8వ తేదీ వరకు జరుగుతాయి అని పార్లమెంటరీ బోర్డు ప్రకటించింది. నవంబరులో జరగవలసిన పార్లమెంట్ సమావేశాలు అయిదు రాష్ట్రాల ఎన్నికల వలన వాయిదా పడినవి.

## NITIఆయోగ్ సదస్సు

4వ NITI ఆయోగ్ సదస్సు ముంబాయిలో జరిగింది. ఈ సదస్సులో రాజీవ్ కుమార్ NITI ఆయోగ్ తరఫున పాల్గొన్నారు. ఈ సమావేశంలో BRICS దేశాల మధ్య జరుగుతున్న ఒప్పందాలపై చర్చలు జరిగాయి.

## ఇండియా మయన్మార్‌ల మధ్య మీటింగ్

22వ జాతీయ స్థాయి మీటింగ్ న్యూఢిల్లీలోని ఇండియా, మయన్మార్‌ల దేశాల మధ్య జరిగింది. ఈ మీటింగ్ అంతర్జాతీయ సరిహద్దులు, అదే విధంగా వ్యాపార సంబంధాలు అంశాలపై చర్చలు జరిపారు.

## జెనివాలో మొదటి గ్లోబల్ కాన్ఫరెన్సు

మొదటి గోబల్ కాన్ఫరెన్సు ఎయిర్ పోల్యుషన్ మరియు ఆరోగ్య అంశంపై జెనివాలో జరిగింది. WHO నివేదిక ప్రకారం 7 మిలియన్ డెత్‌లు గాలి కాలుష్యం వల్ల జరిగింది అని తెలియజేసింది.

## 5వ ప్రజా ఆరోగ్య సదస్సు

5వ ప్రజా ఆరోగ్య సదస్సు అస్సాంలో జరిగింది. ఈ సదస్సుకి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జె.పి. నడ్డా హాజరు అయినారు. ఈ సదస్సులో ఆరోగ్య విషయాలలో ప్రజలకు అన్ని పరికారాలను అందుబాటు తీసురావడం గురించి చర్చించారు.

## ఇటలీ ప్రధాని కాంటేతో మోదీ సమావేశం

ఒక్కరోజు భారత పర్యటనకు వచ్చిన ఇటలీ ప్రధాని గిసెప్ కాంటేతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమావేశం అయినారు. ఈ సందర్భంగా ప్రాంతీయ, జాతీయ అంతర్జాతీయ అంశాలపై ఇరు దేశాలు చర్చించాయి. రక్షణ, వాణిజ్య రంగాల్లో ద్వైపాక్షి సహకారం మరింత విస్తృతం చేసుకోవాలని మోదీ కాంటే నిర్ణయించారు.

## నెదర్లాండ్స్‌లో 25వ DST సదస్సు

నెదర్లాండ్స్‌తో 25వ DST - CII టెక్నాలజీ సమ్మిట్ 2019 సం//లో జరుగుతుంది. ఈ సమ్మిట్‌కు హర్షవర్ధన్ కేంద్రమంత్రి హాజరు అవుతారు.

## అక్టోబరు - 2018

### 30 సార్లు సమావేశమైన GST మండలి

కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలోని వస్తు-సేవల పన్ను (GST) మండలి గత రెండేళ్లలో 30 సార్లు సమావేశం అయిందని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. ఈ కాలంలో GSTకి సంబంధించిన మొత్తం 918 నిర్ణయాలను GST మండలి తీసుకుంది.

### గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్

గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్ సదస్సు న్యూఢిల్లీలో జరిగింది. ఈ సదస్సులో 2022 సం|| నాటికి భారతదేశ రైతుల ఆదాయం రెండింతలు కావాలని సూచించారు. రెండురోజుల పాటు ఈ సదస్సు జరిగింది.

### 13వ భారత్-జపాన్ వార్షిక సదస్సు

భారత ప్రధాని నరేంద్ర మోదీకి జపాన్‌లో అపూర్వ స్వాగతం లభించింది. జపాన్ ప్రధాని షింజో అబేతో సమావేశం అయినారు. ఈ పర్యటన రెండు రోజులు జరిగింది. 13వ భారత్-

### రెండవ అంతర్జాతీయ ప్రాధమిక ఆరోగ్య సదస్సు

రెండవ అంతర్జాతీయ ప్రాధమిక ఆరోగ్య సదస్సు కజకిస్తాన్‌లో ఆస్తానాలో జరిగింది. ఈ సదస్సుకి భారత్ తరపున కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి జె.పి.నడ్డా హాజరు అయినారు.

### 27వ IAEA సదస్సు

27వIAEA Fusion Energy Conference 2018 గుజరాత్ రాష్ట్రంలో గాంధీనగర్‌లో జరుగుతుంది. ఈ సదస్సులో టెక్నాలజీ నవకల్పన అంశాలపై చర్చలు జరిగాయి.

### శ్రీలంక ప్రధానితో మోదీ భేటి

భారత పర్యటనలో ఉన్న శ్రీలంక ప్రధాని రణిల్ విక్రమ సింఘే, ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయినారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక అంశాలతో పాటు పలు అంతర్జాతీయ సమస్యలపై చర్చించారు.

### భారత్ లో సంస్కరణలకు కమిటీ

ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థను అధ్యయనం చేసి విప్లవాత్మక అభివృద్ధి ఎజెండాను రూపొందించేందుకు నీతి ఆయోగ్ మాజీ ఉపాధ్యక్షుడు, ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ పనగరియా ముందుకొచ్చారు. ఇప్పుడున్న సంక్లిష్ట పరిస్థితుల్లో భారత ఆర్థికవ్యవస్థకు సంబంధించి లోతైన పరిశోధన, అధ్యయనం కోసం కమిటీని ఏర్పాటుల చేశాయని పనగరియా తెలిపారు.

### సిరియా సమస్యపై సమావేశం

సిరియాలో నెలకొన్న పరిస్థితులపై నాలుగు దేశాలు (టర్కీ, ఫ్రాన్స్, జర్మనీ, రష్యా) సమావేశం అయినాయి. ఈ సమావేశంలో సిరియాలో నెలకొన్న యుద్ధ వాతావరణ పరిస్థితులను సమీక్షించారు.

### 6వ UAE మరియు ఇండియా మీటింగ్

6వ UAE మరియు ఇండియా జాయింట్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ ముంబాయిలో జరిగింది. 5వ UAE మరియు ఇండియా జాయింట్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ అబుదాబిలో జరిగింది.

### అర్జెంటీనాలో జిన్ పింగ్, మోడీ

ద్వైపాక్షిక సంబంధాలను బలపరుచుకునే క్రమంలో చైనా దేశాధ్యక్షుడు జీ జిన్‌పంగ్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ అర్జెంటీనాలో జరిగే G-20 శిఖరాగ్ర సమావేశంలో భేటీ అవుతారు.

### జపాన్, న్యూజిలాండ్ ప్రతినిధుల సమావేశం

జపాన్, న్యూజిలాండ్ దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. జపాన్ విదేశీ వ్యవహారాల మంత్రి తారో కోనా, న్యూజిలాండ్ మంత్రి విన్సెంట్ పీటర్లు వెల్లింగ్టన్‌లు సమావేశం అయినారు.

### 6వ RCEP ఇంటర్ - సెషన్ మీటింగ్

6వ ఇంటర్ సెషన్ మినిస్టీరియల్ మీటింగ్ సింగపూర్‌లో జరిగింది. ఈ మీటింగ్‌కు 16 RCEP దేశాలు హాజరు అయినాయి.

### IPCC 48వ సమావేశం

2018 అక్టోబరు 8న యుఎస్‌ఓ అనుబంధ విభాగమైన (IPCC - ఇంటర్‌గవర్నమెంటల్ ప్యానెల్ ఆన్ క్లైమెట్ ఛేంజ్) వాతావరణ మార్పుల అంతర్ ప్రభుత్వ కమిటీ 48వ సమావేశాన్ని దక్షిణ కొరియాలోని ఇంచియోన్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో IPCC స్పెషల్ రిపోర్ట్ ఆన్ గ్లోబల్ వార్మింగ్ ఆఫ్ 1.5 డిగ్రీల సెల్సియస్, ఎ సమ్మరి ఫర్ పాలసీ మేకర్స్ పేరిట నివేదికను విడుదల చేశారు.

## SCO సదస్సులో పాల్గొన్న సుష్మా స్వరాజ్

షాంఘై సహకార సంస్థ (SCO) సభ్యదేశాల ప్రభుత్వ విభాగాధిపతుల సదస్సులో భారత విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ పాల్గొన్నారు. ఈ సమావేశం తజకిస్తాన్ రాజధాని దుషన్‌బేలో జరిగింది. పారదర్శకత, సుపరిపాలన, ప్రాదేశిక సమైక్యత సంప్రదింపులు అనే అంశంపై చర్చ జరిగింది.

## ఢిల్లీలో NMDC సదస్సు

ఢిల్లీలో జరిగిన మినరల్స్ అండ్ మెటల్స్ - ఔట్‌లుక్ 2030 రెండు రోజుల సదస్సు జరిగింది. 16 దేశాల నుండి 600 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ సదస్సు-2018

ప్రపంచ పర్యావరణ నియంత్రణ సదస్సు అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగింది. వివిధ దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరు అయ్యారు. కాలుష్యాన్ని నియంత్రించకపోతే భవిష్యత్‌లో తీవ్ర పనిణామాలు ఎదుర్కొనక తప్పదని సదస్సుకు హాజరయిన 196 దేశాల ప్రతినిధులు ప్రకటించారు.

# సెప్టెంబరు - 2018

## బ్లాక్ చైన్, క్రిప్టో కరెన్సీలపై సదస్సు

శాస్త్ర, సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా ఆర్థిక, వ్యాపార, వాణిజ్య లావాదేవీలు సులభతరం చేసుకోవడానికి బ్లాక్ చైన్, క్రిప్టో కరెన్సీ వినియోగంపై 2018 సెప్టెంబరు 29, 30వ తేదీలలో అంతర్జాతీయ సదస్సు హైదరాబాద్‌లో జరుగుతుంది.

## మహిళా విదేశీ మంత్రుల సదస్సు

కెనడాలో విదేశీ మహిళా మంత్రుల సదస్సు జరిగింది. 20 దేశాల నుండి ఈ సదస్సుకి ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సదస్సులో దేశ భద్రత గురించి చర్చించారు.

## భారత్-మొరాకో మీటింగ్

భారత్-మొరాకో టూరిజం ద్వైపాక్షిక మీటింగ్ న్యూఢిల్లీలో జరిగింది. ఈ మీటింగ్‌లో మొరాకో రాజు మహమ్మద్ సాజద్ కూడా పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యంపై సదస్సు

అమరావతిలో ప్రకృతి సేద్యంపై సదస్సు జరిగింది. 2018 సంవత్సరాన్ని పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయ నామ సంవత్సరంగా ప్రకటించిన ప్రభుత్వం 2024 నాటికి రాష్ట్రంలో 60 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా మరల్చి 2 కోట్లు ఎకరాల్లో పూర్తిగా సేంద్రియ సాగు జరిగేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది.

## ప్రపంచ ఆర్థిక సదస్సు

చైనాలో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2018, సదస్సు సెప్టెంబరు 17వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరుగుతుంది. ఏపీ నుండి రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి లోకేశ్ హాజరవుతారు.

## ఇండియా - రష్యా ఇంటర్ గవర్నమెంటల్ మీటింగ్

23వ ఇండియా - రష్యా ఇంటర్ గవర్నమెంటల్ మీటింగ్ మాస్కోలు జరిగింది. రెండు దేశాల మధ్య వ్యాపార, పెట్టుబుడలు, సైన్స్ & టెక్నాలజీ అంశాలపై చర్చలు జరిగాయి.

## భూపాల్‌లో గుడ్ గవర్నెన్స్ సదస్సు

భూపాల్‌లో గుడ్ గవర్నెన్స్ సదస్సు జరిగింది. ఈ సదస్సుకి 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి ప్రతినిధులు హాజరు అయినారు. ఇది రెండు రోజులు జరిగింది.

## అమరావతిలో జీవన యోగ్య నగరాల సదస్సు

ద ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ (టెరీ) ఆధ్వర్యంలో సెప్టెంబరు 19, (2018)లో అమరావతిలో జీవన యోగ్య నగరాల సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏపీ ఇంధన, మౌలిక వసతుల శాఖ తెలియజేసింది. దక్షిణాది రాష్ట్రాల్లో జీవన యోగ్య నగరాలు రూపొందించేందుకు వీలుగా ప్రాంతీయ విధాన చర్చల కోసం టెరీ ఈ సదస్సును నిర్వహిస్తోందని పేర్కొంది.

## 2+2 మంత్రుల తొలి సమావేశం

భారత్, అమెరికా దేశాల విదేశాంగ రక్షణ శాఖ (2+2) మంత్రుల తొలి సమావేశం న్యూఢిల్లీలో జరిగింది. భారత్ నుండి విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్, రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, అమెరికా తరపున విదేశాంగ మంత్రి మైకేల్ పాంపియో హాజరు అయినారు.

### ప్రపంచ హిందూ కాంగ్రెస్ సదస్సు
ప్రపంచ హిందూ కాంగ్రెస్ సదస్సు 3 రోజులపాటు చికాగోలు జరిగింది. ఈ సదస్సుకి 2000 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

### ఢిల్లీలో గ్లోబల్ మొబిలిటీ సదస్సు
ప్రధానమంత్రి న్యూఢిల్లీలో మొదటి గ్లోబల్ మొబిలిటీ సదస్సును ప్రారంభించారు. ఈ మొబిలిటీ సదస్సులో 5 అంశాలు చర్చించారు. దీనికి 2200 మంది ప్రపంచ దేశాల నుండి హాజరయ్యారు.

### అంతర్జాతీయ మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ సదస్సు
అంతర్జాతీయ మహిళల ఎంటర్‌ప్రెన్యూవర్స్ సదస్సు (2018) నేపాల్ రాజధాని ఖట్మండ్‌లో జరిగింది. ఈ సదస్సు మూడురోజుల పాటు జరిగింది. దీనిలో ప్రధాన అంశం "Equality Bigins With Economic Empowerment".

### ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్ సదస్సు
బెంగుళూరులోని నిమ్ హాన్స్ ఆడిటోరియంలో ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్-2018 సదస్సును నిర్వహించనున్నారు. 2018 సెప్టెంబరు 5వ తేదీ నుండి 6వ తేదీ వరకు జరగనున్న ఈ సదస్సులో అమెరికా, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, ఇజ్రాయిల్, UK దేశాలతోపాటు పలు దేశాల శాస్త్రవేత్తలు, సాంకేతిక రంగ నిపుణులు పాల్గొంటారు.

### 15వ భారత్ - ఏషియన్ ఆర్థిక మంత్రుల మీటింగ్
6వ తూర్పు ఆసియా సదస్సు మరియు 15వ భారత్ - ఏషియన్ ఆర్థిక మంత్రుల మీటింగ్ సింగపూర్‌లో జరిగింది. ఈ సమావేశానికి చాన్ చున్ పింగ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో 10 ఏషియాన్ దేశాలు పాల్గొన్నాయి.

### ICAR రెండు రోజుల సదస్సు
ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సదస్సు న్యూఢిల్లీలో రెండు రోజులపాటు జరిగింది. అగ్రికల్చర్ విభాగంపై యువతకు ప్రాధాన్యం కల్పించేందుకు ఈ సదస్సును నిర్వహించారు.

## ఆగస్టు - 2018

### UN జనరల్ అసెంబ్లీకి భారత్, పాక్ దౌత్యవేత్తలు
2018 సెప్టెంబరు నెలలో UNGA 73వ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి భారత్, పాకిస్తాన్ మంత్రులు హాజరవుతారు. ఈ సమావేశంలో ప్రధానంగా కశ్మీర్ సరిహద్దు, అఫ్ఘనిస్తాన్‌లపై చర్చలు జరుపుతారు.

### ఇండియా-కెన్యా సమావేశం
8వ ఇండియా, కెన్యా జాయింట్ వాణిజ్య సమావేశం కెన్యా రాజధాని నైరోబిలో జరిగింది.ఈ సమావేశానికి భారత వాణిజ్య శాఖ మంత్రి సరేశ్ ప్రభు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వాణిజ్య, పరిశ్రమల అభివృద్ధి గురించి చర్చించారు.

### SCO శాంతి మిషన్ 2018
షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ (SCO) శాంతి మిషన్ 2018 సదస్సు రష్యాలో జరిగింది. మిషన్ ప్రధాన అంశం భద్రత విషయాలలో కట్టుదిట్టంగా ఉండేవిధంగా దేశం ఉండాలి అని సూచించారు.

### ఏషియన్ విదేశాంగ మంత్రుల సమావేశం
51వ ఏషియన్ విదేశాంగ మంత్రుల సమావేశం సింగపూర్‌లో జరిగింది. ఈ సమావేశంలో యుఎస్ఏ మరియు ఆసియా దేశాల మధ్య వ్యాపార సంబంధాల గురించి చర్చించారు.

### పసిఫిక్ ఎండీవర్ - 2018
పసిఫిక్ ఎండీవర్ - 2018 ఎక్సర్‌సైజ్ మల్టీనేషనల్ కమ్యూనికేషన్స్ ఇంటిరోపెరబిలిటీ ప్రోగ్రాం (ఎంసిఐపి) ఖాట్మండ్‌లో ప్రారంభం అయింది. ఈ ఎక్సర్‌సైజ్ 12 రోజులపాటు జరుగుతుంది. ఈ సమావేశం వలన ఆసియా - పసిఫిక్ దేశాల మధ్య సంబంధాలు ఏర్పడతాయి.

### 24వ ప్రపంచ కాంగ్రెస్
24వ ప్రపంచ కాంగ్రెస్ ఆఫ్ ఫిలాసఫీ సదస్సు చైనాలోని బీజింగ్‌లో జరిగింది. ఈ సదస్సులో ప్రధాన అంశం "Learnin To Be Human".

### మారిషస్‌లో 11వ ప్రపంచ హిందీ సదస్సు
11వ ప్రపంచ హిందీ సదస్సు మారిషస్‌లో జరిగింది. ఈ సదస్సుకి 20 దేశాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సదస్సులో 8 అంశాల మీద చర్చ జరిగింది. ఈ సదస్సులో "Hindi World And Indian Culture" అనే అంశంపై సదస్సులో చర్చించారు.

## NITI ఆయోగ్ ఇన్వెస్టర్స్ సదస్సు

NITI ఆయోగ్ ఇన్వెస్టర్స్ సదస్సును NITI ఆయోగ్ CEO అమితాబ్ కాంత్ అండమాన్ నికోబార్ దీవులలో ప్రారంభించారు. దీనిలో ప్రయివేట్ పార్టిసిపేషన్‌ను ఆహ్వానించారు.

## గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ 2018

గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ G 11-2018 సదస్సుని న్యూఢిల్లీలో రతన్ పి.వాటల్ ప్రారంభించారు. ప్రపంచ గ్లోబల్ ఇండెక్స్‌లో 2018 సంవత్సరానికి 57వ ర్యాంక్ సాధించింది. 2017 సంవత్సరంతో పోలిస్తే ర్యాంకు మెరుగైంది.

## ఖట్మండ్‌లో THINK TANK సదస్సు

మొదటి నేపాల్ - ఇండియా THINK TANK సదస్సు ఖట్మండ్‌లో జరిగింది. ఈ సదస్సును ఆసియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిప్లమసీ మరియు అంతర్జాతీయ ఎఫైర్స్ మరియు నెహ్రూ మెమోరియల్ మ్యూజియం లైబ్రరీ సంయుక్తంగా నిర్వహించాయి.

## ఏషియన్ విదేశాంగ మంత్రుల సదస్సు

51వ ఏషియన్ విదేశాంగ మంత్రుల సదస్సు సింగపూర్‌లో జరిగింది. ఏషియా దేశాల మధ్య వ్యాపార సంబంధాలు పెరగాలని ఈ సదస్సులో చర్చించారు.

## గుజరాత్‌లో అంకుర సదస్సు

అంకుర సంస్థలను ప్రోత్సహించే లక్ష్యంతో గుజరాత్ ప్రభుత్వం ఫిక్కీ భాగస్వాములతో మూడు రోజుల స్టార్టప్ అండ్ టెక్నాలజీ సమ్మిట్‌ను ఏర్పాటు చేయనుంది. గుజరాత్‌లో గాంధీనగర్‌లో 2018వ సంవత్సరం అక్టోబరు 11-13 తేదీలలో జరగనుంది.

# జులై - 2018

## అమరావతిలో టెలీ మెడికాన్ అంతర్జాతీయ సదస్సు

టెలీ మెడిసిన్‌లో వచ్చిన అధునాత సాంకేతికత, అభివృద్ధి వినియోగంపై చర్చించేందుకు టెలీ మెడికాన్-2018 అంతర్జాతీయ సదస్సును 2018 నవంబరు 1, 2, 3 తేదీల్లో తాడేపల్లిలోని KL విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకి అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో 800 మంది హాజరవుతారు.

## 15వ భారత్-ఆస్ట్రేలియా సమావేశం

15వ భారత్-ఆస్ట్రేలియా జాయింట్ మినిస్టిరియల్ కమీషన్ సమావేశం ఆస్ట్రేలియా దేశంలోని కాన్‌బెర్రాలో జరిగింది. ఈ సమావేశం 4 సంవత్సరాల తేడాతో మరల జరిగింది. రెండు దేశాల మధ్య పెట్టుబడులు, శాస్త్ర, సాంకేతిక రంగాలలో చర్చలు జరిగాయి.

## 19వ ప్రపంచ ఆహార సైన్సు కాంగ్రెస్

భారత 19వ ప్రపంచ ఆహార సైన్సు కాంగ్రెస్ ముంబాయిలో 2018 అక్టోబరు 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు జరుగుతుంది. ఈ సదస్సులో ప్రధానంగా ఆరోగ్యం, పోషకాహారం మరియు ఆహార పదార్థాల విషయం మీద చర్చ జరుగుతుంది.

## కావేరి వాటర్ మేనేజ్‌మెంట్ సమావేశం

కావేరి వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ మొట్టమొదటి సమావేశం న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశానికి సెంట్రల్ వాటర్ కమీషన్ ఛైర్మన్ ఎస్.మసూద్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాల మధ్య నెలకొన్న కావేరి జలవివాద అంశాలను పరిష్కరించేందుకు కావేరి వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేశారు.

## మోదీ, భూటాన్ ప్రధాని భేటీ

భూటాన్ ప్రధాని షెరింగ్ టాబ్‌గే భారత ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశం అయినారు. రక్షణ, భద్రత వ్యూహాత్మక రంగాల్లో సహకారం బలోపేతపై వారు చర్చలు జరిపారు.

## ప్రపంచ సాంస్కృతిక సదస్సు

17వ ప్రపంచ సాంస్కృతిక సదస్సు కెనడాలో జరిగింది. ఈ సదస్సుని మానవ వనరుల శాఖ మంత్రి ప్రకాశ్ జవడేకర్ ప్రారంభించారు. ఈ సదస్సు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది.

## ఆరో ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు

మూడు దేశాలలో తెలుగు భాషా సాహిత్యాల పురోగతికి విశేష కృషి చేస్తున్న సాహితీ సంస్థలు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ నగరంలో 2018 నవంబరు 3, 4 తేదీలలో ఆరో ప్రపంచ తెలుగు సాహితీ సదస్సును నిర్వహిస్తున్నాయి. ఆస్ట్రేలియా తెలుగు సంఘం, వంగూరి ఫౌండేషన్ అమెరికా, లోక్ నాయక్ ఫౌండేషన్ విశాఖపట్నం, ఈ మూడింటితోపాటు సింగపూర్, హాంగ్‌కాంగ్, ఇండోనేషియా, థాయ్‌లాండ్ తదితర దేశాల్లోని తెలుగు సంస్థలు ఈ సదస్సుకు సహకారాన్ని అందిస్తున్నాయి.

## డేటా ఫర్ న్యూ ఇండియా సదస్సు

అంతర్జాతీయ డేటా ఫర్ న్యూ ఇండియా సదస్సు న్యూఢిల్లీలో జరిగింది. ఈ సదస్సులో కెనడా, బ్రిటన్ మరియు ఆస్ట్రేలియా దేశాలు పాల్గొన్నాయి.

## తమిళనాడు టూరిజం భాగస్వామ్య సదస్సు

తమిళనాడు పర్యాటక శాఖ హైదరాబాద్‌లో టూరిజం భాగస్వామ్య సదస్సును ఏర్పాటు చేసింది. దేశంలో పర్యాటక గమ్య స్థానాలకు తమిళనాడు నాయకత్వం వహిస్తుంది.

## 8వ ఇండియా - ఒమన్ సమావేశం

8వ ఇండియా-ఒమన్ దేశాల జాయింట్ కమీషన్ సమావేశ సదస్సు మస్కట్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఒమన్-ఇండియా దేశాల మధ్య పరిశ్రమలు, పెట్టుబడి, డిజిటల్ టెక్నాలజీ అంశాలపై చర్చలు జరిగాయి.

## హైదరాబాద్‌లో జలభద్రత సదస్సు

2018 అక్టోబరు 3 నుండి 6వ తేదీ వరకు ప్రపంచ జల భద్రత సదస్సు హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ఇందులో 20 దేశాల నుంచి 500 మంది ప్రతినిధులు పాల్గొంటారు.

## ఖాట్మండ్‌లో 4వ బిమ్‌స్టెక్ సదస్సు

4వ బిమ్‌స్టెక్ సదస్సు ఖాట్మండ్‌లో జరిగింది. ఈ సదస్సులో ప్రధాన అంశం బిమ్‌స్టెక్ దేశాల మధ్య సంబంధాలు పెరిగి రోడ్లు, ఏయిర్‌వేస్ మరియు కమ్యూనికేషన్ అంశాలలో పరస్పరం సహకరించుకోవాలని ఈ సదస్సు అభిప్రాయపడింది.

## డర్బన్‌లో 8వ బ్రిక్స్ సమావేశం

8వ బ్రిక్స్ సమావేశం దక్షిణాఫ్రికాలోని డర్బన్‌లో జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి నడ్డా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఈయన ఇండియాలో 2025వ సం|| కల్లా TBని నిరోధిస్తామని ప్రకటించారు.

## ఢిల్లీలో 28వ GST సమావేశం

న్యూఢిల్లీలో 28వ GST సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వస్తువుల స్లాబ్‌లను మార్చారు.

## 6వ భారత్ - UK సైన్స్ & ఇన్నోవేషన్ సమావేశం

6వ భారత్ - UK సైన్స్ & ఇన్నోవేషన్ సమావేశం న్యూఢిల్లీలో జరిగింది. ఈ రెండు దేశాలు శాస్త్ర, సాంకేతిక రంగాలలో పరస్పరం అంగీకారానికి వచ్చాయి.

## ఐర్లాండ్‌లో మహిళ పార్లమెంటేరియన్ సదస్సు

2018 సెప్టెంబరు నెలలో 9, 10 తేదీలలో ఐర్లాండ్‌లో అంతర్జాతీయ మహిళా పార్లమెంటేరియన్ సదస్సు జరుగుతుంది. ఈ సదస్సుకు 27 దేశాల నుండి ప్రజా ప్రతినిధులు హాజరవుతారు.

## ఉస్మానియాలో వాణిజ్య సదస్సు

హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 71వ అఖిల భారత వాణిజ్య సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సులో పరిశోధన విద్యార్థులు, వ్యాపార, పారిశ్రామిక, ఆర్థిక వేత్తలతో సహా దాదాపు 2000 మంది పాల్గొననున్నారు. 2017 సంవత్సరంలోలో 70వ సదస్సును జైపూర్‌లో నిర్వహించారు.

### జూన్-2018

## జిమ్ మాటిస్‌తో మోదీ భేటి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా రక్షణ శాఖా మంత్రి జిమ్ మాటిస్‌తో సింగపూర్‌లో సమావేశమయ్యారు. సింగపూర్ క్లిఫర్డ్ రేవులో మహాత్మాగాంధీ స్మారకాన్ని మోదీ ఆవిష్కరించారు. భారత జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోబాల్ కూడా పాల్గొన్నారు.

## 49వ గవర్నర్ల వార్షిక సదస్సు

ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రెండు రోజులపాటు జరిగిన 49వ గవర్నర్ల, లెఫ్టినెంట్ గవర్నర్‌ల సదస్సులో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగించారు. పేదలు, అణగారిన వర్గాల జీవితాల్లో మార్పు రావాలన్నారు.

## బ్రిక్స్ (BRICS)సదస్సు

బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా) విదేశాంగ మంత్రుల సదస్సు దక్షిణాఫ్రికాలో జరిగింది. ఈ సదస్సుకి భారత విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ హాజరయ్యారు. తదుపరి భారత్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రుల సదస్సుకు సుష్మా స్వరాజ్ అధ్యక్షత వహించారు.

## SCO సదస్సుకు ప్రధాని

భారత ప్రధానమంత్రి రెండు రోజులపాటు జరిగే షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్ (SCO)సదస్సుకు హాజరయ్యారు. ఈ సదస్సు చైనాలో జరుగుతుంది. రెండు దేశాల మధ్య టెర్రరిజం ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై చర్చలు జరుగుతాయి.

## కెనడాలో G7 సదస్సు

G7 దేశాల కూటమి కెనడాలోని క్యూబెక్ ప్రాంతంలో సమావేశం అయింది. ఈ సదస్సులో రష్యాను మరల కూటమిలోకి తీసుకోవాలని ట్రంప్ కోరారు. ఈ సదస్సు రెండు రోజులపాటు జరిగింది. దీనికి ప్రముఖ పారిశ్రామిక, ప్రజస్వామిక దేశాధినేతలు తరలివచ్చారు.

## ఖట్మండ్‌లో ICT సదస్సు

ఖట్మండ్‌లో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ సదస్సు జరిగింది. దీని ప్రధాన అంశం "Sustainble Development Goals for Smart Society". ఈ సదస్సు రెండు రోజులపాటు జరిగింది.

## లంబోలో యాంటీ - డోపింగ్ సమావేశం

15వ వార్షిక అంతర ప్రభుత్వ మంత్రుల యాంటీ-డోపింగ్ సమావేశం కొలంబోలో జరిగిది. ఈ సమావేశానికి 29 దేశాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు.

## ఆస్తానాలో 25వ ప్రపంచ మైనింగ్ సదస్సు

కజకిస్తాన్ రాజధాని ఆస్తానాలో 25వ ప్రపంచ మైనింగ్ సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సుకి 50 దేశాల నుండి 2 వేల మంది ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశం తరఫున సింగరేణి సిఎండి శ్రీధర్, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సంయుక్తంగా పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో బ్లాక్ చైన్ కాన్ఫరెన్స్

హైదరాబాద్‌లో అంతర్జాతీయ బ్లాక్ చైన్ కాన్ఫరెన్స్ 2018 ఆగస్టు 3, 4 తేదీలలో జరుగుతుంది. ఈ కాన్ఫరెన్స్‌కు నీతి ఆయోగ్‌తో సహా తెలంగాణ, గోవా ప్రభుత్వాలు ఆతిథ్యమిస్తున్నాయి.

## ముంబాయిలో AIIB సమావేశం

ప్రధానమంత్రి మోదీ 3వ వార్షిక ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు సమావేశాన్ని ముంబాయిలో ప్రారంభించారు. ఈ సమావేశంలో ప్రధాన అంశం 'Mobilising Finance For Infrastructure Innovation And Collaboration'.

## మినరల్స్ అండ్ మెటల్స్ ఫోరమ్ సమావేశం

ఇండియా మినరల్స్ అండ్ మెటల్స్ ఫోరమ్ సమావేశాన్ని న్యూఢిల్లీలో నిర్వహించారు. ఈ సమావేశలో భారత ఉక్కు రంగంపై IBC ప్రభావం సంబంధిత అంశాలపై ఎర్నస్ట్ అండ్ యంగ్ (E4) రూపొందించిన నివేదిక వివరాలను ఈ టై పార్ట్‌నర్, ఉక్కు రంగానికి చెందిన అంజనీ అగర్వాల్ వెల్లడించారు.

## ప్రపంచ హింది సదస్సు

మారిషస్‌లో 11వ ప్రపంచ హింది సదస్సు 2018 ఆగస్టులో జరుగుతుంది. ఈ సదస్సులో అంశం Hindi Viswa Aur Bhartiy Sankriti. ఈ సదస్సుకి కేంద్ర విదేశీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి హాజరవుతారు.

## జిన్ పింగ్‌తో అమెరికా రక్షణమంత్రి సమావేశం

అమెరికా రక్షణ మంత్రి జేమ్స్ మాటిస్ చైనా అధ్యక్షుడు షి జిన్ పింగ్‌తో బీజింగ్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దక్షిణ చైనా సముద్రంలోని భూభాగాలను తాము వదులుకోబోమని, అదే సమయంలో అంతర్జాతీయంగా కల్లోల పరిస్థితులను సృష్టించే ఉద్దేశం తమకు లేదని జిన్ పింగ్ స్పష్టం చేశారు.

## మే-2018

## నేపాల్‌లో అంతర్జాతీయ బుద్దిస్ట్ సదస్సు

నేపాల్‌లోని లుంబిని వనంలో అంతర్జాతీయ బుద్దిస్ట్ సదస్సు జరిగింది. బుద్ధుడు క్రీస్తు పూర్వం 6వ శతాబ్దంలో లుంబిని వనంలో జన్మించారు.

## జోహన్స్‌బర్గ్‌లో దక్షిణ ఆఫ్రికా - ఇండియా సదస్సు

దక్షిణ ఆఫ్రికా - ఇండియా సదస్సు జోహన్స్‌బర్గ్‌లో జరిగింది. ఈ సదస్సుకి ఇండియా నుండి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి సురేశ్ ప్రభు హాజరయ్యారు. ఈ రెండు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాల మీద చర్చలు జరిగాయి.

## మనీలాలో 12వ సార్క్ (SAARC) సదస్సు

12వ సార్క్ (SAARC) ఆర్థిక మంత్రుల సదస్సు ఫిలిప్పైన్స్ రాజధాని మనీలాలో జరిగింది. ఈ సదస్సుకి సార్క్ సభ్య దేశాల ఆర్థిక మంత్రులు హాజరయినారు. ఈ సదస్సులో ఏడీబీ బ్యాంకు ఇచ్చిన ఆర్థిక వృద్ధిపై కూడా చర్చలు జరిగాయి.

*Download Telugu Daily PDF from*: http://www.freejobalert.com/dailypdftelugu

## భూపాల్‌లో స్మార్ట్ సిటీల సదస్సు

కేంద్ర గృహ మరియు పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మంత్రి భూపాల్‌లో స్మార్ట్ సిటీల సదస్సు ప్రారంభించారు. 2015 సంవత్సరం నుండి స్మార్ట్ సిటీల కార్యక్రమం కేంద్రం ప్రారంభించింది. ఈ సదస్సు రెండు రోజులు జరిగింది.

## ఢిల్లీలో ఆసియా మీడియా సదస్సు

15వ ఆసియా మీడియా సదస్సు ఢిల్లీలో జరుగుతుంది. ఈ సదస్సు మూడు రోజులపాటు జరుగుతుంది. ఈ సదస్సు ఆసియా-పసిఫిక్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ బ్రాడ్‌క్యాస్టింగ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో జరుగుతుంది.

## న్యూయార్క్‌లో వాతావరణ సదస్సు

2019 సెప్టెంబరు నెలలో న్యూయార్క్‌లో వాతావరణ సదస్సు జరుగుతుంది. ఈ సదస్సులో 2015 సంవత్సరంలో పారిస్‌లో జరిగిన ఒప్పందాలను మార్పు చేస్తారు.

## బీజింగ్‌లో ప్రపంచ రోబోట్ సదస్సు

2018 ఆగస్టు నెలలో బీజింగ్‌లో ప్రపంచ రోబోట్ సదస్సు జరుగుతుంది. ఈ సదస్సుకి 50,000 మంది ప్రతినిధులు, 10 దేశాలు పాల్గొననున్నాయి.

## సింగపూర్‌లో ట్రంప్, కిమ్‌ల భేటీ

2018 జూన్ 12వ తేదీన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉత్తర కొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్‌ల మధ్య చారిత్రాత్మక సమావేశం జరగనున్నది. ప్రచ్ఛన్నయుద్ధం కాలం నుండి ప్రత్యర్థులుగా ఉన్న అమెరికా, ఉత్తర కొరియా అధినేతల మధ్య తొలి సమావేశం కానున్నది.

## చైనాలో షాంఘై సదస్సు

చైనాలో షాంఘై కో ఆపరేషన్ టూరిజం సదస్సు జరిగింది. ఈ సదస్సులో రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక అంశాలపై చర్చించారు. భారతదేశం నుండి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి హాజరు అయినారు.

## యు.ఎస్. - ఇండియా ఏవియేషన్ సదస్సు

6వ యు.ఎస్-ఇండియా ఏవియేషన్ సదస్సు ముంబాయిలో జరిగింది. యు.ఎస్. వ్యాపార మరియు అభివృద్ధి ఏజెన్సీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సదస్సు రెండు రోజులు జరిగింది.

## చైనా సదస్సుకు ఎ.ఎన్.యు. పరిశోధకుడు

చైనాలోని నాన్జింగ్‌లో జరుగనున్న 34వ అంతర్జాతీయ దేశ అంతర్గత జలాలు సదస్సుకు ఆచార్య నాగార్జున యూనివర్శిటీ జంతు శాస్త్ర విభాగ పరిశోధకుడు డాక్టర్ షాబుద్దీన్ షేక్‌కు ఆహ్వానం లభించింది. ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ లిమ్నాలజీ ఆధ్వర్యంలో జరుగుతుంది.

## నవకల్పన మిషన్ మీటింగ్

స్వీడన్‌లో నవకల్పన మిషన్ మీటింగ్ జరిగింది. భారతదేశం తరపున సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ మంత్రి హాజరయ్యారు. స్వీడన్‌లో స్మార్ట్ గ్రిడ్‌ను ఏర్పాటుచేశారు.

## కిమ్-మూన్ సమావేశం

ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్, దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్ కొరియా సరిహద్దు గ్రామమైన పన్ముంజోంలో సమావేశం అయినారు. 70 సంవత్సరాల వైరానికి కొరియా దేశాలు రెండూ స్వస్తి పలికాయి. ప్రపంచ చరిత్రలో కొత్త అధ్యయనానికి నాంది పలికాయి.

## ఇస్లామాబాద్‌లో SCO మీటింగ్

ఇస్లామాబాద్‌లో రెండు రోజులపాటు యాంటీ టెర్రరిజం మీటింగ్ షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ మీటింగ్‌లో మధ్య ఆసియా దేశాలు పాల్గొన్నాయి.

## కాంబోడియాలో CLMV సదస్సు

కాంబోడియాలో 5వ ఇండియా CLMV బిజినెస్ సదస్సు జరిగింది. ఈ సదస్సు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి సురేష్ ప్రభు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సదస్సుకు కాంబోడియా, మయన్మార్, వియత్నాం మరియు లావోస్ దేశాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

## ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ

71వ ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ జెనీవాలో జరిగింది. ఈ సదస్సుకి భారతదేశం నుండి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ఎం.పి. నడ్డా హాజరయ్యారు. దీని ప్రధాన అంశం "హెల్త్ ఫర్ ఆల్ కామిట్ టు యూనివర్శల్ హెల్త్ కవరేజ్".

## WTO పారిస్ సదస్సుకు భారత్

ప్రపంచవ్యాప్తంగా నానాటికీ విస్తరిస్తున్న రక్షణాత్మక విధానాలను ధీటుగా ఎదుర్కొనేందుకు అనసరించాల్సిన మార్గాలపై చర్చించేందుకు త్వరలో జరగనున్న ప్రపంచ వాణిజ్య సంస్థ సదస్సుకు భారత్ హాజరు కానుంది. పారిస్‌లో జరగనున్న ఈ సదస్సులో ఓ.ఇ.సి.డి. గ్రూప్ దేశాలకు చెందిన వాణిజ్య మంత్రులు పాల్గొననున్నారు.

## ప్రపంచ విండ్ సదస్సు

ప్రపంచ విండ్ సదస్సు 2018 సెప్టెంబరు నెలలో జర్మనీలోని హాంబర్గ్‌లో జరుగుతుంది. ఈ సమావేశానికి 100 దేశాలు హాజరు అవుతాయి. భారత్, చైనా, యు.ఎస్., స్పెయిన్ దేశాలు కూడా హాజరు అవుతాయి.

## ఏప్రియల్-2018

## న్యూఢిల్లీలో భారత్, పాకిస్తాన్ లు సమావేశం

న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు శాశ్వత హిందూ కమిషన్ సమావేశం భారత్, పాకిస్తాన్ ల మధ్య జరిగింది. ఈ సమావేశం భారత్, పాకిస్తాన్ ల మధ్య జరిగింది. ఈ సమావేశంలో రెండు దేశాల మధ్య నీటి సమస్యలపై చర్చిస్తారు.

## మాస్కో సదస్సుకి హాజరు అయిన నిర్మలా సీతారామన్

రక్షణశాఖ మంత్రి 7వ మాస్కో అంతర్జాతీయ భద్రత సదస్సుకి హాజరయినారు. ఈ సమావేశం మూడు రోజుల పాటు జరుగుతుంది. ఆమె ఈ సదస్సుకి హాజరు అవడం మొదటిసారి.

## గ్లోబల్ లింగ్విస్టిక్స్ సదస్సు

గ్లోబల్ లింగ్విస్టిక్స్ సదస్సు న్యూఢిల్లీలో జరిగింది. ఈ సదస్సును పరిశ్రమలు మరియు వాణిజ్య మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సదస్సులో విద్యా విశ్లేషకులు గవర్నమెంట్ ఉద్యోగులు పాల్గొంటారు.

## దక్షిణాది రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సదస్సు

తిరువనంతపురంలో 15వ ఆర్థిక సంఘ నిభందనలు, అర్హతలు విషయంలో దక్షిణాది రాష్ట్రాల వాణిని కేంద్రానికి గట్టిగా వినిపించే అంశాలపై ఈ సదస్సు జరుగుతుంది. కాని ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం నుండి ఎవరు హాజరు కావడం లేదు.

## నేపాల్ లో నీటి పర్యావరణ వాతావరణ మార్పు సదస్సు

అంతర్జాతీయ నీటి పర్యావరణ వాతావరణ మార్పు సదస్సు నేపాల్ లోని జరిగింది. ఈ సదస్సు మూడు రోజుల పాటు జరుగుతుంది. ఈ సదస్సుకి అంతర్జాతీయ ప్రతినిధుల హాజరు అవుతారు.

## 16వ అంతర్జాతీయ ఎనర్జీ ఫోరంను ప్రారంభించిన మోదీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 16వ అంతర్జాతీయ ఎనర్జీ ఫోరం మంత్రుల మీటింగ్ ను ఢిల్లీలో ప్రారంభించారు. ఈ సదస్సులో చైనా, కొరియా దేశాలలో ఎలాంటి సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలి అనే అంశంపై చర్చలు జరిగాయి.

## ఇండోర్ లో ఆసియా, పసిఫిక్ సదస్సు

ఆసియా, పసిఫిక్ సదస్సు ఇండోర్ లో జరిగింది. ఈ సదస్సును లోక్ సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రారంభించారు. ఈ సదస్సులో ఆసియా - పసిఫిక్ ప్రాంతాల ప్రజలకు సురక్షిత తాగునీరు, పరిశుభ్రమైన నేల, మంచిగాలి అందించాలని చర్చించారు.

## న్యూఢిల్లీలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2018

ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2018 అక్టోబరు నెలలో న్యూఢిల్లీలో జరుగుతుంది. ఈ సదస్సును కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ నిర్వహిస్తుంది.

## ముంబాయిలో కామన్వెల్త్ పార్లమెంటరీ ప్రాంతీయ సదస్సు

2018 జూన్ 2వ తేదీన ముంబాయిలో కామన్వెల్త్ పార్లమెంటరీ ప్రాంతీయ సదస్సు లోక్ సభ స్పీకర్ అధ్యక్షతన జరుగుతుంది. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల శాసన సభ స్పీకర్లు హాజరు అవుతారు.

## అంతర్జాతీయ సదస్సుకు వెంకటేశ్వరావుకు ఆహ్వానం

శ్రీలంకలో జరిగే అంతర్జాతీయ సదస్సులో పాల్గొనవలసిందిగా రైతు పౌండేషన్ చైర్మన్ వై.వెంకటేశ్వరరావుకు ఆహ్వానం అందింది. ఈ సదస్సులో చిన్న కమతాల్లో సేంద్రియ వ్యవసాయం అంశంపై అనుభవాలను తెలియజేయాల్సిందిగా సదస్సు నిర్వాహకులు కోరారు.

## వాషింగ్ టన్ లో G20 సదస్సు

ఆర్థిక మంత్రులు మరియు కేంద్ర బ్యాంకు గవర్నర్లు G20 మీటింగ్ వాషింగ్ టన్ లో జరిగింది. ఈ సదస్సు రెండు రోజుల పాటు జరిగింది.

## జిన్‌పింగ్‌తో సుష్మా భేటీ

చైనా అధ్యక్షుడు పి.జిన్‌పింగ్‌తో భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ బీజింగ్‌లో సమావేశం అయినారు. షాంఘై సహకార సంస్థ సదస్సుకు హాజరు అవుతున్న 7 దేశాల విదేశీ వ్యవహారాల మంత్రులతో సమావేశం అయినారు.

## కెనడాలో ప్రపంచ విదేశీ మహిళా మంత్రుల సదస్సు

కెనడా మరియు యూరోపియన్ యూనియన్ కలిసి రెండు రోజులపాటు కెనడాలో ప్రపంచ విదేశీ మహిళా మంత్రుల సదస్సు జరిగింది. ఈ సదస్సుకి దాదాపు 30 దేశాల నుండి విదేశీ మహిళా మంత్రులు హాజరయ్యారు.

## జర్మనీలో కెడ్రాయ్ సదస్సు

కెడ్రాయ్ సదస్సును 2018 ఆగస్టు నెలలో జర్మనీలో నిర్వహిస్తారు. బెర్లిన్ నగరంలో జరగే సదస్సుకి సి.బి.ఆర్.ఇ., జోన్స్ లాంగ్ లసాల్, కుష్‌యప్ అండ్ వేక్‌ఫీల్డ్ వంటి అధ్యయన సంస్థలు హాజరు అవుతాయి.

## మార్చి-2018

## కలకత్తాలో IJIRA సదస్సులో పాల్గొన్న స్మృతి ఇరానీ

స్మృతి ఇరానీ కలకత్తాలో 27వ Indian Jute Industries Research Association (IJIRA) సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సులో ఈశాన్య రాష్ట్రాలలో జూట్ ఉత్పత్తిని అభివృద్ధి చేయాలని సూచించారు.

## నాగార్జున విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ పురావస్తు శాఖ సదస్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో 2018 మార్చి నెలలో 12,13 తేదీలలో అంతర్జాతీయ పురావస్తుశాఖ సదస్సు జరుగుతుంది. దక్షిణాసియా బృహత్ శిలా యుగపు సంస్కృతులపై ఇటీవల పరిశోధనలు అనే అంశంపై ఈ సదస్సు జరుగుతుంది.

## స్విట్జర్లాండ్ ప్రపంచ ATM కాంగ్రెస్ సదస్సు 2018

స్పెయిన్ లోని ప్రపంచ ATM కాంగ్రెస్ సదస్సు 2018 లో జరిగింది. ఈ సదస్సుర్ పోర్ట్ ఆథారీటి ఆఫ్ ఇండియా కూడా పాల్గొంది. ఈ సదస్సు రెండు రోజుల పాటు జరిగింది.

## ఢిల్లీలో అంతర్జాతీయ సౌర కూటమి ఆవిర్భావ సదస్సు

అంతర్జాతీయ సౌర కూటలో ఎయిమి ఆవిర్భావ సదస్సు ఢిల్లీలో జరుగుతుంది. ఈ సదస్సును భారత్ - ఫ్రాన్స్ లు ఉమ్మడిగా నిర్వహిస్తున్నాయి. ఈ సదస్సులో 121 ISA సభ్యదేశాలు పాల్గొన్నాయి. సౌర విద్యుత్ వాడకాన్ని ప్రోత్సహించడము పై సదస్సు జరుగుతుంది.

## ఢిల్లీలో TB సదస్సును ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ

ఢిల్లీలో TB సదస్సును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారు. ఈ సదస్సులో TBతో పాటు కుష్ఠువ్యాదిని కూడా నిర్మూలించడానికి ఒక మిషన్ ఏర్పాటు చేశారు. దీని కోసం వచ్చే మూడు సంవత్సరాలలో 12000 కోట్లు రూపాయలు ఖర్చుపెడతారు.

## ఆసియా పసిఫిక్ ప్రాంతీయ సదస్సును ప్రారంభించిన రాజ్ నాథ్ సింగ్

కేంద్ర హోంశాఖ మంత్రి ఢిల్లీలోని ఆసియా - పసిఫిక్ ప్రాంతీయ సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సు రెండు రోజుల పాటు జరుగుతుంది. ఈ సదస్సు ప్రధాన అంశం "challenges to policing in 2020".

## ఢిల్లీలో WTO మంత్రుల సదస్సు

50 దేశాల WTO సదస్సు ఢిల్లీలో 2 రోజుల పాటు జరిగింది. ఈ సదస్సు కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరిగింది.

## మణిపూర్ లో 7వ మహిళా సైన్స్ కాంగ్రెస్

7వ మహిళా సైన్స్ కాంగ్రెస్ 2018 మణిపూర్ లోని యూనివర్సిటీలో జరుగుతుంది. పశ్చిమబెంగాల్ గవర్నర్ దీనిని ప్రారంభిస్తారు. ఈ సదస్సును 3 రోజుల పాటు నిర్వహిస్తారు.

## భోపాల్ లో 106వ భారత్ సైన్సు కాంగ్రెస్

106వ భారత్ సైన్సు కాంగ్రెస్ జనవరి 2019 సంవత్సరం భోపాల్ లో జరుగుతుంది. దీనిలో ప్రధాన అంశం 2019 ISL "Future India Science & Technology" .

## ఢిల్లీలో మొదటి జాతీయ డ్రగ్ సదస్సు

ఢిల్లీలో మొదటి జాతీయ డ్రగ్ సదస్సు జరిగింది. ఈ సదస్సుకి రెండు రోజుల పాటు నార్కోటిక్ నియంత్రణ బ్యూరో మరియు హోంమంత్రిత్వశాఖ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సదస్సులో కేంద్ర రాష్ట్ర ఏజెన్సీలు పాల్గొన్నాయి.

## న్యూఢిల్లీలో 7వ భారత్-ఈజిప్ట్ సదస్సు

7వ భారత్-ఈజిప్ట్ సదస్సులో భారత్ విదేశాంగ శాఖ మంత్రి ఈజిప్ట్ విదేశాంగ మంత్రి న్యూఢిల్లీలో సమావేశం అయినారు. ఈ సమావేశంలో రాజకీయ, వ్యాపారం, పెట్టుబడులు, శాస్త్ర సాంకేతిక విషయాల గురించి చర్చించారు.

## 5వ భారత్ మొక్కజొన్న సదస్సు 2018

5వ భారత్ మొక్కజొన్న సదస్సును ఢిల్లీలోని కేంద్ర వ్యవసాయశాఖా మంత్రి ప్రారంభించారు. సదస్సు లక్ష్యం ఉత్పత్తి సాంకేతికలో నలకల్పనలు మొదలైన అంశాలను చర్చించారు.

## అర్జెంటీనాలో మొదటి G20 మంత్రుల మీటింగ్

మొదటి G20 మంత్రుల మీటింగ్ అర్జెంటీనాలో జరుగుతుంది. ఈ సదస్సుకు అన్ని దేశాల ఆర్థికశాఖ మంత్రులు మరియు కేంద్ర బ్యాంకు గవర్నర్లు ఈ సమావేశానికి హాజరు అవుతారు.

## డౌన్ సిండ్రోమ్ పై జాతీయ సదస్సు

2018 మార్చి 26న న్యూఢిల్లీలోని డౌన్ సిండ్రోమ్ పై జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సు కేంద్ర సామాజిక న్యాయ సాధికారిత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరిగింది.

## చైనా అధ్యక్షుడితో ఉత్తర కొరియా నియంత కిమ్ భేటీ

ఉత్తరకొరియాలో అణు నిరాయుధీకరణకు సమ్మతంగా ఉన్నట్లు చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ కు కిమ్ జాంగ్ ఉన్ స్పష్టం చేశారు. చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ తో చర్చలు జరపారని చైనా అధికార మీడియా జిన్హువా వెల్లడించింది.

# అవార్డులు

## ఫిబ్రవరి - 2019

## సంజయ్‌కు డాన్ డేవిడ్ అవార్డు

ప్రముఖ చరిత్రకారుడు సంజయ్ సుబ్రహ్మణ్యంకు డాన్ డేవిడ్ అవార్డును ఇస్తున్నట్లు ఇజ్రాయేల్‌లోని టెల్ అవీవ్ యూనివర్శిటీ ప్రకటించింది. ఈ అవార్డు కింద రూ. 3.5 కోట్ల నగదును అందజేస్తారు.

## 7వ జాతీయ ఫోటోగ్రఫి పురస్కారాలు

న్యూఢిల్లీలో 7వ జాతీయ ఫోటోగ్రఫీ పురస్కారాలు ప్రకటించబడినాయి. 13 అవార్డులను ప్రధానం చేశారు. దీని ప్రధాన ఇతివృత్తం ఇండియా యొక్క వేడుకలు మరియు పండుగలు.

## ఇనాయత్‌కు నీలిఫలకం పురస్కారం

రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటన్ తరపున గూఢచారిగా పనిచేసిన భారత సంతతి సాహసి నూర్ ఇనాయత్ ఖాన్‌కు అత్యంత అరుదైన గౌరవం లభించింది. ఆమెను ప్రతిష్టాత్మక నీలిఫలకంతో గౌరవించాలని సంబంధిత కార్యక్రమం ప్రతినిధులు నిర్ణయించారు. భారత సంతతి యువతికి ఈ ప్రతిష్టాత్మక అవకాశం లభించడం ఇదే ప్రథమం.

## ఆస్కార్ అవార్డులు

అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లో డాల్బీ థియేటర్‌లో 91వ ఆస్కార్ అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. బ్లాక్ పాంథర్, రోమా చిత్రాలకు ఎక్కువ అవార్డులు వచ్చాయి. ఉత్తమ చిత్రం గ్రీస్ బుక్, ఉత్తమ దర్శకుడు ఆల్ఫోన్సో క్వారోస్ (రోమా), ఉత్తమ నటుడు రమి మాలేక్ (బోహేమియస్ రాప్సోడి), ఉత్తమ నటి ఒలీవియా కోల్మన్ (ది ఫేవరేట్), ఉత్తమ సహాయ నటీ రెజీనా కింగ్ (ఇఫ్ బీట్ స్ట్రీట్ కుడ్ టాక్), ఉత్తమ సహాయ నటుడు మహెర్షలా అలీ (గ్రీస్ బుక్), ఉత్తమ ఛాయాగ్రాహకుడు అల్ఫాన్సో కరోస్ (రోమా). ఉత్తమ విదేశీ చిత్రం రోమా, ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్ చిత్రం ఫ్రీ సోలో. ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ సబ్జెక్ట్ పీరియడ్ : ఎండ్ ఆఫ్ సెంటెన్స్.

## CRDAకు గోల్డెన్ ఐకాన్ అవార్డు

CRDA బ్లాక్ చైన్‌కు గోల్డెన్ ఐకాన్ అవార్డు లభించింది. ఈ అవార్డును భూ రికార్డుల డిజిటలైజేషన్‌లో బ్లాక్‌చైన్ విధానం అమలుకు ఈ అవార్డు లభించినట్లు ప్రభుత్వం తెలియజేసింది.

## AP, తెలంగాణలకు డిజిటల్ ఇండియా అవార్డులు

వివిధ విభాగాల్లో మెరుగైన సాంకేతిక సేవలకుగాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు డిజిటల్ ఇండియా అవార్డులు దక్కాయి. ఈ అవార్డుల ప్రధానోత్సవం ఢిల్లీలో జరిగింది. భూ రికార్డులలో పారదర్శకత పాటించి నందుకుగాను ఈ అవార్డులు అందాయి.

## మోదీకి సియోల్ శాంతి బహుమతి

ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మక సియోల్ శాంతి పురస్కారం అందుకున్నారు. దక్షిణ కొరియా పర్యటనలో సియోల్ పీస్ ప్రైజ్ కల్చరల్ ఫౌండేషన్ మోదీకి పురస్కారాన్ని అందజేసింది. ఈ అవార్డు కింద జ్ఞాపికతో పాటు రెండు లక్షల అమెరికన్ డాలర్లను అందజేశారు. రెండు సంవత్సరాలకొకసారి అందజేసే ఈ పురస్కారాన్ని 2018 సం||కి గాను మోదీకి అందజేశారు.

## మన్మోహన్ సింగ్‌కు పీవీ అవార్డు

2018 సంవత్సరానికిగాను పీవీ నరసింహారావు జీవన సాఫల్య పురస్కారాన్ని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఢిల్లీలోని తీన్‌మూర్తి భవన్‌లో ప్రధానం చేశారు. ఈ అవార్డును రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా అందించారు.

## కళ్యాణ రామన్‌కు ప్రతిష్టాత్మక IAA అవార్డు

కళ్యాణ్ జ్యూయలర్స్ వ్యవస్థాపక CMD T.S.కళ్యాణ్ రామన్‌కు ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ అడ్వర్‌టైజింగ్ అసోసియేషన్ (IAA) వరల్డ్ కాంగ్రెస్ ప్రత్యేక అవార్డు లభించింది. ఇక్కడ జరుగుతున్న 44వ IAA వరల్డ్ కాంగ్రెస్‌లో సంస్థకు జాతీయ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న అమితాబ్ బచ్చన్ చేతులమీదుగా ఈ అవార్డును అందజేసింది.

## NTPCకి అపెక్స్ అవార్డులు

NTPC రామగుండం థర్మల్ కేంద్రంతోపాటు నిర్మాణంలో ఉన్న తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు రెండు అపెక్స్-2018 అవార్డులు లభించాయి. థర్మల్ పవర్ స్టేషన్ విభాగం టాప్ ప్లాటినం కేటగిరిలో NTPC రామగుండం అపెక్స్ ఇండియా ఎఫిషియెన్సీ అవార్డు - 2018, తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణ

## లారెస్ స్పోర్ట్స్ అవార్డులు

లారెస్ ప్రపంచ స్పోర్ట్స్ అవార్డుల్లో సెర్బియాకు చెందిన టెన్నిస్ క్రీడాకారుడు నోవాక్ జకోవిచ్, అమెరికాకు చెందిన జిమ్నాస్ట్ సియోన్ బైల్స్ ప్రతిష్టాత్మక అవార్డులను గెలుచుకున్నారు. మొనాకోలో జరిగిన కార్యక్రమంలో 2019 సంవత్సరానికిగాను ఈ అవార్డులను ప్రధానం చేశారు. నోవాక్ వరల్డ్ స్పోర్ట్స్ మెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సొంతం చేసుకున్నాడు

## టాగూర్ అవార్డుల ప్రధానోత్సవం

టాగూర్ అవార్డ్ ఫర్ కల్చరల్ హార్మోనీ పేరిట ఇచ్చే అవార్డుల ప్రధానోత్సవం న్యూఢిల్లీలో జరిగింది. 2014 సం||నికి సిఫుజిత్ సింగ్, 2015 సం||నికి ఛాయనైత్, 2016 సం||నికి రామ్ వాల్జీ సుతార్‌లు ఎంపికయ్యారు. ఈ అవార్డు కింద కోటి రూపాయల నగదు బహుమతి అందజేసారు.

## రాజ మోహన్‌కు చందూర్ జగతి పురస్కారం

ప్రముఖ పాత్రికేయుడు, ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఏషియన్ స్టడీస్, సింగపూర్ డైరెక్టర్ చిలంకూరి రాజమోహన్‌కు N.R.చందూర్ జగతి పురస్కారం - 2019 లభించింది. ఈ పురస్కారాన్ని చెన్నైలో అందజేశారు.

## GHMCకి స్వచ్ఛత ఎక్సలెన్సీ అవార్డు

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ (GHMC)కి స్వచ్ఛ ఎక్సలెన్సీ అవార్డు లభించింది. ఘన వ్యర్థాల నిర్వహణకు ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నందుకు పారిశుద్ధ్య నిర్వహణలో మెరుగైన కృషి చేస్తూ స్వచ్ఛ ఆటో టిప్పర్లను ప్రవేశపెట్టినందుకు GHMCకి ఈ అవార్డు దక్కింది.

## సింగరేణికి ఇండియాస్ బెస్ట్ కంపెనీ అవార్డు

అమెరికాకు చెందిన ప్రముఖ బహుళజాతి వాణిజ్య వ్యాపార సంప్రదింపుల సంస్థ అయిన బెర్క్‌ఫెర్ మీడియా ప్రైయివేట్ లిమిటెడ్ ఇచ్చే ఇండియన్ బెస్ట్ కంపెనీ - 2018 అవార్డుకు సింగరేణి కాలరీస్ కంపెనీ ఎంపికయింది. ప్రతి సం|| దేశంలోని కంపెనీల పనితీరును వృద్ధిని స్వచ్ఛందంగా అధ్యయనం చేసి అత్యుత్తమ కంపెనీని ఇండియన్ బెస్ట్ కంపెనీగా బెర్క్‌ఫెర్ సంస్థను ఎంపిక చేసింది.

## మెప్మా సంఘానికి స్వచ్ఛతా పురస్కారం

విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపాలిటీలో మెప్మా సంగం సోనియా ఏరియా లెవల్ సమాఖ్యకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఇచ్చే స్వచ్ఛతా ఎక్సలెన్స్ అవార్డు దక్కింది. 2018 - 19కి గాను స్వచ్ఛత పనుల్లో కనబర్చిన పనితీరుకు ప్రధమ బహుమతి లభించింది.

## ఎంటర్‌ప్రెన్యూయర్ ఆఫ్ ఇయర్ 2018

సిద్ధార్థ లాల్ 2018 సంవత్సరానికి ఎంటర్ ప్రెన్యూయర్ ఆఫ్ ఇయర్‌గా ఎన్నికయినారు. ఈయన ప్రస్తుతం ఇచ్చర్ మోటర్స్ M.Dగా మరియు CEOగా పనిచేస్తున్నారు.

## దీపా మెహతాకు లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డు

ఇండియా-కెనడియన్ ఫిలిం మేకర్ దీపా మెహతాకు లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. ఈ అవార్డును అకాడమీ ఆఫ్ కెనడియన్ సినిమా మరియు టెలివిజన్ అందజేసింది.

## గడ్కారీకి NCAP అవార్డు

కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీకి గ్లోబల్ NCAP అవార్డు దక్కింది. ఎన్‌సీఏపీ సంస్థ ఛైర్మన్ మ్యాక్స్ మోస్లే ఈ అవార్డును ప్రధానం చేశారు. దేశంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించి, రోడ్డు భద్రత ప్రమాణాలు పెంచడంలో చేసిన కృషికి గాను మంత్రికి ఈ అవార్డు దక్కింది.

## లైఫ్‌టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డు

2019 సం||కి గాను రఘుపతి సింఘానియాకు లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డు దక్కింది. ఉదయ్‌పూర్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఈ అవార్డును అందించింది. రఘుపతి సింఘానియా నాయకత్వ లక్షణాలు, ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందించారు.

## సంజయ్ సుబ్రమణ్యంకు డాన్ డేవిడ్ అవార్డు

ప్రముఖ చరిత్రకారుడు సంజయ్ సుబ్రమణ్యంకు డాన్ డేవిడ్ అవార్డు లభించింది. ఈ అవార్డును ఫిబ్రవరిలో ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్ విశ్వవిద్యాలయం ప్రకటించింది. మాక్రో హిస్టరీ (పూర్వ కాలంలో ప్రపంచంలోని వేర్వేరు వారధిలపై అధ్యయనం చేయడం)లో చేసిన విశేష పరిశోధనకుగాను ఆయనకు ఈ అవార్డు దక్కింది.

## రాజస్థాన్ రాయల్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా షేన్

2019 ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL) టీ20 టోర్నమెంట్‌లో పాల్గొనే రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ఆస్ట్రేలియా ఆటగాడు షేన్ వార్న్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నాడు. వార్న్ సారధ్యంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు 2008 సం|| IPL ఛాంపియన్‌గా నిలిచింది.

## 76వ గోల్డెన్ గ్లోబ్స్ అవార్డులు - 2018

76వ గోల్డెన్ గ్లోబ్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం అమెరికాలోని కాలిఫోర్నియాలోని బెవర్లీహిల్స్‌లో జరిగింది. ప్రపంచ దేశాల నుంచి పోటీపడిన పలు సినిమాల్లోంచి ఉత్తమ చిత్రాలను ఎంపికచేసి పురస్కారాలను అందజేశారు. ఉత్తమ చిత్రం డ్రామా-బొహెమియన్ రాప్సోడీ, ఉత్తమ చిత్రం(మ్యూజికల్ ఆర్ కామెడీ) - గ్రీన్‌బుక్, ఉత్తమ నటుడు (డ్రామా) - రమి మలెక్, ఉత్తమ నటుడు - క్రిస్టియాన్ బాలె.

## ఎర్రవల్లి గ్రామానికి జాతీయ స్వచ్ఛత అవార్డు

తెలంగాణలోని సిద్ధిపేట జిల్లాలోని ఎర్రవల్లి గ్రామానికి జాతీయ స్వచ్ఛత శక్తి అవార్డు లభించింది. ఎర్రవల్లిలో చేపట్టిన పరిశుభ్రత పనులతో ఈ గ్రామం జాతీయ స్వచ్ఛత శక్తి అవార్డు దక్కింది. ఈ గ్రామాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు దత్తత తీసుకున్నారు.

## పర్యావరణ పరిరక్షకులకు విప్రో పురస్కారాలు

పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న విద్యార్థులకు, స్వచ్ఛంద సంస్థలకు విప్రో ఎర్తేరియన్-2018 పేరిట బెంగళూరులో పురస్కారాలు అందించారు. వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన పోటీలు, మొక్కలు నాటి పరి రక్షించడం, చిత్రలేఖనం తదితర విభాగాల్లో విజేతలకు ఈ ప్రోత్సాహకాలు అందజేశారు.

## ఫ్రాన్స్ యొక్క అత్యుత్తమ పురస్కారం

Francois Laborde కు ఫ్రాన్స్ యొక్క అత్యుత్తమ పురస్కారం లభించింది. ఈయనకు అంగవైకల్య పిల్లలకు చేస్తున్న సేవకు ఈ అవార్ు లభించింది.

## క్రీడా శాస్త్రవేత్తల బృందానికి ISAE పురస్కారం

కేంద్రియ మెట్ట పంటల పరిశోధన సంస్థ (క్రీడా) శాస్త్రవేత్తల బృందానికి ఇండియన్ సొసైటీ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజనీర్స్ (ISAE) అత్యుత్తమ పురస్కారం - 2018 లభించింది. సాగుకు యోగ్యం కాని భూముల్లో సరికొత్త పంటలు పండించిన క్రీడాకు ఈ అవార్డు దక్కింది.

## సంగీత్ నాటక్ అకాడమీ పురస్కారాలు

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సంగీత్ నాటక్ అకాడమీ అవార్డులను ప్రధానం చేశారు. అయిదు రంగాల్లో ఈ పురస్కారాలను పొందిన 42 మంది కళాకారులకు రాష్ట్రపతి భవన్‌లో వాటిని అందజేశారు. కూచిపూడి నర్తకి దీపికా రెడ్డి కూడా పురస్కారం అందుకుంది.

## పద్మశ్రీ అవార్డును తిరస్కరించిన అరిబమ్‌శ్యామ్ శర్మ

పద్మశ్రీ అవార్డును అరిబమ్‌శ్యామ్ శర్మ తిరస్కరించారు. 2016 పౌరసత్వ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలకు ఇటీవల సంఘీభావంగా మణిపూర్‌కు చెందిన ప్రఖ్యాత సినీ దర్శకుడు అరిబమ్ శ్యామ్ శర్మ పద్మశ్రీ అవార్డును తిరస్కరించారు.

## విరాట్ కోహ్లీకి మూడు ICC అవార్డులు

భారత క్రికెట్ జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లీకి మూడు ICC అవార్డులు లభించాయి. అంతర్జాతీయ క్రికెట్ మండలి వార్షిక పురస్కారాలు ప్రకటించింది. కోహ్లీని ICC క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ వరుసగా రెండో ఏడాది వరించింది.

# జనవరి - 2019

## కృష్ణారావుకు కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద అవార్డు

సీనియర్ పాత్రికేయుడు, ఆంధ్రజ్యోతి అసోసియేట్ ఎడిటర్ కవి అప్పరసు కృష్ణారావు ప్రతిష్టాత్మక కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద అవార్డుకు ఎంపికయ్యారు. జమ్ముకాశ్మీర్‌కు చెందిన ప్రముఖ డోగ్రీ కవయిత్రి పద్మశ్రీ సచ్‌దేవ్ రాసిన కవితలను “గుప్పెడు సుర్యుడు మరికొన్ని కవితలు” పేరిట తెలుగులోకి అనువదించినందుకుగాను ఈయన ఈ పురస్కారానికి ఎంపికయ్యారు.

## SP గంగూలికి మెక్సికో అత్యున్నత పౌర పురస్కారం

భారతీయ విద్యావేత్త శ్యామ్ ప్రసాద్ గంగూలీకి మెక్సికో ప్రభుత్వం ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం ఆర్డర్ ఆఫ్ మెక్సికానా డెల్ ఆగ్విలా అజ్‌టెకా అవార్డుతో సత్కరించింది. మెక్సికో - ఇండియా సాంస్కృతిక ప్రచారానికి విశేష కృషి చేసినందుకు గంగూలీకి ఈ బహుమతి ప్రధానం చేశారు.

## గ్లోబల్ ఇండియన్ ఇన్‌స్పిరేషనల్ బ్రాండ్‌గా నారాయణ

ప్రతిష్టాత్మకమైన వరల్డ్ కన్సల్టింగ్ రీసెర్చ్ కార్పొరేషన్ అవార్డును నారాయణ విద్యాసంస్థ గెలుచుకుంది. 2018-19 సంవత్సరానికి గాను గ్లోబల్ ఇండియన్ ఇన్‌స్ప్రిరేషనల్ బ్రాండ్‌గా ఎంపికయినట్లు నారాయణ విద్యాసంస్థలు ఓ ప్రకటనలో తెలిపాయి.

## మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు పివీ పురస్కారం

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌కు మాజీ ప్రధాని దివంగత నేత పివీ నరసింహారావు పేరిట అందించే తొలి జీవన సాఫల్య పురస్కారం లభించింది. ఢిల్లీలోని తీన్ మూర్తి భవన్‌లో ఈ అవార్డును అందజేశారు.

## పద్మశ్రీని తిరస్కరించిన గీతా మెహత

భారత ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ పురస్కారాన్ని ఒడిశాకు చెందిన ప్రఖ్యాత రచయిత్రి గీతామెహతా తిరస్కరించారు. బిజుబాయి కుమార్తె ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సోదరి అయిన గీత పేరు పొందిన సాహితీవేత్త ఎన్నో పుస్తకాలు రచించారు. ఎన్నికలు సమీపించిన తరుణంలో తాను ఈ పురస్కారాన్ని స్వీకరిస్తే అపోహలకు దారితీస్తుందని. అందుకే దాన్ని తిరస్కరించినట్లు ఆమె ప్రకటించారు.

## 2019 సంవత్సరానికి భారతరత్నా పురస్కారాలు

దేశంలో అత్యున్నత పౌర పురస్కారాలైన భారత రత్న పురస్కారాల్ని 2019 సంవత్సరానికి ముగ్గురికి అందజేశారు. వారు మాజీ రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ, భారతీయ జనసంఘనేత నానాజీ దేశముఖ్, గాయకుడు భూపేష్ హజరికాలకు భారతరత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నానాజీ, హజరికాలకు మరణానంతరం పురస్కారానికి అందజేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. నాలుగు సంవత్సరాల విరామం తరువాత వీటిని క్రటించారు. 2015 సంవత్సరంలో మోదీ ప్రభుత్వం మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయీ బనారస్ హిందూ విశ్వవిద్యాలయం వ్యవస్థాపకులు మదన్‌మోహన్ లవీయలకు ఈ పురస్కారాన్ని ప్రధానం చేసింది. ఇప్పటివరకు భారతరత్న పొందిన వారి సంఖ్య 48.

## పద్మ పురస్కారాలు - 2019

2019 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం పద్మపురస్కారాలను ప్రకటించింది. ఈ పురస్కారాలను 11 మంది విదేశీయులతో సహా 112 మందికి ప్రకటించారు. ఇందులో నలుగురికి పద్మవిభూషణ్, 14 మందికి పద్మభూషణ్, 94 మందికి పద్మశ్రీ పురస్కాలకు ఎంపిక చేసింది. వారు యెమెన్ నుంచి భారతీయులతో పాటు, వివిధ దేశాల వారిని రక్షించడంలో కీలకపాత్ర పోషించిన డిజి బౌలు అధ్యక్షుడు ఇస్మాయిల్ బయర్‌గుయెల్లె, ఛత్తీసఈగాడఈకు చెందిన జానపద గాయని తిజన్‌బాయి. మహారాష్ట్రకు చెందిన యల్ & టి ఛైర్మన్ ఎఎం నాయక్ మహారాష్ట్రకు చెందిన రంగస్థల కళాకారుడు బల్వంత్ యురేశ్వర్ పురందరులకు పద్మవిభూషణ్ పురస్కారాలు ప్రకటించింది.

## జీవన్ రక్షపురస్కారాలు

ప్రాణాలకు తెగించి ప్రాణాపాయంలో ఉన్నవారి ప్రాణాలు రక్షించిన 48 మంది మానవతా మూర్తులకు ప్రభుత్వం జీవన రక్ష పురస్కారాలు ప్రకటించింది. ఇందులో ఎనిమిదిమందికి మరణానంతరం ఈ పురస్కారాలు లభించాయి. సర్వోత్తమ జీవన రక్ష, ఉత్తమ జీవన్‌రక్ష, జీవన్ రక్ష పతాక అంటూ ప్రకటించారు.

## అశోకచక్ర, కీర్తి చక్ర అవార్డులు

అశోక చక్ర, అవార్డును అమరసైనికుడు లాన్స్ నాయకనజీర్ అహ్మద్ వాలీ ఎంపీ అయినారు. ఈ అవార్డును ఆయన సతీమణి మహజబీన్ రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొంటారు. కీర్తి చక్ర అవార్డులను యెజర్ తుషార్ గౌబా, సవార్ విజయ్‌కుమార్ (మరణానంతరం) అందజేశారు.

## హున్సేన్‌షా స్మారక పురస్కారం

ప్రముఖ సిని గేయ రచయిత కానుకుంట్ల చంద్రబోస్ హున్సేన్ షా స్మారక పురస్కారం లభించింది. ఉమర్ అలీషా సాహితీ సమితి ఆధ్వర్యంలో ఉమర్ అలీషా 74వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబోస్‌కు ఈ పురస్కారాన్ని అందించారు.

## సరస్వతి సమ్మన్ అవార్డు 2017

2017 సంవత్సరానికి గుజరాత్ కవి Sitanshu Yashashchandra కు సరస్వతి సమ్మన్ అవార్డు లభించింది. ఈ అవార్డును బిర్లా పౌండేషన్ అందజేస్తుంది.ఈయనకు 2006 సం// పద్మశ్రీ అవార్డు లభించింది.

## మీడియా పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా పాల్

మీడియా రంగానికి చెందిన డాక్టర్ H.S Palను APS మీడియా కార్పోరేషన్ తాజాగా మీడియా పర్సన్ ఆఫ్ ది ఇయర్- 2018 అవార్డుతో సత్కరించింది. ఢిల్లీలోని రష్యా రాయభార కార్యాలయంలో జరిగిన కంట్రీవైడ్ మీడియా ఇంపాక్ట్ అవార్డు కార్యక్రమంలో పాల్‌కు ఈ అవార్డును అందజేస్తారు.

## చానో పురస్కారం

ప్రముఖ రచయిత జర్నలిస్టు వేంపల్లి షరీఫ్‌కు చాగంటి సోమయాజులు (చానో) స్ఫూర్తి పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని విజయనగరంలో అందజేస్తారు.

## బాల పురస్కార్

ప్రియమ్ తా టెడ్ డాక్టర్ శ్రీధర్ రెడ్డికి రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ లభించింది. ఈ పురస్కార్‌ను 2019 సం// రానికి విభిన్న రంగాల్లో ప్రతిభ చూపిన బాలలు, బాలల సంక్షేమానికి పాటు పడుతున్న వ్యక్తులు/ సంస్థలకు ఈ పురస్కారాన్ని అందజేస్తారు.

## జీనోమ్ వ్యాలీ ఎక్స్‌లెన్స్ అవార్డులు

కెన్సర్ వ్యాధిపై విశేష పరిశోధనలు చేసిన డాక్టర్ డాన్ క్లీస్ ల్యాండ్, ప్రజారోగ్య విభాగంలో సేవలు అందించిన డాక్టర్ సౌమ్య స్వామినాధన్‌లను జీనోమ్ వ్యాలీ ఎక్స్‌లెన్స్ అవార్డుకు ఎంపిక చేసినారు. బయో ఏషియా - 2019 సదస్సు పురస్కారించుకోని ఈ అవార్డులను బయోఏషియా నిర్వహకులు ప్రకటించారు.

## ECILకు PSU అవార్డు

ప్రపంచ దేశాలకు ధీటుగా ఎలక్ట్రానిక్స్ రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ (ECIL) సంస్థకు PSU అవార్డు వరించింది. దేశ వ్యాప్తంగా ఎలక్ట్రానిక్స్ పరికారల తయారీ, సంస్థల పరిశోధనలు, పరికారలు, ఉత్పత్తి, సేవలు, ఎలక్ట్రానిక్స్ రంగంలో విప్లవత్మక మార్పులు తీసుకురావడం వలన ఈ అవార్డు వచ్చింది.

## ఇండియా రబ్బర్ EXPO - 2019

కేంద్ర కామర్స్ మరియు పరిశ్రమల శాఖ మంత్రి సురేష్ ప్రభు ఇండియా Expo - 2019 ముంబాయిలో ప్రారంభించారు. భారతదేశంలో త్వరలో రబ్బర్ పోలసిని ప్రవేశపెడుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇండియాలో జరిగే EXPO ఆసియాలో అతిపెద్ద EXPO.

## అక్షయపాత్ర సులభ్ లకు గాంధీ శాంతి బహుమతి

అక్షయపాత్ర పౌండేషన్, సులబ్ ఇంటర్నేషనల్ సంస్థలకు సంయుక్తంగా గాంధీ శాంతి బహుమతి 2016 సం// రానికి లభించింది. వీటితో పాటు కన్యకుమారిలోని వివేకనంద కేంద్ర (2015), ఏకల్ అభియన్ ట్రస్ట్ (2017), యోహి ససకావా (2018) సం// ఈ పురస్కారాలు అందినవి. ఈ విజేతలను కేంద్ర సాంస్కృతిక శాఖ వెల్లడించింది. వీరిని ప్రధానమోదీ, సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి గొగొయి, స్పీకర్ మహజన్, అద్వానీలతో కూడిన బృందం విజేతలను ప్రకటించింది. ఈ పురస్కారం కింద కోటి రూపాయల నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపికను ప్రభుత్వం అందిస్తుంది.

## ఫిలిప్ కోట్లర్ అవార్డు అందుకున్న మోదీ

ప్రధాని నరేంద్ర మోదీకి ఫిలిప్ కోట్లర్ అవార్డును అందజేశారు. ప్రజలు, లాభం, ప్రపంచం కోసం కృషి చేసిన ఒకదేశ నాయకుడికి ప్రతియేటా ఈ అవార్డును అందజేస్తారు. దేశం కోసం తిరుగులేని నాయకత్వాన్ని అందించినందుకుగాను మోదీకి ఈ అవార్డును అందజేశారు.

## సుశీల దేవి లిటరేచర్ అవార్డు

నమీత గోఖలేకు సుశీల దేవి లిటరేచర్ అవార్డు దక్కింది. ఆమె రాసిన 'Things to Leave Behind' నవలకు ఈ అవార్డు దక్కింది. ఈ అవార్డును భూపాల్ లిటరేచర్ అండ్ ఆర్ట్ ఫెస్టివల్ ప్రధానం చేసింది.

## GMR విమానాశ్రయానికి CSR అవార్డు

GMR హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్‌కు కార్పోరేట్ సామాజిక బాధ్యత (CSR) అవార్డు లభించింది. ఈ అవార్డును ముంబైలో అందజేస్తారు.

## కొండిమల్లా రెడ్డికి సాహిత్య పురస్కారం

అలిశెట్టి ప్రభాకర్ జయంతి సందర్భంగా తెలంగాణ రచయితల సంఘం అధ్వర్యంలో రాష్ట్రసాయి సాహిత్య పురస్కారం కొండిమల్లారెడ్డికి లభించింది. ఈ విషయాన్ని రాష్ట్ర సాహిత్య అకాడమీ తెలియజేసింది.

## పోలవరం ప్రాజెక్టుకు CBIP అవార్డు

ఆంధ్రప్రదేశ్ నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్ (CBIP) అవార్డు లభించింది. భారీ నీటి పారుదల ప్రాజెక్టు అయిన పోలవరంను అత్యుత్తమ ప్రమాణాలతో నిర్మిస్తున్నందుకు ఈ అవార్డు దక్కింది.

## తెలంగాణ నీటి పారుదల శాఖకు CBIP అవార్డు

తెలంగాణ రాష్ట్ర చిన్న నీటి పారుదల శాఖకు ప్రతిష్ఠాత్మక సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్ పురస్కారం లభించింది. ఈ అవార్డును CBIP 91వ వార్షికోత్సవం అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో అందజేశారు.

## జియో ఫోన్‌కు నిక్కీ అవార్డు

ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయెన్స్ జియో ఆవిష్కరించిన చౌక ఫీచర్ ఫోన్ జియో ఫోన్‌కు ప్రతిష్టాత్మక అవార్డు నిక్కీ సుపీరియర్ ప్రాడక్ట్స్ అండ్ సర్వీసెస్ అవార్డు - 2018 లభించింది. జపాన్ పబ్లిషింగ్ సంస్థ అయిన నిక్కీ తన వెబ్‌సైట్‌లో ప్రశంసించింది.

## AP ట్రాన్స్‌కోకు CBIP అవార్డు

విద్యుత్ నిర్వహణలో విశేష కృషి చేసిన వారికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్, పవర్ (CBIP) ఏటా ఇచ్చే ఎక్స్‌లెన్స్ అవార్డు ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌మిషన్ కార్పోరేషన్‌కు దక్కింది. ఈ అవార్డును కేంద్ర విద్యుత్ మంత్రి అందజేస్తారు.

## కుమార్‌కు National Geospatial Award

IIT (రూర్కీ) ప్రొఫెసర్ జయంత్ కుమార్ ఘోష్‌కు సివిల్ ఇంజనీరింగ్‌లో 2017 సంవత్సరానికిగాను National Geospatial Award లభించింది. ఈ అవార్డు లైఫ్‌టైమ్ ఎఛీవ్‌మెంట్ అవార్డు అంటారు.

## టయోటా కిర్లోస్కర్‌కు CSR అవార్డు

కార్పోరేట్ సోషల్ రెస్పాన్సివిటీలో అత్యుత్తమంగా ఉన్నందున టయోటా కిర్లోస్కర్ మోటార్‌కు ఫోర్‌వీలర్ విభాగంలో CSR అవార్డు లభించింది. ఈ అవార్డును ముంబైలో అందజేస్తారు.

## క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ - 2018

భారత మహిళల స్టార్ ఓపెనర్ స్మృతి మంధానకు అరుదైన గౌరవం దక్కింది. 2018 సం// రానికి క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపిక అయినట్లు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ICC) ప్రకటించింది. 2007 సం// లో ఇదే అవార్డు జూలాన్ గోస్వామికి లభించింది.

# డిసెంబరు - 2018

## సెంద్రియ సాగులో APకి పురస్కారం

సెంద్రియ వ్యవసాయ విధానంలో ఆంధ్రప్రదేశ్ ఉద్యానవన శాఖకు జైవిక ఇండియా పురస్కారం దక్కింది. దక్షిణ భారతదేశం నుండి 2018 సం// రానికి ఆంధ్రప్రదేశ్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డు కింద రూ 25,000 నగదు జ్ఞాపికను అందించారు.

## ఛాంపియన్స్ ఆఫ్ చెంజ్ అవార్డు

వైద్య, ఆరోగ్య సామాజిక రంగాల్లో అందిస్తున్న సేవలకు గాను పల్సస్ CEO, MD డాక్టర్ గేదేల శ్రీను బాబుకి ఛాంపియన్స్ ఆఫ్ చెంజ్ అవార్డు దక్కింది. న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఈ అవార్డును ప్రధానం చేశారు.

## మహ్మమ్మద్ రఫీ అవార్డు

సంగీతానికి సంభందించి మహ్మమ్మద్ రఫీ అవార్డును లక్ష్మికాంత్ శాంతరామ్ కుడల్కర్, ఉషా తిమూతికి లభించింది. అవార్డుతో పాటు లక్ష రూపాయల నగదు బహుమతి అందజేస్తారు.

## పద్మ తరహాలో జాతీయ ఏకతా పురస్కారాలు

పద్మ అవార్డుల తరహాలో కొత్తగా జాతీయ ఏకతా పురస్కారాలు అందించనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. జాతీయ ఏకతకు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి నుంచి స్ఫూర్తి పొందేలా ఏడాదికోసారి ఈ అవార్డులను ప్రధానం చేయనున్నారు.

## చా. సో. స్ఫూర్తి పురస్కారం

కథరచయిత జర్నలిస్టు షెక్ మహ్మమ్మద్ షరీఫ్‌కు చా.సో. స్ఫూర్తి పురస్కారం అందజేయనున్నట్లు ట్రస్టు వ్యవస్థాపకులు తెలిపారు. చా.సో. 104వ జయంతిని పురస్కరించుకోని షరీఫ్‌కు ఈ పురస్కారం అందజేశారు.

## ఎల్టర్ ఆఫ్ ది అర్డర్ ఆఫ్ ది గోల్డెన్ హార్టు

అంతర్జాతీయ పారిశ్రామిక వేత్త సాంబశివరావుకు కెన్యా దేశపు ప్రతిష్టాత్మక ఇజి హెచ్ ఎల్టర్ ఆఫ్ ది అర్డర్ ఆఫ్ ది గోల్డెన్ హార్టు అవార్డు దక్కింది. ఎషియాలోనే మొట్టమెదటి సారిగా ఈ అవార్డును సాంబశివరావు దక్కించుకున్నారు.

## శోభన్‌బాబు పురస్కారం

ప్రముఖ నటుడు కృష్ణం రాజుకి ప్రతిష్ఠాత్మకమైన శోభన్‌బాబు జీవన సాఫల్య పురస్కారం లభించింది. అఖిల బారత శోభన్‌బాబు సమితి ఈ విషయాన్ని తెలియజేసింది. అదేవిధంగా ఎవర్‌గ్రీన్ పురస్కారాన్ని రాఘువేంద్రరావు, బాలసుబ్రహ్మణ్యం, అశ్వనీదత్, బ్రహ్మానందంకు అందజేశారు.

## ఆంధ్రప్రదేశ్‌కు 9 స్కోచ్ పురస్కారాలు

పౌర, సేవల అభివృద్ధి, వినూత్న పథకాల అమలు ప్రభుత్వ విభాగాల్లో సంస్కరణలు అమలు అంశాల ప్రాతిపదికన అందించే స్కోచ్ పురస్కారాల్లో ఆంధ్రప్రదేశ్‌కు 9 వచ్చాయి. పెట్టుబడుల ప్రోత్సాహం, సౌకర్యాల కల్పన విభాగంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి మండలికి అవార్డు దక్కింది.

## 40 మందికి ప్రధాని శ్రమ అవార్డులు

ప్రభుత్వం, ప్రయివేట్ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన కార్మికులకు ఏటా ఇచ్చే ప్రధాన మంత్రి శ్రమ అవార్డులను కేంద్ర కార్మికశాఖ ప్రకటించింది. 2017 సంవత్సరానికి ఈ అవార్డులను 40 మందికి అందజేస్తున్నట్లు ప్రకటించారు. శ్రమ రత్న అవార్డుకు ఒక్క నామినేషన్ కూడా రాలేదని తెలిపింది. శ్రమ భూషణ్‌కు ముగ్గురిని, శ్రమవీర్ / శ్రమదేవి అవార్డులకు 16 మందిని ఎంపిక చేసినట్లు వెల్లడించింది. అన్నింటితో 40 మంది ఈ అవార్డులను అందజేశారు.

## పాకిస్థాన్ మహిళకు UNO పురస్కారం

పాకిస్తాన్ మానవహక్కుల ఉద్యమకారిణి అస్మా జహంగీర్‌కు మరణానంతరం UNO మానవ హక్కుల పురస్కారం 2018 లభించింది. న్యూయార్క్‌లోని UNO ప్రధాన కార్యాలయంలో అస్మా కుమర్తె యునైజ్ జహంగీర్‌కు UNO సాధారణ సభ అధ్యాక్షులు మారా ఫెర్నాండా ఈ అవార్డును అందజేశారు.

## CRI పంప్స్‌కు కేంద్ర ప్రభుత్వ అవార్డు

CRI పంప్స్‌కు కేంద్ర విద్యుత్ మంతిత్వశాఖ నుండి నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు 2018 లభించింది. ఈ అవార్డును స్పీకర్ సుమిత్రా మహాజన్ అందజేశారు.

## మలాలాకు అవార్డు

మానవ విలువల పెంపుదలకు కృషి చేసినందుకు 2018 సం// రానికి గాను గ్లెట్స్ మ్యాస్ అవార్డు మలాలా యుసఫ్ జాయ్‌కు లభించింది. ఈ అవార్డును హార్వర్డ్ యునివర్సిటి అందిస్తుంది.

## డాల్ఫిన్ హోటల్స్‌కు హైజీన్ అవార్డు

డాల్ఫిన్ హోటల్స్‌కు హైజీన్ రెటింగ్ అవార్డు దక్కింది. ఫూడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ అధారిటి ఆఫ్ ఇండియా అధ్వర్యంలో ఢిల్లీలో ద ఈట్ రైట్ మెళాను నిర్వహించారు. దేశ వ్యాప్తంగా మంచి నాణ్యత ప్రమాణాలు పాటించే హోటల్స్‌కి ఈ అవార్డు అందజేస్తారు.

## వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ ఆఫ్ ద ఇయర్

పంజాబ్‌లోని కపుర్తలాకు చెందిన అర్షదీప్‌సింగ్‌కు 2018 సం// రానికి గాను వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ పురస్కారం లభించింది. లండన్‌లోని ప్రఖ్యాత నేచురల్ హిస్టరీ మ్యూజియం ఈ పోటీలను ప్రతి సం// నిర్వహిస్తుంది. ఈ అవార్డు పోందిన వారిలో అర్షదీప్‌సింగ్ చిన్న వయస్సు కలిగినవారు.

## జార్ఖండ్‌కు కృషి కర్మాన్ అవార్డు

జార్ఖండ్ రాష్ట్రం కృషి కర్మాన్ అవార్డుకు ఎంపికయింది. ఈ అవార్డును రైస్ కేటగిరిలో కేంద్ర వ్యవసాయ శాఖ ప్రధానం చేసింది. 2019 ఫిబ్రవరి నెలలో అందజేస్తారు. అవార్డుతోపాటు 2 కోట్ల రూపాయల నగదు బహుమతి కూడా ఇస్తారు.

## జాతీయ ఇంధన పురస్కారం

అంధ్రప్రదేశ్ ఇంధన సంరక్షణ మిషన్ (APSE CM)కు 2018 సం// రానికి జాతీయ ఇంధన సంరక్షణ దినం సందర్భంగా ఇంధణ సామర్థ్య సంస్థ ఆధ్వర్యంలోకి జాతీయ ఇంధన పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని ఢిల్లీలో అందజేశారు. వరుసగా నాలుగో సం//రం ఈ అవార్డు దక్కింది.

## అమితవ్ ఘోష్‌కు జ్ఞానపీఠ్

భారత సాహిత్య రంగంలో అత్యున్నతమైన 54వ జ్ఞాన్ పీఠ్ పురస్కారం ప్రఖ్యాత ఆంగ్ల రచయిత అమితవ్ ఘోష్‌ను వరించింది. ఇప్పటికే పద్మశ్రీ సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. ఈయన తాజ్ నవల దిగ్రెట్ డి రెంజ్‌మెంట్ 2016 సం// విడుదల అయింది.

## గాంధీకి పిన్నమనేని పురస్కారం

ప్రముఖ ఫోరెన్సిక్ సైన్సు నిపుణుడు ట్రూత్ ల్యాబ్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ గాంధీ P.C కాజాకు 2018 సం// రానికి డాక్టర్ పిన్నమనేని శ్రీమతి సీతాదేవి ఫౌండేషన్ పురస్కారం అందేజేస్తున్నట్లు ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్ట్ తెలియ జేసింది.

## ఆరుగురు దౌత్యవేత్తలకు దివాళి అవార్డులు

ప్రపంచ శాంతి భద్రతల కోసం కృషి చేసిన ఆరుగురు ప్రముఖ రాయబారులను ద దివాళి - పవర్ ఆఫ్ వన్ అవార్డులు వరించాయి. వీటిని ప్రధానం చేసేందుకు UNOలోని భారత్ బెలారస్, జార్జియా దౌత్య బృందాలతో పాటు అమెరికా స్వచ్ఛంద సంస్థ దివాళి పౌండేషన్ ప్రత్యేక కార్యక్రమంను ఏర్పాటు చేసింది.

## శ్యామ్ సుందర్ బెస్రాకు సాహిత్య అకాడమీ అవార్డు

శ్యామ్ సుందర్ బెస్రాకు 2018 సంవత్సరానికి గాను సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ఈయన సంతాలీ భాషలో రాసిన మొరామ్ నవలకు ఈ అవార్డు లభించింది. ఈ నవలను సమాజంలో ఆర్థిక, రాజకీయ, సాంఘిక అంశాలను వివరిస్తు రాసినారు.

## బాసర ట్రిపుల్ ITకి అవార్డు

బాసర ట్రిపుల్ ITకి 13వ వరల్డ్ ఎడ్యుకేషన్ సమ్మిట్ - 2018 అవార్డు దక్కింది. ఈ అవార్డు భోదన విభాగంలో ట్రిపుల్ IT ఆర్జీయూకేటీ అధ్యాపకుల కృషికి గుర్తించిన సంస్థ ఈ అవార్డును అందజేసింది.

## సాహిత్య అకాడమి అవార్డు

S. రామకృష్ణన్ తమిళనాడు రచయితకి సాహిత్య అవార్డు - 2018 సం//రానికి లభించింది. సంచారం అనే నవల సంపుటికి ఈ అవార్డు లభించింది. తమిళనాడులో రైతుల సమస్యల గురించి ప్రధానంగా ప్రస్తావించారు.

## అమితాబ్‌కు సాయాజీరత్న

బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చాన్‌కు సాయాజీరావురత్న - 2019 అవార్డు లభించింది. బరోడా పాలకుడు సాయాజీరావు గై క్వాడ్ -111 పేరుతో ఈ అవార్డును 2013 సం// స్థాపించారు.

## కిప్‌చోగెకు ఉత్తమ అథ్లెట్ అవార్డు

కెన్యా క్రీడా కారుడు ఎల్యుద్ కిఫ్ చోగెకు ఉత్తమ అథ్లెట్ అవార్డు లభించింది. ఈ మేరకు అంతర్జాతీయ అథ్లెటిక్ సమాఖ్య ఈ అవార్డును అందజేసింది. అలాగే మహిళల విభాగంలో కొలంబియా హై జంప్ క్రీడాకారిణి కొథరిన్ ఐబర్గూన్ ఉత్తమ అథ్లెట్ పురస్కారం అందుకుంది.

## దివ్యాంగుల సంక్షేమ శాఖకు జాతీయ అవార్డు

తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ శాఖకు బెస్ట్ స్టేట్ ఇన్ ప్రయోటింగ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్ విత్ డిజెబిలిటీస్ అవార్డు లభించింది. డిసెంబరు 3వ తేదీన దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా అంధజేశారు.

## నరసింహారావుకు భారత్ వికాస్ అవార్డు

సైంటిస్టు నరసింహారావుకు భారత్ వికాస్ అవార్డు లభించింది. ఈ మేరకు ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డు ఇంటలెక్చువల్ సోషల్ రెస్పాన్స్ బిలిటిగ్ విభాగంలో దక్కింది.

## బ్యాలెన్ డీఓర్ అవార్డు విజేత మోడ్రిచ్

అర్జెంటీనా సాకర్ స్టార్ మెస్సీ పోర్చుగల్ ఫుట్ బాలర్ రోనాల్డో ఆధిపత్యానికి చెక్ పడింది. 2018 సం//రానికి సాకర్ బ్యాలన్ డీఓర్ అవార్డును క్రోయేషియా ఫుట్ బాలర్ లూకా మెడ్రిచ్ దక్కించుకున్నాడు.

## ఆసియా ఎన్విరాన్ మెంటల్ ఎన్ ఫోర్స్‌మెంట్ అవార్డు 2018

దేశాల సరిహద్దులో పర్యావరణ నేరాలను అదుపు చేసేందుకు కృషి చేస్తున్న వైల్డ్ లైఫ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో (WCCB) సంస్థకు ఆసియా ఎన్విరాన్‌మెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అవార్డు లభించింది.

## రాఖీ విత్ ఖాకీ కి గిన్నిస్ రికార్డు

చత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లా పోలీసులకు అరుదైన గౌరవం దక్కింది. 2018 సం//లో నిర్వహించిన "రాఖీ విత్ ఖాకీ" కార్యక్రమానికి గిన్నిస్ బుక్‌లో చోటు దక్కింది.

## ఆసియా పసిఫిక్ స్క్రీన్ అవార్డులు

ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్లో 12వ ఆసియా పసిఫిక్ స్క్రీన్ అవార్డుల ఫెస్టివల్ జరిగింది. ఈ అవార్డులలో నవాజుద్దీన్ మరియు నందితదాస్ పురస్కారాలు అందుకున్నారు.

## అభినవ్ బింద్రాకు బ్లూక్రాస్ పురస్కారం

ఒలింపిక్స్‌లో వ్యక్తిగత క్రీడల్లో స్వర్ణం సాధించిన ఏకైక భారతీయ షూటర్ అభినవ్ బింద్రాకు ISSF అత్యున్నత పురస్కారమైన "బ్లూక్రాస్" లభించింది. షూటింగ్ క్రీడకు బింద్రా చేసిన సేవలకుగాను అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ISSF) ఈ పురస్కారాన్ని ప్రధానం చేసింది.

## నవంబరు - 2018

## ప్రేమ్‌జీకి ఫ్రెంచ్ పౌర పురస్కారం

అజీమ్ ప్రేమ్‌జీని అత్యున్నత ఫ్రెంచ్ పౌర పురస్కారం నైట్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ హానర్ వరించింది. భారత్‌లో ఫ్రాన్స్ రాయబారిగా పని చేస్తున్న అలెగ్జాండర్ ఈ అవార్డును ప్రేమ్‌జీకి అందజేస్తారు.

## సయాజీ రత్న అవార్డు 2018

అబితాబ్ బచ్చన్‌కు సయాజీ రత్న అవార్డు లభించింది. ఈ అవార్డును 2013 సంవత్సరంలో బారోడా మేనేజ్‌మెంట్ అసోషియేషన్ ఏర్పాటు చేసింది. 2017 సంవత్సారానికి ఈ అవార్డును రతన్ టాటాకు అందజేశారు.

## ఇంధిరాగాంధీ శాంతి బహుమతి

సెంటర్ ఫర్ సైన్సు అండ్ ఎన్విరాన్ మెంట్ (CSE)కి 2018 సంవత్సరానికి గాను ఇంధిరాగాంధీ శాంతి బహుమతి లభించింది. CSEని 1980 సం// ఏర్పాటు చేశారు. ప్రస్తుతం CSEకి సునిత నారీన్ చైర్మన్‌గా ఉంటారు.

## రాజేంద్రకు జీవిత సాఫల్య పురస్కారం

ప్రముఖ సినీనటుడు రాజేంద్రప్రసాద్‌ను జీవిత సాపల్య పురస్కారంతో ఢీల్లీ తెలుగు అకాడమీ సత్కరించింది. నటుడు ఆలీకి ప్రతిభా భారతి పురస్కారాన్ని ప్రధానం చేసింది. DTA 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన వారికి ఈ పురస్కారాన్ని అందజేశారు.

## నందితా దాస్‌కు FIAPF అవార్డు

ఫిలింమేకర్ నందితా దాస్‌కు అంతర్జాతీయ ఫెడరేషన్ ఆఫ్ ఫిలిం ప్రొడ్యుసర్స్ అసోసియేషన్ అవార్డు లభించింది. 12వ ఆసియా పసిఫిక్ స్కీన్ అవార్డుల ప్రధానోత్సవంలో ఈ అవార్డును అందజేస్తారు.

## AP, తెలంగాణకు ఇండియా టుడే అవార్డు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు రాష్ట్రాలకు ఇండియా టుడే స్టేట్ ఆఫ్ ది స్టేట్స్ అవార్డు లభించింది. ఈ అవార్డును ఉపరాష్ట్రపతి అందజేశారు. AP పర్యాటకశాఖకు, తెలంగాణకు అత్యంత మెరుగైన పెద్ద రాష్ట్రం అవార్డును అందుకుంది.

## ప్రేమ్‌జీకి ఇండియా లీడర్ షిప్ అవార్డు

అజీత్ ప్రేమ్‌జీ పోర్బ్స ఇండియా లీడర్ షిప్ అవార్డు దక్కింది. అజీమ్ ప్రేమ్‌జీ విప్రో కంపెనీ చైర్మన్‌గా ఉన్నారు. భారత దేశంలో విప్రో 4వ అతిపెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీగా ఉంది.

## డాక్టర్ గున్న రాజేంద్రరెడ్డికి జాతీయ పురస్కారం

AP, తెలంగాణ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేంద్రరెడ్డికి క్యాపిటల్ ఫౌండేషన్ జాతీయ అవార్డు లభించింది. జస్టిస్ వి.ఆర్ కృష్ణ అయ్యర్ 104వ జయంతిని పురస్కరించుకోని న్యూఢిల్లీలో అందజేశారు.

## నరేంద్రనాధ్‌కు అంతర్జాతీయ పురస్కారం

అంతర్జాతీయ స్థాయిలో ఒంగోలు జాతీ పశుసంపద అభివృద్ధికి కృషి చేసినందుకుగాను ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ముళ్లపూడి నరేంద్రనాధ్‌కు బ్రెజిల్‌కు చెందిన జెబు కౌటిల్ బ్రీడర్స్ అసోషియేషన్ 2019 ABC 2 ప్రతిభా అవార్డు లభించింది.

## రామగుండం NTPCకి గ్రీన్ టెక్ అవార్డు

తెలంగాణలోని పెద్దపల్లి జిల్లాలో ఉన్న రామగుండం NTPC సంస్థకు అత్యన్నత గ్రీన్ టెక్ సేప్టి ప్లాటినం అవార్డు - 2018కి లభించింది. ఈ అవార్డును అస్సాంలో అందజేశారు.

## జయశంకర్ విశ్వవిద్యాలయ వీసికి జాతీయ పురస్కారం

జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కులపతి ప్రవీణ్ రావుకు విద్యా నాయకత్వ పురస్కారం లభించింది. బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో సంస్కరణలు తెచ్చినందుకు ఆయనకు అవార్డు దక్కింది.

## కార్టూనిస్ట్ నర్సింహాకు జాతీయ పురస్కారం

నవతెలంగాణ దినపత్రిక కార్టూన్ ఎడిటర్ పి.నర్సింహాకు నేషనల్ అవార్డ్ ఫర్ ఎక్స్‌లెన్స్ ఇన్ జర్నలిజం - 2018 పురస్కారం లభించింది. ఈ అవార్డును న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ అందజేశారు.

## కవయిత్రి జూపాక సుభద్రకు కాళోజీ అవార్డు

ప్రముఖ కవయిత్రి మట్టిపూలు వ్యవస్థాపకురాలు జూపాక సుభద్రకు ప్రజాకవి కాళోజీ అవార్డు లభించింది. ఈ అవార్డును డాక్టర్ అంపశయు నవీన్ ప్రధానం చేశారు.

## ఫిఫా బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్

ప్రతిష్టాత్మక ప్రపంచ పుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా) బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు క్రోయేషియా పుట్‌బాల్ ఆటగాడు లూకా మెడ్రిచ్ దక్కించుకున్నాడు. వ్యక్తిగత విభాగంలో అతడికి ఈ అవార్డు దక్కింది.

## రామగుండం NTPCకి స్వర్ణశక్తి అవార్డు

తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా రామగుండం సంస్థకు మూడు స్వర్ణశక్తి అవార్డులు దక్కించుకున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలియజేశారు. NTPC కార్పొరేట్ సెంటర్ న్యూఢిల్లీలో జరిగిన స్వర్ణశక్తి అవార్డులు ప్రధానోత్సవంలో రామగుండం NTPC ప్రాజెక్టుకు 2016 - 17, 2017 - 18 పురస్కారాలు ప్రకటించాయి.

## జర్నలిస్టు స్వాతికి ప్రెస్ ఫ్రీడమ్ అవార్డు

భారత్‌కి చెందిన పరిశోధనాత్మక ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ స్వాతి చతుర్వేదికి లండన్ ప్రెస్ ఫ్రీడమ్ అవార్డ్ ఫర్ కరేజ్ - 2018 లభించింది. ఈమేరకు లండన్‌లో జరిగిన రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ అనే సంస్థ ఈ అవార్డును ప్రధానం చేసింది.

## లద్దాక్‌లో భవంతి పునర్నిర్మాణానికి యునెస్కో పురస్కారం

లద్దాంక్‌లో పాక్షికంగా దెబ్బతిని దాదాపుగా శిధిలావస్థకు చేరుకున్న అద్భుతమైన ఓ పురాతన భవంతి పునరుద్ధరణకు చేపట్టిన పథకానికి ప్రతిష్ఠాత్మకమైన యునెస్కో ఆసియా పసిఫిక్ పురస్కారం లభించింది.

## నాన్ సెన్ అవార్డు

దక్షిణ సుడాన్‌కు చెందిన వైద్యుడు అటార్ అడాహకు ప్రతిష్ఠాత్మక UN రెఫ్యూజీ ఏజెన్సీ నాన్ సెన్ అవార్డు దక్కింది. అటార్ దక్షిణ సుడాన్‌లోని బున్జ్ పట్టణంలో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేని ఆసుపత్రిలో 1,44,000 మందికి పైగా బ్లూనైల్ రాష్ట్రం నుంచి వచ్చే శరణార్థులకు సేవలందిస్తున్నారు.

## అమెరికా మార్కోనీ సొసైటీ అవార్డు

భారత్‌కి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులకు అమెరికా ప్రతిష్ఠాత్మక మార్కోనీ సొసైటీ అవార్డు లభించింది. స్మార్ట్ ఫోన్ తీసిన ఫోటోలను విశ్లేషించడం ద్వారా పరిసర ప్రాంతాల్లోని గాలి నాణ్యతను అంచనా వేసే వినూత్న యాప్‌ను రూపొందించినందుకుగాను వీరికి ఈ అవార్డు దక్కింది. ఢిల్లీలోని భైరవి విద్యాపీఠ్ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన తన్మయ్ శ్రీవాస్తవ, కనిష్క జీత్, ప్రేరణ ఖన్నాల విద్యార్థుల బృందం ఈ యాప్‌ను రూపొందించింది.

## రామ్ మోహన్ రాయ్ అవార్డు

పాత్రికేయ రంగంలో విశేష సేవలు అందించినందుకు గాను హిందూ గ్రూప్ చైర్మన్ ఎన్. రామ్‌కు ప్రతిష్ఠాత్మక రాజా రామ్ మోహన్ రాయ్ అవార్డును ఇస్తున్నట్లు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ అవార్డును జాతీయ పత్రికా దినోత్సవం (నవంబరు 16)న అందజేస్తారు.

## లింగారెడ్డికి సినారె అవార్డు

ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ బహాదూర్ లింగారెడ్డికి డాక్టర్ సి.నారాయణ రెడ్డి కల్చరల్ అవార్డు అందుకున్నారు. ధాత్రి కళాంజలి అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నారు.

## కామిశెట్టి జాతీయ పురస్కారం

కామిశెట్టి జాతీయ పురస్కారం 2018కి గాను డాక్టర్ S.రఘు సమన్వయ విమర్శ వ్యాస సంపుటి ఎంపికైంది. ఈయనకు జ్ఞాపికతో పాటు 10,116 రూ నగదు అందజేశారు.

## "హాల్ ఆఫ్ ఫేమ్"లో ద్రవిడ్

మాజీ కెప్టెన్ మిస్టర్ డిపెండబుల్ రాహుల్ ద్రవిడ్‌కు ICC "హాల్ ఆఫ్ ఫేమ్"లో చోటు దక్కింది. కేరళలో తిరువనంతపురంలో 2018 నవంబరు 1 నిర్వహించిన కార్యక్రమంలో భారత క్రికెటర్ సునీల్ గావాస్కర్ ఇందుకు సంభందించిన జ్ఞాపికను ద్రవిడ్ (కర్ణాటక)కు అందుజేశారు.

## శాంతి నారాయణకు నూతలపాటి పురస్కారం

అనంతపురంకి చెందిన ప్రఖ్యాత నవల కథా రచయిత డాక్టర్ శాంతినారాయణకు నూతలపాటి సాహితీ పురస్కారం దక్కింది. శాంతి నారాయణ రచించిన "బతుకు బంతి" కథా సంపుటికి ఈ అవార్డు దక్కింది.

## ECILకు ఎల్సినా అవార్డు

2017 - 18సం// రాని ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రతిష్ఠాత్మక ఎల్సినా అవార్డును ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ దక్కించుకుంది. 2018 సం లో ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఈ అవార్డును అందజేస్తారు

## అక్టోబరు - 2018

### M.S.స్వామినాథన్‌కు అగ్రికల్చర్ ప్రైజ్

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త M.S.స్వామినాథన్‌కు ICFA (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) అగ్రికల్చర్ ప్రైజ్ లభించింది. న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఈ అవార్డును ప్రధానం చేశారు.

### ట్రాన్స్‌కోకు గోల్డెన్ పీకాక్ పురస్కారం

AP ట్రాన్స్‌కోకు ప్రతిష్ఠాత్మక గోల్డెన్ పీకాక్ పురస్కారం లభించింది. కార్పోరేట్ గవర్నెన్స్, సుస్థిరతపై లండన్‌లో నిర్వహించిన 18వ అంతర్జాతీయ సదస్సులో ఈ పురస్కారాన్ని అందజేశారు.

### భారత్‌కు CAPAM అవార్డు 2018

కామన్వెల్త్ అసోసియేషన్ ఫర్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మరియు మేనేజ్‌మెంట్ (CAPAM) అవార్డు 2018కి భారత్‌కు దక్కింది. ఈ వార్షిక సమావేశం గయానాలో జరిగింది.

### మోదీకి సియోల్ శాంతి పురస్కారం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరో అంతర్జాతీయ పురస్కారం దక్కింది. ప్రఖ్యాత సియోల్ శాంతి పురస్కారం మోదీని వరించింది. అంతర్జాతీయ సహకారం, విశ్వ, ఆర్థిక వృద్ధికి ప్రోత్సాహాన్ని అందించినందుకు 2018 సంవత్సరానికి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. పేదలు, ధనికుల మధ్య సామాజిక, ఆర్థిక అంతరాన్ని తగ్గించడంలో కృషి చేయడాన్ని పురస్కార కమిటీ గుర్తించిందని వెల్లడించింది. మోదీ డాక్ట్రిన్, యాక్ట్ ఈస్ట్ విధానం ద్వారా ప్రాంతీయ, ప్రపంచ శాంతికి తోడ్పడినట్లు కమిటీ కితాబునిచ్చిందని వివరించింది.

### ఫాలీ ఎస్ నారిమన్‌కు శాస్త్రి అవార్డు

న్యాయ కోవిదుడు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఫాలీ ఎస్ నారిమన్‌కు లాల్‌బహదూర్ శాస్త్రి జాతీయ ఎక్స్‌లెన్స్ అవార్డు-2018 దక్కింది. ఈ అవార్డును న్యూఢిల్లీలో వెంకయ్యనాయుడు అందజేశారు.

### శక్తిభట్ పురస్కారం

అమెరికాలో స్థిరపడిన తెలుగు దళిత మహిళా రచయిత సుజాత గిడ్లాకు 2018 సంవత్సరానికి శక్తిభట్ మొదటి పుస్తకానికి పురస్కారం లభించింది. ఆమె రచించిన "యాంట్స్ అమాంగ్ ఎలిఫెంట్స్ : యాన్ అన్‌టచబుల్ ఫ్యామిలీ అండ్ మేకింగ్ ఆఫ్ మోడర్న్ ఇండియా" అనే పుస్తకానికి ఈ అవార్డు లభించింది.

### ఫ్యూచర్ పాలసీ గోల్డ్ అవార్డు-2018

ప్రపంచంలోనే మొదటి నూరు శాతం సేంద్రియ రాష్ట్రంగా సిక్కిం రికార్డులకెక్కింది. సిక్కిం రాష్ట్రానికి ప్రతిష్ఠాత్మక ఫ్యూచర్ పాలసీ గోల్డ్ అవార్డు - 2018 లభించింది. సిక్కిం అనుసరిస్తున్న పర్యావరణహిత విధానాలు ప్రపంచంలోనే అత్యుత్తమమైనవిగా గుర్తిస్తూ UNO ఆహార, వ్యవసాయ విభాగం FAO, వరల్డ్ ఫ్యూచర్ కౌన్సిల్, IFOAM -ఆర్గానిక్ ఇంటర్నేషనల్ సంస్థలు సంయుక్తంగా ఈ పురస్కారాన్ని ప్రధానం చేశాయి. ఈ పురస్కారాన్ని మేలిమి విధానాలకు ఆస్కార్‌గా అభివర్ణిస్తారు.

### అమెరికా ప్రెసిడెన్సీ అవార్డు

ప్రవాస భారతీయురాలికి అమెరికాలో అరుదైన గుర్తింపు లభించింది. మానవుల అక్రమ రవణాపై చేసిన పోరాటానికి గానూ మినల్ పటేల్ దవీస్ అనే మహిళను అమెరికా అధ్యక్షుడిగా పురస్కారం వరించింది. అమెరికా ఉపాధ్యక్షుడు మైక్ పాంపియూ చేతుల మీదుగా ప్రెసిడెన్సీ పతాకాన్ని ఆమె అందుకున్నారు.

### 65 జాతీయ చలన చిత్ర అవార్డులు

65వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రధానోత్సవం 2018 సంవత్సరంలో ఢిల్లీలో జరిగాయి. మొత్తం 141 అవార్డులు ప్రకటించింది. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేశారు. ఉత్తమనటిగా శ్రీదేవి ఎంపికైంది.

### విశ్వ కొంకణి పుస్తక అవార్డు

విశ్వ కొంకణి పుస్తక అవార్డు 2018 సంవత్సరానికి H.M.పెర్నల్‌కు లభించింది. ఈయన కొంకణి భాషలో రచయిత మరియు జర్నలిస్టు.

### మిల్క్‌మ్యాన్‌కు బుకర్ పురస్కారం

ఉత్తర ఐర్లాండ్ రచయిత్రి అన్నాబర్న్స్ 2018 సంవత్సరానికిగాను మన్ బుకర్ బహుమతిని గెలుచుకున్నారు. ఈ బహుమతి మిల్క్‌మ్యాన్ నవలకు దక్కింది. ఈ బహుమతితో పాటు 50.85 లక్షల నగదు కూడా అందజేశారు.

## సిక్కింకు FAO అవార్డు

ఈశాన్య రాష్ట్రాలలో సిక్కిం రాష్ట్రానికి Food And Agriculture Organisations (FAO), Future Policy అవార్డు 2018 లభించింది. 25 దేశాలు ఈ పాలసీ అవార్డులలో పాల్గొనగా సిక్కింకి అవార్డు దక్కింది.

## ప్రత్యామ్నాయ నోబెల్ సాహిత్య అవార్డు

నోబెల్ సాహిత్య అవార్డుకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటుచేసిన ప్రతిష్ఠాత్మక ది న్యూ అకాడమీ సాహిత్య అవార్డు ఫ్రాన్స్‌లోని గ్వాడెలోప్‌కు చెందిన మెరీస్ కాండేను వరించింది. వలసవాదం, తదనంతరం గందరగోళం పరిస్థితులను కాండే ఖచ్చితంగా తమ రచనల్లో వివరించారు.

## లైఫ్‌టైమ్ ఎఛీవ్‌మెంట్ అవార్డు

స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మూడో జాతీయస్థాయి ఫోటోగ్రఫీ సాక్షి ఫోటో ఎడిటర్ కె.రవికాంత్ రెడ్డికి లైఫ్ టైమ్ ఎఛీవ్‌మెంట్ అవార్డు లభించింది. ఈ అవార్డును 2018 సం||రానికి గాను లభించింది.

## S.R.నాథన్ ఫెలోషిప్ అవార్డు

AP IT శాఖ మంత్రి నారా లోకేష్‌కు S.R.నాథన్ ఫెలోషిప్ లభించింది. ఈ అవార్డును సింగపూర్‌లో ప్రధానం చేస్తారు. ఈ అవార్డును ప్రభుత్వ కార్యక్రమాల అమలులో వినూత్న ఆలోచనలు, పాలనలో టెక్నాలజీ వినియోగం, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడంలో కీలకపాత్ర పోషించారు.

## అబోడ్‌కు బెస్ట్ త్రీస్టార్ హోటెల్ అవార్డు

తెలంగాణ టూరిజం నుంచి అబోడ్ హోటెల్‌కు బెస్ట్ త్రీస్టార్ హోటెల్ అవార్డు దక్కింది. 2018-19 సం||నికి ఈ అవార్డు దక్కింది.

## సుద్దాల పురస్కారం

ప్రముఖ జానపద కళాకారుడు జయరాజ్‌కు 2018 సం||నికిగాను సుద్దాల హన్మంతు-జానకమ్మ జాతీయ అవార్డు ప్రకటించారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు

2018 సం||నికి సర్వ సర్వేక్షణ్ అవార్డులను ప్రకటించారు. ఉత్తమ రాష్ట్రంగా హర్యానా మొదటి స్థానంలో నిలిచింది. గుజరాత్, మహారాష్ట్ర తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఉత్తమ జిల్లాగా మహారాష్ట్రలోని సతారా నిలిచింది. రెండో స్థానంలో హర్యానాలోని రెవారీ, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లాలు ఉన్నాయి.

## రామోజీ ఫిల్మ్ సిటీకి పర్యాటక పురస్కారాలు

పర్యాటక రంగంలో ఆతిథ్య సేవల్లో తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం ప్రపంచంలోనే విశిష్ట స్థానాన్ని సాధించాయని తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ తెలియజేసింది. ఈ సందర్భంగా రామోజీ ఫిల్మ్‌సిటీకి బెస్ట్ సివిక్ మేనేజ్‌మెంట్ ఆఫ్ ఏ టూరిస్టు డెస్టినేషన్ పురస్కారాన్ని అందజేశారు.

## చంద్రబాబుకు నాయకత్వ పురస్కారం

ప్రతిష్ఠాత్మకమైన అంతర్జాతీయ వ్యవసాయ విధాన నాయకత్వ పురస్కారం - 218 (గ్లోబల్ అగ్రికల్చర్ పాలసీ లీడర్‌షిపప్ అవార్డు - 2018)కు ముఖ్యమంత్రి (AP) చంద్రబాబు నాయుడు ఎన్నికయ్యారు. ఈ పురస్కారానికి ఎం.ఎస్.స్వామినాథన్ కమిటి ఎంపిక చేసింది. APలో వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల ఆదాయం పెంపు, గ్రామీణ ప్రాంతాల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి చేస్తున్న కృషి ఆయన దూరదృష్టిని పరిగణలోకి తీసుకొని ఈ పురస్కారానికి ఎంపికచేసినారు. 2015 సం||లో అఖిలేష్ యాదవ్, 2016వ సం||లో శివరాజ్ సింగ్ చౌహాన్, 2017వ సంవత్సరానికి మనోహర్ లాల్ ఈ అవార్డుకు ఎంపికయ్యారు.

## ఆర్థికశాస్త్రానికి నోబెల్ బహుమతి

"హరిత వృద్ధి" నిపుణులకు ఆర్థికశాస్త్రంలో నోబెల్ బహుమతి వరించింది. అమెరికా పరిశోధకులైన నార్డ్ హౌస్, పాల్ రోమర్‌లు ఈ అత్యున్నత పురస్కారానికి ఎంపికయ్యారు. వాతావరణం, ఆవిష్కరణలను ఆర్థిక వృద్ధితో ఎలా అనుసంధించాలో వీరి విధానాలు చెబుతున్నాయి. దీర్ఘకాల సుస్థిర వృద్ధి నమోదు విషయంలో వీరి పరిశోధన జరిగింది. రోమర్ ఎండోజీనియస్ గ్రోత్ థియరీను ఆయన అభివృద్ధి చేశారు.

## గోపీచంద్‌కు రామినేని పురస్కారం

మంగళగిరిలో రామినేని ఫౌండేషన్ - 2018 పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. 2018 సంవత్సరానికి బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్‌కు రామినేని విశిష్ట పురస్కారం దక్కింది.

## అవగాహనలో ఆంధ్రాకు 8 పురస్కారాలు

జాతీయ పోషకాహార మిషన్ అమలులో జాతీయ స్థాయిలో రాష్ట్రానికి 8 పురస్కారాలు లభించాయి. జాతీయ స్థాయిలో సెప్టెంబర్ నెలను పోషణ మాసంగా ప్రకటించి ఆ నెలలో మాతా శిశు ఆరోగ్యం, పౌష్టికాహార లోపం, రక్తహీనత అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని నిర్ణయించారు.

## శాంతికి నోబెల్ బహుమతి

కల్లోలిత ప్రాంతాల్లో కర్కశ తుపాకుల అండతో నిస్సహాయ మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడడాన్ని గర్హిస్తూ ఉద్యమించిన ఇద్దరు వేగుచుక్కలకు 2018 సంవత్సరానికి నోబెల్ శాంతి బహుమతి లభించింది. సాయుధ ముష్కర ముఠాలు సాగించే ఈ అత్యాచారాలను ధైర్యంగా ఎదుర్కొని బాధితుల పక్షాన నిలిచిన నదియా మురాద్ (ఇరాక్‌లోని యాజీడి తెగ), డెనిస్ మాక్వెగె (కాంగో)లకు శాంతి అవార్డులు లభించాయి. డెనిస్ మాక్వెగె స్త్రీ వ్యాధుల వైద్య నిపుణుడిగా ఫ్రాన్స్‌లో శిక్షణ పొందారు. డెనిస్‌ను "డాక్టర్ అద్భుతం" అని పిలుస్తారు. అత్యాచారాలకు చలించిపోయిన ఆయన యుద్ధం, సాయుధ ఘర్షణల సందర్భంగా లైంగిక హింసకు పాల్పడే దుశ్చర్యల అంతానికి ఏకంగా ఉద్యమాన్ని నడిపారు. నదియాది ఉత్తర ఇరాక్‌లోని మైనారిటీ యాజీడి తెగ. అక్కడే కాజో అనే మారుమూల గ్రామం ఆమె నివాసం. ఈ అవార్డును నార్వే ప్రధానం చేస్తుంది.

## రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతులు

జీవ పరిణామక్రమ సూత్రాల ఆధారంగా సరికొత్త ఎంజైమ్‌లను అభివృద్ధి చేసిన అమెరికా పరిశోధకురాలు ఫ్రాన్సిస్ ఆర్నాల్డ్, పరిశోధకుడు జార్జ్ పి.స్మిత్, బ్రిటన్ శాస్త్రవేత్త గ్రెగరీ వింటర్‌లను రసాయనశాస్త్రంలో నోబెల్ వరించింది. ఈ ఎంజైమ్‌లతో జీవ ఇంధనాలు మొదలుకొని ఔషధాల వరకూ అన్నింటినీ తయారు చేసేందుకు వీలుపడుతుంది. 2018 రసాయన నోబెల్ విజేతలు డార్విన్ పరిణామక్రమ సూత్రాలపై పట్టు సాధించారు. ముగ్గురు పరిశోధకులు పరిణామక్రమానికి సంబంధించి ఒకే సూత్రాల (జన్యు మార్పులు, జన్యువుల ఎంపిక) సాయంతో భిన్న రంగాల్లో ఉపయోగపడే ప్రోటీన్లు అభివృద్ధి చేశారు.

## చార్మినార్‌కు స్వచ్ఛ ఐకానిక్ పురస్కారం

స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని చారిత్రక కట్టడం అయిన చార్మినార్‌కు స్వచ్ఛ ఐకానిక్ పురస్కారం లభించింది. ఈమేరకు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రధానం చేసింది.

## భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి

ఆప్టికల్ లేజర్‌లపై కీలక పరిశోధనలు చేసి కంటి శస్త్ర చికిత్సల్లో అధునాతనమైన పరికరాలను ఉపయోగించేందుకు దోహదపడిన ముగ్గురు శాస్త్రవేత్తలకు 2018 సంవత్సరానికి నోబెల్ బహుమతి దక్కింది. అమెరికాకు చెందిన ఆర్థర్ ఆష్కిన్ (96), ఫ్రాన్స్‌కి చెందిన జెరార్డ్ మౌరూ (74), కెనడాకి చెందిన డోనాస్ట్రిక్ లాండ్ (55)లను నోబెల్ భౌతిక శాస్త్ర బహుమతికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటించింది. భౌతిక శాస్త్ర నోబెల్‌ను తొలిసారిగా 1901వ సం||లో ప్రవేశపెట్టగా ఈ బహుమతి అందుకున్న మూడో మహిళ, 55 సంవత్సరాల తొలి మహిళ డొనాస్ట్రిక్ లాండ్ ఉన్నారు. నోబెల్ బహుమతి మొత్తం విలువ 1.01 మిలియన్ డాలర్లు కాగా, ఇందులో సగాన్ని ఆర్థర్ ఆష్కిన్‌కు మిగిలిన సగాన్ని మళ్ళీ రెండు సమాన భాగాలుగా చేసి జెరాల్డ్ మౌరూ, డొనాస్ట్రిక్ లాండ్‌కు ఇవ్వనున్నారు.

## హిందీ అమలులో FCIకి పురస్కారం

సంస్థలో హిందీ భాష అమలుకు కృషి చేసినందుకు హైదరాబాద్‌లోని ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (FCI) AP ప్రాంతీయ విభాగానికి ఆల్ ఇండియా రాజ్ భాషా షీల్డ్ లభించింది.

### సెప్టెంబరు - 2018

## సదరన్ ట్రావెల్స్‌కు టూరిజం అవార్డు

ట్రావెల్ కంపెనీ సదరన్ ట్రావెల్స్ 2018 సం||రానికి గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి టూరిజం ఎక్స్‌లెన్స్ అవార్డు స్వీకరించింది. గత ఏడాది కూడా కంపెనీ ఈ అవార్డును సొంతం చేసుకుంది.

## హిటాచీ అవార్డు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రియల్‌టైమ్ గవర్నెన్స్‌కు ప్రఖ్యాత హిటాచీ సంస్థ పీపుల్స్ ఛాయిస్ అవార్డు లభించింది. అమెరికాలోని శాన్‌డిగోలో హిటాచీ నెక్టస్ - 2018 అవార్డుల ప్రధానోత్సవం జరిగింది.

## శాంతిస్వరూప్ భట్నాగర్ అవార్డు

చిత్తూరు జిల్లా తిరుపతి సమీపంలోని గాదంకిలో ఉన్న నేషనల్ అట్మాస్ఫిరిక్ రీసెర్చ్ లేబరేటరీలో శాస్త్రవేత్త ఎం.వెంకటరత్నంకు శాంతిస్వరూప్ భట్నాగర్ అవార్డు లభించింది. భూమి, వాతావరణం, సాగర, గ్రహ అధ్యయనంలో ఈ అవార్డు లభించింది.

## చాంపియన్స్ ఆఫ్ ఎర్త్ అవార్డు

భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమాన్యుయెల్ మాక్రన్‌లకు యుఎన్ఓ చాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా మోదీ 2022 నాటికి భారత్‌లో ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిర్మూలిస్తామని మోదీ చెప్పారు.

## నరేంద్ర మోదీకి పర్యావరణ పురస్కారం

పర్యావరణ పరిరక్షణకు సంబంధించి UNOకి చెందిన ఉన్నత పురస్కారం ప్రధాని నరేంద్ర మోదీని వరించింది. ప్లాస్టిక్ వాడకాన్ని నివారించడం, సౌరశక్తి వినియోగం ఇతర అంశాల్లో భారత్ కృషికి గుర్తింపుగా ఆయనకు ఈ గౌరవం దక్కింది.

## కామారెడ్డి గ్రంథలయానికి జాతీయ అవార్డు

నాస్కాం ఫౌండేషన్ బిలిగేట్స్ ఆధ్వర్యంలో ఇండియన్ పబ్లిక్ లైబ్రరీ మూమెంట్ నిర్వహించిన పోటీల్లో కామారెడ్డి జిల్లా గ్రంథాలయం జాతీయ పురస్కారాన్ని సొంతం చేసుకుంది.

## ఫీఫా బెస్ట్ ప్లేయర్ మోడ్రిచ్

ప్రతిష్టాత్మక ఫీఫా అత్యుత్తమ ఆటగాడి అవార్డును క్రొయేషియా సాకర్ స్టార్ లూకా మోడ్రిచ్ దక్కించుకున్నాడు. చాంపియన్స్ లీగ్‌లో రియల్ మోడ్రిచ్ మూడవసారి విజేతగా నిలువడంతో పాటు ఇటీవల ఫీఫా ప్రపంచ కప్‌లో క్రొయేషియాను ఫైనల్‌కు చేర్చడంలో మోడ్రిచ్ కీలకపాత్ర పోషించారు.

## కేరళ టూరిజంకు PATA గోల్డ్ అవార్డులు

కేరళ టూరిజంకు పసిఫిక్ ఆసియా ట్రావెల్ అసోసియేషన్ గోల్డ్ అవార్డు దక్కింది. PATA ట్రావెల్ మార్ట్ 2018 సంవత్సరానికి దక్కింది.

## అనుష్క శర్మకు సమిత పాటిల్ అవార్డు

34వ ప్రియదర్శిని అకాడమీ గ్లోబల్ అవార్డుల కార్యక్రమం ముంబాయిలో జరిగింది. ఈ కార్యక్రమంలో సమిత పాటిల్ అవార్డును అనుష్క శర్మకు అందజేశారు.

## పీటర్ హసన్‌కు బ్రెజిల్ పురస్కారం

పీటర్ హసన్ అసోసియేట్స్ CEO పీటర్ హసన్‌కు బ్రెజిల్ ప్రభుత్వం "ఆర్డర్ ఆఫ్ రియో బ్రాంకో" పురస్కారాన్ని అందజేసింది. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి బ్రెజిల్ ప్రభుత్వం 1963 నుండి ఈ పురస్కారాన్ని అందిస్తోంది. పీటర్ హసన్ ప్రస్తుతం హైదరాబాద్‌లో రష్యన్ ఫెడరేషన్‌కు "హానరరీ కాన్సుల్"గా వ్యవహరిస్తున్నారు.

## ఖేల్ రత్నాలుగా విరాట్, మీరా

క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి మీరాబాయి చానులకు దేశ అత్యుత్తమ క్రీడా పురస్కారం రాజీవ్ గాంధీ ఖేల్ రత్న అవార్డు దక్కింది. జాతీయ క్రీడా అవార్డులను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. తెలుగువారైన కోచ్ శ్రీనివాసరావుకు ద్రోణాచార్య, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సిక్కిరెడ్డికి అర్జున అవార్డులు లభించినవి. మొత్తం మీద ఇద్దరికి రాజీవ్ ఖేల్ రత్న, 8 మంది కోచ్‌లకు ద్రోణాచార్య, 20 మందికి అర్జున, 4గురికి ధ్యాన్‌చంద్ అవార్డులు దక్కాయి.

## APకి అయిదు స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలు

ఆంధ్రప్రదేశ్‌లోని అయిదు పాఠశాలలకు స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలు 2017 లభించాయి. ఈమేరు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డులను అందజేశారు. ఈ అవార్డులతోపాటు రూ. 50,000ల నగదు బహుమతి ఒక్కొక్క స్కూలుకి ఇస్తారు.

## షెకావత్‌కు మీరా పురస్కార్

జైపూర్ కవి స్వాప్ సింగ్ షెకావత్‌కు మీరా పురస్కారాన్ని రాజస్థాన్ సాహిత్య అకాడమీ అందజేసింది. ఈయన 7 పుస్తకాలను ఆవిష్కరించారు. అతని మొదటి కవిత రాజస్తానీ కథ

## శంషాబాద్‌కు నంబర్ 1 ఎయిర్ పోర్టు అవార్డు

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి నంబర్ 1 ఎయిర్ పోర్ట్ అవార్డు ట్రోఫీ లభించింది. కెనడాలోని హాలీఫాక్స్‌లో నిర్వహించిన ఏసిఐ కస్టమర్ ఎక్స్‌లెన్సు సమ్మిట్‌లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు CEO కిశోర్‌కు ఈ అవార్డును అందించారు.

## రాజభాష కీర్తి పురస్కార్

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు జాతీయ రాజభాష కీర్తి పురస్కార్ అవార్డు లభించింది. అధికార విధుల్లో హిందీ అమలు చేస్తున్నందుకు 2017-18 సంవత్సరానికిగాను స్టీల్ ప్లాంట్‌కు ఈ అవార్డు వరించింది.

## అస్సామీ చిత్రానికి మూడు అవార్డులు

లాస్ ఏంజల్స్‌లో జరిగిన 3వ లవ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అస్సామీ చిత్రం "జోహి హోటోటే ధెమాలైట్|| (రెయిన్‌బో ఫీల్డ్) ఉత్తమ చిత్రంగా మూడు అవార్డులను గెలుచుకుంది. జోహి హోటొటే ధెమాలైట్ అస్సామి చిత్రానికి దర్శకుడు బిద్యుత్ కొటోకై. హింసాత్మక సంఘటనలు చోటు చేసుకుంటున్న అస్సాంలో పిల్లలపై దాని ప్రభావం అనే అంశంపై ఈ చిత్రం రూపొందింది.

## మనోజ్‌కు UN అవార్డు

భారత జాతీయ ఆరోగ్య మిషన్ డైరెక్టర్ మనోజ్ ఝలానీకి ప్రతిష్ఠాత్మకమైన UN అవార్డు దక్కింది. యుఎన్ ఇంటరాజెన్సీ టాస్క్ ఫోర్స్ అవార్డు ఆయనను వరించింది. ఈ అవార్డును అంటువ్యాధులు రాకుండా తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలు, వాటి నిర్మూలనలో ఆయన చేసిన ఎనలేని కృషికి ఈ అవార్డు దక్కింది.

## ఇండియా గ్రీన్ ఎనర్జీ అవార్డు

విశాఖ పోర్టు ట్రస్టుకు ఇండియా గ్రీన్ ఎనర్జీ - 2018 అవార్డు లభించింది. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ గ్రీన్ ఎనర్జీ చైర్మన్ దేశ్యాప్తంగా ఉన్న భారీ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలు, సేవారంగ సంస్థలు, కంపెనీల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా విశాఖ పోర్టు ఈ అవార్డును దక్కించుకుంది.

## సిరివెన్నెలకు జాతీయ ప్రతిభా పురస్కారం

సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామ శాస్త్రికి కొప్పరపు కవుల కళాపీఠం జాతీయ ప్రతిభా పురస్కారాన్ని ప్రధానం చేసింది. కొప్పరపు కవుల కళాపీఠం 16వ వార్షికోత్సవం విశాఖపట్నంలో కళాభారతి ఆడిటోరియంలో జరిగింది. కొప్పరపు కవుల కళీపీఠం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక సాంస్కృతిక సమితి సౌజన్యంతో జరిగిన కార్యక్రమంలో సీతారామశాస్త్రి ఆ పురస్కారాన్ని అందుకున్నారు.

## పాండవ్‌కి సరళ పురస్కార్

ఒడిషా రచయిత ఎస్.పాండవ్‌కు సరళ పురస్కారం లభించింది. ఈ అవార్డును 1979వ సంవత్సరం నుండి అందజేస్తున్నారు. అవార్డుతోపాటు 5 లక్షల రూపాయల నగదు బహుమతిని అందజేస్తారు.

## PMMVY అమలులో APకి పురస్కారం

ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకాన్ని కేంద్రం ప్రవేశపెట్టి సంవత్సరం అయిన సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబరిచిన రాష్ట్రాలను గుర్తించింది. ఇందులో దక్షిణాది నుంచి ఆంధ్రప్రదేశ్ జిల్లాల్లో కర్నూలును ఎంపిక చేసింది. ఈ పథకాన్ని రాష్ట్రంలో "తల్లీ బిడ్డ చల్లగా" పేరుతో అమలు చేస్తున్నారు.

## ఐశ్వర్యకు మెర్ల్ స్ట్రీప్ అవార్డు

మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్‌కు మెర్ల్ స్ట్రీప్ అవార్డు దక్కింది. ఈ అవార్డును వాషింగ్టన్‌లో అందజేస్తారు.

## అంపశయ్య నవీన్‌కు కాళోజీ పురస్కారం

ప్రముఖ రచయిత అంపశయ్య నవీన్‌కు కాళోజీ నారాయణరావు పేరుతో తెలంగాణ ప్రభుత్వం ఏటా అందించే సాహితీ పురస్కారం అందించనుంది. కాళోజీ 104వ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో అందజేస్తారు. అంపశయ్యకు 2004 సంవత్సరంలో కాల రేఖలు రచనకు గాను ఆయనకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.

## KCRకు బిజినెస్ రిఫార్మర్ అవార్డు

ప్రతిష్ఠాత్మకమైన ఎకనామిక్ టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ అవార్డుకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును ప్రముఖ మీడియా సంస్థ ఎకనామిక్ టైమ్స్ ఎంపిక చేసింది. ఈ అవార్డును ముంబైలో జరిగే అవార్డుల ప్రధానోత్సవంలో అందజేస్తారు.

## బొల్లిముంత పురస్కారం

సినీ రచయిత, అభ్యుదయవేత్త బొల్లిముంత శివరామకృష్ణ జీవితకాల సాఫల్య పురస్కారాన్ని 2018 సంవత్సరానికిగాను శాసనసభ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్‌కు అందజేయనున్నారు.

## శంషాబాద్‌కు ఎక్స్‌లెంట్ ఎనర్జీ అవార్డు

శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి మరో జాతీయ పురస్కారం లభించింది. విమానాశ్రయం అందిస్తున్న సేవలకు గాను ఎక్స్‌లెంట్ ఎనర్జీ ఎఫిషియంట్ యూనిట్ అవార్డు దక్కింది. విద్యుత్ పొదుపు, సౌర విద్యుత్ వినియోగం, నీటి నిర్వహణ విధానం, LED దీపాల ఏర్పాటు తదితర అంశాలను పరిగణలోకి తీసుకున్న CII ఈ అవార్డు ప్రకటించింది.

## రామగుండం NTPCకి ఎక్స్‌లెన్స్ అవార్డు

NTPC రామగుండం ప్రాజెక్టుకు ఎక్స్‌లెన్స్ ఇన్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ అవార్డు - 2018 లభించింది. ఈమేరకు హైదరాబాద్‌లో జాతీయ ఎనర్జీ మేనేజ్‌మెంట్ సదస్సులో ఈ అవార్డును అందజేశారు.

## గురుశ్రీ పురస్కారం

ప్రముఖ సినీ నటుడు, హాస్య బ్రహ్మ బ్రహ్మానందం గురుశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. చెన్నైలోని శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఆయనకు గురుశ్రీ పురస్కారంతో పాటు స్వర్ణ కంకణధారణ చేసింది.

## UEFA ప్రెసిడెంట్ అవార్డు

మాజీ ఇంగ్లాండ్ కెప్టెన్ డేవిడ్ బెక్‌హాంకి UEFA ప్రెసిడెంట్ అవార్డు దక్కింది. ఈ అవార్డు అందుకున్న వారిలో డేవిడ్ బెక్‌హాం మూడవ వ్యక్తి. ఇప్పటివరకు ఈ అవార్డు అందుకున్న వారు అందరూ ఇంగ్లీషువారే.

## B.C. రాయ్ పురస్కారం

ప్రతిష్ఠాత్మక B.C. రాయ్ జాతీయ వైద్య పురస్కారాన్ని ఢిల్లీలోని సర్ గంగారం ఆసుపత్రి వైద్యుడు ఏకే భల్లా గెలుచుకున్నారు. మూత్రపిండ వైద్యానికిగాను ఈ అవార్డు దక్కింది.

## హానరరీ ఎక్స్‌లెన్స్ పురస్కారం

ఫోటోగ్రఫీ రంగంలో విశేష కృషి చేసిన వారికి అమెరికన్ సొసైటీ అందించే అంతర్జాతీయ హానరరీ ఎక్స్‌లెన్స్ పురస్కారం విజయవాడ నగరానికి చెందిన తమ్మా శ్రీనివాసరెడ్డికి లభించింది. అత్యున్నత అంతర్జాతీయ పురస్కారానికి ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేసిన నలుగురు ఫోటోగ్రాఫర్లలో శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

# ఆగస్టు - 2018

## అంబేద్కర్ ప్రతిభా అవార్డులు

దేశవ్యాప్తంగా 2017-18 సంవత్సరానికి 10, 12 తరగతుల్లో మంచి మార్కులు సాధించిన 180 మందికిపైగా SC, ST విద్యార్థులు డాక్టర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభా అవార్డులను అందుకున్నారు. ఈ అవార్డులను కేంద్ర సామాజిక న్యాయం సాధికారితల శాఖ మంత్రి గెహ్లాట్ ప్రధానం చేశారు.

## తెలుగు భాషా విశిష్ట పురస్కారాలు

గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రకటించే తెలుగు భాషా విశిష్ట పురస్కారాలకు తెలుగు భాషా సాంస్కృతిక శాఖ 18 మందిని ఎంపిక చేసింది. ఈ పురస్కారానికి ఎంపికయిన వారిలో ఈనాడు పాత్రికేయ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.నాగేశ్వరరావుతో పాటు దానియేల్ నాజర్స్ (ఫ్రాన్స్), గారపాటి ఉమామహేశ్వరరావు (ప్రకాశం), నాగసూరి వేణుగోపాల్ (అనంతపురం), ఆదినారాయణ (మారిషస్), జె.సత్యవాణి (విశాఖపట్నం), రహమొద్దీన్ ఉన్నారు.

## సింగరేణికి ఆసియా అవార్డు

సింగరేణి సంస్థకు అంతర్జాతీయ అవార్డు లభించింది. ఆసియా అత్యంత విశ్వసనీయ కంపెనీ 2018కి అవార్డు లభించింది. అమెరికాకు చెందిన ప్రముఖ ఇంటర్నేషనల్ బ్రాండ్ కన్సల్టెన్సీ కార్పోరేషన్ ద్వారా అవార్డును సింగరేణి అందుకుంటుంది.

## రేఖకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు దేశవ్యాప్తంగా 45 మందికి దక్కగా ఆంధ్రప్రదేశ్ నుండి సుసత్య రేఖ ఒక్కరికే లభించింది. ఈ సందర్భంగా ఆమెను పాఠశాల యాజమాన్యం, విద్యాశాఖ అధికారులు అభినందించారు.

## ఇంద్రా నూయికి అంతర్జాతీయ అవార్డు

భారతీయ సంతతి మహిళ, పెప్సికో CEO ఇంద్రా నూయిని అంతర్జాతీయ అవార్డు వరించింది. నూయి వ్యాపార దక్షత, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలు, అమ్మాయిలకు ఆమె ఇచ్చిన మద్దతు, స్ఫూర్తి, మానవతా దృక్పథం తదితర అంశాలకు గుర్తింపుగా ఏషియా సొసైటీ నుంచి 'ద గేమ్ ఛేంజర్ ఆఫ్ ద ఇయర్ 2018 అవార్డు దక్కింది.

## APకి జలవనరుల శాఖ పురస్కారం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న జల సంరక్షణ చర్యలకు అభినందిస్తూ AP జలవనరుల శాఖకు గ్లోబల్ వాటర్ కన్జర్వేషన్ ప్లాటినం అవార్డు దక్కింది. ఢిల్లీలో నీతి ఆయోగ్ పర్యవేక్షణలో ఇంధన, పర్యావరణ 2వ సదస్సులో భాగంగా ఈ అవార్డు అందించారు.

## అశోక్ రెడ్డికి NHRDN పురస్కారం

మానవ వనరుల విభాగంలో చేసిన విశిష్ట సేవలు, అందించిన స్ఫూర్తికి గుర్తింపుగా సైయెంట్ కార్పోరేట్ ఎఫైర్స్ ప్రెసిడెంట్ బొడానపు అశోక్ రెడ్డికి జాతీయ HRDN పురస్కారం లభించింది. సైయెంట్‌లో మానవ వనరుల విభాగం అధిపతిగా ఉన్న కాలంలో సంస్థలో భవిష్యత్ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేశారు. NHRDN జాతీయ కోశాధికారిగా కూడా పనిచేసిన ఆయన ఈ సంస్థ ప్రధాన కేంద్రాన్ని హైదరాబాద్‌లో నిర్మించేందుకు కీలక పాత్ర పోషించారు.

## అమెరికా సైనిక పురస్కారం

భారత ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ దల్బీర్ సింగ్‌కు ప్రతిష్ఠాత్మక "లెజియాన్ ఆఫ్ మెరిట్" అవార్డును అమెరికా ప్రకటించింది. ఆర్మీ చీఫ్ అత్యంత ప్రభావంతో పనిచేసినందుకుగానూ అమెరికా ఈ పురస్కారం అందజేసింది.

## ఆదిత్య, ఔరంగజేబుకు శౌర్య చక్ర

దక్షిణ కశ్మీర్‌లో రాళ్లు రువ్విన మూకపై కాల్పులు జరపడంతో వివాదంలో చిక్కుకున్న మేజర్ ఆదిత్య కుమార్‌కు ఈ సంవత్సరం (2018) శౌర్య చక్ర పురస్కారం లభించింది. ఆయనతోపాటు 20 మంది సైనిక సిబ్బందికి ఈ పురస్కారం లభించింది. 2018 సం||లో జూన్‌లో అతిదారుణంగా చంపబడిన సైనికుడు ఔరంగజేబుకి మరణానంతరం శౌర్య చక్ర పురస్కారం లభించింది.

## భాషా పండితులకు రాష్ట్రపతి పురస్కారాలు

సంస్కృతం, పాళీ, ప్రాకృతం, అరబిక్, తెలుగు, తమిళ, మళయాళ, కన్నడ వంటి భాషల అభివృద్ధికి కృషి చేసిన భాషా పండితులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి మహర్షి బాద రాయణ్ వ్యాస సమ్మాన్ పురస్కారాలు ప్రకటించారు. 2016, 2017 మరియు 2018 సంవత్సరాలకు ప్రకటించిన ఈ పురస్కారాల్లో పలువురు తెలుగు వారికి చోటు లభించింది. 2017 సంవత్సరానికి తెలుగు నుంచి ఎవరికీ ప్రకటించలేదు.

## రాష్ట్రపతి పురస్కారం

ప్రముఖ కవి, అవధాని, అనువాదకుడు ఆచార్య బేతవోలు రామబ్రహ్మంకు రాష్ట్రపతి పురస్కారం దక్కింది. తెలుగు భాషకు ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా ప్రాచీన తెలుగు విభాగం కింద ఈ పురస్కారాన్ని ప్రకటించారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌కు జాతీయ విశ్వకర్మ అవార్డులు

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రతిష్ఠాత్మకమైన రెండు జాతీయ విశ్వకర్మ అవార్డులు లభించాయి. పరిశ్రమల్లో ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఏటా ఈ అవార్డులను అందజేస్తుంది. అందులో భాగంగా అవార్డుల జాబితాను ప్రభుత్వం ప్రకటించింది.

## కొంకణసేన్‌కు గొల్లపూడి శ్రీనివాస్ పురస్కారం

రచయిత, నటుడు గొల్లపూడి మారుతిరావు కుమారుడు, దివంగత శ్రీనివాస్ పేరిట ప్రతి సం||రం ఇచ్చే ఉత్తమ నూతన దర్శక పురస్కారాన్ని 2017 సం||రానికి గానూ కొంకణ సేన్ శర్మ అందుకున్నారు. "ఏ డెత్ ఇన్ ద గంజ్" చిత్రానికిగాను ఆమెకి ఈ పురస్కారం ప్రధానం చేశారు.

## అమెరికా శాస్త్రవేత్తకు గీతం అవార్డు

గీతం విశ్వవిద్యాలయం 38వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అమెరికాకు చెందిన రాక్ ఫెల్లర్ యూనివర్సిటీ (న్యూయార్క్) ప్రొఫెసర్ మైఖేల్ డబ్ల్యూ యంగ్‌కు గీతం ఫౌండేషన్ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు.

## అశోక్ సేన్‌కు చుక్కపల్లి పిచ్చయ్య పురస్కారం

ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త ఫండమెంటల్ ఫిజిక్స్ అవార్డు గ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ అశోక్ సేన్‌కు చుక్కపల్లి పిచ్చయ్య ఫౌండేషన్ పురస్కారం లభించింది. ప్రముఖ పారిశ్రామికవేత్త చుక్కపల్లి పిచ్చయ్య 90వ జయంతి సందర్భంగా విజయవాడలో చుక్కపల్లి పిచ్చయ్య ఫౌండేషన్ ట్రస్ట్ ఈ పురస్కారం ప్రధానం చేసింది.

## గోపాలకృష్ణ గాంధీకి సద్భావన అవార్డు

జాతీయ సమగ్రత, మత సామరస్యం, శాంతి కోసం పాటుపడే వారికి ఏటా ప్రధానం చేసే ప్రతిష్ఠాత్మక రాజీవ్‌గాంధీ సద్భావన అవార్డుకు పశ్చిమ బెంగాల్ మాజీ గవర్నర్, మహాత్మాగాంధీ మనుమడు గోపాలకృష్ణ గాంధీ ఎంపికయ్యారు.

## గణితంలో అత్యున్నత పురస్కారం

ప్రఖ్యాత భారతీయ ఆస్ట్రేలియన్ గణిత శాస్త్రవేత్త అక్షయ్ వెంకటేశ్‌కు గణితంలో నోబెల్ అనదగ్గ ఫీల్డ్స్ మెడల్ లభించింది. 40 సంవత్సరాల లోపు గణిత శాస్త్రవేత్తల్లో అత్యంత ప్రతిభావంతులకు ఈ పతకాలను నాలుగు సంవత్సరాలకొకసారి ప్రకటిస్తుంటారు.

## తెలుగు వైభవ పురస్కారం

సినీ గాయని పద్మభూషణ్ పి.సుశీలకు మండలి వెంకటేశ్ కృష్ణారావు తెలుగు వైభవ పురస్కారాన్ని అందజేయనున్నట్లు శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఈ పురస్కారం ద్వారా రూ|| లక్ష నగదు, జ్ఞాపికను ప్రధానం చేయనున్నట్లు చెప్పారు.

## పార్లమెంటేరియన్ అవార్డులు

2013-17 కాలానికి సంబంధించి 5గురు ఎంపీలకు ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డులు లభించాయి. ఈమేరకు పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 2018 ఆగస్టు 1న ప్రధానం చేశారు. మాజీ ఎంపీ నజ్మా హెప్తుల్లా (2013), హుకుమ్ నారాయణ్ యాదవ్ (2014), గులాంనబీ ఆజాద్ (2015), దినేశ్ త్రివేది (2016), మహతాబ్ (2017)లు ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డులకు ఎంపికయ్యారు.

## ఉజ్వలకు తెలుగు తేజం అవార్డు

తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి గుమ్మడి ఉజ్వల "తెలుగు తేజం" అవార్డుకు ఎంపికైంది. ఈమేరకు శిఖరం సంస్థ వ్యవస్థాపకుడు జి.కృష్ణ తెలిపారు.

## మన్మోహన్‌కు పద్మనాభన్ పురస్కారం

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మణప్పురం ఫైనాన్స్ సంస్థ పురస్కారం 2018 సంవత్సరానికి లభించింది. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మన్మోహన్‌కు ఈ అవార్డును న్యూఢిల్లీలో ప్రధానం చేశారు.

# జులై - 2018

## కూటికుప్పలకు జీవితకాల సాఫల్య పురస్కారం-2018

అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని ఆదిలీలా ఫౌండేషన్ విశాఖపట్నంకు చెందిన వైద్యుడు కూటికుప్పల సూర్యారావుకు జీవితకాల సాఫల్య పురస్కారం ప్రధానం చేసింది. ఈ అవార్డును ఆయనకు ఢిల్లీలో అందజేశారు.

## ఇండియా మేరిటైమ్ అవార్డు

సంగీత శర్మకు ఇండియా మేరిటైమ్ అవార్డు లభించింది. షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ రంగంలో అందించిన సేవలకుగాను ఈ అవార్డు లభించింది. ఉమెన్ ప్రొఫెషనల్‌గా లైనర్ అండ్ ప్యాసెంజర్ సర్వీసెస్ డైరెక్టర్‌గా ఉన్నారు.

## మీనన్‌కు కాళిదాస్ అవార్డు

ఆర్టిస్ట్ అన్‌జోలి ఎల్-మీనన్‌కు జాతీయ కాళిదాస్ సమ్మాన్ అవార్డు దక్కింది. ఈ అవార్డును మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఢిల్లీలో అందజేసింది. ఈమెకు పద్మశ్రీ అవార్డు లభించింది.

## రామస్వామికి మంగళంపల్లి జాతీయ అవార్డు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందజేస్తున్న మంగళంపల్లి బాలమురళీకృష్ణ జాతీయ పురస్కారానికి ప్రముఖ వయొలిన్ విద్వాంసుడు అన్నవరపు రామస్వామిని ఎంపిక చేసిందని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ తెలిపారు.

## PMSAలో హిమాచల్ ప్రదేశ్‌కు అవార్డు

ప్రధానమంత్రి సురక్షిత్ మాత్రోవ్ అభియాన్ (PMSA) పథకాన్ని అమలు చేయడంలో హిమాచల్ ప్రదేశ్ జాతీయ అవార్డు సాధించింది. 2016 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా గర్భిణీ స్త్రీలను 9 నెలల వరకు ప్రతినెలా పరీక్షిస్తారు.

## హంసలేఖ, అరుంధతీనాగ్‌లకు NTR అవార్డు

కర్ణాటక తెలుగు అకాడమి ఏటా సినీ కళాకారులకు అందజేసే డాక్టర్ NTR జాతీయ పురస్కారాలకు సంగీత దర్శకుడు హంసలేఖ, అరుంధతీనాగ్‌లు ఎంపికయ్యారు. 1984 సంవత్సరంలో కర్ణాటక తెలుగు అకాడమీ ప్రారంభం అయింది.

## విద్యుత్ శాఖకు ఎకనమిక్ టైమ్స్ అవార్డు

విద్యుత్ రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అద్భుత ప్రగతికి గుర్తింపుగా తెలంగాణ విద్యుత్ శాఖకు ఎకనమిక్ టైమ్స్ వార్షిక అవార్డు దక్కింది. ప్రతి సంవత్సరం ది ఎకనమిక్ టైమ్స్ పత్రిక వార్షిక సదస్సు నిర్వహిస్తుంది. 5వ వార్షిక సదస్సు న్యూఢిల్లీలో నిర్వహిస్తారు.

## గోల్డెన్ పీకాక్ అవార్డ్

సెంట్‌కార్ప్స్ ఎనర్జీ ఇండియాకు ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డు లభించింది. ఈ అవార్డును ఢిల్లీలో అందజేస్తారు.

## ఉత్తమ అంతర్జాతీయ అవార్డు

బాహుబలి-2 సినిమా అంతర్జాతీయ అవార్డును కైవసం చేసుకుంది. కాలీఫోర్నియాలో జరిగిన 44వ శాటరన్ అవార్డుల ప్రధానోత్సవంలో బాహుబలి-2కు ఉత్తమ అంతర్జాతీయ చిత్రం అవార్డును ప్రధానం చేశారు. ఈ అవార్డులను అకాడమీ ఆఫ్ సైన్సు ఫిక్షన్ ఫాంటసీ అండ్ హారర్ ఫిల్మ్స్ అనే సంస్థ ప్రధానం చేసింది.

## ఆధార్ ఎక్సలెన్సీ అవార్డు

తెలంగాణ పోస్టల్ సర్కిల్‌కు ఆధార్ ఎక్సలెన్సీ అవార్డు - 2018 లభించింది. అత్యంత వేగంగా ఆధార్ నమోదు చేసిన పోస్టల్ సర్కిల్ విభాగంలో ఈ అవార్డు దక్కింది. ఈ విభాగంలో పంజాబ్ పోస్టల్ సర్కిల్ మొదటి స్థానం పొందగా, బీహార్, తెలంగాణ పోస్టల్ సర్కిల్స్ వరుసగా రెండు మూడు స్థానాల్లో నిలిచాయి.

## గుమ్మడి పురస్కారం

ప్రముఖ రంగస్థల, సినీ నటుడు నాయుడు గోపికి డాక్టర్ గుమ్మడి వెంకటేశ్వరరావు విశిష్ఠ కళా పురస్కారాన్ని ప్రధానం చేశారు. గుమ్మడి 91వ జయంతి వేడుకల్లో ఈ పురస్కారం అందజేశారు.

## కొలకలూరికి రావిశాస్త్రి అవార్డు

రావిశాస్త్రి లిటరరీ ట్రస్ట్ ఏటా అందజేస్తున్న వార్షిక పురస్కారాన్ని ఈ సంవత్సరం సుప్రసిద్ధ కథ, నవల, నాటక రచయిత, విమర్శకుడు కొలకలూరి ఇనాక్‌కు అందజేశారు. ఈ అవార్డును 2016వ సంవత్సరం నుండి అందజేస్తున్నారు. 2016 సంవత్సరంలో రామతీర్థకు, 2017 సంవత్సరంలో పతంజలి శాస్త్రికి ఇచ్చారు.

## ఇస్రో శాస్త్రవేత్తకు పయనీర్ అవార్డు

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ భైరవ నాగప్ప సురేష్‌కు ది ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ సిస్టం ఇంజనీరింగ్ అనే సంస్థ ప్రిస్టీజియస్ పయనీర్ అవార్డు లభించింది. ఈమేరకు సురేష్ అమెరికాలో అవార్డు అందుకున్నారు.

## 2వ స్కోచ్ సమ్మిట్

52వ స్కోచ్ సమ్మిట్ - 2018 న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమ్మిట్‌లో సాగరమాల పథకానికి గోల్డ్ అవార్డు లభించింది. ఈ అవార్డును సాంఘిక, ఆర్థిక అంశాలలో వచ్చే మార్పులకు అందజేస్తారు.

## AP గ్రీన్ అవార్డు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనం-మనం కార్యక్రమంలో భాగంగా పచ్చదనం పెంచేందుకు కృషి చేసినందుకుగాను నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీకి ఏపీ గ్రీన్ అవార్డు లభించింది. ఈ అవార్డును ముఖ్యమంత్రి నూజివీడులో అందజేశారు.

## సంగీత కళానిధి అవార్డు

సుప్రసిద్ధ కర్ణాటక సంగీత విద్వాంసురాలు అరుణా సాయిరాం 2018 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మకమైన "సంగీత కళానిధి" అవార్డుకు ఎంపికయ్యారు. తిరువనంతపురానికి చెందిన సంగీత బోధకుడు కె.ఒమన్ కుట్టి సంగీత కళా ఆచార్య పురస్కారానికి ఎంపికయ్యారు.

## ఆర్‌టీ జువెలర్స్‌కు రెండు అంతర్జాతీయ అవార్డులు

ఆర్‌టీ జువెలర్స్‌కు ఐకానిక్ బ్రాండ్ రైజింగ్ స్టార్, ఇన్‌స్పిరేషనల్ లీడర్ 2018 అవార్డులు లభించాయి. లండన్‌లో జరిగే UK-ఆసియా బిజినెస్ అవార్డ్స్ 2018 కార్యక్రమంలో ఈ అవార్డులను ప్రధానం చేశారు.

## భారత సంతతి బాలుడికి UK అవార్డు

భారత సంతతికి చెందిన ఎనిమిదేళ్ల ఈశ్వర్ శర్మకు "బ్రిటీష్ ఇండియన్ ఆఫ్ ద ఇయర్" అవార్డు దక్కింది. UKలో నిర్వహించిన యోగా ఛాంపియన్ పోటీల్లో అండర్ 11 విభాగంలో ఈ అవార్డు దక్కింది. అలాగే ఆర్టిస్టిక్ యోగాలో గోల్డ్ మెడల్‌ను కూడా శర్మ దక్కించుకున్నాడు.

## తెలుగు రాష్ట్రాలకు ICAR (ఐకార్) అవార్డులు

AP, తెలంగాణలకు ప్రతిష్ఠాత్మక ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ICAR) 2017 అవార్డులు దక్కాయి. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధా మోహన్ సింగ్ ఈ అవార్డులను ప్రధానం చేశారు.

## RePCOకు NABARD అవార్డు

RePCO మైక్రో ఫైనాన్స్‌కు 2018 సంవత్సరానికి NABARD అవార్డు లభించింది. తమిళనాడు రాష్ట్రంలో RePCO బ్యాంకు స్వచ్ఛంద సేవ సంస్థల ద్వారా మైక్రో ఫైనాన్స్‌ను అభివృద్ధి చేసినందుకు ఈ అవార్డు లభించింది.

## AP GVBకి ఎక్స్‌లెన్స్ అవార్డు

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (APGVB)కు MSME బ్యాంకింగ్ ఎక్స్‌లెన్స్ అవార్డు లభించింది. సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలకు రుణాలు అందించి మద్దతుగా నిలిచినందుకు 2017 సంవత్సరానికి ఈ అవార్డు వచ్చింది.

## ఎక్స్‌పోర్ట్ పురస్కారం

APలోని పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ప్రముఖ తలనీలాల ఎగుమతి సంస్థ 'ఇండియన్ ఎయిర్ ఇండస్ట్రీ ప్రయివేట్ లిమిటెడ్‌కి జాతీయ స్థాయిలో 'ఎక్స్‌పోర్ట్ పురస్కారం' లభించింది.

## ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు

అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య ప్రకటించిన 2017 వార్షిక అవార్డుల్లో భారత కెప్టెన్ సాకర్ స్టార్ సునీల్ ఛెత్రి ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ అవార్డుకు ఎంపికయ్యారు.

## నాయుడమ్మ అవార్డు

నాయుడమ్మ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆల్టర్‌నేటివ్స్ సంస్థ ఏటా అందించే ప్రతిష్ఠాత్మక నాయుడమ్మ అవార్డు 2018 సంవత్సరానికి భారతీయ ఆగ్రో ఇండస్ట్రీస్ ఫౌండేషన్ అధినేత 'గిరీష్ సోహాని' ఎంపికయ్యారు.

## NMDCకి అవార్డులు

NMDC లిమిటెడ్ టెక్నాలజీ విభాగంలో రెండు అవార్డులను గెలుచుకుంది. డేటా సెంటర్ డైనమిక్స్ నిర్వహించిన వెబ్ స్కేల్ సమావేశంలో క్లౌడ్ మైగ్రేషన్ ఆఫ్ ది ఇయర్, డేటా సెంటర్ ఆపరేషన్ టీమ్ అవార్డులను NMDC దక్కించుకుంది.

## శివరామకృష్ణకు సినారె పురస్కారం

ప్రముఖ కవి, పరిశోధకుడు, సాహిత్య విమర్శకుడు పెన్నా శివరామకృష్ణకు సినారె సాహిత్య పురస్కారం దక్కింది. 2018వ సంవత్సరానికిగాను ఈ అవార్డును అందజేశారు. 28వ సినారె జయంతి వేడుకల్లో ఈ అవార్డును ప్రధానం చేస్తారు.

## ఇద్దరు భారతీయులకు మెగసెసె పురస్కారం

ప్రతిష్ఠాత్మక రామన్ మెగసెసె పురస్కారం 2018 సంవత్సరానికి ఇద్దరు భారతీయులకు లభించింది. మానసిక రోగులకు సాంత్వన చేకూర్చడంలో విశేష కృషి చేస్తున్న మానసిక వైద్య నిపుణుడు భరత్ వట్వాని, సృజనాత్మక అభ్యసన పద్ధతులలో లడఖ్ యువతలో విద్యా, జీవన నైపుణ్యాలు మెరుగుపర్చడానికి కృషి చేసిన సోనమ్ వాంగ్ చుక్‌కు ఈ గౌరవం దక్కింది. వీరితోపాటు యూక్ చాంగ్ (కంబోడియా) మరియు డె లార్డెస్ మార్టిన్స్ క్రూజ్ (తూర్పు తైమూర్), హోవార్డ్ డీ (ఫిలిప్పీన్స్), వొ థి హవాంగ్ యెన్ రాయ్ (వియాత్నం)లకు కూడా రామన్ మెగసెసె పురస్కారం లభించింది. ఈ పురస్కారాలను ఆగస్టు 31 (2018)న ఫిలిప్పీన్స్‌లో అందజేస్తారు.

## హైసియా అవార్డు

హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ (హైసియా) నుంచి 2018 సంవత్సరానికి లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డు సైయంట్ ఫౌండర్ BVR మోహన్ రెడ్డికి దక్కింది. IT పరిశ్రమలను అభివృద్ధి చేసినందుకుగాను ఈ అవార్డు దక్కింది.

## మాలతీ చందూర్ పురస్కారం

ప్రముఖ కథా, నవలా రచయిత్రి పోల్కంపల్లి శాంతాదేవికి దివంగత రచయిత్రి మాలతీ చందూర్ పురస్కారాన్ని ప్రధానం చేయనున్నట్లు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలియజేశారు. ఈ పురస్కారాన్ని హైదరాబాద్‌లో ఆగస్టు (2018) 25వ తేదీన అందజేస్తారు.

## కైరళీ-పీపుల్స్ ఇన్నోటెక్ పురస్కార ప్రధానోత్సవం

కైరళీ-పీపుల్స్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఇన్నోటెక్ పురస్కారాల ప్రధానోత్సవాన్ని హైదరాబాద్‌లో 2018 జులై నెలలో నిర్వహించారు.

## జూన్-2018

### స్పెషల్ జ్యూరీ అవార్డు

ఏపీ DGP మాల కొండయ్యకు స్మార్ట్ ఇన్నోవేటివ్ పోలీస్ స్పెషల్ జ్యూరీ అవార్డు దక్కింది. ఆంధ్రప్రదేశ్ పోలీసు విభాగం అమలు చేస్తున్న పలు సాంకేతిక ఆవిష్కరణలకు ఫిక్కి పురస్కారాలు కూడా దక్కినవి.

### పద్మశ్రీ పురస్కారం

ప్రధాని నరేంద్ర మోడీ ప్రముఖ మాజీ సింగపూర్ దౌత్యవేత్త టామీకోహ్‌కు భారత పౌర పురస్కారం పద్మశ్రీని ప్రధానం చేశారు. ఈ అవార్డును 2018 సంవత్సరానికి ఇచ్చారు.

### APIIC కి స్కాచ్ అవార్డు

ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (APIIC) సుపరిపాలన అవార్డు - 2018 కింద స్కాచ్ అవార్డ్ ఆఫ్ మెరిట్‌కు ఎంపికైంది. ఈ సంస్థ పారిశ్రామిక అభివృద్ధిలో భూముల కేటాయింపు, అనుమతుల్లో పారదర్శకత వంటి అంశాల్లో కీలకపాత్ర పోషించింది.

### ఓల్గాకు మ్యాన్ బుకర్

పోలండ్ రచయిత ఓల్గా తొకర్‌జూ రాసిన ఫ్లయిట్స్ అనే అనువాద నవలకు ఈ ఏడాది మ్యాన్ బుకర్ ఇంటర్నేషనల్ అవార్డు లభించింది. ఈ పురస్కారం ద్వారా వచ్చే 67000 డాలర్ల ప్రైజ్ మనీని ఈ నవలను ఇంగ్లీషులోకి అనువదించిన జెన్నిఫర్ క్రోఫ్ట్‌తో కలిసి ఒల్గా పంచుకున్నారు.

### రవిరాజుకు FRCP పురస్కారం

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి డాక్టర్ టి.రవిరాజుకు ఫెలోషిప్ రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్ (FRCP) పురస్కారం లభించింది. 2018 సంవత్సరానికి ఈ అవార్డును లండన్‌లో అందజేస్తారు.

### స్కాచ్ అవార్డు

రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు బంధు పథకానికి స్కాచ్ అవార్డు లభించింది. ఈ అవార్డును ఢిల్లీలో అందజేస్తారు.

### గోల్డెన్ పీకాక్ అవార్డు

ఇండియన్ బ్యాంక్‌కు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రతిష్టాత్మక గోల్డెన్ పీకాక్ అవార్డు 2018 సంవత్సరానికి లభించింది. ఈ అవార్డును దుబాయ్‌లో అందజేస్తారు.

### పాలి ఉమ్రిగర్ అవార్డు

భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ ప్రతిష్ఠాత్మక పాలి ఉమ్రిగర్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రకటించింది. అతనితోపాటు మహిళా క్రికెటర్లు హర్మన్ ప్రీత్ కౌర్, స్మృతి మంధాన కూడా అత్యుత్తమ క్రికెటర్లుగా ఎంపికయ్యారు.

### చైనా అత్యున్నత పురస్కారం

రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిన్‌కు చైనా అత్యున్నత పురస్కారం అయిన ఫ్రెండ్‌షిప్ మెడల్‌ను చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ బీజింగ్‌లో ప్రధానం చేశారు. శాంతియుతమైన ప్రపంచంకోసం పుతిన్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందజేశారు. చైనా ఈ మెడల్‌ను ప్రధానం చేయడం ఇదే తొలిసారి.

### జీవిత సాఫల్య పురస్కారం

ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్‌కు ఇంటర్నేషనల్ ఇండియా ఫిల్మ్ అకాడమీ (IIFA-ఐఫా) జీవిత సాఫల్య పురస్కారం లభించింది. అనుపమ్ సుమారు 500కు పైగా చిత్రాల్లో నటించారు.

### ఎక్స్‌లెన్స్ అవార్డులు

అంతర్జాతీయ విలువిద్య క్రీడలో వరుస విజయాలు సాధిస్తున్న కె.ఎల్.డీమ్డ్ విశ్వవిద్యాలయ క్రీడాకారిణి వెన్నెలజ్యోతి సురేఖకు ముంబైకి చెందిన అనబాండ్ మీడియా సంస్థ ఎక్స్‌లెన్స్ అవార్డు ప్రధాం చేసింది. ఆ అవార్డును ముంబాయిలో అందజేస్తారు.

### సులభ్‌కు జపాన్ పురస్కారం

ప్రముఖ భారత సామాజిక సేవకుడు, సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు బిందేశ్వర్ పాఠక్‌కు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నిక్కీ ఏసియా ప్రైజ్‌ను ప్రధానం చేశారు. ఇతను సమాజంలో అట్టడుగు వర్గాల వారికి సేవ చేయడం వలన ఈ పురస్కారం లభించింది.

### యాపిల్ డిజైన్ అవార్డు

చెన్నైకి చెందిన రాజా విజయరామన్‌కు యాపిల్ డిజైన్ అవార్డు లభించింది. విజయరామన్ రూపొందించిన Clazy-3 యాప్‌కుగాను యాపిల్ వరల్డ్ వైడ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్ - 2018 అవార్డు ఆయనకు దక్కింది.

## BCCI వార్షిక అవార్డుల ప్రధానోత్సవం

BCCI వార్షిక అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం 2018 జూన్ నెలలో బెంగుళూరులో నిర్వహించారు. భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ రెండు అవార్డులు అందుకున్నారు. క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా విరాట్ కోహ్లీ నిలిచారు.

## లోకేష్‌కు స్కోచ్ స్పెషల్ అవార్డు

రాష్ట్ర ఐటీ, పంచాయితీ రాజ్ శాఖా మంత్రి నారా లోకేష్‌కు స్కోచ్ స్పెషల్ అవార్డు లభించింది. స్కోచ్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ - గవర్నెన్స్ దీనితోపాటు పంచాయితీరాజ్ గ్రామీణ నీటి సరఫరా శాఖకు మరో మూడు అవార్డులు లభించాయి.

## సంగీత నాటక అకాడమీ అవార్డు

ప్రఖ్యాత కూచిపూడి నృత్య కళాకారిణి దీపికా రెడ్డి ప్రతిష్ఠాత్మక సంగీత నాటక అకాడమీ అవార్డు - 2017 సంవత్సరానికి ఎంపికయ్యారు. ఈమేరకు కూచిపూడి నృత్యానికి చేసిన సేవలకుగాను దీపికా రెడ్డిని కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డుకు ఎంపిక చేసింది.

## 65వ ఫిలింఫేర్ అవార్డులు 2018

జియో 65వ సౌత్ ఫిలింఫేర్ అవార్డులను హైదరాబాద్‌లో ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జీవిత సాఫల్య పురస్కారాన్ని కైకాల సత్యనారాయణకు అందజేశారు. ఉత్తమ తెలుగు చిత్రం అవార్డును బాహుబలి-2 దక్కించుకుంది.

## సాహిత్య అకాడమీ పురస్కారాలు

2018 సంవత్సరానికి ఇద్దరు తెలుగువారికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలు లబించాయి. "ఆనందలోకం" కవితా సంపుటి రచయిత నారంశెట్టి ఉమా మహేశ్వరరావుకు బాలసాహితీ పురస్కారాన్ని ప్రకటించారు. యువ సాహిత్య విభాగంలో "ఆకు కదలని చోటు" కవితా సంపుటిని రచించిన సుధాకర మౌళికి అవార్డు లభించింది.

## మంగళంపల్లి అవార్డుకు రూ. 10 లక్షలు

ప్రముఖ సంగీత విద్వాంసులు మంగళంపల్లి బాలమురళీకృష్ణ పేరిట ఏటా ఇస్తున్న పురస్కార నగదును ప్రభుత్వం లక్ష రూపాయల నుండి రూ. 10 లక్షలకు పెంచింది. ఈ విషయాన్ని భాషా సాంస్కృతిక శాఖ తెలిపింది.

## గ్రాండ్ ప్రిక్స్ అవార్డు

ప్రముఖ ITCకి చెందిన శావ్లాన్‌కు తాజాగా క్రియేటివ్ ఎఫెక్టివ్‌నెస్ అంశంలో కాన్సెన్‌లైన్ -2018 సం|| గ్రాండ్ ప్రిక్స్ అవార్డు అందుకుంది. శావ్లాన్ నిర్వహించిన శావ్లాన్ స్వచ్ఛ ఇండియా మిషన్ ప్రోగ్రాం విజయవంతమయిన నేపథ్యంలో ఈ అవార్డు దక్కింది.

## మే-2018

## నీరజ్‌కు ఆసియా బాక్సర్ అవార్డు

భారత బాక్సర్ నీరజ్ గోయత్‌కు ఆసియా బాక్సర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. వరల్డ్ బాక్సింగ్ కౌన్సిల్ ఈ అవార్డు ప్రకటించింది.

## ఆషా భోస్లేకు పి.సి.చంద్ర పురస్కార్

26వ పి.సి.చంద్ర పురస్కార్ అవార్డును ఆషా భోస్లేకు ప్రధానం చేశారు. ఈ అవార్డు ప్రధానం చేయడానికి షర్మీలా ఠాగూర్ ముఖ్య అతిధిగా హాజరు అవుతారు.

## నంది టీవి పురస్కారాల ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2014, 2015, 2016 సంవత్సరాలకుగాను నంది టీవీ పురస్కారాలు ప్రకటించింది. ఈ అవార్డుల్లో ఈటీవికి అవార్డుల పంట పండింది. 2014 విభాగంలో ఉత్తమ టీవి ఫీచర్ ఫిల్మ్ విభాగంలో ఈటీవి న్యూస్‌లో ప్రసారం అయ్యే లక్ష్యం, మార్గదర్శి కార్యక్రమాలకు బంగారు నందులతో పాటు 8 నందులు దక్కాయి.

## ది వైర్ ఎడిటర్‌కు షోరెస్ స్పాయిస్ అవార్డు

ఆసియాలో పత్రిక స్వేచ్ఛ కోసం పోరాడినందుకుగాను దివైర్ పత్రిక వ్యవస్థాపక సంపాదకులు సిద్ధార్థ వరదరాజన్‌కు ప్రతిష్టాత్మక షోరెస్ స్పాయిస్ అవార్డును అందజేశారు. 2017 సంవత్సరానికి ఈ అవార్డు వచ్చింది.

## జాతీయ స్థాయి నైటింగేల్ అవార్డు

విజయలక్ష్మికి జాతీయస్థాయి ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు 2018 సంవత్సరానికి అందజేశారు. జాతీయ స్థాయిలో ఆరోగ్య నర్సింగ్ విభాగాల్లో విశిష్ట సేవలందించిన వారిని ఈ అవార్డుకి ఎంపిక చేస్తారు.

## యూనస్‌కు హ్యుమానిటేరియస్ అవార్డు

2018 సంవత్సరానికి మహ్మద్ యూనస్‌కు 11వ కీస్ హ్యుమానిటేరియస్ అవార్డు లభించింది. యూనస్ గ్రామీణ బ్యాంకు స్థాపన, మైక్రో ఫైనాన్స్‌కి ఆద్యుడు.

## లోకేశ్‌కు డిజిటల్ లీడర్ పురస్కారం

రాష్ట్ర ఐటీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్‌కు బిజినెస్ వరల్డ్ మ్యాగజైన్ "డిజిటల్ లీడర్ ఆఫ్ ఇయర్" పురస్కారం దక్కింది.

## గురునాథ్ రెడ్డికి బిజినెస్ లీడర్ అవార్డు

హైదరాబాద్‌కు చెందిన కాంటినెంటల్ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు, ప్రమోటరు డైరెక్టరు గురానథ్ రెడ్డికి యూకే అండ్ ఆసియా ఇన్‌స్పిరేషన్ బిజినెస్ లీడర్స్ అవార్డు 2018 సంవత్సరానికి లభించింది. ఈ అవార్డును లండన్‌లో అందజేశారు.

## NMDCకి అవార్డు

NMDCకి ఎస్ అండ్ పీ గ్లోబల్ ప్లేట్స్ గ్లోబల్ మెటల్స్ అవార్డు లభించింది. కార్పోరేట్ సామాజిక బాధ్యత విభాగంలో ఈ అవార్డు దక్కింది. లండన్‌లో జరిగిన కార్యక్రమంలో NMDC డైరెక్టర్ సందీప్ అందుకున్నారు.

## CII - CMA విశిష్ట వ్యక్తి అవార్డు

CII - CMA విశిష్ట వ్యక్తి అవార్డు KCP MD ఇందిరా దత్‌కు దక్కింది. భారత సిమెంట్ పరిశ్రమల వృద్ధి పరిశ్రమ స్థిరమైన విధానాలను ప్రవేశపెట్టడంలో చేసిన కృషికి ఆయనకు ఈ అవార్డు దక్కింది. 14వ గ్రీన్ సిమెంటెక్ 2018 సంవత్సరానికి ఈ అవార్డును అందించారు.

## శ్రీహరికి N.T.R. పురస్కారం

2018 సంవత్సరానికి N.T.R. పురస్కారం రవ్వా శ్రీహరికి లభించిందని ఎస్.టి.ఆర్. విజ్ఞాన ట్రస్టు తెలియజేసింది.

## జాగృతి యాత్రకు ఛారిటీ అవార్డు

15 రోజుల పాటు ట్రైన్ ప్రయాణంతో జాగృతి యాత్ర ప్రారంభించారు. ఈ యాత్రకు బ్రిటన్ ఛారిటీ అవార్డు ప్రకటించింది.

## రామనాథన్ అవార్డు

2017-18 సంవత్సరానికి టి.కె.రామనాథన్ అవార్డు ప్రజెష్ గునేశ్వరన్‌కు అందజేశ్వారు. తమిళనాడు టెన్నిస్ అసోసియేషన్ ఈ అవార్డును మరియు 30,000 రూపాయల నగదు బహుమతిని అందజేశారు.

## ప్లాటినం రేటింగ్ అవార్డు

ఇండియన్ బిల్డింగ్ కౌన్సిల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సంస్థ ప్లాటినం రేటింగ్ అవార్డును సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్రకటించింది. ఈ అవార్డును ఢిల్లీలో ప్రధానం చేస్తారు.

## సిలికాన్ ఇండియా అవార్డు

హైదరాబాద్‌కు చెందిన సింటిల్లా క్రియేషన్స్ అడ్వర్టైగింగ్ ఏజెన్సీకి జాతీయ గుర్తింపు లభించింది. దేశంలో మోస్ట్ ప్రామిసింగ్ క్రియేటివ్ అడ్వర్టైజింగ్ కంపెనీగా సిలికాన్ ఇండియా తమను గుర్తించినట్లు పేర్కొన్నారు.

## ఏప్రియల్-2018

## 65వ జాతీయ అవార్డుకి చైర్మన్ గా శేఖర్ కపూర్

ప్రముఖ డైరెక్టర్ శేఖర్ కపూర్ ను 65వ జాతీయ ఫిలిం అవార్డ్సుకి చైర్మన్ గా నియమించారు. ఇతనితో పాటు 10 మంది సభ్యులు ఉంటారు.

## ఆండ్రియాకు గ్లోబల్ టీచర్ బహుమతి

బ్రిటన్ ఉపాధ్యాయురాలు ఆండ్రియా జాఫిరాకో గ్లోబల్ టీచర్ బహుమతి అందుకున్నారు.

## విఆర్ సిక్స్ కు పబ్లిక్ రిలేషన్ అవార్డు

అమెరికాలో మైనార్టీలుగా ఉన్న సిక్కుల్లో అవగాహన కల్పించడానికి నిర్వహించిన వి.ఆర్ సిక్స్ ప్రచారానికి అమెరికా అత్యున్నత పురస్కారం పబ్లిక్ రిలేషన్ వీక్ అవార్డు దక్కింది. మైనార్టీ కమ్యూనిటీపై సిక్కులకు అవగాహన కల్పించేందుకు నేషనల్ సిక్ క్యాంపియిన్ అనే స్వచ్ఛంధ సంస్థ ఈ ప్రచారాన్ని ప్రారంభించింది.

## శ్రీకుమరన్ తంపికి జె.సి. డేనియేల్ అవార్డు

కేరళ ప్రభుత్వం ప్రధానం చేసే జెసి. డేనియేల్ అవార్డుకు శ్రీకుమరన్ తంపి ఎంపికయ్యారు. ఈ అవార్డును మళయాళం సినిమాలకు అందజేస్తారు. అవార్డుతో బాటు 5 లక్షల రూపాయలు కూడ అందజేస్తారు.

## State of the year అవార్డు పొందిన ఛత్తీస్‌గఢ్

చత్తీస్ ఘడ్ State of the year అవార్డు దక్కించుకుంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే అన్ని పథకాలను ఇన్ఫర్మేషన్ టేక్నాలజీ ద్వారా సమాజంలో అన్ని వర్గాల వారకి అందజేయడంలో విజయవంతం అయింది. అందువల్ల కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డు ఇచ్చింది.

## అనుష్కశర్మకు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

బాలీవుడ్ నటి అనుష్కశర్మకు 2018 సంవత్సరానికి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు లభించింది. ఈ అవార్డును న్యూఢిల్లీలో జాతీయ అవార్డుల కార్యక్రమాంలో అందజేస్తారు. సినిమా అవార్డులలో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అత్యంత ఉన్నతమైనది.

## కోహ్లీ, మిథాలీలకు విజ్డెన్ పురస్కారాలు

భారత క్రికెట్ జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లీ వరుసగా రెండో ఏడాది కూడ విజ్డెన్ క్రిసెంట్ ఆఫ్ ది ఇయర్ పురస్కారానికి ఎంపికయ్యారు. మహిళల క్రికెట్లో భారత జట్టు సారధి మిథాలీ రాజ్ ఇదే అవార్డుకు ఎంపికయింది. ఆఫ్ఘానిస్థాన్ యువ స్పిన్నర్ రషీద్ ఖాన్ విజ్డెన్ ఉత్తమ టీ 20 ఆటగాడుగా ఎంపికయ్యారు.

## వరద రాజన్ కు షొరెన్ స్టెయిన్ అవార్డు

ప్రముఖ న్యూస్ వెబ్ సైట్ "ద వైర్" వ్యవస్థాపక ఎడిటర్ సిద్దార్థ్ వరద రాజన్ కు స్టాన్ ఫోర్ట్ యూనివర్సిటీ ఇచ్చే ప్రతిష్ఠాత్మక షొరెన్ స్టెయిన్ జర్నలిజం అవార్డు వరించింది. ఆసియా ప్రాంతంపై చేసిన రిపోర్టింగ్ గాను 2017వ సంవత్సరానికి ఆయనకు ఈ పురస్కారం దక్కింది.

## సింగరేణి సీఎండీ శ్రీధర్ కు అంతర్జాతీయ అవార్డు

అత్యుత్తమ పనితీరు, ప్రతిభావంతమైన నాయకత్వంతో సింగరేణి సంస్థను జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపిన సంస్థ సీఎండీ శ్రీధర్ కు ఆసియా పసిఫిక్ ఎంట్రప్రెన్యూర్ షిప్ అవార్డు ప్రకటించింది.

## ఢిల్లీలో 65వ జాతీయ ఫిలిం అవార్డుల ఫెస్టివల్

65వ జాతీయ ఫిలిం అవార్డుల ఫెస్టివల్ న్యూఢిల్లీ జరిగింది. ఈ అవార్డులకు డైరెక్టర్ గా శేఖర్ కపూర్ వ్యవహరించారు. ఈ అవార్డులను 2018 సంవత్సరంలో రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు.

## కామేగౌడకు బసవ శ్రీ పురస్కారం

చిత్రదుర్గంలోని శ్రీ మురుఘ రాజేంద్ర బృహన్మఠం ఏటా అందించే బసవశ్రీ పురస్కారాన్ని 2017 సంవత్సరానికి గాను గొర్రెల కాపరి కామేగౌడకు ప్రధానం చేశారు. పురస్కార పత్రం, 5లక్షల నగదు బహుమతి అందజేశారు.

## ధర్మేంద్రకు రాజ్ కపూర్ లైఫ్ టైమ్ అవార్డు

బాలివుడ్ నటుడు ధర్మేంద్ర కు రాజ్ కపూర్ లైఫ్ టైమ్ ఎచీవ్ మెంట్ అవార్డు కు ఎంపికయ్యారు. ఈ అవార్డుతో పాటు 5లక్షల నగదు బహుమతి అందజేస్తారు. 55వ మరాఠీ ఫిలిం ఫెస్టివల్ సందర్భంగా అవార్డును అందజేస్తారు.

## శంషాబాద్ విమానాశ్రయ కార్గో టెర్మినల్ అంతర్జాతీయ పురస్కారం

శంషాబాద్ విమానాశ్రయం కార్గో టెర్మినల్ కు ఫార్మా రంగంలో అంతర్జాతీయ స్థాయి పురస్కారం దక్కింది. ప్రపంచ దేశాల్లోని అన్ని విమానాశ్రయాల్లో కార్గో టెర్మినల్ భవనాల్లో ఉన్న ఆధునిక వసతులు, సౌకర్యాలు, అత్యాధునిక యంత్రాలతో అందిస్తున్న సేవలు, ఎగుమతులు, దిగుమతుల ప్రక్రియ విధానాలపై ఈ అవార్డును ప్రకటించారు.

## తెలుగు శాస్త్రవేత్తలకు ఇక్రిశాట్ అవార్డు

ఇద్దరు తెలుగు మహిళా శాస్త్రవేత్తలకు ఇక్రిశాట్ అవార్డు లభించింది. 2018 సంవత్సరానికి డాక్టర్ మమతాశర్మ, డాక్టర్ పూజా భట్నాగర్ మధూర్ లకు ఇక్రిశాట్ అత్యున్నత అవార్డు "డోరీస్ మార్గరెట్ మషులం" అవార్డు లభించింది.

## న్యూయార్క్ టైమ్స్, న్యూయార్కర్ లకు పులిట్జర్ అవార్డు

న్యూయార్క్ టైమ్స్, న్యూయార్కర్ లను పులిట్జర్ బహుమతి వరించింది. జోడీ కెంటర్, మీగన్ టౌహీల నేతృత్వంలోని టైమ్స్ బృందం, న్యూయార్కర్ కంట్రిబ్యూటర్ రోనన్ ఫారోలకు ఈ ప్రఖ్యాత పురస్కారం దక్కింది.

## వినోద్ ఖన్నాకు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

2018 సంవత్సరానికి గాను అత్యున్నత జాతీయ చలన చిత్ర పురస్కారం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించారు. దీనితో పాటు స్వర్ణకమలం 10 లక్షల రూపాయల నగదు బహుమతి అందజేశారు. ఈ అవార్డును 1969 సంవత్సరాంలో స్థాపించారు. మొదటి విజేత దేవికారాణి.

## శ్రీశ్రీ రవిశంకర్ కు ఇంటర్నేషనల్ లీడర్ షిప్ అవార్డు

ఆధ్యాత్మిక గురువు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ వ్యవస్థాపకుడు శ్రీశ్రీ రవిశంకర్ కు ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ లీడర్ షిప్ అవార్డు దక్కింది. లాస్ ఏంజెలెస్ లోని టాలరెన్స్ మ్యూజియంలో ఆయనకు సైమన్ వీసెంథల్ కేంద్రం ఈ అవార్డును ప్రధానం చేసింది.

## GHMCకి ప్రధానమంత్రి ఎక్స్ లెన్సీ అవార్డు

GHMCకి ప్రధానమంత్రి ఎక్స్ లెన్సీ అవార్డు లభించింది. ఈ అవార్డును దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైనదిగా పరిగణిస్తారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసినందుకు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో GHMCని ఎంపిక చేశారు.

## అధితిరావ్ హైదరీకి దాదా సాహెబ్ ఎక్స్ లెన్సీ అవార్డు

2018 సంవత్సారానికి అధితి రావ్ హైదరీకి దాదా సాహెబ్ ఎక్స్ లెన్సీ అవార్డుకు ఎంపికయింది. ఈ అవార్డును ముంబాయిలో జరిగే ఫెస్టివల్ లో అందజెస్తారు.

## ఇందు జైన్ కు లైఫ్ టైమ్ మీడియా అవార్డు

ఇందు జైన్ కు లైఫ్ టైమ్ మీడియా అవార్డు లభించింది. ఈ అవార్డును ఆల్ ఇండియా మెనెజ్ మెంట్ అసోసియేషన్ ప్రధానం చేస్తుంది. ఈ అవార్డును ప్రతి సంవత్సరం అందజేస్తారు.

## ప్రసాద్‌కు దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టిల్ అవార్డు

2018వ సంవత్సరానికి గాను ప్రముఖ దర్శకుడు టి.ఎల్.వి.ప్రసాద్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ అవార్డు లభించింది. ఈయన దాదాపు 85 చిత్రాలకు దర్శకత్వం వహించారు.

## ఏపీ డీజీపీకి పోలీసు ఎక్సలెన్స్ పురస్కారం

ఆంధ్రప్రదేశ్ డీజీపీ ఎం.మాలకొండయ్య పోలీసు ఎక్సలెన్స్ పురస్కారాన్ని అందుకున్నారు. ఢిల్లీలో జరిగే అంతర్జాతీయ పోలీసు ఎక్స్‌పోలో ఈ పురస్కారాన్ని ప్రధానం చేస్తారు.

## టి.టి.కె. ప్రెస్టీజ్ బ్రాండ్ అంబాసిడర్‌గా విద్యాబాలన్

ప్రముఖ కిచెన్ అప్లయెన్సెస్ కంపెనీ "టీటీకే ప్రెస్టీజ్"కి బాలీవుడ్ నటి విద్యాబాలన్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు.

## జి.ఎం.ఆర్ విమానాశ్రయానికి హరిత పురస్కారం

పర్యావరణానికి మేలు చేకూర్చే చర్యలు చేపడుతున్నందుకుగాను జి.ఎం.ఆర్. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి "ఆసియా పసిఫిక్ గ్రీన్ ఎయిర్‌పోర్ట్ - 2018" గుర్తింపు లభించింది. 15 అంశాలలో సమీక్ష జరిపిన తరువాత ఈ అవార్డును ప్రకటించారు.

## మహ్మద్ అబుజెద్‌కు యునెస్కో ప్రైజ్ అవార్డు

ఈజిప్షియన్ ఫోటోగ్రాఫర్ మహ్మద్ అబుజెద్‌కు 2018 సంవత్సరానికిగాను యునెస్కో ప్రెడ్‌ఫ్రీడం అవార్డు దక్కింది.

### ఇండియన్ బ్యాంక్‌కు గోల్డెన్ పీకాక్ అవార్డు

2018 సంవత్సరానికి ఇండియన్ బ్యాంక్‌కు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యు.ఎ.ఇ.) ప్రతిష్టాత్మక గోల్డెన్ పీకాక్ అవార్డు లభించింది. బిజినెస్ ఎక్సలెన్స్ అండ్ ఇన్నోవేషన్ లీడర్‌షిప్ పై జరిగిన 28వ ప్రపంచ సదస్సు సందర్భంగా ఈ అవార్డుల ప్రధాన కార్యక్రమం జరిగింది.

### సి.ఆర్.డి.ఎ.కి హడ్కో పురస్కారం

రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సి.ఆర్.డి.ఎ.) న్యూ అండ్ ఇన్నోవేటివ్ టౌన్ డిజైన్ సొల్యూషన్స్ ఎకొసిటీస్ విభాగంలో హడ్కో పురస్కారం లభించింది.

### గుజరాతీ రచయితకు సరస్వతి సమ్మాన్

ప్రముఖ గుజరాతీ రచయిత సీతాన్షు యశశ్చంద్ర కవితా సంకలనం వాఖర్ 2017 సంవత్సరానికి సరస్వతి సమ్మాన్ అవార్డు గెలుచుకుంది. ఈయన నాటకాలపై 10 పుస్తకాలు రచించారు.

### ఆరోగ్య పథకాలకు అంబాసిడర్‌గా గౌర్ సోరాన్

హర్యానా ప్రభుత్వం అంతర్జాతీయ షూటర్ గౌర్‌సోరాన్‌ను ఆరోగ్య పథకాలకు అంబాసిడర్‌గా నియమించింది. ప్రధానంగా రోబెల్లా వ్యాధిని అరికట్టడం కోసం ఈ వ్యాక్సిన్‌ను వేస్తున్నారు.

## మార్చి-2018

### భారత్ వర్సిటీకి ఉత్తమ విశ్వవిద్యాలయం అవార్డు

చెన్నైలోని భారత్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యరు ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ కి అసోసియేటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా ( అసోచమ్ - ఇండియా) ఈ 2018 సం//రానికి ఉత్తమ విశ్వవిద్యాలయం అవార్డు అందించింది. న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ అవార్డు 2018 కార్యక్రమంలో ఈ అవార్డు ను అందజేస్తారు.

### శత్రుఘ్న సిన్హాకు పురస్కారం

నటుడు, రాజకీయ వేత్త అయిన శత్రుఘ్న సిన్హాకు కళలు, రాజకీయ రంగంలో విశేష కృషి చేసినందుకు యుకె పార్లమెంట్ కాంప్లెక్స్ లో ఆయనను జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించారు.

### ఉమా సుధీర్ చమేలీ దేవి అవార్డు

NDTV ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఉమా సుధీర్ 2017 సంవత్సరానికి ప్రతిష్టాత్మక చమేలీ దేవి అవార్డుకు ఎంపికయ్యారు. రాజకీయాలు, పిల్లలు, మహిళలు, మానవ హక్కులు, వ్యవసాయం, గ్రామీణ సమస్యలు మైనారిటీల సమస్యలు తదితరాలపై ఆమె విస్తృతంగా వెలువరించిన కథనాలకు ఈ గుర్తింపు లభించింది.

### ఆస్కార్ అవార్డులు 2018

90వ ఆస్కార్ అవార్డుల కార్యక్రమం అమెరికాలోని లాస్ ఎంజిల్స్ లో జరిగింది.

### ది షేప్ ఆఫ్ వాటర్ కు ఆస్కార్ అవార్డుల పంట

ది షేప్ ఆఫ్ వాటర్ సినిమా నాలుగు ఆస్కార్ అవార్డులు సాధించింది.
ఉత్తమ చిత్రం - దిషేప్ ఆఫ్ వాటర్
ఉత్తమ దర్శకుడు - గిలెర్మో డెల్ టోరో (ది షేప్ ఆఫ్ వాటర్ )
ఉత్తమ నటుడు - గ్యారీ ఓల్డ్ మ్యాన్
ఉత్తమ నటి - ఫ్రాన్సిస్ మెక్ డార్మండ్
ఉత్తమ సహాయ నటుడు - సామ్ రాక్ వెల్

### యోగితారాణాకు భేటి బచావో - భేటి పఢావో అవార్డు

బాలికల విద్య, రక్షణ అంశాల్లో విశేష కృషి చేసినందుకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ యోగితారాణా కేంద్ర ప్రభుత్వం అందజేసే భేటి బచావో - భేటి పఢావో అవార్డును అందుకున్నారు.

### బాలకృష్ణ దోశీకి ప్రిట్జ్ కర్ పురస్కారం

ప్రముఖ భవన రూప శిల్పి (ఆర్కిటెక్ట్) బాలకృష్ణ దోశీకి ప్రతిష్ఠాత్మక ప్రిట్జ్ కర్ పురస్కారం గెలుచుకున్నారు. ఈ గౌరవం దక్కించుకున్న తొలి భారతీయుడు ఆయనే 2018 మే నెలలో కెనడాలో ఆయనకు ఈ పురస్కారంతో పాటు రూ.65 లక్షల నగదును అందజేస్తారు

### శ్రీసిటీకి ఆసియా అత్యంత ప్రశంసాత్మక బ్రాండ్ అవార్డు

ప్రపంచస్థాయి మౌలిక వసతులతో అంతర్జాతీయంగా పేరున్న సంస్థలతో పారిశ్రామిక నగరంగా కీర్తి గడించి శ్రీసిటీ జాతీయ, అంతర్జాతీయ అవార్డులను అందుకుంది. తాజాగా ఆసియా అత్యంత ప్రశంసాత్మక బ్రాండ్ అవార్డును అందుకుంది.

## విజయ నిర్మలకు జీవన సాఫల్య పురస్కారం

ప్రముఖ సినీనటి మహిళా అధ్యక్షురాలు విజయనిర్మలకు ప్రకటించిన జీవన సాఫల్య పురస్కారాన్ని ఆమె కుమారుడు నరేష్ అందుకున్నారు. సినీ రంగాల్లో కృషి చేసినవారికి ఈ పురస్కారాన్ని అందజేస్తారు.

## అత్యంత ప్రదర్శన అవార్డుకి ఎంపికైన భారత్

ITB బెర్లిన్ లో జరిగిన అత్యంత ప్రదర్శన అవార్డుకి భారత్ ఎంపికయింది. ఈ అవార్డుల సదస్సులో 100 పైగా దేశాలు పాల్గొన్నాయి.

## NMDCకి కార్పోరేట్ కమ్యూనికేషన్ రంగంలో అవార్డుల పంట

మైనింగ్ దిగ్గజం ఎస్ ఎమ్ డిసికి కార్పోరేట్ కమ్యూనికేషన్ రంగంలో ఆరు అవార్డులు లభించాయి. పుణెలో జరిగిన 12వ పబ్లిక్ రిలేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మీటింగ్ లో ఈ అవార్డులను ప్రధానం చేశారు.

## మహీంద్రా సమృద్ధి ఇండియా అగ్రి అవార్డుల ప్రధానం

మహీంద్రా అండ్ మహీంద్రాకు చెందిన వ్యవసాయ ఉపకరణాలు తయారీ సంస్థ తాజాగా 2018 సంవత్సారానికి గాను 8వ ఎడిషన్ మహీంద్రా సమృద్ధి ఇండియా అగ్రి అవార్డుల విజేతలను ప్రకచించింది. వ్యవసాయ ఉత్పాదకతకు, రైతుల సమృద్ధికి కృషి చేసిన వ్యక్తులకు, సంస్థలకు ఈ అవార్డులను అందజేస్తారు.

## జైన్ కు భాభాస్మారక అవార్డు

ప్రముఖ శాస్త్రవేత్త ప్రకాశ్ చంద్ జైన్ ప్రతిష్ఠాత్మక H.J భాభాస్మారక అవార్డు అందుకున్నారు. హైదరాబాద్ లోని రక్షణ పరిశోధన అభివృద్ధి లాబొరేటరీకి చెందిన జైన్ ఎయిరో స్పేస్ ఇంజనీరింగ్ రంగంలో చేసిన విశేష పరిశోధనలకు గుర్తింపుగా ఈ అవార్డు అందుకున్నారు.

## NACL ఇండస్ట్రీస్ కు అవార్డు

ఆగ్రో కెమికల్ రంగంలోని NACL ఇండస్ట్రీస్ లిమిటెడ్ 2017 సంవత్సరానికి గాను అత్యుత్తమ కంపెనీ అవార్డును సొంతం చేసుకుంది. ఇంటర్నేషనల్ బ్రాండ్ కన్సల్టింగ్ కార్పొరేషన్ USA నుండి ఈ పురస్కారం లభించింది.

## కరణ్ థాపర్ కు జికే రెడ్డి స్మారక పురస్కారం

ప్రముఖ పాత్రికేయుడి కరణ్ థాపర్ కు జికే రెడ్డి స్మారక పురస్కారంతో పాటు రూ.5 లక్షల నగదు బహుమతి, బంగారు పతకం అందజేశారు. ఈ అవార్డు ను టీఎస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు.

## బాలకృష్ణ విఠల్ దాస్ దోషికి ప్రిట్జ్ కర్ ఆర్కిటెక్చర్ పురస్కారం

ప్రముఖ భవన రూపశిల్పి బాలకృష్ణ విఠల్ దాస్ దోషికి ప్రతిష్ఠాత్మక ఆర్కిటెక్చర్ పురస్కారం 2018 సంవత్సారనికి లభించింది. ఈ పురస్కారం గెలుచుకున్న తొలి భారతీయుడు ఈయనే కావడం విశేషం. ఈయనను పేదల భవన రూపశిల్పి అంటారు.

## వాటర్ డైజిస్ట్ అవార్డును ప్రకటించిన చత్తీస్ ఘడ్

చత్తీస్ ఘడ్ ప్రభుత్వం రాష్ట్రంలో నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం కోసం వాటర్ డైజిస్ట్ అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును ప్రతి సంవత్సరం అందజేస్తారు.

## తోలు బొమ్మల కళాకారుడుకి జాతీయ అవార్డు

ధర్మవరం వాసి కళాకారుడు కండే శ్రీనివాసు తోలు బొమ్మల తయారీలో అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించి కేంద్ర ప్రభుత్వ అవార్డుకు ఎంపికయ్యారు.

## రాష్ట్రపతి శౌర్య అవార్డులు ప్రధానం

దేశ రక్షణ కోసం ప్రాణాలకు సైతం తెగించి పోరాడిన సాహస యోధులకు రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ శౌర్య అవార్డులు ప్రధానం చేశారు. జమ్ము కాశ్మీర్ లో ఉగ్రవాదులను హతమార్చే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన మేజర్ సతీష్ రహియా, నాయక్ చంద్రసింగ్ మంజూర్ నాయక్, నీలేశ్ కుమార్ లకు శౌర్య అవార్డులు ప్రధానం చేశారు.

## ఫ్రెడరిక్ పిస్ కాట్ అవార్డు 2017

దక్షిణ ఆసియా సినిమా ఫెడరేషన్ కు 2017 సంవత్సరానికి గాను ఫ్రెడరిక్ పిస్ కాట్ అవార్డు దక్కింది. SACF రెండు దశాబ్దాలుగా హిందీ మరియు ఇతర భాషలలో సినిమాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

## నియామకాలు

## ఫిబ్రవరి - 2019

### తెలంగాణ డిప్యూటీ స్పీకర్‌గా గౌడ్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా సికింద్రాబాద్ టీఆర్ఎస్ MLA పద్మారావు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈమేరకు స్పీకర్ శ్రీనివాసరెడ్డి అసెంబ్లీలో ప్రకటన చేశారు.

### అమెరికాలో సౌదీ రాయబారిగా రీమా

అమెరికాలో తమ దేశ రాయబారిగా సౌదీ అరేబియా తొలిసారి ఓ మహిళను నియమించింది. ఆమె పేరు రాకుమారి రీమా బింత్ బందర్. రీమా తండ్రి బిన్ సుల్తాన్ 2005వ సం||లో అమెరికాలో సౌదీ రాయబారిగా ఉన్నారు.

### AHF ఉపాధ్యక్షుడిగా ముస్తాక్ ఎన్నిక

హాకీ ఇండియా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ముస్తాక్ అహ్మద్, ఆసియా అలీలకు అరుదైన గౌరవం దక్కింది. ఆసియా హాకీ సమాఖ్య ఉపాధ్యక్షుడిగా ముస్తాక్, కార్యనిర్వాహక బృందం సభ్యురాలిగా ఆసియా ఎన్నికయినారు. జపాన్‌లో జరిగిన సమావేశంలో వీరిని ఎన్నుకున్నారు.

### IIT కాన్పూర్ ఛైర్మన్‌గా రాధాకృష్ణన్

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ISRO) మాజీ అధిపతి డాక్టర్ రాదాకృష్ణన్ IIT కాన్పూర్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. కాన్పూర్ ఐఐటి 1959వ సం||లో స్థాపించబడింది.

### సంగీత నృత్య అకాడమీ ఛైర్మన్‌గా శ్రీనివాస్

AP రాష్ట్ర సంగీత నృత్య అకాడమీ ఛైర్మన్‌గా ప్రముఖ సినీ సంగీత దర్శకుడు, గాయకుడు కన్నెబోయిన శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ నియామకం విజయవాడలో జరిగింది.

### BCCI అంబుడ్స్‌మన్

BCCI అంబుడ్స్‌మన్‌గా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి డీ.కే. జైన్ నియమితులయ్యారు. BCCI కొత్త రాజ్యాంగం నిబంధనల మేరకు సర్వోన్నత న్యాయస్థానం జైన్ పేరును ఖరారు చేసింది.

### కిరణ్ మజుందార్ షాకు అరుదైన గౌరవం

గచ్చిబౌలీలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ISB) గవర్నింగ్ బోర్డు సభ్యురాలు కిరణ్ మజుందార్ UNO సమితి విభాగం US నేషనల్ అకాడమి ఆఫ్ ఇంజనీరింగ్ సభ్యురాలిగా ఆమె ఎన్నికయ్యారు. USN AE సభ్యురాలిగా ఎన్నికైన తొలి భారతీయ మహిళ షానే కావడం విశేషం.

### ASI తొలి మహిళా ప్రెసిడెంట్‌గా అనుపమ

ఆస్ట్రనామికల్ సొసైటీ ఆఫ్ ఇండియా (ASI) తొలి మహిళా ప్రెసిడెంట్‌గా డాక్టర్ G P అనుపమ ఎన్నికయ్యారు. దీనితో అనుపమ మూడు సంవత్సరాలపాటు ASI ప్రెసిడెంట్‌గా పదవిలో కొనసాగనున్నారు. అనుపమ ఆస్ట్రనామికల్ సొసైటీ ఆఫ్ ఇండియా పత్రిక ఎడిటర్‌గానూ వ్యవహరిస్తున్నారు.

### భారత కబడ్డీ సమాఖ్య అధ్యక్షునిగా జ్ఞానేశ్వర్

భారత అమెచ్యూర్ సమాఖ్య అధ్యక్షునిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఎన్నికయినారు. ఉప అధ్యక్షులుగా దినేశ్ పటేల్, కె.జగదీశ్వర్ యాదవ్ ఎన్నికయినారు. మొత్తం 14 మందితో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

### ఎన్నికల కమీషనర్‌గా సుశీల్ చంద్ర

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీగా ఉన్న కమీషనర్ పోస్టును కేంద్రం భర్తీ చేసింది. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఛైర్మన్‌గా పనిచేస్తున్న సుశీల్ చంద్రను ఎన్నికల కమీషనర్‌గా నియమించింది. తాజాగా కేంద్ర ఎన్నికల ప్రధాన కమీషనర్ సునీల్ అరోరా, కమీషనర్‌లుగా అశోక్ లవాసా, సుశీల్ చంద్రలు ఉన్నారు.

### ENC COS గా ఘోర్మడే

తూర్పు నావికాదళం (ENC) చీఫ్ ఆఫ్ స్టాఫ్ (COS)గా వైస్ అడ్మిరల్ S.N.ఘొర్మాడే నియమితులయ్యారు. ఈయన 1984 సం||లో నౌకాదళంలో చేరారు.

### CBDT ఛైర్మన్‌గా ప్రమోద్ చంద్ర

కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఛైర్మన్‌గా ప్రమోద్ చంద్రను ప్రధానమంత్రి నియమించారు. ఆదాయపు పన్ను విభాగానికి సంబంధించి విధాన నిర్ణయాలు తీసుకునే బాధ్యత కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలిదే. ఇంతకుముందు ఈ పదవిలో సుశీల్ చంద్ర ఉండేవారు.

## ఎయిర్ ఇండియా CMDగా లోహాని

ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా అశ్వాని లోహాని నియమితులయ్యారు. రైల్వే బోర్డు ఛైర్మన్‌గా విధులు నిర్వహించిన లోహానిని రెండోసారి నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## ఆఫ్రికన్ యూనియన్ ఛైర్మన్‌గా ఇల్-సిసి

ఆఫ్రికన్ యూనియన్ ఛైర్మన్‌గా అబ్దుల్ ఫతయా ఇల్-సిసిని నియమించారు. ఇతోపియాలో జరిగిన ఈ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

## రుచిరా కామ్బోజ్ భూటాన్ రాయబారి

భారతదేశం నుండి భూటాన్ రాయబారిగా రుచిరా కామ్బోజ్ నియమితులయ్యారు. ఈ విషయాన్ని భారత విదేశీ మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

**CBI అదనపు డైరెక్టర్‌గా ప్రవీణ్** కేంద్ర దర్యాప్తు సంస్థ (CBI) అదనపు డైరెక్టర్‌గా ప్రవీణ్ సిన్హా నియమితులయ్యారు. CBIని 1941వ సం||లో స్థాపించారు.

## AP శాసనమండలి ఛైర్మన్‌గా షరీఫ్

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఛైర్మన్‌గా మహ్మద్ అహ్మద్ షరీఫ్ ఏకగ్రీవంగా ఎన్నికయినారు. షరీఫ్ ఎన్నిక అయినట్లుగా మండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం సభలో ప్రకటించారు.

## అదనపు సొలిసిటర్ జనరల్స్

సీనియర్ న్యాయవాదులు సంజయ్ జైన్, కేఎం నటరాజ్‌లను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నూతన అదనపు సొలిసిటర్స్‌గా నియమించారు. ఈ నియామకం జనవరి నెల (2019)లో జరిగింది.

## అర్జంటీనాలో ఇండియా అంబాసిడర్‌గా భాటియా

దినేష్ భాటియాను అర్జంటీనాలో ఇండియా అంబాసిడర్‌గా నియమించారు. ఇంతకుముందు సంజీవ్ రాజన్ ఈ పదవిలో ఉండేవారు.

## భారత అంబాసిడర్‌గా నిలాంబర్ ఆచార్య

నేపాల్ మాజీ న్యాయ శాఖ మంత్రి నిలాంబర్ ఆచార్యను భారత రాయబారిగా నియమించారు. ఆదేశ అధ్యక్షుడు బిద్యా దేవి భండారీ నియమించారు.

## కార్పొరేషన్ బ్యాంక్ CEOగా భారతి

కార్పొరేషన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, ముఖ్య కార్యనిర్వహణ అధికారి (CEO)గా పి.వీ.భారతి బాధ్యతలు స్వీకరించారు. కార్పొరేషన్ బ్యాంక్ పగ్గాలు చేపట్టిన తొలి మహిళ భారతినే కావడం గమనార్హం.

## CBI డైరెక్టర్‌గా శుక్లా

CBI డైరెక్టర్‌గా మధ్యప్రదేశ్ మాజీ DGP రిషికుమార్ శుక్లా నియమితులయ్యారు. శుక్లా ఈ పదవిలో 2020 సం|| వరకు కొనసాగుతారు.

## కొలంబియా రాయబారిగా రాజన్

కొలంబియా దేశానికి రాయబారిగా సంజీవ్ రాజన్‌ను కేంద్రం నియమించింది. ఈయన 2006వ సం|| నుండి 2009 వరకు మారిషస్‌లో రాయబారిగా పనిచేశారు.

## YES బ్యాంక్ తాత్కాలిక CEO అజయ్ కుమార్

ప్రయివేట్ రంగ సంస్థ YES బ్యాంక్ తాత్కాలిక CEOగా అజయ్‌కుమార్ నియమితులయ్యారు. ఈయన 2019 ఫిబ్రవరి 1 నుండి ఈ పదవిలో కొనసాగుతారు.

## NCC డైరెక్టర్ జనరల్ రాజీవ్

లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ చోప్రాను NCC డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. చోప్రా వివిధ ముఖ్యమైన విభాగాలలో పనిచేశారు.

## మాల్దీవుల్లో భారత రాయబారిగా సంజయ్

మాల్దీవుల్లో భారత రాయబారిగా సంజయ్ సుధీర్‌ను నియమించారు. ప్రస్తుతం మాల్దీవుల అధ్యక్షుడిగా ఇబ్రహీం మహ్మద్ సోలిహ్.

### జనవరి - 2019

## పాక్‌లో తొలి హిందూ మహిళా జడ్జి

పాకిస్తాన్‌లో తొలిసారిగా ఓ హిందూ మహిళ సివిల్ జడ్జిగా నియమితులయ్యారు ఖాంబార్ షాదాద్ కోట్ కు చెందిన సుమన్ కుమారి తన సొంత జిల్లాలోనే ఈ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## YES బ్యాంక్ CEOగా రవ్‌నీత్‌సింగ్

ప్రయివేట్ బ్యాంకింగ్ సంస్థ YES బ్యాంక్ MD, CEOగా రవ్‌నీత్‌సింగ్ గిల్ నియమాకానికి ఆర్‌బిఐ ఆమోదం తెలిపింది. 2019 మార్చి యస్‌ఐ రాణాకపూర్ స్థానంలో రవ్‌నీత్ బాధ్యతలు చేపట్టనున్నారు.

## ఇండిగో నూతన CEOగా రణజయ్‌దత్తా

విమానయాన సంస్థ ఇండిగో నూతన సిఇఒగా రణజయ్‌దత్తాను నియమించినట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఈయన యునైటెడ్ ఎయిర్‌లైన్స్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నారు.

## మలేషియా రాజుగా సుల్తాన్ అబ్దుల్లా

మలేషియా కొత్త రాజుగా సుల్తాన్ అబ్దుల్లా సుల్తాన్ అహ్మద్‌షా నియమితులయ్యారు. 2019 జనవరి 31న బాధ్యతలు చేపట్టమన్నారరు. మలేషియా రాజు పదవికాలం అయిదు సంవత్సరాలు. ఇంతకు ముందు ఈ పదవిలో మహమ్మద్-5 పదవిలో ఉన్నారు.

## భారత మహిళల బాక్సింగ్ కోచ్‌గా ఖమర్

భారత మహిళల బాక్సింగ్ జట్టు చీఫ్ కోచ్‌గా కోల్‌కతా బాక్సర్ అలీ ఖమర్ ఎంపికైనట్లు భారత బాక్సింగ్ సమాఖ్య (BFI) ప్రకటించింది. దీనితో ప్రస్తుత కోచ్ శివ్‌సింగ్ స్థానంలో అలీఖమర్ బాధ్యతలు స్వీకరించారు.

## మడగాస్కర్ అధ్యక్షుడిగా ఆండ్రి

మడగాస్కర్ అధ్యక్షుడిగా ఆండ్రి రాజోలీనా ప్రమాణ స్వీకారం చేశారు. దీని ప్రధాన మంత్రి Christian Ntsay.

## కర్ణాటక హైకోర్టు తాత్కాలిక CJగా స్వామి

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కర్ణాటక హైకోర్టు తాత్కాలిక హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నారాయణస్వామిని నియమించారు. రాజ్యాంగంలోని 223 అధికరణం ప్రకారం హైకోర్టు ఈ నియమకం జరిగింది.

## UNICEF యువ ప్రచారకర్తగా నహిద్ ఆఫ్రీన్

అస్సాంకు చెందిన యువ గాయని నహీద్ అఫ్రీన్‌ను ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి (UNICEF) యువ ప్రచారకర్తగా నియమించింది. బాలల హక్కులకోసం గళం విప్పుతున్న అఫ్రీన్ ఈశాన్య రాష్ట్రాల నుండి ఈ గౌరవం పొందిన మొదటి వ్యక్తి.

## ఇంటర్‌పోల్ నూతన అధ్యక్షుడిగా యాంగ్

అంతర్జాతీయ పోలీసు సంస్థ ఇంటర్‌పోల్ అధ్యక్షుడిగా దక్షిణ కొరియాకు చెందిన మాజీ పోలీసు అధికారి కిమ్-జోంగ్-యాంగ్ ఎన్నికయ్యారు. UAEలోని దుబాయ్‌లో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో కిమ్-జోంగ్-యాంగ్‌ను కొత్త అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ఇంటర్‌పోల్ తెలిపంది. ఈయన 2020 సం|| వరకు ఈ పదవిలో ఉంటారు.

## NHRC DGగా ప్రభాత్ సింగ్

నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్ డైరెక్టర్ జనరల్‌గా ప్రభాత్ సింగ్ నియమితులయ్యారు. ఈయన 2020 ఏప్రిల్ 30 వరకు ఈ పదవిలో కొనసాగుతారు. CRPF డైరెక్టర్ జనరల్‌గా పనిచేశారు.

## AERB నూతన ఛైర్మన్‌గా నాగేశ్వరరావు

ప్రతిష్టాత్మక అణుశక్తి నియంత్రణ మండలి ఛైర్మన్‌గా శాస్త్రవేత్త గుంటూరు నాగేశ్వరరావును నియమించారు. ఈయనకు న్యూక్లియర్ ఎక్స్‌లెన్స్ పురస్కారం లభించింది.

## అడినల్ సోలిసిటరి జనరల్ సంజాయ్

రాష్ట్రపతి రామ్‌నాధ్ కోవింద్ సీనియర్ అడ్వాకేట్ సంజాయ్ జైన్‌ను అడిషనల్ సోలిసిటరీ జనరల్‌గా నియమించారు. ఈయన పదవికాలం 5సం// రాలు, రాష్ట్రపతి నిర్ణయం మేరకు ఇతనికి జీత భత్యలు ఇస్తారు.

## AP ఎన్నికల ప్రధానాధికారిగా (CEO) గా గోపాలకృష్ణ

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రధానాధికారి (CEO)గా గోపాలకృష్ణ ద్వివేదిని నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకు ముందు రామ్ ప్రకాశ్ సినోడియా ఈ పదవిలో ఉండేవారు.

## అతిపిన్న భారతీయ GMగా గుకేశ్

అతిపిన్న వయస్సులో గ్రాండ్ మాస్టర్ హోదా పొందిన భారతీయుడిగా తమిళనాడుకి చెందిన డి.గుకేశ్ నిలిచాడు. 12 సం// 7నెలల 17 రోజుల వయస్సులో గుకేశ్ ఈ ఘనత సాధించాడు. ఢీల్లీ ఇంటర్నేషనల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో D.K. శర్మను ఓడించడం ద్వారా GM గుకేశ్ హోదా పొందాడు. దీనితో GM హోదా పొందిన 59వ భారతీయుడిగా గుర్తింపు పొందారు.

## సుప్రీంకోర్టు జడ్జీలుగా దినేశ్, సంజీవ్‌కు పదోన్నతి

సుప్రీంకోర్టు జడ్జీలుగా కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దినేశ్ మహేశ్వరి ఢిల్లీ హైకోర్టు జడ్జీ జస్టిస్ AJ సంజీవ్ S V. ఖన్నాకు పదోన్నతి కల్పించాలని సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయించింది. ఈ కొలిబియంలో రంజన్ గొగొయ్‌తో పాటు సిక్రి, బాబ్డే, రమణ, అరుణ్‌మిశ్రాలు ఉన్నారు.

## ఢిల్లీ కాంగ్రెసు అధ్యక్షురాలిగా షిలా

కాంగ్రెసు పార్టీ ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షురాలిగా మాజీ ముఖ్యమంత్రి షిలా దిక్షత్‌ను నియమించారు. ఆమెతో పాటు పార్టీ కార్యదర్శిగా దేవేందర్ యాదవ్, హరున్ యాసఫ్, రాజేశ్‌లు ఉన్నారు.

## ICC కార్యదర్శిగా మను సాహ్ని

ICC ముఖ్య కార్యనిర్వాహక అధికారి (CEO) గా మీడియా ప్రోఫెషనల్ మను సాహ్ని నియమితులయ్యారు. ఈయన వివిధ పదవుల్లో పనిచేశారు.

## లి-నింగ్ బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీకాంత్

చైనా స్పోర్ట్స్ బ్రాండ్ లి - నింగ్ బ్రాండ్ అంబాసిడర్‌గా భారత షట్లర్ కిడాంబి శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు లి - నింగ్ 4 సం// కాలానికి శ్రీకాంత్‌తో రూ// 35 కోట్లకు ఒప్పందం కుదుర్చుకుంది.

## జాతీయ మానవ హక్కుల సంఘం సెక్రటరీ

జాతీయ మానవ హక్కుల సంఘం సెక్రటరీగా జైదీప్ గోవింద్ నియమితులయ్యారు. జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను 1993 సం// ఏర్పాటు చేశారు. ప్రధాన కార్యలయం ఢీల్లీలో ఉంది దీని ఛైర్మన్‌గా H.L.దత్తు

## రాజస్థాన్ స్పీకర్‌గా CP జోషి

రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్‌గా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు C.P.జోషిని నియమించారు. ఈయన రాజస్థాన్‌లో నాథ్ ద్వారా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. 15వ లోక్‌సభలో జోషి భిల్వారా నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించారు.

## SSB డైరెక్టర్ జనరల్‌గా కుమార్

ప్రముఖ IPS అధికారి కుమార్ రాజేష్ చంద్రను సహస్త్రా సీమ బల్ (SSB) కి డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. ఈయన 2021 సం// డిసెంబరు 31 వరకు పదవిలో కొనసాగుతారు.

## తైవాన్ ప్రధానిగా Su-Tseng-chang

తైవాన్ ప్రధానిగా Su-Tseng-changని ఆదేశ అధ్యక్షుడు Tsai-Ing-wen నియమించారు. డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ స్థానిక ఎన్నికలలో బలహీన పడటం వలన ఈ మార్పు జరిగింది.

## యస్ బ్యాంకు తాత్కాలిక ఛైర్మన్‌గా బ్రహ్మదత్

నాన్ ఎగ్జిక్యూటివ్ తాత్కాలిక ఛైర్మన్‌గా బ్రహ్మదత్‌ను నియమించినట్లు యస్ బ్యాంకు ప్రకటించింది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం - 1949 నిబంధనల కింద యస్ బ్యాంకు బోర్డు పార్ట్ టైం ఛైర్మన్‌గా దత్ నియామకానికి RBI ఆమోదముద్ర వేసినట్లు జనవరి 11 (2019)న ప్రకటించింది. దత్‌కు 70 సం|| వచ్చేంతవరకు పదవిలో కొనసాగుతారు.

## వెనుజులా అధ్యక్షుడిగా నికోలస్ మదురో

వెనుజులా అధ్యక్షుడిగా నికోలస్ మదురో రెండవసారి భాద్యతలు చేపట్టారు. ఆదేశ రాజధాని కారకస్ లో జరిగిన కార్యక్రమంలో మదురో ప్రమాణ స్వీకారం చేశారు. వెనుజులాలో జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్షపేత నిషేధానికి గురికావడం వలన నికోలస్ మదురో తిరిగి ఎన్నికయ్యారు.

## తాత్కాలిక CBI డైరెక్టర్‌గా నాగేశ్వరరావు

నరేంద్రమోదీ నేతృత్వంలోని అత్యున్నత స్థాయి కమిటీ CBI డైరెక్టర్‌గా ఉన్న ఆలోక్ వర్మను పదవి నుండి తప్పించింది. ఆలోక్ వర్మను కేంద్ర హోంశాఖ పరిధిలో అగ్నిమాపక సేవలు సివిల్ డిఫెన్స్ హోంగార్డుల డైరెక్టర్ జనరల్‌గా నియమించారు.

## SEBI రీసెర్చ్ ఎడ్వైజరీ కమిటీ చీఫ్‌గా శంకర్

సెక్యురీటి అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) రిసెర్చ్ ఎడ్వైజరీ కమిటీ చీఫ్‌గా శంకర్ డే ని నియమించారు. SEBI కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది.

## ప్రపంచ బ్యాంక్ ప్రెసిడెంట్ జిమ్ యోంగ్

ప్రపంచ బ్యాంక్ ప్రెసిడెంట్ జిమ్ యోంగ్ కిమ్ (దక్షిణకొరియా) 2019 జనవరి 8న తన పదవికి రాజీనామా చేశారు. దీనితో కొత్త చీఫ్ నియమితులయ్యే దాకా వరల్డ్ బ్యాంక్ CEO క్రిస్టలీనా జార్జియేవా తాత్కాలిక ప్రెసిడెంట్ బాధ్యతలు నిర్వర్తించారు. వాస్తవానికి కిమ్ పదవికాలం 2022 వరకు ఉంది.

## ఉబెర్ ఈట్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా అలియాభట్

ప్రపంచంలోనే అత్యధిక నెట్‌వర్క్ కలిగిన ఉబెర్ ఈట్స్‌కు అలియభట్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు. ఆమెతో ఎవ్విరిడే మూమెంట్స్ పెరిట వినూత్న ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.

## CBI చీఫ్‌గా ఆలోక్ వర్మ

CBI డెరెక్టర్‌గా ఆలోక్‌వర్మను పునఃనియమిస్తూ సుప్రింకోర్టు తీర్పు నిచ్చింది. ఆయనను తొలిగించాలంటే ప్రధాని నెత్రుత్వంలోని త్రిసభ్య కమిటీని వేయాలని ఆ కమిటీ నిర్ణయం మేరకు తొలగించాలని సుప్రింకోర్టు కోరింది.

## IMF ప్రధాన ఆర్ధికవేత్తగా గీతా గోపినాధ్

అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF) ప్రధాన ఆర్ధికవేత్తగా ప్రముఖ భారతీయ అమెరికన్ అర్ధశాస్త్ర నిపుణురాలు గీతా గోపినాధ్ బాధ్యతలు అందుకున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు. ఈమెకు ఉడ్రో విల్లస్ పెలోషిప్ పురస్కారం దక్కింది. కేరళ ముఖ్యమంత్రికి ఆర్ధిక సలహాదారుగా వ్యవహరించారు.

## చైనాలో భారత రాయబారిగా విక్రమ్

చైనాలో భారత రాయబారిగా విక్రమ్ మిస్రీ భాద్యతలు స్వీకరించారు. ఈయన గతంలో ఐరోపా, ఆఫ్రికా, ఆసియా, ఉత్తర అమెరికాలో రాయబారిగా పని చేశారు.

## సాహిత్య అకాడమీ చైర్మన్‌గా ఇనాక్

AP ప్రభుత్వం సాహిత్య అకాడమి చైర్మన్‌గా కోలకలూరి ఇనాక్‌ను నియమించారు. సంగీత నృత్య అకాడమీ చైర్మన్‌గా వందేమాతరం శ్రీనివాస్, జానపదకళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ పోట్లూరి హరికృష్ణ నియమితులయ్యారు.

## BJP మ్యాని ఫెస్టో కమిటీ చైర్మన్‌గా రాజ్‌నాధ్

త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల కోసం BJP 17 కమిటీలను నియమించింది. సంకల్ప పత్ర (మ్యానీఫెస్టో కమిటీ చైర్మన్‌గా కేంద్ర హోం శాఖ మంత్రి రాజ్‌నాధ్ సింగ్ నియమితులయ్యారు.

## పాకిస్తాన్‌లో కొత్త ప్రధాన న్యాయమూర్తి

పాకిస్తాన్ కోర్టులో జస్టిస్ ఆసిఫ్ సయీద్ ఖోసా కొత్త ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నియమకాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం ధృవికరించింది.

## CIC చీఫ్‌గా సుధీర్ భార్గవా

సుధీర్ భార్గవ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమీషనర్‌గా నియమితులయ్యారు. ఇతనితో పాటు నలుగురు సభ్యులను నియమించారు. మొత్తం సభ్యులు 7గురు ఉంటారు.

## AIGJDC చైర్మన్‌గా అనంత పద్మనాభన్

ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ (AIGJDC) చైర్మన్‌గా NAC జువెలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ అనంత పద్మనాభన్ ఎన్నికయ్యారు. దేశంలో రత్నాలు, ఆభరణాల పరిశ్రమకు అత్యున్నత సంఘంగా ఏఐజిజెడిసి వ్యవహరిస్తుంది. రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగుతారు.

## దక్షిణ మధ్య రైల్వే CPROగా రాకేశ్

దక్షిణ మధ్య రైల్వే ఛీఫ్ పీఆర్వోగా CH రాకేశ్ పదవి బాధ్యతలు చేపట్టినారు. ఈయన 2017 సం// ఉత్తమ జనరల్ మేనేజరుగా అవార్డు అందుకున్నారు.

## నేపాల్ ఛీఫ్ జస్టిస్‌గా చోలేంద్ర

నేపాల్ సుప్రింకోర్టు 29వ ప్రధాన న్యాయమూర్తిగా చోలేంద్ర షంషేర్ జేబీ రాణా ప్రమాణ స్వీకారం చేశారు. చోలేంద్రతో దేశ అధ్యక్షురాలు విద్యాదేవి భండారి ప్రమాణం చేయించారు. ఛీఫ్ జస్టిస్ ఓం ప్రకాశ్ మిశ్రా స్థానంలో బాధ్యతలు చేపట్టిన చోలేంద్ర నాలుగు సం//రాల పాటు పదవిలో కొనసాగుతారు.

## LIC తాత్కాలిక ఛైర్మన్‌గా హేమంత్ భార్గవ

LIC తాత్కాలిక ఛైర్మన్‌గా హేమంత్ భార్గవ్‌ను ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆయన LICలోనే సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఈయన VK శర్మ స్థానంలో బాధ్యతలు స్వీకరించారు.

## CCT కార్యదర్శిగా PK సింగ్

కాంపిటేషన్ కమీషన్ ఆఫ్ ఇండియా కార్యదర్శిగా ప్రమోద్ కుమార్‌సింగ్ నియమితులయ్యారు. ఇంతకుముందు ఈయన CCIకి సలహాదారుడిగా ఉన్నారు. CCI 2003లో ప్రారంభం అయింది. వ్యాపార రంగంలో మోసపూరిత చర్యలు జరుగకుండా గట్టి చర్యలు తీసుకుంటుంది.

## ఆర్చరీ అసోషియేషన్ అధ్యక్షుడిగా రావ్

B.V.P రావ్ ఆర్చరీ అసోషియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు ఇతని ఎన్నిక ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగాయి.

## కేంద్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా సుధీర్ భార్గవ

కేంద్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా సుధీర్ భార్గవను ప్రభుత్వం నియమించింది. ఈయన 4 సం// రాల పాటు CICగా కొనసాగుతారు. CICలో ప్రధాన కమిషనర్ తో పాటు 11 మంది కమిషనర్లు ఉంటారు.

## రైల్వే బోర్డు ఛైర్మన్‌గా వినోద్‌కుమార్

భారత రైల్వే బోర్డు ఛైర్మన్‌గా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ ఎంపికయ్యారు. ప్రస్తుతం ఛైర్మన్ అశ్వనీలోహని పదవి కాలం ముగియటంతో ఈయనను ఆ పదవిలో నియమించారు.

## FAOలో భారత ప్రతినిధిగా రాజేందర్

UNOలోని ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ (FAO)లో భారత ప్రభుత్వ శాశ్వత ప్రతినిధిగా తెలంగాణకు చెందిన IAS అధికారి రాజేందర్ నియమితులయ్యారు.

# డిసెంబరు - 2018

## ICC హాల్ ఆఫ్ ఫేమ్‌లో రికీ పాంటింగ్

ఆస్ట్రేలియా క్రికెటర్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్‌కు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ICC) హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు లభించింది. ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్‌లో ఆస్ట్రేలియాకే చెందిన బౌలర్ గ్లెన్ మిక్ గ్రాత్ హాల్ ఆఫ్ ఫేమ్ ట్రోఫీని అందజేశారు.

## ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక సీజేగా ప్రవీణ్

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మొట్టమొదటి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సి. ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. హైకోర్టుకు కేటాయించిన 14 మంది న్యాయమూర్తుల్లో అందరికంటే సీనియర్ కావడంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 223 ప్రకారం రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఆయన్ను తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. 2019 జనవరి 1వ తేదీన భాధ్యతలు చేపడతారు.

## తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా రాధాకృష్ణన్

ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ TBN రాధాకృష్ణన్ కొత్త సం// 2019 జనవరి 1 నుండి తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగుతారు. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు.

## ఇండియా చీఫ్ బాక్సింగ్ కోచ్‌గా కుట్టప్పా

ఇండియా చీఫ్ బాక్సింగ్ కోచ్‌గా CA కుట్టప్పాను నియమించారు. ఈయన ద్రోణాచార్య అవార్డు గ్రహిత

## ఫెడెక్స్ అధ్యక్షుడిగా భారత సంతతి వ్యక్తి

బహుళ జాతి కొరియర్ సేవల సంస్థ ఫెడెక్స్ ఎక్స్‌ప్రెస్ అధ్యక్షుడిగా CEOగా భారత సంతతికి చెందిన రాకేశ్ సుబ్రమణియం నియమితులయ్యారు. ప్రస్తుతం ఈయన ఫెడెక్స్ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. 2019 జనవరి 1 నుండి భాధ్యతలు స్వీకరిస్తారు.

## కార్పోరేషన్ బ్యాంకు కొత్త MD, CEO

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ కార్పోరేషన్ బ్యాంకు MD, CEOగా పి.వి.భారతి నియమితులయ్యారు. ప్రస్తుతం కెనరా బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు.

## అమెరికా రక్షణమంత్రిగా ప్యాట్రిక్

అమెరికా రక్షణ మంత్రిగా జిమ్ మాటిస్ స్థానంలో ఆయన సహాయకుడు ప్యాట్రిక్ షానహాన్‌ను నియమించనున్నట్లు అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. పలు విధానపరమైన అంశాలపై ట్రంప్‌తో విభేధించిన మాటిస్ తన పదవికి రాజీనామా ప్రకటించారు.

## ప్రణబ్ కె.దాస్

సెంట్రల్ బోర్డు ఆఫ్ పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ ఛైర్మన్‌గా ప్రణబ్ కె. దాస్ ను నియమించారు. కె.రమేష్ స్థానంలో ప్రణబ్ కె. దాస్‌ను నియమించారు. ఇందుకు సంభందించిన ఉత్తర్వులను కేంద్రం జారీ చేసింది.

## ఇన్ఫోసిస్ CFOగా నీలాంజన్ రాయ్

ఇన్ఫోసిస్ చీఫ్ ఫైనాన్షియల్ అధికారి (CFO) నీలాంజన్ రాయ్ ను నియమిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. 2019 మార్చి 1న ఇన్ఫోసిస్ CFOగా రాయ్ భాద్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుతం ఈయన భారతీ ఎయిరటెల్ గ్లోబల్ CFOగా ఆయన బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## అమెరికాలో భారత రాయబారిగా హర్షవర్ధన్

అమెరికాలో భారత నూతన రాయబారిగా హర్షవర్ధన్ ష్రింగ్లాను నియమిస్తు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం అమెరికాలో భారత రాయబారిగా కోనసాగుతున్న నవ్ తేజ్ సర్నా స్థానంలో హర్షవర్ధన్ భాద్యతలు చేపట్టనున్నారు. ఈయన IFS అధికారి. ఈయన గతంలో థాయ్‌లాండ్, వియత్నాం, ఇజ్రాయేల్, దక్షిణాఫ్రికాల్లో భారత రాయబారిగా పని చేస్తున్నారు.

## ఇండియా ఉమెన్ క్రికెట్ కోచ్

W.V. రామన్ ను భారత మహిళ క్రికెట్ కోచ్‌గా నియమించారు. ఇతను తమిళనాడు రాష్ట్రానికి చెందిన వ్యక్తి ఇతను ఇంతకు ముందు బెంగాల్ రంజీ ట్రోఫీకి కోచ్ గా పనిచేసినారు.

## స్విఫ్ట్ ఇండియా ఛైర్మన్ గా అరుంధతీ భట్టాచార్య

మాజీ ఛైర్మన్ అరుంధతీ భట్టాచార్య స్విఫ్ట్ (సొసైటీ ఫర్ వరల్డ్ వైడ్ ఇంటర్ బ్యాంకు ఫైనాన్షియల్ టెలికమ్యూనికేషన్) ఇండియా ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. ఇటీవల పదవీకాలం ముగిసిన M.V. నాయర్ స్థానంలో ఆమె నియమితులయ్యారు.

## ఫిక్కి అధ్యక్షునిగా సందీప్ సోమానీ

ఫెడరేషన్ ఆఫ్ ఇండియాన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) నూతన అధ్యక్షునిగా శానిటరీ వేర్ ఉత్పత్తి సంస్థ సందీప్ సోమానీ ఎంపికయ్యారు. సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా సేవలందించిన ఆయన ప్రెసిడెంట్ పదవికి ఎన్నికైనట్లు ఫిక్కీ ప్రకటించింది.

## మిజోరం కొత్త CMగా జోరంథంగా ప్రమాణస్వీకారం

ఈశాన్య రాష్ట్రం మిజోరాం కొత్త ముఖ్యమంత్రిగా మిజోనేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్) అధ్యక్షుడు జోరంథరంగా 2018 డిసెంబరు 15న ప్రమాణం చేశారు. ఆయనతో పాటు మరో 11 మంది మంత్రుల చేత గవర్నర్ రాజశేఖరన్ ఐజ్వాల్‌లోని రాజ్ భవన్‌లో ప్రమాణం చేయించారు. మిజోరాం శాసనసభలో మొత్తం 40 స్థానాలుండగా ఇటీవల ఎన్నికల్లో MNF 26 సీట్లు గెలవడం జరిగింది. జోరంథంగా 1998, 2003 సం//రాల్లో ముఖ్యమంత్రిగా పని చేశారు.

## NBE సభ్యుడిగా డాక్టర్ సుధాకర్

నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ (NBE) సభ్యునిగా ప్లాస్టిక్ సర్జన్ నిపుణుడు ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి సుధాకర్ నియమితులయ్యారు. ఈయనకు డాక్టర్ రప్పికాంత్ దేవ్ నుండి నియామక పత్రాలు అందుకున్నారు.

## అదనపు సోలిసిటర్ జనరల్

కేంద్ర ప్రభుత్వం మాధవి దివెన్‌ను అదనపు సోలిసిటర్ జనరల్‌గా నియమించింది. ఈ పదవికి మూడవ మహిళగా రికార్డు సృష్టించింది. 2020 సం// జూన్ 30 వరకు పదవిలో కోనసాగుతారు.

## FICCI వైస్ ప్రెసిడెంట్‌గా ఉదయ్ శంకర్

FICCI వైస్ ప్రెసిడెంట్‌గా ఉదయ్ శంకర్‌ను నియమించారు. FICCI (Federation of Indian Chambers of Commerce and Industry ) 2018 - 19 సంవత్సరాని వైస్ ప్రెసిడెంట్‌గా భాద్యతలు నిర్వహిస్తారు.

## శ్రీలంక ప్రధానిగా విక్రమ సింఘె

శ్రీలంక ప్రధానిగా రణిల్ విక్రమ సింఘె ప్రమాణ స్వీకారం చేశారు. అదేశ అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అక్టోబరు నెలలో రాజకీయ కారణాలతో విక్రమ సింఘెను తొలిగించి ఆస్థానంలో రాజపక్సేను నియమించారు. పార్లమెంటును కూడా రద్దు చేసి ముందస్తూ ఎన్నికలకు ఆదేశాలు ఇచ్చారు. ఈ నిర్ణయాలను సుప్రింకోర్టు రద్దు చేసి విక్రమ సింఘెను తిరిగి నియమించాలని ఆదేశించింది.

## తెలంగాణ ముఖ్యమంత్రిగా KCR

తెలంగాణకు 2వ సారి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (K.C.R.) 2018 డిసెంబరు 13వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు. తెలుగు రాష్ట్రాల గవర్నర్ ESL నరసిం హస్ ప్రమాణ స్వీకారం చేయించారు. 2014 సం||లో తొలిసారి KCR ముఖ్యమంత్రి అయినారు.

## IB చీఫ్ రాజీవ్ పదవీకాలం పొడిగింపు

ఇంటిలిజెన్స్ బ్యూరో (IB) చీఫ్ రాజీవ్ జైన్, రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (RAW-రా) కార్యదర్శి అనిల్ ధస్మనాల పదవీ కాలాన్ని ఆరు నెలలు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## FTII ఛైర్మన్‌గా బ్రజేంద్ర పాల్

ఫిలిం మరియు టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఛైర్మన్‌గా బ్రజేంద్ర పాల్‌సింగ్‌ను నియమించారు. ఈ నియామకం సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగింది.

## మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా కమల్ నాథ్

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా కమల్‌నాథ్‌ను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. ఈయనకు ముందు ముఖ్యమంత్రిగా శివరాజ్ సింగ్ చౌహాన్ పనిచేశారు.

## రాజస్థాన్ ముఖ్యమంత్రిగా అశోక్

రాజస్థాన్ ముఖ్యమంత్రిగా అశోక్ గహ్లోత్ ఎన్నికయినారు ఉపముఖ్యమంత్రిగా సచిన్‌పైలట్‌ను ఎన్నుకున్నారు. మూడవసారి రాష్ట్రానికి సేవలందించే అవకాశాన్ని కల్పించినందుకు రాహుల్‌కు కృతజ్ఞలు తెలిపారు.

## RBI గవర్నర్‌గా శక్తి కాంతదాస్

ఢిల్లీ RBI కొత్త గవర్నర్‌గా శక్తికాంత దాస్‌ను నియమిస్తూ అనూహ్య నియర్ణం తీసుకుంది. ఈయన మూడు సంవత్సరాల పాటు పదవీలో కొనసాగుతారు. ఈయన 15వ ఆర్థిక సంఘం సభ్యుడిగా దాస్‌ను ప్రభుత్వం నియమించింది.

## వాల్ మార్ట్ CBOగా అగర్వాల్

వాల్ మార్ట్ ఆఫ్ ఇండియా US రిటైలర్ మెజర్ సమీర్ అగర్వాల్‌ను ఛీఫ్ బిజినెస్ ఆఫీసర్‌గా నియమించారు. ఆగర్వాల్ కాస్ట్ ఎనలసిస్ ఈ కామర్స్‌లలో నైపుణ్యం కలిగిన వ్యక్తి.

## ప్రధాన ఆర్థిక సలహాదారుగా కృష్ణమూర్తి

ఇండియన్ స్కూలు ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్ కృష్ణమూర్తి సుబ్రమణ్యన్‌కి కీలక పదవి దక్కింది. కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారుగా (CEA)గా నియమించింది. RBI అకాడమీ బోర్డులో సుబ్రమణ్యంకు స్థానం ఉంది. ఈ పదవిలో ఇంతకు ముందు అరవింద్ సుబ్రమణ్యన్ ఉన్నారు.

## UN సామాజిక, ఆర్థిక కమిటీలో ప్రీతి

సీనియర్ సామాజిక వేత్త ప్రీతి సారిన్ U.N సామాజిక, ఆర్థిక కమిటీలో మెంబరుగా నియమకం అయినారు. ఈమె నాలుగు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. 2019 జనవరి 1 నుండి పదవి భాద్యతలు స్వీకరిస్తారు.

## IL & FS COOగా శివరామన్

ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ లీజింగ్ అండ్ ఫైనాన్స్ (IL & FS) గ్రూప్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (COO)గా N.శివరామన్ నియమితులయ్యారు. ఈయన ఇప్పటివరకు L & T ఫైనాన్స్ హోల్డింగ్స్‌కు ప్రెసిడెంట్‌గా ఉన్నారు.

## మెక్సికో నూతన అధ్యక్షుడు

మెక్సికోకు నూతన అధ్యక్షుడిగా వామపక్ష నేత అండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఓబ్రాడార్ ఎన్నికయినారు, అక్కడి ప్రభుత్వం వ్యవహారాలశాఖ తెలియజేసింది.

## మహారాష్ట్ర CMDగా రాజీవ్

బ్యాంక్ ఆఫ్ మహరాష్ట్ర CMDగా AS రాజీవ్‌ను నియమించారు. ఇంతకు ముందు ఈయన ఇండియన్ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించారు.

## ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్

ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ వైస్ ఛైర్మన్‌గా రనీంద్రసింగ్‌ను నియమించారు. ఇలా ఒక భారత్ సభ్యుడిని నియమించడం చరిత్రలో మొదటిసారి.

## మదనపల్లి వాసికి UNOలో పదవి

UNOలో ఇండియన్ పర్మినెంట్ మిషన్ డిప్యూటీ చీఫ్‌గా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐఎఫ్ఎస్ అధికారి కాకుమాను నాగరాజు నాయుడు నియమితులయ్యారు. ఈయన ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం న్యూయార్క్‌లోని UNO డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్‌గా నియమించింది.

### నవంబరు - 2018

## UPSC ఛైర్మన్‌గా అరవింద్

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా అరవింద్ సక్సేనా నియమితులయ్యారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ మేరకు అధికారిక ప్రకటన చేశారు. ఈయన 2020 ఆగస్టు 7 వరకు పదవిలో కోనసాగుతారు. 2015 సం లో సభ్యుడిగా చేరారు.

## నైపుణ్యాభివృద్ధి సంస్థ అధిపతిగా నాయక్

జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ అధిపతిగా L అండ్ T ఛైర్మన్ A.M నాయక్‌ను నియమించినట్లు కేంద్ర పెట్రోలియంశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు.

## సిఇఒగా సుఖీస్‌ల అరోరా

కేంద్ర ప్రధాన ఎన్నికల కమీషనర్‌గా సునీల్ అరోరా నియమితులయ్యారు. ఈ మేరకు అరోరా నియామకానికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదం తెలిపారు. ప్రస్తుత సిఇఒ రావత్ స్థానంలో అరోరా 2018 డిసెంబరు 2వ తేదీన పదవి బాధ్యతలు స్వీకరిస్తారు.

## యుఎన్ఒ పర్యావరణ కార్యక్రమం

యుఎన్ఒ పర్యావరణ కార్యక్రమం నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా టాంజానియా దేశస్థుడు డోయిస్ ఎంసుయా నియమితులయ్యారు. ప్రస్తుత డైరెక్టర్ ఎరిక్ సోల్హెయ్ రాజీనామా చేయడంతో ఎంసుయా ఆ పదవి చేపట్టారు.

## మిల్లీ బాబి UNICEF గుడ్‌విల్ అంబాసిడర్

మిల్లీ బాబి బ్రౌన్‌ని UNICEF గుడ్‌విల్ అంబాసిడర్‌గా నియమించారు. ప్రపంచ చిల్డ్రన్స్ డే సందర్భంగా ఈమెను నియమించారు.

## డాసిల్ అధ్యక్షుడిగా కన్నడ వైద్యుడు

అంతర్జాతీయ చర్మవైద్య సౌందర్య శాస్త్రచికిత్స నిపుణుల సంఘానికి (డెర్మటాలజిస్ట్ అండ్ ఆస్థెటిక్ సర్జన్స్ ఇంటర్నేషనల్ లీగ్ - డాసిల్) కన్నడ వైద్యుడు డా.వెంకటరామ్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. కర్నాటక నుంచే కాకుండా భారతదేశం నుంచి ఈ సంఘానికి అధ్యక్షులుగా నియమితులయ్యారు.

## అపోలో టైర్స్‌కు సచిన్ ప్రచారం

అపోలో టైర్స్‌కు ప్రచారకర్తగా సచిన్ టెండుల్కర్‌ను ఎంపిక చేసినట్లు సంస్థ తెలియజేసింది. సచిన్ ఈ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తారు.

## వాట్సప్ ఇండియా అధిపతిగా బోస్

ప్రముఖ మేనేజింగ్ యాప్ వాట్సప్ ఇండియా అధిపతిగా అభిజిత్ బోస్ వాట్సప్ నియమితులయ్యారు. ఈయన 2019 సంవత్సరంలో పదవి బాధ్యతలు స్వీకరిస్తారు. గురుగ్రామ్ కేంద్రంగా పూర్తి దేశీయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వాట్సప్ ప్రకటించింది. దీని ప్రధాన కార్యాలయం కాలిఫోర్నియా.

## ఇంటర్‌పోల్ అధ్యక్షుడిగా యాంగ్

అంతర్జాతీయ పోలీసు సంస్థ ఇంటర్‌పోల్ నూతన అధ్యక్షుడిగా దక్షిణ కొరియాకు చెందిన కిమ్ జోంగ్ - యాంగ్ ఎన్నికయ్యారు. దూబాయ్‌లో జరిగిన సర్వ సభ్య సమావేశం అనంతరం ఇంటర్ పోల్ ప్రకటించింది. 2020 వరకు పదవిలో కోనసాగుతారు.

## UIDAI CEOగా పాండే

యూనిక్ ఐడెంటి ఫికేషన్ అధారీటీ ఆఫ్ ఇండియా (UIDAI) CEOగా అజెయ్ భూషన్ పాండేను నియమించారు. ఈతను IAS అధికారి.

## IWAI ఛైర్మన్‌గా జలాజ్ శ్రీవాస్తవ

ఇన్ల్యాండ్ వాటర్ వెస్ అధారీటి ఆఫ్ ఇండియా (IWAI) ఛైర్మన్‌గా జలాజ్ శ్రీవాస్తవను నియమించారు ఇతను ఇదే శాఖలో అడిషనల్ సెక్రటరీగా పని చేస్తున్నారు.

## ఈడీ పూర్తిస్థాయి డైరెక్టర్‌గా మిశ్రా

ఎన్ఫోర్స్‌మెంటు డైరెక్టరేట్ (ఈడీ) పూర్తిస్థాయి డైరెక్టర్‌గా IAS అధికారి SK. మిశ్రాను నియమించారు. ఈ రెండు సం// రాలు పదవిలో కోనసాగుతారు.

## గూగుల్ క్లౌడ్ కొత్త CEOగా కురియన్

గూగుల్ క్లౌడ్ తదుపరి ముఖ్య కార్యనిర్వహణాధికారి (CEO)గా భారత సంతతికి చెందిన అమెరికా వాసి థామస్ కురియన్ బాధ్యతలు చేపట్టనున్నారు. వీరిది కేరళ రాష్ట్రం. ఈయన ఈ పదవిలో 2019 జనవరి నుండి ఉంటారు.

## ఇన్ఫోసిస్ తాత్కాలిక CEOగా జయేష్

ఇన్ఫోసిస్ దేశంలో అతిపెద్ద IT కంపెనీ తాత్కాలిక CEO గా జయేష్ సంగ్రజ నియమితులయ్యారు. ఈయన రంగనాథ్ స్థానంలో నియమితులయ్యారు.

## ఐర్లాండ్ అధ్యక్షుడిగా హిగ్గిన్స్

ఐర్లాండ్ అధ్యక్షుడిగా రెండవసారి మెకేల్ డి హిగ్గిన్స్ ఎన్నికయినారు. ఆయనకు 56 శాతం ఓటింగ్ రాగా అతని ప్రత్యర్ధి పీటర్ కెన్‌కు 23.1 శాతం ఓట్లు వచ్చాయి.

## అమెరికాలో నియోమి రావ్‌కు కీలక పదవి

ప్రముఖ భారతీయ అమెరికన్ న్యాయవాది నియోమీరావ్‌కు అమెరికాలో కీలక పదవి లభించింది. శక్తివంతం అయిన DC (డిస్ట్రిక్ట్ ఆఫ్ కోలంబియా) సర్క్యూట్ అపీళ్ల న్యాయస్థానం న్యాయమూర్తిగా ఆమెను డోనాల్డ్ ట్రంప్ నామినెట్ చేశారు.

## యునిసెఫ్ ఇండియా యువ రాయబారిగా హిమదాస్

స్ప్రింటర్ హిమదాస్ యునిసెఫ్ ఇండియా తొలి యువ రాయబారిగా నియమితురాలైంది. ఈ విషయాన్ని యునిసెఫ్ వెల్లడించింది. హిమదాస్ 2018 ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన సంగతి తెలసిందే.

## భారత అంబాసిడర్‌గా నీలాంబర్

నేపాల్ ప్రభుత్వం భారతదేశంలో నీలాంబర్ ఆచార్యను అంబాసిడర్‌గా నియమించింది. ఈయన సేవియ రాజకీయ వేత్త మరియు న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు.

## పాలస్తీనాకు G.77 అధ్యక్ష బాధ్యతలు

UNOకి చెందిన G-77 దేశాల కూటమి అధ్యక్షత బాధ్యతలు పాలస్తీనా స్వీకరించనుంది. 195 దేశాల సభ్యత్వం ఉన్న జనరల్ అసెంబ్లీలో అమెరికా, ఇజ్రాయిల్, ఆస్ట్రేలియా ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశాయి.

## C.C.I చైర్మన్‌గా గుప్తా

మాజీ IAS ఆఫీసర్ అశోక్ కుమార్ గుప్తా కాంపిటిషన్ కమీషన్ ఆఫ్ ఇండియా చైర్మన్‌గా (CCI) నియమింపబడ్డారు. సుధీర్ మిట్టల్ స్థానంలో ఈయనను నియమించారు. ఈయన 2022 సం// వరకు పదవిలో కోనసాగుతారు

## మేఘాలయ లోకయుక్తగా ప్రణయ్ కుమార్

అస్సాం హైకోర్టు మాజీ న్యాయమూర్తి ప్రణయ్ కుమార్‌ను మేఘాలయ లోకాయుక్తగా నియమించారు. అతనితో పాటు నలుగురు సభ్యులను కూడా నియమించారు.

## భారత సంతతి గరిమెళ్లకు అమెరికాలో పదవి

అమెరికాలోని ప్రఖ్యాత జాతీయ సైన్సు బోర్డు సభ్యుడిగా భారత సంతతి ఆచార్యుడు ప్రొఫెసర్ సురేశ్ గరిమెళ్లను నియమించేందుకు అధ్యక్షుడు ట్రంప్ సుముఖత వ్యక్త చేశారు. ఈయన పదవీకాలం 6 సంవత్సరాలు.

## AP & TS ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తిగా చౌహాన్

కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ రాఘువేంద్ర సింగ్ చౌహాన్ తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టుకు బదిలి అయినారు. ఈయన కర్ణాటక హైకోర్టు జడ్జిగా 2015 సంవత్సరంలో నియమింపబడ్డారు. ఈయన స్వస్థలం రాఘువేంద్ర చౌహాన్.

## రాష్ట్ర సాంస్కృతిక రాయబారిగా లెనిన్

ప్రభుత్వం సాంస్కృతిక రాయబారిగా అనంతపురం జిల్లాకు చెందిన లెనిన్ బాబును నియమించింది. ఈయన రెండు సంవత్సరాల పాటు పదవిలో కోనసాగుతారు. తెలుగు భాష, సంస్కృతిపై అవగాహన కల్పిస్తారు.

## HDFC CEOగా ఆదిత్య

HDFC CEOగా ఆదిత్య పురిని రెండవసారి RBI నియమించింది. ఆయన నవంబరు 1, 2018 నుండి 2020 అక్టోబరు 26 వరకు కొనసాగుతారు.

## మావోయిస్టు పార్టీ చీఫ్‌గా కేశవరావు

మావోయిస్టు పార్టీ కొత్త చీఫ్‌గా సంబళ్ళ కేశవరావు నియమితులయ్యారు. ఈయన ముప్పాళ్ళ లక్ష్మణరావు (గణపతి) స్థానంలో ఈయనను నియమించారు.

## ఉమెన్స్ ప్రపంచ బాక్సింగ్ అంబాసిడర్‌గా మేరి

అయిదు సార్లు ప్రపంచ చాంపియన్ సాధించిన మేరి కోమ్‌ను ఉమెన్ ప్రపంచ బాక్సింగ్ అంబాసిడర్‌గా నియమించారు. 2018 -19 సం//రానికి అంబాసిడర్‌గా కొనసాగుతుంది.

## యూకో బ్యాంక్ CEOగా అతుల్ గోయెల్

యూకో బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్, CEOగా అతుల్ కుమార్ గోయెల్ బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇంతకు ముందు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు.

ర్ పి.వి.సింధు ప్రొ వాలీబాల్ లీగ్ ప్రచారకర్తగా వ్యవహరించనుంది. 2019 ఫిబ్రవరిలో ప్రొ వాలీబాల్ తొలి సిజన్ జరుగుతుంది.

## నాలుగు హైకోర్టుల CJలకు పదోన్నతి

నాలుగు వేర్వేరు హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు సుప్రీంకోర్టు జడ్జీగా పదోన్నతి లభించింది. హెమత్‌గుప్తా, అజయ్ రస్తోజి, ఎంఆర్‌షా, సుభాష్‌రెడ్డిలకు సుప్రీం జడ్జీలాగా నియమితులయ్యారు. వీరి నియామకంతో సంఖ్య 28కి చేరింది.

## సుప్రీంకోర్టు జడ్జిగా జస్టిస్ సుభాష్‌రెడ్డి నియామకం

గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సుభాష్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి రంజాన్ గోగోయ్ నేతృత్వంలో ధర్మాసనం చేసిన సిపార్సులను రాష్ట్రపతి రామ్‌నాధ్ కోవింద్ ఆమోద ముద్ర వేసినారు.

## సజాన్ జిందాల్ WSAకి ట్రెజరీయర్ నియామకం

సజాన్ జిందాల్‌ను ప్రపంచ స్టీల్ అసోషియేషన్ ట్రెజరీయర్‌గా నియమితులయ్యారు. ఈయన 2018 -19 సం రానికి ట్రెజరీయర్‌గా ఉంటారు.

## అక్టోబరు - 2018

## బ్రెజిల్ నూతన అధ్యక్షుడిగా బోల్సోనరో

అతిపెద్ద లాటిన్ అమెరికా దేశమైన బ్రెజిల్ తదుపరి అధ్యక్షుడిగా జయిర్ బొల్సొనరోను ప్రజలు ఎన్నుకున్నారు. ఈయన మాజీ సైనికుడు. ఈ ఎన్నికల్లో ఈయనకు 50% ఓట్లు వచ్చాయి.

## ఇథియోపియా తొలి మహిళా అధ్యక్షురాలిగా షాహ్లె

ఇథియోపియా తొలి మహిళా అధ్యక్షురాలిగా ఆదేశ పార్లమెంటు సభ్యులు షాహ్లె వర్క్‌జ్యూడె ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఇథియోపియా ప్రధానిగా అబీ అహ్మద్ ఉన్నారు.

## శ్రీలంక ప్రధానిగా రాజపక్సె

శ్రీలంక నూతన ప్రధానిగా మహిందా రాజపక్సె నియమితులయ్యారు. ఈమేరకు శ్రీలంక అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈమేరకు ప్రస్తుత ప్రధాని రణిల్ విక్రమ సింఘేకు చెందిన యునైటెడ్ నేషనల్ పార్టీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం నుంచి వైదొలగుతున్నట్లు సరిసేన పార్టీ యునైటెడ్ పీపుల్స్ ఫ్రీడమ్ అలియాన్ ప్రకటించింది.

## మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్

మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ - 2018 అందాల పోటీల్లో భారతీయ యువతి క్లారా సోసా రెండో స్థానంలో నిలిచారు. మయన్మార్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో మొదటి రన్నరప్‌గా మీనాక్షి చైదరి ఎంపికయ్యారు.

## అమెరికా FERC ఛైర్మన్‌గా భారతీయ వ్యక్తి

అమెరికా ఫెడరేషన్ ఎనర్జీ రెగ్యులేటరీ కమీషన్ (FERC) ఛైర్మన్‌గా భారతీయ సంతతికి చెందిన నెయిల్ ఛటర్జీ నియమితులయ్యారు. ఈమేరకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ పదవిలో ఉన్న కెవిన్ మేక్ రాజీనామా చేశారు.

## CBI తాత్కాలిక డైరెక్టర్‌గా నాగేశ్వరరావు

సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (CBI) తాత్కాలిక డైరెక్టర్‌గా ఒడిషా కేడర్ ఐపీఎస్ అధికారి మన్నెం నాగేశ్వరరావు నియమితులయ్యారు. ప్రస్తుతం CBIలో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అలోక్ వర్మ స్థానంలో ఈయనను నియమించారు.

## DRDL డైరెక్టర్‌గా డాక్టర్ దశరథరాం

హైదరాబాద్‌లోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లెబొరేటరీస్ (DRDL) డైరెక్టర్‌గా డాక్టర్ దశరథరాం నియమితులయ్యారు. ఈయన ప్రముఖ శాస్త్రవేత్త. M.S.R. ప్రసాద్ రక్షణ రంగంలో కీలక విభాగమైన మిస్సైల్స్ అండ్ స్ట్రాటజిక్ సిస్టంకు బదిలీ అయినారు.

## పేటియమ్ MDగా గుప్తా

పేటీయమ్ MD, CEOగా సతీష్ కె గుప్తాని నియమించారు. రెణుసత్తి స్థానంలో ఈయనను నియమించారు.

## అయిదు హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తుల నియామకం

కేంద్రం అయిదు హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులను నియమించింది. బొంబాయి హైకోర్టుకు N.H.పాటిల్, కోల్‌కతా హైకోర్టుకు D.K.గుప్తా, ఉత్తరాఖండ్ హైకోర్టుకు రమేష్ రంగనాధన్, గువాహటి హైకోర్టుకు A.S.బొప్పన్న, సిక్కిం హైకోర్టుకు విజయ్‌కుమార్ బిస్త్‌లను నియమించారు.

## వియాత్నాం అధ్యక్షుడిగా ట్రాంగ్

వియాత్నాం కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి గుయెన్ ఫూట్రాంగ్ దేశ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. జాతీయ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

## హిందూ ఎడిటర్‌గా సురేష్ నంబాత్

ది హిందూ పత్రిక తదుపరి ఎడిటర్‌గా సీనియర్ జర్నలిస్ట్ సురేష్ నంబాత్ నియమితులయ్యారు. పత్రిక ప్రచురణ సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఆయన పేరును ఖరారు చేశారు. ఈయన పద్మనాభన్ స్థానంలో నియమితులయ్యారు.

## మహిళా అంపైర్‌గా వృందా రాఠి

భారత క్రికెట్‌లో తొలిసారి ఓ మహిళ అంపైర్‌గా బాధ్యతలు నిర్వర్తించడం ఇదే మొదటిసారి. వృందా రాఠి (ముంబాయి), జనని (చెన్నై) జాతీయ స్థాయి మ్యాచ్‌లకు అంపైర్‌లుగా పనిచేసేందుకు అర్హులయినారు.

## అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్

అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ కొత్త ఛైర్ పర్సన్‌గా వాల్‌మార్ట్ ఇండియా సిఇఒ క్రిష్ ఐయ్యర్ నియమితులయ్యారు. ఈయన బోయింగ్ ఇండియా ప్రెసిడెంట్ ప్రత్యూషకుమార్ స్థానంలో నియమించారు.

## నోకియా బ్రాండ్ అంబాసిడర్‌గా భట్

మొబైల్ హ్యాండ్‌సెట్స్ తయారీ కంపెనీ నోకియాకు బాలివుడ్ నటి ఆలియా భట్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు. భారత్‌లో నోకియా ఫోన్స్ డిజైన్, సేల్స్ నిర్వహిస్తున్న HMD గ్లోబల్ ఇండియా తెలియజేసింది.

## జ్ఞానపీఠ్ ఎంపిక బోర్డు ఛైర్మన్

ఒడిషాకు చెందిన ప్రతిభా రాయ్ భారతీయ జ్ఞానపీఠ్ అవార్డు ఎంపిక బోర్డుకు ఛైర్‌పర్సన్‌గా ఎంపికయ్యారు. ఈమెకు 2011 సం||లో సాహిత్య సేవలకు గుర్తింపుగా జ్ఞానపీఠ్ అవార్డు లభించింది.

## యాంఫి ఛైర్మన్‌గా నిమేష్ షా

అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (యాంఫి) నూతన ఛైర్మన్‌గా ICICI ప్రూడెన్షియల్ మ్యూచువల్ ఫండ్ MD,CEO నిమేష్ షా ఎంపికయ్యారు. ఈయన ఎ.సుబ్రహ్మణ్యన్ స్థానంలో నియమితులయ్యారు.

## ఉత్తరాఖండ్ CJగా జస్టిస్ రంగనాథన్

తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ రమేష్ రంగనాథన్ పేరును ఉత్తరాఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా కొలిజియం సిఫార్సు చేసింది. ఈమేరకు కేంద్రం తెలియజేసింది.

## ఎయిర్ ఆసియా ఇండియా CEOగా సునీల్

ఎయిర్ ఆసియా ఇండియా CEOగా సునీల్ భాస్కర్‌ను నియమించారు. ఈయన ఇంతకుముందు వైస్ ఛైర్మన్‌గా ఉన్నారు.

## IDBI అధినేతగా రాకేశ్ శర్మ

తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో ఉన్న IDBI బ్యాంక్ ఛైర్మన్, CEOగా రాకేశ్ శర్మను నియమించారు. IDBI చీఫ్‌గా 6 నెలలు కొనసాగుతారు.

## సొలిసిటర్ జనరల్‌గా తుషార్ మెహతా

భారత సొలిసిటర్ జనరల్‌గా తుషార్ మెహతా నియామకాన్ని కేంద్రం ఆమోదించింది. ఆయన ప్రస్తుతం అదనపు సొలిసిటర్ జనరల్‌గా ఉన్నారు. ఇంతకు ముందు ఉన్న రంజిత్ కుమార్ పదవీకాలం పూర్తయింది.

## ISI చీఫ్‌గా అసిమ్ మునీర్

పాకిస్తాన్ నిఘా సంస్థ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్సీ అధిపతిగా లెఫ్టినెంట్ జనరల్ అసిమ్ మునీర్ నియమితులయ్యారు. ప్రస్తుత ISI చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ నవీద్ ముఖ్తార్ రిటైరయినారు.

## అమెరికా సుప్రీంకోర్టు జడ్జిగా బ్రెట్ కావెనా

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన వివాదాస్పద అభ్యర్థి, లైంగిక దుష్ప్రవర్తన ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రెట్ కావెనా అమెరికా సుప్రీంకోర్టు జడ్జిగా ప్రమాణం చేశారు. సుప్రీంకోర్టు 114వ న్యాయమూర్తిగా బ్రెట్ కావెనాతో ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్ న్యాయమూర్తుల కాన్ఫరెన్స్ రూమ్‌లో ప్రమాణం చేయించారు.

## పంకజ్ శర్మ

UNO నిరాయుధీకరణ కాన్ఫరెన్సులో భారత రాయబారిగా పంకజ్ శర్మ నియమితులయ్యారు. ఆయన భారత శాశ్వత ప్రతినిధిగా కూడా ఉన్నారు. అమన్‌దీప్ గిల్ స్థానంలో పంకజ్ శర్మను నియమించారు. నిరాయుధీకరణ కాన్ఫరెన్సు UNO అనుబంధ సంస్థ కాదు. దీన్ని 1979వ సం||లో ఏర్పాటు చేశారు.

## IAA అధ్యక్షుడిగా శ్రీనివాసన్ స్వామి

ఇంటర్నేషనల్ అడ్వర్టయిజింగ్ అసోసియేషన్ (IAA) ప్రపంచ అధ్యక్షుడిగా భారత్‌కు చెందిన శ్రీనివాసన్ స్వామి బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవి ఒక భారతీయుడి చేతిలోకి రావడం ఇదే తొలిసారి.

## ICICI చీఫ్‌గా సందీప్ బక్షి

ICICI బ్యాంక్ కొత్త CEOగా సందీప్ బక్షి నియమితులయ్యారు. ఈయనకు మూడు దశాబ్దాలకు పైగా బ్యాంకింగ్ రంగంలో అనుభవం ఉంది. చందా కొచ్చర్ స్థానంలో ఈయనను నియమించారు.

## అమెరికా అణుశక్తి విభాగం చీఫ్‌గా రీటా

భారత సంతతికి చెందిన రీటా బరన్వాల్ అమెరికా అణుశక్తి విభాగం అధిపతి అయినారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈమెను ఈ పదవికి నామినేట్ చేశారు. అణు సాంకేతిక పరిశోధన, నిర్వహణ, అభివృద్ధి బాధ్యతలను రీటా చేపట్టారు.

## 46వ భారత ప్రధాన న్యాయమూర్తిగా గొగోయ్

భారత 46వ ప్రధాన న్యాయమూర్తిగా రంజన్ గొగోయ్ బాధ్యతలు చేపట్టారు. ఈయన 2019 నవంబరు 17వ తేదీ వరకు అంటే 13 నెలలపాటు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవిలో ఉంటారు. గొగోయ్ సొంత రాష్ట్రం అస్సాం. ఈశాన్య భారతం నుండి భారత న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానానికి చేరిన తొలి వ్యక్తిగా ఆయన నిలిచారు. పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే "మాస్టర్ ఆఫ్ రోస్టర్"గా సుప్రీంకోర్టు కేసులను కేటాయించే విధానం అమలు చేసారు. ఈయన 2012 సం||లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

## హిమాచల్ ప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తిగా సూర్యకాంత్

హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకమయ్యారు. పంజాబ్ హర్యానా హైకోర్టులలో జడ్జిగా ఉన్న సూర్యకాంత్‌ను కొలిజియం సిఫార్సుల మేరకు హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. ఈయన హర్యానాకు అడ్వకేట్ జనరల్‌గా పనిచేశారు.

## అథ్లెటిక్స్ కమీషన్ సభ్యుడిగా బింద్రా

అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం ఎలైట్ అథ్లెటిక్స్ కమీషన్ సభ్యుడిగా భారత షూటింగ్ స్టార్ అభినవ్ బింద్రా నియమితుడయ్యాడు. షట్లర్ సైనా నెహ్వాల్ తరువాత ఈ అరుదైన గౌరవం దక్కించుకున్న రెండో భారతీయుడు.

## IMF ప్రధాన ఆర్థికవేత్తగా గీతా

భారత సంతతికి చెందిన గీతా గోపినాథ్ ప్రధాన ఆర్థికవేత్త (చీఫ్ ఎకనమిస్ట్)గా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (IMF) నియమించింది. ప్రస్తుతం ఈ పదవిలో మౌరిస్ అబ్స్ట్ ఫెల్డ్ 2018 డిసెంబరులో పదవి విరమణ చేస్తారు. రఘురామ్ రాజన్ తర్వాత ఆ పదవిని చేపడుతున్న రెండవ భారతీయ వ్యక్తి ఆమె. 40 పరిశోధన పత్రాలు రచించారు.

## NFRA చీఫ్‌గా రంగాచారి

నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ ఛైర్మన్‌గా రంగాచారి శ్రీధరన్‌ను నియమించారు. ఈయన మాజీ IAS అధికారి.

## హాకీ ఇండియా అధ్యక్షుడిగా అహ్మద్

హాకీ ఇండియా అధ్యక్షుడిగా మహ్మద్ ముస్తాక్ అహ్మద్ ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు. ఉపాధ్యక్షులుగా జ్ఞానేంద్రో నింగో మ్బం, ఆసియా అలీ, భోలనాథ్ సింగ్ ఉపాధ్యక్షులుగా ఉన్నారు. రాజీందర్ సింగ్ కార్యదర్శిగా, తపన్ కుమార్ కోశాధికారిగా ఉంటారు.

## సెప్టెంబరు - 2018

### NS అధ్యక్షుడిగా జయంత్

ఇండియన్ న్యూస్‌పేపర్ సొసైటీ (INS) అధ్యక్షుడిగా మలయాళ మనోరమ పత్రికకు చెందిన జయంత్ మాథ్యూ ఎన్నికయ్యారు. 2018-19 సం||రానికి గాను ఈయన బాధ్యతల్లో కొనసాగుతారు. డిప్యూటీ అధ్యక్షుడిగా శైలేష్ గుప్తా, ఉపాధ్యక్షుడిగా ఆదిమూలం ఎన్నికయినారు.

### లోక్‌పాల్ కమిటీ ఛైర్మన్‌గా రంజనా

అవినీతి నిరోధం కోసం నియమించనున్న లోక్‌పాల్ ఎంపిక కమిటీ ఛైర్మన్‌గా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ నియమితులయ్యారు. దేశాయ్ నేతృత్వంలోని ఎనిమిది మంది సభ్యులు ఈ కమిటీ లోక్‌పాల్ ఛైర్‌పర్సన్ సభ్యులను ఎంపిక చేయనుంది.

### గిరిజనుల అంబాసిడర్‌గా మేరీకోమ్

అయిదు సార్లు ప్రపంచ చాంపియన్ బాక్సర్ అయిన మేరీకోమ్ భారత గిరిజనులకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనుంది. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆమెను ప్రచారకర్తగా నియమించింది. ఆమె గతంలో రాజ్యసభ సభ్యురాలుగా పనిచేసింది.

### ఇండియన్ బ్యాంక్ చీఫ్‌గా పద్మజ

ఇండియన్ బ్యాంక్ కొత్త MD, CEOగా తెలుగు జాతికి చెందిన చుండూరు పద్మజ నియమితులయ్యారు. ముంబైలో SBI కార్పోరేట్ సెంటర్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఆమెను ఈ పదవిలో నియమించారు.

### విక్టోరియా సలహాదారుగా రాజ్‌కుమార్

ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా రాజ్‌కుమార్ నియమితులయ్యారు. రాజ్‌కుమార్‌కు 2017 సంవత్సరంలో ఆస్ట్రేలియా పౌరసత్వం లభించింది. రాజకీయాలలో చురుగ్గా ఉండటం వల్ల ఆయనను సలహాదారునిగా నియమించింది.

### సియారామ్ బ్రాండ్ అంబాసిడర్‌గా రణ్‌వీర్ సింగ్

సియారామ్ సిల్క్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ నియమితులయ్యారు. ఈమేరకు కంపెనీ CMD రమేష్ పొద్దార్ ప్రకటించాడు.

### వార్మ్స్ ఎడిటర్‌గా భారతీయుడు

వరల్డ్ రిజిస్టర్ ఆఫ్ మెరైన్ స్పీసిస్ (వార్మ్స్) ఎడిటర్‌గా భారత్‌కి చెందిన బయోస్పీయాలజిస్ట్ షాబుద్దీన్ షేక్ నియమితులయ్యారు. ఈ పదవికి ఎంపికయిన తొలి భారతీయుడిగా షాబుద్దీన్ నిలిచారు. ఇప్పటివరకు ఈయన 40 కొత్త జీవులను కనుగొన్నారు.

### ఫేస్‌బుక్ ఇండియా MDగా అజిత్ మోహన్

సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ భారత కార్యకలాపాల మేనేజింగ్ డైరెక్టర్, వైస్ ప్రెసిడెంట్‌గా అజిత్ మోహన్ నియమితులయ్యారు. కొత్తగా సృష్టించిన ఈ హోదాతో ఆయన మెన్లోపార్క్‌లోని ఫేస్‌బుక్ ప్రధాన కార్యాలయానికి రిపోర్ట్ చేస్తారు. ఈయనకి పదవి 2019వ సం||లో వస్తుంది.

### మాల్దీవుల అధ్యక్షుడిగా ఇబ్రహీం గెలుపు

మాల్దీవుల అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీకి చెందిన ఇబ్రహీం సొలీస్ గెలుపొందారు. మాల్దీవుల ప్రతిపక్ష పార్టీ అయిన మాల్దీవుస్ డెమోక్రటిక్ పార్టీ (MDP) అధ్యక్షుడిగా ఇబ్రహీం గెలుపొందారు.

### RBIలో 4గురు సభ్యుల నియామకం

రాకేశ్ జైన్ మరియు సచిన్ చతుర్వేదిలను దక్షిణ మరియు ఈశాన్య RBI బోర్డులో నియమించారు. రేవతి అయ్యర్, రాఘవేంద్ర నారాయణ్ దూబెలను ఉత్తర బ్రాంచ్ RBIలో నియమించారు. మొత్తం ఆర్‌బిఐ నలుగురు సభ్యులను నియమించింది.

### విశాఖ ఉక్కు CMDగా P.K.రత్

విశాఖ ఉక్కు కర్మాగారం నూతన CMDగా P.K.రత్ నియామకం జరిగింది. గతంలో CMDగా ఉన్న పి.మధుసూదన్ పదవి విరమణ చేయగా ఆ స్థానంలో P.K.రత్‌ను నియమించారు.

### ఆంధ్రాబ్యాంక్ MD, CEOగా పకిరి సామీ

ప్రభుత్వ రంగానికి చెందిన ఆంధ్రాబ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా, ముఖ్య కార్యనిర్వహణాధికారిగా జె.పకిరి సామీ బాధ్యతలు స్వీకరించారు. SBI డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ నుంచి పకిరి సామీకి పదోన్నతి లభించింది.

## సెయిల్ ఛైర్మన్‌గా అనిల్ కుమార్

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా నూతన ఛైర్మన్‌గా అనిల్ కుమార్ చౌదరిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త ఛైర్మన్‌గా నియమితులైన అనిల్ కుమార్ 2020 డిసెంబరు వరకు పదవిలో కొనసాగుతారు.

## అటమిక్ ఎనర్జీ చీఫ్‌గా వ్యాస్

అటమిక్ ఎనర్జీ చీఫ్‌గా కమలేష్ నీలకాంత్ వ్యాస్‌ను నియమించారు. ప్రస్తుతం ఈయన బార్క్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఈయన వడోదర విశ్వవిద్యాలయం నుండి మెకానికల్ ఇంజనీరింగ్ పట్టా తీసుకున్నారు.

## అలహాబాద్ బ్యాంక్ MDగా మల్లిఖార్జున రావు

అలహాబాద్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా CHSS మల్లిఖార్జున రావు బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు మల్లిఖార్జున రావు సిండికేట్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

## భారత ప్రధాన న్యాయమూర్తిగా గొగొయ్

భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ రంజన్ గొగొయ్‌ని రాష్ట్రపతి నియమించారు. ఈయన సుప్రీంకోర్టుకు 46వ ప్రధాన న్యాయమూర్తి. ఈశాన్య రాష్ట్రాల నుండి నియమితులయిన మొదటి వ్యక్తి. 2011 సంవత్సరంలో ఈయన పంజాబ్, హరియానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2017 సంవత్సరంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2019 నవంబరు వరకు ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగుతారు.

## ABC ఛైర్మన్‌గా హొర్మోస్జీ ఎన్నిక

ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్స్ (ABC) ఛైర్మన్ పదవికి ముంబాయి సమాచార్ దినపత్రిక డైరెక్టర్ హొర్మోస్జీ N కామా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2018-19 సం||కి గాను ఆయన ఈ బాధ్యతల్లో ఉంటారు.

## HDFC లైఫ్ MDగా విభ పదాల్కర్

HDFC స్టాండర్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్, CEOగా విభ పదాల్కర్ నియమితులయ్యారు. ఆమె పదవికాలం మూడు సంవత్సరాలు. అమిత్ చౌదరి రాజీనామా చేయడంతో ఆ స్థానంలో పదాల్కర్‌ను నియమించారు.

## నైతిక విలువల కమిటి ఛైర్మన్

లోక్‌సభ నైతిక విలువల కమిటి ఛైర్మన్‌గా BJP సీనియర్ నేత L.K.అద్వాని తిరిగి ఎన్నికయ్యారు. ఈమేరకు స్పీకర్ సుమిత్రా మహాజన్ ఆయనను నియమించారు. ఈ కమిటి పార్లమెంట్ సభ్యుల అనైతిక విలువలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను పరిశీలిస్తుంది.

## అస్సాం క్రీడల అంబాసిడర్‌గా హిమా

అస్సాం క్రీడల అంబాసిడర్‌గా హిమాదాస్‌ను ప్రభుత్వం నియమించింది. ఈమె 2018 IAAF ప్రపంచ U-20 అథ్లెటిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించింది.

## నేపాల్ చీఫ్ జస్టిస్‌గా మిశ్రా

ఓం ప్రకాశ్ మిశ్రాను నేపాల్ చీఫ్ జస్టిస్‌గా అధ్యక్షుడు బింద్రా దేవి భండారి నియమించారు. 2014 సంవత్సరంలో ఈయన నేపాల్ సుప్రీం కోర్టులో జడ్జిగా నియమితులయ్యారు.

## అంబాసిడర్‌గా విరాట్ కోహ్లీ

ద్విచక్ర వాహన దిగ్గజ సంస్థ హీరో మోటో కార్ప్ ప్రచారకర్తగా భారత క్రికెట్ టీమ్ కెప్టెన్ విరాట్ కోహ్లీ నియమితులయ్యారు. ఎక్స్‌ట్రీమ్ 200 R ప్రీమియం మోటార్ సైకిల్‌కు ప్రచారం చేయడంతోపాటు కోహ్లీ ఇన్నింగ్స్ ప్రారంభిస్తారని హీరో CEO ప్రకటించారు.

## కృష్ణా, గోదావరి బోర్డులకు ఛైర్మన్ల నియామకం

కృష్ణా, గోదావరి నదుల మేనేజ్‌మెంట్ బోర్డులకు కొత్త ఛైర్మన్లను నియమిస్తూ కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీచేసింది. కృష్ణా బోర్డుకు ASP సిన్హా, గోదావరి బోర్డుకు ఆర్‌కే జైన్ ఛైర్మన్లుగా నియమితులయ్యారు.

## అలీబాబా వారసుడిగా డేనియల్ జంగ్

చైనా ఇంటర్నెట్ దిగ్గజం జాక్‌మా 2019 సంవత్సరంలో అలీబాబా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ పదవి నుండి వైదొలగుతున్నట్లు ప్రకటించారు. 450 బిలియన్ డాలర్ల ఆ కంపెనీకి తన వారసుడిగా డేనియల్ జంగ్‌ను ప్రకటించారు. ఆయన నికర సంపద 36.6 బిలియన్ డాలర్లు.

## యాక్సిస్ బ్యాంకు CEOగా అమితాబ్ చౌధురి

యాక్సిస్ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టరుగా, ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా అమితాబ్ చౌధురి నియమితులయ్యారు. 2019 జనవరి 1 నుండి చౌధురి బాధ్యతలు చేపడతారు. ఈయన 2021 డిసెంబరు 31 వరకు మూడు సంవత్సరాలపాటు ఈ పదవిలో ఉంటారు.

## సియామ్ కొత్త ప్రెసిడెంట్‌గా రాజన్ వధేరా

భారత ఆటో మొబైల్ తయారీదారుల సంఘం (సియాం) నూతన ప్రెసిడెంట్‌గా మహీంద్రా అండ్ మహీంద్రా ఆటోమోటివ్ విభాగం ప్రెసిడెంట్ రాజన్ వధేరా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఈ స్థానంలో అభయ్ ఫిరోదియా ఉన్నారు.

## SBI MDగా అన్షులా కాంత్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) మేనేజింగ్ డైరెక్టర్‌గా అన్షులా కాంత్‌ను నియమిస్తున్నట్లు అధికారికంగా ఆదేశాలు జారీ అయినాయి. ఈయన 2020 సెప్టెంబరు 30 వరకు ఎండి పదవిలో ఉంటారు. బ్యాంకు బోర్డ్స్ బ్యూరో ఆమె పేరును ఆ పదవికి సిఫారసు చేసింది.

## BSNL బ్రాండ్ అంబాసిడర్‌గా మేరీకోమ్

భారత్ సంచార్ నిగమ్ నిలిమిటెడ్‌కు భారతీయ బాక్సర్ మేరీకోమ్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తారు. ఈమె రెండు సంవత్సరాలపాటు అంబాసిడర్‌గా ఉంటారు.

## పాకిస్తాన్ నూతన అధ్యక్షుడిగా ఆరిఫ్ అల్వీ

పాకిస్తాన్ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ ఆరిఫ్ అల్వీ ఎన్నికయ్యారు. అధికార పాకిస్తాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ (PTI) పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఆయన ఒకరు. దేశాధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ అభ్యర్థి దిత్‌జాజ్ అహసన్, పాకిస్తాన్ ముస్లింలీగ్ -ఎన్ అభ్యర్థి మౌలానా ఫజల్ ఉర్ రహమాన్‌లను అల్వీ ఓడించారు. జాతీయ అసెంబ్లీ సెనేట్‌లో మొత్తం 430 ఓట్లు పోలవ్వగా వాటిలో అల్వీ 212 ఓట్లు దక్కించుకున్నారు.

## APలో ఉత్తమ ఉపాధ్యాయులుగా 73 మంది ఎంపిక

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. సేవల విభాగంలో 36 మందిని, జాతీయ ఫౌండేషన్ ఉపాధ్యాయుల సంక్షేమం కింద 37 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రస్థాయి సమావేశంలో వారిని సన్మానిస్తారు. ధ్రువీకరణ పత్రం, ట్యాబ్, రూ. 20,000ల నగదును అందజేస్తారు.

## HAL CMDగా మాధవన్

ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ నూతన ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా మాధవన్ నియమితులయ్యారు. ఈయన విమానయాన రంగ ఉత్పత్తుల తయారీలో కీలకపాత్ర పోషించారు.

## IBA ఛైర్మన్‌గా సునీల్ మెహతా

ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (IBA) ఛైర్మన్‌గా పంజాబ్ నేషనల్ బ్యాంక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సునీల్ మెహతా ఎంపికయ్యారు. 2018-19 సం|| కాలానికి ఈయనను ఛైర్మన్‌గా ఎంపిక చేసారు. IBA డిప్యూటీ ఛైర్మన్‌గా దీనబంధు మహాపాత్రను ఎన్నుకున్నారు.

## RCB మెంటార్, చీఫ్ కోచ్‌గా కిర్‌స్టెన్

రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు మెంటార్, చీఫ్ కోచ్‌గా టీమ్ ఇండియా కోచ్ గ్యారీ కిర్‌స్టెన్‌ను నియమించారు. మాజీ మెంటార్ డానియెల్ వెటోరిస్థానంలో గ్యారీ బాధ్యతలు చేపట్టనున్నాడు.

## ICICI సెక్యూరిటీస్ డైరెక్టర్‌గా చంద కొచ్చర్

ICICI సెక్యూరిటీస్ డైరెక్టర్‌గా చంద కొచ్చర్ నియామకం ఖరారైంది. ICICI సెక్యూరిటీస్ డైరెక్టర్‌గా చంద కొచ్చర్‌కు అనుకూలంగా ICICI బ్యాంక్ ఓటు వేసింది. ఈ బ్రోకరేజి కంపెనీలో ICICI బ్యాంకుకు 80 శాతం వాటా ఉంది.

### ఆగస్టు - 2018

## DMK అధ్యక్షుడిగా స్టాలిన్

తమిళనాడులోని ప్రధాన పార్టీల్లో ఒకటైన ద్రవిడ మున్నేట్ర కజగం (DMK) కొత్త అధ్యక్షుడిగా ఆ పార్టీ నేత స్టాలిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటివరకు దాదాపు 50 సంవత్సరాలపాటు DMK పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన కరుణానిధి మరణంతో ఈ ఎన్నిక అనివార్యమైంది.

## UNOలో భారతీయుడికి కీలక పదవి

UNO పర్యావరణ కార్యక్రమం (UNEP) న్యూయార్క్ కార్యాలయాధిపతి అసిస్టెంట్ సెక్రటరీ జనరల్‌గా భారత్‌కు చెందిన సీనియర్ ఆర్థికవేత్త సత్య త్రిపాఠి ఎంపికయ్యారు. UNO ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గ్యూటరెస్ ఆయన్ని ఈ పదవిలో నియమించారు.

## మేఘాలయ ఎన్నికల్లో గెలిచిన సంగ్మా

జాతీయ పీపుల్స్ పార్టీ (NPP) అధ్యక్షుడు కోన్ రాడ్ కె.సంగ్మా దక్షిణ తురా ఉప ఎన్నికలలో ప్రత్యర్థి కాంగ్రెస్ చార్లెట్ డబ్ల్యూ మోమిన్‌పై 8,400 ఓట్ల తేడాతో గెలిచారు. మేఘాలయలో మొత్తం అసెంబ్లీ సభ్యులు 60 మంది ఉన్నారు.

## DRDO అధిపతిగా సతీశ్ రెడ్డి

శాస్త్ర సాంకేతిక రంగంలో తెలుగు తేజానికి సమోన్నత పీఠం దక్కింది. దేశ పరిశోధక రంగానికి గుండెకాయ లాంటి రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (DRDO) అధిపతిగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి.సతీశ్ రెడ్డి నియమితులయ్యారు.

## ఆస్ట్రేలియా ప్రధానిగా స్కాట్ మోరిసన్

ఆస్ట్రేలియా కొత్త ప్రధానిగా స్కాట్ మోరిసన్ ఎన్నికయ్యారు. తాజా మాజీ ప్రధాని మాల్కం టర్న్ బుల్ స్థానంలో లిబరల్ (కన్సర్వేటివ్) పార్టీ తరపున ఎన్నికైన అభ్యర్థిగా ఈ పదవిని చేపట్టనున్నారు. ప్రధాని అభ్యర్థి రేసులో పార్టీ తరపున మోరిసన్, పీటర్ డటన్ నిలిచారు.

## జింబాబ్వే కోచ్‌గా లాల్ చంద్

టీమిండియా మాజీ ఆటగాడు లాల్ చంద్ రాజ్‌పుట్ జింబాబ్వే క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా నియమితుడయ్యాడు. లాల్‌చంద్ 2018 సం|| మే నెల నుండి జింబాబ్వేకు తాత్కాలిక కోచ్‌గా పనిచేస్తున్నారు.

## అసోచామ్ సెక్రటరీ జనరల్‌గా వర్మ

ఇండస్ట్రీ ఛాంబర్ అసోచామ్ సెక్రటరీ జనరల్‌గా యూకే వర్మ నియమితులయ్యారు. దాదాపు 14 సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించిన డిఎస్ రావత్ స్థానంలో వర్మ నియమితులయ్యారు.

## కాశ్మీర్ గవర్నర్‌గా సత్యపాల్ మాలిక్

జమ్ము కశ్మీర్ గవర్నర్‌గా సత్యపాల్ మాలిక్ నియమితులయ్యారు. ప్రస్తుతం బీహార్ గవర్నర్‌గా పనిచేస్తున్న మాలిక్ N.N..వోహ్రా స్థానంలో బాధ్యతలు చేపట్టనున్నారు. లాల్జీ టాండన్, మాలిక్ స్థానంలో బీహార్ గవర్నర్‌గా నియమితులయ్యారు. హరియాణా నూతన గవర్నర్‌గా త్యదేవ్ నారాయణ్ ఆర్య, ఉత్తరాఖండ్ గవర్నర్‌గా బేబీ రాణి మౌర్య నియమితులయ్యారు. హరియాణా గవర్నర్ కెప్టాన్ సింగ్ సోలంకి త్రిపురకు బదిలీ కాగా, త్రిపుర గవర్నర్ తథాగత రాయ్ మేఘాలయకు బదిలీ అయ్యారు. మేగాలయ గవర్నర్‌గా గంగా ప్రసాద్ సిక్కిం గవర్నర్‌గా నియమితులయ్యారు.

## పాక్ విదేశాంగ శాఖ మంత్రిగా షా

పాకిస్తాన్ నూతన విదేశాంగ మంత్రిగా షా మహమ్మద్ ఖురేషి నియామకమయ్యారు. పాకిస్తాన్ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఇమ్రాన్ 20 మంది సభ్యులతో కేబినేట్‌ను ఏర్పరచినట్లు పాక్ సమాచార శాఖ తెలియజేసింది.

## పాకిస్తాన్ ప్రధానిగా ఇమ్రాన్ ఖాన్

పాకిస్తాన్ 22వ ప్రధానిగా ఇమ్రాన్ ఖాన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇస్లామాబాద్‌లోని పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో ప్రధాని పదవికి జరిగిన ఎన్నికల్లో ఇమ్రాన్‌కు 176 ఓట్లు రాగా, ప్రతిపక్ష పాకిస్తాన్ ముస్లిం లీగ్ నవాజ్ చీఫ్ షాబాజ్ షరీఫ్‌కు కేవలం 96 ఓట్లు వచ్చాయి.

## ఎఫ్ టాప్సీ ఉపాధ్యక్షుడిగా రమాకాంత్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండళ్ల సమాఖ్య ఉపాధ్యక్షుడిగా రమాకాంత్ ఇనానీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2018-19 ఆర్థిక సంవత్సరానికి ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

## ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా ఆనందిబెన్ పటేల్

ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర గవర్నర్‌గా మధ్యప్రదేశ్ గవర్నర్ ఆనందిబెన్ పటేల్ బాధ్యతలు స్వీకరించారు. మధ్యప్రదేశ్‌తోపాటు ఆమె అదనంగా ఛత్తీస్‌గఢ్‌కు కూడా బాధ్యతలు నిర్వహిస్తారు. ప్రస్తుత గవర్నర్ బలరామ్‌జీ దాస్ టాండన్ ఆకస్మికంగా మృతి చెందడం వలన ఈమెకు ఆ బాధ్యతలు అప్పజెప్పారు.

## మహిళా టీమిండియా కోచ్‌గా పవార్

భారత మహిళా జట్టు కోచ్‌గా రమేశ్ పవార్‌ను BCCI నియమించింది. 2018 నవంబరు వరకు పూర్తి స్థాయి కోచ్‌గా పవార్ వ్యవహరిస్తారు. ICC మహిళ వరల్డ్ టీ 20కు రమేశ్ పవార్ కోచ్‌గా మహిళా జట్టు ఆడనుంది.

## ఇమ్రాన్ పార్టీ సలహాదారుడిగా రజాక్

పాకిస్తాన్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొంది మిత్రపక్షాల సాయంతో అధికారాన్ని చేపట్టనున్న పాకిస్తాన్ తెహిరీక్-ఇ-ఇన్‌సాఫ్ (PTI) పార్టీ సలహాదారుడిగా అబ్దుల్ రజాక్‌ను నియమించినట్లు ఆ పార్టీ తెలిపింది. 2018 ఆగస్టు 18న ఇమ్రాన్ పాక్ ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారు.

## తెలంగాణ అడ్వకేట్ జనరల్‌గా బండా

తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌గా బండా శివానంద ప్రసాద్ నియమితులయ్యారు. ఈ నియామకానికి సంబంధించిన ఉత్తర్వులను న్యాయశాఖ కార్యదర్శి జారీ చేశారు. ఈయన పలు బ్యాంకులకు న్యాయ సలహాదారుగా పనిచేశారు.

## అథ్లెటిక్స్ కమీషన్ సభ్యుడిగా అభినవ్ బింద్రా

అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం ఎలైట్ అథ్లెటిక్స్ కమీషన్ సభ్యుడిగా భారత షూటింగ్ స్టార్ అభినవ్ బింద్రా నియమితుడయ్యాడు. షట్లర్ సైనా నెహ్వాల్ తర్వాత ఈ గౌరవం దక్కించుకున్న రెండో భారతీయుడు బింద్రా.

## జాతీయ మహిళల కమీషన్ ఛైర్మన్‌గా రేఖా

జాతీయ మహిళా కమీషన్ చైర్‌పర్సన్‌గా రేఖా శర్మ నియమితులయ్యారు. 2017 సెప్టెంబరులో లలిత కుమార మంగళం ఈ పదవి నుండి నిష్క్రమించారు. శర్మ స్వస్థలం హర్యానా.

## UNO మానవ హక్కుల చీఫ్‌గా బ్యాష్లే

UNO మానవ హక్కుల సంస్థ నూతన చీఫ్‌గా చిలీ మాజీ అధ్యక్షురాలు మిచెల్ బ్యాష్లే ఎన్నికయ్యారు. జోర్డాన్ దౌత్యవేత్త జీద్-రాద్ అల్-హుసేన్ స్థానంలో ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు. UN మానవ హక్కుల సంస్థ హైకమీషనర్ పదవికి బ్యాష్లే పేరును UNO ప్రధాన కార్యదర్శి ఆంటోనియా గ్యుటెరెస్ ప్రతిపాదించారు.

## TRAI ఛైర్మన్ పదవి కాలం పెంపు

ప్రస్తుత TRAI ఛైర్మన్ శర్మ పదవీ కాలాన్ని ప్రభుత్వం 2020వ సంవత్సరం వరకు పెంచింది. ఈయన 2015 జులై నెలలో TRAI ఛైర్మన్‌గా నియమింపబడ్డారు.

## రెరా (RERA) ఛైర్మన్‌గా రామనాథ్

AP రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా-RERA) ఛైర్మన్‌గా రామనాథ్ వెలమటిని ప్రభుత్వం నియమించింది. రెరా బోర్డు సభ్యులుగా ముళ్లపూడి రేణుక, చందు సాంబశివరావు, విశ్వనాథ్ శిష్టాలను నియమించింది.

## రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా హరివంశ్

రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా అధికార పక్షం అభ్యర్థి, జేడియూ సభ్యుడు హరివంశ్ విజయం సాధించారు. ఆయనకు అనుకూలంగా 125 ఓట్లు రాగా, విపక్షాల అభ్యర్థి హరిప్రసాద్‌కు 101 ఓట్లు వచ్చినవి. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఉన్న కురియన్ రాజీనామా చేశారు.

## ముగ్గురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణస్వీకారం

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా ముగ్గురు న్యాయమూర్తులతో ప్రమాణ స్వీకారం చేయించారు. వారు ఇందిరా బెనర్జీ, వినీత్ శరణ్, జోసఫ్‌లను ప్రమాణ స్వీకారం చేయించారు.

## RBI డైరెక్టర్‌గా గురుమూర్తి

చార్టర్డ్ అకౌంటెంట్ స్వామినాథన్ గురుమూర్తిని RBI బోర్డులో డైరెక్టరుగా కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈయన నాలుగు సంవత్సరాలపాటు పదవిలో కొనసాగుతారు. తమిళ పత్రిక తుగ్లక్‌కు గురుమూర్తి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

## రస్ ఆడంకు ప్రచారకర్తగా ధోని

దేశంలోనే తొలి 360 డిగ్రీల పర్యావరణ సహిత క్రీడా సాంకేతిక సంస్థగా నిలిచిన రస్ ఆడంకు భారత స్టార్ క్రికెటర్ మహేంద్రసింగ్ ధోని ప్రచారకర్తగా వ్యవహరించనున్నారు.

## వైట్ హౌస్ జర్నలిస్టుగా అనితా కుమార్

వైట్ హౌస్ కరెస్పాండెంట్ అసోసియేషన్‌కు భారత సంతతికి చెందిన మొదటి మహిళ అనితా కుమార్ ఎంపికయ్యారు. అమెరికా అధ్యక్షుడి సమాచారాన్ని రాసే వందేళ్ల చరిత్ర ఉన్న ఉన్నత పాత్రికేయుల విభాగానికి పోటీ లేకుండా WHCAకు అనితా ఎన్నికయ్యారు. ఆమె 2012 సంవత్సరం నుండి వైట్ హౌస్ వార్తలను కవర్ చేస్తున్నారు.

## షార్ డైరెక్టర్‌గా పాండ్యన్

భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ డైరెక్టర్‌గా ఎస్.పాండ్యన్‌ని నియమిస్తూ ఇస్రో ఛైర్మన్ డాక్టర్ కె.శివన్ తెలియజేశారు. అలాగే షార్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న పి.కున్హకృష్ణన్‌ను బెంగుళూరులోని U R రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్‌గా బదిలీ చేశారు.

## ఎయిర్ ఇండియా డైరెక్టర్లుగా బిర్లా దేవేశ్వర్

ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార మంగళ బిర్లా, వై.సి.దేవేశ్వర్‌లను ఎయిర్ ఇండియా నాన్ - అఫిషియల్ డైరెక్టర్లుగా నియమితులయ్యారు. వీరు పదవిలో మూడు సంవత్సరాలు కొనసాగుతారు.

## తేజాస్ పరీక్ష సక్సెస్

నౌకాదళ ప్రయోజనాలకోసం నిర్మించిన తేలికపాటి యుద్ధ వమానం తేజాస్‌ను విజయవంతంగా ప్రయోగించారు. గోవా తీరంలో యుద్ధ నౌక INS హంసపై నుంచి తేజాస్‌ను విజయవంతంగా ప్రయోగించారు. ఈ సామర్థ్యం సంతరించుకున్న అమెరికా, యూరప్, రష్యా, చైనాల సరసన 5వ దేశంగా భారత్ అవతరించింది.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జోసెఫ్

సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ కె.ఎం.జోసెఫ్‌కు ఎట్టకేలకు పదోన్నతి లభించింది. ఉత్తరాఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న ఆయనకు పదోన్నతి కల్పించాలని సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సుకు ఇన్నాళ్ళకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తాజా నియామకంతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 25కు చేరుతుంది.

## జమ్ము కశ్మీర్ హైకోర్టు సీజేగా గీతా

జమ్ముకశ్మీర్ ఛీఫ్ జస్టిస్‌గా గీతా మిట్టల్‌ను నియమించారు. ఈమె జమ్ముకశ్మీర్ హైకోర్టుకి మొదటి మహిళా ప్రధాన న్యాయమూర్తి కావడం విశేషం. ఈమె ఇంతకుముందు ఢిల్లీ హైకోర్టుకి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసింది.

## మద్రాస్ హైకోర్టు సీజేగా జస్టిస్ తహిల్ రమణి

మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ వీకే తహిల్ రమణి నియమితులయ్యారు. ప్రస్తుతం మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఇందిరా బెనర్జి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

## స్వచ్ఛ భారత్ సమన్వయకర్తగా వెంకట్రామయ్య

తెలుగు రాష్ట్రాలకు భాజపా స్వచ్ఛ భారత్ అభియాన్ సమన్వయకర్తలు నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు గుండ్రాతి వెంకటరామయ్య, తెలంగాణకు సూర్య వీఎస్ భగవాన్‌లను నియమిస్తూ భాజపా స్వచ్ఛ భారత్ అభియాన్ జాతీయ సమన్వయకర్త తెలియజేశారు.

## పెప్సీకో CEOగా రామన్ లగార్తా

పెప్సీకో CEOగా రామన్ లగార్తాను బోర్డు సభ్యులు ఎన్నుకున్నారు. ఇప్పటివరకు పనిచేసిన ఇంద్రా నూయి ఈ పదవి నుండి తప్పుకున్నారు. ఈమె 12 సంవత్సరాలు CEOగా పనిచేశారు.

### జులై - 2018

## డెమొక్రాటిక్ పార్టీ CEOగా సీమానంద

డెమొక్రాటిక్ పార్టీ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (CEO)గా భారత సంతతికి చెందిన సీమా నంద నియమితులయ్యారు. పార్టీ అత్యున్నత విధాన నిర్ణయాలు తీసుకునే డెమొక్రాటిక్ నేషనల్ కమిటీకి CEOగా వ్యవహరిస్తున్నారు. ఈ పదవిలో నియమితులైన తొలి భారత సంతతి వ్యక్తి ఆమె కావడం విశేషం.

## మెక్సికో అధ్యక్షునిగా ఆమ్లో ఘన విజయం

మెక్సికో అధ్యక్షునిగా నేషనల్ రీజెనరేషన్ మూవ్‌మెంట్ పార్టీ నేత ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ అబ్రేడర్ (ఆమ్లో) ఘన విజయం సాధించారు. ఆయనకు సుమారు 53% ఓట్లు పోలయ్యాయి. దేశ ఆధునిక చరిత్రలో ఓ అధ్య అభ్యర్థికి సగానికిపైగా ఓట్లు పోలవ్వడం ఇదే ప్రథమం.

## SAIL CMDగా సరస్వతీ ప్రసాద్

సెయిల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి సరస్వతీ ప్రసాద్ అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఉక్కు మంత్రిత్వ శాఖలో ఆర్థిక సలహాదారుగా ఉన్నారు.

## యునైటెడ్ ఇండియా డైరెక్టర్‌గా విజయ్

సాధారణ బీమారంగంలోని యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్సు కంపెనీకి కొత్త డైరెక్టర్ అండ్ జనరల్ మేనేజర్‌గా కెబీ విజయ్ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన సేల్స్ ట్యాక్స్‌పై రాసిన పుస్తకానికి సహ రచయితగా ఉన్నారు.

## DGPగా సుందరి నందా

పుదుచ్చేరి రాష్ట్రానికి తొలి మహిళా DGPగా సుందరి నందా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత DGP SK గౌతమ్ స్థానంలో ఆమెను నియమించారు.

## అమెరికా డ్రగ్స్ నియంత్రణ చీఫ్‌గా ఉత్తమ్

అమెరికాలో మాదక ద్రవ్యాల రవాణా, వాడకం కట్టడికి కృషి చేస్తున్న డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ నూతన యాక్టింగ్ అడ్మినిస్ట్రేటర్‌గా ఇండో-అమెరికన్ న్యాయవాది ఉత్తమ్ ధిల్లాన్ ఎంపికయ్యారు. ఆ పదవి నుంచి విరమణ పొందిన రాబర్ట్ ప్యాటర్సన్ స్థానంలో ఉత్తమ్ ధిల్లాన్ 2018 జులై నెలలో బాధ్యతలు చేపట్టారు.

## UNMOGIP చీఫ్‌గా ఎలాడియో

యునైటెడ్ నేషన్స్ మిలటరీ అబ్జర్వర్ గ్రూప్ ఇన్ ఇండియా అండ్ పాకిస్తాన్ (UNMOGIP) చీఫ్‌గా ఉరుగ్వే ఆర్మీ మాజీ అధికారి మేజర్ జనరల్ జోస్ ఎలాడియో అక్లెయిన్ నియమితులయ్యారు. ఈమేరకు UNO ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గ్యుటెరస్ ఉత్తర్వులు జారీ చేశారు.

## కర్ణాటక ఉప సభాపతిగా కృష్ణారెడ్డి

కర్ణాటక విధానసభ ఉప సభాపతిగా చింతామణి విధాన సభ సభ్యుడు ఎం.కృష్ణారెడ్డి (జనతాదళ్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభాపతి రమేస్ కుమార్, ఉపసభాపతి కృష్ణారెడ్డి ఇద్దరూ తెలుగు మూలాలు కలిగిన నేతలు.

## NGT ఛైర్‌పర్సన్‌గా ఏ.కే. గోయెల్

జాతీయ హరిత ట్రిబ్యునల్ ఛైర్‌పర్సన్‌గా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆదర్శకుమార్ గోయెల్ నియమితులయ్యారు. జులై 2014 సంవత్సరంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమింపబడ్డారు. ఈయన స్వతంతర్ కుమార్ స్థానంలో నియమితులయ్యారు.

## పేటిఎమ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

పేటిఎమ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్‌గా విశ్వాస్ పటేల్‌ను నియమించారు. ఈయన నవీన్ సూర్య స్థానంలో నియమింపబడ్డారు.

## అమెరికా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బ్రెట్

సుదీర్ఘ కసరత్తు తరువాత అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సంప్రదాయవాది జస్టిస్ బ్రెట్ కెవనాఫ్‌ని నామినేట్ చేశారు. రిపబ్లికన్ పార్టీతో ఆయనకు విస్తృత సంబంధాలున్నాయి. అమెరికాలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు నిర్ణీత పదవీ విరమణ వయస్సు ఉండదు.

## HMA అధ్యక్షుడిగా రవికుమార్

హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రవికుమార్ ఎన్నికయ్యారు. ఈయన ఇంతకు ముందు వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. నగేశ్ విశ్వనాథం వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు.

## ఏపీలో సమాచార హక్కు కమీషనర్ల నియామకం

సమాచార హక్కు (RTI) చట్టం కమీషనర్లుగా రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు వ్యక్తులను నియమించింది. వారు బి.వి.రమణ కుమార్ విశ్రాంత IPS, మాతంగి రవికుమార్ విశ్రాంత IFS, కట్టా జనార్ధనరావు హైకోర్టు సీనియర్ న్యాయవాది లను నియమించారు.

## రాజ్యసభకు నలుగురు నియామకం

వివిధ రంగాల్లో ప్రముఖులైన నలుగురిని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రాజ్యసభకు నామినేట్ చేశారు. వీరిలో రామ్ శకల్, రాకేశ్ సిన్హా, సోనల్ మాన్‌సింగ్, రఘునాథ్ మహాపాత్ర ఉన్నారు.

## ల జట్టు తాత్కాలిక కోచ్‌గా పవార్

భారత మహిళల క్రికెట్ జట్టు తాత్కాలిక కోచ్‌గా మాజీ క్రికెటర్ రమేశ్ పవార్‌ని BCCI నియమించింది. సంవత్సరంపాటు భారత మహిళల జట్టుకి కోచ్‌గా పనిచేసిన తుషార్ వ్యక్తిగత కారణాలతో కొద్ది రోజుల క్రితం కోచ్ పదవి నుంచి తప్పుకున్నారు.

## లోక్‌సభలో BJP చీఫ్ విప్‌గా అనురాగ్

లోక్‌సభలో BJP చీఫ్ విప్‌గా ఆ పార్టీ ఎంపీ అనురాగ్ ఠాగూర్‌ను నియమించినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. అనురాగ్ ఠాగూర్ హిమాచల్ ప్రదేశ్‌లోని హామీర్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## ఎఫ్‌టాప్సీ నూతన అధ్యక్షుడిగా లుహారుకా

ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టాప్సీ) నూతన అధ్యక్షుడిగా అరుణ్ లుహారుకా, సీనియర్ ఉపాధ్యక్షుడిగా కరుణేంద్ర ఎస్ జాస్తి నియమితులయ్యారు. వీరు 2018-19 సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

## బజాజ్ ఆటో CCOగా రాకేశ్

బజాజ్ ఆటోలో వ్యవస్థాగత మార్పులు చోటు చేసుకున్నాయి. కొత్తగా ముఖ్య వాణిజ్య అధికారి పదవిని సృష్టించారు. ఇప్పటివరకు అంతర్జాతీయ వ్యాపారాల విభాగాధిపతి ముఖ్య కార్యనిర్వహణాధికారిగా ఉన్న రాకేశ్ శర్మను పదోన్నతిపై ఈ పదవిలో నియమించారు.

## పాకిస్తాన్‌లో మొదటి మహిళ చీఫ్ జస్టిస్

పాకిస్తాన్‌లో జస్టిస్ తెహిరా సాఫ్దర్ మొదటి హైకోర్టు మహిళా చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. ఈమె 1982 సంవత్సరం నుండి న్యాయవాద వృత్తిని చేపట్టారు.

## పాండిచ్చేరి యూనివర్సిటీ ఛాన్సలర్‌గా ఉపరాష్ట్రపతి

ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును పాండిచ్చేరి యూనివర్సిటీ ఛాన్సలర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈయన 5 సంవత్సరాలు ఈ పదవిలో కొనసాగుతారు.

# జూన్-2018

## హైకోర్టులకు జడ్జీల నియామకం

మూడు హైకోర్టులకు 14 మంది అదనపు న్యాయమూర్తుల నియామకం జరిగింది. మధ్యప్రదేశ్ హైకోర్టుకు అయిదుగురిని, మద్రాసు హైకోర్టుకి 7గురిని, కర్ణాటక హైకోర్టుకి ఇద్దరు జడ్జీలను నియమించారు.

## కొలంబియా ప్రొఫెసర్‌గా నరిశెట్టి

డిజిటల్ మీడియా దిగ్గజం, వాల్‌స్ట్రీట్ జర్నల్ ఎడిటర్ రాజు నరిశెట్టి న్యూయార్క్‌లోని కొలంబియా జర్నలిజం స్కూల్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. ఈయన ఆర్థిక శాస్త్రంలో నిపుణుడు.

## RBI డిప్యూటీ గవర్నర్

RBI డిప్యూటీ గవర్నర్‌గా ఎం.కె.జైన్‌ను నియమించారు. ఈయన ప్రస్తుతం IDBI బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నారు. ప్రస్తుత RBI చట్టం ప్రకారం నలుగురు డిప్యూటీ గవర్నలుగా ఉండాలి.

## చైనా రక్షణమంత్రిగా వై

ప్రపంచంలో చైనాను మరింత శక్తివంతంగా నిలిపేలా రక్షణమంత్రిగా లెఫ్టినెంట్ జనరల్ వైఫెంఘేను నియమించారు. ఈయన క్షిపణి రంగ నిపుణుడు. చైనాలో సైనిక ఆధునికీకరణ, పునర్వవస్థీకరణకు ఆయన కృషి చేశారు.

## కాయ్ (COAI) ఛైర్మన్‌గా సునీల్ సూద్

సెల్యూలర్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (COAI-కాయ్) నూతన ఛైర్మన్‌గా వొడాఫోన్ మేనేజింగ్ డైరెక్టర్, ముఖ్య కార్యనిర్వహణాధికారి సునీల్ సూద్‌ను నియమించారు. భారతీ ఎయిర్‌టెల్ ముఖ్య నిర్వహణాధికారి అజెయ్ పురి వైస్-ఛైర్మన్‌గా నియమితులయ్యారు.

## UPSC తాత్కాలిక ఛైర్మన్

UPSCకి అరవింద్ సక్సేనాను తాత్కాలిక ఛైర్మన్‌గా నియమించారు. 1988వ సంవత్సరంలో "Research and Analysis Wing - RAW - రా" విభాగంలో చేరి పరిశోధన, విశ్లేషణ అంశాలలో సేవలు అందించారు.

## విజిలెన్సు కమీషనర్ శరద్

సెంట్రల్ విజిలెన్సు కమీషనర్‌గా శరద్‌కుమార్‌ను నియమించారు. ఈయనకు 65 సంవత్సరాల వయస్సు వచ్చేంతవరకు పదవిలో కొనసాగుతారు. హర్యానాకు చెందిన IPS అధికారి.

## శుభమన్ గిల్

భారత క్రికెట్ స్టార్‌గా ఎదుగుతున్న యువ బ్యాట్స్‌మన్ శుభమన్ గిల్‌ను ప్రొటినెక్స్ హెల్త్ డ్రింక్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకున్నట్లు డానోన్ ఇండియా వెల్లడించింది. అండర్ 19 క్రికెట్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసి, ఆపై టీ-20 పోటీల్లో సత్తా చాటినారు.

## జోర్డాన్ నూతన ప్రధానిగా ఒమర్ అల్

పొదుపు పేరుతో జోర్డాన్ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు చేపట్టిన ఆందోళనలకు తలొగ్గి ప్రధానమంత్రి హనీ అల్ ముల్కీ 2018 సంవత్సరం జూన్ నెలలో రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఒమర్ అల్ రజాజ్‌ను ప్రధానిగా నియమించారు.

## యాక్సెంచర్ సెక్యూరిటీ M.D.గా అనూప్

అంతర్జాతీయ ప్రొఫెషనల్ సేవల కంపెనీ యాక్సెంచర్ తమ సెక్యూరిటీ విభాగానికి మేనేజింగ్ డైరెక్టర్‌గా భారత సంతతికి చెందిన సైబర్ భద్రత నిపుణుడు అనూప్ ఘోశ్‌ను నియమించింది. సెక్యూరిటీ సేవల వ్యాపారంలో వృద్ధికి ఆయన నియామకం తోడ్పడినట్లు కంపెనీ వెల్లడించింది.

## జనరల్ మోటార్స్ సీఎఫ్ఓగా 'దివ్య'

అగ్రరాజ్యం అమెరికాలో తెలుగు మహిళ తన ప్రతిభతో ఉన్నతస్థాయికి చేరారు. దివ్యా సూర్యదేవర జనరల్ మోటార్స్ ముఖ్య ఆర్థిక అధికారి (CFO)గా నియమింపబడ్డారు. ఈమె ఇండియన్ - అమెరికన్ సంతతికి చెందిన వ్యక్తి.

## ICICIకి కొత్త CEO

ICICIకి కొత్త మేనేజింగ్ డైరెక్టర్ మరియు CEO.గా సందీప్ బక్షీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన చందా కొచ్చర్ స్థానంలో నియమితులయ్యారు. ప్రస్తుతం ఈయన బ్యాంకు బీమా వ్యాపార విభాగం ICICI ప్రూడెన్షియల్ CEO, MDగా పనిచేస్తున్నారు.

## జడ్జీగా ఎన్నికైన జపాన్ న్యాయవాది

జపాన్ న్యాయవాది యుజి ఇవాసవా అంతర్జాతీయ న్యాయస్థానానికి న్యాయమూర్తిగా ఎన్నికైనారు. జపాన్‌కు చెందిన న్యాయమూర్తి హైసాషి ఒవాడా పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో ఇవాసవా న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

## IDBI CEOగా శ్రీరాం

బి.శ్రీరాంను IDBI బ్యాంకుకు CEOగా మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా తాత్కాలికంగా నియమించారు. ఇతను ఇంతకు ముందు ఎస్‌బిఐకి మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు.

## SBI కొత్త మేనేజింగ్ డైరెక్టర్

అర్జిత్ బాసును ప్రభుత్వం SBIకి నూతన మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించింది. SBIకి మొత్తం నలుగురు మేనేజింగ్ డైరెక్టర్లు ఉంటారు.

## జాతీయ OBC ఫెడరేషన్ ఛైర్మన్

జాతీయ OBC ఫెడరేషన్ ఏర్పాటైంది. దీనికి ఛైర్మన్‌గా జస్టిస్ వంగాల ఈశ్వరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 29 రాష్ట్రాలకు చెందిన బిసి సంఘాల ప్రతినిధులతో ఐక్య కార్యాచరణ సమితి సమావేశం నిర్వహించారు. AP వ్యవహారాల ప్రతినిధిగా జాతీయ BC ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు.

## సుమధుర గ్రూప్ ప్రచారకర్తగా ధోని

భారత క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని రియాల్టీ సంస్థ సుమధుర గ్రూప్ ప్రచారకర్తగా వ్యవహరించనున్నారు. బెంగుళూరుకు చెందిన ఈ రియాల్టీ సంస్థ తమ తొలి ప్రచారకర్తగా ధోనీని నియమించుకుంది.

## CBIC ఛైర్మన్ రమేష్

కేంద్ర ప్రత్యక్ష పన్నులు మరియు కస్టమ్స్ బోర్డు ఛైర్మన్‌గా ఎస్ రమేష్‌ను నియమించారు. ఇతను శర్మ స్థానంలో నియమితులయ్యారు. GSTని పూర్తిగా అమలు చేయడం ఇతని బాధ్యత.

## క్యాట్ ఛైర్మన్ నరసింహారెడ్డి

కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ (క్యాట్) ఛైర్మన్‌గా పట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు కేంద్ర నియామకాల వ్యవహారాల కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుంది.

# మే-2018

## బ్రిటన్ హోం మంత్రిగా పాక్ సంతతి వ్యక్తి

బ్రిటన్ హోం మంత్రిగా పాకిస్తాన్ మూలాలున్న ఎంపీ సాజిద్ జావిద్ నియమితులయ్యారు. ప్రస్తుతం బ్రిటన్ క్యాబినెట్‌లో గృహ నిర్మాణ, స్థానిక పాలనా మంత్రిగా ఉన్నారు. దక్షిణాసియాకు చెందిన వ్యక్తికి హోంమంత్రి పదవి దక్కడం ఇదే మొదటిసారి.

## ఐ.ఆర్.డి.ఎ. ఛైర్మన్‌గా సుభాష్ కుంతియా

ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ ఐ.ఆర్.డి.ఎ. ఛైర్మన్‌గా సుభాష్ చంద్ర కుంతియాను నియమించారు. ఈయన మూడు సంవత్సరాలు పదవిలో కొనసాగుతారు. టి.ఎస్.విజయన్ స్థానంలో నియమితులయ్యారు.

## ప్రజాపద్దుల సంఘం ఛైర్మన్‌గా ఖర్గే

పార్లమెంటులో ప్రజా పద్దుల ఛైర్మన్‌గా కాంగ్రెస్ నేత మల్లికార్జున్ ఖర్గే నియమితులయ్యారు. ఈ పదవిని విపక్ష నేతకు ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. దీనిలో మొత్తం సభ్యులు 22 మంది ఉంటారు.

## ఆసీస్ కొత్త కోచ్ లాంగర్

మాజీ టెస్టు ఓపెనర్ జస్టిన్ లాంగర్ ఆసీస్ కోచ్‌గా ఆస్ట్రేలియా జట్టుకి నియమితులయ్యారు. ఈయన నాలుగేళ్ళ పాటు ఈ పదవిలో కొనసాగుతారు.

## ఐ.సి.ఐ.సి.ఐ. బ్యాంక్ డైరెక్టర్‌గా రాధాకృష్ణన్ నాయర్

రాధాకృష్ణన్ నాయర్‌ను ఐ.సి.ఐ.సి.ఐ. బ్యాంక్ డైరెక్టర్‌గా నియమించారు. ఐ.సి.ఐ.సి.ఐ. ఇతర విభాగాలకు కూడా ఇతనే డైరెక్టర్‌గా ఉంటారు.

## ఎన్.టి.పి.సి. (NTPC) దక్షిణ ప్రాంత ఈడీ దిలీప్ దుబే

ఎన్.టి.పి.సి. (NTPC) దక్షిణ ప్రాంత విభాగానికి ప్రాంతీయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా దిలీప్ కుమార్ దుబే బాధ్యతలు స్వీకరించారు.

## అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్‌గా క్రిష్

అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్‌గా క్రిష్ అయ్యర్‌ను నియమించారు. ఈయన వాల్‌మార్ట్ ఇండియాకు సీఇఓగా పనిచేస్తున్నారు. ప్రత్యూష్ కుమార్ స్థానంలో ఈయనను నియమించారు.

## ఆస్కీ నూతన డీజీగా నిర్మల

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఆస్కీ) నూతన డైరెక్టర్ జనరల్‌గా నిర్మల అప్పింగీకర్ నియమితులయ్యారు. ఈ పదవిలో ఉన్న ఆర్.హెచ్.ఖ్వాజా పదవి విరమణ చేశారు.

## అమెరికా కోర్టు న్యాయమూర్తిగా భారతీయ మహిళ

అమెరికాలో నివశిస్తున్న దీపా అంబేకర్ అనే భారతీయ మహిళ 2018 మే 4వ తేదీన న్యూయార్క్ సిటీ సివిల్ న్యాయస్థానం తాత్కాలిక న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అమెరికాలో న్యాయమూర్తిగా నియమితురాలైన రెండో భారతీయురాలు దీపా.

## ఐ.సి.సి. ఛైర్మన్‌గా మనోహర్

బి.సి.సి.ఐ. మాజీ అధ్యక్షుడు శశాంక్ మనోహర్ మరొకసారి ఐ.సి.సి. ఛైర్మన్‌గా ఎంపిక అయ్యారు. ఐ.సి.సి. రెండవసారి అతడిని నియమించింది. 2016 సంవత్సరంలో తొలిసారి ఐ.సి.సి. పదవిని చేపట్టారు.

## మనూ ఛాన్స్‌లర్‌గా ఫిరోజ్ భక్త్ అహ్మద్

మౌలానా అజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం (MANUU) నూతన ఛాన్స్‌లర్‌గా ప్రముఖ విద్యావేత్త, కాలమిస్టు ఫిరోజ్ భక్త్ అహ్మద్ నియమితులయ్యారు. ఈయన మూడేళ్ళపాటు ఈ పదవిలో కొనసాగుతారు.

## బాయ్ (BAI-Badminton Association of India)చీఫ్‌కు ఆసియా ఉపాధ్యక్ష పదవి

భారత బ్యాడ్మింటన్ సమాఖ్య అధ్యక్షుడు హిమంత్ బిశ్వ శర్మ ఆసియా బాడ్మింటన్ సమాఖ్య ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవమయ్యారు. బాయ్ మాజీ అధ్యక్షుడు గుప్తా స్థానంలో ఈయన నియమితులయ్యారు.

## జింబాబ్వే కోచ్‌గా రాజ్‌పుత్

భారత మాజీ కోచ్ లాల్‌చంద్ రాజ్‌పుత్‌ను జింబాబ్వే తాత్కాలిక హెడ్ కోచ్‌గా నియమిస్తున్నట్లు ఆ దేశ క్రికెట్ బోర్డు తెలియజేసింది. హీత్‌స్ట్రీక్‌ను తొలగించి రాజ్‌పుత్‌ను నియమించారు.

## కోల్ ఇండియా CMDగా అనిల్‌కుమార్ ఝూ

కోల్ ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (CMD)గా అనిల్‌కుమార్ ఝాని నియమించారు. ప్రస్తుతం మహానది కోల్ ఫీల్డ్ CMD.గా వ్యవహరిస్తున్న అనిల్ కుమార్ ఝూ కోల్ ఇండియా CMDగా 2020 సంవత్సరం వరకు కొనసాగుతారు.

## కర్ణాటక ప్రోటెం స్పీకర్‌గా బొపయ్య

కర్ణాటక అసెంబ్లీ ప్రోటెం స్పీకర్‌గా కె.జి.బొపయ్యను నియమించారు. ఈయన శాసనసభకు నాలుగుసార్లు ఎన్నికయ్యారు. ఆ రాష్ట్ర గవర్నర్ వజుబాయి వాలా నియమించారు.

## USIBC డైరెక్టర్‌గా అంబిక శర్మ

US ఇండియా బిజినెస్ స్కూల్‌కి అంబిక శర్మ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. USIBC కార్యాలయాలు న్యూఢిల్లీ మరియు ముంబాయిలో ఉన్నవి.

## హాకీ అధ్యక్షుడిగా రాజిందర్

హాకీ ఇండియా కొత్త అధ్యక్షుడిగా రాజిందర్ సింగ్ ఎంపికయ్యారు. మరియమ్మ కోషి అధ్యక్షపదవికి రాజీనామా చేయడంతో ఈ మార్పు జరిగింది.

## లలితకళాఅకాడమీ ఛైర్మన్‌గా పాచర్ణే

ప్రముఖ శిల్ప కళాకారుడు ఉత్తమ్ పాచర్ణే లలిత కళా అకాడమీ ఛైర్మన్‌గా 2018 మే 17వ నియమితులయ్యారు. ప్రస్తుతం ఈయన గోవా కళా అకాడమీలోని సలహా సంఘంతోపాటు పీఎల్ దేశ్‌పాండే రాష్ట్ర లలిత కళా అకాడమీ సలహా సంఘంలో సభ్యులు. ఉత్తమ్ మూడు సంవత్సరాలు పదవిలో ఉంటారు.

## CIA డైరెక్టర్‌గా గీనా హస్పెల్

యు.ఎస్. సెనెట్ గీనా హస్పెల్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీకి తొలి మహిళా డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ విషయాన్ని అమెరికా పాలనా విభాగం తెలియజేసింది.

## న్యూయార్క్ ఎక్స్చేంజ్‌కి మహిళా అధిపతి

న్యూయార్క్ ఎక్స్చేంజ్‌కి 67వ అధ్యక్షురాలిగా తొలిసారిగా స్టాసీ కన్నిన్‌గమ్ నియమితులయ్యారు. 226 సంవత్సరాల చరిత్రలో తొలిసారిగా మహిళా అధిపతిని నియమించారు. ప్రస్తుతం దీని అధ్యక్షుడిగా ఉన్న థామస్ స్థానంలో కన్నిగమ్‌ను నియమించారు.

## షూటింగ్ జ్యూరీగా పవన్

అంతర్జాతీయ రిజల్ట్ స్కోరింగ్ టైమింగ్ జ్యూరీ ఛైర్మన్‌గా భారత జాతీయ షూటింగ్ కోచ్ పవన్‌సింగ్ నియమితులయ్యారు. మ్యూనిచ్‌లో జరిగే ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌తో పాటు 2020 టోక్యోలో జరిగే ఒలింపిక్స్‌కు జ్యూరీ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు.

## ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్

ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్‌గా రెండవసారి సి.కె.ప్రసాద్ నియమితులయ్యారు. ఈయన ఈ పదవిలో 2014వ సంవత్సరంలో నియమితులయ్యారు. మూడు సంవత్సరాలపాటు పదవిలో ఉంటారు.

## బి.హెచ్.ఇ.ఎల్. డైరెక్టర్ పర్వీస్ అగర్వాల్

బి.హెచ్.ఇ.ఎల్. డైరెక్టర్‌గా పర్వీస్ అగర్వాల్‌ను నియమించారు. ఇంతకు ముందు ఈయన విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో పనిచేశారు.

## హ్యాపీ ప్రచారకర్తగా రామ్‌చరణ్

రాష్ట్రానికి చెందిన మల్టీబ్రాండ్ రిటైల్ మొబైల్స్ విక్రయ సంస్థ హ్యాపీ ప్రచారకర్తగా ప్రముఖ హీరో రామ్‌చరణ్ నియమితులయ్యారు. మార్కెట్‌లో మరింత ప్రచారం చేసేందుకు రామ్‌చరణ్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించారు.

## కోల్ ఇండియా C.M.D.గా అనిల్

మహానంది కోల్‌ఫీల్డ్ ఛీఫ్‌గా అనిల్ కుమార్ జా ను నియమించారు. ఈయన సురేష్ కుమార్ స్థానంలో నియమింపబడ్డారు. 2020 జనవరి 1వ తేదీ వరకు పదవిలో కొనసాగుతారు.

## మిజోరాం గవర్నర్‌గా రాజశేఖరన్

మిజోరాం గవర్నర్‌గా కమ్మమ్ రాజశేఖరన్ నియమితులయ్యారు. ఈయన కేరళ రాష్ట్ర బిజేపీ అధ్యక్షుడుగా ఉన్నారు. రాజశేఖరన్ ప్రమాణ స్వీకారం చేసేంత వరకు ఒడిషా గవర్నర్ గణేషి లాల్ గవర్నర్‌గా ఉంటారు.

## RBI CFOగా సుధా

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా తొలిసారిగా ఛీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌ను నియమించింది. ఇటీవల వరకు నేషనల్ సెక్యూరిటీ డిపాజిటరీకు ఉపాధ్యక్షురాలిగా వ్యవహరించిన సుధా బాలకృష్ణన్‌ను మూడేళ్ళ పదవీ కాలానికి RBI CFOగా నియమించింది.

## NCRDC అధ్యక్షునిగా అగర్వాల్

జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ అధ్యక్షునిగా ఇటీవల సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ పొందిన జస్టీస్ ఆర్.కె.అగర్వాల్ నియమితులయ్యారు.

## సలహాదారుగా పంకజ్ నియామకం

డిప్యూటీ జాతీయ భద్రతా సలహాదారుగా సీనియర్ దౌత్యవేత్త పంకజ్ శరణ్‌ను కేంద్రం నియమించింది. ఈయన రెండు సంవత్సరాలపాటు పదవిలో కొనసాగుతారు.

## ఏప్రియల్-2018

### BCCI, ACU చీఫ్ గా అజిత్ సింగ్

భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (BCCI ) అవినీతి నిరోధక విభాగం (ACU) కొత్త అధిపతిగా రాజస్తాన్ మాజీ డీజీపి అజిత్ సింగ్ ను నియమించారు

### నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చైర్మన్ గా జావద్ రహీం

సుప్రీంకోర్టు జావద్ రహీంను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చైర్మన్ గా నియమించింది. ఇతను కర్ణాటక హైకోర్టుకు జడ్జీగా పని చేశారు.

### నాస్కామ్ అధ్యక్షురాలిగా దేవయాని ఘోష్

నాస్కామ్ అధ్యక్షురాలిగా దేవయాని ఘోష్ ని నియమించారు. ఆమె గతంలో ఇంటెల్ అధికారిగా పని చేశారు. ఆర్.చంద్రశేఖర్ పదవి కాలం ముగిసిన నేపధ్యంలో దేవయానిని నియమించారు.

### SRPC చైర్మన్ గా విజయ్ నంద్

దక్షిణ ప్రాంతీయ విద్యుత్ కమిటీ చైర్మన్ గా ఏపి ట్రాన్స్ కో CMD కె.విజయనంద్ నియమితులయ్యారు.

### బాయ్ ఉపాధ్యక్షుడిగా పున్నయ్య చౌదరి

భారత్ బ్యాడ్మింటన్ సంఘం జనరల్ సెక్రటరీగా సేవలు అందిస్తున్న సి.హెచ్ పున్నయ్య చౌదరిని ఉప అధ్యక్షుడిగా నియమించారు.

### లూయిస్ విల్లే వర్సిటీ ప్రెసిడెంట్ గా నీలి బెండపూడి

అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ లూయిస్ విల్లే కి 18వ ప్రెసిడెంట్ గా ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి నీలి బెండపూడి నియమితులయ్యారు. ప్రస్తుతం అమెరికాలోని కాన్సాస్ విశ్వవిద్యాలయానికి ఎగ్జిక్యూటివ్ వైస్ చాన్సలర్ గా వ్యవహరిస్తున్నారు.

### మలబార్ గోల్డ్ బ్రాండ్ అంబాసిడర్ గా మానుషిచిల్లర్

జువెలరీ సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తాజాగా మిస్ వరల్డ్ మానుషి చిల్లర్ ను బ్రాండ్ అంబాసిడర్ గా నియమించుకుంది. ఈ ఒప్పందం ముంబాయిలో జరిగింది.

### SBI లైఫ్ ఇన్సురెన్సు MD&CEO గా సంజీవ్

SBI లైఫ్ ఇన్సురెన్సు కొత్త MD&CEOగా సంజీవ్ నౌత్యల్ ను నియమించారు. అర్జిత్ బాసు స్థానంలో ఈతనిని నియమించారు. ఇతను ప్రారంభంలో లక్నోలో బ్యాంకు మేనేజర్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు.

### సెర్బియా అంబాసిడర్ సుబ్రతా భట్టాచార్జీ

భారతదేశం తరపున సెర్బియా అంబాసిడర్ సుబ్రతా భట్టాచార్జీని నియమించారు. ఈయన ప్రస్తుతం విదేశీ వ్యవహారాల శాఖలో కార్యదర్శిగా పని చేస్తున్నారు.

### నాస్కామ్ కొత్త చైర్మన్ గా రిషద్ ప్రేమ్ జీ

నాస్కామ్(నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్) కొత్త చైర్మన్ గా విప్రో ముఖ్య అధికారి రిషద్ ప్రేమ్ జీ నియమితులయ్యారు. వైస్ చైర్మన్ గా కేశవ్ మురుగేశ్ ను నియమించారు.

### ICMR కు కొత్త DGగా బలరామ్ భార్గవ్

బలరామ్ భార్గవ్ ను కొత్త డైరెక్టర్ జనరల్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ కు నియమించారు. ఈయన ఆల్ ఇండియా మెడికల్ సైన్స్ లో సీనియర్ కార్డియలజిస్టుగా పని చేస్తున్నారు.

### బ్యాంక్స్ బోర్డ్ చైర్మన్ గా భాను ప్రతాప్ శర్మ

బ్యాంక్స్ బోర్డ్ బ్యూరో చైర్మన్ గా భాను ప్రతాప్ శర్మను కేంద్రం నియమించింది. బీబీబీ తొలి చైర్మన్ వినోద రాయ్ స్థానంలో ఆయన బాధ్యతలు చేపడతారు.

## ఫ్రూటీకి అల్లు అర్జున్ ప్రచారం

పార్లే ఆగ్రో ప్రొడక్ట్స్ కు చెందిన ఫ్రూటికి నటుడు అల్లు అర్జున్ ప్రచారకర్తగా వ్యవహరించనున్నారు. తమ అగ్రగామి బ్రాండ్ ఫ్రూటీ కి అల్లు అర్జున్ తో ప్రాంతీయ ప్రచార కార్యక్రమం రూపొందించినట్టు పార్లే ఆగ్రో ప్రకటించింది.

## CISF డైరెక్టర్ జనరల్ గా రాజేశ్ రాజన్

రాజేశ్ రాజన్ ను సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ కి డైరెక్టర్ జనరల్ గా నియమించారు. ఈయన ప్రస్తుతం బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో పని చేస్తున్నారు.

## CII ప్రెసిడెంట్ రాకేష్ మిట్టల్

2018-19 ఆర్థిక సంవత్సరానికి భారత పరిశ్రమల సమాఖ్య నూతన అధ్యక్షుడిగా భారతి ఎంటర్ ప్రైజెస్ చైర్మన్ గా రాకేష్ భారతి మిట్టల్ బాధ్యతలు చేపట్టారు. CII ఉపాధ్యక్షుడిగా విక్రమ్ కిర్లోస్కర్ నియమితులయ్యారు.

## ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా శేఖర్ గుప్తా

ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా కొత్త అధ్యక్షుడిగా ది ప్రింట్ పోర్టల్ వ్యవస్థాపకుడు ఎడిటర్ - ఇన్ - చీఫ్ శేఖర్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## రాజస్థాన్ హైకోర్టు జడ్జీగా అంధుడు

తొలిసారిగా ఒక అంధుడు రాజస్థాన్ హైకోర్టు జడ్జీగా నియమితులయ్యారు. ఆయన పేరు బ్రహ్మానందశర్మ. ఆయనకు 22వ ఏట గ్లూకోమా వ్యాధితో చూపును కోల్పోయారు.

## సెంచురీ పరుపుల ప్రచారకర్తగా సానియా మీర్జా

పరుపుల విపణిలో తమ వాటా పెంచేందుకు సెంచురీ మ్యాట్రెసెస్ ప్రయత్నిస్తుంది. తమ ఉత్పత్తులను ప్రచారం చేసేందుకు టెన్నిస్ తార సానియా మీర్జాను ప్రచారకర్తగా సంస్థ నియమించుకుంది.

## క్యూబాకు అధ్యక్షుడిగా డియాజ్ కైనల్ ఎన్నిక

క్యూబా దేశానికి కొత్త అధ్యక్షుడిగా మిగెల్ యాజ్ కైనల్ ఎన్నికయ్యారు. ఆరు దశాబ్దాల కాలంలో క్యాస్ట్రో కుటుంబేతరుడు అధ్యక్షుడు కావడం ఇదే తొలిసారి. 1959 విప్లవం తర్వాత జన్మించిన వ్యక్తి ఈ పీఠాన్ని చేపట్టడం కూడా ఇదే మొదటిసారి.

## NCC డైరెక్టర్ జనరల్ గా మల్ వోత్రా

లెఫ్టినెంట్ జనరల్ పిపి.మల్ వోత్రా NCCకి డైరెక్టర్ జనరల్ గా నియమితులయ్యారు. ప్రస్తుతం ఈయన ఉత్తర కమెండర్ గా పనిచేస్తున్నారు.

## సుప్రీం జడ్జిగా ఇందూమల్హోత్రా ప్రమాణస్వీకారం

సీనియర్ న్యాయవాది ఇందూ మల్హోత్రా సుప్రీంకోర్టు జడ్జిగా ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ నుంచి మహిళా ఒకరు నేరుగా లాయర్ స్థాయి నుండి సుప్రీం కోర్టు న్యాయమూర్తి కావడం ఇదే తొలిసారి.

### మార్చి-2018

## రిలయన్స్ ట్రెండ్స్ కు ప్రచారకర్త రానా

రిలయన్స్ ట్రెండ్స్ కు ప్రచారకర్తగా దగ్గుబాటి రానా నియమితులయ్యారు. 2018 మార్చి 1 నుంచి రానా ట్రెండ్స్ కొత్త టీవీ బ్రాండ్ అంబాసిడర్ గా కొనసాగుతారు. ట్రెండ్స్ కు ఏపీ తెలంగాణల్లో 60కి పైగా స్టోర్లు ఉన్నాయి.

## సెయిల్ చైర్మన్ గా అనిల్ కుమార్ చౌదరి

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) నూతన సారధిగా అనిల్ కుమార్ చౌదరిని సిఫార్సు చేస్తున్నట్లుగా పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ సెలక్షన్ బోర్డు ప్రకటించింది.

## FTAPCCI సెక్రటరీ జనరల్ గా సంజయ్ కపూర్

ఫెడరెషన్ ఆఫ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ సెక్రటరీ జనరల్ గా సంజయ్ కపూర్ ఎంపికయ్యారు. ఈ నియామకం మార్చి 1 నుంచి అమల్లోకి వస్తుందని FTAPCCI తెలియజేసింది.

## ఆర్సెలర్ ప్రెసిడెంట్ గా ఆదిత్య మిట్టల్

అంతర్జాతీయ ఉక్కు దిగ్గజం ఆర్సెలర్ మిట్టల్ ప్రెసిడెంట్ గా ఆదిత్య మిట్టల్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆర్సెలర్ మిట్టల్ యూరప్ విభాగానికి CFO, CEO గా ఉన్న ఆదిత్యకు తాజాగా ప్రెసిడెంట్ గా అదనపు బాధ్యతాలు అప్పగించినట్లు సంస్థ తెలియ జెసింది.

## స్నికర్స్ కు పచారకర్తగా ధోని

ప్రముఖ క్రికెటర్ ఎం.ఎస్.ధోని స్నికర్స్ చాక్లెట్స్ కు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించనున్నారు. స్నికర్స్ తయారీదారు మార్స్ ర్రిగ్లే కాన్ ఫెక్షనరీ సంస్థ ఈ విషయాన్ని వెల్లడించింది.

## భారత్ లో ఉబెర్ కు కోహ్లి ప్రచారం

భారత్ క్రికెట్ జట్టు సారధి, రికార్డుల రారాజు విరాట్ కోహ్లిని భారత్ లో కార్యకలాపాలకు ప్రచారకర్తగా నియమించుకున్నట్లుగా ఉబెర్ ఇండియా తెలిపింది. 2018 సంవత్సరంలో బ్రాండ్ పురోగతికి విరాట్ కోహ్లితో ఉబెర్ ఇండియా భాగస్వామ్యం అంకురార్పణ చేసింది.

## యూకె నైపుణ్య అంబాసిడర్ గా సంజీవ్ గుప్తా

బ్రిటన్ ప్రిన్స్ చార్లెస్ సంజీవ్ గుప్తాను బ్రిటిష్ నైపుణ్య అంబాసిడర్ గా నియమించారు. భారతీయ సంతతికి చెందిన గుప్తా ఇంగ్లాండ్ లో తయారీ రంగంలో నైపుణ్యంను పెంచేందుకు సలహాలు ఇస్తారు.

## ఐకియా ఇండియా CEOగా పీటర్ బెజెల్

ఫర్నిచర్ దిగ్గజం ఐకియా భారత కొత్త CEOగా పీటర్ బెజెల్ నియమితులయ్యారు. ఇప్పటి దాకా ఈ స్థానంలో ఉన్న జువెన్సియో మేజ్జు ఇకపై అంతర్జాతీయ స్థాయిలో ఐకియా గ్రూప్ హోల్డింగ్ CEO, డిప్యూటీ CEOగా బాధ్యతలు చేపడతారు.

## CIAకి మొదటి మహిళ డైరెక్టర్ గీనా హెస్పెల్

Centeral Inteligence Agency (CIA) మొదటి మహిళా డైరెక్టర్ గా గీనా హెస్పెల్ ను నియమించారు. ఈమెకు ఇంటెలిజెన్సు డిపార్ట్ మెంట్ లో 30 సంవత్సరాలు అనుభవం ఉంది.

## లావా ప్రెసిడెంట్ గా సునీల్ రైనా

మొబైల్స్ తయారీలో ఉన్న లావా ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ గా సునీల్ రైనా నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఆయన ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ గా ఉన్నారు.

## సల్మాన్ ఖాన్ అప్పీ ఫిజ్ అంబాసిడర్

బేవరేజ్ పార్లే ఆగ్రో తాజాగా బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ తో ఒప్పందం కుదుర్చుకుంది. సల్మాన్ ఖాన్ పార్లే ఆగ్రో కు చెందిన అప్పీ ఫిజ్ కు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తారు.

## ట్రంప్ ఆర్థిక సలహాదారుగా కడ్లో

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆర్థిక సలహాదారుడుగా టీవి వార్తల ప్రయోక్త లేరీ కడ్లో నియమితులయ్యారు. ఈయన గ్యారీ కోహెన్ స్థానంలో బాధ్యతలు స్వీకరించారు.

## బెలారస్ అంబాసిడర్ గా సంగీత బహుదూర్

సంగీత బహుదూర్ రిపబ్లిక్ బెలారస్ కు అంబాసిడర్ గా నియమితులయ్యారు. ఈమె ప్రస్తుతం విదేశాంగ మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్నారు.

## అమెరికా విదేశాంగ మంత్రి మైక్ పాంపియో

అమెరికా నూతన విదేశాంగ మంత్రిగా అమెరికా నిఘా సంస్థ (CIA) డైరెక్టర్ మైక్ పాంపియోను ఆ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నియమించారు. అంతకు ముందు రెక్స్ టిలర్సన్ ను విదేశాంగశాఖా మంత్రి పదవి నుండి తొలగించారు.

## చైనా రక్షణ మంత్రిగా వైఫెంఘే

చైనా ప్రపంచంలో సమర్థవంతమైన, శక్తివంత దేశంగా ఉండేందుకు రక్షణ శాఖా మంత్రిగా ప్రభుత్వం క్షిపణి రంగ నిపుణుడు లెఫ్టినెంట్ జనరల్ వైఫెంఘే ను నియమించింది. కొత్త మంత్రి వర్గంలో నలుగురు ఉప ప్రధానులతో పాటు, 26 మంత్రులు ఉన్నారు.

## వివో బ్రాండ్ అంబాసిడర్ గా అమీర్ ఖాన్

వివో బ్రాండ్ మొబైల్ ఫోన్ల కు ప్రముఖ హిందీ సినిమా నటుడు అమీర్ ఖాన్ బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించనున్నారు.

## భారత్ తో చైనా చర్చల ప్రతినిధిగా వాంగ్ యీ

చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీని భారత్ తో చైనా చర్చల ప్రతినిధిగా నియమించారు. ఈ సంప్రదింపుల కోసం "స్టేట్ కౌన్సిలర్" గా ఆయన నియామకాన్ని పార్లమెంటు ఆమోదించింది.

## బీహార్ గవర్నర్ కు అదనపు బాధ్యతలు

బీహార్ గవర్నర్ అయిన సత్యపాల్ మాలిక్ ఒడిషా రాష్ట్ర గవర్నర్ గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఉన్న ఒడిషా రాష్ట్ర గవర్నర్ SC జమీర్ పదవీ కాలం పూర్తి అయ్యింది. ఇతను ఇంతకు ముందు నాగాలాండ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేశారు.

## వొడాఫోన్ - ఐడియా విలీన సంస్థకు చైర్మన్ గా బిర్లా

వొడాఫోన్ - ఐడియా విలిన సంస్థకు చైర్మన్ గా కుమార్ మంగళం బిర్లా నియమితులయ్యారు. బాలేష్ శర్మ కొత్త CEO గా ఉంటారు.

## సాహిత్య అకాడమీ సభ్యుడిగా యాకూబ్

కేంద్ర సాహిత్య అకాడమీ ఏర్పాటు చేసిన తెలుగు సలహా మండలిలో ప్రముఖ కవి యాకూబ్ కు స్థానం కల్పించారు. 2018 నుండి 2022 వరకు సలహా మండలిలో ఆయన సభ్యుడిగా కొనసాగుతారు.

## U.S జాతీయ భద్రత సలహాదారుగా జాన్ బోల్టన్

45వ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అమెరికా జాతీయ భద్రత అడ్వైజర్ గా జాన్ బోల్టన్ ను నియమించారు. ఈయనను మెక్ మాస్టర్ స్థానంలో నియమించారు.

## UNESCO లో రాజ్ పుట్ నియామకం

J.S రాజ్ పుట్ ను UNESCO లో కార్యనిర్వహణ శాఖలో నియమించారు. ఈయన NCERTలో మెంబర్ గా ఉండేవారు.

## మార్టిన్ విజ్ కెరా కొత్త అధ్యక్షుడు

మార్టిన్ విజ్ కెరా పెరూ కొత్త అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈయన కెనడా అంబాసిడర్ గా పని చేశారు. పెరూ ఉపాధ్యక్షుడిగా పని చేశారు.

## ఆయుష్మాన్ భారత్ చీఫ్ గా ఇందుభూషణ్

జాతీయ ఆరోగ్య భద్రతా పథకం ఆయుష్మాన్ భారత్ కు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా ఇందుభూషణ్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఈయన ఫిలిప్పీన్స్ లోని మనీలా కేంద్రంగా పని చేస్తున్న ఆసియాన్ డెవలప్ మెంట్ బ్యాంకు తూర్పు ఆసియా విభాగం డైరెక్టర్ గా పనిచేస్తున్నారు.

## కేంద్ర సాంకేతిక సలహాదారుగా విజయ్ రాఘవన్

కృష్ణమూర్తి విజయ్ రాఘవన్ కేంద్ర ప్రభుత్వ సాంకేతిక సలహాదారుడుగా నియమితులయ్యారు. చిదంబరి స్థానంలో ఈయనను నియమించారు.

## రాజీనామాలు

### జనవరి - 2018

## NSE చైర్మన్ అశోక్ రాజీనామా

నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (NSE) చైర్మన్ పదవికి అశోక్ చావ్లా రాజీనామా చేశారు. ఈయన చైర్మన్‌గా 2016 సం//లో పదవి భాద్యతలు చేపట్టారు.

### డిసెంబరు - 2018

## బెల్జియం ప్రధాని రాజీనామా

బెల్జియం ప్రధానమంత్రి చార్లెస్ మైకెల్ రాజీనామా చేసినారు. ఇతర పార్టీ అభ్యర్థులు మద్దతులను విరమించుకోవడం వలన సభలో మేజారిటి లేకపోవడం వల్ల రాజీనామా చేసినారు.

## అమెరికా రక్షణ మంత్రి మ్యాటిస్ రాజీనామా

అమెరికా రక్షణశాఖ మంత్రి జేమ్స్ మ్యాటిస్ రాజీనామా చేశారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆఫ్ఘానిస్తాన్, సిరియా దేశాలపై తీసుకున్న నిర్ణయాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.

## రాజపక్స రాజీనామా

శ్రీలంకలో రాజకీయ సంక్షోభం వలన ప్రధానిగా నియమితులైన మహింద్ర రాజపక్స తన పదవికి రాజీనామా చేయడం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఈ సంక్షోభం సంభవించింది.

## సుర్జీత్ భల్లా రాజీనామా

ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి (PMEAC) తాత్కాలిక సభ్యుడిగా ఉన్న ప్రముఖ ఆర్థిక నిపుణుడు సుర్జీత్ భల్లా రాజీనామా చేశారు.గతంలో ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణ్యన్ నీతి అయోగ్ వైస్ ఛైర్మన్ అరవింద్ ఏనగరియా కూడా తమ పదవులకి రాజీనామా చేశారు

## కేంద్ర మంత్రి కుష్వాహా రాజీనామా

కేంద్ర మానవ అభివృద్ధి వనరుల సహాయమంత్రి ఉపేంద్ర కూష్వాహా డిసెంబరు 10న తన పదవికి రాజీనామా చేశారు. ఈయన రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు.

## ఉర్జీత్ పటేల్ రాజీనామా

రిజర్వుబ్యాంక్ గవర్నర్ ఉర్జీత్ పటేల్ రాజీనామా చేశారు. కేంద్ర ప్రభుత్వం, భారతీయ రిజర్వు బ్యాంకు మధ్య నెలకొన్న ఘర్షణ పతాక స్థాయికి చేరింది. అందువల్ల ఉర్జీత్ పటేల్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

## యాక్సిస్ బ్యాంకు CEO రాజీనామా

యాక్సిస్ బ్యాంకు క్యాపిటల్ MD & CEO ధర్మేష్ మెహతా రాజీనామా చేశారు. బ్యాంకులో జరిగిన అవకతవకల వలన రాజీనామా చేయవలసి వచ్చింది.

## UN ఎన్విరాన్మెంట్ ఛీఫ్ రాజీనామా

UN ఎన్విరాన్మెంట్ ఛీఫ్ ఎరిక్ సొల్హీమ్ రాజీనామా చేశారు. ఈయన నార్వేలో వాతావరణ మంత్రిత్వశాఖ మంత్రిగా పని చేసారు. గ్లోబల్ వాతావరణ పరిస్థితులలో మార్పులను అనుగుణంగా ఉన్నందుకు ఈయన విమర్శలు ఎదుర్కొన్నారు.

# నవంబరు - 2018

## యస్ బ్యాంక్ ఛైర్మన్ అశోక్ చావ్లా రాజీనామా

ప్రయివేట్ బ్యాంకింగ్ సంస్థ యస్ బ్యాంకు నాన్ ఎగ్జిక్యుటివ్ పార్ట్ టైమ్ ఛైర్మన్ అశోక్ చావ్లా తన పదవికి రాజీనామా చేశారు. అయితే ఉత్తమ ప్రకాశ్ అగర్వాల్‌న్ని డైరెక్టర్‌గా అయిదు సం// రాల కాలానికి యస్ బ్యాంకు నియమించింది.

## ఫ్లిప్‌కార్ట్ CEOగా రాజీనామా

ఫ్లిప్‌కార్ట్ CEOగా ఉన్న బిన్ని బన్సాల్ రాజీనామా చేశారు. అవినీతి ఆరోపణల వలన రాజీనామా చేయడం జరిగింది అని ప్రకటించారు.

## అనుపమ్ కేర్ రాజీనామా

ప్రముఖ సినీ నటుడు అనుపమ్ కేర్ ఫిల్మ్ మరియు టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాకు రాజీనామా చేశారు, అని సమాచార మంత్రిత్వశాఖ ఈ విషయాన్ని తెలియజేసింది.

# అక్టోబరు - 2018

## ఢిల్లీ ప్రభుత్వానికి భారీ జరిమానా

ఉక్కు శుద్ధి పరిశ్రమల నియంత్రణలో విఫలమయిన ఢిల్లీ ప్రభుత్వానికి భారీ జరిమానా పడింది. నిషేదిత ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుల కావడం వల్ల స్థానికులకు అనారోగ్య సమస్యలతో పాటు యమునానది కాలుష్యానికి గురి అవుతుంది అని జస్టిస్ ఆదర్శ్‌కు మార్ గోయెల్ నేతృత్వంలోని బెంచ్ ఢిల్లీ ప్రభుత్వానికి 50 కోట్ల రూపాయలు జరిమానా విధించింది.

## కేంద్రమంత్రి ఎంజే అక్బర్ రాజీనామా

లైంగిక వేదింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర విదేశాంగశాఖ సహాయమంత్రి ఎంజే అక్బర్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. రాజకీయాల్లో రాకముందు మీడియా సంస్థల్లో పనిచేసినప్పుడు మహిళలను లైంగిక విధించారు అని ఆరోపణలు రావడం వలన రాజీనామా చేయడం జరిగింది.

## దక్షిణాఫ్రికా ఆర్థిక మంత్రి రాజీనామా

దక్షిణాఫ్రికా ఆర్థిక మంత్రి నహ్లా నహ్లా ముస్తా నేనే తన పదవికి రాజీనామా చేసారు. అతనిపై అవినీతి ఆరోపణలు అధికంగా ఉన్నాయి. అతని రాజీనామాను ఆ దేశ అధ్యక్షుడు సిరిల్ ఆమోదించారు.

## నిక్కీ హేలీ రాజీనామా

UNOలో అమెరికా రాయబారిగా ఉన్న నిక్కీ హేలీ తన పదవికి రాజీనామా చేశారు. అమెరికా అధ్యక్షుడు ఆమె రాజీనామాను ఆమోదించారు.

### ఇంటర్‌పోల్ చీఫ్ మెంగ్ రాజీనామా

అంతర్జాతీయ పోలీస్ సంస్థ ఇంటర్‌పోల్ అధ్యక్షుడు మెంగ్ హాంగ్వే తన పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో దక్షిణ కొరియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కిమ్‌జోంగ్ యంగ్ ఇంటర్‌పోల్ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## సెప్టెంబరు - 2018

### ఆర్చరీ కోచ్ జీవన్ జ్యోత్ రాజీనామా

భారత ఆర్చరీ కాంపౌండ్ విభాగం జట్టు కోచ్ జీవన్ జ్యోత్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. భారత పురుషుల, మహిళల జట్లకు జీవన్ జ్యోత్ కోచ్‌గా ఉన్నాడు.

## ఆగస్టు - 2018

### ఇన్ఫోసిస్ CFO రంగనాథ్ రాజీనామా

ఇన్ఫోసిస్ CFO ఎం.డి.రంగనాథ్ రాజీనామా చేశారు. అయితే 2018 నవంబరు 16 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. 2015 సం|| CFO రాజీవ్ బన్సల్ వైదొలగిన తర్వాత ఆయన స్థానంలో రంగనాథ్ నియమితులయ్యారు.

### పాకిస్తాన్ క్రికెట్ చీఫ్ సేథీ రాజీనామా

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ నజామ్ సేథీ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన పదవికాలం 2020వ సంవత్సరం వరకు ఉంది.

## జులై - 2018

### మహిళల క్రికెట్ జట్టు కోచ్ రాజీనామా

స్టార్ ప్లేయర్లతో ఏర్పడిన స్పర్థల కారణంగా భారత మహిళా క్రికెట్ జట్టు కోచ్ తుషార్ ఆరోథ్ రాజీనామా చేశారు. జాతీయ జట్టు కోచ్ ఇలా వివాదాస్పదంగా తప్పుకోవడం ఇది రెండవసారి.

### హైతీ ప్రధాని రాజీనామా

హైతీ ప్రధాని జాక్ గ్యూ లఫోంటెంట్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇంధన ధరల పెంపుదలకు ఆయన ప్రతిపాదించడం దేశంలో తీవ్రస్థాయి నిరసనలకు దారితీసింది. అయితే ఆయన రాజీనామాను ఆ దేశ అధ్యక్షుడు ఆమోదించినట్లు ఆయన ప్రకటించారు.

### రేణు సత్తి రాజీనామా

పేటిఎం పేమెంట్ బ్యాంకు CEO రేణు సత్తి తన పదవికి రాజీనామా చేశారు. ఈమె 2017 సంవత్సరంలో ఈ పదవిని చేపట్టారు.

## జూన్-2018

### స్పెయిన్ ప్రధాని రాజీనామా

అవిశ్వాస తీర్మానం ఎదుర్కొనకముందే స్పెయిన్ దేశ ప్రధాని మరియానో రాజొయ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ప్రతిపక్ష నేత పెడ్రో సాంచెజ్ బాధ్యతలు చేపట్టనున్నారు. రాజొయ్‌కు చెందిన పాపులర్ పార్టీపై అవినీతి ఆరోపణలు రావడంతో ప్రతిపక్ష సోషలిస్టులు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు.

### జోర్డాన్ ప్రధాని రాజీనామా

జోర్డాన్ ప్రధాని హనీముల్కీ రాజీనామా చేశారు. జోర్డాన్ రాజు అబ్దుల్లా-2 ఆయనను రాజీనామా చేయాలి అని సూచించారు. పొదుపు పేరుతో జోర్డాన్ ప్రభుత్వం చేపట్టిన చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు చేపట్టిన ఆందోళనకు తలొగ్గి రాజీనామా చేశారు.

### అరవింద్ సుబ్రమణియన్ రాజీనామా

ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ తన బాధ్యతల నుండి వైదొలగినారు. ఈయన 2017 సంవత్సరం అక్టోబరు 16వ తేదీన సుబ్రమణియన్‌ను ఆర్థిక మంత్రిత్వ శాఖలో మూడేళ్ల కాలానికి ప్రధాన ఆర్థిక సలహాదారుగా నియమించారు. 2017 సంవత్సరంలో మరో సంవత్సరం పదవికాలాన్ని పెంచారు.

### ముషారఫ్ రాజీనామా

పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్ - అల్ పాకిస్తాన్ ముస్లింలీగ్ పార్టీ ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఈ విషయాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ అమ్జాద్ తెలియజేశారు.

## ఏప్రియల్-2018

### ఇండిగో చీఫ్ ఆదిత్య రాజీనామ

ఇండిగో చీఫ్ ఆదిత్య ఘోష్ రాజీనామ చేశారు. తాత్కాలిక చీఫ్‌గా రాహుల్ భాటియాను నియమించారు.

## మార్చి-2018

### స్లోవేకియా ప్రధాని రాజీనామా

ఒక జర్నలిస్టు హత్య నేపథ్యంలో స్లోవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికో తన పదవికి రాజీనామా చేశారు. జర్నలిస్టు జాన్ కుసియాక్, అతని స్నేహితురాలిని వారి ఇంటికి సమీపంలో కొందరు ఆగంతకులు కాల్చి హత్య చేశారు.

### ఆప్ పంజాబ్ అధ్యక్షుడు మన్ రాజీనామా

పంజాబ్ ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి భగవత్ మన్ రాజీనామా చేశారు. ఈయన మాదక ద్రవ్యాల వ్యాపారులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో రాజీనామా చేశారు.

### మారిషస్ అధ్యక్షురాలు గురిబ్ రాజీనామా

మారిషస్ దేశ అధ్యక్ష పీఠం నుండి అమీనా గురిబ్ ఫాకిమ్ దిగిపోయారు. 25 వేల యురోల విలువైన సౌందర్య సాధనాలు కొనుగోలు చేశారని ఫాకిమ్ పై ఆరోపణలు రావడంతో రాజీనామా చేశారు.

### మయన్మార్ అధ్యక్షుడు హతిన్ క్యా రాజీనామా

మయన్మార్ అధ్యక్షుడు ఆంగ్ సాన్ సుకీ కి కుడిభుజం లాంటి వాడు హతిన్ క్యా రాజీనామా చేశారు. కొత్త అధ్యక్షుడిని 7 రోజులలో నియమిస్తారు.

## మరణాలు

## ఫిబ్రవరి - 2019

### శాస్త్రవేత్త వాలెస్ స్మిత్ బ్రెకర్

భూతాపం (గ్లోబల్ వార్మింగ్) పదాన్ని కనిపెట్టడంతోపాటు క్లైమేట్ సైన్సు పితామహుడిగా పేరుగాంచిన ప్రముఖ శాస్త్రవేత్త వాలెస్ స్మిత్ బ్రెకర్ న్యూయార్క్‌లో మరణించారు. వాతావరణానికి ప్రసిద్ధి చెందిన అనేక అంశాలపై పరిశోధనలు చేశారు.

### జమ్ముకశ్మీర్‌లో 39 మంది జవాన్ల మృతి

పుల్వామా (జమ్ముకశ్మీర్) జిల్లాలో శ్రీనగర్-జమ్ముకశ్మీర్ రహదారిపై ఉగ్రవాదులు జవాన్లపై దాడి చేశారు. ఈ దాడిలో 39 మంది మరణించారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాద సంస్థ జైష్ ఏ మహ్మద్.

### MAN FRED Eigem కన్నుమూత

రసాయన శాస్త్రంలో నోబెల్ అవార్డు గ్రహీత MAN FRED Eigem మరణించారు. ఈయన 1967వ సం--లో నోబుల్ అవార్డు పొందారు.

### మాజీ ఆఫ్ఘాన్ అధ్యక్షుడు ముజు మృతి

మాజీ ఆఫ్ఘానిస్తాన్ అధ్యక్షుడు ముజుదీదీ మరణించారు. ఈయన 1992వ సం||లో ఆఫ్ఘానిస్తాన్‌కు తాత్కాలిక అధ్యక్షుడిగా పనిచేశారు.

### స్వాతంత్ర్య సమరయోధుడు రామారావు కన్నుమూత

స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త, భారతీయ విద్యా కేంద్రం (BVK) వ్యవస్థాపక అధ్యక్షుడు పిళ్ళా రామారావు విశాఖపట్నంలో కన్నుమూశారు. ఈయన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళినారు.

### పద్మశ్రీ SVS శాస్త్రి కన్నుమూత

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త పద్మశ్రీ S.V.S. శాస్త్రి హైదరాబాద్‌లో మరణించారు. ఈయన 1971వ సం||లో ప్రతిష్టాత్మక బొర్లాంగ్ అవార్డు అందుకున్నారు.

## జనవరి - 2019

### జార్జ్ మాథ్యూ ఫెర్నాండెజ్

మాజీ సోషలిస్టు నేత జార్జ్ మాథ్యూ ఫెర్నాండెజ్ మరణించారు. ఆయన తొలిసారిగా లోక్‌సభకు హజరు అయినారు. వాజ్‌పేయి మంత్రి వర్గంలో రక్షణ మంత్రిగా పని చేశారు. రైల్వే, సమాచారశాఖ మంత్రిత్వశాఖగా పనిచేశారు.

### అతిన్ బందోపాధ్యయ మృతి

బెంగాలి రచయిత అతిన్ బందోపాధ్యాయ మరణించారు. ఈయనకు 2001 సంవత్సరంలో సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. 1998 సం// బాకింమ్ పురస్కారం లభించింది.

### జ్ఞానపీఠ్ గ్రహగీత కృష్ణా సోబ్తీ మృతి

ప్రఖ్యాత హిందీ రచయిత్రి జ్ఞానపీఠ్ సాహిత్య అకాడమి పురస్కారాల విజేత అయిన కృష్ణా సోబ్తీ మరణించారు. మిత్రో మర్జానీ భారతసిహిత్యంలో నూతన శైలిని ప్రతిబింబిస్తుందని అంటారు.

## శివకుమార్ స్వామిజీ మృతి

కర్ణాటకలో నడిచే దైవంగా అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యనీయుడిగా పేరొందిన తుమ్కూర్ సిద్ధగంగ మఠాధిపతి శివకుమార స్వామిజీ కన్నుమూశారు. ఈయనకు కన్నడ, ఇంగ్లీషు, సంస్కృతం భాషల్లో ఈయనకు పట్టు ఉంది. ఈయన కర్ణాటకలో వీరపుర గ్రామంలో 1907 సం//లో జన్మించారు. ఈయన అసలు పేరు శివన్న.

## మేరి ఒలివర్ కన్నుమూత

పులిట్జర్ బహుమతి విజేత రచయిత మేరి ఒలివర్ కన్నుమూశారు. ఈ బహుమతి న్యూస్ పేపర్ పబ్లిషర్ (అమెరికా) ప్రపంచ పత్రికారంగంలో ప్రధానం చేయు అత్యంత ముఖ్యమైన బహుమతి. ఈ అవార్డును ప్రధానం చేయు విశ్వవిద్యాలయం కొలంబియా (USA) .

## జపాన్ కురు వృద్ధుడి కన్నుమూత

ప్రపంచంలోనే ఎక్కువ వయస్సున్న వ్యక్తిగా గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్న జపాన్ వాసి మెజాజో నొనాకా (113) కన్నుమూశారు. ఉత్తర జపాన్‌లోని హోక్కైదో దీవిలో ఆయన కన్నుమూశారు.

## నాగభూషణశర్మ కన్నుమూత

నాటక రచయిత దర్శకులు, బోధకులు, పరిశోధకులు మెదలి నాగభూషణశర్మ తెనాలిలో మరణించారు. సురభి సమగ్ర చరిత్ర, కన్యాశుల్కం నూరెళ్ల సమలోచన, తెలుగు సాహిత్యంపై గాంధీజీ ప్రభావంపై విశ్లేషణత్మక రచనలు ఆయన కలం నుండి వచ్చినవే తొలు బొమ్మలాటకు అంతర్జాతీయ కీర్తిని గడించడం వెనుక ఆయన కృషి ఉంది.

## ప్రకృతి సేద్య నిపుణుడు నారాయణరెడ్డి కన్నుమూత

సుప్రసిద్ద ప్రకృతి వ్యవసాయ నిపుణుడు డాక్టర్ నారాయణరెడ్డి కర్ణాటకలో తన వ్యవసాయ క్షేత్రంలో మరణించారు. బెంగుళూరు రూరల్ వర్తుల్‌కి చెందిన ఆయన జపాన్ ప్రకృతి వ్యవసాయ నిపుణులు మసనొబు పుకువోకా శిష్యుడిగా ప్రసిద్ధి పొందారు.

## పుట్‌బాల్ ఆటగాడు జుల్ఫీకర్ కన్నుమూత

భారత పుట్‌బాల్ చరిత్రలో అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకరిగా పెరొందిన మొహమ్మద్ జుల్ఫికరుద్దిన్ అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లో కన్నుమూశారు. తొలిసారి భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన జుల్ఫికర్ 1958 టోక్యో ఆసియా క్రీడల్లో కూడా పాల్గొంటారు.

## మరణించిన మేదమెటిషియస్ (Mathematician)

మేదమెటిషియస్ గా పేరు గాంచిన Michael Atiyah (బ్రిటన్) మరణించారు. ఈయనకు నోబెల్ మేదమెటిషియస్‌గా పేరు ఉంది. ఈయన రాయల్ సోసైటికి 1990-1995 సం// అధ్యక్షుడిగా పని చేశారు.

## బెంగాలి రచయిత డిబ్యెండు పాలిట్ మృతి

బెంగాలి రచయిత, సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత డిబ్యెండ్ పాలిట్ మరణించారు. 1998వ సం||లో ఆయన రాసిన Anubhab అనే నవలకి సాహిత్య అవార్డు లభించింది.

## ఆచ్రేకర్ కన్నుమూత

సచిన్ తెందుల్కర్ కోచ్, దిగ్గజ గురువు రమాకాంత్ ఆచ్రేకర్ మహారాష్ట్రలో మరణించారు. ఆచ్రేకర్ క్రికెట్ గుగ్గురువుగా పేరు తెచ్చుకున్నాడు. సచిన్, వినోద్ కాంబ్లి, చంద్రకాంత్ పండిట్, ప్రవీణ్ ఆమ్రే, అజిత్ అగార్కర్, రమేశ్ పోవార్ ఇటువంటి వారిని ఉత్తమ క్రికెటర్లుగా తీర్చిదిద్దాడు. ఈయనకు 1990 సం|| ద్రోణాచార్య పురస్కారం, 2010 సం|| పద్మశ్రీ పురస్కారం లభించింది.

## బాలీవుడ్ దిగ్గజం ఖాదర్ ఖాన్ కన్నుమూత

అటు నాటకరంగం, ఇటు సాహితీ ప్రపంచంలో సమాన స్థాయిలో రాణించిన అరుదైన బాలీవుడ్ నటుడు ఖాదర్‌ఖాన్ కెనడాలోని టొరంటో నగరంలో మరణించారు. 1972 సం||లో జయ భాదురీ - రణదీర్ కపూర్ నటించిన జవానీ దివానీ చిత్రానికి మాటల రచయితగా బాలీవుడ్‌లో ప్రవేశించారు. ఆ తరువాత యశ్ చోప్రా రూపొందించిన దాగ్ సినిమాతో తెరంగేట్రం చేసిన ఖాదర్‌ఖాన్ 300 పైగా చిత్రాల్లో నటించారు.

## T.L శంకర్ కన్నుమూత

సీనియర్ IAS అధికారి భారత విద్యుత్ రంగ నిపుణుడు పద్మభూషణ్ అవార్డు గ్రహీత T.L శంకర్ హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఈయన హిందుస్తాన్ పెట్రోలియం బోర్డు డైరెక్టరుగా సేవలందించారు.

## ప్రముఖ కన్నడ నటుడు లోక్‌నాధ్ కన్నుమూత

ప్రముఖ కన్నడ నటుడు CH లోక్‌నాధ్ కన్నుమూశారు ఈయన ఆరు దశాబ్దాల పాటు 650 చిత్రాలు పైగా నటించారు. ఈ 1970 సం// "సంస్కార" చిత్రంతో చలన చిత్ర రంగంలోకి అరగేట్రం చేశారు.

# డిసెంబరు - 2018

## నరసమ్మ కన్నుమూత

ఈమె వెలాది మంది మహిళలకు పురుడు పోసిన సూలగిత్త నరసమ్మ బెంగుళూరులో కన్నుమూశారు. ఆమె చేసిన సేవలకు కేంద్ర ప్రభుత్వం ఆమెకు 2018 సం// పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.

## పండిట్ అరుణ్ భాదారి మృతి

పండిట్ భాదరి బెంగాలి సింగర్. ఈయనకు ITC సంగీత రీసెర్చ్ అకాడమీ అవార్డు దక్కింది.

## సౌదీ యువరజు అబ్దుల్ అజీబ్ కన్నుమూత

మహిళల హక్కులకోసం పిలుపునిచ్చిన సౌదీ యువరాజు తలాల్ బిన్ అబ్దుల్ అజీజ్ కన్నుమూశారు. సౌదీ రాజు సల్మాన్‌కు ఆయన సోదరుడు ప్రముఖ వ్యాపారవేత్త, యువరాజు అల్ వలీద్ బిన్ తలాల్‌కు తండ్రి. 1960 సం// ఈజిప్ట్ అధ్యక్షుడు గమాల్ అబ్దుల్ నసీర్ పరిధిలోని బీరుట్, కైరో అసమ్మతి రాకుమారుల సమూహనికి తలాల్ నాయకత్వం వహించారు. తలాల్ 1960 సం// ఆర్థిక మంత్రిగా 1967 సం// బాలికల కోసం రియాద్‌లో తొలి పాఠశాలను స్థాపించారు.

## ప్రముఖ మతగురువు షరీఫ్ కన్నుమూత

ప్రముఖ మత గురువు మౌలానా మహ్మద్ ఖాజా షరీఫ్ హైదరాబాద్‌లో మరణించారు. ఈయన అరబ్ భాషలో ప్రావిణ్యం సాధించారు. 1966 సం|| జామియా నిజామియా ఇస్లామిక్ విశ్వవిద్యాలయంలో షేకుల్ హదీస్ అధ్యాపకుడిగా చేరారు. 50 సం||రాలు వేలాది మందికి ప్రవక్త బోధనలను చేసిన షరీఫ్ పలు ధార్మిక పుస్తకాలు రాశారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహిత హసన్ మృతి

ప్రొఫెసర్ ముషిరుల్ హసన్ పద్మశ్రీ అవార్డు గ్రహిత మరణించారు. ఈయనకు 2007 సంవత్సరంలో పద్మశ్రీ అవార్డు లభించింది. ఈయన ఇండియా పార్టిషన్ అనే పుస్తకాన్ని రచించారు.

## జగదీష్ తక్కార్ మృతి

పబ్లిక్ రిలేషన్స్ ఆఫిసర్ మరియు సీనియర్ జర్నలిస్టు ఢీల్లీలో మరణించారు. ఈయన వయస్సు 72 సం//రాలు.

## ప్రఖ్యాత రైతు శాస్త్రవేత్త నెల్ జయరామన్ మరణం

ప్రఖ్యాత రైతు శాస్త్రవేత్త నెల్ జయరామన్ అనారోగ్యం కారణంగా చెన్నైలో మరణించారు. ఈయన స్వరాష్ట్రం తమిళనాడు. గత 15 సంవత్సరాలుగా తమిళనాడు వ్యాప్తంగా తిరుగుతూ 174 ప్రాచీన వరి రకాలను సేకరించారు. వీటిలో 169 వంగడాలకు జీవం పోశాడు.

## కృష్ణానది యాజమాన్య బోర్డు కన్నుమూత

కృష్ణానది యాజమాన్య బోర్డు ఛైర్మన్‌గా భాద్యతలు నిర్వహిస్తున్న ASP సిన్హా కన్ను ముశారు. 2018 సెప్టెంబరు నెలలో ఈయన పదవి భాద్యతలు స్వీకరించారు.

## జర్జీబుష్ కన్నుమూత

41వ అమెరికా అధ్యక్షునిగా పని చేసిన జార్జీ HW బుష్ మరిణించారు. ఈయన వయస్సు 94 సంవత్సరాలు ఈయన కుమారుడు జార్జీ HW బుష్ 43వ అమెరికా అధ్యక్షునిగా పనిచేశారు.

# నవంబరు - 2018

## ఇటలీ సినీదర్శకుడు బెర్నార్డో కన్నుమూత

ప్రముఖ ఇటలీ దర్శకుడు ఆస్కార్ అవార్డు గ్రహిత బెర్నార్డో లూసి మృతి చెందారు. ఇటలీ రాజధాని రోమ్‌నగరంలో మరణించారు. ఈయనకు 1968 సం//లో దర్శకత్వం వహించిన దలాస్ట్ ఎంపరర్ చిత్రానికి ఆస్కార్ లభించింది.

## దేవదాస్ మాల్యా కన్నుమూత

ఇండిగో విమానాలను నిర్వహించే ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ ఛైర్మన్ దేవదాస్ మాల్యా మరణించారు. ఈయన బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా మహారాష్ట్రలకు CMDగా పనిచేశారు.

## కన్నడ నటుడు అంబరీస్ కన్నుమూత

కన్నడ నటుడు అంబరీస్ బెంగుళూరులో మరణించారు. ఈయన కన్నడ చిత్ర పరిశ్రమలో రెబల్ స్టార్‌గా ఖ్యాతినార్జించారు. మొదటిసారిగా అంబరీస్ 12వ లోక్‌సభలో MPగా ప్రవేశించారు. మన్మోహన్ సింగ్ మంత్రివర్గంలో సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రిగా ఉన్నారు.

## ఉస్తాద్ ఇమ్రత్ ఖాన్ మృతి

హిందూస్థానీ శాస్త్రీయ సంగీత స్రష్ట సితార, సుర్ బహార్ (బాస్‌తార్) వాదనంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఉస్తాద్ ఇమ్రత్ ఖాన్ అమెరికాలో మృతి చెందారు. ఈయన హిందుస్తాన్ సంగీతంలో మంచి పేరు ప్రఖ్యాతులు గడించారు.

## అలైఖ్ పదమ్‌సీ మృతి

భారత వ్యాపార ప్రకటనల రంగానికి తనదైన సృజనాత్మకతతో రంగులు అద్దిన అలైఖ్ పదమ్‌సీ మరణించారు. నాటక, సినిమా రంగాల్లో తనదైన ముద్ర వేసిన పదమ్‌సీ వ్యాపార ప్రకటనల్లో ఓ బ్రాండ్‌గా నిలిచారు.

## యుద్ధవీరుడు కుల్దీప్ కన్నుమూత

భారత్, పాకిస్తాన్‌ల మధ్య 1971వ సం||లో జరిగిన యుద్ధంలో వీరోచితంగా పోరాడిన సైనికాధికారి బ్రిగేడియర్ కుల్దీప్ సింగ్ చాంద్‌పురి కన్నుమూశారు. హరియాణలో మరణించారు.

## కేంద్రమంత్రి అనంత్ కుమార్ కన్నుమూత

BJP సీనియర్ నేత కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖ పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి అనంత్ కూమార్ కన్నుమూశారు. ఈయన RSS కార్యకర్త.

## ప్రముఖ రచయిత జాతీశ్రీ కన్నుమూత

ప్రముఖ రచయిత కవి జాతీశ్రీ కొత్తగూడెంలో మరణించారు. జాతీశ్రీ అసలు పేరు చార్లెస్, 4కథా సంపుటాలు, 3నవలలు, నాటికలు రచించారు. ఈయన రచించిన కుట్ర అనే కథకు వట్టికోట ఆళ్వార్ స్వామి అవార్డు లభించింది.

## నీల్ సైమన్ కన్నుమూత

ప్రముఖ అమెరికా నాటక రచయిత నీల్ సైమన్ న్యూయార్క్‌లో కన్నుమూశారు. అమెరికా చలన చిత్ర పరిశ్రమలో లెజెండ్‌గా భావించే సైమన్ ది అడ్ కపుల్, ది సన్‌సైన్ బాయ్స్, బేర్ ఫూట్ ఇన్ ది పార్క్, లాస్ట్ ఇన్ యోంకర్స్ వంటి ప్రముఖ రచనలు చేశారు.

## సామితీ భీష్ముడు లింగమూర్తి కన్నుమూత

ప్రసిద్ధ సాహిత్య, చారిత్రక పరిశోధకుడు, శతాధిక గ్రంథకర్త, తెలుగు కవితా పితామహునిగా పేరు తెచ్చుకున్న డాక్టర్ కపిలవాయి లింగమూర్తి మరణించారు. ఈయన 113 రచనలు చేశారు. ఈయన రచనలు ఆర్యశతకం, హనుమాధ్యచనాలు, మామిళ్లపల్లి, దేవస్థాన చరిత్ర రచించారు.

## శ్రీకాళహస్తి దేవస్థాన స్థలపతి కన్నుమూత

స్వర్ణముఖీ నదీ ఒడ్డున ఉన్న శ్రీకాళహస్తి దేవస్థానం స్థలపతి స్థానం ముత్తుకుమార సదాశివ గురుకుల్ మరణించారు. ఈయన దేవాదాయ ధర్మాదాయ సలహాదారుగా పనిచేశారు.

## ప్రముఖ రచయిత్రి ప్రమీలాదేవి కన్నుమూత

ప్రముఖ రచయిత్రి పద సాహిత్య పరిశోధనలో విశేష కృషిచేసిన మంగళగిరి ప్రమీలా దేవి కన్నుమూశారు. ఈమె తెలుగు, సంస్కృత, హిందీ భాషల్లో ప్రావిణ్యమున్న ప్రమీలా దేవి 40 పుస్తకాలు రచించారు. ఆమెరాసిన తెలుగు పద్య గేయ నాటికలు గ్రంథానికి 1971లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.

# అక్టోబరు- 2018

## ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి ఖురానా మృతి

ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, BJP నేత మదన్‌లాల్ ఖురానా అనారోగ్యం వలన ఢిల్లీలో మృతిచెందారు. 1993-96 మధ్యకాలంలో ఢిల్లీ ముఖ్యమంత్రిగా, 2004 రాజస్థాన్ గవర్నర్‌గా నియమితులయ్యారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు సత్యనారాయణ కన్నుమూత

స్వాతంత్ర్య సమరయోధుడు, CPI సీనియర్ నాయకుడు, మాజీ MLA వంక సత్యనారాయణ తణుకులో కన్నుమూశారు. క్విట్ ఇండియా సహా పలు ఉద్యమాల్లో పాల్గొన్న సత్యనారాయణ అనేక పర్యాయాలు జైలు జీవితం గడిపారు. 1942 సం||లో CPIలో చేరిన సత్యనారాయణ 1962, 1972, 1994 సంవత్సరాలలో మూడుసార్లు పెనుగొండ నియోజకవర్గం నుండి MLAగా ఎన్నికయినారు.

## సిద్ధ లింగ స్వామీజీ కన్నుమూత

లింగాయత్ మఠాధిపతి సిద్ధలింగ స్వామీజీ మరణించారు. ఈయన విజయపుర జిల్లాలోని కొరావాడ గ్రామానికి చెందిన సిద్ధ లింగ స్వామీజీ కన్నడ జగద్గురుగా పేరు ప్రఖ్యాతలు సాధించారు.

## అమృతసర్ ప్రమాదంలో 61 మంది మృతి

జోడా ఫాటస్ అనే గ్రామ సమీపంలో ప్రజలు రైలు పట్టాలపై నిల్చుని దగ్గరలోని మైదానంలో జరుగుతున్న రావణ దహన కార్యక్రమాన్ని చూస్తుండగా జలంధర్ నుంచి అమృతసర్ వస్తున్న రైలు పట్టాలపై ఉన్న ప్రజలను ఢీ కొంటూ వేగంగా దూసుకెళ్లింది. ఈ సంఘటనలో 61 మంది మృతి చెందారు.

## N.D.తివారీ మృతి

ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి మరణించారు. ఈయన 1986-87 సంవత్సరాలలో రాజీవ్‌గాంధీ మంత్రివర్గంలో విదేశాశాఖమంత్రిగా పనిచేశారు.ఆయన ప్రజా సామాజీ పార్టీ నుండి ఆయన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు.

## పాల్ ఎలెన్ కన్నుమూత

మైక్రోసాఫ్ట్ సంస్థ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచంలోనే అత్యంత ధనవంతులైన బిలినీయర్లలో ఒకరైన పాల్ ఎలెన్ క్యాన్సర్‌తో కన్నుమూశారు. సాంకేతిక దిగ్గజం, వితరణశీలి, బహుముఖ ప్రజ్ఞాశాలి. 1970ల్లో విఖ్యాత మైక్రోసాఫ్ నట సంస్థ స్థాపనకు బిల్‌గేట్స్‌తో ఆయన అడుగులు వేశారు. అమెరికా ఫుట్‌బాల్ జట్టు సియాటిప్ సిహాక్స్, బాస్కెట్ బాల్ జట్టు ఫోర్డ్ ల్యాండ్ ట్రెయిల్ బ్లేజర్స్‌ల అధిపతిగా పనిచేశారు.

## ఆధ్యాత్మికవేత్త రఘునాథాచార్యులు అస్తమయం

తెలంగాణలో మహా మహోపాధ్యాయ కవిశబ్ది కేసరి, శాస్త్ర రత్నాకర శ్రీమాన్ డాక్టర్ నల్లాన్ చక్రవర్తుల రఘునాథాచార్యులు మరణించారు. 1972వ సంవత్సరంలో భారత రాష్ట్రపతి నుంచి జాతీయ అవార్డు అందుకున్నారు.

## సంగీతకారిణి అన్నపూర్ణాదేవి కన్నుమూత

ప్రముఖ హిందుస్థానీ సంగీత విద్వాంసురాలు పద్మభూషణ్ అన్నపూర్ణా దేవి కన్నుమూశారు. అన్నపూర్ణాదేవి ప్రముఖ సితార్ విద్వాంసుడు పండిట్ రవిశంకర్‌ను వివాహం చేసుకున్నారు.

## 9 మంది పర్వతారోహకులు మృతి

భారీ మంచు తుఫాన్ నేపాల్‌లో భీభత్సం సృష్టించింది. నేపాల్ పశ్చిమ ప్రాంతంలోని గుర్జా పర్వతాన్ని అధిరోహించేందుకు వచ్చిన 9 మంది పర్వతారోహకులు మరణించారు. మరణించిన వారిలో ఎక్కువ మంది దక్షిణకొరియా దేశస్థులు.

## గంగా ఉద్యమ యోధుడు అగర్వాల్ కన్నుమూత

గంగానది పరిరక్షణ కోసం నిరసన దీక్ష చేపట్టిన G.D.అగర్వాల్ మరణించారు. కాన్పూర్ IIT ప్రొఫెసర్ అయిన అగర్వాల్ గంగా నదిని కాలుష్య రహితం చేయాలని, దాని ప్రవాహాన్ని నిరోధించరాదని కోరుతూ 2018 జూన్ 22 నుండి నిరాహార దీక్ష చేస్తున్నారు. 109 రోజులపాటు దీక్ష కొనసాగించారు.

## న్యాయకోవిదుడు పి.సి.రావు కన్నుమూత

ప్రముఖ న్యాయకోవిదుడు, అంతర్జాతీయ సముద్ర జల చట్టాల ట్రైబ్యునల్ మాజీ న్యాయమూర్తి, పద్మభూషణ్ డాక్టర్ పాటిబండ్ల చంద్రశేఖర్ రావు కన్నుమూశారు. 1999 నుండి 2012 వరకు హంబర్గ్‌లోని అంతర్జాతీయ సముద్ర జల చట్టాల ట్రైబ్యునల్ అధ్యక్షుడిగా, 1996 నుండి ఇటలీ, చైనా దేశాల మధ్య సముద్ర జల వివాదంపై మధ్యవర్తిగా వ్యవహరించారు. ఈయన పలు పుస్తకాలు రచించారు. అవి 1982 సముద్ర జల సరిహద్దులపై చట్టం, 1993 సం||లో భారత రాజ్యాంగం - అంతర్జాతీయ చట్టం, 1996 సం||లో మధ్యవర్తిత్వం - రాజీ చట్టం, సముద్ర జల చట్టాల ట్రైబ్యునల్-ప్రాక్టీస్, నిబంధనలు రచించారు. ఆయన సేవలకు భారత ప్రభుత్వం 2012 సం||లో పద్మ భూషణ్ పురస్కారంతో సత్కరించింది.

## M.N.పాలూర్ మృతి

మలయాళ రచయిత M.N.పాలూర్ మృతి చెందారు. ఈయనకు కేరళ సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.

## నాగాలాండ్ గాంధీ కన్నుమూత

నాగాలాండ్ గాంధీగా పేరుగాంచిన సామాజిక కార్యకర్త నట్వర్ ఠక్కర్ మృతిచెందారు. మహాత్మాగాంధీ బోధనలు, భావాల వ్యాప్తికి ఆయన విశేష కృషి చేశారు. ఈయన 1994వ సం||లో ఇందిరాగాంధీ జాతీయ సమైక్యత పురస్కారాన్ని, 1999వ సం||లో పద్మశ్రీ అవార్డును అందుకున్నారు.

### గిరీశ్ పటేల్ కన్నుమూత
గుజరాత్‌లో గొప్ప మానవతావాది, భారత చట్టాలపై మంచి అవగాహన గల వ్యక్తి, ప్రఖ్యాత మానవ హక్కుల న్యాయవాది గిరీష్ పటేల్ అహ్మదాబాద్‌లో మరణించారు. ఈయన దళితులు, ఆదివాసీలు, కార్మికులు, మహిళల హక్కులపై అంకిత భావంతో పనిచేశారు.

## సెప్టెంబరు - 2018

### టాంజానియాలో 130 మంది మృతి
టాంజానియాలోని విక్టోరియా సరస్సులో 130 మంది మరణించారు. ఉకెర్వే ద్వీపంలోని బుగొలోరా పట్టణంలో జరిగే సంత నిమిత్తం వెళ్లి వస్తూ ఉండగా ఈ ప్రమాదం జరిగింది.

### వియత్నాం అధ్యక్షుడు కన్నుమూత
వియత్నాం అధ్యక్షుడు ట్రాన్ దాయి క్వాంగ్ కన్నుమూశారు. ఈయన నాలుగు దశాబ్దాలకుపైగా హోం మంత్రిగా పనిచేశారు. 2016 సం|| ఏప్రిల్‌లో అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు.

### క్రీడా వ్యాఖ్యాత జస్‌దేవ్ కన్నుమూత
ప్రముఖ క్రీడా వ్యాఖ్యాత జస్ దేవ్ సింగ్ మరణించారు. 1970, 80 సం||రాల్లో దూరదర్శన్‌లో విశ్లేషకుడిగా రాణించారు. ఈయన 1985వ సం||లో పద్మశ్రీ, 2018 సం||లో పద్మ భూషణ్ అవార్డులు అందుకున్నారు.

### అక్షర యోధుడు ప్రకాశ్ అస్తమయం
అభ్యుదయ కవి, కథారచయిత చైతన్య ప్రకాశ్ మరణించారు. ఈయన గతంలో రేణు, మూాయని దర్వాజ, ఆమె వంటి పుస్తకాలు రచించారు. రాజన్న జిల్లా కొండపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి.

### కల్పనా లాజ్మి కన్నుమూత
ప్రముఖ బాలీవుడ్ దర్శకురాలు కల్పనా లాజ్మి ముంబైలో మరణించారు. ఆమె తొలి చిత్రం భూమిక. తరువాత ఏక్‌పల్, రుడాలి, దమన్, దార్మియాన్, చింగారి చిత్రాలు ఆమె ఆధ్వర్యంలో వచ్చినవి.

### IAS అన్నా రాజం కన్నుమూత
స్వతంత్ర భారతదేశ ప్రధమ మహిళా IAS అధికారిణి అన్నా రాజం మల్హోత్ర (91) కన్నుమూశారు. 1951 సంవత్సరంలో మద్రాసు కేడర్ నుండి సివిల్ సర్వీసెస్‌కు ఎంపికయ్యారు.

### పద్మ భూషణ్ అవార్డు గ్రహీత కన్నుమూత
ప్రముఖ వ్యవసాయ ఆర్థికవేత్త, పద్మ భూషణ్ అవార్డు గ్రహీత విజయశంకర్ వ్యాస్ కన్నుమూశారు. ఆయన జాతీయ, అంతర్జాతీయ సంస్థలలో అత్యున్నత స్థాయిల్లో సేవలందించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (IIM) అహ్మదాబాద్ డైరెక్టర్‌గా వ్యవహరించారు.

### రచయిత్రి రీటా జితేంద్ర మృతి
ప్రముఖ కశ్మీరీ రచయిత్రి ప్రొఫెసర్ రీటా జితేంద్ర దూరదర్శన్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో ఉండగా ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె ప్రముఖ రచయిత్రి, కళాకారిణి, సామాజిక కార్యకర్త. అన్ని కార్యక్రమాలలో పాల్గొనేవారు.

### భగవతి కుమార్ శర్మ మృతి
భగవతి కుమార్ శర్మ సూరత్‌లో మరణించారు. ఈయన గుజరాతీ భాషా రచయిత మరియు పాత్రికేయులు.

### హక్కానీ వ్యవస్థాపకుడు మృతి
ఆఫ్ఘానిస్తాన్‌లోని భయానక ఉగ్ర సంస్థల్లో ఒకటైన హక్కానీ నెట్‌వర్క్ వ్యవస్థాపకుడు జలాలుద్దీన్ హక్కానీ మృతి చెందినట్లు తాలిబన్లు ప్రకటించారు. హక్కానీ నెట్‌వర్క్ ప్రస్తుతం తాలిబన్ అనుబంధ సంస్థగా పనిచేస్తుంది. 1980 సం||లో అమెరికా, పాకిస్తాన్‌ల సాయంతో పోరాడిన ఆఫ్ఘాన్ ముజాహిదిన్ కమాండర్లలో జలాలుద్దీన్ ఒకడు.

### జైన గురువు తరుణ్ కన్నుమూత
జైన మత గురువు తరుణ్ మహారాజ్ ఢిల్లీలోని రాధాపురి జైన దేవాలయంలో మరణించారు. ఈయన స్వరాష్ట్రం ఉత్తరప్రదేశ్.

## ఆగస్టు - 2018

### మెక్ కయిన్ కన్నుమూత
అమెరికా రాజకీయాల్లో కీలక నాయకుడైన సెనేటర్ జాన్ సిడ్నీ మెక్ కయిన్ కన్నుమూశారు. ఈయన రిపబ్లికన్ పార్టీ తరపున అరిజోనా నుంచి ఆరుసార్లు సెనేట్‌కు ఎన్నికయ్యారు. భారత సంతతికి మెక్‌కయిన్ మంచి మిత్రుడు. 2016 సంవత్సరంలో మోదీ అమెరికాలో పర్యటించినప్పుడు అమెరికా-భారత్ సంబంధాలు ఉన్నత స్థాయిలో ఉన్నాయని పేర్కొన్నారు.

## కుల్‌దీప్ నయ్యర్ కన్నుమూత

ప్రముఖ జర్నలిస్టు, రచయిత కుల్‌దీప్ నయ్యర్ ఢిల్లీలో మరణించారు. పత్రిక స్వేచ్ఛపై ఎడతెగని పోరాటం చేసిన వ్యక్తిగా నయ్యర్ ప్రత్యేక గుర్తింపు పొందారు. భారత్-పాక్ మధ్య శాంతి నెలకొల్పే విషయంలో తనవంతు ప్రయత్నం చేశారు. ఉర్దూ పత్రికతో జర్నలిజం వృత్తిని ప్రారంభించారు. తర్వాత ఇంగ్లీషు పత్రికలకు ఎడిటర్‌గా సేవలందించారు. ఎడిటర్స్ గిల్డ్‌కు కుల్‌దీప్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా సేవలందించారు.

## కేరళలో వర్షాల కారణంగా 324 మంది మృతి

కేరళ రాష్ట్రంలో వర్షాల కారణంగా, కొండ చరియలు విరిగి పడడం వంటి విషయాల కారణంగా 324 మంది మరణించారని కేరళ ప్రభుత్వం తెలియజేసింది. 51 జాతీయ విపత్తు ఉపశమన బృందాలు సహాయక చర్యలను కొనసాగిస్తున్నాయి.

## కోఫీ అన్నన్ కన్నుమూత

ఐక్యరాజ్య సమితి మాజీ ప్రధాన కార్యదర్శి, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కోఫీ అన్నన్ తుదిశ్వాస విడిచారు. ఈయన స్విట్జర్లాండ్‌లో కన్నుమూశారు. UNOకి ఏడవ ప్రధాన కార్యదర్శిగా 1997 నుండి 2006 వరకు రెండు పర్యాయాలు అన్నన్ పనిచేశారు. ఆ బాధ్యతలు చేపట్టిన తొలి ఆఫ్రికన్‌గా అన్నన్ చరిత్ర సృష్టించారు. ప్రపంచ శాంతి కోసం చేసిన కృషికి గానూ 2001వ సంవత్సరంలో ఆయనన్ను నోబెల్ శాంతి బహుమతి వరించింది.

## అటల్ బిహారీ వాజ్‌పేయి కన్నుమూత

భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి కన్నుమూశారు. ఈయన మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గ్వాలియర్‌లో జన్మించారు. 1957వ సంవత్సరంలో మొదటిసారి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1977వ సంవత్సరంలో జనతా ప్రభుత్వంలో విదేశాంగ శాఖ మంత్రిగా ఉన్నారు. 1996, 1998, 1999 సంవత్సరాలలో ప్రధానమంత్రిగా పనిచేశారు. 2014వ సంవత్సరంలో ఆయనకు భారతరత్న పురస్కారం లభించింది.

## అజిత్ వాడేకర్ కన్నుమూత

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజిత్ వాడేకర్ కన్నుమూశారు. ఈయన 1966వ సంవత్సరంలో అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేసిన వాడేకర్ 37 టెస్టుల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. ఆయన నాయకత్వంలోని భారత జట్టు 1971వ సంవత్సరంలో వెస్టిండీస్, ఇంగ్లాండ్‌లలో చారిత్రక టెస్టు సిరీస్‌లు విజయాలు సాధించింది.

## ఛత్తీస్‌గఢ్ గవర్నర్ కన్నుమూత

ఛత్తీస్‌గఢ్ గవర్నర్ బలరామ్‌జీ దాస్ టాండన్ మరణించారు. భాజపా మాతృ సంస్థ అయిన జనసంఘ్ వ్యవస్థాపక సభ్యుల్లో ఆయన ఒకరు. ఈయన 2014 సంవత్సరంలో ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## సోమ్‌నాథ్ ఛటర్జీ కన్నుమూత

కమ్యూనిస్టు కురువృద్ధుడు, లోక్‌సభ మాజీ స్పీకర్ సోమ్‌నాథ్ ఛటర్జీ కన్నుమూశారు. ఈయన 2004వ సంవత్సరంలో లోక్‌సభ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయినారు. ఈ విధులు నిర్వహించిన మొట్టమొదటి కమ్యూనిస్టు నేతగా ప్రత్యేకత సాధించారు.

## నైపాల్ కన్నుమూత

నోబెల్ గ్రహీత నైపాల్ కన్నుమూశారు. నైపాల్ పూర్తి పేరు విద్యాధర్ సూరజ్‌ప్రసాద్ నైపాల్. ఈయన భారత సంతతికి చెందిన దంపతులకు జన్మించారు. 2001 సంవత్సరంలో ప్రఖ్యాత నోబెల్ సాహితీ పురస్కారాన్ని గెలుచుకున్నారు. నైపాల్ 30కు పైగా పుస్తకాలు రాశారు.

## అథ్లెట్ నికొలస్ బెట్ మృతి

కెన్యాకు చెందిన ప్రముఖ అథ్లెట్, ప్రపంచ మాజీ చాంపియన్ నికొలస్ బెట్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. 2015వ సంవత్సరంలో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ 400 మీటర్ల హార్డిల్స్‌లో బెట్ స్వర్ణం సాధించాడు.

## కరుణానిధి మరణం

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి మరణించారు. ఈయన తమిళనాడు రాష్ట్రానికి 18 సంవత్సరాల 6 నెలలు ముఖ్యమంత్రిగా పనిచేశారు. 1969వ సంవత్సరంలో DMK వ్యవస్థాపకుడు అన్నాదురై మరణించిన అనంతరం పార్టీ అధ్యక్షుడిగా కరుణానిధి ఎన్నికయినారు. 50 సం||ల పాటు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు.

## భారత్‌లో ఏటా 11 లక్షల శిశు మరణాలు

భారత్‌లో 5 సం||లలోపు చిన్నారులు సంవత్సరానికి దాదాపు 11 లక్షల మంది మృత్యువాత పడుతున్నారని ఆస్ట్రియాకు చెందిన ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ అప్లైడ్ సిస్టమ్స్ అనాలసిస్ అనే సంస్థ తెలిపింది. ఈమేరకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో శిశు మరణాలపై చేసిన సర్వే వివరాలు వెల్లడించింది.

## రాజన్ నందా కన్నుమూత

ఎస్కార్ట్స్ గ్రూపు ఛైర్మన్ రాజన్ నందా మరణించారు. ఈయన 1965వ సంవత్సరంలో ఎస్కార్ట్స్ సంస్థలో చేరారు. 1994వ సంవత్సరంలో గ్రూపు ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు.

# జులై - 2018

## ఉత్తరాఖండ్‌లో 48 మంది మృతి

ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. పౌరీ జిల్లాలో బస్సు అదుపుతప్పి లోయలో పడి 48 మంది మృతి చెందారు. ఈ లోయ లోతు 200 మీటర్లు.

## ఫిలిప్పైన్స్ నగర మేయరు కాల్చివేత

మత్తుమందు వ్యాపారులను నడివీధిలో సంకెళ్లతో నడిపించిన ఫిలిప్పైన్స్ నగర మేయర్ ఆంటోనియో కాండో హాలిలిని అగంతుడు కాల్చి చంపాడు. ప్రతివారం జరిగే పతాకావిష్కరణ వేడుకలో పాల్గొన్న ఆయన్ను సమారు 150 మీటర్ల దూరం నుంచి కాల్చి చంపారు.

## నాద్‌కర్ణి కన్నుమూత

భారత నౌకాదళ మాజీ అధిపతి అడ్మిరల్ జయంత్ గణపత్ నాద్‌కర్ణి కన్నుమూశారు. పాకిస్తాన్‌తో 1965, 1971లో జరిగిన యుద్ధాలలో కీలకపాత్ర పోషించారని అధికారవర్గాలు తెలిపాయి.

## మార్వార్ రాజమాత కన్నుమూత

మార్వార్ రాజ్యం పాతతరం రాజకుటుంబీకురాలు, మాజీ ఎంపి కృష్ణకుమారి జోధ్‌పూర్‌లో మరణించారు. రాచరిక శ్మశానవాటిక జశ్వంత్ తాడాలో సాయంత్రం కృష్ణకుమారికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

## కబీర్ దాస్ 500వ వర్ధంతి

పదిహేనో శతాబ్దానికి చెందిన గొప్ప కవి, సాధువు కబీర్ దాస్ 500వ వర్ధంతి పురస్కరించుకొని ఉత్తరప్రదేశ్‌లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. కబీర్ దాసు వర్ధంతి సందర్భంగా 250 కిలోమీటర్ల ర్యాలీలో ప్రధానమంత్రి పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక నేత దాదా కన్నుమూత

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, మానవతావాది దాదా వాస్వానీ కన్నుమూశారు. మానవతావాదిగా, ఆధ్యాత్మిక నేతగా సాధు వాస్వానీ మిషన్ అధినేతగా ఆయన అందరికి సుపరిచితులు.

## సిరియాలో వైమానిక దాడులు

సిరియాలో డియర్ ఎజ్జార్ రాష్ట్రంలో ఇస్లామిక్ స్టేట్ (I.S.) తీవ్రవాదులకు పట్టున్న ప్రాంతంపై జరిపిన వైమానిక దాడుల్లో 54 మంది మరణించారు. ఇరాక్ సరిహద్దులో ఉన్న అల్ సాస్సా గ్రామంలో ఉన్న దిస్ ఫ్యాక్టరీలో సమావేశమైన ప్రజలపై ఈ దాడులు జరిగాయి.

## గిరిజ్యోతి పురస్కార్ గ్రహీత జంగుబాయి మృతి

ఆదివాసీ చైతన్యానికి కృషి చేసిన ఆదర్శమూర్తి సంత్‌శ్రీ మెస్రం జంగుబాయి మృతి చెందింది. తెలంగాణలోని స్వగ్రామం కుమరంలో ఆమె ఆధ్యాత్మిక సేవలు అందించారు. జంగుబాయి సేవలను గుర్తించి ప్రభుత్వం 2010 సంవత్సరంలో గిరిజ్యోతి పురస్కారాన్ని అందజేసింది.

## రీటా బాదురి కన్నుమూత

బాలీవుడ్ నటి రీటా బాదురీ కన్నుమూశారు. ఆమెకు 1995వ సంవత్సరంలో ఫిల్మ్‌ఫేర్ బెస్ట్ సపోర్టింగ్ నటి నామినేషన్ దక్కింది.

## ఏథెన్స్‌ను చుట్టుముట్టిన కార్చిచ్చు

మండిపోతున్న ఎండలు గ్రీస్ అడవుల్లో కార్చిచ్చును రాజేశాయి. రాజధాని ఏథెన్సును మూడువైపుల నుంచి మంటలు చుట్టుముట్టాయి. ఈ ఘటనలో 74 మంది మరణించారు.

## నిర్మలానంద కన్నుమూత

ప్రముఖ సాహితీవేత్త, ప్రజా సాహితి గౌరవ సంపాదకులు నిర్మలానంద హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఈమె హిందీ సాహిత్య పరిచయం పేరుతో తన కలం పేరును నిర్మలానంద వాత్స్యాయన్‌గా పెట్టుకున్నారు. భగత్‌సింగ్ రచనలను తెలుగులోకి అనువదించారు. భగత్‌సింగ్ రచనల్లో ముఖ్యమైన "నా నెత్తురు వృధాకాదు" హిందీ పుస్తకాన్ని తెలుగులోకి అనువదించారు.

## ప్రపంచ వృద్ధురాలు కన్నుమూత

ప్రపంచంలో అతిపెద్ద వయస్కురాలిగా గిన్నిస్ రికార్డు నమోదు చేసిన 117 ఏళ్ల చియో మి యాకో జపాన్‌లోని కనగవాలో కన్నుమూశారు. 1901, మే 2న జన్మించిన మియాకో 2018 ఏప్రియల్ నెలలో ప్రపంచంలో అత్యంత వృద్ధురాలిగా గిన్నిస్ రికార్డుల్లో చోటు సంపాదించుకుంది.

## జూన్-2018

హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ ఉర్మిలా సింగ్ మరణించారు. ఈమె 2010 సంవత్సరంలో గవర్నర్‌గా పనిచేశారు. అదేవిధంగా గతంలో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్‌కు ఛైర్మన్‌గా పనిచేశారు.

## తిలక్ కన్నుమూత

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మొదటి పార్లమెంటేరియన్ కందాళ సుబ్రహ్మణ్య తిలక్ విశాఖపట్నంలో మరణించారు. తొలి పార్లమెంట్ ఏర్పడిన 1952 నుండి 1957 వరకు విజయనగరం పార్లమెంట్ నియోజక వర్గం నుంచి ఆయన ప్రాతినిధ్యం వహించారు.

## నారాయణ ప్రసాద్ సింగ్ మృతి

ఒడిషా భావ కవి నారాయణ ప్రసాద్ సింగ్ భువనేశ్వర్‌లో మరణించారు. ప్రపంచంలో ఒడిషా మ్యూజిక్‌కి ప్రత్యేక స్థానం ఉంది.

## కేశవరావ్ జాదవ్ కన్నుమూత

తొలితరం తెలంగాణ ఉద్యమనేత కేశవరావ్ జాదవ్ కన్నుమూశారు. ఈయన రామ్ మనోహర్ లోహియా అనుచరుడు. ఈయన ముల్కి ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు.

## రైజింగ్ కశ్మీర్

జమ్ముకాశ్మీర్‌లో ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ "రైజింగ్ కశ్మీర్" దినపత్రిక సంపాదకుడు "షుజాత్ బుఖారీ"పై ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో ఆయన మృతి చెందారు. 2000 సంవత్సరంలో బుఖారీపై ఉగ్రవాదులు దాడి చేసిన అనంతరం ఆయనకు సెక్యూరిటీ ఏర్పాటు చేశారు.

## గౌరీ లంకేశ్ హత్యకు 'ఆపరేషన్ అమ్మ'

పాత్రికేయురాలు గౌరి లంకేశ్ హత్య కార్యాచరణను 'ఆపరేషన్ అమ్మ' పేరుతో నిర్వహించారని ప్రత్యేక దర్యాప్తు బృందం తేల్చింది. పోలీసులు పరశురామ్‌ను విచారించగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

## బంగ్లాదేశ్‌లో ప్రముఖ రచయిత హత్య

బంగ్లాదేశ్‌లో ప్రముఖ రచయిత, పుస్తక ప్రచురణకర్త షాజహాన్ బచ్చూను గుర్తు తెలియని దుండగులు కాల్చి చంపారు. లౌకికవాద సిద్ధాంతాలను షాజహాన్ ప్రచారం చేసేవారు. కవిత్వ ప్రచురణకు పేరుగాంచిన "బిశాక ప్రొకాషోనీ" అనే సంస్థను నడిపారు.

## మే-2018

## మాజీ ఏఐఎఫ్ఎఫ్ అధ్యక్షుడు లక్ష్మణ మృతి

ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షుడు ఫీఫా అప్పీల్ కమిటీ మాజీ సభ్యుడు పి.పి.లక్ష్మణన్ మరణించారు. ఫీఫా అప్పీల్ కమిటిలో సభ్యత్వం పొందిన తొలి భారతీయుడు.

## ఆర్థిక వేత్త అశోక్ మిత్ర కన్నుమూత

కమ్యూనిస్టు మేధావి, ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ మిత్ర కన్నుమూశారు. ఇందిరాగాంధీ కాలంలో 1970-72 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా ఉన్నారు.

## అమెరికాలో అత్యంత వృద్ధురాలు కన్నుమూత

అమెరికాలో అత్యంత వృద్ధురాలు అయిన డెల్ఫిన్ గిబ్సన్ కన్నుమూసింది. ఆమె వయస్సు 114 సంవత్సరాలు. ఈమె ప్రస్తుతం హంటింగ్ డాన్ నర్సింగ్ హోంలో ఉంటుంది.

## హాకీ దిగ్గజం అహ్మద్ మృతి

పాకిస్తాన్ హాకీ దిగ్గజం మన్సూర్ అహ్మద్ మృతి చెందారు. అహ్మద్ 1994 సంవత్సరంలో ప్రపంచ కప్ గెలిచిన పాకిస్తాన్ జట్టులో ఉన్నారు.

## పెద్దిభొట్ల కన్నుమూత

ప్రముఖ కథా, నవలా రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెద్దిభొట్ల సుబ్బరామయ్య కన్నుమూశారు. ఈయన రచయితల సంఘంలో చురుకుగా పనిచేశారు. 350 కథలు, 8 నవలలు రాశారు. ఈయనకు 2012 సంవత్సరంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.

## ఎల్.జి.గ్రూప్ చైర్మన్ కన్నుమూత

దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్.జి.గ్రూప్ చైర్మన్ కూ బాన్‌మూ మరణించినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఎల్.జి. కంపెనీని 1947 సంవత్సరంలో స్థాపించారు.

## యద్దనపూడి కన్నుమూత

సుప్రసిద్ధ రచయిత్రి తెలుగు నవలా రంగంలో నూతన శకానికి సృష్టికర్త, నవలా రాణిగా పేరుగాంచిన యద్దనపూడి సులోచనా రాణి అమెరికాలో కన్నుమూశారు. ఆమె రచన చిత్ర నళీయం అనే కథతో ప్రారంభం అయింది.

## సుదర్శన్ మృతి

భౌతిక శాస్త్రవేత్త సుదర్శన్ అమెరికాలో మరణించారు. ఇయన వ్ థియరీ ఆఫ్ వీక్ ఇంటరాక్షన్స్‌ను కనుగొన్నారు.

## ఫిలిప్ రోత్ మృతి

అమెరికాకు చెందిన ప్రముఖ నవలాకారుడు, విమర్శకుడు, వ్యాసకర్త ఫిలిప్ రోత్ మృతి చెందారు. ఫిలిప్ రచించిన అమెరికన్ పాస్ట్రోజల్ అనే నవలకు 1998 సంవతంలో పులిట్జర్ పురస్కారం దక్కింది.

## అలెన్ బీన్ మృతి

చంద్రునిపై కాలుమోపిన నాలుగో వ్యక్తిగా గుర్తింపు పొందిన అమెరికా వ్యోమగామి అలెన్ బీన్ కన్ను మూశారు. 1963వ సంవత్సరంలో అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా)లో వ్యోమగామి అయ్యారు. 1969వ సంవత్సరంలో బీన్ తొలిసారి అంతరిక్షంలోకి వెళ్ళారు.

## మాదాల కన్నుమూత

విప్లవోద్యమ కథాంశాల సినిమాలతో ప్రజల్లో చైతన్యస్ఫూర్తి కలిగించిన నటుడు, నిర్మాత, దర్శకుడు మాదాల రంగారావు హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఎర్రమల్లెల, మహాప్రస్థానం వంటి సినిమాలకు కథానాయకుడుగా ఉన్నారు.

## గాంధేయవాది సరస్వతీ దేవి కన్నుమూత

ప్రముఖ గాంధేయవాది, స్వాతంత్ర్య పోరాట యోధురాలు దిగుమర్తి సరస్వతీ దేవి విశాఖపట్నంలో కన్నుమూశారు. ఈమె భర్త దిగుమర్తి గోపాలస్వామి గుజరాత్ సబర్మతి ఆశ్రమంలో గాంధీకి సేవలు అందించారు.

# ఏప్రియల్-2018

## నెల్సన్ మండేలా భార్య విన్నీ మృతి

దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నల్ల జాతి యోధుడు దివంగత నెల్సన్ మండేలా భార్య విన్నీ మండేలా కన్నుమూశారు.

## BSF మాజీ డీజీ రామ్మోహన్ కన్నుమూత

సరిహద్దు భద్రతాదళం మాజీ డైరెక్టర్ జనరల్ ఈ ఎస్ రామ్మోహన్ కన్నుమూశారు. 1985 సంవత్సరం IPS బ్యాచ్ కి చెందిన రామ్మోహన్ అస్సా - మేఘాలయ క్యాడర్ కు చెందినవారు.

## ప్రసిద్ధ పాత్రికేయుడు షెణాయ్ కన్నుమూత

ప్రసిద్ధ పాత్రికేయుడు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత టీవి. ఆర్ షెణాయ్ బెంగుళూరులో మరణించారు. ఈయన వీక్ పత్రిక సంపాదకునిగా పని చేశారు. 2013 ఆయనకు పద్మ భూషణ్ పురస్కారం లభించింది.

## బార్బరా బుష్ కన్నుమూత

అమెరికా అధ్యక్షులుగా పనిచేసిన సీనియర్ బుష్ కు భార్య జూనియర్ బుష్ కు తల్లి అయిన బార్బరా బుష్ కన్నుమూశారు. ఈమె తన ఆత్మ కథను 2003 సంవత్సరంలో వెల్లడించారు.

## జస్టిస్ రాజిందర్ సచార్ కన్నుమూత

ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాజిందర్ సింగ్ సచార్ కన్నుమూశారు. మన్మోహన్ సింగ్ హయాంలో దేశంలోని ముస్లింల సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులపై UPA ఏర్పాటు చేసిన కమిటీకి ఆయన అధ్యక్షత వహించారు.

### జర్నలిస్టు TVR షెనాయ్ మృతి

ప్రముఖ జర్నలిస్టు TVR షెనాయ్ కర్ణాటకలో మరణించారు. అన్ని అంశాలను విశ్లేషత్మకంగా వివరించే జర్నలిస్టు ఈయనకు 2003 సంవత్సరంలో పద్మభూషణ్ అవార్డు లభించింది.

### 103 ఏళ్ల సిస్టర్ అగ్నెస్ మృతి

కెనడా సైనికులు శ్వేత దేవత అంటూ ప్రేమగా పిలుచుకున్న ఫ్రాన్స్ కు చెందిన సిస్టర్ అగ్నెస్ - మేరీ వలోయిస్ మరణించారు. ఆమె వయస్సు 103 సంవత్సరాలు.

### దర్శకుడు ఈరంకి శర్మ కన్నుమూత

సీనియర్ దర్శకుడు ఈరంకి శర్మ చెన్నైలో కన్నుమూశారు. చిలకమ్మ చెప్పింది చిత్రంలో రజనీకాంత్‌ను పరిచయం చేస్తూ దర్శకుడిగా తెలుగు పరిశ్రమలో అడుగుపెట్టారు.

### తాళపత్ర గ్రంథాల సేకరణకర్త మృతి

తాళపత్ర గ్రంథాల సేకరణ కర్త మాదిరెడ్డి నర్సింహారెడ్డి మరణించారు. ఈయన ప్రముఖ భాషా వేత్త. ఈయన ప్రాచీన గ్రంథాలను భద్రపరిచి ప్రభుత్వానికి అందజేశారు.

## మార్చ్-2018

### జయేంద్ర సరస్వతి అస్తమయం

ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు జయేంద్ర సరస్వతి తమిళనాడులో మరణించారు. ఈయన అసలు పేరు సుబ్రహ్మణ్యం. ఈయన తల్లిదండ్రుల పేర్లు మహదేవ అయ్యర్, సరస్వతి. 19 సంవత్సరాల వయస్సులో పీఠాధిపతిగా నియమించబడ్డారు. చైనా ఆదరించిన తొలి మత గురువు ఈయన. ఈయనని కంచికామకోటికి 69వ పీఠాధిపతిగా, 1983 సంవత్సరంలో వారసుడిగా ఎంపిక చేశారు. ఆయన పేరు శంకర జయేంద్ర సరస్వతిగా నామకరణం చేశారు.

### సాహితీ వేత్త ప్రఫుల్ల దాస్ కన్నుమూత

సాహితీవేత్త ప్రఫుల్ల దాస్ ఒడిషాలోని కేంద్రపాగా జిల్లాలో కన్నుమూశారు. ఈయనకు సరళ పురస్కారం లభించింది.

### బాలీవుడ్ నటి షమ్మీ ఆంటీ కన్నుమూత

"పాతతరం బాలీవుడ్ నటి" షమ్మీ ఆంటీగా పేరున్న నర్గిస్ రబాడీ కన్నుమూశారు. షమ్మీ ఆంటీ 200 పైగా చిత్రాలలో నటించారు.

### సూఫీ గాయకుడు వదాలీ కన్నుమూత

ప్రముఖ పంజాబి సూఫీ గాయకుడు వదాలీ సోదరుల్లో ఒకరైన ఉస్తాద్ ప్యారేలాల్ వదాలీ అమృత్ సర్ లో కన్నుమూశారు. వదాలీ సోదరులుగా పేరుగాంచిన పురాన్ చంద్, ప్యారేలాల్ వదాలీలు "తూ మానే యా నా మానే రంగ్రేజ్ మేరీ" వంటి విజయవంతమైన పాటల్ని ఆలపించారు.

### లాస్ పేనీ కన్నుమూత

ప్రముఖ జర్నలస్ట్ మరియు కాలమిస్ట్ లాస్ పేనీ కన్నుమూశారు. ఇతనికి 1974 సంవత్సరంలో "Heroin Trail" కి పులిట్జర్ ప్రైజ్ వచ్చింది.

### భౌతిక శాస్త్రవేత్త, కాలజ్ఞాని స్టీఫెన్ హాకింగ్ అస్తమయం

ఖగోళవిజ్ఞానాన్ని భూమార్గం పట్టించిన స్టీఫెన్ హాకింగ్ చివరికి విశ్వంతరాళాల్లోకి వెళ్లిపోయారు. బిగ్ బ్యాంగ్ థియరీపై పరిశోధనలతో ఓ కుదుపు కుదిపిన విఖ్యాత భౌతిక శాస్త్రవేత్త భూగోళానికి ఇక సెలవిచ్చారు. అపర ఐన్ స్టీన్ గా పేరొందిన స్టీఫెన్ హాకింగ్ చివరకు తనకు ఇష్టమైన ఐన్ స్టీన్ జయంతి రోజున కన్నుమూశారు.

### ఎడిటర్ అనిల్ మల్నాడ్ కన్నుమూత

ప్రముఖ సినీ ఎడిటర్ మల్నాడ్ చెన్నైలో మరణించారు. ఈయన బాపు దర్శకత్వంలోని వంశవృక్షం చిత్రం ద్వారా ఎడిటర్ గా కెరీర్ ను ప్రారంభించారు.

### హిందీకవి కేదార్ నాథ్ సింగ్ కన్నుమూత

హిందీకవి కేదార్ నాథ్ సింగ్ కన్నుమూశారు. ఈయనకు 2013 సంవత్సరంలో జ్ఞానపీఠ అవార్డు వచ్చింది. 1989 సం//లో సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది.

## విజిటర్స్

### ఫిబ్రవరి - 2019

#### ప్రధాని మోదీ సియోల్ పర్యటన

ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజులపాటు పర్యటనలో భాగంగా దక్షిణ కొరియా రాజధాని సియోల్ చేరుకున్నారు. ఆదేశ అధ్యక్షుడు మూన్ జెర్నాన్, యుఎన్ఓ మాజీ ప్రధాన కార్యదర్శి బాన్‌కీ మూన్‌తో కలిసి యోన్సీ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

#### నార్వే ప్రధాని భారత్ పర్యటన

నార్వే ప్రధాని ఇర్నా సోల్ బర్గ్ భారతదేశంలో పర్యటించారు. ఈ సందర్భంగా నూతన శక్తిని, సరికొత్త మార్గదర్శకత్వాన్ని అందించడంపై ఇరువురు నేతలు చర్చించారు. అదేవిధంగా చర్చల అనంతరం భారత్-నార్వే సముద్ర చర్చలు నిర్వహించేందుకు చర్చలు జరిపారు.

### జనవరి - 2019

#### ఉజ్బెకిస్తాన్ పర్యటనలో సుష్మా

విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మా స్వరాజ్ రెండు రోజులపాటు ఉజ్బెకిస్తాన్‌లో పర్యటించారు. ఈమె ఇండియా-సెంట్రల్ ఏషియా సమ్మిట్‌లో ప్రసంగించారు. ఆ తరువాత ఉజ్బెకిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రితో సమావేశం అయినారు.

### డిసెంబరు - 2018

#### మయన్మార్‌లో రాష్ట్రపతి పర్యటన

భారత రాష్ట్రపతి సతీసమ్మేతంగా మయన్మార్‌ను 4 రోజుల పాటు పర్యటించారు. అయన మయన్మార్ అధ్యక్షడితో సమావేశం అయినారు. పలు పరిపాలన అంశాలపై ఇరువురు చర్చించారు.

### నవంబరు - 2018

#### సుష్మాస్వరాజ్ ఖాతార్, కువైట్ పర్యటన

భారత విదేశాంగశాఖ మంత్రి సుష్మాస్వరాజ్ ఖాతార్, కువైట్‌ల పర్యటించారు. అక్కడి అధ్యక్షులతో సమావేశ అయినారు. రాజకీయ, భద్రత అంశాలపై చర్చించారు.

#### సింగపూర్ ప్రధాని లీసిన్‌తో మోదీ భేటి

ఆసియాన్ - ఇండియా సదస్సుకు హాజరయ్యేందుకు రెండు రోజులు సింగపూర్ పర్యటనకు ప్రధాని వెళ్ళారు. మోదీ సింగపూర్ ప్రధాని లీసిన్ లూంగ్‌తో భేటి అయినారు. ఈ సందర్భంగా ఆర్థిక సాంకేతిక, ప్రాంతీయ అనుసంధానత, ద్వైపాక్షిక సమాచారం వంటి అంశాలపై ఇరుదేశాలు చర్చించాయి.

#### ఉపరాష్ట్రపతి ఫ్రాన్స్ పర్యటన

భారత ఉపరాష్ట్రపతి 3 రోజుల పాటు ఫ్రాన్స్‌లో పర్యటించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో సమావేశం అయినారు. భారత ఉపరాష్ట్రపతితో UNESCO డైరెక్టర్ జనరల్ కూడా సమావేశం అయినారు.

#### ఉపరాష్ట్రపతి మూడు దేశాల పర్యటన

ఉపరాష్ట్రపతి బొట్సువానా, జింబాబ్వే మరియు మాలావీ దేశాలను 3 రోజుల పాటు పర్యటించారు. ఈ మూడు దేశాలతో రాజకీయ, వాణిజ్య, సంబంధాలను మెరుగుపరచాలని నిర్ణయించారు.

### అక్టోబరు - 2018

#### ఖతార్‌లో సుష్మా స్వరాజ్

కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ ఖతార్‌లో రెండు రోజులపాటు పర్యటించారు. సౌదీ, ఖతార్‌ల మధ్య ఎర్పడ్డ విభేదాలను తొలగించేందుకు భారత్ ప్రయత్నిస్తుంది అని తెలియజేశారు.

#### ఉపరాష్ట్రపతి బెల్జియం పర్యటన

ఉపరాష్ట్రపతి రెండు రోజులపాటు బెల్జియంలో పర్యటించారు. 12వ ఆసియా - యూరప్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. అన్ని దేశాల ప్రతినిధులతో సమావేశమయ్యారు.

#### నిర్మలా సీతారామన్ ఫ్రాన్స్ పర్యటన

కేంద్ర డిఫెన్స్ మంత్రి నిర్మలా సీతారామన్ ఫ్రాన్స్‌లో మూడు రోజులపాటు పర్యటించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో సమావేశం అయినారు. రెండు దేశాల మధ్య వాణిజ్య, రక్షణ సంబంధాలలో చర్చలు జరిగాయి.

## మోదీ జపాన్ పర్యటన

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2018 అక్టోబరు 28, 29 తేదీలలో జపాన్‌లో పర్యటిస్తారు. అక్కడ జపాన్ ప్రధానమంత్రి షింజో అబేతో కలిసి ఇండియా-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు.

## రాష్ట్రపతి తజకిస్తాన్ పర్యటన

రాష్ట్రపతి మూడు రోజులపాటు తజకిస్తాన్‌లో పర్యటించారు. తజకిస్తాన్ ఉప ప్రధానమంత్రితో సమావేశం అయ్యారు.

## పాకిస్థాన్ ప్రధాని చైనా పర్యటన

పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ 2018 నవంబరు నెలలో చైనాలో పర్యటిస్తారని పాకిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి షా మహ్మద్ ఖురేషి తెలియజేశారు.

### సెప్టెంబరు - 2018

## భారత్‌లో పర్యటించనున్న పుతిన్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో పర్యటించనున్నారు. 2018 అక్టోబరు 4వ తేదీ నుండి రెండు రోజులపాటు పర్యటిస్తారు. 19వ భారత్-రష్యా వార్షిక ద్వైపాక్షిక సదస్సులో పుతిన్ పాల్గొంటారు.

## ఉపరాష్ట్రపతి మూడు దేశాల పర్యటన

2018 సెప్టెంబరు 14 నుండి 20 వరకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సెర్బియా, మాల్టా, రొమేనియా దేశాల్లో పర్యటించారు. ఉపరాష్ట్రపతి సెర్బియా అధ్యక్షుడు అలెగ్జాండర్ వూసిక్‌తో సమావేశం అయినారు. ఆయన ప్రత్యేక తపాలా బిళ్లని విడుదల చేశారు. తరువాత మాల్టాలో పర్యటించిన వెంకయ్యనాయుడు ఆదేశ అధ్యక్షురాలు మేరీ లూయిస్ కొల్లెరో ప్రెకాతో సమావేశం అయినారు. తరువాత రొమేనియా రాజధాని బుఖారెస్ట్‌లో ఆదేశాధ్యక్షుడు క్లాస్ వెర్నెర్ లోహనీస్‌తో ఆయన సమావేశం అయినారు. భారత్-రొమేనియా విశ్వవిద్యాలయాల మధ్య ఒప్పందాలపై సంతకాలు చేశారు.

## ఉప రాష్ట్రపతి సెర్బియా పర్యటన

భారత ఉప రాష్ట్రపతి సెర్బియాలో పర్యటించారు. వెంకయ్యనాయుడు సెర్బియా పార్లమెంటులో ప్రసంగించారు. నెహ్రూ తరువాత ఈ పార్లమెంటులో ప్రసంగించిన భారతీయ నేత ఈయనే. 1961వ సంవత్సరంలో ఇదే వేదికపై నెహ్రూ ఇచ్చిన సందేశం గొప్పదనాన్ని ప్రత్యేకంగా వివరించారు. సెర్బియా అధ్యక్షుడు అలెగ్జాండర్ ఉసిక్, ప్రధానమంత్రి అనా బ్రొన్ బిక్, సెర్బియా నేషనల్ అసెంబ్లీ సభాపతి మజా గొజకోవికితో కలిసి ద్వైపాక్షిక, బహుళపాక్షిక అంశాలపై వెంకయ్యనాయుడు విస్తృత చర్చలు జరిపారు.

## పాక్‌లో చైనా విదేశీ మంత్రి పర్యటన

చైనా విదేశీ వ్యవహారాల మంత్రి వాంగ్ యి పాకిస్తాన్ దేశాన్ని పర్యటించారు. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందించుకునేందుకు ఈ పర్యటన ఉపయోగపడుతుందని రెండు దేశాల అధిపతులు అభిప్రాయపడ్డారు. పాకస్తాన్ నూతన ప్రధానమంత్రిగా ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన PTI పార్టీ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్ పాలనలో పాకిస్తాన్‌ను దర్శించడం చైనా తొలి పర్యటన.

## చెక్ రిపబ్లిక్‌లో రాష్ట్రపతి పర్యటన

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చెక్ రిపబ్లిక్ దేశంలో పర్యటించారు. స్నేహసంబంధాల విస్తరణ కృషిలో భాగంగా చెక్ రిపబ్లిక్ దేశాధ్యక్షుడు మిలోస్ జెమన్, ప్రధాని ఆండ్రెంజ్ బాబిస్‌లతో చర్చలు జరిపారు.

## బల్గేరియాలో బాపూజీ విగ్రహావిష్కరణ

యూరప్ దేశాల పర్యటనలో ఉన్న భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బల్గేరియా రాజధాని సోఫియాలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. రాష్ట్రపతి బల్గేరియా దేశాధ్యక్షుడు రూమెన్ రాదేవ్‌లతో సమావేశం అయినారు.

## రాష్ట్రపతి మూడు దేశాల పర్యటన

భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఎనిమిది రోజులపాటు సైప్రస్, బల్గేరియా, చెక్ రిపబ్లిక్ దేశాలను పర్యటించారు. ఈమూడు దేశాలలో ఆర్థిక, రాజకీయ విషయాలను చర్చించారు.

## చైనా, సీషెల్స్ అధ్యక్షుల భేటీ

చైనా అధ్యక్షుడు జీ జిన్ పింగ్, సీ షెల్స్ అధ్యక్షుడు డానీ ఫౌరెతో బీజింగ్‌లో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాజకీయ పరస్పర విశ్వాసాన్ని పెంపొందించుకునేందుకు, ప్రజల జీవనోపాధి రంగాలలో మౌలిక సదుపాయాలు, పర్యాటకం, సముద్ర వాణిజ్యం వంటి రంగాల్లో సహకరించే విధంగా చర్చలు జరిగాయి.

## ఆగస్టు - 2018

### సుష్మా స్వరాజ్ వియత్నాం, కాంబోడియా పర్యటన

భారత విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ 4 రోజులపాటు వియత్నాం, కాంబోడియా దేశాలలో పర్యటించారు. ఈ పర్యటనలో ఏషియాన్ దేశాల సంబంధాల గురించి చర్చించారు.

## జులై - 2018

### దక్షిణ కొరియా అధ్యక్షుడితో మోదీ

ఢిల్లీలో ప్రధాని మోదీ దక్షిణ కొరియా అధ్యక్షుడితో భేటి అయ్యారు. కొరియా ప్రాంతంలో శాంతి ప్రక్రియలో భారత్ ఒక భాగస్వామి అని మోదీ అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్ జే ఇన్ మాట్లాడుతూ, రెండు దేశాలు రక్షణ, భద్రత, కృత్రిమ మేధస్సు, వాణిజ్యం సహా వివిధ రంగాల్లో సహకారాన్ని అందించుకోవాలని సూచించారు.

### ట్రంప్, పుతిన్‌ల శిఖరాగ్ర భేటీ

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిన్‌ల శిఖరాగ్ర భేటీ తొలిసారిగా ఫిన్లాండ్ రాజధాని హెల్సింకిలో ఉన్న అధ్యక్ష భవనంలో 2018 జులై 16వ తేదీన జరిగింది. ఈ సందర్భంగా అమెరికా, రష్యాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడం కోసం తాము కృషి చేస్తామని ట్రంప్, పుతిన్‌లు ప్రకటించారు.

## జూన్-2018

### బ్రెజిల్‌ను సందర్శించిన ఎయిర్ ఛీఫ్

భారత ఎయిర్ ఛీఫ్ మార్షల్ బీరేంద్ర సింగ్ దోనా 4 రోజులపాటు బ్రెజిల్ దేశాన్ని సందర్శించారు. రక్షణ, సైనిక విషయాలలో రెండు దేశాల మధ్య అంగీకారం కుదిరింది.

### సుష్మా సౌత్ ఆఫ్రికా పర్యటన

విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మా స్వరాజ్ అయిదు రోజులపాటు సౌత్ ఆఫ్రికాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా BRIC విదేశీ మంత్రుల మీటింగ్‌లో పాల్గొంటారు.

### నేపాల్ ఛీఫ్ ఆర్మీ పర్యటన

నేపాల్ ఛీఫ్ ఆర్మీ జనరల్ రాజేంద్ర ఛెంటీరీ ఆరు రోజులపాటు ఇండియాలో పర్యటిస్తారు. ఈయన ఇండియా ఛీఫ్ బిపిన్ రావత్‌ను కలుస్తారు.

### రాష్ట్రపతి మూడు దేశాల పర్యటన

భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ గ్రీసు, సురినామ్, క్యూబా దేశాలలో 9 రోజులపాటు పర్యటించారు. ఈ మూడు దేశాలలో బయోటెక్నాలజీ, హోమియోపతి మరియు సాంప్రదాయ విధానాలపై అభివృద్ధి గురించి చర్చలు జరిగాయి.

### సుష్మా విదేశీ పర్యటన

విదేశాంగ శాఖ మంత్రి ఇటలీ, ఫ్రాన్స్, లగ్జింబర్గ్ మరియు బెల్జియం దేశాలలో పర్యటించారు. ఈ దేశాలమధ్య వాణిజ్య, ఆర్థిక, రాజకీయ సంబంధాల మీద చర్చలు జరిగాయి.

### కిమ్ జోంగ్ ఉన్ చైనా పర్యటన

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో ఇటీవల చారిత్రాత్మక భేటిలో పాల్గొన్న ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తాజాగా చైనా పర్యటించారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ఆయన సమావేశం అయ్యారు.

## మే-2018

### తొలి విదేశీ పర్యటనకు ఉపరాష్ట్రపతి

ఉపరాష్ట్రపతి తొలి విదేశీ పర్యటన చేయనున్నారు. గ్వాటెమాలా, పనామా, పెరు దేశాల్లో 7 రోజుల పాటు పర్యటిస్తారు. వెంకయ్యనాయుడు పదవి చేపట్టిన తరువాత తొలి విదేశీ పర్యటన ఇది. రాజకీయ సంబంధాలు, ద్వైపాక్షిక సహకారం, పరస్పర ప్రయోజనాలు అనే అంశంపై చర్చలు జరిగాయి.

### సియాచిన్‌లో రాష్ట్రపతి పర్యటన

ప్రపంచంలో అత్యంత ఎత్తులో ఉన్న యుద్ధ క్షేత్రం సియాచిన్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పర్యటించారు. ఇక్కడి సైనిక శిబిరాన్ని సందర్శించిన ఆయన విధులు నిర్వర్తిస్తున్న జవాన్లకు కృతజ్ఞతలు తెలిపారు.

### నరేంద్ర మోదీ నేపాల్ పర్యటన

భారత ప్రధాని నరేంద్ర మోదీ నేపాల్‌లో రెండు రోజులు పర్యటిస్తారు. ఆ దేశంలో దేశాధ్యక్షురాలు విద్యాదేవి బండారీ, ఉపాధ్యక్షుడు నంద బహుదూర్ పున్, ప్రధానమంత్రి కె.పి.ఓలిలితో చర్చలు జరుపుతారు. నేపాల్‌లో చేపట్టిన మౌలిక సదుపాయాల పనుల్ని సమీక్షిస్తారు. మోదీ పర్యటన ఇది మూడవ సారి.

### శ్రీలంక పర్యటనకు భారత సైన్యాధిపతి

భారత సైన్యాధిపతి జనరల్ బిపిన్ రావత్ నాలుగు రోజులు శ్రీలంకలో పర్యటిస్తారు. అక్కడి రాజకీయ నాయకులతో చర్చలు జరుపుతారు. సైనిక విభాగాలపై దృష్టి పెట్టనున్నారు.

## VK సింగ్ ఉత్తర కొరియా పర్యటన

కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి వి.కె.సింగ్ ఉత్తర కొరియాలో 2 రోజులపాటు పర్యటించారు. కొరియా ఉపాధ్యక్షుడు పిసోడియాను కలిసారు. రాజకీయ, ఆర్థిక విధానాలమీద చర్చలు జరిగాయి.

## రష్యాలో పర్యటించిన మోదీ

భారత ప్రధానమంత్రి రష్యాలో రెండు రోజులపాటు పర్యటించారు. రష్యాలో సోచిలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ సమావేశం అయినారు. టెర్రరిజం, షాంఘై సదస్సుల గురించి చర్చించారు.

## ఎయిర్ ఛీఫ్ మార్షల్ ఇజ్రాయెల్ పర్యటన

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఛీఫ్ మార్షల్ బీరేంద్ర సింగ్ దనవో 4 రోజులపాటు ఇజ్రాయెల్ పర్యటించారు. ఇజ్రాయెల్‌లో జరిగిన సదస్సు ప్రధాన అంశం " Air Superiority as A Bridge To Regional Stability"

## నెదర్లాండ్స్ రాణి భారత్ పర్యటన

నెదర్లాండ్స్ రాణి మ్యాగ్జిమా ఇండియాలో నాలుగు రోజులపాటు పర్యటించారు. ఈమెను ఢిల్లీలో భారత ప్రధాని, నీతి అయోగ్ డిప్యూటీ ఛైర్మన్ రాజీవ్ కుమార్, సి.ఇ.ఓ. అమితాబ్ కాంత్ కలిసారు.

## భారత్ పర్యటనకు ఇరాన్ విదేశాంగ మంత్రి

ఇరాన్ విదేశాంగ మంత్రి మహ్మద్ జవాద్ జరీఫ్ భారత్‌లో అధికార పర్యటన నిమిత్తం ఢిల్లీకి వచ్చారు. ఇరు దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక సంబంధాలపై చర్చించారు.

## ప్రధాని మూడు దేశాల పర్యటన

ప్రధాని ఇండోనేషియా, మలేషియా, సింగపూర్ దేశాలలో 5 రోజులపాటు పర్యటించారు. ప్రధానమంత్రి ఇండోనేషియాను మొదటిసారి, సింగపూర్‌ను రెండవసారి పర్యటించారు. ఈ పర్యటనలో 'Act East Policy' అనేది ప్రధాన అంశం.

# ఏప్రియల్-2018

## దక్షిణకొరియా గాయకుల కచేరీకి హాజరైన కిమ్ జాంగ్ ఉన్

దక్షిణకొరియా కళాకారుల సంగీత కచేరికి ఉత్తర కొరియా పాలకుడు కిమ్ జాంగ్ ఉన్ హాజరయ్యారు. ఉభయ కొరియా దేశాల సదస్సుకు ముందు సుహృద్భావ వాతావరణాన్ని మరింత బలపడేందుకు ఆయన హాజరయ్యారు.

## అజర్ బైజన్ పర్యటనలో సుష్మా స్వరాజ్

సుష్మా స్వరాజ్ మూడురోజులపాటు అజర్ బైజన్ లో పర్యటించారు. అజర్ బైజన్ రాజధాని బాకులో మంత్రుల సదస్సు జరిగింది. రెండు దేశాల మధ్య ప్రాంతీయ, గ్లోబల్ అంశాలలో పరస్పర అవగాహనకు వచ్చాయి.

## మోదీతో నేపాల్ ప్రధాని భేటీ

నేపాల్ ప్రధాని కే.పి శర్మ ఓలి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. నేపాల్ ప్రధాని ఇండియాలో మూడు రోజుల పాటు పర్యటించారు.

## నితిన్ గడ్కరీ దక్షిణ కొరియాలో పర్యటన

కేంద్ర రవాణా శాఖమంత్రి నితిన్ గడ్కరీ 4 రోజుల పాటు దక్షిణ కొరియాలో పర్యటించారు. ఈ భారత్ మరియు దక్షిణ కొరియా దేశాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందాలు కుదిరాయి. ఈ దేశాల మధ్య పోర్టులు, శాస్త్రసాంకేతిక విధానాలలో రెండు దేశాలు పరస్పరం అంగికారానికి వచ్చాయి.

## న్యూగినియాను సందర్శించిన భారత రాష్ట్రపతి

భారత రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ న్యూగినియాలో ఒప్పందం కుదుర్చుకున్నాయి. వ్యవసాయ, మైనింగ్, ఆరోగ్యం మరియు సమాచారం అంశాలపై ఒప్పందం కుదుర్చుకున్నాయి.

## ఆఫ్రికన్ దేశాలలో పర్యటించిన రాష్ట్రపతి

భారత రాష్ట్రపతి ఈక్విటోరియల్ గినియా, స్వాజిలాండ్ మరియు జాంబియా దేశాలను పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా జాంబియాలోని 250 మిలియన్ డాలర్లు ఒక రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.

## స్వీడన్, జర్మనీ, UKలలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన

భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటన నిమిత్తం 2018 ఏప్రిల్ 17న బయలుదేరారు. స్వీడన్, జర్మనీ, UKలలో పర్యటిస్తారు. అదే విధంగా నార్డిక్ దేశాలుగా ప్రసిద్ది పోందిన ఫిన్లాండ్, నార్వే, డెన్మార్క్ ఐస్ లాండ్ లో జరిగే సంయుక్త సమావేశంలో పాల్గొంటారు.

## చైనాను పర్యటించిన సుష్మాస్వరాజ్

విదేశాంగశాఖమంత్రి 4 రోజుల పాటు చైనాలో పర్యటించారు. ఆమె షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సులో పాల్గొంది.

## మోదీ చైనా పర్యటన

భారత ప్రధాన మంత్రి మూడు రోజుల పాటు చైనాలో పర్యటించారు. ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశం అయ్యారు. భారత - చైనా దేశాల మధ్య వాణిజ్యం, అంతర్గత సంబంధాల గురించి చర్చిస్తారు.

## మార్చి-2018

## జోర్డాన్ రాజు ఇండియాలో 3 రోజుల పర్యటన

జోర్డాన్ రాజు అబ్దుల్లా - II బిన్ అల్ హుస్సేన్ 3రోజుల ఇండియా పర్యటన కోసం ఢిల్లీ చేరుకున్నారు. రెండు దేశాల మధ్య వ్యాపార, రక్షణ, సంబంధాల గురించి ఇరు దేశాల అధినేతలు చర్చిస్తారు.

## వియత్నాం అధ్యక్షుడు భారత్ లో మూడు రోజుల పర్యటన

వియత్నాం అధ్యక్షుడు తరన్ డాయ్ కూయాంగ్ భారతదేశంలో మూడు రోజుల పాటు పర్యటిస్తారు. అతనితో పాటు భార్య కూడ పర్యటిస్తారు. కూయాంగ్ మొదటిగా బుద్ధగయను సందర్శించి తరువాత మిగతా ప్రాంతాలను సందర్శిస్తారు. వియత్నాం అధ్యక్షుడుతో పాటు నరేంద్ర మోదీ, సుష్మాస్వరాజ్ మరియు సుమిత్ర మహాజన్ చర్చలలో పాల్గొంటారు.

## మోదీతో జర్మనీ అధ్యక్షుడు ఫ్రాంక్ భేటీ

జర్మనీ అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్ స్టీన్ మియెర్ భారత ప్రధానమంత్రితో ఢిల్లీలో సమావేశం అయినారు. జర్మనీ అధ్యక్షుడు ఇండియాలో 5 రోజుల పాటు పర్యటించారు. ద్వైపాక్షిక అంశాలతో పాటు అంతర్జాతీయ పరిణామాలపై చర్చలు జరిపారు.

## ఇతర సమాచారం

## ఫిబ్రవరి - 2019

## ప్రపంచ కుబేరుల జాబితాలో అమెజాన్ అగ్రస్థానం

ది హ్యూరన్ గ్లోబల్ రిచ్‌లిస్ట్-2019 ప్రకారం ప్రపంచ కుబేరుల జాబితాలో అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ వరుసగా రెండవ సం|| అగ్రస్థానంలో నిలిచారు. తర్వాత బిల్‌గేట్స్, వారెన్ బఫెట్, బెర్నార్డ్ ఆర్నాల్డ్, జూకర్ బర్గ్ రెండు, మూడు, నాలుగు, అయిదు స్థానాల్లో నిలిచారు. 7వ స్థానంలో భారతీయ కుబేరుడు ముకేశ్ అంబానీ ఉన్నారు. తొలిసారి అంతర్జాతీయ కుబేరుల తొలి పది మందిలో ఉన్నారు.

## స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ధ్రువ

స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన కొత్తతరం హెలికాప్టర్ ధ్రువ బరువు 5.5 టన్నులు. ఇది రెండు శక్తివంతమైన యంత్రాలతో యుద్ధ విమానం మాదిరిగానే పనిచేయడం జరుగుతుంది. టేకాఫ్ నుంచి ల్యాండింగ్ వరకు సాధారణ యుద్ధ విమానాలకు భిన్నంగా ఉంది.

## లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్యారడైజ్

హైదరాబాద్‌లోని ప్యారడైజ్ హోటల్ అరుదైన రికార్డును సాధించింది. ఒక సం||లో (2018) దేశవ్యాప్తంగా 70,44,289 బిర్యానీలు విక్రయించి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం దక్కించుకుంది. 2017 సం||లో ఏషియా ఫుడ్ కాంగ్రెస్ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు.

## పరమ్ శివాయ్

IIT బెనారస్ రూపొందించిన "పరమ్ శివాయ్" అనే సూపర్ కంప్యూటర్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. 833 టెరా ఫ్లాప్ కెపాసిటీతో ఉన్న ఈ కంప్యూటర్ నిర్మాణానికి రూ. 32.5 కోట్లు ఖర్చు అయింది. ప్రస్తుతం మన దగ్గర ఉన్న సూపర్ కంప్యూటర్లు ప్రత్యూష్, మెహిర్, సర్క్-క్రే వంటివి ఉన్నవి.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో బొంగు చికెన్

విజయవాడ భవానీపురంలోని హరిత బెర్మ్ పార్క్ వేదికగా దేశంలోనే అతిపెద్ద బొంగు చికెన్‌ను తయారుచేసి రికార్డు సృష్టించారు. 15 అడుగుల పొడవైన బొగులో చికెన్ వండి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించారు. విశాఖకు చెందిన మారియట్ హోటల్ చెఫ్‌ల సహకారంతో బొంగు చికెన్ వండారు.

## పార్లమెంట్ హౌస్‌లో వాజ్ పేయి చిత్రపటం

పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటాన్ని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆవిష్కరించారు. అనంతరం వాజ్‌పేయి చిత్రపటాన్ని తయారు చేసిన కృష్ణ కన్నయ్యను రాష్ట్రపతి సత్కరించారు.

## అంటార్కిటికా ఖండాన్ని ఒంటరిగా దాటిన వ్యక్తి

అంటార్కిటికా ఖండాన్ని ఒంటరిగా ఎవరి సహాయం లేకుండా దాటిన మొదటి వ్యక్తిగా అమెరికన్ పౌరుడు కోలిన్ ఓబ్రాడి రికార్డు సృష్టించాడు. ఈ జైత్ర యాత్ర 54 రోజులు జరిగింది.

## రైలు పట్టాల లోపాలను గుర్తించే ఉస్తాద్

రైలు ప్రయాణం మరింత సురక్షితం చేసేందుకు కేంద్ర రైల్వే శాఖ ఒక రోబోను రూపొందించింది. దీని పేరు ఉస్తాద్ (USTAD). (అండర్‌గేర్ సర్వైలెన్స్ త్రూ ఆర్టిఫీసియల్ ఇంటిలిజెన్స్ అసిస్టెడ్ డ్రాయిడ్ - Undergear Surveillance Through Artificial Intelligence Assisted Droid) కృత్రిమ మేధస్సుతో పనిచేసే ఈ రోబో మనుషుల కంటికి కనిపించని చిన్న చిన్న లోపాలను సులువుగా గుర్తిస్తుంది.

## ముకేశ్‌కు వితరణలో ప్రథమస్థానం

దేశంలోనే అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ దాతృత్వంలోనూ అగ్రస్థానంలో నిలిచారు. చైనా సంస్థ హ్యురన్ ఇండియా రూపొందించిన జాబితాలో ముకేశ్ అత్యంత దానశీలిగా నిలిచారు. రెండవ స్థానంలో అజయ్ పిరమల్, మూడవ స్థానంలో అజీమ్ ప్రేమ్‌జీ ఉన్నారు.

## మాల్యాను భారత్‌కు అప్పగించేందుకు బ్రిటన్ సుముఖత

బ్యాంకుల వద్ద వేలకోట్ల అప్పులు తీసుకొని వాటిని ఉద్దేశ్య పూర్వకంగా ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన మద్య వ్యాపారి విజయ్ మాల్యాను భారత్‌కు అప్పగించేందుకు బ్రిటన్ హోం మంత్రి సాజిద్ జవీద్ పత్రాలపై సంతకం చేశారు. అయితే ఈయనకు హైకోర్టులో అప్పీలు చేసుకునేందుకు 10 రోజులపాటు గడువు ఇచ్చింది.

## గిన్నిస్ రికార్డు కెక్కిన కృత్రిమ పన్ను

తమిళనాడులోని పుదుకొట్టికి చెందిన దంత వైద్యుడు రాజేష్ కణ్ణన్ ఆధ్వర్యంలోని బృందం 33.3 అడుగుల ఎత్తు, 19.3 అడుగుల వెడల్పుతో కృత్రిమ పన్నును రూపొందించింది. ఈ పన్నును గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులోకి ఎక్కించింది.

## అగస్టా కేసులో వ్యాపారవేత్త సక్సేనా అరెస్టు

అగస్టా హెలికాప్టర్ల కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న వ్యాపారవేత్త రాజీవ్ సక్సేనాతోపాటు రూ. 90 కోట్ల నిధులను దారిమళ్ళించిన కేసులో నిందితుడు లాబియిస్టు దీపక్ తల్వార్‌ను ముంబాయి అధికారులు భారత్‌కు అప్పగించారు. వీరిని 7 రోజులు కస్టడీలో ఉంచుతారు.

### జనవరి - 2019

## నేతాజి సుభాష్ చంద్రబోస్ పేరుతో మ్యూజియం

స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 122వ జయంతి సందర్భంగా ఢిల్లీలోని ఎర్రకోటలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పేరుతో ఓ మ్యూజియాన్ని ప్రధాని మోదీ ఆవిష్కరించారు. 1957 తొలి స్వాతంత్ర సంగ్రామ ఘట్టాలను గుర్తుకు తెచ్చేలా మరో మ్యూజియాన్ని ప్రధాని ఎర్రకోటలో ప్రారంభించారు.

## భారత కుబేరుల సంపద రోజుకు 2200 కోట్లు

భారత కుబేరుల సంపద 2018 సం//లో రోజుకు రూ. 2200 కోట్లు చొప్పున పెరిగిందని అంతర్జాతీయ హక్కుల సంఘం ఆక్స్‌ఫామ్ వెల్లడించింది. అయితే ప్రపంచంలో పేదల సంపద మాత్రం 11 శాతం క్షీణించింది.

## దక్షిణధ్రువం చేరిన అపర్ణ

IPS అధికారి అపర్ణ కుమారి అరుదైన ఘనత సాధించారు. సూమారు 111 కి// మీ// దూరం మంచులో నడిచి ఆమె దక్షిణ ధృవాన్ని చేరుకున్నారు. ఈ ఘనత సాధించిన తొలి IPS అధికారి 2002 సం//రానికి చెందిన IPS అధికారి

## జల్లికట్టుకి గిన్నిస్ రికార్డు

తమిళుల సాహసక్రీడ జల్లి కట్టు గిన్నిస్ రికార్డుల్లో స్థానం సంపాదించింది. తమిళనాడులోని పుదుకోట్టై జిల్లా విరాళిమలైలో జరిగిన జల్లి కట్టుకు గిన్నిస్ అధికారులు హాజరై సర్టిఫికేట్ అందజేశారు. ఈ క్రీడలో 2000కు పైగా ఎద్దులు బరిలోకి దిగ్గాయి.

## ఏడు ఖండాల్లో ఎత్తైన శిఖరాలు అధిరోహించిన సత్యరూప్

ఏడు ఖండాల్లోని ఎత్తైన శిఖరాలను అగ్ని పర్వతశిఖరాగ్రాలను అత్యంత పిన్న వయస్సులో అధిరోహించిన వాడిగా భారత పర్వాతారోహకుడు సత్యరూప్ సిద్ధాంత ఘనత సాధించారు. ఈ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన డానియెల్ బుల్ పేరు మీద ఉండేది.

## CBI ప్రత్యేక సంచాలకుడు అస్థానా బదిలి

అంతర్గత విభేదాలతో రచ్చకెక్కిన ప్రత్యేక సంచాలకుడు రాకేశ్ అస్థానాకు ప్రభుత్వం ఉద్వాసన పలికింది. ఆయనతో పాటు మరోక ముగ్గురు సీనియర్ అధికారులను బయటకు పంపింది. వారు అరుణ్‌కుమార్‌శర్మ, మనీష్ కుమార్ సిన్హా, జయంత్ జెనాయక్ నవరేల పదవికాలం ముగిసినట్లుగా ప్రభుత్వం తెలిపింది. ఆస్థానాను పౌరవిమానయాన భద్రతా సంస్థ బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యురిటిలోకి బదిలీ చేస్తు ఉత్తర్వులిచ్చింది.

## అత్యుత్తమ ఆలోచనాపరుల జాబితాలో ముకేశ్

100 మంది ప్రపంచ అత్యుత్తమ ఆలోచనా పరుల (గ్లోబల్ థి కర్స్) జాబితా - 2019 సం// భారత వ్యాపారవేత్త ముకేశ్ అంబానీకి చోటు లభించింది. పారిస్ పాలసీ పబ్లికేషన్స్ ప్రకటించిన ఈ జాబితాలో ముకేశ్‌తో బాటు అలీబాబా వ్యవస్థాపకుడు జాక్‌మా, అమెజాన్ CEO జెఫ్ బెజోస్ అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF) చీఫ్ క్రిస్టిన్ లగార్డ్ ఉన్నారు. అత్యుత్తమ ఆలోచనాపరుల జాబితాను మొత్తం విభాగాలుగా విభజించగా ముకేశ్ టాప్ - 10 టెక్నాలజీ థింకర్స్‌లో నిలిచారు.

## అగస్త్యకూడం అధిరోహణకు తొలిసారి మహిళ

దేవభూమిగా పిలువబడే కేరళలో దశాబ్దాలుగా మహిళలపై నిషేదం ఉన్న మరో పుణ్యక్షేత్రం అగస్త్యకూడంను ఆర్మీ అధికార ప్రతినిధి అయిన స్త్రీ ధన్యసవాల్ సందర్శించారు. మహిళల సందర్శనాన్ని ఎత్తివేస్తూ కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా సందర్శించిన తొలి మహిళగా ఈమె గుర్తింపు పొందింది.

## అతి పెద్ద సింగిల్ లేస్ స్టీల్ కేబుల్ బ్రిడ్జ్

భారతదేశం యొక్క అతిపెద్ద సింగిల్ బ్రిడ్జ్ స్టీల్ కేబుల్ బ్రిడ్జ్ అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రారంభించబడింది. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ 300 మీటర్ల సింగిల్ లేస్ ఉక్కు కేబుల్ సస్పెన్షన్ వంతెనను ప్రారంభించారు.

## జ్ఞాపకశక్తి పోటిల్లో భారత సంతతి బాలుడు

ప్రపంచ జ్ఞాపకశక్తి పోటీల (వరల్ట్ మెమొరీ చాంపియన్ షిప్)లో భారత సంతతి బాలుడు ధ్రువ్ మనోజ్‌కి రెండు స్వర్ణ పతకాలు లభించాయి. హంకాంగ్‌లో జరిగిన ఈ పోటిల్లో నేమ్స్ అండ్ ఫెసెస్ రాండమ్ వర్డ్ విభాగంలో మనోజ్ స్వర్ణాలు సాధించాడు.

## మండోలి జైలుకు సజ్జన్ కుమార్

సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో దోషిగా తేలిన కాంగ్రెస్ మాజీనేత సజ్జన్ కుమార్‌ను కోర్టు ఆదేశాల మేరకు మండోలి జైలుకు తరలించారు. 1984 నాటి అల్లర్ల కేసులో 2018 డిసెంబరు నెలలో ఢీల్లీకోర్టు తీర్పు ఇచ్చింది. సజ్జన్ కుమార్‌కు మరణించేవరకు యావజ్జీవ కారగారశిక్ష విధించింది.

## మౌంట్ విన్సన్‌ను అధిరోహించిన జీఆర్ రాధిక

అంటార్కిటికాలోని అతి ఎత్తయిన శిఖరం మౌంట్ విన్సన్‌ను ఏపి ఆక్టోపస్‌గా పని చేస్తున్న జీఆర్ రాధిక అధిరోహించారు. దీంతో ఏడు ఖండాల్లోని ఏడు ఎత్తయిన శిఖరాలు అధిరోహించిన అరుదైన రికార్డును ఆమె సోంతం చేసుకుంది.

### డిసెంబరు - 2018

## M.N.Jకు గిన్నీస్ బుక్, హైరేంజ్ వరల్డ్ రికార్డులు

ప్రభుత్వ అధ్వర్యంలోని ప్రతిష్ఠాత్మక MNJ కెన్సర్ ఇన్‌స్టిట్యూట్ గిన్నిస్ బుక్, హైరేంజ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకుంది. 487 మంది పురుషులకు వీర్యగ్రంథి ( ప్రోస్టేట్) కేన్సర్‌కు సంభందించి పరీక్షలతో పాటు

అవగాహన కల్పించినందుకు ఈ ఘనత సొంతం చేసుకుంది.

## ఆసియాలో అత్యంత సంపన్నుడిగా ముకేశ్ అంబానీ

ఆసియాలో అత్యంత సంపన్నుడిగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ నిలిచారు. ఆసియాలో 128 మంది అత్యంత సంపన్నులతో రూపొందించిన జాబితాను బ్లూమ్ బర్గ్ బిలియనీర్స్ సూచీ 2018 డిసెంబరు 24వ తేదీన విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం 43.2 బిలియన్ డాలర్ల సంపదతో ముకేశ్ అగ్రస్థానం, 35 బిలియన్ డాలర్లుతో చైనాకి చెంది ఈ కామర్స్ సంస్థ ఆలీబాబా గ్రప్ చీఫ్ జాక్‌మా రెండో స్థానంలో ఉన్నాడు.

## గిన్నిస్ రికార్డుకెక్కిన నీలాంశీ

ప్రపంచంలోనే అత్యంత పొడవైన జుట్టున్న టీనేజ్ అమ్మాయిగా నీలాంశీ పటేల్ చరిత్ర సృష్టించింది. ఈమె జుట్టు పొడవు 5.7 అడుగులుగా గిన్నిస్ ప్రతినిధులు ధ్రువీకరించారు.

## నవాజ్‌కు 7 సం||రాలు జైలు శిక్ష

పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు 7 సం|| జైలు శిక్ష పడింది. అల్ అజీజియా స్టీల్ మిల్స్ ముడుపుల కేసులో అవినీతి నిరోధక కోర్టు జైలు శిక్ష విధించింది. పనామా పత్రాల కుంభకోణానికి సంబంధించిన ఫ్లాగ్‌షిప్ ఇన్వెస్ట్‌మెంట్స్ అవినీతి కేసులో మాత్రం విముక్తి ప్రసాదించింది.

## ప్రపంచాన్ని చుట్టొచ్చిన భారతీయ యువతి

సైకిల్‌పై అత్యంత వేగంగా ప్రపంచాన్ని చుట్టొచ్చిన ఆసియా వ్యక్తిగా భారతీయ యువతి పుణెకు చెందిన వేదాంగి కులకర్ణీ. ఈమె ఆస్ట్రేలియాలోని పెర్త్ నుంచి యాత్ర ప్రారంభించింది. అన్ని దేశాలను తిరిగి కోల్‌కత్తాలో అడుగుపెట్టింది.

## ఫోర్బ్స్ జాబితాలో అత్యంత శక్తివంతమైన మహిళ మెర్కెల్

ప్రపంచ వ్యాప్తంగా 100 మంది అత్యంత శక్తివంతమైన మహిళలతో ఫోర్బ్స్ మ్యాగజైన్ రూపొందించిన జాబితాలో అత్యంత శక్తివంతమైన మహిళగా ఎంజెలా మెర్కెల్ మొదటి స్థానంలో నిలిచారు. మొదటి స్థానంలో నిలవడం ఈమెకి ఇది ఎనిమిదవసారి. భారతీయులు 100 మందిలో నలుగురు ఉన్నారు.

## ప్రపంచ సుందరిగా మెక్సికో యువతి

మెక్సికోకి చెందిన 26 సం||రాల అందాల భామ వెనెస్సా పోన్స్ డి లియోన్ కి ప్రపంచ సుందరి - 2018 కిరీటాన్ని వరించింది. థాయిలాండ్‌కు చెందిన నికొలెన్ పిచాపా లిమ్‌నూకాన్ మొదటి రన్నరప్‌గా నిలిచింది.

## ఫోర్బ్స్ సెలబ్రిటీల జాబితాలో సల్మాన్‌కు అగ్రస్థానం

ఫోర్బ్స్ మేగజైన్ రూపొందించిన ఫోర్బ్స్ ఇండియా సెలబ్రిటీల జాబితాలో బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ అగ్రస్థానంలో నిలిచాడు. 2017 అక్టోబరు నుంచి 2018 సెప్టెంబరు మధ్య దేశంలో అత్యధిక సంపద ఆర్జించిన 100 మంది ప్రముఖులలో రూపొందించిన ఈ జాబితాను విడుదల చేసింది. రెండవ స్థానంలో విరాట్ కోహ్లీ ఉన్నరు.

## రిషికపూర్ పూర్వీకుల భవనం మ్యూజియం

బాలీవుడ్ నటుడు రిషికపూర్ పూర్వీకుల భవనాన్ని మ్యూజియంగా మార్చాలని పాకిస్తాన్ ప్రభుత్వం నిర్ణయించింది. పెషావర్‌లోని కపూర్ హవేలీని మ్యూజియంగా మార్చారు. రిషికపూర్ తాతా పృథ్వీరాజ్ కపూర్ 1924 సం//లో ఈ భవనంలో జన్మించారు.

# నవంబరు - 2018

## ఆడపులి అవని ని కాల్చి చంపిన అటవీశాఖ

మ్యాన్ ఈటర్‌గా మారిన ఆడపులి అవని అలియస్ టీ - 1 ని అటవీశాఖ అదికారులు కాల్చిచంపారు. ఇది ఇప్పటి వరకు అటవీ సమీపంలో పొలాలు, గ్రామాల్లో 13 మంది రైతులను, అదివాసీలను చంపేసిందని అధికారులు చెప్పారు.

# అక్టోబరు - 2018

## గాంధీ వేషధారణ పిల్లల గిన్నిస్ రికార్డు

మహాత్మాగాంధీ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకొని గాంధీ వేషధారణతో 5500 మంది విద్యార్థుల ప్రవర్తన గిన్నిస్ రికార్డు నెలకొల్పింది. ఈ కార్యక్రమం 2018 అక్టోబరు 2న జరిగింది.

## ఫోర్బ్స్ జాబితాలో ముకేశ్‌ది అగ్రస్థానం

భారతదేశంలో 2018 సం||నికి శ్రీమంతులను ఫోర్బ్స్ జాబితా వెల్లడించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ అగ్రస్థానంలో నిలిచారు. మొత్తం 100 మంది జాబితాను ప్రకటించింది. అజిత్ ప్రేమ్‌జీ రెండవ స్థానంలో, ఆర్సెలర్ మిట్టల్ అధినేత లక్ష్మి నివాస్ మూడవ స్థానంలో నిలిచారు. టాప్ 100లో తెలుగువారికి ముగ్గురికి అవకాశం వచ్చింది. మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ అధిపతి పి.పి.రెడ్డి రెండు రాష్ట్రాల నుండి అగ్రస్థానంలో నిలిచారు. మొత్తం జాబితాలో 47వ స్థానం వచ్చింది. అరబిందో ఫార్మా అధినేత రామ్ ప్రసాద్ రెడ్డి (50), దివీస్ ల్యాబ్స్ అధినేత మురళీ (53)వ స్థానంలో ఉన్నారు.

## 2019-2028 నెల్సన్ మండేలా దశాబ్దం

UNO 2019-2028 సంవత్సరాలను నెల్సన్ మండేలా శాంతి దశాబ్దంగా ప్రకటించింది. ఈయన దక్షిణాఫ్రికాకు 1994-1999 వరకు ఆ దేశానికి అధ్యక్షుడిగా పనిచేశారు.

### సెప్టెంబరు - 2018

## దేశ కుబేరుల్లో అగ్రస్థానం ముకేశ్‌దే

దేశంలో అత్యంత శ్రీమంతునిగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీకి మళ్లీ అగ్రస్తానం దక్కింది. బార్‌క్లేస్ - హురూన్ ఇండియా సంపన్నుల జాబితాలో వరుసగా ఏడో సంవత్సరం కూడా ముకేశ్ అంబానీనే ప్రధమ స్థానం వరించింది. రెండవ స్థానంలో హిందుజా, మూడవ స్థానంలో లక్ష్మిమిత్తల్ ఉన్నారు. దేశంలో రూ. 1000 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ సందప కలిగిన భారతీయుల సంఖ్య 34 శాతం వృద్ధి చెందింది.

## డాక్టరేట్‌ను తిరస్కరించిన సచిన్

లెజెండరీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం ప్రధానం చేసిన గౌరవ డాక్టరేట్ ఆఫ్ లిటరేటర్‌ను తిరస్కరించారు. 2011 సంవత్సరంలో రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఇవ్వాలనుకున్న డాక్టరేట్‌ను సైతం తిరస్కరించారు.

## జపాన్ ప్రధానిగా అబేనే

జపాన్‌లోని అధికారిక లిబరల్ డెమొక్రాటిక్ పార్టీ నాయకునిగా ప్రధాని షింజో అబే మూడవసారి ఎన్నికయినారు. ఆయన మూడు సంవత్సరాలపాటు పదవిలో కొనసాగుతారు. ఈయన తొలిసారిగా 2012వ సం|| డిసెంబరులో ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఇది చివరి పర్యాయం కావడం మరొక విశేషం. పార్టీ నాయకత్వ పదవికి జరిగిన ఎన్నికల్లో 70 శాతం ఓట్లు సాధించి ఆయన తన ఏకైక ప్రత్యర్థి, రక్షణ శాఖ మాజీ మంత్రి షిగేరు ఇషాబీని ఓడించారు.

## జీవన శాంతి పాలసీ

జీవన్ శాంతి పేరుతో LIC కొత్త పాలసీని అందుబాటులోకి తెచ్చింది. ప్రీమియం 1.50 లక్షల నుంచి ప్రారంభం అవుతుందని చెప్పారు. 30 సంవత్సరాల వయస్సు పైబడినవారికి వర్తిస్తుందని వివరించారు.

### జులై - 2018

## అత్యంత కురూప కుక్క "జాజా" మృతి

ప్రపంచంలోనే అత్యంత కురూప కుక్కగా పేరుగాంచిన 9 సంవత్సరాల ఇంగ్లీషు బుల్ డాగ్ "జాజా" మృతి చెందింది. బుంగమూతి, వంకరపళ్ళు, వేలాడే నాలుకతో అత్యంత జుగుప్సాకరంగా కనిపించే ఈ కుక్క 2018 జూన్‌లో జరిగిన ప్రపంచ కురూప శునకం-2018 పోటీల్లో పతకాన్ని గెలుచుకుంది.

## ఆసియా కుబేరుడు ముకేశ్

రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ఆసియాలోనే కుబేరుడుగా బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తెలియజేసింది. ఆలీబాబా గ్రూప్ వ్యవస్థాపకుడు జాక్‌మాన్‌ను వెనక్కు నెట్టి ఆసియాలోనే అత్యంత ధనవంతుడుగా అవతరించారు.

### జూన్-2018

## అపర కుబేరుడు జెఫ్ బెజోస్

ఫోర్బ్స్ ప్రకటించిన ప్రపంచ కుబేరుల జాబితాలో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ తొలి స్థానాన్ని దక్కించుకున్నారు. 141.9 బిలియన్ డాలర్ల సంపదతో అగ్రస్థానంలో నిలిచారు. రెండవ స్థానంలో బిల్‌గేట్స్, మూడవ స్థానంలో వారెన్ బఫెట్‌లు ఉన్నారు.

## ఫెమినా మిస్ ఇండియా 2018

అనుకృతి వ్యాస్ ఫెమినా మిస్ ఇండియా 2018 సంవత్సరానికి ఎన్నికయింది. ఈమె తమిళనాడులోని కాలేజీ విద్యార్థి. హర్యానాకు చెందిన మీనాక్షి చౌదరి మొదటి రన్నరప్‌గా నిలిచింది.

## అతిపెద్ద మంచుకొండ

అంటార్కిటిక్ రోస్ ఐస్ షెల్స్ నుంచి 2000 సంవత్సరం మార్చిలో విడిపోయిన అతిపెద్ద మంచుకొండ B-15 త్వరలో కనుమరుగవుతుంది. ఈ విషయాన్ని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా తెలిపింది.

# మే-2018

## ఉగ్రవాది సమీర్ హతం

జమ్మూకశ్మీర్‌లో హిజ్బుల్ ముజాహిదీన్ కీలక ఉగ్రవాది సమీర్ టైగర్ భద్రతా దళాల చేతిలో హతమయ్యాడు. పుల్వామా జిల్లా డ్రాబ్‌గమ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు.

## ఆఫ్ఘన్‌లో ఆత్మాహుతి పేలుళ్ళు

ఆఫ్ఘనిస్థాన్‌లో వరుస ఆత్మాహుతి దాడులు జరిగాయి. పేలుడులో 3 మంది మరణించారు. ఇస్లామిక్ స్టేట్ ముష్కరులు ఈ దాడులు మొదలుపెట్టారు.

## ముంబాయిలో శివాజీ విగ్రహం

మహారాష్ట్ర రాజధాని ముంబాయి తీరంలో నిర్మించ తలపెట్టిన ఛత్రపతి శివాజీ విగ్రహం ఎత్తును 210 మీటర్ల నుండి 212 మీటర్లకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని ఖర్చు 2.5 వేలకోట్లు.

## ఛోటా రాజన్‌కు జీవిత ఖైదు

జర్నలిస్టు జ్యోతిర్మయ్ డే హత్య కేసులో గ్యాంగ్‌స్టర్ ఛోటా రాజన్‌కు, మరో 8 మందికి ముంబాయిలోని యోకా న్యాయస్థానం జీవిత ఖైదు, 26 లక్షల రూపాయలు జరిమానా విధించింది.

## కూలిన రష్యా యుద్ధ విమానం

సిరియా విమానాశ్రయం నుండి బయలుదేరిన రష్యా యుద్ధ విమానం ఎస్.యు.-30 ఎం.ఎస్. మధ్యదరా సముద్రంలో కూలింది. దాంట్లో ఇద్దరు పైలెట్లు మృతి చెందారు.

## ఎస్తోనియాలో సైనిక విన్యాసాలు

ఎస్తోనియాలో సిల్ 2018 పేరుతో సైనిక విన్యాసాలు జరుగుతున్నాయి. 12కిపైగా దేశాల నుండి 15వేలకు పైగా బలగాలు ఈ విన్యాసాల్లో పాల్గొంటున్నాయి.

## కూచిభొట్ల హంతకుడికి జీవిత ఖైదు

తెలుగు వ్యక్తి శ్రీనివాస్ కూచిభొట్లపై జాతి విద్వేషంతో కాల్పులు జరిపి పొట్టన పెట్టుకున్న అమెరికన్ ఆడమ్ ప్యూరాటన్‌కు జీవిత ఖైదు పడింది.

## హవాయి దీవులలో పేలిన అగ్ని పర్వతం

అమెరికాలోని హవాయి దీవులలో కిలవుయా అగ్ని పర్వతం బద్దలైంది. భారీ మొత్తంలో లావా, బూడిద ద్రవం వెలువడుతుంది అని అమెరికా తెలిపింది. అగ్ని పర్వత ప్రాంతంలో భారీ భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై 6.9 పాయింట్లు నమోదైంది.

## రష్యాలో ప్రతిపక్ష నేత నవాల్నీ అరెస్టు

రష్యా అధ్యకుడు వ్లాడిమిర్ పుటిన్‌కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చిన ప్రతిపక్ష నేత అలెక్సెల్ నవాల్నీ ని అరెస్టు చేశారు. ప్రస్తుతం రష్యా అధ్యకుడు 2024 వరకు పదవిలో ఉంటారు.

## కశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. దీనిలో నిషేధిత హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన అయిదుగురు ఉగ్రవాదులు మరియు హిజ్బుల్ కమాండర్ సద్దాం పాడర్ మరణించారు.

## అఫ్ఘాన్‌లో భారత ఇంజనీర్ల అపహరణ

అఫ్ఘానిస్తాన్‌లో పనిచేస్తున్న ఏడుగురు భారతీయ ఇంజనీర్లను తాలిబాన్ ఉగ్రవాదులు అపహరించుకుపోయారు. ఈ సంఘటన ఉత్తర ఆఫ్ఘానిస్తాన్‌లోని బాగ్లాన్ ప్రావిన్స్‌లో జరిగింది.

## కథువా కేసు పఠాన్ కోట్‌కు బదిలీ

జమ్ము కశ్మీర్‌లోని కథువాలో జరిగిన సామూహిక అత్యాచారం, హత్య కేసు విచారణను పొరుగునున్న పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌కు మార్చాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. భయోత్పాతం, నిష్పాక్షిక విచారణ ఏకకాలంలో సాగవు అని వ్యాఖ్యానించింది.

## నైజీరియాలో 45 మంది మృతి

ఉత్తర నైజీరియాలో సాయుధ బందిపోట్లు, తీవ్రవాదులకు మధ్య జరిగిన పోరులో 45 మంది మృతి చెందారు. తరచూ పశువుల దోపిడీ, దొంగతనాలు, అపహరణ వంటివి జరుగుతుండడం వల్ల గ్రామాల్లో హింసాత్మక ఘటనలు పెరుగుతున్నాయని అక్కడి స్థానిక తీవ్రవాదులు, పోలీసులు తెలిపారు.

## సున్ జేంగ్‌కయీకి జీవిత ఖైదు

జిన్‌పింగ్‌కి ప్రధాన ప్రత్యర్థి, కమ్యూనిస్టు పార్టీ మాజీ సీనియర్ నేత సున్ జేంగ్‌కమీకి జీవిత ఖైదు విధించారు. తియాంజిన్ మున్సిపాలిటీ ఫస్ట్ ఇంటర్మీడియేట్ పీపుల్స్ కోర్టు ఈ శిక్షని విధించింది.

## సిరియాపై ఇజ్రాయిల్ వైమానిక దాడి

సిరియా సైనిక స్థావరంపై ఇజ్రాయిల్ వైమానిక దాడికి పాల్పడింది. ఈ విషయాన్ని సిరియా అధ్యక్షుడు అస్సద్ తెలియజేశారు. రష్యా మిత్ర దేశమైన సిరియాపై ఇజ్రాయిల్ వైమానిక దళం రెండు క్షిపణులను ప్రయోగించింది.

## ఆఫ్ఘానిస్తాన్‌లో భూకంపం

ఆఫ్ఘనిస్తాన్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 6.2గా నమోదైంది. హిందూకుష్ పర్వతాలకు 36 కి||మీ దూరంలో 111.9 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు.

## స్విట్జర్లాండ్‌లో ఆస్ట్రేలియా శాస్త్రవేత్త ఆత్మహత్య

స్వదేశంలో ఆత్మహత్యకు అనుమతించడం లేదని అసంతృప్తితో స్విట్జర్లాండ్‌కు చేరుకున్న 104 సంవత్సరాల ఆస్ట్రేలియా శాస్త్రవేత్త డేవిడ్ గూడాల్ ఎట్టకేలకు ఆత్మహత్యకు పాల్పడ్డారు.

## ఇండోనేషియాలో బద్దలైన మెరపి అగ్ని పర్వతం

ఇండోనేషియాలోని జావా ద్వీపంపై గల మెరపి అగ్నిపర్వతం బద్దలైంది. 2010వ సంవత్సరంలో ఈ పర్వతం పేలింది. అప్పుడు 300 మంది ప్రాణాలు కోల్పోయారు.

## హెచ్-4 వీసా దారుల్లో 93% భారతీయులు

అమెరికా ఉద్యోగ అనుమతులు పొందిన హెచ్-4 వీసాదారుల్లో 93% మంది భారతీయులే ఉన్నారు. అమెరికా కాంగ్రెసుకు చెందిన ఓ స్వతంత్ర కమిటీ రూపొందించిన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది.

## చర్చిలపై ఆత్మాహుతి దాడులు

ఇండోనేషియా చర్చిలే లక్ష్యంగా ఉగ్రవాదులు వరుస దాడులు చేపట్టారు. సామూహిక ప్రార్థనలు చేస్తున్న వారిపై ఆత్మాహుతి పేలుళ్ళకు ఒడిగట్టారు. ఈ సంఘటనలో 12 మంది మరణించారు. వీరంతా తమ ముష్కరులేనని ఇస్లామిక్ స్టేట్ ప్రకటించింది.

## యు.కె. కుబేరుల్లో రెండో స్థానంలో హిందుజా

భారత్‌లో జన్మించిన హిందుజా సోదరులు బ్రిటన్‌లో అత్యంత కుబేరులుగా రెండోస్థానంలో నిలిచారు. గత సంవత్సరం మొదటిస్థానంలో ఉన్నారు. బ్రిటన్ సంపన్నులలో అత్యంత కుబేరునిగా రసాయనాల వ్యాపారి జయ్‌రాట్‌క్లిఫ్ మొదటి స్థానంలో నిలిచారు.

## ఖలిదా జియాకు బెయిల్

అవినీతి కేసులో 5 సంవత్సరాల జైలు శిక్ష అనుభవిస్తున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలిదా జియాకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. వయస్సు, ఆరోగ్య పరిస్థితులు కారణంగా ఆమెకు అనుకూలంగా హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది.

## శ్రీలంకలో వరదలు

శ్రీలంకలో భారీ వర్షాలు కురవడం వలన వరదలు సంభవించాయి. ఈ విపత్తులో 8000 మందికి పునరావాసం ప్రభుత్వం కల్పించింది.

## ఎవరెస్టును అధిరోహించిన మహిళ

అత్యంత ఎత్తయిన హిమాలయ పర్వతాలను అధిరోహించిన అరుణాచల్ ప్రదేశ్ మూడో మహిళ మూరి లింగీ రికార్డు సాధించింది. అరుణాచల్‌ప్రదేశ్‌లో గతంలో ఎవరెస్టు పర్వతాన్ని అధిరోహించిన మహిళల్లో టినెమెనా, అన్షుజెమ్‌సెన్ పాల లు ఉన్నారు.

## క్యూబాలో కూలిన విమానం

క్యూబాలో హవానాలోని జోస్ మార్టి విమానాశ్రయం నుండి బయలుదేరిన విమానం కుప్పకూలింది. వెంటనే ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. క్యూబా అధ్యక్షుడు అక్కడకు చేరుకున్నారు.

## ఇథియోపియా ఖైదీలు విడుదల

సౌదీ అరేబియా జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న 1000 మంది ఇథియోపియా ఖైదీలను విడుదల చేసేందుకు సౌదీ అరేబియా అంగీకరించింది. వీరిలో 100 మంది మహిళలు ఉన్నారు. ఈ క్రమంలో ఇథియోపియా ప్రధాని అజీఅహ్మద్ ఇటీవల సౌదీలో పర్యటించారు.

## ఏడు శిఖరాల అధిరోహణ

ఆస్ట్రేలియాకు చెందిన స్టీవ్ ప్లెయిన్ అతి తక్కువ రోజుల్లో ఏడు ఖండాల్లోని ఏడు ఎత్తయిన పర్వతాలను అధిరోహించి ప్రపంచ రికార్డు సృష్టించారు. గతంలో ఈ రికార్డును జానుష్ కొబాన్స్కీ సాధించారు.

## సిరియాలో ఆత్మాహుతి దాడి

సిరియా ఆర్మీ జవాన్లపై ఆత్మాహుతి దాడిలో 30 మంది మరణించారు. ఈ విషయాన్ని బ్రిటీష్ మీడియా తెలిపింది.

## పర్వతారోహణలో అర్జున్ రికార్డు

భారత యువ పర్వతారోహకుడు అర్జున్ వాజ్ పేయీ అరుదైన ఘనత సాధించారు. 8 వేల మీటర్ల కన్నా ఎత్తైనా ఆరు పర్వతాలను అత్యంత పిన్న వయస్సులో అధిరోహించిన వ్యక్తిగా రికార్డు సొంతం చేసుకున్నారు. కాంచనగంగా పర్వతాన్ని అధిరోహించి 24 ఏళ్ళ వయస్సులో అర్జున్ ఈ రికార్డును పూర్తి చేశారు.

## కెనడాలోని భారతీయ రెస్టారెంట్ పేలుడు

కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్‌లో ఒక భారతీయ రెస్టారెంటును లక్ష్యంగా చేసుకొని ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బాంబు దాడికి పాల్పడ్డారు. ఇందులో 15 మందికి గాయాలు అయినాయి.

## మెకును తుఫాన్

అత్యంత భీకరమైన మెకును తుఫాన్ అరేబియా ద్వీపకల్పంలోని యెమెన్, ఓమన్ దేశాలను అతలాకుతలం చేసింది. ఈ తుఫాను కారణంగా వేల సంఖ్యలో జంతుజాలం కొట్టుకుపోయింది.

## ఐర్లాండ్‌లో ప్రజాభిప్రాయం

గర్భస్రావాల నిషేధంపై ఐర్లాండ్‌లో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. అక్కడ గర్భస్రావానికి పాల్పడితే 14 సంవత్సరాల జైలు శిక్ష పడుతుంది. ప్రజాభిప్రాయ సేకరణలో అనుకూలంగా 66.4 శాతం మంది ఓటు వేశారు.

## మేఘాలయాలో గజ్ యాత్ర

మేఘాలయ రాష్ట్రంలో 18 నెలలపాటు గిర్ పర్వతాలలో గజ్ యాత్ర చేశారు. ఈ యాత్ర ఎనుగులను సంరక్షించడం కోసం అవగాహన కల్పించడం. భారతదేశంలో వారసత్వ సంపదను కాపాడుకోవడం కోసం దీనిని చేపట్టారు.

# ఏప్రియల్-2018

## ఇరాక్ అంతర్జాతీయ చిత్రోత్సవానికి మైనా

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ కు చెందిన పండిత్ విజయ కుమార్ రూపొందించిన "మైనా" లఘు చిత్రానికి అరుదైన గౌరవం లభించింది.

## పాకిస్తాన్ లో భగత్ సింగ్ ను ఉరి తీసిన ప్రదర్శనశాల

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ ను ఉరితీసిన 87 ఏళ్ల తరువాత తొలిసారిగా దానికి సంబంధించిన కొన్ని దస్త్రాలను ప్రదర్శనశాలగా పాకిస్తాన్ లో ఏర్పాటు చేసినది. భగత్ సింగ్ తో పాటు సుఖ్ దేవ్, రాజ్ గురువులను ఉరితీసిన దస్త్రాలను కూడా ప్రదర్శనశాలలో ఏర్పాటు చేశారు.

## రష్యా దౌత్యవేత్తల బహిష్కరణ

అమెరికా సహా పశ్చిమ దేశాలన్ని 100 మందికి పైగా రష్యన్ దౌత్య వేత్తలను తమ దేశాల నుంచి బహిష్కరించాయి. ఒక్క అమెరికాయే 60 మంది రష్యా దౌత్య వేత్తలను తక్షణం దేశం విడిచిపోవాల్సిందిగా ఆదేశించింది.

## ప్రధాని సహాయనిధికి సచిన్ రాజ్యసభ వేతనం

రాజ్యసభ మాజీ సభ్యుడు సచిన్ టెండ్యూల్కర్ తన మొత్తం వేతనం, ఇతర బత్యాలను ప్రధాన మంత్రి సహాయ నిధికి అందజేశారు. ఆరు సంవత్సరాలలో మొత్తం 90 లక్షలు తీసుకున్నారు.

## బ్రిటిష్ ఆసియన్లలో అత్యంత సంపన్న కుటుంబం హిందుజా

ఆసియన్ మీడియా గ్రూపు వెల్లడించిన గణాంకాల ప్రకారం యూకేలో నివసిస్తున్న బ్రిటిష్ ఎషియాన్ లలో వరుసగా అయిదో సంవత్సరం హిందుజా కుటుంబం అత్యంత వ్యాపార కుటుంబంగా అవతరించింది.

## కోస్టారికా అధ్యక్షునిగా కార్లోస్ అల్వరాడో

కోస్టారికా తదుపరి అధ్యక్షునిగా నవలా రచయిత సంగీతకారుడు కార్లోస్ అల్వరాడో ఎన్నికయ్యారు. కార్లోస్ పాత్రికేయులు, రాజనీతి శాస్త్ర, పట్టభద్రుడు మూడు నవలలు రచించారు.

## దక్షిణ పసిఫిక్ లో కూలిన తియాంగాంగ్ - 1

చైనా అంతరిక్ష కేంద్రం తియాంగాంగ్ - 1 దక్షిణ పసిఫిక్ సముద్రంలో కూలింది. ఈ విషయాన్ని చైనా మానవ రహిత అంతరిక్ష ఇంజినీరింగ్ కార్యాలయం తెలియజేసింది. దీని బరువు 8 టన్నులు.

## ముకేశ్ అంబానీకి ఆసియాలో 3వ స్థానం, ప్రపంచంలో 19వ స్థానం

బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత ముకేశ్ అంబానీకి ఆసియాలో మూడవ స్థానం ప్రపంచంలో 19వ స్థానం లభించింది. ఈ జాబితాను 500 మంది సంపన్న కుటుంబాలకు చెందిన వారితో తయారు చేశారు.

## జోధ్ పూర్ కోర్టు సల్మాన్ కు ఐదేళ్ల జైలుశిక్ష

కృష్ణ జింకలను వేటాడిన కేసులో బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ ను రాజస్థాన్ లోని జోధ్ పూర్ న్యాయస్థానం దోషిగా తెల్చింది. 5సంవత్సరాలు జైలు శిక్ష 10 వేలు జరిమాన విధించింది. ఇదే కేసులో నిందితులుగా ఉన్న ఆయన సహా నటుడు సైఫ్ అలీఖాన్, టబు, నీలమ్, సోనాలి బింద్రే సహా మరో నిందితుడు దుష్యంత్ సింగ్ ను నిర్దోషులుగా ప్రకటించింది.

## పార్క్ కి 24 ఏళ్లు జైలు

అవినీతి, అధికార దుర్వినియోగం కేసులో దక్షిణ కొరియా మాజీ అధ్యక్షురాలు పార్క్ గుయన్ హైకు న్యాయస్థానం 24 ఏళ్ల జైలు శిక్ష, 16.9 మిలియన్ అమెరికా డాలర్లు జరిమాన విధించింది. ఈ తీర్పును న్యాయమూర్తి కిమ్ సేయూన్ వెల్లడించారు. ఈమె దక్షిణ కొరియాకు తొలి మహిళ అధ్యక్షురాలు.

## దేశంలోనే అతిపెద్ద హైటెక్ వంటశాల

సంగారెడ్డి జిల్లా కందిలో అక్షయ పాత్ర పౌండేషన్ ఇన్ఫోసిస్ పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన అధునాతన వంటశాల భవన సముదాయం ప్రారంభం అయింది. దీని నిర్మాణానికి 4 ఎకరాల భూమిని కేటాయించారు.

## సిరియాలో రసాయన దాడిలో 150 మంది మృతి

సిరియాలోని తిరుగుబాటుదారుల ఆధీనంలో ఉన్న తూర్పు మౌతాలోని డోమా పట్టణంలో రసాయన దాడి జరిగింది. ఈ దాడిలో 150 మంది మృతి చెందారు. మరణించిన వారిలో ఎక్కవ మంది పిల్లలు, మహిళలు ఉన్నారు.

## అత్యంత ధనిక పార్టీ బీజేపి

అసోసియేషన్ ఫర్ డెమెక్రాటిక్ రిఫార్మ్స్ సర్వే ప్రకారం 2016-17 ఆర్థిక సంవత్సరంలో జాతీయ పార్టీలో అత్యంత ధనిక పార్టీగా బీజేపి నిలిచింది. 2016-17 సంవత్సరంలో 7 జాతీయ పార్టీల మొత్తం ఆదాయం రూ.1,559.17 కోట్ల కాగా అందులో బీజేపి పార్టీ వాటా 63.34% ఉంది.

## ప్రపంచంలో అత్యంత వృద్ధునిగా జపాన్ కు చెందిన మసాజో

ప్రపంచంలో అత్యంత ఎక్కువ వయస్సు కలిగిన వృద్ధునిగా జపాన్ కు చెందిన మసాజో నోనాక ఎంపికయ్యారు. ఆయన వయస్సు 112 ఏండ్లు, ఈ విషయాన్ని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల జపాన్ లో తెలియజేశారు.

## మెస్ లు, విద్యాసంస్థలు క్యాంటీన్ల పైనా 5% GST

విద్యాసంస్థల క్యాంటీన్లలో విక్రయించే ఆహార, పానీయాలపై 5 శాతం వస్తు సేవల పన్ను వర్తిస్తుందని ఆర్థికశాఖ స్పష్టం చేసింది.

## సిరియాపై అమెరికా వైమానిక దాడులు

అంతర్యుద్ధంతో ఇప్పటికే అతలాకుతలమైన సిరియాపై అమెరికా వైమానిక దాడులు జరిపింది. దీనితో పాటు బ్రిటన్, ఫ్రాన్స్ లు జత కట్టాయి.

## జ్యోతిబా పూలే 192వ జయంతి ఉత్సవాలు

సమ సమాజ స్థాపన స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిబా పూలే 192వ జయంతి ఉత్సవాలను 2018 ఏప్రిల్ నెలలో దేశ వ్యాప్తంగా నిర్వహించారు.

## ప్రపంచ గొప్ప నేతల్లో ముకేశ్ కు 24వ స్థానం

ఫార్ఛ్యూన్ మ్యాగజైన్ 50 మందితో ఈ జాబితాను రూపొందించగా అందులో ముకేశ్ కు 24వ స్థానం దక్కింది. యాపిల్ సిఈవో టిమ్ కుక్, ఫుట్ బాల్ కోచ్ నిక్ సబాన్ లు సైతం ఈ సంవత్సరం గొప్ప నేతల జాబితా కెక్కారు.

### అత్యంత ప్రభావశీల వ్యక్తులలో భారతదేశం నుండి నలుగురికి స్థానం

ప్రపంచంలో వంద మంది అత్యంత ప్రభావశీల వ్యక్తులతో ప్రతిష్ఠాత్మక టైమ్ మేగజైన్ రూపొందించిన తాజా జాబితాలో నలుగురు భారతీయులకు స్థానం దక్కింది. వీరు ఓలా సంస్థ సహా వ్యవస్థాపకుడు భావిష్ అగర్వాల్, బాలీవుడ్ తార దీపికా పదుకోణె, భారత క్రికెట్ జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లి, మైక్రోసాఫ్ట్ సీఈవో సత్యనాదెళ్ల అందులో ఉన్నారు.

### స్విట్జర్లాండ్ కు కొత్త పేరు KINGDOM OF ESWATINI

స్విట్జర్లాండ్ కు ఆదేశరాజు కొత్తపేరు పెట్టారు. ప్రస్తుతం KINGDOM OF ESWATINI గా పేరు మార్చారు. రాజు 50వ పుట్టిన రోజు సందర్భంగా దేశానికి పేరు మార్చారు.

### చిన్నారులపై రేప్ కు మరణశిక్ష

12 సంవత్సరాలు లోపు వయస్సున్న బాలికలపై అత్యచారాలకు ఒడిగట్టే వారికి మరణ శిక్ష విధించేలా అత్యవసరంగా ఆర్డినెన్సును కేంద్రం తీసుకొచ్చింది. తాజా ఆర్డినెన్సు ప్రకారం 12, 16 సంవత్సారాలు లోపు బాలికలపై ఆత్యాచారానికి పాల్పడేవారికి అత్యంత కఠిన శిక్షలు విధిస్తారు.

### మేఘాలయలో మాయా గుహ

మేఘాలయలో 24.5 కి//మీ// పొడవున్న అద్భుత గుహను పరిశోధకులు తాజాగా గుర్తించారు. ఈ బిలం పేరు క్రేమ్ పురి అంటే స్థానిక ఖాసి భాషలో "మాయా గుహ" అని అర్థం తూర్పు ఖాసి కొండల జిల్లాలోని మాసిస్ రామ్ లో సముద్ర మట్టానికి 4025 అడుగుల ఎత్తులో 13చ //కి//మీ వైశాల్యంలో క్రేమ్ పురి విస్తరించి ఉంది.

### 117 ఏళ్ల జపాన్ వృద్ధురాలు మృతి

జపాన్ కు చెందిన 117 ఏళ్ల నబి తజిమా మృతి చెందారు. ఈమె 1900 సంవత్సరంలో జన్మించారు.

### మహారాష్ట్రలో 37 మంది మావోయిస్టుల మృతి

మహారాష్ట్ర - తెలంగాణ - ఛత్తీస్‌గడ్ సరిహద్దుల్లో మూడు రోజుల్లో జరిగిన రెండు భారీ ఎదురు కాల్పుల్లో 37 మంది నక్సలైట్లు హతమయ్యారు. ఈ కాల్పులు మహారాష్ట్రలో గడ్చిరోలి జిల్లాలో జరిగినవి. మరణించిన వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు.

### ఆశారాంకు జీవత ఖైదు

జోధ్‌పూర్ కోర్టు ఆశారాం బాపుకి జీవిత ఖైదు విధించింది. 16 సంవత్సరాల బాలికపై అఘాయిత్యానికి పాల్పడినందుకు అతనికి జీవిత ఖైదు విధించింది.

### ఇండోనేషియాలో చమురు బావి పేలుడు

ఇండోనేషియాలో చమురు బావి పేలి 18 మంది మృతి చెందారు. ఈ సంఘటన సుమత్రా దీవిలో జరిగింది.

### యెమెన్ రాజధానిపై సౌదీ దాడులు

యెమెన్ రాజధానిపై సౌది నేతృత్వంలో సంకీర్ణ బలగాలు వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఇద్దరు కమాండర్లతో సహా 50 మందికిపైగా మరణించారు.

### బ్రిటన్‌లో కన్ను మూసిన న్యాయ పోరాట బాలుడు

బ్రిటన్‌లో న్యాయ పోరాట బాలుడు అల్ఫీ ఎవాన్స్ కన్నుమూశారు. ఆయన మెదడు సంబంధిత అనారోగ్యంతో సంవత్సరం పాటు అపస్మారక స్థితిలోనే ఉన్నాడు.

## మార్చ్-2018

### ప్రపంచ కుబేరుల్లో భారత్ కు మూడో స్థానం

ప్రస్తుతం చైనా, అమెరికా తరువాత భారతదేశంలో ఎక్కువమంది సంపన్నులు ఉన్నారు. తాజాగా హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ - 2018 ప్రకారం ప్రస్తుతం మన దేశంలో 100 కోట్ల డాలర్లు అంతకంటే ఎక్కువ ఆస్తులు ఉన్న వారి సంఖ్య 131. గత ఏడాదితో పోలిస్తే కొత్తగా 31 మంది ఈ జాబితాలో చేరారు. గత సంవత్సరం 45 బిలియన్ డాలర్ల ఆస్తులతో ముకేశ్ అంబానీ అత్యంత సంపన్నుడిగా నిలిచారు. కాని ప్రస్తుత సర్వే ప్రకారం ముకేశ్ అంబానీ

ప్రపంచంలోని అత్యంత సంపన్నుల్లో 19వ స్థానంలో ఉన్నారు.

## ప్రపంచ మేటి వర్సిటీల ర్యాంకింగ్స్ 2018

ప్రపంచ మేటి వర్సిటీల జాబితాలో అమెరికా సత్తా చాటింది. తొలి పది విద్యా సంస్థల్లో 5 వర్సిటీలు అగ్ర రాజ్యాలవే. అమెరికా తరువాత బ్రిటన్ రెండవ స్థానంలో ఉంది. భారత్ కూడ ప్రపంచంలో ఒక స్థాయిలో లేనప్పటికీ ఆసియా దేశాల విద్యా సంస్థల కంటే వెనుకబడినది. ప్రస్తుతం 2018 సంవత్సరానికిగాను క్వాక్వారెల్లీ సైమండ్స్ (QS) సంస్థ ఈ జాబితాను విడుదల చేసింది.

## జియో టీవీ యాప్ కి మొబైల్ ఆస్కార్

రిలయన్స్ జియోకు చెందిన జియో టీవీ యాప్ కు అరుదైన పురస్కారం లభించింది. మొబైల్ పరిశ్రమలో ఆస్కార్ అవార్డుగా భావించే గ్లోబల్ మొబైల్ (గ్లోమో) అవార్డు 2018 సంవత్సరంలో బెస్ట్ మొబైల్ వీడియో కంటెంట్ విభాగంలో పురస్కారాన్ని పొందింది.

## పాక్ లో సెనేటర్ గా ఎన్నికైన తొలి హిందూ దళిత మహిళ

పాకిస్తాన్ లో ప్రప్రథమంగా ఓ హిందూ దళిత మహిళ సెనేటర్ గా ఎన్నికయ్యారు. సింధ్ ప్రావిన్స్ కు చెందిన కృష్ణ కుమారి కొల్హి అనే మహిళ బిలావల్ భుట్టో జర్దారీ సారథ్యంలోని పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (PPP) ప్రతినిధిగా ఎన్నికయ్యారు.

## మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి డి.లిట్ ప్రధానం

మాజీ రాష్ట్రపతి ప్రణభ్ ముఖర్జీకి ఇక్కడి ఇండియాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డి.లిట్ ప్రధానం చేసింది. సామాజిక, ఆర్థిక, కళారంగాల్లో ప్రణబ్ సేవలకు గుర్తింపుగా ఆయనకు డి.లిట్ ను ప్రధానం చేశారు.

## ప్రపంచ సంపన్నుల జాబితాలో అపరకుబేరుడు జెఫ్ బెజోస్

ప్రపంచ కుబేరుల జాబితాలో
అగ్రస్థానాన్ని తొలిసారి అమెజాన్ వ్యవస్థాపకుడు ముఖ్య కార్య నిర్వహణాధికారి జెఫ్ బెజోస్ అధిరోహించారు. బెజోస్ సంపద 112 బిలియన్ డాలర్లు రెండవ స్థానంలో ముకేశ్ అంబానీకి 19వ స్థానం లభించింది. ఫోర్బ్స్ 2018 వరల్డ్ బిలియన్స్ జాబితా వెల్లడించింది.

## ఫోర్బ్స్ కుబేరుల్లో 8 మంది భారత మహిళలు

ఫోర్బ్స్ ప్రపంచ కుబేరుల జాబితాలో భారత్ నుండి 8 మంది మహిళలకు స్థానం లభించింది. మొత్తం మహిళల నికర సంపద లక్ష కోట్ల డాలర్లు దాటడం విశేషం. సావిత్రి జిందాల్ అండ్ ఫ్యామిలీ సంపద 880 కోట్ల డాలర్ల సంపదతో మొదటి స్థానంలో ఉంది. రెండవ స్థానంలో బయోకాన్ చీఫ్ కిరణ్ ముజుందర్ షా ఉన్నారు.

## పేటీఎం శర్మ యువ కుబేరుడు

పేటీఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ భారత కుబేరుల్లో పిన్న వయస్కుడిగా, ఆల్కేమ్ లేబొరేటరిస్ గౌరవ చైర్మన్ సంప్రద సింగ్ అత్యంత పెద్ద వయస్సు వ్యక్తిగా నిలిచారు. ఈ సర్వేను ఫోర్బ్స్ సంస్థ నిర్వహించింది.

## యూకే సాహిత్య బహుమతిలో అరుంధతి రాయ్, మీనాలకు స్థానం

కాల్పనిక సాహిత్యంలో యూకే ఏటా మహిళలకు అందించే ప్రతిష్ఠాత్మక బహుమతికిగాను తుది 16 మంది జాబితాలో ఇద్దరు భారతీయులు నిలిచారు. ఈ మేరకు అరుంధతీ రాయ్, మీనాకందసామీలు పోటీలో ఉన్నట్లు లండన్ లోని సంభందిత వర్గాలు తెలిపాయి.

## మిస్ ఇంటర్నేషనల్ ట్రాన్స్ జెండర్ 2018 థాయిలాండ్

థాయిలాండ్ లోని పటాయాలో జరిగిన మిస్ ఇంటర్నేషనల్ 2018 ట్రాన్స్ జెండర్ పోటీల్లో గుయెన్ హోంగ్ గియాంగ్ విజేతగా నిలిచారు.

## వేలంలో గాంధీ అరుదైన చిత్రానికి 27 లక్షలు

అమెరికాలో మహాత్మగాంధీ అరుదైన చిత్రం రికార్డు ధరకు అమ్ముడు పోయింది. మహాత్ముడు మదన్ మోహన్ మాలవ్యాతో కలిసి నడుస్తున్న ఆ ఫోటో ను బోస్టన్ కు ఆర్ ఆర్ సంస్థ వేలం పెట్టింది.

## ప్రపంచంలో ఉత్తమ ఎయిర్ పోర్టులుగా ఢిల్లీ, ముంబయి

ఢిల్లీలో ఇందిరాగాంధీ అంతర్జాతీయ ఎయిర్ పోర్టు మరియు ముంబయిలో చత్రపతి శివాజీ మహారజ్ అంతర్జాతీయ ఎయిర్ పోర్టులు ప్రపంచంలో ఉత్తమ ఎయిర్ పోర్టులుగా నమోదయ్యాయి. 176 దేశాలలో 1952 ఎయిర్ పోర్టులలో ఈ రెండిటికి మొదటిస్థానం లభించింది.

## రిలయన్స్ కు డ్రైవర్స్ ఫర్ చేంజ్ పురస్కారం

రిలయన్స్ సంస్థ ప్రతిష్ఠాత్మక డ్రైవర్స్ ఫర్ చేంజ్ పురస్కారం అందుకుంది. 4G డిజిటల్ సర్వీసుల విభాగంలో అత్యుత్తమ పని తీరుకుగాను రిలయన్స్ ఇండస్ట్రీకి ఈ పురస్కారం దక్కింది.

## కొంకణా సేన్ కి గొల్లపూడి శ్రీనివాస్ పురస్కారం

2018 సంవత్సరానికి కొంకణా సేన్ కి గొల్లపూడి శ్రీనివాస్ పురస్కారం లభించింది. ఏ డెత్ ఇన్ ది గూంజ్ పేరుతో ఆంగ్ల బెంగాలీ భాషల్లో చిత్రాన్ని తెరకెక్కించినందుకు ఈ అవార్డు లభించింది.

## అంటార్కిటికాలో 403 రోజులు గడిపిన మంగళమణి

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మొదటి మహిళా శాస్త్రవేత్తగా గుర్తింపు పొందిన మంగళమణి అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు. మంచుఖండం అంటార్కిటికాలో ఆమె ఏకంగా 403 రోజులు గడిపారు.

## సింగపూర్ ఎయిర్ పోర్టు ప్రపంచంలో నెంబర్ 1

స్కై ట్రాక్స్ సర్వే ప్రకారం సింగపూర్ చాంగీ ఎయిర్ పోర్టు ప్రపంచంలో నెంబర్ 1 స్థానాన్ని పొందింది. సౌత్ కొరియా, జపాన్ ఎయిర్ పోర్టులకు రెండవ, మూడవ స్థానాలు లభించాయి.

## లోక్ పాల్ కోసం హజారే దీక్ష

లోక్ పాల్ ను నియమించేలా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సామాజిక కార్యకర్త అన్నా హజారే దీక్ష ప్రారంభించారు. ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ఈ దీక్ష ప్రారంభం అయింది.

## ప్రపంచంలో అతిపొడవైన ఇసుక దిబ్బ

ఉత్తర - ఈశాన్య మేఘాలయలో ప్రపంచంలోనే అతిపొడవైన ఇసుక దిబ్బ బయటపడింది. దీని పొడవు 24.583 మీటర్లు. ఇది 76 మిలియన్ సంవత్సరాల క్రితం ఏర్పడింది.

## ఇండోనేషియా దీవుల్లో భూకంపం 6.4 తీవ్రత

ఇండోనేషియా తూర్పు ప్రాంతంలో రిక్టర్ స్కేలుపై 6.4 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఇండోనేషియలోని బందా ధీవులకు 171 కి//మి// దూరంలో సంభవించింది.

## చివరి మగ తెల్ల ఖడ్గమృగం మృతి

ప్రపంచంలో చివరిగా మిగిలిన ఏకైక మగ తెల్ల ఖడ్గమృగం సుడాన్ మృతి చెందింది. దీని వయస్సు 45 సంవత్సరాలు, సుడాన్ మరణంతో తెల్ల ఖడ్గమృగాల సంఖ్య రెండుకు పడిపోయింది.

## బ్లాక్ హోల్ కు హాకింగ్ పేరు

బ్లాక్ హోల్ కు ఓపికస్ నక్షత్రాలను రష్యా వ్యోమగాములు కనుగొన్నారు. ఈ కృష్ణ బిలానికి ప్రఖ్యాత బ్రిటిష్ శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ పేరు పెట్టారు.

## అజ్మీర్ లో మెగా ఆహార పార్క్

రాజస్థాన్ లోని అజ్మీర్ లో మెగా ఆహార పార్క్ ను ప్రారంభించారు. దీనికి 25000 వ్యవసాయదారులు హాజరు అయినారు.

# పుస్తకాలు

# ఫిబ్రవరి - 2019

## న్యాయం, చట్టం, మానవతా విలువలు

న్యాయం, చట్టం, మానవతా విలువలు అనే అంశంపై జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆర్.వెంకటరావు రాసిన పుస్తకాన్ని జస్టిస్ టి.బి.రాధాకృష్ణన్ విశాఖపట్నంలో ఆవిష్కరించారు.

## లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఆర్ట్ ఆఫ్ లివింగ్

దేశంలోని నాలుగు రాష్ట్రాలలో 40 నదులను పునరుజ్జీవింపజేసినందుకుగాను ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ - 2019 లో చోటు దక్కింది. కరువు ప్రాంతాల్లో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాల కారణంగా 5000కు పైగా గ్రామాల్లోని 49.9 లక్షల ప్రజలకు నీటి వసతిని కలిగించింది. 2013 జనవరిలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ స్వచ్ఛంధ సంస్థ నాలుగు రాష్ట్రాల్లోని (కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఒడిషా) నదీ పరివాహక ప్రాంతాల్లో 40కి పైగా నదులు, వాగులను, 9 నదీ పరివాహక ప్రాంతాల్లోని 26 సరస్సులను పునరుజ్జీవింపచేసే కార్యక్రమం చేపట్టింది.

## మ్యాన్ బుకర్ ప్రైజ్‌కు మ్యాన్ గ్రూప్ వీడ్కోలు

ఆంగ్ల నవలారంగంలో బ్రిటన్ అందించే అత్యున్నత పురస్కారం మ్యాన్ బుకర్ ప్రైజ్‌కు మ్యాన్ గ్రూప్ వీడ్కోలు పలుకుతున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. బుకర్ ప్రైజ్ 18 సంవత్సరాలుగా స్పాన్సర్ కొనసాగుతున్న హెడ్జ్ సంస్థ మ్యాన్‌గ్రూప్.

## జనవరి - 2019

### 2018 హిందీ పదంగా నారీశక్తి

గత సంవత్సరం (2018) సంబంధించి హింది పదంగా "నారీశక్తి" నిలిచిందని ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ సంస్థ ప్రకటించింది. ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్‌లో ఈ ప్రకటన చేశారు.

### ది రిపబ్లిక్ ఎథిక్ పుస్తకం ఆవిష్కరణ

ది రిపబ్లిక్ ఎథిక్, లోక్ తంత్ర్ కీ స్వర్ పేరుతో ఆంగ్లం, హిందీల్లో ముద్రించిన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగాల సంకలన పుస్తకాలను న్యూఢిల్లీలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు.

### ఏథిక్స్ ఆఫ్ గవర్నెన్స్

ముడో IAS అధికారి మోహన్‌కందా రచించిన ఏథిక్స్ ఇన్ గవర్నెన్స్ రిజల్యూషన్ ఆఫ్ డైలమాస్ పుస్తకాన్ని వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. సివిల్ సర్వీస్‌ల్లోకి వచ్చే యువతకు ఈ పుస్తకం దిశా నిర్దేశం చేస్తుందన్నారు.

## డిసెంబరు - 2018

### చెంజింగ్ ఇండియా పుస్తకం

చెంజింగ్ ఇండియా పుస్తకాన్ని మాజీ ప్రధానమంత్రి డా//.మన్మోహన్ సింగ్ న్యూఢిల్లీలో ఆవిష్కారించారు. భారత దేశంలో జరుగుతున్న ఆర్దిక పరిణామాలపై ఈ పుస్తకాన్ని రాశారు.

### 32వ జాతీయ పుస్తక ప్రదర్శన

హైదరాబాద్‌లో 32వ జాతీయ పుస్తక ప్రదర్శనను ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు 2018 డిసెంబరు 15న ప్రారంభించారు. ఈ సందర్భంగా కపిలవాయి లింగమూర్తి ఆత్మకథ సాలగ్రామం పుస్తకాన్ని ఆవిష్కరించారు. 30 కెజీల బరువు 4,040 పేజీలు ఉన్న దివ్య వేదవాణి గ్రంథాన్ని ఈ పుస్తక ప్రదర్శనలో ఉంచారు.

### టైమ్ లెస్ లక్ష్మణ్ పుస్తకా విష్కరణ

ప్రముఖ దివంగత వ్యంగ్య చిత్రకారుడు కామన్ మ్యాన్ సృష్టి కర్త ఆర్కే లక్ష్మణ్ జీవితంపై రాసిన టైమ్ లెస్ లక్ష్మణ్ పుస్తకాన్ని ప్రధాని మోదీ ముంబైలో ఆవిష్కరించారు. సామాన్య, సాంఘిక శాస్త్రాలు బోధనకు లక్ష్మణ్ కార్టూన్లే సులవైన మార్గమని అన్నారు.

## నవంబరు -2018

### మేకింగ్ ఆఫ్ న్యూ ఇండియా

మేకింగ్ ఆఫ్ న్యూ ఇండియా ట్రాన్స్ ఫార్మేషన్ అండర్ మోదీ గవర్నమెంట్ పుస్తకంను న్యూఢిల్లీలో ఆవిష్కరించారు ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ ఈ పుస్తకం తొలి ప్రతిని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు అందజేశారు. ఈ పుస్తకాన్ని బిబేక్ దేబ్రాయ్, కిషోర్‌దేశాయ్, గంగూలీలు రచించారు.

### నవ్యాంధ్రతో నా నడక పుస్తకావిష్కరణ

ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు రచించిన నవ్యాంధ్రతో నా నడక పుస్తకం నా అమరావతిలో ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట విభజన అనంతరం ఎదురైన సమస్యలు వాటి పరిష్కారానికి అవలంబించిన విధానాలు ఈ పుస్తకంలో ఉన్నవి.

### ఆక్స్‌ఫర్డ్ వార్షిక పదంగా టాక్సిక్

ఆక్స్‌ఫర్డ్ ఆఫ్ ది ఇయర్ - 2018 గా టాక్సిక్ ఎంపికయింది. వివిధ సందర్భాల్లో సంఘటనల్లో గత ఏడాది కాలంగా ప్రజలు ఈ పదాన్ని విస్తతంగా వాడుతున్నట్లు సంస్థ పెర్కోంది. వాస్తవంగా విషపూరిత పదార్థాలను సూచించడానికి ఉపయోగించే ఈ పదాన్ని వాస్తవ వినియోగ పరిధిని దాటి కార్యాలయాలు, పాఠశాలలు, సంస్కృతులు, మానవ సంబంధాలు ఇలా దేన్ని వివరించడానికైనా ఇదే పదాన్ని వాడుతున్నట్లు వెల్లడించింది. టాక్సిక్ మాస్క్యులివిటి అనే పదాన్ని మీటూ ఉద్యమం వెలుగులోకి తెచ్చిందని గుర్తు చేసింది.

### ద ట్రూ స్టోరీ పుస్తకావిష్కరణ

కేంద్ర మాజీ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ అలోక్ శుక్లా రచించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్స్ ద ట్రూ స్టోరీ పుస్తకాన్ని ఆవిష్కరించారు. EVMల ద్వారా హ్యాక్ చేయడం, ఫలితాలు మార్చడం అసాధ్యం అని చెప్పారు.

*Download Telugu Daily PDF from*: http://www.freejobalert.com/dailypdftelugu

### సుపరిపాలనపై పుస్తకా విష్కరణ

జ్వాల నరసింహారావు రచించిన ఇదీ సుపరిపాలన పుస్తకం ప్రెస్ అకాడమీ చైర్మన్ తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ఈ పుస్తకాన్ని రచించారు.

### బ్రీఫ్ ఆన్సర్స్ టు దబిగ్ కృశ్చన్స్

దివంగత సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ మరణానికి కొద్ది రోజుల ముందు రాసిన వ్యాసాలను బ్రీఫ్ ఆన్సర్స్ టు దబిగ్ కృశ్చన్స్ పేరుతో పుస్తకం రూపంలో ప్రచురిస్తున్నారు. ఈ వ్యాసాల్లో ఆయన అసామన్య మానవుల అంశాన్ని ప్రస్తావించారు.

### భారత్‌లో మహిళల క్రికెట్‌పై పుస్తకం

భారత్‌లో మహిళల క్రికెట్ ప్రస్థానంపై ది ఫైర్ బర్న్స్ బ్లూ : ఏ హిస్టరీ ఆఫ్ ఉమెన్స్ క్రికెట్ ఇన్ ఇండియా శీర్షికన ఓ పుస్తకం రానుంది. స్పోర్ట్స్ జర్నలిస్టులు కారుణ్య కేశవ్, సిద్ధాంత పట్నాయక్ రచించిన ఈ పుస్తకం మార్కెట్‌లోకి వస్తుంది. 1970 సం|| నుండి క్రికెట్ చరిత్రను దీనిలో రాసారు.

## అక్టోబరు - 2018

### షేడ్స్ ఆఫ్ ట్రూత్ పుస్తకం ఆవిష్కరణ

కాంగ్రెస్ నేత కేంద్రమాజీమంత్రి కపిల్‌సిబాల్ రాసిన షేడ్స్ ఆఫ్ ట్రూత్ - ఏజెర్నీ డిరైల్డ్ పుస్తకాన్ని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ న్యూఢిల్లీలో ఆవిష్కరించారు.

### ప్రైవసీ యాజ్ సీక్రసీ పుస్తకావిష్కరణ

కేంద్ర సమాచార కమీషనర్ మాడభూషి శ్రీధర్ ఆచార్యులు రచించిన 'ప్రైవసీ యాజ్ సీక్రసీ' పుస్తకంను న్యూఢిల్లీలో ఉపేంద్ర బక్షి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోప్యత పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాచార హక్కు చట్టం కింద దాఖలైన పిటీషన్లకు సమాధానం ఇవ్వకుండా తిరస్కరించేందుకు వీల్లేదని చెప్పారు.

### బిల్డింగ్ ఏ లెగసీ పుస్తకం ఆవిష్కరణ

ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ అనుమోలు రామకృష్ణ బయోగ్రఫీ 'బిల్డింగ్ ఏ లెగసీ' పుస్తకాన్ని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చెన్నైలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయితలు వి.పట్టాభిరామ్, ఆర్.మోహన్‌లను వెంకయ్య అభినందించారు. రామకృష్ణకు మరణానంతరం పద్మభూషణ్ పురస్కారం లబించింది.

### ఫర్డ్ నిఘంటువులో 1400 కొత్త పదాలు

ఇడియొక్రసీ, నథింగ్ బర్గర్ ఫ్యామ్ లాంటి 1400 కొత్త పదాలు ఆక్స్‌ఫర్డ్ ఆంగ్ల నిఘంటువులో చేరాయి. మూర్ఖులు పాలించే లేదా మూర్ఖులతో కూడిన సమాజాన్ని అభివర్ణించేందుకు ఇటీవల కాలంలో ఇడియొక్రసీ పదాన్ని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ప్రాధాన్యం, విలువలేని వ్యక్తులు, వస్తువులను గురించి వివరించేటప్పుడు నథింగ్ బర్గర్ పదాన్ని ప్రస్తావిస్తున్నారు.

## సెప్టెంబరు - 2018

### ద్యుతీ చంద్ జీవిత చరిత్రపై పుస్తకం

భారత స్ప్రింటర్ ద్యుతీ చంద్ జీవిత చరిత్ర త్వరలో పుస్తక రూపంలో రానుంది. ఈమేరకు ఒడిషాకి చెందిన ద్యుతీ ఆత్మకథను రాస్తున్నట్లు సందీప్ మిశ్రా తెలిపారు.

### కపిల్ సిబల్ షేడ్స్ ఆఫ్ ట్రూత్

కేంద్ర మాజీ మంత్రి కపిల్ సిబాల్ రాసిన షేడ్స్ ఆఫ్ ట్రూత్ పుస్తకాన్ని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆవిష్కరించారు. ఈయన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు.

### ఎగ్జామ్ వారియర్స్ పుస్తకావిష్కరణ

విద్యార్థులు పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రచించిన ఎగ్జామ్ వారియర్స్ తెలుగు అనువాద పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్యకు అందజేశారు.

### ఎ ఇయర్ ఇన్ ఆఫీస్ పుస్తకాన్ని ఆవిష్కరించిన మోదీ

ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు రచించిన "మూవింగ్ ఆన్, మూవింగ్ ఫార్వర్డ్ : ఏ ఇయర్ ఇన్ ఆఫీస్" అనే పుస్తకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలో ఆవిష్కరించారు. ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ చైర్మన్‌గా ఏడాది కాలంలో తన అనుభవాలు చేపట్టిన కార్యక్రమాలతో వెంకయ్యనాయుడు ఈ పుస్తకాన్ని రచించారు.

## ఆగస్టు - 2018

### లక్ష్మణ్ జీవిత చరిత్ర

281 అండ్ బియాండ్ పేరుతో హైదరాబాదీ క్రికెటర్ VVS లక్ష్మణ్ జీవిత చరిత్ర పుస్తక రూపంలో రానుంది. ఈ పుస్తకాన్ని 2018 నవంబరు 20వ తేదీన మార్కెట్‌లోకి విడుదల చేయనున్నట్లు వెస్ట్‌లాండ్ పబ్లికేషన్స్ తెలిపింది.

### నో స్పిన్ పేరుతో వార్న్ జీవిత చరిత్ర

నో స్పిన్ పేరుతో ఆస్ట్రేలియా క్రికెటర్ షేన్ వార్న్ జీవిత చరిత్ర పుస్తక రూపంలో రానుంది. ఈ పుస్తకాన్ని బ్రిటన్‌కు చెందిన "ఎబ్యురీ ప్రెస్" ప్రచురించనుంది. నో స్పిన్ పుస్తకంలో వార్న్ తన అత్యుతన్నత క్రీడా జీవితం గురించి ఉంటుంది.

### గిరిజనుల మాతృభాషలోనే పుస్తకాలు

తెలంగాణలో గిరిజనులు, ఆదివాసీ తెగల విద్యార్థులకు వారి మాతృభాషలోనే బోధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాలను గిరిజన మంత్రి హైదరాబాద్‌లో ఆవిష్కరించారు.

### టెన్ ఐడియాలజీస్ పుస్తకావిష్కరణ

సీనియర్ కాంగ్రెస్ నేత ఎస్.జైపాల్ రెడ్డి రాసిన మొదటి పుస్తకం "టెన్ ఐడియాలజీస్" ది గ్రేట్ అసిమెట్రీ బిట్వీన్ అగ్రేరియనిజం అండ్ ఇండస్ట్రియలిజంను మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ న్యూఢిల్లీలో ఆవిష్కరించారు. 15 అధ్యాయాలున్న ఈ పుస్తకంలో ప్రజాస్వామ్యం, సామ్యవాదం, స్త్రీవాదం, పెట్టుబడిదారీ విధానం, ప్రపంచీకరణ వంటి విధానాలు ఉన్నాయి.

## జులై - 2018

### ద ఇంగ్లీష్ పేషంట్‌కు గోల్డెన్ బుకర్ ప్రైజ్

శ్రీలంక మూలాలు కలిగిన కెనడా రచయిత, సాంస్కృతిక దిగ్గజం మైకేల్ అందాజీ రచన ద ఇంగ్లీష్ పేషంట్‌కు గోల్డెన్ మ్యాన్ బుకర్ ప్రైజ్ గెలుచుకుంది. ఇది గత యాభై ఏళ్లలో బుకర్ ప్రైజ్ సాధించిన పుస్తకాల్లో అత్యుత్తమమైనదిగా ఎంపికయినది.

### లక్నోలో 60,000 కోట్ల ప్రాజెక్టులో ప్రారంభం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్నోలో 60,000 కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల వలన 2.1 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

### క్లీన్ యమున

జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ కమిటీ క్లీన్ యమున ప్రాజెక్టును చేపట్టాలని ప్రకటించింది. 2018 డిసెంబరు 31వ తేదీ నాటికి క్లీన్ యమున పూర్తి చేయాలని నిర్ణయించారు.

## జూన్-2018

### ద బర్త్ ఆఫ్ సత్యాగ్రహ పుస్తకావిష్కరణ

ద బర్త్ ఆఫ్ సత్యాగ్రహ అనే కాఫీ టేబుల్ పుస్తకాన్ని దక్షిణాఫ్రికాలోని పీటర్ మారిట్జ్ బర్గ్‌లో భారత విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ ఆవిష్కరించారు. దక్షిణాఫ్రికాలో గాంధీజీని రైల్లో నుంచి తోసేసిన సంఘటనకు 125 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## మే-2018

### ఢిల్లీలో మై జర్నీ ఫ్రమ్ మార్క్సిజం పుస్తకం ఆవిష్కరణ

ఢిల్లీలో మై జర్నీ ఫ్రమ్ మార్క్సిజం పుస్తకాన్ని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆవిష్కరించారు. ఈ పుస్తక రచయిత, ఆర్థిక వేత్త సి.హెచ్.హనుమంతరావు.

### స్వచ్ఛ ఉద్యమ పుస్తకంపై పాక్ బాలిక చిత్రం

బీహార్‌లో స్వచ్ఛ ఉద్యమ ప్రచారానికి సంబంధించి రూపొందించిన ఓ పుస్తకంపై పాకిస్తాన్ బాలిక చిత్రం ఉండటం తీవ్ర వివాదాస్పదమైంది. అందులో ఆమె నవ్వుతూ పాక్ జెండాను చిత్రిస్తున్నట్లుగా ఉంది.

## మార్చి-2018

### India - 2018 పుస్తకం ప్రారంభించిన స్మృతి ఇరానీ

కేంద్ర సమాచారశాఖ మంత్రి స్మృతి ఇరాని ఇండియా - 2018 (ఇంగ్లీషు), (హిందీ) బాషలలో భారత పబ్లికేషన్ డివిజన్ పుస్తకాలను ప్రారంభించారు. ఈ పుస్తకాలు ముద్రణ మరియు ఆన్ లైన్ లో అందుబాటులో ఉంటాయి.

### కేసిఆర్ ప్రగతి ప్రాంగణం

RTC ఉద్యోగి బొట్ల మహర్షి రచించిన కేసిఆర్ ప్రగతి ప్రాంగణం పుస్తకాన్ని ఢిల్లీలోని జవాహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఆవిష్కరించారు.

# కమిటీలు

## ఫిబ్రవరి - 2019

### చందా కోచర్‌ని దోషిగా తెల్చిన కృష్ణ కమిటీ

వీడియోకాన్ గ్రూప్‌నకు రుణాల వివాదంపై విచారణ జరిపిన జస్టిస్ G.N. శ్రీకృష్ణ కమిటీ ఈ వ్యవహారంలో ప్రయివేట్ రంగ ICICI బ్యాంకు మాజీ చందా కోచర్‌ని దోషిగా తేల్చింది. కృష్ణ కమిటీని 2018 సం// వేశారు.

## జనవరి - 2019

### అమెరికా కాంగ్రెషనల్ కమిటీలో భారతీయ అమెరికన్

అమెరికాలో నిఘాపై ఏర్పాటైన కాంగ్రెషనల్ కమిటీలో భారతీయ అమెరికన్ చట్ట సభ్యుడు రాజాకృష్ణమూర్తికి చోటు లభించింది. ఈ మేరకు సభాపతి న్యాన్సీ పెలోసి ప్రకటించారు, దిని వలన ఈ ఘనత సోంతం చేసుకున్న తొలి దక్షిణాసియా వ్యక్తిగా కృష్ణమూర్తి నిలిచాడు.

### డిజిటల్ చెల్లింపులపై నందన్ నీలేకని కమిటీ

దేశంలో డిజిటల్ చెల్లింపుల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించేందుకు ఆధార్ రూపకర్త నందన్‌నీలేకని అధ్వర్యంలో అత్యున్నత స్థాయి అయిదుగురు సభ్యులను (RBI) నియమించింది. ఈ కమిటీని RBI మాజీ డిప్యూటి గవర్నర్ H.R. ఖాన్, కిషోర్ సాన్సి, అరుణాశర్మ, అజెయ్‌జైన్‌లు ఉన్నారు. తొలి సమావేశం జరిగిన 30 రోజుల్లో నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

### చిన్న పరిశ్రమల వృద్ధిపై సిన్హా కమిటీ

లఘు, చిన్న మధ్య తరహ్ పరిశ్రమల (MSME) అభివృద్ధిపై సలహాలు ఇచ్చేందుకు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా U.K సిన్హా కమిటీని ఏర్పాటు చేసింది. ఎనిమిది మంది సభ్యులతో ఏర్పాటు చేసిన ఈ కమిటికి మార్కెట్ రెగ్యులెటర్ SEBI మాజీ ఛైర్మన్ U.K. సిన్హా నేతృత్వం వహిస్తున్నారు.

## డిసెంబరు - 2018

### బియల్ జలాన్ కమిటీ

రిజర్వు బ్యాంక్ వద్ద ఉన్న మిగులు నిధులపై నిర్ణయం తీసుకోవడానికి ఎర్పాటైన నిపుణల కమిటీకి RBI మాజీ గవర్నర్ బియాల్ జలాన్ నాయకత్వం వహిస్తారు. ఈ కమిటీలో ఆరుగురు సభ్యులు ఉంటారు. రాకెశ్ మోహన్ వైస్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు.

### అభయ్ బంగ్ కమిటీ

గిరిజనుల ఆరోగ్యంపై ట్రైబల్ హెల్త్ ఇండియా పేరిట డాక్టర్ అభయ్ బంగ్ నేతృత్వంలో నిపుణుల కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది దీని ప్రకారం గిరిజనులలో 50% మంది బరువు తక్కువగా ఉన్నారు.

## జులై - 2018

### కనీస మద్దతు ధర

కేంద్ర ప్రభుత్వం 2018-19 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 14 పంటలకు కనీస మద్దతు ధరలను ప్రకటించింది. కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినేట్ కమిటీ ప్రధానమంత్రి నేతృత్వంలో ఆమోద ముద్ర వేసింది. వ్యయం - కుటుంబ శ్రమ, కూలీల ఖర్చులను పరిగణలోనికి తీసుకొని వ్యవసాయ వ్యయాలు, ధరల కమీషన్ (CACP) నిర్ణయించిన పెట్టుబడి వ్యయంపై కనీసం 50% అధిక ఆదాయం వచ్చేలా ధరలు నిర్ణయించినట్లు చెప్పారు. తాజా ధరలు ప్రకారం వరి (సాధారణ) - రూ. 1750, వరి (గ్రేడ్ ఏ) - రూ. 1770, రాగులు - రూ. 2,897 , కందులు - రూ. 5,675, పెసలు - రూ. 6975, వేరుశనగ - రూ.4890, పత్తి (పొడవుపింజ) - రూ. 5,450గా ధరలను నిర్ణయించారు.

### మూక హింస నియంత్రణపై సిఫార్సులకు 2 కమిటీలు

మూక హింస, మూకలు హత్యలకు పాల్పడే సంఘటనల నియంత్రణకున్న మార్గాలను, చట్టపరమైన చర్యలను సూచించేందుకు కేంద్ర ప్రభుత్వం 2 ఉన్నతస్థాయి కమిటీలను ఏర్పాటు చేసింది. ఒక కమిటికి కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వం వహిస్తారని, మరొక కమిటీకి హోం శాఖ కార్యదర్శి రాజీవ్ గౌటా నేతృత్వం వహిస్తారని తెలిపారు.

## జూన్-2018

### సెజ్ విధానాలపై అధ్యయనానికి బృందం

దేశంలోని ప్రత్యేక ఆర్థిక మండళ్ళ విధి విధానాలపై అధ్యయనానికి కేంద్ర పరిశ్రమల శాఖ పలువురు వ్యాపారవేత్తలతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. భారత ఫోర్డ్ ఛైర్మన్ బాబా కళ్యాణి ఈ బృందానికి నేతృత్వం వహిస్తున్నారు.

## మెట్రో ప్రమాణాలకు కమిటీ

దేశంలోని వివిధ నగరాల్లో ఉన్న మెట్రో రైల్ వ్యవస్థలకు ప్రమాణాలను నిర్దేశించేందుకు ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీకి మెట్రోమ్యాన్ శ్రీధరన్ నేతృత్వం వహిస్తారు.

## మే-2018

### చైనాలో SCO కల్చరల్ మీటింగ్

చైనాలో 15వ షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ కల్చరల్ మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్‌కి భారతదేశం మొదటిసారి హాజరు అయింది. 2017 సంవత్సరం నుండి ఇండియా షాంఘైలో పూర్తి సభ్యత్వం కలిగి ఉంది.

## ఏప్రియల్-2018

### ఉలన్‌బటర్‌లో ఇండియా - మంగోలియా జాయింట్ కమిటి

ఇండియా మంగోలియా జాయింట్ మీటింగ్ ఉలన్ బటర్‌లో జరిగింది. ఈ మీటింగ్‌కి సుష్మా స్వరాజ్ హాజరు అయినారు. ఈ మీటింగ్‌లో వాణిజ్య, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక విషయాలపై చర్చలు జరిగాయి.

## మార్చి-2018

### RBI ఏర్పాటు చేసిన మాలెగావ్ కమిటీ

RBI అవినీతి పరంగా ఇచ్చేలోన్స్ మరియు అకౌంట్స్ ఆడిట్ పై YH మాలెగావ్ కమిటీని ఏర్పాటు చేసింది. YH మాలెగావ్ సెంట్రల్ బోర్డు డైరెక్టర్ గా పని చేస్తున్నారు.

### మహానది వాటర్ సమస్యపై ట్రిబ్యునల్ ను నియమించిన కేంద్ర ప్రభుత్వం

కేంద్ర ప్రభుత్వం మహానది వాటర్ పై ముగ్గురు సభ్యులతో ట్రిబ్యునల్ ను నియమించింది. ఈ సమస్య ప్రధానంగా ఒడిషా, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల మధ్య వివాదం నెలకొంది. ఈ ట్రిబ్యునల్ 1956 చట్ట ప్రకారం తీర్పునిస్తుంది.

### BHEL తో ISRO ఒప్పందం

ISRO టెక్నాలజీని విస్తరించే మార్గంలో BHEL (Bharat Hevy Electricals Limited) తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ఇస్రో ప్రధాన ఆఫీసు బెంగుళూరులో జరిగింది.

## డేస్ & డేట్స్

## ఫిబ్రవరి - 2019

### ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం

ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం ప్రతి సం|| ఫిబ్రవరి 20వ తేదీన జరుపుకుంటాము. దీని ఇతివృత్తం మీరు శాంతి మరియు అభివృద్ధి కోరుకుంటే సామాజిక న్యాయం కోసం పని చేయండి.

### అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం

ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా జరుపుకుంటారు. మాతృభాషల ప్రాదాన్యం ఉండడం వలన ఈ తేదీని ఒక దినోత్సవంగా జరుపుకుంటారు.

### ప్రపంచ రేడియో డే

ప్రపంచ రేడియో డేని ఫిబ్రవరి 13వ తేదీన జరుపుకుంటారు. UNESCO నిర్ణయం మేరకు ప్రపంచ దేశాలు అన్నీ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటాయి.

### రైల్వేల వారసత్వ మాసంగా ఫిబ్రవరి

2019 ఫిబ్రవరి మాసాన్ని భారతీయ రైల్వేల వారసత్వ మాసంగా రైల్వే శాఖ ప్రకటించింది. భారతీయ రైల్వేల 160 ఏళ్ళ ఘన చరిత్రకు గుర్తుగా ఉత్సవాలను నిర్వహిస్తుంది.

### శ్రీలంక 71వ స్వాతంత్య్ర దినోత్సవం

2019 ఫిబ్రవరి 4వ తేదీన శ్రీలంక 71వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని జరుపుకుంది. శ్రీలంక ప్రస్తుత అధ్యక్షురాలు మైత్రిపాలా సిరిసేనా ఈ విషయాన్ని తెలియజేశారు.

### ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఫిబ్రవరి 4

ప్రతి సంవత్సరం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని ఫిబ్రవరి 4వ తేదీన జరుపుకుంటారు. దీని థీమ్ 'I Am And I Will'.

### World Wet Land Day

ఫిబ్రవరి 2వ తేదీని World Wet Land Dayగా జరుపుకుంటారు. దీని ప్రధాన థీమ్ 'Wet Land And Climate Change'.

## World Leprosy Eradication Day

ప్రపంచ కుష్టు వ్యాధి నిర్మూలనా దినోత్సవంగా జనవరి 30వ తేదీని జరుపుతారు. దీని థీమ్‌లో "Ding Discrimination, Stigma and prejudice leprosy"

## జనవరి - 2019

## అంబటి రాయుడు బౌలింగ్ పై ICC నిషేధం

అంతర్జాతీయ క్రికెట్ లో భారత క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు బౌలింగ్ చేయకుండా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ICC) నిషేధం విధించింది. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో అతని బౌలింగ్ శైలి సందేహాస్పదంగా ఉందంటూ అంపైర్లు నివేదిక ఇచ్చారు అందువల్ల నిషేధం విధించారు.

## అంతర్జాతీయ విద్య దినోత్సవం

అంతర్జాతీయ విద్య దినోత్సవాన్ని జనవరి 24వ తేదీని జరుపుకుంటారు. భారతదేశంలో విద్య వినోత్సవాన్ని నవంబరు 11న జరుపుకుంటారు.

## 70వ భారత గణతంత్ర మహోత్సవం

70వ గణతంత్ర మహోత్సవం వేడుకలు జరిగాయి. ఈ గణతంత్ర మహోత్సవానికి ముఖ్య అతిధిగా దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రాయ్‌ఫోసా హజరు అయినారు. 308 మంది సైనిక సిబ్బందికి శౌర్య పురస్కారాలు అందించారు. ఒకరికి అశోకచక్ర, ఇద్దరికి కీర్తి చక్ర పురస్కారాలు అందించారు.

## జాతీయ ఓటర్స్ డే జనవరి 25

జాతీయ ఓటర్స్ డేను ప్రతి జనవరి 24న జరుపుకుంటారు. 1950 జనవరి 25వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పడింది. అందువల్ల 25వ తేదీన జాతీయ ఓటర్స్ డేని జరుపుకుంటారు. 2019 థీమ్ "No Voter tobe Left Behind".

## ప్రపంచ హిందీ డే జనవరి 10

జనవరి 10వ తేదీని ప్రపంచ హిందీ డేగా జరుపుకుంటారు. 1975 సం// జరిగిన ప్రపంచ హిందీ కాన్ఫరెన్స్ జరిగినప్పుడు ఈడేని జరపాలని నిర్ణయించారు. జాతీయ హిందీ డేని ప్రతి సం// సెప్టెంబరు 14న జరుపుకుంటారు.

## ఇండియస్ ఆర్మీ డే

ఇండియాస్ ఆర్మీడే ను ప్రతి సం// జనవరి 15వ తేదీన జరుపుకుంటారు. 2019 సం// జరిగే ఈ సెలబ్రెషన్స్‌ను 71వ ఇండియాస్ ఆర్మీ సెలబ్రెషన్స్ ఈ డేను 1949 సం// నుండి పాటిస్తున్నారు.

## నేషనల్ యూత్ డే

నేషనల్ యూత్ డే ప్రతి సంవత్సరం జనవరి 12వ తేదీన జరుపుకుంటారు. స్వామివివేకానంద పుట్టిన రోజుని నేషనల్ యూత్ డేగా జరుపుకుంటారు.

## డిసెంబరు - 2018

## నేషనల్ చిల్డ్రన్స్ సైన్సు కాంగ్రెస్

26వ నేషనల్ చిల్డ్రన్స్ సైన్సు కాంగ్రెస్ భూవనేశ్వర్‌లో జరిగింది. దీనిని ఒడిషా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ప్రారంభించారు. దీనిలో 800 మంది విద్యార్థులు పాల్గొంటారు.

## జాతీయ మేథమేటిక్స్ డే

ప్రతి సంవత్సరం డిసెంబరు 22న జాతీయ మేథమేటిక్స్ డేను జరుపుకుంటున్నారు. శ్రీనివాస రామానుజం పుట్టిన రోజును మేథమేటిక్స్ డేగా జరుపుతారు.

## ప్రపంచ మృత్తికా దినోత్సవం

వ్యవసాయానికి ప్రాణం వంటి మృత్తికల ప్రాధాన్యాన్ని వివరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా డిసెంబరు 5వ తేదీన ప్రపంచ మృత్తికా దినోత్సవాన్ని నిర్వహించారు. UNOకి చెందిన FAO ఆధ్వర్యంలో మృత్తిక దినోత్సవాన్ని జరుపుతారు.

## ఇంటర్నేషనల్ యూనివర్సల్ హెల్త్ డే

ఇంటర్నేషనల్ యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డేని డిసెంబరు 12వ తేదీన జరుపుకుంటారు. UNO సలహా మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

## అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

1982 సం//లో ప్రకటన మేరకు ప్రతి సం// డిసెంబరు 3వ తేదీన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంను

జరుపుకుంటున్నారు. 2030 నాటికి వికలాంగులను దిగ్గించాలని లక్ష్యం పెట్టుకున్నారు.

## గణతంత్ర దినోత్సవ అతిథిగా సిరిల్

జనవరి 26, 2019 సం||లో జరిగే భారత గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా హాజరుకానున్నారు. G-20 దేశాల శిఖరాగ్ర సదస్సులో భాగంగా నరేంద్ర మోదీ సిరిల్‌తో భేటీ అయినారు. మోదీ ఆహ్వానించగా సిరిల్ అంగీకరించారు.

# నవంబరు - 2018

## గురునానక్ 550వ జన్మ దినోత్సవం

గురునానక్ 550వ జన్మ దినోత్సవంను గురునానక్ ప్రకాశ్ ఉత్సవ్ పేరిట జరిపినారు. గురునానకు 1469 సం//లో తల్యాండి గ్రామంలో జన్మించారు.

## ఆఫ్రికా పారిశ్రామిక దినోత్సవం

ఆఫ్రికా పారిశ్రామిక దినోత్సవం ను ప్రతి సం//రం// నవంబరు 20వ తేదీన జరుపుకుంటారు. 2018 దీని యొక్క థీమ్ "Promoting Regional Value chains in Africa".

## WORLD TOILET DAY

ప్రతి నవంబరు 19 తేదీన World Toilet dayని జరుపుకుంటారు. UN నిర్ణయించిన అ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో ఇది ఒకటి.

## జాతీయ కేన్సర్ డే

నవంబరు 7వ తేదీన జాతీయ కేన్సర్ డేగా పాటిస్తున్నారు. 2014సం//లో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ డేను పాటిస్తున్నారు. అయితే ప్రపంచ కేన్సర్ డేను ప్రతి సం//లో ఫిబ్రవరి 4వ తేదీన పాటిస్తారు.

## జాతీయ ఐక్యత డే

అక్టోబరు 31వ తేదిని జాతీయ ఐక్యత డేగా జరుపుకుంటున్నారు. 2014 సంవత్సరం నుండి రాష్ట్రీయ ఇక్త దివాస్ ప్రకారం ఈ డేని జరుపుతారు.

# అక్టోబరు - 2018

## ప్రపంచ ఆడియో విజువల్ డే

అక్టోబరు 27వ తేదీని ప్రపంచ ఆడియో విజువల్ డేగా జరుపుకుంటారు. 2005 సం||లో UNESCO నివేదిక ప్రకారం ఈరోజును పాటిస్తున్నారు.

## UNO వ్యవస్థాపక దినోత్సవం

అక్టోబరు 24వ తేదీని UNO వ్యవస్థాపక దినోత్సవంగా జరుపుతారు. నానాజాతి సమితి రెండవ ప్రపంచ యుద్ధంలో విఫలం అవడంతో దానికి ప్రత్యామ్నాయంగా 1945 అక్టోబరు 24వ తేదీన UNOను ఏర్పాటు చేశారు.

## ప్రపంచ అభివృద్ధి ఇన్ఫర్మేషన్ డే

అక్టోబరు 24వ తేదీని ప్రపంచ అభివృద్ధి ఇన్పర్మేషన్ డేగా జరుపుకుంటారు. 1972వ సంవత్సరంలో జనరల్ అసెంబ్లీ ఈ డేని జరపాలని నిర్ణయించంది.

## కేంద్ర ప్రభుత్వం ప్రపంచ ఆహార దినోత్సవం

కేంద్ర ప్రభుత్వం ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా స్వాస్థ్య భారత యాత్రను ప్రారంభించింది. ఈ పథకాన్ని Food Safety and Standards Authority of India (FSSAI) ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ పథకం యొక్క లక్ష్యం అందరికీ ఆరోగ్యకరమైన భోజనం అందించటం

## అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం

అక్టోబరు 17వ తేదీని అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవంగా పాటిస్తారు. 1993వ సం|| నుండి UNO ఆదేశాల ప్రకారం అమలు చేశారు. ఈ దినోత్సవాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చెందుతున్న దేశాల కోసం పాటిస్తున్నారు.

## అంతర్జాతీయ గ్రామీణ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ గ్రామీణ మహిళా దినోత్సవాన్ని అక్టోబరు 15వ తేదీన జరుపుకుంటారు. గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కోసం ఈ దినోత్సవాన్ని పాటిస్తారు.

## ప్రపంచ ఆహార దినోత్సవం

ప్రతి సంవత్సరం అక్టోబరు 16వ తేదీని ప్రపంచ ఆహార దినోత్సవంగా జరుపుకుంటారు. ఆహార మరియు అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఈ తేదీని నిర్ణయించింది. దీనియొక్క ప్రధాన అంశం "Our Actions Are Our Future".

## ప్రపంచ జంతువుల దినోత్సవం

ప్రపంచ జంతువుల దినోత్సవంను అక్టోబరు 4వ తేదీని జరుపుకుంటారు. 1925 సంవత్సరం నుండి ఈ డేను పాటిస్తున్నారు.

## ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం

అక్టోబరు 5వ తేదీని ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ తేదీని ప్రపంచ హ్యూమన్ రైట్స్ నిర్ణయించంది.

## World Habitat Day

UNO ప్రతి సంవత్సరం అక్టోబరు మొదటి సోమవారం వరల్డ్ హాబిటట్ డేగా జరుపుకోవాలని నిర్ణయించింది. 1985లో UNO నిర్ణయించిన ప్రకారం ఈ డేను జరుపుకుంటారు.

## GHMCకి జాతీయ పర్యాటక పురస్కారం

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ (GHMC)కి 2016-17 సంవత్సరానికిగాను జాతీయ పర్యాటక పురస్కారం లభించింది. ఈమేరకు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యాటకాభివృద్ధికి దోహదపడుతున్న రాష్ట్రాలకు, కార్పోరేషన్లకు, స్వచ్ఛంద సంస్థలకు ఢిల్లీలో కేంద్ర పర్యాటక శాఖ అవార్డులను ప్రధానం చేసింది.

## ప్రపంచ వృద్ధుల దినోత్సవం

ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబరు 1వ తేదీన జరుపుకుంటారు. 1990వ సంవత్సరంలో UNO పెద్దల సమస్యలపై చర్చించి 1991వ సంవత్సరం నుండి అక్టోబరు 1వ తేదీని వృద్ధుల దినోత్సవంగా జరపాలని నిర్ణయించింది.

## సెప్టెంబరు - 2108

## గుంటూరులో అంతర్జాతీయ కవిత్వోత్సవం

గుంటూరులోని JKC కళాశాలలో 11వ గుంటూరు అంతర్జాతీయ కవిత్వోత్సవం ప్రారంభం అయింది. దేశవ్యాప్తంగా 140 మంది కవులు, కవయిత్రులు పాల్గొన్నారు. ఆల్ ఫర్ పీస్ - పీస్ ఫర్ ఆల్ నినాదంతో ఈ ఉత్సవాన్ని నిర్వహించారు.

## ఓజోన్ పరిరక్షణ దినోత్సవం

అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని సెప్టెంబరు 16వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించారు. ఈ ఏడాది దినోత్సవం థీమ్‌గా Keep Cool And Carry On The Montreal Protocolను తీసుకున్నారు. 1994 నుండి ఈ డేను పాటిస్తున్నారు.

## ఇంజనీర్స్ డే సెప్టెంబర్ 15

మోక్షగుండం విశ్వేశ్వరయ్య పుట్టిన రోజు సెప్టెంబరు 15వ తేదీని ఇంజనీర్స్ డే గా జరుపుకుంటారు. ఈయన 1909 సంవత్సరంలో చీఫ్ ఇంజనీర్‌గా మైసూర్‌కు ఎంపికయినారు.

## హిందీ దివస్ డే

సెప్టెంబరు 14వ తేదీని హిందీ దివస్ డేగా జరుపుకున్నారు. 1949 సంవత్సరం నుండి ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నారు. 343వ అధికరణం ప్రకారం హిందీ భాషను రాజ్యాంగంలో పొందుపరిచారు.

## అంతర్జాతీయ ఛారిటీ డే

సెప్టెంబరు 5వ తేదీన అంతర్జాతీయ ఛారిటీ డేగా జరుపుకుంటారు. 2012వ సంవత్సరం నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

## అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

ప్రతి సంవత్సరం సెప్టెంబరు 8వ తేదీన అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని జరుపుకుంటారు. దీనిలో ప్రధాన అంశం Literacy And Skills Development.

## ఆగస్టు - 2018

## జాతీయ క్రీడా దినోత్సవం

జాతీయ క్రీడా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 29వ తేదీన జరుపుకుంటారు. ధ్యాన్‌చంద్ పుట్టిన రోజుని క్రీడా దినోత్సవంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## బానిస వ్యాపార నిర్మూలన దినోత్సవం

2018 ఆగస్టు 23వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా బానిస వ్యాపార నిర్మూలనా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రస్తుతం హైతీగా పిలవబడుతున్న ఒకప్పటి సాంటో డొమింగో నుంచి 1791 సంవత్సరంలో మనుషులను బానిసలుగా విక్రయించడం ప్రారంభం అయింది. ఈ వ్యాపారానికి అట్లాంటిక్ మహాసముద్రం కేంద్రంగా కొనసాగింది. నాటి దారుణ విధానాలను బానిస వ్యాపారాన్ని నిర్మూలించడాన్ని గుర్తు చేసుకుంటూ ఒక

దినోత్సవాన్ని నిర్వహించాలన్న యునెస్కో తీర్మానం మేరకు ప్రతి ఏటా ఆగస్టు 23న నిర్వహిస్తారు.

### ప్రపంచ హ్యుమానిటేరియన్ డే
ప్రపంచ హ్యుమానిటేరియన్ డేను ప్రతి సంవత్సరం ఆగస్టు 19న జరుపుకుంటున్నారు. ఈమేరకు UN జనరల్ అసెంబ్లీ తెలియజేసింది.

### 72వ భారత స్వాతంత్ర్య దినోత్సవం
2018 ఆగస్టు 15వ తేదీన 72వ స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవంలో ఎక్కువసేపు మాట్లాడిన ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సాధించారు. నెహ్రూ 72 నిమిషాలు ప్రసంగించగా, 10 సంవత్సరాలు ప్రధానిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ 50 నిమిషాలు మాత్రమే మాట్లాడారు.

### అంతర్జాతీయ యువజన దినోత్సవం
అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని 2018 ఆగస్టు 12న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించారు. 2018 సంవత్సరంలో యువజన దినోత్సవం నినాదం సేఫ్ స్పేసెస్ ఫర్ యూత్. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని మొదటిసారి 2000వ సంవత్సరంలో నిర్వహించారు.

### జాతీయ హ్యాండ్‌లూమ్ డే ఆగస్టు 7
ఆగస్టు 7వ తేదీని ప్రతిసంవత్సరం జాతీయ హ్యాండ్‌లూమ్ డేగా జరుపుకుంటున్నారు. 2015 సంవత్సరం నుండి ఈ డేను ప్రారంభించారు.

### ప్రపంచ ఆదివాసీ దినోత్సవం
ఆగస్టు 9, 2018న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని AP రాష్ట్ర వేడుకగా నిర్వహించాలని సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గిరిజనుల సంస్కృతి, వారసత్వ సంపద, హక్కుల పరిరక్షణకు గుర్తుగా 2015 వ సంవత్సరం నుండి వేడుకలు నిర్వహిస్తున్నట్లు పేర్కొంది.

## జులై - 2018

### GST దినోత్సవం జులై 1న
దేశవ్యాప్తంగా 2018 జులై 1వ తేదీన జిఎస్‌టి దినోత్సవాన్ని నిర్వహించారు. ఒక దేశం, ఒకే పన్ను నినాదంతో 2017 జులై 1న జిఎస్‌టి అమలులోకి వచ్చింది. కేంద్ర, రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు విధించే 17 రకాల పన్నులను ఏకం చేసి దేశం అంతటా ఒకే విధానంలో ఒకే రకమయిన పన్నును జిఎస్‌టి ద్వారా తీసుకొచ్చారు.

### ప్రపంచ జనాభా దినోత్సవం
ప్రపంచ వ్యాప్తంగా 2018 జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. 2018 ప్రపంచ జనాభా దినోత్సవం థీమ్ "Family Planning Is a Human Right".

### నెల్సన్ మండేలా ఇంటర్నేషనల్ డే
జులై 18వ తేదీని యు.ఎస్. జనరల్ అసెంబ్లీ నెల్సన్ మండేలా ఇంటర్నేషనల్ డే గా ప్రకటించింది. 2018 జులై 18వ తేదీకి నెల్సన్ మండేలా పుట్టి 100 సంవత్సరాలు. నెల్సన్ మండేలా ఫౌండేషన్ 2018ని "Action Against Poverty" గా ప్రకటించింది.

### అంతర్జాతీయ టైగర్ డే
ప్రతి సంవత్సరం జులై 29వ తేదీని అంతర్జాతీయ టైగర్ డేను జరుపుకుంటారు. 2010వ సంవత్సరంలో సెయింట్ పీటర్స్ బర్గ్‌లో జరిగిన టైగర్ సదస్సులో జులై 29వ తేదీని అంతర్జాతీయ టైగర్ డేగా పాటించాలని నిర్ణయించారు.

## జూన్-2018

### సివిల్ రైట్స్ డే
తెలంగాణలో అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రతినెల 30న సివిల్ రైట్స్ డే నిర్వహించాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమీషన్ నిర్ణయించింది. ఈమేరకు రాష్ట్రంలో అన్ని జిల్లా కలెక్టరేట్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

### ప్రపంచ వాతావరణ దినోత్సవం
ప్రపంచ వాతావరణ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీన జరుపుకుంటారు. 2018 సంవత్సరానికి ప్రధాన అంశం "Best Plastic Pollution'.

### వరల్డ్ ఓషన్స్ డే 'జూన్ 8'
జూన్ 8వ తేదీని వరల్డ్ ఓషన్స్ డేగా జరుపుకుంటారు. 2018 సంవత్సరానికి ప్రధాన అంశం "WORLD

ENVIRONMENT DAY - Beat Plastic Pollution".

## బాలకార్మికుల వ్యతిరేక దినోత్సవం జూన్ 12

అంతర్జాతీయ కార్మిక ఆర్గనైజేషన్ జూన్ 12వ తేదీని బాలకార్మికుల వ్యతిరేక దినోత్సవంగా పేర్కొంది. 2002 సంవత్సరం నుండి ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నారు.

## అంతర్జాతీయ యోగా డే జూన్ 21

2015వ సంవత్సరం నుండి అంతర్జాతీయ యోగా డేను పాటిస్తున్నారు. ఈ సంవత్సరం (2018) యోగా ప్రధాన అంశం "శాంతి కోసం యోగా" అనే దానిపై నాలుగవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. డెహ్రాడూన్‌లలో ప్రధాని, సురినామ్‌లో రాష్ట్రపతి యోగా దినోత్సవాలలో పాల్గొంటారు.

# మే-2018

## ప్రపంచ పత్రిక స్వేచ్ఛ డే మే 3

మే 3వ తేదీని ప్రపంచ పత్రిక స్వేచ్ఛ డే గా జరుపుకుంటారు. 2018 సంవత్సరంలో ప్రధాన అంశం Keeping Power Check Media, Justice And Rule of Law.

## నేషనల్ టెక్నాలజీ డే మే 11

మే 11వ తేదీని నేషనల్ టెక్నాలజీ డేగా జరుపుకుంటారు. 1998 మే 11వ తేదీన పోఖ్రాన్ అణుపరీక్షలు జరపడం వలన టెక్నాలజీ డేగా జరుపుకుంటున్నారు.

## అంతర్జాతీయ నర్సుల దినోత్సవం మే 12

అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 12వ తేదీన జరుపుకుంటారు. 1965 సంవత్సరం నుండి దీనిని పాటిస్తున్నారు.

## ప్రపంచ టెలికాం మరియు సమాచార డే మే 17

మే 17వ తేదీని ప్రపంచ టెలికాం మరియు సమాచార సొసైటీ డేగా ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. ఈ సంవత్సరం ప్రధాన అంశం "Enabling The Positive Use of Artificial Intelligence For All".

## అక్టోబరు 2న శాకాహార దినోత్సవం

రైల్వేలో అక్టోబరు 2వ తేదీన శాకాహార దినోత్సవంగా రైల్వే బోర్డు ప్రకటించింది. మహాత్మాంగాంధీ 150వ జయంతి సందర్భంగా ఈ నిర్ణయం తీసుకుంది. 2018, 2019, 2020 సంవత్సరాల్లో రైళ్ళల్లో అక్టోబర్ 2న మాంసాహారం ఉండదు అని ప్రకటించింది.

## యాంటీ టెర్రరిజం డే మే 21

ప్రతి సంవత్సరం యాంటీ టెర్రరిజం డేను మే 21వ తేదీన జరుపుకుంటారు. రాజీవ్‌గాంధీ 1991 మే 21వ తేదీన టెర్రరిజం చేతిలో మరణించడం వలన ఆ రోజును యాంటీ టెర్రరిజం డేగా జరుపుతారు.

## అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం మే 22

2001 సంవత్సరం నుండి అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని ప్రతిసంవత్సరం మే 22న జరుపుకుంటారు. 1992 సంవత్సరంలో 170 దేశాలు పాల్గొన్న సమావేశంలో జీవవైవిధ్య దినోత్సవం జరపాలి అనే నిర్ణయం తీసుకున్నారు.

## 4వ అంతర్జాతీయ యోగ డే

4వ అంతర్జాతీయ యోగ డే జూన్ 21వ తేదీన డెహ్రాడున్‌లో జరుగుతుంది. ఈ సందర్భంగా "Mass Yoga Demonstration of International Yoga Day" అనేది ప్రధాన అంశం.

## యాంటీ టెర్రరిజం డే మే 21

ప్రతి సంవత్సరం యాంటీ టెర్రరిజం డేను మే 21వ తేదీన జరుపుకుంటారు. రాజీవ్‌గాంధీ 1991 మే 21వ తేదీన టెర్రరిజం చేతిలో మరణించడం వలన ఆ రోజును యాంటీ టెర్రరిజం డేగా జరుపుతారు.

# ఏప్రియల్-2018

## జాతీయ మ్యారీ టైమ్ డే ఏప్రియల్ 5

55వ జాతీయ మ్యారీ టైమ్ డే ఏప్రియల్ 5న జరిగింది. 1964వ సంవత్సరం నుండి ఈ డేను పాటిస్తున్నారు. 2018 సంవత్సరంలో ప్రధానం అంశ "India Shipping - An ocean of opportunity".

## ప్రపంచ హెల్త్ డే ఏప్రియల్ 7

ఏప్రియల్ 6వ తేదీన ప్రపంచ హెల్త్ డే గా పాటిస్తున్నారు. 1948 సంవత్సరం నుండి WHO ఈ

రోజును పాటిస్తున్నారు. ఏప్రియల్ 7వ తేదీన ఆరోగ్య మరియు సంక్షేమంపై అవగాహవ కల్పిస్తారు.

## ప్రపంచ హెరిటేజ్ డే ఏప్రిల్ 18

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 18వ తేదీని ప్రపంచ హెరిటేజ్ డే గా జరుపుకుంటారు. ఈ దినోత్సవాన్ని జాతీయ రైల్ మ్యూజియంలో ఢిల్లీలో జరుపుకుంటారు.

## సివిల్ సర్వీస్ డే గా ఏప్రిల్ 21

ఏప్రిల్ 21 తేదీని సివిల్ సర్వీస్ డే గా జరుపుతారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు సమావేశం జరిపారు.

## ప్రపంచ ఎర్త్ డే ఏప్రిల్ 22

ఏప్రిల్ 22వ తేదీని ప్రపంచ ఎర్త్ డేగా జరుపుకుంటున్నారు. 1970 సంవత్సరం నుండి ఇది ప్రారంభించారు. 2018 ఎర్త్ డే ప్రధాన అంశం “End Plastic Pollution”.

## ప్రపంచ బుక్ మరియు కాపిరైట్ డే ఏప్రిల్ 23

ఏప్రిల్ 23వ తేదీని ప్రపంచ బుక్ మరియు కాపీరైట్ డే గా జరుపుతారు. ప్రపంచ సాహిత్యానికి ఏప్రిల్ 23వ తేదీ ముఖ్యమైనది.

## జాతీయ పంచాయితీ రాజ్ డే ఏప్రిల్ 24

ఏప్రిల్ 24వ తేదీనీ జాతీయ పంచాయతీ రాజ్ డే గా జరుపుకుంటారు. 73వ రాజ్యాంగ సవరణను ఈ తేదీ నుండి అమలు చేశారు.

## ప్రపంచ ఇంటిలెక్చువల్ ప్రోపర్టీ డే ఏప్రిల్ 26

ఏప్రిల్ 26వ తేదీనీ ప్రపంచ ఇంటిలెక్చువల్ ప్రోపర్టీ డేగా జరుపుకుంటారు. 2018 సంవత్సరానికి దీని ప్రధాన అంశం "పవరింగ్ ఛేంజ్ ఉమెస్ ఇస్ ఇన్నోవేషన్ అండ్ క్రియేటివిటి".

# మార్చి-2018

## జాతీయ సైన్స్ డే ఫిబ్రవరి 28

ఫిబ్రవరి 28వ తేదీని ప్రతి సంవత్సరము సైన్స్ డే గా జరుపుకుంటారు. 2018 NSD ప్రధానఅంశం “Science and Technology for Sustainable Future” C.V. రామన్ పుట్టిన రోజుని నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటారు.

## మార్చి 8 మహిళా దినోత్సవం - ప్రెస్ ఫర్ ప్రోగ్రెస్

మార్చి 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని “ప్రెస్ ఫర్ ప్రోగ్రెస్” (ప్రగతి కోసం పట్టు బట్టండి) అనే నివాదాన్ని UNO ఖరారు చేసింది. కొన్నేళ్లుగా స్త్రీలు అనేక రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నప్పటికీ ఇంకా ఆడ-మగ తారతమ్యాలు కొనసాగుతున్నాయి. అందువల్ల ఈ తారతమ్యాలను తగ్గించేందుకు ఈ నినాదాన్ని ఇచ్చింది.

## అంతర్జాతీయ సంతోషకరమైన రోజు మార్చి 20

UNO అధ్వర్యంలో అంతర్జాతీయ సంతోషకరమైన రోజు మార్చి 20న జరిగింది. ప్రపంచ సంతోష రిపోర్టు 2018 ఇండెక్స్ లో 156 దేశాలు పాల్గొన్నాయి. దానిలో భారత్ కు 133వ స్థానం, పాకిస్తాన్ 75 వ స్థానం, చైనా కు 86వ స్థానం, నేపాల్ కు 101వ స్థానం లభించింది.

## ప్రపంచ వాటర్ డే మార్చి 22

ప్రపంచ వాటర్ డే మార్చి 22. దీని ప్రధాన అంశం “Nature of Water”. భవిష్యత్ లో వచ్చే వాటర్ కోరతను ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై చర్చ జరిగింది.

## ఏప్రియల్ 14న సామాజిక న్యాయ దినోత్సవం

B.R అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని 2018 ఏప్రియల్ 14వ తేదీన సామాజిక న్యాయ దినోత్సవం నిర్వహిస్తారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు దళితులు, రైతులకు మరింత దగ్గరయ్యేందుకు గాను భాజపా సరికొత్త ప్రణాళికతో ముందుకొచ్చింది.

## ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం మార్చి 24

ప్రతి సంవత్సరం మార్చి 24వ తేదీని ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవంగా జరుపుతారు. ప్రజలకు ఈ వ్యాధి మీద అవగాహన కల్పిస్తారు. 2018 ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవ ప్రధాన అంశం “Wanted leaders A TB - Free World” ఈ రోజున 1982 సంవత్సరం నుండి పాటిస్తున్నారు.

## అమెరికా వీసా డే జూన్ 6

జూన్ 6న వీసా డే గా నిర్వహిస్తున్నట్టుగా అమెరికా కాన్సుల్ జనరల్ జార్జ్ హెచ్ హోగ్మన్ ప్రకటించారు.

# ముఖ్యమైన ప్రదేశాలు

## ఫిబ్రవరి - 2019

### ఆధ్యాత్మిక రైలు రామసేతు ఎక్స్‌ప్రెస్

తమిళనాడులోని ప్రముఖ దేవాలయాల సందర్శన కోసం రైల్వే శాఖ నూతనంగా ఓ రైలు ప్రవేశపెట్టింది. రామసేతు ఎక్స్‌ప్రెస్ పేరుతో చెన్నైలోని తంబారమ్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభం అవుతుంది. రాష్ట్రంలో 18 ప్రముఖ ఆలయాల సందర్శన అనంతరం తిరిగి చెన్నైకు చేరుకుంటుంది.

## ఆగస్టు - 2018

### 17వ శతాబ్దం నాటి నాణెం లభ్యం

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండలో ఇప్పటికీ గత కాలపు వైభవ చిహ్నాలు వెలుగు చూస్తున్నాయి. నాగార్జున కొండలో 17వ శతాబ్దానికి చెందిన కుతుబ్‌షాహీ పాలన కాలం నాటి రాగి నాణెంగా గుర్తించారు.

### మణిపూర్‌లో స్వదేశీ దర్శన్

మణిపూర్ గవర్నర్ నజ్మా హెప్తుల్లా మణిపూర్‌లో స్వదేశీ దర్శన్‌ను ప్రారంభించారు. ఈశాన్య రాష్ట్రాలలో టూరిజం అభివృద్ధి చేయడం కోసం ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

## జులై - 2018

### ఉదయ్‌పూర్‌కి మూడవ ర్యాంక్

ప్రపంచ పర్యాటక 15 నగరాలలో ఉదయ్‌పూర్‌కి మూడవ ర్యాంక్ వచ్చింది. మొదటి రెండు ర్యాంకులు మెక్సికో దేశంలో నగరాలకు వచ్చింది. ఉదయ్‌పూర్‌ని సిటీ ఆఫ్ లేక్స్ అంటారు.